శ్రీరస్తు.

శ్రీమదాంధ్ర బ్రహ్మాండపురాణము.


కడప మునిసిపల్ హైస్కూల్ తెలుఁగుపండితు లగు
కావ్యతీర్థ, జనమంచి శేషాద్రిశర్మ
ప్రణీతము.

చెన్నపురి:
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
వారిచే బ్రకటితము.

'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.

1922

'VAVILLA' PRESS, MADRAS.



గ్రంథకర్త.

THE AUTHOR

RESPECTFULLY BEGS TO EXPRESS HIS DEEP SENSE OF GRATITUDE

TO

HIS HIGHNESS

Sri Krishna Raja Wadiar Bahadur G. C. S. I.

MAHARAJAH OF MYSORE

FOR PATRONISING THE CAUSE

OF

ANDHRA LITERATURE.

THE AUTHOR

RESPECTFULLY EXPRESSES HIS SENSE OF GRATITUDE

TO

SRI SRI SRI

RAJAH VELUGOTI GOPALA KRISHNA YACHENDRA BAHADUR K. C. I. E.

PANCHA HAZAR, MANSABDAR,

MAHARAJAH OF VENKATAGIRI

FOR HELPING THE PUBLICATION OF THIS BOOK.

ప్రశంస.

మహాశయులారా !

ఏతన్ముద్రణము బహుద్రవ్యసాధ్య మగుటంబట్టి నామిత్రులతో నాలోచింపవా రాలోచించి ఉద్ధారకులు, నిర్వాహకులు, పోషకు లనుమూఁడుతరగతులుగా నేర్పఱచి యం దుద్ధారకు లేఁబదిరూప్యములు, నిర్వాహకు లిరువదియైదురూప్యములు, పోషకులు పదిరూప్యములు ఈవలయు ననియు, నెవరి కేది యిష్టమో వా రాతరగతిలోఁ జేరుదు రనియు నిశ్చయించిరి. కొంద ఱట్లు సహాయముచేసి యిప్పని నెఱవేర్చిరి. వారినామధేయము లీక్రింద నుదహరింపఁబడుచున్నవి.—

ఉద్ధారకులు.

మ. రా. శ్రీ,	కొమరగిరి. శేషయ్యగారు, పెన్షన్ సిరస్తదారు ...	కడప.
,,	చెప్పల్లి. శేషప్పగారు, ...	చెప్పల్లి, (కడపజిల్లా.)
,,	అల్లమపాటి. పోలిరెడ్డిగారు, ...	ముంగుపల్లె, (నెల్లూరుజిల్లా.)
,,	అల్లమపాటి. గంగిరెడ్డిగారు, ...	,, ,,

నిర్వాహకులు.

,,	పప్పు. వేంకటరెడ్డిగారు, ...	బొమ్మవరము, (నెల్లూరుజిల్లా.)
,,	గంగవరము. వీరారెడ్డిగారు, ...	గావులపల్లె, (కడపజిల్లా.)
,,	దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డిగారి వేంకటరెడ్డిగారు.	ముంకేములపల్లి, (కడపజిల్లా.)

పోషకులు.

,,	వి. పిచ్చయ్యగారు, బి. ఏ., ...	ప్లీడరు, కడప.
,,	కే. సుందురావుగారు, బి. ఏ., బి. యల్.,	హైకోర్టువకీలు ,,
,,	ఏ. నంజుండప్పగారు, బి.ఏ., బి.యల్.,	ప్లీడరు ,,
,,	జి. రామేశ్వరరావుగారు, బి.ఏ., బి.యల్.,	,, ,,
,,	బి. శ్రీనివాసరావుగారు, బి.ఏ., బి.యల్.,	,, ,,
,,	అద్దెపల్లి. కృష్ణయ్యగారు, ...	... కడప.
,,	వి. శేషగిరిరావుగారు, బి.ఏ., బి.యల్.,	సబ్ రిజస్ట్రారు, ప్రొద్దటూరు.
,,	యస్. పురుషోత్తమరావుగారు, బి. ఏ., యల్. టి., హెడ్మాష్టరు, హైస్కూలు,	కడప.
,,	వి. యస్. నరసింహాచార్యులు, బి. ఏ., ...	... కడప.
,,	బి. తిరుమలరావుగారు, బి. ఏ., ...	ఉపాధ్యాయులు ,,
,,	కే. వేంకటసుబ్బయ్యగారు, బి. ఏ., ...	డి. బోర్డుహెడ్క్లర్కు ,,

మ. రా. శ్రీ, అడ్డగంటి సుబ్రహ్మణ్యముగారు, ... ఎప్పిరాల, (కడపజిల్లా.)
,, ఆర్కాడు పరశురామరావుగారు, ... ప్లీడరు, నెందలూరు, (కడపజిల్లా.)
,, లోకా వెంచెలసుబ్బయ్యగారు, ... సోమేశ్వరము, (నెల్లూరుజిల్లా.)
,, సంబటూరు. రామసుబ్బయ్యగారు, ... చంద్రపల్లి, (కడపజిల్లా.)
,, పి. సుబ్బరావుగారు, రివిన్యూఇన్స్పెక్టరు, (నెల్లూరుజిల్లా.)
,, తుమ్మలపల్లి. నరసప్పనాయఁడుగారు, గ్రామమేజస్ట్రీటు, ఎప్పిరాల, (కడపజిల్లా.)
,, బుట్టి. బ్రహ్మారెడ్డిగారు, ... కామిరెడ్డిపాడు, (నెల్లూరుజిల్లా.)
,, బుట్టి. వేంకటరామిరెడ్డిగారు, ... ,, ,,
,, కొత్తూరి సోమిరెడ్డిగారు, ... బొమ్మవరము ,,
,, చల్లా. వేంకటనరసారెడ్డిగారు, ... కలువాయ ,,
,, నాగిరెడ్డి. కొండారెడ్డిగారు, ... ,, ,,
,, నూకల. సుబ్బయ్యగారు, ... అప్పయ్యరాజుపేఁట, (కడపజిల్లా.)
,, సింగమల. కొండారెడ్డిగారు, గ్రామ మేజస్ట్రీటు. ఓబులము, ,,
,, వి. చెంచుపాపిరెడ్డిగారు, గ్రామ మేజస్ట్రీటు. చంద్రపల్లె, ,,
,, పాపుతిప్ప. కొండారెడ్డిగారు, ... రామపురము, (కడపజిల్లా.)
,, యాదాళ్ల సుబ్బయ్యగారు, ... బెడుసుపల్లె, (కడపజిల్లా.)
,, గోపవరము. గోపాలరెడ్డిగారు, గ్రామ మేజస్ట్రీటు గోపవరము, (కడపజిల్లా.)
,, దున్నాతుల మా.రా.రెడ్డిగారి యెల్లారెడ్డిగారు, మలినేనిపట్టణము, ,,
,, చింతంరెడ్డి సుబ్బారెడ్డిగారు, గ్రామ మేజస్ట్రీటు ఉప్పలూరు, ,,
,, రాపూరు చెంచుఓబుల్‌రెడ్డిగారు, ... చంద్రపల్లె, (కడపజిల్లా.)
,, పోలగంగు. సుబ్బయ్యసెట్టిగారు, .. ఉప్పతివారిపల్లె, ,,
,, నారపురెడ్డి. చెంచుఓబుల్‌రెడ్డిగారు, గ్రామ మే. కంపసముద్రము(నెల్లూరుజిల్లా.)
,, మల్లు. వేంకటరెడ్డిగారు, ... ,, ,,
,, కే. జయరామిరెడ్డిగారు, ... ప్లీడరు, ప్రొద్దుటూరు.
,, జి. లక్ష్మిరెడ్డిగారు, ... ప్లీడరు గుత్తి, (అనంతపురముజిల్లా.)
,, శ్రీకంఠ. ఆదినారాయణరావుగారు, ... ఉపాధ్యాయులు, కడప.
,, రామావఝల. కొండయ్యశాస్త్రిగారు,... చాపురాళ్లపల్లె, (నెల్లూరుజిల్లా.)
,, దుర్వాసుల. శంకరయ్యగారు, ... అనకాపల్లి, (విశాఖపట్టణముజిల్లా.)
,, సింగరాజు. రమణయ్యగారు, డిప్టీతహశీల్దారు, పామూరు, (నెల్లూరుజిల్లా)
,, మతుకుపల్లె. చెంచుసుబ్బయ్యగారు, సీతారామపురం, ,,
,, నూకరాజు. నరసింహులుగారు, చంద్రశేఖరపురము, ,,
,, యస్. రామచంద్రారెడ్డిగారు, ... సుద్దపల్లె, (కడపజిల్లా)

కృతజ్ఞత.

గ్రంథోద్ధారకులు.

సీ. శ్రీరామపదపద్మ సేవామహత్వంబు యాచకజనరక్షణాదరంబు
బంధుసజ్జనసమాశ్రయసంపద పక్షపాతంబు ధర్మాభి వాంఛితంబు
కుజననిబర్హణక్రోధకసంవ్యాప్తి పరమార్థసాధన పరమతిగతి
రామాయణాది సద్గ్రంథసంశోధనార్థసంగ్రహణమహాభిలాష

తే. గలిగి దానగుణంబునఁ గర్ణుఁ డనఁగ
ఖ్యాతి యలరార నొప్పు విభూతి దనరఁ
గొమరగిరివంశకలశాబ్ధి కువలయాప్త
నముఁడు శేషాద్రియుండు విశాలయశుఁడు.

చ. కరుణ ధనం బొసంగి యనుకాలము కల్గిన యుష్ణ పెల్ల న
త్పురుషుల కీప్రయత్నమున బూర్ణముగా నొనఁగింది యర్థమా
దరణము మీఱ నిచ్చుచు ముదంబును వారలు పొందఁజేసి సు
స్థిరయశు లైనవారి కల శ్రీపతి కోర్కె లొసంగి ప్రోవుతన్.

చ. అడిగిన లేదు పొమ్మనక సత్కరుణం బొసఁగుండు నేఁడు, తా
గడునుఁదనంబు నూనక, ప్రకాశము నీయఁగు దానముల్, ముదం
బడరఁగ నర్థులం గనిన యంతన ముచ్చట లాడు, దైవముం
గడుఁ దమి నమ్మి యుందు, గుణగణ్యులనే తలపోయు, నెప్పుడున్.

సీ. కరభూషణం బర్థికాంక్షితార్థప్రదానం బటంచెంచు దక్షుఁ డితఁడు
ముఖభూషణము సదా మురవైరినుతియని మదిఁ దలంచుచునుండు మాన్యుఁ డితఁడు
హృదయసుభూషణం బీశనోపదృతిచింత యని యెప్పుడు తలంచు నార్యుఁ డితఁడు
కర్ణభూషణము శ్రీకాంతకథాశ్రవణ మని యెంచెడు సుజనవరుఁ డితఁడు

తే. మహిని శేషప్ప యనఁగ సమాన్యుఁ డొక్కఁ, భవ్యశీలుండు చెప్పల్లివంశజలధి
శశధరుం డాశ్రితావన చతురుఁ డిట్టి, ఘనుని కృపమీఱ శ్రీపతి గాచుఁగాత.

సీ. తనకీర్తికుసుమంబు ఘనసారిదంగనాచారుశిరోజభూషణము గాఁగఁ
దనదానభాస్కరుం డనుదినాగతయాచకాంభోజవనముల నలరఁ జేయఁ

దనమ్మహైశ్వర్య శీతప్రభుం డెల్లసరసుల కాహ్లాదకారణుఁడు గాఁగఁ
దనజ్ఞానశంకరుం డవితరసాధ్యాజ్ఞతానురాశినిలయ మందఁ జేయ

తే. నలరు సనదృశబుద్ధి దయానమేతుఁ, డాశ్రితామరకల్పక మమలనుగుణ
రత్నరత్నాకరుండు వరాశ్వరాంఘ్రి, పద్మసంసక్తమానస భ్రమరుఁ డార!

క. అల్లముపాటికులాబ్ధిని, వెల్లివిరియునట్లు చేయు విధుఁ డనఁ బుట్టెన్
సల్లలితయశుఁడు ఘనమతి, యెల్లరు నుతి కెంతొ పాత్రుఁ డీద్యతముఁడునై.

చ. అనునయ మొప్ప నమ్మినకు న్నసహాయము జేతనైన భం
గిని నొనఁగూర్తు నంచుఁ గృపఁ గేవలపావనవాణిఁ బల్కుచు
ర్థనిచయ మాఱునూఱులు నితాంతము శ్రద్ధను బ్రోగుచేసి యి
చ్చెను గద! యాశ్రితావనత శ్రీహరి భక్తి చెలంగు చుండఁగన్.

ఆ. అతఁడె పోలిరెడ్డి యనునమాహ్వయమున, నలరు మేటి పండితులకు దేవ
భూజవాటి యతని రాజగన్నాసుఁడు, సకలసైభవము లొసంగుఁగాక.

ఆ. గంగిరెడ్డి యనెడు ఘనుఁడు దేవక్షితి, సురుల యెడ భక్తి పరఁగ నొప్పి
యర్థిజాతకముల గంబుగ వ్రతిముఁడై, దీనజనుల పాలి దేవుఁ డగుచు.

తే. తగుసహాయ మొనర్చి చిత్తంబు గొలుపు, చేత నిప్పింది యికార్యసిద్ధి కెంతొ.
సాయపడియె నకాలమందు సత్యమిగాఁడె, నాత, డుఘనాత్ముఁ డనఘుచి తృప్తియుండు.

తే. పోలిరెడ్డియు నీయశోభూమణుఁడు
నాదినుండి సహాయులై రచన విన్న
వించువాఁడను ఘనులార వీరి కెల్ల
కాలము సహాయుఁ డగుభర్త చేయుఁ డెలమి.

సిర్వాహకులు.

సీసమాలిక. వప్పువంశమ్మున బ్రధవిల్లి దేవతాభక్తిచే దనరారి భవ్యశీలుఁ
డైన వెంకటరెడ్డి ననయంబు శ్రీపతి కాపాడుఁగావుతఁ గరుణ మెఱయ;
గంగవరాన్వయ కలశాబ్ధిచంద్రుఁడై తనరువీరారెడ్డి యనెడుఘనుని
జెన్న కేశవుఁ డిష్ట సిద్ధిని గాంచెడునట్లు చేయుత, విద్యయందు మేటి
యయి దుగ్గిరెడ్డి వంశాంబుధి నుప్పొంగఁ జేయంగ జన్మించి చిత్తశుద్ధి
గల్గి యాంధ్రంబునఁ గవిత చెప్పఁగ నేర్చినట్టి వేంకటరెడ్డి నాదరమున
బరమాత్ముఁ డఖిల దేవశరణ్యుఁ డున్నతమూర్తి కృపారాశి మురహరుండు
గోపాలకృష్ణుండు కోర్కు లొసంగుచుఁ గాపాడుతన్ గలకాల మెలమి

తే. వీరలెల్ల నిర్వాహకు ♦ లై రహోఘన, మిద్ది యిప్పటిఁ బూర్తిసే♦యించి రెంతొ
పూనికఁ వీరల కీర్తి యా♦భూతసంప్లవంబు వృద్ధిని బొందుఁగాత ♦ పరశివుకృప.

పోషకులు.

సీ. స్వమతాభివాంఛ స♦జ్జనపోషణాదృతి యును, గభీరత, కులా♦చారనిరతి
దైవభూసురభక్తి ♦ తగినవిధంబున వాక్కుల వెలయించు ♦ ప్రౌఢిమంబు
గంభీరతరబుద్ధి ♦ గానసమాదృతి దాతృత్వగుణము, శా♦స్త్రమున నిరతి
దుర్జనసంగతి ♦ తొలఁగించుకొను నేర్పు కీర్తిసంగ్రహమునఁ ♦ గేవలేచ్ఛ
తే. మొట్టిగుణరత్నములతోడ♦నెనఁగు చున్న, న్యాయవాది విహారివం♦శాబ్ధిచంద్రుఁ
డైన పిచ్చయ్యగారిని ♦ బూని ప్రోచుఁ, గాక పరమేశ్వరుఁడు కల♦కాల మెలమి.

సీ. మనమునఁ దోఁచిన ♦ మాడ్కి వర్తించుట సరసతఁ గను నట్టి ♦ శక్తి; మాట
నేర్పుచేతనమును ♦ నిరుపమానస్వాంతబలము, పెద్దలయందు ♦ భక్తి యుచిత
మెఱుఁగుట, ధైర్యంబు ♦ బిఱుసుఁదనము లేనిశీలంబు, దేవతా♦సేవనంబు
కపట మింతయు నెఱుం♦గనియట్టియోజనసముదయంస్ఫూర్తియు ♦ సత్యనిరతి
తే. యాకార! నీయందె యలరారు ♦ నార్యవర్య, సురుచిరకుమారికోత్రభా♦సురచరిత్ర
దానజితరాధికాపుత్ర ♦ తజ్జమిత్ర, గుణమణీసమువాయ శ్రీ ♦ గుండురాయ.
క. నినుఁ బ్రోచుఁగాత దైవము, వనజాక్షుఁడు పుత్రపౌత్ర♦వంతుని విభవం
బును నొసఁగి కీర్తిఁ బెంచుచు, జనసంస్తుతి యలరునట్లు ♦ సతతము నెమ్మిన్.

సీ. వేదాంతనిరతియు ♦ బీదసాదల నోము కరుణానిశేషంబు ♦ గురువునందు
దృఢతరభక్తి, దా♦తృత్వంబు వినయంబు కష్టములకు నోర్చి ♦ కడువిమూఢు
లైనవారికి బోధ మానక చేసెడు నాసక్తి, యుపకార♦మందుఁ బూనిక
బ్రాహ్మణభక్తి దే♦వతలందు విశ్వాస మంతరంగవిశుద్ధి ♦ యాదరణము
ఆ. భూషణములు గాఁగఁ ♦ బొలుపారు ననుముల, పల్లివంశకలితు ♦ వల్గుచరితు
మంజులతరయశను ♦ నంజుండరాయని, శంకరుండు ప్రోచు ♦ సంతతంబు.

మ. మితభాషిత్వము, యోగ్యతం గనుచు నె♦మ్మిన్ సజ్జనుం బ్రోచునే
ర్పు తగన్ గౌరవమందు దృష్టి యలసుం ♦ బోనాడుధీరత్వమున్
మతివిజ్ఞానము శాస్త్రతత్త్వములనే ♦ మన్నించు ప్రౌఢత్వమున్
క్షితి రామేశ్వరరాయ నీకె తగు నిన్ ♦ సేవించు శ్రీదేవి తాన్.

క. స్వమతాభిలాష, యితరమ,తములం దనరూయు, దాతృ♦తయుఁ జతురతయున్
సుమహితభూషలు గాఁగ, కమరుర్ గౌరూయకులమ♦హాంబుధిచంద్రా.

ఆ. శ్రీనివాసరాయ ♦ స్థిరగుణమణిసను,దాయ సాధుజనవి♦ధేయ మీకు
సంతతంబు సిరులు ♦ శౌరి, కృపావార్ధి, సర్వసాక్షి విభుఁ డొ♦సంగుఁ గాక.

సీ. వాఙ్నైపుణము బుద్ధి ♦ వైభవంబును యోజనావిశేషము గల్గి ♦ పావనాత్ముఁ
డైనయద్దేపల్లి♦మూనితాన్వయభూషుఁ గృష్ణాహ్వయునిఁ బ్రోచు ♦ నీశ్వరుండు;
వారణాశ్యన్వయ♦భవుని సద్గుణాఖుని నిష్కళంకాత్ముని ♦ నిర్మలాత్ముఁ
యాచకజననిక♦రామరవృక్షంబు శ్రీశేషగిరిరాయు ♦ శ్రీశభక్తుఁ

ఆ. బుద్ధిపాత్రియుతుని ♦ భూరియశస్కుని, గౌరవాతిశయునిఁ ♦ గా నొనర్పుఁ
గాక దేవవిభుఁడు ♦ కాంచనచేలుండు, భాగ్యపీనిభుండు ♦ వరుఁడు, ఘనుఁడు.

సీ. సురపూజ్య సురభూజ ♦ సురరాట్టులను మించుబుద్ధిదానంబుల ♦ భోగకలన
వారిధి నారద ♦ వారిదంబుల మీఱు గాంభీర్యగానోప♦కారమహిమ
హరిపుత్రి, హరిమిత్రి, ♦ హరిపౌత్రులను గెల్చు సౌ సర్వవైభవ♦శక్తియుక్తి
హరిరాజ, హరిరాజ ♦ గిరిరాజుల నడంచు విక్రమ, క్షమ, ధైర్య♦వృత్తినియతి

తే. మంత్రిమాత్రుండె సాక్షాద♦ మహితవంశ
మార్తికము సద్గుణాధ్యుఁడు ♦ మాన్యశముఁడు
రహిఁ జెలంగునరోత్తమ♦రావు హరికృ
పం జెలంగెడుఁగాత మీ♦ వసుధ నెనము.

ఆ. వినయభూషణుండు ♦ విజ్ఞానసంయుతుం,డుత్తమగుణసంఘు ♦ యుక్తుఁ డమల
శీలుఁ డావరేశ ♦ చింతనాదృతి గల్గు, నట్టి ప్రోడ, కరుణ ♦ నలరుఘనుఁడు.

తే. బిదరహాళ్ళికులార్ణవ ♦ విధుఁడు దైన్య,భక్తి భూసురభక్తియుఁ ♦ బ్రాజ్ఞతయును
గల్గు తిరుమలరాయనిఁ ♦ గాచు వేంకటాచలాధీశుఁ డెపుడు ద♦యాత్మకుండు.

క. హానప్పనవరువంశము, భాసిల్లఁగఁ జేయఁ బుట్టి ♦ వరగుణనిధియై
యీను నమాయయు లేకయె, హాసింగను నారా! సుజన ♦ సన్నుతుఁ డగుచున్.

తే. అట్టినరసింహాశర్మకు ♦ నమలమతికి, వినయభూషణునకు వేద♦వేద్యునందు
భక్తియలరారనొప్పను♦ప్రాజ్ఞునకును, శ్రీపతియొసంగుఁగాత వాం♦ఛితము లెపుడు.

సీసమాలిక. ఆర్కాటు వంశంబు ♦ నలరింప జన్మించి ద్రవ్యమంతయు సద్వి♦శతికిఁ బంచి
బంధుల మిత్రుల ♦ బాగుగఁ బోషించి గౌరవాధిక్యంబుఁ ♦ గాంచి మించి

కవిజనమిత్రుఁ డన ♦ ఖ్యాతిని వహియించి పరమేశ భక్తుఁ డై ♦ పరఁగువరశు
రామరాయనిఁ బ్రోచు ♦ రాముండు; సద్గుణమణులకుఁ బేటిక♦యాడిక్కి నలరి
కొమరగిర్యన్వవా♦యము నెల్ల వెలయించి యర్థిచాతకజల♦దాభుఁ డగుచు
దాత యై చారువి♦ఖ్యాతిచేఁ దనరారు నార్యు వేంకటసుబ్బ♦యాఖ్యమంత్రిఁ
దనయవర్గ మొసఁగి ♦ దయఁ గాచుఁ బరమేశుఁ; దడ్డగంట్యన్వయ♦మందుఁబుట్టి
నిరతాన్నదాత యై ♦ నిర్మలశీలుఁ డై నరసింహమూర్తివ ♦ త్పరసికైక
సంలగ్నచిత్తుఁ డై ♦ శాంతుఁ డై తగిన సుబ్రహ్మణ్యమంత్రిని ♦ బరమపురుషుఁ
డోముఁ గావుతఁ; బర♦మామోద మొసఁగంగ లోకాన్వవాయుని ♦ బ్రాకటగుణు
సోమేశ్వరారాధ♦నోత్సుకమానసు సుబ్బయామాహ్వయుఁ బ్రోచు♦శూలి సతము;
నంబటూర్యన్వయ♦జనితుండు భక్తుండు దాతృత్వమున నొప్పు ♦ ధన్యమూర్తి
రామసుబ్బయ్యను ♦ రాధికాలోలుండు కాపాడుఁ గావుతఁ ♦ గరుణ మెఱయ
యాచకసులభుండు ♦ హతవైరిషడ్వర్గుఁ డభిమానశూన్యుండు ♦ నగుచు నొప్పు
సుబ్బరాయాఖ్యుఁ బ్రో♦చును శౌరి కలకాల మరసి; తుమ్మలవంశ♦మందుఁ బుట్టి
సుజనోపకారి యై ♦ శోభిల్లు నరసప్పనాయనిఁ గాపాడు ♦ నరహరి తమి;
బుట్టి బ్రహ్మారెడ్డిఁ ♦ బూజ్యమనస్కుని సద్గుణఖనిఁ గాచు ♦ శౌరి కరుణ;
బుట్టి వంశ్యుని ధర్మ♦బుద్ధి వేంకటరామిరెడ్డిని నామురా♦రి దయఁ గాచుఁ
గొత్తూరి వంశ్యుని ♦ నుత్తమశీలుని సోమిరెడ్డిని నోము ♦ శుభదుఁడు హరి,
చల్లాన్వవాయుని ♦ సాధుస్వభావు వేంకటనరసారెడ్డిఁ ♦ గమలనయనుఁ
డెల్లకాలము సిరు♦లెసఁగంగ నోముత ; నాగిరెడ్డి కులంబు♦నఁ జనించి
ధైర్యాదిగుణములఁ ♦ దనరారి విఖ్యాతిఁ, గన్నకొండారెడ్డిఁ ♦ గాంచనాంబ
రుండు గావుత; గుణ♦మండనుఁ డై నూకలాన్వయంబును గౌర♦వాభివృద్ధి
నొందఁ జేసినసుబ్బ♦యాహ్వయు నాదినారాయణుఁ డోముత; ♦ మమలచిత్త
మే భూషణంబుగా ♦ నెసఁగి సింగమలాన్వయంబును విఖ్యాతి ♦ నలరఁ జేసి
గుణరాశి యై సుర♦గురువిప్రభక్తిచే వెలుఁగొంది యాచక♦బృందకల్ప
భూజాతతుల్యుఁ డై ♦ పొలుపొంది ధీరుఁ డై యలరుకొండారెడ్డి ♦ నాదిదేవుఁ
డనయంబుఁ గావుత; ♦ మాన్యులు మెచ్చంగఁ♦జాలు సద్గుణములఁ ♦ గ్రాలి భూసు
రాళికి హితుఁడు స♦హాయుఁడు నై పెక్కు విద్యార్థికోటికి ♦ వెలయు చెంచు
సాపిరెడ్డిని దయఁ ♦ గాపాడుఁ గావుత శ్రీహరి; దైవమే ♦ క్షితిసురుండు
గౌరవమే యెల్ల♦కాలము మాసింపంగఁ దగిన దంచుఁ దలంచు ♦ ధర్మచిత్తుఁ
బాపతిప్పాకొలంబు ♦ నేర్పున వెలయించి తనరు కొండారెడ్డి ♦ దైవములు;

మాదాళ్ల వంశంబు ♦ నమలకీర్తిని గాంచఁ జేసిన సుబ్బయ్య ♦ శ్రేష్ఠి నరసి
కాపాడుఁ గావుతఁ ♦ గన్యకాంబిక; గోవ వరవంశ మౌక్తికో♦పముఁడు ధీరుఁ
డిద్ధవిచారుండు ♦ హితమితభాషణుం డార్యహితుండు స♦త్యాభిలాషి
గోపాలురెడ్డిని ♦ గోపాలకుఁడు దయ సంరక్షణముచేయు ♦ సంతతంబు
దున్నాతుల గోలంబు ♦ నన్నుతిఁ బొందంగఁ జేయు నెల్లారెడ్డి ♦ స్థిరవిభవునిఁ
జేయుఁగావుతఁ గృప ♦ శ్రీహరి; భాగవతాదిపురాణమ్ము ♦ లరసి వాని
యర్థమ్ముల నెఱింగి ♦ యవ్వాని నాచరణంబున సలరించి ♦ నైజశీల
మాహ్యలు మెచ్చంగ ♦ నవని మించెడు నట్టిసుజను సుబ్బారెడ్డి ♦ శుభసమృద్ధిఁ
జేయుఁ గావుతఁ జక్రి;♦శ్రీసమృద్ధి వహించి రాపూరుకులమున ♦ శ్రీపతిపద
భక్తిచే మించి వి♦ద్వాంసుల నలరించు చెంచవోబలరెడ్డి ♦ స్థిరవిభవుని
శౌరి యొనర్చుచు ♦ సంరక్షణముసేయుఁ గావుత; మిలఁ బోల♦గంగు కులము
నుద్ధరింప జనించి ♦ యురుతరసుగుణాఢ్యుఁడై యలరారెడు ♦ నట్టినరసు
సుబ్బయ్యశ్రేష్ఠిని ♦ శుభసమృద్ధునిఁ జేయుఁ గావుత శ్రీవాసు♦దేవుఁ డెలమి
నారపురెడ్డి సం♦తతియందు మేటియై చెంచవోబిలరెడ్డి ♦ శ్రీవహించి
పండితవితతిఁ గా♦పాడి కీర్తివహించి యలరు సజ్జనుని స♦హార్యవిభవ
యుక్తునిఁ జేయుత ♦ మొగి జగన్నాథుఁడు; మల్లువంశమునందు ♦ మౌక్తికంబు
నాఁ దనరారి శ్రీ♦నారాయణునియందు స్థిరభక్తి యలరంగఁ ♦ జెలఁగు నట్టి
వేంకటరెడ్డిని ♦ వెన్నుండు రక్షించుఁ గోడూరువంశాబ్ధి♦ కువలయాప్తు
న్యాయవాదిని సుగు♦ణముల కెల్లను రాశి జయరామిరెడ్డిని ♦ జక్రి ప్రోచుఁ
గావుత; గుత్తినాఁ ♦ బావని వంశంబు వృద్ధినొందింపంగ ♦ వెలసి నట్టి
లక్ష్మిరెడ్డిని సాధు♦లక్షణు లక్ష్మణాగ్రజుఁడు రాముఁడు ప్రోచుఁ♦గాత నతము
శ్రీకంఠకులమును ♦ జెల్వొందఁగాఁ జేసి కృత్రిమం బినుమంత ♦ యేని లేక
దేవతాభక్తిచేఁ ♦ దేజరిల్లుచు దుష్టబుద్ధులఁ గూడక ♦ బుధజనరతి
నలరెడు నాదినా♦రాయణ రాయని శ్రీహరి సతతంబు ♦ చింతితార్థ
ముల నిచ్చి ప్రోవుత; ♦ మలరురామ వఝ్ఝలాన్వయజనితుఁడై ♦ యన్వయాగ
తము లగువిద్యలఁ ♦ దగినట్లు పఠియించి మిత్రసహాయుఁడై ♦ మెలఁగునట్టి
కొండయ్యశాస్త్రిని ♦ గోపతివినుతుండు శంకరుం డేముత ♦ సంతతంబు;
దూర్వాసవంశాబ్ధి ♦ తోయజవైరియై వైద్యవిద్య గ్రహించి ♦ యాద్యధర్మ

తే. మూర్తియై సంతతంబును ♦ బుధనుతిఁ గను, శంకరయ్యను బ్రోవుత ♦ శంకరుండు
వీర లెల్లను లోవకల్ ♦ భూరియశులు, వృద్ధిఁ గాంతురుగాక స♦ర్వేశుకరుణ.

ఉపకారస్మృతి.

గ్రంథ మారంభింపఁబూనితి నని వ్రాయఁగా నాశీర్వచనపురస్సరముగా నా కనుజ్ఞనొసఁగి కృతిపతిని నిర్ణయించి నిర్విఘ్నముగఁ గొనసాగఁ గల దని నాకుఁ బలుమాఱులు తెలిపిన సంస్కృతాంధ్రద్రావిడాంగ్లేయభాషాపండితులు, సత్కవిచంద్రులు, నిష్కల్మషస్వాంతులు నగు, బ్ర. శ్రీ, మ. రా. శ్రీ, వేదము వేంకటరాయశాస్త్రులుగారికిని; చిరకాలమునుండి నాకు మిత్త్రులై కవిశిరోరత్నములై, పరోపకారతత్పరులై, యీ గ్రంథమును జాలభాగము చదివి కొన్నిసవరణలను నాకుం దెలిపి నాకుపకారమును జేసిన, బ్ర. శ్రీ, మ. రా. శ్రీ, బులుసు. పాపయ్యశాస్త్రులుగారికిని; ప్రతిఫలమును గోరక ముద్రణస్ఖాలిత్యములను దిద్ది గ్రంథమును బాగు చేసిన సంస్కృతాంధ్రపండితు లగు. బ్ర. శ్రీ, పంచాగ్నుల. దక్షిణామూర్తిశాస్త్రులుగారికిని; సకాలమున నేను ద్రవ్యమీయకున్నను, వ్రాఁతప్రతిని బంపకున్నను, ఓర్చి తమపనులను మాని, నాయందవ్యాజానురాగమున నిప్పనిని గొనసాగించి, ద్రవ్యవిషయమున నేను గోరినంత సహాయమునుగూడఁ జేసి, నా శ్రేయస్సున కాధారభూతులై, యాంధ్రగ్రంథోద్ధారకులై వెలయుచున్న వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి పుత్త్రు లగు, బ్ర. శ్రీ, మ. రా. శ్రీ, వావిళ్ల. వేంకటేశ్వరశాస్త్రిగారికిని నానమస్కారములను సమర్పించుచు నాయుపకారకృతజ్ఞతను దెలుపుకొనుచున్నాను.

ఇట్లు,
విన్నవించు బుధజనవిధేయుఁడు,
జనమంచి. శేషాద్రిశర్మ.

ద్వితీయముద్రణపీఠిక.

భాషాభిమానుల సంపూర్ణానుగ్రహమున శ్రీబ్రహ్మాండ మహాపురాణము రెండవపర్యాయము ముద్రింప నవసరము గల్గినది. పూర్వముద్రణమునఁ దోఁచు స్ఖాలిత్యములఁ గొన్ని సవరింపఁబడినవి. రెండు సంవత్సరముల క్రిందట ముద్రింపవలసియుండియుఁ గాలము వ్యత్యయముగ నున్నందునను, మంచికాగితములు దొరకనందునను, దొరకినను మూల్య మధికముగ నున్నందునను ఇంతవఱకు నిలిపి యిప్పు డావనిని నెఱవేర్చితిని. ఇందును గొన్ని ప్రమాదము లుండవచ్చు. వానిని దొలఁగించుభారము పండితాఖండలుల పనిగాని నాపనిమాత్రమే కాదు. ఈముద్రణమున నాకు నత్యంత ముపకరించినవారు మ-రా-శ్రీ, వావిళ్ల. వేంకటేశ్వరశాస్త్రులుగారే. ఏలాటి యుపకృతి నావలన లేకున్నను నన్నాదరించి నాకృత్యమును దమదిగా భావించుచున్నవా రనుటకన్న నెక్కువగా వ్రాయుట యనవసరము. కేవలవాక్కులచే నుపకారమును స్మరించుటకన్న మానసికముగ నాపని నెఱవేర్చెద. అల్పజ్ఞుఁడనగు నాలోపములఁ లోఁగొనుభారము మహాత్ములదే యని విన్నవించి విరమించుటకన్న నేఁ జేయఁదగిన కార్యము వేఱొండెద్దియును లేదు.

ఇట్లు విద్వద్విధేయుఁడు
జనమంచి శేషాద్రిశర్మ.

శ్రీ శ్రీ శ్రీ

భూమిక.

ఉ. ఏ యతులప్రభావమున • నీశ్వరతన్ వెసఁ బూసి ధన్యులై
పాయనితన్నియోగముల • పాలయి యుండ్రు విరించముఖ్యులున్
వాయు నభోంబు భూ పురుష • వహ్ని విభావసు చంద్రమూర్తులన్
బాయక వెల్గు నానిగమ • భాసురదీప్తి నుపాశ్రయించెదన్.

అభిరూపశేఖరులారా !

జ్ఞానభానుఁడు భారతలోకమును ఁగికురించి పాశ్చాత్యమండలములఁ బొడసూపుచున్నది మొదలుగాఁ బ్రకృతిసుందరి తనయపూర్వపరిణామముల రుచి చూపి చొక్కించి యచ్చటితత్త్వజిజ్ఞాసువులను నిరంతరము లోభమునకుఁ బాల్పఱచి డాఁగురుమూఁత లాడుచున్న దనునంశము సహృదయమహాశయులకుఁ గ్రొత్తది కాదు. ఆచైతన్యమునుండియే యొకింత గ్రుడ్డిపోలుపు పాతి యావెలుతురులోఁ బ్రాచ్యుల నైజనుసగృహములయందు నైతము ప్రత్యక్షతత్త్వపరమావధిం గనఁ గోరి మొక్కలముగాఁ జెనఁగి కాలవరవశులైన దేశీయవీరులవిక్రమచిహ్నములును పెక్కులు దోఁచెడినిగదా !

ఇప్పట్టునఁ గొందఱు దేశీయసోదరులు కలవరమంది లేచి యవిదితపూర్వప్రత్యయముగాఁ జెనుఁజీఁకటిలోఁ బరుగులు వాఱుచున్నారు. అది చూచి వారి వృద్ధులు పీడనివట్టుదలతో వలదని రెడ్డిగము పైచికొని 'మెట్టో' యని మొఱలిడుచున్నారు. వివేకు లగు నుఱికొందఱు పూర్వాదర్శములను మఱువక యాజ్ఞానప్రకాశమును బూర్వోత్తరావిరోధముగా వినియోగించుకొనుచున్నారు. వారి పెద్దలును దదనుకూలురై గుణదోష పరిశీలనముపై విపర్యయములఁ బాపి ప్రసన్నతతోఁ దిలకించుచున్నారు. ఈసందర్భమునఁ నాముష్మికమున కేమిగాని యైహికమునమాత్రము సుఖజీవనము నడచుచునే యున్నది. సభలు సుధర్మను మీఱినవి. జనులు దేవతలకంటె మిన్నలైరి. ఇంద్రభోగము మానవమునకు నీడువచ్చుట లేదు. దీని కంతకుఁ బాశ్చాత్యులపరిశ్రమయే మూలకారణము.

ధీసాధనమూరాధు లగుమనవైలాయతీయ సోదరులు సంతరించిన లోకయాత్రా సాధనములలో మునుమున్న గణనార్హము లైనవి వివిధయంత్రములు. ఇవి తుడుము మొదలు దేవతార్చనదాఁక మానవులు చేయవలయు నెల్లపనులకు బానిసలను మీఱి సహాయపడుచున్నవి. ఇవి తఱచుగా విద్యుచ్ఛక్తిచేతనే వ్యాపారించుచున్నవి. ఈశక్తి యీశ్వరశక్తియే. దీనిప్రయోక్తలునైత మిది యిట్టి దని నిర్వచనముచేయలేరు. దానితెన్ను వేఱు. ఈజ్యోతిర్బలమున మన మతీంద్రియార్థములఁ గనఁ జాలుచున్నాము. సహస్రయోజనములదూరమున నున్నవానితో నైనను జక్కఁగా మాటలాడఁగలము. వేయివత్సరములనాఁటివాని నైనను జూడఁగలము. అచేతనములను మాటలాడించఁగలము. చేతన ముండఁగనే జంతువుల దేహగతసర్వధాతువులను నిరపాయ మవలోకింపఁగలము. మనోవాయువులను మీఱి నడువఁగలము. చీఁకటిరాత్రులలో మింటఁ దేఱిచూచిన ననంతుని మహిమాదర్శాకృతిపంక్తులా యన భ్రమయఁ జేయునట్టిగోళములఁ గరబదరతుల్యముగాఁ గనుఁగొనఁగలము ఇంకను నెన్నో వాగగోచరమహిమలు. వేయేల! విమానములలోఁ జరింప నున్నాము. అష్టసిద్ధులు నలవడ నున్నవి. ఖడ్గ మాలికాంజనాది గాంధర్వవిద్యలు వశము కానున్నవి. ప్రతిసృష్టికిఁ బ్రయత్నములు సాగుచున్నవి. అది కడతేఱినా బ్రహ్మ సెలవు పుచ్చుకోవలసినదే. ఆంజనేయుఁడు దన తపము ఫలాభిసంధిరహితము గావించుకోవలెను. మేలే. అయిన నేమి? ఆముష్మికపుఁద్రోవ లట్లే యున్నవి. చదును లేదు. సమ్మార్జనము లేదు. ముండ్ల పొదలు మొలచుచున్నవి. వానికిఁ దలుపులు లేవు. పారా లేదు. అయినను వానిలో నడువరు. ఏల? అచ్చట ట్రాములు, విద్యుత్తంత్రులు బాష్పరథములు మున్నగునవి లేవు. ఇవి యచ్చట కుంఠితము లగును. అచ్చటినడక వేఱు. పోనిండు. అస్థానసంరంభము. ప్రకృతపరామర్శకుఁ గడంగుదము.

వైదేశికపరిశ్రమములలో మొట్టమొదలు మనకుఁ గృతోపకారములు ముద్రణయంత్రములు. ముద్రణభాగ్య మలవడినది మొదలు మనభాషాప్రపంచము సర్వవిధముల మేలు గావించుచునే యున్నది. మనమును పూర్వము నాగరకుటుంబముల వార మని విశ్వసింపఁబడుచున్నాము. అది మొదలు మనయాంధ్రభాషాయోషయు విపన్నదశనుండి తొలఁగి మెల్లమెల్లన రెక్కొని సర్వాంగసుందర యై యెల్లవిధములఁ దొల్లింటిపరిపుష్టి వహించి సుపంక్తిశోభిత యై సువర్ణాంబరశాలిని యై యౌవనాభిరామ యగుటంజేసి తమతల్లికంటె సుసుందర యై 'యక్కసెలియండ్రకు మిక్కిలి యై సొబగు మీఱుచున్నది.

గీర్వాణి విశ్రాంతి గైకొనినది మొదలు ఆర్యుల మైనమన కీమెయే మాతృనిర్విశేషతఁ గాంచుచున్నది. అయిన నేమి? పాపము! ఈమెకు యౌవనము తలసూపంగనే ఋతుశూలలు వెంబడించినవి. తీఱనిదుఃఖముచే వెఱ్ఱిరూపము వడినది. సౌరుతీరే చెడిపోయినది!,—

ఈయుగసంధిలోఁ గొందఱు వివేకవంతు లియ్యవికారములఁ గని దౌహృద భ్రాంతి దోహదముల ననుకూర్చుచున్నారు. ఈసౌభాగ్యమునకుఁ దోడీమె కొక్క కూఁతురు కావలెనఁట; కలిగియే తీఱునని వీరివిశ్వాసము. ఇప్పుడిప్పుడు వారిలోనను గొందఱు అటే మనము పోవునది వెఱ్ఱిగుమ్మము రా! ఇది తెవులే కాని వేవిళ్ళు గావని యెఱిఁగియుఁ దమ మొండిపట్టును విడుచుట లేదు.

ఈసౌభాగ్యములోఁ గొందఱు శ్రీరంగరసజ్ఞులు తలకొకరీతిగా వ్యాకరణములఁ గటాక్షించుచున్నారు. అభూతప్రక్రియలు చూపుచున్నారు. రసనిర్వచనములఁ జేయుచున్నారు. లాక్షణికులవంకలు దిద్దుచున్నారు. కవితాలతకుఁ బ్రాఁకయిన మహాప్రబంధవృక్షములపై 'కోతికొమ్మచ్చి' యాడుచున్నారు. భాషాలతరెమ్మలు తుఱియుచున్నవి. పూవులు డుల్లుచున్నవి. మావరులయశ్రుధారలతోఁ గలిసి మకరందముగట్టినపూవఁ దేనెలచే వాణీలీలోద్యానములు పంకిలములై బావురుమనుచున్నవి. అయ్యో! లతలు భ్రమరపాతమును సైచుం గాక మర్కటోపప్లుతి కోడకుందునే? శివ శివా! వానలేనివరద! గాలిలేనితుపాను!! పురుగులేనిచీడ !!!,—

మహాశయులారా! కష్టదశ నేఁడేని సుఖలేశము దొరకెనేని యప్పుడ పూర్వానుతాపము రేఁగుట మానవనైజమైనందున నిప్పుడు మనము పైపుటలలోఁ జూడఁబోవు నొక భాషాసేవకుని విచిత్రపరిశ్రమావలోకనముననే నాకిట్లు బాష్పోదయమైనది. కానిండు! ఆంధ్రజనని పుట్టుపూర్వోత్తరములు చూపోవు మేరఁ గొంత కొంత యారయుదము.

తొలుదొల్త నీమెకు జనకుఁడని పేరొన్నఁగఁ గన్నమహావీరుఁడు (నన్నయ్యభట్టు) జన్మ మెక్కడనైన నేమి కిరాతాది వనజాతి కుటుంబములలో మెలఁగుదానిం దెచ్చి గారవముతో నాదరించి యామెదీనావస్థను బాపి సర్వభాషాజననియైనయార్యజననియందుఁ జేర్చి తా నుపాశ్రయమునందున్నఁ గైవసమున విభవానురూప మెల్లవిధముల ముద్దుముచ్చటల నంపాదించుచు జాతకర్మాదికము

నిర్వర్తించి తిన్ననిరూపేర్పఱచెను. అసురవాణియుఁ గన్నమరులకన్నఁ బెంచిన మరు లెక్కువయనునట్లు తన సర్వసౌభాగ్యము నొసఁగి యవ్వ్రావిడకన్యలవలె నీమెయెడఁ గృత్రిమతఁ దోఁపనీయక మహోన్నతి నందించెను. అనుమయమునవే యీయమె రామణీయకత యనన్యాదృశమై యౌవనమునఁ దల్లిని తోఁబుట్టువులను మీఱునంతటి లావణ్యనిధి యయ్యెడి నని సూచనలు పొడకట్టినవి. ఇంత చేసిన వాఁడుగనుకనే యాతని జనకుఁ డని పిలిచినను నయ్యనఘుని ఋణము తీరదు.

ఇట్లు మహావైభవముతోఁ దనబిడ్డముద్దుపట్టిఁ జూచుకొన నానఁగ్గొని యున్న యాయయ్య కాలచోదితుఁడై ప్రకృతికయ్య నొడలు మఱచి నిదురించెను. తరువాతమాత్ర మేమిలోపము! శక్తిచాతుర్యములు కలిగి లోకజ్ఞులైన సోదరులుండఁగా నీమెకుఁ జోడుపడుదురైరి. వ్వారీమెకుఁ గొఱవడిన లౌకిక వైదిక సంస్కారములు నెఱవేర్చి తండ్రి లేనిలోటుఁ దోఁపకయుండిరి. ఈశపోషిత పైయట్లు కాకతాఁ జేయుచున్నంతయుఁ జేసి యీమెను స్వాధీనఁ గావించెను.

ఇట్లాప్తవిరహముచే వంతఁ జెందినయీమెను నాంధ్రసోదరులు సదయులై కొంతకాలము బుజ్జగించుచుండ నింతలో నెల్లయ్య పెగ్గడ యీమెపోషణమున నియుక్తుఁడై తండ్రిలేనికొదవ లేకుండఁ గాపాడెను. బాల్యారిష్టములు తీఱినవి. చెవిగండములు గడచినవి. కాని యుండశ్రమనూనయు నింకమీఁదనే. యౌవనారంభదశ. తురకదొరతనము. ఎందును రసికయోగ్యుని దర్శనభాగ్యము లేదు. ఇత్తఱి నీమెరక్షణమున నలఁతులు చాలఁగ. నుపచరించువాఁ డొకఁడు కావలెను. ఒక లక్తులని శ్రీనాథుఁడే నేపథ్యము నలంకరించెను. కానుకామునుఁడు. బ్రహ్మకు బ్రహ్మ. వీనిపాలనమున నేమికొదవ?

ఈయుతిలోకవీరుఁడు పాల్పడనియిక్కట్టులు లేవు. చవిచూడని సౌఖ్యములు లేవు. కవిగాయకబృందపరివృతుఁడై ముక్తామయోర్వి విజయపూర్వముగాఁ గనకాభిషేకసత్కారము వడసిన దీటఁడే. గంజికిసైతము గొఱగమువాఁచి మట్టమధ్యాహ్నమున కుకుమ్ములో బొంకరాయల్యకుఁ గాలువడినదియు నీతఁడే. పార్థివసుఖము లనిత్యము లని యనుభవించి తెలిసికొని కృతకృత్యులైనమన వారిలో నీతఁ డగ్రేసరుఁడు.

ఇక్కవిదైవతము కవులలోఁ గవి. గాయకులలో గాయకుఁడు. మంత్రులలో బృహస్పతి. తంత్రములలోఁ జాణక్యుఁడు. నీతిని యుగంధరుఁడు. ఆధ్యాత్మికుల

లో నగ్రేసరుఁడు. కుంతులలో కుంత. దార్శనికులలో దార్శనికుఁడు. చిత్రకారులలో మేటి. వాదులకుఁ బరమేశ్వరుఁడు. సిద్ధాంతులకుఁ బరమయోగి. వీని సృష్టికి బ్రహ్మ సృష్టియుఁ బ్రతిఘటింపఁజాలదు. ఈతనినాఁ డాంధ్రమహిళ కొఱవకొంచెములు బాసి సాఫునంతనలు గలిగి రావనారాధ యయ్యెను. కలహంసలకు గతులు నేరుపఁ గలిగెను. కోకిలలకుఁ జదువుచెప్పెను. కమ్మనితావి! కడలేని గమకము! చల్లనిమ్రోఁత!! వర్ణనాతీతవిలాసము!!!

ఆద్యకవిత్రయిలో మొదటివాని దనన్యాదృశధార, ఏనుఁగుధాటి. దాని కడ్డమాఁకలులేవు. గోడ లేని చిత్తరువు. అది యంతన యాఁగిపోయెఁ గాక కొనసాగి యుండునేని రెండవభాగీరథియే. తరువాతివారికిఁ దఱచుగా నాయనర్గళధార లేదు. లేకున్ననేమి? శక్తిపూర్ణతా లోక శాస్త్ర కావ్యాదర్శ సార సర్వస్వసంపన్నుఁడైన యజ్వయుఁ దానఁ గొఱఁతి దోఁపనీయలేదు. పిండి కొంచెమైనను రొట్టె పెద్దదే చేసినాఁడు. చెఱువు చిన్నదైనను సుభిక్షము కొఱవడ లేదు. ఎల్లకడలఁ దొట్రిలని నడకతో గతిస్ఖలము నొందక రసము పోషించెను. ఏనీరసపరమాణువు నైనను జేత నంటి చైతన్యము నొసఁగి కళలఁ దీర్చుటచే నీతఁడు బ్రహ్మ యనునానుడికిఁ బాత్రుఁ డయ్యెను. ఈమంత్రిదైవతము తన చతురిమచే మొదటివానిని రెండవ వ్రేలికిఁ ద్రోయుచున్నాఁడు. పలువురు కావ్యజ్ఞుల యాశయము నిద్దియే. కాని సునూక్ష్మముగాఁ గనులు మూసి ధ్యానించినచోఁ బ్రథముఁడే ప్రథముఁడు. ద్వితీయుఁడే ద్వితీయుఁ డని గోచరించెడిని. ఈసందేహమున కీద్వితీయుని యద్వితీయ వృత్తి నిర్నిరోధముగాఁ దుదముట్టుటయే కారణము. ఇమ్మహాచతురుఁ డుద్వేలముగాఁ బొంగి పొరలుకవితామరందమును అడ్డుకట్టలు గట్టి తేర్చి వడియఁ గట్టి అచ్చుకట్టిన పాదులలో నాత్మతృప్తి కుమ్మరించి తనకావ్యకల్పకముల మొలపించెను. మొదటివానిధాటికో ఈకట్ట గిట్టలు నాఁగవు. అది నిరంకుశము. సూర్యాలోకము సైతము చొరనితావులు దానికి సుప్రవేశ మొసఁగును. మూఁడవ వాఁడు పయియిద్దఱకును దీసిపోవఁడు. ఇతఁడు ప్రబంధానోకహములకుఁ బరమేశ్వరుఁడై నిరంకుశప్రభుత్వమును సాగించుకొనెను. ఈతనినాఁడు భాషోద్యానము సుగ్రీవుని మధువనముకంటెను సురక్షితము.

తరువాత సార్వభౌముని దే ధాటి. ఇది పైమూపురను ఇఁక మూపురను గూడ మ్రింగఁ జాలినది. ఈతనివలననే భాషాలలన యౌవనము కొనలుసాగినది. తల్లితోఁబుట్టువుల పోలికలలోఁగూడ నీరసభావముల విడనాడి యౌచితిని బోషిం

చుకొని లావణ్యపరమేశ్వరి యయ్యెను. కవితాపోషణమున నీతఁడు పైమూఁపురను మించెను. ఇదియు కదా శ్రీనాథుని కృత్యము. గీర్వాణీసమాయోగమునఁ గలిగిన గంటలు బుడిఘంటలు దుడిచి చాటలు మచ్చలు మాపి యొకక్రొత్త మెఱుఁగు పెట్టెను. ఇందువలననే యాంధ్రి ద్రావిడీసహజాతలను దన్నినిగూడ మించె నని ఖ్యాతి గలిగెను. సార్వభౌమునితరువాత నాతని కాతఁడే సాటి. పదపడి భాషాపోషణము గావించిన దిగ్గజము లేదు: కవిరాజు లేఁడు వానిఛాయనే యాశ్రయించిరి. మించిన వారు లేరు సరికదా తుల్యులుగూడ నరుదే.

ఇప్పట్టునఁ గొందఱు కావ్యమర్మజ్ఞులు సోమనాథునకుఁ గవిత్రయికంబె నగ్రపూజ నర్పింపఁ జూచిరి. వారిలోఁ జిన్నయ్యసూరి మొదటివాఁడు. ఈసంగతి సీతారామాచార్యులును నభినందించినదే. ఆంధ్రమున బుధకల్పులగువారిని మనకుఁ దప్పఁ బట్టఁ జనునా? కూడదు. అప్పటికి ముద్రణసౌకర్యము లంతగా వృద్ధిం గాంచమియో, సోమనాథుని కావ్యము ప్రశస్తిగా గుర్తింపఁబడుటయో యిందులకారణము గానోపు! కాక సూక్ష్మధ్యేయము మైనయలౌకికవిభూతి యిందేదియేని కలదో! కాని యిది వారిపొరఁబాటే యనరాదుగదా! ఇది విమర్శింపక గొఱ్ఱెదాఁటుగా నిటీవలివారుగూడ నట్లే చెప్పుటమాత్ర మనుచితముగాఁ దోఁచెడిని. సోమనాథుఁడును గవిత్రయమును మీఱెనన్నను ఇంచుమించుగాఁ దత్తుల్యులలో నొక్కఁడు. ఈతఁ డాశుధారను స్వాభావిక మైనదాని నెండఁగట్టి కవితారసాయనమును కుప్పెలఁ గట్టఁ బ్రయత్నించినవారిలో మొదటివాఁడు.

కవిసార్వభౌముఁ డిట్లు భాషకు నాలుగంచులు దీర్చి దిగ్గజముల పాలనమునఁ బెట్టెను. ఆహా మఱచితిఁగదా! యొక మహనీయుని. ఎవరాతఁడు? సహజపాండిత్యుఁడు. ఈమధ్యమలోకనారసుఁడు పైనలువురను మించియే భాషను పోషించెను. ఈతనివెనుక నాఱుసంఖ్యను బూరించువాఁడు స్థూలదృష్టికి గోచరింపలేదు. ఈమాటలచే నింక మహాకవులే లేరనుట కాదు. ప్రాచీనార్వాచీనులలో నెందఱో ప్రతిష్ఠులు కలరు. వారి నెల్లరఁ దడవఁ బోయినచో నాలస్య మగును. ఈయేవురకుమాత్రము వీరే తుల్యులు.

అష్టదిగ్గజముల యవలంబనముననే యాంధ్రి యొకమహారాజును చేపట్టి తదాది యెల్లరకుఁ దాన మహారాజ్ఞి యై పోష్యతను బాసి పోషకురా లైనది. అప్పుడే దిగ్గజములు, వారి తఱువాతివారును దమశిల్పచాతుర్యముఁగొలఁదిని దలా యొక సౌధము నిర్మించి యామెకుఁ గానుకపెట్టుకొని తమకృతజ్ఞతను

దెలుపుకొనిరి. నాఁటికవులలో మేటి యయి పెద్దన్న యెంతయుఁ బెద్దపహించెను. ఈతఁడు తఱచు సార్వభౌముని కవితానుసృతముగఁ గోరిలి చక్కఁగా జీర్ణింపఁ జేసికొనె నని యాతని కవనమే చెప్పక చెప్పుచున్నది. ఈతఁడు నవయుగనిర్మాణచతురాననుఁడు. సార్వభౌముని తరువాతి కవులు సార్వభౌమునట్లే యాతని వెనుకటివా రీతని మనమున నిడికొనక తఱచు గ్రంథరచనకుఁ బూనుకొనలేదు. నాఁటినిబంధనములలో (ఏల ? నేఁటివానిలోఁగూడ) నున్నతమైన యాముక్తమాల్యదను శ్రీకృష్ణరాయఁడే యొనరిచి భాషామహిమ నలరించె నని కొందఱు తలఁచుచున్నారు. 'కా దిది పెద్దన్నతాతగారే చేసి' రని కొందఱు ప్రమాణములఁ జేయుచున్నారు. ఏది యెట్లైనను నాగ్రంథ మతివిచిత్రమై ఒక మానవునిబుద్ధి యిన్నికల్పనలఁ జేయునా యని సందియపెట్టుచున్నది.

ఇప్పటి కాంధ్రభాష నవనవోన్మేషశాలిని యై యప్రతీపముగా వెలింగెను. తరువాతఁగూడఁ బింగళి సూరనాదు లనతిరించి యామెను మహోన్నతి నందించిరి. ఈసూరనన్నయు నొకనూతనస్రష్ట యని వాసికెఁ జెందెను. తరువాతఁగూడఁ బెక్కువురు రసికులు లేకపోలేదు. కాని కృష్ణరాయనిం గోల్పోయినది మొద లాంధ్రభాష తఱచు లోకుల పోషణముననే యుండెను. తుట్టతుదకు తంజావూరు రఘునాథభూపతితో నీమె మహదాశ్రయాభిలాష కుంఠితముకాఁ జొచ్చెను. 'పేరు నన్నయైనను గవిత పసగా నున్న' దను నానుడి వడసినదేమ కూర వేంకటకవి యాతనియాస్థానమువాఁడే కదా ! రఘునాథునికాలముగూడ రెడ్లయు కర్ణాటరాజులయు నాస్థానములం దున్నరీతి కాకున్నను నాంధ్రజననికిఁ గొంత కొంత వినోదస్థానము కాకుండె నని చెప్పరాదు.

ఇట్లు వెన్నెలదినములు గడపి చీఁకటిలోఁ జొచ్చినది మొద లాంధ్రమాత కరుణింపఁదగినయవస్థకుఁ దిగెను. ఎట్లో యాంధ్రపుత్త్రులను వేఁడికొని నేఁటివఱకును మెల్లగా జీవయాత్ర గడపుచుఁ గొంతకాలము త్రోసెను. ఆమెవేఁడుకోలు నంగీకరించి కృతజ్ఞులు కొందఱు తూలనాడక పాలించుచున్నారు. అజ్ఞులు కొందఱు కవరుకొనుచున్నారు. ఇప్పుడైనను గొంద ఱుదారు లెల్లవిధములఁ దమయాయుర్ధనములకొలఁది భాషాసేవఁ జేయుచునే యున్నా రనుట నిర్వివాదము. పలువురు తరుణులు సత్సంఘములఁ స్థాపించి వృద్ధిపఱచుచున్నారు. కొందఱు మహాశయులు ఘనోపన్యాసముల నిచ్చుచున్నారు. కొందఱు ధీశాలురు కంట వత్తి యిడుకొని ప్రాచీనగతుల నరయుచున్నారు. మహనీయు లగుకొందఱు దేశీయప్రభువు లన్నివిధముల భాషాసేవకులకుఁ

బ్రసన్నులై యుదారాశయములఁ దోడ్పడుచున్నారు. కవులు నిరంతర ప్రయాసమును దీసికొనుచున్నారు. పత్త్రికాపత్త్రికలు ప్రసన్నదినచర్యల నడపుచున్నవి. క్రొత్తదారు లుత్పన్నము లగుచున్నవి. వేనవేలు నూత్నగ్రంథములు గృహముల నందగించుచున్నవి. సంతోషమే. కాని వృద్ధికి జరుగు ప్రయత్నములకంటె నవచితిహేతువులే యిబ్బడి ముబ్బడి యగుచున్నవి. ఆంధ్రసోదరులు గొంద ఱవివేకులై తగవులఁ బెంచుచున్నారు. కవులు తీఱనికలఁతలఁ జెందుచున్నారు. కవిత్వ మనిన బలు సులువైనది. ఆశుకవులకు గణాచారులకు లెక్కయే లేదు. పిల్లకవులు, బాలకవులు, చన్నఁబాలకవులు ఎందఱో మహానుభావులు లోకసంగ్రహముపొంటె నవతరించుచున్నారు. ఈత్రోవునఁ బ్రౌఢకవులకుఁ బ్రవేశము చిక్కదు. తరతమభావము లేక యల్పు లధికులమీఁదఁ గాలు ద్రవ్వుచున్నారు. వారైన నుపేక్షింపక జందెము బొడ్డునఁ దోఁపి యుద్ధమునకు సిద్ధు లగుచున్నారు. అశిక్షితులు భాషాసంశీలనముఁ జేయఁ గడఁగినారు. తెలియనివి తప్పు లనుచున్నారు. తమ యధీరహృదయముల కెక్కని భావములను నీరసములు నశ్లీలములు ననుచున్నారు. తెలిసీతెలియని హూణభాషాపరివర్తితముల గిలకరించుచున్నారు. ఈసందడిలోఁ గొందఱు సోమరులు కవితాకాంతకుఁ గనుసైగలు చేయుచున్నారు. ఆమెయో మెటికలు విఱిచి ఛీ తుఫూ యనుచున్నది. బలవంతపఱిచియు మనోరథసిద్ధిం గాంచనేరక వలవంతఁబడి విషయవిరతిమై వెఱ్ఱియెత్తి కవితను గవులను బండబూతులు దిట్టుచున్నారు. పండితులపై శిలావర్షము గురియుచున్నది. వీరికి ప్రాచీనమార్గాభిరుచి లేదు. నవీనమార్గ మంతకుమున్నే చవిగొలుపదు. తెలుఁగు దిక్కులేని స్థితిలో నున్నదను కారణమున నితరభాషలలో ముక్కుదూఱక పూర్ణానుస్వారమును గడించిన ప్రయోజకులు దీనికిఁ దిగి ఎనుబోతు హంసతూలికాతల్పము ననుపించుచున్నారు. సంస్కృత మన్నను దాని మర్యాద లన్నను వీరికి తల కంటగించును. అయినను పెక్కురు నీతివిశారదులు పూన్కిమై భాషోద్ధారమునకు సంధాబద్ధులైనందున నెన్నఁటికైన నిరుపద్రవదశ రాఁ గల దని యొకింత ధైర్యము కలుగుచున్నది.

ప్రకృత మింతప్రస్తావనకుఁ గారణమైనయుత్తమగ్రంథము నొక వర్తమాన పండితకవికోకిలమే యనువదించెను. ఈయన తనపేరు దెలుపక యీగ్రంథము నొకకోశభాండాగారమునఁ జూపి యుండునేని యిది యత్యంతప్రాచీనగ్రంథముగాఁ బరిగణిత మయి యుండెడిది. ఈకవనము సర్వథా ద్రాక్షాపాకప్రచురమై వంకలు లేక నెరసులు దోఁపక ఆద్యంతముల నొక్కతీరై కరువునఁ బోసిన ట్లున్నది. సలక్షణమృదుమధురమైన యింత గొప్పగ్రంథమును రచించి మనగ్రంథకర్త యాంధ్ర

జననిఋణము నీఁగి సమానులలో నుత్తమశ్లోకుఁ డయ్యె నని సానందము చెప్పుచున్నాను. ఇప్పుడును కవితామహార్ణవకర్ణధారు లగుప్రజ్ఞాధనులు పలువు రున్నను నింతటిప్రయాసముఁ దీసికొనుట కడు నక్కజము.

ఇదివఱలో వెలువడిన కవితా సృష్టిలో నాద్యు లెల్లరును 'ధాతా యథాపూర్వ మకల్పయత్' శ్రు. అనునట్లు సంస్కృతపురాణాదులను దెనుఁగించిరి. రెండవతరమువారు దానిలోఁ గొంతమార్పు చూపి రుచి కల్పించిరి. మూఁడవ యుగమువా రగు పెద్దన సూరన ముఖ్యులు ఎట్టులైన నేమి నవయుగ మను పేరు దెచ్చిరి. ఇప్పుడును మనయభినవనాగరకులచే మూర్ఖులు ఛాందసులు పరుశల్వు లని తెగడఁబడు కవితారత్నపంచాననులందఱు నామూఁడవయుగమువారే. కుత్తివారైనందున దుడుకుఁదనము చూపుచుండిరి గాని యీపరమవైదికుల కాక వీ రేల ఛాందసు లగుదురు? ఔరా! మహనీయులయెడఁ దిట్టులుగూడ బిరుదములు భూషణములు నగుచున్నవి గదా! 'అలోకసామాన్య మచిన్త్యహేతుకం ద్విషన్తి మన్దాశ్చరితం మహాత్మనామ్.'

ఇట్లు మూఁడుశతాబ్దములు నిరపాయముగా గడచినవి. ఇఁకఁ గలియుగసృష్టిని మనకుఁ దడవ నేల? పోనిండు! ఈయుగశ్రమమునను వాఙ్మయసృష్టియే మిగుల గడుసుఁదనము గలది. మనగ్రంథకర్తయు నీకోటిసే చేరును. ఈభాషాంతరీకరణము చాలఁ గష్టకార్య మని విజ్ఞులు కేలుఁగి రాపరి గాదు. ఇది మూలమువలె చెలువరాదు. అట్లని మార్పులో నప్పఁబడరాదు. జాగరూకతతో మెలఁగవలెను. ఇప్పుడు గ్రంథకర్తగారు భాషాంతరీకరించినది 'బ్రహ్మాండపురాణము.' బ్రహ్మాండచరిత ప్రతిపాదక మగుటం జేసి యిది బ్రహ్మాండ మని పేర్కొనఁబడెను. ఈగ్రంథ మెప్పటిది? దీని కెందఱు కవులు? ఎన్ని మాతృకలు? ఎన్నిపాఠాలు? శ్లోకము లెన్ని? మొదలగు నానాతవంచాంగము మనకు వలదు. దానికి మనలోఁ గొందఱు పలుగుఱు పాఱలు గైకొని సంసిద్ధు లయియే యున్నారు. ఈమహాపురాణ మష్టాదశపురాణములలోని దని యెన్నికచేయఁబడినది. సాధారణముగా మనపురాణవంక్తు లన్నియు రామాయణ భారత భాగవతములలోని గతార్థము లయ్యు నిందును బలుదెఱఁగుల నూతనాంశములు, నవార్థవాదములు, భూగోళఖగోళవిజ్ఞానములు, హిందూధర్మశాస్త్రసారాంశములు, పైతృకవిధులు, కృషి గోరక్ష వాణిజ్యప్రక్చరితములు, ప్రాచీనార్వాచీనరాజచరిత్రములునైతము విపులముగాఁ నభివర్ణితము కాక పో లేదు.

సృష్టి మొదలు మొన్న మొన్నటిదాఁక సాగిన ప్రపంచచరిత్రమంతయు నిందభిరామగతి సమగ్రముగా ననువర్ణిత మైన దనుటకంటెఁ దీనిం గూర్చి చెప్పఁదగు నది శేషము లేదు. బ్రహ్మాండపురాణాగతము లని వినఁబడు కొన్ని విమర్శనీయము లైనయసంబద్ధపుగాథ లిందుఁ గనఁబడలేదు.

మన గ్రంథకర్తగారును స్వప్నగాథ నొకదానిం జూపి మన పిన్ననాగరకుల నులికించుచున్నారు. ఇక్కాలమున స్వప్నము రానివారును ఋషు లనుపించుకొనవలె నని దొంగస్వప్నములు నటించి యందలిమర్యాద చెఱుపుచున్నందున నీవిషయ మైనదూషణ భూషణ తిరస్కారములు మనకు వలదు.

నవనాగరకులఁ దలనొవ్వఁ జేయుస్వప్నగాథ, నూతనసంభాషణము, స్త్రీపురుషపరివర్తనము, మృతజీవనము, అయుతాయువులు, జరామరణపరివర్తనములు మొదలగు కొలఁదివిషయములు తక్కఁ దక్కిన వన్నియు నతిరమణీయములు. గ్రంథ మామూలాగ్రము 'తు, చ' తప్పకుండఁ బరివర్తించఁబడినను మక్కికి మక్కి యనునట్లు గాక సందర్భరమణీయముగాఁ జిన్నచిన్న మార్పులు చేయఁబడియే యున్నవి.

అతిదీర్ఘము లగువంశానుచరితములు, జాబితాలు నైతము పద్యములలోఁ గుక్కి యుక్కిరిబిక్కిరి గాఁ దా విసిగి చదువరులను విసిగింపక తగుతావుల వలయునన్ని నాజూకువచనముల వ్రాసి పద్యము లన్నియు నాతిదీర్ఘసమానములుగా క్లిష్టార్థములుగా మనోహరశైలిఁ బొందుపఱిచెను. గ్రంథమంతయు నొక్కతీరున శబ్దాడంబరము లేక కైశికీప్రధాన మై వ్యాకల్పిత మనుపించుచున్నది. దీని నంతయు నామూలాగ్రము నేన పరామర్శించితిని. ఒక్కచో గానవిషయమునఁ గతిపయ శ్లోకములు దక్క నెచ్చటను లేశ మైన విడువఁబడక మూలమంతయు నోపిక మైఁ బరివర్తితము చేయఁబడియెను. ఈగ్రంథమును నేత ద్రచయితయుఁ దమగుణదోషములఁ దామే తెలుపుకొనుకారణమున నే నంతగా మిథ్యాస్తుతిఁ జేయఁ బని లేదు. ఇట్టిసులభశైలితోఁ గూడి నిర్దుష్ట మైనయీలాక్షణికుని మధురవాక్కులెంతయు శ్రవణమధురము లై సహృదయ హృదయాకర్షణముఁ జేయఁ జాలి యున్నవి. ఆంధ్రగీర్వాణముల నత్యంతము కృతశ్రముఁ డగునీయిద్దఱుతల్లుల బిడ్డఁడు రెండావులదూడ యాయాచోటులఁ దత్తదుచితమర్యాద లొసఁగి యుభయ కవిలోకమును భక్తిమై నారాధించియున్నాఁడు. విసుగు చెందక భాషాప్రపంచమును బెంచి మాతృభాషకుఁ గృతజ్ఞుఁ డయ్యెను.

ఇందుఁ బూర్వోక్తిన వాంధ్రకవి వైయాకరణ రహస్యములు పెక్కులు లక్ష్యవంతము లై కనుపట్టుచున్నవి. గ్రంథ మింత పెద్ద దైనను రేఫసాంకర్యమునకుఁ జోటు దొరక దయ్యెను. కవి యోపికమీఁదఁ దనగ్రాంథికతను వాగ్ద్వారమునఁ గావు పెట్టి కులము చెఱుచుకొనకుండ రేఫలకుఁ బృథక్త్వం క్తి నిర్దేశించెను. ఈమహాగ్రంథ మెల్లదెలుఁగుల భాషాపరిచయాభిలాష గలవిద్యార్థులకు ననవరతము పఠనీయము.

ఈమహాపురాణనిబంధనమున దారుకావనవృత్తము మొదలగుపట్టుల నిప్పటిరీతిని బట్టి కొన్ని యశ్లీలములు వ్యక్తపడుచున్నవి. అది పరివర్తకుల తప్పు కాదు. ప్రాచీనగ్రంథము లన్నియు నిట్లే యున్నవి. అయినను నిట్టిచోటులఁ గవి యెంతయు నిపుణతతో యవనిక నలవరిచెను. ఎల్లగృహస్థులు దీని నాదృతి మీఱ జదివి యిహాపరముల నంది కృతకృత్యతఁ గాంతురు గాక.

ఇఁక నేభాషలోనుండి యైనను గ్రంథములఁ బరివర్తించువా రిట్టిశైలి నవలంబించిన నెంతయు ముద్దుగా నుండును. మనయాంధ్రసాహిత్యపరిషత్తు వారును, విజ్ఞానచంద్రికవారును మున్నగుసామాజికు లిట్టిగ్రంథములకుఁగూడఁ బ్రోత్సాహ మొసఁగిన నెంతయు సమంజసగతి భాషాజనని పెంపొందఁగలదు.

ఇఁక నిక్కవి పరిశుద్ధధారాప్రదర్శన మొకింత రుచిచూడక తప్పదు. గతి చెడక బిగువు తప్పక శరవేగము గలకతిపయపద్యముల నేఱి నాప్రతిభ కొలఁది సహృదయులకుఁ గాన్కపెట్టికొనుచున్నాను.—

చ. ఫలరసమట్లు పానకము ♦ భంగి నవీనసుధాక్రియన్ మహా
లలితసుధారసంబునలె ♦ లాలితగవ్యపయఃప్రకీవ ను
జ్జ్వలశుచిఁబోలె మండుచును ♦ బాలుచు సర్వజనాంతరక్రియన్
వెలయుచు నన్నయబ్బివచ ♦ విక్రమసంకవ గ్రాఁ బట్టితిన్.

అనుషంగ. ౨ అ. ౮౫౫ ప.

ఉ. కందదు తే కోఁకింతయును ♦ గాంతిని బాయదు వక్త్రనీరజం
బందము దప్పి యొప్పడ ♦ పత్తులు, జాలుక తత్తజిల్ల బా
సందము నించుకంతయును మానంబు త్యజింపదు ఘోర మాలిమం
బుం దమిఁ జే గ్రహించి కడుఁ ♦ బూనికఁ బ్రాణము వెళ్ళఁ బార్వతీ.

అనుషంగ. ౨ అ. ౮౫౭ ప.

ఉ. ఘోరవిషానలం బిటుల • కుత్తుకలోనికిఁ బోవఁ గంఠమున్
దారుణ మైనయవ్విషము • తాఁకుటచేతను గృష్ణవర్ణ మై
చారుతరోత్పలాభ మయి • సాంద్రముగాఁ గనుపట్టె నద్దిరయో
చూ రమణీమణీ, యిపుడు • చూడఁ గనంబడు నైల్య మంతయున్.

అను. 2 ఆ. 358 ప.

ఉ. ఒక్కెడ నవ్య రౌద్రమునఁ • నొక్కెడ గానము సేయుఁ జక్కఁగా
నొక్కెడ నాట్యమాడుఁ గడు • నుజ్జ్వలవేషము సొంపు మీఱ వే
ఱొక్కెడ సారసారకును • యోజనచేయుచు నేర్పు చుండు ని
ట్లొక్కెడ నక్కడం జనక • యొల్లెడలం జరియించె స్వేచ్ఛ మై.

అనుషంగపా. 3 ఆ. 62 ప.

ఉ. ఇవ్విధి నమ్మహేశ్వరుఁ డహీనధరుండు విచిత్రరీతిగా
నవ్వనమందుఁ గ్రమ్మరుచు • నాడుచుఁ బాడుచు నుంటఁ జూచి యా
పువ్వులఁ గానిశ్రేటులకు • బుద్ధులు చంచలవృత్తి నొందుటన్
నెవ్వగఁ బూని మానిరమణీమణు లాతనిఁ గోరి రంతయున్.

అనుషంగపా. 3 ఆ. 63 ప.

తే. రసికమణివోలె దర్పకారాతి చారు
వేషమును దాల్చి యాడంగ • వెలఁదు లాకట
వడ్డగించిరి శంకరునతను తీవ్ర
విశిఖరుచితాపమును బొంది • వెఱ్ఱు లగుచు.

అను. 3 ఆ. 64 ప.

చ. ఖరకరుదుస్సహప్రబల • కాంతిసహస్రము వెల్గు చుండ నం
బరమునఁ దారకల్ రుచులఁ • బాసి యడంగినయట్లు లంబికా
వరునవిబార్య తేజము విజృంభణఁ దీక్షము నా మునీశ్వర
స్ఫురదురు తేజముల్ దెగడి • శోభిలకుండఁగఁ జేసె నత్తతిన్.

3 ఆ. 76 ప

తే. క్షమయును, ధృతియు, నహింసయు, • శాంతిమూల
క మగువైరాగ్యమును సర్వకామనియతి
మాన మవమానమును నివి సమాన మనెడి
బుద్ధియును వీనిచేఁ గప్పఁబోలు తనువు.

3 ఆ. 171 ప.

ఉ. ఒక్కొకవేళ లోకముల • నొయ్యనఁ బుట్టఁగఁ జేయు చుండు వే
ఱొక్కవ నొక్కవేళ జనమండలముం గడుఁ బ్రోచు చుండు న
ట్లొక్కొకవేళ దాని లయమొందెడునట్లుగఁ జేయు చుండు నీ
రెక్కఁగ భూతనాథునికి • శేబరముల్ గన మూఁడురీతులన్.

ఉపోద్ఘాతపా. 1 ఆ. 146 ప.

చ. మనము విచంచలం బయి స•మస్తపదార్థవిరక్తిఁ జాల్చెడన్
గనుఁగొనఁ జాలి యయ్యో నిఁకఁ • గాలము ప్రుచ్చుట పాడిగా దటం
చనునయ మొప్ప నెంచి యము•లాత్ముని చెంతకుఁ బోయి శారదా
ఘనకుచకుంకుమారుణిత•శ్మశ్రుకరంబుల దువ్వి యిట్లనున్.

ఉపా. 1 ఆ. 209 ప.

చ. కనుఁగొన వేడుకయ్యె నిఁక • గాదిలిపుత్త్రిక, యీతపంబు చా
లును మది మెచ్చు వచ్చె నొరు•లుఁ దప మిట్టులు చేయ నేర రం
చును దృఢ మయ్యె నెన్నఁడును • జూచి యెఱుంగను నిశ్చయమ్ము నీ
మనమున నేమి కోరె దను • మానము మాని వచింపుమీ యనన్.

ఉపా. 1 ఆ. 210 ప.

మ. కనియెన్ దివ్యతపఃఫలాయిత వనం•గస్ఫారదేహున్ అన
ఘ నవకాయున్ మహితోజసున్ శిశిరరు•క్కాంతాస్య దీర్ఘాక్షునిన్
వనజాతోద్భవతుల్యు సద్గుణనిధిన్ • వర్ణ్యప్రభావోన్నతున్
వినుతప్రాభవకశ్యపాత్మభవు సం•ద్వ్యోత్తుం గుమారుం గ్రుధన్.

ఉపా. 1 ఆ. 259 ప.

ఉ. పిల్లలు తప్పు చేసినను • బెద్దలు శాంతము నూని యోర్తురో
తల్లిరొ పాపినైతి నయి • త ప్పొనరించిన నన్ క్షమింపు మం
చుల్లము రంజిలం బలుకు • మున్నశతక్రతుఁ గాంచి యాత్రి నెం
చెల్లిన నేడ్పు నాదితి వి•వేకము లేమిని ఖిన్నచిత్తయై.

ఉపా. 1 ఆ. 265 ప.

ఉ. కన్ను లనీటి నాఁపి మదిఁ • గల్గినశోకము నిర్వహించి యా
యన్నలమిన్న యింద్రుఁ గని • యాతఁ డొనర్చిన కార్య మెంచి తా
నెన్నివిధంబులం గవిన • నింకను గార్యము లేదటంచు జ్ఞా
నోన్నతి నిశ్చయించి నయ•మొప్ప వచించె సుశాంతచిత్తయై.

ఉపా. 1 ఆ. 266 ప.

ఉ. వాలి పరాక్రమైకస్పృత•వైరిచిరత్నకిరీటమాలి దో
ర్మూలధృతాద్రిపాలి గుణ•ముఖ్యమణీగణశాలి యంచు నెం
తో నలిమీఱఁ జెప్పకొనె • ధూర్తుఁడు రావణుఁ డార యిట్టిఁడే
వాలిఁ గనుంగొనం దగు న•పారభుజాబలసార మేర్పడన్. 391 ప.

తే. గగనవనితయు రక్తాంశు•కంబు గట్టి, వెలయు చుండఁగఁ దారకా•వితతి సుమము
నడఁచు బంధూకకుసుమాయి • తారుణాంశు,సంతతులు నిండ వ్యాపించె • సాంద్రముగను.

ఉపా. 2 ఆ. 302 ప.

క. మెల మెల్లనఁ బ్రాభాతిక, మలయానిల శిశువు కుముద • మండిత సరసీ
తలముల స్పృశించి శీకర, విలసితవనవీధినుండి • వెడలెన్ బలుచన్.

ఉపా. 2 ఆ. 308 ప.

చ. సరసిజముల్ హసింపఁ దమి ♦ షట్పదముల్ గళ మెత్తి ఝుంకృతి
స్ఫురణమునన్ దిశావితతి ♦ సొంపుగ నింపఁ గులాయవాసముల్
ద్వరగఁ ద్యజించి యొల్లెడం ♦ బ్రాలుచుఁ బక్షులు దిక్కితాన మం
బరమును సావరింప సితవర్ణము లంతటఁ దోఁచె నెల్లెడన్.

ఉషా. 2 ఆ. 308 ప.

సీ. రవికాంతశిల్లెడ ♦ రయమున వ్యాపింపఁ గటికిచీఁకటు లెల్లఁ ♦ గళవళింప
నలయుత్కరుచులు తలముంతన క్షీణింప సౌగంధికాళి శిక్షముల వంప
సరసీరుహంబులు ♦ చయ్యన వికసింప దిక్కుహిళాస్యముల్ ♦ తెల్వి నింపఁ
విహగాజితంబులు ♦ పెంపున వహియింప విషయసుఖాసక్తి ♦ వెక్కళింపఁ
తే. కర్మఠులు వేగ స్నానాది ♦ కాల్యకృత్య
ములను దగ నిర్వహింపఁ బ్రేమముడివి సుదయ
శిఖరిశిఖరాగ్రమున దివ్యసింహపీఠి
నలిమొదంబున నినుఁ డబ్బె ♦ యధివసింప.

ఉషా. 2 ఆ. 312 ప.

గ్రంథవిస్తరభీతిచే నింకను జేయఁదగునిందలిగుణదోషపరామర్శము చదువరులకే విడిచితిని. ఇందు నాప్రాజ్ఞంమన్యతాహేతుకము లైనదోసఁగుల దిద్దికొనఁ జేసి యనుగ్రహముసూపఁ బండితాఖండలుల వేఁడికొనుచు నింతట విరమించెదను.*

10 – 8 – 1918
ఆదిసరస్వతీనిలయము.
చెన్నపురి:

ఇట్లు విన్నవించు భాషాసేవకుఁడు,
పంచాగ్నుల. దక్షిణామూర్తిశాస్త్రి.

* ఇందలి పోలికలు తాత్కాలిక విచ్ఛిత్తిమాత్ర చరితార్థములు.

సంపాదకీయ భూమిక.

"యస్మాదిదం జగదజాయత యత్ర తిష్ఠ
త్యంతే సమస్తమిద మస్తముపైతి యత్ర,
తస్మై నమ స్సదసదాదివికల్పశూన్య
చైతన్యమాత్రవపుషే పురుషోత్తమాయ." (విష్ణుపురాణము.)

శ్రీ పరతత్త్వమూర్తి యద్వితీయుం డయ్యును, సకలభూతాంతర్యామి యయ్యు, లీలాకల్పితలోకజాలుం డై యట్టిలోకంబులందు నధర్మవృద్ధి కాఁగ దాని నడంచుపొంటె బహువిధావతారముల నెత్తి యధర్మము నడంచి ధర్మమును నిలుపుచుండు.

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే."

అను నీవ్యాసోక్తి పై యభిప్రాయమునే తెలుపుచున్నది కదా!

అట్టి భగవంతుని యవతారములలోఁ బదియవతారములు ప్రాముఖ్యము లయియున్నవి. భగవంతుఁ డవతరించుటకు ముందు బహువిధముల దుష్టులు విజృంభించి శిష్టులను బాధించుచుందురు. శిష్టులు చేయునది లేక భగవంతునిం బ్రార్థింతురు. అప్పుడు భగవంతుఁ డాకాలమున నాపాపాత్ములమూఁకను ద్రుంచుట కనువగు రూపమును ధరించి వారిం దునుమును. ఇది యొకవిధమున నవతారమునకు ఫలము.

మనుష్యులు మందబుద్ధు లై యలసు లై శ్రుతిస్మృతులం జదువుకొనక స్వేచ్ఛగాఁ దిరుగుచుండఁగా నట్టివారి నుద్ధరించుపొంటె శ్రీభగవంతుఁడు వ్యాసరూపమున నవతరించి శ్రుతిస్మృతుల యర్థమును బురాణరూపమున వెలయించి యుపదేశించి పామరులను శిష్టులను జేయుచుండు. ఇది యొకవిధమున నవతారమునకు ఫలము.

అట్టి వ్యాసోక్తపురాణములు పదునెనిమిది.—

శ్లో. మద్వయం భద్వయం చైవ బ్రత్రయం వచతుష్టయమ్,
అనాపలిఙ్గకూస్కాని పురాణాని పృథక్పృథక్.

మత్స్యమార్కండేయములు, భాగవతభవిష్యమును, బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మకైవర్తములు, వామన, వాయు, విష్ణువారాహములు, అగ్ని, నారద, పద్మ, లిఙ్గ, గారుడ, కూర్మ, స్కాందములు పదునెనిమిదిపురాణములు.

ఈపురాణశ్లోకసంఖ్యగూడ శ్రీదేవీభాగవతమునఁ జెప్పఁబడియున్నది.

వేదవ్యాసమహాముని శ్రుతిస్మృతులయర్థము దురవగాహము కావున మానవులవ్వానిని బఠింప మానియుండుటం గాంచి యాయర్థమునే పురాణములయం దిమిడ్చి కథారూపమున వెలయించిరి కావునఁ బురాణములు కలియుగమున మహోపకారమును జేయునవి యని చెప్పుట యద్భుతముగాదు.

అట్టిపురాణములలో బ్రహ్మాండ మొక్కటిగదా, ఈపురాణమునందు బ్రహ్మాండచరిత్రము విపులముగఁ జెప్పఁబడియుంటచే బ్రహ్మాండపురాణ మనుపేరు దీనికిఁ గలిగినది కాని పెద్దది యగుటవలనఁ గా దని యెఱుంగఁ దగు.

"బ్రహ్మాండచరితోక్తత్వా ద్బ్రహ్మాండ మితికీర్తితమ్"

కొంద ఱలసులు స్వేచ్ఛగాఁ గొన్నికథలను గల్పించి యవి ప్రమాణములుగఁ బరిగ్రహింపఁ దగిన వని నిర్ధారణచేయుటకు నివి బ్రహ్మాండపురాణములోనివే యని చెప్పుచుందురు. ఎన్నియో స్థలపురాణములు, ఎన్నియో వ్రతములు, ఎన్నియో గాథలు, ఎన్నియో రాఁబోవు వృత్తాంతములు దీనియం దున్నట్లు చెప్పుదురు. ఇట్లు చెప్పునట్టివారు కొంచెము చదువుకొనిన వారే కాఁబట్టి యెచ్చటనైనం జూడనిది చెప్ప సాహసింతురా యని కొందఱు నమ్ముదురు. నేను భగవద్దివ్యక్షేత్రదర్శనాసక్తమతి నై చిదంబరక్షేత్రమునకుం బోయి యాభగవద్దివ్యక్షేత్రమును జూచి యాస్థలమాహాత్మ్యమును జదివి తెనిఁగించిన మేలని నిశ్చయించితిని. తరువాత నొక్కమహాత్ముఁ డాక్షేత్రమాహాత్మ్యమును వివరించి యిది బ్రహ్మాండపురాణములోని దని చెప్పెను. వేఱొకపండితశిరోమణి నాయం దనురాగము గలవారు గావుననే ఆమాట కల్లయనియు, నాపురాణమును జూచిన పిదపఁ దెనుఁగించవలసిన దనియు హెచ్చరించిరి. బొంబాయికి వ్రాసి నూతనముగా ముద్రింపఁబడియున్న నీపురాణమును దెప్పించి చదివితిని. ఆగాథ దీనియందుఁ గనఁబడలేదు. బ్రహ్మాండపురాణ మనంత మని కొందఱు చెప్పుచుందురు. దీనిసంఖ్య పండ్రెండువేలు. దీనిని సాంతముగాఁ జదివితిని. ఇందు సర్వానందర్భము లైనగాథలు లేవు. ప్రపంచస్థితి విశేషముగ వర్ణింపఁబడినది. వర్ణనాంశములు మిగుల రమణీయములై యున్నవి. హిమాలయము, మునులయాశ్రమములు వర్ణించు ఘట్టములు చూడఁగా నవి స్వభావములే కాని విరుద్ధములు గావని చెప్పఁదగి యున్నవి.

ఈపురాణము చదివినయెడల మనపూర్వులేయేరీతి వర్తించిరో, ప్రపంచమెట్లెట్లభివృద్ధి నొందెనో, మనుష్యులయాచారము లెట్లెట్లు మాఱినవో తెలియఁ గలవు. కొన్ని యిచ్చట నుదాహరించుచున్నాను.—

సృష్టి.

ప్రపంచము జలమయముగా నున్నతఱి శ్రీవిరాట్పురుషుఁడు సృష్టిచేయనెంచిన యథాపూర్వముగా సృష్టి గల్గెను. అక్కాలమందలి మానవులు జాతిభేదములు లేక యుండిరి. పశుపక్ష్యాదిజంతువులు తఱచుగ లేవు. కందమూలములు, ఫలములు, పుష్పములు మానవుల యుపయోగముకొఱకు వెలసి యుండెను. ఇవి జ్ఞానప్రదములు గావున నాకాలపుమానవులు వాని నుపయోగించుకొనుచుండిరి. పృథివీతల మధికోష్ణశీతవిరహితముగ నుండెను. అమ్మానవులు మనస్సున నేది కోరిన నది వారికి లభించుచుండెను. పాతాళమునుండి భూమికిని, భూమినుండి యూర్ధ్వలోకములకును తపోమహిమచేఁ బోవుచుండిరి. వారికి వయస్సు చిరకాల ముండెను. సృష్టి సంకల్పమాత్రమునఁ గలుగుచుండెను. విశ్వసమానరూపములు గలవారు పుట్టుచుండిరి. చిరతరాయుస్సు వారికుండెను. ఈర్ష్యాదిదుర్గుణములు వారికి లేకుండెను. ఇట్లు కొంతకాలముగడచెను. తరువాత మానవులకు మానససిద్ధి నశించెను. త్రేతాయుగ మారంభ మయ్యెను. మేఘములు వర్షించుటయు, నదులు ప్రవహించుటయు నక్కాలమునఁ గల్గిన క్రొత్తవింతలు. అప్పు డమ్మానవులు దట్టముగ నున్నవృక్షముల క్రిందఁ గాఁపురముండిరి. అంతకుముందున్నవనితలకు జీవితాంతమున నార్తవము గలుగుటయు, సంతానము లభించుటయు నాచారము. త్రేతాయుగమున నాయాచారము మాఱి ప్రతిమాసమున నార్తవము గల్గుచుండెను. మఱియు నప్పటివారు వృక్షములనుండి ఫలములను, దివ్యవస్త్రములను, అలంకారవస్తువులను బరిగ్రహించుచుండిరి. తేనె చెట్లనుండి దిగజాఱి కాలువలుగట్టి పాఱుచుండెను. ప్రతివృక్షమునందును, ప్రతిపర్ణమునందును మధువు పుట్టుచుండెను. వానిం గడుపారఁ గ్రోలి వారు వర్తించిరి. కాని యప్పటివా రప్పదార్థముల సంగ్రహించి నిలువగా నుంచుకొను నిష్టముగలవారు కారు. కొంతకాలముకాఁగా వారియందు లోభగుణ మంకురించెను. వారావృక్షములనుండి బలవంతముగఁ దేనెను గ్రహింపసాగిరి. అస్సృష్టి యంతట నశించె. ఆవృక్షములకే కల్పవృక్షము లనిపేరు. అంత నల్పావశిష్టము లగువృక్షములం గాంచి వారు వెతలఁ బొందిరి. అపుడు కాలగతిచే శీతోష్ణాదిద్వంద్వబాధలు మెండయ్యె.

గృహనిర్మాణము.

శీతోష్ణాదిద్వంద్వబాధల కోర్వఁజాలక యోజించి యోజించి గృహములనిర్మించుకొనుట ముఖ్య మని తీర్మానించుకొనిరి. బుద్ధిమంతు లొకచోటఁ జేరి వివిధవిధ

ముల గృహనిర్మాణశాస్త్రముల నేర్పఱచిరి. నదులబాధలు లేకుండఁ గోటలుకట్టిరి. భూమిని త్రవ్వి వాపీకూపములనుండి జలమును గైకొనుచుండిరి.

గృహశాస్త్రము.

నగరములు, పురములు, గ్రామములు మొదలగుపేరులతో వారు నూతన సృష్టి నొకదానిం జేసిరి. గృహములు స్వేచ్ఛగాఁ గట్టుకొనక హస్తాదిప్రమాణముల ననుసరించి కట్టవలయు నని తీర్మానించుకొనిరి. గృహముల యౌన్నత్యము, ప్రాకారాదుల లక్షణములు, మార్గముల పరిమాణము, మొదలయిన విషయములను జక్కఁగ సిద్ధాంతము చేసికొనిరి. ఆహా! ఏమి వారిబుద్ధి మహిమ!! ఆగృహములయందు వారు సుఖముగ నివసించిరి. కొంతకాల మిట్లు గడచెను. ప్రజాసంఘము వృద్ధియాయెను. గ్రామముల సమీపమందున్న యడవులు నశించెను.

సస్యముల సృష్టి.

అంతట భగవదాజ్ఞచే మనుజులకు భూమిని దున్ని బీజములం జల్లి సస్యములఁ బెంచవలయు నన్నయూహ యొకటి కల్గెను. వడ్లు గోధుమలు మొదలగుసస్యములను వారు పండించుకొనిరి. క్రమక్రమమున వారికి మాంసాశనము పాపమనియు, హేయమనియుం దోఁచె.

ప్రభుత్వము.

అప్పు డమ్మానవులకుఁ బాలకుఁ డొకఁ డుండినఁగాని మేలు లే దని తోఁచెను. అప్పటివారిలో బలవంతుఁడును, నీతిశాస్త్రవేత్తయు, భూతదయగలవాఁడును నగు వానిని బాలకత్వమున నునిచిరి. కొంతకాలము దనుకఁ దదాజ్ఞలో మెలఁగుచుండిరి. త్రేతాయుగాంతమున మరల సల్లకల్లోలములు గలిగెను. అందఱును శాస్త్రవిహితాచారముల మీఱి యిచ్చవచ్చినరీతి మెలఁగసాగిరి.

వృత్తులు.

అప్పుడు భగవదంశసంభూతు లగుమహాపురుషు లొకచోటఁ జేరి యీనియమముల నేర్పఱచిరి. బ్రాహ్మణులకు యాజనాధ్యాపనదానప్రతిగ్రహములు వృత్తులు. క్షత్రియులకు ధర్మమతులం గాపాడుటయు, దుష్టుల నిగ్రహించుటయు, సైన్యముల సంగ్రహించి యుద్ధము సేసి ప్రజాక్షోభము బాపుటయు వృత్తులు. వైశ్యులకుఁ బశురక్షణము, వ్యాపారము, కృషియు వృత్తులు. శిల్పములను జేయుట, సేవయు నివి శూద్రులకు వృత్తులు. బ్రహ్మక్షత్రియవైశ్యులు ద్విజ లనంబడుదురు. ద్విజలకు నధ్యయనదానములు సామాన్యవృత్తులు. ఈనిర్ణయముల నెల్లవారు నామో

దించిరి. ఆశ్రమములు, వాని ధర్మములనుగూడ వారప్పుడు నిర్ణయించిరి. కొంతకాల మిట్లు గడచెను.

ఈనిర్ణయములలోఁ గ్రమముగఁ గొన్నిమార్పులు కలిగెను. వానినెల్ల వ్రాయఁ బూనిన నీపురాణమును వచనకావ్యముగా వ్రాసిన ట్లగును. యుగధర్మములు మొదలగు నవి యెల్ల సందంముఁ గన నగు దిక్ప్రదర్శనార్థ మిందుఁ గొన్నింటి నుదాహరించితిని.

ఆరోగ్యము.

పృథివి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, సూర్యుఁడు, చంద్రుఁడు, దీక్షితుఁడు వీరు శివుని యష్టమూర్తు లనఁబడుదురు. అట్టిపరిశుద్ధపదార్థములయందు ననఁగా ప్రాతస్సాయంకాలములయందు సూర్యునిఁ జూడరా దనియుఁ, జూచినచోఁ గీడు మూఁడుననియు, సూర్యునిఁ జూచుచు మూత్రపురీషముల విడువరాదనియు నీరీతిగా నేపదార్థములయం దేయేపనులు చేయరాదో ఆనిర్ణయము నక్కాలపుమహర్షులు నిర్ధారణ చేసిరి. ఇట్టివిషయము లెన్నియో యిప్పురాణమునఁ జెప్పఁబడి యున్నవి.

ద్వీపవిభాగము.

భూగోళప్రశంసలో ద్వీపవిభాగము చక్కఁగా వర్ణింపఁబడినది. ఏయేద్వీపముల నేయేపర్వతములు, నదులు ప్రధానములో వాని యాయావిస్తృతులు చక్కఁగ వర్ణితములై యున్నవి. ఏద్వీపములయం దున్న మనుష్యు లెన్నిసంవత్సరములు జీవింతురో, వారి యాహారాచారదేహచ్ఛాయ లెట్టివో యిందు వివరింపఁబడి యున్నవి. ఇట్టిభేదములు గలుగుటకుం గారణ మాభూమియు, శీతోష్ణాదులును గారణంబు లనియుఁ జెప్పఁబడినది. ఔరా! మనపూర్వు లెట్టియెట్టివిషయములఁ గనుఁగొనఁగల్గిరో తెలిసినది కదా! యంత్రసహాయములకన్న నిర్మలతపశ్శక్తియే మిన్న యని చెప్పవచ్చును గదా.

ఖగోళవిషయము.

పురాణము లన్నియు నీఖగోళవిషయమున నించుమించుగ నొకవిధముగనే యున్నవి. జ్యోతిశ్శాస్త్రమును బట్టి చూడఁగా నిందలి కొన్నివిషయములు విరుద్ధములుగఁ గన్పట్టుచున్నవి. భూమికి సమీపమున సూర్యుఁడు, వాని పైఁ జంద్రుఁడు నున్నట్లు పురాణములయందుఁ జెప్పఁబడి యున్నది. ఐనను "యద్యదుద్దేశేన ప్రవృత్తం తత్తదంశ ఏవ ప్రమాణమ్" అను న్యాయము ననుసరించిన నేలాటిసంశయములు గలుగఁబోవు. ఒకవిషయమును సిద్ధాంతము చేయునపుడు నడుమనడుమ చెప్పఁ

బడు శాస్త్రాంతరవిషయములు సిద్ధాంతములు కానేరవు కదా! ఆవిషయములను శాస్త్రాంతరములఁ జదివి తెలిసికొనిననే సిద్ధాంతము తేలును.

గాథలు.

భాగవతాదిపురాణములయందుఁ జేర్కొనఁబడియున్న గాథలే యిందునుఁ గొన్ని సంగ్రహముగను, గొన్ని విపులముగను జెప్పఁబడి యున్నవి. హాలాహల భక్షణము, మొదలైనకథలలో నించుక భేదము కన్పట్టుచున్నది. పరశురామచరిత్రము సమగ్రముగ నిందు వర్ణింపఁబడినది. సగరాదుల చరిత్రములుగూడ మనోహరముగ వర్ణింపఁబడి యున్నవి. పితృప్రశంసయుఁ, దత్కృత్యకలాపమును బెంచి వ్రాయఁబడినది. యజ్ఞప్రశంసయు, యాగార్హవస్తునిర్ణయము, చక్కఁగా వివరింపఁబడినది. అవ్వి యివ్వి యని చెప్పనేల? పెక్కుగాథలు, పెక్కుధర్మములు విపులముగ నిందు వక్కాణింపఁబడి యున్నవి యుగధర్మములు, భవిష్యత్కాలధర్మములు, భవిష్యద్రాజప్రశంసయు, సముచితముగ నిర్ణయింపఁబడినవి. ఏయేవిషయము లిందు వక్కాణింపఁబడినవో యాసంగతియంతయు గ్రంథము చదివినచో బోధపడఁ గల దని వేఱుగఁ జెప్పవలయునా?

భాషాంతరీకరణము.

ఈపురాణము నాంధ్రీకరించుటలో నేను గొంతదనుకఁ బ్రాచీనాచారము నవలంబించితి. సంస్కృతమున కిది ఛాయవలె నుండును. మూలార్థము వదలలేదు. ఒక్కొక్కతావున విశేషణముల వదలితిని. కొన్ని తావులఁ గ్రొత్తవిశేషణములం జేర్చితి. భగవద్వర్ణనములు, మహాపురుషులవర్ణనములు వచ్చినపుడు క్రొత్తవిశేషణములను జేర్చిన సమంజసమే యని నాతాత్పర్యము. కథాభాగమును మాత్రము వదలలేదు. ఒక్కొక్కతావున నితరపురాణగాథలు వచ్చినపుడు సంగ్రహముగ నిందున్న దానిని గొంచెము పెంచి వ్రాసితి. ఇదియు నామార్గము. మొత్తము మీఁదఁ బురాణార్థము చెడకయుండ వ్రాసితి నని నమ్ముచున్నాను. ఎందేని లోపము లున్న విద్వత్కవులు క్షమింతురుగాక. వారిని నేను బ్రార్థింపవలసిన యవసరమే లేదు. "కిం వా ప్రార్థనయా పరోపకృతిషు స్వాభావికః సద్గుణాః" అను ప్రాచీనసూక్తి యుండనేయున్నది కదా. మఱియు నెందేని ఛందోవ్యాకరణాది స్ఖాలిత్యము లున్న నాకుం దెలిపిన ద్వితీయముద్రణమున కవకాశము గలుగునేని సవరించుకొనియెద. ఇదియుఁగూడ సంద అనుమాటయేగాని క్రొత్తమాటకాదు. తప్పులను దెలుపుటకు విద్వాంసు లనుమానించరాదు. అట్లుతెల్పుట నా కుపకారమే యని సత్యముగ నమ్ముచున్నాను. నే నిట్లు నమ్ముచున్నాను గాని పండితు

లట్లు చేయఁ బూనను. పురాణమును మొదట చదివి యాంధ్రీకరణ మెట్లున్నదో విమర్శించి కవి యిట్టిపొరపాటు పడె నని తెలిపి, యీయుపకారము కృతికర్తకుఁ జేసిన మే లని యూహించి, యట్లు చేయ నోపికఁ దెచ్చుకొని, యప్పనిని నెఱవేర్చువా రిక్కాలమున మిక్కిలి యరుదు. గ్రంథమును బంపిన మఱుదినమే "మే మీగ్రంథమును సాంతముగాఁ బఠించితిమి. ఆనందాంబుధి నోలలాడుచున్నాము. గ్రంథము దివ్యముగనున్నది. మేము చదివిన గ్రంథములలో నిదియే శిరోభూషణము. ఇది కవితావధూటి కొకయమూల్యాభరణ మని సత్యముగఁ జెప్పఁగల" మని వ్రాయు నాచారము గలిగి యున్నయిక్కాలమున నే నిట్లు ప్రార్థించుట యనవసర మని యూరకుండు నంత సాహసము నాకు లేదు. శ్వేతపాషాణములలో రత్నములవలె నిఁకను గొందఱు పరశ్రేయస్సు నభిలషించి కృత్యము నెఱఁగినవా రున్నారు. ఈగ్రంథమునఁ గొంతభాగ మట్టె వారికే పంపితిని. చదివియే వారియభిప్రాయముల నిచ్చియున్నారు. అవి యీ గ్రంథారంభమునఁ గనఁబడు. ఆర్యశిరోమణులారా! ఇఁక బెంచి వ్రాయనేల? గ్రంథము మీకుఁ గానుకగా నిచ్చితిని. తప్పులున్న మీవే. మీపుస్తకమును మీరే సవరించి చక్కఁజేసికొనుఁ డని నే నేల ప్రార్థింపవలయు. అది మీకు విధియై యున్నది. ఉపోద్ఘాతపాదమునఁ జతుర్థాశ్వాసమున 660-వ పుటలో 93-వ పద్యమున గాంధర్వమాహాత్మ్యము చెప్పఁబడియె. సంస్కృతమున 61-వ అధ్యాయమున 27-వ శ్లోకమున నామహిమ వర్ణితమైనది. 28-వ శ్లోకము మొదలు 53-వ శ్లోకము దనుక నాయధ్యాయమున్నది. 62-వ అధ్యాయమున 44 శ్లోకము లున్నవి. ఈభాగమున గాంధర్వమహిమ వర్ణింపఁబడినది. ఈభాగమును వదలితిని. ఆశ్లోకములలోని శబ్దములు విన్నవియే కావు. సంగీతశాస్త్రప్రవీణులను గొందఱ నడిగితి. వా రాకాశమువైపు దృష్టిఁ బఱపిరి. అదియ వారొసఁగిన యుత్తరము. నాకు బోధపడమి ఆభాగమును వదలివేసినాఁడను. తక్కిన గ్రంథమును జక్కఁగఁ దెనిఁగించితిని.

ఇట్లని విన్నవించు
జనమంచి శేషాద్రిశర్మ.

శ్రీ. శ్రీ. శ్రీ.

కృతిప్రశంస.

రత్నావళి.

౧. ఆది నన్నయభట్టనఁగ బ్రహ్మాండపురాణ మెఱుంగుదు నం
చాదటఁబట జనమంచికులుండు శేషాద్రిశర్మగారు బొడమిసదా
మోదముగా బ్రహ్మాండపురాణముఁ బొనరించెను దెనుఁగున నంచున్
నేఁదలంతు నిది తద్భారతముగ నెగడుట కథ యొక్కటి దక్కన్.

౨. నన్నయ భట్టారకుఁడు భారతము నరపతి కంకితముగఁ జేసెన్
సన్నుతుండు శేషాద్రిశర్మ శేషగిరీశుం గృతిపతిఁ జేసెన్
బన్నుగ బ్రహ్మాండపురాణమునకు బ్రహ్మ యితం డని భావింతున్
నన్నవరే మే నన నిం డభినవ నన్నయభట్టారకుఁ డందున్.

౩. జయనామము భారతమునకు మఱి యష్టాదశపురాణములకగు న
న్నయభట్టాదుల్ భారతరచనం బడసె నొకింతయె జయమితఁడో
నయముగ బ్రహ్మాండమను మహాపురాణముఁ బూర్తిగఁ జేయుటచేతన్
జయముం బూర్ణముగం గాంచెను నిజశక్తిని శేషాద్రి సుకవియే.

తేటగీతి.

శ్రీమహామహోపాధ్యాయ నామ బిరుద
రత్న కొక్కొండ వేంకట రత్నశర్మ
సద్బిరుద మిచ్చె శేషాద్రిశర్మ కిద్ది
పరఁగ నభినవ నన్నయభట్టటంచు.

ఇట్లని విన్నవించి నమస్కరించు తమవిధేయుఁడు,

కొక్కొండ వేంకటరత్నశర్మ.

రాజమహేంద్రవరము. ౨౧-౧౦-౧౯౧౮

పండితాభిప్రాయములు.

ప్రెసిడెన్సీ మేజస్ట్రీటుగారగు బ్రహ్మశ్రీ. శ్రీ, మ. రా. రా. శ్రీ, జయంతి. రామయ్యపంతులు, బి. ఏ., బి. యల్ గారి యభిప్రాయము:—

బ్రహ్మశ్రీ, జనమంచి. శేషాద్రికవికృత శ్రీమదాంధ్రబ్రహ్మాండపురాణాంతర్గత మగునుపోద్ఘాతమునం దృతీయాశ్వాసములోఁ గొంతభాగము గ్రంథకర్త సాదరముగా నంపఁ జదివి మిక్కిలి సంతసించినాఁడను. వీరి కవిత్వము నిరర్గళధారాశోభితంబును, మృదుమధుర వాగ్రచనావిలసితమును, ద్రాక్షాపాక ప్రధానంబునై యనేకవిధములఁ దొల్లిటి కవుల కవిత ననుకరించుచున్నది. నిరక్షరకుక్షులకును, నలక్షణభాషయన్న బెదరువారికి నేమో గాని భాషాజ్ఞానమేమాత్రమున్నను గ్రంథము సుకరముగా నన్వయించును. ఈమహాగ్రంథము రచించి శేషాద్రిశర్మగారు మాతృభాషాదేవి కొక యమూల్యాభరణము సమర్పించి రనుటకు సంశయము లేదు.

మ. రా. రా. శ్రీ, శ్రీ విక్రమదేవవర్మగారి యభిప్రాయము:—

కడపహైస్కూలునందలి యాంధ్రపండితు లగు బ్రహ్మశ్రీ, జనమంచి. శేషాద్రిశర్మగారి యాంధ్రబ్రహ్మాండపురాణమును గొంతవఱకుం జదివి ముదమొందితిని. అది మూలానుసారముగా నాంధ్రీకరింపంబడెను. దానిశైలి కడు మృదువై నాతికఠినపదములతో నొప్పుచుం బురాణానుకూలముగా నున్నది.

బ్రహ్మశ్రీ, మహామహోపాధ్యాయులగు కొక్కొండ. వేంకటరత్నము పంతులుగారి యభిప్రాయము:—

నేను గొంతకాలమునుండి స్థలాంతరసంచారము చేయుచుండుటచేఁ దమ యాంధ్రబ్రహ్మాండపురాణము నాకిప్పుడు లభించెను. కాంచితి. ఈగ్రంథము సర్వాంశములందును సంశ్లాఘనీయముగా నున్నది. ఏతదభిప్రాయములోఁ గూడిన సమగ్రగ్రంథమును జూడ వేఁడుచున్నాఁడను.

క. బ్రహ్మాండపురాణంబుం, బ్రహ్మార్పణముగను స్వాంధ్రభాషం జేసెన్
బ్రహ్మశ్రీపద మితనికి, బ్రాహ్మణవర్యునికి జెల్లు వరకవి యితఁడౌ.

తే. జగతి జనమంచి. శేషాద్రిశర్మకవియు
జనులకు న్మంచివాఁ డౌట సన్నుతుఁడను
శ్రీ మహామహోపాధ్యాయనామబిరుద
రత్నకొక్కొండ. వేంకటరత్నశర్మ.

శ్రీ శతావధానులగు బ్రహ్మశ్రీ, చెళ్లపిళ్ల. వేంకటశాస్త్రిగారి యభిప్రాయము:—

తాము దయతో నంపిన శ్రీమదాంధ్రబ్రహ్మాండపురాణము, ఉపోద్ఘాతము, తృతీయాశ్వాసము అను సంచిక చేరినది. చాలవఱకుఁ జదివి చూచితిని. కడురసవంతమును, లక్షణసమ్మతమును, ద్రాక్షాపాకమును నై సర్వవిధములఁ బ్రాచీనకవుల కవిత్వమున కెనగాఁ గన్పట్టుచున్నది. ఇది సంగ్రహముగా నాయభిప్రాయము. చిత్తగింపుఁడు.

బెజవాడ సి. యం. యస్. హైస్కూలు తెలుఁగు పండితు లగు గొల్లపూఁడి. లక్ష్మణశాస్త్రిగారి యభిప్రాయము:—

బ్రహ్మశ్రీ, జనమంచి. శేషాద్రిశర్మచేఁ దెనుఁగింపఁబడిన బ్రహ్మాండపురాణమును స్థాలీపులాకన్యాయముగ నచ్చటచ్చటం జదివి చూచితి. మొదటనుండి చివరదనుక బిగివి వన్నెవాసి చెడక యొకేవిధఁబుగ నున్నది. ఇప్పటిజనసామాన్యమునకుఁ జాల సులువుగ ద్రాక్షాపాకము గలిగి లక్షణముగఁ జదువరులడెందమున కానందరసముం జిల్కుచున్నయది. ఈపరిశ్రమము సకలజనోపయోగం బగుటంజేసి కడుంగడు సార్థకము. ఇట్లె యాధునికకవివరులు విశేషచారిత్రంబుల నొప్పుమనపురాణంబుల నభినవంబులుగ నొనర్చి మాతృభాషాసేవవలనిపరమలాభంబుం బడసి జన్మసాఫల్యముం గాంచుదురుగాక.

క. బ్రహ్మాండచరిత్రము గల, బ్రహ్మాండపురాణభరవహనక్రియ సు
బ్రహ్మణ్యుని శేషాద్రిగ, బ్రహ్మ సృజించె నని చెప్ప వచ్చును జగతిన్.

M. R. Ry. G. V. Appa Rao Pantulu, B.A., F.M.U., Coonore:—

I have glanced through portions of Mr. Janamanchi. Seshadri Sarma's Metrical translation of Brahmanda Purana in Proof. The Verse is flowing and intelligible. The work will prove of great use to the reading public and deserves patronage. The Puranam itself is an Encyclopædia of Knowledge and the portion which I read contains excellent Sanitary principles.

M. R. Ry. G. Somanna B. A., L. T., Sub Inspector of Schools, Cuddapah:—

Janamanchi. Seshadri Sarma Garu, Pandit, Municipal High School, Cuddapah, has rendered a valuable service to the Telugu world by translating into Telugu the Brahmanda Purana. His rendering is free and flowing and pleasing to the ear. The Telugu work is a true translation of the original Sanskrit work. I hope that his contribution to telugu literature will soon rank among the classics in that tongue.

M. R. Ry. C. Ramaiya Pantulu, B.A., L.T., Retired Headmaster. Municipal High School, Cuddapah:—

Pandit Janamanchi Seshadri Sarma Garu, of the Municipal High School, Cuddapah, has rendered into Telugu Verse, the Sanskrit Brahmanda Puranam. I had the privilege of going through a large portion of the work in manuscript and comparing the Telugu Verses with the original: and I am very pleased to certify that the rendering does credit to the author.

The work itself is a very big one and contains much valuable information on very many important subjects. I am sure the work will earn for him a high place among the Telugu Poets. He will do a great service to the country if he will turn his talents to writing Prose works in Telugu to suit modern times.

M. R. Ry. V. Subramanyam Pantulu, District Judge, Cuddapah:—

I have read portions of Mr. Seshadri Sarma's metrical Telugu Translation of Brahmanda Puranam, and I find that it is written in sweet flowing literary Telugu.

He has placed the Telugu reading public under deep obligation by translating the stupendous work, which I have no doubt must have cost the Pandit much time and task.

I hope that the Telugu Public and the Government will appreciate and encourage the Pandit.

విషయసూచిక.

ప్రక్రియాపాదము.

అనుషంగపాదము - ప్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

ఉపోద్ఘాతపాదము - ప్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము.

ఉపసంహారపాదము.

విషయసూచిక సమాప్తము.

శ్రీరస్తు.



శ్రీ పరమేశ్వరాయ నమః.

శ్రీమదాంధ్రబ్రహ్మాండపురాణము

ప్రక్రియాపాదము - ప్రథమాశ్వాసము.



శ్రీమాన్యాతి మనోజ్ఞ శేషశిఖరి ♦ క్షేత్రాలవాలంబు, శ్రీ
భామాత్మా లతికావృతం, బతులభా♦భాస్వత్ప్రసూనంబు, ని
త్యామోదాకర సత్కృపాఫలము, భ♦క్తాళిప్రకీర్ణంబు నా
శ్రీమద్వేంకటనాథకల్పతరువున్, ♦ సేవింతు నిష్టాప్తికై. 1

మ. తనుఁ గ్రీఁగంట రమాధవుండు గనినం♦తం దన్మనోభావ ద
ర్శనశక్తుల్ వెలయంగ భక్తహృదభీ♦ష్ట వ్రాతముం గూర్చి చ
య్యన నేతెంచి సరోజనేత్రు దరహా♦సాబ్జప్రభావ్యాప్తిచే
ఘనతైఁ బొల్చు సుదర్శనం బెపుడు నన్ ♦ గాపాడుతం బ్రేమతోన్. 2

మ. మురదైత్యారి మహావిజృంభణమునం ♦ బూరింప శ్రీనాథు ని
ర్భరసారాధికసూచకాయతనిజ♦ధ్వానంబు దైతేయ భీ
కరశౌర్యంబు హరించి దేవమునులం ♦ గాపాడ రాజిల్లు న
క్కరుణాకారము పాంచజన్య మొసఁగుం ♦ గల్యాణ దీర్ఘాయువుల్. 3

మ. స్థిరమై స్వర్ణమయాంగమై విబుధవం♦ద్యస్తోత్రపాత్రంబు నై
పరమామోదదమై నిజాహ్వయసకృ♦త్పాఠప్రదత్తోల్లస
త్పురుషార్థోత్కరమై నివారితసుర♦స్తోమార్తియై పొల్చు న
వ్వరకౌమోదకి మన్మనోరిపుతతిన్ ♦ వారించి నన్ బ్రోవుతన్. 4

క. వనజాక్షుని కరకమలం, బున రాజిలి దేవమౌని ♦ ముఖ్యవినుత మై
తనరారు నందకము న, న్ననయము రక్షించు వాంఛి♦తార్థప్రద మై. 5

మ. అతివేగంబున దుష్టదానవుల మా♦యల్ మాపెదం జూడుమీ
శితశస్త్రౌఘముఁ బంపి యంచు హరికిం ♦ జెప్పంగఁ దా నెంచె నా
వితతజ్యారవ ముప్పొంగుచుండ దివిమ♦ద్భీతిం దగం బాపు నా
కృతితో మించెడు శార్ఙ్గచాపమునకుం, ♦ గేల్మోడ్పు సంధించెదన్. 6

సీ. బహుజన్మ కృత పుణ్య♦పరిపక్వ ఘనమానసావాస యౌరా రాజ♦హంసగమన
కరికరస్థిత హేమ♦కలశ చ్యుతామృతశీకరానంద యౌరా ♦ సింధుతనయ
మంజులసత్కృపా♦మండిత సుమనస్సమాకీర్ణ యౌరా హాట♦కాబ్జనిలయ
చారుకటాక్ష విస్తారితైశ్వర్యాభిజిత దేవశాఖి యౌరా ♦ శ్రీవధూటి
తే. వేదనుతశీల పాలిత ♦ విబుధజాల, నిర్జరేశాదిసేవిత ♦ నిత్యప్రాత
యబ్జసహజాత, సకలలో♦కైకమాత, లక్ష్మి నా కిచ్చు సకలక♦ల్యాణములను. 7

చ. ఉరుతర హేమపక్షచల♦నోద్ధత దుస్సహభూరిమారుత
స్ఫురణవిధూత దుష్టదితి♦పుత్త్రక వీరనికాయ నీరదో
త్కరుఁ డనమానశౌర్యుఁడు స♦దామురవైరి పదైకభక్తి ని
ర్భరతటినీ నిమగ్నమతి♦భావుకముల్ గరుడుం డొసంగుతన్. 8

మ. నను సుద్వాహవిధిన్ గ్రహించి నడుమన్ ♦ నాకస్థలభ్రష్ట గం
గను శీర్షంబునఁ బెట్టుకొంటివి బళీ ♦ కామాంతకాఖ్యుండవే
యన దేహార్థము నీదె కాదె యిఁక నే♦లా యెత్తి కోల్పులుక లో
వనితారత్నమ యంచు వేఁడుగిరిజా♦ప్రాణేశు సేవించెదన్. 9

మ. ఘనయోగీంద్రమనోజ్ఞపావనమనః♦కంజాతభాస్వన్మహా
సనసంవాసిని యై దివాకరసహ♦స్రత్విట్సమానాంగకాం
తిని జెల్వొందుచు వేదసంఘనుత యై ♦ దీపించు లోకైకపా
వని సాదాఖ్యకళాంబ నాకొసఁగుతన్ ♦ భద్రంబు విజ్ఞానమున్. 10

మ. పరమేశున్ గుణశూన్యు సద్గుణసం♦పత్సంయుతుం గాఁగ ని
ర్భరశక్త్యుద్ధతిఁ జేసి సుందరి యనన్ ♦ భాసిల్లు స్వీయాహ్వయం
బు రహిన్ సార్థకమై చెలంగ నిగమ♦వ్యాహాస్తుతిం గాంచు నీ
శ్వరి శ్రీ కామకళాంబ నాకు నిడుతన్ ♦ భద్రంబు లెల్లప్పుడున్. 11

సీ. భక్తవాంఛలనెల్లఁ ♦ బాలించె నేయంబ ధనముచే ముక్తిసా♦ధనముచేత
దేవతాదైన్యంబుఁ ♦ దీరిచె నేయంబ రణముచే వైరివా♦రణముచేతఁ
జండభండుని జంపి ♦ జయమందె నేయంబ క్రమముచే బహుపరా♦క్రమముచేతఁ
జిత్రరీతి జగంబు ♦ సృజియించె నేయంబ కృతులచే బహువిధా♦కృతులచేత
తే. ఘనతరం బగునఘటిత♦ఘటనశక్తి
నవని లీలావిధముగ నే♦యంబ మించు
నట్టిశివకామసుందరి ♦ యాదరమున
మహితపురుషార్థ మొసఁగి న♦న్మనుచుఁ గాత. 12

చ. పలుకు వెలంది నాయకుఁడు ♦ పంకజలోచను నాభిసారస
స్థలమున నాడుడింభకుఁడు ♦ సర్వజగద్రచనాప్రమోదితన్
వెలసెనునేర్పుకాఁడు శ్రుతి♦బృందము మోములఁ గ్రాల మించు ని
ర్మలమతి ధాత నా కిడుత ♦ రమ్యకవిత్వ చిరాయురున్నతుల్. 13

ఉ. వాణి సమస్తదేవముని♦వర్ణిత దివ్యమనోజ్ఞసద్గుణ
శ్రేణి యమూల్యరత్నతతి♦చిత్రిత భాసుర కంకణోల్లస
త్పాణి సుధాంశుడింభక వి♦భాసిత నిర్జిత నీలనీరభృ
ద్వేణి పవిత్రసుందరక♦విత్వమహత్వ మొసంగి ప్రోవుతన్. 14

మ. తనయా రమ్మని గౌరి తన్నుఁ బిలువం ♦ దత్పార్శ్వముం జేరఁ బో
వనటన్ భీమమహాంకుశాయుధము గ♦న్పట్టంగ నన్యోరుసీ
మను జేరం గని పుత్త్రుఁ గౌఁగిటను బ్రే♦మం జేర్చు శర్వాణిఁ గ
న్గొని స్మేరానన మొప్పఁ గ్రాలు గజవ♦క్త్రుం డిచ్చు నిర్విఘ్నముల్. 15

గురుధ్యానము.

చ. శ్రుతినయనాబ్ధిపారగుని ♦ సూనృతవాగ్వ్రతు శిష్యబృంద భూ
షితుఁ గరుణారసాకరుని ♦ శ్రీత్రిపురాకరునైకపాత్రు ని
ర్గతధనలోభునిం గరణ♦రత్నవిభూషితుఁ గొల్తు మద్గురున్
వితతతపఃప్రచారమతి ♦ వేంకటరామసుధీమణిం దమిన్. 16

సీ. ఆమ్నాయనీరరా♦శ్యంతంబుఁ బొడఁగాంచి సూరిజనాలి సం♦స్తుతుల మించి
సత్యవాక్యస్ఫుర♦త్సత్కీర్తి వహియించి కరుణాంబురాశి యన్♦ఖ్యాతిఁ గాంచి
సజ్జనదత్త సం♦స్తవనీయ దైవజ్ఞ సార్వభౌమాఖ్యభూ♦షను ధరించి,
వేదచతుశ్శాస్త్ర♦వితతభాగత్రయఘనతర పాండిత్య♦మును గ్రహించి

తే. శిష్యతతి నుద్ధరించి దే♦శికపదాంబు, జాతయుగమును సేవించి ♦ చతురవచన
వితతినృపతులమెప్పించి ♦ వెలయురాణి, శ్రీనృసింహార్యుఁ దలఁతు నా♦చిత్తమందు.

చ. అరుణ శశాంక భూసుత సు♦ధాంశుజ గీష్పతి దానవేజ్య భా
స్కరసుత రాహు కేతువుల ♦ శక్ర హుతాశన ధర్మకోణ పాం
బురమణ మారు తార్థపతి ♦ భూతవిభూత్తములం బరేశభ
క్తిరతుల భీష్మముఖ్యుల ను♦తింతు మనోరథసిద్ధికై తగన్. 18

— సుకవిస్తుతి. —

చ. నవరసబంధురమ్ము రఘు♦నాథపవిత్రచరిత్రసుందరం
బు విమలసార భూతపద♦పూరిత ముద్ధృతమోతుభార్గవీ
భవనకవాట మార్యజన♦వర్ణ్యము నై తగుసత్కృతిన్ రచిం
చి వెలయు నాద్యసత్కవి భ♦జించెద వాల్మికిమౌనినాయకున్. 19

సీ. శ్రుతిసంఘములనెల్ల ♦ శోధించి భాగించి జగదుపకారి యౌ♦చతురుఁ డెవ్వఁ
డలరి "త్వమేవాహ" ♦ మని త్రివారంబులు కాలఁ బల్కించిన♦ఘనుఁ డెవండు
సరసపదాళి దో♦షజ్ఞుఁ డౌత్ర్యాపతి మెప్పించి నుతిఁ గన్న ♦ మేటి యెవఁడు
తులయందుఁ బద్యంబుఁ ♦ దూఁగించి పరదేవిదయఁ బరీక్షించిన ♦ ధన్యుఁ డెవఁడు—

తే. కవిత స్వోచ్ఛిష్టముగఁ జేసి ♦ ఖ్యాతిఁ గన్న, ఘనుఁ డెవం డట్టి శ్రీవ్యాస♦కాళిదాస
దండి భవభూతి బాణులఁ ♦ దత్త్వవిదుల, సత్కవీంద్రుల వినుతింతు♦సంతతంబు.

మ. క్షితిపై నాంధ్రకవిత్వకన్యక సృజిం♦చెన్ శక్తి నెవ్వాఁడు త
త్స్థితికిన్ మూలము దాన యౌచు వెలయిం♦చెం బ్రేమ నెవ్వాఁడు వి
స్తృతి నెవ్వాఁ డొనఁగూర్చె నట్టి ప్రతిభా♦శ్రీమంతునిన్ నన్నయన్
గృతిఁ దిక్కన్నను శంభుదాసు నెపుడుం ♦ గేల్మోడ్చి ప్రార్థించెదన్. 21

మ. వినుతింతుం గవిసార్వభౌమబిరుదున్ ♦ విద్వత్సమారాధ్యుఁ బా
వనవాణీవిభవున్ దిగంతరలస♦త్ప్రఖ్యాతు శ్రీనాథునిన్
వనజాక్షాంఘ్రిసరోజసంతతరత♦స్వాంతద్విరేఫుం గవీ
శుని శాంతాత్ముని బోతనార్యు సుకవి♦స్తోమాదృతున్ ధూర్జటిన్. 22

సీ. కవితాపితామహా♦ఖ్యను గాంచి ధన్యుఁడై యలరారుపెద్దన ♦ నభినుతించి
ఘటికాశతగ్రంథ♦కల్పనాహ్వయు రామరాజభూషణుఁ గవి♦రాజు నెన్ని
మృదుతరకవితైక♦మిత్రుండు నా వన్నెఁ గన్నతిమ్మనసూరి ♦ నన్నుతించి
పద్యచమత్కృతిఁ ♦ బ్రౌఢుఁ డన్ బిరుదంబుఁ గాంచినరామలింగ♦కవి నెంచి

తే. యర్థయుగ్మము దనరున • ట్లలవరించి, భవ్యసత్కృతి నొనరించి • పరఁగునట్టి
సుకవితుహినమయూఖుని•నూరకవిని,దలఁచి యితరాంధ్రకవుల కం•జలియొనర్తు.

చ. అరయఁ బ్రమాదముల్ గలుగు • నద్భుతశక్తిఁ జెలంగి పాండితీ
గరిమను గాంచి దేవగురుకల్పులుగాఁ దనరారు సత్కవీ
శ్వరులకు నైన ; నాకు నిఁక • వారక గల్గునటన్న వింతయే
కరుణను వాని దిద్ది ననుఁ • గావుఁడి పండితులార ! మ్రొక్కెదన్. 24

వ. అని యి ట్లభీష్టదేవతల ధ్యానించి కరుణాపారావారు లగుసద్గురువులం దలం
చి ప్రాచీనసంస్కృతాంధ్రకవుల సంస్తుతించి దోషైకదృక్కులు గానిదోషజ్ఞు
లం బ్రార్థించి. 25

ఉ. అండజరాజవాహనుని • యద్భుతగాథలఁ జెన్నుమీఱుచుం
జండతరాఘభూధరని•శాతపవిప్రతిమాన మౌచు నా
ఖండలశర్మదంబు నయి • గ్రాలి పవిత్రతరంబు నైన బ్ర
హ్మాండ మహాపురాణమును • నాంధ్రమయోక్తి నొనర్పఁ బూనితిన్. 26

చ. కలికృత కల్మషేంధన ని•కామభయంకర పావకాకృతిన్
వెలసి సమస్తభక్తహృద•భీష్టదుఁ డై యలరారి వేంకటా
చలపతి నా నుతిం గనెడు•శార్ఙ్గికి నీకృతికన్యకన్ ముదం
బలరఁగ నిచ్చినాఁడఁ బర•మార్థశుభోదయ మాత్మఁ గోరుచున్. 27

తే. శార్ఙ్గికథయందు దోషలే•శంబు గాన
నైన నదియుఁ బ్రమోదదం • బగుచు వెలయు
వేదనుతుఁ డైన శంకరు•విమలగళము
నందుఁ జూపట్టు శ్రీచిహ్న • మట్టు లెపుడు. 28

వ. అని నిశ్చితాంతఃకరణుండ నై యస్మత్కులదైవం బగుశ్రీవేంకటాచలనాయకు
మనంబున నిలిపి యేతన్మహాపురాణంబు నాంధ్రీకరింపఁ బూనితి నింక నస్మ
ద్వంశక్రమం బెట్టి దనిన. 29

ఉ. నాకధునీనిభం బగుపి•నాకిని దక్షిణతీరమందు భా
గ్యాకరమై నికామ సుజ•నాకరమై తగు దేవళీపురం
బేకరణిం గనుంగొనిన • నయ్యది నాకిల సాటియంచు నా
త్మాకృతి మీఱి భూతిలక • మట్టు లెసంగుచు నుండు వింతగన్. 30

చ. అదియె తెనుంగునం గడప • యంచుఁ బ్రసిద్ధిని గాంచె దాని కి

శరదిశఁ బదాఱుక్రోశముల ♦ సజ్జనసంఘనిషేవితంబు భూ
సుదతికిఁ జుక్కబొట్టు నయి ♦ శోభిలు వేంకటరామపత్తనం
బదియె నివాస మై తనర ♦ నాంధ్రమహీసురు లొప్పుచుం ద్రొగిన్. 31

క. ఆతెలుఁగునాఁటిలో వి, ఖ్యాతిని జనమంచివంశ ♦ మార్యవినుతమై
భూతలమునఁ దగు నందు ద,యాతపములు దనర నూర♦నార్యుఁడు వెలసెన్. 32

తే. అతని కొక్క తనూభవుం♦డలరె వేద, శాస్త్రనిపుణుండు సద్వ్రతా♦చరణరతుఁడు
శంకరాధీనచిత్తుండు ♦ జ్ఞాని వినమి, తావనీజాని వేంకటే♦శావధాని. 33

క. పతిభక్తియె తన కున్నత, గతి యను నిశ్చయము తనరఁ♦గాఁ దత్పతి యా
క్షితిఁ గీర్తనీయ సుగుణా, కృతి యగుచుం బేరమాంబ ♦ యొసఁగె నసుతన్. 34

సీ. ఆదంపతుల కిద్ద ♦ ఱాత్మభవుల్ గల్గి రందు సుబ్రహ్మణ్యుఁ ♦ డగ్రజన్ముఁ
డతనిసోదరుఁడు శే♦షాహ్వయుం డీయిర్వు రమలచిత్తులు భవ్య♦యశులు దేవ
దేవాంఘ్రిపంకజా♦ధీనమానసులునై వెలసిరి శేషార్యుఁ ♦ డెలమిఁ గాంచెఁ
బుత్త్రి లక్ష్మీశబ్ద♦పూర్వకనారాయణాహ్వయు నగ్రజం ♦ డైనయట్టి
తే. భూరికీర్తి సుబ్రహ్మణ్య♦బుధవరేణ్యుఁ
డఖిలజననుతశీల భ♦వ్యగుణజాల
నుభయకులకీర్తి దాయిని ♦ నురుదయార్ద్ర
హృదయఁ గామాక్షి యనుసతి ♦ నెలమి మిగుల. 35

క. పెండిలి యై సద్గుణగణ, మండితుఁ డాభూసురుండు ♦ మహిమం జేసెన్
ఖండేందుధరప్రియము ల,ఖండఫలప్రదములు నగు ♦ కార్యములఁ దగన్. 36

ఆ. అట్టిదంపతులకు ♦ నాత్మజ లిర్వురు, తనయుఁ డొక్కఁ డగ్ర♦తనయ సుబ్బ
మాంబ యన్నపూర్ణ ♦ యనుజాత శేషాద్రి, యనెడు నేను వారి ♦ కవరజుండ.

వ. ఇట్టినేను దృఢభక్తి సుమ భూషిత మానసుండ నై. 38

కృతిసమర్పణము.

క. ఓంకారరూపునకు నిర, హంకార మనస్సరోరు♦హాలయునకు స
త్సంకల్పునకుఁ బితామహ, శంకరముఖపూజితునకుఁ ♦ జక్రధరునకున్. 39

క. వేదైకవినుతునకు స, ద్వాదనదామోదునకు ది♦వస్పతిముఖ నా
నాదిక్పాలకసేవ్యున, కాదిత్యసహస్రసన్ని♦భాంగద్యుతికిన్. 40

క. జ్ఞానైకగమ్యునకు శ్రీ, భూనీలాహృదయపద్మ♦పూషాభునకుఁ
దానవమదాపహారునకు, మానివరేణ్యునకు దివ్య♦మహిమాఢ్యునకున్. 41

క. శేషాద్రినిలయునకు వర, వేషునకుఁ సుజనసంఘవినుత ఘనదయా
భూషునకు సత్యవిలస, ద్భాషణునకుఁ గల్మషౌఘపర్వతపవికిన్. 42

క. సకలోపనిషద్గీత, స్వకీయవరనామధేయసందోహునకున్
బ్రకటతర దివ్యశక్తికి, సకరుణునకు హరికి వేంకటాచలపతికిన్. 43

వ. సమర్పితంబుగా నాయొనర్పం బూనిన బ్రహ్మాండపురాణక్రమం బెట్టిదనిన. 44

క. జననస్థితినాశములను, పను లివ్విశ్వమున కెవనివలనఁ గలుగు నా
తనిని స్వయంభువుఁ ద్రిగుణా, త్మని నీశుని నిందుభక్తితో సేవింతున్. 45

క. హరి లోకధారి విశ్వా, త్మకరరూపుఁడు నిర్గుణుండు కమ్రగుణవిభా
సురహృదయుఁ డెవ్వఁ డతఁడే, పరమేశుఁడు తద్భవమె ప్రపంచంబెల్లన్. 46

ఆ. పరుని భూతభావివర్తమానేశ్వరు, సర్వవిదుని నజితు సర్వసాక్షి
లోకకర్త బ్రహ్మ లోకేశుఁ బరమేశుఁ, గొలుతు నాదుహృదయజలజమందు. 47

తే. ఆచతుర్ముఖుఁ డనురాగ మలరఁ దెలిపి, సట్టిజ్ఞానంబు వైరాగ్య మమలధర్మ
విభవములు సను నీనాల్గు విమలమతుల, చేత సేవింపఁదగినవి క్షితితలమున. 48

సీ. ఈనాల్గువిధములై యెసఁగుభావంబులు సదసదాత్మకములు జనుల కెవ్వ
డో సనుష్ఠేయంబు లని మనంబున నెంచి లోకతత్త్వజ్ఞుండు లోకకర్త
యోగవిద్వర్యుఁడై యొప్పు జగత్పతి యోగబలంబున నొకటఁ జరము
లచరంబు లగుభూతనిచయంబుల సృజించె నట్టిసత్పతి లోకసాక్షి విశ్వ

ఆ. కర్త సకలలోకభర్తఁ బురాణత, త్త్వంబు నెఱుఁగ బుద్ధిఁ దలఁచి శరణ
మొందువాఁడ వేదబృందసమ్మితపురా, ణంబు మున్ను లోకనాయకుండు. 49

క. అనయము లోకహితంబున, కను వగు నని తలఁచి ప్రీతి యలరార వసి
ష్ఠున కుపదేశం బిడె న, య్యనఘుఁడు తత్త్వామృతంబు నగుదానిఁ దమిన్. 50

క. తనకుం బౌత్త్రుఁడు శక్తికి, దనయుండు పరాశరునకుఁ దా నుపదేశిం
చెను జాతూకర్ణుం డను, ముని కతఁ డుపదేశ మిచ్చె మోదాత్మకుఁడై. 51

క. శ్రుతిసమ్మితమును దివ్యం, బతులము నాదానిఁ జదివి యామునిప్రీతిం
గృతకృత్యత నొనఁగను ముని,పతి యగుద్వైపాయనునకు వ్యాసుం డంతన్. 52

క. ప్రీతుండై నిజశిష్య, వ్రాతమునకు సర్వలోకవరతత్త్వవిధి
ఖ్యాతంబయి పరమాద్భుత, మై తనరెడు దాని నొసఁగె ననుపొందంగన్. 53

వ. ఇట్లు ద్వైపాయనుండు లోకవిఖ్యాతిపొందె నుపదేశించిన జైమిని, సుమంతు,
వైశంపాయన, పైలవ, రోమహర్షు లను వ్యాసశిష్యు లద్దానిం గ్రమంబునఁ

బఠించి యందుఁ బురాణతత్త్వవేత్తయయి యంతఁ సంతుష్టాంతరంగుండై వెల
యు సూతునివలన మునులచే ననుజ్ఞాతుం డగువసిష్ఠముని పురాణసారమును
గ్రహియించి కురుక్షేత్రంబున కరిగె. పదంపడి సూతుండును గురుక్షేత్రంబున
దీర్ఘసత్త్రయాగంబు జరగుచుండుట విని యచ్చటి కరుగుటయు. 54

చ. మునులును రోమహర్షముని♦ముఖ్యునిఁ గాంచి కృతార్థులై మహా
ర్చనముల నర్ఘ్యపాద్యసుమ♦చందనముఖ్యములన్ బహూకరిం
చిన ముదమందుచున్ నియతి♦సిద్ధుల మౌనులఁ గాంచి మోదమున్
వినయముఁ దోఁప భక్తి నతి♦బృందము నర్పణచేసి వారిచేన్. 55

క. అనుమతుఁడై రాజాజ్ఞను, గొని తనకుశలమ్ముఁ దెలిపి♦కొని యట నర్హా
సనమున నుపవిష్టుండై, ఘనభగవద్ధ్యానయోగ♦కలితుం డయ్యెన్. 56

ఉ. అప్పుడు శంసితవ్రతులు♦హర్షయుతాత్ములు నా మునీంద్రు ల
ట్లొప్పెడు యోగ మూనినమ♦హోన్నతరూపుని సూతుఁ గాంచి మీ
కొప్పెడునే కదా శుభము♦లుత్తమయోగరతా! మహాత్మ! ని
న్నిప్పుడు శర్మయుక్తునిగ♦నీశుకృపం గనువార మెంతయున్. 57

మ. ఫలసంసిద్ధిని బొందె నీక్షితి భవ♦ద్భవ్యాగమప్రాప్తి ను
జ్జ్వలతేజస్కుఁ డుదారచిత్తుఁ డగునా♦ద్వైపాయనున్ భక్తిచే
నలరం జేసి తదీయశిష్యవితత♦ఖ్యాతిం దగం గన్ననీ
కిలలో సాటి వచింపఁ జాలుమును లే♦రీ సంతసం బయ్యెడున్. 58

క. వ్యాసానుగ్రహ మొందితి, భాసురవిజ్ఞానధనముఁ♦బడసితి వీక నీ
కేసంశయంబు లుండవు, గా సువ్రత! నిన్ను నొకటి♦కాంక్షింతు మిటన్. 59

తే. ప్రశ్న చేసినమాకు స♦ర్వంబుఁ దెలుపఁ, గావలయుఁ బ్రాజ్ఞ! పౌరాణ♦కథను వేద
సమ్మతంబును ధర్మార్థ♦సహితమైన, దాని విన గోరువారము♦దయ వచింపు. 60

క. ఎది ద్వైపాయనువలనన్, విదితంబయి వెలయు దాని♦వివరింపుము మా
కు దయ నన మునులవాక్యము, లఁ దగన్ విని వినయ మొప్పు♦లలితోక్తులతోన్.

చ. పరహితకార్యతత్పరుఁడుఁ♦బ్రాజ్ఞుఁడునై తగు వ్యాసపాదపం
కరుహయుగార్చనంబునను♦గాంచినప్రజ్ఞ యనంగు నంత త
త్కరుణ నశింప దద్ది యటు♦గావునఁ జెప్పఁగ శక్యమైనయం
త రమణఁ జెప్ప నామది ము♦దంబున మున్గకయున్న యెప్పుడున్. 62

తే. ఎంతమాత్రము శక్యమో♦యెఱుఁగఁ జెప్ప

నాకు ద్విజులార! వచియింతు ♦ మీకు దాని
నద్ది తెలియంగఁ దగునని ♦ యిచ్చ మీకుఁ
గలదొ యిపు డాజ్ఞ యొసఁగినఁ ♦ దెలుపువాఁడ. 63

చ. అని వచియింపఁ దన్మధుర♦హర్షసమన్వితభాషితంబు వే
విని మరలన్ వచించి రిటు ♦ విశ్రుతపుణ్యుని బాష్పపూరితా
క్షుని ఘను సూతుఁ గాంచి తమ♦కోరిక లొప్పఁగ సూత! నీవు వ్యా
సునిఁ గనులారఁ గాంచితివి ♦ శ్రోత్రహితంబుగ వింటి వంతయున్. 64

ఉ. గావున మాకు నద్భుతమ♦కాలికలోకసముద్భవంబు, న
ద్భావమునం గనంబఱుపు ♦ భవ్యమతీ! కరుణైకభూషణా!
యేవరవంశజాలమున ♦ నెవ్వరు పుట్టిరొ యయ్యదంతమున్
వే వివరింపు సంస్మృతిని ♦ వేధయు నివ్విధిఁ దా నొనర్చెనో. 65

తే. చిత్రతమ మైన ధాతదా♦సృష్టిచరిత, మెల్ల వచియింపు మని ప్రీతి ♦ యుల్లసిల్ల
సత్కరించి తనున్ వేఁడ ♦ జ్ఞానరాశి, యైన సూతుండు పలికె నె♦య్యమున నిట్లు.

సూతుండు శౌనకాదులకు నుత్తరమిచ్చుట.

మ. కరుణాయత్తత వ్యాసుఁ డివ్విధి నుపా♦ఖ్యానంబు బోధించె నా
కరణిన్ దానిని దెల్పువాఁడ వినుఁ డిం♦కం బ్రీతిమై నోమహీ
సురులారా! యదియుం బురాణ మనఁగా ♦ శోభిల్లెడున్ దాని మున్
ధరణీదేవులు ప్రశ్నచేయఁ దెలిపెం ♦ దా వాయుదేవుం డొగిన్. 67

తే. నైమిషీయమహా♦మునినాయకులకుఁ
దెలిపినవిధంబు మీకును ♦ దెల్పువాఁడఁ
బుణ్యతమ మైనదానిని ♦ భూరిఘోర
భవసముద్రము దాఁట నా♦వ యగుదాని. 68

సీ. వఱలుసర్గంబును ♦ బ్రతిసర్గవంశముల్ మన్వంతరంబులు ♦ మఱియు నట్లె
వంశానుచరితంబు ♦ వారక యీపంచలక్షణంబులచేత ♦ లలిత మగుచుఁ
దనరుఁ బురాణంబు ♦ దానికి నాలుగుపాదంబు లలరారుఁ ♦ బ్రక్రియాంఘ్రి
యాద్యంబు రెండవ♦దై యొప్పననుషంగ మంత నుపోద్ఘాత ♦ మగుఁ దృతీయ
తే. మంత్యమా నుపసంహార ♦ మనెడు పాద, మిట్టిరీతులచేఁ దగు♦నట్టి భవ్య
తమపురాణమ్ము మీకు య♦థాక్రమముగ, విస్తరించి వచించెద ♦ విన్నయంత.

ఆ. మొదట సర్వశాస్త్ర♦ముల పురాణంబుఁ దా, వినియె బ్రహ్మ యతని♦విమలవక్త్ర
ములను వేదరాశి ♦ వెలువడియెను సాంగ, షట్కయుక్త మగుచు ♦ సరసగతిని.
ఆ. దానితోడఁ గూడి ♦ ధర్మశాస్త్రంబులు, వ్రతనియమము లుద్భ♦వంబు నొందె
నంతనిత్య మెద్ది ♦ యవ్యక్త మదియె సూ, కారణంబు సృష్టి♦కార్యమునకు. 71
క. అని తలఁచి సదసదాత్మక, మును మహిమహదాది యైన♦భూతౌఘము సృ
ష్టిని జేయవలయు నని దృఢ, మనమున నిశ్చయముచేసె ♦ మహిమ వెలయఁగన్.
సీ. హాటకమయ మగు♦నండంబు పరమేష్ఠివలన సృజింపఁగాఁ ♦ బడుట నద్ది
వార్ధిపరీతమై ♦ పరఁగుట నవ్వార్ధి యగ్నితత్త్వావృత ♦ మగుట నదియు
ననిలతత్త్వావృతం ♦ బగుట నయ్యదియు భూతాదియౌనభ్రత♦త్త్వావృతమయి
యమరుట నద్ది మ♦హత్తత్త్వసంవృతం బగుట నయ్యదియు న♦వ్యక్తతత్త్వ
తే. సంవృతంబయి పొల్చుట ♦ జలధిముఖ్య
భూతసంవృతమై తగఁ ♦ బొలుపుమీఱు
హాటకాండము వర్ణింప ♦ నర్హ మయ్యె
నవల వినుఁ డింకఁ దెలిపెద ♦ ననఘులార. 73

వ. సదసదీపర్వతప్రాదుర్భావంబును, మన్వంతరకీర్తనంబును, గల్పనిర్ణయంబును, బ్రహ్మావృతకీర్తనంబును, దానివలన బ్రహ్మ జనియించుటయుఁ, బదంపడి పితామహుండు ప్రజాసృష్ట్యున్ముఖుం డగుటయు, నవ్యక్తజనితుం డగు బ్రహ్మదేవు నవస్థలును, గల్పసంభవంబును, జగత్స్థాపనంబును, శ్రీహరి యుదకంబుల శయనించుటయు, మరలఁ బృథ్వి నుద్ధరించుటయు, సర్వపురాది విశేషంబును, వర్ణాశ్రమ విభాజనంబును, నక్షత్రఖేచరసిద్ధాదినివేశనంబును, నవ్వియోజనక్రమంబునఁ దిరుగుటయుఁ, బుణ్యాత్ము లగుమర్త్యులకు స్వర్గస్థానవిభాగంబును, వృక్షౌషధీలతావర్ణనంబును, దేవతలయు మునులయు ద్వివిధసృష్టిప్రకారకీర్తనంబును, రసాలాదితరుసృష్టియుఁ, దల్లక్షణంబులును, బశుపురుషసంభవంబును, గల్పనిర్వచనంబును, బ్రహ్మ బుద్ధిపూర్వకంబుగ నవవిధసృష్టులఁ జేయుటయు, నట్లు లోకంబులఁ గల్పించుటయు, బ్రహ్మావయవంబులవలన ధర్మాదు లుద్భవించుటయుఁ, బ్రజాకల్పంబున మరలమరల ద్వాదశసృష్టులు గలుగుటయుఁ, గల్పద్వయాంతరంబులును, వాని ప్రతిసంధులును, దమోమాత్రావృతుం డగు బ్రహ్మవలన నధర్మోత్పత్తియుఁ, దత్త్వోద్రిక్తదేహంబునుండి పురుషసంభవంబును, నప్పురుషునకు శతరూపయందుఁ బుత్త్రు లుద్భవించుటయుఁ, బ్రియవ్రతోత్తానపాదుల యుదయంబును, లోకత్రయంబున నవగత

పాపు లగుమహాత్ముల యుదయంబును, రుచి యను ప్రజాపతికి నాకూతియం
దు మిథునోద్భవంబును, బ్రసూతియందు దక్షునకుఁ గన్యాజననంబును, ధర్ముని
సాత్త్విక ప్రజాసృష్టియు, నధర్మహింసయందుఁ దామసనృష్టియు, భృగ్వాదిమును
లవలనఁ బ్రజాసృష్టి యగుటయు, బ్రహ్మర్షి యగు వసిష్ఠమునిగోత్రవర్ణనంబు
ను, నగ్ని స్వాహాదేవియందు సంతతిం గనుటయు, నగ్ని స్వధాదేవియందు
ద్విప్రకారు లగుపితృదేవతలం గాంచుటయుఁ, బితృవంశప్రసంగంబున నీశ్వరుని
వలన దక్షునకు శాపంబును, సతీదేవివలన భృగ్వాదిమునులకు శాపంబు గలు
గుటయు, దక్షుఁ డీశ్వరునకుఁ బ్రతిశాపం బిచ్చుటయుఁ, బదంపడి దోషదర్శ
నమువలనఁ దద్వైరప్రతిషేధంబును, మన్వంతర ప్రసంగవశంబునఁ గాలా
ఖ్యానంబును, కర్దమప్రజాపతి కన్యకల శుభలక్షణప్రశంసయుఁ, బ్రియవ్రతుని
పుత్త్రసంతతివర్ణనంబును, వారల నాతండు నానాద్వీపంబుల నానాదేశంబుల
వేఱువేఱుగ నుండ నియోగించుటయు, స్వాయంభువు సృష్టిచేయుటయు, వర్షంబు
లయు నదులయు భేదసంకీర్తనంబును, ద్వీపభేదసహస్రంబున సప్తద్వీపాంత
ర్భావంబును, సముద్రమధ్యస్థితం బగు జంబూద్వీపభూమండల విస్తారంబును,
బర్వతంబులతోఁ గూడ నుపన్యసించుటయు, హిమాలయ హేమకూట నిషధ
మేరు నీలశ్వేతశృంగినామక సప్తపర్వతవర్ణనంబును, యోజనసంఖ్యచేఁ దత్పర్వ
తాయామోచ్ఛ్రాయ విస్తారపరిమాణంబును, నందు నివసించినవారల చరిత్రం
బును, నదీపర్వతభూతంబులతోఁ గూడిన భారతాది వర్షకీర్తనంబును, సప్త
సముద్రావృతంబు లగుజంబూద్వీపాది ద్వీపంబుల ప్రశంసయు, స్వర్ణమయ
భూమివర్ణనంబును, లోకాలోకప్రశంసయుఁ, బ్రాకృతిరూపంబులతోఁ గూడిన
లోకంబులయు సప్తద్వీపసహిత యగుభూదేవియు వర్ణనంబును, మరల నది
ప్రధానునియం దైక్య మగుటయుఁ, జంద్రసూర్య పృథ్వుల ప్రమాణంబును
యోజనసంఖ్యచే నిర్ణయించుటయు, మహేంద్రాదులు మానసోత్తరమూర్ధస్థితు
లగుటవలన సూర్యున కలాతచక్రంబు భంగి నూర్ధ్వగతి గలుగుటయు, నాగ
వీథ్యృక్షవీథులలక్షణంబులును, గోష్ఠలేఖంబుల మండలంబుల యోజనపరిమాణం
బును, లోకాలోకపర్వతంబునందు సంధ్యాకాలమందును బవలును విషువత్కా
లంబునను లోకపాలురు చతుర్దిక్కులయం దూర్ధ్వస్థానంబున నుండుటయుఁ,
పితృగణంబునకును దేవతలకును దక్షిణోత్తరంబులు మార్గంబు లగుటయు,
గృహస్థసన్న్యాసులకు రజస్సత్త్వమయాశ్రయంబు గలుగుటయు, నందు ధర్మాదు
లుండు రట్టివిష్ణుపదకీర్తనంబును, రవిచంద్రతారాగ్రహనక్షత్రచారంబులును,

ధృతసామర్థ్యంబువలనఁ బ్రజలకుఁ గలుగు శుభాశుభలక్షణకీర్తనంబును, బ్రహ్మ సూర్యునకు రథంబు నిర్మించుటయు, నారథంబును దేవర్షిగంధర్వాప్సరః ప్రభృతు లధిష్ఠించుటయు, జలరూపుం డగుచంద్రునివలన రసం బుదయించుటయుఁ, జంద్రునివృద్ధిక్షయవర్ణనంబును, సూర్యాదులరథంబులకు ధ్రువుండు ప్రవృత్తికారకుం డైనవిధంబును, నక్షత్రగ్రహతారాదులకును, బుణ్యకర్ములగుదేవతలకును నివాసస్థలవర్ణనంబును, వర్ష శీతోష్ణహేతు వగుసూర్యునిరశ్మిసహస్రవిభాగంబును, దన్నామ కీర్తనంబును, సూర్యాశ్రయంబువలన గ్రహపరిమాణగతులు గలుగుటయు, విశ్వరూపుం డగుప్రధానునిపరిమాణంబును, బురూరవసుని మాహాత్మ్యకీర్తనంబును, ద్వివిధపితృమాహాత్మ్యంబును, బర్వతత్సంధివర్ణనంబును, స్వర్గలోకంబునుండి యధోగతి నొందువారలకు ద్వివిధపితృశ్రాద్ధకరణంబున నుత్తమలోకప్రాప్తియు, యుగసంఖ్యాప్రమాణంబులును, కృతత్రేతాధర్మవర్ణనంబును, వర్ణాశ్రమసంస్థితియుఁ, దద్ధర్మంబులును, వసుమునులకుఁ గలహంబునుఁ, వసువున కధోలోకప్రాప్తియుఁ, దపఃప్రశంసయు, యుగావస్థావర్ణనంబును, ద్వాపరకలియుగంబుల సంక్షేపవర్ణనంబును, మనుష్యమానంబున మన్వంతరప్రమాణనిర్ణయంబును, గతాగతవర్తమాన మన్వంతరసంకీర్తనంబును, మన్వంతరప్రతిసంధిలక్షణంబును, స్వాయంభువుని యంతరంబున గతకాలాది నిర్ణయంబును, ఋషులగతియుఁ, గాలజ్ఞానగతియు, దుర్గసంఖ్యాప్రమాణంబును, యుగవార్తాప్రవర్తనంబును, త్రేతాయుగీయ చక్రవర్తిలక్షణంబులును, బ్రమతిజననంబును, గలియుగప్రాదుర్భావంబును, నందు భూతంబుల యంగుళాది పరిమాణవర్ణనంబును, వేదశాఖాపరిసంఖ్యానంబును, శిష్యప్రాధాన్యంబును, ఋషిగోత్రకీర్తనంబును, సూత్రపుత్రలక్షణంబులును, బ్రాహ్మణప్రశంసయు, వ్యాసకృతవేదవిభాగంబును, మన్వంతరంబులయందుఁ బ్రదేశ్వరు లగు దేవతాప్రశంసయు, మన్వంతరక్రమంబును, గాలజ్ఞానంబును, దక్షదౌహిత్రప్రశంసయు, సావర్ణిప్రముఖ మనుప్రస్తావంబును, ధ్రువుని ప్రజాసృష్టియుఁ, జాక్షుష మనుసర్గంబును, బ్రజావీర్యవర్ణనంబును, బ్రభు వగువైన్యుండు భూమిని బిదుకుటయుఁ, బయఃపాత్రాది ప్రసంగంబును, వైన్యునకు మున్ను బ్రహ్మాదులు భూమిని బిదుకుటయు, దశప్రచేతసులవలన మారిష దక్షాదిపుత్త్రులం గనుటయు, మహేంద్రులకు భూతభవ్యభవేశత్వప్రసంగంబును, వైవస్వత మనుసర్గంబును, భృగ్వాదిమునిసంభవంబును, వైవస్వతమన్వంతరంబున దక్షకృతప్రజాసృష్టియు, దక్షపుత్త్రినారదసంవాదంబును, నారదకృతదక్షపుత్త్రిధ్వంసనంబును,

దక్షుండు కన్యాసృష్టి చేయుటయు, మరుత్ప్రసంగంబున దితితనూజవర్ణనంబును, మరుద్గణసప్తవిధత్వప్రశంసయు, దైత్య దానవ యక్ష గంధర్వ రక్షః పిశాచ పక్షి వీరుత్ప్రభృతి సృష్టిక్రమంబును, మార్తండమండల స్వరూప నిరూపణంబు, నైరావత జన్మకథనంబును, వైనతేయోత్పత్తియు, నతనికి రాజ్యాభిషేకంబును, భృగ్వంగిరఃకశ్యపపులస్త్యాత్రిపరాశరకృత ప్రజాసర్గవర్ణనంబును, లోకోత్పత్తి ముఖ్యహేతుభూతం బగుకన్యాత్రయవర్ణనంబును, భాస్కరేచ్ఛా ప్రశంసయు, ధ్రువనిబర్హణంబును, నిక్ష్వాకుకులోద్భవు లగుబృహద్బలాదుల కీర్తనంబును, నిశ్యాదితిక్షితీశ్వరకృతసృష్టి మహిమయు, యయాతిప్రశంసయు, యదువంశ సముద్దేశంబును, హైహయవంశానువర్ణనంబును, జ్యామఘనృపవంశక్రమంబును, దేవావృ, ధాంధక, ధృష్ట్యనిమిత్రాద్యన్వయకీర్తనంబును, మణిలాభంబు సత్రాజిత్తునకుం గలుగుటయు, రాజర్షి యగుదేవమీఢుని ప్రజాసర్గంబున శూరుని జన్మప్రకారంబును, గంసజన్మచరిత్రప్రశంసయు, నారాయణాంశంబువలన దేవకియందు వాసుదేవోత్పత్తియు, నాపిదప ఋషిసర్గ ప్రసంగంబును, దేవాసురసముత్పత్తి కవ్వల విష్ణువు స్త్రీవధ సేయుటయుం, దత్కారణంబున విష్ణువునకు భృగుశాపప్రాప్తియు, భృగుముని భార్యకుం బ్రాణదానంబు చేయుటయు, నరసింహప్రభృతులు దుష్టనాశనంబు సేయుటయు, ఘోరతపంబు సేసి శుక్రుండు మహాదేవు నాశ్రయించుటయు, వరదానకాలంబున శుక్రుం డీశ్వరుని వినుతించుటయు, దేవాసుర విచేష్టితంబును, శతక్రతుపుత్త్రి యగుజయంతిని శుక్రుండు పరిగ్రహించుటయుం, దత్కాలంబున దేవగురువు శుక్రరూపంబున రాక్షసుల వంచించుటయు, బృహస్పతి శుక్రుని శపించుటయు, విష్ణుమాహాత్మ్యవర్ణనంబును, యదువంశ ప్రసంగంబున యదుతుర్వసుప్రముఖుల వంశవిస్తృతి ప్రశంసయు, ననుద్రుహ్యాదులు రాజులగుటయు, హరివంశ ప్రసంగంబును, శంతనురాజప్రస్తావంబును, భవిష్యద్రాజవృత్తాంతంబును, భౌత్యకమన్వంతరాంతంబునం గలియుగంబున దుష్టసంహారణక్రమంబును, నైమిత్తికప్రాకృతికాత్యంతికసంహార ప్రశంసయు, భాస్కరకల్పితానావృష్టియు, భువరాదిలోకవర్ణనంబును, బ్రహ్మాయుస్సునందుత్తరార్ధలక్షణంబును, బ్రహ్మపరిమాణవర్ణనంబును, రౌరవాదినరకస్థాననిరూపణంబును, సకలభూతపరిణామనిర్ణయంబును, బ్రహ్మ ప్రతిసర్గంబువలన సర్వసంసారవర్ణనంబును, ధర్మాధర్మంబులవలన నూర్ధ్వాధోగతినిరూపణంబును, మహదాదిభూతంబులకుం బ్రతికల్పంబున క్షయంబు గలుగుటయు, దుఃఖంబు లసంఖ్యాకంబు లనువిషయనిరూపణంబును, బ్రహ్మదేవునకుం గూడ ననిత్యత్వ

సిద్ధాంతంబును, భోగంబులు హీనంబు లనుటయు, సంహారకష్టతయు, మోక్షదుర్లభత్వంబును, వ్యక్తావ్యక్తంబును బరిత్యజించి సత్వంబు బ్రహ్మం బందుటయుఁ, దాపత్రయభీతుండై పరబ్రహ్మానందంబును బొంది భీతి వాసి చతురాననుండు పునస్సృష్ట్యున్ముఖుండగుటయు, జగత్సృష్టిప్రళయవర్ణనంబును, భూతప్రవృత్తులును దత్ఫలంబును నిరూపించుటయు, ఋషిసంఘసృష్టియు, వసిష్ఠోత్పత్తియు, శక్తిజననంబును, శక్తి విశ్వామిత్రు నిమిత్తంబున సౌదాసాస్థిని గ్రహించుటయు, సదృశ్యంతియందుఁ బరాశరోత్పత్తియు, వ్యాసశుకజనన ప్రశంసయుఁ, బరాశరుండు విశ్వామిత్రునిపై నాగ్రహించుటయు, విశ్వామిత్రవిజయేచ్ఛచే వసిష్ఠుం డగ్ని ప్రార్థనాదికంబు చేయుటయు, విశ్వామిత్రహితకాముం డగుగీర్ణస్కంధుండు సంతానార్థియై భగవంతునిఁ గొలుచుటయు, నీశ్వరానుగ్రహపాత్రుండై వ్యాసముని వేదమును నాల్గుభాగంబులు సేయుటయుఁ, దచ్ఛిష్యప్రశిష్యులు వేదశాఖ లనంతంబులుగఁ జేయుటయుఁ, గొందఱు తత్ప్రయోగకుశలులు గాకుండుటం గాంచి శిష్టమానులు ధర్మకాంక్షులై పరమేష్ఠిని బుణ్యదేశంబు నిర్ణయింపు మని వేఁడుటయు, వారికి హితంబు సేయ నెంచి సునాభంబును, సప్తాంగంబును, శుభదాయకంబు, నసమానంబును నగు నీచక్రంబు వెంట నరుగుచుండుఁ డెందు దీని నేమి జీర్ణించి భూమిపైఁ బడు నాదేశంబు పుణ్యప్రదంబుగ నెఱుంగుఁ డని బ్రహ్మ మునులకు బోధించి యదృశ్యుం డగుటయు, గంగాగర్భంబున యవాహారులై మునులు నైమిషీయంబున దీర్ఘసత్రయాగంబు సలుపుటయు, నందు శరద్వంతుండు మృతుం డగుటయు, వాని నైమిషీయమహర్షులు కరుణారసపూర్ణహృదయులై బ్రదికించుటయు, నిస్సీమ యగుభూమిని ధర్మప్రతిపాలనంబు సేయుటకుం గృష్ణుం డనుభూపాలునిఁ దత్కాలాగతుని నియమించి పూజించుటయు, నాతని దుష్టబుద్ధి యగురాహు వపహరించుటయు, దేవతలవంపున గంధర్వుం డాతని నుండి రాజును రక్షించుటయు, నాతండు కలాపగ్రామంబున సుఖంబుగ నుండుటెఱింగి మును లతనిం బిలిపించుటయు, భూపాలకుండు హిరణ్మయుం బగుయజ్ఞవాటంబుఁ గాంచి ధనలోభంబు నొందుటయు, మహర్షు లతనితోఁ గలహించి ధర్మపాలకునిగా యదువును నియమించుటయు, నాతం డయుతుం డనుతనకొడుకును బాలకుం గావించుటయు, ద్వాదశవార్షికసత్రయాగంబుఁ బూర్తినొందించి మహర్షులు పురాణశ్రవణకుతూహలులై వాయుదేవు నాశ్రయించుటయు ననునీయితిహాసంబు లిందుఁ గల వీకథానుసారంబుగ నీపురాణంబు వర్ణింపం

బడు. ఇద్ది కృత్యసముద్దేశ మనఁబడు నిమ్మహాపురాణరత్నంబును మీకు సాంతం
బుగా వచియింతు నని సూతుండు వెండియు నిట్లనియె. 74

చ. ఇది పఠనీయమై తనరు ♦ నెవ్వఁడు దీని ననుక్రమంబుగాఁ
జదువు సుఖార్థముఖ్యఫల♦సంతతి నొందును మౌనివర్యులా
ర! దగ వచించువాఁడను బు♦రాణము దీనిని నక్రమంబుగాఁ;
బొదలెడునాద్యపాద మిది ♦ భూరిపురాణలతాలవాలమై. 75

తే. దీనినెల్లను బఠియింపఁ ♦ బూను నెవ్వఁ, డతఁడె శిష్టపురాణంబు ♦ నరసి చదువ
నర్హుఁ డెయ్యది నిశ్చయ♦మార్యులార!, మఱియు నొక్కవిశేషంబు♦ మందలింతు.

సీ. ఇతిహాసములు పురా♦ణతతులు వేదార్థసంప్రతిపాదన♦చతురము లగుఁ
గాన వీనిఁ బఠించు♦మానవుం డామ్నాయముల నన్నిటిని సాంగ♦ములుగఁ జదువు
నట్టివాఁ డగు మఱి ♦ యల్పశ్రుతునిఁ గన్న వేదంబు మిక్కిలి ♦ భీతి నొందు
వాఁడె నాకును జూడ ♦ వైరి; దీని నెవండు పరమేష్ఠివలనను ♦ బలుకఁబడిన.

తే. దగుటఁ బఠియించు నాపద ♦ లతని బొందఁ
జాల వాతండె సద్గతి ♦ లీలఁ గాంచు
నట్టిదివ్యపురాణంబు ♦ ననువదింతు
విన్నయంతయు జ్ఞాపక ♦ మున్నయంత. 77

క. మును జరిగినగాథ వచిం, చును గానఁ బురాణ మనఁగ ♦ శోభిలు దీనిం
బనివూని పఠించినఁ బా, పనిచయ మడఁగుఁ సుఖంబు ♦ ప్రాపించుఁ గడున్. 78

చ. మునివరులార! శ్రీవిభుఁడు ♦ మున్ను పురాణము సృష్టికాలమం
దు నిఖలధర్మసంతతుల♦తోఁ దులదూఁగ నొనర్చు నద్దియుం
గనుఁ బ్రళయంబునఁ లయముఁ ♦ గ్రమ్మఱఁ జేయుచునుండు దాని ని
ల్చునె యొకపైన నంతమున ♦ శోభిలుదైవ మొకండు దక్కఁగన్. 79

వ. అని పల్కుటయు. 80

ఉ. సూతుని జారుశీలపరి♦శోభితుఁ గాంచి తపోధనుల్ శుచి
ఖ్యాతులు మౌనిపుంగవులు ♦ హర్షముతో నిటు ప్రశ్న చేసి రే
రీతిగ సత్రయాగము ధ♦రిత్రిని నెచ్చట నయ్యె నమ్మునుల్
ప్రీతిగ నెంతకాల మొన♦రించిరి శ్రద్ధయు భక్తియుం దగన్. 81

ఉ. వారలకుం బురాణముఁ బ్ర♦భంజనుఁ డెవ్విధిఁ జెప్పెఁ దద్విధం
బారసి తెల్పుమీ వినఁగ ♦ నయ్యెడి మాకుఁ గుతూహలం బనం

జారుతరోక్తులం బలికె ♦ సంయమివర్యులమానసంబు ల
వ్వారిగ సంతసంబు గనఁ ♦ బ్రత్నపుగాథను సూతుఁ డిమ్మెయిన్. 82

మ. వినుఁడీ మౌనివరేణ్యులార! శుభకృ♦ద్వృత్తాంతమున్ సర్వమున్
మును లెబ్భంగిని దీర్ఘసత్త్రమఖమున్ ♦ మోదంబునం జేసిరో
ఘనయాగం బెటులయ్యెనో క్రతుమహా♦కార్యంబుఁ జూడంగ వ
చ్చినయమ్మారుతుఁ డెట్టు లీవి[illegible]ముం ♦ జెల్వొప్ప బోధించెనో. 83

క. పరమేష్ఠియు మును లోకని, కరముం బుట్టింప నిచ్ఛఁ ♦ గైకొని పుణ్యా
కర మైనదీర్ఘసత్త్రా, ధ్వరవరమును జేసె వేయి♦వర్షంబు లొగిన్. 84

ఆ. అట్టిజన్నమందు ♦ నయ్యెఁ దా యజమానుఁ
డిడ యనంగఁ బరఁగు♦నింతి పత్ని
యయ్యెఁ జైత్రనాథుఁ ♦ డయ్యె శామిత్రంబు
క్రమము విడక చిరము ♦ క్రతువు జరగ. 85

ఆ. అట్టిదివ్యమఖము♦నందు దేవతలెల్ల, వేయివత్సరములు ♦ విమలశీల
నియమభక్తియుక్తి ♦ నిశ్చయమనములఁ, గడిపి రల్ప మైన♦కాల మట్లు. 86

క. ఎందు భ్రమియించు ధర్మ, స్యందనచక్రంబునేమి ♦ జాఱి పడియెనో
యందలిక్షితి నైమిశ మన, నొందెను విఖ్యాతి దాన ♦ నొగిమునినుతమై. 87

తే. ఎచట సురసిద్ధచారణ♦నిచయసేవి
తంబుఁ బావనమును నయి ♦ తనరుచున్న
గోమతీనది ప్రవహించు ♦ భూమి నచట
నసుత రారోహిణియు నొప్పు ♦ సరసగతిని. 88

సీ. మునినాథుఁ డగువసి♦ష్ఠున కెందు శక్తినా త్మజుండు జనియించె ♦ శ్రేష్ఠుఁ డగుచుఁ
గల్మాషపాదుఁ డర్క♦త్మకాంతుఁ డింద్రునివలనఁ బరాభవిం♦పంగఁబడుట
కారణంబుగ ముని♦కాంతు లైనవసిష్ఠునకును విశ్వామిత్రు♦నకును వైర
మెచ్చట నయ్యెనో ♦ యెచట నదృశ్యంతియందుఁ బరాశరుం ♦ డనుమునీంద్రుఁ

ఆ. డుద్భవించె; నెందు ♦ నురుతరజ్ఞానంబు, వలన నవ్వసిష్ఠ♦వరమునికిని
గలిగెఁ బరిభవంబు; ♦ చెలఁగి రాస్థలమున, బ్రహ్మవాదు లైన♦పరమమునులు. 89

వ. నైమిశం బనుక్షేత్రంబున నివసించినకతంబున నమ్మౌనులెల్ల నైమిషేయు లనంబరఁగిరి. వా రొనరించుసత్త్రయాగంబు పండ్రెండువత్సరంబులు నిర్విఘ్నంబుగఁ జెల్లుటయు. 90

సీ. తివిరి యష్టాదశ♦ద్వీపంబులఁ బురూరవుం డనురా జేలు♦చుండె నపుడు
రత్నలోభమున నా♦రాజు తృప్తుఁడు గాక యుండె నాతనికడ ♦ కూర్వశి యను
దేవభామిని యొకర్తు ♦ దేవదూతప్రచోదిత యయి తాఁ జనుదెంచి మించి
ప్రేమించె నంత నా♦భూమివిభుం డూర్వశీయుక్తుఁడై యాగ♦సీమఁ జేర
తే. నతని కమ్మునులెల్ల మ♦ర్యాద లొప్పఁ
జేసి రొకతఱి జాహ్నవి♦శిఖకరుణను
గర్భ మద్భుతమును దాల్చి ♦ కనియె నందుఁ
గొంతశుక్లంబుఁ బర్వత♦కూటమందు. 91

వ. విడుచుటయు లోకభావనుం డగు విశ్వకర్మ యాహిరణ్యంబుచే నాసత్రయాగ
వాటంబంతయు హిరణ్మయంబుగాఁ గావించెఁ గావున నాయజ్ఞవాటంబు కన
కమయంబై తనరారె నంత నొక్కనాఁడు. 92

చ. నరపతి యా పురూరవుఁడు ♦ నాకవధూతిలకంబుఁ గూడి య
ధ్వరమును జేయుచక్కటికిఁ ♦ దా మృగయారతిఁ జేరఁబోయి సుం
దరవరహేమలిప్తము ని♦తాంతమహీసురమంత్రతంత్రసం
భరితము నై చెలంగుమఖ♦వాటముఁ గాంచి ప్రమోదమగ్నుఁడై. 93

తే. అచ్చెరువు తోఁప లోభోప♦హతవిశాల
నై జవిజ్ఞానుఁడై హిర♦ణ్మయ మయి తగు
యజ్ఞవాటము హరియించు ♦ నాసఁ బూను
టరసి మునులెల్ల నతనిపై ♦ నాగ్రహించి. 94

క. క్షితినాయకుఁ గుశవజ్ర, ప్రతతిని సురచోదితు లయి ♦ రయమునఁ గోపో
ద్ధతి నొంచినఁ దద్వజ్రా, హతిఁ బరవశుఁ డగుచు నాతఁ ♦ డవనిం బడియెన్. 95

చ. తనువుఁ ద్యజించి ప్రాణసమ♦దాయము స్వర్గముఁ జేరఁ బోవ నా
తనిమృతిఁ గాంచి క్రోధమునఁ ♦ దత్తనయుల్ మునులన్ వధింపఁ జ
య్యనఁ జనుదేరఁగా నవాలుషు నాత్మజుగాఁ గని మోదమందు న
య్యనఘమహీశుఁ డాయువను ♦ నాతఁడు వచ్చె ధనుర్ధరాఢ్యుఁడై. 96

ఉ. ఆతనిపౌరుషంబునకు ♦ నాన్యపనూనులు భీతులై హిర
ణ్యాతతలోభముల్ విడిచి ♦ యాత్రిని బాసిన మౌనిచంద్రు లా
భూతలనాయకుం బొగడి ♦ పూనిక సత్త్రము సేయఁ బూని రా
త్మాతలనాయకుం డలరెఁ ♦ జయ్యన కీర్తిరమా వెలుంగుచున్. 97

క. మును బ్రహ్మచర్యమును లో, కనిచయసృష్టికయి పూను♦కమలోద్భవురీ 98
తిని బూని యమ్మహామును, లనూననియమములఁ జేసి ♦ రాయాగంబున్.

చ. నరపతి వాలఖిల్యముని♦నాయకు లాదిగ దేవసిద్ధకిం
పురుషముఖాన్వితుం డగుచుఁ ♦ బొల్చె శతక్రతుభంగి నంత భూ
వరుఁ డతిమోద మొప్పఁ బరి♦వారముతోఁ దగురీతి వారలన్ 99
సురుచిరవస్త్రదానముల ♦ శోభిలురత్నవిభూషణంబులన్.

చ. మృదుమధురోక్తులం దనిపి ♦ మించినవేడుక వార లాతనిన్
సదయుని గారవించి గురు♦సామములం బఠియించి రచ్చరల్
ముదమున నాడి పాడి నృప♦ముఖ్యుని నెంచిరి సభ్యులెల్లఁ బ్రీ
తిదపదపాఠనంబున మ♦దిం జెలువొందఁగఁ జేసి రత్తఱిన్. 100

వ. వితండావచనంబుల నల్పశత్రువులం దోలి యమ్మహార్షు లుల్లసిల్ల నాయజ్ఞంబు 101
నిశ్శత్రుకంబై వెలింగె వెండియు.

చ. క్రతువుల కంతరాయములు ♦ కల్గఁగఁ జేసెదు రాక్షసేంద్రులు
ద్ధతి దగ నచ్చటం జొరఁగఁ ♦ దాపసమర్థుల మంచుఁ బోయి రు
న్నతి మెఱయంగ దేవముని♦నాయకవిస్తృతమై మఖంబు సం
స్తుతి కనుకూలమై తనరెఁ ♦ దోఁపవు విఘ్నము లించుకేనియున్. 102

తే. ఇట్లు ద్వాదశవర్షంబు ♦ లెంతొ భక్తి
సత్త్రయాగంబు చేసి యా♦త్మాసురవిభు
లొక్కొకరు పెక్కుయాగంబు ♦ లొక్కమొగి నొ
నర్చి రవ్వాని వర్ణింప ♦ నాకుఁ దరమె. 103

సీ. అయుతదక్షిణ లొప్ప ♦ నధ్వరంబులు పరిపూర్తి నొందె నపార♦భూతి దనర
నంత నమ్మునులెల్ల ♦ నచ్చటి కేతెంచి యర్ఘ్యసత్కారంబు♦లంది మోద
మందుచు నున్నయా♦యిందిరాప్రాణేశు వాసుదేవునిఁ బరా♦త్పరునిఁ గాంచి
యలరుచు నన్ను మీ ♦ రడిగినయట్లు పురాణంబు వచియింపఁ ♦ బ్రార్థనంబు

తే. సేయ నాతండు వారల♦చిత్తశుద్ధి, కలరి మీకెల్ల నీవాయు ♦ వెలమి మిగులఁ
జెప్పు నీతండు సకలార్థ♦సిద్ధిదుండు, బ్రహ్మశిష్యుండు తా స్వయం♦భువు ఘనుండు.

ఆ. ఇతరు లెఱుఁగునట్టి ♦ వెన్నితెరా విషయంబు
లీతఁ డెఱుఁగు సిద్ధు ♦ లెల్ల నితని
కరగతమ్ము లగుచుఁ ♦ గ్రాలు స్వాయతపాశ
ములని తొల్లి లోక♦ముల నితండు. 105

వ. చరాచరప్రపంచంబు సప్తవిధస్వకీయరశ్ములం బట్టి యుండు. భూతప్వ్యాహా
త్రయంబును సర్వేంద్రియవ్యాప్తిచే ధరించి పంచప్రాణవాయువులచే శరీరం
బులయందెల్ల నిండి యాకాశయోనియై శబ్దస్పర్శసమన్వితుండై శబ్దశాస్త్ర
వేత్తలచే వాచోరణి యని పిలువంబడుచు వెలయునీశుండు మీకుఁ బురా
ణంబును వచించు ననివలికి యంతర్హితుం డగుటయు వాయుభట్టారకుండు
మహర్షులం గాంచి యిట్లనియె. 106

క. మునులార ! పంకజోద్భవుఁ, డనుకంప వచించె నాకు • నట్టిపురాణం
బును దెల్పువాఁడ నయ్యది, వినినంతనె జ్ఞానసిద్ధి • వెలయును జుండీ. 107

వ. మఱియు నమ్మహాపురాణశ్రవణంబున నఖిలపాపంబులు నశించు నని చెప్పె
నని సూతుండు శాంశపాయనిం జూచి వెండియు నిట్లనియె. 108

క. విను దివ్యమ్ము నఘవిమో, చనమును జిత్రంబు వేద•సమ్మతమును స
ద్వినుతము బహుళార్థముఁ బా,వనమును నగు కథనుఁ జెప్పు•వాఁడను భక్తిన్.

క. మునివర్యులకును బవనున, కును జరగినవాద మెల్లఁ • గొదువపడకయుం
డ నెఱింగించెద దానిని, మనమున స్మరియింపఁ బొందు • మనుజుఁడు ముక్తిన్.

క. మనుజుఁ డెవం డీగాథను, దనమనమున శ్రద్ధనియతిఁ • దప్పక నిత్యం
బును దాల్చు నతఁడు స్వర్గం,బును బొందుఁ దదన్వయంబు • భువి స్థిరతఁ గనున్.

క. ఘనకీర్తిఁ గన్నదై వ్రపా, యనమునియనుకంప వినిన • దంతయు మీకుం
వినిపించెదఁ బూర్వులయశ,మును వృద్ధిని బొందఁజేయు • పుణ్యచరితమున్. 112

క. అరిజననాశకము యశ, స్కర మగ్ర్యము ధన్యతమము • స్వర్గ్యము నయి తా
ధరణిఁ దనరారు నయ్యది, స్థిరకీర్తిపవిత్రచరిత • చిత్రం బగుచున్. 113

సీ. ఏమహాత్ముని యిచ్ఛ•యే కల్పమనఁబడుఁ బరిశుద్ధవస్తువై • వరఁగు నెవ్వఁ
డట్టి బ్రహ్మకుఁ బర•మాత్మున కీశ్వరునకు నాదిరూపున • కకలుషునకు
లోకతంత్రజ్ఞున • కేకరూపున కజునకు లోకసాక్షికి • సకలదునకు
సర్వకర్తకుఁ బ్రజా • సర్గలోలునకు నమస్కార మొగిఁ జేసి • మానిత మయి

తే. యలరుమహదాదియును విశే•షాంతము నయి
విపులమై రూప్యలక్షణా•న్వితము నగుచు
వెలసి షట్ప్రాంత మై పంచ•విధము లగుప్ర
మాణముల నొప్పు సృష్టిని • మాన్యతమము. 114

చ. తెలుపుదు మీకు నంతయును • దేటగ నెయ్యది వ్యక్తహీన మై

యలరును ; మూలమై సదస♦దాత్మకమై తగు నేది యద్దియే
వెలయును గారణం బనుచు ♦ విశ్రుతతత్త్వ మెఱింగియున్న ని
శ్చలహృదయుల్ వచింతురు ప్ర♦సన్నతరోక్తుల నివ్విధంబునన్. 115

సీ. ప్రకృతి ప్రధానంబు ♦ పరతత్త్వమే యగు నెద్ది శబ్దస్పర్శ♦హీన మగుచు
గంధరూపంబును ♦ గాక రసంబును గాక ప్రపంచైక♦కారణంబుఁ
బరము బ్రహ్మమ్ము శా♦శ్వతమును భూతాళికెల్ల విగ్రహమునై ♦ యొనఁగు నద్ది
యవ్యక్త మని చెప్ప ♦ నగుఁగాదె; మఱిమహా♦భూత మొక్కట సర్వ♦భువనములను
తే. సృష్టిచేయంగఁ దలఁచి స్వ♦చిత్తమందు
నాదిమధ్యాంతములు♦లేనిదయి గుణత్ర
యంబు నారూప మొందుదు ♦ ననుచుఁ దలఁచె
నంత నయ్యెఁ దమోరూప ♦ మైనసృష్టి. 116

వ. మఱియు గుణసామ్య మగుటం దమోమయం బగురూపం బప్రకాశం బయి యుండె. క్షేత్రజ్ఞాధిష్ఠితుం డగునాపరబ్రహ్మము సృష్టికాలంబున సగుణభావంబు నొందుటచే మహత్తత్త్వం బయ్యె. అమ్మహాభూతం బవ్యక్తసమావృతం బయి సూక్ష్మరూపంబు నొందఁజాలియుండు. సత్త్వోద్రిక్తం బగుడు నయ్యది సత్త్వప్రధానంబై యొప్పు. క్షేత్రజ్ఞాధిష్ఠితం బగునామహత్తత్త్వము లింగమాత్రసముత్పన్నం బయి యొప్పు. దానికి సంకల్పాధ్యవసాయంబు లనువృత్తులు రెండు సహకారంబు లని యెఱుంగవలయు. ఆతత్త్వంబే మహాసృష్టిని జేయు. దానివలన లోకతత్త్వార్థహేతువు లగుధర్మాదు లుద్భవించె. ఆమహత్తత్త్వంబువలన మనస్సును, దానివలన నహంకారంబును, దానివలనఁ బంచతన్మాత్రలు నుద్భవించె. సర్వజనకుం డగుపురుషుం డిష్టఫలజనకుండై యుండు. అతండె భోక్తయు, సంరక్షకుండును, విభక్తాత్మయుఁ, బ్రవర్తకుండును నయి యుండఁజాలు. తత్త్వసంగ్రహరూపం బగునామహత్తత్త్వంబు పరిణామంబువలన నమేయం బై యుండు. అయ్యది తత్త్వవిశేషం బని చెప్పఁదగు. మఱి విభాజ్యవిభాగంబుల స్వతంత్రశక్తి నొందుచుండు. 117

సీ. పురుషుండు సృష్టిని ♦ భోగసంబంధంబువలన నాత్త్వంబుఁ ♦ గలిసి యుండు
బృంహణత్వంబున ♦ విపులత్వసంయుక్తివలనను నెల్లభా♦వముల కాశ్రయతఁ ద
యం బయి యుంట బ్ర♦హ్మం బనంబడుఁ జువ్వె ; యఖిలజంతువుల దే♦హముల
నుగ్రహంబులచే స♦మగ్రంబులుగఁ జేయు వివిధభావంబుల ♦ వేఱువేఱ

తే. తనర నియమించు నెల్లభూతముల నఖిల
కార్యకరణంబునందు సంకల్పములను
జేయఁగ విధించుచుండును సిద్ధుఁ డతఁడె
బ్రహ్మసమ్మితుఁ డైన క్షేత్రజ్ఞుఁ డతఁడె. 118

చ. అతఁడె శరీరధారులకు నాద్యుఁడు సత్పురుషుం డటంచు సం
స్తుతిఁ గను నిర్గుణం బనఁగ శోభిలు తత్త్వముచెంత నొప్పుభూ
తతతికి నాదికర్త యయి ధాతహిరణ్యమయోదరుండు నా
నుతుఁ డగునాచతుర్ముఖుఁడు నూత్నమహాండమునన్ జనించెఁ దాన్. 119

తే. సర్గమందును మఱి ప్రతిసర్గమందు, నాదితత్త్వసమేతుఁడై యజుఁడు పరఁగుఁ
దాన క్షేత్రజ్ఞుఁ డనఁగ సత్త్వప్రభుండు, నిర్వికారుం డనందగి నెగడె నతఁడు.

ఆ. ఇంద్రియములఁ గూడి యెల్లభావంబులఁ, గనుఁగొనంగఁ జాలు గాఢవిషయ
తతి నివృత్తివలన నతఁడు వానిని వేగ, విడిచి యిష్టరీతి వెలయుచుండు. 121

వ. మఱియుఁ బ్రాగుక్తమహాభూతంబు సమాహారసంధులయందు వివిధదేహం
బులం బొందుచుండు. దాని నివృత్తేచ్ఛవలన హిరణ్మయం బగుమేరువును,
సాగరోదకంబును క్షణమాత్రంబునఁ బంచత్వంబు నొందుఁ గావున మహత్త
త్త్వం బసమానప్రజ్ఞావంతం బని యెఱుంగవలయు వెండియు. 122

చ. ఘనతరలోకసప్తకముఁ గాశ్యపియున్ మఱియేడుదీవులున్
వననిధిసప్తకంబు గిరివారము దివ్యనదీనదంబు లె
ల్లను గడునద్భుతావహవిలక్షణవస్తుచయంబు లండమం
దు నలరుచుండుఁ గాదె తొలుదొల్తని యప్పరమేష్ఠిశక్తిచేన్. 123

తే. అండమధ్యమహీతలమునం దఖిలలోక, సంయుతం బగువిశ్వంబుఁ జంద్రసూర్యు
లఖిలతారలు పవమానుఁ డవ్వి యివ్వి, యనఁగ నేటికి సర్వంబు నలరుచుండు.

వ. మఱియు జలంబులు దశగుణం బగుతేజస్సుచేతను, నాతేజస్సు దశగుణం బగు
వాయువుచేతను, నావాయువు దశగుణ మగునాకాశముచేతను, నాయాకా
శము భూతాదికంబుచేతను, నాభూతసంఘంబును బ్రధానం బగుమహ
త్తత్త్వంబుచేతను, నయ్యది ప్రధానపురుషునిచేతను బాహ్యస్థలంబున నావరిం
పఁబడి యుండు. ఇయ్యవి ప్రాకృతావరణసప్తకం బనంబడు. 125

తే. ఇచ్ఛచే నావృతము లయి యివ్వి రెండుఁ బ
రస్పరంబును గ్రహియించి క్రాలు మఱియు

సర్గమున నిట్టులుండి వి♦సర్గమందు
నివ్వి యేకస్వరూపమై ♦ యెసఁగుచుండు. 126

క. ఈరీతిఁ బరస్పరమును, భారము వహియింపఁజాలి ♦ వరఁగుచు నిటు లా
ధారాధేయత్వమున వి,కారములం గాంచుచుండుఁ ♦ గ్రహ్మాండమునన్. 127

క. చను నవ్యక్తము క్షేత్రం, బనఁగఁ ; క్షేత్రజ్ఞుఁ డనఁగ ♦ నలరును బ్రహ్మం
బును నిట్లు ప్రాకృతం బగు, ఘనసర్గము క్షేత్రవిదుని♦కార్యంబె యగున్. 128

ఆ. మొదట నది యబుద్ధి♦పూర్వమై జనియించి, మెఱపుఁదీఁగఁబోలి ♦ మించె నిట్టు
లిది హిరణ్యగర్భు ♦ నుదయప్రకారంబు, దీని నెఱుఁగునతఁడె ♦ జ్ఞానధనుఁడు.

లోకసృష్టి ప్రకార ప్రశంస.

చ. అని వచియించి సూతసుతుఁ ♦ డమ్మునిముఖ్యులఁ గాంచి పల్కె నా
త్మను దగఁ గూడి వ్యక్తరహి♦తం బగువస్తువు వెల్గుచుండఁగాఁ
బని విని యవ్వికారము న♦వార్యగతిం జనఁ దుల్యధర్మతం
గనుచుఁ బ్రధానపూరుషులు ♦ గ్రాలుదు రప్పుడు నిర్మలాత్ములై. 130

క. తమమును సత్త్వము నెప్పుడు, సమము లనుద్రిక్తములును ♦ సహచరములు నా
సమయం బది సృష్టివిహీ,న మగుట కౌ దివ్యమౌని♦నాయకులారా. 131

తే. ఒగి గుణంబులు సమములై ♦ యొప్పెనేని
లయము ; గుణవృద్ధియందు సృ♦ష్టియును గల్గు
సత్త్వగుణ మభివృద్ధి యౌ ♦ సమయమె స్థితి
యన్నియును లీనమై యుండు ♦ నజునియందు. 132

తే. సత్త్వతమసులతోడ ర♦జస్సు కలిసి
బీజములయందు సలిల మే♦విధమునం బ్ర
వర్తకం బగు నట్లు ప్ర♦వర్తక మగుఁ
ద్రిగుణయోగంబు నివ్విధి ♦ దెలియఁ దగును. 133

వ. గుణంబులు వైషమ్యము నొందిన నం దధికగుణసంబంధి యగుసృష్టి యగు. త్రిగుణంబులు సర్వశరీరంబులందుండి శాశ్వతంబు లయి యొప్పు మఱియును.

చ. హరి యగుసత్త్వనామకగు♦ణాత్మకుఁ డాత్మభవుండు నా రజ
స్స్ఫురితుఁడు నీలకంధరుఁడు ♦ శోభిలుచుండుఁ దమోగుణాత్ముఁడై
యరయ రజఃప్రకాశకరుఁ ♦ డావిభుఁ డబ్జభవాఖ్యప్రసృతం
బరఁగుఁ దదీయసృష్టి గనఁ ♦ బ్రాథముఁ జిత్రమునై యొసంగెడున్. 135

సీ. మధుసూదనుండు త♦మఃప్రకాశకుఁ డగుఁ గాలత్వమును బొంద♦గా; నతండె
సత్త్వగుణప్రకా♦శకుఁ డగు స్థితి తను బొందుచో; వీరలె ♦ పో త్రిలోక
ములు వీర త్రిగుణముల్ ♦ మునుకొని వీరలే వేదత్రయంబును ♦ వీర తలఁపఁ
ద్రేతాగ్నులును జగ♦త్త్రాతలు మఱివీరు మువురుఁ బరస్పర♦మును సమాశ్ర
తే. యులు ననువ్రతులును బ్రేర♦కులును నగుచు
నుందు రన్యోన్యమిథునత ♦ నొంది యొక్క
రొకరి కుపజీవికత్వంబు ♦ నొందుచుండ్రు
విమలచిత్రచరిత్రల ♦ వెలయుచుండ్రు.

క. పరమాత్ములు వీరు పర, స్పరమును విడిపోయియుండఁ♦జాలరు సమతం 136
బరఁగుదురు తుల్యవర్తను, లరయఁగ వీరికిని భేద ♦ మన లేదు మహిన్.

వ. ప్రధానంబు లగు త్రిగుణంబులు పరస్పరవైషమ్యములుగ సృష్టికాలంబునఁ 137
జూపట్టు. మొదట నదృశ్యం డగు విరాట్పురుషునియం దధిష్ఠితము లౌట నీ
త్రిగుణరూపు లగు త్రిమూర్తులు సదసదాత్మకు లైరి. బ్రహ్మయు బుద్ధితత్వం
బును ననునీమిథునం బేకాలంబున నుత్పన్నం బయ్యె. కావున నవ్యక్తంబు
తమోమయం బనియు క్షేత్రజ్ఞుండు బ్రహ్మసంజ్ఞం డనియుఁ జెప్పంబడు. సం
సిద్ధకార్యకరణంబున బ్రహ్మ ప్రధానుం డగు. అతం డప్రతీకాశతేజస్కుండు
ను, ధీమంతుండును, సకలప్రకాశకారణుండును నవ్యక్తుండును నయ్యె న
జియును.

తే. అతఁడె ప్రథమశరీరకుం ♦ డాద్యుఁ డయ్యె, ధారణత్వంబు నొందిన ♦ కారణమున 138
జ్ఞానవైరాగ్యగుణయుతుఁ ♦ డై నయతఁడు, సాటిలేక చెలంగు వి♦శ్వంబునందు.

చ. చతురగుణత్రయంబు స్వవ♦శంబుగ నుండుట భావమందు నే
గతిఁ దలపోయునవ్విధిని ♦ గార్యముఁ జేయఁగఁ జాలియుండున
ప్రతిమవిలాసుఁ డాతఁడె య♦వార్యనిజేప్సితకార్యుఁ డంచు వే
దతతులు మొత్తివెట్టును స్వ♦తంత్రుఁ డనందగు నాతఁ డొక్కఁడే.

క. అతఁడె బ్రహ్మత్వంబున, ఖ్యాతుఁ డగుఁ జతుర్ముఖాఖ్యుఁ ♦ గాలత్వమునం 140
దాతండె విలయకరుఁ డగు, భూతేశుఁడు రుద్రుఁ డనఁగఁ ♦ బొగడంగఁబడున్.

ఆ. మఱినహస్రశీర్ష ♦మహితుఁ డౌపురుషుండు
నాఁగఁ జెలఁగుఁ బాల♦నంబునందు
నిజ స్వయంభు వైన♦యీశ్వరునకు మూఁడు

వస్థ లనుచుఁ జెప్పఁ♦బడుచు నుండు. 142

మ. చతురాస్యుం డగుచో రజోగుణముచే ♦ శంభుత్వముం బొంద ను
ద్ధత మై యొప్పు రజస్తమోయుగముచే♦తన్ విష్ణుతం గాంచ సం
స్తుతసత్త్వంబున నాస్వయంభువు తగన్ ♦ శోభిల్లుచుండున్ మహో
న్నతి మీఱన్ గుణవృత్తి మియ్యది స్వతం♦త్రస్ఫూర్తిమద్బ్రహ్మకున్. 143

సీ. బ్రహ్మత్వమున సృష్టి♦బహుచిత్రగతిఁ జేయుఁ గాలత్వమున దాని ♦ గండడంచు
సల్పి యుదాసీనుఁ♦డై యొప్పుఁ బురుషోత్తమాఖ్య నొందినవేళ; ♦ నరయ నివియె
యగు నవస్థాత్రయం ♦ బా దేవవిభునకు బ్రహ్మ నీరేజప♦త్త్రిప్రభుండు
కాలాంజనసమాన♦కాంతిఁ గాలుం డొప్పుఁ బుండరీకప్రభుఁ ♦ బురుషుఁ డలరుఁ
బరమేశ్వరాత్ములై ♦ భాసిల్లుదురు వీర లతఁ డేకరూపుండు ♦ నగును ద్వివిధ

తే. రూపుఁడై వెల్గును త్రివిధ♦రూపుఁడు నగు
బహువిధాకృతులను దాల్చి ♦ పరిఢవిల్లు
రమణ యోగీశుఁడౌ శరీ♦రములఁ జేయుఁ
జేయకయె నిర్విచారుఁడై ♦ చెలఁగు నతఁడు. 144

చ. మనమున వేడ్క దోఁచిన స♦మస్తవిధాకృతులన్ ధరించు న
య్యనఘుఁడు ముత్తెఱంగు లగు♦నట్టిగుణంబులఁ బూనియుంట ను
ర్విని త్రిగుణుం డటందురు ప♦విత్రచతుర్విధభిన్నరూపుఁడై
తనరు నొకప్పు డాతఁడు ని♦తాంతమనోరథసంవృతాత్ముఁడై. 145

వ. అప్పుడు చతుర్వ్యూహుం డనంబడు. వాసుదేవ ప్రద్యుమ్నానిరుద్ధ సంకర్షణులు చతుర్వ్యూహు లనంబడుదురు. మనోబుద్ధిచిత్తాహంకారంబు లిట్టినామంబుల వ్యవహరింపంబడు నని తత్త్వజ్ఞు లందురు. ఇచ్ఛానుసారముగ నిద్రించు, సదృశ్యుండగు, విషయంబుల భుజించు, స్వచ్ఛమనస్కుం డగు. ఈకారణంబున నాత్మ యనంబడు. ఋషి యనియు, సర్వగతుం డనియుఁ, బ్రభు వనియు నాతండె చెప్పంబడు. సర్వంబునందును దానుఁ బ్రవేశించి యుండుట విష్ణు వనంబరఁగు. వెండియు. 146

తే. విమలసద్గుణయుతుఁ డౌచు ♦ వెలయుచుంట
నతఁడు భగవంతుఁ డనఁబడు ♦ నచలభావ
మొందియుంటను నాగాఖ్య ♦ నందు సంప్ర
హృష్టుఁ డౌటను బరముఁ డం ♦ చనఁగుచుండు. 147

సీ. సర్వంబు నెఱుఁగుట ♦ సర్వజ్ఞుఁ డన నొప్పు; నీరసమూహంబు ♦ నార మనఁగఁ
జను నందుఁ బరమాత్మ ♦ శయనించియుండుట నారాయణుం డను ♦ నామ మొందుఁ
ద్రివిధంబులుగ స్వమూ ♦ ర్తిని విభాగించి సర్వంబు నిర్మించుటఁ ♦ బరుఁ డనంగఁ
దనరుఁ బ్రపంచంబుఁ ♦ దమిఁ బూని సృజియించుఁ బాలించు హరియించు ♦ లీల నట్టి

తే. దేవతాధిపుఁ డైనయ ♦ ప్పావనాత్ము
వ్రాలఁ బ్రాదుర్భవించెను ♦ మొదట నొక్క
పూరుషుండు హిరణ్యగ ♦ ర్భోరుకీర్తి
నలరె జని లేమిచే నజుం ♦ డనఁగఁదనరె. 148

వ. కావునఁ బురుషులలో హిరణ్యగర్భుం డాద్యుం డని చెప్పంబడు. సృష్టి విము ఖుం డగుపరబ్రహ్మము మరల సృష్ట్యున్ముఖుఁ డగు. తన్మధ్యకాలం బింత యని నిర్ణయింప నలవికాదు. మనువర్షశతంబు లైనఁ జాలవు. కల్పసంఖ్యానివృత్తి పర్యంతం బగుకాలంబు పరార్థం బని చెప్పంబడు. అట్టిపరార్థంబులు రెండు చతుర్ముఖుని యాయుష్కాలంబున గతించు. ఇప్పుడు చతుర్ముఖునియాయు వునం దొక్కపరార్థకాలంబు గడిచె. ద్వితీయపరార్థంబు వర్తమానం బయి చెన్నారెడు. అందీకల్పంబు వారాహసంజ్ఞకం బిందు యుగసహస్రంబు పూ ర్ణం బగుడు భూమి నరేశ్వరపాల్యంబై యుండు నని చెప్పి నూతుం డమ్ము నులం జూచి మఱియు నిట్లనియె. 149

—— దేవమునిప్రభృతులయుత్పత్తి. ——

క. శాంతశ్వసనునితోడ న, నంతయు జలలీన యయిన ♦ నారంబులు నా
క్రాంతభువనంబు లగుచో, నంతయు నశియించె సృష్టి ♦ యాశ్చర్యముగన్. 150

కవిరాజవిరాజితము.

సలిలవిరాజిత సాగరరూపత ♦ స్థావరజంగమసృష్టి తగన్
విలయవిభుం డయి వేయిశిరంబులు ♦ వేయిపదంబులు వేయికనుల్
కలిగి యొనంగు నతీంద్రియుఁ డాయన ♦ కాంచనచేల విరాజితుఁ డు
జ్జ్వలతనుఁ దుగ్ధ గురు ♦ వైభవుఁ డా హరి ♦ వారితలంబున సుప్తిఁ గనెన్. 151

క. అతఁడె నారాయణుఁ డను, ఖ్యాతిఁ గనుచు సృష్టి విలయ ♦ కాలంబున నం
బ్రీతిని యోగసుషుప్తిని, నాతఁడు విశ్రాంతి నొందె ♦ నాత్మం గనుచున్. 152

క. శాంతోద్రేకత సృష్ట్యవ, శాంతిం గని యచ్యుతుండు ♦ సర్వజగము ల
త్యంతము శూన్యము లౌటను, వింతగఁ గనుఁగొనుచు విగత ♦ విషయుఁడై యుండెన్.

తే. అట్టులున్న నారాయణు ♦ నాద్యు నజునిఁ
బలుకుదురు నారము లనంగఁ ♦ బడు జలమ్ము
లవియె నరసూను లనెడునా♦ఖ్యను జెలంగు
నవినివాసము లెవనికి ♦ నగు నతండు. 154

క. నారాయణుఁ డనఁబడునీ, కారణమున ననుచు; మౌని♦కాంతా! మఱియున్
మారహరుం డన నతఁడే, శ్రీరమణుం డనఁగ నతఁడె ♦ సేవ్యుఁ డతఁడే. 155

తే. యుగసహస్రమితంబుగ ♦ నొప్పుకాల, మాత్మ నాత్మ నుపాసించు ♦ చమలకమల
పత్త్రితలమునఁ దనదగు♦ బ్రహ్మభావ, దర్శనము లేమి నిద్రించెఁ ♦ దగ నతండు.

చ. సలిలతలంబునందు నుప♦శాంతవచస్సువిలాసుఁ డౌచు ని
శ్చలనుతి జ్యోతిరింగణము♦చాతురి మీఱఁగ వార్షికత్రియా
మలఁ జెలువారుచందమున ♦ మౌనమునన్ విదితాత్మశత్తుఁడై
వెలయుచు నుండె సర్గమున ♦ వేడుకపుట్టమి నొక్కరీతిగన్. 157

మ. అనుమానంబునఁ గొంతకాల మరుగన్ ♦ హరి ప్రపంచంబుఁ గాం
చినమేలంచుఁ దలంచి వారినడుమన్ ♦ జీర్ణత్వముం బొందుభూ
మిని పైకెత్తి జలోర్ధ్వభాగమున ని♦ర్మింపంగ నౌ నన్నయూ
హ నితాంతంబుగ శక్తిసంస్ఫురణతోన్ ♦ హార్ద్వందఁగాఁ దోఁచినన్. 158

క. ధరణిజలానలమరు దం, బరరవిశశిపురుషమయుత ♦ భాసిల్లెడునీ
వరతను వోంకార మయే, శ్వరునిది యగుదాని మున్ను♦వలె నిర్మింపన్. 159

వ. తలంచి మఱియును. 160

క. సలిలంబుల మున్గిన భూ, స్థలమంతయుఁ గాంచి యాది♦దైవము మదిలోఁ
దలఁచెఁ దనువొంది మున్గిన, యిలనెల్లను నుద్ధరింతు ♦ నిప్పుడె యనుచున్. 161

క. నీరక్రీడోచిత మయి, వారాహం బగుచు నలరు ♦ వరరూపము చె
ల్వారఁగ నీభూమినము, ద్ధారణ యోగ్యంబటంచుఁ ♦ దలఁచెన్ దానిన్. 162

భగవంతుఁడు వరాహరూప మెత్తుట.

సీ. నీలమేఘాభమై ♦ నిఖలభూతాదృశ్య మై బ్రహ్మసంజ్ఞితం ♦ బగుచు వాఙ్మ
యంబునై శతయోజ♦నాయతం బయి దశయోజనవిస్తీర్ణ ♦ మై జలధర
నిర్ఘోషసంకాశ ♦ నిస్స్వనం బయి మహా♦పర్వతాకారమై ♦ భాస్కరాభ
తేజమై మఱి శ్వేత ♦ తీక్ష్ణోగ్రదంష్ట్రమై వృథులవృత్తాయత ♦ విమలదివ్య
తే. ఘనతరస్కంధమై విష్ణు ♦ గాఢశౌర్య, కలితమై వృషలక్షణ ♦ లలిత మగుచు

భూరిపీనకటీదేశ♦మును నయి తగు, నతుల వారాహరూపంబు ♦ నతఁడు దాల్చె.

క. కర మరుదై పొల్చెడు న, వ్వరాహరూపంబునొంది ♦ వసుధోద్ధరణ
స్ఫురణం బొందినమదితో, హరి యపుడు రసాతలంబు ♦ నలరుచుఁ జొచ్చెన్. 164

వ. మఱియు నమ్మహాశ్వేతవరాహరూపధరుం డగువరమేశ్వరుం డిష్టిదంష్ట్రుండును, యజ్ఞదంతుండును, జుహూముఖవిరాజితుండును, నగ్నిజిహ్వాభాసమానుండును, దర్భరోముండును, బ్రహ్మశీర్షుండును, వేదస్వరూప భుజశీర్షుండును, హవిస్స్వభావగంధవాసితుండును, హవ్యకవ్యాయత వేగవంతుండును, ప్రాగ్వంశకాయరుచిరుండును, నానావిధదీక్షాసమన్వితుండును, సుప్రకాశుండును, దక్షిణాహృదయుండును, యోగవంతుండును, శ్రద్ధాసత్త్వమయుండును, సుపాకర్మరుచి సహితుండును, ప్రవర్గ్యరూపావర్తభూషణభూషితుండును, నానాఛందోరూపగతిపథుండును, గుహ్యోపనిషన్మయాననుండును, మాయాపత్నీసహాయుండును, పర్వతోన్నతశృంగసంకాశోచ్ఛ్రయుండును, సహోరాత్రమయనేత్రవిరాజితుండును, వేదాంగశ్రవణభూషణుండును, నాజ్యరూపగంధుండును, స్రువరూపతుండభాసురుండును, సామఘోషసమానస్వనుండును, సత్యధర్మమయుండును, కర్మరూపపరాక్రమసత్కృతుండును, ప్రాయశ్చిత్తనఖరుండును, ఘోరాకృతియుఁ, బశుజానుండును, మహాముఖుండును, నుద్గాత్రమయాంత్రమాలాజాలుండును, హోమలింగుండును, నంతరాత్మసత్రయజమానుండును, సోమశోణితుండును, దీక్షుముఖుండును నయి యుదకంబులం బ్రవేశించి యగ్నిసంచ్ఛాదితం బగుభూతలంబు నుద్ధరింప నెంచి పూర్వరీతి జలంబులపైనుంచి సముద్రాంతర్ద్వీపంబుల సాగరంబులందును, నద్యంతర్ద్వీపంబుల నదులయందును, దొంటియట్ల యునిచి పూర్వము ప్రళయాగ్నిదగ్ధంబు లయి రజోరూపంబు లయి వాయువుతోఁ గూడినపర్వతంబులఁ దొంటియట్ల యునిచి యాత్మశక్తి వెలయించె నంత. 165

చ. సరిదధినాథ సప్తకుల♦శైలయుతం బయి ద్వీపయుక్తమై
వరఁగెడుభూతలంబున వి♦భాసురలోక చతుష్టయంబు న
ప్పరమదయాబ్ధి యాత్మఘన♦భావనచే సృజియించి యంత సుం
దరముగ భూతసర్గమును ♦ జా నొగిఁ జేసె విలాసరీతిగన్. 166

మ. గతకల్పంబుల సర్గ మెప్పగిది నా♦కారాదిసంయుక్తమై
వితతం బై తనరారు నంతయయినన్ ♦ భేదంబు గాకుండ నా

గతి విశ్వాత్మకుఁ డౌ స్వయంప్రభవుఁ డా♦కంజాత్మకుం డప్డు లో
కతతిం బుట్టఁగఁ జేయ బుద్ధిఁ దలఁపం♦గా నయ్యె సర్గం బొగిన్. 167

తే. అది తమోరూపమై యొప్పు ♦ నగయుఁ దమము
మోహ మనఁబడు మఱి మహా♦మోహ మనియుఁ
జెప్పఁబడు ; నంధ సంజ్ఞచే ♦ నొప్పుచుండుఁ
జూవె తామిస్ర మను నది ♦ క్షోణియందు. 168

వ. ఇట్టియవిద్య పంచపర్వరూపంబున వెలువడియె. పంచప్రకారం బగుసీసృష్టి యెల్లెడలఁ దమోవృత్తం బై బీజకుంభలతావృతం బయి బహిరంతస్థలంబుల నప్రకాశం బయి నామవిహీనం బై యుండు. బుద్ధిదుఃఖకరణంబు లవ్యక్తంబు లయి యుండు, దానియందుఁ బర్వతంబులు ముఖ్యంబు లివ్విధంబున నుదయించిన ముఖ్యసృష్టిఁ గాంచి చతుర్ముఖుండు సువ్యక్తమనస్కుంబు లగు భూతంబులం బుట్టింప ధ్యానంబు చేసినం దద్ధ్యానయోగబలంబునఁ దిర్యక్స్రోతస్సు లుదయించె. తిర్యగ్వర్తనంబు గలవియగుటచేఁ దిర్యక్స్రోతస్సు లనంబడు. మఱియు. 169

తే. అవి తమోబహుళత్వంబు ♦ నందియుంట
బహుతరాజ్ఞానయుతము లై ♦ పరఁగుచుండు
జ్ఞానమానంబు లయ్యు న♦జ్ఞాన మంద
మునుఁగు నవియని తెలియంగఁ ♦ జను ననిశము. 170

క. ఇరువది యెనిమిది సంఖ్యలఁ, బరఁగును బూర్వోక్తసృష్టి ♦ బహుచిత్రముగా
వరుసం దెలిపెద సంఖ్యా, పరిమాణం బెట్టులగునో ♦ పరికింపుఁ డిఁకన్. 171

వ. ఏకాదశేంద్రియంబులు, నాత్మాదులు తొమ్మిదియుఁ దారకాదు లెనిమిదియుఁ గలిసి యిరువదియెనిమిది♦విధంబు లయ్యె నివ్వి మఱియును. 172

సీ. అంతఃప్రకాశంబు ♦ లై బహిర్భాగంబు నావరించి చెలంగు ♦ నట్టిసృష్టు
లలరుఁ దిర్యక్స్రోత♦సులనుబేరను స్వవశ్యాత్మలు నగు నవ్వి ; ♦ యవల బ్రహ్మ
ద్వైతీయసృష్టి ని♦ట్భంగిని నిర్మించి తమయభిప్రాయ మి♦తరుల కెఱుక
పఱచుసృష్టిసి జేయఁ ♦ బ్రజ్ఞచే నూహించి మనమున ధ్యానించి ♦ ఘనచమత్కృ
తే. యలు చెలంగఁగ సాత్త్వికం ♦ బయినసర్గ, ముద్భవింపంగఁ జేసిన ♦ నొప్పె భూరి
విమలవిజ్ఞానసంయుక్తి ♦ నమరియుంట, నూర్ధ్వసర్గంబు నాఁ దగి ♦ యుర్విమీఁద.

వ. సకలసృష్టియం దెక్కువజ్ఞానవ్యాప్తి నొందుట నూర్ధ్వస్రోతస్సనం బరఁగు. అం

దలి ప్రజలు ప్రీతిబాహుళ్యంబు నంతర్బహిర్వ్యాప్తప్రకాశంబును గలిగి యొప్పుచుందు రందు. 174

మ. పరితుష్టాత్ములు జ్ఞానరాసులును నా బ్రహ్మాహ్వయుల్ ఖ్యాతి నొం
దిరి తొమ్మండ్రు విశాలకాంతి గురుబుద్ధిస్తుత్యులై; దేవతా
వరు లాసర్గమునందుఁ బుట్టి రిటు లాభాస్వన్మహోదైవిక
స్ఫురణం బొల్చిన సృష్టిఁ జేసి పరితుష్టుం డయ్యె లోకేశుఁడున్. 175

తే. దైవికం బగు సృష్టిని దనరఁ జేసి, ప్రీతి నొంది పరేశ్వరుం డాతెఱఁగున
వేఱుసృష్టిని జేయక విశ్రమించి, తృప్తి నొందిన మదితోడ నెసఁగె నంత.

చ. మఱియును సృష్టిచేయుటకు మాయ ప్రయత్నము చేయ నంతలో
నెఱి నొకక్రొత్తసర్గమును నేర్పునఁ జూపఁగ నూహ సేసి తా
నెఱుకువతోఁవ ధ్యానము నొకించుక సేయఁగ భూతసంఘమే
త్తెఱ నిలఁ బర్వెఁ జిత్ర మగుతీరున స్తోత్రము సేయునట్లుగన్. 177

సీ. అదియు స్వల్పజ్ఞాన మహాట నర్వాక్స్రోతసం బనఁబరఁగు నాసర్గజనితు
లైనట్టిప్రాణులు హర్షరతుల్ తమ స్వప్రష్టరజోధికుల్ సిద్ధసుప్ర
కాశులు బహుళదుఃఖకలితులును నయి తమవంటివారి నుత్పత్తి సేయఁ
దగు సమర్థత నొప్పి ధాత్రి మానవులు నాఁ బరఁగిరి నారకాద్యురతరాష్ట

తే. విధము లౌ లక్షణంబుల వెలసి సిద్ధ, చిత్తులై యుండి రైదవసృష్టి ధరణిఁ
దగ ననుగ్రహ మనుపేరఁ దనరి నాల్గు, తెఱఁగులుగను విభక్తమై తేజరిల్లు.

వ. ఇమ్మానవులు విపర్యయంబున నాశంబును, శక్తిచే స్థితియును గాంచుచు నొకరి కొక రుత్పాదకులై యుందురు. మఱియు భూతాది జంతుసర్గంబు షష్ఠ మనంబడు. ఆభూతంబులు భోజనవిహారములు గలిగి వివేకరహితంబులై యుండు. ప్రకారాంతరంబు వినుండు. మహాసర్గం బాద్యంబు. పృథివ్యాది తన్మాత్రసర్గంబు ద్వితీయం బదియె భూతసర్గం బనియుఁ జెప్పంబడు. వైకారికసర్గంబు తృతీయం బద్ది యైంద్రియసృష్టి యనియు నెన్నఁబడు. ఇవ్వి బుద్ధిపూర్వకంబు లగు ప్రాకృతసర్గంబులు. ముఖ్యసర్గంబు తురీయంబు. స్థావరంబులు ముఖ్యంబు లనంబడు. తిర్యక్స్రోతస్సర్గంబు పంచమం బూర్ధ్వస్రోతస్సర్గంబు షష్ఠం బద్ది దైవతం బనియు వచియింపంబడు. ఊర్ధ్వస్రోతస్సర్గంబు సప్తమం బగుమానుషసృష్టి యనియు నిర్ణయింపంబడు. అష్టమం బనుగ్రహసర్గం బద్ది సాత్త్విక తామస పరిమిళితం బయియుండు. వీనియం దైదు వైకృతం

బు లనియు, మూఁడు ప్రాకృతంబులనియుఁ బరిగణింపం బడుచుండు. ప్రాకృత
వైకృతభేదం బగుకౌమారంబు నవమంబు. ప్రాకృతసర్గంబులు మూఁడును
బుద్ధిపూర్వకంబులు. వైకృతంబులు నట్టివియై వర్తిల్లు. ఇవ్విధం బంతయు విస్త
రించి చెప్పఁ బడియెఁ గదా. మున్ను నాల్గు తెఱంగు లని చెప్పంబడియెఁ గాన
వాని నెఱింగింతు. విపర్యయంబును, శక్తియు, బుద్ధియు, సిద్ధియు నను నివి
నాల్గు తెఱంగులు. స్థావరంబులయందు విపర్యయంబును, దిర్యగ్యోనులయందు
శక్తియు వెలయుచుండు. మనుష్యులయందు సిద్ధాత్మలును, దేవతలయందుఁ
బుష్టియు నమరియుండు. మఱియు. 179

క. మానసతనయుల నాత్మసమానుల సృజియించె నలువ ♦ మాహాత్మ్యమునన్
జ్ఞానంబుచే నివర్తిత, మానసులై వారు ముగురు ♦ మానిరి సృష్టిన్. 180

తే. సృష్టిచేయుట మాని సం♦సిద్ధచిత్తు
లగుచు నవవృతులై మాన♦సాత్మజాతు
లైన యమ్మౌను లుండ న♦య్యబ్జజుండు
మఱియు సృష్టిని జేయంగ ♦ మదిఁ దలంచి. 181

చ. తనయులు మువ్వు రిట్లు జన♦తా ప్రతిసృష్టిని జేయ మాని సం
జనితవివేకతన్ జనుట ♦ సర్గసుసాధకులైనవారలన్
జననము నందఁ జేసి ప్రతి♦సర్గముఁ జేయఁగ నాజ్ఞ యిచ్చి తాం
తనయవిలాసులన్ సుకృత♦ధాముల దేవతలన్ సృజించెఁ దాన్. 182

వ. దేవతలు స్థానాభిమానులయి యుందురు. భూతంబుల కెట్టియవస్థలు గలుగు
నట్టివి లేకుండుట వారికి సహజంబు వెండియు. 183

చ. ధరణి పాతాళనుండు నమృ♦తంబు సమీరణుఁ డంతరిక్షమున్
సరిదధినాథుఁడున్ దివము ♦ స్వర్గము దిక్కులు నిమ్నగల్ మహా
తరువులు నోషధుల్ మఱి ల♦తాగణ మాత్మల నొప్పుచుండు స్థా
వరములపోల్కి సంచలన♦భావము లేక వసించు నెప్పుడున్. 184

చ. కలలు ముహూర్తసంధులును ♦ గాష్ఠలు మాసము లర్ధమాస రా
త్రులు నహముల్ యుగాబ్దములు ♦ రూఢిఁ గనున్ దగ స్థానసంజ్ఞలన్
బలుకఁగ శక్తిలేకయె ని♦వాస మహీస్థలి స్వాభిమానముం
గలిగిన సృష్టి యిద్ది యగుఁ ♦ గంజజుఁ డావల వేడ్కఁ మీఁగన్. 185

క. ప్రతిసర్గం బొనరించెడు, పితృదేవతలన్ సృజించి ♦ ప్రియమున నాత్మా

కృతు లైన నవబ్రహ్మల, క్షితితలమున భూతసృష్టిఁ ♦ జేయ సృజించెన్. 186

వ. వారు దక్ష మరీచి పులస్త్య పులహ క్రతు భృగ్వత్రి వసిష్ఠాంగిరసులను నామధేయంబుల నొప్పుదురు. బ్రహ్మమానసపుత్త్రు లనియుఁ జెప్పం బడుదురు. బ్రహ్మయోగులని పురాణంబులయందుఁ గీర్తిని గాంచి రామీఁదఁ జతుర్ముఖుండు. 187

తే. అలరి మఱియును రుద్రు రో♦షాత్మభవుని, శక్తి యలరార నిర్మించి ♦ సర్వజంతువులకు సామాన్యరీతులై ♦ పొలుచునట్టి, ధర్మసంకల్పముల రెంటిఁ ♦ దగ సృజించె.

క. భూతంబులకు సుఖాత్మక, హైంతగు వ్యవసాయమును మ♦హామతి చేసెఁ భూతంబు లెల్ల నన్యో, న్యాశ్రితజనకంబు లగుచు ♦ నలరెఁ జగతిన్. 189

తే. మఱియు నవ్యక్తజనితుఁడై ♦ మహితుఁ డైన
కమలభవు నాజ్ఞచేత సం♦కల్పమునను
గలిగె సంకల్పజాల మా♦కరణిఁ బుట్టె
భూతములనుండి వేఱొక♦భూతము లొగి. 190

సీ. ప్రాణహృన్నేత్ర క♦ర్ణముల నుద్భవ మంది రల దక్షభృగు మరీ♦చ్యత్రివాను
లంగిరసుం డుత్త♦మాంగసంభవుఁ డయ్యెఁ బులహుండు తద్వ్యాన♦మున జనించెఁ
దగఁ బులస్త్యాఖ్యుఁ డు♦దానంబున సమానమునఁ బుట్టెఁ గ్రతువను♦ముని సమాన
మునను వసిష్ఠుఁ డ♦న్ముని సంభవిల్లె నీమునులెల్ల బ్రాహ్మణ♦ముఖ్యు లగుచు

తే. బ్రహ్మమానస పుత్త్రులై ♦ పరఁగుచుండ్రు
ప్రథమ సంజనితములు ధ♦ర్మములు బ్రహ్మ
పుత్త్రులే యంచుఁ దెలియంగఁ ♦ బోలు మఱియుఁ
జెప్ప నేటికి సర్వంబు ♦ సృష్టిఁ దనరె. 191

చ. మును సృజియించినట్టి భృగు♦ముఖ్యులు కేవల మాను లంచు మీ
మనముల నెంచఁ బోకుఁ డభి♦మానముగల్గు గృహస్థు లయ్యు న
న్మును లని బ్రహ్మమానస త♦నూజులు నంచు నుతింప నొప్పి రా
ఘనమతు లెల్ల లోకములఁ ♦ గల్పనచేయ సమర్థులై రొగిన్. 192

క. వీరలు లోకవ్యూహ ను,వారితశక్తిఁ సృజించి ♦ వర్ణితగుణు లై
ధారుణిఁ బరఁగిరి మఱియును, సారసగర్భుని విచిత్ర♦సర్గము వినుఁడీ. 193

వ. క్రతు సనత్కుమారు లనునిరువురు ప్రథమసృష్టియం దాదిమునులు నూర్ధ్వరేతసులు నై రొప్పిరి. వీరిరువురును సప్తమకల్పం బతిక్రమింప లోకసాధనంబు

లగుపురాణముల వెల్లడింతురు. మఱియు యోగపరాయణులై యాత్మ
యం దాత్మ నారోపించి ప్రజలకు ధర్మకామంబులఁ బ్రవర్తింపఁ జేయఁ జాలు
దురు. జననకాలంబున నెల్లుండు న బ్లిల్లప్పు డుండుటఁ గుమారుం డనంబడుఁ
గావున సనత్కుమారుం డన విఖ్యాతుం డయ్యె. పూర్వోక్తమానసపుత్త్రుల
వంశంబులు దివ్యంబులు, దేవగణాన్వితంబులు, వృద్ధిమంతంబులు, మహర్షి
పుత్త్రాలంకృతంబులు నై యుండు. ఇట్లు ద్వాదశకుమారుం గాంచి మఱియు
సృష్టిసేయ నుద్యుక్తుం డై. 194

చ. నలువ స్వకీయ దివ్యవద♦నంబున దేవతలం బితృప్రజం
బులను, నురస్స్థలంబునఁ బ్రమోదము మీఱ మనుష్యులన్, సురా
రుల జఘనస్థలంబునను ♦ రాత్రిని బుట్టఁగఁ జేసి వింతయై
చెలఁగెడు సృష్టికాంతను సృ♦జించెను నక్తము జ్యోత్స్నచేఁ దగన్. 195

క. సురలను ముఖ్యాముఖ్యుల, సురవైరులఁ దద్విభేద♦శోభితులను దా
నరసిజజని సృజియించెను, గర మనురాగమున నశని♦కాండము మెఱుపున్. 196

తే. వారిదేంద్ర ధనుస్సుల ♦ వఱలఁ జేసి, ఋగ్యజుస్సామముల సృజి♦యించి యజ్ఞ
సిద్ధిపొంటె నవ్వానిని ♦ సిద్ధపఱచి, సకలవిధభూతసృష్టిని ♦ సరగఁ జేసె. 197

సీ. బ్రహ్మ చే సృజియింపఁ ♦ బడిన నిర్జరపితృమునిమానవాదిక♦భూతజాల
మాత్మస్వరూపంబు ♦ లగుభూతములఁ జరాచరముల యక్షపి♦శాచ గుహ్య
కాప్సరఃకిన్నరా♦ద్యమరయోనుల మఱి పక్షిమృగోరగ♦పశుపితతిని
సృజియించె; జగమునఁ ♦ జెలఁగుస్థావరజంగమాత్మకసృష్టియ♦వ్యయమువ్యయము

ఆ. ననెడు నిరుతెఱంగు♦లను నొప్పఁ బ్రాక్సృష్టిఁ, జేసియున్న ఫలముఁ ♦ జెందు నవ్వి
యజ్ఞభవుఁడు సాక్షి♦యై యుండు దేనిని, నంట కెపుడు తృప్తి ♦ నలరుచుండు.

ఆ. భూతపంక్తి యెల్లఁ ♦ బొలుచు హింస్రాహింస్ర
మనియు, మృదువుఁ గ్రూర ♦ మనియు, ధర్మ
మని యధర్మ మనియు ♦ నట్లు కృతాకృత
మగుటఁ ద్రివిధ మయ్యె ♦ నవనియందు. 199

క. ఇది యిట్టి దిట్లుగా ది, య్యది గా వివి రెండు రెండు ♦ నగు ననుకర్మం
బిది యగుభూతావళి కని, సదమలమతు లండ్రు జ్ఞాన♦సారము వలనన్. 200

క. తనునామంబులచేఁ జెలఁ, గిన పంచప్రాణులఁ దగఁ ♦ గేవలశక్తిన్
జనియింపఁ జేసెఁ బగలా, వనరుహజనిధ్యానరూప♦వైభవ మలరన్. 201

తే. ఒక్కభూతమునుండి వే♦ఱొక్కభూత, మయ్యె నీవిధి సకలభూ♦తాళి జగతి
నలరె; మహదాదియై విశే♦షాంత మిట్లు, గ్రాలెఁ బ్రాకృతసృష్టివి♦కారమగుచు.

చ. సరసిజసూతి యాజ్ఞ గిరి♦సాగరరమ్యపురాళి దేశవి
స్తరమయి ఖేచరోడుసము♦దాయమనోహరమై సమస్త స
త్సరిదభిరామమై విమల♦శాఖలతా పరిశోభితంబునై
పరఁగ రవీందుదివ్యరుచి♦భాసురమై జగ మెల్ల నొక్కటన్. 203

క. మునులార! బ్రహ్మవనమునఁ, దనరెడు నీసర్గ మందు ♦ ధాత ప్రపంచా
వనుఁడు విహరించు స్వేచ్ఛగ, ఘనుఁ డతఁ డవ్యక్తతత్త్వ♦కల్పితుఁ డగుచున్. .

సీ. బుద్ధిరూపస్కంధ♦ములు గల్గి యింద్రియాంతరకోటరం బయి ♦ తనరి బహుళ
తరవిశేషాత్తప♦త్త్రింబులచే నొప్పి సుఖదుఃఖఫలముల ♦ సొంపునొంది
సర్వభూతసుజీవ♦సాధనం బయి మహాభూతప్రశాఖమై ♦ ఖ్యాతిఁ గాంచి
భూరిధర్మాధర్మ♦పుష్పవంతం బయి భవ్యమై స్థిరము నా ♦ బ్రహ్మవృక్ష

తే. మలరుచుండును బ్రహ్మాండ♦మనెడువనము, నందు; నవ్యక్తకారణం♦బయి సమధిక
మై సదసదాత్మకంబయి♦యమరు బ్రహ్మ, వృక్షమై ఖరి మీరెల్ల ♦ నెఱుఁగవలయు.

క. మౌనీంద్రులార! వినుఁడు ప్ర, ధానంబును బ్రకృతి యంద్రు ♦ తత్త్వవరేణ్యుల్
దానిని మాయ యటందురు, గానము భేదం బొకింత♦గడుఁ బరికింపన్. 206

తే. బ్రహ్మనైమిత్తికంబయి ♦ పరఁగుచుండు, నట్టిదై నయనుగ్రహం ♦ బనెడుసర్గ
మిట్టిదే; నవవిధముల ♦ నెనఁగుసృష్టు, లలరుఁ బ్రాకృతవైకృతా♦ఖ్యలనతంబు. 207

శా. ఈసర్గంబు పరస్పరోద్భవముగా ♦ నేపారుచుండుంగదా
యేసర్వేశ్వరుఁ డిట్టిసర్గతతికిన్ ♦ హేతుప్రధానుండుగా
భాసిల్లున్ మహనీయమూర్తి యగునా♦ప్రజ్ఞానికిం దత్త్వచిం
తానద్భావున కయ్యె మూర్ధము మహా♦త్వఖ్యాతవేదావళుల్. 208

మ. సురమార్గం బగునాభి లోకహితకృ♦చ్ఛోభాఢ్యులా చంద్రభా
స్కరు లక్షుల్ దిశ లెల్లఁ గర్ణములు భూ♦ఖండంబు పాదంబు లా
పరతత్త్వాత్మకుఁడై యచింత్యమహిమన్ ♦ వర్ధిల్లునా దేవుఁడే
వరుఁడై శాశ్వతుఁడై మహావిభవుఁడై ♦ భాసిల్లు నెల్లప్పుడున్. 209

తే. ఆస్యవక్షోరుపాదంబు ♦ లందు ద్విజులు
భూపతులు వైశ్యశూద్రులు ♦ పుట్టి రింక
నన్నివర్ణంబు లలరు నీ♦పృథ్వి నవ్వి
యజ్ఞభవు దేహమునఁ బుట్టి♦నవియె సుండి. 210

క. నారాయణాత్మభవుఁ డై, వారిజగర్భుండు పొల్చి ♦ బ్రహ్మాండమె యా
ధారముగ నొప్పు; జగములు, సారసజనిబహువిచిత్ర♦సర్గోద్భవముల్. 211

ఆ. అండభవుఁడు బ్రహ్మ ♦ యఖిలలోకులు తదు
త్పాదితాత్ము లగుచుఁ ♦ బరఁగు చుండి
కల్పదశక మిందుఁ ♦ గడపి సత్యాఖ్యను
బొలుచు లోకమునకుఁ ♦ బోయి యుంద్రు. 212

క. పునరావృత్తివిరహితం, బనఘం బతులమును నగుచు ♦ నలరెడు చతురా
ననలోకంబునకుం జని, మన మలర సుఖించుచుంద్రు ♦ మనుజులు స్వేచ్ఛన్. 213

చ. సరసిజసూతిలోకమున ♦ సత్త్వగుణాత్మకులై తదీయని
ర్భరతరసంపదాకృతిని ♦ బ్రహ్మసమానము నొంది నిర్మల
స్థిరఘనతత్త్వచింతనల♦చే ముద మొందుచు నుందు రట్టి స
త్పురుషుల కేకొఱంతయును ♦ బుద్ధిఁ దలంచిన లే దొకింతయున్. 214

తే. ఆధిపత్యంబు లేకుండు ♦ టదియె వారి
కబ్జయోనికిఁ గలభేద ♦ మట్టిజనులు
చేయఁ దగియుండు కార్యముల్ ♦ సేయుచుండు
రెవ్వ డెయ్యది చేయంగ ♦ హితమొ దాని. 215

వ. నిద్రించుతఱి నబుద్ధిపూర్వకబోధం బెట్లు గలుగు నట్లు నానాత్వంబు గలిగియు
న్నను వారలబుద్ధిపూర్వకం బగుజ్ఞానంబు గలిగి విగతభేదబుద్ధులై యుందురు.
వెండియు. 216

సీ. విగతవికారులై ♦ విపులాత్మధర్మైకనిరతులై స్వేచ్ఛచేఁ ♦ బరఁగి సత్య
లోకనివాసులౌ ♦ లోకు లాతనితోడ సములై తగిన ల♦క్షణము లొప్ప
వసియించు చఖిలవై♦భవములఁ బొందుచుఁ బ్రాకృతకారణ♦వశత నొకట
న్వసమాను లగువారి ♦ సరగునఁ బుట్టించి సర్గంబు మునుపటి♦చంద మొందఁ
తే. జేయుచుందురు వినుఁ డొక్క♦చిత్రవార్తఁ
దత్త్వదర్శకు లగుచు శాం♦తధను లగుచు
నొప్పువారికి సంయోగ ♦ మొకట గలిగ
నేని యది ప్రాకృతం బని ♦ యెఱుఁగ వలయు. 217

క. ఈవిధమునఁ బుణ్యాత్ములు, పావనపరమేష్ఠిలోక♦భవనులు సంతో
షావృతకాయులు నగుటను, భావింపఁడు మరలిరారు ♦ వా రిల కనుచున్. 218

తే. వారిశిష్యులు తద్వంశభవులు నైన
బ్రాహ్మణాదులు గుహ్యకప్రముఖదేవ
జాతిభవులును బశువులుఁ బక్షిగణము
స్థావరంబులు సర్పాదిజంతువితతి. 219

చ. ధరణితలంబునం దనర దారుణసూర్యమరీచు లొక్కటన్
బరశివునాజ్ఞచేఁ బ్రబలి వర్ధిచు సప్తవిధంబులై యహా
స్కరసదృశంబులై క్రమముగా నభివృద్ధిని బొందుచున్ నిరం
తరదహనక్రియాపరిణతిన్ నశియింపఁగఁ జేయులోకమున్. 220

తే. సప్తరశ్ములె శతసహస్రవిధము లయి
మూఁడులోకంబులను శైలములను గూడఁ
గాల్చి భస్మంబు చేయు నక్కరణి చూడ
భయదమై యుండు వచియింప వశము గాక. 221

చ. ఖరకరుతీవ్రరశ్ము లిటు గాల్పకముందె పయోవిహీనమై
ధరణితలంబు గ్రీష్మపరితప్తము నై తగ నెంతయున్ దివా
కరకరముల్ దహింప క్షితిఁ గల్గినప్రాణిసమూహ మప్డు జీ
వరహితమై పరాగపరిపాటిని బొంది నశించుఁ గ్రన్ననన్. 222

ఆ. అట్టిప్రళయకాల మందు స్థావరజంగ, మంబు లెల్ల భస్మమాత్రశేష
ములుగ నయ్యె భూతభూరిపాపములయి, ప్రాణికోటులొందుఁ బరమపదము.

తే. కమలజుని రాత్రికాలమ్ము గడపి మరల
బ్రహ్మమానసపుత్త్రులై ప్రజలు సృష్టిఁ
బరఁగుచుందురు పూర్వమువలె మనుష్యు
లద్ది యటులుండె వినుఁ డొక్కయద్భుతంబు. 224

మ. హరిదశ్వప్రబలద్యుతిప్రజముచే నబ్భంగి లోకావళుల్
విరతిం బొందఁగ వారిదంబు లొకటై భీతిప్రదధ్వానముల్
సరగం జేయుచు వృష్టిపాతమున విశ్వంబెల్ల మాయించి యు
ద్ధురపాథస్సుల ముంప సర్వమును సింధుప్రావృతం బై తగున్. 225

క. సరిదధిపతి పార్థివ జల, ధర సలిలంబులును గిరులు తటఁగి నశించున్
ధరణిం గావున సలిలా, ఖ్యరహిన్ ధరియించెఁ జుఁడీ, ప్రియవ్రతులారా. 226

వ. ప్రవహించుకతంబునను సలిలంబులయ్యె. భూభాగంబునెల్లఁ గరఁగించి తనలోఁ
గలుపుకొనుటచే నర్ణవంబు లనంబడు. జలసహితంబులు గాన వర్ణవంబు లనం

ప్రఖ్యాతంబులగు. భాశబ్దంబు కాంతిదీప్తివర్యాయంబు. నిరుపమానంబుగ నెవ్వఁడు ప్రకాశించుచుండుట కారణంబుగా నంభస్సులనం జెన్నారు. క్షీణించునవి కారంబులు. సకలభూతంబు లంతంబు నొందినను క్షయింపమి జలంబులు నరంబులనం బరఁగు. అట్టి యుగసహస్రాంతంబునఁ బద్మయోని కహఃప్రమాణంబు పూర్ణం బగుటయు నంతకాలంబు రాత్రిమానం బగుటయు నట్టికాలంబు నష్టాగ్నియగు పృథివీతలంబు నందు నంధకారంబు వ్యాపించియుండుటయుం దలంచి బ్రహ్మాదుల కుత్పత్తి కారణుండును, బ్రభువును, నిరంజనుండును నగు పరాత్పరుండు మరల లోకవ్యవస్థను జేయం దలంచి సకలలక్షణలక్షితుం డగుట సత్త్వోద్రేకంబున శూన్యంబగు లోకంబును గనుంగొని పునస్సృష్టికాముం డయ్యెనని వాయుదేవుండు మునుల కుపదేశించెనని సూతుండు మునీంద్రులారా! యిది ప్రక్రియాపాదంబనంబడు పురాణాద్యపాదంబు. దీనియందు లోకకల్పనంబు పరివర్ణితంబయ్యె. ఇద్ది పఠించిన వినిన సకలపాపంబు లడంగునని మునుల కుపదేశించుటయు. 227

ఆశ్వాసాంత్యము.

చ. హరిహయముఖ్యదేవ నికరార్చితపాదసరోరుహా, నిరం
తరగురుభక్తిసాంద్రజనతాఘనకల్పమహీరుహా, మనో
హరవరనామ సర్వమునిహార్షద సద్గుణధామ, భూరిభీ
కరదనుజౌఘభీతికరకాండతతీ ఫణిశైలరాట్పతీ. 228

గద్య. ఇది శ్రీమత్త్రిపురసుందరీ కరుణావాప్త గీర్వాణాంధ్రకవితా ప్రాభవ, కాశ్యపాన్వయ ప్రభవ, శ్రీ జనమంచివంశాంబురాశి కుముదినీ మిత్త్ర సుబ్రహ్మణ్య మనీషి పుత్త్ర తాండవ కృష్ణాపరాభిధేయ శేషాద్రినామధేయ వినిర్మితంబైన శ్రీమదాంధ్ర బ్రహ్మాండమహాపురాణంబునందుఁ బ్రక్రియాపాదంబునందు సర్వంబు నేకాశ్వాసము సంపూర్ణము.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీ ర స్తు.



శ్రీ పరమేశ్వరాయ నమః.

శ్రీ మ దాం ధ్ర బ్ర హ్మాం డ పు రా ణ ము

అనుషంగపాదము - ప్రథమాశ్వాసము.

ప్ర తి సం ధి వ ర్ణ న ము.



నిలయ రమ్య వక్షా
జ్యానాదశ్రవణ భీత శక్రవిపక్షా
మౌనినుతా పాలితభీ
తా నిఖిలాధీశ వేంకటాచలనాథా. 1

తే. అవధరింపుము శ్రీవేంకటాద్రి నిలయ, సంతతానందహృదయ శ్రీసదనవక్ష
పంకజాతాయతాక్ష తపఃప్రభావ, భాసమానుని సూతునిఁ బ్రాఢమతిని. 2

వ. కనుంగొని మునీంద్రు లవ్వలికథ వినువేడుక నిట్లనిరి. 3

మ. గతకల్పంబును వర్తమాన మగునీకల్పంబు నీరెంటి సం
ధి తగంగాఁ బ్రతిసంధి నాఁ జనుఁగదా తెల్లంబుగా దాని నీ
వతిమోదంబునఁ జెప్పవే వినఁగ మా కత్యంతకౌతూహల
స్థితి పొందెన్ మది నంచు వేఁడిన వచించెన్ సూతుఁ డీతీరునన్. 4

చ. మునివరులార ! నేవినిన భూరిపురాణకథాంతరస్థమై
తనరెడిగాథ యెల్లను యథావిధిగా వచియింతు మీర లా
య్యన వినుఁడీ గతాగతములై తగు కల్పములుండ దదీయమై
చను ప్రతిసంధియున్ మనువశంగతకాలము ముందుఁ దెల్పెదన్. 5

క. వారాహకల్ప మనఁ గా, ధారణి నిపు డొప్పు కల్పతల్లజ మలరున్
భూరి మునీడ్యము సర్వాధారం బగుదీనిమహిమ తలఁపఁగ ఘనమౌ. 6

ఉ. ఇంతకుఁ బూర్వమై తగిన పెద్దయౌ కల్పము దానిదీని య
భ్యంతరకాల మొప్పెడుఁ గదా ప్రతిసంధి యనంగ దీని వృ
త్తాంతము చిత్రమై తనరుఁ దత్త్వ మెఱుంగనిఘుజ్ఞులెల్లఁ గ
ల్పాంతము నైన మీఁదివసమయంబెకదా ప్రతిసంధి యం ద్రాగిన్. 7

క. ఒకకల్పము చనఁగా వే, ఱొకకల్పము విరతిలేక ♦ యొప్పెడుఁ బ్రతిసం
ధికలితకాలము కల్పం, బు కరణి గణియింపఁబడదు ♦ పూజ్యులచేతన్. 8

తే. సంధి యన నామమాత్రమై ♦ చనును గల్ప
మంత మొందిన వేఱొక్క ♦ టపుడె యాది
యగును జనలోకములు మొదలైన వెల్ల
ముందటివిధంబుగా భూమిఁ ♦ బొదలు చుండు. 9

వ. కల్పాంతంబున లోకనాశనంబును గల్పాది లోకస్థితియుఁ గలుగుటంబట్టి కల్పద్వయాంతరకాలంబు ప్రతిసంధి యనం బరఁగె. మన్వంతరంబున ననేకయుగంబులును, సంధులును జరగు. అవ్వి మనుయుగంబులనియు, మను యుగ సంధులనియుఁ జేర్కొనం బడు. ప్రక్రియాపాదంబు నవర్ణింపఁబడిన కల్పంబులన్నియుఁ బ్రథమపరార్ధగతంబు లని యెఱుంగవలయు. వర్తమాన కల్పంబుతోడ భవిష్యత్కల్పంబు లన్నియు బ్రహ్మ ద్వితీయపరార్ధసంగతంబు లని పరిగణింపంబడు. ప్రథమద్వితీయ పరార్ధసంజ్ఞాకరణంబు ప్రాచీనసిద్ధంబ. దృష్టాంతంబు లెవ్వియు నుండఁ జాలవు. గతకల్పంబుకంటె వర్తమానంబు పరంబౌట నుత్తర కల్పం బని వచించినట్లె ప్రథమ ద్వితీయపరార్ధవిభాగం బొప్పు. చతుర్యుగసహస్రాంతంబున మన్వంతరయుగంబులతోఁగూడఁ బూర్వకల్పంబు గతించె నంత.

సీ. కల్ప మావిధిగ న♦నల్పవహ్నిజ్వాలలను దగ్ధసృష్టియై ♦ కనఁబడుటయు
వారి దా సంతతుల ♦ వర్ధిల్లుటయు నష్ట వైమానికు లగు దే♦వతలు సకల
తారలు గ్రహములుఁ ♦ దపనుండు మఱిచంద్రుఁ డాదియౌ జీవు ల♦త్యనుపమాన
నియమయుక్తాత్ములై ♦ నెగడుట నిరువదియెనిమిదికోటులు ♦ ఘనతరాయు

తే. వొంది నిలిచిరి యీరీతి ♦ నొగిఁ జతుర్ద
శమనుకాలంబులం దర్బుదములు మూఁడు
కోట్లు తొంబది పైరెండు ♦ నిట్లు వేలు
వత్తతియుఁ గూడ వీరల ♦ సంఖ్య యయ్యె. 11

క. ఒక్కొక కల్పంబున నీ, లెక్కగ వైమానికు లగు♦లేఖాధిపతుల్
క్రిక్కిరిసి నిలిచి యుండుదు, రిక్కరణియె యుండువార ♦ లెల్లలయములన్. 12

చ. సురపితృమౌనివర్గములు ♦ శుభ్రతపోబల మొప్పఁగా స్వసుం
దరులను బుత్త్రులం గలిసి ♦ ధర్మరతిం గని యాశ్రమాదిధ
ర్మరతిని బొంద కెంతయుఁ బ♦రాత్పరు స్థానము నొందఁ జాలు స
త్పురుషులఁ గూడి వేడుకను ♦ బోవఁగ నెంచిరి పైకిఁ బూన్కిమై. 13

ఆ. తుల్యనిష్ఠు లగుచుఁ ♦ దోఁచెడునాప్రళయంబుఁ గాంచి బుద్ధి ♦ నరసి భావి
కాలగతులనెల్లఁ ♦ గడువడిఁ ద్రైలోక్య, వాసు లెల్ల విగత♦వసతు లగుచు. 14

వ. మఱియు స్థానాభిమానంబుల నీవిడి యుండ ఒకచోఁ జేరి కర్తవ్యంబు నాలోచించి
యంతట. 15

క. స్థితికాలము పూర్ణత నీ, గతినొందుట నవల దేవ♦గణములు కల్ప
చ్యుతికాలము రాఁగ విని, గ్గత భూలోకాభిమాన♦కలితహృదయు లై. 16

తే. వారు స్థానాభిమానులై ♦ భూరికాల
మచటఁ గ్రీడించుచుండియు ♦ నట్టివ్యత్య
యంపుఁ గాలము సంప్రాప్త ♦ మౌట మది వి
షాద మొప్ప మహర్లోక♦శర్మ్య మొంద. 17

తే. అపుడె సంవిగ్నహృదయులై ♦ యచటి కరుగఁ
జిత్త మాయత్తమై తమ్ముఁ ♦ జెలఁగి రేఁప
బాహ్యతనువుల విడనాడి ♦ స్వాంతసిద్ధి
నంది యందఱు నచటికి ♦ నరుగుచుండి. 18

సీ. బ్రాహ్మణక్షత్రియా♦ర్యవ్రజంబులు వారివలనఁ బుట్టినజన♦వార మొకటఁ
దమతోడ రానేగి ♦ సుమహితమౌ మహర్లోకంబుఁ జేరి ది♦వౌకసు లటఁ
గొంతకాలం బుండి ♦ యంతట జనలోకగమనాభిలాష లో♦త్కటహృదైక
గతములై పొల్చుటఁ ♦ గడఁగి ప్రాగుక్తమౌ వరుసతప్పక కల్ప♦వాసు లరిగి

తే. ఈవిధంబునఁ బోయిరి ♦ దేవవరులు
వారిసంఖ్యను నిశ్చయిం♦పంగ రాదు
వారలు విశుద్ధిబహుళత ♦ వఱలఁ జిత్త
సిద్ధినొందుచు నుండిరా♦సీమ లందు. 19

మ. జనలోకంబు పవిత్రనిర్జరమను♦ష్యస్ఫీతమై యివ్విధం
బునఁ బొల్పారఁగ నందుఁ గల్పదశకం♦బుం బూన్కిమై నుండి పు
ణ్యనిబద్ధాత్మకు లందుఁ గొందఱు మహా♦ర్హస్థానమౌ సత్యలో
కనివాసేచ్ఛలఁ బోయియుందు రట సం♦కల్పార్థలాభార్థమై. 20

తే. అపునరావృత్తికం బయి ♦ యధికపుణ్య
జనసమాకీర్ణమై యొప్పు ♦ సత్యలోక
మందు నాపుణ్యమానను ♦ లాధిపత్య
మొకటి దక్కంగ నజసామ్య ♦ మొంది యుంద్రు. 21

మ. తనువై చిత్త్ర్యమునందు జ్ఞానమున సత్యస్వామిసాదృశ్యముం
గనుచుం బ్రీతిబహుత్వ మొందుచు మహానందంబు దీపింప నా
తనితోఁ గూడి చరించుచుండియును ద♦త్తత్పూర్వకర్మవ్రజా
తినిబద్ధాత్మకులై మెలంగుదురు సందీప్తాంగ సంయుక్తులై. 22

ఆ. ప్రాకృతంబె యగుచుఁ ♦ బరఁగ నవశ్యభా, వ్యంబునౌ ప్రయోజనంబుతోడ
గౌరవంబుతోడఁ ♦ గ్రాలుచుఁ దత్కాల, భావితాత్మ లగుచు ♦ వార లుంద్రు. 23

ఆ. బుద్ధిపూర్వ మైన ♦ బోధంబు నిద్రించు, వారియం దదెట్లు ♦ వఱలు నల్లె
సత్యలోకవాసి♦సర్వజనులకు నా,నంద మలరు చుండు ♦ డెందమందు. 24

సీ. మఱి దివ్యతేజస్సమాహితులై భేదములనుండి యింద్రియములు మరల్చి
దీపించు వారి కాదివ్యతేజోయుక్తిఁ గార్యముల్ కరణముల్ ♦ క్రమము మెఱయ
నభివృద్ధిఁ గనుచుండు ♦ సజలోకవసతులై నానాత్వదర్శితు ♦ లై నివృత్తి
వితతాధికారులై ♦ స్వీయధర్మంబుల వర్తించుచును దుల్య♦బహుళలక్ష

ఆ. ణములు శుద్ధమానసములును వెలయంగ, సిద్ధు లగుచుఁ బుణ్య♦బద్ధు లగుచుఁ
బ్రాకృతంబులౌ కరణములతోఁ గూడి, స్వాత్మలందె దవిలి ♦ యలరు చుంద్రు. 25

వ. మఱి యాత్మజ్ఞానంబును బ్రకటింపుచుండు రట్టివారియం దిదియ ప్రకృతిసమావే
శంబు. మఱియు నాప్రకృతిపురుషాన్యబహుత్వంబున నాలోకంబున నలరుచుండు
ముక్తులును దత్త్వదర్శకులును నగు సమ్మహనీయులకుఁ బునరావృత్తి లేదు.
వెండియు. 26

చ. మునుకొని వేఱువేఱుగఁ బ్రమోదమునందుచు నున్నయమ్మహా
మునులకు యోగమయ్యె నదె ♦ పో ప్రకృతిస్థిరశక్తి; యంత వా
రనితరసాధ్యమౌ పదమునందె వసించియు సర్గమందు నౌ
య్యన మదిఁ బూనరై రదె ప్రహర్షదమై కననయ్యె వారికిన్. 27

తే. శాంతకాంతులభంగిని ♦ సంస్థితిఁ గని, రవ్విధంబున నాఘను ♦ లెల్ల నూర్ధ్వ
లోకమున నుంట సమ్మహర్లోకపదము, వారితోఁగూడఁ జాల దెప్పటికినైన. 28

క. ఈరీతిఁ బుణ్యతనులౌ, వారలు పునరుద్భవంబుఁ ♦ బడయనిపదముం
జేరుట వారలశిష్యులు, ధారణిఁ బ్రబలంగఁ గల్పదాహవువేళన్. 29

సీ. బ్రాహ్మణాదులు దేవవారముల్ గంధర్వతతులు పిశాచముల్ ♦ స్థావరములు
పశుపక్షివిషధరవ్రజము లోనగు నెల్ల జంతువుల్ వెలయుట ♦ వింతగాఁగ
రశ్మిసహస్రంబు ♦ రవిన ప్రకాశ్మత నతిశయిల్లుచు నంతకంత కధిక

మై ప్రజ్వరిల్లుచునవుడు లోకత్రయంబును గాల్ప జంగమంబులును స్థావ
తే. రములు నదులును భూరిశైలములు తొల్లి
యే యనావృష్టి శుష్కంబులే యగుటను
ధూమతుల్యంబులై చెడినామరూప
మనెడిభేదంబులేక రూపవతియె నొకట. 30

వ. ఇట్లు నశించి ధర్మాధర్మాత్మకం బగు భూతజాలంబు దగ్ధదేహంబై యుగాం తంబునం దొక్కటియై కర్మబంధనిబద్ధంబై యుండి మరల యుగాంతరంబున యథాపూర్వంబుగాఁ బ్రవర్తిల్లుచుండుఁ దద్విధం బెఱింగించెద నాకర్ణింపుం డని సూతుండు మునుల కిట్లనియె. 31

తే. ప్రాణిసముదయ మెల్ల నిప్పగిది బ్రహ్మ, దైనరాత్రిని గడిపి యాపైని మరల
స్రష్ట సృజియింపఁ బూను నాసర్గమందు, బ్రహ్మమానసపుత్త్రులై పరఁగుదు రొగి.

చ. వినుఁ డదియట్టులుండె జనబృందము లెల్లెడ ముజ్జగంబులం
దనర సహంబు పూర్ణమయినన్ రజనీముఖమందు సూర్యకాం
తినికర మెల్ల సప్తవిధతీవ్రమహత్త్వము నొంది లోకవం
క్తిని దహియింప నయ్యె నది కేవలభస్మము రీతి నంతటన్. 33

మ. నవమేఘంబులు తీవ్రగర్జనములన్ నానాతటిద్గాఢ దీ
ప్తి వితానంబులు పర్వఁ జేయుచు మహాభీమంబుగా వృష్టిచే
నవనిన్ ముంచిన సర్వభూతల సువార్యావః ప్రవాహాంతర
ప్రవిలీనం బయి జీర్ణమయ్యె నపలం బర్వన్ జలం బంతటన్. 34

వ. పృథ్వీభాగంబు లోనగువానిని జీర్ణింపఁ జేయుచుఁ బ్రవహించుచు వచ్చుచుం బోవుట కారణంబుగా జలంబులు సలిలాహ్వయంబును గాంచె. అట్లు జలమ యం బగుట సముద్రంబు లర్ణవంబు లనం బరఁగె. భాశబ్దంబు వ్యాప్తిదీప్త్యర్థ కంబు. సర్వస్థలంబులం బ్రకాశించుటచే నంభస్సులనం బ్రవర్తిల్లు. సలిలార్ణ వాంభశ్శబ్దార్థంబుల నిట్లు గ్రహింపఁ దగు. ఎప్పుడును సలిలంబులు నశింప కుండుట నరంబులనియుఁ బిలువం బడుచుండు. 35

సీ. యుగసహస్రాంతమం దొయ్యనఁ బరమేష్ఠి దినసామ్యమైన రజనిసమయము
జలరూపమున నల్లె చనఁగ నవ్వేల నష్టవహ్ని యై యువశాంతపవనమైన
భూమియందున సృష్టిపాదవడంగిన యంత బ్రహ్మదేవుఁడు మహాప్రభువు మరల
లోకవిభాగంబుఁ బ్రాకటంబుగఁ జేయ మది నెంచు నప్పుడ మహిని దాని

ఆ. వేయి నేత్రములును ♦ వేయి శిరంబులు, వేయి పాదములును ♦ వెలయుచుండ
హేమవర్ణుఁడును జి♦తేంద్రియుండును నయి, తనరెనతఁడె లోక ♦ తత్త్వవిదుఁడు.

వ. ఆపస్సులు తనువులనియు నరంబులనియు నెన్నంబడు. అట్టి నరంబులయందు నిండియుండుట కతంబున నారాయణుం డని నుతింపఁబడు. అతండె ప్రాగ్వర్ణిత సహస్రనేత్రాది విరాజితుండు. వెండియు. 37

చ. శ్రుతిమయుఁ డర్కవర్ణుఁ డురు♦రూపుఁడు నై యవనిన్ విరాట్టు నా
నుతిఁ గను హేమగర్భుఁడు మ♦నోగతుఁ డాతఁడె పో మునీంద్రులా
ర! తగ వినుండు తొల్త్రాలుత ♦ రాజసవృద్ధిని బ్రాహ్మనాఁగ వి
శ్రుతుఁడయి లోకజాలముల ♦ శోభిలఁ జేయుఁ బ్రమోదితాత్మతన్. 38

ఆ. కల్ప మెల్ల గడవఁ♦గాఁ దమోయుక్తుఁడై
కాలరూపుఁ డగుచు ♦ లీలను హర
ణంబు సేయు నతఁడె ♦ నారాయణుం డయి
సత్త్వరూపుఁ డగుచు ♦ జలధి వెలయు. 39

క. ఈరీతి మువ్విధంబుల, నారాయణుఁ డాత్మమూర్తి ♦ నానాత్వముగా
నేరుపున విభాగించుచు, వారిధి మొదలయినచోట్ల ♦ భాసిలుచుండున్. 40

సీ. సృజియించు నుపసంహ♦రించుఁ బోషించును దివిరి వీక్షించు ను♦ద్రేక మొప్ప
నేకార్ణవంబయి ♦ యెసఁగుజగంబున స్థావరజంగమా♦త్మక మయి తగు
సృష్టియెల్లను వే న♦శింపఁ జతుర్యుగహాయనసాహస్ర ♦ మంతరింప
బ్రహ్మ నారాయణా♦హ్వను సముద్రంబున భాసిల్లుచుండున♦వ్యయముదంబు

తే. తనర నాల్గుతెఱంగుల ♦ ధాత్రిఁ బరఁగు
ప్రజలు లోకేశుశక్తిని ♦ బ్రబలమైన
తమసుచే నావృతులయి య♦త్యంతసుప్తిఁ
గాలరూపుని సత్కరు♦ణాలయుఁ బరు. 41

వ. మహర్లోకంబునం గాంతు రాకాలమ్మున భృగ్వాదిమునులును, సత్యాదు లైన మంద్రును మహర్లోకవాసులయి పరబ్రహ్మావలోకనంబు సేయుచుందురు. సకల సత్త్వభూయిష్ఠంబగుటం మహర్లోకం బనంబడు. సత్యాద్యష్టకం బాలోకంబు నందె యక్కాలంబున నివసించియుండు. ఇట్లు బ్రహ్మ యహోరాత్రులయందు స్వాత్మానందసుఖ మనుభవించుచు సుప్తలోకంబులం గాంచి సంతోషించుచుండు. కల్పాదియందుఁ జతుర్దశమన్వాదుల నిర్మించుకతంబునఁ గల్పం

బయ్యె. కల్పాదియందు జగంబులఁ బుట్టించుచుఁ గల్పాంతంబున నుపసంహరించుచుండు. ఇది కల్పద్వయ ప్రతిసంబంధంబువిధం బిక్కాలంబు తన్మధ్యప్రథమావస్థ యనం దగియున్నయది. ప్రస్తుతకాలంబు తెఱం గెఱింగించెద నాకర్ణింపుం డని మునులకు సూతుం డిట్లనియె. 42

లోకజ్ఞాన నిరూపణము.

సీ. బ్రహ్మదినంబులోఁ ♦ బరిగణనంబున సమమైన యానిశా♦సమయ మెల్ల
గడచి శర్వర్యంత♦కాలంబునఁ బ్రహ్మముత్సర్గకారణ ♦ మొప్పఁ దలఁచి
జగముల సృజియింప ♦ స్వాంతమ్మునం దెంచి జలములఁ బవనుఁడై ♦ సంచరించు
చుండి మహాంధకా♦రోగ్రమౌ సాగరమందు స్థావరజంగ♦మాత్మక మగు
తే. నవనితలమెల్ల లీనమై ♦ యప్పా డుంట
సత్యమాత్రస్థితంబులై ♦ సకలభూత
ములను వలరుటయును గాంచి ♦ మోద మలర
నాత్మ తేజంబు వికసించు♦నట్లు చేసె. 43

మ. ఇల ఖద్యోతము వృష్టికాలమున నె ♦ ట్లేపారు నట్లాతఁ డు
జ్జ్వల తేజంబున సృష్టికామమున స్వ♦చ్ఛంద క్రియాలోలుఁడై
సలిలోన్మగ్న మహీతలంబు మరలన్ ♦ స్వస్థానసంవేశనం
బు లలిన్ జెందఁగఁ జేయ నెంచి దృఢమౌ ♦ పూన్కిన్ విజృంభించుచున్. 44

క. ఘనశక్తి యలరఁ బూర్వం,బున నెచ్చో భూమి వెలయు♦బుద్ధిబలమునం
గని క్రోడరూప మొప్పఁగ, వనములలోఁ జేరి యతఁ డ♦వార్యస్ఫురణన్. 45

తే. లీల దంతాగ్రతలమున ♦ లేవనెత్తి, సమముగా నిల్పి పూర్వక♦ల్పములనున్న
విధము నొందంగఁ జేసి యా♦విశ్వకర్త, స్థిరయటంచు నుతిం గనఁ♦జేసెనపుడు. 46

క. జలరాశి జంతువుల నా, జలధుల నాదేయజంతు♦సంతతి నదులం
దలరఁగఁ జేయుచు మేదిని, లలితముగాఁ జేసె బూర్వ♦లక్షణ యుక్తిన్. 47

ఆ. పూర్వసర్గమందుఁ ♦ బొలుపారు సంవర్త, కాగ్నివలనఁ గరఁగి ♦ యబ్ధి లీన
ములయి పవనుచేత ♦ మునుకొని ప్రోవుచే,యంగఁబడినయట్టి♦యద్రులెల్ల. 48

క. ఎం దెందు నిలిచియుండెనొ, యం దందె వసింపఁ జేసె ♦ నజుఁ డవి యచ లా
ఖ్యం దనరుచుండె నచ్చటు, ముందటి విధ మొప్ప ధరణి♦మోయుచు శక్తిన్. 49

వ. స్కంధాచలంబు లౌట నచలంబు లనియుఁ, బర్వంబులు గలిగియుండుటఁ బర్వతంబు లనియుఁ, బ్రళయకాలంబునందె నశించునవి కావున గిరు లనియు,

శిలాసమూహంబునకు స్థానంబులౌట శిలోచ్చయంబు లనియుఁ బ్రసిద్ధంబు లయ్యె. ఇట్లు పరమేశ్వరుండు జలంబులనుండి భూమి నుద్ధరించి సప్తద్వీపంబులుగ విభాగించి యాద్వీపంబులయందు సప్తసప్తవర్షంబు లుండున ట్లేర్పఱించి పర్వతంబుల శిలలచేఁ బూరించి ద్వీపంబులయందు వర్షంబులను, బర్వతంబులను సమానసంఖ్యల నునిచె. అంత నవి స్వర్గాదిలోకంబులఁ దేజోమాత్రంబులయి వెలింగె. మర్త్యలోకంబున రూపవంతంబులయి ప్రకాశించె. సప్తద్వీపంబులచుట్టును నావరించి సాగరంబులు నిలిచె. భూరాది చతుర్లోకంబులును గ్రహంబులతోడఁ జంద్రాదిత్యులును స్థావరంబులును బర్వక్రమంబునఁ బరమేశ్వరాజ్ఞ నిలిచె. మఱియు నీకల్పంబున స్థానాభిమానంబుగలుగ దేవతలను సృజించి విరించి లోకసంరక్షణార్థంబు నియోగించె. సలిలాగ్నిభూమి వాయ్వంతరిక్షంబులు లోనగువానిని నోషగులకాత్మలను వృక్షలతలకాత్మలను బుట్టించె. లవలుఁ, గాష్ఠలుఁ, గాలంబులు, ముహూర్తంబులు, దివారాత్రంబులును, దత్సంధులును, బక్షమాసంబులు, నయనాబ్దంబులు, యుగంబులు, స్థానాభిమానములయి వెలింగె. ఇట్లు స్థానాభిమానపదార్థంబులం బుట్టించి. వెండియు. 50

క. వరుసఁ గృతము త్రేతయు ద్వాపరము కలియు ననెడుపేర్లఁ ◆ బరఁగు యుగములన్
సరసిజజని నియమించెను, నిరుపమశక్త్యతిశయంబు ◆ నెఱవుచు మొదలన్. 51

కృతాది యుగజన సృష్టిక్రమము.

చ. కృతయుగమందు మానవులఁ ◆ గేవలసత్త్వమనన్యలం గృతా
యతసుకృతైకకర్ములను ◆ హర్షసమేతులఁ గా సృజించెఁ ద్రే
తయుగమందు నెప్పగిదిఁ ◆ గా నలరారిరో లక్షణాది సం
తతులను దద్విధంబుగనె ◆ ధాతయు సృష్టిచమత్క్రియల్ దగన్. 52

మ. మును సంవర్తకవహ్నిదగ్ధు లయి యే ◆ పుణ్యాత్ము లానత్యలో
కనివాసంబును గాంచిరో మరల వే ◆ డ్కన్ వార లీసృష్టిలోఁ
గన రాకుండుట కేమికారణ మనం ◆ గా నేటి కానజ్జనుల్
పునరావృత్తివిహీన మౌపదమునం ◆ బొల్పారుటన్ రా రిటన్. 53

తే. ఘనతపోలోక మొందని ◆ మనుజు లెల్లఁ
గర్మశేషంబుఁ బూరింపఁ ◆ గడఁగి సృష్టి
మర్త్యలోకంబుఁ జూడంగ ◆ మరలివత్తు
రూర్ధ్వలోకంబు నందుండి ◆ యును విధిహతి. 54

ఉ. ఇందు జనించి సంతతుల ♦ నెంతయుఁ బ్రీతిని గాంచి దేవతా
బృందమునీంద్రులం దనిపి ♦ వేగమ వారిఋణంబుఁ దీర్చికొం
చెందుఁ గొఱంత లేక సక♦లేష్టదమౌ తపముం గ్రమోక్తరీ
తిం దగ సల్పి తత్సహకృ♦తిం దివిఁబొందుదు రెంతొ పూన్కితోన్. 55

ఆ. సిద్ధచిత్తు లగుచుఁ ♦ జెలఁగి సంగద్వేష, రహితసుకృతకర్మ ♦ సహితు లగుచు
స్వర్గ మొందువారు ♦ వారె పునస్సృష్టిఁ, బ్రతియుగంబునందుఁ ♦ బ్రబలుదు రిల.

చ. తమతమకర్మశేషములఁ ♦ దత్సదృశాత్మకులై జనాఖ్యలో
కమున వెలుంగుచుండియును ♦ గల్పమురాకకు వేచియుండి స్వీ
యము లగుకర్మజాలముల ♦ కాశ్రయణీయశరీరముల్ దగన్
గ్రమమున మర్త్యలోకమును ♦ గాంతురుచూవె విలాసరీతిగన్. 57

క. నానాయోనులయందును, నానారూపములఁ బొంది ♦ నానావిధక
ర్మానుగతచిత్తులై మహి, మానవు లలరారుచుంద్రు ♦ మరలన్ మరలన్. 58

క. దేవప్రముఖులు మొదలుగ, స్థావరములవఱకుఁ గలుగు ♦ సకలప్రాణుల్
దేవవిభునాజ్ఞఁ బుట్టిరి, చూవె పరస్పరము మైత్రిఁ ♦ జూపుచు నవనిన్. 59

తే. ప్రాయికంబుగ మేధ్య క♦ర్మములు వారి
వగుటఁ దమతమనామధే♦యానుగుణము
గాఁగ రూపంబు లొందిరి ♦ గతములైన
కల్పములఁబోలెఁ బ్రస్తుత♦కల్పమందు. 60

క. ప్రతికల్పంబున వారీ, గతిఁ బుట్టుచుఁ బూర్వతుల్య♦కాయాహ్వయ సం
తతులను గాంతురు మఱి ప్రస్తుతకాలపుఁజర్య వినుఁడు ♦ శుభఫలదంబౌ. 61

క. చతురాస్యుం డిట్లు ప్రజా, తతులను సృజియించి వారి♦తనువుల వలనం
బ్రతిసృష్టిచేయఁ దనమన, మతిలో నూహించి ధ్యాన♦మహిమోన్నతుఁడై. 62

క. సత్యాత్మకుఁడై నిరుపమ, నిత్యమహాప్రభలఁ బొల్చు ♦ నిఖిలేశ్వరుఁడై
ప్రత్యగ్రూపుండయి సం, స్తుత్యుం డగుహరిని భక్త♦సులభునిఁ దలఁచెన్. 63

క. తనమనచిత్తమునం దీశుని దలఁచుచు ధ్యానశక్తి♦శోభిలి చతురా
ననుఁ డాత్మముఖమువలనన్, జనింపఁగాఁ జేసె మిథున♦సాహస్రంబున్. 64

క. జలజభవుదివ్యులవస, స్థలసంభవులై సజనులు ♦ సత్త్వగుణోద్రి
క్తులు తేజోమహితులు గా, వెలసిరి మఱిసృష్టిచేయు♦వేడుక సజఁడున్. 65

క. తనదృష్టులను సహస్ర మిథునములఁ బుట్టించె వారు ♦ ధూర్తు లమర్షో
న్మనులు రాజసగుణు లయి, తనరిరి తేజస్వు లగుచు ♦ ధరణీస్థలిలోన్. 66

ఆ. బహుసహస్రములను ♦ బలువిడి దంపతు, లను సృజించె విధియు ♦ ఘనతపోర

జోగుణంబు లెక్క ♦ డై గనుపట్టంగ, వారు ప్రబలి రిలను ♦ భూరిశక్తి. 67

సీ. గృహశీలురై పుట్టి ♦ గిట్టుచు మఱిమఱి యాయురంతంబున ♦ నవనియందు
జన్మించి సంసార♦సాగరంబున మున్గి తేలుచుఁ జచ్చుచు ♦ లీలవోలె
నాడుచుఁ బాడుచు ♦ నాత్మమోదంబున కనుగుణం బగుమార్గ♦మందుఁ దగిలి
కులభేదశూన్యులై ♦ కోరిక లెల్లను బొందుచు నుండ్రందుఁ ♦ గొంద ఱతుల

తే. తపము లొనరించి కష్టసం♦తతుల కోర్చి
తనువులఁ ద్యజించుచుందురు ♦ ధాత యిట్లు
సర్గ మొనరించి ప్రతిసర్గ♦సరణిఁ గాంచి
మించు వేడుక విశ్రాంతిఁ ♦ గాంచె నంత. 68

వ. నాటంగోలె మిథునంబులవలన సృష్టియగుచుండె. ఆప్రజలు ధ్యానపూర్ణంబు
లగుమనంబులతో వెలయుచుందురు. ముముక్షువులగువారు సంతానహీనులై
తపోయుక్తిమాత్రంబునఁ గాలంబుఁ గడుపుచుందురు. మఱికొందఱు శబ్దస్పర్శ
రూప రస గంధాత్మకంబు లగుమనోభావంబులచే వెలయుచుఁ దమవంశంబులఁ
బ్రపంచంబున వెలయించుచుందురు. మఱియు. 69

శా. పారావారసరిత్సరశ్శిఖరులన్ ♦ భావించి పుణ్యస్థలీ
వారం బంచు వసించుచున్ మఱియు స♦ల్పప్రాప్తమై యొప్పునా
హారంబున్ భుజియించి తృప్తులయి యం♦త్యల్పప్రమోదాత్ములై
వా రాకాలముఁ ద్రోయుచుండిరి తపః♦ప్రాగల్భ్య మేపారఁగన్. 70

కృతయుగ మాహాత్మ్యము.

ఆ. అదియె కృతయుగాహ్వ♦యంబునఁ బొలుపారు
నందుఁ బ్రబలియున్న♦యఖిలజనులు
చిత్తసిద్ధిఁ గోరి ♦ చేయుచుందురు తపో
వ్రతములను బరేశ♦భక్తు లగుచు. 71

ఉ. అందు సుఖాయువుల్ తనువు ♦ లారయ నొక్కవిధంబులై తగున్
నందియు నింత లేదు; ఘన♦సౌఖ్యముఁ, గోరినయంతయాయువున్
సుందర మైనకాయమును ♦ జొప్పడకుండు యుగాంతరంబులన్
విందుమె యిట్టికాలమును ♦ వీనుల కింపుగ నెన్నఁడేనియున్.' 72

ఆ. ఆద్య మైనయుగము♦నందు ధర్మాధర్మ
ములను భేదము లొగి ♦ వెలసియుండ

వపుడు ధర్మ మొకటె ♦ యాలరారు ననమాన
మహిమఁ గాన నదియె ♦ మహితమయ్యె. 73

సీ. స్వస్వాధికారసం♦పన్నులై వారెల్ల వర్తించుచుందురు ♦ వలసినట్లు
విబుధసంఖ్యను నాల్గు♦వేలవర్షంబులు కృతయుగంబయ్యె సం♦తతపవిత్ర
మయి చతుశ్శతమిత♦హాయనంబులు దానిసంధ్యాంశములగు నా♦సంధి వత్స
రంబులతోఁగూడి ♦ రాజిల్లునాయుగమందుఁ బ్రజాబృంద ♦ మధికమయ్యెఁ

ఆ. ప్రజలు బహుళసంఖ్య ♦ వర్ధిల్లఁ జెలువారి, రైనఁ గష్టసుఖము♦లనెడు ద్వంద్వ
బాధ లంట వార్య♦చర్యలు గావునఁ, బ్రబలతపము చేయు♦వారు గాన. 74

చ. గిరిగుహలందుఁ గుంజములఁ ♦ గేవలకాననసీమలందు సా
గరముల భూమిరంధ్రములఁ ♦ గాఁపురముం దమిఁ జేయుచుండి శో
కరహితు లౌచు భవ్యగుణ♦కాండవిభూషితులై విగేహులై
పరఁగుదు రప్డు భూరిసుఖ♦భాగులునై ముదమార నెప్పుడున్. 75

చ. పతగములున్ భుజంగములు ♦ పాదచతుష్టయయుక్తజంతువుల్
క్షితితలమందుఁ బుట్టవటఁ ♦ జెప్పెడి దేమి మహీసురాది సం
తతుల కభేదమే చెలఁగు ♦ ధర్మ మొకండె నిరంతరంబు న
ప్రతిహతరూపమై ధరణి ♦ రాజిలు మానవు లేకజాతులే. 76

ఉ. మానవకోటులం దనువ ♦ మాధవునాజ్ఞ నమస్తభూస్థలిన్
జానుగఁ గందమూలఫల♦సంఘము సత్కుసుమంబులున్ లన
ద్జ్ఞానవివృద్ధిదంబు లయి ♦ సంతతముం జెలువారుచుండు నో
మానవులార! వానిఁ దిని ♦ మానవు లుండ్రు సుఖైకదేహులై. 77

తే. రోగ మనుశబ్ద మమ్మహీ♦భాగమందు
వినఁగఁబడ దార! యకాల♦విషయ మేమొ
సర్వజనులకు నేకాంత♦సౌఖ్య మొకటి
యే కనంబడు నెచ్చట♦నేనిఁ జూడ. 78

తే. పృథివి యధికోష్ణతాశైత్య♦విరహిత యయి
యలరుఁ జిత్తంబులోనివాం♦ఛానుకూల
రీతిఁ గామంబు ఫలియించు ♦ నాతతముగఁ
గొదువ యించుక వారల ♦ కొదవ దెపుడు. 79

క. పరమధ్యానజ శక్తిని, ధరణికి నేతెంత్రు సర్వ♦ధామమువలనన్

గర మరుదు వారిశక్తి, స్ఫురణము రుగ్వార్ధకములఁ ♦ బోకార్చుఁ గడున్. 80

శా. ధ్యానస్ఫారసమర్థతం బ్రబలి య♦త్యంతస్ఫురత్సత్త్వవి
జ్ఞానప్రాభవముల్ దగన్ మనుదు రు♦త్సాహంబు పైఁ బొంగ దు
ర్మానక్రోధములున్ దురాశయుఁ గడున్ ♦ మాత్సర్యమున్ దంభమున్
గానం జాలవు పుణ్యదివ్యతనువుల్ ♦ గ్రాలంగనుం ద్రెప్పుడున్. 81

ఆ. వారితనువు లెలమి ♦ వర్ధిల్లుఁ బోషింపఁ, బడకయే తమంత; ♦ వఱలుచుండు
యౌవనము స్థిరముగ ♦ నల్లి నిస్సంకల్ప,కలన మిథునములకుఁ♦గలుగుఁ బ్రజయు.

సీ. సమమగురూపంబు ♦ జన్మమ్ము వారికిఁ గలుగుచునుండు న♦క్కాలమందు
సత్య మలోభంబు ♦ సంతుష్టిసుఖదమములు వారి కెప్పుడుఁ ♦ జెలఁగు చుండు
నిర్విశేషములుగ ♦ నిత్యాయురారోగ్యతనుశిల్పములఁ జేష్టి♦తములవలన
వా రెల్లఁ దుల్యులై ♦ వర్తిల్లుచుండు రబుద్ధిపూర్వకయయి ♦ పొదలి వృత్తి
తే. కలుగుచుండుఁ దనంత నె ♦ కర్మములకు
శుభములకుఁ బాపములకును ♦ సొరిది నప్ర
వృత్తియే కృతయుగమందు ♦ వెలయుచుండు
వఱల వాశ్రమవర్ణకా♦వస్థ లపుడు. 83

క. చూపోపమియున్ ద్వేషము, నేపట్టున లేక వార ♦ లెనఁగుదు రన్యో
న్యాపరిణతకృత్య♦ంబుల, శ్రీపతిపదపద్మయుగళ ♦ చింతనవలనన్. 84

క. సమరూపాయుస్సులు ను, త్తమమధ్యమనీచములనఁ ♦ దగుభేదముల
గమనింపనివృత్తులు ని, ర్మమకారము వెలయు నప్డు ♦ మర్త్యులయందున్. 85

వ. మఱియు వారు సుఖైకభోగులై యుందురు. లాభాలాభ మిత్రామిత్ర ప్రియాప్రి
యాదిద్వంద్వంబు లక్కాలంబున లే వని యెఱుంగవలయు. వెండియు. 86

సీ. ప్రజలు నిరీహులై ♦ వర్తిల్లుచుండుటఁ జిత్తంబె విషయమై ♦ చెలఁగుచుండు
వార లొండొరుల న♦వార్యపౌరుషమున హింసింపఁ బూనక ♦ యెద్దియేని
పరులనుండి గ్రహింప ♦ కురుతరజ్ఞానాత్ము లగుచు నుందురు త్రేత♦యనుద్వితీయ
యుగమందుఁ బ్రజలు య♦జ్ఞోత్సుకులై యుందు రిలద్వాపరంబున ♦ నెల్లప్రజలు
తే. యుద్ధకాంతులఁ జెలువారు ♦ చుందు రంతి
మంబయి తనర్చుకలియందు ♦ మనుజు లొకట
స్తేయగుణసాంద్రులై యుంద్రు ♦ ధీరవిహిత
పద్ధతుల మాని దీనులై ♦ పాపు లగుచు. 87

త్రేతాదియుగధర్మములు.

చ. కృతయుగమందు సత్త్వగుణ • కీర్తియు; రెండవ దాయుగంబునన్
వితతరజోగుణోన్నతియు • వింతగ ద్వాపరమందు భూమి వి
స్తృతతమమున్ రజస్సుఁ • గలిఁ దెల్లముగాఁగఁ దమోగుణంబు సం
తతమును నావరించుచు జనంబులఁ ద్రిప్పు నమోఘశక్తులన్. 88

వ. నాల్గువేల దివ్యసంవత్సరములు కృతయుగప్రమాణంబు. దానిసంధ్యంశము లష్టశతదివ్యసంవత్సరంబులు. ఆరంభవిరామసంధిద్వయంబు ప్రతియుగంబునం దెలంగు. ఆరంభసంధికాలంబు గడచునవఱకుఁ బూర్వయుగధర్మంబులును, వర్తమానయుగధర్మంబులుఁ గలిసియుండు. అవ్వి మిశ్రధర్మంబు లనంబడు. ప్రథమసంధి గతించినమీఁదఁ గృతయుగంబు స్వపూర్ణధర్మయుక్తమై యలరు. విరామసంధియందుఁ బాదమాత్రశిష్టధర్మంబై యుండు. సంధులతోఁ గృతయుగంబు గడవఁ దద్ధర్మంబులు పూర్ణంబుగ నశించు. కృతానంతరయుగంబు త్రేతాహ్వయంబు. సర్గాదియందు నేసిధ్యష్టకంబు కీర్తింపఁబడియె నయ్యదిక్రమక్రమంబుగఁ గృతాంతంబున క్షయించు. కల్పాదియం దొక్కమనస్సంబంధసిద్ధియలరు నదియె కృతయుగంబున వర్తిల్లు. మన్వంతరంబులం దన్నింటియందును యుగవిభాగక్రమంబున వర్ణాశ్రమాచారధర్మంబులు వర్తిల్లుచుండు. తత్తత్కర్మసిద్ధియు నట్టిదయై యుండు. కృతయుగసంధికాలంబుల నెట్లు ధర్మవృద్ధిహీనంబులు గలుగు నట్లె త్రేతాదియుగంబుల సంధుల ధర్మహీనంబు క్రమంబునఁ గలుగు. క్రమంబున ధర్మంబు క్షీణించి కల్యంతంబున నామావశిష్టమై యుండు. 89

చ. మునివరులార! దివ్యమును • బూజ్యతరాయతధర్మసంయుతం
బును నయి పొల్చుచున్న యుగ•ముఖ్యమునందు విరామసంధి వే
చనుటయుఁ ద్రేతనాయుగము • సంధియుతంబయి రాఁగ నంతటం
గనఁబడుఁ దద్యుగార్హవిధి•కల్పితధర్మకదంబ మొక్కటన్. 90

తే. కల్పముఖమున నుదిత మ•నల్పము నయి
కెఱలు మానససిద్ధి యా•కృతయుగంబు
గడువ నంతయు నశియించుఁ • గాలయోగ
మొక్కటియె కారణం బిఁకఁ • జెక్కులేల. 91

తే. ఇట్లు మానససిద్ధి పెం•పేదిపోవు, మాసిపోయిన నప్పు డమ్మాడ్కి సిద్ధి
వేఱొకటి గల్గె నయ్యది • విధివశంబు,నని మనుష్యుల హృదభీష్ట•మునకు నరిగ.

సీ. త్రేతాయుగం బిట్లు ♦ తేజరిల్లఁగఁ గానవయ్యె నాసిద్ధి మే♦ఘాత్మకముగ
నంతట ధారాధ♦రావళుల్ సలిలసంపూర్ణంబులై కడుఁ ♦ బూని యొకట
వర్షింపఁగాఁ బృథ్వి ♦ వారిసంపూర్ణత నలరార మానవు♦ లఖిలదిశల
నిండియుండఁగ వృక్ష ♦ మండలం బెల్లెడ గృహసంజ్ఞితంబులై ♦ కెఱలె వాని
తే. వలన మానవులకు సర్వ♦వస్తువులును, గలుగుచుండెను వార ల♦ఖండతుష్టి
వాని భుజియించి గాంచుచు♦వైభవముల, నలరుచుండిరి; కొఱఁతలే♦కిలముదమున.

క. తరువులె వారికి గృహముల,కరణిం బొలుపారె వాని♦కడనుండుచు నా
నరులు సమస్తసుఖంబులఁ, బరఁగిరి సత్యాత్ము లగుచుఁ ♦ బాయనిభక్తిన్. 94

క. కొలఁది దినమ్ములు గడవఁ బ్ర,జలు సంగాలోలు రగుచు ♦ జగతిఁ బరఁగి ర
ట్టులగుట కాలవిపర్యయ, మెలమిఁ వినుఁ డింక మీఁది♦వృత్తాంతంబున్. 95

క. హితమతులం గ్రోధులయు స,పీడితులం దెగటార్చుటయు మ♦హీభుజులకు నీ
క్షితిఁ గృత్యంబులు యుద్ధం, బతులం బగుసైన్యయుక్తి ♦ యర్థము లనుచున్.

క. ఆకస్మికముగ భూస్థలి, నీకరణిని సంగవక్తి♦హృదయంగమమై
వీఁకఁ జెలంగుట మునుపటి, దాకాలప్రవృత్తి మాఱె ♦ నతివిచిత్రముగన్. 97

ఆ. మున్ను జీవితాంత♦మునను కల్గెడు నార్తవంబు యుగసమృద్ధ♦బలమువలన
మాఱె ప్రమదలందు ♦ మానసంబంధత, నలరె నిట్టులౌట♦వలన వారు. 98

వ. ప్రతిమాసంబున నార్తవయోగంబు గలుగుటయు నది యకాలజనితం బగుట
యును గారణంబులుగ గర్భోత్పత్తి గలవారైరి. కాలబలయోగంబున విపరీతం
బుగ మున్నున్న గృహభూతంబు లగుభూరుహంబులు నశియించె నంత. 99

శా. చింతావ్యాకులితేంద్రియుల్ గతబలో♦త్సేకుల్ దురంతార్తివి
భ్రాంతస్వాంతులునై మనుష్యు లఖిల♦వ్యాపారముల్ మాని య
త్యంతశ్రద్ధల ధ్యానయోగనియతిం ♦ దాల్పంగ సర్వేశ్వరుం
డంతం బుట్టఁగఁ జేయఁగా నెగడె వృ♦క్షౌఘముల్ గృహాఖ్యంబులై. 100

చ. ఫలముల దివ్యవస్త్రముల ♦ భర్మవిభూషణరాజి వారివాం
ఛల కనువైనయట్లొసఁగి ♦ సంతతమోదము నింపె వృక్షపం
క్తులు మఱి వానియందుఁ గడు ♦ గోమలమై ఘనవీర్యమై కడుఁ
జెలఁగె మధుస్రవంతి యది ♦ చిత్రముగాఁ గనుపట్టుఁ జూడఁగన్. 101

తే. ఇటుల నాస్వాదితంబయి♦యొసఁగుమధువు, వఱలఁ బ్రతిపుటకంబునఁ♦ బ్రజలు దానిఁ
గ్రోలి త్రేతాముఖంబునఁ ♦ గుతుకమెలర, వర్తిలిరి పూర్వచింతల♦వదలి ధరణి.102

సీ. ఈరీతిగాఁ గాల ♦ మేగంగ లోభావృతులయి మానవులెల్ల ♦ ధూర్తులగుచు
బలవంతముగ వృక్ష♦వారంబునుండి మాక్షికమును మధువును ♦ బ్రకటశక్తిఁ
గైకొనుచుండఁ దా♦త్కాలిక మగు నపచారంబువలన భూ♦స్థలిని గ్రాలు
కల్పవృక్షంబులు ♦ కడువేగ నశియించి కొన్నిమాత్రము నిల్చె ♦ నెన్న నద్ది
తే. కాలకర్మవశంబె యీ♦కరణి నల్ప
శిష్టమై యొప్పుచున్న నా♦సిద్ధివలనఁ
దనరె శీతోష్ణముఖములౌ ♦ ద్వంద్వములు మ
హార్తికరములు మనుజుల♦యందు నపుడు. 103

క. శీతము దానినిమించిన, యాతపమును దానిమిగులు♦నట్టి ప్రబలమౌ
వాతంబివి తీవ్రములై, యాతఱి బాధించెఁ బ్రజల♦నందఱఁ బూన్కిన్. 104

క. ఈరీతి ద్వంద్వబాధితు, లై రహితామోదు లగుచు ♦ నవి పెంపొందన్
వారింపరామి నెంతయు, వారలు శోకించి రొకట ♦ బహుళార్తిమెయిన్. 105

ఆ. కొంతకాల మిట్లు ♦ చింతించి తత్ప్రతీ, కార మెంచి గేహ♦కల్పనంబు
బుద్ధులందుఁ దోఁపఁ ♦ బొలుపుగ గేహాళిఁ, గట్టుకొని రనంత♦కల్పనముల. 106

చ. మును గృహహీనులై విటపి♦మూలములం గ్రమమొప్ప నేగతిన్
మనుజులు స్వేచ్ఛనుండి రటు♦మాన్యవిచిత్రగృహమ్ములందుఁ బ్రీ
తిని నివసించి రాకరణిఁ ♦ దెల్లముగాదె మహర్షులార ! సౌ
ఖ్యనికరముల్ మహార్తులును ♦ గాలకృతంబు లటంచుఁ జెప్పఁగాన్. 107

సీ. నదులుఁ బర్వతములు ♦ నానాముఖంబుల మధువును జిమ్మంగ ♦ మానవు లట
నిలువంగ నోపక ♦ నిఖిలకాననముల శీతాతపంబులు ♦ వాతములును
బ్రబలంబులై యుంటఁ ♦ బరికించి వానిని వారింప నూహించి ♦ భూరిదుర్గ
వరముల నిర్మించి ♦ వైభవంబుల వానియందె వసించి య♦త్యంతమోద
ఆ. కలితచిత్తు లగుచుఁ ♦ గాలానురూపంబు, గను మెలంగి ద్వంద్వ♦జనితమైన
బాధలేక ధరణిఁ ♦ బ్రజలెల్ల నొప్పిరి, విగతమత్సరు లయి ♦ వెలసియపుడు. 108

చ. ధరణిఖనిత్రసంఘములఁ ♦ ద్రవ్వి వినిర్మలవారిఁ గొంచు వి
స్ఫురదురుకల్పనోత్సుకత ♦ బుద్ధులు చెన్నలరారుచుండ దు
ష్కరతరశీతవాతభవ♦సాంద్రమహార్తిని బాఱఁదోలఁగా
వరునఁ దలంచి పూన్కిమెయి ♦ వారలు గట్టి రనేకదుర్గముల్. 109

చ. పురములు చిత్రగేహములఁ ♦ బొల్పగురత్నవిచిత్రకాంతి నం

బరమును గప్పుచుండ నతి♦భాసురసుందరరీతి గ్రామముల్
ధరఁ దిలకంబుల ట్లెసఁగఁ ♦ దావహారంబులు మోదదంబులై
వరనగరంబు లొప్పఁగను ♦ వారలసృష్టి విచిత్రమై తగన్. 110

తే. మఱియుఁ ద్రేతాముఖంబున ♦ మానవగణ
మెలమి నాయామవిష్కంభ♦ముల గృహాంత
రములు నిర్మించుకొనియె స♦ర్వ మగుజ్ఞాన
మున స్వకీయాంగళవ్రాత♦మునను గొలిచి. 111

వ. నాటంగోలె మానార్థప్రమాణంబులు వెలసె. ఆప్రమాణంబు హస్తంబనియుఁ, గిష్కువనియు, ధనువనియు నెఱుంగఁదగు. అంగుళపర్వదశకంబు ప్రాదేశం బనంబడు నది తర్జన్యంగుళమువలనఁ బరిగణింపఁ దగు. మధ్యమాంగుళిపరిగణితం బగునది తాలమనియు ననామికాంగుళిచేఁ గొలువఁబడినది గోకర్ణమనియుఁ జెప్పఁబడు. కనిష్ఠికాంగుళద్వాదశకంబు వితస్తి యనఁబడు. ఇరువదియొక యంగుళంబులయినచో నది రత్ని యనికీర్తింప నయ్యె. ఇరువదినాలుగంగుళంబుల ప్రమాణంబు హస్త మని చెప్ప నగు. ద్విరత్నిప్రమాణంబు కిష్కు వని యెఱుంగ నగు. ద్విరత్నియన నలువదిరెండంగుళంబులు. చతుర్హస్తప్రమాణంబు ధనుర్దండంబు. అది నాలికాయుగం బనియుఁ బరిగణింపఁబడు. ధనుర్దండసహస్రద్వయప్రమాణంబు గవ్యూతి యనుసంజ్ఞఁ దనరు. ధనుస్సహస్రాష్టకంబు యోజనసంజ్ఞికం బయ్యె. ఇట్టిపరిమాణంబులచేత సన్నివేశంబులు వారిచేఁ గట్టఁబడియె. వానితెఱంగు ససాకల్యంబుగ నెఱింగించెద వినుం డాసన్నివేశంబు దుర్గంబు లను పేరఁ బ్రఖ్యాతంబు లయి యుండు. 112

క. దుర్గంబులు నా ల్గందు ని, సర్గంబులు మూఁడు వాస్తు♦శాస్త్రవిధిఁ గనఁ
దుర్గమములు శత్రువులకు, స్వర్గప్రతిమములు రాజ♦వరులకు నెపుడున్. 113

తే. వానిలోపల నాల్గవ ♦ దైనదుర్గ
మగును గృత్రిమ మిద్దాని ♦ కఖిలలక్ష
ణము లెఱుంగఁగఁ దగుఁ గాన ♦ నామభేద
ములను గూడ నెఱింగింతు ♦ ముదమునూఱ. 114

సీ. ప్రాకారమెత్తుగఁ ♦ బైభాగమున రంధ్రములు గలదిగ నుండ♦వలయుఁ జుట్టుఁ
గందకం బెంతయు ♦ గంభీరమై చాలసంరక్షణార్థమై ♦ సతతవారి
పరిపూర్ణమై యొప్ప♦వలయు నందొకచిన్న ద్వారంబు రుచకమై ♦ తనరవలయు

రమణఁ గుమారీపురంబొండు హస్తద్వయపరిమితాయామ ♦ మైనవారి

తే. నిర్గమద్వారసంయుక్తి ♦ నెగడవలయు
దశనవాష్టకహస్తమితముగ దుర్గ
పురములకు గ్రామములకును ♦ బొల్పుమీఱ
నుండవలయును జలదారు ♦ లొప్పునట్లు. 115

చ. ధరణిధరాంబుతీరముల ♦ దాపుననే త్రివిధేద్ధదుర్గముల్
వరఁగు నకృత్రిమంబులని ♦ పల్కితిఁ గా మును కృత్రిమంబులై
ధరఁ దగుఁ గొన్నిదుర్గములు ♦ తప్పక వాస్తువిధిప్రకారసుం
దరముగఁ బొల్పుఁ బత్తనవిధానము మీకు నెఱుంగఁ జెప్పెదన్. 116

తే. యోజనార్ధము విష్కంభ ♦ మొప్ప దాని
కష్టభాగాధికముగ నాయతి దనరును
యోజనార్ధాయతమయియే ♦ యుండవలయుఁ
బ్రాగుదక్ప్లవయుక్తిచేఁ ♦ బరఁగుఁ బురము. 117

చ. కనుఁగొన భిన్నకర్ణము వికర్ణమునై వ్యజనాకృతిం దగం
దనరుచు వృత్తవజ్రసమతం జెలువారుచు దీర్ఘరూపతం
గనఁబడు వప్పురంబు విధిఁ ♦ గ్రాలక యెంతయు నప్రశస్తమా
ఘనవిధి నెన్నికట్టిన నఖండవిభూతిదమా పురం బిలన్. 118

క. చతురస్రము దివ్యము శ, స్తతరమునై చెలఁగ రమ్యధామయుతం బ
ప్రతిమమ్ముగఁ బుర మొనరిచి, రతిశయమోదమున వార ♦ లానమయమునన్. 119

వ. చతుర్వింశత్సంఖ్యాకకిష్కుమానంబునకంటె హ్రస్వంబై శతాష్టకాయామంబైన దానిని మధ్యమంబని పెద్దలు చెప్పుదురు. కాష్ఠవివర్జితంబైన నల్లె వరిగణింతురు. 120

సీ. మఱి యష్టశతకిష్కుమానమై తగునివేశనము ముఖ్యంబంద్రు ♦ శాస్త్రవిదులు
నగరార్ధవిష్కంభముగ ఖేటమును గట్టవలయుఁ దదర్ధంబు ♦ పానమయ్యె
నగరంబునకు యోజనమున ఖేటం బర్ధయోజనమున దాని ♦ కుండవలయు
గ్రామంబు పొలిమేర ♦ గవ్యూతిమాత్రంబు సామాన్యముగఁ బురనమితికెల్ల

తే. క్షేత్రసీమచతుర్ధనుష్షిన్నరత నాల్గు, దిక్కులం దుండగాఁ దగు ♦ దిక్పథంబు
వెలయ నిరువదికోదండములపరిమితి, నీవిధమునని గట్టిరి ♦ యెల్లజనులు. 121

క. ఇరువదికోదండములకు, నరిగొలతగ గ్రామపథము ♦ శాస్త్రీయ విష్ణా

వరుసగ సీమామార్గము, పరఁగును దశచాపమితిని ♦ ప్రాజ్ఞహితముగన్. 122

తే. రాజపథము విస్తీర్ణత ♦ రాజిలు దశ
చాపపరిమితి నృపవాజి♦సామజరథ
ముల కసంబాధసంచార♦ము వలయుఁ గద
కాన నీరీతి నిర్మింపఁ ♦ గలుగు సుఖము. 123

క. వెలయును శాఖారథ్యలు, లలితములై నాల్గుధనువు♦లన్ ద్రిధనువులన్
వెలుఁగును రథ్యలు సువర, థ్యలు చాపద్వయమితముగఁ ♦ దనరున్ మహిలోన్.

తే. ఒనరజంఘాపథం బిల ♦ నొప్పు నాల్గు, పాదములమితి మఱియుఁ ద్రి♦పాదమితము
నాగృహాంతరమార్గంబు ♦ నల్లిమట్పు,దమితి ధృతిమార్గ మంతటఁ ♦ దనరుచుండ.

తే. పాదమాత్రప్రమాణమై ♦ పరఁగు నఘుబుఁ
బళువులును బోవుమార్గ మి♦ప్పగిది వార
లాగి నొనర్చిరి శాస్త్రీయ♦ముగ గృహముల
మఱియు సౌధాంతరంబుల ♦ నెఱి గుఱుకొని. 126

చ. మును గృహభూతపాదప♦మూహము లెవ్విధి నొప్పియుండె న
మ్మనుజులు దత్ప్రకారమును ♦ మానక యప్పుడె యూహచేసి నే
ర్పున గృహసౌధముఖ్యముల♦బుద్ధిచమత్కృతి యొప్పఁగట్టి రే
మని వచియించువాఁడ వినుఁ ♦ డవ్విధి మీకు నెఱుంగఁ జెప్పెదన్. 127

సీ. భూమిపై పుగ జాఱు ♦ భూజశాఖల నూర్ధ్వగతములౌ శాఖలఁ ♦ గడఁగి యడ్డ
ముగనున్న శాఖలఁ ♦ బోల నాలోకించి వాని తెఱంగున ♦ వరుస స్తంభ
ములు మొదలుగ గృహ♦ములకుఁ గావలసినపరికరతతులను ♦ బ్రజ్ఞ మెఱయ
వలవరించుచు గృహం♦బులను గట్టిరి వారు శాఖానుసారిగ ♦ సదనములను

తే. గట్టుటనె కాదె శాలాఖ్య ♦ గలిగె వాని, కిట్లు శాఖలఁ గనుఁగొని♦యే రచించు
టనె గదా శాలలను పే ర♦వనిఁ బ్రసిద్ధ, మయ్యె మఱి కొన్ని పేరుల♦ననువదింతు.

ఉ. మోదము వేనియుం దలరు ♦ భూరితరంబుగ నవ్వి యయ్యెఁ బ్రా
సాదము లివ్విధానమునఁ ♦ జయ్యన ద్వంద్వజదుఃఖజాలముల్
పోఁదగునట్లు గేహముల♦బుద్ధి చమత్కృతి యొప్పఁ గట్టివా
రాదట కాలముం గడప ♦ నాస్థితి యే దని యెంచి రాత్మలన్. 129

క. తమమధువులతోఁ గల్ప, ద్రుమములు నశియించుటయును ♦ దోడ్తోడఁ బ్రజా
సముదయము గల్గుచుంటయు, విమలాహారంబులేమి ♦ విహ్వలమతులై. 130

క. తలఁచిరి గతి యే మిఁక నన, వెలసెన్ సృష్ట్యంతరంబు ♦ వృష్ట్యాత్మకమై
సులలితసుఖదాయకమై, కలవిలపాటొందుజనులఁ ♦ గావం బృథివిన్. 131

తే. స్వాదుజలములు వృష్టిసం♦భవము లగుచు, నలర ద్వైతీయసర్జన♦మంబు రూప
మగుట నావృష్టి భూభాగ♦మందు నెల్ల, యెడల వ్యాపింప నొకచిత్ర♦సృష్టి గలిగె.

చ. జలములు భూమి సోఁకుటయు ♦ సారససంభవుశక్తి యేమొ భూ
స్థలమున నోషధిప్రతతి♦చారుసుమంబులు మూలముల్ ఫలం
బులుఁ జెలువారఁ బుట్టె మఱి ♦ భూమిని దున్నక బీజసంతతుల్
నిలుపకయుండ గ్రామ్య మగు♦నిర్మలకాననరాజి వర్ధిలెన్. 133

చ. అవి పదునాల్గురీతులుగ ♦ నందముగా సకలర్తుపుష్పముల్
వివిధఫలంబులున్ వెలయ ♦ వేడుకనింపుచుఁ జెన్నుమీరెఁ ద
ద్భవములె యోషధంబులగు ♦ ధాత్రిఁ దదోషధసేవచేతనే
జవమును సత్త్వముం దగఁ బ్ర♦జానికురుంబము త్రేతరాజిలెన్. 134

తే. రాగలోభంబు లవల స♦ర్వజనములకుఁ, గలిగెఁ గాలానుసారంబు♦గాఁగ వార
లంత నదులను భూముల ♦ నద్రితతుల, నాక్రమించిరి మదిని జే♦రాళ రొదవ.

మ. తరుసంఘంబుల నోషధీతతి బలా♦త్కారంబుగాఁ గొంచునా
నరులెంతేఁ బరిపూర్ణమానసముల్ ♦ నానావిధాశ్చర్యకా
ర్యరతిం బొల్చుచు సిద్ధవాంఛు లగుచున్ ♦ రాజిల్లి; రెవ్వార లా
సరసీరుద్భవమానసాత్మజులు స♦త్సాత్వంతుల్ ధరన్ గ్రాలిరో. 136

క. వారలె యిమ్మనుజులకును, గారవముగఁ దండ్రులగుచుఁ ♦ గడఁగి సుతుల గం
భీరమనస్కులు గాఁగ ను, దారాశీస్సుల నొసంగి ♦ దయపెంపారన్. 137

తే. మంచివృత్తుల నేరిపి ♦ మించుతృప్తి
నుండఁగా వీర లిచ్చట ♦ నురుతరంపుఁ
గర్మజాలంబుచేత దుః♦ఖములఁ బొంది
తిరిగి త్రేతాయుగంబున ♦ ధరణిఁ బుట్టి. 138

చ. ధరణిసురుల్ మహీవిభు లు♦దారధనంబులఁ గ్రాలువైశ్యులున్
జరణభవుల్ కిరాతులును ♦ జాతులుగాఁగఁ జరించి రందుఁ బ్రా
గ్గురు సుకృతైకమూలము ల♦కుంఠితముల్ శుభదంబులున్ మనో
హరములు నైనకర్మముల ♦ నయ్యయియుత్తమజాతులం దొగిన్. 139

క. జ్ఞానంబున వృత్తిని స, న్మానంబునఁ బూజ్యు లగుచు ♦ నైజసుశీల
శ్రీనిలయధ్యానంబుల, మానితు లయి హింస యనెడు♦మాట వదలుచున్. 140

క. ఋతభాషణములఁ బల్కుచు, గతలోభులు నగుచు విమల♦కర్మంబుల సం
తతమును గాలము గడపుచుఁ, జితచిత్తులు నగుచు వారు ♦ చెన్నొంది రిలన్.

తే. అప్రతిగ్రహ మను వ్రత♦మంది నిరతి
నొందు హృదయంబుతోడఁ బూ♦ర్వోక్తధర్మ
ముల నితరులకుఁ దెలుపుచుఁ, గలుషహరణ
చణము లౌకర్మములఁ జేసి ♦ చతురు లగుచు. 142

క. ఇల వెలయుచుండ నవ్వాఁ, రలఁ గొల్చుచు దుర్బలులు ని♦రంతరతోషం
బుల నొంది రిట్లు సర్జన, మలరఁగ నోషధులు తరువు ♦ లానమయమునన్. 143

క. మనుజులు లోభగుణంబున, ననయము బలిమిఁ గ్రహింప ♦ నంతమునొందెఁ
విను ముష్టిమితిని సైకత, మును గొనఁ బులినంబు లెల్లఁ ♦ బోకారుగతిన్. 144

క. అంతట గ్రామారణ్యము, లెంతయు ఫలపుష్పతతి న♦హీనస్ఫూర్తిఁ
జెంతఁ గనుపట్టఁగా బల, వంతంబుగ నందుఁ జొచ్చి ♦ పాపమనీషన్. 145

క. ఫలముల గ్రహించి పుష్పం, బులఁ గైకొని లోభమునని ♦ మూలంబుల వే
కలవిలపాటొందఁగ లా, గ లయంబును గాంచె నవ్వి ♦ కాలవశమునన్. 146

తే. ఈవిధంబునఁ దరులత♦లెల్ల విలయ, మొంద విభ్రాంతచిత్తులై ♦ యురుతరక్షు
ధార్తులై ప్రజ లంద అ♦య్యబ్జభవుని, వేఁడి రన్నంబు మాకిడు♦నేఁడటంచు. 147

క. త్రేతాయుగముఖమందుఁ బ్ర, జాతతి వృత్త్యర్థ మిట్లు ♦ సత్వరముగ న
బ్జాతభవు వేఁడ నాతం, డాతతమతి నెఱిఁగ వారి♦యాశయ మెల్లన్. 148

చ. సరసిజసూతి యివ్విధిని ♦ జ్ఞానదృగున్నతశక్తిచేఁ బ్రజా
వరహృదయేప్సితం బెఱిఁగి ♦ వారికి వృత్తిని గూర్ప నెంచి యు
ర్వర మరలం దరుప్రతతి ♦ వర్ధిలఁ జేయఁ దలంచి స్వీయమా
నిరుపమశక్తిసంస్ఫురణ♦నేర్పునఁ దద్విధి నిశ్చయించుచున్. 149

చ. ధరయను ధేనువర్యము ని♦తాంతచమత్క్రియ నొప్ప మేరుభూ
ధరమును వత్సముం గొనుచు ♦ దానిని బిండె మనోజ్ఞబీజముల్
గురుతరవాంఛితంబులను ♦ గూర్పఁగఁ జాలినయవ్వియే కదా
తరువులకుఁ లతావళికిఁ ♦ దావల మయ్యె మునీంద్ర యంతటన్. 150

తే. వివిధబీజాళివలన నా♦విర్భవించి
మున్ను నశియించినట్టి యా♦ముఖ్యతరుల
తావళులు భూతలంబునఁ ♦ దనరెఁ దొంటి
వలె మనోహరఫలపుష్ప♦ముల నొసఁగుచు. 151

చ. పురములసన్నికృష్టమునఁ ♦ బొల్పెనలారుసరణ్యముల్ ఫలో
త్కరకుసుమోజ్జ్వలంబు లయి ♦ గ్రాలె నిలన్ ఫలపాక మంతమై
పరఁగె లతాళికిన్ మఱియుఁ ♦ బద్మజుఁ డెంతయు నేర్పుమీఱ ను
ర్వర జనియింపఁ జేసె రుచి ♦ వర్ధిలు ధాన్యసమూహముం దగన్. 152

సీ. వడ్లు గోధుమలు య♦వలు మఱి తిలలును గోద్రవంబులు మఱి ♦ కోరదుష్ట
ములుమాషములుముద్గ♦ములుమసూరంబులునులవలుతృణధాన్య♦ములునుహారిక
చరకంబు లనుధాన్య♦సముదయంబును బర్వఁగాఁ జేసె నివి పృథ్వి ♦ గ్రామ్యజాతు
లనఁబడు నివ్వి ల♦తావళిఁ బుట్టును; శ్యామాకనీవార♦జర్తిలమ్ము

తే. లడవిగోధుమలును వేణు ♦ యవలు మొదలు
గాఁగఁ గల్గిన ధాన్యముల్ ♦ గ్రామ్యవన్య
ము లని పిలువంగఁబడు; లతా♦వలి జనించు
నివ్వియును మానవార్హము ♦ లే యయి తగు. 153

క. ఈరీతిగ ధాన్యంబుల, సారసభవుఁ డలవరించి ♦ సఫలితకార్యుం
డై రయమున నవి నశ్యము, లై రహి వెలయంగఁ జేసి ♦ యరిగెన్ దివికిన్. 154

వ. అంత. 155

క. దున్నక విత్తక భూస్థలి, నెన్నియొ ధాన్యములు పండు ♦ టెఱిఁగి ముదమునన్
అన్నలినోద్భవుఁ బొగడుచుఁ, దిన్నఁగఁ గాలంబు పుచ్చు♦తీరు తెలియుటన్. 156

క. కులవృత్తంబుల విడువక, ఫలముల ధాన్యములఁ దినుచుఁ ♦ బావనకుసుమం
బులఁ దనువులఁ గై సేయుచు, మెలఁగిరి మానవులు స్వేచ్ఛ ♦ మేదినిలోనన్. 157

చ. వనజజునాజ్ఞ వృక్షములు ♦ వర్ధిలెఁ బుష్పఫలాయతంబులై
కనుఁగొనఁ బ్రీతినింపుచు న♦ఖండవిభూతి లతాళు లెల్లెడన్
దనరె సకాలవర్షములు ♦ ధాత్రినిఁ బర్వుచునుండె నేమిటన్
జనులకుఁ జింతలే దవుడు ♦ సౌఖ్యదమై తగుకాల మేర్పడన్. 158

ఆ. మున్ను పుట్టినట్టి♦భూజంబులును లతా,వళులు వరుసగాఁగ ♦ విలయ మొంద
మనుజు లెల్లఁ ద్రెంప ♦ మఱి వృద్ధిలేమిచే, నంత నవ్విధంబు ♦ నజుఁ డెఱింగి. 159

ఆ. హస్తసిద్ధి నొనఁగె ♦ నా వటవృతుఁడు, లెల్ల మనుజతతికి ♦ చల్లుబీజ
తతులవలనఁ బెరిగెఁ♦జతురాననుండును, ఫలితకార్యుఁ డగుచుఁ♦బ్రజ్ఞ మెఱయ. 160

క. ఆలోచించెన్ మదిలోఁ, గాలోచితభంగి వీనిఁ ♦ గాపాడఁగ భూ
పాలకులు శౌర్యధుర్యతఁ, జాలుదు రని యిట్లు తలఁచి ♦ చతురతఁ బలికెన్. 161

చ. ఇతరులఁ గావఁజాలిన స♦మిద్ధభుజాబలశాలురాట నో
క్షితిపతులార! రక్షణము ♦ సేయుచు నుండుఁడి, లోభయుక్తి నీ
లతలఁ దరువ్రజంబులఁ గ♦లంచెడువారి నలంచి వీని న
ప్రతిమములన్ సదా గనుచు ♦ వర్ధిలఁజేయుఁ డటంచుఁ బల్కెనన్. 162

ఉ. ధాతయనుజ్ఞ నౌదలలఁ ♦ దాల్చి మహాభుజు లంతనుండి భూ
జాతములన్ లతావళులఁ ♦ జక్కఁగఁ బాలనసేయుచుండ వి
ఖ్యాతులు ధర్మశీలురు ప♦రార్థజగుప్సకులై యథార్థవా
క్యవ్రతమనస్కులై మనిరి ♦ భూదివిజుల్ గురుముక్తివాంఛలన్. 163

క. ధరణీదివిజులు బాహుజ, పరిపాలితులైరి యంత ♦ వైశ్యులు విత్తో
త్కరమునుదగఁ గూర్చి కృపా, పరతంత్రులుగాక లోభ♦పరవశు లగుచున్. 164

తే. అధికమూల్యంబునకు నమ్మి ♦ యర్థనిచయ
మును గడుంగూర్చువారలై ♦ పొల్చి రంత
వృత్తిసాధకులై పర♦వృత్తిఁ జెఱుచు
చుండఁ గీనాశు లనివార ♦ లొంది రాఖ్య. 165

చ. క్షితిసురపార్థివార్యులకు ♦ సేవ లొనర్చుచు వారియానతిన్
జతనముమీఱఁ జేయుచును ♦ సంతతసేవకవృత్తియే నిజో
చితవిధి యంచు నెంచి గడుఁ ♦ జేవదొఱంగి నివృత్తతేజులై
మతివిభవంబులేనియల ♦ మానవులే చరణప్రసూతకుల్. 166

చ. కులముల కర్హవృత్తములఁ ♦ గోరికమీఱ విధించి యంత నా
జలజజుఁ డావిధానముల ♦ చందము రాజులు చూచునట్లుగా
విలసితశక్తి నేర్పఱిచి ♦ విశ్వజనైకహితంబుఁ గూర్చి ని
ర్మలమగు నాత్మలోకమున ♦ రాజిలుచుండఁగ నంత నిచ్చటన్. 167

క. త్రేతాయుగమున మనుజులు, ధాత యొనర్చిన మహావి♦ధానంబుల సం
ప్రీతమతి నాచరింపక, యే తాము మెలంగ వృత్తు♦లెల్ల నశించెన్. 168

క. ఒండొరులమీఱి స్వేచ్ఛన్, జండతరస్వాంతమహిమ ♦ శాస్త్రనిచయము
ద్దండగతి విడిచి భూస్థలి, నుండఁగ మది నెఱిఁగి యబ్జ♦యోని విధించెన్. 169

తే. ధరణిసురులకు యాజనా♦ధ్యాపనమ్ము, లీవియుఁ బ్రతిగ్రహంబును ♦ వృత్తులనుచు
సరసిజాసనుఁ డప్పు డా♦జ్ఞ నిడెఁ ద్రేత, యందుఁ గాలంబురీతుల♦నరసి యరసి. 170

క. హితమతులం బ్రోచుటయు న, హితులం దెగటార్చుటయు మ♦హీభుజులకు నీ

క్షితిఁ గృత్యంబులు యుద్ధం, బతులం బగు నైన్యయుక్తి ♦ యర్హము లనుచున్.

క. గోరక్షణవాణిజ్యము, లారీతిఁ గృషియు వృత్తు ♦ లర్యుల కనుచున్
నీరజభవుఁ డేర్పఱిచె ను,దారమతిన్ లోకహితముఁ ♦ దగ నెన్ని తమిన్. 172

క. సేవయు శిల్పాజీవముఁ, బావన మగువృత్తు లనుచుఁ ♦ బాదభవులకున్
వావిరి నివి సామాన్యము, లావృత్తులు విప్రభూభు♦జార్యుల కెపుడున్. 173

తే. యజన మధ్యయనం బీవి ♦ యనెడుధర్మ, ములు ద్విజాతికి సామాన్య♦ములుగ నలువ
కరుణచే నిట్లు వారికిఁ ♦ గర్మవృత్తు,లను నియమముగఁ జేయుచు♦ఘనమనీష. 174

క. తలపోసి యూర్ధ్వలోకం,బులు వీరికి వేఱువేఱు ♦ పూన్కి రచింపన్
వలయు నని యంతలో ను,జ్జ్వలశక్తి విధించె దేవ♦వర్యులు పొగడన్. 175

సీ. కర్మమ్ము లొనరించి ♦ కడుధన్యులై మాన్యులై నభూసురులకు ♦ నమలసుఖద
మైనప్రాజాపత్య ♦ మనెడులోకంబును, రణరంగమందు న్స్వ♦ప్రాణభీతిఁ
బాఱనినృపులకు ♦ భవ్య మాశక్రలోకంబును గులవృత్తిఁ ♦ గడఁగి వీడ
కున్న యూరవ్యుల ♦ కొనర మారుతలోకమును మాఁడుజాతుల♦కును మనంబు

ఆ. నందుఁ గొంకులేక ♦ యాజ్ఞోచితంబులౌ, పనులు సేయు నట్టి♦పాదజులకు
గాఢసౌఖ్య మొసఁగు♦గాంధర్వలోకంబుఁ, గలుగు ననుచుఁ జెప్పెఁ ♦ గమలజుండు.

వ. మఱియును. 177

చ. ధరణిని స్వస్వవంశహిత♦ధర్మమె యాచరణంబు సేయఁ గాఁ
బరఁగును ధర్మకీర్తులని ♦ వారిజసూతి విధించె నంత ను
ర్వర నృపదండభీతు లయి ♦ వారలు స్వస్వకులార్హవృత్తులం
దిరముగ నాచరించుచును ♦ దీనతలేక చెలంగ నంతటన్. 178

వ. ఆశ్రమంబులు నాల్గు తెఱంగులుగ నేర్పఱిచె నయ్యాశ్రమంబుల నవలంబించిన వారు క్రమమ్ముగ బ్రహ్మచారియనియు, గృహస్థుఁడనియు, వానప్రస్థుండనియు, యతియనియుఁ బేర్కొనం బడుదురు. ఏయాశ్రమంబుల నవలంబింతు రాయాశ్రమంబునకుఁ దగినకర్మమ్ముల నాచరించినఁ దత్ఫలంబు నొందుదురు. చంచలాత్ములకు ధర్మంబుల నాయబ్జభవుండె విధించె. అవియె సన్మార్గంబులు. శౌచాచమనాదులతోఁ గూడిన యహింసాదులు ధర్మంబులు. గృహస్థాశ్రమంబు చతుర్వర్ణధర్మాత్మకం బయి యొప్పు. ఆశ్రమధర్మంబులఁ గ్రమంబుగ నెఱింగింతు నని శాంశపాయని ప్రభృతులకు సూతుం డిట్లనియె. 179

చ. తరుణియు నగ్నిహోత్రములు ♦ దానము శ్రాద్ధతతుల్ సుతాప్తి దీ

నరతియు వృద్ధసేవన మ♦నారతంబైన పరైకభక్తి యును
గురుతరధర్మముల్ తగును ♦ క్షోణి గృహస్థున కింక బ్రహ్మచ
ర్యరతుని ధర్మముల్ వినఁగ ♦ నో నవి యచ్చెరువందఁ జేసెడిన్. 180

తే. దండధారియు మేఖలి♦ధరణిశాయి, యజిని గురుసేవకుండు భి♦క్షాన్నభోక్త
వేదపాఠియు నై యుండు♦విప్రుఁ డగును, బ్రహ్మచారి యటంచని♦పలికె నజుఁడు.

తే. రెండు సంధ్యలయందు ని♦ర్నిద్రభక్తి, దానమాడుట వ్రేల్చుట ♦ ధర్మగోష్ఠి
చీరపత్త్రాదిధరణంబు♦భూరిమూల, ఫలవితతిభక్షణము వన♦వనతుల కగు. 182

సీ. అస్తేయశౌచంబు ♦ లప్రమాదారతుల్ భూతాళికృపయు నో♦ర్పును శ్రవణము
మునలసంఘట్టనో♦ద్భూతశబ్దంబులు నిలిచి యుండఁగ నేగి ♦ యెలమి భిక్ష
మెత్తి కొంటయు సత్య♦మేవల్కుటయు గురుశుశ్రూషణంబు నీ♦సారిది పదివి
ధంబు లౌ ధర్మముల్ ♦ ధాతచే యతులకు నేర్పరింపఁగఁబడె ♦ నిందు భైక్ష

తే. మల్లె వేదవ్రతావళి♦యతులకెల్ల, వృత్తులని నిర్ణయించె న♦వ్విధి యతులకు
నవ్యయానందదం బయి♦యలరునట్టి పదముఁ గల్పించెఁ దనశక్తి♦భంగి తెలియ.

క. ఎనుబదియెనిమిదివే లగు, ఘనమునులకు నెట్టిపదము ♦ గల్గునొ సచ్ఛి
ష్యునకు గురువర్తి కబ్బును, జను నాతఁడె మహాని బ్రహ్మ♦చారి యనంగన్. 184

క. మునినవ్రతమున కేవద,మును గల్పించెనొ యజుం డ♦మోఘుం బగుశ
క్తిని వానప్రస్థుల కది, తనరును గమ్యంబు గాఁగ ♦ ధాతృననుజ్ఞన్. 185

క. ఏవున గృహస్థులకుఁ బ్రాజాపత్యము నాఁగఁ బరఁగు ♦ నప్పద మబ్బున్
బ్రాపించు సత్యలోకం, బౌపగిదియె యతుల కనుచు ♦ నజుఁడు వచించెన్. 186

తే. నిర్గుణబ్రహ్మవేత్తలై ♦ నెగడువారి, కెట్టిస్థానంబు దగ నిశ్చ♦యింపఁబడని
కారణంబున నాతం డ♦ఖండచిన్మ, యప్రమోదనిమగ్నుండె ♦ యగును జుండి.

మ. సురమార్గంబులు నాలు గివ్విధి కర్మ ♦ శోభిల్లు నిట్లున్నయే
పరఁగుంగాదె పితృస్ఫురత్పథములున్ ♦ భాసిల్లు దేవాధ్వముల్
హరిదశ్వుండె కవాటరూపమునఁ జె♦ల్వారంగఁ జైత్రంబులున్
హరచూడామణి ద్వారభూతుఁడుగ న♦త్యంతప్రభాయుక్తిచేన్. 188

చ. సరసిజసూతి యీపగిది♦సర్జనముం దమిఁ జేసి యాశ్రమా
త్కరముల వానిధర్మములఁ ♦ దత్పరతన్ వచియించి వారలం
గరుణను గాంచి యంతఁ జనఁ♦గా మనుజావలి వృద్ధిగామియై
మరలఁ దలంచె నేల పలు♦మాఱు సృజించిన వృద్ధి లేదిలన్. 189

చ. మనమున నివ్విధిం దలఁచి మానససృష్టిని వేఱొకండు చే
సిన నదియైన వర్ధిలును జింతను బాసి సుఖింప నాను గా
యని తలపోసి యయ్యుగమునందు స్వగాత్రమునన్ స్వతుల్యులం
దనర సృజింపఁ బూని మది ధ్యానము చేసి చమత్క్రియల్ తగన్. 190

సీ. సృజియింపఁగాఁ బ్రజల్ చెలఁగిరి సత్త్వరజోద్రిక్తులై యంత యుద్యమమున
నమరులఁ బితరుల నఖిలమానుల మనువులను ధర్మావళి బోధసేయ
నిర్మించె వారెల్ల నిఖిలధర్మంబులఁ దెలుపఁగా వర్ధిల్లి రెలమి జనులు
యుగసమధర్మంబు లొప్ప మన్వాదులు పాలనసేయఁగాఁ బ్రజలు శాస్త్ర

తే. ధర్మముల నాచరించి సత్యంబె పల్కి, జ్ఞానసాధనమున మహాశ్రద్ధ నూని
బలము చెలువార సజ్జనభక్తి మీఱి, వఱలి రివ్విధి నకాలవైభవమున. 191

వ. ఏజనానీకంబు నాచే మున్ననువదింపఁబడియె వారలె కల్పాంతంబునఁ బూర్ణముగ నశించి మరల నీసృష్టియందుఁ బూర్వతనుతుల్యంబు లగుకళేబరంబులఁ దాల్చి దేవాదులుగం బొల్చిరి. సృష్టిచేయుటకై ధ్యాన మొనరింపఁ దత్సంభూత్యర్థ మీదేవత లుపస్థితులైరి. ఈసృష్టియందుఁ బ్రజలెల్లఁ బూర్వవంశాదులం దాల్చి కుశలాకుశలంబు లగుకందమూలంబు లాహారంబులుగా నొప్పిరి. ప్రజలాకందాదిభక్షణదోషంబున నుపబాధలం బొంది రిటు దేవాసురపితృయక్షగంధర్వమానుషాదు లెల్ల భూరాదిలోకంబుల నిండియుండ నవ్వారికిం దగినయాహారంబుల నలువ నిర్మించె నని యిట్లు లోకజ్ఞానంబును వర్ణించి మరల సూతుండు శౌనకాదిమహామునులలో నగ్రగణ్యుండై ప్రశ్నచేయఁ దలంచి యున్న శాంశపాయని కిట్లనియె. 192

బ్రహ్మమానససృష్టివర్ణనము.

మ. అరవిందోద్భవుఁ డంతటం దనియ కత్యంతాభిలాషన్ మనో
హరరీతిం బ్రజలన్ సృజింప మదిలో ధ్యానించినంతం బ్రజో
త్కరముల్ గల్గె ననేకభేదములఁ దద్గాత్రంబు లందుండి వి
స్ఫురదాహ్లాదకరాంగముల్ పొదలఁగాఁ బూర్వప్రకారంబునన్. 193

క. క్షేత్రము గాత్రంబగుఁ దత్క్షేత్రంబునఁ బుట్టి యుంట క్షేత్రజ్ఞులనన్
గోత్రాస్థలిఁ బరఁగిరి లోకత్రయమున విస్తరిల్లు ఖ్యాతి నెనఁగుచున్. 194

క. సురపితృరాక్షసమనుజుల, వరుసగ సృజియింప ధ్యానవైభవ మెనఁగన్
బరమేష్ఠి నిశ్చయించినఁ, గర మరుదుగఁ బుట్టి రంగకాంతులు చెలఁగన్. 195

చ. మునివర ! వారిజన్మము ప్ర♦మోదదమై వినినంత నిర్విఘ్నం
బున విధి ధ్యానయుక్తిఁ గనఁ ♦ బుట్టిరి తజ్జఘనంబునుండి వే
తనయులు వారె సుమ్మసుర♦తం గని వర్ధిలి రెంతొ శక్తిమై
విను మనువన్నఁ బ్రాణ మగు ♦ వేడుక దానిని పెంచుచుండుటన్. 196

ఆ. అసురులైరి వార ♦ లయ్యబ్జభవుఁ డంత
వారిఁ గన్నతనువు ♦ వదలె నదియు
నయ్యె రాత్రి ; యదియె ♦ యాఁ దమోబహుళంబు
తమసుతోడ వారు ♦ దనరుచుండ్రు. 197

ఆ. మొదలఁ దుదయు నాట ♦ బోధాత్మకంబులు
తమముతోడ రాత్రి ♦ దనరుచుంట
నది త్రియామ యనెడు ♦ నాహ్వయంబును దాల్చె
నంత దానివదలి ♦ యబ్జసూతి. 198

కవిరాజవిరాజితవృత్తము.
తనువును వేఱొక♦దానిని సత్త్వయు♦తంబును దాల్చెను దానిబలం
బునఁ జెలువారెను ♦ బుష్కరసూతి ప్ర♦మోదముతో నటమీఁదఁ దగన్
వనజజుసన్ముఖ♦వారిజమందు వి♦భాసుర దేహము లొప్పఁగనన్
జననము నొందిరి ♦ సర్వసుపర్వులు ♦ సత్త్వగుణోత్తమభూషితులై. 199

ఆ. ముఖమునందుఁ బుట్టి ♦ మోదంబునం గ్రీడ, సేయువారు గానఁ ♦ జెలఁగి రంత
దేవతాహ్వయములఁ ♦ బావనబుద్ధివి,హారణశీలచిత్తుఁ ♦ డజుఁడు నగుట. 200

క. ఈతీరున నజుఁ డమర,వ్రాతముఁ బుట్టించి సత్త్వ♦బహుళం బగునా
పూతతనువును ద్యజింపఁగ, నాతను వహ మయ్యె నప్పు♦ డవ్విధ మాటన్. 201

తే. సుర లహఃకర్మయుక్తులై ♦ శోభిలి శుభ
కార్యతత్పరులై సాధు♦గణసహాయు
లగుచు దుష్పథగాముల ♦ నణఁచివైచు
చుండి రంతట లోకేశుఁ ♦ డూహచెలఁగ. 202

మ. తతదేహం బురుసత్త్వమాత్రము కృపో♦ద్దామంబు వేతాల్చి తన్
బితరుంగాఁగఁ దలంచునట్టిప్రజలం ♦ బ్రీతాత్ములం దృప్తిభా
సితులం బుట్టఁగఁ జేసె దానివలనం ♦ జెల్వొంది యవ్వారలే
పితరుల్ నాఁగఁ బ్రసిద్ధిఁ గాంచిరి గుణో♦ద్వృత్తిం గృపాశీలతన్. 203

తే. రాత్ర్యహస్సంధ్యజాతులై ♦ భాసిజితులయి, సత్త్వమాత్రతనూవర♦జాతులునయి
వెలయుచుండుటచే దేవ♦పితరులనఁగఁ, దనరి రవ్వారలంత వి♦ధాత మరల. 204

సీ. పితరుల నిర్మించి ♦ విడిచె నాతనువు సంధ్యాస్వరూపమ్మయి ♦ తనరె నదియుఁ
బగటికాలంబు దే♦వతలకు నసురుల కల్లె రాత్రియు వాని♦యంతరమ్ము
పితృదేవతలకు సం♦ప్రీతిదంబులు గాఁగ నయ్యె నిర్జరసంఘ ♦ మసురసంఘ
మును మానవోత్కర♦మును ఋషివితతియు నబ్జజాతనువర్య ♦ మైనదాని
తే. నొగి నుపాసనచేయుచు ♦ నుందు రదియు, రాత్ర్యహస్సంధికాలత ♦ రాజిలుతను
వగు మఱియుఁ బద్మసంభవుఁ♦డన్యతనువు, నందెనద్ది రజోమాత్ర♦మయ్యెనపుడు.

మ. తను వీరీతి రజఃప్రధానగుణయు♦క్తం బౌచు రాజిల్ల న
వ్వనజోద్భూతుఁడు మానసంబునఁ గడుం ♦ భావించి వేగంబునం
జననం బందఁగఁ జేసె వారలె ప్రజా♦సర్గంబునం దొత్త నం
జననం బంది రజఃప్రధానులయి ర♦జ్జాతోద్భవుం డాదటన్. 206

చ. మనుజులఁ బుట్టఁజేసి యన♦మానసముద్ధతి నాకళేబరం
బును విడనాడ నాతనువు ♦ పొల్చెను జ్యోత్స్నయ యాచుఁ గాన నే
జనులును జ్యోత్స్న రాకకును ♦ సంతసమందుదు రివ్విధంబునం
దనువులపిండుఁ దా విడిచె ♦ ధాత చమత్కృతియొప్ప నవ్వియున్. 207

ఆ. శువయు నహము నయ్యె ♦ సంధ్యయు జ్యోత్స్నయు
నయ్యె జ్యోత్స్న సంధ్య ♦ యహము నివ్వి
మూఁడు సత్త్వమాత్ర♦ము లగు ; రాత్రియుఁ దమో
మాత్రరూప యయ్యె ♦ మఱియు వినుఁడు. 208

సీ. దివ్యదేహమున వి♦ధి తనముఖమునుండి దివమందు సృజియింప ♦ దేవతలును
దివమందుఁ బ్రబలులై ♦ తేజరిల్లిరి రాత్రిమయదేహమునఁ బితా♦మహుఁడు జఘన
సీమలయందుండి ♦ సృజియించెఁ గావున రాక్షసుల్ బలులయి ♦ రాత్రియందు
నపజయంబును గాంచ ♦ కలరుచుందురు వీరె పో భవిష్యత్కాల♦మున జనించు
తే. దివిజరాక్షసులకును బి♦తృమనుజులకు, సర్వమన్వంతరంబుల ♦ నంతతంబు
జన్యభూతులు; మఱియును ♦ సరసిజభవుఁ, డంత నంభస్సులను బుట్టు♦నట్లు చేసె.

తే. వ్యాప్తిదీప్తుల భాశబ్ద ♦ మఱరుచుండు
నిట్టు లంభస్సుల సృజించి ♦ యొలమిఁ దనువు
దాని విడనాడి వేఱొక♦తనువును ధరి

యించె నద్ది రజస్తమో♦వృతమ యయ్యె. 210

క. ఆతనువునఁ జీఁకటి లోఁ, ధాత క్షుధాయుతమనుష్య♦తతిని సృజించెన్
గూఁతలిడి జలముఁ గైకొన, నాతతి నే పాఱుచుండ♦ నట్టిమనుజులన్. 211

చ. నిలిపి మదీయశక్తి నిట♦ నీరము గాతు మటంచు నేజనుల్
పలికిరొ వారె రాక్షసులు♦ వారె నిశాచరు లైరి నూ జలం
బుల నిట క్షీణమొందుగతిఁ♦ బోలఁగఁ జేయుదు మంచుఁ బల్కువా
రలె యిల యక్షనామమున♦ రాజిలువారు మునీంద్రశేఖరా. 212

తే. క్రూరకర్మములను జేయ♦ గుహ్యకు లనఁ
బరఁగుచుందురు రక్ష నాఁ♦ బాలనంబు
క్షి యనెడుధాతు వగును గృ♦శించుననెడు
నర్థమందును నివ్విధి♦ నర్థమయ్యె. 213

క. జలముల సంరక్షించుట, వెలసిరి రక్షస్సు లనఁగ♦ విక్రమమున నా
జలములకు క్షీణభావముఁ, గలిగించుట యక్షు లనఁగఁ♦ గ్రాలిరి వారల్. 214

సీ. వారలఁ గాంచి య♦వార్యర్షనాతని కేశముల్ జాఱె వి♦కీర్ణకేశు
లగుచుఁ బైఁ బ్రాఁకుచు♦ నపగతకచభరులై పడి తొలఁగుచు♦ నప్పు డుంట
వ్యాళమ్ము లనుపేర♦ వఱలిరి కొందఱు హీనశ సహు లన♦ నిలఁ బరఁగిరి
పడినట్లు నడుచుటఁ♦ బన్నగాఖ్య లభించెఁ జరియింప లభియించె♦ సర్పసంజ్ఞ

తే. వానికెల్లను లయకరుల్♦ వసుధలోనఁ
బుష్పవంతులు ఘనములు; ♦ భూతజనకు
క్రోధమునఁ బుట్టె నొక్కఁడు♦ ఘోరరూపుఁ
డగ్నిగర్భుండు వాఁ డంత♦ సహులఁ గాంచి. 215

చ. కరము కృపాతిరేకమున♦ గాఢగతిన్ విషరూప మొప్పఁగా
నురగములందుఁ జొచ్చెను మ♦హోగ్రరుడావిలమానసంబునన్
సరసిజసూతి క్రోధమయ♦సత్త్వములన్ జనియింపఁ జేసె ని
ర్భరవుఁబిశంగవర్ణముల♦ వారు భయంకరు లైరి చూడఁగన్. 216

క. భూతత్త్వమ్మున భూతము, లై తనరిరి మాంసభుక్తి♦ నలరుటచే నై
రా తతిని బిశాచము లన, నీతీరున సృష్టిచేసి♦ యొసఁగెడువేడ్కన్. 217

తే. గాన మొనరించుచు సృజింపఁ♦ గలిగిన సుతు
లైరి గంధర్వనామాంకు♦ లంబుజభవుఁ

డిట్లు లెనిమిదివిధములౌ ♦ సృష్టులఁ దగఁ
జేసి మఱియును భూతాళి ♦ సృష్టి చేసె. 218

సీ. తనయభీష్టమున ఛం♦దస్సుల వయసునఁ బక్షుల నిర్మించి ♦ పశుగణముల
సృజియింపఁగాఁ బూని ♦ స్వీయవక్షంబున గొఱ్ఱియలం జేసె ♦ గోగణముల
నుదరపార్శ్వంబుల ♦ నుండి పుట్టించె మాతంగాశ్వరాసభ♦తతిని గవయ
ముల మృగోష్ట్రవరాహ♦ములను శ్వానంబుల నింకను నీజాతు ♦ లెన్నియేనిఁ

తే. బాదములనుండి పుట్టించె ♦ బహుళమూల
ఫలము లౌనోషధుల నెల్ల ♦ నలరఁ జేసె
రోమములనుండి; వానిని ♦ సోమయాగ
ములకు నుపయోగముగఁ జేసె ♦ మోద మలర. 219

చ. పురుషుఁడు గోవు లశ్వములు ♦ పొల్పుగ నశ్వతరాళి గర్దభో
త్కరములు గొఱ్ఱె మేక లివి ♦ గ్రామ్యములై తగునేడు ; నివ్విధిఁ
బరఁగు నరణ్యజాతములు ♦ శ్వాపదముల్ పులి హస్తి పక్షి వా
నరములు నౌదకంబులును ♦ నాగము లియ్యవి యేడు భూస్థలిన్. 220

తే. శరభమహిషోష్ట్రగవయద్వి♦ఖురక మర్క
టములు ద్విపమును నారణ్య♦కములు పశువు
లేడునివి ; యివ్విధంబున ♦ సృష్టి చేసె
స్వముఖముల సృష్టిచేయుకాం♦క్ష నజుఁ డంత. 221

వ. గాయత్రీఛందస్సును, త్రివృత్స్తోమరథంతరంబులను సామములను నగ్నిష్టోమము
నను వీనిని బ్రథమముఖంబునుండియు ; యజుస్సులను, త్రైష్టుభచ్ఛందస్సు
ను, బంచదశస్తోమంబులను, బృహత్సామము ననువీనిని దక్షిణవక్త్రంబు
నుండియు, సప్తదశస్తోమంబులను, జగతీఛందస్సును, వైరూప్యాతిరాత్రము
లను బశ్చిమముఖంబునుండియు, నేకవింశాథర్వమంత్రంబుల నాప్తోర్యామం
బును సవైరాజం బగునను‌ష్టుప్ఛందస్సును దురీయ ముఖంబుననుండియుఁ బుట్టిం
చె. మఱియు విద్యుదశని మేఘరోహితేంద్ర ధనుః పర్జన్యులను బుట్టించి యజ్ఞ
సిద్ధిం గోరి ఋగ్యజుస్సామములు లనేకంబులఁ బుట్టించె. మఱియు నుచ్చావచంబు
లగు భూతంబు లసంఖ్యాకంబు లాతని గాత్రమునుండి వెలువడియె వెండియు.

చ. మునిపితృదేవమానవస♦మూహముఁ దొల్దొలుతన్ సృజించి య
వ్వనజజుఁ డంత భూతతతి♦వారక స్థావరజంగమాత్మకం

9

బును మఱి యక్షరాక్షసులఁ ♦ బూనికఁ గిన్నరముఖ్యులన్ భుజం
గనిచయపక్షిబృందముల ♦ గానవిచిత్రములన్ సృజింపఁగాన్. 223

తే. స్థావరం బవ్యయం బయి ♦ తనరు జంగ
మంబు వ్యయమయి పొల్చు ని ♦ మ్మాడ్కి వీర
లెల్లను స్వకర్మముల మున్ను ♦ సృష్టము లయి
యున్నవానిని బొందుచు ♦ నుందు రడఁక. 224

క. ప్రతికల్పంబున యందీ, వితమున నీ స్వీయకర్మ ♦ బృందము భూత
ప్రతతులు పొందుచునుండును, సతమును ద్వంద్వముల నింకఁ ♦ జక్కఁ దెలిపెదన్.

తే. మృదువు క్రూరంబు హింస్ర యహింస్ర ఋత మ
నత్య మియ్యవి ద్వంద్వముల్ ♦ జలజగర్భుఁ
డమ్మహాభూతనానాత్వ ♦ మట్టివాని
కెల్ల వినియోగమును దాన ♦ సృష్టిచేసె. 226

ఉ. కర్మము చూడఁగాఁ బురుష ♦ కారమె యౌనని కొందఱందు రీ
కర్మము దైవమంచు నిది ♦ గాదు స్వభావమటంచుఁ గొందఱీ
కర్మమురీతిఁ బల్కుదురు ♦ గా యిఁకఁ బౌరుషదైవకర్మముల్
పేర్మి ఫలప్రవృత్తికయి ♦ పేర్చు స్వభావము తోచు నెప్పుడున్. 227

క. ఒకదానికంటెఁ గన వే, ఱొకటి పృథగ్భావరీతి ♦ నొప్ప దధికతం
బ్రకటములు మూఁడు తుల్యము, లికఁ దత్త్వజ్ఞులు వచించు ♦ టెట్లన వినుమా.

చ. ఇది యిటులౌను గాదిదిటు ♦ లియ్యవి రెండునుగావు రెండునౌ
నదమలరీతినం చెపుడు ♦ సత్త్వయుతుల్ సమదర్శనుల్ కృపా
హృదయులునైన సూరిజను ♦ లివ్విధిఁ జెప్పుదు రిట్లు భూతసా
ఖ్యదుఁ డగుపంకజోద్భవుఁ డ ♦ ఖండచమత్కృతిఁ జేసె సృష్టులన్. 229

తే. మఱియు నానావిధంబుగా ♦ మానసేచ్ఛఁ, బూని వేదప్రమాణతఁ ♦ బుట్టఁ జేసె
భూతసంచయముల కార్ష ♦ ములగు నామ, ములును దేవతలకు దృష్టు ♦ లెలమి నతఁడు.

క. ముందటి తీరున వారలు, పొందఁగఁ జేసి భువన ♦ పూజ్యుండు సదా
నందాత్మకుఁడయి శతధృతి, డెందమ్మునఁ దృప్తితోఁ వ ♦ తీవిగ నుండెన్. 231

రుద్రప్రసవ వర్ణనము.

సీ. రుచిధర్మమనువుల ♦ రుద్రాకృతుల నిట్లు పంచకర్తల సృజి ♦ యించె మఱలఁ
బరమేష్ఠిమానస ♦ భవులు వర్యులు మహాబాహులై వారలు ♦ ప్రజలసౌఖ్య

హేతుభూతులునయి ♦ యొనఁగువారలు; రుద్రుఁ డొగిని గృశించిన♦యోషధులను
వృద్ధిసేయుచు మహా♦వీర్యుఁడై ప్రాప్తౌషధిఫలంబులను ఫలా♦ర్థినముదయము

తే. నకు నొసంగుచు నలరారె ♦ సకలభూత
హితుఁడుగా నాతనిని మహా♦నులెల్ల నోష
ధులు కృశించిన యప్పుడు ♦ చెలఁగుచుఁ ద్రిక
పాలముల హోమమును జేయు♦వారు భక్తి. 232

క. కావునఁ ద్ర్యంబకనామము, పావనమయి తనరె నాక♦పాలంబులతీ
రేవిధమొ తెలియఁగాఁ దగుఁ, గావున నెఱిఁగింతు వినుము ♦ కడుశ్రద్ధమెయిన్.

వ. గాయత్రీ త్రిష్టుబ్జగతు లనునివి మూఁ డంబికాయోనులనంబడు. ఆత్రివిధములగు
నంబికల నేకరూపత నొందించి సాధించిన పురోడాశంబు త్రికపాలం బనంబరఁగు.
ఆపురోడాశంబు త్ర్యంబకం బనం దగుఁ గావున నారుద్రుండు త్ర్యంబకుం డనం
బ్రఖ్యాతుం డయ్యె. మఱియును. 234

క. మనుజుల నెల్లను ధర్మం, డనుదినము భరింపఁబూనె ♦ నవ్విధిమనువుఁ
మనమున విజ్ఞానంబును, ఘనముగఁ బుట్టింపఁ బూనెఁ ♦ గడు శ్రద్ధ తగన్. 235

తే. సురుచి యూపత నాకృతి ♦ శోభిలెఁ గడు,రుచియు శ్రద్ధాకరుండన ♦ రూఢి కెక్కె
నిట్టు లీయెదుగురు స్థితి ♦ హేతుభూతు, లైరి ప్రజలకు ధర్మాళి ♦ ననువదించి. 236

చ. సరసిజగర్భుఁ డీవరున ♦ సర్గము చేసి సమస్తధర్మముల్
కరుణఁ దెలంగిఁ దెల్పి యవి♦కారమనస్కులఁ జేసి వారలన్
స్థిరమతిఁ బ్రోవఁ బాలకుల ♦ దేవతలన్ సృజియించి కృత్యముల్
బరఁగ నొనర్చియుం దనము ♦ వాంఛితసిద్ధి యొసంగ కుండుటన్. 237

క. కరము విచారించుచు నీ, నరు లివ్విధి వృద్ధిగాక ♦ నశియించెద రే
కరణి నభివృద్ధిఁ గాంతురొ, సరణిని దానిని గనంగఁ ♦ జను నిఁక ననుచున్. 238

క. ఘనబుద్ధిఁ దలఁచి పూనిక, ననుకూలోపాయ మెంచి ♦ యాత్మదృఢముగాఁ
గ నునిచి చింతించిన యా, వనజజునాత్మను గనంగ♦బడె నీరీతిన్. 239

సీ. సత్త్వరజోదూర♦చారిణియై తమోమాత్రరూపత స్వక♦ర్మమున నిచ్చఁ
దిరుగుచుఁ దామసో♦ద్వృత్తి నిసంగఁగఁ గాంచె నంతన శోక♦కలితుఁ డయ్యె
నప్పుడా తమమెల్ల ♦ నజునియాత్మను రజఃకలితమై తోఁచి తా ♦ విలయ మొంది
మిథునంబుఁ బుట్టించి ♦ మెలఁకువ మఱియు నధర్మాచరణమును ♦ దత్పరమతిఁ

తే. జేయు హింసను శోకంబు ♦ సృష్టి చేసె
నిట్లు పరణాత్మకమిథున ♦ మొనఁగ నజుఁడు

ప్రీతయుతమానసుండయి ♦ వేగ దాని
నాశ్రయించెను వాంఛిత ♦ మరసి యపుడు. 240

ఉ. ప్రీతమనస్కుఁడై తనర ♦ విశ్వసృడున్నతగాత్రమందు వి
ఖ్యాతనమస్తభూతతతి ♦ హర్షదమై రుచిరాంగ మొప్పఁగా
నాతి యొకర్తు పుట్టె గళ♦నాదవిమోహితసర్వలోకమై
చేతములోనికోరికలు ♦ సిద్ధిని బొందె నటం చజుం డనన్. 241

క. కామాత్మను సృజియించుట, నామానిని ప్రకృతిరూప♦మై తనరంగాఁ
బ్రేమను శతరూప యనంగా మహిఁ దనరారు మనుచుఁ ♦ గంజజుఁ డనియెన్.

క. ఆవలఁ బ్రజలెల్లను మును, నావచియించినవిధంబు♦నఁ బుట్టిరి యి
ట్లావరవర్ణిని ప్రజలఁ, వావిరి పెంచినను వారు ♦ ప్రబలక యుండన్. 243

చ. మరలను సృష్టిచేయఁగ స♦మస్తవిదుత్తమబుద్ధి నెంచి యం
బురుహజుఁ డాత్మతుల్యులను ♦ బుట్టఁగఁ జేసెఁ దనూజవర్యులఁ
బరఁగిరి మానసాత్మజులు ♦ భవ్యమనీషులునాఁగ వార లు
ర్వర మునివర్యులై తనరు♦వారు తపఃప్రతిభావిశిష్టతన్. 244

సీ. అంగిరో భృగు పుల ♦ స్త్యత్రి మరీచి దక్ష వసిష్ఠ పులహులు ♦ క్రతువు ననెడు
నవతనూద్భవులు మా♦నసపుత్త్రులయి నవబ్రహ్మలు నా ధరఁ ♦ బరఁగి రిట్లు
ప్రజల కెల్లను వీరు ♦ ప్రభువులై జనకులై యుందు రివ్విధి వీర ♦ లొప్పుచుండ
నవల ధర్ముని భూత♦హర్ష సుఖావహు రుచిని బ్రజానాథుఁ ♦ గ్రూరహరునిఁ

తే. బూర్వులకు నెల్ల వీరలె ♦ పూర్వు లగుచు
నలరువారి నీయిర్వుర ♦ నవతరింపఁ
జేసె నెట్లవ ధర్ముని ♦ జిత్తమునను
మనసునఁ రుచి సృజియించె ♦ వనజభవుఁడు. 245

సీ. హృదయంబువలన నా♦భృగువుఁ బ్రాణంబుల దక్షుని స్వీయనే♦త్రములవలన
ఘనమతియౌ మరీ♦చిని శిరస్సున నభిమానరూపుండయి ♦ మహిమ వెలయు
నీలలోహితు రుద్రు ♦ నిర్మించె నంగిరసుని గూడ శిరసువ♦లనను మఱియు
నత్రి శ్రోత్రంబుల♦యందుఁ బులస్త్యు నుదానంబునందున ♦ వ్యానమునను

తే. బుట్టఁగాఁ జేసెఁ బులహునిఁ ♦ బొలుచువేడ్క
చే సమానజుఁ డయ్యె వ♦సిష్ఠమౌని
క్రతు వపానజుఁ డయ్యె నీ♦కరణి ద్వాద
శాత్మజులు పొల్చి రట్టిస♦ర్గాదియందు. 246

ఉ. వారలలోన ధర్ముఁ డభి♦వర్ణితుఁడయ్యెను జ్యేష్ఠుఁడంచుఁ జె
ల్వారఁ భృగుక్రతుప్రముఖు♦లై నమునుల్ గృహమేధిపూర్వులై
ధారుణి బ్రహ్మమానసులయి♦ ధర్మము దొల్తను దామె చేయుచుం
గారవమొప్ప నన్యులకుఁ♦ గ్రన్ననఁ దెల్పుచు నుండి వెండియున్. 247

చ. మనుజుల సృష్టిచేయుచు న♦మానుషశక్తి చెలంగ దేవవ
ర్యనికరముల్ దముం గొలువ♦ నంతటఁ దామె చరించుచుం దపో
ఘనులు ప్రజాసమేతులును♦ గారుణికోత్తములుం శ్రుతిక్రియా
వనులును నైరి వారి వగు♦వంశములుం స్థిరయుక్తిమైఁ దగున్. 248

చ. ఘనమును లివ్విధిం సుజన♦కాండములం సృజియించిరం మను
ష్యనిచయమెంతొ వృద్ధి యయి♦ శాశ్వతసంపద నొందకుండుటం
గని పరమేష్ఠి లోకులను♦ గ్రమ్మఱ సృష్టియొనర్చి యెల్లెడం
దనరఁగఁ జేయఁబూనుటయుఁ♦ దాని యెనంగెఁ దమస్సు గాఢమై. 249

చ. మును తమమెల్లఁ దాని మదిఁ♦ బొల్పుట నవ్విధి సృష్టిచేసె న
వ్వనజజుఁ డట్టులే మరల♦ వారి సృజించి తమస్సు త న్వరిం
చినగతి నావరించుటయు♦ స్వీయకళేబరముం ద్విధాత్వమై
తనరఁగఁ జేసి యందొకటఁ♦ దాఁ బురుషుం డయి పొల్చి యంతటన్. 250

సీ. వేఱొకయర్ధంబు♦ వెలఁది రానటుచేసె నద్దియ శతరూప♦ యనఁగఁ బ్రకృతి
యై భూతధాత్రియై♦ యలరుచు భూదివంబులనువ్యాపించుచుఁ♦ బొలుపు గాంచె
నాద్యఖండము బ్రహ్మ♦ యై దివమం దుండె నపరభాగము తన్వి♦ యై చెలంగ
నాశతరూపయు♦ నంతట నియుతాబ్దములు ఘోరమౌతపం♦బు నొనరించి

తే. సుప్రకాశుని భర్తను♦ సొంపుమీఱఁ
బొందె నాతండె ప్రాగుక్త♦పూర్వభాగ
యుతుఁడు స్వాయంభువుం డన♦ నొప్పు మనువు
వినుఁడి యవ్వలివృత్తాంత♦మును వచింతు. 251

చ. కననగు నేకసప్తతియు♦గంబుగ నమ్మనుమాన మంత నా
మనువు నశించు నీవిధిని♦ మాన్య నయోనిజఁ గన్యకామణిం
గనుఁగొనఁ జిత్రరూపయుతఁ♦ గాంతను బొంది మహాత్ముఁ డామెతో
మనము వితృప్తిచేఁ బొదలు♦ మాడ్కి రమించెను లోకసృష్టికై. 252

క. రతి యనఁగాఁ దగ నయ్యది, శతరూపాసంప్రయోగ♦సరణి ప్రథమమై
క్షితిఁ దనరెం గల్పాదిని, సుతు లుదయించిరి మనోజ్ఞ♦ శుభతమరూపుల్. 253

సీ. మొదట విరాజుండు ♦ పుట్టె విరాట్టనుపురుషుఁ డాతండె వి♦భూతిదుండు
సమ్రాట్టుపిమ్మట ♦ జనియించె శతరూపఁ దతఁడె వైరాజాఖ్య ♦ నలరి మనువు
గాఁగ నాతండు స♦ర్గం బొనర్చెను వినుఁ డంత నావైరాజుఁ ♦ డనెడుపురుషు
సంయోగమునఁ బొందె ♦ శతరూప యిర్వుర ధాత్రిఁ బ్రియవ్రతో♦త్తానపాదు
తే. లనఁగఁ బరఁగెడువారిని ♦ దనయవరుల
వీరవర్యుల నాకూతిఁ ♦ జారుగాత్రిఁ
బ్రకృతి నతిరూపలావణ్య♦భాసురాంగిఁ
బుత్త్రికలఁ గాంచె నిర్వురఁ ♦ బూజ్యమతుల. 254
క. పుత్త్రిక లిరువురె పొల్పుగఁ, బుత్త్రులఁ గాంచిరి విభూతి♦భూషితులను నీ
ధాత్రి నెసంగిరి వారలు, నీత్రిభువనములను వారి ♦ కెనరా రెవరున్. 255
ఆ. దక్షునకుఁ బ్రసూతి ♦ దారఁ గా నిచ్చె స్వాయంభువుండు రుచికి ♦ నంత నిచ్చెఁ
గూర్మి నలరుచున్న♦కూఁతు నాకూతిని, వారివలన సృష్టి ♦ వఱలె జగతి. 256
క. దాని క్రమం బెఱిఁగించెద, మానిని యాకూతియందు ♦ మానసతనయుం
డై నెగడురుచికి మిథునము, జ్ఞానధనం బగుచుఁ బుట్టె♦ శతధృతి యలరన్. 257
సీ. యజ్ఞదక్షిణ లన ♦ ననువొందుదురు వార లాయజ్ఞపూరుషుఁ ♦ డతివ యైన
దక్షిణయందు ద్వా♦దశపుత్త్రులను గాంచె యమసంజ్ఞనొంది ర♦య్యాత్మభవులు
యజ్ఞపూరుషునిదా ♦ యమమున కాత్మజు లౌట వారలు యమా♦ఖ్యను జెలంగి
యజితులు శుక్రులం ♦ చనుగణంబులు నయి దేవత లనెడుస్తు♦తిని బొదలుచుఁ
తే. బ్రబలి రంతట దక్షుండు ♦ భార్యయందుఁ
గాంచె నిరువదినల్వురఁ ♦ గన్యకలను
లోకమాతలఁ బంకజ♦లోచనలను
మద్గుణైశ్వర్యమహితల ♦ సాధుమతుల. 258
ఉ. అందఱు యోగపత్నులయి ♦ హారిమహాగుణభూషితాంగులై
యందఱు యోగమాత లయి ♦ యందఱు సర్వజగత్ప్రసూతలై
యందఱు బ్రహ్మవాదినులు ♦ ఖ్యాతయశఃకుసుమాభిభూషితల్
సుందరు లౌచు నిన్నమిత ♦ శోభిలువారలు కన్యకామణుల్. 259
సీ. పుష్టి మేధలు ధృతి♦తుష్టిలక్ష్ములు శ్రద్ధ బుద్ధి క్రియలు లజ్జ♦సిద్ధి శాంతి
వనుకీర్తు లనుచుఁ బే♦ర్వడినకన్యకలను బదుముగ్గురను దన♦మది చెలంగ
దాక్షాయణు లనంగఁ ♦ దనరువారి వరించె ధర్ముండు వీరలె ♦ ద్వారభూత
లైరి స్వాయంభువుం ♦ డారసి చేయునాసర్గంబునకు వాసి♦సమత నొప్పి

తే. జ్యేష్ఠసోదరు లయి గుణ♦జ్యేష్ఠ లగుచు, నలరుపుత్త్రికలను దక్షుఁ♦డంత నిచ్చె
సృష్టికర్త లనం జను♦శివముఖులకు, నెఱుఁగఁ జెప్పెద విను మింక♦హితముదనర.

చ. సతి యనుకోమలాంగి నిడె♦శంభునకున్ భృగుమౌని కిచ్చె న
న్మతిఁ దగుఖ్యాతియన్ తరుణి♦మానితచిత్తను బ్రీతి నిచ్చె శీ
లత యలరార నొప్పుదువు♦లస్త్యున కంగిరసుండునాఁగ సం
స్తుతమతియౌ మునీంద్రునకు♦సూనృతవాక్య నొసంగెఁ దా స్మృతిన్. 261

ఆ. మఱియు నమ్మరీచి♦మౌనికి సంభూతిఁ, బులహమునికి క్షమను♦లలిఁ జెలంగు
నత్త్రిముని కొసంగె♦ననసూయ సన్నతి, నిచ్చెఁ గ్రతుమహర్షి♦కింపుమీఱ. 262

వ. వసిష్ఠున కూర్జాదేవిని, హుతవహునకు స్వాహాదేవిని, పితృదేవతలకు స్వధాంబను పత్నులఁ గా నొసంగె. ఈసాధ్వీమణు లెల్ల సంతానయుక్తలై ప్రళయం బగువఱకు శాశ్వతంబుగ నుందు రింక వీరియపత్యంబుల తెఱం గెఱింగించెద. 263

సీ. శ్రద్ధకుఁ గాముండు♦సంతానమయ్యె దర్పాఖ్యుఁడు లక్ష్మికి♦నాత్మజుండు
ధృతికిని నియముండు♦హితమతియౌతుష్టి కయ్యె సంతోషాఖ్యుఁ♦డాత్మభవుఁడు
పుష్టికి లాభుండు♦పుత్త్రిండు మేధకు శ్రుతుఁడు క్రియాదేవి♦సూనులైరి
దమశముల్ బోధాఖ్య♦తనయుండు మఱియప్రమాదుండునను వీరు♦మహితయశులు

ఆ. బుద్ధిపుత్త్రి లగుచుఁ♦బొలిచిరి; లజ్జకు, వినయుఁ డయ్యె, వసువు♦తనయవర్యుఁ
డయ్యె నతఁడచూవె♦వ్యవసాయనాముండు, క్షేముఁడయ్యె శాంతి♦కిని సుతుండు.

వ. సిద్ధివలన సుఖంబును, గీర్తివలన యశంబును సంభవిల్లె. ఈసంతానంబులు ధర్మసూను లనఁబడు. కామునకు సిద్ధి యనుదేవియందు హర్షాహ్వయుండు తనూజుఁ డుద్భవిల్లె. ఈయది సుఖోదర్కం బగుసర్గంబు సాత్త్వికం బనియుఁ జెప్పంబడు. అధర్మంబువలన హింసానికృత్యనృతంబులు గలిగె. అందు నికృతివలన భయంబును నన్నృతంబువలన నరకంబును గలిగె. ఈభయనరకంబులవలన మాయావేదన లుద్భవించె. భయంబునుగూడి మాయ, భూతాపహారకం బగుమృత్యువును గల్గించె. రౌరవనరకంబుతోఁ గూడి వేదనదుఃఖంబును బుట్టించె మఱియును. 265

క. వ్యాధిజరాశోకంబులుఁ, గ్రోధాసూయలును మృత్యు♦యాతనాన్యమునన్
బాధాకరములు మఱిపా, పాధారము లగుచుఁ బుట్టె♦యంతట నెగడెన్. 266

తే. మృత్యుముఖగహ్వరమున జ♦న్మించినట్టి
వ్యాధిముఖము లధర్మల♦క్ష్యములు సుమ్మి

యవ్వియన్నియు శాశ్వత ♦ మైనవానిఁ
బోలి వెలుఁగొందె నని రిట్లు ♦ మునులు కడఁగి. 267

క. తామసమై తగునర్గం, బీమాడ్కి నెసంగ ధర్మ ♦ మెల్ల నొదుగఁగాఁ
బ్రేమ శతానందుం డపు, డామహితుని శివునిఁ జూచి ♦ యనియె హితముగాన్.

చ. ఘనధిషణా! జగత్సృజన ♦ కార్యముగాదె తలంప నింకనీ
వనితరశక్తిధుర్యుఁడవ ♦ యయ్యును ఘానము దాల్చి యుంట యే
మని యిటుసృష్టిచేయుటకు ♦ నంతట నూల్కొనఁ జేయ నీశుఁడున్
వనజభవేష్టసిద్ధికయి ♦ భార్యఁ దలంచె సతిం బ్రియంబునన్. 269

ఉ. హీనులు గాక విస్తృతిని ♦ హెచ్చుగ లేక కనంగ నందమా
మానము గల్గి స్వోపమత ♦ మైఁ జెలువారుచు నున్నవారలన్
మానసపుత్త్రులన్ గుజన ♦ మారకుఁ డా శితకంధరుండు నం
తానములన్ సృజించె ధృత ♦ ధైర్యులఁ బావనచిత్తవృత్తులన్. 270

తే. ధరసహస్రసహస్రముల్ ♦ పరమశాంత, చిత్తులై నీలకంధరు ♦ చిత్తజు లయి
రూపతేజోబలంబుల ♦ రుద్రుసమత,నొంది ప్రఖ్యాతి నొందిరి ♦ యురుతపముల.

సీ. పింగళతనులు ని ♦ షంగయుక్తులు నీలలోహితుల్ విశిఖులు ♦ సాహసికులు
హీనకేశులు మఱి ♦ దృష్టిఘ్నులుఁ గపాలసహితులు రూపవి ♦ శాలురు గత
రూపులు మఱి మహా ♦ రూపులు విశ్వరూపులు రథినులు వర్మి ♦ణులు ధనుష్క
లతులవరూథిను ♦ లంతరిక్షస్వర్గభూతలవాసులు ♦ భూరిబలులు

ఆ. శతసహస్రబాహు ♦ సంయుక్తులును స్థూల, శీర్షు లష్టదంష్ట్రి ♦ చిత్రముఖులు
ద్విరసనులును మఱియుఁ ♦ ద్రిణయనులును బిశి,తాదులన్న దులును ♦ నాజ్యపులును.

సీ. సోమపుల్ శితికంఠ ♦ శోభితు లుగ్రకాయులు క్రోధపావక ♦ యుతులు ధన్వి
నులు తనుత్రాణయు ♦ తులును ధావంతులు స్థిరవసతులు మహా ♦ తేజసులును
ధ్యానార్చనాదినం ♦ తతరుద్రసేవానమాయుక్తులును భక్త ♦ హార్షదులును
బుద్ధులు సబలులు ♦ బుద్ధతరులు విభాసితదేహులును బ్రహ్మ ♦ వితతమహిమ

తే. నెఱఁగియున్నట్టివారును ♦ దృష్టిపథము
నందుఁ బడకయె యొంటిగ ♦ నరుగఁజాలు
వారు నీలగళులు భూమి ♦ వర్తిలంగ
నిచ్చగలవారు యోగులు ♦ హితహృదయులు. 173

వ. మఱియును బ్రహ్మాదర్శకులును, సహస్రాక్షులును సగుసురోత్తములను గొందఱఁ

పుట్టించె. అంత బ్రహ్మ నీలకంఠుని సృష్టివైచిత్ర్యంబును గాంచి యాదరం
బొప్ప నిట్లనియె. 274

చ. అనఘ ! సదాశివా ! యిటుల ♦ యందఱ సృష్టి యొనర్పఁ బూనితే
కనుఁగొన విస్మయం బిది య♦ఖండితశక్తివి నీవ యోట స
జ్జనులను దత్సమానుల వి♦శాలభుజాబలశాలురన్ సృజిం
చిన భవదీయసైన్యము ♦ చిత్రతరంబుగఁ దోఁచె నామదిన్. 275

క. తనతో నెల్లవిధంబులఁ, గనుఁగొనఁ దుల్యు లగువారిఁ ♦ గాని యధికులై
తనరారువారినే యిం, చినశక్తి సృజింప మేలు ♦ చేకూర దిలన్. 276

ఉ. కావున వేఱురీతిని జ♦గంబు ప్రకాశము చేయువారలం
బావనరూపశీలవిభ♦వప్రతిభాసురులన్ సృజింపు మీ
వీవిధి సృష్టి చేయ గత♦మృత్యువు లౌట సమస్తకర్మముల్
వావిరి చేయఁబూన రిఁక ♦ భర్గ ! సృజింపుమ యట్టివారలన్. 277

క. గతకర్ములుఁ గాకుండఁగ, జతనము మీఱంగ మృత్యు♦సంయుక్తుల ని
ర్మితి సేయు మనుచు వేఁడిన, శతధృతిఁ గని యనియె బాల♦శశిధరుఁ డలుకన్.

చ. సరసిజసూతి ! నీవచన♦జాలము రీతి నొనర్పఁ గాదు ని
ర్జరు లయి వీరు పొల్తురు; ప్ర♦జాతతి నీవ సృజింపు మిష్టమే
నరుదుగ మృత్యుసంయుతు ల♦నామయబాధితులన్ సమస్తక
ర్మరతుల నీదుశక్తి యిల ♦ రాజిలునట్లుగ నేర్పు మీఱఁగన్. 279

క. నీమనసున కేసర్గం, బామోదము నింపు దాని ♦ నతిగురుశక్త్యు
ద్దామత నొనరింపుము నా, కేమియు మదిఁ గొఱఁత లేక♦యే యుండుఁ జుమీ.

క. వీరు మదాశీస్సంయుతి, చే రుద్రులు నాఁగఁ బరఁగి ♦ స్థిరబాహుబలో
దారులు విదితయశస్కులు, నై రహి వర్ధిల్లువార ♦ లనుపమశక్తిన్. 281

మ. శతరుద్రంబున వర్ణితాఖ్యు లగుచున్ ♦ జన్నంబులన్ భాగ మం
చితరీతిన్ గ్రహియించుచున్ ధర దివిన్ ♦ స్వేచ్ఛన్ దివౌకస్సమా
యుతిఁ గ్రీడించుచు నుండువారు మఱి య♦త్యుత్సాహ మేపార నే
భీతియుం దద్దము లేక సంచరణముం ♦ జేయంగ నేర్తు ర్గడున్. 282

తే. సకలమన్వంతరములందు♦ఛందజు లగు, దేవతలతోడఁ గ్రతువులఁ ♦ దృప్తిమీఱ
భాగములఁ గొంచుఁ బ్రళయంబు♦వఱకు నుండు, వారు భూతహితంబును♦గోరువారు.

చ. అని వచియించు శంకరుని ♦ యాశయ మెల్ల నెఱింగి పద్మజుం
డనియె మహాత్మ ! నీయభిమ♦తార్థము సిద్ధిని బొందుఁగాక మీ

యనుమతి మృత్యుసంగతిని ♦ నందు ప్రజాతతి సృష్టిచేసెదం
గనుఁగొనుఁడంచుఁ దత్ప్రజల ♦ త్ప్రాఙ్మలి వర్ధిలఁజేసెఁ జెక్కులన్. 284

తే. ఊర్ధ్వరేతస్కుఁడై శంభుఁ ♦ డొప్ప నంత
నుండి ప్రళయంబువఱకు నా♦యుద్యమంబు
మాని స్వధ్యానమహితుఁడై ♦ మహిమ వెలయ
నిర్వికారసమాధ్యైక♦నిష్ఠఁ బూని. 285

క. అతఁడు స్థితోఽహ మ్మని శత, ధృతితో నన స్థాణు వనఁగ ♦ నిలఁ బరఁగె మహా
మతి యాతఁడు గావున నం, నృతికార్యము మాని యోగ♦సిద్ధి నలరెఁ దాన్. 286

సీ. జ్ఞానతపస్సులు ♦ సత్యధర్మైశ్వర్యములు నట్లె యాత్మసం♦బోధ భూరి
వైరాగ్యము లివి యా♦పరమేశ్వరునియందు సహజంబులౌ మఱి ♦ సర్వదేవ
మునిరాక్షసుల తేజ♦ముల మించు తేజ మమరియుంటచేత ను♦మాధవుండు
తా మహాదేవుఁడన్ ♦ నామముఁ బడసె నైశ్వర్యమ్మునన్ దేవ♦సమితి బలము

ఆ. చే మహాసురులను ♦ సిద్ధవిజ్ఞానంబు
చేత సర్వమునుల ♦ భూతములను
యోగబలముచేత ♦ బాగుగ మించుట
నతనికాఖ్యయట్టు ♦ లమరె నఁట్రు. 287

క. సురవర్యనమస్కృతుఁడై, పరమేశ్వరుఁ డగుచుసృష్టి♦వైభవమునకై
గురుమతుల జ్ఞానధనులను, బరఁగంగాఁ జేసి సృష్టి♦భార మ్మిడిగెన్. 288

శివునియష్టమూర్తులు

—— మహాదేవుని యైశ్వర్య వర్ణనము. ——

క. అని చెప్పిన సత్కథకుని, గనుఁగొని సంతోష మలరఁ ♦ గా మునివర్యుం
డనియె గతకల్పవార్తల, వినిపించితి వేము వాని ♦ వింటిమి వేడ్కన్. 289

సీ. ప్రస్తుతకాలక♦ల్పంబున నమ్మహాదేవుండు సాధకుల్ ♦ పావను లగు
మునులతో నవతరిం♦చినగాథఁ దెల్పుమా యని వేఁడ సూతుఁ డి♦ట్లనియెఁ బ్రీతి
నాదిసర్గోత్పత్తి♦యంతయుఁ జెప్పితి నింకఁ దెల్పుదు వినుఁ ♦ డిప్పటి దగు
శంకరునవతార♦సరణిఁ దన్నామాళి యని వ్యాసునకు మ్రొక్కి ♦ మునివరేణ్య

తే. పుత్త్రుఁ గన నాత్మతుల్యునిఁ ♦ బుణ్యతముని
నీలలోహితుఁ డగుచుఁ ద్రి♦శూలి యంక
భాగసీమను వెలువడి ♦ బాహులేయుఁ
డట్టె గళమెత్తి యేడ్చె న♦మ్మహాకల్పనమున. 290

చ. ఘనభుజశక్తితేజము జగంబులఁ గాల్చెడు నేమొ యంచు భీ
తిని దివిజేశ్వరుల్ గనెడుతీరున నేడ్చిన నక్కుమారకుం
గని కరుణం బితామహుఁడు గాదిలి బాలక! యేడ్ప దేల నా
విని తొలిపేరు పెట్టు సురవిందజనీ! యన సుప్రసన్నుఁడై. 291

ఉ. బాలక! రుద్రనామమున భాసిలు మింతట నుండి నా; సుతుం
డోలి ద్వితీయవారము సముద్ధతి నేడ్చెఁ గుమార! క్రమ్మఱన్
బాలిశుభంగి నేడ్చెదవు బాపురె! కారణ మేమి యన్న నో
హేలిక యింక నొక్కటి సమీహితనామ మొసంగవే యనన్. 292

చ. విని భవుఁ డంచుఁ బిల్వఁబడి వృథ్వి యెసంగెద వంచుఁ బల్కఁ; నా
ఘనమతి యేడ్చెఁ గ్రమ్మఱ నిశామరవంబు దగంగఁ బద్మజుం
డనునయ మొప్ప నిట్లనియె నర్భక! యేడ్చెద వేల యీగతిన్
గనుఁగొనఁ జోద్య మయ్యె వినఁ గావలయుం దగఁజెప్పుమా యనన్. 293

ఉ. అర్భకుఁ డిట్లు పల్కె వనజాసన మూఁడవపే రొసంగుమీ
దుర్భర మయ్యెఁ గోర్కి యనఁ దోరపువేడుక శర్వుఁ డంద్రు నిన్
నిర్భయరీతి వర్తిలు మనింద్యచరిత్ర యటన్న హేమన
ద్గర్భుని గాంచి యేడ్చెఁ గడకన్ వినునాతఁడు చింత దాల్పఁగన్. 294

తే. బాలకా! యివ్విధంబున నేల యేడ్వఁ
గారణం బన్న నాల్గవపేరు నాకు
వేగ కరుణింపవే మహాభాగ యనిన
బాల! యీశానుఁ డన నిలఁ బరఁగు మనిన. 295

క. సరసిజజువాక్కు వినియున్, మరలన్ దుఃఖంప నక్కుమారకుఁ గని యే
మిర! యేడ్వఁ బూని తింకను, గరుణించితి వేఁడు మింకఁ గాంక్షిత మన్నన్. 296

క. పే రొసఁగు మైదవదినా, గారవమునఁ బశుపతి యనఁ గాఁ బరఁగుదు వీ
ధారణి ననఁగా నేడ్చెను, నీరజగర్భుండు చూచి నెనరు వహింపన్. 297

క. వనజభవుం డను శాబక!, కనుఁగవలను నీరు గాఱఁగా నేడ్చెద వే
మన నాఱవపే రిమ్మిఁక, ననిన్ భీమాఖ్య నీకు నమరున్ భువిలోన్. 298

క. అన విని క్రమ్మఱ దుఃఖించినఁ జూచి కుమార! యేమి చెప్పుము దానిన్
వినియెద నా నేడవయా, ఖ్యను దయచే నిమ్ము నా కటన్నం బ్రీతిన్. 299

ఆ. ఉగ్రుఁ డనఁగ నెగడు మూర్విపై నన విని, మరల నేడ్చె నక్కుమారుఁ డేరి
యేడు పుడుగు మింక నేమిగోరిన నిత్తుఁ, దండ్రి! తెలుపవయ్య! దాని నాకు.

ఉ. నా విని యష్టమం బయిన ♦ నామ మొసంగుము నా కనఁగ మహా
దేవుఁ డనంగ నొప్పుగను ♦ దివ్యమహాఖ్యను వే గ్రహింపు నాఁ
బావననామసంతతిని ♦ బ్రహ్మ వచించినదానిఁ బొంది య
య్యా! వచియింపు పీని కను ♦ వై తగునట్టిస్థలంబులం గృపన్. 301

చ. అని తను వేఁడ నాయధిపు ♦ నానతి నొదలఁ బూని స్వీయమా
తనువుననుండి వేవిడిచెఁ ♦ ద త్తదనూనకళేబరంబులన్
వినుము తదాఖ్య లర్కజల♦పృథ్వులు వాయ్వనలాంతరిక్షముల్
ఘనమతి సోమయాజియును ♦ గంజవిరోధియు నాఁ గ్రమంబునన్. 302

క. మునివర్య! యీతనూతతి, ఘనపూజాధ్యానముఖాల♦కందము సుమ్మీ
తనరు ననమానరీతిని, వనజజుఁ డి ట్లనియె నవుడు ♦ బాలునితోడన్. 303

క. మును నేఁ జెప్పిన యవ్విధ,ముస రూపాష్టకము నిప్డు ♦ పుట్టించితి నం
దును మొదటిది రుద్రాహ్వయ, తను వగు సూర్యుండు దానిఁ♦దాల్చెం గడఁకన్.

చ. అనుటయు రుద్ర తేజ మపు ♦ డక్షులకుఁ గనుపట్టి వేగ సూ
ర్యుని ఘనమండలాంతరము ♦ నొందెఁ దదాదిగ రుద్రుఁ డయ్యె న
వ్వనరుహమిత్రుఁ డ ట్లగుటఁ ♦ బద్మసఖా స్తమయోదయంబులం
గనుఁగొనరాదు పట్టుదలఁ ♦ గాంచినఁ గష్టము ప్రా ప్త మయ్యెడిన్. 305

ఆ. జీవితంబుఁ గోరు ♦ జీవుండు సూర్యునిఁ
గాంచఁ గోరరాదు ♦ కమలహితుఁడు
మరల మరలఁ బుట్టు ♦ మఱి మఱి నిలుచును
గాన నతని జూడఁ ♦ గల్గుఁ జేటు. 306

సీ. తగ నతీతానాగ♦తములందు రుద్రు నాప్యాయితుఁ జేయుదు ♦ రవనిసురులు
సంధ్యాద్వయంబున ♦ సరగ నుపాసించి సామఋగ్యజువుల ♦ నేమ మలర [వలె
నుదయించుమార్తండుఁ♦డొందు ఋక్కునుయజస్సునుదగమధ్యాహ్న♦మునసటు
నపరాహ్ణమున సామ♦మందుఁ బ్రవేశించుఁ గావున రుద్రునిఁ♦ గమలమిత్రుఁ

ఆ. గా నెఱుంగవలయుఁ ♦ గాలద్వయంబున
మూత్రమును బురీష♦మును దదభిము
ఖంబుగను విడుచుట ♦ కానికార్య మ్మిట్లు
చేయకుండు ద్విజులఁ ♦ జెలఁగి కాచు. 307

చ. శతధృతి వెండియుం బలుకు ♦ శాబక రెండవనామధేయ మీ
గతి భవుఁ డంచుఁ బెట్టితిని ♦ గాడె జలంబుల తచ్ఛరీరనం

భృతిఁ గనఁజాలు నన్న తటి ♦ వేగ తదంగలసద్ద్రవంబు ని
ర్గత మయి చేరె నీరములఁ ♦ గావున వారి భవస్వరూపమా. 308

ఉ. ఎవ్వనినుండి భూతగణ♦మెల్ల జనించునొ యించువేడ్కఁ జే
నెవ్వనిఁ జిత్తనీమ వసి♦యించెడివానిగ నెంచుచుందురో
యెవ్వని సర్వకాలము మ♦హేశ్వరుగాఁ దలపోయుచుందురో
యవ్వపుభక్తి; నాతఁడె స♦మస్తవిదుండు భవుండు నీశుఁడున్. 309

క. కావున భవరూపములై, పావనములు నగుచు వెలయు ♦ పయసులలోనన్
ఏపమ్ముగ మూత్రాదుల, నేవిధమున విడువఁదగునె ♦ యెఱుఁగం దగదే. 310

చ. మనుజుఁ డెవండు గాని మతి♦మంతుఁడె యైన జలంబులోన ను
మ్మిని బడనీయరాదు తమి♦మించ రతిక్రియ సల్పరాదు స్త్రీ
తిని జని వస్త్రముల్ విడిచి ♦ తెంపున స్నానము చేయరాదు పా
వన మని భక్తి నంజలులు ♦ వారక సల్పుట గార్య మేరికిన్. 311

వ. జలరూపంబు మేధ్యామేధ్యభేదంబున ద్వివిధంబు. వివర్ణరసగంధాఢ్యంబులు నల్పంబులు నగుజలంబులు విడువఁదగియుండు. జలమ్ముల కుత్పత్తిస్థానంబు సముద్రంబు గావున దాని నవి కామించుచుండు. కావున జలంబులు సాగరంబునకుం బోవుచుండ నిరోధింపఁజనదు. పైఁజెప్పినవిధంబున నెవండు మూత్రాదుల విడుచు నతని భవుండు హింసించు నని పలికి పితామహుండు వెండియు ని ట్లనియె. 312

క. హర! నీమూఁడవ నామము, పర్శుగును శర్వుం డనంగ ♦ వసుమతి యోఁ ద
ద్వరనామరూప మన నా, నరసీరుహ భవునివాక్య ♦ నరణిం బెలుచన్. 313

చ. తనువున నొప్పు నస్థిరము ♦ తజ్జ్ఞులచేఁ దగు నస్థిరూపతం
గనఁ దగు నంచుఁ బల్కఁబడుఁ ♦ గావున నద్దియె భూమిఁ జేరెఁ గా
వునఁ బలుకంబడం దగును ♦ భూమియె శర్వుఁ డనంగ నట్టిదా
టనె విడువంగరా దిలఁ గ♦డంకను మూత్రపురీషముల్ దగన్. 314

చ. తరువులనీడ మార్గమున ♦ దైవతగేహముచెంతఁ దోఁటలన్
గరువమునన్ మలాదులను ♦ గాదు విసర్జనమొప్పఁ జేయ; నే
నరుఁ డటుచేయు నామనుజు ♦ నాకవిభుం డడఁగించు నచ్చటే
శిరమును వంచి భూమిఁ దృణ♦చిత్రితమై తగున ట్లొనర్చుచున్. 315

క. మానము దాల్చి మలాదులఁ, దా నియమము మీఱి విడువ ♦ దర్పకహరుఁ డ
మ్మానవుఁ గాచును జంపక, కానం దెలియంగవలయుఁ ♦ గా శీలంబున్. 316

చ. అని మఱలన్ వచించు వినయమ్మయ్యె కుమారక తుర్యనామము
క్తిని దనరారు నీకగుని కేశన మాయనిలుం డటన్న నా
తని తనుసీమ నైదగు విధంబుల నుండెడు వాయు వంతటం
జని కలిసెన్ మరుత్తు నటు శంకరుప్రాణసమీరయోగతన్. 317

క. అనిలుం డీశానాహ్వయ, మునఁ బరఁగుం గాన నెపుడు భూరిగతిన్ వీ
చునొ యపుడు నింద చేయం, గను దోషమునుమ్ము; యజ్ఞకార్యములందున్. 318

క. మారుతవిభుఁ బొగడుదు రా,వీరుని నుతి సేయునాను వృత్తుల నెంతో
గారవమునఁ గాపాడు ను,దారమతిన్ శంకరుండు దయ చెలువారన్. 319

క. అని మఱియుఁ గంజనాభుని, తనయుండు కుమారుఁ జూచి తత్పరమతియై
వినుము కుమారక ! పశుపతి, యను పేరగుఁ బంచమం బఘాత్యయకరమై. 320

క. జ్వలనుఁడు దానికి నాశ్రయ,ము లలిన్ నానుష్ణచిహ్నముగఁ దనుగతవా
విలసిత తేజ మ్మగ్నిని, గలిసెన్ శిఖఁ బశుపతి యనఁ గారణ మిదియే. 321

మ. అనలుండోఁ బశునాథుఁ డట్టు లయి తా హా ర్వోందుటం బట్టి యే
మనుజుం డగ్ని నమేధ్యవస్తువుల భస్మప్రక్రియార్థంబు వై
చునొ యాతం డఘయుక్తుఁడో; మఱియు నాశుక్రాధికజ్వాలలం
దనపాదంబులు గాఁచు టొప్పదనలున్ దాఁటంగ రా దెమ్మెయిన్. 322

తే. క్రిందఁ బడవేయఁగా రాదు కీలి నిట్లు
చేయుమానవు దహియించు శీతకిరణ
ధారి యని నీలలోహితు గారవమునఁ
గాంచి చతురాననుఁడు వల్కెఁ గమ్రరీతి. 323

క. భీముం డన నాఱవ దగు, నామమ్మును నీకుఁ బెట్టినాఁడఁ గదా మున్
వ్యోమము తత్తను వనుచుఁ బి,తామహుఁ డివ్విధిని బలుకఁ దత్క్షణమాత్రన్.

క. హారతనుగతమై వరమై, పరఁగెడు సుషిరంబు చేరెఁ బరుగిడి చని యం
బరమును గావున భీముని, వరదేహము వ్యోమ మగుచు భాసిల్లుఁ దగన్. 325

మ. సురమార్గంబు హరాంగ మాటను మనుష్యుం డెవ్వఁడైనన్ దిగం
బరుఁడై మూత్రపురీషముల్ వదలు టంభఃపానమున్ భోజనం
బు లలిం జేయక యుండఁగావలయు నిప్పోల్కిం దగం జేయునా
నరు హింసింపక కాచు భీముఁ డటుగాన్ క్షేమముల్ శీలముల్. 326

మ. అనుచుఁ ధాత మహేశుఁ గాంచి తగ నె◆య్యం బొప్పఁగాఁ బల్కె నే
మని నేనష్టమనామధేయము మహా◆ర్హం బుగ్రుఁడన్ ఖ్యాతిఁ గాం
చినదానిన్ వచియించినాఁడనొ మహా◆చిత్రంబు విప్రుండ యాఁ
దను వద్దానికి దీక్షితుం డగుచు నా◆ధాత్రీసురుం డొప్పెడున్. 327

క. జలజభవుం డీవిధముగఁ, బలికినయంతన మహేశు ◆ వరచైతన్యం
బు లలితరీతిన్ దీక్షితుఁ, గలిసెన్ జని చూచువిధికిఁ ◆ గడుఁజిత్రమునన్. 328

సీ. దీక్షితుం డగుభూమి◆దివిజుఁ డుగ్రుం డని పిలువంగఁబడుఁ గాన ◆ గలుషబుద్ధి
నెవ్వఁడేనియు మది ◆ నెన్నక యశ్లీలములు పల్కి దూషింపఁ ◆ జోవు సుకృత
మాతని నుగ్రుండు ◆ హతచిరాయువుఁ జేయునని బ్రహ్మమఱియు న◆య్యనఘుఁజూచి
యష్టమనామధే◆యం బగుఁ గా మహాదేవుండు నాదాని ◆ కా విధుండు
తే. తను వటం చిట్లుగాఁ బ్రేమ ◆ ధాత చెప్పి
నంత నంకల్పకం బయి ◆ యలరు నతని
మనము చేరెను గాన హి◆మకరు నంతఁ
జంద్రుఁ డొప్పు మహాదేవ◆సంజ్ఞఁ బూని. 329

క. అమవసయం దెవ్వండే, హిమకరరూపంబు లగుచు ◆ నెన్నంబడు గు
ల్మములం దరువుల నోషధి, సమూహములఁ ద్రుంపరాదు ◆ శరువుఁ డలుగుటన్.

క. తారేశ మహాదేవుల, కారయ భేదంబు లేమి ◆ నతని తనువులై
ధారణిఁ దగు గుల్మాదుల, నేరీతిం ద్రుంపవచ్చు? ◆ హితము నెఱిఁగినన్. 331

క. మనుజుం డెవఁడైనను బర్వనికరమం దతని తనుత ◆ భాసిల్లెడు వా
నిని ద్రుంపకుంట శ్రేయము, చనునే శంకరునిఁ ద్రుంప ◆ సమకట్టంగన్. 332

మ. మనుజవ్రాతములం బవల్ మనుచు స◆న్మానంబునన్ భాస్కరుం
డనుకంపన్ హిమరశ్మి పెంచు నిశ ని ◆ ట్లన్యోన్యమున్ సాయమై
జనులం బ్రోచుట వారికృత్య మిటు చం◆చద్దీక్షితానక్షులై
ఘనులై పొల్చుదివాకరేందువులవౌ ◆ గాథల్ వినం బుణ్యుఁడౌ. 333

క. నెల కొకపరి భాస్కరుఁడును, జలజారియు నేకరాశి ◆ సమసూత్రమునం
గలియుదురు గాన నప్పుడు, కలుషహమౌ వారివ్రాజ ◆ కలుముల నొసఁగున్. 334

క. జగమిది రుద్రావిష్టం, బగుఁ దనువుల నామసమితి ◆ నతఁ డొక్కండ
త్యగణిత మహిమను దిరుగున్, ఖగపతి రుద్రుండె భేద◆కలనము లేమిన్. 335

తరలవృ. జలజబాంధవుఁ గాంతియుక్తిఁ బ్ర◆జాతతుల్ గనుఁగొందు రా

జలజమిత్త్రుఁడ రుద్రుఁ డౌను వి◆శాలకాంతులచే సరి
త్సలిలముం గడుఁ బీల్చుచుండును ◆ సారవొల్ల హరించు ని
ర్మలకృపామతి యోటు నాతఁడు ◆ రాజిలెఁ హరరూపుఁడై. 336

క. ఏతనువున రవియుఁ బ్రజా, వ్రాతంబుల స్థిరతరాత్మ◆భవ్య ద్యుతిచే
నాతతముగ ధరియించునొ, యాతనువే పార్థివి యన◆నను బొందుఁ గడున్. 337

శా. భూతాంగంబులఁ బ్రాణవృత్తుల నము◆ద్భూతస్ఫురచ్ఛక్తిసం
స్ఫీతంబై నివసించు నేవపువు సం◆సిద్ధంబు నీశాని నా
ఖ్యాతంబై పవనాత్మకం బగుఁ జుమీ ◆ యారూపమే సర్వదా
భూతాధారముఁ బంచదేహములలో ◆ ముఖ్యంబు నాఁ జూడఁగన్. 338

క. పీతాశితములనెల్లను, భూతంబులజఠరసీమఁ ◆ బొలుచుచు జీర్ణం
బై తనరఁ జేయు నెద్దది, యే తలఁపఁగఁ బాశుపతి య◆దే శుచిమయమున్.

సీ. అంతర్గతము లయి ◆ యలరు నేసుషిరముల్ వాయువు తిరుగుట◆కై యమర్పఁ
బడియె నావపువె గా ◆ వాయుదైవతమును భీమాహ్వయంబు నీ◆విధము మీఱ
బ్రహ్మవాదులస్థితిఁ ◆ బరఁగునెయ్యది యది యుగ్రాత్మక యనఁగ ◆ నొప్పుమఱియు
సంకల్పమయముగఁ ◆ జను నేతనువుచంద్రమయియయి పొల్చును◆మఱియు వినుఁడు

తే. నవనవోద్భవ మయి పిత్రు◆నాథపీత, మయి మహాదేవరూపాన ◆ నలరు నదియె
చంద్రరూపానఁ బొలుపారుఁ జంద్రుఁ డిట్లు, లష్టమం బగునామంబు◆నంది వెలసె.

సీ. ప్రథమదేహం బిలఁ ◆ బరఁగు రౌద్ర మనంగఁ బత్ని సువర్చలా◆హ్వాను వెలంగు
దానికిఁ బుత్త్రుఁడై ◆ తనరు శనైశ్చరుం డటమీఁద ద్వైతీయ ◆ మైనదేహ
మునకు భవాహ్వయం◆బు విహితమై తగు దానికిఁ బత్నిగా ◆ ధాత్రి పుత్త్రుఁ
డుశనుండు; తార్తీయ ◆ మొప్పు శర్వని దేహ మద్దానికి వికేశి ◆ యనెడుపత్ని

తే. పుత్త్రుఁ డంగారకుం డనఁ ◆ బొలుచు; నాల్గ
వ దగునీశాననామాన ◆ వఱలు సంగ
మునకుఁ బత్ని శివానామ◆మునఁ జెలంగు
దాని సుతుఁడు మనోజవుం ◆ డౌను మఱియు. 341

వ. అవిజ్ఞాతి యనుపుత్త్రుండు నిట్లిరువురు పుత్త్రులైరి. పశుపతినామంబున కగ్ని శరీరం బద్దానికి భార్య స్వాహా యనం బరఁగు. దానికిం గుమారుండు స్కందుఁ డయ్యె. భీమాహ్వయంబు షష్ఠం బద్దానికి శరీరం బాకాశంబు. దిక్కులు పత్నులు. స్వర్గం బపత్యంబు. సప్తమం బుగ్రాహ్వయం బద్దాని కంగంబు సోమయాజి.

అతనికి దీక్షాదేవి పత్ని. సంతానంబు పుత్త్రులు. ఎనిమిదవపేరు మహాదేవుం డనం జెల్లె. దానికిం జంద్రుండు కళేబరంబు. భార్య రోహిణీదేవి. పుత్త్రుండు బుధుండు. ఇట్లు నామాష్టకంబు వర్ణింపఁబడియె. ప్రతినామంబును దద్దేహజాలంబును వంద్యంబు. కావున సూర్యజలభూవాయ్వగ్న్యాకాశదీక్షితశశాంకులు తత్తన్నామపూర్వకంబుగా నమస్కరింపఁ దగినవా రిట్లు మహాదేవుని నామదేహంబుల సేవం జేయుంగు నాతండు ప్రజావంతుం డగు. మఱియు నీశ్వరసాన్నిధ్యంబు నొందు. మహర్షిశిఖామణీ, యిట్లు భీముని మాహాత్మ్యంబు ససాకల్యంబుగ నెఱింగించితి. మనకు శుభంబు గలుగు. మఱియు సకలజంతువులకును సకలసౌఖ్యంబులు గలుగుఁగాత మని పలికి సూతుం డిట్లు మహాదేవునిచరిత్రంబు వర్ణింపఁబడియె నింక భృగుచరితంబు విను మని యిట్లనియె. 342

——— భృగ్వాది ఋషిచరిత్రము. ———

చ. మునివరుఁడౌ భృగుం డనఁగఁ ♦ బూర్వ మొకండు చెలంగు ఖ్యాతి నాఁ
డనయముఁ బ్రాణిసంతతికిఁ ♦ దప్పక మేలును గీడు నిచ్చు న
త్తనయులు నైరి ధాతయు వి♦ధాతయు వారలలోనఁ బెద్దదా
వనిత రమాఖ్య లోకమున ♦ వర్ణితరూపవిలాసయై తగెన్. 343

శా. శ్రీనారాయణమూర్తి లోకజనకున్ ♦ సేవించుభక్తాళికిన్
నానారూప ఫలంబు లిచ్చు నజునిన్ ♦ నాకేశపూజ్యాంఘ్రి "లో
కే నారాయణ ఏవ వశ్య" యను సత్కీర్తిన్ శ్రుతుల్ పేర్కొనం
గా నా దేవునిఁ బొందెఁ గోర్కు లలరం ♦ గా లక్ష్మియున్ వేడుకన్. 344

మ. బలుఁ డున్మాదుఁడు నాఁగ నొప్పుతనయుల్ ♦ పద్మాలయాసంగతిం
గలుగన్ విష్ణువు మోద మందె సుగుణా♦గ్రస్తోత్రపాత్త్రుండు నా
బలుఁడుం దేజునిఁ బుత్త్రుఁ గాంచె సుతుఁడున్ ♦ భవ్యాత్ముఁడై పొల్చె ని
ర్మలవిఖ్యాతి బలానుజుం డయిన యు♦న్మాదుండు గాంచెన్ సుతున్. 345

చ. అతఁడును సంశయుం డనెడు ♦ నాహ్వయమున్ ధరియించి మించె న
చ్యుతునకు మానసాత్మజులు ♦ శోభిలి రెంతయు వ్యోమచారులై
సతతము యోగనిష్ఠ మెయిఁ ♦ జారుయశంబును గన్నవానికిన్
వితతయశస్కులౌ సుతులు ♦ వేల జనించిరి వారిలోపలన్. 346

ఉ. ధాతకు సోదరుం డగు వి♦ధాతకు నిద్దఱు భార్య లైరి వి
ఖ్యాతకు లైకశీలనియ♦మాన్వితలై తనరారునట్టియా

పూతనతీలలామములఁ ♦ బూజ్యమనస్వినులన్ వచింతు నం
ప్రీతిగ నాలకింపు మిఁక ♦ వేడుక నక్కథ వృద్ధిఁ జేసెడున్. 347

క. ధాతకు నాయతి యనియు వి, ధాతకు సతి నియతి యనియుఁ ♦ దనరారిరి వా
రాతతనియతవ్రతు లఘ, ఘాతకులును నైనసుతులఁ ♦ గాంచిరి ప్రీతిన్. 348

ఆ. జ్ఞాననిలయు లగుచు ♦ సత్యశీలాదిక
గుణగణాఢ్యు లగుచుఁ ♦ గొమరుమీఱి
రందుఁ బ్రాణుఁ డాద్యుఁ ♦ డయ్యె మృకండుండు
తదనుజుండు వారు ♦ తత్త్వవిదులు. 349

సీ. అందు మృకండాఖ్యుఁ ♦ డతిరూప యగుమనస్వినియందుఁ బడసె సు♦వృత్తచిత్తు
సుతుని మార్కండేయు ♦ నతఁడు ధూమ్రాహ్వయ భాసిత యై తగు♦భార్యయందు
వేదశిరుం డన ♦ వెలయుపుత్త్రునిఁ గాంచె నతఁడు పీవరియను ♦ సతివఁ బెండ్లి
యై కాంచెఁ గులకర్త ♦ లై వేదపారగు లై మహామానులు ♦ నై చెలంగు
నట్టి మార్కండేయు ♦ లనఁబడుపుత్త్రుల నంతఁ బ్రాణుఁడు మృకం♦డాగ్రజుండు

ఆ. పుండరీక యనెడు ♦ పొలఁతిని బెండ్లాడి, కాంచెఁ దనయు నొకని ♦ ఘనయశస్కు
ధూతపాపుఁ డైన ♦ ద్యుతిమంతుఁ డను వానిఁ, గవల సుతుల నతఁడు ♦ కనియెఁ బ్రీతి.

క. అం దగ్రజుఁ డున్నతుఁ డన, గం దగు స్వనవాతుఁ డతని ♦ గాదిలి తమ్ముం
డొందిరి వారలు తనయుల, సుందరరూపులను సుగుణ ♦ శోభితమతులన్. 351

క. వారల తనయులు పౌత్త్రులు, ధారుణి బహుసంఖ్య చేతఁ ♦ దనరిరి వినుమీ
యారీతిగఁ దత్సంతతి, భూరితరం బయ్యె భృగుని ♦ పుత్త్రతతి యిదే. 352

చ. మునివరుఁడౌ మరీచి కడు♦మోదము మీఱఁ జతుర్ముఖాజ్ఞచేఁ
దనయులఁ గాంచె విశ్రుతులఁ ♦ దత్త్వవిదుత్తము లైనవారి నో
మునివర, విస్తరింతు నిఁక ♦ భూరియశఃప్రద మైనగాథ నం
త నతఁడుఁ బెండ్లియాడె నొక ♦ తన్విని సద్గుణరూపభూషితన్. 353

క. సంభూతి యనెడు పేరున, గుంభినిఁ బ్రఖ్యాతి గాంచె ♦ గుణశీలములన్
దంభాదిగుణవియుక్తిఁ ద, దంభోజాస్యకును సాటి ♦ యవనిం గలరే. 354

వ. ఆమెకుఁ బ్రజాపతి యనుసుతుం డతనికిం బూర్ణమాసుం డనుతనయుండును గృష్టి, వృష్టులును, ఇషయు, నుపచితియు నను నలుగురు పుత్త్రికలును గలిగిరి. పూర్ణమాసుండు సరస్వతి యనుభార్యయందు ధరిష్ఠుం డగు విరజునిం, బర్వతునిం బడసె. విరజునకు సుధాముం డాత్మభవుం డయ్యె. విరజాత్మజుం డగు

నానుధాముండు ప్రాగ్దిక్కు నాశ్రయించి లోకపాలుం డయ్యె. పర్వశుండు పర్వ
శ యనుభార్యయందు యజుర్ధాముండును, స్తంభకాశ్యపుండును నను నిరువురం
బుత్త్రులం గాంచె. వారికిగోత్రకరు లగు సన్యాస నిశ్చితు లను కొడుకులు
పుట్టిరి. అంగిరసునిపత్ని యగుస్మృతి సినీవాలియుఁ గుహూరాకానుమతు లను
నలువురం బుత్త్రికలను, భారతాగ్నికీర్తిమంతు లను నిర్వురం బుత్త్రులం గాంచె.
మఱియును. 355

సీ. సద్వతి యను తన్వి ♦ జ్వలనునిఁ బెండ్లియై పర్జన్యుఁ డనుపుత్త్రుఁ♦బడసె నతఁడు
పుత్త్రి మరీచియుఁ ♦ పౌలఁతిని బెండ్లాడి పడసె నాతఁడు లోక♦పాలుఁ డగుచు
నాభూతసంప్లవ ♦ మాయుస్సు చెలువార నలరె ధేనుక యను ♦ నతివకీర్తి
మంతునిఁ బెండ్లియై ♦ సుహితకీర్తి వరిష్ఠులౌ తనూజాతుల ♦ నమలమతులఁ
తే. గాంచెఁ జారిష్ణు ధృతిమంతు ♦ క్ష్మాతలమున, వారలాంగిరసులలోన ♦ వర్యులైరి
వారిపుత్త్రులు పౌత్త్రులు ♦ భూరిమతులు, వేనవేలుగ జనియించి ♦ వెలసి రెలమి.

క అనసూయ పుత్త్రిపంచక, మును గనె నయ్యత్త్రివలన ♦ ముదితను శ్రుతినాఁ
దనరారుదాని నామెను, ఘనశంఖపదాఖ్యు మాతఁ ♦ గాఁ దెలియఁ దగున్. 357

తే. పౌలహుం డగు కర్దమా♦హ్వయమునీశు
పత్ని యామెయె; విను మత్త్రి ♦ పత్ని గన్న
సుతుల నెఱిఁగింతు వారలు ♦ సతతయోగు
లగుచుఁ దనరారు వారు నె♦య్యంబు దనర. 358

వ. సత్యనేత్ర, హవ్యాపోమూర్తి, శనైశ్చర, సోము లనునామంబులం బరఁగి స్వా
యంభువునంతరంబున నాత్రేయు లనం బ్రఖ్యాతి వహించి యామదేవతలతోడ
వీరు ప్రాక్కాలంబున నుండువారు. వారిపుత్త్రిపౌత్త్రులు సంఖ్యాతీతులు ప్రా
క్తనమన్వంతరంబున గతించిరి వెండియు. 359

క. ప్రీతి యనఁగ విశ్రుతిఁ గను, నాతిఁ బులస్త్యాఖ్యమౌని ♦ నాథుం డెంతో
చేతఃకాంతను బెండిలి, యై తనయునిఁ గాంచె సుజన ♦ హర్షదు నొకనిన్. 360

క. దానాగ్ని యనఁగ వెలసెఁ, జ్ఞానాలయుఁ డతఁడు తొంటి ♦ జన్మమునందుఁ
ధీనిధి యగస్త్యుఁ డై తగి, యానెలఁతకుఁ బుట్టి యిట్టి ♦ యాహ్వయముఁ గనెన్.

తే. మధ్యముఁడు దేవబాహునా♦మమునఁ దనరె
నత్రి మూఁడవవాఁ డయ్యె ♦ నంత వీరి
చెల్లె లయ్యెను సద్వతి ♦ శిఖనతి యయి
పుత్త్రుఁ బర్జన్యనాముకుఁ ♦ బోలఁ గనియె. 362

సీ. విమలచరిత్రగా ♦ ప్రీతియందుఁ బులస్త్యమునికుద్భవిల్లిన ♦ తనయుఁ డనఘుఁ
డై నదానాగ్నికి ♦ నయ్యె సుజంఘియన్ భార్య యామెయుఁ బుత్త్రి ♦ వరులఁ బెక్కు
సంఖ్యలఁ బుట్టించె ♦ క్ష్మాస్థలిఁ బౌలస్త్యు లనఁగ వారలు కీర్తి ♦ నలరి రంత
క్షమయఁ ద్రైతాగ్ని వర్చస్కులౌ తనయులఁ బెక్కుమందిని గాంచెఁ ♦ బృథ్వియందు
తే. వారిసత్కీర్తి యసమాన ♦ భాసమాన
మగుచుఁ దనరారెఁ గర్దముం ♦ డాద్యుఁ డతని
తమ్ముఁడౌ సుర్వరీవంతుఁ ♦ డిమ్మునికిని
దమ్ముఁ డైనసహిష్ణువు ♦ తనరి రవని. 363
క. మఱి కనకపీఠ మానియుఁ, బిఱుంద జన్మించెఁ గన్య ♦ పీవరి యనఁగాఁ
బఱఁగు యశస్సున నలరెన్, నెఱి వీరలు భూస్థలమున ♦ నెగడిరి పేర్మిన్. 364
క. శ్రుతి యనునంగన కర్దము, సతి సువ్రత కనియెఁ బుత్త్రి ♦ శంఖపదాఖ్యుం
బ్రతి లేనికామ్యయనఁ జను, సతివను వీరిద్ద ఱలరి ♦ రవనిన్ ఖ్యాతిన్. 365
తే. శంఖపదుఁ డంత దక్షిణాశను జెలంగి
లోకపాలకుఁ డగుచుఁ ద్రిలోకపూజ్యుఁ
డయ్యెఁ గామ్య, ప్రియవ్రతుం ♦ డనెడుమాని
కతివయై మనుతుల్యుల ♦ సుతులఁ బడసె. 366
క. తనయులు వారలు దశసంఖ్యను బొలిచిరి కన్యకాద్వయంబును వెలసెన్
దనయులు వారలు భూస్థలి, వినుతగుణాకరులు నాఁగ ♦ వెలసిరి గడఁగన్. 367
క. వినుతగుణాఢ్య యశోధర, యను సతి యాకనకపీఠుఁ ♦ డనుమునివలనన్
ఘనుని సహిష్ణువు, సుగుణాఢ్యునిఁ గాంచెను గామదేవు ♦ నొగిఁ గీర్తి ధరున్.
క. క్రతు వనుమునివలనన్ సన్నతి యనెడు పతివ్రతాధి ♦ నాయిక గాంచెం
గ్రతుసముల శుభచరిత్రుల, సుతులను బెక్కురను సకల ♦ సుగుణాయుతులన్. 369
చ. తనయులు వారు జ్ఞానధన ♦ తత్పరు లున్నతు లూర్ధ్వరేతసుల్
వినుతమహాగుణాఢ్యులు సువృత్తులు నాటను బ్రహ్మచారులై
వనితలఁ బుత్త్రిరత్నముల ♦ వైభవసంతతిఁ గోరకెప్డు తా
మనితరసాధ్యయోగముల ♦ నందిరి లోకనుతుల్ చెలంగఁగన్. 370
ఆ. వాలఖిల్యు లనఁగ ♦ భాసిల్లు విఖ్యాతి
నందు వారు వీరె ♦ యార్యవర్యు
లమలమతులు మాను ♦ లఱువదివేలు భా
స్కరుని రథముముందు ♦ చనెడువారు. 371

చ. సరసిజమిత్రుఁ జుట్టుకొని ♦ సారథి ముందుగఁ దామె పోవుచున్
గరువమునన్ దివాకరునిఁ ♦ గాఁచియుఁ బెట్టఁగ వచ్చు రాక్షసో
త్కరములఁ బాఱఁదోలుచు స♦ఖండతపోనియమంబు పొంగఁగాఁ
దిరుగుచు నుంద్రు భూతములు ♦ తీఱెడు కాలము దాఁక నుద్ధతిన్.

సీ. అమ్మునివరులకు ♦ నముఁగుఁ జెల్లెండ్రయి పుణ్యానసూయవతులు ♦ పూర్ణమాన 372
తనయుఁడౌ పర్వశుం ♦ డనెడు మానికి స్నుషలైరి వసిష్ఠుఁ డ♦త్యాదరమున
నూర్జను పెండ్లియై ♦ యురుసుగుణోపేత తనయసప్తకమును ♦ ఘనముదమునఁ
గాంచెను బుండరీ♦క యను కొమారిత నామెం పెద్దది వార♦లందు నాపె
తే. తల్లి ద్యుతిమంతునకుఁ; బుణ్య♦ధాముఁ డైన
ప్రాణుఁ డనుమానివర్యుని♦పత్నియు నయి
యలరె నామెకుఁ దమ్ములై ♦ యనఘసుతులు
నైరి యేడ్వురు వారల ♦ ననువదింతు.

వ. రత్నుండు, గరుం, డూర్ధ్వబాహుండు, పవన, సనన, సుతపసులు, శంకువు 373
ననువీరు ఋషిశ్రేష్ఠులు. అందు రత్నునకు వరాంగియు, మార్కండేయియు,
యశస్వినియు ననుముగ్వురు కుమారికలును, ప్రతీచిదిక్కునకు రాజగు కేతు
మంతుండును గలిగి రిట్లు వాసిష్ఠసంతతి ప్రకాశించె. మునీంద్రా! ఋషి సర్గం
బు నిట్లానుపూర్విగా విస్తరించి వచించితి నింక నగ్నిసంతతి నెఱింగించెద నాక
ర్ణింపు మని సూతుం డిట్లనియె.
374

అగ్నిసంతానము.

క. సరసిజభవు మానసపుత్రుం, డై యుంగా నగ్ని యశని ♦ శంగనయగునా
సరసీజనేత్ర స్వాహయు, గురుసుతులం గాంచెఁ బ్రీతిఁ ♦ గొమరుల ఘనులన్.
సీ. పావకాహ్వయుఁడును ♦ బవమానశుచులును పెంపున న్వారలు ♦ వెలసి రవని
నిర్మథ్యమానుఁడై ♦ నెగడు నాతఁడు పవమానుండు వైద్యుతుం♦డైన యతఁడు
పావకుం డర్కునం♦బంధియౌ నాతఁడు శుచియనఁబడు వీరు ♦ శుభచరిత్రు
లఖ్యోన్నివైద్యుతుం ♦ డలరు వీరికి మూఁడుస్థానముల్ ప్రాగుక్త ♦ సరణి మెఱయఁ
తే. బరఁగుఁ బవమానునకు నాత్మ♦భవుఁడు కవ్య
వాహుఁడౌ నహారితుండు ♦ పావకసుతుఁ
డల్లె శుచికాత్మజుం డయ్యె ♦ హవ్యవాహుఁ
డనఁగి రీమూఁగు రసదృశు ♦ లెలమి మిగుల.
376

చ. పితృలకుఁ గవ్యవాహుఁడుగ ♦ విశ్రుతినొందెను బర్హిపాత్రియై;
క్రతుభుజులందుఁ బ్రీతుఁడయి ♦ రాజిలె హవ్యవహుండు, రాక్షస
ప్రతతికి సత్సఖుండు సహరక్షుఁడు వీరికిఁ బుత్త్రపౌత్త్రులై
క్షితి నలరారువారి నెఱిఁ♦గించెద మౌనివరా వినం దగున్. 377

క. నలువదితొమ్మండ్రు దగఁగ, జ్వలనాత్మజపౌత్త్రులైరి ♦ వారివిభాగం
బెలమి వినిపింతు నవ్వా,రలపేరులు శుభదముల్ ధ♦రావలయమునన్. 378

క. చతురాస్యుని సుతుఁడై వి, శ్రుతుఁ డయ్యెను లౌకికాగ్ని ♦ శుభదుం డఖిల
వ్రతములయం దాతనికిన్, సుతుఁ డయ్యెను భరతుఁ డతఁడు ♦ శోభిలుఁ గీర్తిన్.

క. అతనికి వైశ్వానరుఁ డా,యతకీర్తి తనూజుఁ డయ్యె ♦ హవ్యమ్ములఁ దా
శతవత్సరములు మోయ న,దితితనయులు పుష్కరోద♦ధిని మోదమునన్. 380

క. కొనియాడి రథర్వునితో, ఘనమతియగా నతనిశత్రు గణదర్పహృతిన్
వినుతిం గనియె నథర్వుం, డనఘుఁడు భృగువతనిపుత్త్రుఁ ♦ డై యెసఁగె మహిన్.

క. అతఁ డాథర్వణుఁ డనవి,శ్రుతకీర్తిఁ జెలంగిమించెఁ ♦ జూ లౌకికుఁడౌ
హుతవహుఁ డాథర్వణుఁ డని, క్షితిఁ బేర్కొనఁబడియె నతివి♦చిత్రముగాఁగన్.

వ. అథర్వుండును, బవమానుండు నీయిరువురు నిర్మథ్యమానులని కవులు చెప్పుదురు. అతండె గార్హపత్యుం డనం బరఁగు. అతనికిఁ బుత్త్రద్వయంబుగలిగె. ప్రథముండు శంస్యనామకుండు. ఈతండె యాహవనీయుఁడనియు హవ్యవాహనుం డనియుఁ బిలువంబడు. తదనుజుండు శుకాహ్వయుండు. శంస్యునకు సభ్యావసథ్య లనునిరువురు పుత్త్రులు గలిగి రాతండుపదాఱునదులను గల్పించె. అతం డాహవనీయుం డనుపేర ద్విజపుంగవసన్మానితుం డగు. కావేరియుఁ, గృష్ణవేణియు, నర్మదాయమునలును, గోదావరియు, వితస్తయుఁ, జంద్రభాగయు, నిరావతియు, విపాశయుఁ, గౌశికియు, శతద్రూ, సరయూ, సీతా, సరస్వతులును, హ్రాదినీ, పావనులు ననునీమహానదు లతనిచేఁ గల్పింపఁ బడియె. వీనియం దాతండు ప్రత్యేకంబుగనివాసంబుల నేర్పఱిచికొని నివసించు. ఇట్లాతండు నదీపుత్త్రికావంతుం డయ్యె. 383

ఆ. నదులయందు నొకొక ♦ నామంబునం జెలు,వార విహరణంబు ♦ సరసి సలిపె
సంస్తుతింపఁ దగిన ♦ జ్వలననామంబుల, వినుఁడు విస్తరముగ ♦ విన్నవింతు. 384

సీ. నియతిఁ బ్రవాహణా♦గ్నీధ్రుఁడు నూత్యాహ మనుసవనంబున ♦ నొనరఁజేసె
స్థానంబులను మఱి ♦ జ్వలనుల నుద్దేశ్యవసతులొవారల ♦ నెన వచింతు

నప్రాట్టునాఁబడు ♦ జ్వలనుఁ డాద్యుం డగునంతరవేదికుం ♦ డగుద్వితీయుఁ
డవని దేవతల ని♦య్యమున నమ్రా, డగ్నిముఖు లెనమంద్రు వి♦భూతినలరఁ
తే. జేయుచుందురు భూసుర♦స్థిరతరాభి
వృద్ధినే కోరుచుందు రీ ♦ విధిని గొంద;
అగ్ను లెంతయుఁ బ్రేమచే ♦ నాదరించు
చుందు రింకను దెలిపెదఁ ♦ గొందఱఁ దమి. 385

క. పరిమత్పవమానుండనఁ, బరఁగు ద్వితీయుండు ననుచుఁ ♦ బల్కుదు రవనీ
సురులు ప్రతల్పకుఁ డన్యుం, డరయ నభోనామధేయుఁ ♦ డగుపావకపాఁడున్.

తే. చత్వరముల నభోనామ ♦ జాతవేద
సుండు నివసించు శామిత్ర♦ముండు నెచట
నచట హవ్యుండు నివసించు ♦ నగ్ని మఱియు
నగ్నిఋతుధాముఁ డనఁబడు ♦ నతఁడు క్రీతి. 387

వ. సుజ్యోతింగలిసి యౌదుంబర్యుం డనం బరఁగె. విశ్వత్వచస్సుద్రాగ్నులు బ్ర
హ్మస్థానవాసులు. మఱియు బ్రహ్మజ్యోతిర్వసుధాములు బ్రహ్మస్థానంబునందె
వసియింతురు. అజైకపాత్తను నగ్ని శాలాసుఖయగు. అహిర్బుధ్న్యుండను నగ్ని
గృహపతియని పిలువంబడు. వీరందఱు శంస్యుని పుత్త్రులు. బ్రాహ్మణులచే
నుతింపఁబడఁ దగుదురు. మఱియుఁ దత్పుత్త్రులును విహరణీయులునగు నగ్నుల
నెఱిఁగింతు నయ్యష్టకంబునందు. 388

సీ. హవ్యవాహనుఁడను ♦ నాహ్వయంబుననెవం డగునుహోత్రీయుఁడీ♦యనలుఁ డిందు
నగుఁ బ్రశాంతుండన ♦ నవలఁ బ్రచేతసుం డామీఁద వైశ్వదే♦వాహ్వయుండు
బ్రాహ్మణాచ్ఛంసినాఁ ♦ బరఁగునట్లు శిగుండు కవియుఁ బోతాఖ్యను ♦ గ్రాలుచుండు
వఱలునవారి, వా♦భారి నావైష్ణీయుఁ డనునామయుగళంబు ♦ నను జెలంగు

తే. నట్లవస్ఫూర్జుఁడును సుధ్యుఁ ♦ డనెడు వారు, నైరి సుధ్యుండు నాఁబడు ♦ నగ్ని వేది
కాదిసంబంధియై యొప్పు ♦ నగ్నులష్ట,నామకులు వీరు పూజ్యులు ♦ భూమియందు.

క. జలయోనియగుచుఁ దనరెడు, జ్వలనుం డప్సువను పేరఁ ♦ బరఁగుచు నుండుం
దలఁపఁగ నబ్జుం డనఁగా, వెలసెడు నయ్యగ్ని గర్భ ♦ విశ్రుతిఁ గాంచున్. 390

క. అతఁడవభృథమునఁ బాధః, పతిఁ బోడచు బూజ్యుఁ డగును ♦ వసుధఁ మనుజ
ప్రతిఱవరంబులం దగు, నతఁ డాహ్వచ్ఛయుఁ డనంగ ♦ నభిధానమునన్. 391

తే. అట్టిజాతరుఁడౌనగ్ని ♦ కాత్మజుండు, మృత్యుమంతుం డతండె న♦మిద్ధశక్తి
చేఁ బరస్పరసంయుక్తి♦చేత భూత, తతుల దహియించుచుండు ని♦త్యంబుఁ గడఁక.

మ. జ్వలనుం డాతఁడు పుత్త్రిఁగాంచె నతఁడే ◆ సంవర్తకాఖ్యుండు ప్రో
జ్జ్వలదంగుండు సముద్రనీరము నదం◆భ్రస్వాత్మశక్తిం దగం
గలిలిం దా బడబాముఖుండగుచుఁ ద్రాం◆గం జూడఁ జిత్రంబు ని
స్తులతేజం డతఁ డాత్మజన్ము సహరం◆తుం గాంచె నెంతేఁ దమిన్. 393

మ. అతఁ డొందెన్ సుతు క్షామనామకుని గే◆హంబుల్ దహిం గాల్చఁబో
యతఁడే; యాతఁ పుత్త్రిఁడై వెలసెఁ గ్ర◆వ్యాత్తుండు పీనుంగులన్
సతతంబుం దిను నాతఁ డిట్లన ఁసం◆త్సాంతానముం జెప్పితిన్
వితతం బీవరగాథ యెంతవినినన్ ◆ వేడ్కందగుం జిత్తముల్. 394

ఆ. శుచియె సౌరుఁ డనఁగ ◆ శోభిలు నతఁడె గాం,ధర్వపూజితుండు ◆ నాకలోక
వాసి వినుతుఁ డరణి ◆ వడిఁబట్టిమథియింపఁ, బుట్టుచుండు నతఁడు ◆ పొలుచుమిగుల.

క. ఇతఁడే యాయువునా వి, శ్రుతుఁ డయ్యెన్ సహసుఁ డనెడు ◆ సుతునిం గనియెన్
అతనికి సహసుఁ డనఁబడు, సుతుఁ డుద్భవమందెఁ గుణ ◆ శోభితుఁ డయ్యెన్. 396

తే. పాకయజ్ఞాభిమాని యు◆ద్భావకుండె
యద్భుతుం డాతనికిఁ బుత్త్రిఁ ◆ డయ్యెఁ గీర్తి
మంతుఁడై యుండె నాతండు ◆ మహితగుణుని
వివిధనాఁదగుపుత్త్రిని ◆ వేడ్కఁ గాంచె. 397

సీ. చెలఁగిప్రాయశ్చిత్త◆ములయం దభిమాని యగుచు వాసింబగు ◆ హవిఁ దినుచును
వివిధుండు చెలువారు ◆ వివిధరీతుల నతం డర్కుఁ డన్ దనయుని ◆ నంతఁ గాంచె
నతనికిఁ బుత్త్రకు◆లైరం దనీకవద్వాజసృక్సురభులు ◆ పనువు యుష్టి
కృత్పవిష్టులు లసం◆త్క్రుతో నన్నాద, రక్షోహులును రుక్మ◆రాట్టు ననఁగ

తే. వీరితోఁ గూడి చెలువొందె ◆ వివిధుఁ డంత
వీరలెల్లను శుచికిఁ గుం◆మారులైరి
యొగిఁ జతుర్దశసంఖ్యాకు ◆ లుజ్జ్వలతను
లిట్టివీరు యజ్ఞంబుల ◆ నెసఁగుచుంద్రు. 398

క. గతసర్గంబున యామా, ఖ్య తగన్ వర్తిల్లు దేవ◆తాధిపులను గూ
డి తనరుదురు వీరు నిజా, శ్రితగణబిరుదమునను ◆ జెలువముమీఱఁగన్. 399

వ. చేతనాచేతనంబు లగుస్థానంబులయం దభిమానులగు హవ్యవాహనుల నెఱింగించితి. వీరు కామ్యనైమిత్తికయజ్ఞంబులయందుఁ బ్రీతులై యుందురు. శుక్రయామంబులతోఁ బూర్వమన్వంతరంబులయందు గతించిన దేవతలంగూడి యలరుచుండి రియ్యది గతమన్వంతరీయాగ్నివర్ణనం బిట్లు వర్తమానాగతమన్వంతరం

బులయందు దగ్నిభేదంబు లుండు నని యెఱుంగవలయు. వీ రెల్ల మహాతపస్సంపన్నులు, ప్రజాధిపతులు, జ్యోతిష్మంతులు నై యుందురు. స్వారోచిషమన్వంతరంబు మొదలు సావర్ణిమనువఱకు నేడుమన్వంతరకాలంబులయం దీయగ్నులు నామరూపప్రయోజనంబుల భేదంబుఁ బొరయుదురు. అనాగతదేవతలతోఁ దక్కినమన్వంతరంబుల ననాగతాగ్నులు గలిసియుందు రిది యగ్నినిచయకీర్తనం బింకఁ బితరులవిషయంబు వచియించువాఁడ నవహితుండవు గావలయు నని సూతుండు. 400

పితృప్రశంస.

మ. మును స్వాయంభువు కాలమందు సుతులం ♦ బుట్టించు పంకేజజా
తుని గోత్రంబుల దేవరాక్షస నర♦స్తోమంబు వేర్వేఱుగా
జనియించెం బితృతుల్యుఁగా శతధృతిం♦జంచన్మనీషం దలం
చినవారే పితృదేవతాహ్వయులు గాఁ ♦ జెల్వొంది రీభూస్థలిన్. 401

క. మును వారిసృష్టి నించుక, వినిపించితి మరల దాని ♦ వివరించెద దే
వనికరరాక్షసమానుషు, లను బుట్టఁగఁ జేసె విధి వి♦లాసము మీఱన్. 402

క. తనుఁ దండ్రిపోల్కి నెవ్వరు, మనముల భావించి రట్టి♦మహనీయులఁ జే
ర్మిని పితృదేవత లని యా, వనజాత్మజుఁ డనియెఁ బక్ష♦పాతము తోఁపన్. 403

క. ఋతువులు మధ్వాదులు నీ, క్షితిఁ బితరులు నాఁగఁ బేరుఁ ♦ జెందెడు నార్య
ప్రతతికి నమ్మత మగుచున్, శ్రుతి ఋతువులు పితరులంచు ♦ రూఢిగఁ బలికెన్. 404

చ. ప్రతిమనుకాలమందుఁ బితృ♦వర్గము రాజిలుచుండుఁ బంకజా
తతనయుఁ దండ్రియంచు సత♦తంబుఁ దలంచుచు దేవమానుష
ప్రతతిని భక్తి మించి చెలు♦వంబును గాంచినవార లౌట న
ప్పితరులు నిత్యపూజ్యులని ♦ పేర్కొనఁగాఁ బడుచుండు రెప్పుడున్. 405

సీ. వార లగ్నిష్వాత్త♦బార్హిషదులునాఁగ నిరుదెఱంగుల నుతి ♦ కెక్కియుంద్రు
యజ్వలుగాకుండు ♦ నట్టివారలు వారి యన్వయంబునఁ బుట్టి♦నట్టి వార
లా గృహమేధులు ♦ నైరి యగ్నిష్వాత్తు ; లఖిలయజ్ఞక్రియ ♦ లాచరించి
సోమపీథులునాఁగ ♦ శోభిల్లు పితరులు బర్హిషదులునాఁగఁ ♦ బరఁగి రగ్ని

తే. హోత్రు లగుదురు వారు శా♦స్త్రోక్తరీతి
ఋతువు లాఱును మున్ను వి♦రించి యాజ్ఞఁ
బితృసమాహ్వయమునఁ దగు♦విస్తరించి
తెలియఁ జెప్పెదఁ దద్విధిఁ ♦ దేటపడఁగ. 406

తే. పరిధవిల్లును మధుమాధ♦వములు రసము
లనఁగ శుచి శుక్రములు రెండుఁ ♦ దనరు శుష్మ
ము లన నభము నభస్యంబుఁ ♦ జెలఁగు జీవ
హేతువు లనంగ శాస్త్రవి♦ఖ్యాతిమీఱి. 407

క. తనరె న్స్వధావంతము లనఁగ నిషయు నూర్జంబు, సహాము♦క్రాలు సహస్యం
బును ఘోరము లనఁ గ్రోధం,బునఁదగుఁ దపసును, దపస్య♦ము ననిరి సుజనుల్.

క. ఈలీలఁ మాసాఖ్యలఁ, గ్రాలును ఋతుషట్క మిట్టి ♦ ఖ్యాతిం గనఁగాఁ
గాలావస్థయె హేతువు, పోలఁగ నా నింక ఋతువి♦భూతి వచింతున్. 409

క. చతురానను సంతానము, ఋతుషట్కం బార్యజనప♦రిగణిత మౌ మా
నతతికిఁ బక్షంబులకున్, గతి యీఋతుషట్క మమరెఁ ♦ గాక యటంచున్.410

తే. వత్సరాయనములు ఋతు♦వారమాస
ములు నహోరాత్రములు స్థాన♦ము లగుఁ జుమ్మి
కామనామాభిమానుల ♦ కిమ్మెయిఁ దగఁ
గాలగతులే వ్యవస్థలై ♦ కానఁబడును. 411

సీ. కాలాత్మకంబులై ♦ కాలాభిమానత నలరుభేదంబుల ♦ ననువదింతుఁ
బర్వముల్ తిథులును ♦ బర్వసంధులు పక్షమాసనిమేషముల్ ♦ మఱిలవలును
గాష్ఠముహూర్తముల్ ♦ క్షయదివసంబులు కాలాత్మకంబులై ♦ క్రాలుచుండుఁ
బక్షయుగ్మము గూడఁ ♦ బరఁగు మాసం బవి రెండుకూడిన నగు♦ఋతు వనంగ

తే. నవియు మూఁడైనచో నగు ♦ నయన మొకడు
దక్షిణోత్తరసంజ్ఞలఁ ♦ దనరు, నవ్వి
రెండుగూడిన వర్షంబు ♦ నిండు; నిమికి
నాఱు ఋతువులు సంతాన ♦ మయ్యె నంత. 412

క. ఋతుపుత్త్రిలు తల్లక్షణ, యుతులై రైదుగురు వార ♦ లొగి ఋతువులయం
దె తనరు స్థావరజంగమ, తతి గావున ఋతము లయ్యెఁ ♦ దండ్రులపోల్కిన్.413

వ. ఋతుసంభవంబు లార్తవంబులు. ఆర్తవంబులు తండ్రులు. ఋతువులు పితామహులు. మన్వాదులవలనఁబుట్టినవారికిఁ జతురాననుండు పితామహుండె కదా; అట్లె ప్రజలకు వత్సరంబు ప్రపితామహాఖ్యంబు. స్థానులయందు స్థానంబు లట్లు తదాత్మకంబులగు. ప్రజాపతిసంవత్సరుం డని చెప్పఁబడు. తత్తనయుం డగ్ని ఋతుం డని చెప్పఁబడు నతనివలన ఋతువులు పుట్టె వెండియు. 414

సీ. మాసమండలి ఋతు♦మండలయుతము నా పరపశుపక్షిసం♦తతికి నాగ

ములకును స్థావర♦మ్ములకుఁ బుష్పమ్మగుఁ గాలార్తవం బని ♦ కవులు తలఁతు
రట్లె ఋతుత్వంబు ♦ నార్తవత్వముఁ బితృత్వమ్మును సమ మని ♦ తలఁపవలయుఁ
గాన నందఱకును ♦ మాననీయులు నగుపితరులు ఋతువులై ♦ వెలసిరి గద

తే. ఋతుసమూహమునుండి భూ♦తతతు లుద్భ
విల్లె గావున నవి యయ్యెఁ ♦ బితరు లిట్లె
విన్నవాఁడను శైవార్త ♦ వినుఁడు సకల
మనుసమయములఁ గాలాభి♦మాను లుండ్రు. 415

తే. కార్యకారణసంబంధ♦కలితు లగుచుఁ, బూర్వజనములు నివసింత్రు ♦ భూతితనర
వారు స్థానాభిమానులై ♦ వఱలువార, లింకఁ బితరులసంతతి ♦ నెఱుకపఱతు. 416

వ. అగ్నిష్వాత్తులును, బర్హిషదులు ననుపితరులు బహుభంగు లైరి. అవాంతర భేదంబు లనేకంబు లందుఁగలవు. తద్విధంబు చిత్రంబును పాపధ్వంసకంబును నయి యుండు. 417

ఉ. మానితరూపశీలముల ♦ మన్నన గాంచి పితృప్రియవ్రతా
నూనతరాభిలాషలను ♦ నూల్కొని వెల్గుస్వధాంబ పూన్కి మై
మేనను ధారణిం గనియె ♦ మించినరూపగుణాఢ్యలన్ లస
న్మానసలన్ శుభాంగులఁ గు♦మారికలన్ జగదంబలం దమిన్. 418

ఉ. కన్యకలిద్దఱున్ సుజన♦కాండతమించుచు జ్ఞానికోటిమూ
ర్ధన్యత నొందఁజాలి శుచి♦శం దనరారి మనోజ్ఞచిత్తసా
జన్యము సొంపుమీఱ శుభ♦చారువిలాసము గాంచు వారలన్
ధన్యులఁ జేయ భాసిలిరి ♦ ధాత్రిసమానము లేక యెంతయున్. 419

ఉ. తల్లియుఁ దండ్రియున్ సుగుణ♦ధాములఁ బుత్త్రికలం గనంగనన్
ఉల్లము పల్లవింప నరి ♦ నొప్పెడుభర్తలఁ గూర్ప నెంచి సం
పల్లతవోలె మైమెఱయఁ ♦ బ్రాఁకి క్రమక్రమ వృద్ధినొందు నా
ఫుల్లసరోజనేత్రులకు ♦ భూస్థలి నొక్కఁడు సాటిరాఁడికన్. 420

క. తత్తఱపాటున నగ్ని, ష్వాత్తులు మేనాంబఁ బెంచి ♦ సకలకభూషా
యత్తతఁ గన్యాదానముఁ, జిత్తము రంజిల్లఁజేయఁ ♦ జింతించి రొగిన్. 421

క. ధారిణి యనుకన్యను దను, ఖారంజిత సర్వవిబుధ♦పాలకఁ గనుచుం
బేరిమి బర్హిషదులు వరుఁ, జారుతనున్ సుగుణగణవి♦శాలునిఁ గనఁగన్. 422

ఆ. తలఁచి రందు మేన ♦ తనయ యగ్నిష్వాత్త, పితరులకును; ధారి♦ణి తనుజనిత
బర్హిషదుల కయ్యె ♦ వారలు తమకన్య, కలకుఁ బెండ్లిసేయు♦తలఁపు మిగుల. 423

చ. హిమగిరి శేఖరుం డెపుడ♦హీనతనూరుచిరుండు సజ్జన
ప్రమదకరుండు, సద్గుణవి♦భాసితుఁ డున్నతభాగ్యరాశి యీ
శమహితపాదసేవకుఁడు ♦ శాశ్వతకీర్తియు నై చెలంగుటన్
రమణిని మేన సర్వగుణ♦రత్నవిభూషిత నిచ్చి వేడుకన్. 424

చ. తరుణి యనన్యపూర్విక ని♦తాంతనయాదిసమస్తసద్గుణా
కర భవదీయహృజ్జనిత♦కాంక్షను దీర్చెదు మేటిబుద్ధి సుం
దరిని బరిగ్రహింపు మిఁక ♦ దారను గాఁగ మనఃప్రహృష్టతన్
ధరణిధరేశ, వర్ధిలు ము♦దారులఁ బుత్త్రులఁ గాంచి యెంతయున్. 425

చ. అని గిరి కొప్పగించి తగి♦నట్లు వివాహమహోత్సవంబు స
జ్జననుతిఁ గాంచఁ జేసి చనఁ ♦ జానను బ్రీతిఁ బరిగ్రహించె, మా
నిని ప్రియు భక్తిఁ గొల్చుచు వి♦నిర్మలకీర్తిమహాలవాల యై
తనయునిఁ గాంచె నిర్జరవి♦తానసుతాయతబాహుశౌర్యునిన్. 426

ఉ. గంగను బూర్వజన్మకృత♦గాఢతరాఘమహీధ్రభేదనో
త్తుంగవిభంగభంగను, వి♦ధుప్రియశేఖర దివ్యమౌళి స
త్సంగను గూఁతుఁ గాంచె మదిఁ ♦ దద్దయు నాథుఁడు పొంగుచుండ నా
గంగయు రిత్తయై పరఁగు ♦ ఘోరమహోధిఁ బ్రపూర్ణుఁ జేసెఁ దాన్. 427

క. తనయుఁడు మైనాకుఁడు లోఁ, కనుతుండై పుత్త్రిఁ గనియెఁ ♦ గ్రౌంచాహ్వయు నా
తని పేరిటఁ గ్రౌంచం బనఁ, జను ద్వీపము వెలయుచుండు ♦ శాశ్వతకీర్తిన్. 428

క. అంతట బర్హిషదులు మది, సంతోషరసంబు పొంగ ♦ స్వర్ణాద్రికి స
త్కాంతామణి ధారిణి స, త్సంతతిఁ బడయుట కొసంగి ♦ చతురిమ మెఱయన్.

ఆ. పెండ్లి సేసి రంతఁ ♦ బ్రియమున ధారిణిఁ
గలిసి యతఁడు మోద♦కలనఁ గాంచె
మందరాఖ్యుఁ బుత్త్రి♦మణిని వేలానియ
త్యాయతు లనఁ బరఁగు♦నట్టి సుతల. 430

మ. కనకక్ష్మాధరుఁ డంతటన్ నియతి నాఁ♦గన్ వెల్గు పుత్త్రిన్ విధా
తృనకున్ ధాతకు నాయతిన్ విమల బు♦ద్ధిన్ భార్యలం జేసెఁ బ్రా
జ్ఞనుకాలంబున నీవధూమణులె స♦న్మానంబునం గ్రాలు పు
త్త్రినికాయంబును గాంచెఁ; వేల యనుకాం♦తారత్నముం బ్రీతితోన్. 431

క. సరిదధినాథున కిచ్చెం, గరము ప్రమోదంబు నొంది ♦ కంధియుఁ గాంచెన్
స్ఫురదంగ విభవ నిర్జిత, సురపతి తరుణీనవర్ణి♦సుందరగమనన్. 432

తే. ఆమె ప్రాచీనబర్హికి ♦ నంగనయయి, కాంచె దశపుత్త్రిమణుల న♦గాధమతుల
నంత వారు ప్రచేతసు ♦ లనెడుపేరఁ, బరఁగి రేకధనుర్వేద♦పారగు లయి. 433
క. వారలకుఁ దక్షుఁడు సుతుఁ, డై రహిఁ జన్మించెఁ జాక్షుష♦మాంతరమునఁ గా
లారి ఘనశాపమున నన, గా రయమున మౌని వల్కెఁ ♦ గలవరపడుచున్. 434

ఈశ్వరునిచేత దక్షుఁడు శపింపఁబడుట.

చ. ఘనతరయోగశాలి యతి♦గాఢతపోబలుఁ డప్రమత్తుఁ డ
త్యనుపమసద్గుణుండు మహి♦మాఢ్యుఁడు నై తనరారు దక్షుఁ డొ
ప్పనిపనిఁ దేనిఁ జేసి హిమ♦వత్తనయాధవుశాప మందె నే
మనఁగల దింక నవ్విధము ♦ నంతయుఁ దెల్పుము చోద్య మయ్యెడిన్. 435
ఆ. చాక్షుషాంతరమున ♦ శాపంబు నొందెనే, యెంతవానికైన ♦ నెట్లు తప్పుఁ
బూర్వజన్మకర్మ♦ములఫలం బయ్యది, యట్టులుండెఁ జెప్పు ♦ మవలి కథను. 436
చ. అన విని సూతుఁ డిట్లను మ♦హాత్మ, వచించెద శాంశపాయనీ
మునివర కన్యకాష్టకము ♦ పుట్టెను దక్షున కంచుఁ జెప్పితిఁ
మును సుతరూపశీలములఁ ♦ బొల్చెడుపుత్త్రిక లప్పు డప్పుడుఁ
జనకునిచేతఁ బిల్వఁబడి ♦ సమ్మతిఁ బోదురు తండ్రియింటికిన్. 437
చ. జనకుఁడు కూఁతులఁ సుగుణ♦శాలినులం దమిఁ దోడితెచ్చి నూ
తనవసనాదిదానమునఁ ♦ దన్పుచు నుండఁగఁ దండ్రిగేహమం
దునని వసించి సమ్మదము♦తోఁ జెలువారుచు నుండ్రు వారిలో
వినుతగుణాఢ్య యైనసతి ♦ పెద్దది శంకరుధర్మపత్నినూ. 438
క. పిలువంగఁబడక తండ్రికిఁ, గలిగినకోపమున కేమి ♦ కారణ మని లోఁ
గలవరపా టొందుచు నా, జలజానన సతినిజేశ ♦ శరణయె యగుచున్. 439
క. తపియించుచుండె; దక్షుఁడు, కుపితుం డయి శివునిమీఁదఁ ♦ గూఁతుఁ బిలువకే
కపటము మనమున నిడికొని, తపస్వినుతు గానలేక ♦ తా నుండె ధృతిన్. 440
క. హరుఁ డల్లుఁ డయ్యు శ్వశురుం, డరయఁ గర్వి యని దక్షు♦ నవు డప్పుడు తాఁ
బరికించియుఁ గైమోడ్పక, పరిచర్యయుఁ జేయకుండెఁ ♦ బ్రౌఢిమ తనరన్. 441
మ. ఒకనాఁ డాసతిసోదరీమణిగణం ♦ బుత్సాహ మొప్పం బిత్రు
ప్రకటాగారమునందు నుంట విని య♦ప్పద్మాస్యలం జూడ కే
మిఁక ని ట్లుండుట పాడియే యనుచు నెం♦తేనిం బ్రమోదంబు పొం
గి కడుఁ నిల్వఁగ నీయమిం జని ధవాం♦గీకారదూరాత్మయై. 442

క. పతి యనుమతి యీకున్నను, బిత పిలువక యూరకున్నఁ ♦ బ్రియముగ సహజా
తతతిం జూచెదుకాంక్షఁ, బతి వోయె దయాంతరంగ♦శాలిని యగుటన్. 443

చ. సతి నిజగేహముం జొరఁగ ♦ సంతస మింతయు లేక దక్షుఁ డ
గ్రతనయ నుగ్రుపత్ని యను♦కారణయుక్తిఁ దిరస్కరించి యే
మి తలఁచి యిట్లు వచ్చితివొ ♦ మేలు త్వరం జను మింక మీఁద నీ
పతి విడనాడి రా వలదు ♦ బాలరొ వెళ్లుము వెళ్లుమంచనన్. 444

చ. శరములువోలె నాటి తన♦స్వాంతముఁ గాఁడియపెట్టఁ దండ్రి యం
చరసి నయమ్ము భక్తియు న♦హార్యవినిర్మలబుద్ధివై భవం
బరు దయి పొల్పుచుండ మృదు♦వై బహుళార్థత సొంపు మీఱ వా
క్సరణి తగంగఁ బల్కె నిటు ♦ చాన, శిరంబును వాల్చి తండ్రితోన్. 445

ఆ. నన్నుఁ బెద్దకూఁతుఁ ♦ జిన్నతోఁబుట్టుల, కంటె నీచతరము♦గాఁ దలంచి
గారవించినార ♦ లౌర! యంతటఁ బోక, పల్కుటమ్ముగములఁ ♦ బఱపినారు. 446

క. నేనే జ్యాయసి శ్రేష్ఠను, గానన్ మన్నింపఁదగుదుఁ ♦ గాని పరీభా
వానూన ధర్షితాత్మను, గా నర్హాని చెపుమ తండ్రి ♦ కరుణ చెలంగన్. 447

చ. అని పలుకంగ జ్యేష్ఠతన♦యం గని భీషణరక్తలోచనుం
డును భృకుటీభయంకరుఁడు ♦ నూత్నకృతాంతసముండు నై సతీ
విను మిఁక నాదుపుత్త్రికలు ♦ విశ్రుతశీలగుణాఢ్య లున్నతిం
గనుదురు నీవె నాకులము ♦ గౌరవ మార్ప జనించి తంచొగిన్. 448

చ. జననుతుఁ డైనదక్షునకుఁ ♦ జాన, కుమారిక యిద్ది యన్న నా
మన మవమానదూష్య మయి ♦ మండుచునుండును నీదుభర్తకం
టెను మహనీయమూర్తులును ♦ నేర్పరు లున్నతిఁ గాంచ నర్హులై
ఘనులును నై చెలంగెదరు ♦ గా పెఱకూఁతులప్రాణనాయకుల్. 449

తే. నాదు జామాత లెల్లను ♦ నీదుభర్త
దక్క బ్రహ్మిష్ఠులును దపో♦ధనులు యోగ
మహితులును ధార్మికోత్తముల్ ♦ మాననీయు
లఖిలసద్గుణగణయుక్తు ♦ లగుదు రతివ. 450

సీ. అంగిరసుఁడు పుల♦హాత్రివసిష్ఠులు క్రతుపులస్త్యమరీచు ♦ లతులయోగి
రాజా భృగుండును శ్రేష్ఠు♦లాదురు జామాత లందు వీరలు; శివుఁ ♦ డరయనొకఁడె
ద్వేషించి ననుఁ గాంచి ♦ భాషింప కవమతిఁ గావించుచుండును ♦ గాన నీవు

ప్రతికూలుఁ డౌ శివు♦పత్ని వౌటను నాదు సన్మాన మందంగఁ♦జాల వబల
తే. యనుచు శివుశాప మొందంగ ♦ నర్హము లగు
వాక్యములు పల్కఁ దనతండ్రి♦వంకఁ జూచి
క్రోధ మిగురొత్తుచుండ భ్రు♦కుటియుఁ దనరఁ
బల్కె గంభీరతాత్పర్య♦భంగిమెఱయ. 451

క. మనమున వాక్కునఁ గర్మం, బున దోషలవంబు లేని♦పుత్త్రిని నన్నున్
జనకా, యవమానించితి, ఘనతరమహిమాఢ్యు శివుని ♦ గనుఁగొన లేమిన్. 452

చ. హరుఁ బరమేశు లోకవిభు ♦ నంతకగర్వహరున్ రమామనో
హరపరమేష్ఠి దేవనిక♦రాధిపముఖ్యనుతార్చితాంఘ్రిపం
కరుహు సదాశివున్ నిగమ♦కాండనుతాత్మవిభూతి నీశునిం
బరుని నెఱుంగఁజాల కిటు ♦ పల్కితి వేమని యందు నిన్నిఁకన్. 453

సతీదేవి దేహమును వదలుట.

చ. పతిని బరాత్పరున్ సుజన♦పాలకు దూషణ మొప్పఁ జేయునీ
దు తనయనై యిఁకన్ బ్రదుక ♦ దోషము గానఁ ద్వదంగజంబుగా
సతతము నొప్పు నీతనువుఁ ♦ జయ్యనఁ బాసెద దోషహీనతం
బ్రతి గనరానిలోకమున ♦ వాసము సేసెద మాట లేటికిన్. 454

క. అని పలికి యంతకంతకు, ఘనమగు క్రోధంబు నాపఁ ♦ గా రామి మనం
బునఁ దోఁచినయవమతిచేఁ, దనదేహము విడువఁ దలఁచి ♦ తనపతి భక్తిన్. 455

క. హృదయసరోజాంతరమునఁ, బదిలముగా నిలిపి మఱియు ♦ వందనశతముల్
ముదమున నర్పించి ప్రియం, బు దనరఁగా నిట్లు పల్కె ♦ భూరిధ్వనితోన్. 456

ఉ. ఎచ్చటనైన నే మరల ♦ నీతనువున్ ధరియించుభాగ్యమే
వచ్చునయే సరోజానిజను ♦ భాసురమూర్తిని నై చెలంగి పె
న్మచ్చట లూర భోగిపతి♦భూషణుభార్యన నై సుఖోన్నతిన్
హెచ్చర నొందుదాన నిది ♦ సిద్ధము సిద్ధము సిద్ధ మారయన్. 457

చ. అని వచియించి శ్రీగళు న♦హార్యతపోవిభవాఢ్యు లోకనా
థుని మది నుంచి సంతసము ♦ తోఁపఁగ భక్తి నమస్కరించి స
ద్వినుతసమాధియోగమున ♦ వేగ శరీరలతన్ దహింపఁగా
మనమున నిశ్చయించి సతి ♦ మానసధైర్యరసంబు పొంగఁగన్. 458

తే. అగ్నిసంబంధమై ధార♦ణాఖ్య మైన, యోగ మాత్మీయమును శ్రద్ధ♦నూనితాల్చె

నంత నాత్మసముత్థిత ♦ మైనవాయు, వట్టి విసర విజృంభించె ♦ హవ్యవాహుఁడు. 459

క. సతి సర్వావయవంబుల, నతులితతీక్ష్ణప్రభాన ♦ మంచితతనుఁడై
హుతవహుఁడు పుట్టి యాసుద, తితనువు భస్మముగఁ జేసెఁ ♦ దీవ్రత మెఱయన్.

చ. సతి యిటు దేహము న్విడిచి ♦ సజ్జనబృందనుతంబు దేవతా
వ్రతతినివాసయోగ్య మగు ♦ భాసురశీతధరంబు నాత్మగా
త్రతఁ జని పొందె ; నాశివుని ♦ రాణిని గొల్చుచుఁ బోయి యున్నయ
య్యతివలు సేవకుల్ మరలి ♦ యందఱు నేడ్చుచుఁ బోయి యుండటన్. 461

చ. పరశివు భక్తలోకపరి ♦ పాలకు జ్ఞాననికేతనున్ మునీ
శ్వరపరిసేవితున్ దివిజ ♦ వారశరణ్యుని స్వీయతత్త్వసం
స్మరణలసత్సితాస్యుని న ♦ మస్తనిశాచరవీరభీకరుం
బరు నిగమాంతవేద్యు గురు ♦ భావుకరూపునిఁ గాంచి దీనులై. 462

క. చరణాబ్జంబులపైఁ బడి, యురుతరనయనాంబుధార ♦ లొప్పఁగ శంభూ
హర యని సంబోధించుచు, జరగినవార్తను పచింపఁ ♦ జాలక వగతోన్. 463

ఆ. వెక్కి వెక్కి యేడ్చి ♦ దిక్కుమాలినగతిఁ, దనువు విడిచె నకట! ♦ తల్లి యనుచు
మాట చెప్పలేక ♦ మఱి మఱి యేడ్చెడు, సేవకులను గాంచి ♦ శివుఁడు గడఁక.

చ. అనుపమయోగదృష్టి మహి ♦ మాతిశయంబున దక్షపుత్త్రి తాఁ
దనులత యోగవహ్నిశిఖ ♦ దగ్ధముచేయుట; దక్షుఁడుం గుమా
రిని గడు ధిక్కరించి వివ ♦ రించినమాటలభంగియున్ మునీ
శనివహముల్ నుతించుటయుఁ ♦ జక్కఁగఁ గాంచి ఘనోద్ధతుల్ దగన్. 465

ఆ. అవుడు గఱచి యట్ట ♦ హాసంబు చేయుచు, నౌర ! దక్షుఁ డిట్టి ♦ లాడువాఁడె
హరునిశక్తిఁ; దగఁ బ్ర ♦ జాధీశతాగర్వ, మునను దెలివి తప్పి ♦ ననుఁ గలంచె.

క. పరమేష్ఠి యభ్యనుజ్ఞను, ధరియించుచు నున్నవాఁడ ♦ ధరణిని నిదియే
యరయ సమస్తజగంబులఁ, బరఁగును మొదటి దయి పుణ్య ♦ వారిధి యగుచున్.

క. ప్రకటముగ దీనియందే, సకలజగంబులును నిలుచు ♦ సకలమనుష్య
ప్రకరము బలయుచు నుండును, దికమక యేమియును లేక ♦ తెగువ ధరింతున్.

ఆ. నాల్గుభేదములుగ ♦ నాకులు విలసిల్లు, వార లొక్కచోటఁ ♦ జేరి భుక్తి
నలుపువార లేను ♦ సవనభాగంబును, వారలోనఁగ నొంటి ♦ నారగింతు. 469

క. ఏవిధ మగునవమతి నేఁ, గావింపను దక్షునకు ని ♦ కామామర్షుఁ
డావిమతుఁ దననినన్నును, భావింపఁగ నేలొకో స్వ ♦ భావము యిట్టుల్. 470

క. సతియుం దగౌరవమునకు, నితరతనూజాతలం ద♦హీనాదృతికిఁ
గతమేమొ నేను జామా, తృతకిఁ నీచుండ నైన♦తెఱఁ గెట్టిదొకో. 472

తే. కాన వైవస్వతాహ్వయం♦ దైనమనువు
రాఁగ నాతోడియల్లుం డ్రు♦ రహితశక్తు
లగుచు మామకసృష్టిని♦ జగతి మరలఁ
బుట్టుదురు గాక యోనిసం♦భూతి విడిచి. 473

క. అని శపియించియు వదలని, కినుకం జాతుషుఁడు లోక♦కీర్తితుఁడై పా
లనమొప్పఁ జేయున త్తఱి, వనజభవుం డధ్వరమ్ము♦ వడిఁ జేయంగన్. 474

వ. భూతలంబున నిమ్మునులును జన్మింపఁగల రని మఱియును. 475

సీ. ఆగ్రహంబున వారి♦ నందఱ; దక్షుని శపియించె నీరీతి♦ శంకరుండు
దక్ష, మానుషతను♦ధారివై చాక్షుష మన్వంతరమునందె♦ మహిని నీవు
ప్రాచీనబర్హినాఁ♦ బరఁగు భూజానికిఁ బౌత్రిండవై లస♦ద్భవ్యమతులు
తత్తనూభవులునై♦ తగుప్రచేతసులకుఁ దనయుండవై మఱి♦ దక్షుఁడనెడు

తే. పేరువెలయంగఁ బుట్టుము♦ మారిష యను
నంగనామణియం దని♦ యంత నిలువ
కంతకారి వచించె నీ♦వపుడు కాఁక
కన్యకను బొంద నేను వి♦ఘ్నం బొనర్తు. 476

క. ఇతరాసాధ్యము ధర్మం, బతిదుస్సాధ్యంబు నైన♦యట్టివనిని నీ
పతిమోదంబునఁ జేయఁగ, గతి యేది యడంగునట్లు♦ కార్యముఁ గూల్తున్. 477

క. అని నూతుఁడు మునివర్యుని, గని మఱియుం బలికె నిట్లు♦ క్రౌర్యంబున ద
క్షుని శర్వుఁడు శపియింపఁగ, విని దక్షుఁడు క్రోధశోక♦వివశాత్మకుఁడై. 478

క. ననుఁ దిట్టె యంత నిలువక, మునివరులను గోపవేగ♦మునఁ దిట్టితి వీ
వనికి శివ నీకుఁ బ్రతికృతి, నొనరించెద వినుము నాదు♦నుజ్జ్వలశక్తిన్. 479

దక్షుఁ డీశ్వరునకుఁ బ్రతిశాప మిచ్చుట.

క. ఆరయ నించుకయేనియుఁ, గారణమును లేక మాని♦కాంతుల ఘనులన్
పారుష్యంబునఁ దిట్టితి, వౌర! శమం బూనఁదగునె♦ యల్లుఁడ వనుచున్. 480

క. కావునఁ ద్రిదశులతోడను, భూవిబుధులు నీకు యజ్ఞ♦మున భాగంబుల్
గావింపరు వేఱుగ నిఁక, బోవిడువఁగ లేక భాగ♦మును విధియుక్తిన్. 481

చ. హుతవహునందు వేల్చి కర♦ మొయ్యన నీరమునం బవిత్రమా

క్రతువున హోమకార్యమున ♦ రాజిలు నట్లొనరించువారు నీ
పతికిఁ బటాంతరంగుఁడవె ♦ యేనాట దివంబుఁ ద్యజించి యుండె. హీ
నతవసియింపు మీ యుగవి♦నాశనకాలము వచ్చునంతకున్. 482

క. అని శపియించెను గావున, ద్రిణయనునకు హోమవిధియుఁ ♦ ద్రిదశులతోడన్
బొనరింపఁ బడదు వేఱుగ, ననఘునకున్ వేల్వఁబడుట ♦ కది కారణమా. 483

క. మునివర్య యీ ప్రకారము, ఘనతేజోరాశివలనఁ ♦ గడు నభిభవముం
గని దక్షుఁడు స్వాయంభువి, యనఁ దగుతనువును ద్యజించి ♦ యప్పుడ భీతిన్. 484

క. మనుజుండై జన్మించియు, మునుపటిజన్మపుఁ బ్రభావ♦మున జ్ఞానియునై
తనరుచు దక్షుఁడు యజ్ఞం, బునదివిజులతోడ భాగ♦మును గల్పించెన్. 485

క. శివునకు మఖభాగం బిడి, ప్రవిమలపుణ్యాత్ముఁ డగుచుఁ ♦ బరఁగెను దక్షుం ;
డవిరళయోగసోద్య, త్పవమానసఖాతిశిఖలఁ ♦ బడి సతి యంతన్. 486

చ. పితరులు మేనయన్ సుదతి♦ వేఁడుక నీయఁగ నామెఁ గూడి సం
తతము సమస్తసౌఖ్యములఁ ♦ దన్పుచునుండి హిమాద్రిశేఖరుం
డతులితపూర్వపుణ్యమున ♦ నంగనఁ గాంచె సుమం బ్రమోదసం
భృతు లయి సాధువుల్ వెలయ ♦ విశ్వమహోపకృతిక్రియార్థమై. 487

ఆ. దక్షతనయ యగుచుఁ ♦ దగ సతీనామత, మున్ను, తుహినగిరికి ♦ ముద్దుపట్టి
యై యుమాహ్వయమున♦నలరారె నామెయె, సకలలోకపూజ్య♦చరణ యగుచు.

చ. హరునకుఁ బత్ని యయ్యె నుమ ♦ యానుదతిన్ స్థిరయౌవనన్ గుణో
త్కర ననమానశీల పరి♦కల్పితసాధుజనప్రమోద సుం
దరతరదేహఁ గూడి విత♦తస్థిరసౌఖ్యములన్ భజించె స
ప్పరశివుఁ డామె వీడఁడు ప్ర♦పంచము లన్ని నశించునప్పుడున్. 489

క. స్థిరపత్ని యగుచుఁ బార్వతి, పరశివు వామార్ధభాగ♦భాగిని యగుచుం
బరిపాలితభక్తౌఘయు, శరభంజితదుష్టయు నయి ♦ సాధ్వి యలరెఁ దాన్. 490

సీ. కశ్యపునదితియన్ ♦ కామిని ; దేవి నాఁ బరఁగుకాంత మరీచి ♦ వాసుదేవుఁ
బద్మయు, శచియను ♦ భామిని శతమఖు, విష్ణువుఁ గీర్తినా ♦ వెలయు వెలఁది
భాస్కరు నుష, మహాని♦వరుఁడౌ నశిష్ఠుని సాధ్వి యరుంధతి,♦సర్వకాల
మును గూడి గురుశర్మ♦ములఁ బొందువారలు గానివారలు నెప్పు♦డైన విడిచి

ఆ. యుండువారుగా రి♦కండజయాన లీ, కల్ప మరుగ మరలఁ ♦ గల్పమందు
వారితోడఁ బుట్టి ♦ పత్నులై వారలఁ, గూడి చెలఁగువారు ♦ కోర్కి దనర. 491

చ. అలరి ప్రజాధినాథుఁడు మ◆హార్యబలాఢ్యుఁడు నైన దక్షుఁ డ
య్యలఘుతరోగ్రకోపనిహ◆తాత్మకుఁడై యలచాక్షుషాఖ్యచేఁ
జెలఁగుమను ప్రభుత్వమున ◆ సిద్ధమతిన్ జనియించె మారిషా
ఖ్యలలనకుం బ్రచేతసుల ◆ యాదరముల్ చెలువారుచుండఁగన్. 492

మ. హరుశాపంబున దక్షుఁ డీకరణిఁ బ్ర◆త్యాఖ్యాతసామర్థ్యుఁడై
తరుణీరత్నమునం బ్రచేతసుల యం◆తశ్శక్తి సంయుక్తి న
క్కరణిం బుట్టె ద్వితీయవార మని ప్రా◆క్కాలంబునన్ వింటిఁ బా
పరతిం జేసిన కార్య మేల ఫలియిం◆పం జాలకుండుం గడున్. 493

క. మునివరులా భృగ్వాదులు, పినాకిగురుశాపఫలము ◆ వేగిరపెట్టన్
జననం బొందిరి యజ్ఞం,బున వారుణి తనువు నొంది ◆ భూతలమందున్. 494

క. మునిసత్త్రకమును దక్షుని, యనుశయ మీరీతిఁ గాఁగ ◆ నందఱియత్నం
బున జన్మాంతరమందును, వెనుకొని బాధించె స్వీయ◆విక్రమ మలరన్. 495

ఉ. వింటిరె మౌనులార! పరి◆వీతభయంకరహాలుఁడైనము
క్కంటికి మౌనివర్యులకుఁ ◆ గ్రాలెడుదక్షున కీవిధంబుగా
నంటెను గర్మశేష మిఁక ◆ నందఱిమాట వచింప నేల? తా
నంటక మాన దెప్పగిది◆నైనను గర్మము దుస్సహంబెయా. 496

తే. కాన వైరంబు పాటింప ◆ మాని మెలఁగ,వలయు లేకున్న నయ్యది ◆ వైభవంబుఁ
బుణ్యరాశిని దేజంబుఁ◆బోనడంచు,ననుచు మఱియును సూతుఁ డి◆ట్లనియెఁ బ్రీతి.

ఆ. కులము విడిచి వేఱు ◆ కులమును బొందిన, ఖ్యాతి విడిచి చనదు ◆ గాన మంచి
చెడుగులను దలంచి ◆ చేయుకార్య మెఱింగి, వైర మూనకుంట ◆ భవ్యపథము.

క. కత యిది పాపం బడఁచుచు, నతిమోదముఁ గూర్చు మున్నె ◆ యంతయు వర్ణిం
చితిఁ బిత్రువంశము చెప్పుచు, వితతకథల్ జెప్పినాఁడ ◆ వేడుక మరలన్. 499

చ. పితరుల నానుపూర్విగను ◆ వేడుకఁ జెప్పుచు దేవతాన్వయ
స్థితిని వచించువాఁడ నది ◆ చెప్ప వినం గడుశోభనప్రదం
బతిశయ బుద్ధిమోదముల ◆ నందముగా నమకూర్చుఁ గాన నా
కతను సమగ్రరీతి వినఁ ◆ గాఁ దగు మీరు దృఢైకచిత్తతన్. 500

ఆ. యజ్ఞనూను లగుచు ◆ యామసంజ్ఞకు లగు, దేవతలు చెలంగి ◆ త్రేతయాది
వఱలుచుండువారు ◆ స్వాయంభువునియంత, రమున వారలెల్ల ◆ బ్రహ్మమునులు.

క. మరల జనింపమి నజిత, స్ఫురదాహ్వయములను బద్మ◆భవునకు సుతులై

పరఁగుదురు మూఁడురీతులఁ, బరిగణితులు వారలెల్లఁ ♦ బండితతతిచేన్. 502

క. ఛందజులు నాఁగఁ బరఁగి ర, మందమతుల్ సత్యవాక్య♦మానితులో వా
రుం దగ ముప్పదిముగ్గురు, గం దనరిరి వినుఁడు వారి♦క్రమాన్వయముల్. 503

సీ. యదువు యయాతి ప్ర♦యాతి వీవధులును స్నాతత మతి విభా♦సక్రతువులు
ద్యుతిసంయములును వి♦శ్రుతియువాయవ్యుండువంద్రుండుగురువీరు♦ప్రథితయశులు
యామసంజ్ఞకులు పు♦ణ్యాత్మకు; లనముఁడై యొప్పెడుసునయాఖ్యుఁ ♦ డుగ్రదృష్టి
యగుశుచిశ్రవసుండు ♦ నఖిలజగద్ధూప్రుఁడై తగు మధుపాఖ్యుఁ ♦ డట్టిఁ డైన
తే. యింద్రయుక్కును మఱియు స♦హితభయకరుఁ
డైనగ్రావజితాఖ్యచే ♦ నలరువాఁడు
జనిముఁడును విశ్వదేవుండు ♦ సత్త్వశాలి
యా జవిష్ఠుండు, జరుఁ డన ♦ నలరు నతఁడు. 504

తే. అనఘమతియా రుచీకుండు ♦ హాతవిరోధి
యైనదుర్గిహాఁడును, శ్రుతి ♦ యనఁగఁ దనరు
ఘనుఁడు వీరుబృహచ్ఛ్రక్రు ♦ లనఁ బరఁగుదు
రమలచిత్తులు నియతిపూ♦ర్ణాత్ము లగుచు. 505

క. ఘనుఁ డగుస్వాయంభువుఁడన్, మనువు ప్రభుత్వమ్ముచేయ ♦ మానితయశులై
కనఁబడుచు సోమపులు ఘను, లును దేజశ్శాలు లనఘు♦లును బలయుతులై. 506

క. నెగడుదురు వీరికందఱి, కగణితగుణసాంద్రుఁ డార్త్రి♦హరుఁడును నగుచున్
జగదధిపుఁ డైనయింద్రుఁడు, తగఁ బ్రభువై యుండు దుష్ట♦తతులఁ జదుపుచున్.

సీ. యామదేవతలకు ♦ ననురులు దాయాదబాంధవులై యుంద్రు ♦ వ్యాళయక్ష
గంధర్వరాక్షస♦గరుడపిశాచముల్ పితృయామదివిజులు ♦ వేడ్కఁ గూడి
దేవయోనులు గాఁగఁ ♦ దేజరిల్లుచునుంద్రు స్వాయంభువుని దయి ♦ పరఁగుకాల
మది కడచనవారి ♦ శాయువ్యవంతులు సత్త్వప్రభావాంగ♦సౌష్ఠవాఢ్య
తే. లమలచిత్తులు శాంతులు ♦ నైనప్రజలు, వేనవేలుగఁ బుట్టి యీ♦పృథివియందు
బలయుదురు వారివంశాది♦వర్ణనంబు, నిపుడు చెప్పంగనేల వి♦స్తృతము గాన.

క. మను వగుస్వాయంభువు పు, త్త్రినిచయము తదీయసృష్టి ♦ రఁజిల్లి గతిం
చెను గావున వైవస్వత, ఘనమనుసర్గమున నద్ది ♦ గానఁబడ దిలన్. 509

చ. మనుజులు దేవతోత్కరము ♦ మౌనిశిఖామణులుం బితాళ్లు నీ
మనువుప్రభుత్వమం దవని♦మండలి స్వర్గమునందు సంతతం

బును దనరారువారు; ముని♦ముఖ్యులు భాసిలి రేడ్వు రట్టిపా
వనుల చరిత్ర మప్పటియ♦పారమను ప్రజలకు వచించెదన్. 510

క. పులహ, క్రతు, భృ, గ్వంగిర, సులును, వసిష్ఠుఁడు, మరీచి ♦ శుభగుణనిధులై
వెలసెడు నత్రి, పులస్త్యులు, బలసిరి స్వాయంభువుండు ♦ ప్రభువై వెలయన్. 511

సీ. ఆగ్నీధ్రనామకుం ♦ డగ్నిబాహుండును, మేధాతిథియు మఱి ♦ మేధసుండు
సవనహావ్యవసువుల్ ♦ సత్రుండు ద్యుతిమంతుఁ డల్లె జ్యోతిష్మంతుఁ ♦ డనెడువీరు
స్వాయంభువున కాత్మ♦జనితులై వెలసిరి రాజులు సత్త్వవి♦భ్రాజమాను
లనిలవేగులు నయి ♦ రంత సాసురయక్ష♦గంధర్వవిమధర♦గరుడ మగుచు

తే. నతనిసర్గంబు భాసిల్లె ♦ నరసి దాని, నానుపూర్విగ లెక్కింప ♦ నలవి గాదు
వత్సరశతంబునందైన ♦ వశమె వారి,వంశనామాదికములఁ దెల్పంగ నిపుడు. 512

క. ఆమనువు నంతరంబున, నామనుజులలో యుగాఖ్య ♦ లనఁబడువా రు
ద్దామగతిఁ గాలమేగఁగఁ, దామెల్లను గాలయుక్తిఁ ♦ దలఁకి చని రనన్. 513

కాలస్వరూపనిరూపణము.

చ. మునివరుఁ డాత్మలోఁ గడుఁ బ్ర♦మోదము పొంగఁగ సూత ! సూత ! యే
మని వచియించి తియ్యది మ♦హాద్భుతమై కనుపట్టెఁ గాలరూ
పనియతిఁ జక్కఁగాఁ దెలియ♦భంగి వచింపుము కాలరూపుఁడై
తనరుమహాత్ముఁ డెవ్వఁడు ? క్రు♦ధఁ సకలంబు హరింపనేలొకో. 514

సీ. కాలంబు పుట్టంగఁ ♦ గారణం బెయ్యది ? యాదియెవ్వాడు? తత్త్వ ♦ మేది ? యాత్మ
యెయ్యది ? చక్షుస్సు ♦ లెవ్వి శరీరంబ దెద్ది యవయవంబు ♦ లెవ్వి ? నామ
మేది ? ప్రాణావళి ♦ యెట్టిది దీనితత్త్వంబును వివరించి ♦ తగ వచింపు
మని యాదరంబున ♦ నాత్రంబునం బ్రశ్నమును జేయ సూతుఁ డి ♦ ట్లనియె భక్తి

తే. నమలమునులార ! కాలవి♦ధము వినుండు, వినినదానిని నిలుపుఁడి ♦ మనములందు
నదియె సంశయములనెల్ల ♦ నవలఁ దోలు,నదియె లేకున్న వినినది ♦ వ్యర్థ మగును.

చ. ఖరరుచియోని యా నిమిష♦కాండమె దానికి నాది, చక్షువుల్
పరిగణనం, బహర్నిశలె ♦ వర్ష్మము, పేరు కలాత్మకంబు, వ
త్సర మగుఁ దత్త్వమాత్మ యగు ♦ దాని కనాగతవర్తమానభూ
తరతిని బొంది నిస్సమతఁ ♦ దాని వెలుంగు ప్రజాధినాథుఁడే. 516

తే. అవయవంబులు దానికి ♦ నగు నిమేష
ములె వినుం డిఁక నక్కాల♦మును దెలియుఁడి

పంచవిధముల భక్తమై ♦ పరఁగు ననుచు
నట్టిభాగంబులకు నాహ్వ♦యములు గలవు. 517

క. దినపక్షమాసములు ఋతువు నయనము ననంగ నొప్పు ♦ భూరివిధితతిం
గనినమహాత్ములు చెప్పుదు రనిమఱియును సూతుఁ డిట్టు ♦ లనియె మునులతోన్.

తే. వరుస సంవత్సరము పరి♦వత్సరంబు, నరగ నిద్వత్సరానువ♦త్సరము లొకట
వత్సరము నాఁగ నివి పంచ♦భాగములయి, యాఖ్య నొప్పుచునుండు నీ♦వైదుఁగూడి.

క. ఈయుగతత్త్వము మీకిటఁ, బ్రాయికముగఁ జెప్పఁబడియె ♦ బహువారము నే
యేయెడల విన్న మఱి వినఁ, బాయక శ్రోతవ్య మగుచుఁ ♦ బరఁగు నిది కడున్.

సీ. కావున వచియింతుఁ ♦ గ్రతు వనునగ్ని యే సంవత్సరం బగు ♦ నప్తహాయుఁడు
పరివత్సరం బనఁ♦బరఁగును శుక్లకృష్ణగతుఁడై నిర్మల♦సలిలసార
మై యొప్పుసోముండె ♦ యా నిడావత్సర మఖిలలోకంబుల ♦ నాత్మసప్త
సప్తరూపంబులఁ ♦ జలియింపఁ జేసెడు పవమానుఁడే యను♦వత్సరంబు

ఆ. నీలలోహితుఁ డన ♦ నెగడు రుద్రుం డగు, వత్సరంబు నిట్లు ♦ వరుస నైరి
యుగమహాధినాథు ♦ లున్నతమూర్తులీ, యుగయథార్థభావ ♦ మొగి వచింతు. 521

సీ. అంగముల్ మఱియుఁ బ్ర♦త్యంగముల్ గలిసినకాల మెవ్వానికి ♦ గాత్ర మగునొ
ఋగ్యజుస్సామంబు ♦ లెవ్వాని కుద్భవస్థానంబు లగునొ పం♦చశరదధిపుఁ
డైనవాఁ డెవ్వండొ ♦ యతఁ డగ్నియములును గాలసంభూతులు ♦ కర్తయతఁడె
యగుఁ బ్రజానాయకుం♦డసదృశమహిముండు సూర్యయోనియునయి♦శోభిలు నని

తే. యెవనిఁ బండితులు వచింతు ♦ రెవఁడు తెలియ
శక్యమును గాకయుండు నా ♦ సర్వసాక్షి
యరయ సంవత్సరం బని ♦ యమలమతులు
చెప్పి రతఁడెపో లోక♦సిద్ధికరుఁడు. 522

సీ. అయనర్తుమాసప♦క్షాదికాలవిభాగములకును గ్రహతార♦కలకు శీత
వాతోష్ణములకును ♦ వర్షాయువులకు దివసభాగములకును ♦ బతి తలంపఁ
దపనుండె యా బ్రహ్మ♦తనయుండు వైకారికుండు ప్రసన్నాత్మ♦కుండు మఱి ప్ర
జాపతి యేకస్వ♦రూప మనేకంబు దివసమాసర్తునం♦దీప్తమూర్తి

తే. తపనుఁడే సర్వవస్తు పి♦తామహుండు
సవిత యాదిత్యుఁ డర్కుండు ♦ సరసిజాస
నస్వరూపుండు ప్రభవుండు ♦ నాశరహితుఁ

దాఁట భాస్కరనామకుఁ ♦ డాతఁ డయ్యె. 523

క. తరణియె పరివత్సర మని, పరిగణితుం డయ్యె నవల ♦ బహువిధవీరు
ద్వరుఁడు ప్రపితామహుం డనఁ, బరఁగును సోముండు శీత♦భానుఁడు గానన్. 524

సీ. సర్వభూతముల కు♦శలముఁ గోరెడి మేటి సాక్షిమాత్రుఁడు నయ్యె ♦ సకలజగము
లను రశ్మిజాలంబు♦లను భరించుచుఁ దిథిపర్వసంధులై తన ♦ కుర్విజన్మ
వృద్ధికారణములై ♦ వెలయుంగ నమృతాత్మ, యులరంగఁ బితృమంతుఁ♦డయ్యె సోముఁ
డక్కారణంబున ♦ నలరె నివ్వత్సరాత్మకుఁడై సుధాంశుండు ♦ మఱియుఁ బ్రాణ

తే. పంచకద్వారకము గాఁగఁ ♦ బ్రాణికోటి, కెల్ల చేష్టలఁ గల్పించి ♦ యెల్లయింద్రి
యములు మనమును బుద్ధియు♦నాదియైన, వాని కొక్కటకృత్యమ్ము♦వరుస నొసఁగి.

సీ. ఆవహ ప్రవహాదు ♦ లైన రూపంబుల నేడింట సర్వలో♦కేశుఁ డగుచు
సర్వజనక్షేమ♦సంధాయకుం డయి యగ్నిజలంబుల ♦ కవని కర్క-
శీతకోచిస్సుల ♦ కాతతయోనియై యలరారి యఖిలంబు ♦ నందయుండి
నిస్సమానస్ఫూర్తి ♦ నెగడుచుండెడివాయు వనువత్సరం బని ♦ యండ్రు బుధులు

తే. వీరు నలువురు ప్రభువులు ♦ విపులలోక, జాలములకెల్ల లోకాత్ము♦లోలి ననుచు
సాధుజనములు కీర్తింప ♦ నమిత లేక, నెల్గుచుందురు సకలస♦ద్వృత్తికలిమి. 526

చ. సరసిజసూతి బ్రహ్మమును ♦ స్వాంతమునందుఁ దలంచుచుండఁగా
వరముఖసీమ వెల్వడెఁ గ♦పాలధరుండు భవుండు పెద్దగాఁ
బరినుతి సేయుచుం బ్రణవ♦భవ్యుఁడు లోకము వెట్టి సేయఁగాఁ
గరుణను బెంపఁగా నతఁడె ♦ కారణమౌటను వత్సరాత్ముఁడౌ. 527

క. తరణియుఁ జంద్రుం డగ్నియు, మరుత్తు రుద్రుండునుం గ్ర♦మంబున సంవ
త్సరముఖ పంచకమునకును, బరఁగుదు రధినాథులగుచుఁ ♦ బ్రాథోద్ధతిచేన్. 528

తే. కాలరూపుండు లోకసం♦క్షయకరుండు
నగుచు రుద్రుండు పొల్చు యు♦గాభిమాని
యతఁడె జగతిఁ బ్రవేశించి ♦ యతులతేజ
మునఁ బ్రకాశింపఁ జేయును ♦ భూతతతుల. 529

క. అతఁడే భూతంబును న, మ్మతిఁ జొచ్చుచు నామకీర్తి♦మంతముఁ జేయున్
క్షితి నాభూతము వెలయును, బ్రతి లేని పరాక్రమాది♦వర్ధతుఁడు వగన్. 530

క. దేవత్వ పితృత్వమ్ములు, భావింపఁగ రుద్రకాంతి ♦ పరిణతిచేతఁ
దావలము లగుచు వెలయును, గావున రుద్రుండె సర్వ♦కార్యేశ్వరుఁడౌ. 531

తే. భూతపతి యయ్యె భవుఁడు వి♦భూతిదుండు
గావునఁ బ్రజాధినాథతఁ ♦ గ్రాలె నతఁడు
భూతభావనుఁ డౌటచే ♦ ఖ్యాతుఁ డయ్యె
భవుఁడు నా రుద్రుఁ డన నరి♦వరులఁ గెలువ. 532

క. క్షితి నోషధులెల్లను క్షీ,ణత నొందఁగ సోముఁ డనెడు♦నామంబున న
య్యతులితశక్తి మహేశుఁడు, సతతము వర్ధిల్లఁ జేయు ♦ స్వప్రౌఢిమచేన్. 533

క. పరమేష్ఠిముఖులు సత్ఫల, పరికాంక్షులు గాన రుద్రు♦భవుని గుఱిచి భ
క్తిరతిని ద్రికపాలంబుల, వరుసన్ వేల్వంగ లతలు ♦ వర్ధిలె నంతన్. 534

క. త్రికపాలంబుల వేల్పుట, సకలేశుఁడు త్ర్యంబకాఖ్య ♦ జననుతముగఁ దాఁ
బ్రకటముగఁ గాంచి వెలసెను, సుకరంబుగ విన్నవింతు ♦ శుభయుగ వార్తన్. 535

క. ఈరీతిఁ బంచవర్షము, లారవి సోమాంతముగను ♦ హార్వొందు నిలన్
భూరివిభేదంబుల నొ, ప్పారెడు సంవత్సరంబు ♦ హర్షద మగుచున్. 536

క. ఎది యైదు విధంబులు గాఁ, గఁదగునో యది సైకమగుచు ♦ గ్రాలును ఋతుసం
పద నలరుచు సంవత్సర, ము దగన్ సుమనోజ్ఞ మగుచు ♦ భూతలమందున్. 537

క. ఋతుసంతతి యార్తవమని, క్షితి నది పంచప్రకార♦సిద్ధం బని సం
జ్ఞిత మయ్యె నిట్లు సర్గ,స్థితి వర్ణింపంగఁబడియెఁ ♦ దెలిసినరీతిన్. 538

చ. అరయఁగఁ బ్రాణి జీవనము♦లన్నియుఁ బ్రౌఢత నీచతం దగన్
స్థిరములుగాఁగఁ దోఁచుటయ ♦ సిద్ధము కాలము భూరివేగనుం
దరతటినీవిధంబుగ ము♦దంబునఁ బ్రాణుల సంహరించుచుం
బరుగిడుచుండు మంతనము ♦ బాగుగఁ జేసిన శూన్యమే సుమీ. 539

క. మును పేరుకొనినప్రాణుల, తనయులఁ గూఁతుల గణింపఁ ♦ దరమే యాశే
షునికైనఁ బుత్త్రపౌత్త్రులు, తనరిరి వారందఱికిని ♦ దగినవిధమునన్. 640

చ. మనుజుఁ డెవండు పుణ్యులు స♦మానుషమూర్తులునై మహాత్ములై
తనరెడునాప్రజేశుల క♦థం గులశీలములం దలంచు వాఁ
డనఘుఁడు పుణ్యశీలుఁ డయి ♦ యవ్యయకీర్తిధనైకపూర్ణుఁడై
ఘనతరసిద్ధిలాభమును ♦ గాంచుఁ గొఱంత యెఱుంగఁ డింతయున్. 541

వ. అని పలికి యనంతరకథాశ్రవణకుతూహలుండై శాంశపాయని యడుగుటయు
సూతుండు. 542

చ. గురుమహిమాఢ్యవేదతతి♦ గుంఫితరూప సురాగిమానసాం

తరగతధైర్యసారపరినాశనకృత్యచణప్రతాప, ని
ర్జరపరిరక్షణాదరణరమ్యసుభాషణ, వేదవేద్య, సుం
దరతనుహృద్య, దీనజనతాపరిపాలక, లోకనాయకా. 543

గద్య. ఇది శ్రీమత్త్రిపురసుందరీకరుణావాప్త గీర్వాణాంధ్రకవితాప్రాభవ, కాశ్యపాన్వయప్రభవ, శ్రీజనమంచివంశాంబురాశికుముదినీమిత్త్ర, సుబ్రహ్మణ్యమనీషిపుత్త్ర, తాండవకృష్ణాపరాభిధేయ, శేషాద్రినామధేయ విరచితం బగు శ్రీమదాంధ్రబ్రహ్మాండమహాపురాణంబునందుఁ బూర్వభాగంబున ననుషంగపాదంబునఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.



శ్రీ పరమేశ్వరాయ నమః.

శ్రీమదాంధ్రబ్రహ్మాండపురాణము

అనుషంగపాదము - ద్వితీయాశ్వాసము.



లక్ష్మీరమ్యవక్షా
పాలితసత్పక్ష హంసభవ్యహృదంభో
జాలయ, సత్యప్రియ, నీ
లాలోలస్వాంత వేంకటాచలనాథా. 1

ప్రియవ్రతునివంశము.

చ. మనువులయంతరంబుల సమస్తజనంబులు జంతుజాలముల్
మనములఁ దుల్యమైనయభిమానము గల్గి చరింత్రు నామభే
దన మొక డుండు నిర్జరు లుదారమనీషులు భూతకోటికిఁ
ఘనసుఖవృద్ధిఁ గోరి కలకాలము తత్పరులై చరింత్రొగిన్. 2

క. ఎనిమిదివిధములవారలు, గనుపట్టుచుఁ బ్రభువు లగుచుఁ గనుచుండు రొగిఁ
మనుజులచేష్టారీతులఁ, బని యద్దియె వేఱొకండు పర్వదు మదిలోన్. 3

క. మనువులు మునులును నొకకా, ర్యనిరతిఁ జూపట్టుచుంద్రు హర్ష మొకండే
గనఁబడు వారికి దుఃఖము, చను దూరముగాఁగ వారిసన్నిధిఁ గనినన్. 4

క. మునిసర్గము స్వాయంభువ, మనుసర్గము విస్తరించి మఱి మఱి చెప్పఁ
వినియుంటి రైన నింకను, గొనియాడుదు వారివైన కులశీలములన్. 5

క. మను వగు స్వాయంభువునకు, జనియించిరి పౌత్త్రు లట్టిసామర్థ్యయశో
వినయాదులు దగఁ బదుగురు, మనువంశోద్ధారకులును మాన్యులు నగుచున్.

చ. ధరణి మనోజ్ఞపత్త్రనవితానముచేతను ద్వీపయుక్తి దు
స్తరతరసాగరావళి నుదారమహీధరరాజియుక్తి సం

దరముగఁ జేయఁగాఁ బడెనొ ♦ ధర్మవివృద్ధియు లోకవృద్ధియుం
బరఁగెనొ యేరిశక్తిమెయి ♦ వారలె యమ్మను పుత్త్రిపుత్త్రికుల్. 7

క. మును త్రేతాయుగ ముఖమునఁ, దనరు ప్రియవ్రతున కైరి ♦ తనయులు వీరే
మనువునకుఁ బౌత్త్రులై తమ, యనుపమ సామర్థ్యమునఁ జ♦రాచరమెల్లన్. 8

తే. పర్వతాదుల నలరించి ♦ వర్ణ్యతరము
గాఁగఁ గైసేసి రవ్వారి♦కారణమున
వసుధ యయ్యెను మఱియు వి♦శ్వంభరాఖ్య
నందెఁ గాశ్యపి సర్వ ర♦త్నాదియుక్తి. 9

క. సుతసంఘోపేతుం డయి, యతులిత మహిమాఢ్యుఁ డగుచు ♦ నలరారుప్రియ
వ్రతునకుఁ గోరినకోర్కులు, ప్రతిలేక ఫలించుచుండె ♦ వాంఛానుగతిన్. 10

ఆ. కన్యకాద్వయంబు ♦ గలిగెను సామ్రాజ్ఞి, కుక్షియనఁగఁ బుత్త్రి♦కులుపదుగురు
జ్యేష్ఠు లయిన సుతులు ♦ సిద్ధాంతరంగులు, సోదరీద్వయంబు ♦ సుగుణయుతము.

చ. తనయుల నేడ్వురం దగ ను♦దారమతిన్ నయరీతి మీఱఁ బా
లనముఁ బ్రజానురాగముఁ జె♦లంగఁగఁ జేయఁగఁ బట్టభద్రులన్
బొనరఁగ నేడుదీవులకుఁ ♦ బొల్పుగఁ జేసెను దద్విధంబు పా
వనము వినంగ నర్హ మయి ♦ వర్ణ్యము స్మర్యము నై యెసంగెడున్. 12

క. తనయులలో జ్యేష్ఠుం డై, వినుతగుణాన్వితుఁడు నగుచు ♦ వెలసెను నాగ్నీ
ధ్రుని జంబూద్వీపమునకు, జననాయకుఁ జేసె సర్వ♦జనహిత కరుఁడై. 13

క. సరగున మేధాతిథి యనఁ, బరఁగెడు తనయాత్మజన్ముఁ ♦ బ్లక్షద్వీపే
శ్వరుఁ జేసె వపుష్మంతుని, నరనుతు శాల్మలమునకును ♦ నాయకుఁ జేసెన్. 14

క. హితమతి జ్యోతిష్మంతుని, క్షితిపుఁ గుశద్వీపమునకుఁ ♦ జెల్వుగఁ జేసెన్
ద్యుతిమంతునిఁ గ్రౌంచద్వీ, పతలాధిపుఁ జేసె భూమి♦పాలురు మెచ్చన్. 15

సీ. హవ్యుఁడన్ తనయుని ♦ నధిపతిఁ జేసె శాకద్వీపమునకుఁ బు♦ష్కరము నాఁగఁ
బరఁగెడునట్టిద్వీ♦పంబున కధిపతి సవనునిఁ జేసె బు♦ష్కరమునందు
సవనున కొక్కండు ♦ ప్రవిమలగుణశాలి ఘనుఁడు మహావీతుఁ ♦ డనెడుకొడుకు
ధాతకి యనఁ జను♦తనయుండుఁ బుట్టిరి కడఁక మహావీత♦ఖండ మనియు

తే. క్ష్మాతలం బద్ది ధాతకీ♦ఖండ మనియు
రెండుపేరులఁ బరఁగె నా♦ఖండమందు
వారివిఖ్యాతనామముల్ ♦ భూరికీర్తు
లలరె నల్లెడ మౌనీంద్ర ! ♦ యంత నంత. 16

తే. శాక మనుద్వీపమునకెల్ల ♦ శాసకుఁ డగు, హవ్యుఁ డాత్మజులం గని ♦ నంతవారు
శాకఖండాధిపతు లయి ♦ వీఁక మెఱసి, ద్వీపమును దాని భాగించి ♦ రేపుమీఱ.

తే. మహిని వారలు జలదకు♦మారు లనియు
వరున సుకుమారుఁడును మణీ♦వకుఁడు ననియుఁ
దనరు కుసుమోత్తరుండు మో♦దక, మహాద్రు
ములు ననంగఁ దనూజులు ♦ చెలఁగి రొకట. 18

చ. సుతు లిటు లేడ్వురై యవని ♦ శోభిలుచుండుటఁ జూచి యాప్రియ
వ్రతుఁడును మెచ్చి ద్వీపమును ♦ వారికిఁ దుల్యముగా విభక్త మ
త్యతులితబుద్ధిఁ జేసి యిడె ♦ నంతట నయ్యయిభాగ మెంతయున్
క్షితిఁ దగ వారిపేరులనె ♦ చెల్వగువర్ష మనంగ నొప్పుచున్. 19

క. ఈకరణి నేడుఖండము, లై కడు వర్షాహ్వయముల ♦ నంది చెలంగెన్
శాకద్వీపము, తత్పతు, లై కడఁకం బొల్చి రంత ♦ నావర్షములన్. 20

సీ. ద్యుతిమంతుఁ డంతఁ బు♦త్రులఁ గాంచెఁ గ్రౌంచమున్ ద్వీపంబునందును♦దీర్ఘయశులఁ
గుశలుండును మనోను♦గుం డుష్ణ, పావను, లంధకారుఁడు ముని♦యనెడువాఁడు
దుందుభియును దత్సు♦తులు సప్తసంఖ్యాకులైరి వా రద్దీవి ♦ నరసి సమత
భాగించి క్రమ మొప్పఁ ♦ బాలించి రయ్యవి వారిపేరుల నొంది ♦ భూరికీర్తి

తే. నలరె దేశంబు లనుచుఁ గు♦శలుని దేశ, మయ్యెఁ గౌశల మని యిట్టు ♦ లన్యభాగ
ములకుఁ బేరులు ప్రఖ్యాత♦ములుగ నలరెఁ, గ్రౌంచ మీరీతి దేశవి♦ఖ్యాతిఁ గ్రాలె.

క. జనపదసప్తక మీవిధ, మునఁ గ్రౌంచద్వీపమందు ♦ భూరిఖ్యాతిన్
దనరారె ననదృశం బయి, వినుఁడు కుశద్వీపరాజ్య♦విస్తృతి నింకన్. 22

క. జ్యోతిష్మంతుం డట వి, ఖ్యాతకుశద్వీపమందుఁ ♦ గనియెన్ సుతులన్
వీతాహంకృతుల గుణో, పేతులఁ బ్రతిపక్షకోటి ♦ భీతిప్రదులన్. 23

తే. వరుస నుద్భిజ్జ, వేణుమ ♦ ద్వైరథ, లవ
ణ, ధృతులును, బ్రభాకరుఁడును ♦ నాకపతికి
నీడు సేయంగఁ జాలిన♦వాఁడు కపిలుఁ
డైరి యేడ్వురు తనయులు ♦ భూరియశులు. 24

ఉ. భూపతు లేడ్వురైరి గుణ♦పుంజమనోజ్ఞులు వార లాకుశ
ద్వీపధరాతలంబునకు ♦ వే ఱగునామము లాత్మనాయక
శ్రీపదయుక్తి రాజిలె వి♦చిత్రచరిత్రత శాస్త్రరీతిచే
నాపద నొందకుండఁగఁ బ్ర♦జాధిపు లాక్షితిఁ బ్రోచి రెంతయున్. 25

క. రెండవది వేణునామక, మండల మన వెలసెఁ దక్క ♦ మండలములు భూ
మండలపతి నామంబుల, నుండుఁ గుశద్వీప మిట్లు ♦ లొప్పు రుచిరతన్. 26

ఉ. అందలిమానవుల్ శ్రుతిహి ♦ తాశ్రమధర్మరతిం జెలంగి యు
య్యిందిరజానిపాదముల ♦ కెంతయు భక్తిసపర్య సేయుచుం
జందురుఁ దాల్చుదేవునికి ♦ సంతస మొప్పఁగ సేవచేసి యా
నంద మహాబ్ధిఁ దేలుదురు ♦ నైజ పవిత్రచరిత్రులై కడున్. 27

క. జనియించి రావపుష్మం, తునకుం దగ నేడుగురు త ♦ నూసంజాతుల్
వినుతేద్ధగుణవ్రాతులు, ననుపమ తేజస్సమేతు ♦ లధిగతనీతుల్. 28

తే. శ్వేతహారిత జీమూతులు ♦ సిద్ధ తేజు, లైనరోహిత వైద్యుతుల్ ♦ మానసుండు
సుప్రభుండు వపుష్మంతు ♦ సుతులు వీరు, నిజయశోరుచిధవళిత ♦ నిఖలదిశులు. 29

క. ద్వీపం బయ్యది సప్తమ, హీపాలక మయ్యె నద్ది ♦ యేభూపతి సు
వ్యాపారయుక్తిఁ దనరునొ, యాపేరిటఁ జెలఁగు ఖండ ♦ మది దేశ మనన్. 30

తే. శాల్మలద్వీప మీరీతి ♦ సప్తభాగ, ములుగ దేశంబు లనుపేరఁ ♦ జెలఁగె నింకఁ
బ్లక్షమను ద్వీపవార్తను ♦ బరఁగఁ జెప్పు, వాఁడ నందు మేధాతిథి ♦ పాలకుండు.

సీ. అమ్మహామహునకు ♦ నాత్మజు లేడ్గురు బాహుబలుల్ శాంత ♦ భయ శిశిర సు
ఖోదయ, నందాఖ్యు ♦ లురుకీర్తులొ శివ, క్షేమక, ధ్రువులును ♦ గీర్తనీయ
శుభగుణచరితులై ♦ శోభిల్లి రంత మేధాతిథి ప్లక్షంబుఁ ♦ దనయసప్త
కమునకుఁ గ్రమత భా ♦ గమ్ములు గాఁ జేసి యిచ్చి పట్టము గట్టె ♦ నేడుభాగ
తే. ములును వర్షమ్ము లన నొప్పి ♦ మొనసి స్వామి
నామముననే ప్రసిద్ధంబు ♦ లై మహావి
భూతి నలరారె స్వాయంభు ♦ వుండె మనువు
రాజ్య మత్యంత వైభవప్రాజ్య మయ్యె. 32

క. మనుజులు ప్లక్షద్వీపం, బున వర్ణాచారములను ♦ బూర్వస్మృతిరీ
తిని దగునాశ్రమములచే, ఘనకీర్తిసుఖంబు లొంది ♦ గ్రాలిరి వేడ్కన్. 33

మ. వినుఁడీ ప్లక్షముఖంబులై తనరు నా ♦ ద్వీపంబులం దైదిటం
గన వర్ణాశ్రమధర్మభేదములు సౌ ♦ ఖ్యం బాయువుం దేజముం
దనువిస్తీర్ణత మున్నుగాఁ గలుగు నీ ♦ ధర్మాళి మర్త్యప్రజం
బున సాధారణరీతిఁ జెన్నెసఁగు; జం ♦ బూప్లక్షముల్ భూస్థలిన్. 34

ఆ. ఒక్కదాని కొకటి ♦ తక్కువ గాకుండఁ, జెన్ను మీఱుచుండు ♦ నన్నుతముగఁ

ప్లక్ష మావరించి ♦ పరఁగు జంబూద్వీప, మబ్ధిమధ్యభాగ♦మందు ఘనత. 35

క. అగ్రతనూసంజాతు స, మగ్రగుణాంభోధిఁ బ్రబలు ♦ నాగ్నీధ్రుని న
త్యుగ్రగురుశౌర్య దుర్భర, విగ్రహవిజయప్రకాశు ♦ విజితేంద్రియునిన్. 36

క. వరమాదృతి జంబూద్వీ, పరమాధుర్యునిగఁ జేసెఁ ♦ బరిపంథిజనో
త్కరమాహరణక్షమునుం,దర మానస్థైర్యశౌర్య♦ధైర్యం బుత్త్రిన్. 37

చ. అతనికి వంశపావను ల♦హార్యబలుల్ నవసంఖ్యపుత్త్రు లా
శతధృతితుల్యులై సుగుణ♦శాలులునై పితృశాసనక్రియా
వితథలతాలవాలు రయి ♦ విశ్రుతకీర్తిరమామనోజ్ఞులై
క్షితిఁ దగి యాప్రియవ్రతుని ♦ చిత్తము రంజిలఁ జేసి రెంతయున్. 38

తే. నాభి, కింపురుషుండు; నె♦న్న హరివర్ష
కుం, డిలావంతుఁడును, రమ్య♦కుండుఁ, బిదప
నలహిరణ్వంతుఁడు, కురు, భ♦ద్రాశ్వ, కేతు
మాలురు, ననంగ వారుతొ♦మ్మండ్రు సుతులు. 39

చ. తనయులనెల్ల దేశవిభు♦తం జెలువొప్పఁగఁ జేయ నెంచి ని
మ్నమున దక్షిణస్థితహి♦మక్షితిభృద్వరనామవర్షమున్
గనుఁగొని నగ్రపుత్త్రుఁ డగు♦నాభికి నీఁదగు నంచు నెంచి యా
తనికిని గట్టెఁ బట్టము ము♦దంబున సజ్జనులెల్ల మే లనన్. 40

తే. హేమకూటంబు నాఁ బృథ్వి ♦ నెసఁగువర్ష, మంత రెండవయాత్మజుఁ♦డై నెగడెడు
నట్టికింపురుషున కిచ్చె ♦ నరివిభీతి, దుండు శక్తిని మిగులఁ బు♦త్త్రిం డటంచు. 41

క. హరివర్షుఁ డనెడుసూనున, కరుదుగ నైషధ మటంచు ♦ నలరెడువర్షం
బు రహి నొసంగెను నాతఁడు, పరిపాలనమందుఁ జాలఁ ♦ బండితుఁ డనుచున్. 42

క. మేరు వనఁ బరఁగునట్టికు, మారునకుం బొనర నొసఁగె ♦ మధ్యమ మగుచున్
ధారణిఁ దనరు నిలావృత, మారవిశశితారకముగ ♦ నమవొందంగన్. 43

క. రమ్యము దుర్జననికరా, గమ్యము నగునీలనామ♦కమువర్షంబున్
రమ్యునకు సుగుణనిచయా, సామ్యద్వితీయునకు నొ♦సంగెం గడఁకన్. 44

క. ఉత్తరతలమున నుండి మ, హాత్తరసంపదలఁ బొలుచు ♦ నాశ్వేతాఖ్యం
బత్తఱిని హిరణ్వంతున, కుత్తమవీర్యునకు వేడ్క ♦ నొసఁగె న్మతియున్. 45

క. కురునామకతనయునకున్, గురుతరహిమభూధరేంద్ర♦కూటోత్తరమం
దరుదుగఁ దగువర్షము సా, దరముగఁ బట్టంబుఁ గట్టె ♦ దయ చెలువారన్. 46

తే. మాల్యవంతమ్ము భద్రాశ్వ♦మండలేంద్రు
నకును; గంధమాదనవర్ష ♦ మకుటిలాత్ముఁ
డైన యక్కేతుమాలున ♦ కలరి యొసఁగెఁ
దండ్రి యైనయాగ్నీధ్రాఖ్య ♦ ధరణివిభుఁడు. 47

క. ఈనవవర్షంబులకును, సూనులఁ బట్టాభిషేక♦శోభితులను గా
నానరపతి యొనరించెను, మౌనివరా! కాన మట్టి♦మాన్యుల నెందున్. 48

చ. సుతనవకంబు లోకమున ♦ శుభ్రయశశ్శరదిందు చంద్రికల్
జతనము మీఱఁ గ్రాల గుణ♦సాంద్రమునై తనరార, రాజ్యభో
గతతుల మాని యక్షయ మ♦ఖండతరప్రమదావహంబునై
యతులమునౌ తపోనియతి ♦ నంతట నొంది చరించె స్వేచ్ఛమై. 49

క. సుతసప్తకయుక్తిఁ బ్రియ, వ్రతుఁ డిటు ద్వీపగతభూమి ♦ భాగించుచు న
ప్తత నొందు నట్టు లొనరిచె, నితరాలభ్యైకశక్తి ♦ యెంతయుఁ దగఁగన్. 50

క. మనుమలు స్వాయంభువునకుఁ, దనయులును బ్రియవ్రతున కు♦దారమనీషుల్
ఘనకీర్తి రాజితులునౌ, మనురాజులచేత నవని ♦ మండలమెల్లన్. 51

ఆ. భాగసప్తకముగ ♦ భాగింపఁబడుచుండు, నవనిఁ బ్రళయమైన ♦ యప్పుడెల్ల
మరల మరల వీరె ♦ మహిని బాలింతురు, సప్తభూమిపతులు ♦ శౌర్యఘనులు. 52

క. ఈవిధమౌ ద్వీపముల స్వ,భావము కల్పముల కెల్ల ♦ పరిగణితంబౌ
భావింపఁగ నీభాగము, లావహిలున్ రాజవృత్తి ♦ కనురూపముగన్. 53

క. తెలియన్ మును కింపురుషా,దుల నెనిమిదిటన్ వచించి ♦ తోరపువేడ్కన్
వెలయించితిఁ గాదె భవ, త్సులలితచిత్తంబులందు ♦ శుభతమరీతిన్. 54

సీ. వానియందెల్ల స్వా♦భావికంబుగ సౌఖ్య మప్రయత్నమ్ముగ ♦ నలవడు మఱి
వ్యత్యస్తకార్య మె♦ప్పటి కందులేకుండు వరుస జరామృత్యు♦భయము లేదు
లేదు ధర్మాధర్మ♦భేదమం దుత్తమాధమమధ్యమము లనఁ ♦ దనరుభేద
ములు లేవు వానిలోఁ ♦ గలుగ వెప్పుడు యుగావస్థలు; వినుఁ డింక ♦ వరమునీంద్రు

తే. లార, నాభి నిసర్గంబు ♦ భూరిహైమ
వర్షమందున మేరువన్ ♦ భార్యయందుఁ
గాంతిమంతునిఋషభుఁడన్ ♦ క్ష్మాతలేంద్రు
క్షత్రియులలోనఁ బూర్వునిఁ ♦ గాంచె; నతఁడు. 55

చ. సుతులను నూర్గురం గనియె ♦ సొం పడరన్ భరతుండు వారిలో
శతమఖుఁ డాదితేయవర♦సంఘమునన్ బలె నంతటన్ మహా

ద్భుతబలశాలి నబ్భరతుఁ ♦ బూర్వజునిన్ ఋషభుండు భూమికిం
బతిగ నొనర్చి సంగములఁ ♦ బాసి తపం బొనరింపఁగాఁ జనెన్. 56

క. భరతుఁడు హిమవద్దక్షిణ, గురుదేశము నేలెఁ దండ్రి ♦ కుతుకము నొందన్
భరతునిపరిపాలనమునఁ, బరఁగుట నావర్షమంత ♦ భారత మయ్యెన్. 57

చ. భరతుఁడు గాంచె సూనుని సు♦పర్వనుతాయతకీర్తిసాంద్రు ని
ర్భరబలశౌర్యధుర్యునిఁ బ♦రవ్రజభీమునిఁ జారుసద్గుణా
కరు సుమతిన్ మహామహుని ♦ స్కందునిఁ బార్వతి గాంచినట్లు భా
స్కరుఁ దొలిదిక్కుపోలె స్మరుఁ ♦ జక్రధరాంగనపోలెఁ బ్రీతితోన్. 58

ఆ. భరతఖండమెల్లఁ ♦ బాలింప నాతనిఁ
బట్టభద్రుఁ జేసి ♦ భరతుఁ డపుడ
భూమిభారమెల్లఁ ♦ బూనినసుతుఁ గాంచి
సంతసించి వనికిఁ ♦ జనియె నంత. 59

చ. అతనికిఁ దేజనుండను ప్రి♦యాత్మజుఁ డొక్కఁడు గల్గె నాతఁ డ
ప్రతిమతపోవిరాజితుఁడు ♦ భార్గవతుల్యుఁడు శత్రుసూదనుం
డతిబలశాలియై సుమతి♦యాజ్ఞ మహీతలమెల్లఁ బ్రోచి ని
ర్జితరిపుగోత్రుఁడై తనయుఁ ♦ జెల్వమరన్ బడసెన్ ముదంబునన్. 60

సీ. ఆతఁ డింద్రద్యుమ్నుఁ ♦ డనఁబడుధర్మాత్ముఁ డతనికిఁ బరమేష్ఠి ♦ యాత్మజుండు
తండ్రి మృత్యువు నొందఁ ♦ దాఁ బుట్టె సంతటనుండి యాయన్వయ ♦ మొప్పెజగతి
యందుఁ బ్రతీహార ♦ మని; యాతనికిఁ బ్రతిహర్తయన్ విఖ్యాతుఁ ♦ డాత్మజుండు
జనియించి భూతల♦సంరక్షకుం డయి చక్రవర్తి యనంగ ♦ సాంద్రకీర్తి
తే. నెగడి, యున్నేత యనుపుత్త్రి ♦ సుగుణమణిని
గాంచె; భూమాఖ్యుఁ డతనికిఁ ♦ గల్గె సుతుఁడు;
కనియె నుద్గీథుఁ డనుపుత్త్రి ♦ ననఘు నాతఁ;
డతఁడు ప్రస్తావి యనుతన♦యమణి గాంచె. 61

సీ. అతనికి విభుఁడను♦నాతఁ డాత్మజుఁడయ్యెఁ బృథువాతనికి నయ్యెఁ ♦ బ్రియసుతుండు
నక్తుఁ డాభూమీశు♦నకుఁ బుత్త్రుఁ డతనికి గయుఁ డనుతనయుండు ♦ గలిగె నరుఁడు
తనయుండు గలిగె నా♦తనికి నానరునకుఁ బొడమె విరాట్టను♦పుత్త్రకుండు;
అతఁడు మహావీర్యుఁ ♦ డనుసూనుఁ గాంచె ధీమంతుఁ డాభూజాని♦మణితనయుఁడు
తే. కనియెఁ బుత్త్రి మహాంతుని ♦ ననఘు నతఁడు
భౌవనుం డాతనికి నాత్మ♦భవుఁడు; త్వష్ట

యతనిపుత్త్రిండు; విరజుం ♦ డతనిసుతుఁడు
రజుఁ డాతనిసూనుం డ♦రాతిజేత. 62

క. శతజిత్తు రజసునకు న, త్సుతుఁ డయ్యె నతండు గనియె ♦ సూనులఁ గడున
ప్రతిహతశౌర్యోపేతుల, జితవైరుల భూరియోగ♦సిద్ధుల ఘనులన్. 63

స్రగ్ధర. విశ్వజ్జ్యోతిష్ప్రధానుల్ ♦ విపులతరయశో♦విస్తృతుల్ వేదవేత్తల్
శశ్వద్గాధప్రతాపా♦శనిహతరిపుదో♦స్తంభు లానందచిత్తుల్
విశ్వత్రాణప్రవీణుల్ ♦ వృజినధరణిరు♦డ్భీమయోగానలుల్ హ
స్త్యశ్వాది స్తవ్యసేనా♦హతజనభయు ల♦త్యంతసాధుప్రచారుల్. 64

తే. అగుచు మెఱసిరి వారలె ♦ యఖిలమనుజ, పాలకులు వారిచేత నీ♦భరతవర్ష
మయ్యె దీవుల నేడింట ♦ నంకితంబు, భరతఖండప్రపాలకుల్ ♦ వారిసుతులె. 65

సీ. ఒగిఁ గృతత్రేతాది♦యుక్తకాలం బేకస ప్తతియుగములు ♦ సగమె యందు
వారితనూజులు ♦ వారిపౌత్త్రులు భూమిఁ బాలించి రతిమోద♦పరవశు లయి
యివ్విధంబున మను♦సృష్టియఁ జెలువారె మునిదేవపితృగణ♦ముఖులు పృథివి
నిండియుండిరి భూత♦నిచయంబు గంధర్వగరుడకింపురుషకి♦న్నరులు వెలసి

తే. రెల్లతావుల సుఖవృద్ధి ♦ యొనఁగుచుండె, మనుజులెల్లను సంతోష♦మునఁ జెలంగి
రీతిబాధలు లేకుండ ♦ నేమికోర, నద్ది సులభంబుగా వారి ♦ కవుడు కలిగె. 66

పృథివ్యాయామ విస్తార వర్ణనము.

జంబూద్వీపాయామనదీపర్వతాదివర్ణనము.

చ. అని యిటు సత్యవాక్యనిర♦తాత్ముకుఁడై వెలుగొందుసూతుఁ డ
త్యనుపమభంగిఁ జెప్పిన ము♦దంబుధిలోన మునింగి శాంశపా
యనిమునులెల్ల షే లనఁగ ♦ నప్పుడు సూతునిఁ గాంచి పల్కె నో
మునివర! సూత! భూమిజల♦పూరవిశాల మెఱుంగఁ జెప్పుమా. 67

సీ. త్స్వాతలంబునఁ బ్రజా♦సన్నివేశము వింటిఁ గావున ద్వీపముల్ ♦ కంధు లద్రు
లెన్నివర్షము లెన్ని ♦ యెన్ని తరంగిణుల్ పలుకు మహాభూత♦పరిమితంబ
దెంత లోకాలోక ♦ మెంతచంద్రార్కుల పర్యాయగమనైక♦పరిమితియును
వినఁగ వేడుక యయ్యె ♦ వివరింపుమా తత్త్వ మతివిస్తృతంబుగా ♦ ననినసూతుఁ

ఆ. డతనితోడఁ బల్కె ♦ నతికష్ట మీప్రశ్న
మునకు నుత్తరంబు ♦ పూని చెప్పు
టయినఁ దెలుపువాఁడ ♦ నవని వా నాయామ
విస్తరముల నెల్ల ♦ వీను లలర. 68

క. జలనిధి సంఖ్యయు ద్వీపం, బుల గణనము ద్వీపభేద♦ములు ద్వీపములం
దలరెడు నెట్లారీతియుఁ, దులఁ దూఁచిన యట్లు చెప్పు♦మా గుర్వాజ్ఞన్. 69

క. ఏరికి నైన నశక్యము, భూరితరంబౌ ప్రపంచ♦మును వర్ణింపన్
వారిధి సప్తద్వీపని, శారమణార్కుల వచింతు ♦ సంశీస మలరన్. 70

మ. ధరణీద్వీపముఖప్రమాణవిధు లు♦త్సాహంబుతో మానవుల్
వరుసం దర్కముచే వచింతు రది యె♦బ్భంగిన్ మనోజ్ఞం బగున్
బరమాచింత్యము లైనభావముల నె♦వ్వారైనఁ దర్కంబుచే
స్థిరముం జేయఁగరాదు నిక్క మిది యే ♦ సిద్ధాంతమై రాజిలున్. 71

తే. ప్రకృతులకునెల్లఁ బర మయి ♦ పరఁగు నెద్ది
యదె యచింత్యం బనంబడు ♦ నందు రింక;
వర్ష నవక సమేతమై ♦ పరఁగు ద్వీప
మదియె జంబూపదాదిగా ♦ నలరుచుండు. 72

చ. విను మిఁక మండలంబులను ♦ విస్తృతి ; యోజనసంఖ్య నొప్పుగా
ననయము చూడఁగా శతస♦హస్రము యోజనసంఖ్య దానిదౌ
ఘన మగువృత్తమాన మని ♦ కల్పిత మయ్యెను మున్నె యెన్నియో
జనపదముల్ పురంబులును ♦ జారుతరంబుగ నుండు దానిలోన్. 73

తే. సిద్ధచారణగంధర్వ♦సేవితంబు, లైన భూధరముల నొప్పి ♦ యఖిలధాతు
నిర్నిబద్ధంబులును శిలా♦నిచయజములు, గిరిజములు నైన నదులెల్ల ♦ బరఁగునందు.

క. గిరి తటినీ ద్వీపంబుల, నురు జంబూ ద్వీపవర్య ♦ మొప్పఁ బృథులమై
పరఁగెడు మండల తతిచే, సరి నా కిఁక నెవ్వ రనుచు ♦ త్స్థలమందున్. 75

క. నవవర్షంబుల నలరుచు, లవణోదధి చుట్టుకొన వి♦లాసము మీఱన్
నివసనయోగ్యస్థలవ, ర్యవిలసితం బగుచు వెలయు ♦ నద్భుతరీతిన్. 76

తే. తూర్పు పడమర నొప్పి సిం♦ధువులఁ దాఁకి
చెలఁగి ప్రాగాయతము లయి ♦ చెన్నుమీఱి
వర్షగిరు లాఱు దేవతా♦వారయుక్తి
నెసఁగఁ దనరు జంబూద్వీప ♦ మిద్ది యవని. 77

చ. ధరణిధరంబు దివ్య మయి ♦ ధాత్రిహిమాఖ్యము చెన్నుమీఱు న
వ్వర గిరి హైమమై తనరుఁ ♦ బర్వత మొక్కటి హేమకూట మం
చరుదుగ హేమసంభృతము ♦ నై కనుపట్టు ఋతుప్రజస్వభా
వరమణతన్ జెలంగు సుఖ♦వర్ధనమౌ నిషధాఖ్య మిమ్మహిన్. 78

సీ. సౌవర్ణగిరి యొండు ♦ చతురస్రమై చతుర్వర్ణమై యలరారు ♦ వర్ణ్య మగుచు
నదియె మహామేరు ♦ వనఁబడు సుమ్ము ముప్పదిరెండువేలువ్యా♦ప్త మగునూర్ధ్వ
భాగవిస్తీర్ణంబు ♦ పరఁగు వృత్తాకృతి బహుళప్రమాణమై ♦ ప్రాయికముగఁ
జతురస్రమై వియ♦త్సరణి వ్యాపించి నానావర్ణపార్శ్వమై ♦ భాసుర మయి
తే. బ్రహ్మగుణయుక్త మగుచు న♦వ్యక్తజనిత
ధాతృసన్నాభిబంధన ♦ తలభవంబు
నగుచుఁ దూర్పున శ్వేతగు♦ణాయతంబు
నగుట బ్రాహ్మణవర్ణమై ♦ యలరుచుండు. 79
ఉ. ఉత్తరమందు రక్తగుణ♦యుక్తముగాఁగ స్వభావరీతిఁ ద
లొత్తెడుఁ గాన క్షాత్త్రగుణ ♦ ముట్టిపడుం గన నందుఁ బీతమా
నుత్తమవర్ణ మేర్పడు ♦ నొయ్యన దక్షిణమందుఁ గాన వై
శ్యోత్తమ భావ మేర్పడుమ♦హోద్ధతిఁ గల్గినమేరుసంస్థలిన్. 80
తే. భృంగవత్త్రిసమానమై ♦ యెసఁగుఁ బశ్చి
మంబు గావున శూద్రభా♦వంబు చూడ
నగును మేరువునం దిట్లు ♦ లఖిలవర్ణ
ములు ప్రశంసింపఁ బడుఁ బార్శ్వ♦ములఁ గ్రమముగ. 81
వ. శ్వేతపర్వతంబు సార్థకాహ్వయంబై తనరుచుండు మఱియు. 82
సీ. వర్ణంబువలనను ♦ బరిణామమునను వైదూర్యమయంబుగాఁ ♦ దోఁచునీల
పర్వతం బీరీతిఁ ♦ బరఁగును షట్పర్వతములు వర్షాఖ్యచేఁ ♦ దనరుచుండుఁ
బర్వతరాజాఖ్యఁ ♦ బడయు నీయవి యేకదా సిద్ధచారణా♦ద్యమరసేవి
తములు వర్ణ్యంబులై ♦ తనరారు వీనియంతరగతవిష్కంభ ♦ మరయ నమరు
ఆ. నవసహస్రయోజ♦నములు మధ్యముగ
నా నిలావృతంబు ♦ నా నెగడెడు
వర్ష మిరక మేరు♦పర్వతవిస్తృతి
నవసహస్రయోజ♦నములు వెలయు. 83
క. ఆపర్వతమధ్యంబున, నేపారెను మేరుశిఖర ♦ మెంతయు మోదం
బాపాదించుచుఁ బావకుఁ, డేపున గతధూముఁ డగుచు ♦ నెసఁగెడుమాడ్కిన్.
తే. యామ్యభాగమ్మునకు నల్లె ♦ సౌమ్యభాగ
మునకు నమతను వ్యాపించి ♦ పొలుచుచుండు
వర్షములు నాఱు వానికే ♦ పర్వతములు
కల్పితము లయ్యెనో యందుఁ ♦ గ్రాలునవియు. 85

క. రెండేసి వే లొక్కొక్కటి, ఖండం బొకచోటనైనఁ ♦ గాక వెలుఁగు భూ
మండలికవిభూషణములు, పాండురవర్ణములు నగుచు ♦ వ్యాపించు దివిన్. 86

సీ. విమలజంబూద్వీప♦విస్తృతియందుఁ బర్వతములు వానివి♦స్తృతియుఁ దెలియు
మునివర! యోజన♦ములు నూఱువేలుగా నాయామ మొప్పునీ♦లాద్రినిషధ
పర్వతములకు; న♦వ్వానికంటెను దక్కుఁగలపర్వతము లల్ప♦ములై తలంప
వెలయుచుండును మానవి♦తతిచేఁ జెలఁగుచు నమరాళి వినుతించు♦నట్టు లందు

ఆ. శ్వేతహేమకూట♦శిఖరముల్ రెండుస, హస్రనవతియోజ♦నాయతములు
మంచుకొండశృంగ♦మహితాద్రు లెనుబది, వేలయోజనముల♦వెడలువు దగ. 87

క. తనరెడు వీనికి మధ్యమ, మున నెన్నియొ దేశభేద♦ములు గల వింకన్
ఘనవర్షము లేడగు నవి, మునివర! తెలియంగవలయు ♦ ముఖ్యము లౌటన్. 88

ఆ. విను ప్రపాతవిషమ♦భేదముల్ గలపర్వ, తములవలన నావృ♦తంబు లగును
దివ్యభూరినదన♦దీభేదములచే న, గమ్యములుగఁ దోఁచుఁ ♦ గనుఁగొనంగ. 89

చ. ఎలమిఁ బరస్పరంబు జన ♦ నెంతయు శక్యముగాక దేశముల్
గలవు బహుప్రకారములు ♦ గా నట జాతులు గల్గి సత్త్వముల్
వెలయుచు నుండు వానివగు♦వృత్తములం దగ విందుగాక పం
కుల మగుఁ జిత్త మెల్ల నిది ♦ గొప్పచరిత్రము గావునన్ మునీ. 90

క. ఈవర్షము హైమవతము, పావన మిది భారతాఖ్యఁ ♦ బరఁగుఁ బ్రసిద్ధిన్
దా వెలుఁగు హేమకూటం, బీవర్షంబులకుఁ బైన ♦ హీనవిభూతిన్. 91

క. అది కింపురుషం బనఁగా, నుదితప్రఖ్యాతి నలరు♦చుండును నాపైఁ
గుదురుకొను నైషధాహ్వయ, ము దగన్ హరివర్ష మంద్రు ♦ మును లద్దానిన్.

ఉ. దానికిఁ బైని మేరువు ని♦దానముగాఁగ నిలావృతావృతిన్
గానఁగ నొను దానిపయిఁ ♦ గానఁబడుం దగ నీలభూధ్రము
ద్దానిని రమ్యకం బనుచు ♦ ధాత్రి వచింతురు శ్వేతమంతకున్
బైని హిరణ్మయం బగుచుఁ ♦ బ్రస్తుతి వయ్యది కాంచెడుం దగన్. 93

క. దానిపయి శృంగవంతం, బౌ నది కురువర్ష మనఁగ ♦ ననువొందు నివే
మాసేంద్ర సప్తశిఖరుల్, గా నిలఁ బ్రఖ్యాతి నొందుఁ ♦ గల్పములందున్. 94

తే. వానిలో రెండు చాపంబు♦భంగి సౌమ్య
యామ్యములయందుఁ జెలువారు ♦ నవల నాల్గు
దీర్ఘములు గాను నడుమను ♦ దివ్యరీతిఁ

గా నిలావృత మను నది • గానఁబడును. 95

సీ. విను, మునీ! నిషధము • వెలయు నయ్యద్రి యర్వాక్కుఁగా వేద్యర్ధ•భాగ మలరు
దక్షిణంబుగ మఱి • దక్కుభాగము నీలపర్వతవరసౌమ్య•భాగ మదియె
దక్షిణవేద్యర్ధ•తము మూఁడు నుత్తరవేద్యర్ధ తము మూఁడు • వెలయు వాని
నడుమ మేరువునకు • నడుమ నిలావృత మలరుచునుండు. నీ•లాద్రియామ్య

ఆ. మందు నిషధనామ•కాద్రి కుత్తరమున
మాల్యవంత మనెడు•మాన్యశిఖరి
యుత్తరాయతముగ • నొప్పారు వేయియో
జనములమితి గలిగి • చారుతఁ దగ. 96

క. లలి నీలనిషధపర్వత, ములకంటె నతీత మగును • మునుకొని పైనేఁ
దెలిపినయంత వెడల్పున, నలరారును మాల్యవంత • మతిఘన మగుచున్. 97

క. మూఁడుపదులపై నాల్గుగఁ, బోడిగ నా వేలసంఖ్యఁ • బొలుచు; మునులకున్
జేఁడా; దానికిఁ బడమరఁ, జూడం దగుఁ గొండయొండు • చూడ్కుల కనువై.

చ. ఘన మగుగంధమాదనము • క్ష్మాధరవర్యమె యా వెడల్పునన్
ఘనతను మాల్యవత్సమతఁ • గాంచెడు భూధర మిద్దియే బళీ
యని వినుతింత్రు హేమమయ • మై తగు; మేరుమహీధ్రవర్యమున్
గనఁ బరిమండలాంతరము•నన్ జెలువారుమహోన్నతుల్ దగన్. 99

క. వర్ణచతుష్టయయుతము సు,వర్ణమయం బగుచు నాల్గు•వరుసలఁ దగుచున్
వర్ణముల బ్రాహ్మణాదుల, నిర్ణయమును జేయఁజాలి • నెగడు ననమ్మై. 100

క. మేరువు సకలాధారము, ధారుణి భారంబు మోయఁ • దగు నదియై ర
క్షోరాజవైరినిలయం, బై రహి మించును మహీధ•రాగ్రియం బై. 101

క. పొగ మఱుఁగువిడినపావకు, పగిదిం దరుణార్కమూర్తి•వలె నెనుబదినా
లుగు వేలయోజనము లె,త్తగు నయ్యది దర్శనీయ • మై యొప్పారున్. 102

తే. అది శరావంబుపోలిక • నమరి యుంటఁ
గ్రిందఁ బదునాఱుభాగముల్ • సుందరముగ
మీఁద ముప్పదిరెండుగ • మించియుండు
గనుఁగొనంగఁ బ్రమోదంబుఁ • గలుగఁ జేయు. 103

సీ. విస్తృతిఁ ద్రిగుణత • వెలయుఁ బరీణాహ మంతటఁ ద్ర్యశ్రమై • యలరుచుండు
నొకకోణమానంబు • నొగిఁ గొల్వ నలుబదివేలు నెన్మిదిపైని • గ్రాలు యోజ

నములపరిమితితో ♦ నమరును మఱియును జతురస్రమానత ♦ జానుమీఁదఁ
గావునఁ బరిణాహ ♦ మీవిధంబునఁ జతుష్షష్టిసహస్రయో♦జనములఁ దగు

తే. నద్ది దివ్యౌషధిరసాన్వి♦తాతిరుచ్య
మగుచు నతిభవ్యమై జగ♦దావృతమయి
జాతరూపమయంబునై ♦ సాంద్రశృంగ
కలితమై యొప్పుచుండు వే♦డ్కల నొసఁగుచు. 104

చ. సురలును గిన్నరోరగులుఁ ♦ జూడఁగ వేడ్కల నించుయక్షకిం
పురుషులు సుందరాంగములఁ ♦ బొల్చెడు నప్సరసల్ సుపర్ణులుం
గర మనురాగమొప్ప నల♦త్క్ష్మాధరకాంతునిపై వసింతు ర
గ్గిరి పరిదృశ్యమాన మగుఁ ♦ గేవలదేవమయాంగసంగతిన్. 105

తే. భూతభావన భువనసం♦భూతపరివృ
తంబుగా మేరుభూమీధ♦రంబు వెలయు
నాల్గుపార్శ్వంబులను దగు ♦ నాల్గుదేశ
ములు మహాయోగ్యములు గాఁగ ♦ మోద మెసఁగ. 106

క. తూరుపునఁ భద్రాశ్వులు, భారతు లక్కొండయామ్య♦పార్శ్వంబునఁ బొ
ల్పారుదురు కేతుమాలురు, సారనవిభుఁ డస్తమించు ♦ చక్కిఁ మఱియున్. 107

మ. కురుదేశం బది యుత్తరంబునఁ జెలం♦గుం బుణ్యవత్సత్త్వసం
భరితంబుఁ గృతపుణ్యవాసమును దీ♦వ్యద్రత్నసంయుక్తముఁ
గురువిజ్ఞానవిరాజమానమునిరా♦ట్కోటిప్రమోదావహా
ద్వరభాగంబును నొచుఁ దజ్జనపద♦వ్రాతంబు సొంపొందెడున్. 108

తే. గంధమాదనభూధర♦కాంతుచెంత, నవరగండిక చెలువారు ♦ నంద మలర
నద్ది సర్వర్తురమణీయ ♦ యఖిలసుఖద, నిత్యసంతోషదయు నయి ♦ నెగడుచుండు.

సీ. ముప్పదిరెండువే ♦ లొప్పు యోజనములు ప్రాక్పశ్చిమములందుఁ ♦ బరఁగు వెడలు
పాయామ మద్దాని ♦ కగు దక్షిణోత్తరములయందు యోజన♦ములు క్రమముగఁ
ద్రింశత్సహస్రముల్ ♦ తివిరి యాపైనాల్గువేలు; భూమియు నద్ది ♦ విమల మగుచు
శోభిల్లు నక్కడ ♦ శుభకర్మయుక్తులు కేతుమాలురు భూరి♦కీర్తిమంతు

తే. రందు మానవులుంద్రు నీ♦లాంగు లగుచుఁ
బ్రమద లుత్పలపత్త్రని♦భంబు లయిన
తనువు లలరంగఁ బ్రియ మగు♦దర్శనములు

వెలయుచుందురు యువమనః ♦ ప్రీతి నొసఁగి. 110

మ. పనసక్ష్మారుహ మందు సాంద్రతరభా ♦ స్వచ్ఛాఖిలన్ వెంపుఁ జెం
దినదై షడ్రససంతతాశ్రయమునై ♦ దీప్తాంగమై యొప్పెడిన్
వనజాక్షాత్మభవుండు కామగతి దీ ♦ వ్యన్మూర్తి సంతుష్టహృ
ద్ఘనుఁడై యొప్పు మనోభవుం డచట వి ♦ ఖ్యాతిన్ మనోల్లాసియై. 111

ఉ. అందలి మానవుల్ బహుర ♦ సాన్వితదివ్యఫలైకవృత్తిని
వ్యందరసంబుఁ ద్రావి యయు ♦ తాబ్దము లుందురు సత్త్వశాలులై
మందమనీషు లుండ రతి ♦ మానుషబుద్ధిఫలుల్ మనోహరా
నందకరాంగయుక్తు లయి ♦ నైజమహత్త్వము లొప్ప నుండ్రునూ. 112

తే. మాల్యవత్పార్శ్వమందు న ♦ మూల్యమైన
గండికయుఁ దూర్పుదిక్కునఁ ♦ గాన నగును
విస్తరాయామముల నద్ది ♦ వింతగొలుపుఁ
బూర్వదేశంబుపోలికఁ ♦ బొలుచుచుండు. 113

క. అరుదుగ భద్రాశ్వం బది, నిరతము మోదప్రద మయి ♦ నెగడుచు నుండున్
వరభద్రశాలవనమూ, ధరణిని బెంపారు నసమ ♦ తన్ వెడఁ గగుచున్. 114

మ. ఫలపుష్పప్రకరంబుతోడ వెడఁగై ♦ భాస్వన్మనోజ్ఞాయతా
మలశాఖావిసరంబు రాజిల మహా ♦ మ్రక్ష్మారుహం బొక్కఁ డ
య్యిలఁ జెన్నారెడు నందుఁ బూరుషులు సం ♦ హృష్టాంతరంగుల్ విని
ర్మలదేహుల్ సితవర్ణు లున్నతబలుల్ ♦ మాన్యుల్ మహాధార్మికుల్. 115

సీ. కుముదవర్ణాభలై ♦ ప్రమదంబు చెలువారఁ బ్రియదర్శనలు నయి ♦ వెలసి సుంద
రాంగంబులం దగి ♦ యమృతరోచిస్స్వచ్ఛతను వర్ణలై కుము ♦ దప్రియాస్య
ములనొప్పి చంద్రశీ ♦ తలగాత్రములఁ గూడి యుత్పలగంధులై ♦ యొప్పు మెఱసి
యాభూమిఁ గాంతలు ♦ హర్షాంతరంగంబులను గేళిచతురలై ♦ యనుదినంబు
తే. స్వేచ్ఛఁ దిరుగుచు సద్వృత్తి ♦ విమల లగుచు
నుందు రందలిమానవు ♦ లుంద్రు దశస
హస్రవర్షంబు లభినవ ♦ యౌవనముల
రోగ మెఱుఁగక సర్వదా ♦ భోగు లగుచు. 116

చ. మునివర ; యిట్టులుండ గతి ♦ మున్ విను మందలిచూతవృక్షపా
వనరస మానుటన్ మనుజ ♦ వర్యులు సుస్థిరయౌవనంబులం

గనుదురు; వారిసాటిగనం♦గాఁ దగ రెవ్వరు భూతలంబునం
గనుఁగొన దేవలోకమునఁ ♦ గాని సమానులు లేరు వారికిన్. 117

తే. శ్వేతభూధరదక్షిణ♦భూతలమున, నీలశైలోత్తరవుధర♦ణిని రమణక
వర్షమలరారునయ్యది♦భాసురతమ, మనుచుఁ జెప్పగవచ్చు సం♦యమిమహేంద్ర.

శా. చేతోమోదముతో వినంగఁ దగుఁ ద♦త్క్షిత్యుద్భవుల్ మానవుల్
ప్రీతిఁ మన్మథకేలిలోలు రతిస♦ద్వృత్తుల్ జరారోగసం
ఘాతధ్వాంతదివాకరుల్ పరిమళా♦క్రాంతాంగయుక్తుల్ లస
జ్జాతిఖ్యాతిమనోహరుల్ శుభగుణుల్ ♦ సాహోన్నతుల్ శ్రీయుతుల్. 119

క. అం దాకరోహితవర్ణా, నంద ప్రదభూరిపర్ణ♦నానాద్విజయు
క్తిం దగున్యగ్రోధము గన, సుందర మయి యొప్పు నతుల♦శోభాస్ఫూర్తిన్.

క. మనుజులు తద్వటఫలరస, మును దమిమైఁ గ్రోలి సతత♦మోదాత్మకులై
ఘనులై పుణ్యాత్మకులై, మనసిజ సమదేహు లగుచు ♦ మనుచుందు రొగిన్. 121

సీ. దశపంచశతయుక్త♦దశసహస్రాబ్దంబు లాయువు తనరారు ♦ నమ్మనుజుల
కతులభోగంబు భా♦గ్యంబును మోదంబు వదలక యుందు ర♦వ్వార లెపుడు
శృంగవద్దక్షిణ♦సీమ, శ్వేతక్ష్మాభృదుత్తరక్షితియందు ♦ నొప్పుచుండు
హైరణ్వతం బను♦నట్టివర్షం బొందు హైరణ్వతీనది ♦ యందుఁ బాఱు

తే. బలవిరాజితు లతులప్ర♦భామహితులు
నగుచు మానవు లందుండ్రు ♦ యక్షు లసమ
సత్త్వశాలులు వీరులు ♦ చారుదర్శ
నులును నయి యొప్పుచుందు ర♦య్యిల ముదమున. 122

ఆ. పదునొకండువేలు ♦ పై నూర్లు పది యైదు, వర్షములు చెలంగు ♦ వారి కాయు
వతిమనోజ్ఞరూపు ♦ లయి సుతేజస్కులై, వెలయుచుండ్రు మాన♦వులు ముదమున.

చ. లకుచమహీరుహంబు విమ♦లస్ఫుటమద్రసమాతృగేహమై
సకలపతత్త్రియుక్త మయి ♦ సాంద్రమరీచినికాయతం జెలం
గి కడువిశాలశాఖ మయి ♦ కింపురుషోరగయక్షసేవ్యమై
యొకటఁ గనంగ సర్వ్య మయి ♦ యొప్పు మహాద్భుతరీతి మించుచున్. 124

క. ఆపావన తరుఫలరస, మేపారుచుఁ ద్రావి రుగ్ర♦హితులు సుదార్ఢ్య
వ్యాపారులు దీర్ఘాయు, ర్దీపితులై యచట సంచ♦రింతురు మనుజుల్. 125

క. శృంగవదుర్వీధరము త్రి, శృంగంబులఁ దనరుఁ జూడఁ ♦ జెలు వమరంగా

శృంగారాఢ్యము లయ్యవి,యుం గన నున్నతము లగుచు♦నుండుఁ బ్రియముగన్.

క. ఒక్కటి మణిమయ మగు వే, ఱొక్కటి తపనీయమయము ♦ సుమతరమై యిం
కొక్కటి నవరత్నమయం, బిక్కరణిఁ ద్రిశృంగములు న♦హీనతఁ దనరున్. 127

చ. సురభవనంబులందుఁ గడు ♦ సొంపు వహించుచునుండు ; శృంగవ
ద్ధరణిధరోత్తరస్థ యగు ♦ ధారణి సాగరదక్షిణంబునం
బరఁగు ధరిత్రియందుఁ గురు♦వర్షము సిద్ధనిషేవితంబు కిం
పురుషసమాకులంబు నయి ♦ పొల్పగుచుండు నహీనసంపదన్. 128

చ. ఘనధరణీజమండ మటఁ ♦ గమ్రసుమాళిమధుస్రవత్ఫలా
ఘనిబిడశాఖమై విమల ♦ కాంచన భూషణరత్నహారవ
స్త్రనిచయ మర్థిపంక్తికి ని♦తాంతఫలప్రభవంబుగా నొసం
గును మఱి కొన్ని వృక్షములు ♦ కోరిన దెల్ల నొసంగుఁ బ్రీతిమై. 129

చ. పరిమళగంధవాసిత మ♦పారసుమోదద మామధూత్తమం
బు రహిఁ వెలార్చఁ గొన్నితరు♦వుల్ మఱికొన్ని మనోహరంబు సుం
దరమును నావమోధుని స♦నారతముఁ గురిపించుచుండ న
త్తరువులె క్షీరశాఖు లని ♦ ధాత్రిఁ బ్రసిద్ధిని గాంచియుండెడున్. 130

సీ. ఎందు వృక్షశ్రేణు ♦ లెప్పుడు మద్రసక్షీరంబుఁ గురిపించుఁ ♦ జిత్రరీతి
నమృతోపమాన మా ♦ నాక్షీర మచ్చట భూమియు మణిమయ♦మ్ముగఁ గనఁబడి
యతినూత్న కాంచనం ♦ బైనవాలుక గల్గి సర్వర్తుసౌఖ్యైక♦సంయుతముగఁ
దనరుచు నిష్పంక♦తఁ జెలంగుచు జలపూర్ణత నొప్పుచుఁ ♦ బోలఁ గనఁగ

తే. సొంపు నింపుచు సర్వదా ♦ శుభద యగుచుఁ
జూడఁబడు ; దేవలోకవి♦చ్యుతు లగునరు
లందుఁ బుట్టుదు రమలశు♦క్లాభిజనస
మంచితులు స్థిరయావను ♦ లగుచు మఱియు. 131

చ. వనితలు సంతతిం గని సు♦పర్వవధూసమతం జెలంగి ది
వ్యనియతిఁ గాంచి యుందు రిఁక ♦ నచ్చటి మానవులెల్ల క్షీరవృ
క్షనిచయ విచ్యుతం బయిన♦సారపయస్సును గ్రోలి యాదివిం
గనఁదగునిర్జరోత్తమని♦కాయమురీతి వెలుంగుచుం ద్రొగిన్. 132

క. తమతో నెల్లవిధంబుల, సము లగు మిథునమ్ము లపుడె ♦ జనన మ్మందఁ
సమశీలరూపగుణన, త్తము లగువారలను గాంచి ♦ తమి మదిఁ బొంగన్. 133

చ. సతము పరస్పరప్రమద♦శాలురు జక్కవపక్కిపిండు ధ
ర్మ్మతిఁ దగి రోగహీనులు సమానసమసౌఖ్యసమంచితుల్ మహా
మతులు విశోకు లుత్తములు ♦ మాన్యులు నై పదునాల్గువేలునున్
శతములు నైదునేండ్లు స్థిర♦సారత జీవితఁ గాంత్రు మానవుల్. 134

తే. వరయువతిపైనిఁ బ్రీతి లోఁ ♦ బఱువఁజాల
దమ్మహాత్ముల రోగంబు ♦ లందఁ జాల
వాస్థిరమనస్కులను దుఃఖ ♦ మాశ్రయింపఁ
జాల దాకార! వారలె ♦ సత్త్వఘనులు. 135

క. అని పలికి సూతమునివరుఁ, డనియె మహాత్మా! యెఱుంగు ♦ నట్లు తెలిపితిన్
వినినది యంతయు భారత, ఘనచరిత మ్మింక నెద్ది ♦ కాంక్షింతు వినన్. 136

భారతవర్ష వర్ణనము.

చ. ఘనతరయోగదృష్టి ముని♦కాంతుఁడు చూచి వచించె నాకు న
ప్పనువున భారతక్షితిని ♦ భాసిలువర్షములందుఁ గల్గు సృ
ష్టిని గ్రమ మొప్ప మీకు నిటఁ ♦ జెప్పితి నెద్ది వినంగఁ గోర్కి. మీ
మనమునఁ బుట్టునో తెలుపు ♦ మానివతంసమ! దానిఁ దీర్చెదన్. 137

చ. అన విని శాంశపాయని మ♦హాముదితాత్ముఁ డై వచించెఁ బా
వనచరితా! భవద్వచన♦భవ్యసుధాతటినీనిమగ్న మై
మనము ప్రమోద మందె ముని♦మండల మెంతయు సంతసించె నిం
కను వినఁ గోరువార మొక♦గాథను దాని తెఱంగుఁ దెల్పుమీ. 138

తే. ఇద్ది భారతవర్ష మం♦చెఱుఁగఁ జెప్పఁ, బడియె స్వాయంభువాదు లీ♦భరతఖండ
మందె పదునల్గు రుండి ప్ర♦జాతియంబు, గాఁగ మరల సృజించిరి ♦ గాదె ప్రీతి.

క. వినవలతు మాచరిత్రం, బని యడిగిన మౌనిఁ జూచి ♦ యక్కథకుఁడు మ
న్నన దోఁపఁ బల్కె నిర్వ్విధి, వినుఁ డింక వచింతు దాని ♦ విధమెల్లఁ దమిన్. 140

క. భారతవర్షాఖ్యానము, భారతవర్షీయమనుజ♦వర్యుల తెఱఁగున్
వారక వర్ణించెద విను, మారసి సంపూర్ణముగ మ♦హామునివర్యా. 141

చ. సరిదధిపోత్తరంబు హిమ♦శైల శతక్రతు దక్షిణంబుగాఁ
బరఁగును భారతం బనెడు♦వర్షము మధ్యమమున్ శుభాశుభో
త్కరజనకంబు నై తనరుఁ ♦ గాదె యిటం గలవారు భారతుల్
భరతుఁడు నాఁ దగన్ మనువు ♦ వారక మానవులన్ భరించుటన్. 142

ఆ. వఱఁగె నిటు నిరుక్త♦వచనంబు దానిన
భారతంబు నాఁగ ♦ వర్ష మిద్ది
తెలియఁబడియె నిందుఁ ♦ గల దొక్కమాహాత్మ్య
మద్ది యన్యఖండ ♦ మందు లేదు. 143

ఉ. భారతవర్షవాసులకు ♦ స్వర్గము మోక్షము మధ్య మంతరం
బారయ నద్ది గోరినను ♦ నయ్యది చేకుఱు; నెందుఁ బోవ నీ
దారియె గాని వే ఱొకప♦థంబు గనంబడ దిద్దియే సుమీ
భారతఖండమానవుల ♦ భాగ్య మి దన్యులఁ బొంద దెవ్విధిన్. 144

క. ఖండాంతరములఁ గాఁపుర, ముండినమానవుల కిద్ది ♦ యొదవదు మునిరా
ణ్మండన! ద్వీపాంతరముల, నుండెడు నరులకును గర్మ ♦ మొప్పదు విధిచేన్. 145

సీ. భారతవర్షసం♦వాసులౌ మనుజుల కే కర్మము విధివి♦హితము; వేఱు
వర్షంబులం దున్న♦ప్రజల కిద్ది విధింపఁ బడదు; భారతనామ♦వర్షమునకుఁ
దొమ్మిది భేదముల్ ♦ తొల్లి యేర్పడె వాని నెఱిఁగింతు ద్వీపాఖ్య ♦ నెసఁగు నవ్వి
యభ్యంతరితము లై ♦ యలరుటచేఁ బరస్పర మగమ్యంబులౌ ♦ వాసవాఖ్య
మును, గశేరూమంతి♦మును దామ్రవర్ణ, గభస్తిమ, న్నాగముల్ ♦ వరుస సౌమ్య
తే. మలరుగంధర్వవారుణ♦ములు ననంగఁ, బరఁగుఁ దొమ్మిదవది యిది ♦ భారతంబు
ద్వీపసంజ్ఞల నొప్పని ♦ దీవులెల్ల, కంధి రెండింటినడుమను ♦ గల్గియుండు. 146

క. శతదశయోజనములవి, స్తృతి దక్షిణసౌమ్యములకు ♦ నెన్న హిమాద్ర్యు
జ్ఝితగంగాదికుమార్యా, ప్రతిమస్థల ముంచు నంత♦వఱకుం దనరున్. 147

తే. తిర్యగుత్తరవిస్తీర్ణ ♦ మార్యవినుత, మయ్యెఁ దొమ్మిదివేలుగ ♦ నలరు ననుచు
ద్వీప మియ్యది యావృత్తి♦మై పరఁగును, చెలఁగుచుండెడుమ్లేచ్ఛుల♦చేతఁ దుదల.

చ. శతమఖుదిక్కునంతమున ♦ శౌర్యవిరాజితులౌ కిరాతుల
ప్పతి దగుదిక్కునంతమున ♦ బాహుబలుల్ యవనుల్ ♦మహీసుర
క్షితిపతు లర్యపాదజు లొ♦గిన్ నడుమన్ నివసింతు రిజ్యయున్
శితశరముల్ కృషీవలత ♦ సేవయు వీరికి వృత్తు లై తగున్. 149

క. ఒండొరుల నాశ్రయించుచు, నిండుమనంబులను వృత్తి♦నియతి విడువక కు
ద్దండగతి స్వేచ్ఛఁ దిరుగక, యుండుదు రాప్రజలు నిశ్చ♦యోద్యమ మలరన్.

సీ. వర్ణంబులకునెల్ల ♦ వరుసగ ధర్మార్థకామసంయుక్తసం♦కల్ప మొదవుఁ
బంచములకు నిట్టి♦పద్ధతి యొప్పు నాశ్రమములకెల్ల శా♦స్త్రవిధి విహిత

పద్ధతి యొప్పునీ♦భరతఖండమునందు స్వర్గాపవర్గార్థ♦సరణిఁ దనరు
నట్టి ప్రవృత్తి యొ♦ప్పారెడుఁ గావున వర్ష మియ్యది యగా న♦వమము నాఁగ
తే. దీని నుద్ధతి గెల్చిన ♦ మానవుండు, వడయు సమ్రాట్సమాఖ్యను ♦ బ్రబలతరము
లోక మిద్ది సమ్రాట్టన ♦ జోకఁ దనరు, నంతరిక్షము తగు విరా♦ట్టనెడుపేర.

క. ఈలోకంబె స్వరాట్టనఁ, గ్రాలున్ నవఖండయుక్తిఁ ♦ గాంచినయపుడే
యీలీల మెఱయు నని వసు,ధాలక్షణ మెఱుఁగవలయుఁ ♦ దథ్యముగాఁగన్.

క. ఎఱిఁగించినాఁడఁ బూర్వము, మఱియున్ విస్తరముగా స♦మస్తము దీనిన్
గుఱుతులతోఁ దెలిపెద ని,త్తఱి దానిని వినుము మునివ♦తంసము! వేడ్కన్.

క. ఈవర్షంబున మెఱయును, గ్రావంబులు సప్తసంఖ్య ♦ రహిఁ గులగిరులం
చావసుధాధరములు గను, భూవినుతఖ్యాతి మిగులఁ ♦ బూజ్యత్వంబున్. 154

చ. గరుడులు సాధ్యు లశ్వినుల♦ఖండతరప్రతిభావిశేషులై
పరఁగు సువర్వులెల్లఁ గుల♦పర్వతరాజి వసింతు ప్రీతి న
ప్సరసలు వ్యోమయానముల ♦ పైఁ దమకాంతులఁ గూడి స్వేచ్ఛమైఁ
దిరుగుచునుందు రౌను లతి♦ధీరత కందరసీమ నుండ్రొగిన్. 155

ఆ. మలయ, సహ్య, శుక్తి♦మంతంబులు, మహేంద్ర
పారియాత్ర, వింధ్య♦పర్వతములు
ఋక్షభూధ్ర మివ్వి♦యే కులపర్వతం
బులుగ నెన్నికొనిరె ♦ బుధగణంబు. 156

చ. కులగిరిసన్నికృష్టమునఁ ♦ గోటులు పర్వతముల్ చెలంగు ని
ర్మలజలధారలం దగి య♦మానుషవైభవయుక్తిఁ గాంచి యు
జ్జ్వలబహుచిత్రసానువుల ♦ భాసిలి దివ్యఘనద్రుమావళుల్
గలిగి మహోన్నతత్వమును ♦ గాంచి సువర్వుల కాలయంబులై. 157

సీ. మందరవైహార♦మైనాకగిరులును, వైద్యుతదర్దుర♦పాండురాజ్య
గిరులుఁ, గోలాహల♦ధరమును, సురస, వా,తంధమంబులు, నాగ♦ధరణిధరముఁ
గృష్ణ, గోధననామ♦గిరులుఁ, దుంగప్రస్థ, పుష్పో, జ్జయంతులున్ ♦ భూధరములు
శ్రీపర్వతవరంబుఁ, ♦ జిత్రకూటమ్ము, రైవతకూటశైలముల్ ♦ వసుధలోనఁ
తే. బేరు వొందినగిరు లివ్వి ♦ పృథుతరములు
మఱియుఁ బెక్కులు గలవు క్ష్మా♦మాధరమ్ము
లవ్వి పొడుగునఁ బఱువు ♦ నల్పము లయి

పేరును బ్రతిష్ఠయును లేక ♦ పృథివి నుండు. 158

చ. జనపదరాజి యీగిరుల♦సంగతి నార్యుల మ్లేచ్ఛజాతులం
బొనరఁగఁ గూడి యొప్పు మఱి ♦ భూధరనిర్గతసత్తరంగిణీ
వనములఁ గ్రోలి మానవులు ♦ వాసిని గాంచుచు నుందు రెప్పు డా
ఘననదు లంబుపూరములు ♦ గల్గి జవంబున నేఁగు వార్ధికిన్. 159

సీ. జహ్నుకన్యాసర♦స్వతులు సింధువు శతద్రువు చంద్రభాగయు ♦ ధూతపాప
యైనగోమతి, యము♦నాఖ్యతరంగిణి, సరయు, విరావతి ♦ చక్షు వనెడు
శైవలినియు; విపా♦శయు వితస్తా, దేవికా, కుహూల్ త్రిదివయుఁ ♦ గౌశికయును
బుద్బుద, నిష్ఠీవి; ♦ భూరిగండకి, దృషద్వతి లోహితయు ననఁ♦బదునదు లొగి

ఆ. భవ్యతుహినశిఖరి♦పాదపర్వతనిస్సృ
తములఁ బావనౌఘ♦కములఁ బుణ్య
దాయకములు నగుచుఁ ♦ దనరారుచును సాగ
రమునఁ గలియుచుండు ♦ గమనమహిమ. 160

సీ. వృత్రఘ్నిసింధువుల్ ♦ వేదస్మృతియు, వేదవతి, నందనాఖ్యయుఁ ♦ బాశనదియు
వర్ణాశయును వేత్ర♦వతి, మహానదినూప, చర్మణ్వతి, యవంతి♦సాధుపూజ్య
యానదానీరయు ♦ నట్లు శిప్రానది, పారియాత్రాద్రిసం♦భవము లయ్యె;
శోణ, మహానద, ♦ సురసలు; నర్మద, మందాకినియును, ద♦మస, దశార్ణ

తే. చిత్రకూటయుఁ, గ్రియ, పిశా♦చిక, విశాల
శ్యేన, చిత్రోపలయు, వంజు♦లానదియును,
మంకులియు, వాస్తువాహిని ♦ మఱి సనేరు
జయుఁ, గ్రతువు శుక్తిమతి త్రిది♦వయుఁ గ్రమమున. 161

క. వరఋక్షవన్మహీధర, గురుసానువులందుఁ బుట్టి ♦ కొమరారుజలో
త్కరమునఁ గనుపండువుగా, సరిదధిపతిఁ జేరుచుండు ♦ సాంద్రవిభూతిన్. 162

సీ. తాపియు, నిమధ, వైత♦రణి,పయోష్ణి, నిర్వింధ్యయు, నృపయును, ♦ వేణి, శిప్ర
బాలా, కుముద్వతుల్ ♦ వాన్నశిలానది, తోయ, మహాగౌరి ♦ దుర్గ యనెడు
పదునాల్గు నదులును ♦ బావనజలము లై వింధ్యపాదాచల♦విమలతలము
నం దుద్భవించు; వా♦హ్యాయు భీమరథియు గోదావరి తుంగభ♦ద్రయును గృష్ణ

తే. వేణి, వంజుల నదియుఁ గా♦వేరి సుప్ర
యోగ యామ్యప్రవాహ లై ♦ యొప్పునట్టి

నిమ్నగలు సహ్యగిరిపాద♦నిస్రుతల య
టంచు నెఱుఁగుము మునివర్య! ♦ యమలధైర్య. 163

క. కృతమాల, తామ్రపర్ణియు, నతిపావని పుష్పజాతి ♦ యతిగంభీరో
ద్ధతి నేఁగుపుష్పలావతి, సతతము మలయాద్రివలన ♦ సంభవ మొందున్. 164

తే. త్రిదివ, ఋషికుల్య, వంజుల♦దివ్యసలిల
యా త్రిసామయు, బల యన ♦ నలరు నదియు
వంశధరయు మహేంద్రప♦ర్వతకుమారి
కాసమఖ్యాతి వహియించు ♦ భాసురముగ. 165

తే. మందగయు ఋషికుల్యయు ♦ మందగామి
నియుఁ, గుమారియుఁ, గృప యన ♦ నెగడునదియు
మఱి పలాశిని యివి శు క్తి♦మత్ప్రభవలు
శీతలాంబుప్రవాహ లై ♦ చెన్నమీఱు. 166

ఉ. ఇంతకు మున్ను పేర్కొనిన ♦ వివ్వియు దివ్యసరస్సమూహ లై
వింతగ సాగరంబునకు ♦ వేడుక నేఁగుఁ బ్రపంచమాతృశ్రే
సంతతపాపహృత్త్వముని♦సర్గమహామహిమంబుచేఁ గనుఁ
భ్రాంతి నడంచు శీతజల♦పానత మోక్షము నీయఁ జాలెడున్. 167

క. ఈనదులవలన బహునదు, లానదులకుఁ బెక్కునదులు ♦ హతపాపమును
ప్యానూనవందనార్హము, లై నెగడఁ జాలి పొల్చు ♦ నద్భుతరీతిన్. 168

సీ. ఆనదీతీరంబు♦లందుఁ బాంచాలముల్ శాల్వ,మాద్రేయముల్ ♦ జాంగల, కురు,
భద్రకారంబులు ♦ భద్ర, కుశల్యముల్ సౌశల్య కాశి కో♦శలములు మఱి
మత్స్యకళింగముల్ ♦ మాగధ, కాళింగ, గోధో,త్కలంబులు ♦ బోధములును
మధ్యదేశంబు లౌ ♦ మహితరాష్ట్రంబులు విఖ్యాతకీర్తుల ♦ వెలయుచుండు
తే. సహ్య భూధోత్తరప్రదే♦శంబు నెచట, మహితగోదావరీనది ♦ మలయుచుండు
నా ప్రదేశంబుసర్వోర్వి♦యందు దివ్య,మయి ప్రకాశించు నెందుఁ దు♦ల్యంబు లేక.

క. రాముఁడు గోవర్ధన మను, నామము గల పురమునందు ♦ నానాజను లు
ద్దామముగ నుండ నెంతయుఁ, బ్రేమను నిర్మించె శాస్త్ర♦విధి నెఱిఁగి తగన్. 170

క. తరువుల స్వర్గీయంబుల, గురుదివ్యౌషధుల రాము♦కోర్కికి సరిగా
వరమాని భరద్వాజుఁడు, వరుసగ సృజియించి యందు ♦ వర్ధిలఁ జేసెన్. 171

క. కావున సహ్యపరిసర, మహా వసుధాతలముఁ యోగ్య ♦ మై శుభకర మై

పావనజలమయ మై సొం,పావహిలం గాంత మగుచు ♦ ననువొందుఁ గడున్.172

సీ. కాలతోయకములు ♦ గాంధార, బాహ్లీక, వాటధానా, భీర ♦ పల్లవములుఁ
బాంచాల,సుహ్యా,య ♦ వనములు మఱి,పరాంతములు, సౌవీరభ ♦ ద్రములుఁ,జర్మ
మండల, సింధువుల్ ♦ మఱియుఁ జీనా తుషారంబులు గిరిగహ్వ ♦ రములు శకము,
వింధ్య, చూళికము,లా ♦ భీషాహముల్, కుళిందంబుఁ బారద, ములూ ♦ తంబుఁ, గేక
తే. యంబు, దశమాలికంబు, దర ♦ దంబు, బర్బ
రములుఁ గాంభోజదేశముల్ ♦ బ్రాహ్మణనృప
వైశ్యశూద్రనివాసముల్ ; ♦ ప్రస్థలములు
తాలశాల, లమకములు ♦ తనరు మఱియు. 173

తే. అంగలౌహిక దేశంబు ♦ లట్టు లీజి,కంబు భూషిక మనెడు దే ♦ శంబు నివ్వి
మొదలుగాఁగల జనపద ♦ ములు చెలంగు,చుండు నెప్పు డుదీచ్యంబు ♦ లొప్పమిగుల.

సీ. అంగ వంగ, కిరాత ♦ కాది వాసార్హ దేశంబులుఁ దంగణ ♦ జనపదములు
కాశ్మీర, తోమర ♦ కంబులు హంసభం,గాంధ్రివా, కావుకా ♦ ఖ్యములు ఝల్లి
కంబులు హూణద ♦ ర్వంబులు, ముద్గరములుఁ, బ్లవంగంబులు ♦ మలద, భార్గ
వంబులు మలవార్తి ♦ కంబులుఁ బ్రావృషేయంబులు, గోపరా ♦ జ్యములు మఱియుఁ
తే. దామ్రలిప్తక, పుండ్రకాం ♦ తర్గిరు లొగి
మల్ల; గోనర్దనాదులౌ ♦ మహితజనప
దంబు లివి తూర్పుదేశముల్ ♦ తనరుచుండుఁ
దెలియఁజెప్పెదఁ బశ్చిమ ♦ దేశములను. 175

వ. పాండ్య, కేరళ, చోళ, కుల్య, సేతుక, మూషిక, క్షపణ, మహారాష్ట్ర, మహి
షిక, కలిం, గాభీ, రేషిక, నరవ, పుళింద, వంధ్య, మాళీయ, వైదర్భ, దండక,
పౌరిక, మౌళిక, భోగవర్ధ, నాశ్మక, కోంకణ, కుంత, లాంధ్ర, కుళిం, దాం
గార, మారిపాదులు పశ్చిమప్రాంతంబునఁ దనరుచుండు. దక్షిణభాగంబునుండి
పశ్చిమప్రాంతవ్యాప్తంబు లగుదేశంబుల నెఱిఁగింతు. సూర్పారక, కవివన, దుర్గ
ళ, కుంతల, ప్రాలేయ, కిరాత, రూపక, తాపక, కరీతి, కరంధర, నాసికాది నర్మ
దాదక్షిణభాగస్థదేశంబులు, కచ్ఛ, మాహేయ, సారస్వతంబులం గూడి క
చ్ఛివ, సురాష్ట్రనర్తంబులు లోనగుననేకజనపదంబులతో నలరుచుండు. ఇంక
వింధ్యపర్వతప్రాంతదేశంబుల నెఱింగించెద. మలద, కరూష, వేంక, లోత్కల,
దశార్ణ, భోజ, కిష్కింధక, తోశల, కోశల, త్రైపుర, వైదిశ, తుహుండ, బ

ర్బర, మట్పుర, నైషధానూప, తుండికేర, వీతిహో, త్రావంతి జనపదంబు
లు వింధ్యపృష్ఠస్థంబు లై యుండు. మఱియుఁ బర్వతాశ్రయంబు గలిగి నీహార,
హంసమార్గ, కుపథ, తంగణ, శకంబులును, అపప్రావరణంబు లగు నూర్ణ, ద
ర్వ, హూహూక, త్రిగర్త, కిరాత, తామరంబు లనునీదేశంబు లొప్పుచుండు. 176

చ. మునితతి భారతం బనెడు ♦ భూరితరం బగువర్షమందునం
దనరుఁ జతుర్యుగంబులు కృ♦తంబును త్రేతయు ద్వాపరంబు నిం
కను గలియంచుఁ జెప్పె నివి ♦ కల్గవు వేఱొకఖండమందుఁ గా
వున వచియించువాఁడ శ్రుతి ♦ భూషితయాగనిసర్గమంతయున్. 177

కింపురుషాదివర్ష వర్ణనము.

మ. అనినన్ మౌనికథాప్రసంగనిరతుం ♦ డై యొప్పుసూతున్ మునీ
శుని మోదంబునఁ గాంచి కింపురుష మన్ ♦ శోభిల్లు వర్షంబురీ
తిని నింకన్ హరివర్షరీతిని సము♦ద్వృత్తిం దగం దెల్పుమా
యన సూతుం డను మౌనిచంద్ర! వినుమీ ♦ హర్షంబు పైఁ బొంగఁగన్. 178

తే. మున్ను శుశ్రూష మీకు నే ♦ భూమిఁ గల్గె
నదియె యిప్పుడు ప్రస్తావ ♦ నాంగ మయ్యెఁ
బ్లక్షఖండంబు నందనో♦పమతఁ గాంచెఁ
గింపురుషవర్షమందు స♦త్కీర్తి కలిమి. 179

శా. ఆవర్షంబున మానవుల్ దశసహ♦స్రాబ్దంబు లుత్సాహు లై
జీవింతు ర్గదునత్త్వశాలు రగుచుం ♦ జెల్వంబునం బూరుషుల్
భావింపం దవనీయదేహరుచిరుల్ ♦ పద్మాయతాక్షుల్ మనో
భావ స్వచ్ఛముఖాబ్జు లున్నతులు నై ♦ భాసిల్లువా రెప్పుడున్. 180

చ. తరుణులు దేవకాంతల ని♦తాంతముఁ జిమ్ముదు రంగసౌష్ఠవ
స్ఫురణమునన్ ; నిరోగులు న♦శోకులు మోదితమానసుల్ నిరం
తరగురుభక్తితత్పరు లు♦దారులు నై మనుజుల్ జనింతు రా
కరణి జనించుమానవులఁ ♦ గానము వేఱొకచోట నెప్పుడున్. 181

క. మునివర! కింపురుషంబున, ఘనమధువహాభూరుహంబు ♦ గానంబడుఁ బా
వన తద్రసపానంబున, జనితోత్సాహు లయి యుంద్రు ♦ జను లెల్లపుడున్. 182

ఉ. దానిరసంబు గ్రోలి వని♦తాసఖు లై కలకాలముం దమిన్
గానము సేయుచుం ద్రిదశ♦కల్పులు కింపురుషుల్ చరింతు ర

ష్మానవు లెల్లకాల మభి♦మానము మీఱి నిరస్తశోకు లై
దానవవైరిపాదయుగ♦తల్లజభక్తిఁ జరించువా రొగిన్. 183

తే. ప్లక్షఖండంబుపైఁ గల్గు♦భాగ మెల్లఁ
గాంచు హరివర్షమున ఖ్యాతిఁ ♦ గానఁ గింపు
రుష మె హరివర్ష మనియెడు ♦ రూఢిఁ గాంచెఁ
గొంతభాగ మటం చను♦కొనుఁడు మీరు. 184

చ. మనుజులు తప్తకాంచనస♦మాన విభాసుర దేహయుక్తు లై
జననము నొందుచుండ్రు త్రిద♦శస్థితి విచ్యుతిఁ గన్నవారు మే
దిని నటఁ బుట్టుచుందు రొగి ♦ దివ్యమతిస్థిరతం జెలంగువా
రనుపమ హైమవర్ష మది ♦ యవ్యయశర్మకరంబుగాఁ దగున్. 185

క. దేవానూకాహ్వయతన్, వావిరిఁ జెలువారుచుండ్రు ♦ వరసురలోక
ప్రావృతి విడివచ్చినయా, పావనమనుజులు నితాంత♦భక్తు లుదారుల్. 186

మ. హరివర్షంబునఁ బుట్టుమానవగణం ♦ బత్యంత సుస్వాదు ని
ర్భరసారేక్షురసంబుఁ గ్రోలి విమల♦స్వాంతంబులం గ్రాలి దు
ర్భరశక్త్యుద్ధతి మీఱి భవ్యగుణసం♦పద్యుక్తిఁ జెన్నారి శ్రీ
హరిభక్తిన్ మితిమీఱి యొప్పుఁ గను ది♦వ్యస్తవ్యసత్కీర్తులన్. 187

చ. పదునొకవేలవర్షములు ♦ ప్రాభవ మొప్ప నిరోగు లై సదా
ముదితమనస్కు లై త్రిదశ♦ముఖ్యులువోలె భయంబు లేక ని
మ్మది స్థితిఁ గాంచు చుందు రల♦మానవులన్ జర పీడసేయఁ జా
ల దచిరకాలమృత్యువుబ♦లంబు వృథా యగు వారిముందటన్. 188

చ. లలితవచస్క! మధ్యమ మి♦లావృతవర్ష మటంచు మున్ను నేఁ
బలికితిఁ గాదె యాక్షితిని ♦ భాస్కరుఁ డుగ్రతఁ జూప నోడు ని
ర్మలమతు లమ్మనుష్యులు స♦మస్తవిదుల్ ప్రతిభాసమేతు లై
యలరుచు నుండ్రు తారక ల♦హస్కరచంద్రులు వెల్గ రచ్చటన్. 189

చ. సరసిజతుల్యవర్ణులు వి♦శాలసరోరుహనేత్రు లుల్లస
త్సరసిజగంధిదేహు లతి♦సాంద్రబలోద్ధతు లై మనుష్యు లం
దరుదుగఁ జూడ నొప్పుచు న♦హర్నిశమున్ సుఖ మంది యుందు రా
కరణి సుఖం బడెచ్చటను ♦ గాంచఁగఁ జాలము మౌనిచంద్రమా. 190

సీ. జంబూఫలంబుర♦సంబు గ్రోలి సుగంధితనులై మనస్విను ♦ లనఘులు నయి
సత్కర్మఫలభోగ♦శాలురు దేవలోకచ్యుతుల్ సంతప్త♦కాంచనాంబ

రాభరణాంచితు ♦ లై త్రయోదశసహస్రాబ్దముల్ జీవింతు ♦ రమ్మనుష్యుల్;
లింక మేరుపురీతి ♦ నెఱిఁగింతుఁ దొమ్మిది వేలయోజనములు ♦ విస్తృతంబు

తే. ప్రతిదిశను జూడనగు; నాల్గు ♦ ప్రక్కలను ద
లంప ముప్పదియాఱువే ♦ లపరిమితిని
దనరుఁ జతురస్రమై పొల్చి ♦ ఘనశరావ
రీతి నగ్గిరివరము వి♦ఖ్యాతిఁ గ్రాలు. 191

క. ఆగిరివరపశ్చిమది, గ్భాగంబున నవ సహస్ర ♦ పరిమిత దూరం
బేఁగ నట గంధమాదన, మొ గానఁగ నద్భుతముగ ♦ నయ్యది యలరున్. 192

తే. యామ్య మాదిగ నుత్తరం ♦ బంతముగను, దనరు నానీలనిషధభూ♦ధరము గాఁగ
నొప్పు నలువదివే లగు♦యోజనముల, పొడుగునఁ గంధమాదన♦భూధరంబు.

క. ధరణి నధోభాగంబున, గిరి వే యగుయోజనములు ♦ క్రిందికి వ్యాపిం
చి రహిఁ జెలంగును నంతియ, సురపథమును బొందియుండుఁ ♦ జూడ ఘనముగన్.

తే. దాని తూర్పున మాల్యవ♦ద్ధరణిధరము, తత్ప్రమాణంబుచేతనే ♦ తనరుచుండు
దక్షిణంబున నీలభూ♦ధరము నుత్తరమున నిషధాఖ్యభూమీధ♦రముఁ జెలంగు.

క. వీనికి నడుమను మేరువు, గానంబడుచుండు గోత్ర♦కాంతం బనఁగా
భూనుతిఁ గాంచుచు దైవత, మానవ వాసార్హ మగుచు ♦ మహనీయంబై. 196

క. శైలము లెల్లను భూస్థలి, నేలీలఁ క్రిందికి దిగి ♦ యొసఁగునొ యట్లే
క్రాలుసమున్నతి విస్తృతి, చే లలిఁ గనుపట్టుశాస్త్ర♦సిద్ధిం గనుచున్. 197

తే. కడలివర్తువర్తనమునఁ ♦ బుడమి గుండ్రఁ
దనమునను నెల్లయెడఁ బర్వ♦తముల నిడివి
కొఱఁత వడుఁగాన నోముని♦కులవరేణ్య!
భూధరంబులు చతురస్ర♦ములుగఁ దోఁచు. 198

చ. వరుస నిలావృతం బనెడు♦వర్షముఁ గోణచతుష్టయంబుగాఁ
బరవసమొప్పు మధ్యమునఁ ♦ బాఱును జంబునదీవతంస మి
క్కరణి విభాగమాటఁ గనఁ♦గాఁ దగుఁ గోణచతుష్క మిట్లు కిం
పురుష మనుష్య మాని యుతిఁ ♦ బొల్చు నిలావృత మెంతొ వింతఁగన్. 199

క. తనరు సుదర్శన మను పేరున జంబూనామభూమి♦రుహ మది నిషధం
బను భూధరమున కుత్తర,మున మేరువునకును యామ్య♦మున బెడఁ గగుచున్.

మ. సతతప్రాంచితపుష్పపల్లవఫలా♦చ్ఛం బున్నతంబై సదా
శ్రితసాధ్యోరగ కిన్నరౌఘమును సం♦సిద్ధిక్రియాయుక్త ము

ద్ధత రక్షోగణ దుర్నిరీక్ష్యము సమస్తస్వాంతకాంతాప్రదం
బతి దివ్యంబు సుదర్శనాహ్వయము చెన్నారున్ మనోజ్ఞంబుగన్. 201

క. అది జంబూతరు వౌటను, గుదిరెను దన్నామ మంతఁ గుంభిని జంబూ
పదయుక్తద్వీపం బను, విదితాహ్వయమునఁ జెలంగి వెలసె మునివరా! 202

చ. అలరుచు వేయియోజనము లంతకుఁ బై శతయోజనంబులన్
జెలఁగినయున్నతిం గనుచుఁ జిత్రముగా దివమున్ స్పృశించుచుం
గులగిరివోలె దూరమునకుం గనుపట్టుచు నెంతొ వింతగా
లలితఫలౌఘసంయుతి నిలాస్థలికిం దగు భూషణంబుగన్. 203

క. ఎనిమిదినూఱులు నఱువది,యు నొక్కటియు నౌ నరత్ను లొప్పును జంబూ
ఘనతరుఫల పరిమాణం, బని తత్త్వజ్ఞులు మునీంద్రు లని రిమ్మాడ్కిన్. 204

చ. ఫలతతి చాలఁ బక్వమయి పట్టును వీడి మహాజవంబుమై
నిలఁ బడువేళఁ గల్గెడునహీనరవం బుఱు మన్నభ్రాంతినిం
గలుగఁగఁ జేయుచుండు; ఫలకాండము రుచ్యము నై మనంబునం
దెలమి జనింపఁజేయు మును లెంతయు వేడ్క భుజింతు రెప్పుడున్. 205

మ. వరజంబూఫలసార మొక్కనది యై పాఱున్ గభీరంబుగాఁ
దరుమూలంబు సుమేరుభూమిధరముం దాఁ జుట్టునుం బ్రాఁకి యు
ర్వరఁ జొచ్చున్ మఱి లావృతంబె తమకున్ వాసంబుగా నొప్పు న
త్పురుషుల్ తత్ఫలభూరిమంజులరసంబుం ద్రాగుచుం డ్రెప్పుడున్. 206

ఉ. ఆరసపాన మన్వహము నందెడుభాగ్యము గల్గువారలం
జేరవు మృత్యుభీతు లివి సిద్ధము వారికి యౌవనంబె పెం
పారును వార్ధకంబు దగ నంటదు తంద్రియు దూర మౌను మా
నీ! రమ యెల్లకాలమును నెమ్మిని వారలఁ బాయకుండెడున్. 207

సీ. అందు జాంబూనదం బనుతప్తకనకంబు నమరవిభూషణ మమల మింద్ర
గోపకనిభమును నై పరఁగును మఱి వర్షవృక్షావళిఫలరసంబు
శుభకర మై సదా శోభిల్లు దేవభూషణ మగుకనకంబు జాఱుచుండుఁ
దన్మాత్రమును మఱి తత్పురీషము నీశ్వరానుగ్రహంబున నవనిఁ జెలఁగు

తే. వారు గ్రహియింతు రద్దాని వైభవమున,వా రరోగులు నై యుండువారు సుమ్ము
యక్షరక్షఃపిశాచాదు లంద అవని, హేమవంతులె యని మది నెఱుఁగవలయు.

క. వరహేమకూటమందునఁ, బరఁగుదు రతిమోదకలన వరగంధర్వా
ప్సరసలు నిషధం బనుభూ, ధరమున శేషాదిసర్పతతు లుండుఁ దగన్. 209

ఉ. ముప్పదిమూఁడుకోట్లు సుర♦ముఖ్యులు మేరునగంబుపైని సొం
పొప్పఁగ యజ్ఞభాగముల ♦ నొయ్యనఁ గొంచు భుజించుచుండ్రు వా
రెప్పుడు నుండువారలె య♦హీనతపోనియతిం జెలంగుచుం
ద్రప్పురుషోత్తముల్ జనుల ♦ కాయువు భాగ్యము నీయ నర్హులై. 210

మ. అలవైదూర్యమయంబుగాఁ దనరునీ♦లాద్రిన్ మహీదేవమా
నులు సిద్ధుల్ వరమేళపాదవిలస♦న్మూలోత్సవం బొప్ప ను
జ్జ్వలతేజోఘనులై వెలుంగుదురు; గ♦ణుస్సంహతుల్ దానవుల్
గలభూమీధ్రమె శ్వేతనామకము తుం♦గస్వచ్ఛకూటాఢ్యమున్. 211

సీ. శృంగవంతం బను ♦ శిఖరియుఁ బితరుల కావాసయోగ్యమై ♦ యలరుచుండు
వర్షభూమీధ్రిన♦వక మిద్ది పూర్వోక్తభూభాగములయందుఁ ♦ బొలుచుచుండు
నీపర్వతములందు ♦ నెసఁగి ధ్రువమ్ములై గతిమంతములు నయి ♦ వితత భూత
జాలముల్ నివసించు ♦ సంతతవృద్ధిచేఁ దగియుండు నవ్విధి ♦ నొగి గణింప

ఆ. నలవిగాకయుండు, ♦ నాభూతభేదము
లవయి శ్రద్ధ గలిగి ♦ యెపుడు నుండ
వలయు మౌనులార! ♦ వదలక మీప్రశ్న
మునకు నుత్తర మిటు ♦ దనరు మఱియు. 212

జంబూద్వీపగత విశేషస్థల వర్ణనము.

చ. వినుఁ డిఁక మౌనులార! మును ♦ వేడుకఁ జెప్పితి నైన నింకనుం
గనఁబడుపుణ్యదేశముల♦గాథను బూర్ణముగా వచింతు భూ
వినుత హిమాలయాద్రివర ♦ పృష్ఠమునన్ ధరణీధరేంద్రమై
ఘన మయి పుణ్యరాశి యయి ♦ కానఁబడున్ గిరి యొండు దివ్యమై. 213

తే. అదియె కైలాసభూధర ♦ మందు శ్రీయుతుండు యక్షేశుఁ డాకుబే♦రుండు రాక్ష
సవ్రజంబును గూడి, య♦ప్సరసలెల్లఁ, గొలువ నివసించు యక్షులు ♦ బలసియుండ.

క. అలకాపుర మాతనివస, తి లలితమై యొప్పుచుండు ♦ దివ్యపురము ను
జ్జ్వలసంపదను హసించుచుఁ, గలుములకున్ రాశి యగుచుఁ ♦ గైలాసమునన్.

మ. అల కైలాసమహీధ్రపాదజనితం ♦ బై పుణ్యశీతోదకా
కులమై సత్కుముదాకరంబు నయి, భీ♦మం బై సముద్రంబులోఁ
దులతూఁగం దగి చూచువారలకు నెం♦తో వేడ్కఁ బుట్టించి పు
ణ్యలతావాలము నౌ సర స్సలరు ది♦వ్యం బై మదాఖ్యం గడున్. 216

ఉ. పాశ్రికటతత్సరోవిమల♦భాగమునన్ జనియించి యేఱు మం

డాకిని యన్న పేరున ని • తాంత శుభాకర మై చెలంగు; మా
దాకర మా వనం బొకటి • దానితటంబున నొప్పు నందనా
ఖ్యాకలితంబు విశ్రుతము • కామదమగ్ర్యమునై మనోజ్ఞమై. 217

తే. రత్నధాతు మయం బయి • ప్రాక్కుమొదలు
ను త్తరంబు వఱకును బొ • ల్పొప్ప నిగిడి
యోషధివ్రాతములఁ గూడి • యురు మహీధ్ర
మలరుఁ గైలాసమునకంటె • సులలితముగ. 218

క. గిరి యది చంద్రప్రభ మగు, సురుచిరనామమున మిగుల • శోభిలుఁ దద్భూ
ధరపాదంబునఁ బుట్టిన, సరస్సు చెలువారు నొకటి • స్వచ్ఛోదమనన్. 219

సీ. ఆదివ్యసరసునం • బ్రాదుర్భవించి తా స్వచ్ఛోద యనునది • పాఱు విమల
శీతలజలయు క్తి • ఖ్యాతిఁ గాంచుచు దాని తీరమ్మునం దతి • దివ్యమగుచుఁ
జై త్రరథంబను • సత్కీర్తిఁ గన్నట్టి యారామవర మొండు • హర్షద మయి
చంద్రప్రభాహ్వయా • చలమందు నివసించు మణిభద్రుఁ డనెడునా • మమునఁ బరఁగు

తే. యక్షసేనాధిపతి యనే • కానుచరస
మన్వితుం డయి కూరిగు • హ్యకనిషేవి
తుండు నై లీల; నాభూమి • మండనముగఁ
బరఁగుఁ బ్రాగు క్తనములు రెం • డు రహిఁ దనరి. 220

మ. ధరణీమండల మధ్యభాగముగ న • త్యంతత్వరం బాఱి భా
సుర భంగార్భటి మీఱి కంధిఁ గలియున్ • సొంపారఁ గైలాసభూ
ధరయామ్యంబునఁ దూర్పుదిక్కున సున • క్షత్రవ్రాతయు క్తంబు ని
ర్భర వీరున్నికరంబు నా శివమహీ • ధ్రిం బొందు చెల్వారెడున్. 221

క. సురుచిరమును జిత్రాంగ, స్ఫురణము నా పర్వతంబు • శోభిల్లు మనో
హరసానువిరాజితమై, సరిలేక మన స్సమాఖ్య • జానుగ మెఱయున్. 222

ఆ. హేమశృంగ మగుచు • నెన్నరానివిభూతి
లోహితాఖ్యనగము • భూహితంబు
దాని పాద జనిత • మైన దివ్య సరస్సు
వెలయు లోహిత మన • విమలతరము. 223

క. ఆ సరసువలనఁ బుట్టి వి, భాసుర లౌహిత్య మనఁగఁ • బరగు నదం బొం
డానన్న భూతలంబుల, గాసి వెసలఁ బుచ్చి భ క్త • కామదము నగున్. 224

క. ఆ నదతీరంబున నా, నానూనమహీరుహశాఖ • మై దివ్యం బౌ

మానిత దేవారణ్యము, నా నగడిసయుపవనంబు ♦ నాకవన మనఁ. 225

క. నిరతము గుహ్యక సముదయ, పరివారుఁడు మణిధరుండు ♦ వఱలును దద్భూ
ధరమున యక్షేశ్వరుఁ డై, పరిపంథి వినాశ కరణ ♦ పటుశౌర్యుం డై. 226

వ. కైలాస దక్షిణపార్శ్వంబునఁ గ్రూరసత్త్వ భరితంబై సర్వౌషధి సమన్వితం బై యలరు పర్వతం బొండు గల దద్ది వృత్రాసుర దేహజనితం బంజనాహ్వయం బద్ది యాకాశంబుఁ దాఁకుచుండు వెండియు. 227

సీ. వైద్యుతం బనుగిరి♦వరము ధాతుమయంబు చెలువారు నద్దాని♦చేరువఁ దగు
మానసం బనెడునా♦మంబున సిద్ధౌఘసేవితం బయి మహా♦పావనమగు
సర సొండు దానిన ♦ జనియించు సరయూ సమాఖ్యచేఁ దగునది ♦ యఖిలలోక
విశ్రుతంబగు ; దాని ♦ విమలతీరంబున వైభ్రాజ మనుపేరఁ ♦ బరఁగువనము

ఆ. యక్షనాయకునకు ♦ ననుచరుండు ప్రహేతి
సుతుఁడు దాసియందు ♦ సొంపు మెఱయ
వైభవమ్ము దనర ♦ వఱలు బ్రహ్మోపేతుఁ
డనెడు రాక్షసేశుఁ ♦ డతఁడె సుమ్ము. 228

క. సురమార్గచరులు ఘనబలు, లురుశౌర్యులు నగుచు నొప్పు♦చుండెడు రాత్రిం
చరులు శతంబులు గొల్వఁగ, గురుమతి రాక్షసవిభుండు ♦ కొమరారుఁ దమిన్.

చ. హరనగపశ్చిమోర్వి♦తల ♦ మం దరుణం బనుపుణ్యసత్త్వసం
భరితమహీధరంబు నవ♦భర్మమయాధికధాతుచిత్రితం
బరయఁగ మేఘసన్నిభము ♦ నై శివవాసము నై హిరణ్మయ
స్ఫురదురుశృంగసంచయసు♦శోభిత మై తనరారు భవ్య మై. 230

క. హిమమయము ముంజవద్దు,ర్గమశైలము దివ్య మగుచుఁ ♦ గనఁబడు నరుణా
ఖ్యమహీధరనికటంబున, సుమనోహృద్యంబు సర్వ♦శుభదము నగుచున్. 231

తే. ధూమ్రనయనుండు గిరిశుండు ♦ ధూతకల్మ,షుండు తద్గిరి వరముపై ♦నుండు వేడ్క
దానిపాదంబునం బుట్టి ♦ తనరుచుండు,సరసు శైలోద మనుపేర ♦ స్వచ్ఛమగుచు.

క. మునివర ! యాసరసునఁ దగ, జనియించు శిలోద యనెడు ♦ శైవలిని ఘన
ధ్వనిఁ జక్కు శ్వేతాద్రుల,కు నడుమఁ జని యబ్ధిఁ గలియుఁ ♦ గొమరొప్పగతిన్. 233

చ. సురభివనంబు తద్ధునివి♦శుభ్రతటంబున విశ్రుతంబు సుం
దర తరు జాలశోభితప♦తత్త్రిగణాయుత దివ్యనిస్వనో
త్కరఘన మై పరంగును ల♦తాప్రకరావృత మై శివాఖ్యభూ
ధర మట వెండి కొండ దరిఁ ♦ దద్దయు నుత్తరమందుఁ జూడనా. 234

తే. అద్రి హరితాళమయ మగు ♦ నద్రివరము
వఱకు వ్యాపించియుండు ; ది♦వ్యగిరి యొండు
కనకమయ శృంగమై రమ్య ♦ కాంతి మణిమ
యాద్రి తనరారుఁ దనకు సా♦మ్యంబు లేక. 235

సీ. ఆగిరిదాపాద ♦ మం దుద్భవిల్లుఁ గాంచనవాలుకం బతి ♦ ఘనము నైన
బిందుసారం బను ♦ వృషసర స్సలరు సత్కీర్తిచేఁ దగినభ♦గీరథుండు
ప్రభువు తత్స్థలమునఁ ♦ బరఁగు నాతండు గంగానిమిత్తము బహు♦కాల మచట
నివసించి పరమేశు ♦ నియతి నారాధించి గంగను భూతల♦కలితఁ జేసె

తే. నాస్థలం బతిపుణ్య మై ♦ యఖిలకామ
దంబు మఱి మోక్షసుఫలప్ర♦దంబు నగుచుఁ
గానఁబడు దానియం దుండి ♦ మానికాంతు
లాశ్రయింతురు శంకరు ♦ నతులభక్తి. 236

క. క్షితినాథు లెందఱో మును, నతిశయభక్తిన్ గిరీశు ♦ నార్యాక్షీశున్
మతిఁ దలఁచి తద్ధునీపరి,చితు లై దివి కేఁగుచుండ్రు ♦ సిద్ధాత్ము లై. 237

ఉ. శైవలినీవతంస మది ♦ శంకరదివ్యశిరోధృతంబు ల
క్ష్మీవరపాదసంభవము ♦ సిద్ధమరుద్గణపుణ్యమానిరా
శ్సేవితమున్ బవిత్రముఁ బ్ర♦సిద్ధి వహించినమాభగీరథ
క్ష్మావరు తెచ్చినట్టి దని ♦ స్నానము చేయుదు రందు భూపతుల్. 238

క. ఆతటమునందుఁ ద్రిపథగ, చేతోమోదంబు మీఱ ♦ స్థితిఁ గని నాడిన్
భూతలవిభుఁడు భగీరథుఁ, డాతత తప మొప్పఁ జేసె ♦ నాస్థలమందున్. 239

మ. హరిపాదంబునఁ బుట్టి పుణ్యనిధి యై ♦ యా స్రోతస్వినీరాజ మా
ధరణిన్ సప్తవిధత్వ మొందె నచటన్ ♦ దైత్యారి యా దేవతా
వరుఁ డింద్రుండు లసత్సువర్ణమణియూ♦పవ్రాతమున్ నాటి య
ధ్వరముల్ చేసి యభీష్ట మొందె సురసం♦తానంబు మోదింపఁగన్. 240

తే. గగనభాగమ్మునందు న♦క్షత్రమండ
లంబుపొంతను ఛాయప♦థంబు నినుల
నమలకాంతులఁ గనఁబడు♦నది త్రిలోక
వంద్యయా దివ్యగంగాభ♦వాని సుమ్ము. 241

మ. క్రతుభుజ్నిమ్నగ యంతరిక్షతల మ♦భ్రస్థానముం గోరుచున్
శితికంఠాప్రతిరుద్ధమాయవలనన్ ♦ స్వేచ్ఛాగతిన్ మాని ని

ర్గతి యై శంకరు నుత్తమాంగవసతిం ♦ గాంచెన్ బలాత్కారకృ
ష్టతఁ గోపావిలచిత్త యయ్యె నపు డా ♦ స్వర్గంగ వేగంబుగన్. 242

మ. పరమక్రోధము నొంది భంగవితతిం ♦ బై పై మహాధ్వానదు
ర్భర యై యొప్పఁ దదీయ బిందువులు భూ♦భాగంబుఁ జేరంగ రాఁ
గ రహిన్ మానులు బిందుసార మనఁ బ్ర♦ఖ్యాతంబు భవ్యంబు నా
సరసున్ నిర్మితిఁ జేసి రెంతయు మహో♦త్సాహంబు దీపింపఁగన్. 243

తే. కోప మూనెడునది పైఁ బ్ర♦తాప మొప్ప
నెచటి కేఁగెదు రా రమ్ము ♦ యిచటి కనుచు
శంకరుఁడు పట్టి తిగిచె నా♦స్వర్ణదిని ద
దీయసంరంభమును గాంచి ♦ దేవి కినుక. 244

మ. హరునాక్షేప మెఱింగి స్వర్ణది మహా ♦ హంకార యై యెంచె ని
ర్భర శక్తిన్ శివునిన్ గ్రహించి యిపుడే ♦ పాతాళముం జొత్తు నీ
హరశౌర్యంబు సహింపఁ జాల నని యి ♦ ట్లాగంగ లో నెంచి యా
తురతం గ్రోధము నొంది యుండుట మదిం ♦ దోఁపంగ సోత్సాహతన్. 245

క. శితికంఠుఁ డాతరంగిణి, క్షితితల మొందింప నెంచె ♦ శీఘ్రమె గంగా
నతి యెఱిఁగి హరునియాశయ, మతి శీఘ్రమె దివికి నేఁగ ♦ నాలోచించెన్. 246

చ. తను నిసుమంతయేని పని♦తామణి లక్ష్యము సేయ కిచ్ఛమైఁ
జన మది గర్వ మూనె నిఁక ♦ నైచట యర్హము గా దటంచుఁ దా
మనమున నెన్ని శంకరుఁడు ♦ మండెడి క్రోధము పట్టరామి వే
చనియెడు దేవతానదిని ♦ సత్త్వము దూలఁగఁ బట్టి ధీరతన్. 247

చ. చను మిఁక నెందుఁ బోఁగలవొ ♦ చానరొ; యంచు ననంతవేగయు
క్తిని భుజగేంద్రలోకవస♦తిం గన నేఁగఁ దలంచు నన్నదిం
దనఘనశౌర్య మేర్పడఁగఁ ♦ దద్దయుఁ బట్టె నుమాధవుండు దై
న్యనతముఖాబ్జ యై నదియు ♦ నంతట నిల్చె గతాత్మశక్తి యై. 248

చ. నరములు మాత్రమే మిగుల ♦ నైజముగా గురుశాంతి మాస్యవం
కరుహమునందు నొప్ప క్షుధ ♦ గాసిలఁ జేయ నదీవతంసమున్
ధరణికిఁ గొంచు బోవఁగ ను♦దారచరిత్రుఁడు సూర్యవంశసా
గరశశి యాభగీరథుఁడు ♦ కానఁబడెన్ శశిమౌళి కచ్చటన్. 249

చ. నరసుతుఁడా భగీరథు న♦నంతభుజాబలశాలి భక్తిసా
గరుఁ గని మోద మంది మును ♦ గంగను గూర్చి తపంబు సేయు భూ

వరుని నెఱింగి యుంటఁ దన ♦ భవ్యవరంబును లోఁ దలంచి కో
పరతిని మాని శంకరుఁ డు♦పాయము నారయుచుండునంతలోఁ. 250

చ. వనజభవుండు సాంబశివ ♦ వజ్రిముఖార్చితపాదపద్మ యో
ఘనకరుణానిధీ ! నృపతి♦శాంతను దీర్పు ధరింపు మీజగ
ద్వినుతముగాఁగ నీనదిఁ ద్వ♦దీయజటాభరమందు ; దానఁ గ
ల్గును భువనోపకార మని ♦ గొబ్బునఁ బల్కిన నాలకించుచున్. 251

చ. బలిమిని బట్టి శీర్షమున ♦ భాసుర మైనజటామహాటవీ
స్థలమున నిల్పి తన్గుఱిచి ♦ సాంద్రతపం బొనరించుచున్నని
ర్మలమతి యాభగీరథుని ♦ మన్నన దోఁపఁగఁ గాంచి భూప ! నీ
విలకు నదీవతంసము న♦హీనగతిం గొనిపొమ్ము భక్తితోన్. 252

క. అని విడిచె జటాటవి ను, న్ననదిఁ శంకరుఁడు వేగ ♦ నది సప్తగతుల్
గనఁబఱచుచుఁ బ్రవహించెను, దనను భగీరథుఁడు ధన్యుఁ♦డలఁచుచుఁ బొంగన్.

తే. ఏడుభాగంబులందు మూఁ ♦ డేఁగుఁ దూర్పు
ముఖముగాఁ బశ్చిమంబుగ ♦ మూఁడుభాగ
ములును దక్షిణముఖముగ ♦ లలితగతిని
నొక్కభాగంబు వేపాఱు♦చుండు నెపుడు. 254

సీ. ప్రాగ్భాగగతము లా ♦ భాగముల్ నళిని హ్లాదిని పావనియు నాఁగ ♦ దనరుచుండు
సీతయుఁ జక్షుస్సు ♦ సింధువు నా మూఁడు భాగముల్ పడమర ♦ కేఁగు నవ్వి
భాగీరథి యనంగఁ ♦ బరఁగు భాగంబొండు దక్షిణంబున కేఁగు ♦ నక్షయగతి
నాభాగ మంబుధి ♦ నంటుఁ బ్రాగ్గతిఁ బాఱి యాభాగసప్తకం ♦ బెన్నఁబడుచు

తే. నుండు హిమవర్ష మనుపేర ♦ నొగి గిరీశ
దత్తశైవలినీభాగ♦తతుల బిందు
సరసునం బుట్టి వివిధదే♦శముల కేఁగి
పావనముచేయుచుండు దే♦శావళిఁ దమి. 255

క. పరమాఘావృతదేశో,త్కరమును బావనము చేసి ♦ కడువడిఁ బ్రాక్సా
గరమును జొచ్చును స్వర్ణది, తరమే వర్ణింప దాని ♦ తత్త్వ మెవరికిన్. 256

క. ఏయేదేశంబులలో, నీయేటిజలంబు పాఱు ♦ నెంతయుఁ బుణ్యం
బై యలరును దద్దేశము, లాయతపుణ్యములు సత్ఫ♦లాతతములు నై. 257

క. వర్ణింపఁ దరమె యేరికి, నర్ణవగంగాసమాగ♦మాయతపుణ్యా
కీర్ణస్థలము వదేకద, స్వర్ణది పతిఁ జేరునట్టి♦స్థలము మునివరా ! 258

తే. ఏడుపాయలలో నెద్ది • యెచటి కచటి, కేఁగి యేయేసముద్రంబు • నింపుమీఱఁ
జేరునో తెల్పువాఁడ నీ • చిత్రగాథ, నాలకింపుము మునివర! • యనుచుఁ బలికె.
సీ. సీతయను భాగంబు • చీనశలీంధ్ర కుంతలకులింద్రాంచోల • ములను, యవన
బర్బరపుష్కర • వరదేశముఖములఁ బావనంబులఁ జేసి • పశ్చిమాబ్ధిఁ
గలియును, సింహవ • ల్లలితప్రదేశంబు మూఁడుగ భేదించి • పోడిమి తగఁ
దాల, చీనముల భ • ద్ర, చమస, మూలిక, బాహ్లవ, లమ్యాక, • పారట, ఖశ
తే. దేశములలోనఁ బాఱుచు • దివ్యఫలము
వాని కొసఁగి చక్షుస్సను • భాగ మబ్ధిఁ
గలియుఁ దద్దేశవాసులు • ఘనులు సుకృత
రూపు లని లోకములయందు • రూఢిగలదు. 260
సీ. కాశ్మీర, దారద, • గాంధార, రౌరవ, సైంధవ, కుహ, శివ • శైలములను
జమ, శేంద్రపద, విన • ర్జమ, రోహ కాభీరముల శునాముఖదేశ • ములను సింధు
వనెడుభాగము పాఱు • చును బవిత్రత నందఁజేసి గంభీరతఁ • జెందు నుదధి
గంధర్వకిన్నర • క్రవ్యాదయక్షోరగములఁ బారదముల • ఖశము మఱి క
తే. లాప మనుగ్రామ మెందు వి • లసిలు నట్టి
భాగమును గురు పాంచాల • భరతములను
గాశి మత్స్యాంగ మగధ వం • గములఁ దామ్ర
లిప్తినహోత్తరములఁ బు • లింధ్రములను. 261
క. భాగీరథి యనఁబరఁగెడు, భాగము ఫలవంతములుగ • బహుపుణ్యమహా
భోగైకసాధనమ్ములు, నాగతిఁ గావించి కలియు • నంబుధిఁ బేర్మిన్. 262
క. ఈవిధమున భాగీరథి, దా విభుఁ గలియంగఁ బోవ • ధైర్యము చెలఁగం
గా వింధ్యశిఖరి యడ్డము, గా వచ్చిన నోరఁ జేసి • కంధికిఁ జనియెన్. 263
సీ. ప్రాచీముఖంబుగాఁ • బాఱుచు హ్లాదిని యనెడు గంగాభాగ • మతులగతిని
గాలోదర కిరాత • నీల ధీవరముల నైషధంబుఁ ద్రిగర్త • నామజనప
దంబును మఱి ఋషీ • కం బౌష్టికర్ణంబు స్వర్ణభూమికముల • సాగరాంత
జనపదంబులను శ్రా • క్సరణి వ్యాపించెడు దేశంబులను బవి • త్రీకృతములు
తే. గాఁగఁ జేయుచు నింద్రది • క్సాగరంబుఁ
గలియుఁ దద్దేశములు సర్వ • కాలఫలిత
భూమినంయుక్తములు గాఁగఁ • బొలుచుచుండు
వాని వర్ణింప నలవియే • బ్రహ్మకైన. 264

క. పావని యనఁబడుభాగం, బావిధమునఁ బాఱి ప్రాఙ్మహాంబుధిఁ గలియుం
బావనభూభాగంబుల, దా వఱలుచు నుండు స్రోత్రతతిఁ గాంచి గడున్. 265

సీ. పావని యేఁగిన భాగంబుల నెఱుంగు మార్య! యింద్రద్యుమ్నమ నెడుకొలను
ఖరపదంబులు నాఁగఁ గ్రాలుదేశంబుల వేత్రశంకు పథంబు విమల జాన
కీప్రాంతదేశకుథప్రావరణములఁ బరమపావనముల భవ్యములను
గాఁజేసె; నలిని నాఁగను ఖ్యాతిఁ గాంచిన భాగంబు ప్రవహించెఁ బ్రాక్కుగాఁగ

తే. దానిచేతఁ బవిత్రంబులైన దేశ
ముల నెఱింగింతుఁ దోమరములును హంస
మార్గహైహయదేశముల్ మఱియుఁ దూర్పు
దిశను బెంపొందఁ గనుపట్టుదేశములును. 266

చ. గిరులను జెండిపైచుచు నకృత్రిమశక్తిని బర్వతద్వయో
దరగతదేశసంఘములఁ దాఁకుచు భక్తులకెల్ల వేడ్కమై
వరము లొసంగి ప్రోచుచు నవార్యగతిం జని ప్రాక్సముద్రముం
గురిపము మీఱఁ బొందె నతిమోదముతోడ విభంగభాతితోన్. 267

ఆ. వేనవేలు గాఁగ వానినుండియు నుప, నదులు నదుబు పుట్టి నలుదెసలకు
బ్రాఁకి తూర్పుపడమరల నుండు సాగర, ములను బొందు దేశములఁ దనుపుచు.

చ. వసువున కేవనం బగు నివాసము సేయఁగ నర్హ మద్ది యిం
పొసఁగును జారుభూరుహసమూహములన్ మృదులప్రతానినీ
వినరములన్ మనోజ్ఞతరవిశ్రుతికూజితచారుపత్త్రిగా
జిసురభి యన్ వనంబు గడుఁ జిత్రము గాఁగను విందుగా నటన్. 269

సీ. కలదు హిరణ్యశృంగంబు తత్స్థలమునఁ గౌబేరకుఁడు మోదకరుఁడు వశియు
నల్లి యక్షోపేతుఁ డనువాఁడు వీరెల్ల విక్రమాఢ్యులు రణవీరు లనఁగఁ
బరఁగుచుందురు మఱి బ్రహ్మరాక్షసులెల్లఁ గొలువంగ నుందురు లలితవిభవు
లైనయానలువురు యక్షేశు ననుచరుల్ సమబలుల్ ధర్మాత్ము లమరధిషణు

తే. లగుచుఁ జెలువారుచుందు రిట్లద్రివాసు
లకుఁ బురోవృద్ధి యన్యోన్యము కలుగు మఱి
ధర్మకామార్థములచేతఁ దనరు ద్విగుణ
వృద్ధి యని మౌనికుంజర! మెఱుఁగవలయు. 270

క. వర సౌకటి హేమకూటశి, ఖరిపృష్ఠతలంబునందుఁ గడు సొంపారున్
గురుతరమై వరోత్సవ, ద్వరనామము సార్థకముగ వఱలుచు నుండన్. 271

క. ఆకొలఁకున నుద్భవమై, శ్రీకరమై సలిలపూర ♦ జృంభితమూపా
స్తోకంబు నా మనస్విని, భూకల్పలతానురక్త ♦ పొలుచు నది దగన్. 272

తే. తూర్పుకడలిని వడిగఁ జెం♦దును మఱియును, దత్సరోదరజనితమై ♦ తనరుచుండు
నట్టి జ్యోతిష్మతీనది ♦ యపరసాగ, రంబునందునఁ గలియును ♦ రమ్యగతిని. 273

క. అరుదుగ విష్ణుపదం బను, సరోవరము నిషధనామ ♦ శైలభవం బా
సరసునఁ బుట్టె నదీద్వయి, మురుపాపలతాలవిత్ర ♦ మొగి ఫలదము నై. 274

వ. అవ్వి గాంధర్వి నకులి యనంబడు. 275

తే. మేరుపార్శ్వంబునం బుట్టె ♦ భూరితరము
హ్రదము చంద్రప్రభోదయం ♦ బనఁగ ఖ్యాత
మయ్యె జంబూనదియు నందు ♦ నలరు నదియె
కాంచె జాంబూనదం బను ♦ ఖ్యాతి మిగులు. 276

పంచపాది.—

సీ. నీలభూధరమున ♦ నెగడుపయోదంబు పుండరీకంబులఁ ♦ బొలుచుకొలను
దానినుండియె పయో♦దానది పుండరీకయు నను నీరెండు ♦ కలిగె, శ్వేత
పర్వతంబునఁ బుణ్య♦వంతమౌ సరయు వ♦ సరసు ; మానస మను♦సరసువలన
ధ్రువసరస్సునుబుట్టి♦యూఢిగాంచెనుజ్యోత్స్న మృగకామయుమనదీ♦యుగముగలిగెఁ
బ్రాగుక్త సరసుల♦వలనఁ ; బంకజమీన పక్షిసంకీర్ణమై ♦ భవ్యమగుచు

తే. రుద్రకాంతంబు నా భువి ♦ యూఢి కెక్కు
సరసు కురుదేశములఁ బుట్టె ♦ శంకరుదయఁ
గావునని శైవలిని రుద్ర♦కాంత మనఁగ
విశ్రుతం బయ్యె బహుపుణ్య♦వృద్ధిదమది. 277

క. సరసీరుహావతగసము, త్కరసంకులములుగ నందు ♦ ద్వాదశసంఖ్యా
పరిగణితములౌ హ్రదములు, సరి యివి యుదధుల కనఁగఁ ♦ జాలి జయాదుల్.

తే. శాంత మాధ్వియు నను రెండు ♦ శైవలినులు
తత్సరోద్వాదశకమున ♦ దైవనియతిఁ
బుట్టి చెలువారు శాశ్వత ♦ పుణ్య మొసఁగ
జాలి పానార్హజలములఁ ♦ గ్రాలి ధరణి. 279

తే. శాంశపాయని ! కింపురుషప్రముఖము, లైనస్థలములు వర్షశూ♦న్యములు గావ
నాస్థలంబుల భూతల♦మందుఁ బుట్టి, పాఱుసరసులముఖమునఁ ♦ బయసుసతము.

తే. ఋషభ, దుందుభి, ధూమ్రాఖ్య ♦ శృంగమహిత
భూధరంబులు తూర్పుగాఁ ♦ బోయి లవణ
సాగరంబును దాఁకు నీ♦క్ష్మాధరములు
పుణ్యజనకంబు లై మాని ♦ పూజ్యము లగు. 281

సీ. చంద్ర, కాక, ద్రోణ♦శైలమ్ము లుత్తర దిక్కుగా వ్యాపించి ♦ పెక్కుయోజ
నముల దూరముపోయి ♦ విమలశృంగంబులఁ జెలువారి యటనున్న♦సింధువరముఁ
దాఁకు; సోమకభూమి♦ధరము వరాహనారదములన్ భూమిధా♦రములు మూఁడు
పడమర వ్యాపించి ♦ బహుయోజనము లేఁగి లవణాబ్ధిఁ దాఁకు వి♦లాన మొప్ప

తే. భూరి మైనాకములు జక్ర♦మును బలాహ
కంబు ననుమూఁడుశైలరా♦జంబు లెలమి
దక్షిణంబుగ వ్యాపించి ♦ దక్షిణాబ్ధిఁ
దాఁకు బహుయోజనాయమ♦తను జెలంగు. 282

సీ. చక్రమైనాకాఖ్య♦శైలాంతరంబున యామ్యవిదిక్కున♦యందు నగ్ని
సంవర్తకాఖ్యచే ♦ జలరాశి సలిలంబుఁ ద్రాగును సాగరాం♦తరమునందు
బడబాముఖుం డనఁ ♦ బడునౌర్వుఁ డనునగ్ని యంబుధివాసియై ♦ యలరుచుండు
మున్ను చెప్పినయట్టి♦భూధరద్వాదశకం బుప్పుఁగడలిలోఁ ♦ గలియు నంత

తే. విస్తృతం బొప్పఁ జెలువారు; ♦ వినుము వజ్ర
భయముచేఁ దత్తఱిల్లె ని♦ప్పర్వతమ్ము
లిందుబింబంబు శ్వేత మై ♦ యొసఁగు దాని
యందుఁ గృష్ణశశాంక మ♦ ట్లంక మొలసె. 283

క. తారాపతిపర్వత మా, తారేశుఁడు ప్రభువు గాఁగఁ ♦ దనరున్ గాన్
భూరిసురనేతృభయమున, ఘోరం బగునంక మొందెఁ ♦ గువలయపతియున్. 284

ఉ. భారతవర్ష భేదములు ♦ వావిరి తొమ్మిది చూడఁగా నగున్
ధారణి నిచ్చటన్ మఱియు ♦ ధాత్రిని వేఱొకటన్ గణింపఁగాఁ
గోరినవేఱుసంఖ్యల న♦గుం గ్రమరీతిగ నుత్తరోత్తరం
బారయ వర్ష మెక్కువ, చి♦రాయువు గల్గును భాగ్య మబ్బెడున్. 285

క. ఆయాభాగములకుఁ దగు, నాయాపుణ్యములచేత ♦ నారోగ్యాదుల్
పాయక కల్గును భూతము, లాయాస్థలముల వసించు ♦ ననవరతంబున్. 286

తే. ఇవ్విధంబున విశ్వంబు♦నెల్ల నిద్ది, ధరణి ధరియించి మించి య♦త్యంతనియతి
సంతతిని గాంచి వారల ♦ నరగఁ బ్రోచు, నెల్లవారలఁ గడుశక్తి ♦ యుల్లసిల్ల. 287

ప్లక్షాది ద్వీప వర్ణనము.

మ. ఘన జంబూతరు మూల సంభవ నదీ ♦ కాంతోల్లసద్ద్వీపవ
ర్ణనముల్ వింటివిగా దె ప్లక్ష మనఁగా ♦ రాజిల్లు ద్వీపంబు నిం
కను దక్కంగలద్వీపసంతతుల వి♦ఖ్యాతుల్ యథార్థంబుగా
మన మామోదము నొందఁగా విను మిఁకన్ ♦ మౌనీశ చూడామణీ. 288

క. మును దెల్పితి జంబూద్వీ,పనియతిఁ దద్ద్విగుణ మగును ♦ ప్లక్షద్వీపం
బునఁ దగ విస్తృతిమానం, బనఘా! తద్ద్విగుణ మగును ♦ నాయతి ఘనమై. 289

ఉ. దానిని జుట్టి యంబునిధి ♦ తద్దయు క్షారజలంబుచేతఁ బెం
పూని చెలంగుచుండు నటఁ ♦ బొల్చును దేశము లెన్నియో నదీ
మానిత భూతలంబులుగ ♦ మానిజనావృతిఁ బావనంబులై
వాని మహత్వ మెన్నుటకు ♦ బ్రహ్మకునైనను శక్యమౌనొకో. 290

చ. మనుజులు తత్ర్తిలోకి విగత ♦ మత్సరులై చిరకాలమృత్యువుం
గనుచు జరాభయం బెపుడుఁ ♦ గానక వ్యాధుల పేరుమాత్రమే
వినుచు మనోబలంబు కుల♦వృత్తి సమాదృతి యొప్ప ధర్మచిం
తన చెలువారఁగాఁ గఱవు ♦ తాను తొలంగఁగ నుంద్రు ప్రీతితోన్. 291

చ. విలువకు మీఱి యున్నమణి♦బృందము సానుతటంబులందు రా
జిల నతిపావనంబు లయి ♦ చిత్రతరాయతశృంగసంహతిం
గలిగి సమస్తసత్త్వయుతిఁ ♦ గ్రాలుచు నొప్పెడు భూరిభూధరా
వళు లట నొప్పుచుండు బుధ♦వర్ణితసౌఖ్య నికేతనంబులై. 292

క. వననిధులఁ బోలి నిర్మల, వనములు చెలువార నదులు ♦ పావనములు ర
త్ననికరనిధులై తగు వా,ని నామములఁ జెప్పెదన్ ము♦నీ! విను మింకన్. 293

సీ. ప్లక్షాదికద్వీప♦పంచకమందును సప్తసంఖ్యల వర్ష♦శైలము లొగి
విస్తృతంబులు మఱి ♦ వితతపరీణాహములు ఋజువులు నయి ♦ మొనసి యుండుఁ
బ్రతిదిక్కునందును ♦ వ్యాపించు; ప్లక్ష మన్ ద్వీపమందలియుప♦ద్వీపశైల
ముల నెఱింగించెద ♦ మొదటిది గోమేద,కాచల మది యంబు♦దాయతంబు
తే. అందు గోమేదసంజ్ఞితం ♦ బైనవర్ష, మలరుఁ జంద్రాద్రి రెండవ ♦ దగుచు సర్వ
కాల మోషధిసంయుక్తిఁ ♦ గలిగి యుండు,సర్వసుఖదాయకం బగు♦శైల మదియు.

క. మును పశ్వి దేవతలు సుధఁ, గొనఁగా దేవతలు తమ్ముఁ ♦ గోరగ నాకొం
డను గలయోషధులను జే, కొని రా పాల్కడలి వైవఁ ♦ గోరిక మెఱయన్. 295

క. నారదగిరి మూఁడవ దా, నారయ దుర్గమము నిర్ఝ♦రాదిపరివృతం
బై రంజిల్లు నట్ల మును, నారదగిరి యుగము పుట్టె ♦ నైజస్ఫూర్తిన్. 296

శా. మౌనీ! నాలవ దాను దుందుభి యనన్ ♦ త్యార్థంబు, దేవౌఘ ము
ద్దానన్ వానము జేసి ఛందమ్మృతి సం♦దం గోరి యత్యంత మా
శ్రీనాథున్ మురవైరిఁ గూర్చి తపముం ♦ జేల్వొప్పఁ గావించి య
ద్దానిం బొందిరి సిద్ధశైల మది యా♦ధారంబు వృత్తాళికిన్. 297

క. అసురాంతక మాశాల్మలి, యనమాన విభూతి నలరు ♦ నందు మునివరుల్
వసియింతురు హృదయాబ్ధి, ప్రసమితిఁ బొందంగఁ గోరి ♦ సంతత నెలమిన్. 298

చ. అరుదుగ సోమకం బనెడు ♦ నాఖ్యను బంచమశైల మొప్పె ని
ర్జరు లమృతంబుఁ ద్రావి రట ♦ సంభృతమౌ సుధఁ దల్లిదాస్యముల్
గరుడుఁడు దీర్ప నెంచి తనుఁ ♦ గౌర్యమునన్ సుర లడ్డగింపఁగా
గురుభుజశక్తిఁ బెంపు చెడఁ ♦ గొట్టె వెసం గొనిపోయె నచ్చటన్. 299

క. సుమనోభూధ్రము షష్ఠము, మనులము పర్వతవతంస ♦ మను ఖ్యాతిని గాం
చి మహిని దనరారు మహ, త్త్వము నీకు వినుపింతు మున్ను♦వాసవుఁ డలుకన్.

చ. చెలఁగి హిరణ్యలోచనుఁడు ♦ సిద్ధవరుం డయి స్వర్గలోకముం
గలవిలపాటు నొందఁ గని ♦ కామభుజాబల మొప్పఁ జేయఁగాఁ
గలఁగి రమేశుఁ గానఁ జని ♦ కావవె దీనుని నన్నటంచు ని
ర్మల మగుభక్తి వేఁడఁగ ము♦రత్రిదశారివిరోధి హృష్టుఁడై. 301

క. క్రూరు హిరణ్యాక్షుని బెం, పార వధింపంగఁ బూని ♦ యజ్ఞవరాహా
కారంబుఁ దాల్చి యిగ్గిరి, పై రక్తిని గ్రీడసల్పు ♦ వాని దురాత్మున్. 302

క. ఎదిరించి వానిశౌర్యము, గుదియించి సుపర్వు లెల్లఁ ♦ గోరికఁ జూడం
గ దనుజుఁ బట్టి వధించెను, ద్రిదశారులు చూచి నాల్గు ♦ దెసలకుఁ బాఱన్. 303

మ. గిరి వైభ్రాజము సప్తమం బగును న♦త్కీర్తుల్ దగం గ్రాలు భా
స్కరుఁ డాశైలమునందుఁ బొందె విలస♦త్కాంతివ్రజంబుల్ మహీ
ధరరాట్సప్తకవైభవం బదియె నా ♦ తద్వర్షపంక్తిన్ మనో
హరభంగిం దెలియంగఁ జెప్పెదను మునీం♦ద్రా! ప్రీతి నాలింపుమా. 304

సీ. క్రమ మొప్పఁగా మహీ♦ధ్రములందు గోమేద శాంతభయంబులు♦చంద్రదేవ
తాక మాశిశిరంబు ♦ దనరు నారదముని దై చెలంగుసుఖోద♦యంబు దాంద
భ మగునానందంబు ♦ భర్గుని దాశివ మవ్విధి వృషభుని ♦ దైనక్షేమ
కంబును వైభ్రాజ♦కం బగుధ్రువము నా నీవర్షములయందు ♦ నెల్లసురలు

తే. సాధ్యగంధర్వసిద్ధులు♦చారణులును, వేడ్కఁ గ్రీడించు చుందురు ♦ వెలఁదులనుచ
రులుగ నొగిఁ బాడి యాడని♦ర్మలమనముల, స్వేచ్ఛఁ జిరకాల మచ్చటఁ♦జింతలేక.

క. ఆవర్షసప్తకంబునఁ, బావన పాథఃప్రపూర్ణ ♦ భద్రప్రద మా
శైవలినీసప్తకము మ,హావైభవ మొప్పఁ బాఱు ♦ ననవరతంబున్. 306

సీ. అవ్వాని వర్ణింతు ♦ ననుతప్త, సుఖ, విపాశాఖ్యయుఁ ద్రిదివయు ♦ నవ్విధమునఁ
గ్రమునామధారిణి♦యమృతయు సుకృతయు, ననునేడునదు లివ్వి♦యబ్ధిఁ బొందు
నతివేగగమన మొ♦ప్పార నాశైవలినుల నుండి పెక్కున♦దులు జనించి
బహుతరోదకము లై ♦ వాసవుననుమతి వృష్టియుఁ గురియంగఁ ♦ బెంపునొంది

ఆ. బహుళ భయదభంగ♦వారసంయుక్తిని
వెలసి పాఱుచుండఁ ♦ గలుషహరము
లైన తజ్జలముల ♦ నాదేశముననున్న
జనులు గ్రోలువారు ♦ నంతసమున. 307

క. అందున్న జనపదంబులు, పొందు నదీమాతృకాఖ్యఁ ♦ బూర్ణశుభఫలా
నందములు విగతభయములు, సుందరములు నగుచునుండు♦సుఖవసతులునై. 308

క. వాసిగఁ దద్దేశములు వి,భాసుర తన్నిమ్నగాఖ్య ♦ వహియించును నా
వాసవలోకాదికములఁ, గానునకుం గా వటంచు ♦ ఘనతం బొలుచున్. 309

మ. వివిధాచారము లొప్ప వర్ణనియతిం ♦ బెంపొందనై యాశ్రమా
ర్హవరాచారతతిం జెలంగి మనుజ♦వ్రాతంబు ప్రాక్పుణ్యసం
భవదోస్సారము గల్గి సూనృతరతిన్ ♦ వర్ధిల్లి సత్పుత్త్రపౌ
త్త్రవితానంబులఁ జెన్నుమీఱఁ, గురుతన్ ♦ రాజిల్లు నశ్రాంతమున్. 310

క. దూషించుట కృత్రిమముగ, భాషించుట యప్రియములు ♦ వలుకుట మదిలో
రోషించుట యెఱుఁగక మృదు, భాషణులై యుంద్రు వారు ♦ వైభవయుతులై.

చ. అకలుషచిత్తులై పరఁగు ♦ నాజను లుండెడు దేశజాలమం
దొకతఱియైన నెన్నఁగ యుగోచితమైన యవస్థ గానరా
దు కడుమనోహరంబుగను ♦ దోఁచును గాలము మానవోత్తముల్
సకలవిదుల్ జయాత్ములు ప్ర♦సాదముఖాబ్జులు నొచు నుండ్రొగిన్. 312

ఆ. తివిరి కాలమెల్లఁ♦ద్రేతాయుగంబుతో, సమతఁ గాంచుచుండు, ♦ సౌఖ్యదమయి
ప్లక్షముఖములైన ♦ పావన ద్వీపపం,చకమునందు భక్త♦సంఘ ముండు. 313

చ. జను లట దేశకాలవిధి ♦ సాధిత పంచసహస్రవర్షముల్
మనుదురు శోకహీను లతి♦మాన్యు లరోగులు సుందరాంగులున్

వినుతచరిత్రు లుత్తములు ♦ విశ్రుతకీర్తులు నై బలాఢ్యులై
వినయవివేకధుర్యు లయి ♦ వేడుక నుంద్రు సుఖానుభూతులై. 314

సీ. ప్లక్షంబు మొదలు ద్వీ♦పములు శాకాంతముల్; వీనిలోఁ బ్లక్షంబు ♦ పృథుతరంబు
ధనధాన్యయుతము సం♦తత ఫలౌషధియుతంబును గ్రామ్యవనపశు♦పుంజితంబు
నగుచు నొప్పారెడు ♦ నాద్వీపమధ్యమభాగంబునం దొక ♦ ప్లక్షతరువు
భూరి జంబూనామ ♦ భూరుహసామ్యమై తనరుఁ దన్నామాంకి♦తంబె యగుచు
తే. ప్లక్షనామంబుఁ దాల్చె ద్వీ♦ప మది యిక్షు
సార సింధ్వావృతంబు నై ♦ భూరికీర్తిఁ
బరఁగుఁ బ్లక్షద్రుమం బట ♦ బహుజనార్చి
తంబు భవ్యాశ్రమంబు నై ♦ తనరుచుండు. 315

క. మునివర! ప్లక్షద్వీపం, బును వర్ణించితిని శైల♦ముల నదులను నిం
కను జెప్పఁదగు విశేషము, లను దెల్పితిఁ గాదె మది వి♦లాసము మెఱయన్. 316

శాల్మల ద్వీప చరిత్రము.

ఉ. మూఁడవ దైనశాల్మలము ♦ ముఖ్యము గా వివరింప నర్హమై
చూడఁగ నొప్పి యుత్తమము ♦ సుందరభూమియు నై విశాలతన్
గూడి చెలంగు శాల్మల మ♦గుం దగఁ బేరున నంబురాశియున్
వేడుక ద్వీప మద్ది గన ♦ విస్తృతమై పొలుపొందుచుండెడున్. 317

ఆ. రమ్య మైనయిక్షు♦రసము గాఁ గడలియుఁ, గానఁబడును భూమి♦కంటె ద్విగుణ
మంబురాశి యగుచు ♦ సలరారు భూధర, సప్తకంబు పొలుచు ♦ సాటి లేక. 318

చ. ధరణిధరంబులందు బహు ♦ ధాతువిచిత్రితముల్ మనోజ్ఞసుం
దరపృథురత్నగేహములు, ♦ నద్యుపశైవలినుల్ సురత్నమం
దిరములు పానయోగ్యతర ♦ దివ్యజలాకృతు లొప్పుమీఱఁగాఁ
బరఁగును; శాల్మలీయములఁ ♦ బర్వతనామములన్ వచించెదన్. 319

శా. రాజీవప్రియరశ్మితుల్యరుచి యై ♦ రమ్యోరుధాతుచ్ఛటా
భ్రాజచ్ఛృంగ సమూహమై గురుశిలా ♦ వారోచ్ఛ్రితస్వాంగ మై
దాఁ జూపట్టుచు దివ్య మౌకుముద మన్ ♦ ధాత్రీధరం బొప్పెడున్
రాజై పర్వతరాజికిన్ మొదటి దై ♦ ప్రఖ్యాతిఁ జెన్నారుచున్. 320

క. హరితాశ్మ లసచ్ఛృంగో, త్కరములు దివ మావరించి ♦ తగు రెండవ దై
ధరణీధర ముత్తమ మనఁ, బరఁగుచు మునికోటికెల్ల ♦ వాసార్హము నై. 321

క. కనుఁగొన జాత్యంజనమయ, కనదుద్యచ్ఛృంగవితతిఁ ♦ గడు నున్నతి మే
దిని నొప్పు వలాహక మనఁ, దనరిన గిరి యొండు సకల ♦ ధాతువులొప్పన్. 322

సీ. సకలౌషధులును వి♦శల్యకరణి మృతసంజీవినియుఁ గ్రాలు ♦ సర్వకాల
మేశైలమున ద్రోణ ♦ మాశైలమే యగు నదియె చతుర్థమై ♦ యలరుచుండుఁ
గంకమన్ విఖ్యాతిఁ ♦ గాంచిన పర్వత మైదవదగును ని♦త్యకుసుమఫల
వితతులతోఁగూడి ♦ వృతవీరుద్యుతమై చెలంగును ; మఱి ♦ యాఱవదగు
తే. నద్రి మహిషాఖ్యచేఁ దగు ♦ నంబుదోపమంబునై వారిజం బగు ♦ మహిషనామ
వహ్ని యాపర్వతంబున ♦ వసతిఁగాంచు, నెనఁగుచుండుఁగకుద్మంత ♦ మేడవ దయి·

చ. సురుచిరరత్నసంతతులు ♦ శోభిలు నాగిరియందుఁ గావునన్
హరిహయుఁ డమ్మహీధరము ♦ నందె సహస్రవిలోచనంబులం
బరఁగఁగఁజేసి సంతత ము♦పాయము మీఱఁగఁ గాంచుచుండు నీ
సరణిని శైలసప్తకము ♦ శాల్మలమందుఁ జెలంగు రమ్యమై. 324

క. ఈపర్వత పరిసరముల, నేపారెడువర్షవితతి ♦ నెఱిఁగింతు నిఁకన్
భూపాల మకుటవిలస, చ్ఛ్రీపాదాంభోజ! మాని♦శేఖర! తమితోన్. 325

సీ. కుముదాఖ్య భూమిధ♦రమునకు శ్వేత ముత్తమ శిఖరికి లోహి♦తంబు వర్ష
మవల జీమూతాహ్వ♦యంబు వలాహకగిరికి ద్రోణమునకు ♦ హారితవర్ష
మల్లె కంకమునకు ♦ నయ్యె వైద్యుతమును మానసవర్షంబు ♦ మహిషగిరికి
సుప్రదవర్షంబు ♦ చువ్వె కకుద్మంతమున కిట్టు లేడుని♦మ్ముగఁ జెలంగు
తే. శైవలిను లగు జ్యోతిస్సు, ♦ శాంతి, తుష్ట
చంద్రయును, శుక్రయును, విమో♦చని, నివృత్తి
యనఁగఁ దగు నివ్వి పూర్వోక్త ♦ మైన వర్ష
వితతిఁ బుట్టుచుఁ బాఱుచు ♦ వెలయుఁ జుమ్మి. 326

ఉ. ఈనదులందుఁ బుట్టి జగ♦మెల్లను దామె యెసంగి పాఱుచున్
మానవ దేవ సిద్ధ ముఖ ♦ మండలికిన్ సుఖతృప్తిఁ జేయుచున్
గానఁగ నా సహస్రములు ♦ గానదు లానదులన్ నుతింపఁగా
నేనరుఁడేని దేవవిభుఁ ♦ డేని ఫణీశ్వరుఁడేని శక్తుఁడే. 327

ఉ. ఈ విధి శాల్మలంబు తెఱఁ ♦ గెల్ల వచించితి శాల్మలాహ్వయం
బా విటపీంద్ర మొక్కటి త♦దంతర సీమఁ జెలంగు దానిచే
నీవసుధాతలంబునకు ♦ నీయభిధానము వచ్చె మాని చం

ద్రా! విను ద్వీప మియ్యది సు॥రాంబుధి నావృత మై చెలంగెడున్. 328

తే. వి స్తృతిని శాల్మలాహ్వయ ॥ ద్వీప మెసఁగు
దాని కు త్తరభాగ సం॥స్థములు దివ్య
తరములును నైన ద్వీపసం॥తతులఁ బ్రజల
నెఱుఁగఁ జెప్పెద ధర్మజ్ఞ ॥ యెలమి మిగుల. 329

క. విని నంత వినిన దానిని, మనమున గ్రహియించి నంత ॥ మది నెఱిఁగిన దా
నిని జెప్పం జాలిన దె, ల్లను వినిపించెదను మునికు॥లప్రాగ్రసరా. 330

—కుశద్వీప వర్ణనము.—

క. క్షితి నొప్పుఁ గుశద్వీపము, చతుర్థముగఁ గల్లుకడలి ॥ నర్వత్ర పరీ
వృత మై తగ శాల్మల వి, స్తృతికిఁ ద్విగుణితమునౌ ధ॥రిత్రిఁ బెడఁగై. 331

క. వినుతింపఁ దగిన భూమీ, ధ్రనికర మాద్వీపమందుఁ ॥ దనరారెడు నా
ఘున గిరి స ప్తక మతి పా, వన మయి పుణ్యదము నగుచు ॥ వాసిం గాంచున్.

సీ. ప్రథమాద్రి విద్రుమా॥శ్రయము ద్వితీయంబు హేమపర్వత మన ॥ నెసఁగుచుండు
ద్యుతిమంత మను నట్టి ॥ క్షితిధరము తృతీయ మట్లు నాలవ దగు ॥ నద్రిపుష్ప
వంతంబు పంచమ ॥ పర్వతంబు కుశేశయంబు షష్ఠము మగు ॥ హరి గిరీంద్ర
మవల మందర మను ॥ నద్రి స ప్తమ మయ్యె నందలి పాథస్సు ॥ మందసంజ్ఞ

తే. నలరుఁ దానిని ధరియించు ॥ టద్రి మంద
రాఖ్యఁ బొందును; దత్పర్వ॥తాంతరమునఁ
బరఁగు విష్కంభ మది ప్రవి॥భాగమునకు
ద్విగుణ మై పొల్చు వర్షముల్ ॥ వినఁ దగు నిఁక. 333

సీ. వరున నుద్భిద మను॥వర్షంబు, వేణుమండలరథకారాఖ్య॥ములు లవణము
ధృతిమత్ప్రభాకర ॥ దివ్యవర్షంబులు కపిలవర్షమ్ము నీ ॥ కరణి నేడు
వర్షముల్ తనరు దే॥వతలు గంధర్వులు ప్రభువులై యొప్పారు ॥ ప్రజలు స్వేచ్ఛ
విహరించుచుందురు ॥ వేడుకతో నందు దస్యువుల్ మ్లేచ్ఛసం॥తతులు లేవు

ఆ. గౌరవర్ణు లగుచుఁ ॥ గ్రమముగ మృతినొందు, వారు మనుజులెల్ల ॥ ఘోరపాప
హతులు గా రకాల॥హతులుగా రతిదుఃఖ, మొందకయె చెలంగు ॥ చుందు రచట.

ఆ. చెలఁగుధూతపాప॥శివ,పవి త్రియను నం,తతియు,విద్యుదాఖ్య॥దంభ,మహియు
ననఁగ నేడునదులు ॥ వినుత జలంబులు, వాని నుండి కలుగు ॥ వేనవేలు. 335

చ. హరిహయునాజ్ఞఁ బూని కడు ॥ పార జలంబుల నాని మబ్బు లా

సురవడి వర్షముం గురియ ♦ సుశ్భప మౌజలపూరయుక్తి సుం
దరగమనంబుతో నదు ల♦నారత మేఁగును గంధి లోనికిం
గర మరుదై చెలంగు నవి ♦ కాంచినవారిమనస్సు లెంతయున్. 336

చ. ఘృతజలరాశి యాపృథివి ♦ నెల్లను జుట్టి సుదుర్గమంబుగా
నతిశయభూతిచేఁ దనరు ♦ నయ్యది విస్తృతి ద్వీపసామ్యమై
వితతచిరత్నరత్నమయి ♦ వెల్గును ద్వీపచరిత్ర మిద్ది ని
శ్చితము మహర్షిజాలముల♦చే నిఁకఁ జెప్పెదఁ గ్రౌంచవిస్తృతిన్. 337

క్రౌంచ ద్వీప వర్ణనము.

క. వితత కుశద్వీపము వి, స్తృతికంటెన్ ద్విగుణితముగ ♦ సిద్ధం బగు నీ
క్షితిఁ గ్రౌంచద్వీపము దా, ఘృతసింధువు నావరించి ♦ కీర్తిం గాంచున్. 338

సీ. ప్రథమాద్రి క్రౌంచంబు ♦ వామనకాద్రి యవ్వల నంధకార మ♦వ్వలఁ జెలంగు
నద్రి దివావృతం ♦ బాదట ద్వివిద మంతటఁ బుండరీక మ♦ద్దాని కవల
దుందుభిస్వనగిరి ♦ తోఁచు నీవరుసఁగ రత్నమయమహీధ♦రంబు లేడు
బహురమ్య మృదుపుష్ప♦ఫలభరితంబులు బహువిధతరులతా ♦ భాసురములు
తే. మహిత దేశాలి కుశల వా♦మన మనోను, గోష్ణ పీవర,నామంబు ♦ లొప్పు నంధ
కారము నిదేశములును నీ♦క్రమముతోన,దుందుభిస్వనమనఁగీర్తి♦నొందుచుండు.

చ. జను లట గౌర దేహరుచి♦శాలురు సిద్ధులు చారణాశ్వ లా
జనపదరాజిఁ గాపురము ♦ నల్పుచు నుందురు; సప్తనిమ్నగల్
గనఁబడుచుండు నవ్వి శుచి ♦ కాండముతోఁ బులినాళితోఁ జెలం
గును సుర సిద్ధ సాధ్యులును ♦ గోరుదు రాసలిలంబుఁ బ్రీతితోన. 340

తే. నరగ గౌరి, కుముద్వతి ♦ సంధ్య, రాత్రి
యును, మనోజవయును, ఖ్యాతి♦యును మనోజ్ఞ
మైన యాపుండరీకయు ♦ ననఁగఁ బరఁగుఁ
గ్రౌంచ మండలి నదు లేడు ♦ మించు ఖ్యాతి. 341

శా. వానిం బుట్టి మనోజ్ఞభూరిరుచిరాం♦భఃపూరసంపూర్ణలై
నానాశైవలినుల్ నిరంతరముని ♦ స్నానార్హలై యున్నత
ధ్వానాభీల తరంగ సంహతులచే ♦ దైవారుచున్ నిర్మల
జ్ఞానం బీయఁగఁ జాలి పొల్చును నహ♦స్రంబుల్ పవిత్రక్షితిన్. 342

క. క్రౌంచద్వీపము దధి నలి, లాంచ తస్స్వసమాన విస్తృ♦తాఖ్యావృత మై

మించు వనమానభూతిఁ బ్రపంచమునకుఁ దిలక మగుచు ♦ బహుజనయుతమై.

⟶ శాక ద్వీప వర్ణనము. ⟵

సీ. ప్లక్షాదులైన ద్వీ♦పంబులయందు నిసర్గంబు పరునఁగ ♦ స్తవముసేయ
శక్యంబుగా దెట్టి♦జనులకు దివ్యవర్ష శతములకునైన ♦ నగ్గవిలయ
మును నివ్వి విన్నంత ♦ మనుకొని చెప్పితి నింక శాకద్వీప ♦ మెఱుకపఱుతు
విస్తరంబుగ దాని♦వినుఁ డింకఁ గ్రౌంచ ద్వీపవిస్తృతికంటె ♦ ద్విగుణమైన
ఆ. విస్తరంబు గల్గి ♦ పృథుదధిసింధువు, దాని చుట్టుముట్టి ♦ తనరు నందు
జనపదంబు లెల్లఁ ♦ గన విచిత్రములుగఁ, దోఁచుచుండు భాగ్య♦వీచికలను. 344

చ. నరు లటఁ బుణ్యకర్మము ల♦నారతముం దమిఁ జేయుచుండుటన్
విరహిత పాపులై నెగడి ♦ విస్తృతమై తగునాయు వొంది తా
మరహితులై జరాభయము ♦ మాని మనోవ్యథలన్ జయించి సా
దర మృదుభాషులై వెలసి ♦ తద్దయు మింతురు భక్తవర్యులై. 345

ఉ. కొండలపిం డటన్ నయన ♦ గోచరమై తగుఁ బొల్లినన్మణీ
కాండవిభూషితం బయి ని♦కామసుమోజ్జ్వలవృక్షహారియై
గండశిలావిశాలతర♦కందరసీమల మించి యంతటన్
దండి మెకంబులం గలిగి ♦ నైజమహోన్నతి మించి వేడుకన్. 346

క. సురమునిగంధర్వమనో,హరమై ప్రాగాయతంబు ♦ నై మేరువు నాఁ
బరఁగుచు నుదయం బనఁగా, నగనామము నొప్పుశిఖరి♦ప్రథమం బయ్యెన్. 347

క. జలదంబు లందుఁ బుట్టును, సలిలములను నరుల కీయ ♦ నంతత మామే
రులలితభాగంబునఁ దా, నులరుచు జనియించు మించు ♦ నాకాశమునన్. 348

మ. జలధారం బను శైలమొండు వెలయున్ ♦ జంభారి నిత్యంబు ని
ర్మలనీరంబు గ్రహింప నాజ్ఞ యిడఁ బ♦ర్జన్యుండు వర్షర్తు విం
పొలయన్ దా జలధారపర్వతముపైఁ ♦ బొల్పొప్పఁగా వ్రాలి శీ
తలవారిం గొని వర్షముం గురియు న♦త్యంతధ్వనిం జేయుచున్. 349

ఉ. కోమలమైన రైవతక♦గోత్రము దాని కుదగ్దిశన్ మహో
ద్దామము నై చెలంగు మును ♦ ధాతయు రేవతి నాఁగ నొప్పు తా
రామణి నాకసంబునను ♦ రాజిలఁ జేసెఁ దదాఖ్యచేతనే
యీమహితాద్రి యొప్పగను ♦ నీగిరి కుత్తరభాగమందునన్. 350

సీ. శ్యామశైలం బొప్పు ♦ జను లీగిరిస్థలి వసియింపఁగా శ్యామ ♦ వర్ణులైరి

యస్తాద్రి రాజతం ♦ బై యొప్పు నామీఁద నాంబికేయాద్రి చె♦ల్వారుచుండుఁ
గేసరయుత మైన ♦ కేసరి యనుగిరి యామీఁదనుండు స♦య్యద్రియందు
సంతతసమ్మోద ♦ సాంద్రమనస్కుఁడై పరివారయుక్తుఁడై ♦ ప్రాభవమున

తే. శ్వసనదేవుండు చెలఁగు; దే♦శసమితి విను
జలద, సుకుమార, కౌమార♦ములు మణీవ
కమును, గుసుమోత్తరాహ్వయ♦కమును మోద
కము, మహాద్రుమ మన నివ్వి♦ధమునఁ జెలఁగు. 351

క. వెడలుపు గొంచెముగాఁ దగుఁ
బొడుగు ఘనం బగుచుఁ జూడఁ ♦ బొలుపారెడు న
వ్వుడమియుఁ గడు సత్ఫలముల
నిడఁజాలి యొసంగుచుండు ♦ నెంతయు ఘన మై. 352

తే. కేతువృక్షంబు పొలుచు వి♦ఖ్యాతశాక
నామధేయంబుచేత నా ♦ భూమి జనప
దంబులెల్లను నాల్గు వ♦ర్ణంబు లైన
మనుజులను గూడియుండు ని♦ర్మలము లగుచు. 353

వ. సుకుమారియు, గుమారియు, నళినియు, వేణుకయు, నిక్షువు, వేణుకయు, గభ
స్తియు నను నేడునదులు పుణ్యసలిలాకరంబు లై యుండు. శీతలజలంబులు
గలిగి పుణ్యప్రదంబు లగుచు నలరు నదీసహస్రంబులందుఁ బ్రవహించు వాస
వుండు వర్షింప ననేకస్థలంబుల నుద్భవిల్లి నదు లిల్లు పాఱుచుండు. వాని నామ
ధేయ సంఖ్యాకీర్తనం బశక్యంబు. అవియెల్లఁ బుణ్యనదు లని పరిగణితంబు లగు
చుండు. ఆదేశంబులు నదీజనపదంబు లనంబడు. అం దున్నవా రాదివ్యపుణ్య
సలిలంబులం గ్రోలుచుండు రోమునివర్యా! యీద్వీపంబు చక్రాకారంబుగాఁ
గనఁబడుచుండు. 354

సీ. చారునదీజలా♦చ్ఛాదితంబయి, సర్వ ధాతు చిత్రములు జీ♦మూతనిభము
లమలమణీవిద్రు♦మాంచితసానువుల్ ఘనములు నగులన♦గ్రావములను
నగరవరంబుల ♦ నానావిధస్ఫీత జనపదంబులఁ బుష్ప♦సాంద్రరసఫ
లంబులఁ దగిన వృ♦క్షంబులఁ దనరారి ధనధాన్యయుతము నై ♦ మునిగణావృ

తే. తంబు నై శాక మనుద్వీప ♦ మంబురాశి
పరివృతం బయి యలరారుఁ ♦ బరఁగుఁ గవలి

క్షీరసింధు వసంగ వి♦ స్తృతిని ద్వీప
సన్నిభం బయి చూపట్టు ♦ సన్నుతమయి. 355

చ. జనపదముల్ పవిత్రములు ♦ క్ష్మాధరశైవలినుల్ మనోజ్ఞముల్
గనుఁగొన నాశ్రమోచితము♦గా మఱి వర్ణహితంబుగా మునీం
ద్రనికర సంస్కృతం బయిన ♦ ధర్మ మొకింతయుఁ దప్ప దాస్థలం
బునఁ దమ ధర్మసంగతినిఁ ♦ బొల్చుట సౌఖ్యముఁ గంద్రు వెండియున్. 356

చ. మనుజులయందు లోభమును ♦ మాయయు నల్గి యసూయయుం బరే
శుని దగునాజ్ఞ మీఱుటయు ♦ నూనృతసంగతి పీడియుంటయున్
గనఁబడ దొక్కకాలమునఁ ♦ గాని యదంతయుఁ గాలనైజ మో
మునివర ! నన్నుఁ గైకొనెడు ♦ భూపతిలేఁడు సుమా, ధ్రువంబుగన్. 357

ఉ. దండన కర్హుఁ డై పరఁగి ♦ దంభము గల్గు మనుష్యకీటమున్
దండననేయఁ బూను వసు♦ధాపతియున్ బరికింపఁ దన్మహీ
మండలమందు లేఁడు బహు♦మానపురస్సర మొప్ప ధర్మ మొ
క్కండును మాని యుండఁ డటు ♦ గానఁ బరస్పరరక్ష యొప్పెడున్. 358

తే. ఇంతమాత్రమె చెప్పంగ ♦ నీవు వినఁగఁ, దగిన; దాద్వీపవరచరి♦తంబునందు
నున్నవారి చరిత్ర మి♦ట్లొప్పు నింకఁ, బుష్కరద్వీపచారిత్ర♦మును దెలిపెద.

పుష్కరద్వీప వర్ణనము.

చ. వెలుపల క్షీరవారినిధి ♦ విశ్రుతపుష్కరసంవృతంబు ను
జ్జ్వలతర మొంచుఁ బొల్పెనఁగు ♦ శాకమహీద్విగుణాయతావనీ
తలమునఁ బుష్కరం బలరుఁ ♦ దథ్యముగా నట నొక్కభూధరం
బలరు మణీమయంబు లగు ♦ నట్టిశిలాతతిఁ జెన్నుమీఱుచున్. 360

మ. క్షితిపూర్వార్ధమునం ధరార్యవరముం ♦ జిత్రస్ఫురచ్ఛృంగసం
హతి నొప్పారుచుఁ జిత్రసాను వను వి♦ఖ్యాతిం దగున్ నిర్మలా
కృతి నై యుచ్ఛ్రితం జెలంగి విమల ♦ క్షీరాంబుధిచ్ఛాయకుం
బ్రతి నై యుండును దానిసాటి వచియిం♦పం జాల మేశైలమున్.. 361

వ. అది మండలసహస్రవిస్తీర్ణం బయి పంచవింశతి మండలాయామంబు గలిగి భూత
లంబునుండి చతుస్త్రింశత్సహస్రమండలంబు లూర్ధ్వభాగంబునకుం బెరిగి
యుండు. పుష్కరద్వీపార్ధభాగంబున మానసోత్తరపర్వతం బొక్కండు వెలయు
చుండు. అది ద్వీపవేలాసమీపంబున నవచంద్రప్రభాభాసురంబుగాఁ గన్పట్టు.

సహస్రయోజనంబులెత్తు నంతియు విస్తారంబును గలిగియుండు. అద్ది ద్వీపోత్తరా ర్ధంబునఁ బ్రకాశించుచుండు. వెండియు నాద్వీపంబునందు. 362

ఉ. ప్రాదిశికి భయంపడని ♦ యద్రివరం బచటం జెలంగి యా
మేదిని భాగయుగ్మముగ ♦ మేకొనఁ జేయును ద్వీప మద్దిను
స్వాదుజలాబ్ధిసంవృతము ♦ భవ్యము నై తనగాగు నబ్ధి యా
మేదినితో సమానమయి ♦ మించును విస్తృతి నెన్ని చూచినన్. 363

చ. జనపదయుగ్మ మామహిత ♦ శైలము చుట్టును బొల్చియుండు స
జ్జనపరికీర్ణ మై విపుల ♦ సౌఖ్యకరం బయి పుణ్యరాశి యై
కనదురురత్నగేహ మయి ♦ కాంచననిర్మితహర్మ్యవం క్తి యై
వినుతికి నెక్కి స్వర్గమును ♦ వేడుకమీఱఁ దిరస్కరించుచున్. 364

సీ. అందు మహీవంశ ♦ మనువర్ష మయ్యద్రి చుట్టును వెలుపల ♦ శోభిలుఁ దగ
దాని యభ్యంతర ♦ స్థలముల ధాతకీఖండమ్ము వెలయు న♦ఖండవిభవ
మొప్పుచుండఁగ నట్టి ♦ యుర్విని దశ సహస్రాబ్దముల్ జీవింతు ♦ రార్యవరులు
సుఖసమృద్ధియు రోగ ♦ శూన్యతయుం దగ మానస సిద్ధుల ♦ నూని తుల్య
తే. రూపవయసులచే జనుల్ ♦ రూఢి కెక్కు
చుందు రాదేశయుగ్మంబు ♦ నందు మఱియు
నుత్తమాధమభేదంబు ♦ లొప్పి యుండ
వెల్లరు సురూపశీలత ♦ నుల్లసిలుట. 365

ఉ. చోరులు గానరా రట న♦సూయయు నీర్ష్యయు దంభముం మనో
భీరుత నిగ్రహంబు మది ♦ వెల్వలఁ బోవుట గానరావు స్వే
చ్ఛాపరతి రయొప్ప నెల్లరకు ♦ సంతసముం బొలుపారుచుండు దై
త్యారి పదాబ్జభక్తి మను♦జావలి కెల్లను నైజ మై తగున్. 366

తే. ఆశ్రమంబులు వర్ణంబు ♦ లచట లేవు, పాశుపాల్యంబు వ్యాపార♦పథము లేదు
వేదమును దండనీతియుఁ ♦ బేరు లేదు, శిల్ప శాస్త్రావళులును లేవు ♦ సిద్ధ మచట.

సీ. వర్షంబు లేదు శై♦వలినులు గనరావు శీతోష్ణభేద మా♦సీమ లేదు
శైలవిచ్యుతవారి ♦ సలిలంబు లం దుండు నుత్తరకురుభూమి ♦ లొప్పు నవల
వార్ధికయ్యమునఁ గల్గు ♦ భయ మట లేకుండు సర్వదా సుఖులయి ♦ జనులు పొలుచు
వార లాధాతకీ ♦ వర్షంబునం దిట్లు సర్వధర్మంబులు ♦ జనుల కలరు

ఆ. నానుపూర్వికముగ ♦ నంతయు వర్ణించి, నాఁడఁ బుష్కరంబు ♦ నాఁ జెలంగు

ద్వీపమహిమ యిదియె ♦ ద్వీపాంతరము లింక, నెన్ని రూా చెలంగు♦నీమహిఁ గడు.

మ. ఉదధి ద్వీపములెల్లఁ గూడుకొనియే ♦ యుండుర్ ; మహాద్వీప మా
నుదధిప్రావృత ! మబ్ధి తన్మితముగా ♦ నొప్పుర్; బహిర్భాగమం
దుదరం బందును ద్వీపవం క్తికి సము♦ద్రోదంబులే చుట్టునుర్
బొదలుర్ జూడఁగఁ జోద్య మీాకరణి నిం♦పుల్ గుల్కు ద్వీపోదధుల్. 369

తే. నీటియుద్రేకమువలన ♦ నెగడియుంట, నవ్వి సాముద్రసంజ్ఞల♦నందు నాల్గు
విధములుగ నిరువదిసంఖ్య♦వెలయు ప్రజలు, ద్వీపముల నుంట వర్షమర్♦పేరుగలిగె.

వ. ఋషధాతువు రమణార్థంబునందు వర్తించు. వృషధాతువు శక్తిప్రబంధన పరం
బు. రతిప్రబంధనసిద్ధి నిచ్చుట వర్ష మనంబడు. 371

మ. సితపక్షంబునఁ జంద్రవృద్ధి యగుటర్ ♦ సింధూదకంబుల్ చెలం
గి తటప్రాంతము మీాఱి పొల్పెనఁగ నొఁ ♦ గృష్ణాఖ్యపక్షంబునం
దతికార్శ్యంబును జంద్రుఁ డొందుటయు న ♦ ట్లంభోధి నీరంబు క్షీ
ణత నొందుర్ మఱి వృద్ధినొందియును దా ♦ నైజస్థితిర్ జూడ నొ. 372

క. తనతటము దాఁటి పోవదు, ఘన మయ్యును, క్షయము నొంది ♦ గదులాఘవముం
గన దొక్కింతగ గురులఘు, తను జూపుచు నుండుఁ గంధి ♦ దైవవశమునర్. 373

తే. తగు నుఖస్థాగ్నిసంయోగ♦తను జెలంగు
క్షయము నొందునుగద మహా♦జలధి జలము
వృద్ధిలయములు నొకరీతి♦ వెలయుచుండుఁ
గారణము శీతకిరణుండు ♦ గాఁ దనరుట. 374

చ. వనజవిరోధి వృద్ధిఁ గన ♦ వారిధి వృద్ధియగుర్ హిమాంశుఁ డొ
య్యన గతరశ్మి యైనతఱి ♦ నంబుధి క్షీణతఁ గాంచుచుండు నీ
వన నిధి యైదునూఱు లట ♦ పైఁ బదియంగుళముల్ క్షయించు వృ
ద్ధిని నిటు గాంచుఁ బర్వములఁ ♦ దెల్లముగాఁగ నెఱుంగు మివ్విధిర్. 375

తే. ద్వివిధ జలములఁ గూడుట ♦ ద్వీపసంజ్ఞ
తనరు నంతట నుదకావృ♦తంబు నగుచు
నొప్పు ; నుదకాయనం బౌట ♦ నుదధి యంద్రు
పర్వతోన్నత గిరి యనఁ ♦ బరఁగు చుండు. 376

సీ. పర్వముల్ గల్గుటఁ ♦ బర్వతాహ్వయ మయ్యెఁ బ్లక్షఖండంబునఁ ♦ బర్వతంబు
గోమేద మనుపేరఁ ♦ గొమరారు శాల్మలమందు శాల్మలి చెలు♦వారుచుండుఁ

గుశభూమి నలరారుఁ • గొండ, కుశస్తంబ మనఁ గ్రౌంచమునఁ గ్రౌంచ•మనెడుశిఖరి
శాక మర్కశైలంబు • శాకఖండంబునఁ బుష్కరంబున నొక్క • భూధరంబు
తే. పరఁగు న్యగ్రోధ మనుపేరఁ•బార్వతీశుఁ, డంబుజాననుఁ డింద్రుఁ డ•య్యద్రినుండు
రఖిల సిద్ధులు చారణు • లశ్వి ముఖులు, ప్రీతియే పార నక్కొండ • వెలయుచుంద్రు.
క. అందు సురసిద్ధచారణ, వందితపాదాబ్జుఁ డైన • పంకజనాభుం
డుం దమి నివసించును. ముని,బృందములుం గొలుచుచుండఁ • బ్రియమలరారన్.
క. సురుచిరమణులును జంబూ, తరురాజద్ద్వీపమందు • దానికిఁ బైనిం
బరఁగెడు షడ్ద్వీపంబులఁ, గర మరుదుగఁ జిక్కుచుండు • గనులందుఁగడున్. 379
ఉ. అంతట ద్వీపసప్తకము • నందు దమంబును సత్యవాద మె
క్కింత కొఱంతగాని బల • మెంతయు భాగ్యము నాయువుఁ మృదు
స్వాంతముఁ జారు శీలముఁ (బ్ర)•జాతతి యందుఁ గనంబడుం గడుం
వింతగ దేహమాన మతి•విస్తృత మై కనుపట్టు వారికిం. 380
తే. పుష్కరం బందు సంపదఁ • బొలుచు దేశ
యుగళ మం దున్న ప్రజలెల్ల • నొగిఁ దలఁపఁగ
బ్రహ్మవిజ్ఞాన సంపత్తి • వఱలి పండి
తేంద్రు లై భక్తి నిరతు లై • మెసఁగువారు. 381
సీ. దండంబు జేఁబూని • ధాతయుఁ ద్రిభువనేశ్వరుఁడు విష్ణువు లయి • భాసమానుఁ
డైనయీశ్వరుఁ డందు • నందఱఁ బాలించు నప్రయత్నముగనె • యచటివారి
కెల్లప్పుడును భక్తి • యుల్లసిల్లుఁ దనంత షడ్రస మయి వీర్య • సత్త్వద మగు
భోజనం బద్దాని • భుజియింత్రు మానవుల్ స్వాదూదక మ్మగు • జలధి యెల్ల
ఆ. భాగ మావరించి • పరమతోష మొనంగుచుండు దేశ యుగము•నందు సౌఖ్య
కరముగాని భూమి•కాంచనమయ మయి, యొక్క ప్రస్తరముగ • నొప్పుచుండు.
క. గిరివరమొం డాభూస్థలి, సురుచిరమణికాంతిఁ జాల • శోభిలు నొకకొం
తరహితకాంతిక మగు నీ, కరణిం దనరారుచుండు • ఘనరూపమునన్. 383
క. లోకాలోకాచల మన, శ్రీకర మయి పొలుచుచుండుఁ • జెల్వొప్ప మునీ !
లోకంబు నంగతిం గను, నాకరణి నలోక మగుచు • నగ్గిరి యుండున్. 384
సీ. దానియుచ్ఛ్రితి యెప్పుఁ•దశ సహస్రంబులౌ యోజనములు పొడు•గొప్పు నన్ని
యోజనంబులుగాఁగ • నుర్వి నయ్యది కామగమనమై వెలయును•గాంత మగుచు
నాభాగమే యొప్పు • నాలోక మనఁ గన లౌకికం బగు నిరా•లోక మనఁగ

లోకార్ధమున నుండు ♦ లోకంబు లన్నియు నుత్తరార్ధమునందు ♦ నుండ వివ్వ

తే. యద్ది వెలుపల నాలోక ♦ మావరించి
యుండు సలిలంబు లెల్ల నా ♦ యుర్విభాగ
మంతటను బొల్చియుండు న ♦ ట్లాజగంబు
నావరించుచు బ్రహ్మాండ ♦ మలరుచుండు. 385

క. జగములు నేడును నాయం, డగతమ్ములు ద్వీపవితతి ♦ నానా దేశా
వగతియు మేదిని యావిధ, ముగ నుండును మౌనివర్య ♦ బుధనుతచర్యా. 386

సీ. భూర్భువ స్స్వర్లోక♦ములు మహాజనతపస్సత్యలోకంబులు ♦ జనుల కెఱుగఁ
దగినవి యాపైని ♦ దనరు భాగ మెఱుంగఁ దరముగాదు; ప్రతీచి♦నరయఁ జంద్రుఁ
డెట్లొప్పుఁ గుంభస్థుఁ ♦ డెసఁగు శుక్లాది నట్లొప్పు బ్రహ్మాండమో ♦ యోగివర్య!
యండకోటు లవి స♦హస్రముల్ గాఁగ నవ్యక్తరూపుఁడె హేతు♦వై చెలంగఁ

ఆ. మైనిఁ గ్రిందలోనఁ ♦ బరఁగుచునుండును, ధారణాఖ్యశక్తి ♦ దనరుచుండు
సర్వమునకుఁ గాన ♦ సర్వలోకంబు లొం, డొండఁ దాల్చియుండు ♦ నొక్కరీతి.

క. ఒకదాని నొకటి గాల్చుచు, నొకదానని యొకటి గల్గుచుండు వరుస నీ
సకల జగంబుల నంబుధి, యొకవిధమున నావరించి ♦ యొప్పుచు నుండున్. 388

క. వననిధిచేతన్ ధృతమై, యనఘా! ఘన మౌప్రపంచ ♦ మట్లె నిలిచియుం
డును ఘనవాతము వెలుపలఁ, గనుపట్టును దిర్యగూర్ధ్వ♦గతులు మెఱయఁగన్.

చ. అనిలుఁడు స్వీయ తేజమున ♦ నన్నిజగంబులఁ బట్టి యుండ నా
తనివరశక్తి నెవ్వ యెట ♦ దవ్వుల నెవ్విధి నుండునట్లుగాఁ
గనఁబడుచుండు నియ్యది య♦ఖండ చిదాకృతి నొప్పుచున్న యీ
శుని ఘన శక్తియే యని త్రి♦శుద్ధిగ నమ్ముము చిత్తసీమలోన్. 390

తే. మఱి యయోగుడనిభమయి ♦ మండలాకృ
తిగఁ జెలంగును నండంబు ♦ తీవ్ర పవన
ధృత మయి సమస్తమును బ్రవ♦ర్తిల్లుచుండు
నాపవనము గఁ గన ధృతం ♦ బై తనర్చు. 391

క. భూతాదియు నాకాశము, నాతత శక్తిన్ ధరించు ♦ నద్దాని మహా
ఖ్యాతము తత్త్వము దాలుచు, నాతత్త్వము నయ్యనంతుఁ ♦ డలరి ధరించున్.

క. అతఁడే యవ్యక్తాహ్వయుఁ, డతులితసత్త్వం డనాది ♦ యపరివ్యక్తుం
డతఁడు దశధావిభక్తుం, డఖిలయ విభవుండు నగుచు ♦ నలరారుఁ గడున్. 393

సీ. అకృతాత్ముఁ డనిధనుం డవ్యక్తుఁ డనఘుఁ డామయరహితుండు హతపరుండు
వ్యవహార వర్జితుండు విబుధావిజ్ఞేయుఁడును దమోరూపకుండును మహాత్ముఁ
డొక్కదేశము లేక యొక్కకాలము లేక యావరణము లేక భావగమ్యుఁ
డయితవస్తును దాఁటి యాకాశమును దాఁటి భాసమానుండయి భాసురుండు
తే. గాక మర్యాదయందుఁ దగ గణన సేయఁ
జాల రెవ్వరుఁ గై మోడ్చు లీల మెఱసి
విబుధులకు నాయతన మయి విబుధనికర
మున కవిజ్ఞేయుఁ డై యొప్పు ఘనుని నజుని. 394
ఆ. తత్పదార్థమునకు స్థానభూతుం డని, శ్రుతి వచించు నెవని శుభచరితుని
దేవదేవు నభవు దివిజ నమస్కృతు, నెఱుఁగవలయు సుజన హితుని మహితు.
క. ఆతని మర్యాదలుగా, నాతారేశార్కజగము లన్నియు ననుచున్
బ్రీతి వినుతించు మౌని, వ్రాతంబులు సంశయంబు వదలి మునివరా! 396
సీ. ఏ డధోలోకంబు లే డూర్ధ్వలోకముల్ సప్తవాతంబు లా జగదధీశు
సదనంబు లగుచు రసాతలంబాదిగా స్వర్గంబు వఱకున్న సకలజగము
లందు నాతనిగతి యగుఁ బంచవిధముల నిదియె ప్రమాణ మియ్యదియె భవన
ముద్రంబు; మఱియును బోల నాలోచింప నాద్యంతములు లేక యఖిలజాతి
ఆ. సంభవములు గాక చనుచుండు జంతువు
లదియె ప్రకృతి బ్రహ్మ యంతికమున
భేదరహిత యగుచుఁ బ్రియ మొప్ప నివసించు
నవ్యయంబె యద్ది యని యెఱుఁగుము. 397
క. ఎది దైవికమునిసర్గం, బది బహువిస్తృతము నాట నఖిలవిదులు వు
ణ్యాదకర్ము లతీంద్రియులును, సదమలమతు లైనబుధులు సైతము దానిన్. 398
క. తెలియంగ లేక యంతయుఁ, గలవిలపా టొందువారు గావున దానిం
దెలియంగఁ బూనుకొనుటయుఁ, దెలివియె లేకయె యటంచుఁ దెల్లము గాదే.
చ. క్షితి సలిల మ్యవ హ్న్యనిల సిద్ధ మనంతుని మానసాంగము
న్నత మయి యొప్పు దానికిని నాశము వృద్ధియు హెచ్చుతగ్గు లా
వృతి పరిణామముల్ గలుగ వెప్పుడు నొక్కవిధం బచింత్య మ
చ్యుతము సనాతనంబు నయి యొప్పుఁ జిదాకృతి చెన్నుమీఱఁగన్. 400
క. అంతటను వ్యాపించి య,నంతుం డనఁ బరఁగి విమల నైజ మహిమచే

నింతటివాఁ డని మనమునఁ, జింతింపఁగనైన రాక ♦ చెల్వొందుఁ గడున్. 401

చ. మునివర ! తద్వరాహ్వయసమూహము మున్ను వచించినాఁడ నం
దనువమ పద్మనాభుఁ డను ♦ నాహ్వయమే యభిధానసంతతిం
గనుఁ బ్రముఖత్వ మాతఁడె య♦ఘంబు లడంచుచు సర్వగాత్ముఁ డై
యనల మహీరసాతల సు♦రాలయ సాగర సంస్థితుండు నా. 402

తే. తమసునందును వెల్గు న♦తండు సర్వ
సుస్థలంబులయం దెల్ల ♦ శోభిలు మఱి
బహువిభక్తాంగుఁ డై పూజ్య♦పదుఁడు వేద
వినుతచరితుండు నాజనా♦ర్దనుఁ డతండె. 403

చ. వరుసఁగ సర్వలోకముల ♦ వందితుఁ డై జగదీశ్వరుండు నాఁ
బరఁగి నితాంత మర్చనల ♦ వర్ధిలుచుండును శాంశపాయనీ !
యురుతరశక్తి లోక తతు ♦ లొండొకదాని ధరించెనుం బర
స్పర మిటు సర్వలోకములు ♦ బద్ధము లై తనరారు నంతటన్. 404

వ. ఆధారాధేయభావంబున నవికారియం దియ్యవి వికారంబులై యుండు. పృథివ్యాదులు పరస్పరంబు వికారంబు లనఁ దగి పరస్పరాధికంబు లై పరస్పరప్రవిష్టము లై యుండు. ఒండొంటి స్పృశించుచుండుట స్థైర్యంబు నొందియుండు. వెండియుఁ బ్రాగాసన్నవిశేషంబు లై యన్యవిశేషణవిశిష్టంబు లై తనరు. పృథివ్యాదులు వాయ్వంతంబులందు మొదటిమూఁడును బరిచ్ఛిన్నంబు లై గుణోపచయసారంబుగ విశేషంబువలనఁ బరిచ్ఛేదంబు గలిగి యుండు. తక్కినవాని పరిచ్ఛేదంబు సౌక్ష్మ్యంబువలన నుండుట నిటఁ జెప్పఁబడదు. భూతంబులవలన భూమి వ్యాలోక యనంబడు. భూతంబు లాలోకంబందు సర్వస్థలంబులఁ బరిచ్ఛిన్నంబు లయి యుండు. బృహత్పాత్రంబునం దల్పపాత్రంబు లంతర్గతంబు లైనట్లాలోకంబులు పరస్పరసమాశ్రయంబువలన హీనంబు లై యంతర్వ్యాప్తంబు లై యుండు. మూర్తిమద్ద్రవ్యభేదంబు లమూర్తాకాశమునకు లోఁబడి యుండు. పృథివ్యప్తేజోవాయువులు నాలుగు క్రమంబున నొకదానికంటె నొకటి యధికంబై యుండు. ఈభూతంబు లుండువఱకుఁ జగదుత్పత్తి యగుచుండు. తంతుసంతానంబు భంగి జగదుత్పత్తి పృథివ్యాదిభూతంబు లుండువఱకుఁ జెలంగునుగాని యవ్వల నుండదు. కార్యభూతంబు లగు పృథివ్యాదిభేదము లంతవంతము లని యెఱుంగఁదగు. పృథివ్యాది భూతంబులకుఁ గారణంబు లగుమహదాదులు గూడఁ బూర్వరీతిగ నుండు. 405

సీ. జగముల సన్నివే♦శంబు విభాగరీతిని మీకు నొనరంగఁ ♦ దెల్పినాఁడ
నేడుద్వీపంబులు ♦ నేడుసముద్రమ్ము లోగిఁ దెల్పఁగాఁ బడి♦యెఁ గద విస్త
రముగఁ బ్రపంచక్ర♦మముఁ బరిణామయుతంబుగాఁ దెల్పితిఁ ♦ దథ్యముగను
భగవదాధారతఁ ♦ బరఁగు నీసర్వప్రపంచమ్ము లనియును ♦ బల్కినాఁడ
తే. మునివరా! భూతసంచయ♦ములుపరస్ప, రంబు ధరియింపఁగాఁబడుఁ♦బ్రతిభ దనర
నింతమాత్రమె తెలుపంగ♦నెసఁగుశక్తి, నాకుఁగల దింత యగాను వి♦నంగమీకు.
క. వినుఁ ప్రకృతు లేడు నొండొం,టిని దాలుచుఁ దద్విధంబు ♦ నిశ్చయముగ నే
వినిపింపఁజాలఁ బ్రకృతులు, ననేకములు గల్గుఁ జెప్ప♦నగు నేరీతిన్. 407
తే. తారకాసన్నివేశంబు ♦ భూరిదివ్య, మండలంబు తెఱంగు న♦మ్మాడ్కి వాని
సన్నివేశంబుఁ దెల్పితి ♦ సంగ్రహముగ, నింకఁ దెల్పుదు విషయాళి♦నెఱిఁగినంత.
తే. భూమిచరితంబు నొక్కింత♦భూమి క్రింద, నున్నవితలాదిచరితంబు ♦ నొక్కకొంత
తెల్పువాఁడను విన్నంత♦తెలిసినంత, యవహితుండవు గమ్ము సం♦యమిశశాంక.

— వితలాద్యధోలోక వర్ణనము. —

చ. అని కథకుండు వల్కె నచ ♦ లానిలపుష్కరవహ్నినీరముల్
మనమున నెన్న ధాతువులు ♦ మానితముల్ మఱి వ్యాపకంబు లం
చని నుతిఁ గాంచు ; నందును స♦మంచితసత్త్వములన్ ధరించి భూ
తనికరమాత యై తనరు ♦ ధాత్రి యనంతవిలాససంపదన్. 410
సీ. జనపదవ్యాకీర్ణ; ♦ సకలసజ్జనసమాధిస్థానపత్తన ♦ దివ్యనిమ్న
గావనీధర, మాని♦తానేకజాతిసమాకుల, భగవతి ♦ యతుల విభవ
యని కీర్తిఁ గాంచు నీ♦యవని ; నదీనద సాగరవనతు లై ♦ స్వల్పభూమి
తలసంభవమ్ము లై ♦ ధరణీధరాంబరోత్పన్నంబు లగుచు సం♦తత స్థలస్థ
తే. ముఁలును బానార్హములును ని♦ర్మలములును మ
నోజ్ఞములు సగుణంబువుల్ ; ♦ ప్రాజ్ఞవినుత!
సర్వలోకగమును సర్వ ♦ సంభవంబు
వ్యాపకంబును నగు నగ్ని♦వర్ణ్యతరము. 411
క. నానాశ్రయంబు రమ్యము, నై నెగడెడు నభ్ర మనుచు ♦ నందురు మును లో
మానీ! యభ్రజుఁ డొప్పవ, మానుఁడు క్షితిజంబు లాఁ గ♦మలములు పేర్మిన్.
క. జలములకుఁ బైని భూమియుఁ, జెలఁగెడు నభ్రంబు పైని ♦ స్థిరయును మరలన్
జలములు నాకాశంబును, వెలయును నీరీతిఁగాని ♦ విశ్వేశాజ్ఞన్. 413

తే. ఇట్లనంతుఁడు భౌతికుం ♦ డనఁగు ననుచు
నెంచకుము ఘూనిచంద్రమా! ♦ యెల్లకాల
మొక్కరీతిగనే యాతఁ ♦ డుండు హెచ్చు
దగ్గు లాతనికిని లేవు ♦ తథ్య మిద్ది. 414

క. అరయ సలిలాభ్రములు నీ, వరుసఁగ నొండొంటితోడ ♦ వర్ధిల్లుఁ జెముఁ
గర మరు దిది తెలియందగు, పరమార్థం బిదియె యనుచుఁ ♦ బరికింపు మదిన్.

క. ఇలయును నంభస్సురపథ, ములు నొను బరంపరాఖ్య♦ములు దీనిస్థితుల్
గలుగును నిందునన రసా,తలమున సప్తమమునందు ♦ దైవవిధిగతిన్. 416

సీ. ఆయుతయోజనముల ♦ యంతవిస్తృతి భౌమ మైన రసాతల♦మంచు సాధు
పరిగణితం బగుఁ ♦ బరికింప నన్నిలోకంబులు నీమితి ♦ గలిగియుండు
వితల సుతలము లీ♦విధిఁ దలాతలము నతలతలములు రసా♦తలము నేడ
వది యగుఁ బాతాళ♦మనులోక మివ్వానియందు నల్లనిభూమి ♦ యాద్య మైన

తే. భూమి భాగంబె యగుఁ బాండు♦భూమి, నీల
మృత్తలంబును, బీతభూ♦మియును, శర్క
రామయతలంబు మఱియు శి♦లామయంబు
భగ్నమయ మిట్లుఁ బ్రాగ్లోక♦భాగము లగు. 417

క. వితలం బనఁగా మొదటి ద,గుతలంబున నొప్పుచుండుఁ ♦ గొమరారెడు నా
దితిసుతపతిమందిర ము,న్నత మయి రమ్యంబు నగుచు ♦ నానామణులన్. 418

సీ. బలరిపుశత్రు వై ♦ పరఁగు నానముచిగేహంబును; శంకుక♦ర్ణాహ్వయుండు
మఱి కబంధుండు ని♦మ్మాన్యులపురమందిరంబులు; జననంకు♦లంబు గాఁగఁ
దగు నిష్కులాదుప♦త్తనమును; భీముఁ డౌ శూలదంతుని దగు♦వాలయంబు
నవ్వలఁ దగులోహి♦తాక్షకలింగశ్వపదుల వౌపత్తన♦వరము; లవల

తే. నాగరా జయి పొల్పు ధ♦నంజయాఖ్య
పురము; కాలీయుఁ డై తగి ♦ భుజగుఁ డైన
కౌశికునిపత్తనంబు నీ♦కరణి నాగ
దనుజపురములు తలమందు ♦ దనరుచుండు. 149

క. తలమెల్లఁ గృష్ణభూమిత, నలరారును దానియందు ♦ హార్వొందుపురం
బులు గృహములు నివి యొక్కటి,నిలుచును నిస్సంశయము ము♦నీ! వినుమవలన్.

క. సుతలము ద్వితీయం బై, యతులితవిభవముల మించు ♦ నం దలరారున్
శ్రుతకీర్తి మహాజంభనుఁ, డతి శౌర్యం బగుచుఁ బురము♦నందు సతతమున్.

సీ. మఱియు హయగ్రీవు ♦ మందిరంబును గృష్ణు గృహము నికుంభుని♦గేహవరము
దైత్యుఁ డౌశంఖుప♦ త్తనమును గోముఖు నగరంబు నీలుస్థా♦నంబు మేఘ
కథనులగృహములు ♦ కంబలనాగుని యశ్వతరుని నగ♦రాలయములు
కుకుపాదగేహంబు ♦ ప్రకటపౌరుషుఁ డగు తక్షకుపుర మివ్వి♦ధమున నాగ
తే. దానవాళిపురాలయ ♦ తతులు చెలఁగు
సుతలతలమునఁ బాండుర♦క్షితి ననంఖ్య
ములుగ నవరత్నభూషిత♦ములు మహోన్న
తములు నక్షయములుగ ని♦త్యంబు పేర్మి. 422

క. ఖ్యాతం బై మూఁడవ దగు, నాతలమున రాక్షసేశుఁ ♦ డై వరకీర్తి
స్ఫీతుం డౌ ప్రహ్లాదుని, యాతతపుర మలరుచుండు ♦ ననదృశ మగుచున్. 423

ఆ. అగ్నిముఖుని పురము ♦ న ట్లనుహ్రాదుని, పత్తనంబుఁ ద్రిశిరు♦పట్టణంబుఁ
దారకాఖ్యపురవ♦తంసంబు శిశుమారు, పురముఁ ద్రిపురునగర♦మును జెలంగు.

చ. ఘనజనసంకులం బసుర ♦ కాండయుతంబును నై పురంజనా
ఖ్యునకు నివాస మై తనరు♦చుండుపురంబును గుంభిలాఖ్య దై
త్యనిలయభాసురంబు ఖర♦దానవ వాస మనోజ్ఞ మహాపురం
బును జ్యవనాఖ్య మందిరముఁ ♦ బొల్పు విరాధుపురంబుఁ బొల్చెడున్. 425

క. ప్రకటతరోల్కాముఖహే, మకపాండురకులపురాళి♦ మణినాగుపురం
బు కపిలుగేహము మఱి నం,దకుని విశాలాక్షుదివ్య♦ధామ మ్మలరున్. 426

చ. దనుజ ఫణీంద్ర రాక్షసుల ♦ ధామము లెన్నొ తలాతలంబునాఁ
దనరు తృతీయలోకమునఁ ♦ దద్దయు నొప్పును నీలభూమిపై
వినుము చతుర్థలోకమున ♦ విక్రమసింహుఁడు కాలనేమి నా
వినుతిని గాంచు దానవుని ♦ విశ్రుతపత్తన మట్టె రాజిలున్. 427

చ. కర మరు దై చెలంగు గజ♦కర్ణుని పత్తనవర్య మట్టికుం
జరునిపురంబు భూరిగుణ♦శాలి సుమాలిపురంబు ముంజుమం
దిరము వృకాస్యునాలయము ♦ దివ్యపతత్రినమాకులంబు సుం
దర మతివిస్తృతంబు నగు ♦ తార్క్ష్యునిపత్తన మందు భాసిలున్. 428

క. అలరారు చతుర్థ రసా,తలమున నిబ్భంగి నగర♦తల్లజగేహం
బులు తమ కీడగు పురగృహ,ములు లే వని యెల్లబుధులు ♦ పొగడుచు నుంటన్.

క. పంచమము శర్కరాభూ, మ్యంచిత మహాతలమునందు ♦ నతివిస్తృత మై
కాంచఁదగి యవ్విరోచను, కాంచన గృహరాజి యానగర మలరారున్. 430

మ. అలరున్ వైద్యుతు నగ్నిజిహ్వుని హిర♦ణ్యాక్షాఖ్యు గేహంబు లు
జ్జ్వలధీసాహసయుక్తుఁ డౌజయుని వే♦శ్మంబుల్ మహామేఘు ని
ర్మలదివ్యాయతపత్తనంబు మఱియున్ ♦ మాలిస్థితిస్తుత్య మై
కలుమధ్వంసక మై తనర్చు పురముం ♦ గ్రాలున్ మహాసంపదన్. 431

క. అరు దగు విద్యుజ్జిహ్వుని, పురమును గీర్మరనాగ ♦ పురవర్యం బీ
కరణి ఫణి దనుజ రాక్షస, పురవరములు తలమునందుఁ ♦ బొలుపారుఁ గడున్.

చ. దితిసుతుఁ డైన కేసరికి ♦ దివ్యసుఖావహ మౌపురంబు స
న్నుతి యగు నప్పులోముని స♦మంజనపత్తనమున్ యశస్కుఁ డౌ
శతశిరుఁ డన్మహామహుని ♦ స్థానము వాసుకి యున్ ప్రసిద్ధుఁ డౌ
శతముఖమిత్త్రధామమును ♦ మహ్మరసాతల మందు భాసిలున్. 433

క. దనుజోరగరాక్షసులకు, ఘన గృహ పుర కోటులెల్లఁ ♦ గ్రాలు శిలాభూ
మిని దమసదృశము లేకయె, మునివర ! పాతాళలోక♦మును విను మింకన్. 434

చ. నరతరుణీగణాకుల మ♦నంత విభూతి విభాసితంబు ని
ర్జరరిపుసంఘశోభితము ♦ సర్పగణాకుల మున్నతంబు నై
పరఁగు బలీంద్రు పత్తనము ♦ భావుకమందిరమౌ మహాయశ
స్కర ముచుకుందదానవుని ♦ స్థానము పొల్చు మనోహరంబుగన్. 435

సీ. దితిపుత్త్రతతిసము♦దీర్ణ మహాపురముల నాగపత్తన♦ములను దాన
వాకీర్ణ వరనగ♦రావళి, రాక్షసావాసంబులను బహు♦భాసురమయి
యలరుపాతాళాంత♦మందు విస్తృతమయి బహుయోజనంబయి ♦ పరఁగునొక్క
రమ్యస్థలంబున ♦ రక్తారవిందాక్షుఁ డజరామరుండు శం♦ఖాభదేహుఁ

తే. డతిశయబలుండు నీలాంబ♦రాభిరాముఁ
డమలభోగుండు చిత్రమా♦ల్యధరుఁ డతుల
ముఖవిరాజితుఁ డాననం♦బులు సహస్ర
సంఖ్య నలరార శేషుండు ♦ సాధువరుఁడు. 436

క. లోలజ్వాలాగ్నిమహా, భీలాయతజిహ్వలెల్లఁ ♦ వెల్లుగ జ్వాలా
మాలా దృశ్యం బగు నా, కైలాసముపోల్కిఁ దనరఁ♦గా నలరారున్. 437

చ. అలరు సహస్రయుగ్మ నయ♦నాంచితుఁ డై తరుణార్కరీతిఁ దా
మ్రలలిత మౌచుఁ బాండురుచి♦రంబును నై తనదేహ మొప్పఁగాఁ
జెలఁగి మనోజ్ఞకుంద శశి♦శేఖరచంద్రసమానవస్త్రవం
క్తులు పరభీకరంబు లయి ♦ తోఁపఁగ వెల్లు ననంతుఁ డెంతయున్. 438

క. తరుణాదిత్యుని మాలిక, కరణిఁ వికరాళవక్త్ర♦కాండము దగఁగా
గురుతర శయనాననమున, సురుచిర హృదయంబు వెలయ ♦ శోభిలుచుండన్.

చ. ధరణి సహస్రకూటము ల♦దారము లై వెలయంగ నొప్పు భూ
ధరమువలెన్ మహాఫణవి♦తానము నిర్మలమానసంబునన్
నిరతము సేవచేయ రమ♦ణీయమతిన్ ఫణిరాజు శేషుఁ డా
దరమున వేయిశీర్షముల ♦ దైవము నై నివసించు నాస్థలిన్. 440

మ. అతఁడే సుమ్ము విచిత్ర నాగనివహా♦ధ్యక్షుండు శేషుం డనం
తతనూభ్రాజితుఁ డామహామహుఁడు జ్ఞా♦నస్ఫూర్తికుం డా మహా
మతి ; యమ్మాన్యునిచెంత వైష్ణవి యనన్ ♦ మర్యాద యొప్పారుఁ జె
ప్పితి నిల్లేడురసాతలంబు లలరున్ ♦ వృద్ధిప్రధానంబు లై. 441

మ. ఇవి యేడున్ సురదైత్యనాగతతికిన్ ♦ హృద్యంబు లై సంతతో
త్సవసంధాయక రీతిఁ గ్రాలు నటపై ♦ సాధ్వోరగశ్రేణి కై
న వశంబౌను కనంగ దేవతల కై♦నం జూడఁగా రా దిఁకన్
వ్యవహారార్థము పేర్కొనంబడు జగ♦ద్వారంబు లీపేరులన్. 442

చ. మునివర ! భూజలాగ్నినభ♦ముల్ పవమానుఁడు పంచభూతముల్
మనమున నెన్నరాని బహు♦మానమహత్త్వములెల్ల నీవిధం
బున నగు వీనియం దనుచుఁ ♦ బోల వచింతురు తత్త్వవేత్త లీ
వినుతి తలంప నీచముగ ♦ వృద్ధిగ లేదు యథార్థమై తగున్. 443

తే. లోకచరితంబుఁ జెప్పితి ♦ మీకుఁ గొంత
యింక వచియించువాఁడ ర♦వీందుగతుల
చరిత మెల్లను మదిఁ దోఁచు ♦ సంశయములు
వదలి పోవును విను మని ♦ పలికెఁ బ్రీతి. 444

రవిచంద్రగతివర్ణనము.

క. సురపథమున రవిచంద్రులు, తిరుగుచుఁ గిరణములవలన ♦ దివ్యవిభాస్వ
ద్గురుమండలములవలనం, బరమోత్ప్రియ మొందుచుంద్రు ♦ వరమునిచంద్రా.

ఆ. సప్తసాగరములు ♦ సప్తసంఖ్యలు గల
ద్వీపములును గూడ ♦ విస్తృతి యగు
నెంత విస్తరమున ♦ నంత సూర్యేందుల
మండలములదాను ♦ మాన మనఘ ! 446

తే. అవని విస్తృతియం దర్ధ ♦ మగును సాగ
రాళి ద్వీపౌఘమును గూడి ♦ యలరు విస్త
రంబు నాపైని వెలుపల ♦ రాజిలు మహీ
విస్తరం బంచు నెఱుఁగుము ♦ విశదరీతి. 447

వ. పర్యాస పరిమాణంబునఁ జంద్రాదిత్యులు ప్రకాశింతురు. పర్యస్తంబుకంటెఁ బారిమాణ్యంబుచే దివంబు భూతుల్యం బై యుండు మఱియును. 448

క. తిరుగుచు సూర్యుఁడు లోకో,త్కరమును గాపాడుచుండుఁ ♦ గావున నయ్యోఁ
ధరణిఁ సూర్య సమాహ్వయ, మరుదుగ రక్షింప రవి య♦టందురు సుజనుల్.

చ. రవి యనునామ మర్కునకు ♦ రాజిలు లోకముఁ గాచుచుంట నిం
క విధురవిప్రమాణము న♦ఖండతర ప్రతిభావిశేష మా
నివరులు నిశ్చయించిరి ము♦నీ! వచియించెదఁ దత్ప్రకారముఁ
వ్యవహిత మానసంబు చెలు♦వారఁ దమిఁ వినవయ్యా! యీకథన్. 450

సీ. పూజింపఁ బడుగాన♦భూమి మహీశబ్దమునఁ బిల్వఁబడు నంద్రు ♦ మునివృషభులు
భారతవర్షంబు ♦ ప్రఖ్యాతిఁ దగు దాని విష్కంభమెంతయో ♦ విమలసూర్య
మండల విష్కంభ♦ముండుఁ దత్తుల్యమై యోజనమితి దాని ♦ నొగి వచింతు
విస్తృతి తొమ్మిది♦వేలయోజనములు తత్త్రిగుణమ్ము మా♦ర్తండ మండ

తే. లపరిణాహంబు; సూర్యుని♦లలితమై చె, లంగు విష్కంభయుగ్మండ♦లపరిమితికి
ద్విగుణమితమండలం బగు♦విధున కింక, భూప్రమాణము యోజనం♦బుల వచింతు.

మ. జలధి ద్వీపము లేదు నేఁడు దగు వి♦స్తారం బివే పృథ్వమం
డలమంచుఁ బరిణామరీతి విబుధా♦నందంబుగా జ్ఞానదృ
ష్టులఁ జెల్వారి పురాణరాశిని మునీ♦శుల్ చెప్పి రారీతి నే
ర్పలరఁ జెప్పెద దేవతాతతియుతిఁ ♦ భావించి పృథ్వీమితిన్. 452

చ. సుర లభిమానసంజ్ఞలను ♦ శోభిలుచుందురు వార లివ్వి డీ
ధర నభిమానులై నెగడు ♦ దైవతసంతతు లెట్టు లట్టులే
పరఁగుచు నుంద్రు మున్నిచట ♦ భాసిలుచుండు ధరాభిమాన ని
ర్జరులు గతించి రట్లగుట ♦ సాంప్రతదైవతయుక్తి మీఱఁగఁ. 453

చ. ధరణితలప్రమాణమును ♦ దథ్యముగా వచియింతుఁ జుమ్ము ని
ర్జరగణయుక్తి నాకసము ♦ రాజిలు దేవతలెల్ల సాంప్రతుల్
స్ఫురదభిమానవంతు లయి ♦ సొంపు వహింతురు భూప్రమాణ మా
నరయ శతార్ధకోటి సము♦న్నమై తగుయోజనపంక్తి సన్మునీ! 454

చ. క్షితితలమందు మేరుగిరి ♦ శేఖర మున్నతి భూతలార్ధ వి
స్తృతి సమయోజనప్రతతి ♦ నెంతయు నొప్పు సుమేరుశైలముం
బ్రతిదిశ నొక్కకోటిగను ♦ భాసిలు నొక్కటి దప్పఁ దొంబదుల్
హితముగ వేలు లక్షయును ♦ నివ్విధిచే వచియింపఁగాఁ బడున్. 455

సీ. ధరణిభాగంబు నర్ధంబు పంచాశ త్సహస్రయోజనముల ♦ నలరుదాని
మండలం బగుశాస్త్రమానంబుచేఁ బదునొకకోటులునులక్షయును మఱియును
ముప్పదియేడు ని ♦ ట్లొప్పు సంఖ్యారీతిఁ భూమిపై నున్నట్టి ♦ వ్యోమమాన
మును వచించెద నింక ♦ వినుము తారానన్నివేశంబునకుఁ బైని ♦ విస్తరిల్లు
ఆ. మండలంబు ధరణి ♦ మండలం బెంత ప, ర్యాననన్నివేశ ♦ మలర నంత
యని వచింతు రింక ♦ నవని సప్తద్వీప, ములకు స్థాన మగుచు ♦ బొలుచుచుండు.

క. ఒకలోకము దానికిఁ బై, నొకలోకము దానిపై మఱొకలోక మ్మి
ట్లు కదుర్ ఛత్రాకృతిగా, సకలజగంబులును వెల్గు ♦ సర్వేశాజ్ఞన్. 457

క. స్థితి యంతయు నీరీతి వి, హిత మయ్యెను బ్రాణిసంఘ ♦ మే లోకములన్
స్థితి గాంచునో యో మానీ !, సతత మ్మాలోకములను ♦ జంతువు లలరన్. 458

తే. పరఁగు నీరీతి నండకపాలమాన
మెల్ల వివరింపఁబడియె ని ♦ ట్లీయజాండ
మధ్యమంబున లోకముల్ ♦ మఱియు ద్వీప
ములును మేదినియును స్థితిఁ ♦ బొంది యుండు. 459

సీ. భూర్భువ స్స్వర్లోకములు మహర్లోకంబు జనతపస్సత్యముల్ ♦ సప్తసంఖ్య
నలరులోకము లివ్వి ♦ యన్నియు ఛత్రాకృతిగ నుండునటు వ్యవస్థితములయ్యె
నాత్మ నూత్నావరణావళి వేర్వేఱ ధార్యమాణము లయి ♦ తనరుచుండుఁ
దమకంటె వెలుపల ♦ దశభాగము లధికము లగు నాప్రకృతులవలన మఱియు
నన్యోన్యసంగతి ♦ నావిర్భవించు విశేషప్రకృతితతిచేతఁ బూర్య
ఆ. మాణము లయి తనరు ♦ మహితలోకంబుల, వలనఁ జిత్రరీతి ♦ వెలయుచున్న
యండమునకుఁ జుట్టు ♦ నావరించి ఘనాంబు,రాశి యలరుచుండు ♦ రమ్య మగుచు.

మ. ధరణీమండలమెల్ల రమ్యతరపాథస్సంతతిన్ సర్వదా
ధరియింపంబడుచుండునట్టులె సముద్రంబుల్ ఘనం బై మనో
హర మా తేజముచే ధరింపఁబడు న ♦ ట్లా తేజమున్ దాని సు
స్థిర మై యంతట మండలాకృతి గనుం ♦ దిర్యక్కుగాఁ బైఁ దగున్. 461

క. ఘనవాతంబున ఁదేజం, బును ధరియింపంగఁ బడుచు ♦ మునుకొని నిలుచున్
ఘనవాత మ్మాకాశం, బునఁ దాల్పఁబడుం బరేశు ♦ భూరితరాజ్ఞన్. 462

తే. ఆకసంబు మహా త్తయి ♦ యతిశయిల్లు
చలరు భూతాదిచే వృత ♦ మగు మహత్తు
చేత భూతాది వృత మగు ♦ సిద్ధ మిద్ది
యమ్మహాత త్త్వములు ప్రధా♦నావృత మగు. 463

తే. అవ్యయాత్ముఁ డనంతుండు ♦ నతఁడె సుమ్మి
యతనికంటెను వేఱు లే ♦ దరయ నద్ది
యతఁడె లోకంబు లను దన ♦ యధికశ క్తి
చేత ధరియించి యుండు నం♦సిద్ధుఁ డతఁడు. 464

చ. తెలిపితి లోకసంస్థితిని ♦ దేటపడన్ విను మింక లోకపా
లలలిత పట్టణంబుల వి♦లాస మొగిన్ వచియింతు దీనిచేఁ
దెలియఁగ నౌను ఖేచరగ♦తిస్థితు లవ్వి ప్రమాణయు క్తిచేఁ
దెలిసిన నంతనంబును మ♦తిస్థిరమున్ దెలువారు నిప్పుడున్. 465

మ. కనకావాసము హేమరత్నవిలస♦త్కామ్రాలయం బొచుఁ గాం
చనరాజద్ఘనమేరుగోత్రమునకున్ ♦ శాక్రస్థలిన్ మానసం
బను శైలోపరిభాగమం దనమ మై ♦ హావ్వొందు మాహేంద్రి నాఁ
జనుస్థానీయము దేవనిర్మితము చం♦చద్గోపురస్ఫీత మై. 466

ఆ. ఇంకఁ జెప్పఁబడునొ ♦ యెన్నిపురంబులు
మేరుభూధరమున ♦ మించుమాన
సాఖ్య భూధరంబు♦నందుఁ జెల్వారెడు
నని యెఱుంగువాని ♦ మునికులేంద్ర. 467

ఉ. అంతకుఁ డుండునంయమన♦మన్ పుర మయ్యది దక్షిణంబునం
దెంతయుఁ జిత్ర మై తనరు ♦ నింకఁ బ్రతీచి జలాధిరాజవి
శ్రాంతికి నాకరం బయి వి♦శాలగృహోత్కర మై సుఖాఖ్యచే
వింతలు గుల్కు పట్టణము ♦ వెల్గు నమానము లేనినంపదన్. 468

వ. శతమఖుపీటికిన్ సమము ♦ శంకరమిత్త్రుఁడు భాగ్యరాశి యై
స్తుతచరితుండు నై మిగుల ♦ సుందరుఁ డై నకుబేరుసంస్థితిన్
బ్రతిపద ధన్య మై తగు వి♦భావరి యన్పుర మిప్పురంబులన్
శతమఖుఁ డాది యైనదివి♦జప్రవరుల్ వసియింతు రెప్పుడున్. 469

చ. సురవరు లీచతుర్దిశల ♦ సూనృతధర్మములన్ జగంబులన్
స్థిరముగ నిల్ప సజ్జనుల ♦ చెంతకు దుష్టులు రాకయుండ మ
త్సరములు లేక యుండ ఘనశక్తిని గావఁగఁ బూనియుండు ర
వ్వరశివునాజ్ఞ మౌళి నిడి ♦ భాసుర తేజముల న్వెలుంగుచున్. 470

మత్తకోకిల. లోకపాలకు లెల్ల నిట్లు వెలుంగ యామ్యదిశాగతుం
డై కదున్ రయమొప్పఁ బోయెడు ♦ నబ్జమిత్రుని దా గతిం
బ్రాకటంబుగ గుర్తెఱింగిన ♦ వారు ధన్యులు గాన మీ
కాకఠోరమరీచి సద్గతి ♦ యంతయున్ వచియించెదన్. 471

చ. ఖరరుచి యామ్యదిగ్గమన ♦ కాంక్ష మనంబున నంకురింపఁగా
శరము ధనుర్విముక్తమయి ♦ చయ్యనఁ బోవుగతిన్ నభశ్చరో
త్కరమును స్వీయశక్తిఁ గొని ♦ దక్షిణభాగమునం జరించు న
చ్చెరువుగఁ దచ్చరిత్రము విచిత్రము గావున నిర్వచించెదన్. 472

చ. సురపురి వ్యోమమధ్యమున ♦ సూర్యుఁడు గానఁగవచ్చు నప్పు డా
తరుణమునందుఁ బూర్వదెసఁ ♦ దామరసాప్తుఁడు తోఁచు నద్దియే
ఖరకిరణోదయం బనుచుఁ ♦ గల్పితమై తగు నావిభావరీ
పురి రవి యస్తమింప నదె ♦ పో తలపోయ సుఖార్ధరాత్ర మా. 473

చ. మనమున నెన్న మౌనివ! ఖమధ్యమునందుఁ బరేతరాజప
త్తనమునఁ గాన నౌను రవి ♦ దా నెపు డప్డు సుఖాఖ్యపత్తనం
బున నుదితుండుగాఁ బరఁగుఁ ♦ బోలఁ దలంప విభార్ధరాత్రమే
యనఁబడు నింద్రునన్నగరమం దరుణాస్తమయం బటంచిలన్. 474

చ. అరయఁగ యామ్యపూర్వముల ♦ యం దపరాహ్ణమె యౌను దక్షిణా
పరపురసంధిసీమలను ♦ బ్రాహ్ణము ; పశ్చిమదేశమందు రా
తిరిఁ దగు పశ్చిమార్ధ మగు ♦ దీనికిఁ బ్రాగ్గత దేశమందు రా
తిరి ప్రథమాంశ మీకరణిఁ ♦ దెల్ల మగున్ మతి నెన్న నంతయున్. 475

తే. ఇవ్విధంబున భాస్కరుఁ ♦ డెప్పు డుత్త
రాయణంబునఁ జెలువారు ♦ నపుడు వరుణ
పురిని మధ్యాహ్నమున రవి ♦ పొల్పుమీఱు
సోమపురమందు నుదయించు ♦ సూర్యుఁ డపుడు. 476

క. అమరావతి రాత్ర్యర్ధము, యమపురి సూర్యాస్తమయమె ♦ యగును విభాస్థా
నమున నగు మధ్యరాత్రమె, యమరావతి యుదయకాల ♦ మగు మునినాథా.

చ. యమనగరార్ధరాత్రమె జలాధిపు పత్తనమందు భాస్కరా
స్తమయ మలాతచక్రగతిసారసబాంధవుఁ డేఁగుచుండు శీ
ఘ్రముగ; భ్రమించు తారకలఁ ♦ గ్రన్ననఁ బొందుచు సంచరించు సం
యమివర ! నాల్గుపార్శ్వముల ♦ నర్కుఁడు శీఘ్రగతిం జరించెడున్. 478

క. ఉదయాస్తస్థలములయం, దు దినేశుఁడు మరల మరలఁ ♦ దోఁచుచు నుండున్
మది నెన్న విచిత్రం బీ, యుదయాస్త స్థితులభంగి ♦ యురుగుణనిలయా. 479

మ. అతివేగంబునఁ బ్రాహ్ణమందు నపరాహ్ణంబందు దేవాలయ
ద్వితయంబుం గిరణప్రకాండయుతిచే ♦ వేఁగించి మధ్యాహ్నమం
దతితీక్ష్ణాత్మకరౌఘయోగమున నయ్యర్కుండు వెల్గించు లో
కతతిన్ వేదమయుండు బ్రహ్మకమలాక్షుత్ర్యంబకాంగుండు నా. 480

తే. వర్ధమాననిజప్రభాపటలి నుదయ
మయిన దాదిగ మధ్యాహ్న ♦ మగువఱకును
నర్కుఁడు తపింపఁజేయు దివాపరాంశ
మందు క్షయకిరణంబుల ♦ నస్తమించు. 481

ఉ. తూరుపు పశ్చిమంబు లనఁ ♦ దోఁతుఁ గనంబడు నేస్థలంబునన్
వారిజబంధుఁ డస్తమయపర్వతభాగము నొంది డిందు నెం
దారమణీయభాగములె ♦ యా మఱి భాగము నెంత ముందటన్
దా రహి వెల్గఁజేయును నితాంతము పార్శ్వయుగంబుఁ బ్రహ్మమున్. 482

క. వెలుఁగం జేయును జీఁకటి, నలయించుచు నెందు సూర్యుఁ ♦ డభినవతనుఁ డై
వెలయు నది యుదయ మెచ్చట, కళల విడుచు నస్త మదియె ♦ త్రిదివిశేంద్రా.

క. అన్నిటి కుత్తరదిక్కున, నున్నత మామేరుశిఖరియును దక్షిణమం
దెన్నఁగ లోకాలోకము, పన్నుగ నలరారు నేత్ర ♦ పర్వ మొనఁగుచున్. 484

ఆ. ధరణిలేఖఁ జుట్టి ♦ తాను దూరంబున
దిరుగుచుంటఁ గరతతియు లయించు
టను దివాకరుండు ♦ గనఁబడకుండు రా
తిరి యటంచు నెఱుఁగు ♦ దృఢమనీష. 485

చ. ధరణిసుతాది ఖేటగణ ♦ తామరసాప్తనివేశతారకో
త్కరముల యుచ్ఛ్రయంబుమితి ♦ దర్శన మా నుదయాస్తముల్ నిరం
తరము తదుచ్ఛ్రయాను సరణంబుగనే యగుచుండు నారయన్
ధరణియుఁ గృష్ణవర్ణ; యమృతజ్వలనుల్ మఱి శుక్లవర్ణులే. 486

సీ. పరఁగ విదూరభా♦వంబున సూర్యోదయమున విరశ్మిత♦ యద్ది గలుగ
రక్తభావం బిట్లు♦ రక్తత నుష్ణత యలర కుండుటయును♦ నర్కునందుఁ
గనుపట్టు భూమిలే♦ఖాగతుం డయి రవి కనుపట్టు నెప్పు డ♦క్కాలమందు
నియుతయోజనములు♦నింగిఁదోఁచును;రవి యస్తమించుడుఛాయ♦యంఘ్రిమాత్ర
తే. మగ్నిఁ బొందును రాత్రియం♦ దట్టు లౌట
నగ్నియుఁ గడుఁ బ్రకాశించు♦ నందువలన
నేకదా దూరమున నుండి♦ యెల్లవారి
కక్షిగోచరుఁ డై పొల్చు♦ నతులకాంతి. 487

చ. హుతవహునుష్ణమెల్ల రవి♦ నొయ్యనఁ బొందుఁ బ్రభాతవేళ న
ట్లతులిత వహ్ని రశ్మిసహి♦తాంగముతోఁ బగలెల్ల వెల్గు నీ
వితమునఁ గాంతి నుష్ణమున♦ వేఁడివెలుంగును వహ్నియున్ మహో
ద్ధతిని దివానిశాంశములఁ♦ దద్దయు భాసిలఁజేయుచుం దొరిగెన్. 488

క. హరిదశ్వుండును జ్వలనుఁడుఁ, బరస్పరానుప్రవేశ♦ వశతన్ వెలయిం
తురు పగటిని రాత్రిని న, ప్పరమేశ్వరు నాజ్ఞ యిట్లు♦ వఱలం జేయన్. 489

ఆ. సౌమ్యయామ్యము లగు♦ భూమ్యర్ధముల రవి,యలరునెప్పుడప్పుడు♦జలము రాత్రి
పొందుఁగాన శీత♦ముగఁ దోఁచు సలిలంబు, పగటియందు రాత్రి♦ వఱలుఁగాన.

క. జలజాప్తుఁ డస్తమించుఁడు, సలిలంబులు దినము నొందు♦ నరభసముగ న
ట్టులు గావున నుష్ణము లగు, నలువుగఁ బగ లొందుచుండు♦ నక్తమ్ము మునీ !

సీ. ఇట్టిక్రమంబునఁ♦ బృథ్వి యర్ధంబున దక్షిణోత్తరములఁ♦ దరణి యుదయ
మును నస్తమయమును♦గనుట నహోరాత్రములఁ బొందుచుండును♦జలములెల్ల
సూర్యుఁ డుజ్జ్వలకాంతి♦శోభిలు నెప్పు డయ్యదియె దినాహ్వయ♦ మయ్యెఁదమము
వ్యాపించునమయ మ♦య్యదియె రాతిరి యగుఁ గావున సూర్యసం♦కలన మలర
తే. కుండినది రాత్రి, సూర్యసం♦యోగలక్ష్మి
గలుగునదియె యహ స్సని♦ తెలియవలయు
నిట్లు గగనాంతరంబున♦ నెప్పు డర్కుఁ
డలరు మేదిని నప్పు డం♦శాంశకముగ. 492

తే. కడచుచుండు ముహూర్త మిం♦క వచియింతు
యోజనంబులచేత ము♦హూర్తసంఖ్య
యలరుచుండును గావున♦ నద్ది వినఁగఁ
దెలియఁ దగి యుండుఁ దెలిసిన♦ గలుగు శుభము. 493

వ. సూర్యునకు నహోరాత్రికగతి లక్ష యెనుబదియొక వేల యోజనంబులుగ నుండు. ఇట్టి గతియోగంబున రవి దక్షిణదిక్కును బొందునది మధ్యకాష్ఠాంతం బగు. పుష్కరమధ్యంబున దక్షిణాయనంబునఁ దిరుగునది మానసోత్తరశైలంబు నందు విషువత్కాలం బగు దక్షిణ దిగ్గమనంబు నవకోటియోజనంబులు లక్షపై నలువదియైదువేలును నగు. ఇది సూర్యుని యహోరాత్రగతి యని చెప్పం బడు. దక్షిణదిగ్వినివృత్తుం డై యెప్పుడు విషువద్వృత్తస్థుం డగు నప్పుడు క్షీరసముద్రోత్తరశైలంబున విషువన్మండలం బగు. దానిని యోజనప్రమాణం బునఁ జెప్పెద. మూఁడుకోట్లు లక్షయెనుబదియొక వేలయోజనంబులు. మఱియు.

తే. శ్రవణ తారక నుత్తరా♦షాఢయందుఁ
చిత్రభానుఁడు పూన్కి మై ♦ స్థితిని బొందు
నపుడు శాకంబు నాఁ దగి ♦ యాఱవ దగు
ద్వీపమం దుత్తరంబున ♦ వెనఁ జరించు. 495

సీ. ఉత్తర దిక్కునం ♦ దొప్పుమండలమితి యోజనసంఖ్యచే ♦ నొక్కకోటి
యష్టపంచాశ♦దభ్యధికాశీతి నియుతయోజనములై ♦ నెగడుచుండు
నాగవీథియు నుద♦గ్భాగమం దజవీథి దక్షిణదిక్కునఁ ♦ దనరుచుండు
నాషాఢలును మూల ♦ మజభవీథ్యుదయమ్ము లశ్విని కృత్తిక ♦ యామ్యభంబు

తే. నాగవీథ్యుదయంబు లీ ♦ భాగదిగ్గ, తాంతరంబు మితియోజ ♦ నాగ్రసంఖ్యఁ
దనరు నియుతంబు నాల్గుశ♦తంబు లవల, నలువ దొకయోజనంబులు♦లలితవచన.

క. మునివర ! దిగ్ద్వితయాంతర, మును యోజనసమ్మితముగ ♦ స్ఫుటతరముగ నీ
కు నెఱింగించితి నిఁక మఱి, యును దిగ్ద్వయమధ్యలేఖ♦యు మితి వచింతున్. 497

వ. వీథీమధ్యభాగంబు డెబ్బదియొకలక్షయోజనంబులు. వీథీకాష్ఠాంతరంబు డెబ్బదియైదులక్షలయోజనంబులు. ఉత్తరాయణంబున సూర్యుఁడు వీథ్యంతరమునఁ దిరుఁగుచుండు. దక్షిణాయనంబున వానివెలుపల సంచరించు. అయనద్వయమందును సూర్యుఁడు నూటయెనుబదిమూఁడుమండలంబుల నాక్రమించు. మండలప్రమాణంబు పదునేడువేలయోజనంబు లని యెఱుంగఁ దగు. కొందఱు ద్విశతయోజనంబు లనియు మఱికొందఱు తిన్నూటయిరువదియొకయోజనంబు లనియు వచింతురు. విష్కంభప్రమాణం బింతియ యుండు. 498

చ. అరుణుఁడు దక్షిణాయనము ♦ నం దతి శీఘ్రగతుల్ చెలంగఁగాఁ
దిరుఁగుచు నుండు రాసులను ♦ దేకువ ద్వాదశసంఖ్యలందు నం

దరయఁగ సార్ధషట్కమె య♦హస్సున రాత్రియు నన్నిరాసులే
పరఁగుఁ ద్రయీమయాశుగతి ♦ భాసిలు నిర్విధి మానిచంద్రమా. 499

క. రాతిరి నష్టాదశవి, ఖ్యాతోడువు లనుగమించు ♦ నట్లె యహమునం
దాతరణి దాఁటుఁ దారల, నీతీరు నెఱుంగవలయు ♦ నెంతయు శ్రద్ధన్. 500

చ. అనఘ! కులాలచక్రమున ♦ నంతరమందుఁ జెలంగు నాభి యె
ట్లనయము మందమందముగ ♦ నందముగాఁ జరియించు నుత్తరా
యణమున మందవిక్రమస♦మగ్రత మీఱఁ జరించు నొల్లగాఁ
గనుకని దీర్ఘకాలమున ♦ క్ష్మాస్థలిఁ జుట్టి చనంగఁ జాలెడున్. 501

తే. ఉత్తరాయణ పశ్చిమం ♦ బౌగిఁ బదునెని
మిది ముహూర్తము లహముగఁ ♦ గుదురు నిట్లె
మందవిక్రమ మొప్ప ద్యు♦మణి చరించు
చుండుఁ బరమేశు ననుమతి ♦ యొప్పుచుండ. 502

సీ. మందమై తగిన గ♦మనముచేతఁ ద్రయోదశార్ధము ఋక్షాళి ♦ యందుఁ దిరుగు
రాత్రియందును ముహూ♦ర్తములు పండ్రెండింటిచేతఁ జరించును ♦ సిద్ధ మిద్ది
నాభిచక్రంబు మం♦దతరముగా నెట్లు తిరుగునట్లు ధ్రువుండు ♦ తిరుగు మధ్య
సంస్థమౌ మృత్పిండ ♦ సరణిఁ; ద్రింశన్ముహూర్తముల సహాస్సని ♦ తత్త్వవిదులు

ఆ. ధ్రువుఁడు తిరుగుచుండు ♦ రూఢిగా ననియును
బల్కుచుంద్రు మఱి యు♦భయదిగంత
రమున మండలములఁ ♦ గ్రమమునఁ దిరుగుఁ గు
లాలచక్రనాభి ♦ గ్రాలునట్లు. 503

క. ధ్రువుఁ డందే పరివర్తన, ము వహించు నట్టు మఁ దెలియు ♦ మునివర! యింకన్
రవి యుభయదిశాంతరమున, దివమును రాతిరియుఁగూడఁ ♦ దిరుగుచు నుండన్.

క. గతి మందశీఘ్రనామత, క్షితిఁ బరఁగును; నుత్తరాశఁ ♦ జేరినఁ బగ లొం
గతిమందాహ్వయ, రాతిరి, గతి శీఘ్రాహ్వయయు నగుచుఁ ♦ గ్రాలు మునీంద్రా!

తే. దక్షిణప్రక్రమంబునఁ ♦ దవనునిగతి, శీఘ్ర మగుఁ జుమ్ము దివమునఁ ♦ జిత్రభాను
గతియు రాతిరి మందాఖ్యఁ ♦ గాంచు నిట్లు, గతివిశేషత రాత్ర్యహః♦కల్పనమగు.

చ. సమవిషమంబు లౌగతుల ♦ సంచరణంబును; లోకపాలకుల్
క్రమమున నాల్గు దిక్కుల న♦రాతి భయంకరులై చరింతు రిం
క మునిగణేంద్రుఁడై తగున♦గస్త్యుఁడు వారలపైఁ జరించెడున్

గమనము శీఘ్రమై తనరఁ ♦ గానతిగమ్యకళావిశేషతన్. 507

సీ. నాగవీథికి దక్షి♦ణంబుగ మెఱయు లోకాలోకభూధర♦కాంతునకు ను
దగ్గిశ లోకసం♦తానకుం డగుమునివరుఁడు వైశ్వానర♦పథమునకును
వెలుపలఁ దిరుగుచుఁ ♦ గలుషహరుం డయి సౌరతేజంబు పృ♦ష్ఠమున ముందు
నెట్లు ప్రకాశించు ♦ నట్లు లోకాలోక పర్వతపృష్ఠాగ్ర♦పార్శ్వములను
తే. గాంతిమంతములుగఁ జేసి ♦ వింతపొడవు, నలరుఁ బదివేలయోజన♦ములు గిరీంద్ర
మూర్ధభాగంబు వ్యాపించి♦యుండు దానిఁ, బొగడనేరికిశక్యమౌ♦మునికళాంక.
క. ఉదయంబు నస్తమయమును, బొదలుటచే మాని వెల్గుఁ ♦ బూర్ణప్రభలన్
ముద మొదవ సూర్యుఁ జేరిన, యదనునఁ గన్పట్ట కుండు ♦ నస్తంగతుఁడై. 509
క. పరిమండల వర్తను లై, పరిభ్రమించెదు గ్రహాళి ♦ పద్ధతి యిట్లా
దరణి కళాం కోడుపు ల, గ్గిరి యంతరమందు వెల్గు ♦ ఖేటోడుయుతిన్. 510
ఉ. ఇంతయె లోకసంస్థితికి ♦ హేతువు గాఁదగు భూమి దానిపై
నంతయు శూన్యలోక మగు ♦ సంద్రు ధరాతల మిద్ది లోకముల్
వింతగఁ దోఁపఁ గాన నగుఁ ♦ బృథ్వియు, నద్ది యలోకమౌటచే
నుంతయుఁ గానరాక యతి♦శూన్య మటంచని చెప్పఁగాఁబడున్. 511
వ. ఏకారణంబున సూర్యపరిగ్రహణంబు లోకాలోకాచలంబును ధరించునో యా హేతువుచేత దానిని సంధ్య యని చెప్పుదురు. ఆకాలం బుషావ్యుష్ట్యంతరం బగు వెండియు. 512
ఆ. ఉష యనంగ రాత్రి ♦ వ్యుష్టినాఁ బగ లగు, వీని యంతరంబె ♦ యాను సంధ్య
భాస్కరాగ్ని యుగము ♦ భక్షించు రాక్షసు, లట్టికాలమందె ♦ యెనఁగుచుంద్రు.

⟶ రాక్షసులు సూర్యు నడ్డగించుట. ⟵

చ. సరసిజసూతియాజ్ఞ యిది ; ♦ శాపము వారికి నిట్లు సంధ్యయం
దరసి దివాకరాగ్నుల మ♦హాభుజశక్తి చెలంగ మ్రింగ ను
ద్ధురతరకోపవేగమునఁ ♦ దోఁచుచు నుందురు వారికెల్ల ను
స్థిరతనువుల్ బలంబు నతి♦తీవ్ర మహాద్భుతశక్తి యొప్పెడున్. 514
క. మరణంబువలకు వారికిఁ, బరమేష్ఠిసియోగ మిట్లు ♦ వఱలును గానన్
దురితాత్ములు మందేహా, సురు లొక్కట మూఁడుకోట్లు ♦ శుంభత్స్ఫూర్తిన్.
క. ఎవు డెవు డుదయించునో యీ, తపనుం డని ప్రతిదినంబు ♦ తప్పక యుదయం
బె పటుక్రమమున మ్రింగఁగఁ, గుపితస్వాంతములు వొదలఁ ♦ గోరుచునుండన్.

చ. తరణియు దీప్తరశ్ముల ను♦దారమతిం బ్రసరింపఁ జేయుచుం
గరుణ చెలంగ లోకములఁ ♦ గావఁగఁ దోఁచిన యంతఁ బోయి భీ
కరగతిఁ జుట్టుముట్టి లయ♦కాలపరేతవిభుండువోలె నా
ర్చి రయమునన్ గ్రహింపఁ దనుఁ ♦ జేరిన దుష్టులఁ జూచి యుగ్రుఁడై. 517

చ. శరతతి నాటి వారి ఘన♦సాహస మెల్ల నడంచి యుగ్రవి
స్ఫురణము వొంగ బాహుబల♦మున్ భయదం బయి యొప్ప విక్రమం
బరుదుగఁ దోఁపఁగా సమర ♦ మప్పుడు చేయఁగఁ బూను టెంచి ని
ర్భరపటుశౌర్యసార మడ♦రన్ సురవైరులు చుట్టుముట్టఁగన్. 518

మ. అరవిందప్రియు రక్షణంబుకొఱ క♦య్యాదిత్యు లుర్వీసురుల్
సరసీరుడ్భవుఁ డప్పు సంధ్యను లస♦త్సాయంతంబునన్ వేఁడి హోం
కరణబ్రహ్మసమన్వితంబుగఁ దమిన్ ♦ గాయత్రి మంత్రించి పు
ష్కరమున్ దోసిటఁబట్టి సూర్యహితమౌఁ ♦ గా కంచు వే చల్లినన్. 519

చ. జలములు చల్లినంతనె వి♦శాలమరీచులు ప్రజ్వరిల్ల దై
త్యులు వెఱఁగంది పాఱ రవి ♦ యొయ్యనఁ బూర్వపురీతి వెల్గుచున్
బలము పరాక్రమంబుఁ గడు ♦ భాసిలుచుండఁగ లక్షయోజనం
బులు వెన నూర్ధ్వభాగమునఁ ♦ బోవు మునీంద్రులు రక్షసేయఁగన్. 520

చ. ధరణిఁ జెలంగు భూసురవి♦తానము మౌనివరుల్ మహోద్యమ
స్ఫురణమునన్ మహోపస్కృతిఁ ♦ బూని యొనర్పఁగఁ దత్తపోబలం
బరుదుగ దుర్నివార గతి ♦ నందఱు పైఁబడి చంపఁబూను భీ
కర దనుజావళిం దిగిచి ♦ క్రన్ననఁ ద్రోసిన నిశ్చలాంగుఁడై. 521

తే. వాలఖిల్యాదు లైన త♦పస్వివరులు
ప్ర పొసంగిన కతమున ♦ భయము దక్కి
కమలమిత్త్రుండు ప్రోల్లస♦త్కాంతిపుంజ
రంజితుండు యథాప్రకా♦రముగ వెలుఁగు. 522

చ. అలరుచు గాష్ఠసంజ్ఞ పదు♦నైదు నిమేషము; లవ్వి ముప్పదై
కల యగు; ముప్పదై కలలు ♦ గ్రాలిన నొక్కముహూర్తమౌ; ముహూ
ర్తలలితసంఖ్య ముప్పదయి ♦ తార్కొన నొక్కదివంబు రాత్రియున్
వెలయును రాత్ర్యహంబు లభి♦వృద్ధిని క్షీణత భిన్నరూపతన్. 523

తే. ఒకముహూర్తమె సంధ్య నా ♦ నొప్పువడియు

ప్రాణవృద్ధ్యనిశం బయి ♦ యలరు ; లేఖ
మొదలు త్రిముహూర్తగతుఁ డయి ♦ పూషుఁ డలరఁ
గాల మద్ది ప్రాతస్సంజ్ఞకం బయి తగు. 524

సీ. పగటియం దైదవ ♦ భాగమై తగునది దాని కవ్వల ముహూ ♦ ర్తములు మూఁడు
సంగవకాలమౌ ♦ సంజ్ఞఁ జెన్నలరారు ; దాని కవ్వల ముహూ ♦ ర్తత్రయంబు
మధ్యాహ్నకాలస ♦ మంచితాహ్వయ మొందు; దానికవ్వల ముహూ ♦ ర్తత్రితయము
అపరాహ్ణసంజ్ఞకం ♦ బగుఁ జువ్వె;మౌనీంద్ర; దాని కవ్వల ముహూ ♦ ర్తత్రయంబు
తే. తుదమఁ జెలంగును సాయాహ్న ♦ సంజ్ఞక మయి
పంచదశకముహూర్తముల్ ♦ పగలు ; రాత్రి
యంతమాత్రమె యై యొప్పు ♦ నహములోనఁ
బంచమాంశమె యొక్కాల ♦ మంచుఁ బరఁగు. 525

క. సుమహిత ! పదునైదుముహూ, ర్తము లొక్కయహస్సుగాఁగఁ ♦ దగు వైషవమం
దు మఱియు యామ్యోదీచ్యయ,నములనఁగుఁ బెరుఁగుచుఁ దినంబులు వెడఁగా.

చ. పగలు గ్రసించు రాత్రుల దినంబు గ్రసించును రాత్రు లివ్విధిన్
సొగసుగ సర్వకాలమును ♦ శోభిలుచుండు శరద్వసంతమ
ధ్యగతము నైన కాలమును ♦ దత్త్వవిదుల్ విషువత్సమాహ్వయం
బుగ వచియించి రయ్యదియె ♦ భూ వినుతం బయి యొప్పు నెప్పుడున్. 527

క. అలరుచు సోముఁడు సమముగఁ, గళల నహోరాత్రమందు ♦ గ్రసియించును ని
ర్మల హృదయ ! పంచదశదిన, ములు పక్షం బనఁగ నొప్పు ♦ భూస్థలమందున్.

క. అవి రెండుగూడ మాసం, బవు సౌరము లగుచుఁ దనరు ♦ నట్టివి యవి రెం
డు వఱలు ఋతుసంజ్ఞకమున, నవి మూఁడయనంబు వర్ష ♦ మవి రెండైనన్. 529

వ. నిమేషవిద్యుత్తు లేకార్థకంబు లగు నవి పదునైదైనఁ గాష్ఠ యనంబడు. అవి ముప్పదైనఁ గరాసంజ్ఞకం బగు. 530

క. మానచతుష్కవికల్పిత, మై నెగడెడుకాల మయ్యె ♦ నబ్దాత్మక మా
మానితవర్షము మరలన్, జానుగఁ బంచవిధ మగుచు ♦ త్స్థానస్థలి నలరున్. 531

ఆ. ఐదువిధము లగుచు ♦ నలరు నక్కాలంబు, యుగ మనంగ నొప్పు ♦ చుండు వినుము
సన్మునీంద్ర ! వరుస ♦ సంవత్సర, పరివ, త్సరము లటు లిడాఖ్య ♦ నమయ మఱియు.

క. అనువత్సర వత్సరములు, మునివర ! యీయైదుఁ గలిసి ♦ మొనసి యుగ మనం
బనుఁ ద్రింశచ్ఛతపర్వము, లినయుగమునఁ బూర్ణ మగు న ♦ హీనతఁ జుమ్మీ. 533

క. వనజహితుని యుగమునఁ బదు, నెనిమిదివందలును మీఁద ♦ నిఁక ముప్పదియుం
దినములు, ఋతువులు ముప్పది, గన నగు నయనములు పదియు♦త్స్నానురపర్యా!

సీ. శతములు మూఁడు పం♦చదినములను గూడు నఱువది దినము లౌ ♦ నర్కునబ్ద
పరిమితం బబ్బంగి ♦ భాస్కరుమాసమం దలరు ముప్పది రాత్రు ♦ లట్లు ఋతువు
నం దేకషష్టియ♦హస్సులు వెలువారు నయనంబునందు సూ♦ర్యదినము లౌక
శతమశీతియు మూఁడు♦సంఖ్య లీవిధముగ వర్ణింతు రఖిల వి♦ద్వాంసులు మఱియు
తే. సౌరచాంద్రనాక్షత్రముల్ ♦ సావనంబు
మానము లివి చతుస్సంఖ్య ♦ మహిఁ జెలంగు
చుండును బురాణములయందు ♦ నున్నమాన
ము లివియే వ్యావహారిక♦ములు మునీంద్ర! 535

క. శ్వేతాద్రికి నుత్తర మగు, భూతలమున శృంగవంత♦భూధ్రము వెడఁ గై
చేతోమోదము నింపుచు, నాతతముగ నొప్పుచుండు ♦ ననమం బగుచున్. 536

చ. అలరుఁ ద్రిశృంగముల్ నభము ♦ నంటుచు నున్న వటంచుఁ దోఁప ను
జ్జ్వలతరరత్నకాంతులను ♦ వర్ణ్యముగా నటుగాన నే యిలా
స్థలమున శృంగవంత మను ♦ చారుతరాహ్వయ మబ్బె దాని క
వ్వల విను దాని చిత్రతర♦భాసురశృంగచరిత్ర మెంతయున్. 537

వ. ఇ ప్పర్వతంబున కొక్క మార్గవిష్కంభంబు చెప్పంబడు మఱియు. 538

చ. శతమఖు దిక్కునన్ నడుమఁ ♦ జారు హిరణ్మయశృంగ మొండు సం
స్తుతిఁగను; దక్షిణంబుగను ♦ దోఁచెడు శృంగము రాజతంబు ద్ర
క్తతిరుచిరంబు నై స్ఫటిక♦కాంతుల భాసిలుచుండు ; సాంద్ర ర
త్నతతిమయంబు నుత్తరము♦నం దగు శృంగము స్తోత్రపాత్ర మౌ. 539

క. శృంగత్రయమున నెప్పు డ, భంగాప్రతిమానభూతి ♦ భాసిలుచుంటన్
శృంగవదాహ్వయ మవనిఁ ద, గం గుదిరెను బాగడఁ దరము ♦ గా దెవ్వరికిన్.

చ. ఖరరుచి యాధరేంద్రమునఁ ♦ గ్రాలెడు పూర్వపుశృంగమందు నే
తరుణమునన్ వసింపఁ జనుఁ ♦ దా నవుడే గతి మధ్యమం బగున్
బరఁగు శరద్వసంతముల ♦ భాసురమధ్యమభాగ మప్పు డా
నరిగ దివానిశంబులను ♦ సారసమిత్త్రుఁ డొనర్చుఁ బ్రీతితోన్. 541

చ. హరితము లై మనోజ్ఞములు ♦ నైనహయంబులు పొల్పుమీఱ భా
స్కరు రథవర్యముం గడఁగి ♦ సంతతమున్ జవ మొప్ప లాగుచున్

సరసిజ రక్తకాంతులకు ♦ సాటి యనం దగు పద్మమిత్త్రు ని
ర్భరరుచిసంప్రసారమున ♦ భాసిలుచుండు మనోహరంబుగన్. 542

తే. అజతులారాసులందు ది♦వాకరుండు
సంచరించుచు నుండఁ బం♦చదశసంఖ్య
లగుముహూర్తము లహము త్రి♦యామ యంతి
య యయి పొలుపారుచుండు సం♦యమిశశాంక. 543

చ. వనజహితుండు కృత్తికల ♦ ప్రాథమికాంశము నొందియుండఁగాఁ
గన నగు నవ్విశాఖల స♦ఖండశశాంకుఁడు తుర్యభాగమం
దును ; రవి యవ్విశాఖలను ♦ దోఁచునొ మూఁడవభాగమందు న
వ్వనజవిరోధి కృత్తికల ♦ పై వెలుఁగొందుచు నుండు సంయమీ. 544

క. ఆకాలమె విషువంతము, ప్రాకటశుభదాయకంబు ♦ బహుపుణ్యఫలం
బై కానంబడునంచని, తేకువ మౌనీంద్రు లండ్రు ♦ దృఢతరరీతిన్. 545

క. దినకరునివలన విషువము, వనజరిపునివలనఁ గాల♦వైభవమును గ
న్గొనఁ దగును రాత్రి పగలును, గను సామ్యము విషువమునకుఁ ♦ గాలం బిది యగా.

ఉ. అత్తఱి శక్తికిం దగిన ♦ యట్లు సమర్థము నైనదానముల్
జిత్తము పల్లవింపఁ దమిఁ ♦ జేయఁ బితృప్రవరుల్ ముదంబు మై
నిత్తు రభీష్టజాలముల ♦ నెంతయు భక్తి యథోక్తరీతి వి
ప్రోత్తము లుల్లసిల్లునటు ♦ లొప్పుగ దాన మొసంగ మే లగున్. 547

చ. సురలకుఁ బ్రీతిగా విభవ♦చోగతి విప్రులకుల్ ధనంబు లం
బరములు భూమి గోధనము ♦ భర్మమయాభరణంబు లీయ సుం
దరసుతు లాది గాఁ ఫలవి♦తానము నొందును విప్రు లన్న ని
ర్జరులకు నాననంబులు, సు♦రల్ గొనువారు తదాన్యసంగతిన్. 548

సీ. ఊనాధిమాసంబు ♦ లొగిఁ గలాకాష్ఠలు పరఁగు ముహూర్తముల్ ♦ పౌర్ణమాసి
యనుమతి రాకలు ♦ ఖ్యాత మౌ మఱి సినీవాలికుహూఖ్యాతి ♦ వఱలునట్టి
యమవసయును నివి ♦ యరయంగఁ దగినవి పితృదేవతాది సం♦ప్రీతిదములు
మాఘఫాల్గుణములు ♦ మధుమాధవంబులు శుక్రమాసంబును ♦ శుచియు నివ్వి

ఆ. యుత్తరాయణముగ ♦ నొప్పారు, శ్రావణ, భాద్రపదము లిషము ♦ భవ్యకార్తి
కంబు మార్గశీర్ష♦కంబు సహస్యంబు, దక్షిణాయనముగఁ ♦ దనరుచుండు. 549

ఈ. పంచవత్సరములు ♦ బ్రహ్మపుత్త్రిలు నార్త
వంబు లనుచుఁ జెప్పఁ♦బడును; వాని

వలన ఋతువు లయ్యె వాని నుండియె యార్త
వంబు లయ్యెఁ జుమ్ము వరమునీంద్ర! 550

క. కావున ఋతుముఖ యయ్యెను, మావాస్యయు దానినుండి మానితవిషువం
బావహిల్లె, దేవపితరుల, కావానం బందుఁ దృప్తి యగుఁ గాన మునీ! 551

ఆ. పర్వ మెఱిఁగి దేవ వరపితృసంతృప్తి
పొందఁ జేయవలయు భూరిదాన
ములను మానవుండు మూఢత నూరక
యుండరాదు, దాన నొందుఁ గీడు. 552

చ. మునివర! సర్వపర్వగణముఖ్యముగా విషువత్తు నూరినం
ఘనుతిని గాంచె భక్తిమెయిఁ గాంచన రత్నమహీముఖంబులన్
ఘన మతులైనభూమిసురకాంతుల కర్పణ చేయ వాంఛితా
ర్థనికరముల్ ఫలించుఁ బితృదైవతపూజయె ముఖ్య మేరికిన్. 553

క. లోకమున దాననే యీ, లోక మటం చెఱుఁగవలయు లోకాలోకా
ఖ్యాక మదియే సుమీ యిఁక, లోకప్రతిపాలకుల విలోకింపఁ దగున్. 554

క. వారలు లోకాలోకకు, ధారిపరాంతరమునందు దయ మెయి జగముల్
గారవమునఁ గాపాడుచు, భూరిపరాక్రమము మెఱయఁ బొల్తురు గడఁకన్. 555

చ. నలుగురు వారు భూతతతి నాశము గాంచెడు నంతదాఁక దో
ర్బలగురుసాహసంబు లలరన్ ధరణీధరవర్యమందు లో
కులసుఖదుఃఖముల్ గనుచుఁ గోరినభక్తులవాంఛితార్థముల్
బలిమి నొసంగుచుంద్రు రిపువారభయంకరమూర్తు లారయన్. 556

వ. వారు సుధాముండు, వైరాజుండు, కర్దమ, శంఖవు లనం బరఁగుదురు. హిరణ్య రోముండు, పర్జన్యుండు, కేతుమంతుండు, రాజనుం డనునామాంతరంబులు వారి కలరుచుండు వెండియు. 557

తే. నిర్జితద్వంద్వు లభిమాన వర్జితాత్ము
లగుచు నిస్సీము లై వార లద్రిపైని
నాల్గుభాగములందు సంతతము మీఱి
వాస మొనరించుకొని యుంద్రు వైభవమున. 558

క. పితృయాన మొప్పెడున్ ముని, పతియైనయగస్త్యుఁ డుండు పదమునకు నుదక్
క్షితి నజవీథికి దక్షిణ, మతిపావన మగ్నివసతి కది బాహ్యమునన్. 559

చ. మును లట నగ్నిహోత్రగణముల్ చెలువారఁగ సత్ప్రజాయుతుల్

వనజభవాంఘ్రి సేవకులు ♦ పావనమూర్తులు నై జగజ్జనా
వనచణులై ప్రజాతతిని ♦ భక్తజనావళి కిచ్చుచుం జిరం
తనపితృయానమందుఁ బ్రమ♦దంబున వర్తిలుచుందు రెప్పుడున్. 560

ఆ. మంచిదీవనల స♦మగ్రభూతారంభ, కర్మములను సార్థ♦కములు గాఁగఁ
జేయ ఋత్విజు లయి ♦ సిద్ధాత్ము లగువారి, వసతి దక్షిణముగ ♦ వఱలుచుండు.

చ. జనులకు మేలుఁగోరి మది ♦ శాంతము పూని సమస్తకర్మముల్
ఘనవిధిరీతిఁ జేయుటకుఁ ♦ గాఁ బనిపూని వసించువారు, భూ
తనిచయవృద్ధిఁగోరుచు ని♦తాంతతపోనియతిన్ జెలంగువా
రనితరసాధ్య తేజముల ♦ నంది యొసంగెదు వారు, వారలే. 562

మ. ఊతి లేనట్టిపదంబులన్ మెలఁగి కా♦ర్శ్యం బందుధర్మంబులన్
వితతాహంకృతి మీఱునట్టిప్రజలన్ ♦ వేగంబ వీక్షించి స
న్మతిఁ దా నీక్షితిఁ బుట్టి క్షీణమగు ధ♦ర్మవ్రాతమున్ దొంటి య
ట్లతి సత్వంబున నిల్పియేఁగుదురు స్వ♦స్వావాసముం బొందఁగన్. 563

చ. ప్రతియుగమందు నీవిధి న♦వార్యతపోనియతుల్ మునీశ్వరుల్
క్షితి జనియించి బాధలను ♦ జెందియుఁ బూనికవీడ కెంతో శ్ర
ద్ధ తనర వేదమార్గముల ♦ ధారుణి నిల్పి ప్రజాతతిన్ దదీ
రితఘనమార్గమందుఁ జను♦రీతి నమర్చుచు నుంద్రు వేడ్కతోన్. 564

ఉ. ముందు జనించి ధర్మముల ♦ భూరితరప్రతిభావిశిష్టతన్
బొందుగ మానవావళికి ♦ బోధనచేయుచు నుండ వారియం
దుం దగఁ బుట్టి వారు చనఁ ♦ దొల్లిఁటిరీతినిఁ దామె తెల్పుచున్
మందమనీషులై తనరు ♦ మానవకోటుల నుద్ధరించుచున్. 565

క. దివి కేఁగుచు మహిఁ బుట్టుచు, సవనంబుల దేవతలను ♦ సంతృప్తులఁ జే
య వసుధధర్మంబుల మానవులకు బోధించుచుంద్రు ♦ నయ మేపారన్. 566

చ. వెనుకటివారియందుఁ గడు ♦ వేడుకఁ బూర్వులఁ బూర్వులందు నా
వెనుకటివార లీ విధిని ♦ విచ్యుతి ధర్మము లెప్పు డొందు న
ప్డు నిఖిలమౌను లుద్భవముఁ ♦ బొందుచు ధర్మము వృద్ధినొందుటం
గని చనుచుంద్రు ప్రాగ్వనతిఁ ♦ గాంచఁగ నిమ్మోయి మౌనిపుంగవా. 567

చ. పగలును రాత్రియుం దిరుగు ♦ పద్ధతి ముందును వెన్కఁగా మునీ
శగణము పుట్టుఁబోవు; మఱి ♦ సర్వజగంబులు నాశ మొందు దాఁ

కఁగడఁగి పూర్వధర్మముల తత్స్థలి నిల్పుచు నుంద్రు పూన్కి మై
విగతజరాంత్యులయ్యు ముని వీరులు లోకులమేలు కోరుచున్. 568

క. ఎనుబదియెనిమిది వేల, మ్మునివర్యులసంఖ్య; వారు పూజ్యగృహస్థుల్
వనరుద్బాంధవు దక్షిణ, ఘనపదమున నుంద్రు సర్వకాలము ప్రీతిన్. 569

ఉ. వేఁడి వెలుంగు శీతరుచి వేడుకమీఱఁగ నెంతదాఁక నై
దోఁచుగ నింగి నుండుదురొ తోరపుఁబ్రీతిని నంతదాఁక నీ
బాడబవర్యు లంబురుహబాంధవుఁ డెయ్యెడ నుండు దానికిం
బోడిగ దక్షిణంబుగను బొల్తురు లోకులసేమ మెన్నుచున్. 570

సీ. కర్మరు లౌమహాని కాంతులపరిసంఖ్య యిట్టు లొప్పును భూమి నెవరు పుట్టి
నయము నిల్పుచు కర్మశాసనముల నొందిరి సిద్ధులయ్యుఁ దత్కారణమనువదింతు
లోకసంవ్యవహార లోలుపు లై యుంట సంతానవాంఛల నరగఁ గనుట
ద్వేషేచ్ఛలం బ్రవృత్తిని గల్గియుండుట మైథునాసక్తిని మమతఁ గనుట

ఆ. గామసంప్రవృత్తిఁ గనుటయు విషయసం, సేవనంబు గనుట సిద్ధు లయ్యుఁ
గారణముల వీని చే రయంబున మృతిఁ, బొంది స్వస్థలముల నొందుచుంద్రు.

క. సంతానకాంక్షు లౌముని, సంతతు లీద్వాపరమున జన్మించిరి వీ
రెంతయు లోకోపకృతిఁ, నంతతమును జేయుచుంద్రు సంఘముగాఁగన్. 572

చ. వినుము మునీంద్ర ! సప్తమునివీథికి దక్షిణమందు నాగవీ
థిని మును చెప్పినాఁడఁగద తేటగ దానికి నుత్తరంబునం
దనుపమనూర్యమార్గమున గాదట నుత్తరమందు నెద్ది యో
ఘనపథ మద్ది నిర్జరనికాయము లేఁగెడుమార్గ మౌఁ జుమీ. 573

ఆ. దేవయాన మద్ది దేదీప్యమాన మౌ, నందు నుండుసిద్ధు లమలమతులు
బ్రహ్మచర్యరతులు ప్రజను గోరరుగాన, విజితమృత్యువు లయి వెలయుచుంద్రు.

వ. ఎనుబదియెనిమిది సహస్రసంఖ్య గలయమ్మహాసిద్ధమును లూర్ధ్వరేతస్కు లుద
క్మార్గము నాశ్రయించి జగత్ప్రళయపర్యంత మా దేవయానంబున నొప్పు
చుందురు. 575

సీ. వారు వ్యవాయంబు వర్జించి లోకసంయోగంబు విడనాడి యూర్ధ్వరేత
సులు భూతహితకర్మముల వీడి ద్వేషేచ్ఛలను మాని సంతతులను దలంప
కెప్పు డకాము లై యొప్పుచు నుండుట మొదలగుకారణములను సిద్ధు
లై యమృతత్వంబు నంది రాభూత సంప్లవ మగుస్థానమ్ము పరఁగ నమృత

ఆ. భావ మొంది మఱియు ♦ వారలు త్రైలోక్య, సంస్థితికిని దార♦సంగ్రహంబుఁ
జేయకుంట యజ్ఞ ♦ సిద్ధి లేకుండుట, నంత మొందువారు ♦ నింత యిదియె. 576

చ. మును లగువీరి కూర్ధ్వతల♦మున్ మఱి యుత్తరభాగమున్! సుపా
వనమును నైనస్థానమున ♦ భాసిలుచుండు ధ్రువుండు సన్మునీ
వినుతము భాసురంబు నగు ♦ విష్ణుపదంబు తృతీయ మంబరం
బునఁ జెలువారు నప్పదమె ♦ పొల్పగు సాటియె లేక యెప్పుడున్. 577

చ. జను లెటఁ బోయి దుఃఖమును ♦ స్వాంతమునందును జెందరో సుధీ
వినుతము శాశ్వతం బదియె ♦ విష్ణుపదంబు పరంబు నా ధ్రువా
దినిఖిలలోకసాధకులు ♦ దివ్యపదంబున నందు నుందు రో
మునివర! వర్ణ్య మద్దియు వి♦భూతిద మద్దియె శాశ్వతం బదే. 578

దేవగ్రహానుకీర్తనము.

క. అని యివ్విధి స్వాయంభువుఁ, డనుమనుకాలంబునందు ♦ నంతరముల ఖే
టనిచయగతులను దెల్పితి, విను మిఁకఁ దెల్పెదను భావి♦వివిధమనువులన్. 579

చ. అన విని రోమహర్షణు మ♦హామతిఁ గన్గొని మౌను లెల్ల ని
ట్లనిరి వచింపు మా కిఁక గ్ర♦హంబులచారము; ఖేటముల్ దివం
బున నొకగుంపుగాఁ గలిసి♦పొల్తురొ వేఱుగ వెల్గుచుందురో
ఘనమతి యెవ్వఁ డీగ్రహని♦కాయముఁ ద్రిప్పునొ స్వేచ్ఛఁబోవునో. 580

ఉ. తెల్లము గాఁగ సంశయము ♦ తీఱఁగఁ జెప్పుము మౌనివర్య! మా
యుల్లము లీకథన్ వినఁగ ♦ నుద్యము మొప్పఁగ బూని యున్న వీ
సల్లలితానులాపములఁ ♦ జయ్యనఁ జిత్తములుం బ్రమోదసం
ఫుల్లము లై యెసంగునటు ♦ భూరికృపామతిఁ జేయవే యనన్. 581

మ. పరమామోదరసప్రవాహమున నీ ♦ భవ్యేతిహాసంబు ము
న్న రహిం జేయును నిశ్చయం బె యయినన్ ♦ గాథావతంసం బి దీ
శ్వరునిన్ మోహితుఁ జేయు నన్న మనుజ ♦ వ్రాతంబులన్ జేయ దే
వరగాథన్ వినిపింతు దీని వినుఁడీ ♦ భవ్యాత్ములారా! తమిన్. 582

చ. సుర లిటు నాల్గుదిక్కులను ♦ శుంభదభంగురవిక్రమక్రమం
బరుదుగఁ దోఁప లోకముల ♦ నారసి ప్రోచుచునుండ వారిపై
గురుతరశక్తిమీఱ సుర♦కోటులు నంతతమందఁగా మనో
హరగమనంబు మీఱ ధ్రువుఁ ♦ డందు వసించు ధ్రువత్వ మొందుచున్. 583

క. ఆతఁడు మేఢీభూతుం, డై తనరుచు భౌమముఖ్యు ♦ లగుగ్రహములతో
శీతరుచి తీక్ష్ణరుచులను, నాతత మగుశక్తిఁ ద్రిప్పు ♦ ననవరతంబున్. 584

తే. ఆతఁ డుత్తానపాదున ♦ కాత్మజుండు, సాధువినుతతపశ్శక్తి ♦ సంయుతుండు
విష్ణుదత్తవరుండు సం ♦ వీతకిల్బి, షుండు మహనీయమూర్తి గు♦రుండు ఘనుఁడు.

చ. తిరుగుచు మంద మార్గతిని ♦ ద్రిప్పుచు సూర్యముఖగ్రహాళి నం
బరమున వెల్గుచుండఁగను ♦ భానుముఖగ్రహపుంజ మేఁగ న
త్వరముగఁ దారకావితతి ♦ వారలతోడన చక్రభంగిగాఁ
దిరుగుచునుండు నాధ్రువుఁడు ♦ ద్రిప్పును స్వేచ్ఛఁగ వాని నన్నిటన్. 586

మ. హరిదశ్వుండును శీతరశ్మి భచయం ♦ బన్యంబు నాతారకో
త్కరముల్ వాతవికార మై విధినియు♦క్తం బై గదుల్ దీర్ఘ మై
పరమామోదద మౌప్రభాతతి దముల్ ♦ బంధింప నుందుర్ నిరం
తరముల్ గట్టువడంగఁ జేయు ధ్రువుఁ డం♦తన్ బంధనస్థాన మౌ. 587

చ. సరసిజముఖ్యఖేచరుల ♦ చారము కాలము యోగభేదముల్
పరఁగెడు నస్తమ ట్లుదయ♦పద్ధతి దక్షిణసౌమ్యనామతన్
నరసుతిఁ గాంచుచున్నయయ♦నంబులు ఖేచరవర్ణముల్ నిరం
తరము ధ్రువానుసారముగఁ ♦ దప్పగ వర్తిలుచుండు నెప్పుడున్. 588

తే. వసుధ నుత్పాతములు విషు♦వంబు వర్ష !
ధర్మ, హిమములు రాత్రిసం♦ధ్యలు దినంబు
ప్రజల శుభ మట్లె యశుభంబు ♦ వఱలు ధ్రువుని
నుండియే యంచుఁ దలఁపుడీ ♦ యుద్యమమున. 589

సీ. ధ్రువదత్తశక్తియై ♦ తోయజమిత్త్రుండు జలములనెల్లను ♦ సంగ్రహించి
వర్షించుఁగాననే ♦ ద్వాదశాత్ముఁడు కాలహవ్యవాట్తుల్యుఁడై ♦ యంబరమునఁ
బరివర్తనంబున ♦ భానంతతిని దిశల్ వెలుఁగంగఁ జేయుచు ♦ విపులకిరణ
తతిచేత వాయుయు♦క్తత భూతలంబెల్ల జలమయంబుగఁ జేయు ♦ శక్తికలిమి

తే. నబ్జవైరియు సూర్యపీ♦తామృతమును, సంక్రమించును; బవమాన ♦ సహితనాడి
కాసమూహంబుచేత లో♦కప్రవృత్తి, జరగుచుండును మునులార! ♦ సంతతంబు.

చ. సితకరునుండి చారుజల♦శీకరముల్ వెస నన్నమందు సం
స్థితిఁ గను వారిదౌఘములు ♦ తీవ్రసదాగతి తాడితంబులై
క్షితిపయి నీరముల్ విడుచుఁ ♦ జెల్వుగ నీగతి మాటిమాటికిన్

జ్యోతిఁ గనుచుండు జీవనము ♦ లొయ్యన నాశము నొంద వెవ్వడున్. 591

క. పరమేశ్వరుఁ డీమాయను, బరఁగఁగ లోకములు నిల్వ ♦ బహుళప్రజ్ఞా
కరశక్తిఁ జేసె వినుఁడో, కృరహస్యము మౌనులార! ♦ కడఁగి వచింతున్. 592

క. ఏతన్మాయావ్యాప్తం, బై తనరుఁ ద్రిలోకములు స♦మంజసముగ నీ
భూతలమున నెవఁడేనియు, నీతథ్యం బెఱుఁగలేక ♦ యెంచు నిజముగన్. 593

సీ. వేయినేత్రంబులు ♦ వెలయంగ విశ్వేశుఁ డై ప్రజాపతి యయి ♦ యఖిలలోక
కర్తయుఁ బాలకుం ♦ డార్తపరిత్రాణ నిపుణుండు నామహి ♦ నెగడుచుండు
నాదివాకరుఁడు; లో♦కావళి కెల్లను బ్రాణతుల్యంబు నై ♦ పరఁగు నుదక
మది సోమబింబంబు ♦ నందుండి జాఱుసోమాధార మై యుండు ♦ నఖిలలోక

తే. మిద్ది తథ్యం బటంచును♦నెఱుఁగవలయు,సూర్యునుండి యుష్ణంబును♦సోమునుండి
శీతమును గల్గు నీయుష్ణ♦శీతయోగ, మున ధరింపఁగఁబడు లోక♦ములు సతంబు.

చ. పరమపవిత్ర మై తనరి ♦ భావుకదానచణాంబువాహ మై
పరశివశీర్షసంస్థ యయి ♦ పర్వెడుగంగయు భద్రసోమ యన్
సరిదవతంసముల్ విమల ♦ చారుజలంబుల నొప్పుచున్న సుం
దరనదు లన్నియున్ దగు సు♦ధారుచిపూర్ణ సహాయసంపదన్. 595

తే. సర్వభూతాంగములయందు ♦ జలము లుండు, జంగమస్థావరస్థిత♦జలము లెల్ల
దహ్యమానంబు లై భూమి♦తలమువిడిచి, యూష్మరూపంబునన్ దివి♦కోలిఁ బోవు.

చ. జలధరరూప మొందు నది ♦ స్థాన మగున్ ఘనవారిదాళికిన్
సలిలజమిత్రుఁ డాశ్మరుచి♦జాలములన్ సలిలంబుఁ బీల్చి భూ
తలమున వర్షరూపముగ ♦ దాని నొసంగును భూతరాశికిన్
జలనిధినుండి గాలివల♦నన్ జలమున్ గ్రహియించుభావళుల్. 597

క. అమృతోపమంబు నై స, స్యములకు సంజీవనంబు ♦ నై తనరుచు నీ
రము వెలుఁగు లోకములకున్, గమలమె జీవనద మగుచుఁ ♦ గానఁబడుఁ జూడీ.

చ. సరసిజమిత్రుఁడున్ ఋతువ♦శంబున మేఘమునందియే మనో
హరసితనీలరశ్ములను ♦ నందఱ మేలును గోరి యిచ్చుఁ బు
ష్కరములు మేఘజాలముల ♦ సంతతమున్ వసియించి యుండి యు
ర్వరఁ బడు వాయుఘాతమున ♦ వర్ష మటందురు దానినే నరుల్. 599

తే. ధారగా నీరములు భూత♦తతికి హితముఁ, గోరి పవమానమిశ్రము♦లై రయమున
నంతటను బడుచుండును ♦ నాఱునెలలు, సస్యవృద్ధికి మనుజకు♦శలముకొఱకు. 600

తే. అమృత మియ్యది స్తనిత, వాయవ్య, వైద్యు,
తాగ్నిసంభవనామమ్ము ♦ లలరఁ బరఁగుఁ
దనువుచుండుట మిహి యను ♦ ధాతువునకు
నర్థ మౌటను మేఘాఖ్య ♦ సార్థక మగు. 601

క. ధరియించును సలిలంబుల, ధరణిం బడకుండఁ గాన ♦ ధారాధరమౌ
వరమతు లభ్రం బందురు, సురుచిరశబ్దార్థ మిట్లు ♦ సొంపు వహించున్. 602

సీ. జలధరంబులు దివి ♦ సంభవిల్లును మువ్విధంబుల నామముల్ ♦ తనరు వరుస
నాగ్నేయములు మఱి ♦ యవల బ్రహ్మజములు పక్షజంబులునాఁగఁ ♦ బరఁగు వాని
సంభవం బెఱిఁగింతు ♦ సంతసంబున నుష్ణజములెయాగ్నేయము ♦ లమలములును
ధూమసమ్మిళితముల్ ♦ తొడరి దుర్దినశీత వాతగుణంబులు ♦ వఱలఁ బొలుచు
తే. మత్తదంతివరాహశాఖ ♦ మహిషరూప
ముల ధరించుచు భూతలంబునకు వచ్చి
స్వేచ్ఛఁ దిరుగుచుఁ గ్రీడించు ♦ వివిధగతులఁ
జెలఁగి జీమూతనామప్రసిద్ధిఁ బొందు. 603

చ. జలదము లివ్వియే త్వరగ ♦ శంబరముం గురియంగ లేక భీ
తిలునటు నార్చుచుం మెఱుపు ♦ తేజము చాలఁగ లేక మూక మౌ
జలధర మన్నపేరు గని ♦ చాలఁగఁ బెద్దది యైన యాకృతిం
గలిగి మహావహం బనెడు ♦ గంధవహానుచరంబు లై తగున్. 604

తే. పర్వతాగ్రనితంబాళిఁ ♦ బరఁగి వృష్టిఁ
గురియుఁ గ్రోశార్ధమితమును ♦ గ్రోశమితము
నైన దూరమ్మునందుండి ♦ యమ్మహాంబు
దములు బిసకంఠి శాగర్భదములు సుమ్మి. 605

క. శతధృతినిశ్వాసోద్భవ, ము తటిత్సుప్రియవరంబు ♦ భూరిగభీరా
కృతి విద్యుద్గురుగుణసం, యుతి తనరఁగ మేఘవితతి ♦ యొప్పుచునుండున్. 606

చ. ఘనతరతన్మహాజలద ♦ గర్జను భూమి చలించి సంతసం
బును గనుఁ బట్టభద్రుఁ డయి ♦ పొల్చినభర్తను గాంచురాజ్ఞియ
ట్లనువుగ ఖావనంబును సంహార్యవిభూతిని గాంచుఁ జూడుమీ
మునిగణనాథ! మేఘముల ♦ భూరిచరిత్ర మి దిట్లు పొల్చెదున్. 607

క. సరగున వర్షాకాలము, పరిసరమున కేఁగ మేఘపంక్తులు భూతో

త్కారకుశలార్థము వృష్టిని, ధరపైఁ బడునట్లు చేయుఁ ♦ దగినవిధమునన్. 608

సీ. ప్రవహము నానొప్పు♦పవమాను నమ్మేఘతతి యాశ్రయించి యెం♦తయును బ్రీతి
యోజనమాత్రమై ♦ యొప్పుదూరంబున సార్ధయోజనముగ ♦ నైన నిలిచి
వర్షించుచుండు న♦వ్వారిదగర్భంబు మువ్విధంబుల నుండు ♦ భూరిరవము
చెలువార విశ్రాంతి ♦ చేకొనకయె ఘనాసారంబునఁ దన్పు ♦ తమను నింకఁ

తే. బుష్కరావర్తకాభిఖ్య ♦ బొలుచుజలద, ములు తృతీయంబు లవిశక్ర♦వలనఁ దెగిన
భూధ్రపక్షాళివలనను ♦ బుట్టుఁగావు, గమనమును భూతహితబుద్ధిఁ ♦ గ్రాలనలరు.

మ. జలమాత్సర్యము మీఱఁ దజ్జలదముల్ ♦ సాంద్రధ్వనిం జేయు; భీ
తిలుచుండుఁ జనముల్ తదీయరభసో♦ద్రేకంబు వే గాంచి యు
జ్జ్వలనానావిధరూపముల్ గొనుచు సం♦వర్తాగ్నిసాయంబునఁ
బ్రళయం బౌ సమయంబునఁ గురియు వ♦ర్షంబుఁ మహోత్సాహతన్. 610

చ. ఘనతతు లివ్వియే ప్రళయ♦కాలమునం గురియుఁ భయంకర
ధ్వని నిగుడంగఁ జేయుచు ని♦తాంతము భీతిలునట్లు లోకముల్
మునిగణనాథ! యీయువియె ♦ భూరితనుత్వము లొంది భూస్థలం
బును జలరూపతఁ గనెడు ♦ పోలికఁ జేయును దీర్ఘకాలమున్. 611

తే. వీనికంటెను మఱి పవ♦మానుఁ డేచి, విసరఁగా నివ్వియుఁ విజృం♦భించి మించి
కల్పసాధకరూపతఁ ♦ గ్రాలియుండ, భేదనము చేయుచుండును ♦ భీకరముగ. 612

చ. వనజభవుండు లోకహిత♦భాసురచిత్తుఁడు నాల్గుమోములుఁ
దనరఁగఁ బుట్టె నెవ్వఁడు వి♦ధాతృముఖానిలునుండి యప్పుడే
జననమునొందె నీజలద ♦ సంతతి యిప్పటియబ్జజాండముఁ
మునుకొని కావఁ బూను నిది ♦ భూరిశతక్రతు నాజ్ఞపెంపునన్. 613

తే. వీనికెల్లను సర్వదా ♦ స్థాన మాను
ధూమ మీఘనవితతికి ♦ స్వామి యరయ
ఘనుఁడు పర్జన్యుఁడును మతం♦గజము లమల
దిగ్విరాజితములు నాఁగఁ ♦ దెలియవలయు. 614

క. కరి పర్వత మేఘములకు, ధరణిని ఫల మొండు గాఁగఁ ♦ దనరును; మఱి పు
ష్కరమే జనస్థాన, మ్మురగములకుఁ గూడ నదియె ♦ యుత్పత్తి కగుఁ. 615

చ. నిరతము సస్యవృద్ధిఁ దమ♦నెమ్మదులం దలపోసి దిగ్గజో
త్కరమును, మేఘనాయకతఁ ♦ గ్రాలెడు నాతఁడు పంచమర్తుపుం

గరము ప్రియంబు మీఱఁ గని ♦ గాఢతుషారవృష్టి నొక్కటన్
ధరణిని బర్వఁ జేయు గడు ♦ ధాత్రి ననుజ్ఞను బూని యాదటన్. 616

క. పరివహవాయువు తగఁ బు, ష్కరములఁ గడు నాశ్రయించుఁ ♦ గంజజునాజ్ఞన్
ధరణీసురులార! వినుం, డరసి వచించెదఁ దుషార ♦ మమరెడురీతిన్. 617

చ. హరుఁడు భగీరథుండు తప ♦ మారఁగ సల్పిన మెచ్చి యాతనిం
గరుణ మెయిన్ గృతార్థమతిఁ ♦ గా నొనరింపఁ దలంచి మించి యం
బరమున నుండి క్రిందఁ బడఁ ♦ బాఱెడుగంగను స్వీయశీర్షవి
స్ఫురితజటాటవీస్థలిని ♦ బొల్పుగఁ దాల్చెను లీలపోలెఁ దాన్. 618

శా. ముష్మార్గంబులఁ బోవఁజాలు సుదతిన్ ♦ బుణ్యాత్మ నభ్రస్థలిన్
సమ్మోదంబున భంగసంతతుల హ ♦ స్తక్షేపముం జేయు చం
ద మ్మొప్పన్ గురుమత్ప్రదార్భటుల నం ♦ దం బొంది యుర్వీస్థలిన్
గ్రమ్మం బూనినయట్లు పల్కుగతితో ♦ రాజిల్లు గంగానదిన్. 619

చ. గిరిశుఁడు లీలఁబోలె గురు ♦ కీర్తిని లోకము నిండఁజేయఁగా
ధరణిపుఁ డా భగీరథునిఁ ♦ దప్పక ప్రీతినిఁ బొందఁజేయఁగాఁ
గరుణ చెలంగఁగా నపుడె ♦ గంగను బెట్టె శిరంబునందు ని
ర్జరవరులున్ బళీ యనుచు ♦ సన్నుతి చేయుచునుండ లీలతోన్. 620

ఆ. చెలఁగు గంగనుండి ♦ క్షితిఁ బడుకీలాల, సంతతులను దిక్ష్న ♦ సామజములు
పృథుకరాఘములను ♦ వెదఁజల్లు నద్దియే, శీకరం బటంచుఁ ♦ జెప్పఁబడును. 621

తే. అట్టిగజములు గలచోటి ♦ కిరయ యామ్య
మందు సిహారభూధర ♦ హరిహాయునకు
నుత్తరంబునఁ జెలువారు ♦ నొక్కకొండ
హేమకూటాఖ్య నయ్యది ♦ యొసఁగుచుండు. 622

క. అది యుత్తరదక్షిణముగఁ, బొదలును ధరవరము నాఁగఁ ♦ బొలుచుం గీర్తిన్
గుదురుగఁ బుండ్రం బన ఖ్యా, తిఁ దనరు పురమందు నొండు ♦ దేశరిలుఁ గడున్.

చ. పురవరమందు నందు హిమ ♦ భూతము నై తగు వర్ష మెప్పుడున్
గురియును నావహం బనఁగఁ ♦ గుంభిని బేరును గన్నవాయు వా
ధరణి హిమానుసారి యయి ♦ తప్పక వీచుచు నుండు నట్టి సుం
దరపుర మందు లే దనుట ♦ తథ్యము భూసురనాథ! యాదటన్. 624

చ. ఉరుతరధర్మభూధరము ♦ నొయ్యనఁ దాల్చుచు నావహానిలుం

దరసి మహాగిరీంద్రవర • మాత్మసుశక్తిఁ దుషారవారిచే
నిరతము దద్భుచుఁ జెలఁగి • నింగిని దాఁకుతుషారశైలముం
గర మవలీల దాఁటి చని • కాంచనశైలమునఁ జరించుచున్. 625

చ. మరలుచు నుండుఁ గావున హి•మక్షితి భృద్వరవృష్టియుఁ మనో
హరవరహేమశైలగము • నై తగువృష్టియు నివ్విరెండు ను
ర్వరఁ దగు సస్యవృద్ధికయి • వారక గల్గుట కారణంబునఁ
సురుచిర సస్యయుక్త మయి • సొంపు వహించును దత్ప్రదేశముల్. 626

తే. వృష్టి మేఘంబునుండి యు•ర్వివయిఁ బడుట, కారణంబున నిచ్చట • వారిదములు
వర్షహేతువు లని చెప్పఁ • బడియెఁ గాని, వర్షము సృజించువాఁ డల•భాస్కరుండె.

తే. సూర్యమూలమ్మె వృష్టియు • సూర్యునుండి
జలము వర్తిల్లు ధ్రువుఁ డధి•ష్ఠానభూతుఁ
డై చెలంగుచు నుండంగ • నబ్దహితుఁడు
వృష్టియందుఁ బ్రవర్తిల్లు • వేయునేల. 628

క. మునినాథ ! ధ్రువాధిష్ఠితుఁ, డనిలుఁడు వర్షంబునెల్ల • నాపుచునుండుఁ
వినుఁ డిదియే చిత్రంబుగఁ, గనుపట్టును గారణంబు • కమలహితుఁడెనూ. 629

క. జలజహితునుండి ఖచరము, వెలువడుచు భమండలమున • విహారించి తుదఁ
గలియు ధ్రువాధిష్ఠితుఁ డగు, జలజాప్తునియందు మాని • శశధర పూర్ణిక్. 630

తే. వినుము భాస్కరు రథవన్ని•వేశ మింకఁ
దెలియఁదగినది యిదియె నా • యెలమి నేను
విన్నదంతయుఁ దెలిపెద • వీనులలర
మునిగణవరేణ్య ! పావన • జనశరణ్య. 631

సూర్యరథ వర్ణనము.

సీ. ఖర్మనిర్మితమును, • బంచారమును, త్రినాభియు హారిదశ్వసం•వృతము, షట్ప్రి
కార్షైకనేమియుఁ • గనదాకృతియు నేకచక్రంబు నా మహా•స్యందనంబు
నధివసించుచు సూర్యుఁ • డరుగుచుండును దశయోజనసాహస్ర•ముప్పు విస్తృ
తం బంతియె వెడల్పు • తనరు నీషాదండ మది స్యందనంబుమ•ధ్యంబునుండి

ఆ. ద్విగుణమానముగను • దేజరిల్లును దీనిఁ
గార్యవశమువలనఁ • గమలజన్ముఁ
డరసి సృష్టిచేసె • నయ్యది యనమాన
మగుచుఁ దేజరిల్లు • నంబరమున. 632

క. పరమేష్ఠికిఁ గార్యం బే, కరణిఁ గలిగె నేల చేసెఁ ♦ గాంచనరథ మం
చరుదుగ నేలాగొ యెన్నఁగ, వరదముతీరును వచింతు ♦ నంతయు వినుమీ. 633

చ. కనకమయం బనంగమును ♦ గంధవహాయుతవేగయుక్తి మైఁ
గనఁబడు వేదరూపహయ ♦ కాంతులు చెల్వుగ నొప్పఁ బాశహ
స్తుని రథలక్షణావళులు ♦ తోఁపఁగ మోదము నింపఁజాలుస్యం
దనమున భాస్కరుండు చను ♦ ధాతృననుజ్ఞను గౌరవించుచున్. 634

తే. ఇట్టిరథమందు నొప్పెడు ♦ నట్టియవయ
వంబు లబ్దాంగములఁ బోలు ♦ వరుస వాని
నెఱుఁగఁ జెప్పెద మునివర్య ! ♦ హితముమీఱ
వినుము సంతోషదం బయి ♦ వెలయు నద్ది. 635

సీ. ఒంటిచక్రపుఁదేరి ♦ కొనగు సహాము నాభి యరములై పొల్చుఁ బం♦చాయుధములు
ఋతుషట్కమును నేమి ♦ రీతి వర్తిల్లెడు నయనయుగ్మము కూబ♦రాకృతిఁ దగుఁ
గలలు ముహూర్తముల్ ♦ గలిగించు నవయవసౌందర్యమును మఱి♦స్యందనమునఁ
గాష్ఠలు ఘోణ యా♦క్షణ మక్షదండమా, నను కర్షకము నిమే♦షాళి యీష
తే. యగును లవలు ; వరూథంబు ♦ యామిని యగు
ధ్వజసమాకృతిఁ బొల్చును ♦ ధర్మ ; మక్ష
యుగములకుఁ గోటు లై యొప్పు♦చుండు నర్థ
కామముల్ వాజిరూపంబు ♦ గడఁగి వినుము. 636

వ. గాయత్రి, త్రిష్టు, బనుష్టు, బ్జగతీ, వంక్తి, బృహ, త్యుష్ణుక్కు లనునేడు ఛందస్సులు సప్తాశ్వరూపంబుఁ దాల్చి రథభారంబు వహించుచుండు. చక్ర మక్షనిబద్ధం బయి యుండు. ధ్రువునియం దక్షంబు నిబద్ధం బగు. చక్రంబుతోడ నక్షంబు భ్రమించుచుండు. అక్షంబుతోడ ధ్రువుండు తిరుగుచుండు నిట్లు ధ్రువేరితం బయి రథవర్యంబు పరిభ్రమించుచుండు నివ్విధంబున సహస్రకిరణస్యందనసన్నివేశంబు వర్ణింపఁబడు. సంయోగభావంబున భాసురం బగుభాస్కరు రథంబు సంసిద్ధం బై చెలంగు. 637

చ. జలజహితుండు వేదగణ ♦ శాలి మహామహుఁ డిట్టిస్యందనం
బలరఁగ నెక్కి యాకసము ♦ నందు యథామతి సంచరించు ను
జ్జ్వల మగు తేజ మొప్ప రథ ♦ వర్య సురశ్ముల రెంటి నా ధ్రువుం
డలరుచుఁ బట్టి త్రిప్పఁ జను ♦ నాకసమం దది నిర్వికార మై. 638

వ. ఖేచరం బగు నానూర్యస్యందనంబు యుగాక్షకోటులు దక్షిణభాగంబునకు

ధ్రువునిచే నీడ్వఁబడి తిరుగుచుండు. ఆభ్రమణం బహూనుసారిగనుండు. ఆరెండు వగ్గంబులు తిరుగుచుండుధ్రువుని ననుసరించియుండు. కలాన క్త రజ్జువుంబోలి రజ్జువులు రెండును సవ్యాపసవ్యంబుల ధ్రువాకృష్టము లగుటం దిరుగఁజాలి యుండు. ఉత్తరాయణంబున నవి హ్రాసంబును దక్షిణాయనంబున వృద్ధినిఁ బొం దుచుండు. ఇట్లు స్యందనరశ్మిద్వయంబు ధ్రువాకృష్టమై సూర్యుని ద్రిప్పుచుండు నని యెఱుంగవలయు. భాస్కరుండు నభ్యంతరవర్తియై మండలంబుల భ్రమిం చుచుండు. కాష్ఠాంతరంబున నశీతిమండలశతం బలరు నని తెలియఁదగు. ధ్రువముచ్యమానరశ్మలవలన వెలుపల సూర్యుండు మండలపరిభ్రమణం బొనరించు. మండలంబులఁ జుట్టి వచ్చుచుండుట పరిభ్రమణం బని యెఱుంగ వలయు. 639

—≈ ధ్రువచర్యాకీర్తనము. ≈—

చ. అని మఱియుఁ మహామునుల ♦ కవ్వలి దొకథఁ జెప్పఁబూని పా
వనమతి సూతుఁ డిట్లనియె ♦ భాస్కరుస్యందనమే సురాసురుల్
మునిభుజగాప్సరోముఖులు ♦ మోదముతో నివసింప నర్హమై
తనరెడు రెండుమాసములు ♦ తప్పక యుందురు వీర లోలిగన్. 640

సీ. అర్యముండును బుల ♦ స్త్యపుల హైరావత వాసుకి భీములు ♦ భానమానుఁ
డైనకంసుఁడు మఱి ♦ యతుఁ లైన రథౌజసుండును రథకృత్తు ♦ సుస్థలయును
బుంజికస్థలయుఁ దుం ♦ బురు నారదుల్ హేతిరక్షః ప్రహేతు లౙ ♦ రాక్షసులును
మధుమాధవములను ♦ మాసంబులును వీరు వసియించుచుండురు ♦ భానునందు
తే. మిత్రివరుణ వసిష్ఠులు ♦ నత్రి, పౌరు
షేయవధు లనురాక్షస ♦ శేఖరులును
మఱియు సహజన్య యనుదేవ ♦ మానినియును
యజ్ఞనామరథస్వను ♦ లనెడు వారు. 641

వ. నాగసాక్షకుండు రంభకుండు హాహా హూహూ నామక గంధర్వులు మొదల గువారు శుచి శుక్ర మాసములయందు రవి సమ్ముఖంబున నివసించి యుందురు. మఱియు నింద్ర వివస్వదంగిరోభృగువులు నేలాపుత్త్రుండును, సర్పశంఖపాల రాక్షసులును, విశ్వావసూగ్రసేనులును, శ్వేతారుణప్రమోచానుమ్లోచులు ను, సర్ప వ్యాఘ్రులు ననునాలు శ్రావణ భాద్రపదమాసములయందు సూర్య సన్నిధి నుండువారు. శరదృతువునందుఁ బర్జన్య పూషణులును, భారద్వాజ గౌత ము, పరావసు గంధర్వులును, సురుచియు, విశ్వాచీ ఘృతాచీద్వయంబును,

నైరావతంబును, విశ్రుతి ధనంజయులును, సేనజిత్సుషేణ సేనానిగ్రామణులు
ను, నాపోవాతనామక యాతుధానులు నను నీ దేవముని రాక్షసులు సూర్య
సన్నిధి నుందురు. వెండియు నంశ, భగ, కశ్యప, క్రతు, భుజంగ, మహాపద్మ,
కర్కోటకులును, చిత్రసేనోర్ణాయుర్నామక గంధర్వద్వయంబును, నూర్వశీ
పూర్వచిత్తినామకాప్సరోద్వయంబును, దార్క్షారిష్టనేములును, సేనానీగ్రామ
ణులును, విద్యుత్స్ఫూర్జ శతాయుర్నామకయాతుధాన యుగళంబును, హేమం
తర్తువునం దలరు మార్గపౌషమాసములయం దాదిత్యుసన్నిధి నివసింతురు. త్వ
ష్టృ, విష్ణు, జమదగ్ని విశ్వామిత్త్రులును, గంబలాశ్వతరు లనుకాద్రవేయులును,
ధృతరాష్ట్రాహ్వయ గంధర్వుండును, సూర్యవర్చసుండును, దిలోత్తమారంభ
లును, బ్రహ్మోపేత యజ్ఞోపేత రాక్షసులును, ఋతుజిత్సర్వజిన్నామ గంధర్వ
లు ననువీరు మాఘ ఫాల్గున మాసంబుల భాస్కరునందు నివసింతురు. 642

క. పితృదేవ మనుష్యాదుల, సతతం బాప్యాయితులను ♦ సదయాత్మత నా
శతపత్త్రమిత్త్రుఁ డొనరుచు, చతివేగము సేయుఁ బవలు ♦ నంతటఁ దిరుగున్.

తే. మును వచించిన నిర్జర♦మునిముఖు లొగి
మాసయుగకాలమందుఁ బ♦ద్మప్రమోద
కరునియందు వసింతురు ♦ గాన వీర
లరయ స్థానాభిమాన వి♦ఖ్యాతు లైరి. 644

చ. దినకరుకాంతిజాలములఁ ♦ దేజము హెచ్చుగఁ గ్రాలుచుండ ని
మ్మునులును దేవతోత్కరము ♦ మోదము మీఱఁగ నుందు రందులో
మునివరులెల్ల వేదపరి♦పూతవచస్తతి సన్నుతింతు రా
దినకరు నప్సరోముఖులు ♦ తృప్తిగ నృత్యము సేసి పాడుదుర్. 645

చ. ఇతరు లభీషుసంగ్రహము ♦ నెంతయుఁ బూన్కి నొనర్చుచుండు రా
దితి సుతులెల్ల సుందరగ♦తిఁ మునుముందుగఁ బోవుచుంద్రు స
ర్పతతులు సూర్యదివ్యరథ♦భారముఁ బూన్కి వహించుచుండు నా
వితమున వాలఖిల్యులు ర♦విన్ నడిపింతురు పశ్చిమంబుగన్. 646

తే. పేర్మిఁ బూర్వోక్తు లగువారి ♦ వీర్యసత్య
బల తపో ధర్మయోగంబు ♦ లలరు నెట్టు
లట్లు సూర్యుండు తపియించు ♦ నాత్మదీప్తి
నెల్లవారికిఁ దాన యా ♦ నింద్రుఁ డరయ. 647

సీ. మునులార! వినుఁడొక్క♦ముఖ్యాంశ మువచింతు మాసద్వయంబుని♦ష్ఠాడ్క వర్క

నందు వసించిన ♦ యమరగంధర్వాహి మునిరాక్షసాదులో ♦ ముఖ్యులెల్లఁ
దపియింత్రు వర్షింత్రు ♦ తగఁ బ్రకాశింతురు సృజియింత్రు భూతాళి♦కెల్ల నశుభ
కర్మముల్ దొలఁగించి ♦ కాంక్షితార్థంబులు పూరించుచుందు ర♦పూర్వతమతులు
తే. దుష్టు లౌమానవుల వగు ♦ నిష్టఫలము, నెల్ల హరియించి వారల♦నెల్ల నణఁచి
సూర్యుతోఁ గూడి చరియించు♦చుఁ బరుసఁగ, సకలఫలముల నిత్తురు♦సాధుతతికి.

చ. మనువు గతించుదాఁక జన♦మండలముం బరిరక్షచేయుచుం
గొనకొని భక్తులెల్లఁ దముఁ ♦ గోరినవెల్ల నొసంగి వారి నె
మ్మనములు తుష్టిఁ జెందునటు ♦ మైకొని చేయుచునుందు రిద్దియే
వనరుహమిత్త్రసన్నిధి ని♦వాసఫలం బయి యొప్పు వారికిన్. 649

క. స్థానాభిమాను లై తగు, మౌనిముఖుల కిద్ది యౌను ♦ మన్వంతర సం
తానమునందును వాసము, గాన మరల మరలఁ జెప్పఁ♦గా నేల యిఁకన్. 650

ఆ. వరుస గ్రీష్మవర్ష ♦ వాసరములయందు
ఘర్మహిమములను ని♦కామమోద
మలరఁ గురియుచుండు ♦ నర్కుండు మఱి పోవు
చుండు ఋతువశమున ♦ నొక్కరీతి. 651

క. పరివృత్త రశ్మి యై భాస్కరుఁ డమరవరేణ్యపితృని♦కాయమనుజులం
బరితృప్తి నొందఁ జేయుచు, నరుగును విధియాజ్ఞ మౌళి ♦ యం దిడుకొనుచున్.

చ. దివిజుల భాస్కరుం డమృత ♦ తృప్తులఁ జేసి సుషుమ్నయుక్తిఁ గై
రవహితుఁ డెంతొ వృద్ధి యయి ♦ రాజిలునట్లొనరించుచుండఁ దా
నవరిపు లాశశాంకుని ది♦నక్రమమొప్పఁగ శుక్లవర్ధితుం
దవిలి యొకొక్కభాగము వి♦ధంబునఁ ద్రాగుదు రాదరంబునన్. 653

తే. అబ్జవైరి కలావశి♦ష్టాంగుఁ డైన, నక్షరుం డౌటఁ గృష్ణప♦క్షంబు గాఁగ
దేవసౌమ్యులు కావ్యులు♦పావనామృతంబుఁ ద్రావుచునుందు రెం♦తయును బేర్మి.

మ. హరిదశ్వప్రభలెల్ల వృష్టియుతిచే ♦ హర్షొందఁగాఁ జేయఁగా
ధరణిం బుట్టెడునోషధిప్రతతిసాం♦ద్రస్ఫారవర్షంబునన్
బరివృద్ధిం గన నవ్వి యన్నముగనుం ♦ బానంబుగాఁ దానవో
త్కరముల్ క్షుత్తును మాన్పికొందురు సదా ♦ ధన్యాత్ము లై పొల్చుచున్. 655

చ. అమరులు శుక్లపక్షమున ♦ నయ్యమృతంబునఁ దృప్తినొంద న
య్యమృతముఁ గృష్ణపక్షమున ♦ నాదర మొప్పఁగఁ గ్రోలుచుం బితృ

ప్రముఖులు తృప్తి నొందుదురు • వల్లుల నన్నరసంబుచేతఁ బా
నమున మనుష్యు లొందుదు ర•నారతముం బరితృప్తి నొక్కటన్. 656

క. జలములనెల్లను గాంతుల, జలజహితుఁడు తాల్చుచుండు • స్యందనమును నిం
పలరఁగ హరిదశ్వంబులు, గలయఁగఁ ద్రిప్పును సమస్త • కాష్ఠాంతములన్. 657

క. హరిదశ్వుఁడు సలిలంబుల, హరిద్రుచులచే హరించు • నల్లవిడుచు ను
ర్వర నీవిధమునఁ దాల్చును, జరాచరంబుల స్వకీయ • శక్తిఁ గడంకన్. 658

తే. ఏకచక్రరథంబున • నినుఁడు వేగ
తిరుగుచుండును హయములు • తీవ్రగతిని
బోవుచుండు నహోరాత్ర•ములు రథంబు
లాగికొంచు విశాలబ•లంబు మెఱయ. 659

సీ. సప్తాశ్వసంయుత • స్యందనం బలరారు నసమాన మై యమ • రాళివినుత
మగుచు; నాతురగంబు • లామ్నాయరూపములై చక్రగతి నెంచి • యలఘుగతిని
బోవుచుండును మహా•పావనములు హరితంబు లవ్యయమహా•తనువులు నయి
బ్రహ్మవాదములయి • పరఁగుచునుండ నాహయయుక్తరథవర్య • మందు రవియు

తే. లలితరీతిఁ ద్ర్యశీతిమం•డలశతంబు, వత్సరంబున నొకసారి • వరుసఁ జుట్టి
వచ్చుచుండు నభ్యంతర•బాహ్యమండ,లములనెల్లను దివసక్ర•మము మెఱయఁగ.

క. తురగంబులు కల్పాదిని, నరదమునకుఁ బూన్పఁబడియె • నజునాజ్ఞను వే
తిరుగును గల్పాంతమువఱ, కరుదుగ నీక్షింపఁ జిత్ర • మగు నందఱకున్. 661

క. అవి వాలఖిల్యు లనుమహా, నివరులు తము నావరించి • నిలువఁగ రాత్రుల్
దివములు పరిభ్రమించును, దివాకరుఁడు సంతసమున • దీపింపంగన్. 662

చ. మునుకొని వాలఖిల్యముని • ముఖ్యులు దేవవచోవిజృంభణం
బునఁ దను సన్నుతింపఁగఁ బ్ర•మోదమునన్ సురకాంత లాడఁగా
మనుజనికాయముల్ పొగడ • మంజులగానముచేతఁ గిన్నరుల్
ఘనముదమున్ నృజింప దివిఁ • గ్రాలుఁ బతంగుఁ డనూనసంపదన్. 663

చ. అలరుఁ గురంగలాంఛనుని • దానరదంబు త్రిచక్రమై హయం
బులు మహనీయశక్తియుతిఁ • బొల్చుచు దక్షిణవామపార్శ్వసం
కలనఁ జరింపఁగాఁ దిరుగుఁ • గంజవిరోధి దశాశ్వయుక్తుఁడై
బలసి ధ్రువప్రచాలితన•భస్థితతారకలందు లీలతోన్. 664

క. తిరుగుచునుండును వీథిగ, వరుస నెసంగును భరాజి • వారిజరిపుఁ డా

దరమునఁ దద్వీథిని భా, స్కరువలెఁ జరియించుచుండుఁ ◆ గ్రమముగ నెపుడున్.

క. కరవృద్ధి హ్రాసంబులు, సరసిజబాంధవునియట్లు ◆ సతతమ్ము విభా
వరిఁ బగలును గల్గును దగఁ, గర మరుదై పొల్పుచుండుఁ ◆ గ్రమ మిది చూడన్.

చ. జలమయ మై త్రిచక్ర మయి ◆ స్యందన మొప్పును రెండువైపులన్
గులగుణరూపముల్ వెలయఁ ◆ గూర్మి హయంబులు లాగుచుండు ఖ
స్థలమున నారథం బతివి◆శాలము నెత్తును గల్గి వెల్గుఁ దా
వల మది రూపవై ఖరికి ◆ భవ్యమునీశ్వరులార ! యాహరుల్. 667

చ. సితరుచి నొప్పి మానసవి◆జృంభితవేగము మీఱి యందమం
దతిశయ మొప్పునట్లు విమ◆లాశయతన్ మితి మీఱి బ్రహ్మయా
నతి శిరసావహించి యుగ◆నాశముదాఁక నభస్థలిన్ ఘనో
ద్ధతిఁ జనుచుండుఁ జేడ్పడవు ◆ తాలిమి దూలవు పీడ వున్నతిన్. 668

వ. యజు, శ్ఛందమనో, వృష, న, రాశ్వ, గవిష్ణు, విఖ్యాత, హంస, వ్యోమ, మృగ నామంబులు గలదశాశ్వంబు లేకకర్ణచక్షుస్సులతో శంఖచ్ఛాయల నొప్పి యారథంబును వహించుచుండు. 669

చ. పితరులు దేవతల్ బలసి ◆ వేడుక మీఱఁగ రాఁగఁ జంద్రుఁ డు
న్నతరథ మెక్కి యుగ్యము ల◆నారతమున్ వెఱ పింత లేక సం
స్తుతగురువేగ మొప్పఁ జన ◆ సుందరదేహము చెల్వు నింప సం
తతమును బోవుచుండు గుణ◆ధాముఁడు పుణ్యనిదానభూతుఁ డై. 670

ఉ. దేవత లొక్కటన్ సుధను ◆ దృప్తిగఁ ద్రావ నిపీతదేహుఁ డై
వావిరి నీలదేహమున ◆ భాసిలుచున్నశశాంకుపై లస
ద్భావళిఁ బర్వఁ జేసి రుచి◆భాసురుఁగా నొనరించి పూర్ణసం
భావితుఁ జేయుహేళి హిమ◆భానుఁడు వృద్ధి గనుం గ్రమంబునన్. 671

ఆ. చంద్రుఁ డేకకళను ◆ జరియించు నమవస
వరున నొక్కొకటి ◆ వంతు వృద్ధి
యగుచునుండు మఱియు ◆ నమరులు పితరులుఁ
ద్రాగుచుండుదురు సు◆ధారసంబు. 672

సీ. మఱి సుషుమ్నాప్యాయ◆మానుఁడౌ శశధరుకళలు శుక్లంబు లై ◆ కలయ వృద్ధిఁ
గావునఁ గృష్ణప◆క్షంబునఁ బితరుల కాస్వాదనార్హంబు ◆ లై యొసంగుఁ
బితరుల కుపకృతి ◆ హితముగఁ జేయంగ దినకరుఁ దర్శుని ◆ దీప్తహృదయుఁ

జేయుచుండును గాన ♦ శీతప్రభుండును బున్నమయందు సం♦పూర్ణశుక్ల

తే. కాంతిరాజితబింబుఁ డై ♦ కానఁబడును
శుక్లపక్షాదియం దుండి ♦ సొరిదిఁ గాంతి
వృద్ధి యగు రసదేహుఁ డై ♦ వెలయుఁ జువ్వ
యంబుమయసుధఁ గ్రోలుదు ♦ రమరు లెల్ల. 673

వ. చంద్రుం డమృతపానంబుకొఱ కమరులచే సేవింపఁబడుచుండు. కృష్ణపక్షాదియం దొక్కరాత్రి దేవపితృమానులొక్కచోఁ గూడియుండి చంద్రబింబామృతంబుఁ గ్రోలుచుందురు. నాటంగోలెఁ గృష్ణచతుర్దశివఱకు సుధారసంబును బితరు లాస్వాదింతురు. త్రి, త్రింశ, త్రియ స్త్రింశ, త్రిత్రిసహస్రసంఖ్యాకు లగు దేవతలు సోము నాస్వాదింతు రిట్లర్ధమాసం బాస్వాదించి యమవసయందు దేవత లరుగఁ బితరు లాసోము నాశ్రయించి యుందు రదిమొదలు పంచదశకాలంబునఁ గలాత్మకబింబంబు కించిచ్ఛిష్టమై యుండ నపరాహ్ణంబునఁ బితృగణంబులు జఘన్యు నుపాసింతురు. శేషకలలను ద్విలవకాలంబు పితరు లతితృప్తి నాస్వాదింతురు. అమావాస్యయందు నిస్స్రితం బగునమృతంబును ద్రావి యథాతృప్తి నరుగుచుందురు. చంద్రుఁడు సూర్యరశ్మిచే నెంత తపింపఁబడు నంత దేవపితృనుస్వాదనయోగ్యం బగునమృతం బుద్భవిల్లు. సౌమ్యులనియు, బార్హిషదు లనియు, నగ్నిష్వాత్తు లనియుఁ బితరులు ముత్తెఱంగులఁ బరఁగుదురు. మఱియుఁ గావ్యు లని యొకతెగ గలదు. కావ్యులు సంవత్సరంబులు, సౌమ్యులు ఋతువులు, బర్హిషదులు మాసంబులు, అగ్నిష్వాత్తు లార్తవంబులు. పితృపీతమైనచంద్రబింబంబున నొక్కకల శేషించియుండు నియ్యది క్రమంబునఁ బెరుగు. వృద్ధిక్షయంబు లుభయప్రతిపత్తులయం దారంభంబు లగుచుండు. 674

చ. సరసిజమిత్త్రుఁడే శశికి ♦ సంక్షయవృద్ధికిఁ గారణంబుగా
ధరణిఁ బ్రసిద్ధుఁ డయ్యె నిది ♦ తథ్యము యా నిఁక భౌమముఖ్యఖే
చరులయు రాహునామునియు ♦ స్యందనపంక్తి నెఱుంగఁ జెప్పెదన్
బరమరహస్య మిద్ది విన ♦ భవ్యఫలంబుల నిచ్చుడిం దగన్. 675

తే. వారితేజోమయంబు శు♦భ్రంబుఁ దూణ
సహితమును ధ్వజయుక్తంబు ♦ జలదరవము
నగుచు శశధరపుత్త్రుని ♦ స్యందనంబు
మెఱయుచుండు నభంబున ♦ మెచ్చుఁగఁ దగి. 676

సీ. సూర్యసన్నిభకాంతి ♦ శోభిల్లి మేదినీ భవము లాబహువర్ణ ♦ భాసురమ్ము
లైన హయంబుల ♦ నభిరామముగ నొప్పి పరిఢవిల్లుచునుండు ♦ భార్గవరథ
మయ్యశ్వములు పది ♦ యా శ్వేత, పింగళ, సారంగ, నీలముల్ ♦ సరసగతుల
నలరు పీతాహ్వయం ♦ బవల విలోహిత, కృష్ణముల్, హారితంబు; ♦ వృషతనామ
తే. హయము పృశ్నియు ననుపేరు ♦ లలరు నశ్వ
ములు వహించుచు రథభార ♦ మును జవంబు
మెఱయఁ బరుగిడ శుక్రుండు ♦ మించుకాంతి
నభ్రపథమున నరుగును ♦ హర్ష మెసఁగ. 677

చ. ధరణికుమారుస్యందన ము ♦ దారము భర్మవికార మష్టస
త్తురగయుతంబు నై తనరుఁ ♦ దూర్ణగతుల్ జ్వలనాభముల్ మనో
హరములు లోహితంబు లయి ♦ యశ్వము లొప్పఁ గుమారుఁ డెంతొ వి
స్ఫురణము మీఱఁగాఁ దిరుగు ♦ చుఁ గతిభేదము చొప్పుమించెడుఁ. 678

చ. సురపతి దేశికోత్తముఁడు ♦ సుందరకాంచన భాసమాన మా
నరదము గౌరఘోటక స ♦ మాయుత మై యొకరాశియందు వ
త్సరము వసింపఁగా దివిజ ♦ సంఘము గొల్వఁగ సంచరించు; సుం
దరములు వాయువేగము లు ♦ దారము లెన్మిది యశ్వముల్ తగుఁ. 679

తే. సబలములు దివ్యములు వ్యోమ ♦ సంభవములు
నైనఘోటకములఁ గూడి ♦ నట్టిరథము
నమలకార్ష్ణ్యాయనంబును ♦ నధివసించి
నింగిఁ జను మందగతితో, శ ♦ నిగ్రహంబు. 680

చ. మునివరులార! రాహువు త ♦ మోమయ మైనరథంబు నెక్కి నా
తనితురగంబు లెన్మి దసి ♦ తంబులు మించు మనోజవంబునం
దనరి వహించు స్యందనము; ♦ నై జగతీ రవినుండి రాహువ
వ్వనరుహవైరిచెంతకును ♦ బర్వములం జనుచుండు వేడ్కమై. 681

ఆ. మరలఁ జంద్రునుండి ♦ మార్తండుకడ కేఁగు, సౌరపర్వములను ♦ సరభసముగఁ
గేతువనఁగఁ బరఁగు ♦ ఖేచరమష్టాశ్వ, రథము నెక్కి తిరుగుఁ ♦ బ్రథితగతిని. 682

సీ. రానభారుణములై ♦ భాసిల్లి ధూమవర్ణంబు లై పవమాన ♦ రంహసమ్ము
లగుచు నొప్పెడుఘోట ♦ కాష్టకమెంతయు స్యందనమ్మునులాగ ♦ వతతగతిని
జనుచుండు నిట్లు ఖేచరవాహరథముల విస్తరించితి నిట్లు ♦ వీరలెల్ల

ధ్రువఖేచరైకబ♦ద్ధులుగానఁ దిరుగుచు నాత్మకాంతుల లోక♦మంత వెలుఁగఁ

తే. జేయుచుందురు మఱియును ♦ వాయుభూత
ము లగురశ్ముల బద్ధులై ♦ పుష్కరమునఁ
జంద్రసూర్యాదు లైనఖే♦చరములెల్లఁ
దిరుగుచుందురు సర్వదా ♦ విరతిలేక. 683

చ. జలములచేత నీడ్వఁబడి ♦ శైవలినీస్థలి నావ యెట్లుగాఁ
జలనము నొందునట్లు గ్రహ♦సంతతి మారుతరశ్ములన్ సదా
చలితము లై ధ్రువాభిముఖ♦చర్యల నొప్పును దేవతాలయం
బులు నిటువాతరశ్ములనె ♦ పొల్పుగ లాగఁబడున్ నితాంతమున్. 684

చ. దివిజగణంబొ వాతమయ♦దివ్యమహోత్తరరశ్మిసంతతిన్
ధ్రువచలితంబులై చనుచుఁ ♦ దోఁపక యుండును దృష్టి కెప్పుడున్
దివిఁ గనుపట్టు తారకల ♦ తీరునఁ దత్సమసంఖ్యరశ్ములె
ల్ల వఱలుచుండు నియ్యవి చె♦లంగు ధ్రువాంగనిబద్ధతన్ గడున్. 685

క. ఇవియెల్లఁ దాము తిరుగుచు, జవమునఁ జలియింపఁజేయు ♦ సకలఖచరులన్
వివిధగతుల్ గలుగఁగఁ జిత్రవిధం బీతెఱఁగుఁ దెలియ ♦ రా దెల్లరకున్. 686

తే. తైలపీడ నొనర్చుచుఁ ♦ గ్రాలుచక్ర
విధమునన్ వాతరశ్ముల ♦ వెలసి ఖగము
లెల్ల భ్రమియించుచుండుఁ దా ♦ మెల్లఁ దగున
లాత చక్రంబుభంగి వి♦ఖ్యాతకాంతి. 687

క. జ్యోతిస్సుల వహియించుట, చేతం బ్రవహం బటంచుఁ ♦ జెప్పంబడు న
వ్వాతంబు; ఖచరతతి యీ, రీతిన్ ధ్రువబద్ధ మగుచుఁ ♦ బ్రీతిఁ జరించున్. 688

తే. శింశుమారంబు ధ్రువుఁడును ♦ జెలఁగుచుంద్రు
సారభూతులు సుస్థిరుల్ ♦ వారు జగతి
వీరి నవ రెప్డు వీక్షింత్రు ♦ వారు నాఁటి
పాపములఁ దోలి పుణ్యంబుఁ ♦ బడయువారు. 699

క. ఒగి శింశుమారమున నె,న్నిగ లెక్కింపంగఁ బడునొ ♦ నెగడెడుతారల్
సొగసుగ నన్నిశరత్తులు, పొగడొందుచు బ్రతుకువారు ♦ పుడమిన్ మనుజుల్.

వ. ఇద్ది శింశుమారచక్రజ్ఞానఫలం బింక సీశింశుమారస్వరూపం బెఱింగించెద. ధ్రువుం డుత్తరహనువు. పరభాగంబు యజ్ఞరూపంబు. ధర్మంబు శిరస్సు. హృద

యంబు నారాయణాశ్రితంబు. పాదంబు లశ్వినులు. సంవత్సరంబు పురుషావయ
వంబు. మిత్త్రుం డపానంబు. పుచ్ఛంబున నగ్నిమహేంద్రమరీచికశ్యపులు నివసిం
తురు. శింశుమారచక్రంబున నక్షత్త్రంబు లస్తమింపవు. నక్షత్త్రచంద్రసూర్యు
లున్ముఖంబులు విముఖంబులుగ వక్రీభూతులై దివి నాశ్రయించియుందురు. 691

తే. ఒగి ధ్రువాధిష్ఠితంబునై ♦ యొప్పి ధ్రువునిఁ
జుట్టి వచ్చుచు నుండును ♦ సూర్యముఖ్య
ఖచరగణమెల్ల ధ్రువుఁడు చ♦క్రంబుమధ్య
భాగమున శ్రేష్ఠసారుఁడై ♦ ప్రబలుచుండు. 692

చ. జ్వలన సురేంద్ర కశ్యపులు ♦ భాసురమూర్తులు దేవవర్యులై
వెలయుదు రీధ్రువుండు మఱి ♦ వీరిని మీఱి సుమేరుశీర్షమం
దెలమి చెలంగ నొక్కరుఁడె ♦ యొప్పు చరించుచు ఖేచరవ్రజం
బుల ఘనశక్తిఁ ద్రిప్పుచును ♦ బొల్చుచు నుండు నవాఙ్ముఖుండుగన్. 693

జ్యోతిస్సన్నివేశము.

చ. అని వచియించు నప్పవను ♦ నాతురతం గని మౌనులెల్ల ని
ట్లనిరి మహాత్మ సంశయము ♦ లన్నియుఁ దోఁచె సురాలయంబె యా
ఘన మగుఖేచరౌఘ మని ♦ కారుణికత్వము మీఱఁ బల్కినం
తనె యది యెట్లు సిద్ధ మగు ♦ దానివిధంబు నెఱుంగఁ జెప్పుమా. 694

క. అనినం బవమానుం డిటు, లనియె న్మునులార! దాని ♦ ననువున మీకున్
వినిపించెద నని సూతుం, డనియెం బురాతనపుగాథ ♦ నభివర్ణింపన్. 695

క. ఈయర్థంబున మీ కిపు, డే యేసంశయము లబ్బె ♦ నే వానినిటన్
బోయెడున ట్లొనరించెదఁ, బాయక వినుఁ డింక మౌని ♦ పార్థివులారా! 696

ఉ. జ్ఞానధనంబునం దగి వి♦శాలమహాప్రతిభావిశిష్టతన్
జానుగ నొప్పి సూరిజన ♦ సత్కృతిఁ గాంచినధీరు లెట్టు ల
ద్దాని వచించి రట్టులె క♦థానియతుల్ చెడకుండఁ జెప్పెదన్
నేను రవీందుసంభవ మ♦నిందితమార్గముతోడఁ దేటగన్. 697

చ. సరసిజబాంధవుండును ని♦శాపతియున్ దివిజాలయంబులై
ధర నుతిఁ గాంచువారు త్రివి♦ధంబుల నగ్నిసముద్భవం బగున్
వరుసగ భౌతికాంబుభవ♦పార్థివనామము లొప్పు నగ్నికిన్
గర మరుదాఁ జరిత్ర మది ♦ కాన వచించెద మీకు నెమ్మిలోన్. 698

ఉ. రాతిరి మెల్లగాఁ గడువ ♦ బ్రహ్మ మపూర్వతమస్సమావృతం
బై తగులోకజాలముల, ♦ నన్నియు నాశన మొంది యుండు నా
భూతగణంబులన్ మరలఁ ♦ బుట్టఁగఁ జేయఁగఁ జ్యోతిరింగణ
ఖ్యాతిగ సంచరించెఁ దన♦గాఢతరం బగుశక్తి వెల్గఁగన్. 699

చ. మనమున నీప్రకారము న♦మంచితసృష్టిని జేయ నిచ్ఛ వే
జనసము నొంద ముందఱఁ గృ♦శానుఁడు భూజలసంశ్రితుండు తోఁ
చినఁ గని యాతనిన్ దిగిచి ♦ చిత్రముగాఁ ద్రివిధంబుగా నొన
ర్చెను ఘనతేజ ముట్టిపడ ♦ సిద్ధజగంబుల వెల్గుచుండఁగన్. 700

చ. పవనుఁడు నాఁగ లోకమునఁ ♦ బ్రస్తుతిఁ గాంచెడునగ్ని యాను బా
ర్థివుఁడు ; దివాంకరాంగమున ♦ దివ్యముగాఁ గడుఁ దేజరిల్లు న
గ్నివఱలుఁ జో శుచిప్రబల ♦ కీర్తి తగన్ మఱి వైద్యుతుండు నా
భువనభవుండు కీర్తిఁ గనుఁ ♦ బో, వినుఁ డింకను లక్షణంబులన్. 701

ఆ. సౌరవైద్యుతములు ♦ జాఠరమును నివి, మూఁడు సలిల గర్భ♦ములై యయి తగుఁ
గానఁ గిరణతతిని ♦ బానీయములఁ బీల్చి, వెలుఁగుచుండుగా ది♦వి నిరతమ్ము. 702

సీ. వైద్యుతాహ్వయుఁ గూడి ♦ వార్ష్యమౌనగ్నియు జలములచేతఁ దా♦శాంతిగనదు
జనముల కుక్షిసం♦స్థమ్ముగు నగ్నియుఁ జలములు వోసిన ♦ శాంతిఁ గనదు
కనుకనే వైద్యుతం ♦ బనునది జాఠర సౌరంబు లనుమూఁడు ♦ త్స్వాతలమునఁ
జను ననింధనములన్ ♦ సంజ్ఞచే మఱియును, జలముల నొక్క తే♦జస్సు నుంత
తే. కనఁబడుచునుండు నొక్కచోఁ ♦ గనఁగ నాను
షమను గాష్ఠేంధనమ్మునాఁ ♦ గ్రాలు నగ్ని
జలములని శాంతి పొందు నీ ♦ జ్వలనుఁడే స
దా చెలంగును నిర్మథ్య ♦ తనుఁడు నగుచు. 703

క. వాంతపవాఁ డర్చిష్మంతుం, డతఁడే జాఠరుఁ డనంగ ♦ నలరున్ ధరలో
నతఁడే నిష్ప్రభుఁ డై తగు, సతతం బాకరీతి నుండు ♦ జ్వలనుం డతఁడే. 704

చ. జలజహితుండు పశ్చిమపు ♦ శైలముచెంతకుఁ జేరఁ దల్లన
జ్జ్వలనుఁడు పాదమాత్రముగఁ ♦ జయ్యన నగ్నిని బొందుఁ గాననే
జ్వలనుఁడు దూరగుం డయియు ♦ వారక రేయి మహాప్రభాఢ్యుఁ డై
వెలుఁగును బోల నెన్న నిది ♦ విశ్రుతమే కద యెల్లవారికిన్. 705

చ. మరల దివాకరుండు శత♦మన్యునిదిక్కున కేఁగు దేరఁగా

సురుచిరతేజ మయ్యదియె ♦ సూర్యునిఁ బొందును బావమాన మం
చరయఁగ నొప్పు తేజ మది, ♦ యద్భుత మియ్యది పార్థివాగ్నినీ
రరుహమనోహరాంగమున ♦ రాజిలుచుండును బాదమాత్రమై. 706

ఉ. కావున నగ్నియుఁ దహన ♦ కర్మరతుం డయి పొల్చుచుండు నం
చీవిధి తథ్యమం చెఱుఁగుఁ ♦ డీ మునులార ! ప్రకాశ మౌష్ణ్యముఁ
భావనచేయఁగా జ్వలన ♦ వారిజబాంధవరశ్ములందె యెం
తే వఱలుఁ రవిజ్వలను ♦ లెప్డు పరస్పరసన్నికృష్టతఁ. 707

తే. ఒండొరుల శాంతమూర్తుల ♦ నుజ్జ్వలాంగు
లనుగ నొనరించుకొనుచుండ్రు ♦ వనజమిత్త్రుఁ
డుదయమందుచు నుండంగ ♦ నుర్వియర్ధ
మందు దక్షిణమున నగ్ని ♦ యలరుచుండ. 708

క. వనముల నొందును రాతిరి, కనుకని తప్తంబు లగుచుఁ ♦ గనఁబడు జలముల్
మునినాథ! దివము రాత్రిని, మునుకొని పొందుటయె దీని ♦ మూలము సుమ్మీ.

చ. ఖరకరుఁ డస్తమింపఁగని ♦ క్రమ్మఱ నీరము నొందెడుఁ బవల్
సరిగ జలంబులెల్ల హిమ ♦ సన్నిధి నొందినయట్లు చల్లనై
పరఁగుచునుండు నీవరున ♦ భాస్కరు నస్తమయోదయంబులఁ
జరగుచునుండు నిత్యమును ♦ సంతసమొప్ప వచింతు నాదటన్. 710

చ. సలిలములఁ స్వకీయరుచి♦సంతతిఁ ద్రావి పయోరుహాప్తుఁ డు
జ్జ్వలగతి లోకజాలముల ♦ వైఖరి మీఱఁ దపింపఁజేయు నా
జ్వలనుఁడె పార్థివుం డనఁగఁ ♦ జారుతరప్రతిథఁ విమిశ్రుఁ డఁ
జెలఁగు శుచిప్రసిద్ధిఁ గను ♦ సిద్ధములై తగ నివ్వి నామముల్. 711

ఆ. వేయిపాదములను ♦ వెలయు నీయగ్నియె, యాజ్యకుంభసన్ని♦భాంగుఁ డితఁడె
వేయినాడులను స్ర♦వించుజలంబుల, ధరణి నెల్లయెడలఁ ♦ దాని యగుచు. 712

క. ధునిఁ గంధి కూపకుల్యలఁ, గనఁబడు నంభస్సు తత్ప్ర♦కాశితమే యా
వినుఁ డీ రశ్మిసహస్రం, బున శీతోష్ణాదిజలము ♦ పొంగి స్రవించున్. 713

క. వానికి నాలుగు శతములె, యా నాడులు చిత్రమూర్తు ♦ లయ్యవి వృష్టిఁ
జానుగఁ బర్వంజేయును, వానిసమాహ్వయము లెల్ల ♦ వరుస వచింతున్. 714

సీ. చందనాహ్వయలును ♦ సాధ్యలు కూతనా కూతను లమృతాఖ్య ♦ గుంభితంబు
లై నరశ్ములు వృష్టి ♦ నలరంగఁ జేయంగఁ జాలియుండును మూఁడు ♦ శతములింకఁ

గలవు హిమోద్గతా♦ఖ్యల నలరారును బ్రాదిని హిమసర్జ♦నాది నామ [త్రిశత
ముల నొప్పుచు మితాభ♦లొలయఁ గ్రాలుచునుండుఁ, గుహకాదికాఖ్యలఁ♦గూడి

తే. సంఖ్యలఁ జెలంగి ధర్మన♦ర్జను లనంగ
నలరు నీవేయి రశ్మిల♦నబ్జహితుఁడు
సమవిభాగంబుఁ జేయుచుఁ♦గ్రమము మీఱ
మనుజ పితృదేవతలఁ దృప్తు♦లనుగఁ జేయు. 715

చ. మనుజుల నోషధిప్రతతి♦మాటికి మాటికిఁ దృప్తిఁజేయు; న
నట్లనుపమ తృప్తి నప్పితరు♦లంద స్వధాకృతిఁ జేయు; దేవతా
ళిని సుధచేతఁ దృప్తులుగ♦లీల నొనర్చును; భాస్కరుండు శ
క్తిని సకలప్రపంచములఁ♦గేల ధరింప సమర్థుఁ డౌటచేన్. 716

చ. కెరలి వసంతకాలమున♦గ్రీష్మమునన్ ద్రిశతప్రభాయుతిన్
ధరణిఁ దపింపఁజేయు నియ♦తంబుగ వర్షశరత్తులన్ స్వకీ
యరుచి చతుశ్శతంబులను♦హర్షము వొంగఁగ వృష్టి నిచ్చు భా
స్కరుఁడు హిమంబునన్ శిశిర♦కాలమునన్ హిమవృష్టి నిచ్చెడున్. 717

వ. ఇంద్ర, ధాతృ, భగ, పూషులును, మిత్త్రి, వరు, ణార్యములు, నంశు, వివస్వ, త్వష్టృ, సవితృ, విష్ణువులును ననువేళ్ల సూర్యుండు వరఁగుచుండు. మాఘమాసంబున వరుణనామంబును, ఫాల్గునంబునఁ బూషనామంబును, జైత్రంబున నంశునామంబును, వైశాఖంబున ధాతృనామంబును, జ్యేష్ఠంబున నింద్రాహ్వయంబును, నాషాఢంబున సవితృ నామధేయంబును, శ్రావణంబున వివస్వన్నామంబును, భాద్రపదంబున భగాహ్వయంబును, నాశ్వయుజమాసంబునఁ బర్జన్యనామధేయంబును, గార్తికంబునఁ ద్వష్టృనామంబును మార్గశీర్షంబున మిత్త్రాఖ్యయుఁ, బౌషమాసంబున విష్ణునామంబును భాస్కరున కొప్పుచుండు మఱియు.

సీ. పంచసహస్రముల్♦వరుణాఖ్య రవి కగుఁ బూషున కాఱువేల్♦పొసఁగియుండు
సప్తసాహస్రసు♦చ్ఛవు లంశునామక భాస్కరునకుఁ దగి♦వరఁగుచుండు
నెనుబదివేల్ ధాత♦కెనఁగుఁ దొమ్మిదివేలు శతమఖునకు నగు♦సవితృన కగుఁ
బదివేల కిరణముల్♦భగనామరవికి నేకాదశరశ్ములు♦గ్రాలుచుండు

తే. సప్తనవదశసప్తసం♦ఖ్య లగువేలఁ
ద్వష్ట్ర పర్జన్యు లర్యమ♦భాస్కరుండు

మిత్త్రుఁడు తపింపఁజేయుదు ♦ ర్మదిని మఱి
యాఱువేలను విష్ణ్వాఖ్యుఁ ♦ డట్ల చేయు. 719

చ. వరుస వసంతముఖ్యముల ♦ వర్ణములోఁ గపిలంబు భర్మ వి
స్ఫురణము శ్వేతపాండువులు ♦ పొల్పుగఁ దామ్రము లోహితంబు భా
స్కరునకు నాను వర్ణముల ♦ చాలిడె పూర్వమునీశికీర్తితం
బురుతరశాస్త్రవేద్యమును ♦ నూహ్యము నై యలరారుచుండెడున్. 720

వ. ఓషధులయందు బలంబును, బితరులయందు స్వధాకారబలంబులును, దేవతలయం దమృతరూపబలంబును భాస్కరుం డొసంగు నీత్రివిధబలంబు లొక్కొక్కరి కియ్యకుండు. 721

తే. సారరశ్మి సహస్రమి ♦ చందమున జ
గంబులకుఁ జాల నుపకార♦కంబు నగుచు
నలరి ఋతువుల నొందిన ♦ యవుడు భేద
మగుచు శీతోష్ణజలవృష్టి ♦ నమరియుండు. 722

చ. వనరుహమిత్త్రమండలము ♦ భాస్వర మై పరిశుభ్ర మై చెలం
గును గ్రహ సోమ తారకల♦కున్ జనకం బిదె దీనినుండియే
జననము నొందు నన్నియును ♦ సారసవైరియె తారకేశ్వరుం
డనఁబడు ఖేచరాధిపతి ♦ యర్యముఁ డై తగు సర్వకాలమున్. 723

చ. మిగిలినఖేటపంచకము ♦ మిత్త్రభవం బగు నై నసీశ్వరా
ఖ్య గణన కెక్కఁ, గామచర ♦ మై తగు; భానుఁడె వీతిహోత్రుఁ డా
మృగధరుఁ డా జలంబు ; దివి ♦ మించిన తక్కినవారిఁ జెప్పెదన్
జగతికిఁ బుత్త్రుఁ డా కుజుఁడె ♦ స్కందుఁడు నాఁ బరికీర్తితుం డగున్. 724

ఉ. పాయక లోకసాక్షి యయి ♦ భాస్వరమూర్తి యెసంగ నొప్పు నా
రాయణుఁడే బుధుం డనుచుఁ ♦ బ్రాజ్ఞులు పల్కిరి లోకకోటికిన్
నాయకుఁ డై యముండు నయి ♦ నాకిగణార్చ్యుఁడు మందగామి యౌఁ
గా యలసూర్యపుత్త్రకుఁడు ♦ ఖ్యాతిఁ గనున్ ధరణీతలంబునన్. 725

క. అతఁడే రుద్రుఁడు వైవ, స్వతుఁడు మహాగ్రహము నతఁడె ♦ భానురరీతిన్
గతిచే మందత నొందియు, నతిశయమహిమం జెలంగు ♦ నంద్రు మనీషుల్. 726

చ. దితిసుత నిర్జరాలి కుప♦దేష్టలు దీప్తిసమన్వితుల్ మనో
జ్ఞతఁ దగి బ్రహ్మపుత్త్రు లయి ♦ శాశ్వతకీర్తిని జెందు కావ్య గీ

వ్రతు లనువార లిర్వురును ♦ సంతతపూజ్యత నొంది యుందు రీ
గతి గ్రహసప్తకంబుఁ గడఁ♦కం జెలువారు నభస్స్థలంబునన్. 727

మ. సరసీరుట్ప్రియమూలముల్ జగము లౌ ♦ సందేహమే లేదు భా
స్కరబింబంబున నుండియే నర సుర ♦ క్రవ్యాద యుక్తంబుగా
నురు వై పొల్చుజగంబు పుట్టె మఱి రు♦ద్రోపేంద్ర దేవేంద్ర సం
కరుహారి త్రిదివాళియందు రవి వౌ ♦ కాంతుల్ తగం బొల్చెడున్. 728

చ. సకలజగత్ప్రభుండు రుచి♦శాలి మహాత్ముఁడు బ్రహ్మ, రుద్రుఁ డా
ర్తికలితమానవావళికి ♦ దేవుఁడు రక్షకుఁడుం సమస్తవే
దకృతమహాస్తవార్హుఁడు ని♦దానము నై తగువాఁడు సూర్యుఁడే
యిఁక ననుమాన మేల సక♦లేష్టదుఁ డై పొలుపొందు నెప్పుడున్. 729

తే. అతనినుండియె పుట్టుచు ♦ నతనియందె
లీన మగుచుండు సర్వంబు ♦ గాన నెల్ల
భావములభావములు తీక్ష్ణ♦భానువలన
నిస్సృతము లయ్యె నండ్రు మ♦నీషులెల్ల. 730

క. జగముల నెల్లను గెలిచెదు, మగటిమి నలరారి దీప్తి♦మంతుం డనఁగాఁ
బొగడొంది భాస్కరుండు వె, లుఁగుచుండును శిష్టజనవి♦లోలాత్ముం డై. 731

చ. సరసిజమిత్త్రునుండి దివ♦సంబులు రాత్రులు పక్ష మాస వ
త్సరములు లగ్నముల్ ఋతువి♦తానము నట్లు యుగంబులుం క్షణో
త్కరము జనించుఁ బోవు నిది ♦ తథ్యము సూర్యుని మాని చూచినం
దర మెటు లౌను గాలముల ♦ తత్త్వ మెఱుంగఁగ నెట్టివారికిన్. 732

చ. ఘనమునినాథ ! యట్టి దగు♦ కాలము మానినవేదకర్మముల్
వనముల కేఁగు; దీక్షలును ♦ బా డగు; నింక ఋతుప్రభాగముల్
కనఁబడకుండుఁ; గానవెటు ♦ కాననమందును గందమూలముల్
కన నగు; సత్ఫలంబులు ద♦గం మదిఁ దోఁచును నుంటలేమియున్. 733

తే. క్షమను సస్యంబు లెవ్విధిఁ ♦ జల్లువారు
కర్షకులు వ్యవహార మిఁ♦క్కరణిఁ జెడిన
జంతువుల కెట్లు జీవన ♦ సరణి జరగు
జరగ కుండిన జగము శే♦చంద మగును. 734

ఉ. కావున వారి తస్కరుఁడుఁ ♦ గాలగురుండు ధనంజయాత్ముఁడుం

భావనమూర్తి నాఁ బరఁగు ♦ భాస్కరుఁడే తపియింపఁజేయు లో
కావళి నాత్మరోచుల న♦హార్య మహాద్భుతశక్తి యాటచే
నీవిధిఁ బూని లోక తమ♦మెల్ల నడంచుచు వెల్గు లీలతోన్. 735

చ. అరుణుఁడు సత్పథంబున మ♦హామహిమంబున వాయురూప మా
కిరణకదంబమును బఱపి ♦ క్రిందును మీఁదును పార్శ్వభాగముల్
సరిగఁ దపింపఁజేయు గృహ ♦ సంస్థితదీప మదెట్లుగాఁ దమం
బురులఁగఁ జేయు నట్లు జగ♦మెయ్యెడ వెల్గఁగఁ జేయు నెప్పుడున్. 736

చ. మును వచియించినాఁడఁగద ♦ పూషుని రశ్మి సహస్రరీతి నం
దనుపమరీతి నేఁడు చెలు♦వారు మరీచులు ఖేటయోనులై
వినఁదగు వాని రీతు లవి ♦ విశ్వమహోపకృతుల్ చెలంగఁ బొ
ల్చును ప్రథమప్రకాశము సు♦షుమ్నము నాఁ బరఁగున్ జగంబునన్. 737

సీ. హరికేశ, విశ్వక, ♦ ర్మాహ్వయములును విశ్వశ్రవసంజ్ఞక ♦ భావరంబు
సంపద్వసువు మఱి ♦ సమ్రాట్టు సర్వావసువు నాఁగ నేఁడు ర♦శ్ములు చెలంగు
క్షీణశశాంకునిఁ ♦ జెంది సుషుమ్నంబు తిర్యగూర్ధ్వగచార ♦ దీప్త మగుచు
వెలయంగఁజేయు న♦వ్విధునిఁ; దారాయోని యయియుండు హరికేశ ♦ మనెడు [నదియు

తే. ముందు వ్యాపించు దక్షిణ♦మందు విశ్వ
కర్మ మనునది, బుధుఁడను ♦ ఖగము నొంది
యలరు విశ్వశ్రవస్సు నాఁ ♦ జెలఁగు నద్ది
శుక్రయోని యటందురు ♦ సూరి జనులు. 738

క. ధరణిజునిన్ సంపద్వసు, వరుణ కుమారుని స్వరాట్టు ♦ హరిహయగురువై
పరఁగెడుగురు సర్వావసు, వరుదుగ వెలుగంగఁ జేయు ♦ ననయ మ్మెలమిన్. 739

క. ఈరీతి ఖేచరంబులుఁ, దారకలును సూర్యరశ్మి ♦ తతి తమకు సదా
ధారములుగ నుండఁగఁ జెలు, వారుచు దివిఁ బరఁగుచుండు ♦ ననదృశరీతిన్. 740

క. క్షర మన నాశ మ్మది లే, క రహిన్ వర్ధిల్లు నవియె ♦ గాదె చెలంగున్
ధర నక్షత్రము లన నం, బరతలమున నొప్పు రూప♦వంతము లవి యా. 741

తే. ఇవ్విధంబున క్షేత్రంబు ♦ లెసఁగు సూర్య
కాంతిసంభూతము లయి భా♦స్కరుఁడు వాని
కెల్లఁ గారకుఁ డయి దివి♦నెల్ల కాల
మొక్కరీతిఁ బ్రకాశించు♦చుండుఁ జుమ్ము. 742

చ. ఘనతమపుణ్యకర్మముల ♦ గారవ మొప్పఁగఁ జేసి మర్త్యలో
కనివసతిం ద్యజించి సుర♦కల్పులు నై త్రిదశాలయంబునన్
దనివి సనంగ నుండి సుకృ♦తం బురుభోగమునన్ ఘటియింప మె
ల్లన దిగి పొమ్మటంచును వి♦లాసముమీఱ సురల్ వచింపఁగన్. 743

చ. మరలి మనుష్యలోకమున ♦ మానితవంశమునన్ జనింపఁగా
సరసిజయోని యాజ్ఞ యిడఁ ♦ జయ్యన వ్యోమమునందు నున్నఖే
చరులసమాశ్రయంబున వి♦శాలతలంబున వెల్గుతారకో
త్కరములమూలకంబుగని ♦ ధాత్రికి వత్తురు పుణ్యపూరుషుల్. 744

క. కావునఁ దారక లనుచున్, భావింపంబడెడు సుడులు ♦ స్వచ్ఛత్వముచే
నావహిలుం దన్నామం, బీవిధ మెఱుఁగంగఁ దగిన♦దే యగుఁజుమ్మీ. 745

తే. పార్థివుల కంబరంబునఁ ♦ బ్రబలుచున్న
గ్రహములకుఁ దారకలకును ♦ గాంతిఁ గలుగఁ
జేయుఁ గావున నాదాన ♦ సిద్ధివలనఁ
గలిగె నాదిత్యనామంబు ♦ గ్రహవిభునకు. 746

క. తేజస్సవనమువలనన్, రాజిలు సవిత యన ఖేట♦రాట్టు, హిమకర
భ్రాజితుఁ డాహ్లాదకుఁడును, నై జగతి వెలుంగఁ జేయ♦నగుఁ జంద్రుఁడనన్. 747

ఉ. వర్తులకుంభరూపముల ♦ భాసిలి దివ్యము లై దినంబునం
దార్తిహరంబు లై స్తుతికి ♦ నర్హము లై సలిలప్రకాశతం
బూర్తిగ నొప్పి యభ్రిమునఁ ♦ బూషుని చంద్రుని మండలంబు లా
వర్తము లట్లు పోవు విధి♦పంపును సార్థకమట్లు చేయఁగన్. 748

చ. ఘనసలిలాత్మకంబు హిమ♦కాంతునిమండల మర్కమండలం
బును ఘనభామయంబు నయి ♦ పొల్చును నిర్వదిదేవవాసముల్
వనజహితోడుఖేటములు ♦ వానికి నాశ్రయముల్ చెలంగెడున్
మనువులయంతరంబుల స♦మస్తములందును నుండు నెప్పుడున్. 749

తే. వగ్రహంబున కునికి యై ♦ యెనఁగుస్థాన
మద్ది తన్నామమునఁ బొల్చు ♦ నర్కవసతి
సారమన నొప్పు శశిదీ యా ♦ సౌమ్య మనఁగ
శాక్ర మనఁ జను శుక్రుని ♦ స్థాన మద్ది. 750

క. సురగురువాసము శైవము, ధరణిజునిది యలరు లోహి♦తం బనఁగ శనై

శ్చరువాసము శనైశ్చర, మరుదుగ బుధవసతి బాధ ♦ మనఁ జెల్వారున్. 751

తే. రాహు వాతనివసతిఁ జే♦రంగఁ బోయి
యలరుచుండును దారక ♦ లఖిలసుకృత
వితతితేజస్సులే దివి ♦ వెలుఁగుచుండుఁ
గల్పముఖమున నిట్లుంచెఁ ♦ గమలభవుఁడు. 752

మ. పరమేష్ఠిప్రతినిర్మితంబు లగుచున్ ♦ భాసిల్లు నీస్థానముల్
గరిమన్ భూతవినాశకాల మెపు డ♦క్కాలంబు రా సంస్థితిన్
వరుసన్ వీడి నశించు సర్వమనువుల్ ♦ భవ్యంబుగాఁ బ్రోతు రీ
ధరణిన్ స్థానము లివ్వి మార్పడక య♦త్యంతంబు భాసిల్లెడున్. 753

క. స్థానాభిమానము లనం, గా నివి పేరొందు నెల్ల♦కాలము సురసం
తానములతోడఁ గూడి మ, హానందము గల్గి వెల్గు ♦ నమలమనీషా! 754

సీ. ఇప్డు వైవస్వతుం♦డే కద మను వగు వైకానికాఖ్యులు ♦ వఱలు గ్రహము
లదితికి నాత్మజుం ♦ డౌ వివస్వంతుండు సూర్యుఁ డాతఁడె కాంతి♦శోభితుండు
త్వష్టాముఁ డనువాఁడు ♦ తివిరి ధర్మసుతుండు వసు వాతఁడే పద్మ♦వైరి యయ్యె
భార్గవుండే దేవ♦వైరిగురుం డగు మఱి బృహత్తేజుండు ♦ మఘువునకును

తే. దేశికుం డయి విలసిల్లుఁ ♦ ద్విట్తనూజుఁ
డౌ మనోహరనామకుఁ ♦ డతఁడె బుధుఁడు
సూర్యునకు సంజ్ఞవలన నౌ ♦ సూనుఁ డగు వి
రూపుఁ డయ్యె శనైశ్చరుం ♦ డేపుమీఱ. 755

చ. అనలునకున్ వికేశి యను ♦ నంగనయందు జనించి లోహితుం
డనఁబడువాఁడె భౌముఁ డను ♦ నాఖ్యఁ జెలంగును ; ఋతునామయు
క్తినిఁ దగుదత్తుపుత్రికలు ♦ దివ్యములై తగుతారకావళుల్
మునివరులార ! సింహికకుఁ ♦ బుట్టినయాతఁడె రాహు వయ్యెఁ దాన్. 756

క. వచియించితి దేవతలను, వచియించితి ఖేచరముల ♦ భాసురనక్
త్రచయము వినుఁ డింకను వ్యో, మ చెలంగం జెప్పువాఁడ ♦ మండలరీతుల్. 757

సీ. రవి శశి స్థానముల్ ♦ రాజిల్లు జ్వలనోదకమయంబు లౌచు శు♦క్లములు నగుచు
బుధునిమండలమావ్య♦మును శ్యామమును నగుఁ బంచరశ్ములతోడఁ ♦ బ్రబలు [నతఁడు
షోడశరశ్మియై ♦ శుక్లమై పద్మసంకాశ మయ్యయము భా♦ర్గవునిగృహము

నవరశ్మియై భౌము♦నకు లోహితం బగు నమ్మయమండలం ♦ బలరుచుండు
తే. ద్వాదశాంశములను బృహ♦స్పతిగృహంబు
హరితవర్ణంబు నావ్యమ్ము ♦ నగుచుఁ దనరు
సప్తరశ్మిగృహంబు కృ♦ష్ణాభ మమ్మ
యంబు శని కాఁపురం బుండు ♦ నదియె తలఁప. 758

వ. స్వర్భానుస్థానంబు తామసంబు భూతసంతాపాకరంబు నగు. తారక లన్నియు జలమయంబు లేకరూపజలగృహంబులు గలిగియుండు. పుణ్యకీర్తుల కాశ్రయంబులై శుక్లతమవర్ణంబులై కల్పాదియందె ఘనతోయాత్మకంబులుగ నిర్మింపఁబడియె. ఇవి యాదిత్యరశ్మిసంపర్కంబునఁ బ్రకాశించు. 759

తే. యోజనసహస్రములు తొమ్మి♦ దొప్పు సూర్య
దేవవిష్కంభమునకుఁ ద♦త్త్రిగుణ మైన
దానివిస్తార మలరారుఁ ♦ దరణివిస్తృ
తిద్విగుణ మయి చంద్రు వి♦స్తృతి దనర్చు. 760

ఉ. భానుశశాంక విస్తృతిని♦భం బగువిస్తృతి మీఱఁ గ్రింద స్వ
ర్భానుఁడు వోవు స్వేచ్ఛమెయి ♦ వానికి మండలముం రచించెఁ దా
మానితరీతి ఛాయను త♦మోతలమందు గ్రహించి బ్రహ్మ త
త్స్థానమునందు రాహువు ని♦తాంతము ప్రీతి వసించు నెప్పుడున్. 761

క. హరిదశ్వునుండి వెలువడి, హరభూషణుఁ బర్వకాల♦మందు గ్రసించున్
హరభూషణు వెలువడి యా, హరిదశ్వు గ్రహించు రాహు ♦ వలపర్వములన్.

క. తనతేజమున రవీందులఁ, గనఁబడకుండంగఁ జేయుఁ ♦ గారణమున దీ
నను స్వర్భానుం డనఁబడు, మునులారా! భూరిసత్త్వ ♦ భూషితులారా!. 763

చ. అనఘమనీషులార! శశి ♦ యందుఁ బదాఱవభాగ మౌ సుకే
శునిరిపుదేశికుండు మఱి♦చూడ బృహస్పతిపాదహీనశు
క్రునిగతి నొప్పు భూమిజుఁడు ♦ రూఢిగఁ బాదవిహీననిర్జరే
శునిగురుతుల్యుఁ డౌ నటుల ♦ సూర్యతనూజుఁడు పెంపు మీఱెడున్. 764

చ. వనజవిరోధిపుత్త్రుఁడును ♦ బాదవిహీనకుజార్కితుల్యుఁడై
కనఁబడు మండలంబునను ♦ గాయమునందును విస్తృతిన్ సభం
బునఁ జెలువారు తారకలు ♦ పోల్చు బుధాకృతి తుల్యరూపతన్
గనుఁగొనఁ జంద్రయోగమును ♦ గాంచి కనంబడుఁ దారకావళుల్. 765

వ. రెండు మూఁడు నాలుగైదు వందల యోజన మండలంబులు గలనక్షత్రంబులు గనఁబడు. అంతకుఁ దక్కువ యాకృతిగల వదృశ్యంబులయి యుండు. వెండియు. 766

చ. అరయఁగ వానిపై గ్రహము ♦ లద్భుతరీతిని దూరమందు నం
బరమును మూఁడు వెల్గెడిని ♦ వక్ర బృహస్పతి సౌరనామముల్
గురుతరమందసద్గతులు ♦ కోమలరూపముల్గ జెలంగ ని
ర్జరనుతముల్ చెలంగు గ్రహ♦రాజములం చవి యెన్నఁగాఁబడున్. 767

తే. వారలకుఁ గ్రింద నల్వురు ♦ వఱలువారు
భాస్కరేంద్వందుసూనులు ♦ భార్గవుండు
శీఘ్రగమనంబు లలరంగఁ ♦ జెల్వుమీఱి
నుండువారలు; తారక ♦ లొప్పు దివిని. 768

చ. సరసిజమిత్త్రుఁ డాది యగు ♦ సర్వఖగంబులు ఋతువీథిలోఁ
దిరుగుట కబ్జయోని యె వి♦ధించె వ్యవస్థను దాని పీడఁగాఁ
దరమె దివాధినాయకుఁడు ♦ తారకలం దయనక్రమంబుచేఁ
దిరిగెడు నుచ్చనీచముల ♦ తీరున లోకములెల్ల మెచ్చఁగన్. 769

వ. ఉత్తరాయణమార్గస్థుఁడై శశాంకుండు పర్వంబుల నుచ్చయం దుండుట నీతివ్యక్తంబు లగు గభస్తిమాలికలచేఁ జూడంబడు నప్పుడు దక్షిణమార్గస్థుండై నీచవీథి నుపాశ్రయించి భూమిరేఖావృతుండై భాస్కరుండు పూర్ణామావాస్యలయందుఁ గనఁబడకుండు. శీఘ్రమ్ముగ నస్తమయంబు నొందు. కావున నుత్తరమార్గస్థుండై యమావసయందు నిశాకరుండు కన్పట్టు. దక్షిణమార్గస్థుండై కనంబడకయుండు. కావున జ్యోతిస్సులగతియోగంబున సూర్యాచంద్రములు విషువత్సమయంబున సమాస్తోదయములు గలిగియుందురు. ఉత్తరవీథులయందు విగతాంతరాస్తమయోదయంబులు గలిగియుందురు. ఇద్ది పూర్ణామావాస్యలయం దని తెలియవలయు. దక్షిణాయనమార్గస్థుండై యెప్పుడు సూర్యుండు చరించు నప్పు డెల్లగ్రహంబులకుఁ గ్రింద నుండు నని యెఱుంగవలయు. ఆసమయంబున నిశాకరుండు విస్తీర్ణమండలుండై రవి కూర్ధ్వంబుగాఁ దిరుగున ట్లుండు. నక్షత్రమండలం బెల్లఁ జంద్రున కూర్ధ్వభాగంబున నలరారుచుండు. మఱియు. 770

ఆ. శీతభానుతనయుఁ ♦ డాతారకలకంటెఁ
పైని గవియు నతని♦పైని నతని

పైని భూమిజుండు ♦ పైన బృహస్పతి
యతనికంటెఁ బైని ♦ నర్కసుతుఁడు. 771

చ. అతనికిఁ బైని సప్తమును ♦ లంతకుఁ బైని ధ్రువుండు ద్విత్వవి
స్తృతములు వేలయోజనము ♦ లెన్నఁగ నంతర మై చెలంగ భూ
సుతముఖఖేటపంచకము ♦ శోభిలుచుండు యథాక్రమంబుగా
శతధృతి యాజ్ఞచే ఖచర♦సంతతి దివ్యరుచుల్ వెలుంగఁగన్. 772

చ. సురపథమందు ఖేటములు ♦ సూర్యుఁడు తారకలున్ వసించుచో
ధరణి వసించువారలకుఁ ♦ దార్కొని యొక్కతఱిం గనంగ నొకఁ
గర నొకచోట నున్నతఱిఁ ♦ గంజసఖుం దమిఁ జేరఁబోవఁ బు
ష్కరమున నస్తమించుటను ♦ గానఁగరారు కళావిహీనతన్. 773

తే. వేఱుచోటులనుండి సం♦వృతమరీచు
లగుచు నొకచోటఁగూడిన ♦ యట్టులుండు
వారు భ్రమ మది యొకచోటఁ ♦ జేరు టెపుడు
సంభవింపదు బహుభేద♦సరణిగాన. 774

చ. మునివరులార ! ఖేటచయ♦భూజలరాశినగాఘవర్షస
ద్ధనులనివేశ మిక్కరణిఁ ♦ దోఁచును ద్వీపము లిట్లె యుండు నీ
ఘనఖచరాళి తారకలఁ ♦ గ్రాలి వెలింగెడునట్టు లుండు ని
మ్మనుజులదృష్టి కం దెఱుఁగ ♦ మంచిది సత్య మనంగ నద్దియే. 775

క. అరయఁగఁ జాక్షుషమన్వం, తరమున నదితికి సుతుండు ♦ తరణి మఱి నిశా
కరుఁడు వసుపుత్త్రుఁ డయ్యెను, దరుణులు కృత్తికలు శశికిఁ ♦ దల్లులు నవుడున్.

సీ. షోడశకిరణుండు ♦ శుక్రుండు భృగుపుత్త్రుఁ డతఁడుఁ దివ్యర్క్షంబు♦నందుఁ గలిగెఁ
దారాగ్రహాళిలోఁ ♦ దాన ముఖ్యుండయ్యె ద్వాదశార్చిస్స్ఫూర్తిఁ♦ దనరుచుండ
నంగిరఃపుత్త్రకుం ♦ డయ్యె బృహస్పతి ఫాల్గునులందుఁ దాఁ ♦ బ్రభవమందె
నాషాఢలకుఁ బుట్టె ♦ నంగారకుఁడు ప్రజాపతివలనన్ నవ♦ప్రభల వెలుఁగు

ఆ. వరుణదేవుఁ డగుచు ♦ నార్కి సప్తార్చిస్సు
లలర రేవతులకు ♦ నర్కువలనఁ
బుట్టె మందగతుఁడు; ♦ బుధుఁడు ధనిష్ఠల
యందుఁ గలిగె శశిని ♦ కైదుకళలు. 777

క. జననాశకరుఁడు మృత్యువు, తనయుండు తమోమయుండు ♦ తగ నాశ్లేషా
వనజాప్తులందుఁ గలిగెఁ, మునులార! యతండె శిఖియు ♦ భూతాంతకుఁడున్.

క. ధరణీతనయుఁడు రాహువు, చరియించును కృష్ణవర్ణ♦సాంద్రాకృతితోఁ
బరఁగెడుమండలమున భా, స్కరచంద్రవిమర్దనుండు ♦ కడు బలయుతుఁడున్. 779

చ. కవి మొద లైనసుందర ఖ♦గంబులు నైదును దారకాకృతిం
దవిలి కనంబడున్ రుచివి♦తానము మీఱఁగఁ గానఁ బంచఖే
టవరులు తారకాగ్రహవి♦డంబముఁ గాంచిరి జన్మవేళ ఋ
షివితతదోషముల్ గలుగఁ♦గా స్తుతియించిన నవ్వి వానెడున్. 780

చ. ద్యుమణియె వీరి కాది యయి ♦ యొప్పు నుదుగ్రహపంచకంబునం
దు మహితవీర్యుఁ డౌ భృగుసు♦తుండె ప్రధానుఁడు ధూమకేతుజా
లమునకుఁ గేతు వాద్యుఁడు బ♦లంబున నందఱఁ ద్రిప్ప మూలభూ
తము ధ్రువతారకం బనుట ♦ తథ్యము కీలక మంచుఁ బిల్వ నా. 781

ఉ. తారలలో ధనిష్ఠ యను ♦ తారక య ట్లయనద్వయంబునం
దారయ నుత్తరాయణము ♦ హాయనపంచకమందు రూఢిఁ జె
న్నారెడు వత్సరంబు శశి♦రాఖ్యము నా ఋతువం క్తి ఖ్యాతి వి
స్తారము లౌను మాసములఁ ♦ దథ్యము మాఘము కీర్తిఁ బొల్చెడున్. 782

తే. పక్షములలోన శుక్లాఖ్య♦పక్షము తిథు
లందుఁ బ్రతిపత్తహోరాత్ర♦మందుఁ బవలు
నట్టులె ముహూర్తములయందు ♦ నాదిరుద్ర
దైవతము నైనయమ్ముహూ♦ర్తంబె వరము. 783

తే. క్షణనిమేషాదికాలంబు ♦ కాలసమితి
వరము; వసుతారకాదిశ్ర♦వణము తుదగఁ
బంచవార్షికయుగ మనఁ♦బడుదినేశు
గతివిశేషమునం జక్ర♦గతిని దిరుగు. 784

మ. అరవిందప్రియుఁ డెల్లకాలముల క♦ధ్యక్షుండు సర్వేశుఁ డం
చురుబుద్ధిప్రథనొప్పు పండితులు జ్ఞా♦నోద్వృత్తి భావింతు రీ
పరిదృశ్యస్థితి నొప్పు భూతతతులం ♦ బాలింప శిక్షింప భా
స్కరుఁడే తేఁడు మఱొక్కరుండు జగతిం ♦ గాన్పింపఁ డేరీతినిన్. 785

చ. అతనికిఁ జై మహామహుఁ డ♦హార్యతపోమహిమాఢ్యుఁ డంబికా

పతి కరుణాలవాలుఁ డభి♦పాలితలోకుఁడు రుద్రుఁ డొక్కఁడే
మతివిభవంబుతో వివిధ♦మండలరాశిని వేడ్కఁ బెంచు నీ
గతిగ్రహతారకాదికము ♦ గ్రాలు దివంబున సర్వకాలమున్. 786

మ. పరమేశుం డిటు లోకజాలము తగం ♦ బాలింపఁగా బాలకో
త్కరముం బ్రీతి సృజించి వారి నను వా ♦ స్థానంబులం దుంచె నీ
శ్వరుతత్త్వం బెఱుఁగం దరంబె శ్రవణ♦క్ష్మం బందు విశ్వర్క్షమం
డు రహిం నిల్పె ధ్రువుఁ మహామహిమతోఁ ♦ దోఁచుం ధ్రువుం డచ్చటన్. 787

క. తనరెడు వృత్తాకారం, బున నాతని మండలంబు ♦ బుద్ధిప్రభ నా
వనజాక్షుఁడు సర్వేశుం, డొనరిచెఁ గల్పాది నిట్టు ♦ లుద్యమ మలరన్. 788

చ. అతఁడె సమాశ్రయుండు నిగ♦మాగమవేద్యుఁడు సర్వసాక్షి సం
స్తుతగుణరాజి దివ్యరుచి♦శోభితుఁ డగ్నితనుప్రధానుఁ డా
తతకరుణాపయోనిధి స్వ♦తంత్రుఁడు నయ్యు నమస్తరూపతం
జతనము మీఱ నొందుటయె ♦ స్వాంతమునం దలపోయఁ జిత్రమా. 789

చ. ఇది వినుతింప శక్య మగు ♦ నే తలపోయఁగ నెట్టిఁ డైన ని
య్యది యిటులే యటం చనఁగ ♦ నర్హమె సత్య మెవం డెఱుంగు న
మ్మది మొనఁగూర్చు నీచరిత ♦ భూరితరాయతసంశయంబులం
గుదియఁగఁ జేయు జ్ఞానమును ♦ గూర్చురహస్యము పోలఁజూచినన్. 790

సీ. మాంసచక్షుష్కులా ♦ మనుజుల కెట్లు జ్యోతిర్విశేషంబుల ♦ తీరు ఋతము
గా గతాగతములఁ ♦ గలయంగఁ దెలియనౌ నాగమం బనుమాన ♦ మవలి దైన
ప్రత్యక్షమ ట్లుప♦పత్తి నాఁ దగు నాల్గువిధములఁ బరికించి ♦ విమలబుద్ధి
సిద్ధాంతమును దగఁ ♦ జేయ నౌ మఱియును జక్షుస్స శాస్త్రంబు ♦ జలము లేఖ్య

తే. గణితములు నను నైదివి ♦ గ్రహవితతి వి
వేచనంబున హేతువు ♦ లై చెలంగు
నంచుఁ బలికిరి సర్వజ్ఞ ♦ లైనమునులు
సత్యవాగ్రతులార యో ♦ సాధులార! 791

ఆ. అనుచు ఖేటచార ♦ మంతయు ముదమున
సూతుఁ డనువదించి ♦ ప్రీతమతిని
వెల్గుమానివర్య ♦ వితతినిఁ గన్గొని
మఱియు నిట్లు పలికె ♦ నెఱిఁ దగంగ. 792

శివుఁడు గళంబునందు విషమును ధరించుట.

చ. అని వచియించి సాధుమతి ♦ యై జగదోఘహితంబుఁ గోరుచుం
దనరు ప్రభంజనేశ్వరుఁడు ♦ తత్త్వవిదుత్తము లై మహాత్ము లా
మునులకు నిట్లు తెల్పుచుఁ బ్ర♦మోదముతోడ ఖమధ్యవర్తి యౌ
ననఘుని జవ్య నూర్యుని మ♦హాద్యుతిఁ గాంచి జపించె భక్తితోన్. 793

తే. జపపరాయణుఁ డై యున్న ♦ శ్వసనుఁ జూచి
యచట నియతాత్ము లయి చెలు♦వారు మౌను
లపుడె ప్రాంజలు లై నిల్చి ♦ యర్క లోక
పోషకుని వేదరూపునిఁ ♦ బొగడి రెలమి. 794

సీ. నియమాంతమున నిజ్యుఁ ♦ డయి ప్రాణులకునెల్ల జీవనప్రాయుఁడై ♦ పావనతముఁ
డై ప్రభుం డయి వెల్గు ♦ నందురో నినుదేవ! నీలకంఠ! మహాత్మ! ♦ నీకు వంద
నం బిదె యని శ్వస♦నప్రభుం డాడిన నవ్వాక్య మాలించి ♦ యనఘమతులు
శంసితవ్రతులు ప్ర♦శస్తగుణాఢ్యులు భావితాత్ములు యోగ♦పరులు వర్ష
తే. బంధుసహాచారులును నయి ♦ వరఁగి యూర్ధ్వ
రేతసులును నయి .చెలఁగి వి♦ఖ్యాతు లైన
వాలఖిల్యులు కరుణాల♦వాలు రనిల
వర్ణజలభోజనులు మహో♦వకృతిరతులు. 795

తే. లీల నెనుబది యెనిమిది♦వేలసంఖ్య, దనర నేకంబుగాఁ గూడి ♦ తపముతోడఁ
దిరుగుచుండెడి వా రప్డు ♦ మరుదధిపతిఁ, గాంచి పల్కిరి వేడుక ♦ మించుచుండ.

ఆ. నీలకంఠ! యనుచు ♦ నెమ్మిఁ బల్కితివిప్డు, పవన! పుణ్యరూప! ♦ పాపహరణ!
దాని వినఁగ వేడ్క ♦ మానసంబందు జ, నించె సంశయంబు ♦ మించె మాకు. 797

మ. గిరిజానేతృగళంబునం దెటుల క♦ల్గెన్ నైల్య మాహేతువుం
బరమప్రీతి వచింపు మా కనిన న♦వ్వాక్యంబు లాలించి యీ
శ్వరుఁ డెట్లయ్యెనొ నీలకంఠుఁ డఖిలై♦శ్వర్యప్రదుం డంబికా
వరుఁ డారీతి వచింతు నంచుఁ బరమ♦ప్రాగల్భ్య మేపారఁగన్. 798

క. శితికంఠుఁ దలఁచి చెప్పెదు, కుతుకం బలరంగ నున్నఁ ♦ గోరికమీఱన్
హితవాక్యాకర్ణనమం, దతిమోదము గ్రమ్మ వార♦లని రాతనితోన్. 799

సీ. త్వత్ప్రేరణంబున ♦ వాక్కు వర్తిల్లెడు నతురస్థానమం ♦ దనిల నీవు
వర్తింపఁ గలుగును ♦ వాగ్విధి; జ్ఞానపూర్వోత్సాహ శక్తి నీ♦యుద్యమమునఁ

గలుగును స్వరరూప♦ముల నీవు పొందంగ వర్ణప్రవృత్తులు ♦ వర్ధిలుఁ దగఁ
నెప్పుడు విశ్రాంతి ♦ నెనఁగు వర్ణములు దోడ్తో దేహవర్ణముల్ ♦ దుర్లభములె
తే. యగును, వర్ణప్రవృత్తి నీ♦యందె కలిగె, సర్వగతుఁడవు నీకంటె ♦ సర్వగతుఁడు
లేఁడు వేఱొక్కఁ డెందును ♦ జూడ నీవె, సర్వవిదుఁడవు స్థిరుఁడవు ♦ సాధుమతివి.

ఉ. పావనమూర్తివై భువన♦భారము మోయుచు నీవు వర్తిలన్
జీవగణంబులెల్లఁ గను♦నేత్రములన్ ; మఱి సర్వభూతసం
జీవనమూర్తి వీ వెఱుఁగఁ ♦ జేరఁగఁ జాలనిచోట్లు లేవు వా
గ్దేవు మనఃప్రభుం డయిన♦దేవుని నీశ్వరుఁ గాంతు శక్తిచేన్. 802

తే. దేవదేవుని కంధర♦దేశమందు, నందము నడంచు నీలిమ ♦ పొందినట్టి
గాథను వచింపుమీ యని ♦ కడుముదమున, వేఁడున వ్వాలఖిల్యుల♦తోడ ననియె.

ఉ. పావనరూపులార ! హరి♦పాదసరోజనమస్క్రియోత్థపు
ణ్యావృతచిత్తులార! వినుఁ ♦ డద్భుతమై తగుగాథఁ దెల్పెదన్
భూవినుతుండు వేదగణ♦బోధనుఁ డాదియుగంబునందు భూ
దేవమునీంద్రుఁడై తనరె ♦ దివ్యకళాధికుఁడై వశిష్ఠుఁడున్. 803

క. శతధృతి మానసపుత్త్రుం, డతులిత ధర్మాఘవిదుఁ ♦ డహార్యతపోని
ర్జిత శత్రుజాలుఁ డొక్కట, జతనము మీఱంగ మేరు♦శైలమునందున్. 804

సీ. మహిషదైత్యస్వామి ♦ మహిళామణీనయనాంజనతస్కరు ♦ నద్రిరాజ
తనయాతిహర్షద ♦ తనుకాంతివిభ్రాజమాను మహాసేను♦మాననీయుఁ
గ్రౌంచజీవితహరుఁ ♦ గార్తికేయు మయూరవాహనుఁ గని మహా♦భక్తి మ్రొక్కి
శుభ్రతరం బయి ♦ శుభ్రాంజనోపమ మై యీశుకంఠంబు♦నందు నంక
ఆ. మొకటి గాన నయ్యె ♦ నురునీలరుచి గ్రాల, దీనికారణంబుఁ ♦ దెలుపవయ్య!
కుతుక మయ్యెడి వినఁ ♦ గుందేందుధవళమౌ, శివునిగళమున నిది ♦ చేరెనెట్లు.

ఉ. భక్తుఁడు వీఁడు సత్త్వగుణ♦భాసితుఁ డంచును దేశికాంఘ్రిసం
సక్త మనీషుఁ డంచుఁ దమ♦స్వాంతమునందు ననుం దలంచి యా
సక్తి చెలంగ సర్వశుభ♦సంయుతమై యఘహారియై మన
శ్శక్తి నొసంగు నీచరిత ♦ సాధువరా! తెలియంగఁ జెప్పవే. 806

చ. అనిన వసిష్ఠవాక్యగణ♦మంతయుఁ బ్రేమను నాలకించి దే
వనికరపాలకుం డయి శి♦వప్రియపుత్త్రుఁడునై మహాత్ముఁడై
తనరు కుమారుఁ డిట్లనియెఁ ♦ దద్దయు నంతన మయ్యె మానసం
బున వినఁగా కుతూహలము ♦ పుట్ట వచించెద నాలకింపుమా. 807

శివునికంఠమున నైల్యము గల్గినవిధము.

చ. మును గిరిజాశుభాంకతల♦మున్ మృదుశయ్యగఁ జేసి యమ్మహా
త్మను ముద మొందఁజేయు నెడఁ ♦ దన్వి! యుమానతి యీశుఁ గాంచి యి
ట్లనియె మహేశ! నీదుగళ♦మం దలరారెడు నీలిమం బదే
పనికయి తాల్చఁగాఁబడియె ♦ భవ్యకృపన్ వచియింపు తత్కథన్. 808

క. వినవలతు వని మహేశ్వరి, తను నడిగినఁ జెప్పె శివుఁడు ♦ దానివిధము నే
విని నాఁడ సర్వమును మున్, వినినంత వచింతు నీకు ♦ విను మిఁకమీఁదన్. 809

శా. నానాధాతువిచిత్రితంబు వరపు♦న్నాగాతిగంభీరని
స్స్వానౌఘప్రతిశబ్దితాయతగుహా♦వ్రాతంబు, దేవాంగనా
గానానూనవినోదనిశ్చలమనః♦కల్పాతివేగస్ఫుర
ద్ధ్యానాదిత్యగణంబు దివ్యము నహా♦ర్యం బొప్పు మౌనీశ్వరా. 810

సీ. వజ్రముల్ స్ఫటికముల్ ♦ వరుసగా నదికిన సోపానపంక్తుల ♦ సొంపుమీఱి
జాంబూనదప్రభా♦శాలిపాషాణముల్ మెఱయంగ దీప్తుల ♦ మిగుల మెఱసి
తరుణారవిందబాం♦ధవతప్తచామీకరప్రభాబహుభాసు♦ర మయి పొల్చి
బహువిధద్రుమలతా♦పరికీర్ణ మై మంజు పరిమళపుష్పసం♦భరిత మగుచు

తే. మృదులపరిపక్వమకరంద♦మిళితచారు, ఫలసమూహామనోజ్ఞ మై ♦ లలితపక్షి
కూజితంబులఁ జెలువారి♦కోర్కెలొసఁగఁ, జాలి వెలయును కైలాస♦శైలమొకటి.

వ. అది మఱియు రాజహంసకారండవాదిపతత్త్రిసంకీర్ణంబులయి, భర్మసరోజనిబిడితంబు లయి యొప్పు కాసారంబులఁ జెలువారుచుఁ, జక్రవాకంబులచేఁ జెలంగుచు, షట్పదప్రమదాగీతబహుళం బై, ధారాసంపాతనినాదితం బై, మదోన్మత్తక్రౌంచమయూరనాదవికృష్టకందరం బై, రంభా మేనకా ద్యప్సరస్సుందరీబృందసుందరం బై, యక్ష కిన్నర కింపురుష గుహ్యక సిద్ధ చారణాది దేవ యోనిగణంబులచేఁ బ్రఖ్యాతం బై, వెన్నెలపులుఁగుగములకఠోరరవంబుల నుపకూజితసానుతలం బై, కోకిల పంచమస్వన మనోహరం బై, సారభేయ నిస్స్వనమానితం బై, పుష్కలావర్తకాది మేఘ గంభీర నిస్వనముఖరితదిగంతరం బై, వినాయక భయోద్విగ్నప్రముక్త కందర దంతావళ సంతతి బహుళం బై, శ్రోత్రేంద్రియ మనోహర వేణువాదిత్రనినాదమోదప్రదం బై, దేవతా వనితాసంఘ సంసేవిత డోలామాలికావిలాసం బై, యున్నతధ్వజావలంబితభూరిఘంటాధ్వనిసంకులం బై, ముఖమర్దలవాదిత్ర ముఖరితం బై, క్రీడావేగవివాదపరవశత్రిదశనిర్ఘోషపూర్ణకంద

రం బై, పారావతాదిపతత్త్రిగణసుఖస్థితిపాత్రప్రదేశం బై, విచిత్రదేహబం
ధప్రక్రీడితగణేశ్వరం బై, యలరారు నందుఁ జండవేగులును, ఘోరనిస్స్వనులు
ను, సింహ వ్యాఘ్ర మృగ మేష గజవాజిముఖులును, బిడాలక్రోష్టుకాకారులు
ను, హ్రస్వదీర్ఘకృశదేహులును, లంబోదరమహోదరులును, హ్రస్వజంఘు
లును, బ్రలంబోష్ఠులును, దాలజంఘులును, గోకర్ణైకకర్ణమహాకర్ణాకర్ణులును,
బహుపాదమహాపాదైకపాదాపాదులును, బహునేత్రమహానేత్రైకనేత్రానేత్రు
లును, బహుదంష్ట్రమహాదంష్ట్రైకదంష్ట్రాదంష్ట్రులును, బహుశీర్ష మహా
శీర్షైకశీర్షాశీర్షులును, బహుజిహ్వ మహాజిహ్వైకజిహ్వాజిహ్వులును నై మహా
రౌగులై యొప్పు భూతంబులచే భూతపతియు, సకలజగత్ప్రాణప్రదుండును
నగుమహాదేవుండు సేవింపఁబడుచు నుండు నతం డొక్కనాఁడు. 812

మ. వరముక్తామణిరత్నభూషితమృదు♦స్వర్ణాతిభవ్యంబు, సుం
దరపాషాణతలంబు నున్నతము నౌ ♦ స్థానంబునం బ్రీతిమై
స్మరగర్వాపహరుండు శంకరుఁడు ది♦క్స్వామిప్రపూజ్యాంఘ్రిపం
కరుహుం డుండ హిమాద్రిజాత పలికెఁ ♦ గంభీరవాక్ప్రౌఢిమన్. 813

తే. గోవృషాంకితశాసనా♦క్రూరహరణ, నీదుకంఠంబునం దబ్ద♦నిభము శుభము
నీలనీరజనంకాశ♦భాలలితము, నయి ప్రకాశించు నిది యేమి ♦ యద్భుతంబొ.

క. దరసన్నిభహానీగళ, మరయఁగ నివు డందు నీల ♦ మై యొకయంకం
బురుకాంతి మెఱయు హేతువుఁ, గరుణ మెయిం దెల్పవలయుఁ♦గామహర! యనన్.

క. విని పార్వతి యాశయ మా, వనితామణి హృదయకాంక్ష ♦ వైశమె తీర్పఁ
మనమునఁ దలంచి గౌరికి, ననియె మహేశుండు ప్రేమ ♦ యలరుచునుండన్. 816

మ. వినుమీ తెల్పెద నన్నుఁగోరిన మహా♦వృత్తాంతముఁ సర్వమున్
మును క్షీరాంబుధి దేవదానవులు స♦మ్మోదంబునం బూన్కిఁ బ
ట్టి నితాంతోద్ధతబాహుదర్పము దగన్ ♦ డీకొల్పి గోవిందుపా
వనసాహాయ్యముతో మథించిరి జగ♦ద్వ్యాప్తంబు మే ల్మే లనన్. 817

తే. వాసుకిని యోక్త్రముగఁ జేసి ♦ యాసు దనర
మందరం బనుభూధర♦మాన్యమును గ
డంక క్షీరాంబుధిని వైచి ♦ శంక లేక
యమృతమునకయి మథియింప ♦ నందులోన. 818

క. కాలానలసన్నిభమై క్రాలుచు హాలాహలంబు ♦ కడువడి జననం

డై లీలఁబోలె మండుచుఁ, దా లోకము లాక్రమింపఁ ♦ దలఁచి యడరఁగన్. 819
ఉ. దాని మహోగ్రరూపమును, ♦ దానికడంకయుఁ జూచి భీతులై
దానవులున్ సురోత్తములు ♦ దర్పసమగ్రులు నయ్యుఁ బాఱి యో
మానవతీమణీ! త్రిదశ♦మాన్యుని బ్రహ్మను జూచి యార్తి నే
మేని వచింపఁబోయి వచి♦యింపఁగ నేరక యుండ నంతటన్.
క. భీతిం బొందిన త్రిదశ, వ్రాతము, దానవగణంబు ♦ వరుసం గని యా 820
ధాత మహాద్యుతి పలికెన్, భీతిని దొలఁగించునట్టి♦విధ మలరారన్.
ఉ. ఏలొకొ భీతిఁబొంద నిపు ♦ డేవిపరీతము సంభవిల్లెనో 821
చాల వడంకుచున్న యవి ♦ సారతరాంగము లెల్ల దేవతా
జాలములార! మీ రిటకుఁ ♦ జయ్యన రాఁగ గతం బదేమి నా
మ్రోల వచింపలేక వెత ♦ మునుపఁగ నుండఁగ నేమిహేతువో?
వ. నాచేఁ ద్రిగుణైశ్వర్యంబు మీకొఱకుఁ గల్పింపఁబడియె. దానిచే వెలయుచుఁ 822
ద్రిలోకాధిపత్యంబు నొంది విగతజ్వరులై వర్తిల్లుచుందురు. ప్రజావర్గంబున మీ
యానతి ధిక్కరించినవాఁ డొక్కఁడేని గానరాకున్నవాఁడు. మఱియును. 823
సీ. స్వచ్ఛందగమనులై ♦ సకలవిభూతిసమృద్ధులై, సౌఖ్యస♦మృద్ధి గలిగి
యాకసంబున విమా♦నారూఢులై పోవఁ దగుశక్తి నలరారి ♦ విగతమృతులు
నై చెన్నుమీఱుచు ♦ నాధ్యాత్మికంబును నాధిభౌతికమును ♦ నాధిదైవ
మనఁ దగువానియుం ♦ దఖిలమానవులను గాలానుసరణము ♦ గాఁ బ్రవర్త
తే. నంబు నొందంగఁ జేయుచు ♦ నాశరహిత, మైనపదమున నుండియు ♦ నాకులాత్ము
లగుచు నరుదేరఁ గారణ ♦ మమరులార, చెప్పుఁడీ విందు వలదింకఁ ♦ జింతనొంద.
చ. అని మరలన్ వచించె నమ♦రావళిఁ గాంచి విధాత యార్తి నొం
దినతెఱఁ గేమి, మిమ్ముఁ గనఁ ♦ దెల్లముగా మృగరాజభీతిచే
వనమృగముల్ పడిన్ బఱచు ♦ భంగి గనంబడుచున్న దక్కటా!
మనమున నించుకేని యను♦మానము నొందక చెప్పుఁ డంతయున్. 825
ఆ. ఎవనికారణమున ♦ నింకభీతి జనించె, దుఃఖ మొందనేల ♦ ధూర్తులెల్ల
మీ మహాజ్ఞ దాఁటి ♦ మేదిని వర్తించు, వారు లేరు గాదె ♦ పలుకఁ జనదె. 826
క. అని మఱియు మఱియుఁ బలుకఁగ, విని వాక్పతి యాదరోక్తి ♦ బృందము నెల్లన్
వినయము భయంబు మనమునఁ, బెనఁగొన నిట్లనిరి దేవ♦బృందాధిపతుల్. 827
మ. వినుమీ వాగధినాథ! మా దయినయా ♦ విజ్ఞాపనం బాదృతిన్
దనుజుల్ మేమును గూడి మానులనితాం♦తస్ఫారవాక్శక్తి కా

ర్యనిరూఢిన్ బొరయించు నంచుఁ గన న♦త్యాశ్చర్య మాభంగి శ్రీ
రనిధిం ద్రచ్చితి మొక్కరీతి నమృత ♦ ప్రాప్తిన్ మదిం గోరుచున్. 828

సీ. వెడలివచ్చెను బాల ♦ కడలినుండి భుజంగ భృంగసంకాశమై ♦ వితతనీల
జీమూతసన్నిభం ♦ బై మహాఘోర మై సంవర్తహుతవహ♦సామ్యకాంతిఁ
దనరుచుఁ గాలమృ♦త్యునిభ మై ప్రళయార్క తేజోదురూహ మై ♦ త్రిజగదతిభ
యంకరాకార మై ♦ యఖిలభూతత్రాస, హేతువై యొకమహా♦భూత మట్లు

తే. విషము దానినిఁ జూచిన ♦ వెడలఁజొచ్చెఁ
బ్రాణపంచకమును వేగ ♦ పంకజాత
జాత ! మామాట లేటికి ♦ సారసాక్షుఁ
డకట ! తద్విషతాపంబు ♦ నంది యిపుడు.

క. పరిదగ్ధదేహుఁ డౌటను, గరమాశ్చర్యముగ రక్త ♦ గౌరాంగుం డై
పరఁగుటఁ గని మేమెల్లను, గురుభీతి వడంకుచున్ ము♦కుందుఁడు చూడన్.

క. శరణం బని మీప్రాపున, కరుదెంచితి మో పితామ♦హా ! కరుణాబ్ధీ
శరణాగతులను బ్రోవుము, మురహరుగతిఁ జూడు మిఁక "న♦మో" యని వేఁడన్.

క. దీను లనాథులు నగుసుర, దానవులను దేవమౌని ♦ తతులం గని యే
మీ నిశ్చయమే యిది యిట్లైన మహాప్రళయకాల ♦ మౌ నిపు డకటా ! 832

క. అని పలికి వారి నార్తుల, ననూనకృప తొంగలింప ♦ నభయప్రదవా
క్యనికరమున నోదార్చుచుఁ, దనమది యోజించి దాని♦తత్త్వము దోఁపన్. 833

క. వారిజగర్భుం డిట్లను, ధారాధరతుల్యవాగ్వి♦తానం బలరన్
భీరులు గా వల దిఁక విష, దారుణబాధయు నడంగుఁ ♦ దద్విధి వినుఁడీ. 834

ఆ. పాలకడలిఁ బుట్టి ♦ కాలానలప్రఖ్య, మై చెలంగునద్ది ♦ యదె విషంబు
కాలకూట మనఁగ ♦ లీలాహృతజగత్రి, యంబె దానియుద్య♦మంబు నిజము.

క. నేనును మధుసూదనుఁడును, దానిపరాక్రమ మడంచి ♦ తద్భీతులు నా
మౌనిగణంబుల మిమ్మును, దానవులను గావలేము ♦ తథ్యం బిదియే. 836

శా. భీమం బై చెలరేఁగి లోకముల ను♦ద్వృత్తిన్ దహింపంగ ను
ద్దామప్రక్రమ మొప్పఁబోవు విషమున్ ♦ దర్పంబునం బట్ట సు
త్రాముండున్ మఱి నేను సర్వజగదా♦రాధ్యుండు నా శ్రీవిభుం
డేమాడ్కిన్ గనిరన్ నసుగ్ధులము గా ♦ మేలా వృథాలాపముల్. 838

తే. దానివేగంబు సహియింప ♦ దర్పకారి
దక్క వేఱొక్కరుఁడు లేఁడు ♦ తథ్య మిద్ది

యని యయోనిజుఁ డౌధాత ♦ యాత్మలోనఁ
దలఁచె నోంకారమును భక్తి ♦ దనరుచుండ. 838

వ. ఇట్లు జ్యోతిస్స్వరూపం బగు నోంకారంబును స్మరించి దృఢభక్తియుక్తుం డై సదా శివునిఁ దనహృదయకమలంబున నిలువుకొని యి ట్లనియె. 839

సీ. వందనంబు పినాక ♦ బాణాసనధరున కనమలోచనునకు ♦ నాద్యునకును
గై మోడ్పు లివె వజ్ర ♦ నామకాంబకధారి కఖిలజగత్పతి ♦ కసదృశునకు
నంజలి యిదె నిర్జ ♦ రారిసంహర్తకు భూతనాయకునకు ♦ భూతిదునకు
దండంబు లివె చంద్ర ♦ తపనాగ్ని నేత్రున కబ్జాక్షునకును బ్ర ♦ హ్మకును రుద్రు
తే. నకును సాంఖ్యునకును యోగి ♦ నాయకునకు
మన్మథాంగాంతకునకు న ♦ మస్కృతు లివె
దేవదేవున కూర్ధ్వరే ♦ తోవిరాజ
మానునకు రంహసునకును ♦ మాన్యునకును. 840

సీ. హరుఁడు విరూపుండు ♦ వరదాయకుఁడు శంకరుఁడు,కపర్దియుఁ,గరా ♦ ళుఁడు,కపాలి
త్రిపురారి యజ్ఞారి ♦ దివ్యాంబకవిహారి వృద్ధుండు ముక్తుండు ♦ శుద్ధుఁ డజుఁడు
చంద్రుండు వరుణుండు ♦ సకలజగదీశ్వరుఁ డుగ్రుండు విషమాంబ ♦ కోజ్జ్వలుండు
సత్త్వరజోరూప ♦ శాలి యవ్యక్తుండు నిత్యుం డనిత్యుండు ♦ సత్యతనుఁడు
మహితనిత్యానిత్య ♦ మహిమాఢ్యుఁ డవ్యక్తుఁడును వ్యక్తరూపకుఁ ♦ డును నయిమతి
తే. వ్యక్త మవ్యక్తమును నయి ♦ పరఁగుచుండి
చింత్యుఁడు నచింత్యుఁడును నయి ♦ చెలఁగి తదుభ
యంబుఁ దా నయి సకలలో ♦ కార్తిహరుఁడు
నగుచు నలరారుశంకరు ♦ నభినుతింతు. 841

సీ. పార్వతీపతి, నంది ♦ వక్త్రాంకితుండును బహుమానమయుండు ♦ వత్సరుండు
ఋతువును వసురూపుఁ ♦ డతులితుండునుదండిగురువరాధియు, మాన్యుఁ ♦ డురుగు
ధన్వి, దిగ్వసనుండు ♦ దాంతుండు రథి,యమి, బ్రహ్మచారి,శిఖండి ♦ వరకపాల [ణుండు
హస్తుండుఋగ్యజు ♦ రాదివేదమయుండు పురుషుఁ డీశ్వరుఁ డాత్మ ♦ భూతుఁడునయి
తే. స్వప్రకాశంబునను వెల్గి ♦ సకలజగము
లను బ్రకాశింపఁ జేయుచు ♦ ఘననిజైక
మాయఁ దెలియంగ నీయక ♦ యేయెడలను
దాని యగుశంభునకు నమ ♦ స్కృతు లొనర్తు. 842

క. అని యోగిరిజా! నను భ,క్తిని వేఁడుచు మఱియుఁ బలికెఁ ♦ గేల్మోగిచి మహా
వినయంబు మెఱయఁ బంకజ, జని లోకహితార్థ మైన ♦ సరణి తనరఁగన్. 843

క. యోగాధికత నచింత్యుఁడ, వై గంగాసలిలరాజి♦తాయతజూటా
భోగుఁడవై వెలసెదునిను, శ్రీగిరిజానాథ! పొగడఁ ♦ జిత్రముగాదే. 844

క. అనిపలికి నాదుపరిసర,మున నిలువంబడి యమర్త్య♦ముఖ్యులు దానుఁ
గనుఁగవ నశ్రువు లురలఁగ, వనజాసనుఁడున్నఁ గార్య♦భంగి నెఱుఁగఁగన్. 845

క. కరుణాదృష్టుల నాతని, బరిపూర్ణ మనస్కుఁ జేసి ♦ పలికితి నిటు లో
తరుణీ! వచింతుఁ దద్విధ, మరయుము నాహృదయధర్మ ♦ మంతయుఁ దెలియన్.

చ. వనరుహసంభవా! చెపుము ♦ వచ్చినకార్యమురీతి నెల్ల నీ
పని యొనరింపుమీ యనుచుఁ ♦ బల్కిన నట్టులె చేసెదన్ సువ
ర్వనికర మేల యిచ్చటికి ♦ వచ్చెనొ చూడఁగఁ జోద్య మయ్యె నిం
కను దడవేల వే తెలియఁ♦గా మది కోరుచునున్నదం చనన్. 847

ఉ. వారిజసూతి యిట్లనియె ♦ వారిజనాభునియాజ్ఞ దేవతా
వారము దానవుల్ గలశి♦వారినిధిన్ మథియించుచుండఁగా
భూరిభుజంగసన్నిభము ♦ భూతభయంకరనీలనీరద
స్ఫారము ఘోర హాలహల వి♦షంబు జనించెను భూతనాయకా. 848

మ. ప్రళయాగ్నిప్రభ మై భయావహకఠో♦రస్ఫీతనాదంబు నై
చల మొప్పన్ బఱతెంచు కాలవిషసం♦చారంబు వీక్షించి నా
కులు నేనున్ భయమంది వచ్చితిమి మా♦కుం బ్రీతిగాఁ ద్రావవే
కలరే ది క్కొరు లిమ్మహిన్ గనఁగ నో ♦ ఖండేందుచూడామణీ. 849

క. ఇఁక నీ వుపేక్ష చేసిన, సకలజగంబుల దహించు ♦ సర్గము చెడు నిం
కొకఁ డిప్పని నెఱవేర్చునె, ప్రకటకృపా! నీవుదక్కఁ ♦ బల్కుఁ లిఁ కేలా. 850

క. కరుణాకర! సురవందిత!, పరమేశ్వర! సకలలోక♦పాలననిరతా
గిరిజాముఖసరసిజభా, స్కరసమ, వేవేగ రమ్ము ♦ కావుము మమ్మున్. 851

క. అని మఱియు మఱియు వేఁడుచు, వనజాసనుఁ డఖిలసురులుఁ ♦ ద్వరపెట్టిన న
వ్వని లీలామాత్రం బని, మనమునఁ దలపోసి వారి ♦ మనము లలరఁగన్. 852

మ. పరమేష్ఠీ! సురమానులార! దనుజ ♦ వ్రాతంబులారా! భయో
ద్ధురతన్ ఘూర్ణిలనేల? యుజ్జ్వలగతిన్ ♦ దోడ్తోన నేతెంచుభీ
కరహాలాహలమున్ రసాయనగతిన్ ♦ గాఢించి నిశ్శేషతం

బోరయన్ ద్రావెద భీతిఁ బో విడచి వే • పొం డింక మీ రిండ్లకున్. 853

వ. అని పలికి వారిభయం బుడిపి మహోద్యోగంబున సర్వప్రపంచవినాశనహేతు భూతం బగుహాలాహలంబునుద్ధతి యడంచుట సముచిత మని భావించి, చంచ లించి పఱచుభూతసంచయంబులం గాంచి వీనిం గరుణించి కాపాడుట యుత్తమ కర్తవ్యం బని నిశ్చయించి, యోశంకరా! భక్తాపన్నాశకరా కరుణాసాగ రా వేవేగ యరుదెంచి మమ్ముఁ బ్రోవవే తండ్రీ యని దీనాలాపంబులఁ బ్రా ర్థించు యక్షకిన్నరగంధర్వగరుడోరగ సిద్ధవిద్యాధరాదిదేవగణంబుల యార్తనా దంబు లాలించి యించుక సైరించిన భూతవ్రాతంబుల దహించి యవ్విషంబు మించు నని యూహించి, సనక సనందన సనత్కుమారాది మునిపుంగవుల కుపదేశించుతత్త్వప్రతిపాదనంబు చాలించి, మత్తమాతంగంబుఁ గాంచి లంఘించుపంచాస్యంబురీతి, బలవద్వృషభంబుపై కరుగుశార్దూలంబుభంగి, సరీసృపకిశోరంబుమీఁది కుఱుకువైనతేయునిచందంబున, మేషశిశువుపైఁ బఱచు భీకరవృకంబువడువున, నతికుతూహలంబున సత్వరంబుగఁ బోయి విలయకాలా నలజ్వాలామాలికలంబోలె మండుచు, మేరుప్రముఖనిఖిలభూధరంబు నొక్క త్తుగ మ్రింగఁ బ్రయత్నించుభంగి భయంకరంబుగ నార్చుచు, బ్రహ్మాండావర ణంబు భేదింపఁ బ్రయత్నించు కరణిఁ బై కెగురుచుఁ, బారావారజలంబు నాచమిం పఁబూనినవడువున నప్రతిహతగతిఁ బాఱుచుఁ బాతాళంబు సొచ్చి విచ్చలవిడిఁ దిరుగుపన్నగంబులఁ బ్రథమకబళంబు గావించెద నని నిశ్చయించినతేవ నిమ్న తలంబులం బ్రవేశించుచు, నిదె యిదె వచ్చెదం జూడుఁ డని సురాసురుల భంగిం చురీతి బుద్బుదంబులతో నం దుండి వెడలి వడివడిం బాఱుచు, దిక్కుల దహి యింపఁబూనినట్లు నిర్ధూమంబుగ మండుచు, నస్మత్ప్రతాపంబును గాంచుఁ డని చెప్పఁబూనినవడువున నడవులం గాల్చుచు నప్రతిహతగమనం బై, దుర్నిరీ క్ష్యం బై, సకలభూతభయంకరం బై పాఱుచున్నసమయంబున. 854

చ. ఫలరసమట్లు, పానకము • భంగి, నవీనమధుక్రియన్ మహా
లలితసుధారసంబువలె • లాలితగవ్యపయస్సు తేవ, ను
జ్జ్వలశుచిఁబోలె మండుచును • బాఱుచు సర్వజనాంతకక్రియన్
వెలయుచు నున్న యవ్విషము • విక్రమసంపద గ్రాలఁ బట్టెశివ్. 855

చ. కరములఁ బట్టి యాగరళ • కాలమహాగ్ని ని సుస్మితాననం
బరుదుగఁ జూచువారలకు • నచ్చెరువున్ జనియింపఁ జేయఁగా
సురగణముల్ మునీశ్వరులుఁ • జూచుచు నుండఁగఁ ద్రావితిన్ మనో
హరఫలసారమట్లు సుజ • నావళికిన్ శుభ మంచు నెంచుచున్. 856

ఉ. కందదు మే నొకింతయును ♦ గాంతిని బాయదు వక్త్రనీరజం
బందము తప్పి యెత్తిపడ ♦ వక్షులు నాలుక తత్తఱిల్ల దా
నందము నించుకంతయు మ♦నంబు త్యజింపదు ఘోర హాలవిషం
బుం దమిఁ జే గ్రహించి కడుఁ ♦ బూనిక ద్రావెను వేళఁ బార్వతీ. 857

ఉ. ఘోరవిషానలం బిటుల ♦ కుత్తుకలోనికిఁ బోవఁ గంఠమున్
దారుణ మైనయవ్విషము ♦ తాఁకుట చేతన కృష్ణవర్ణ మై
చారుతరోత్పలాభ మయి ♦ సాంద్రముగాఁ గనుపట్టె నద్దియే
చూ! రమణీమణీ! యిపుడు ♦ చూడఁ గనంబడు నైల్య మంతయున్. 858

క. విను మవ్వలివృత్తాంతము, వనితా! యీరీతి గరళ♦వైశ్వానరు మ్రిం
గినఁ జూచి సురలు మౌనులు, దనుజులు మఱి మానవుల్ ని♦తాంతప్రీతిన్. 859

క. గతభయు లై హాయిం గన, శితధృతి నాగళమునందు ♦ సాంద్రద్యుతి న
ప్రతిమముగ వెల్గునంకము, నతిచిత్రము గాఁగఁ జూచి ♦ యనియెన్ దమితోన్.

తే. తివిరి వల్మీకతలనము♦త్థితమహోగ్ర
తక్షకాహ్వయఫణివర ♦ ధారణంబు
చేసినట్లుగ మీకంఠ ♦ మీనమయము
నం బ్రకాశించె నోభూత♦నాథ! శర్వ. 861

ఆ. నీలకంఠుఁ డనఁగ ♦ నెగడుము పార్వతీ, ప్రాణనాథ, యనుచుఁ ♦ బలుక సురలు
నట్లు పలికి రంత ♦ నవ్విషపావకు, నిలిపినాఁడ నందె ♦ నేర్పుమెఱయ. 862

ఉ. దానికి గారణం బతిము♦దంబున నీ విపు డాలకింపు మో
మానవతీమణీ! త్రిదశమాన్యుఁడు ధాత వచించినంతనే
పూనిక నిల్పినాఁడ నని ♦ బుద్ధిఁ దలంపకు మవ్విషాగ్ని నా
లోనికిఁ బోయినం జెడవె ♦ లోకము లన్నియుఁ దక్షణంబునన్. 863

ఆ. కుక్షి లోకములకుఁ ♦ గుదు రని కంఠంబు
నందె నిల్పినాఁడ ♦ నవ్విషంబు
నందువలన నాకు ♦ నాహ్వయం బలరారె
నీలకంఠుఁ డనుచు ♦ నీరజాక్షి. 864

చ. గరళము కుక్షిలోఁ బడక ♦ కంఠతలంబునయందె వర్తిలన్
స్థిరతరశక్తి నిల్పినగ♦తిం గని ధాతయు దేవమౌనులున్
గరుడులు కిన్నరుల్ భుజగ♦కాంతులు దైత్యులు విస్మయంబునన్
బరఁగుచు సంస్తుతించి రిటు ♦ పర్వతశేఖరపుత్త్రికామణీ. 865

చ. శర మరుదయ్యోఁ గన్గొన న♦ఖండభవద్బలవీర్యశౌర్యముల్

హర! యివి దివ్యయోగమున • నబ్బెను నీకుఁ బ్రభుత్వ మన్న నీ
ధరణిని నీదియే యొరుల • ధైర్యము శౌర్యము స్వోపయోగ మిం
దు రతిని బొందు సాధుజన • తుష్టికి నీయవి యర్పితంబు లౌ. 866

ఉ. నీవె జనార్దనుండవు, వి • నిర్మలరూప! పితామహుం డనన్
నీవె వరప్రదుండ వన • నీవె తలంపఁగ మృత్యు వన్ననో
పావననామ! నీవెగద • భాస్కరసీతమరీచు లగ్నియున్
నీవె చరాచరంబులను • నిత్యుఁడ వాద్యుఁడ వెన్నిచూచినన్. 867

సీ. అవ్యక్త మన నీవె • యనిలుండ వీవె భూతల మీవె సలిలముల్ • దలఁప నీవె
ధాత విధాత నాఁ • దనరెడుమూర్తులు నీవె చరాచర • నిర్మితికిని
బ్రళయంబునకు నధి • పతి యగుచున్నట్టి పరమేశ్వరుఁడ విశ్వ • పాలనయన
యని పెక్కుభంగుల • నను నన్నుతించి వందనము లర్పించుచు • ధాతృముఖ్య

ఆ. నిర్జరోత్తములును • నిఖిలదానవులును
మునులు దేవయోని • ముఖ్యు లెల్ల
సంతసంబుమీఱ • స్వస్వయానంబులఁ
జనిరి గేహములకు • సారసాక్షి. 868

తే. పుణ్యములలోన నీకథ • పుణ్యతమము
పరమగుహ్యంబు వాంఛిత • ఫలద మెల్ల
జగములను విశ్రుతం బఘ • సంఘహరము
నగుచు వెలయును, బఠియింప • నలరు ముక్తి. 869

క. పరమేష్ఠిగీత యనఁగాఁ, బరఁగిన నీగాథ నెవరు • భక్తిని ధరియిం
తురు హృదయమందు వారలు, నిరుపమ కైలాసమందు • నివసింతురు సూ.

క. తనువునఁ బొందెడుఫలముల, వినిపింతుఁ బయోరుహాక్షి • విశ్రుతమును పా
వనమును నగునీకథఁ జది,విన మనుజులు పొందుచుంద్రు • వే వాంఛితముల్. 871

సీ. జంగమాఖ్యము మఱి • స్థావరంబును నగు విషము పాపులచేతఁ • బెట్టఁబడియుఁ
దనువునందె నశించు • దారుణపాపముల్ తొలఁగిపోవున దెంత • దుష్టమైన
స్వప్నంబె యైనను • సత్ఫలదంబె గా వనితాప్రియత్వంబు • వఱలు రాజ
సభలలో వాదంబు • జరగ జయం బొందు మార్గంబునందు క్షే • మంబుగలుగు

ఆ. ఇంట నెపుడు సిరులు • హృదయానుకూలంబు
గాఁగ వెలయుచుండు • భోగములును
క్షీణ మొంద కెపుడు • చేకుఱు దీనినిఁ
జదువునట్టి పుణ్య • జనుల కెల్ల. 872

వ. మఱియు నిప్పుణ్యకథఁ బఠించుపుణ్యాత్ముండు. 873

సీ. నీలకంఠుండును ♦ నీరజార్యంకితమూర్ధజుండు త్రిశూల ♦ ముఖ్యసాధ
నాయతహస్తుండు ♦ హారిహారిశ్మశ్రురాజితుండును ద్రిణే♦త్రప్రకాశుఁ
డభినవశ్రీసమృ♦ద్ధాంగుండు వృషయానుఁ డబ్ధిగంభీరుండు ♦ నార్యహితుఁడు
నందితుల్యబలుండు ♦ నందివరాక్రముండును బినాకాహ్వయ♦ఘనశరాస

ఆ. నాభిరాముఁ డగుచు ♦ నతఁడు చరించును, సర్వలోకములను ♦ శాశ్వతముగ
మన్మహాజ్ఞవలన ♦ మాన్యుఁ డై జ్ఞాని యై, వెలయుచుండు దేవ ♦ వినుతిఁగనుచు.

క. అనిలునిగమనం బంబర, మున నెట్లప్రతిమ మగుచుఁ ♦ బొలుచు నటులె యీ
వనజాసనకృతసంస్తుతి, మనమున ధ్యానించునతని ♦ మరలువ వశమే. 875

చ. పలుకులు వేయు నేల స్తుతి♦పాఠకుఁ డెల్లెడ మాదృశుండు నై
ప్రళయముదాఁక సౌఖ్యముగ ♦ భాసిలు మత్పదభక్తి దీని శ్రో
త్రలలితభంగిగా విను న♦తం డిహమందుఁ బరంబునందు ని
ర్మలతమముక్తిసౌధమున ♦ రాజిలుచుండును సర్వకాలమున్. 876

క. శ్రుతిపారగుఁ డౌ విప్రుఁడు, క్షితి నంతటఁ బొందు రాజ♦సింహుఁడు వైశ్యుం
డతిశయలాభం బందును, జతనంబుగ సౌఖ్యమొందుఁ ♦ జరణజుఁ డెపుడున్. 877

ఆ. వ్యాధిబాధితాంగుఁ ♦ డగును జూవె నిరోగి, బంధనములఁ బాయు ♦ బద్ధుఁ డపుడ
సుతవతంసములను ♦ జాలాలు గనుఁ గన్య, వలఁచినట్లు సుగుణు♦భర్తఁ బడయు.

సీ. నష్ట మహావిత్త మం♦తయుఁ దాన యిలు సేరు దీనిని వినినట్టి ♦ మానవులకు
ధేనుకోటిశతంబు ♦ దానంబుచేసిన ఫలమెల్లను లభించుఁ ♦ బాదమైన
బాదార్ధమైనను ♦ బద్యమైనఁ దదర్ధమైన ధరించు నే♦ మానవుండు
మనమున నాతండు ♦ ఘనరుద్రలోకంబునందు వసించును ♦ డెందమలర

తే. నీకథావిధ మంతయు ♦ నెవఁడు విప్ర
దేవసన్నిధిఁ బఠియించు ♦ భావమందు
నన్నుఁ దలఁచుచు శ్రద్ధమై ♦ నాశరహిత
మైన మామకలోకంబు ♦ నందు నతఁడు. 879

వ. మఱియు భక్తిశ్రద్ధావంతులై పఠించినఁ బఠింపించినను మామకపదంబు నొందుదురు. దీనికంటెఁ బుణ్యప్రదం బగుస్తోత్రంబు లేదు. యక్షరక్షఃపిశాచంబులు కార్యవిఘ్నంబు సేయనోడి తొలఁగిపోవు. ప్రాణేశ్వరీ ! నీయందలివాత్సల్యంబుకలిమి నీస్తోత్రరత్నమాహాత్మ్యం బెఱింగించితి. ఇది చతురాననముఖవినిర్గతంబు. సకలపాపహరంబు. సకలేప్సితఫలప్రదాయకం బని మహాదేవుండు భవానికిం జెప్పె. పార్వతీసమీపంబున నుండి నేను వింటి నని కుమారుండు

వసిష్ఠునకుం జెప్పినవిధంబు మీ కెఱింగించితి నని వాయుదేవుండు మునులకు బోధించె నని చెప్పుటయు. 880

క. శ్రుత్యంత ప్రతిపాదిత, నిత్యలసజ్జ్ఞానవిభవ ♦ నిర్జరవృద్ధి
ప్రత్యయ మాసింద్రాఘు, స్తుత్యమహామహిమ దుష్ట ♦ శోషణశౌర్యా. 881

గద్య. ఇది శ్రీమత్త్రిపురసుందరీకరుణావాప్తగీర్వాణాంధ్రకవితాప్రాభవ, కాశ్యపాన్వయప్రభవ, శ్రీజనమంచివంశాంబురాశి కుముదినీమిత్ర, సుబ్రహ్మణ్యమనీషిపుత్త్రి, తాండవకృష్ణావరాభిధేయ, శేషాద్రినామధేయ వినిర్మితం బైనశ్రీమదాంధ్రబ్రహ్మాండమహాపురాణంబునందుఁ బూర్వభాగంబున ననుషంగపాదంబున ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీ పరమేశ్వరాయ నమః.

శ్రీమదాంధ్రబ్రహ్మాండపురాణము

అనుషంగపాదము - తృతీయాశ్వాసము.



రమణీకుచతటక
స్తూరీపంకాంచితాభి • శోభితహృదయా
సూరినుతనామధేయా
హరి శ్రీవత్స వేంక•టాచలనాథా. 1

ఉ. సంతస మయ్యె మాకు ముని•చంద్ర మహాత్మక! సూత పంచబా
ణాంతకుసత్కథామృతమ•హాధుని మున్గుట శర్వగాథ ల
త్యంతవిచిత్రముల్ కుశల • దాయకముల్ భవబంధమోచనో
దంతములై చెలంగుట ము•దం బలరారె వినంగ నిత్తఱిన్. 2

క. వినుపింపుమ యింకను భూ•తనికాయప్రభునికార్య • తంత్రమ్ముల మా
మనము లలరారఁగా నన, విని సూతుఁడు మునులఁ గాంచి • వేడుకఁ బలికెన్. 3

తే. విష్ణువు వచించెఁ ద్రైలోక్య • విజయకాల
మందు శ్రీకంఠుగాథల • డెందమలరఁ
జేయఁగా నవ్విధమె వలంతు • లై యమరును
గాన వచియింతుఁ దోఁచిన • కరణి మీకు. 4

లింగోత్పత్తిప్రకారము.

ఉ. మున్ను త్రిలోకరాజ్యమును • భూరిపరాక్రమశక్తిఁ గెల్చి సం
పన్నతఁ బొల్చి నిర్జరులఁ • బాఱఁగఁ దోలుచు సార్వభౌముఁ డై
యెన్నఁగ రానివైభవము • లెంతయు నొప్ప బలీంద్రుఁ డుండ నా
యున్నతి నోర్వరామి దివి•జోత్తము లేఁగిరి చక్రి చెంతకున్. 5

తే. వేఁగి బలిదైత్యువిభవంబు ♦ నెల్లఁ జెప్పు
వారి కథయుం బొనంగి య♦వ్వాసుదేవుఁ
డపుడె వామనరూపుఁ డై ♦ యసురవరుని
విభవ మెల్లను గొనియిచ్చె ♦ విబుధపతికి. 6

క. బలిదైత్యుఁడు సురపురిలో, వల నుండఁగ రా దటంచుఁ ♦ బాతాళజగ
త్తలమున కనిపె జనార్దనుఁ, డలరిరి నిర్జరులు చక్రి♦యాదరమునకున్. 7

క. దనుజవరేణ్యునిఁ గ్రిందికి, ననిపి గదాధరుఁడు పోవ ♦ నమరుల్ వనజా
క్షుని దర్శింపఁగఁ బోయిరి, వననిధి కడ కపుడు దేవ ♦ వర్యుఁడు సిద్ధుల్. 8

సీ. యక్షులు గంధర్వ ♦ లఖిలసాధ్యులు నాగు లాది యౌ దేవత ♦ లంద ఱొకట
నదులుఁ బర్వతములు ♦ నారదాదిమహర్షు లప్పాలకడలిమ♦ధ్యస్థలంబు
నందు న్యగ్రోధవృ♦క్షాగ్రపర్ణంబున శయనించి యంతకు ♦ సాక్షిమాత్రుఁ
డగుచు వెలిగెడిచక్రి ♦ నఖిలాత్మరూపునిఁ గని మ్రొక్కి వనజాక్షు ♦ గరుడవాహ
తే. శతధృతివి నీవె లోకాళి ♦ సర్గకర్త
వీవె యఖిలాంతరాత్ముఁడ ♦ వీవె నీదు
కరుణఁ ద్రైలోక్యరాజ్యంబు ♦ గలిగె మాకు
దుష్టదానవబాధయుఁ ♦ దొలఁగి చనియె. 9

క. బలి బంధింపంబడె దైత్యులు పాఱిరి దిక్కులేమిఁ ! ♦ దోయజనాభా
కలిగెను మరలఁ స్వర్గము, తలమే పొగడంగ మీ య♦దారకృపాబ్ధిన్. 10

క. అని వినుతి నేయు నిర్జరు,లను సాధ్యుల మౌనివర్యు♦లన్ దివిజేశున్
గని పలికె భూరిజలద, స్వనమున క్షీరాంబురాశి ♦ శాయి ముదమునఁ. 11

ఉ. చిత్తము వల్లవింప వినఁ ♦ జేకుఱు నే కథచేతఁ గోర్కు ల
త్యుత్తమగాథ యాట వినుఁ ♦ డొయ్యనఁ దెల్పెద నిట్టిశక్తి నా
కెత్తఱి నెట్లు కల్గెనొకొ ♦ యే పురుషోత్తము సేవచేత నీ
యుత్తమవాన మబ్బెనొకొ ♦ యో సురలార సమగ్రరీతిగన్. 12

ఆ. ఎవఁడు సృష్టి సేసె ♦ నీవిశ్వమంతయుఁ, గాల రూపుఁ డగుచుఁ ♦ గంజభవుని
నన్ను మిమ్ము నెల్ల ♦ నాకుల మనుజుల, నతఁడె యీశ్వరుఁ డన ♦ నలరుచుండు.

చ. అతని కృపార్ద్రదృష్టి మహి♦మాతిశయం బిది నాకుఁ గల్గె న
ప్రతిముఁ డతండు లోకపరి♦పాలకుఁ డాతఁడె సర్వమున్ దదా
నతి నగుచుండఁ బూర్వ మొక♦నాఁ డుదరస్థితభూరిలోకసం
తతి నయి యొంటిపాటున స్వ♦తంత్రుఁడ నై శయనించితిం దమిన్. 14

తే. సర్గమెల్లను నశియించె ♦ సాంద్రతమము
లోకమం దంతటను బర్వె ♦ నేకతమున
నిందె శయనించి యుండ నా ♦ ముందు నొక్క
భూరితేజోయుతాంగుఁ డౌ ♦ పురుషుఁ డలరె. 15

వ. వినుం డావృత్తాంతంబు మహాద్భుతం బెఱింగించెద. 16

సీ. వేయిమస్తకములు ♦ వేయిపాదంబులు వేయినేత్రంబులు ♦ వెలయుచుండ
గదయు శంఖంబుఁ జ♦క్రము హస్తముల నొప్ప క్షీరాబ్ధిశాయినై ♦ చెలఁగుచుండు
నాకు దూరంబున ♦ నేకంబు శతసూర్యసంకాశమును నగు ♦ సాంద్రకాంతి
వెలయంగఁ బురుషుండు ♦ విమలకృష్ణాజినధరుఁడు చతుర్వక్త్ర♦ధారి తప్త
తే. కాంచనాభాంగుఁ డై నేత్ర ♦ కమలములను
సొంపుమీఱఁ గమండలు ♦ శోభితుండు
నగుచు నొక్కఁడు దోఁచి య♦త్యంతవేగ
మునన యరుదెంచి ననుఁ జేరి ♦ యనియె నిట్లు. 17

→ { బ్రహ్మయు విష్ణుమూర్తియు శివు నాద్యంతంబుఁ బరీక్షింపఁ బ్రయత్నించుట. } ←

ఉ. ఎవ్వఁడ వీవు చిత్రముగ ♦ నిచ్చట నుండ గతం బదేమి నీ
వివ్వనరాశిమధ్యమున ♦ నేలొకొ హాయిగఁ బవ్వళింప నే
నెవ్వఁడ నంచు నెంచెదవొ ♦ సృష్టి చమత్కృతి నొప్పు బ్రహ్మ నా
నివ్వనరాశి గ్రుమ్మరుదు ♦ నేన స్వతంత్రుఁడ నై వెలుంగుదున్. 18

ఆ. నే స్వయంభువుండ ♦ నిఖిలలోకములకుఁ, గర్త ననఁగ నేన ♦ హర్త నేన
విశ్వతోముఖుండ ♦ విగతద్వితీయుండ, నగుచు నున్నవాఁడ ♦ ననిన నేను. 19

మ. వినవయ్యా ! చతురాననా ! యిఁకను నా♦వృత్తాంతముం సర్వ మే
నన లోకంబుల కెల్లఁ బాలకుఁడ నం♦హర్తన్ జగత్స్వామి నం
చని మేమిద్దఱముం బరస్పర జిగీ♦షాయత్తతం బల్కుచుం
డ నితాంతోజ్జ్వలతేజ మొక్కటి ప్రస♦న్నం బయ్యె మాముందటన్. 20

సీ. ఉత్తరదిక్కునం ♦ దుత్పన్నమై జగద్వ్యాపకం బయి కానఁ♦బడిన విస్మ
యంబునఁ బొదలితి ♦ మంత నాజ్వాలయుఁ జూడఁజూడఁగఁ జాంద్ర♦చూడయయిన
యట్లు గాఁ దోఁచి య♦త్యద్భుతక్రమ మొప్ప నభివృద్ధి నొందిన ♦ నద్ది గానఁ
బడినచోటికి వేగ ♦ పరుగిడితిమి నేనుఁ జతురాస్యుఁడును నంత ♦ క్ష్మాతలంబు

తే. నంబరంబును భేదించి ♦ యతుల మగుచు, నుండె నచ్చటఁ దచ్ఛిఖా♦మండలంబు
దానిలో దివ్యతేజోని♦దాన మగుచు, వెలయులింగంబు గనుపట్టె ♦ విబుధులార.
వ. అద్ది ప్రాదేశమాత్రం బై వరమదీప్తికం బై వెలింగె మఱియును. 22
క. కా దది కాంచనమయమును, గా దది శైలంబు రజత ♦ కల్పితమును గా
దో దేవతలారా యది, యేదో తెల్పంగఁజాల ♦ నే నిపుడైనన్. 23
సీ. విస్మయజనకంబు ♦ వేదగమ్యం బనిర్దేశ్య మచింత్యంబుఁ ♦ దీవ్రకిరణ
కిరణమాలాభీల ♦ నిరుపమరుచిమాలికంబు లక్ష్యాలక్ష్య♦కంబు దివ్య
మఖిలప్రపంచభ♦యంకరం బయి వెల్గి దివమును వేగ భే♦దించునట్లు
కనుపట్ట నను(జూచి ♦ కాంచనగర్భుండు పలికె నిట్లని పద్మ♦పత్త్రనేత్ర
ఆ. దీనియున్నతియును ♦ దెలియంగ వలయును
గానఁ గ్రింది కేఁగి ♦ మాననీయ
లింగవర్య ముందు ♦ భంగిఁ గనుంగొను
మేను నూర్ధ్వమునకు ♦ నేఁగువాఁడ. 24
క. మన మిరువుర మీతెఱఁగునఁ, జని పరికింపంగఁ దెలియ ♦ నర్వమహిమ లిం
గనుమాన మేల పోఁ దగు, నని పల్కిన నద్ది యుక్త ♦ మని తోఁచుటయున్.
క. ఇది చేయఁదగినపని యీ, యదనున నని నిశ్చయించి ♦ యతివేగమునన్
మది శంకింపక పోయితి, నిది నెఱవేఱు నె యటంచు ♦ నెంచక ; నేనుఁ. 26
క. చని చని వర్షసహస్రం, బునకును లింగప్రమాణ♦మును గనలే కే
ననుమానము భీతియు మన,మునఁ బెనఁగొన మరలి రాఁగ ♦ బుద్ధి జనింపన్. 27
క. అతివేగ వచ్చితిన్ మును, శతధృతియును నేను నున్న ♦ చక్కటి కతఁ డీ
వితమునని యూర్ధ్వగమనం, బతిశయ మగువూన్కిఁ జేసి ♦ యలసి భయమునన్.
క. పరమేశుఁ డౌట నీతని, పరిమాణము గనుఁగొనంగ ♦ వశ మే నాకీ
గరువ మిఁక నేల మరలుట, కిరణీయం బని తలంచి ♦ కడువడి వచ్చెన్. 29
క. చేరితిమి గర్వరహితుల, మై రయమున నేను నతఁడు ♦ నతివిస్మయ మే
పారఁగ నిచ్చటి కంత ను, మారమణునిమాయ వేగ ♦ మై మైఁ గ్రమ్మెన్. 30
క. మాయావిమోహితుల మై, చేయఁగ నేమియును లేమిఁ ♦ జిత్తభ్రమతోఁ
గాయములు వడఁక నుండితి, మోయఖిలాధార కావు ♦ మొగి మము ననుచున్.
క. కొంతవడి యిట్టు లుండియుఁ, జింతించితి మాత్మలోనఁ ♦ జేయఁదగిన దే
మింతభయ మొందనేల య,నంతుని ధ్యానంబు పాప♦నాశన మనుచున్. 32
క. ధ్యానాసక్తుల మై యీ, శానుని దేజస్స్వరూపు ♦ సకలాధిపు వా

జ్ఞానకాయాతీతు న,మానాథుని సర్వవేద ♦ మాన్యు ననాదిన్. 33

తే. తలఁచి యాతనిఁ బొగడంగఁ ♦ దరముగామి
నెఱిఁగియును భక్తి యలరార ♦ నేను బ్రహ్మ
యంజలులు సంఘటించి యా♦త్మానుమోద
రసతరంగిణి యుప్పొంగి ♦ ప్రబలుచుండ. 34

సీ. లోకేశ పాపఘ్న ♦ లోకసర్గావన సంహారకారక ♦ శర్వ శూలి
భీమ భైరవనాద ♦ పృథురూప శాశ్వత సిద్ధియోగనిదాన♦చింతితార్థ
దాయకా పార్వతీ♦నాయకా నీపాదపద్మములకు నివె ♦ వందనములు
పరమేష్ఠి నీవె య♦క్షరుఁడ వచింత్యుండ వీవె పరబ్రహ్మ ♦ వీవె పరము

తే. స్కందుఁడవు జ్యేష్ఠుఁడవు వష♦ట్కార మోంకృ
తియు నసన్ వెల్గు దీవె యో ♦ దేవదేవ
యజ్ఞమును యజ్ఞభోక్తయు ♦ యజ్ఞఫలము
నీవె రుద్రుండు శివుఁడు న♦హీనభావ. 35

వ. స్వాహాకారనమస్కారములు నీవె కదా. సర్వకర్మసంస్కారస్వరూపుండవు. స్వ
ధాకారంబును సకలనియమంబులు వ్రతంబు లశ్వమేధాదియజ్ఞంబులు నీస్వ
రూపంబులు. వేదస్వరూపుండవు. మఱియు లోకంబులును, లోకేశ్వరులును,
లోకస్థులును భవత్స్వరూపంబులై వర్తిల్లు. ఆకాశమయుండ వై శబ్దరూపుండ
వై సకలభూతకారణుండ వై, సకలేశ్వరుండ వై యున్నవాఁడ వీవెకదా మ
హేశ్వరా! భూమిని గంధంబును, జలంబుల రసంబును నీవె కావే. తేజోరూ
పుండ వై స్పర్శరూపంబున వాయుమయుండ వై యుందువు. మఱియుఁ జంద్ర
రూపుండవు. బుద్ధియందు జ్ఞానంబును బ్రకృతిని బీజంబును నయి యుందువు.
సర్వలోకసంహారంబున మృత్యుమయుండ వగునంతకుండ వై యుందువు.
లోకంబులనెల్ల ధరించి నీవె సృష్టిచేయుచుందువు. యోగీశ్వరా! ప్రాగ్వదనం
బున నింద్రత్వంబును గలిగించి దక్షిణాస్యంబున లోకంబుల నుపశమింపఁ జే
యుచుందువు. పశ్చిమవక్త్రంబున వరుణుండవై యుత్తరలపనంబున సోముం
డవై యేకరూపంబును, బహురూపంబులును గలిగి యథేచ్ఛ వర్తిల్లుదువు.
వసురుద్రాదిత్యాశ్విసాధ్యవిద్యాధరోరగచారణులును, దపోధనులు నగు వాల
ఖిల్యాదిమహర్షులును నీయం దుద్భవిల్లుచుందురు. ఉమయు, సీతయు, సినీవా
లీకుహూలును, గాయత్రియు, లక్ష్మియుఁ, గీర్తియు, ధృతియు, మేధయు, లజ్జా
కాంతులును, స్వధాతుష్టిపుష్టులును, క్రియయు, వాగ్దేవి యగుసరస్వతియు నీవ

లన నుద్భవిల్లుచుందురు. సంధ్యలును, రాత్రులును, నీస్వరూపంబు లై యుండు. సూర్యకోటికోటిప్రభాభాసమానుండవు, చంద్రసహస్రకాంతి విరాజితుండవు నగువజ్రపినాకధారకా నీకు వందనంబులు. పాశుపతాది దివ్యబాణంబులు కరతలంబుల మెఱయ భస్మవిభూషిత మై గాత్రంబు ప్రకాశింపఁ గామశరీరనాశనహేతుభూతుండ వై, హిరణ్యగర్భుండ వై, హిరణ్యాంబరుండ వై, హిరణ్యమయతనుండ వై, హిరణ్యనాభుండ వై, హిరణ్యరేతసుండ వై, సహస్రనేత్రుండ వై, హిరణ్యవర్ణుండ వై, హిరణ్యకేశుండ వై, హిరణ్యదాయి వై, హిరణ్యపాదుండ వై ప్రకాశించుశంకరా! నీలకంఠా! నీకు నమస్కారంబు లని సంస్తుతింప మాముందట. 36

మ. కరుణామూర్తి పరాత్పరుండు దివిజౌ♦ఘస్వామి, కోటిప్రభా
కరసంకాశతనుప్రభాఢ్యుఁ డు జగ♦త్కాండప్రభుం డీడ్యుఁ డం
బరమున్ వక్త్రసహస్రరాశిఁ గబళిం♦పం బూనున ట్లొప్పి సుం
దరనానావిధభూషణాంబరరుచుల్ ♦ దైవాఱఁ గానంబడెన్. 37

వ. మఱియు నమ్మహాపురుషుండు. 38

సీ. విమలనానామాల్య♦విలసితాంగుఁడు చారు గంధానులేపనాం♦గప్రమోది
వరపినాకోల్లస♦త్కరుఁడు సురార్చితుం డుగ్రశూలధరుం డ♦నుగ్రహుండు
వ్యాళోపవీతి దే♦వభయంకరుండు దుందుభిభూరిభయదస♦న్నిభరవుండు
నగుచుఁ దోఁచి భయంక♦రాయతి హాసంబుఁ జేసిన నతిభీతిఁ ♦ జెంది మేము
తే. కంపితాంగుల మగుచుండఁ ♦ గాలరూపుఁ
డతఁడు మముఁ గాంచి ప్రీతుండ ♦ నైతి మీరు
భీతి నొందంగ నేల యీ ♦ రీతి నింక
వినుఁడు తెల్పెద మీ తెఱం ♦ గనుచుఁ బలికె. 39

చ. సురవరులార! మీరు మును ♦ సాం పగుమ త్తనుసంభవాత్ము లై
తిరి మఱియున్ సనాతనులు ♦ తృప్తులు నై తిరి దక్షిణోల్లస
త్కరము విరించి వామకర♦కల్పితుఁడే హరి మీర లిద్దఱున్
దుర మొనరింపఁ బూనితిరి ♦ తోరపువేడుక నందడింపఁగన్. 40

తే. ఒకరి నొకరు జయింపంగ ♦ నూహచేసి
విజయ మొందంగ నేరక ♦ వెఱఁగుపడిన
తెఱఁగుఁ గనుఁగొని మీరీతిఁ ♦ దెలిసి ప్రీతి
నిట్లు వచ్చితి మీదగు ♦ హితముఁ గోరి. 41

క. పరితుష్టాత్ముఁడ నై తిని, వర మొక్కటి గోరికొనుఁడు ♦ వాంఛాసిద్ధిన్
బొరయు నటు లన్న మే మిరు,వుర మంటిమి పూర్ణభక్తిఁ ♦ బూనిక మెఱయన్.

మ. పరితృప్తాత్ముఁడవేని గోరెదము మా ♦ వాంఛల్ ఫలింపంగ న
శ్వర మన్నన్ ద్వరఁ గోరుఁ డన్న విని నీ♦పాదాంబుజాతంబుపై
నిరతంబున్ మది నిల్చు న ట్లొనఁగుమీ ♦ నీనామసంకీర్తనం
బు రహిం జేయుచు నుండువార మన ను♦ద్భూతప్రమోదంబునన్. 43

చ. సరిసరి మేలుమేలు కొన ♦ సాగును మీ దగుకోర్కి మీమన
స్థిరతకు మెచ్చువచ్చె నిఁకఁ ♦ జేరుఁడు గేహములో యుదారవృ
త్తిరతమనీషులార! తమిఁ ♦ దెల్పెద నొక్కటి మీర లింతటం
ద్వరితమ లోకసృష్టిఁ దగు ♦ భంగి నొనర్పుఁ డటంచుఁ బల్కుచున్. 44

తే. అటఁ దిరోహితుఁ డయ్యె నో ♦ యమరులార!
లింగమూర్తి పరేశుం డ♦భంగవిభవుఁ
డతఁడె సర్వేశుఁ డగుఁజూఁడీ ♦ యతనివలనఁ
గల్గె నా కిట్టిపదవి య♦ఖండ మగుచు. 45

సీ. ఇది మంగళప్రదం ♦ బెల్లకోర్కెల నిచ్చు నత్యంతసూక్ష్మ మ♦త్యద్భుతంబు
నగు దేవవరులార ♦ యాసాంబమూర్తిఁ గన్గొందురు జ్ఞాన చ♦క్షువున్న లెల్ల
నతనికి దేవాధి♦పతికి నమస్కార మందఱ మొనరింత ♦ మనుచుఁ బలుక
నమరు లాహరిఁ గూడి ♦ యతిభక్తి నో మహాపురుష భూతేశ్వర ♦ భుజగభూష

తే. మానమస్కృతిఁ గైకొని ♦ మమ్ముఁ బ్రోవు
మనుచు వలఁగొని మ్రొక్కుచు ♦ నతనినెంచి
రనుచు సూతుండు శౌనకా♦ద్యఖలమునుల
కెలమి వచియించి మఱియును ♦ నిట్లు పలికె. 46

క. మునులార వినుం డంతట, వనజాక్షుఁడు దేవతలును ♦ భక్తిశ్రద్ధల్
పెనఁగొన నుతించి రీశా, నని బరుని నమస్తవేద ♦ నుతులం బూన్కిన్. 47

క. నుతియించి నిర్జరోత్తము, లతిముదమున స్వాలయముల ♦ కరిగిరి యీయ
ద్భుత వృత్తాంతము నెవ్వఁడు, మతిఁదలఁచు నతండు పొందు ♦ మానిత పదమున్.

వ. ఈ స్తవంబు పాపపంకశోషణభాస్కరతుల్యంబు. వాంఛితార్థప్రదం బియ్యది
విష్ణుమూర్తివలన దేవతల కుపదేశింపఁ బడియె తదనుసారంబుగా మీకు

నమ్మహేశ్వరప్రభావంబుఁ దెలిపితి ననిన మహర్షులు సంతోషపులకితాంగు లై సూతునితో నిట్లనిరి. 49

ఈశ్వరుఁడు దారుకావనంబున నుండుట.

క. సూత ! మునీశ ! మహాబు, ద్ధీ ! తగ వినిపింపు దేవ ♦ దేవునిగాథా
వ్రాతము దానిని వినఁగాఁ, గౌతూహల మయ్యె మాకుఁ ♦ గలిహర మగుటన్.
చ. మునివరసంఘసేవితము ♦ ము క్తినిదానము నైన దారుకా
వనమున నేల శంకరుఁడు ♦ భావుకదానరతుండు తాల్చెఁ బ్రీ
తిని వికృతంపువేషము మ♦దిం దలపోయక యవ్విధంబు నా
ఘనమతు లైనమౌనులు వి♦కారగతాత్మకు లౌట యేలొకో. 51
సీ. ఎవని నారాధించి ♦ వివిధవాంఛల ముక్తి నొందుదు రట్టికుం♦దేందుధవళ
వర్ణు మహాదేవు ♦ భవు ననాది ననంతు శపియించిరో వారి ♦ శంకరుండు
మరల నెవ్విధమునఁ ♦ దరియింపఁ జేసెనో తెల్పుమా యాగాథఁ ♦ దేటతెల్ల
ముగ నన్న వారల ♦ బుద్ధియాన క్తికి నాశ్చర్య మొంది యి♦ట్లనియె సూతుఁ
తే. డార్యవరులార! తెలిపెద ♦ నవధరింపుఁ
డించు కేనియు బుద్ధి చ♦లించకుండ
ధర్మ మియ్యది యసమాన♦తం దనరును
భక్తహితకారి శంకరు♦వలన నగుట. 52
క. మును భక్తానుగ్రహ మెద, జనియింపఁగ సాంబశివుఁడు ♦ చని దారువనం
బును జొచ్చి మునుల నెల్లను, ఘనకృపఁ గాపాడె నిదియె ♦ గాథోత్తమ మా.53
చ. కృతయుగమందు నెల్లెడలఁ ♦ గేవలధర్మము వర్తిలంగ దు
ష్కృత మనుపేరుమాత్రమె న♦శింపక యుండఁగ వర్ణధర్మసం
తతు లభివృద్ధినొందఁగ న♦నంతపదార్థయుతంబు నై యనం
తతనరె నప్రతీక యయి ♦ తన్ను సురాలయతుల్య యం చనన్. 54
వ. ఆకాలంబునందు. 55
చ. ఉరుతుహినాద్రిశృంగమున ♦ నొప్పె రసాలకపిత్థజంబునుం
దరపనసార్జునాదివివి♦ధద్రుమసంఘఘనంబు మాలతీ
సరసిజమల్లికాప్రకట ♦ చంపకకుందముఖాదిపుష్పసం
భరితము దేవదారు వను♦ధన్యవనంబు మనోహరంబుగన్. 56
ఉ. ఆవనమందు మౌనివరు ♦ లాయతదివ్యతపోవిరాజితుల్
శైవలభోజనుల్ నియతి ♦ సాంద్రులు సూనృతభాషణాదరుల్

కేవలముక్తితత్పరులు ♦ కీర్తిలసచ్చరితుల్ హృదబ్జసం
భావితముక్తినాయకులు ♦ పావనచిత్తులు నుండి రెంతయున్. 57

మత్త. అందుఁ గొందఱు జీవనాంతర ♦ మందునన్ శయనింపఁగాఁ
గొంద ఱెంతయు నీటి నంటకె ♦ కోరి నీట వసింపఁగా
డెంద మీశునియందుఁ జేర్చి ప♦టిష్ఠశక్తి దగంగ భూ
మిం దమర్చి స్వపదంగుళిస్థలి ♦ మేలుగా నిడి నిల్వఁగాన్. 58

తే. మఱియుఁ గొందఱు మునివరుల్ ♦ మహిని వీర
నామకాననముల నుండి ♦ పామరతను
విడిచి తప మొనరించుచు ♦ విగతకలుష
సంహతులు నై చెలంగిరి ♦ సాధులార ! 59

వ. మఱి కొందఱు మునులు దంతోలూఖలులును, మఱికొంద ఱశ్మకుట్టులును నై మృగచర్మాంబరధారు లై భగవద్ధ్యానతత్పరు లై తీవ్రతపంబుల నిట్లు కాలక్షేపంబు సేయుచు నుండి రంత. 60

సీ. వారిపైఁ గృపఁబూని ♦ ప్రమథనాథుఁడు వచ్చె దారుకవనికి నం♦తనముదోఁప
భస్మపాండుతనుఁ డం♦బరహీనుఁ డతి వికృతాఖిలచిహ్నస♦మన్వితుండు
నగుచు జాఱి వికృత♦మౌ కచభరముతోఁ బెద్దకోఱలు చాల♦భీతి నింపఁ
గోఱవి చే ధరియించి ♦ క్రూరపింగారుణాత్యద్భుతాక్షులు నొప్ప ♦ సాంగమైన

తే. మగగుఱియు రక్తగైరిక ♦ మగుచు వెలయ
నగ్నివర్ణము శుక్లము ♦ నైనముఖము
చెలువుమీఱఁగ వేషంబు ♦ చిత్ర మగుచు
నుండఁ గృత్రిమవేషంబు ♦ నొగి ధరించి. 61

ఉ. ఒక్కెడ నవ్వు రౌద్రముగ ♦ నొక్కెడ గానము సేయుఁ జక్కఁగా
నొక్కెడ నాట్యమాడుఁ గడు ♦ నుజ్జ్వలవేషము సొంపుమీఱ వే
ఱొక్కెడ సారెసారెకును ♦ యోజన సేయుచు నేడ్చుచుండు ని
ట్లొక్కెడ నక్క డంచనక ♦ యెల్లెడలం జరియించె స్వేచ్ఛమై. 62

ఉ. ఇవ్విధి నమ్మహేశ్వరుఁ డ♦హీనధరుండు విచిత్రరీతిఁగా
నవ్వనమందుఁ గ్రుమ్మరుచు ♦ నాడుచుఁ బాడుచు నుంటఁ జూచి యా
పువ్విలుకానిప్రేటులకు ♦ బుద్ధులు చంచలవృత్తి నొందుటన్
నెవ్వగఁ బూని మౌనిరమ♦ణీమణు లాతనిఁ గోరి రెంతయున్. 63

తే. రసికమణివోలె దర్పకా♦రాతి చారు
వేషమును దాల్చి యాడంగ ♦ వెలఁదు లొకట
నడ్డగించిరి శంకరు ♦ నతనుతీవ్ర
విశిఖశుచితాపమును బొంది ♦ వెఱ్ఱు లగుచు. 64

చ. హరుఁడును దన్మతిభ్రమణ ♦ మంతయు నారసి వారి యాశ్రమాం
తరముల కేఁగి బిచ్చమును ♦ నా కిడుఁ డంచు వచించుచున్ మహా
తుర లయి తన్నుఁ గోరి మరు♦తూపులకున్ గుఱి యౌటఁ జూచి న
త్వరగతి నవ్వలం జనును ♦ వారిఁ దలంపఁడ యించుకేనియున్. 65

ఆ. కొంతకాల మిట్లు ♦ కోరినవిధమునఁ
దిరిగి తిరిగి పార్వ♦తిని దృగాభి
భూషితాంగిఁ జేసి ♦ పూవిలుతునివగ
వాఁడు తనదుసతిని ♦ గూడి తిరిగె. 66

క. ఆఁబోతురవుతు బలిసిన, యాఁబోతు విధంబు గాఁగ ♦ నతిముదము తగం
గా బెట్టు ఱంకె వేయుచు, నాబాడబులను గలంచి ♦ యులఁచె నొకతఱిన్. 67

క. ఖరనాదం బొకతఱి భీ, కరముగ మ్రోయంగఁ జేసి ♦ కాలగళుం డు
ద్ధురగతి వారిమనంబులు, పరిచలనము నొందునట్లు ♦ వల్మఱుఁ జేసెన్. 68

ఉ. అంతట నూరకుండక య♦హంకృతి దోఁచెను నట్టిభంగి న
య్యంతకవైరి యవ్వనము ♦ నందుఁ జరించెడివారినెల్ల నొ
క్కింతయు సంశయింపకయె ♦ హేళనచేసె వితాకు నొంది వా
రెంతయు యోగపద్ధతుల ♦ నెల్లను మానెడునట్టిరీతిగన్. 69

క. వంచింపఁ దలఁచి యమ్మునిసంచయములకున్ శివుం డ♦సహ్య మగుగతిన్
మించి యహంకరణంబున, నించుకసంశయము లేక ♦ యే యటఁ దిరిగెన్. 70

సీ. ఇవ్విధంబున మౌను ♦ లెల్లను భీతిల్ల నార్చుచు నవ్వుచు ♦ నంతకారి
తిరుగుచుండుటఁ గాంచి♦తెలియఁజాలక హరుఁ డంచు నమ్మౌను ల♦త్యాగ్రహమునఁ
గలుషీకృతాత్ములై ♦ కాలి తన్నును గన్న కాలసర్పమురీతిఁ ♦ గళవళించి
యతనువిరోధిమా♦యామోహితులునోట నందఱొక్కటఁగూడి♦ఘోర!యిట్లు

తే. స్వేచ్ఛఁ దిరుగుచు నవ్వుచుఁ ♦ జెలఁగి యోగ
విఘ్నమును జేయు నీతఁడు ♦ వెఱ్ఱిగాఁడు
శాపమున కర్హుఁ డని సుంత ♦ శాంతి యూన
కతనిఁ గని యిట్లు పలికి ర♦య్యార్యవరులు. 71

తే. ఖరమువలెఁ గూసితివిగాన ♦ ఖరతనువును
బొందుమిూ వేగ యని పల్కి ♦ రందుఁ గొంద
ఱతని దానవుఁడవు గమ్ము ♦ యంచు మఱియు
గురుపిశాచంబ వీఁకఁ గమ్ము ♦ కోర్కి ననిరి. 72

వ. ఇవ్విధంబున మునులెల్లఁ దమకుఁ దోఁచినట్లు భువనేశ్వరుండు, భక్తానుగ్రహ
కారకుండు, ముక్తికన్యానాయకుండు, నిష్పృతుపాతియు, లీలావిగ్రహధరుండు
నగు శ్రీకంఠుని శపియించి తిరస్కరించిన యనంతరంబున. 73

చ. మునివరులార ! యివ్విధి వి♦మోహితనై జమనీషులైనయా
వనమును లిట్లు దిట్టిన న♦వార్యముదంబును బొందెఁ గాని తా
మనమునఁ గుందుఁ బొందఁ డొక ♦ మాటయు నాడఁడు కోప మూనఁ డొ
క్కనిమునమైన నివ్వెఱఘఁ ♦ గాంచఁడు కోరఁడు శాపముక్తియున్. 74

ఆ. ఏమిచిత్రమొక్కొ ? ♦ యెఱుఁగంగఁజాల మ, వ్వానితపము లాయు♦మా ప్రభువరి
సరతునందు వెలుఁగఁ ♦ జాలక ప్రాగాళి, లేనితనువులట్ల ♦ కానఁబడియె. 75

చ. ఖరకరుదుస్సహప్రబల ♦ కాంతిసహస్రము వెల్గుచుండ నం
బరమునఁ దారకల్ రుచులఁ ♦ బాసి యడంగినయట్టు లంబికా
వరుననివార్యతేజము వి♦భంగముఁ దీక్ష్ణము నామునీశ్వర
స్ఫురదురుతేజముల్ దెగడి ♦ శోభిలకుండఁగఁ జేసె నత్తఱిన్. 76

చ. వినుఁడు మునీంద్రులార ! ఋషి♦వృత్తివటిష్ఠము దుస్సహంబునై
తనరెడుఁ గాదె; మున్ మునివ♦తంసుఁ డొకండు శపించినంతనే
వనజభవుండు సర్వహిత♦వర్తనుఁ డిమ్మహి నర్చనాదికం
బును గన నేరఁడయ్యెఁ గద ♦ బుద్ధిఁ దలంపుఁడి మౌనివాక్యమున్. 77

చ. హరి కమలాధవుండు సక♦లార్తిహరుండు మహామునీశ్వరో
త్కరపరిపూజితుండు నయి ♦ ఖ్యాతివహించియు మున్ భృగుండు నాఁ
బరఁగి ప్రచండకోపి యగు ♦ బ్రాహ్మణుశాపవశంబునం గదా
పరమపదంబుఁ బాసి తన ♦ భాగ్యముఁ గోల్పడి యిమ్మహిస్థలిన్. 78

తే. మత్స్యకూర్మాద్యనేకవ♦ర్ష్మములఁ బొంది
చాల దుఃఖంచి తనశౌర్య♦సాహసములు
మాసిపోవంగ దుర్బలు♦ మాడ్కి ననుభ
వింపఁడే; కష్టముల వీని ♦ వినరె మున్ను. 79

క. గౌతముశాపంబునఁ బుర్రు, హూతుని మగగుఱి నశించి ♦ యుర్విం బడదే
హేతినిపాతితగురుభూ, జాతముగతి మఱియు వినుఁడు ♦ శాపము తెఱఁగున్. 80

సీ. అమృతపానంబున ♦ నజరామరత్వంబు నందిన వసువు లా♦య్యన మునీంద్రు
నాగ్రహావహితవహ్ని♦నందున శరభంబు లనుబోలి వడి భూస్థ♦లమునఁ బుట్టి
దుఃఖముల్ పొందరే ♦ ధూర్తుఁ డౌమునివరు శాపబలంబున ♦ స్వర్గనేత
నహుషుండు ఘోరప♦న్నగరూపుఁడై యుర్విఁ బడియుండికష్టము ♦ ల్పడఁడె మఱియు

ఆ. క్షీరసాగరంబు ♦ ఘోరభూసురశాప, మున నపేయ మయ్యె ♦ మున్ను యముఁడు
మనుజయోనిఁ బడుట ♦ మానిమాండవ్యుని, శాపమునన కాదె ♦ సంభవించె. 81

తే. మఱియు నీగతి నెందఱో ♦ మానిశాప
ములను బొంది తపించిరి ♦ భూతనాథు
డొకఁడె సర్వాధికత్వంబు ♦ నొందియుంట
వారిశాపంబులను బొందు♦వాఁడు కాఁడు. 82

క. అతిదుర్నిరీక్ష్యతేజః, ప్రతిభాకృతి యైనశివునిఁ ♦ బరమేశ్వరుఁ బ
ర్వతపుత్త్రీకేశు నాతని, శితిగళుఁ డని యెఱుఁగలేక ♦ చేరి రొకయెడన్. 83

ఆ. ఒకరితోడ నొక్క♦రూహలు సెలఁగంగఁ, బల్కి రిట్టు లితఁడు ♦ వర్జనీయ
ధర్మ మూనె నిద్ది ♦ తగున గృహస్థుని, కైన బ్రహ్మచారి ♦ కైన నెందు. 84

క. వానప్రస్థుల కైనను, మానిత యతివిభుల కైన ♦ మర్యాద యొకో
మానాభిమానుఁ డై మన, కాననమున సంచరించెఁ ♦ గా స్వేచ్ఛమెయిన్. 85

క. నయము మొదలి యితఁడు మాయా, మయరూపమునందు ముంచె ♦ మనలఁ గటకటా!
నయిఁవంగఁ దగునొకో యిఁక, దయఁ జూపఁగ రాఁదు వీని ♦ దండింపఁదగున్.

మునులు శివుని శపింపఁ బూనుట.

ఆ. వస్త్రహీనుఁ డగుచు ♦ వనమునఁ దిరుగుట
తాపసులకుఁ గాదు ♦ ధర్మ మిద్ది
కాన నతనితోడఁ ♦ గడువడి వస్త్రంబుఁ
గట్టుకొనిమె తిరుగఁ ♦ గాఁ దగు నని. 87

చ. పలుకఁగ మాతఁ డావచన♦భంగిఁ జరించునయేని మంచిదే
కలుషపుబుద్ధి నిప్పలుకుఁ ♦ గా దని స్వేచ్ఛఁ జరించునేని దు
ష్టుల కగుదండనంబు విధి♦చోదితరీతిని శేయు టొప్పు నం
చలరుచు నాడికొం చతని ♦ నప్పుడె పిల్చి వచించి రివ్విధిన్. 88

వ. వివస్త్రుండ వై తిరుగుట విధివిరహితంబు. అట్లుండుటయె నీ కిష్టంబేని విలింగుం డవు గావింపఁబడుదు వట్లున్న నాఁడు నీవు పూజార్హుండ వగుదు వని దారుకా వనమునివరు లెల్ల నొక్కపెట్ట నాడిన భగవంతుం డగుపురారాతి సుస్మితముఖార విందుం డై పరేంగితజ్ఞుండు గావున హితవచనంబుల వారి కి ట్లనియె. 89

చ. శతధృతిజిష్ణుముఖ్యుల క♦సాధ్యము మామకలింగవర్య మీ
క్షితిఁ బడునట్లు చేయువని ♦ చెప్పఁగ నేల మహాతపోధన
ప్రతతి కసాధ్య మంచు నిఁక ♦ బ్రాహ్మణులార ! మదీయలింగ మ
ద్భుతముగ భూమిపైఁ బడఁగఁ ♦ బూనిక చేయుదు నే నటం చనన్. 90

చ. మునివరు లాతనిం గని త♦పోమహిమంబునఁ బల్కి రిట్లు నీ
ఘనతరశక్తులం బొగడఁ ♦ గా నిటఁ జాలును మాక దేల మా
పనుపు వహించి యిచ్చటనె ♦ వానము చేసెద వేని చేయు మో
యనఘ ! యథేష్టవృత్తి ముద♦మార వసించెద వేని పొ మ్మిఁకన్. 91

ఆ. మౌను లిట్లు పలుకఁ ♦ గా నతఁ డత్యంత, మోదకలితుఁ డగుచు ♦ భూదివిజులు
గనుచుఁ జోద్యమందఁ ♦ గా నదృశ్యుం డయి, లింగరూపుఁ డయ్యె ♦ లీలదనర.

సీ. అంత లోకత్రయ♦మందు భూతాళికిఁ బుట్టుక లేదయ్యె ♦ బుద్ధివిభవ
మంతరించెను మనో♦వ్యాకుల మెచ్చయ్యె నప్రకాశము లయ్యె ♦ నఖిలవస్తు
వులు దివానాథుండు ♦ వెలుఁగక దర్పణ మట్లుండె నిష్ప్రభుఁ ♦ డయ్యె ననలుఁ
డంతరిక్షంబున ♦ నఖిలర్క్షములు గ్రహమ్ములు గన విపరీత♦ములుగఁ దోఁచె

తే. ఋతుదినంబుల భార్యఁ గో♦రిక చెలంగఁ
బొందుసంతానకాంక్షు లౌ ♦ మునులకుఁ గ్రతు
వులు ఫలింపక యుండె వా♦రలు నిజాభి
కాంక్షలను బొందఁగాఁ జాల♦కయె వనరుచు. 93

క. గతమమకారులు నిరహం, కృతులును నష్టప్రభావ♦కృత్యులు నై నం
హృతధర్మకార్యరతు లై, మతిసెడి కృత్యముల విడిచి ♦ మహి నుండి రొగిన్. 94

తే. వా రనుష్ఠేయధర్మముల్ ♦ స్వాంతమందుఁ
దోఁచకుండుట కొఱఁజెంది ♦ దురభిమాని
తను వదలి యంద ఱొకచో ని♦తాంతదుఃఖ
వారిరాశినిమగ్ను లై ♦ చేరి యచట. 95

క. కారణ మేమొ యని మది, నేరుపు మీఱంగ నరసి ♦ నిశ్చయపఱుపన్
గా రామి వెఱగుపడి వడి, సారసభవుపాలి కేఁగఁ ♦ జను నిఁక ననుచున్. 96

ఋషులు బ్రహ్మలోకంబునకుం బోవుట.

వ. కృతనిశ్చయు లై భక్తిపరవశహృదయు లై యందఱుం బోయి పోయి తపోబలంబున బ్రహ్మలోకంబుం గాంచి యందుం జొచ్చి చతురాననసుందరమందిరంబుం గాంచి యందు. 97

చ. సరసిజనేత్రనాభి జల♦జాతభవున్ బరమేష్ఠి శారదా
వరుని సమస్తలోకగురు♦వర్యుఁ గృపాకరుఁ గాంచి వార లా
తురు లయి భక్తిఁ దచ్చరణ ♦ తోయజయుగ్మముఁ గొల్చి సూక్తులం
బరిముదితాత్ముఁ జేసి తమ ♦ వచ్చినకార్యముఁ దెల్పి రివ్విధిన్. 98

సీ. వికృతవేషంబున ♦ వృషభవాహనుఁడు మావనమునఁ దిరుగ నా♦తని నెఱుంగఁ
జాలక యున్మత్తు ♦ చందంబుగా నుండుటరసి యున్మత్తుఁడె ♦ యంచు నెంచి
తిమి వృషాంకుం డన♦హ్యా మగున ట్లొక్కొక్కక్షణమున కొక్కొక్క వే♦షంబుఁ బూని
నియమవిఘ్నము సేయ ♦ నెమ్మదిఁ దలపోసి వృషభముల్ పెనుఱంకె ♦ వేసినట్లు

తే. ఖరము గూసినభంగి భీ♦కరముగాఁగ
నార్వ రోషించి తిట్టితి ♦ మతని మేము
గార్దభంబవు గమ్ము రా♦క్షసుఁడ వగుము
గర్వమున స్వేచ్ఛఁ దిరిగిన ♦ కారణమున. 99

వ. వివస్త్రుండ వై తిరుగకు మని చెప్పిన వినకుండుట నతనిలింగపాతంబు గావింప నెంచితి మంత నతం డప్పనిసేయ బ్రహ్మాదులకైన నలవిగా దని పలికి యంతర్హితుండయ్యె. నాటంగోలె మాకనేకదురవస్థలు ఘటిల్లె. పద్మసంభవా! మా యపరాధంబులు సహించి మమ్మనుగ్రహింపుము. మఱియు నామాయారూపధరుం డగునీశ్వరుండు విస్రస్తకేశకలాపుండును, గరాళదశనుండును, రక్తపింగళలోచనుండును నై కొఱవి చేతఁబట్టుకొని రక్తవర్ణంబుగ మగగుఱి యొప్పుచుండ మాకోడండ్రచెంతను, బుత్త్రికాపరిసరంబునను విపరీతాభిలాషతోఁ దిరుగంజొచ్చె. అక్కారణంబున వికృతవేషుం డగుట నున్మత్తుంగా నెఱింగితిమి గావున నవమానించితి మతని మగగుఱి సర్వదా యుద్ధృతం బయి యుండె. అదియు మాక్రోధం బినుమడింపఁ గారణంబయ్యె. అతనికోపం బడంగు ప్రయత్న మొనరింపుము. శరణాగతుల మగుమమ్ముఁ గాపాడుము. తన్మాయామోహితుల మైతిమి. మ మ్ముద్ధరింపుము. సముపాయంబు వచింపుమని వేఁడుటయుఁ బితామహుండు. 100

క. దారుకవనమునిభాషిత, ఘోరసి ధ్యానికదృష్టి ♦ సంబాధవు డో
గారాధ్యు శంకరుం గని, వారల కిట్లనియె యుక్తి ♦ వైఖరి దోఁపన్. 101

క. మునులార ! వినుం డాహరు, సనకాద్యర్చితుని దేవు ♦ సర్వజ్ఞుని నీ
శుని నెఱుఁగవలయు నాతం, డనయం బొకచోట నుండఁ ♦ డది యెట్లన్నన్. 102

క. సర్వవ్యాపకుఁ డాతఁడు, సర్వజ్ఞుఁడు లోకకర్త ♦ సర్వేశ్వరుఁడున్
సర్వమునకు సాక్షియు నై, యుర్వర ననదృశుఁడు నగుచు ♦ నుండు యథేచ్ఛన్.

క. దేవతలకు మునులకుఁ బితృ, దేవతలకు నతఁడె ప్రభువు ♦ తెల్లం బిది యా
పావనమూర్తియె బ్రహ్మం, డావళి నిర్మించుచుండు ♦ నద్భుతశక్తిన్. 104

తే. వేయియుగములు గడిచిన ♦ వివిధభూత
ములను గాలాత్ముఁడై త్రుంచి ♦ ముంచుజగతి
జలములం దద్ది ప్రళయ సం♦జ్ఞను జెలఁగు
మరల సృజియించు నాత్మ స♦మ్మదము గలుగ. 105

సీ. శ్రీవత్సలక్షణాం♦చితవక్షుఁడగుచక్రి యతఁడె యోగియనంగఁ ♦ గృతయుగమునఁ
త్రేతాయుగంబున ♦ దేవతృప్తిదమహాక్రతురూపుఁ డన ద్వాప♦రమున నతఁడె
కాలాగ్నియన మఱి ♦ కలియుగంబున ధర్మకేతువు నా నొప్పు ♦ నాతఁ డతని
మూర్తులు మూఁడుగాఁ♦గీర్తిఁగాంచునుదమ, మగ్ని,రజస్సు,బ్ర♦హ్మ యగు సత్త్వ

తే. మయ్యె విష్ణువు మఱియు స♦య్యనఘు దేవ
మలరుచుండు దిగంబర ♦ మగుచు నదియె
యవనిలోన శివాహ్వయ ♦ మై నిరుపమ
మగుచు సర్వాత్మకత మీఱి ♦ నెగడుచుండు. 106

చ. క్షితిసురులార క్రోధమును ♦ జేరఁగ నీనిమనంబు లొప్ప ని
ర్జితవివిధేంద్రియాళు లయి ♦ చెల్వవహించెదు శాంతి నూని య
ప్రతిము ననాది నవ్యయుఁ బ♦రాత్పరు నీశ్వరుఁ గొల్వఁ డింక న
య్యతనువిరోధియే మనల ♦ నందఱఁ బ్రోచుఁ గృపాంతరంగుఁడై. 107

తే. ఎట్టితేజస్సులో నీశుఁ ♦ డల్లరుఁ గన, లింగముగ నయ్యె దాని స♦భంగభక్తిఁ
బ్రతికృతిగఁ జేసికొని శూల♦పాణిఁ గొల్చి,యిష్టసిద్ధులఁ బొందుఁడీ ♦ రెల్ల రవల.

చ. ఎవనిఁ గనంగ నాశ మగు ♦ నెంతయు వేగమ యజ్ఞతాదు లె
ల్ల విగతపుణ్యులౌజనులు ♦ లక్ష్యగతుం బరమేశుఁ జూడ లే
క విఫలకాంక్షు లౌదు రల♦కల్మషనాశకు వేదనన్నుతున్

భవు నజుఁ గాంచుఁడీ యనుచుఁ ♦ బద్మజుఁ డంతట నూరకుండినన్. 109

చ. సరసిజసూతివాక్యసుధ♦స్వాంతములన్ ముదమందఁ జేయ భూ
సురమునిపుంగవుల్ కమల♦సూతిపదాబ్జములందు వ్రాలి మీ
కరుణఁ గృతార్థజన్ముల మ♦ఖండమతిప్రతిభావిశేషభా
సురులము నైతి మోక్షలని♦షూదన సంతతసజ్జనావనా. 110

క. సెలవొసఁగుఁ డనుచు వేఁడిన, నలరుచుఁ బరమేష్ఠి యరుగుఁ ♦ డమ్మహితాత్మున్
గొలువుఁడు మీమదిఁ గోర్కులు, ఫలించు నన మౌను లెల్లఁ ♦ బద్మజునాజ్ఞన్.

తే. వయన మై వేగ దారుక♦వనముఁ జొచ్చి
విగతదుఃఖాంతరంగు లై ♦ వృషభగమను
శంభు నారాధనము సేయఁ ♦ జను నటంచుఁ
బంకజోద్భవకథిత మౌ ♦ భంగిమీఱి. 112

సీ. స్థండిలంబులఁ బర్వ♦తములందు గుహలందు నదులందు నవపులి♦నతలములను
శంభు నారాధించి ♦ సాంద్ర మౌభక్తిని దలఁచుచు నుండ వ♦త్సరము నిండె
నంత మనోజ్ఞవ♦నంతకాలము రాఁగ మున్ను దాల్చినరూప♦మునన చంద్ర
శీర్షుఁ డవ్వనమును ♦ జేరంగ రా నెంచి వారి యజ్ఞానంబు ♦ సారసభవుఁ

తే. డనువదించినభంగియు ♦ నాత్మలోనఁ
దలఁచి యామౌనిపుంగవ ♦ తతుల నెల్ల
నలరఁ జేయంగఁ దలఁచి ని♦య్యంబుమీఱ
వచ్చెఁ జేరంగ దారుక♦వనికి నపుడు. 113

చ. సురుచిరపుష్పగుచ్ఛముల ♦ శోభిలి నూతనచారుపల్లవో
త్కరముల సొంపుమీఱి, తరు♦కాండలతాప్రతతుల్ చెలంగ బం
భరగురుఝంకృతుల్ దనర ♦ భవ్యవికధ్వను లుల్లసిల్ల సుం
దరముగ నొప్పుచున్న విపి♦నంబును జొచ్చె శివుండు ప్రీతితోన్. 114

క. మును లాతనిఁ గని సంతస, మున శంకరుఁ డంచు నెంచి ♦ భూతేశు నెదు
ర్కొని వలగొని మ్రొక్కుచు నీ, శునిఁ గొల్చిరి భక్తిరసము ♦ శోభిలుచుండన్.

చ. సతులును బుత్త్రులున్ హితులు ♦ ఛాత్త్రులు బాంధవులెల్ల వెంటరా
వితతసుమౌఘమాల్యముల ♦ విశ్రుతపావనవారివాసనా
యుతతతచందనంబులను మ♦హోత్తమధూపముఖార్చనార్హ్యవ
స్తుతతినిఁ బూజసేసి పరి♦తుష్టమనస్కునిఁ గా నొనర్చుచున్. 116

ఆ. అంజలులు ఘటించి ♦ యతిశయభక్తి మైఁ, బాష్పవారిధార ♦ పరఁగుచుండ
సర్వలోకనాథు ♦ శంకరుఁ బరమేశుఁ, జంద్రమౌళిఁ బొగడ♦సాగి రిట్లు. 117

చ. తెలివి యొకింత లేక నిను ♦ దేవవిభున్ గిరిజేశుఁ గాఁగ నా
త్మలఁ దలపోయ కెంతయు మ♦దంబున మాఱొనరించినట్టి త
ప్పులఁ గరుణన్ క్షమింపు మిఁక ♦ భూతవిభూ క్షితి భక్తలోకస
త్ఫలదుఁడ వీవె కావె తలఁ♦పన్ వెఱవారలు నీకు సాటియే. 118

తే. కర్మమున మానసికమునఁ ♦ గాయమునను
వాక్కుచేఁ జేయఁబడినయ♦పకృతి నెల్ల
మఱచి మముఁ గావవయ్య యు♦మామనస్స
రసిజబాలదివాకర ♦ రాజభూష. 119

చ. శతధృతివిష్ణుజిష్ణుముఖ ♦ సర్వసుపర్వులకైన నించుకం
త తెలియరాక చిత్రమయి ♦ తథ్యము నై గహనంబు నౌచు న
ప్రతిమతఁ బొల్చుచుండును భ♦వచ్చరితం బటుగాన మాదృశుల్
మతిరహితుల్ గనం గలరె ♦ మాయపరాధము సైపు మీశ్వరా. 120

క. తమరాక తెలియఁజాలక, విమోహితుల మైతి మనుట ♦ వృషభధ్వజ స
త్యము సత్యము సత్యం బిఁక, మముఁ గావు ముమాపతీ ప్ర♦మాదం బనుచున్.

ఆ. ఎవఁడు సర్వనిర్జ♦రేశ్వరుఁ డై తత్త్వరూపుఁ డగుచుఁ దగు న♦రూపుఁ డగుచు
నతఁడె నీవు శంక♦రా! మహాదేవ నీ, పాదజలజములకుఁ ♦ బ్రణతు లివిగో. 122

క. మతిమంతులు నిను నిర్జర, పతి వని సృష్ట్యవనవిలయ ♦ పతి వని సర్వ
శ్రుతివినుతచరిత్రుఁడ వని, సతతము వినుతించువారు ♦ జ్ఞానస్ఫూర్తిన్. 123

సీ. భవుఁడు భావనుఁడును ♦ భవ్యుఁ డుద్భవుఁడును సర్వభూతేశుండు ♦ సర్వహితుఁడు
సంహర్తయు మఱి పి♦శంగవర్ణుం డనంతబలవీర్యుండును ♦ స్థాణు వవ్య
యుండును వ్యయరూప♦కుండు గంగాజల ధారాభిభూషిత ♦ చారుకేశ
పాశుఁ డాధారుండుఁ ♦ బరమగుణాత్మకుం డక్షిత్రయోపేతుఁ ♦ డార్తిహరుఁడు

తే. శూలపాణి మనోభవా♦సుహరణుండు
శంకరుండు వృషాంకుండు ♦ సాధుసేవ్యుఁ
డతులపాశాయుధుఁడు దండ♦హస్తుఁ డనఁగఁ
బరఁగు నీ కివె శంకరా! ♦ వందనములు. 124

సీ. శతజిహ్వుఁ డామ్నాయ ♦ వితతిమంత్రప్రధానుండు దేవౌఘపూ♦జ్యుండు నైన
పరమేశ్వరుఁడ వీవె ♦ పశుపతీ భూతంబు భవ్యంబు భావినాఁ ♦ బరఁగుచున్న
కాలంబు నీవె జం♦గమము స్థావరమును నగుసృష్టి యెల్ల నీ ♦ యంగభవమె
కాపాడు మమ్ము భ♦క్తవ్రాతరక్షకా శంభూ పరాత్పర ♦ చంద్రచూడ

తే. తెలిసి యుండియు నించుక ♦ తెలియకుండఁ
గొంచెముగఁ జేసితిమి మన♦శ్చంచలతను
నీకు నపరాధ మద్దాని ♦ జేకొనకయె
కావుమీ శంకరా దేవ ♦ కావవయ్య. 125

క. తెలిసియొ తెలియక యుండియొ, కలుషమ్ములు చేసితి మవి ♦ కాలాంతక నీ
వలయోగమాయఁ దాలిచి, సలీలముగఁ జేసినట్టి ♦ చందమె కాదా. 126

మ. తనురూపంబున నీవె మానవులలోఁ ♦ దాత్పర్య మేపార ని
ల్చి నికామాఘముఁ బుణ్యసంఘములనున్ ♦ లీలారతిఁ జేయుచున్
జనులఁ గర్తలఁ జేయుచుండుట మహా♦శ్చర్యంబుగాదే విభూ
సనకాద్యర్చిత నీదుచిత్త మెఱుఁగఁ ♦ సాధ్యంబె మాబోంట్లకున్. 127

చ. అని ఘనభక్తిచేఁ బొగడి ♦ హర్షనదీపరిమగ్నచిత్తులై
మును లిటు పల్కి రోగరళ♦భూషితకంఠ మదీయవాంఛితం
బును ఫలియింపఁ జేయఁ దగుఁ ♦ బూర్వపురీతిని సర్వకాలముల్
నినుఁ గనునట్లు చేయు మవి♦నింద్యచరిత్రులఁ జేయవే మమున్. 128

తే. తావకం బగులింగంబుఁ ♦ దనరుఁగాక
పూర్వరీతిగఁ బ్రకృతిస్థ♦ము నయి యనుచుఁ
బ్రార్థనము సేసి మఱియు నా♦భవుని నజునిఁ
బొగడి రిట్లని భక్తిచే ♦ మునులు ఘనులు. 129

వ. దిగంబరుండ వై నవభర్మనిర్మితకింకిణీసంచయాలంకృతుండ వై వికటుండవు, కరాళుండవు, కరాళవదనుండవు నగుచు రూపరహితుం డనియు, సరూపుండ నియుఁ బొగడఁబడుచుఁ బ్రకాశించు శంకరా! మానమస్కారంబులం గైకొమ్ము. ఖట్వాంగధారి వై రుద్రుండవై స్వాహాకారుండవై యలరుచున్న మహాదేవా నమస్కారములం బరిగ్రహింపు మని మఱియును. 130

సీ. ప్రాణికోటుల కెల్లఁ ♦ బ్రాణభూతుండ వై సత్త్వరజస్తమ♦స్సాంద్రదేహి
వగుచు దుర్గంధంబు ♦ నయి సుగంధంబు నై శూలహస్తంబు నై ♦ సొంపు నొందు
తనువును ధరియించి ♦ ధాత్రిఁ బ్రకాశించి నీలశిఖండుండు ♦ కాలకంఠుఁ
డనుకీర్తిఁ బెంపొంది ♦ ఘనచితాభస్మాంగరాగుండ వై. గుణ♦త్రయమయుండ
తే. వగుచు లోకంబు నీవ వై ♦ యలరి బ్రహ్మ
వయి శ్మశాన నివాసి వై ♦ యనుదినంబుఁ

శ్వేతరూపుండ వై మహా♦ఖ్యాతి నొందు
శంకరా మానమస్కృతుల్ ♦ సరగఁ గొనుము. 131

ఆ. నీవె రుద్రులందు ♦ నీలలోహితుఁడవు
సురలలోన నీవె ♦ సరసిజోద్భ
వుఁడవు భూతపంక్తిఁ ♦ బొల్చునాత్మవు సాంఖ్యు
లంద్రు నిన్నుఁ బురుషుఁ ♦ డనుచు సభవ. 132

చ. ధరణిధరాళి మేరువవు ♦ తారకలందు నిశాకరుండ వీ
వరయ వసిష్ఠనామకుఁడ ♦ వాదిమునీంద్రులలోన నిర్జరో
త్కరమున వాసవాఖ్యుఁడ వ♦ఖండతరశ్రుతులందు నోంకృతి
స్ఫురణఁ దనర్చువాఁడ వనఁ ♦ బోలఁగ నీవె శశాంకశేఖరా. 133

వ. సామవేదంబున జ్యేష్ఠసామస్వరూపుండవు. సర్వారణ్యంబులలో సింహరూపుం
డవు. గ్రామ్యజంతువులలో వృషభంబవు. సర్వపూజ్యుండవు నై యుందువు.
మహాత్మా! సర్వకాలవర్తమానుండవయ్యు సద్యోకాలంబుల నాయాయిరూపం
బులం దాల్చుచుందువు. పంకజాననుండు వచించినచందంబున నెచ్చటెచ్చట
నేయేరూపంబులం గన్నను భవత్స్వరూపంబులుగ మాకుఁ దోఁచుచున్న
యవి. కామక్రోధలోభవిషాదమదంబుల నిరోధింప యత్నించు మాయందను
గ్రహసమగ్రచిత్తుండవు కమ్ము. మమ్ముఁ గృతార్థులను జేయు మని ప్రార్థించి
మఱియును. 134

క. శితికంఠ మును జగత్సం, హృతికాలము రాఁగఁ జూచి ♦ యెసఁగెడుకోపో
ద్ధతి మీఱి ఫాలతలమున, నతులితగతిఁ బుట్టఁజేసి ♦ తగ్నిని గడఁకన్. 135

క. ఆయగ్నిహోత్రజనితము, లై యర్చులు భీషణముగ ♦ నఖిలజగములం
బాయక వ్యాపించె మహా, మాయ తెఱం గొప్పభూత♦మండల మడలన్. 136

తే. దానినుండియె పొడమె హు♦తవహవితతి
త్వల్లలాటోత్థవహ్నిని ♦ దగ్ధ మయ్యె
స్థావరంబులు మఱియును ♦ జంగమములు
నై సన్సృష్టులు వినఁగఁ జో♦ద్యంబు గాఁగ. 137

చ. హర భవదీయకోప మను ♦ నగ్ని భయంకరరూప మొప్ప మ
మ్మురవడిఁ జుట్టుముట్ట నిపు ♦ డుజ్జ్వలపావకునర్చు లంగవి
స్ఫురణము నొంపఁ జేడ్పడి ప్ర♦భూతమహార్తినిఁ బొందినార మీ
శ్వర! కరుణాసముద్ర! మము ♦ వర్ధిలఁ జేయుము సత్వరంబుగన్. 138

క. ఆపదలఁ దొలంగింపఁగ, నేపగిదిగ నైనవిభవ♦వృద్ధినిఁ గూర్పన్
దాపత్రయ మార్పను ది, క్కీ పుట్టువునందు నీవ ♦ యొవఁ డొరుఁ డింకన్. 139
క. భూతముల నావరించుచు, నేతఱి సెవ్వారి కద్ది ♦ హిత మగు దానిం
బ్రీతి నొసంగుదు కావున, శీతగిరిభ వేశ ! మమ్ముఁ ♦ జేకొను మిచటన్. 140
మ. ఇది చేయం దగు మీర లీసమయమం ♦ దీరీతి వ ర్తింపుఁ డి
య్యదనన్ జేయఁగ నర్హమైన దిదియం ♦ చత్యంతమోదంబు పెం
పొదవం దెల్పుము మాకు నీవె కద ది♦క్కో శంకరా ! దీనర
క్షుదయాంభోనిధి నీదు నాజ్ఞను వినం ♦ గాంక్షింతు మెల్లప్పుడున్. 141
తే. కోటిజన్మంబు లెత్తినఁ ♦ గోటికోటి, దేహములఁ దాల్చినం గడ♦ తేఱి ము క్తి
నొందఁ జాలము నిశ్చయ ♦ మోశరణ్య, నీ కివియె వందనమ్ములు ♦ చేకొను మిఁక.
చ. అని మును లెల్ల శంకరుఁ గృ♦పాకరు దీనశరణ్యు లోకబం
ధుని శ్రుతివేదితాత్ముని వి♦భూతదురాత్ముని వేఁడి మ్రొక్క ని
ల్చినఁ గని సుస్మితంబు ముఖ♦సీమను దెల్వ వహింపఁ బల్కె ని
ట్లని ఋషులార ! నావచన ♦ మాత్మల నిల్పుఁడు వాంఛ దీఱెడున్. 143
మ. నరు లెవ్వారలు భస్మధారణమహా♦నందాత్ము లై యుందు ర
ప్పూరుషుల్ భూతమహోఘు లుత్తములు సం♦భూతాఖిలైశ్వర్యు లై
ధరణిం బొల్తురు నుండి; భూమిసురులే ♦ ధన్యాత్ము లత్యంతభ
క్తిరతిన్ వ న్మది నిల్పి కొల్తురొ తమిం ♦ గీర్తించి సేవింతురో. 144
తే. అట్టివారల న త్తఱి ♦ నైనఁ జులక, నేసి పెడమాట లాడుట ♦ దోస మగును
వారియాజ్ఞను దాఁటి యె♦వ్వారు ధరణి, వర్తిలుదు రట్టివారు మ♦త్పదవిఁ గనరు.
సీ. మద్భక్తినిరతులై ♦ మహితభస్మముఁ బూసి మన్నామమును సదా♦స్మరణచేయు
నార్యులతో నప్రి♦యంబులు పలికినఁ జెడుదు రమ్మనుజులు ♦ సిద్ధ మిదియ
వారి నిందించిన ♦ వారు మన్నిందచేఁ గలుగుపాతకములఁ ♦ గాంతు రెవుడు
మఱియు సద్గుణగణ♦మాన్యు లా నవ్వారిఁ బూజింప శంకరుఁ ♦ బూజసేయు
తే. ఫలముఁ గాంతురు, మునులార! ♦భక్తినిరతి, గలిగి యివ్విధి వర్తింపుఁ♦డెలమి మీకు
సకలసౌభాగ్యములు గల్గు ♦ శంకరాజ్ఞ, యోగసంసిద్ధఫలతతి ♦ నొందు మిమ్ము. 146
క. అతులమ్ముఁ దమోనాశక, మతిలలితతమమ్ము గుహ్య♦మతి శుద్ధము నా
శితికంఠకథితవిషయము, మతి నెఱిఁగి ప్రమోదపూర ♦ మగ్నాత్మకు లై. 147
చ. గతభయలోభమోహు లయి ♦ గాఢతమోగుణ మంతరింప భ
క్త్యతిశయ మొప్పఁగా శి[illegible]ఘ్రితలంబు నిజోత్తమాంగనం

గతిఁ గనునట్లు సేసి ముని♦కాంతులు క్రన్నన లేచి నిల్చి పా
లితనిజభక్తు శంకరు ని♦లింపనిషేవితుఁ గాంచి యంతటన్. 148

క. పరిశుద్ధము లై శోభన, పరిమళగంధమ్ము లగుచు ♦ భవ్యకుశసుమో
త్కరయుక్తము లౌ జలముల, హరు నభిషేకించి రిష్ట ♦ మంతయుఁ దీఱన్. 149

క. కుంభసహస్రానీతము, లంభస్సులఁ దృప్తి దీఱ ♦ నంతదనుక సం
రంభంబున సురమౌనులు, శంభుని నభిషిక్తుఁ జేసి ♦ శాస్త్రోక్తవిధిన్. 150

సీ. పరిమార్జనము సేసి ♦ వస్త్రయజ్ఞోపవీతమ్ము లర్పించి గం♦ధంబు నలఁది
శ్వేతాక్షతలఁ బూజ♦చేసి పంకజకుందమందారమాలతీ♦మల్లికాది
పరిమళపరిశుద్ధ ♦ బహువిధసుమముల నర్పించి ధ్యానించి ♦ యమలధూప
దీపమ్ము లర్పించి ♦ సూపశాల్యన్నశాకాపూపలడ్వము♦ఖ్యమ్ము లయిన

తే. భక్ష్యసంయుక్తశుచి దధి ♦ బహువిధోప
దంశయుక్తనై వేద్యంబుఁ ♦ దమ్మలంబు
భక్తి నర్పించి యవ్వలఁ ♦ బచ్చగప్పూ
రమున నిడి రంత వారు నీ♦రాజనంబు. 151

క. మంత్రంబుల శాస్త్రోదిత, తంత్రంబుల లింగరూప♦ధారుని భక్త్యా
మంత్రణమోదితు నజుని న్వ, తంత్రునిఁ బూజించి యంతఁ ♦ దత్పరమతు లై. 152

క. కరతాళఘట్టనధ్వను, లరుదుగ నాకాంతరంబు ♦ లందుఁ దనర సు
స్వరమంత్రంబుల నోంకృతి, పురస్సరములను నుతించి ♦ పొంగెడుకాంక్షన్. 153

మేఘవిస్ఫూర్జితము. హరుఁ దిగ్వాసస్సంస్ఫురితతను న♦వ్యక్తు నీశాను నాద్యున్
గరీంద్రోద్యచ్చర్మావృతు శివు లస♦ద్గాంగకీలాలశీర్షున్
గురంగాంగస్ఫారాజినధరుఁ బృథా♦కుప్రభూత్తంసితాంగున్
హరీంద్రాంభోజాతోద్భవముఖసురా♦ర్చ్యాంఘ్రి సేవింతు మీశున్. 154

చ. సురచితచిత్రచారుమణి♦శోభితకుండలమండితుఁ లస
త్సురతరుపుష్పమాల్యతతి ♦ శుంభదుదారశరీరుఁ బార్వతీ
పరిలసితాంగు శీతకర♦భాసురశీర్షు మహేశు సర్వని
ర్జరపరిపాలకుఁ సుగుణ♦రాశి భజింతుము సర్వకాలమున్. 155

క. అని సంస్తుతించి లోకా, వనచణ మహాలింగమును శు♦భం బగులగ్నం
బున నందు నిల్పి పూజిం, చిన మౌనులతోడఁ బల్కె ♦ శివుఁ డతికరుణన్. 156

క. పరితుష్టాత్ముఁడ నై తిని, నిరుపమభవదర్చనమున ♦ నెగడఁ గలదు మీ
యురుకీర్తి నిర్మలం బయి, వరముం గోరుం డొసంగు ♦ వాఁడ నటన్నన్. 157

మ. హరువాక్యంబుల నాలకించు మదిలో ♦ హర్షించి సంతోషసా
గరఖేలావరిలోలతం దనరుచున్ ♦ ఖండేందుభూషున్ మనో
హరవాక్యంబుల సన్నుతించి యనుకం♦పాబ్ధీ మహాత్మా భవ
చ్చరణాంభోజము లాశ్రయింపఁ గోదవే ♦ సర్వంబు చేకూరెడున్. 158

వ. అని ప్రార్థించి భృగ్వంగిరసులును, వసిష్ఠవిశ్వామిత్రులు, నత్రిగౌతమసుకేశపుల
స్త్యపులహక్రతుమరీచికశ్యపసంవర్తప్రముఖు లగుబ్రహ్మర్షు లామహేశ్వరునకు
నభివాదనంబులు గావించి నిటలతటఘటితాంజలిపుటు లై మహాత్మా ! భస్మ
స్నానంబు నగ్నత్వంబును, వామత్వంబును, బ్రతిలోమతయు, సేవ్యాసేవ్యత్వం
బును దెలియం జెప్పి మమ్ము సఫలమనోరథులం గావింపవే యని వేఁడుటయు
దరహసితవదనుం డై చంద్రశేఖరుం డిట్లనియె. 159

సీ. వచియింతు మీమనో♦వాంఛితంబులు దీఱునట్టు లీప్రశ్న మ♦త్యద్భుతంబు
సర్వకథాభాగ ♦ సర్వస్వ మగుట మీ కెఱిఁగింపఁ గాంక్షిత ♦ మెల్ల వేగ
ఫలియించు నేఁ దలఁ♦పంగ నసోమాగ్ని నగుదు సోమం బగ్ని ♦ నాశ్రయించు
నగ్నిఁ గృతాకృతం ♦ బందురు మఱి లోకు లాశ్రయింతురు మహా♦హవ్యవహునిఁ
తే. జూడ సంబంధ మీరీతిఁ ♦ జూఁడి; జగంబు
స్థావరంబును జంగమ ♦ సంజ్ఞికంబు
దగ్ధ మయ్యెను బలుమఱు ♦ దహనువలన
గావునన్ భస్మసాధ్యము ♦ గాదె జగము. 160

తే. భస్మమున వీర్యతను బొంది ♦ పరిఢవిల్లు
భూతములు; వహ్నిసత్కార్య♦మును నొనర్చి
గాని శాస్త్రీయమున మఱి ♦ కాంక్షితార్థ
సిద్ధిఁ బడయంగఁ జాలఁ డీ ♦ సృష్టి నెవఁడు. 161

క. మునులార ! నాదువీర్యం, బనఁబడుభస్మమును దాల్ప ♦ నఘము లడంగన్
వినుఁ డెల్లచోఁ బ్రకాశిం, చును గావున భస్మ మయ్యె ♦ శుభకర మెచటన్. 162

క. ఘనపాపరాశి భస్మం, బును జూచినమాత్రఁ దొలఁగి ♦ పోవును గానన్
మనుజులు శుభాభిలాషులు, చను భస్మము దాల్ప నదియె ♦ శాశ్వత మిలలోన్.

వ. పితృదేవత లూష్మపు లనియు, దేవతలు సోమసంభవు లనియుఁ జెప్పఁబడుదురు.
స్థావరజంగమాత్మకప్రపంచం బంతయు నగ్నిషోమాత్మకం బగు. మహాతేజో
విరాజితం బగునగ్ని మత్స్వరూపంబు. మత్పత్ని సోమస్వరూపిణి. ప్రకృతితో
గూడియుండుటచే నే నగ్నిని, సోముండను నగుదు. కావున భస్మమును మద్వీర్య

మని చెప్పఁబడు. స్వవీర్య మగుభస్మమును ధరించుచుండు. నాటంగోలె లోకంబున నాపత్కాలంబున భస్మముచే రక్షణము గావింపఁబడుచున్నయది. సూతికాగ్రహంబులయం దీభస్మ మాపదలఁ దొలఁగింప నుపయోగింపఁబడు నని చెప్పి శంకరుండు మునులతో మఱియు నిట్లనియె. 164

మంజుభాషితవృత్తము.

గురుభక్తి భస్మపరి♦గుంఫితాంగు లై, పరినీతకోపు లయి ♦ భవ్యచిత్తు లై
ధరఁ బొల్చుసజ్జనవ♦తంసు లేగుదెం, తురు మత్పదంబుఁ గన ♦ ధూతపాపతన్.

ఆ. మత్పదంబుఁ జెంది ♦ మరల రెప్పటికైన, నవ్యయంబు నుండి ♦ యస్మదీయ
పదము; నిశ్చయంబు ♦ పాశుపతంబనఁ, బరఁగు నొక్కవ్రతము ♦ పావనంబు. 166

సీ. శాపాల మనఁబడి ♦ తాపహారక మగు నప్పాశుపతమె స♦ర్వార్థదాయ
కంబు యోగవినిర్మి♦తంబు నయ్యది తొలుదొల్త నావలన ను♦ద్భూతమయ్యెఁ
దక్కినవ్రతములు ♦ ధాతచేఁ గల్పింపఁ బడియెను వెనుక న♦ప్పాశుపతము
పూర్వతమంబును ♦ బురుషార్థదము నగు నద్దానిఁ బూనిన ♦ నెద్ది వాంఛి
తే. తంబు ఫలియించు నదివేగ ♦ తపసులార
మోహ లజ్జాభయాత్మిక♦ముగఁ జెలంగు
సృష్టి చేయంగఁ బడియె నా♦చేత దాని
సంస్థితినిఁ దెల్పువాఁడ వి♦స్పష్టభంగి. 167

చ. మునులును దేవతావితతి ♦ పుట్టిరి నగ్నులు గాఁగ నవ్విధిన్
మనుజులు తక్కుప్రాణులు త♦మాస్థలి నగ్నత నొంది పుట్టరే
వినరొకో, కానరో వసన♦వేష్టితుఁ డై యెవఁ డైనఁ బుట్టఁ డం
చని యిఁకఁ జెప్పనేల వినుఁ ♦ డవ్వలిసారవదర్థ మంతయున్. 168

ఉ. చారుదుకూలధారణము ♦ సల్పియు నింద్రియసంచయంబునన్
భూరితరాత్మశక్తిఁ బనిఁ ♦ బూని జయింపఁగ లేనివార లీ
ధారణి నగ్నులే మఱియుఁ ♦ దత్త్వవిదుత్తము లై నిజేంద్రియ
స్ఫారము నొంచి యెల్లెడల ♦ భాసిలఁగా వలె నూరు లెన్నగన్. 169

వ. తనకు లోఁబడనియింద్రియంబులచేఁ జుట్టుకొనఁబడియు దుకూలంబుఁ గప్పిన నెట్లు నగ్నుండు గాక యుండు? వస్త్రంబు కారణంబుగాఁ దలంపఁ జనదు. మఱియు. 170

తే. క్షమయు ధృతియు నహింసయు ♦ శాంతమూల
క మగువైరాగ్యమును సర్వ♦కాలనియతి

మాన మవమానము నివి సమాన మనెడి
బుద్ధియుఁ బీనిచేఁ గప్పుఁ బోలుఁ దనువు. 171

ఉ. భక్తి విభూతిఁ బూసి తనస్వాంతమునం బరమేశుఁ బార్వతీ
సక్తతనుం దయాశరధి జ్ఞానిమనోగతు నీలకంఠు నం
త్యక్తదురాత్ము సాంబశివు దానవభీషణునిం దలంప నా
భక్తుని పాతకంబులను బాయఁగఁ ద్రోలు మహేశుఁ డుద్ధతిన్. 172

ఉ. మానక కృత్యముల్ దురభిమానితఁ జేయుచు నైన భస్మసం
స్నానము భక్తిలేక యొకసారి యొనర్చిన మాత్ర నద్దివై
శ్వానరుఁ డుగ్రకోపమున జ్వాలల శుష్కవనంబుఁ గాల్చిన
ట్లూని యకృత్యజాఘముల నొయ్యనఁ బాయఁగఁ ద్రోలు శక్తిచేన్. 173

క. కావునఁ బ్రయత్నపరుఁ డై, భావుకఫలదానదక్షుఁ బరమేశ్వరునిం
బూవిలుతువైరిఁ దలఁచుచుఁ, దై విధమున భస్మ మలఁద భవభయ మడఁగున్.

ఆ. మూఁడుకాలములను ముదమున భస్మము, వలన స్నాతు లైన వారు నాదు
కరుణ నొందువారు గాణాధిపత్యంబు, లేదు సంశయంబు లేదు లేదు. 175

సీ. క్రతుసంఘములమాని గ్రహియించియమృతంబు నుత్తమఫలద మై యొప్పుభస్మ
మును దాల్చి సాంబశివునిని ధ్యానించెడు వారలు తద్భావభావితు లయి
తల్లీను లగుచు నుత్తర మగుపథమున నమృతత్వ మొందుదు రట్లు లేక
జను లెవ్వరేని శ్మశానవాసులు నయి ధ్యానంబు చేసిన దక్షిణపథ

తే. మునని యణిమాదిసిద్ధులఁ గనుదు రిందు
ముక్తిదం బయి పొల్చును మొదటి మార్గ
మెన్న రెండవత్రోవ సిద్ధిఁ జేయుఁ
దలఁపఁ దగు నిందు నెద్ది యుత్తమ మటంచు. 176

వ. సిద్ధు లెవ్వి యనిన నణిమయు, మహిమయు, లఘిమయుఁ, బ్రాప్తియు, గరిమయుఁ, బ్రాకామ్యసిద్ధియు, నీశిత్వవశిత్వంబులు, నమరత్వంబు ననఁబడు. ఇంద్రాదు లగుదేవతలెల్లను గామికంబు లగువ్రతంబుల నాచరించి యతు లైశ్వర్యసమృద్ధులును, విఖ్యాతకీర్తులు నై వ్యపగతమదమోహరాగద్వేషులును, దామసరాజసదోషవిరహితస్వభావులును, నయి పొల్చిరి గావున నీతాత్పర్యంబును గ్రహించి పశుపతివిహితం బగువ్రతంబును బూని సంచరింపుఁ డని శంకరుండు వసిష్ఠాదిదారుకవనవాసు లగుమౌనుల కుపదేశించినతెఱంగును దెలిపి సూతుండు మునుల కిట్లనియె. 177

క. మానవుఁ డెవ్వఁడు నిశ్చల, మానసుఁ డై దీనిఁ జదువు ♦ మహిమోన్నతుఁ డై
తా నొందు రుద్రలోకము, నానాశుభఫలచయం బ♦నాయాసముగన్. 178
తే. పాపసంఘంబు లంటవు ♦ తాప మెడలుఁ, దలఁచినట్టిల్లఁ గోర్కులు ♦ తగఫలించు
నైహికాముష్మికంబుల ♦ నందు నరుఁడు, చెప్ప నేటికి నిఁక సర్వ♦సిద్ధు లలరు. 179

పురూరవసుని చరిత్రము.

క. అని సూతుఁడు వచియించిన, విని మును లిట్లనిరి నేఁడు ♦ వింటిమిగా యీ
శునిమహిమలఁ గర్ణరసా, యనముగ వాంఛార్థసిద్ధి ♦ యయ్యెం దెలుచన్. 180
క. ప్రతిమానంబున నమనన, క్షితివిభుఁడు పురూరవసుఁడు ♦ జిష్ణునగరి కే
గతిఁ జనియె నవ్విధంబునఁ, బితృతర్పణ మెలమిఁ జేసె ♦ వినిపింపు తగన్. 181
ఆ. శ్రుతిరసాయనముగ ♦ సూత! యవ్విధ మెల్లఁ
దెలియఁ జెప్పి మనసుఁ ♦ దృప్తి నొందఁ
జేయవలయు నన్నఁ ♦ జిత్తంబు సమ్మదా
యత్త మై చెలంగ ♦ నతఁడు వలికె. 182
తరళవృత్తము. జతన మొప్పఁగఁ దెల్పువాఁడను ♦ శాంశపాయని ప్రీతి నా
క్షితివిభుండు పురూరవుం డెటు ♦ చెందె సూర్యశశాంకసం
యుతిని దర్పణ మెట్లు చేసెఁ గు♦హూతిథిన్ బితృరాజికిన్
సతతభక్తిసమన్వితుం డయి ♦ శాశ్వతం బగుముక్తికై. 183
క. సితకృష్ణపక్షముల వృ, ద్ధత క్షీణత నెట్టు లొందుఁ ♦ దారావిభుఁ డా
పితృతతి కంతస్సారుఁ డ, దితిసుతహితకరుఁడు నై వి♦భిప్రబలాజ్ఞన్. 184
క. హిమకరునినుండి యేవిధి, నమృతము లభియించెఁ దృప్తి ♦ నందుదు రెట్లా
యమృతకృతతర్పణంబున, సుమహితు లగుపితరు లట్టి ♦ శుభచరితంబున్. 185
వ. మఱియుఁ గావ్యాగ్నిష్వాత్తసౌమ్యసంజ్ఞ లగుపితృదేవతల నెట్లు పురూరవసుండు గాంచె నెట్లు వారిఁ దర్పణవిధిఁ దృప్తి నొందించె నివ్విధం బంతయు నెఱింగింతు. విశేషించి పితృపర్వనిర్ణయంబుఁ దెల్పువాఁడ విను మని సూతుం డిట్లనియె. 186
సీ. శశిభాను లేకన♦క్షత్రసంస్థితు లయి యేకమండలు లయి ♦ యెసఁగు చుందు
రేరాత్రి యాతిథి ♦ యే యమవస యని రహి నొందు నప్పురూ♦రవసుఁ డవుడు
చంద్రసూర్యులఁ గాన్గఁ ♦ జనుచుండుఁ బ్రత్యమావాస్య నవ్విధిఁ జని ♦ భక్తితోడఁ
దనదుమాతామహుఁ ♦ దనపితామహుఁ గాంచి యభివాదనముచేసి ♦ యందె యుండ
తే. మలరఁ గాలంబుఁ బ్రోచు న♦య్యమవసమూర్తి
యాదివం బంతయును నుండి ♦ యరుగుదెంచు

మరల నిజధామమున కిట్లు ♦ మాన కెల్ల
కాలమును జేయుచుండు నక్కఱి చెలంగ. 187

క. ఒకనాఁ డతండు జైవా, తృకబింబమునుండి త్రుళ్లు ♦ దివ్యామృతముఁ
నుకృతై కలభ్యమును గని, స్వకీయపితృవర్గతృప్తి ♦ నరగునఁ జేయన్. 188

తే. తలఁచి మానకృతశ్రాద్ధ ♦ మెలమిఁ జేసి, యీయమృతబిందురాశిఁ బి♦తృవితతికిని
దర్పణంబును జేయంగఁ ♦ దగు నటంచు, నిశ్చయముచేసి యంతట ♦ నృపవిభుండు.

చ. సరసిజవైరిఁ గూర్చి మది ♦ శాంతత దోఁప దివంబునందె భీ
కరనియమంబుఁ బూని శితి♦కంఠశిరోమణి వాంఛితార్థదా
స్థిరకరుణా ! త్వదంఘ్రినర♦సీరుహయుగ్మము నాశ్రయించితిన్
గరము ప్రసన్నబుద్ధి ననుఁ ; ♦ గావుము కోర్కి ఫలింపఁ జేయుమీ. 190

వ. అని ప్రార్థించుచు నప్పురూరవసుండు భాగద్వయంబుగా నలరు నమవసతిథిని వి
చారించి సినీవాలీప్రమాణంబుచే సినీవాలి నుపాసించి, నష్టేందుకళ యగుకు
హూతిథి నుపాసించి సంతుష్టచిత్తుం డై యందె కాలాపేక్ష నుండు నంత. 191

తే. శీతకిరణునిపైనుండి ♦ శీకరములు, గాఁగ జలజల రాలెడు ♦ క్రమ్ర సుధను
గాంచి పదునై దువిధముల♦మించిమాన, తృప్తి సేయుట కని నిశ్చ♦యించె నతఁడు.

వ. అయ్యమృతంబు కృష్ణపక్షంబున నాహారాభిలాషు లగు దేవతలకొఱకు ప్రవిం
చుచుండు. ఒక్కొక్కదినంబున నొక్కొక రాయమృతంబును గ్రోలుదురు. ప
క్షద్వయంబు పూర్ణం బగుడు నానమయంబునఁ బితృదేవతాతృప్తికరముగ విధి
విధానంబున నాయమృతంబుచే నప్పురూరవ నుండు బర్హిషదు లనఁబడు సౌమ్యు
లను, గావ్యు లనఁబడు పితృదేవతలను దృప్తి నొందించె మఱియును. 193

తే. ఎట్టియగ్ని ఋతం బన ♦ నెనఁగు చుండు, నదియె సంవత్సరం బన ♦ విదితమయ్యెఁ
గాన ఋతువులు జగతి వి♦ఖ్యాతి నొందె, నార్తవంబులు జనియించె ♦ నందువలన.

వ. ఆర్తవంబు లర్ధమాసాఖ్యంబులు. పితరులు ఋతుసూను లనంబడుదురు. ఋతు
వులు పితామహసంజ్ఞకంబు లగుమాసంబులు. అయనంబు లబ్దసంభవంబులు.
దేవతలు ప్రపితామహు లనంబడుదురు. పంచాబ్దంబులు బ్రహ్మసంజనితంబులు.
మున్ను జెప్పిన సౌమ్యు లనువారు సోమజులు. కావ్యు లనఁబడువారు కవిత
నయులు. మఱియు దేవతలు సోమజు లనియు సోమపు లనియును బిలువంబడు
దురు. కావ్యు లాజ్యపు లనంబడుదురు. కావునఁ బితృజాతులు మూఁడువిధంబు
లయ్యె. కావ్యులనియు, బర్హిషదులనియు, నగ్నిష్వాత్తులనియు వానినామం
బులు. మఱియు నొక్కవిశేషంబు గలదు. దాని నెఱింగించెద సావధానులరై

వినుండు. గృహస్థు లయి యజ్వ లై యుండువారు ఋతిసంజ్ఞికులును బర్హిషదు లనియుఁ బిలువఁబడుదురు. గృహస్థు లయ్యు నయజ్వలగువా రగ్నిష్వాత్తులును నార్తవసంజ్ఞికులు నని పిలువఁబడుదురు. అష్టకాపతు లగువారు కావ్యులనియుఁ బంచాబ్దాహ్వయు లనియు నెన్నంబడుదురు. అష్టక లన శ్రాద్ధవిశేషంబు లని యెఱుంగఁ దగు. ఇంకఁ బంచాబ్దంబుల కధిపతుల నెఱింగింతు. సంవత్సరం బగ్ని దేవతాకంబు. పరివత్సరంబు సూర్యదైవతంబు. ఇదవ్వత్సరంబు సోమాధిదైవతంబు. అనువత్సరంబు వాయుదేవతాకంబు. వత్సరంబు రుద్రదైవతంబు. ఈపంచాబ్దంబులు యుగం బనంబడు మఱియును. 195

తే. ఎవ్వ రమవస నమవస ♦ నెలమి దివిని, ద్రావుచుందురొ చాం ద్రామృ♦తమునువారు
కీర్తిఁ గాంచిరికద దివా♦కీర్త్యులూష్మ,పులును గావ్యులు ననఁగభూ♦స్థలమునందు.

క. వారలను దృప్తిపఱిచెఁ బు, రూరవనుం డపుడు సన్ని♦యుద్ధేంద్రియసం
చారుం డై శశివిగళ, చ్చారుతరామృతము వలన ♦ నంతతభక్తిన్. 197

తే. కావునని సోమపాయు లై ♦ క్రాలునట్టి
పితరులకు నమృతంబు నం♦ ప్రీతిదంబు
నయ్యె నివ్విధి సౌమ్య మా ♦ నమృతము మధు
వనుచుఁ జెప్పంగఁబడు శ్రా♦ద్ధమందు మఱియు. 198

సీ. అసితాఖ్యపక్షంబు ♦ నందుఁ జంద్రునికాల మగువంచదశదివ♦సాత్మకంబు
క్రిమముగ నంబుమ♦యు మగునయ్యమృతంబుఁ ద్రావుచుందురు దేవ♦తలుమొదమున
నిట్లు పానముచేసి ♦ యెలమిఁ జతుర్దశి కడపటఁ బోదు ర♦క్కరణి దేవ
తలు స్వామృతముఁ ద్రావి♦తమగేహములకేఁగఁ జంద్రుండు పంచద♦శతిథియనఁగఁ

తే. బడెడు నమవనయం దేక♦భాగశేషుఁ
డగుచుఁ గనఁబడు నక్కాల♦మందుఁ బితరు
లట్టియమృతంబుఁ గోలుచు ♦ నమితతృప్తిఁ
గాంచుటకును దలంతు ర♦క్కటిక యొప్ప. 199

వ. మఱియు నప్పితృదేవతలు ద్విలవం బగునక్కాలంబున సుధారసంబుఁ గ్రోలుటయు నిశ్శేషపీతస్వామృతుం డై క్షయము నొందిననిశాకరుని సూర్యుం డేకరశ్మిప్రదానంబున నాప్యాయితుం గా నొనరించు. ఇట్లు సుషుమ్నాప్యాయితుం డగు చంద్రునికళాభాగంబు లన్నియు నహఃక్రమంబున నభివృద్ధి నొందు. కృష్ణపక్షతిథులు శశికళల క్షీణింపఁజేయు. శుక్లతిథులు వృద్ధి నొందించు చుండు. 200

ఉ. వేఁడిమి వెలుంగుదివ్యఘన♦వీర్యము సోఁకుటచేత నెంతయుం
బోడిమి మీఱి శీతరుచి♦పూర్ణిమయందు మనోజ్ఞరూపుఁ డై
చూడఁగ శుక్లపూర్ణతను ♦ శోభిలు నవ్విధుబింబమందునం
గూడుచు నుండు శుక్లత య♦కుంఠితభాస్కరశ క్తిసంయుతిన్. 201

ఆ. ఇట్టికారణమున ♦ నిద్వత్సరాత్ముఁ డౌ, హిమకరుండు జగతి ♦ నెసఁగుచుండుఁ
బితృపితృ ప్తినిడుటఁ ♦ బితృమంతుఁ డనఁగనో, మౌనివర్య! విధుని ♦ మహిమ మిదియె.

వ. అమృతపరిస్రవము లగుపంచదశకళలచే నావృతుం డై శశాంకుండు ప్రకాశించు నది చంద్రుండు పితృమంతుఁ డనుటకుఁ గారణం బింకఁ బర్వంబులను బర్వసంధులను వివరించెద నని సూతుం డిట్లనియె. 203

పర్వ నిర్ణయము.

మ. ఇరుపక్షంబుల వేఱుచేయుపనితో ♦ నేపారు పర్వంబు లీ
ధరణిం జూడఁగ నిక్షువేణువుల కం♦దం బొప్పఁగా గ్రంథు లే
కరణిన్ వేఱగునట్లు చేయు నను వౌ ♦ కాండప్రమాణంబు న
వ్వరుసం బర్వము లొప్పఁ బక్షములకున్ ♦ ద్వారంబుల ట్లొప్పెడున్. 204

క. పున్నమ యమావసయు గ్రంథులు, నెన్నఁగ సంధులును నై బి♦తృక్రియలకు యో
గ్యోన్నతిచే మించుచు నిలఁ, జెన్నారును దద్విధంబుఁ ♦ జెప్పెద వినుమా. 205

సీ. పర్వకాలం బగుఁ ♦ బ్రతిమాసమున నర్ధభాగమం దిక్షు వ♦ర్వమ్ము లిక్షు
దండంబు భాగించి ♦ తగ వేఱుగాఁ జేయు భంగి సితాసిత♦పక్షములను
భాగించుఁ గావునఁ ♦ బర్వమ్ము లనఁబడుఁ బర్వమ్మునకును న♦వ్వపక్షతిథుల
కును మధ్యభాగమే ♦ యనఁబడు సంధి యం చవల ద్వితీయాదు ♦ లైనతిథులు
తే. పరఁగుచుండును విను మిఁకఁ ♦ బర్వసంధు
లందు ననుశబ్దపూర్వకం ♦ బయి తనర్చు
నట్టి యాధాన మొగిఁ జేయు ♦ నగును దాని
నిర్ణయంబును దెలిపెద ♦ నియతి మెఱయ. 206

వ. పర్వంబునం దన్వాధానంబును బ్రతిపత్తునందు యాగంబును జేయందగు. పూర్ణిమ రాకానుమతు లన నిరుదెఱంగుల విలసిల్లు. చతుర్దశితోఁ గూడినపూర్ణిమ యనుమతి యనంబడు. నిశాకరుండు షోడశకళాపరిపూర్ణుం డై యుండు తిథి రాక యని చెప్పఁబడు. సాయాహ్నంబున ద్విలవం బగునయ్యది యనుమతి పూర్ణిమాది యనంబడు. పూర్ణిమయం దపరాహ్ణంబున ద్విలవంబులు గలకాలంబు ముఖ్యకాలం బనంబడు. కృష్ణపక్షంబునఁ బ్రతిపత్తిథి యపరాహ్ణంబు దాఁటి

సాయాహ్నంబున వ్యాపించిన నాకాలంబు పౌర్ణమాసప్రయుక్తసకలకార్యంబులకు ముఖ్యకాలంబు. చంద్రసూర్యులు షడ్రాశిమాత్రాంతరంబున సమసూత్రంబున వెలుంగుచుఁ బరస్పరనిరీక్షణంబు గలవా రగుదు రాకాలంబు పూర్ణిమాంతకాలం బని యెఱుంగఁదగు. రవిచంద్రులు సమాంతరంబున నుండుట వ్యతీపాతం బనంబడు. అదియు షట్క్రియార్హకాలంబనియు నెఱుంగవలయు. నద్యస్నానయాగంబు పౌర్ణమాస్యయందె చేయఁదగినది. సంపూర్ణకళాశాలి యగు నిశాకరుండు రాకారాత్రియందుఁ జక్కఁగఁ బ్రకాశించు. మఱియును. 207

తే. వితరు లమరులతోఁ గూడఁ ♦ బ్రియముమీఱ
ననుమతింతురు గావున ♦ ననుమతి యను
పేరు పున్నమ కలరారె ♦ నీరజారి
రంజనముగా నెసంగుట ♦ గాక యయ్యె. 208

చ. విరహితరశ్మి యై శశి వి♦భీషణమూర్తిని సూర్యుఁ బొందు సం
బరమున నెప్పు డాతిథియె ♦ భాసిలుచుండు నమాస యంచు శీ
తరుచియు సూర్యుఁ జూచుటకుఁ ♦ దా నరుదెంచును గాన దర్శనాఁ
బరఁగును పేరు లివ్వి కవి♦వల్లభసూక్తుల నివ్వటిల్లెడున్. 209

వ. ద్విలవకాలం బమావాస్యయందును బర్వకాలం బగు. మఱియుఁ గుహూమాత్రం బగుద్వ్యక్షరకాలంబును బర్వకాలం బనంబడుం గావునఁ బర్వకాలంబులు మూఁడుగఁ జెలంగు. నష్టచంద్రకళ యగునమవస మధ్యాహ్నకాలంబునుండి ప్రవర్తిల్లినఁ జంద్రుండు సూర్యతోడం గూడి చని సాముద్రస్నాతుం డై సూర్యు నెడఁబాసి చను. శుక్లప్రతిపత్తిథియందుఁ జంద్రుండు సూర్యమండలంబును దాఁటి చను నాకాలం బౌహుతికం బశస్తం బని పెద్దలు చెప్పుదురు. చంద్రకళావృద్ధిహ్రాసంబులవలనఁ దిథినామంబులు గలుగు. ద్విలవోనాహోరాత్రంబు సూర్యుని జంద్రుం డెడఁబాయక యుండి క్రమక్రమంబునఁ జని మరల సూర్యునిం జేరుచుండు. కుహూయనుస్వనంబునఁ గోకిల కూయుం గావున నమావాస్య కుహూసంజ్ఞ గలది యయ్యె. క్షీణశేషుం డై నిశాకరుండు వెలయుఁ గావున సినీవాలి యనునామంబుగూడ నమవసకుం గలదు. అనుమతీరాకాసినీవాలులకు ముఖ్యకాలంబు ద్విలవేమాత్రంబు. కుహూనామంబు గలయమవసకుఁ గాలంబు కుహూమాత్రంబు. అమవసయందుఁ జంద్రుండు సూర్యునితోఁ గలిసియుండి యాతని విడిచి శుక్లపక్షంబునఁ గ్రమంబునఁ బ్రకాశించుచుండు. 210

క. ఇవ్విధి సితపక్షంబునఁ, బువ్వులతునిమేనమామ ♦ పూర్ణతనుం డై
నివ్వటిలుఁ బర్వసంధుల, నెవ్వరుఁ దనసాటి రాక ♦ యే యుండంగన్. 211

ఉ. పున్నమయందు శీతరుచి♦పూషుని దివ్యమరీచిపాత్రనో
త్పన్నరుచిప్రభావుఁ డయి ♦ భవ్యతనుం డయి పూర్ణుఁ డౌటచే
మన్ననఁ గాంచె నాతిథియు ♦ మానుగఁ బూర్ణిమ యంచు భూమిపై
నెన్నఁగ నయ్యె నీ డయిన ♦ దేదియు దానికి లేదు చూడఁగన్. 212

ఆ. పంచదశమరీచు ♦ లెంచఁగ దివసక్ర, మమున నగును బూర్ణి♦మవఱ కవ్వి
యొక్కకళనుగూడి ♦ యుండుటఁ జంద్రున, కవి పదాఱుకళ ల♦టంచుఁ దనరు. 213

చ. సరసిజవైరి కెట్లు రుచి♦సంతతి క్షీణతనొందు నవ్విధం
బరసి యెఱింగినంత తెలి♦యఁగ వచియించితి నివ్విధంబునన్
సురపితృవర్గముల్ విధుని ♦ శుభ్రమరీచుల వృద్ధినొందుటన్
ధరణిని సోమపాఖ్యలను ♦ దాల్చి వెలుంగుచు నుందు రెంతయున్. 214

ఆ. ఋతువు లార్తవములు ♦ వృద్ధికి హేతువు, లౌట గారవింతు ♦ రమరవరులు
పితరులును దలంత్రు ♦ ప్రియముగ వానిని, నింకఁ బితృగణంబు ♦ నెఱుకపఱుతు.

సీ. సంప్రీతితోడ మా♦నవశ్రాద్ధభోక్త లౌ పితరు లెవ్వరో వారి♦విధము, వారి
గతియు శ్రాద్ధంబుల ♦ గలియుదురో వార లెట్లవ్విధంబుల ♦ నెఱుఁగవలయుఁ
గాదె యెఱింగినఁ ♦ గదప్రమోదము నొందుస్వాంతము మఱిభక్తి ♦ నరణిఁ గాంచు
శ్రద్ధవహించు సం♦శ్రవణంబునం బుణ్య ధనరాశిఁ గన్నచం♦ద మగుచుండు

తే. నవధరింపుఁడు మృతు లగు ♦ నట్టివారి, గతియు మరలుటయును దవ♦కలనవలన
నైనఁ దెలియంగ రాదిఁ కే ♦ మనఁగవచ్చు,మాంసచక్షుర్మనుష్యుల♦మాటలిచట.

వ. అను దేవపితరులు లౌకికు లనఁబడుదురు. సౌమ్యకావ్యులు నయజ్వలు నయోనిజులును నగు దేవపితరులందఱును దేవత లనంబడుచుందురు. వారికంటె వే ఱగుమనుష్యపితరులు లౌకికు లనఁబడుదు రని మున్ను చెప్పంబడియె. పితృపితామహప్రపితామహు లెవ్వరు సోమంబు చేయుదురో వారు సోమవంతు లని పరిగణింపఁబడుదురు. ఎవరు హావిర్యజ్ఞంబున యజ్వలగుదు రట్టివారు బర్హిషదు లనందగుదురు. మఱియు వారిలో నయాజ్యయాజు లగువార లగ్నిష్వాత్తు లని చెప్పఁదగుదురు. వీ రందఱు ధర్మసాధర్మ్యంబువలన సాయుజ్యగు లని ద్విజులచేఁ బరిగణింపఁబడుదురు. మఱియు నవ్వ రాశ్రమధర్మంబులను సోపానంబు లందుదురో, యెవ్వరు దేహపాతపర్యంతము తపో, బ్రహ్మచర్య, యజ్ఞ, ప్రజా, శ్రాద్ధ, విద్యా, ప్రదానంబు లనుసీస ప్తవిధకర్మములయం దత్యంతశ్రద్ధాయుక్తులై విడువనితలంపుల

నానక్తు లగుదు రట్టివారెల్ల సోమయాజినము లగుసూక్ష్మదేహంబులతో దేవపి
తరులం గూడి స్వర్గలోకంబునం బ్రమోదించుచుందురు. మఱియు వారు పితృదే
వతలం బోలి యుపాస్యు లగుదురు. అట్టి మహాత్ములకొఱకుఁ దత్కులీనులచేతను
బంధువులచేతను దత్తంబు లగుతర్పణోదకంబులు మానసశ్రాద్ధభోక్త లగుసోమ
లౌకికు లగుపితరులను దృప్తి నొందింపఁ జాలి యుండు. 217

క. ఆమాన్యులె నరపితరులు, నా మానశ్రాద్ధభుజులు ♦ నాకగతులు నై
యేమహితులు వర్తిల్లుదు, రో మానికులావతంస! యూఢిఁ గని రోగిన్. 218

సీ. మున్నుచెప్పిన పితృ ♦ ముఖ్యులు గాక తద్భిన్ను లై దుష్కర్మ♦విధులఁ దగిలి
యాశ్రమాచరణీయ ♦. మైనధర్మకదంబమును వీడి భ్రష్టు లై ♦ ఘనతరస్వ
ధావవర్జితులు నై ♦ బహుపుణ్యదస్వధాస్వాహావివర్జితు ♦ లై హార్దిక
భక్తివిహీను లై ♦ పరఁగుచు దుర్బుద్ధు లై ప్రేతభూతులు ♦ నగుచు భిన్న
తే. గాత్రు లై దుఃఖతాత్ములై ♦గాఢపాప, ఫల మనుభవింప యాతనా♦పదము నొందఁ
జాలిదీర్ఘాయువులు నయ్యుఁ♦జాలకృష్ణ,తనువులై శ్మశ్రువులఁగూడి ♦ వసటఁగుంది.

సీ. వస్త్రవిహీను లై ♦ వసుధలో క్షుత్పిపాసాపరీతాత్ము లై ♦ సరిదుదార
తరతటాకంబులు ♦ సరసులు లో నగువానియందలిదివ్య ♦ వారిఁ గ్రోలు
తలఁపునఁ బాఱుచుఁ ♦ దత్తఱపడుచును బరులయన్నముఁ దినఁ ♦ బరుగు లిడుచు
నన్నిబాధలనొంది ♦ యంతము గని యమపురమున బహువిధ ♦ నరకతతులఁ
తే. బడి మహాతాపములఁ బొంది ♦ పరితపించి
మరలఁ బుట్టుచుఁ జచ్చుచు ♦ నరకములని
పాపఫలములఁ బొందుచు ♦ నీవగిదిఁగ
నుందు రానరకంబుల ♦ నొగి వచింతు. 220

వ. శాల్మలంబు, వైతరిణియుఁ, గుంభీపాకంబుఁ, గరంభవాలుకంబు, నసిపత్త్రవనం
బు, శిలాసంపేషణంబు లోనగుపెక్కునామంబుల నసంఖ్యాకంబు లై యా
యాయిపాపంబు లనుభవింప నేర్పఱుపఁబడియుండు. మున్ను నేఁ జెప్పిన
పాపాత్ములా నరకంబులం బడి పొరలి యనశను లై తా మొనరించినపాపంబులఁ
దలంచుకొని భీతి నొందుచుఁ జేయునది లేమి దుఃఖంచుచు నుందు రట్లు లోకాం
తరగతు లగువారలకుఁ దద్గోత్రజులు నామగోత్రంబు లుచ్చరించి భూతలంబున
దర్భలు పఱచి యపసవ్యంబున నిడిన పిండత్రయంబు వారలం జెంది తృప్తిపఱు
చు మఱియును. 221

చ. నరకపదంబులం బడక ♦ నైజమహోఘఫలానురూపమై
పరఁగెడు నీచయోనిఁ బడి ♦ పాపవిముక్తినిఁ గాంచలేక యా
తురు లయి చావుపుట్టువులఁ ♦ దూర్ణముగాఁ గనుచుందు రవ్విధం
బరసినఁ జంచలించుఁగద ♦ స్వాంతము దెవ్వరికైన నెంతయున్. 222

తే. వారిజననంబు లీరెల్లఁ ♦ బలుకువాఁడఁ, బంచవిధజన్మములు లభియించు వారి
కవియె నీచాతినీచము ♦ లనఁగఁబడును, నంతకంటెను నీచంబు ♦ లవని లేవు.

వ. పశ్వాదికంబు, స్థావరాత్మకంబు, తిర్యగ్యోనిజననం, బయోనిసంభవంబు, నానా
రూపజననం బనుపంచవిధోత్పత్తి నొందుదురు. అట్టివారి కెయ్యది యాహారం
బగు నప్పదార్థంబుల వారికి శ్రాద్ధం బొనరించుట శ్రేయంబు. 224

సీ. మంచికాలంబున ♦ మహనీయుఁ డేతేర విధివంతముగ భక్తి ♦ విమలమతిని
దానంబు చేసిన ♦ దానిఫలంబున మఱుజన్మమందు సమ్మాడ్కి నన్న
ము లభించుచుండు గోవులు దూరమున కేఁగి కనఁబడకున్న నక్కాలమందు
వత్సంబు మందలో ♦ వసియించియున్నట్టి తల్లిని గుఱుతించి ♦ యుల్లమలరఁ

ఆ. దత్సమీపమందుఁ ♦ దా వసించెడుభంగి, శ్రాద్ధదత్తమైన ♦ పాద మాత్మ
పితరులకును జెందు ♦ వేగ మంత్రం బను, మార్గమునని పోయి ♦ స్వర్గమందు.

క. ఈరీతిని దత్తాన్నము, జేరును మంత్రంబు బలిమి ♦ సిద్ధం బిది యీ
తీరెఱిఁగి భక్తిమైఁ బితృ, హారము నర్పింపవలయు ♦ వదలక యెపుడున్. 226

తే. ప్రేతతను బొంది యున్నట్టి ♦ భూతములకు
నట్టిగతి పొంద నా శ్రాద్ధ ♦ మెట్లు చేయ
వలయు నారీతి యంతయుఁ ♦ బలికె దివ్య
దృష్టిఁ గనినకుమారుండు ♦ తేటపడఁగ. 227

క. గతము భవిష్యము నెఱిఁగిన, మతిమంతుఁడు శాస్త్రవేత్త ♦ మాన్యుఁడు గాన
బితరుల కొనరింపం దగు, వితమంతయు నెఱుకపఱిచె ♦ విధిరీతిఁ గడున్. 228

వ. బాహ్లీకు లూష్మపులు దివాకీర్త్యులు ననఁ బితృదేవతలు పరఁగుదురు. వారికి
కృష్ణపక్షం బహస్సు. శుక్లపక్షంబు సుషుప్తికై శర్వరి యగు. ఈపితృదేవత
లును, దేవపితరులును, ఋతార్తవార్ధమానంబులును బరస్పరంబు పితరు లగు
చుందురు. ఇట్లు పితృదేవతలును మనుష్యపితరులును శ్రాద్ధకర్మములయందుఁ
బ్రీతు లగుచుందురు. మునీంద్రులారా ! సోమవు లగుపితృదేవతల సముదయం
బు వివరింపఁబడియె. ఈరీతియంతయుఁ బురాణములయందును నిశ్చయింపఁబడి
యె నని సూతుండు. 229

సీ. అర్కేందుపితరుల ♦ కప్పురూరవసున కెట్లు యోగం బయ్యె ♦ నెట్టు లమృత
మతనికి సిద్ధించె ♦ నవ్విధంబును బితృతర్పణం బెట్టు లా♦తండు చేసె
నత్తెఱంగును రాక ♦ కమవసకును దగు కాలనిర్ణయమును ♦ బోల నరక
సంతతి స్థానంబు ♦ నెంతయు వివరించి యెఱిఁగించితిని సర్గ ♦ మిది సనాత
తే. నంబు దీని తెఱంగెల్ల ♦ నాకువశమె, యైన స్వర్గకదేశ మిం♦య్యది యటంచుఁ
దెలిసికొనుఁ డింతకంటెఁ గీ♦ర్తింప శక్య, మగున నాబోఁటివానికి ♦ నార్యులార.
వ. అని వెండియు సూతుండు మునీంద్రులం గాంచి. 231
క. తెలిపితి స్వాయంభువమను, వెలమిఁ బ్రజాసృష్టి చేసె ♦ నె ట్లవ్విధముల్
గలుమహర మిద్ది యే మీఁకఁ, దెలియం గోరెదరొ నాకుఁ ♦ దెల్పుఁ డటన్నన్.

—— యుగసంఖ్యాపరిమాణాదులు. ——

క. మునిపతి సూతునితో నను, మును స్వాయంభువుఁ డనంగఁ ♦ బొలుచుమనువు బ్ర
హ్మానియుక్తి లోకజాలం, బును బోఁచెను గాదె త్రిదశ♦ముఖ్యులు పొగడన్.
ఉ. ఆతనికాలమం దలరు ♦ నట్టి చతుర్యుగసృష్టితత్త్వముం
గౌతుక మయ్యెడుఁ వినఁగఁ ♦ గారుణికోత్తమ యవ్విధంబు మ
చ్చేతము తృప్తి నొందు నటు ♦ చెప్పుము నా విని సంతసంబునన్
సూతుఁడు మౌని కిట్లనియె ♦ సూనృతవాగ్విభవంబు పొంగఁగన్. 234
తే. కడఁగి పృథ్వీముఖప్రసం♦గవశమున వ
చించితిని గాదె యాయుగ♦సంచయంబు
దానిపరిమాణమును జరి♦త్రమును దెల్పు
వాఁడ వివరించి తెలియుము ♦ వానివిధుల. 235
సీ. యుగముతద్భేదంబు ♦ యుగధర్మములు యుగసంధ్యంశములు మఱి♦సంఖ్యచేత
యుగపరిమాణంబు ♦ యుగములసంధాన మనునాఱువిధముల ♦ నలరుచుండు
యుగచరిత్రము ; దాని ♦ నొగి నెఱింగించెద నది లౌకికప్రమా♦ణానుసార
మగు మర్త్యహాయన♦ములయుగమానంబు లెక్కింపఁబడుచుండు♦నొక్కయత్త
ఆ. రమ్ము లఘు వనంగ ♦ నిమ్మహి విఖ్యాతిఁ
గాంచె నది నిమేష♦కాలతుల్య
మానిమేషకంబు ♦ లైదును బదియును
నైనఁ గాష్ఠ యనఁగ ♦ నయ్యె సంజ్ఞ. 236
క. కళయందు రవ్వి ముప్పది, యలరిన నాకళలు ముప్ప♦దైన ముహూర్తం
బిల నవ్వి ముప్ప దైనన్, జెలఁగును రాత్ర్యహము లనెడు ♦ చిహ్నంబులుగన్.

క. ఖరకరుఁడు రేయి పవ లను, పరిభాగం బొప్పఁజేసి ♦ పవలం గర్మా
చరణంబు రాత్రి నిద్రయు, నరయఁగ విహితమ్ము లనుచు ♦ నాజ్ఞ యొసంగెన్.

మ. నరమానంబున మాస మొక్కటియె యై♦నం బిత్రహోరాత్ర మా
వరిగా నందును శుక్లపక్షము నిశా♦సంజ్ఞ దనర్చున్ సితే
తరపక్షంబు దివాహ్వయంబు నరసం♦తానమ్ము లెట్లట్ల కా
ర్యరతిం బొల్చునొ వారికట్లు యగు ని♦ద్రాహారముల్ చాలఁగన్. 239

సీ. ముప్పదహోరాత్ర♦ములు మాస మనఁబడు నవ్వి ముప్పదియైన ♦ నగుఁ బితరుల
కొక్కమాసము ; మను♦ష్యులకు మున్నూటయిరువది మాసములయిన ♦ వత్సరంబు
పితరుల కగు ; మఱి ♦ శతవర్షములు మనుష్యులకైన నవి పిత♦రులకు వర్ష
ములు మూఁడు దశమాస♦ములు నగు నివ్విధిఁ బితృమాన మియ్యెల♦వెలయునింక

తే. దేవమానంబురీతిని ♦ దెల్పువాఁడ, మానవులవత్సరం బొకం♦డైన నద్ది
యగు నహోరాత్రమమరుల♦కందువరుసఁ,దనరు నుత్తరదక్షిణా♦యనములెపుడు.

క. మానవుల ముప్పదేఁడులు, దానవరిపుమాససంజ్ఞఁ ♦ దనరును మఱి నూ
ఱైనట్టిమానవాబ్దము, లానిర్జరమానవిధిని ♦ నగు గణియింపన్. 241

తే. మానములు మూఁడు దినములు ♦ మఱి పదియును
నవల మున్నూటయిరువది ♦ యబ్దములు న
రులకు నైన విబుధులకు ♦ నలరు వర్ష
మగుచు నీరీతి గణియింపఁ ♦ దగును సుమతి. 242

సీ. మూఁడువేలును మీఁద ♦ ముప్పదివర్షముల్ నరులకు నైన వ♦త్సరమునుమ్ము
సప్తర్షులకు సహ♦స్రములు తొమ్మిదిపైన నవతివర్షంబులు ♦ నరులకైన
ధ్రువమండలంబునఁ ♦ దోఁచు నబ్దంబుగ నరులమానంబున ♦ నరయ ముప్ప
దాఱువేలయిన య♦బ్దమ్ములు దివిజుల కగు నూఱువర్షమ్ము ♦ లట్లె మూఁడు

తే. లక్ష లఱువదివే లయి ♦ లలిఁ జెలంగు, మానుషాబ్దంబు లైన న♦మరులకగును
వేయిసంవత్సరమ్ము లీ♦విధినెఱుంగ, వలయు నని పల్కి రుత్త♦మపండితు లిల. 243

క. ఈతీరున మునిసంతతి, గీత మ్మయి చెలఁగుమాన ♦ కీర్తియదితిసం
జాతపితృదేవమనుజుల, కాతతభేదంబుతోడ ♦ నవ్వల వినుమీ. 244

క. దైవం బగుమానంబున, నే వచియించెదను మీకు ♦ నెఱుకపడఁగ నా
వావిరి చతుర్యుగంబులు, భావింపఁగ భారతాఖ్య♦వర్షమునందున్. 245

క. వరుసఁ గృతత్రేతాద్వా, పరకలు లనుయుగములొప్పు ♦ వరుసగ ధర్మ
స్ఫురణంబు తగ్గుచుండును, ధరణిని నై యుగములందుఁ ♦ దప్పక యెపుడున్. 246

ఆ. ఆదిఁ గృతయుగంబు ♦ నవ్వలఁ ద్రేతయు, ద్వాపరంబుఁ గలియు ♦ వరుస నవల
నబ్దసంఖ్యచేత ♦ నగు నివ్వి క్రమముగ, హ్రాసములుగ; సంఖ్య ♦ ననువదింతు. 247
క. కృతయుగము నాల్గువేలగు, శతములు నా ల్గగును దాని ♦ సంధ్యబ్దముల
న్నె తగును సంధ్యంశాబ్దము, లితరయుగములందు నిట్టు♦లే యగుఁ జుమ్మీ. 248
క. యుగదశమాంశము తత్సంధిగఁ గీర్తింపంగఁ బడును ♦ నియతంబుగ సం
ధిగతాబ్దోపమపరిమిత, మగుసంధ్యంశక మటంచు ♦ నాడిరి మౌనుల్. 249
వ. త్రేతాయుగంబు మూఁడువేలవత్సరంబులు. సంధ్యయు సంధ్యంశము నొక్కొక్కటి మున్నూఱువర్షంబులు. ద్వాపరంబు రెండువేలవర్షంబులు. తత్సంధ్యయు సంధ్యంశము నన్నూఱువత్సరంబులు. కలియుగంబు వేయిహాయనంబులు. తత్సంధిసంధ్యంశములు గలిసి ద్విశతాబ్దంబులు. చతుర్యుగప్రమాణంబు ద్వాదశసహస్రసంవత్సరంబులు. ఈయుగప్రమాణంబు దేవమానంబునఁ దెల్పఁబడియె. మనుష్యమానంబునఁ బై సంఖ్యలను మున్నూటఱువదింట గుణించిన యుగప్రమాణంబు సిద్ధించుఁ దత్ప్రకారంబుగఁ గృతయుగంబు పదునాల్గులక్షలు నలువదివేలసంవత్సరంబులు. త్రేతాయుగంబు పదిలక్షలు నెనుబదివేలహాయనంబులు. ద్వాపరయుగం బేడులక్షలు నిరువదివేలవర్షంబులు. కలియుగంబు మూఁడులక్షలు నఱువదివేలయబ్దంబులు. వీనియందు సంధిసంధ్యంశములు గలిసిన యుగప్రమాణంబు సిద్ధించు. మఱియును. 250
సీ. సంధివత్సరములు ♦ సంధ్యంశవర్షముల్ గలియఁగ యుండ యు♦గములు నాల్గు
మనుజమానంబునఁ ♦ జను ముప్పదాఱులక్షలు హాయనంబులు ♦ సంధియుగముఁ
గలిసి లెక్కింప యు♦గప్రమాణము నలువదిమూఁడులక్ష లా ♦ పై నిరువది
వేలహాయనములు ♦ వెలయు నీయుగచతుష్టయము మహాయుగ ♦ సంజ్ఞఁ దనరు
తే. నవ్వి డెబ్బదియొక్కటి ♦ యైన నయ్యె, నొక్క మన్వంతరం బది ♦ యొప్పు మనుజ
మితిని ముప్పదికోటు లా♦మీఁద సప్త, షష్టినియుతంబులునుసహ♦స్రము లిరువది.
క. ఇది మన్వంతరపరిమితి, యిది కీర్తింపంగఁ బడియె ♦ నెల్లమునులచే
మది నెఱుఁగఁ దగిన దియ్యది, ముదమొనఁగూడంగఁ జేయుఁ♦బూజ్యతనొనఁగున్.
క. యుగమానంబులు సంధ్యలు, యుగసంధ్యంశకము లెల్ల ♦ నొగి మనుకాలం
బు గణింపఁబడియె మీకు న, ఱిఁగినది యంతయును నే మ♦ఱియు వచియింతున్.
ఆ. కడచెఁ గృతయుగం బి♦పుడు త్రేత జరగుచు, నున్నదింక నిందు ♦ నన్నుతింపఁ
దగినశేషకాల♦ము గణించి ద్వాపర, కలియుగములఁ గూడఁ ♦ దెలుపువాఁడ.

క. ఒకకథ నుడువుచు నందు మ, ఱొకగాథ వచింప సాధ్య♦మో కాదో యీ
తె కనుంగొనంగ వలఁతులు, సకలము నొకసారి చెప్ప ♦ సాధ్యము గామిన్. 255

క. మును మునులవంశసంకీ, ర్తన చేయుచు నందుఁ గాల ♦ ధర్మమ్ముల నే
వినిపించినాఁడ నయ్యది, యనుమానము దీర్పఁ జాల ♦ దల్పం బౌటన్. 256

క. వినుఁడీ త్రేతాయుగముఖ, మున నలరెడుమనువు సప్త ♦ మునులను, శ్రౌతం
బును స్మార్తము నగుధర్మము, వనజజుఁ డెఱిఁగించినట్లు ♦ వర్ణింతు నిఁకన్. 257

సీ. పరఁగ దారాగ్నిసం♦బంధము ఋగ్యజుస్సామసంహితమును ♦ శ్రౌతధర్మ
మనిరి సప్తర్షులు ; ♦ మనువు పరంపరాగతము నాచారల♦క్షణము మఱియు
వర్ణాశ్రమాచార ♦ బంధుర మీధర్మ మే స్మార్త మని తమి ♦ నెఱుఁగఁజేసె
సత్యంబు మఱి బ్రహ్మ♦చర్యంబు శ్రుతముఁ దపస్సు నీ మొద లగు♦వరమనియతు

తే. లెల్లమునులకు మనువున ♦ కెఱుక పడియె
నార త్రేతాముఖంబున ♦ యం దబుద్ధి
పూర్వకంబులు సక్రియా ♦ పూర్వకములు
గాఁగ మంత్రంబు లొకకొన్ని ♦ నైగమములు. 258

తే. తారకాదినిదర్శన ♦ తతులచేత, మంత్రగణ మద్ది స్ఫురియించె ♦ మనుఋషులకుఁ
గృతయుగంబున దేవతా♦వితతి కెల్ల, సిద్ధులు తమంతదోఁచె సం♦శ్రేయ మొసఁగ.

క. ఆమంత్రములు నశించిన, వే మరల నభీష్ట మొసఁగఁ ♦ బృథుతరశక్తి శ్రీ
ద్ధామము లగు మంత్రావళు, లామాడ్కి జనించి వారి♦యభిమత మొసఁగెన్.

శా. అమ్మంత్రంబులె త్రేతయందు సకలే ♦ శాజ్ఞానుసారంబుగా
సమ్మోదంబున ఋగ్యజుస్సు లనియున్ ♦ సామాదు లంచున్ మనో
జ్ఞ మ్మౌపద్ధతిఁ దోఁపఁగా మనువు హృ♦త్సంతుష్టిచే నేడ్వు రా
సమ్మానుల్ సుసహాయ లౌటఁ దెలిపెన్ ♦ హార్యోందుధర్మావళిన్. 261

మ. అది స్మార్తం బని యెన్నఁగాఁబడును త్రే♦తాద్విన్ శ్రుతుల్ సంహితా
ఖ్యఁ దగం గేవలధర్మసేతువులు నాఁ ; ♦ గాలంబె యాయువ్యమున్
గుదియింపంగను ద్వాపరంబునఁ బ్రజా ♦ కూటంబు లుండంగ స
య్యదసన్ మానివరుల్ పఠించి రొగి స ♦ య్యామ్నాయసంఘంబులన్. 262

సీ. ఆద్యంతములు లేక ♦ యబ్జజుచే మున్ను సృజియింపఁబడి ధర్మ ♦ సింధువు లయి
సవ్రతంబులు సంగ ♦ సంయుతంబులు సమా నార్థంబులును నయి ♦ యఖిలవేద
వాదంబు లలరుచు ♦ బహువిధంబుల యుగ ధర్మంబులను గాల♦తత్త్వ మెఱిఁగి
వెలయించుచుందును ♦ వేయువిధంబుల ఉత్త్రియా లారంభ ♦ సత్తంతు

తే. వులు హవిర్యజ్ఞరతులు వై ♦ శ్యులు వృషలులు, సతతపరిచారయజ్ఞులు; ♦ జనపదవరు
లవనిదేవత లిట్లుంగి ♦ నలరుచుండ్రు, ప్రముదితాత్ముల నెప్పుడు ♦ వసుధయందు.

మ. ధరణీదేవముఖుల్ స్వధర్మనిరతుల్ ♦ తత్త్వజ్ఞులుఁ సత్క్రియా
నిరతుల్ పుత్త్రసమన్వితుల్ సుఖయుతుల్ ♦ నీరోగులుఁ గాలవి
ద్వరులై పొల్తురు; విప్రులఁ నృపవరుల్ ♦ వారిఁ విశుల్ వారలఁ
జరణోద్భూతులు నాశ్రయింతు రలరుఁ ♦ జాతీయధర్మావళుల్. 264

శా. త్రేతాఖ్యం బగునయ్యుగంబునఁ బ్రవృ ♦ త్తిన్పూర్తియుఁ సాంద్రవి
ఖ్యాతానూనకులాశ్రమోచితవిధుల్ ♦ గాంతంబులై వేదసం
ఘాతప్రోక్తములై మునీంద్రమనుయు ♦ క్తప్రజ్ఞఁ జెన్నార ని
ర్ణీతంబుల్ శుభదానదక్షములునై ♦ నిత్యంబులై వర్ధిలున్. 265

ఉ. బూటక మింత లేక క్రుధఁ ♦ బూనక ధర్మము దప్పిపోక యే
మాట వచింతు రప్పలుకు ♦ మానక చేయుదు రెంతొతృప్తితో
డ్పాటుగ వారిచిత్తములు ♦ భవ్యములై విమలంబులై తగుఁ
దేటగ సుందరూపములు ♦ దీనత నొంద రొకింతయేనియున్. 266

తే. శాంతిశౌర్యంబు లొనఁగూడఁ ♦ గర్మములను
జేయు టది వ్యర్థ మగును త్రే ♦ తాయుగమునఁ
గోరినంతని యొనఁగూడుఁ ♦ గోర్కులెల్ల
సత్య మాధారమై యుండు ♦ జనుల కపుడు. 267

తే. ఆయురారోగ్య ధర్మశీ ♦ లాతిబలము
లమలబుద్ధియు సాధార ♦ ణ మయియుండు
బ్రహ్మ, వర్ణాశ్రమాచార ♦ పద్ధతులను
నిర్ణయించెను త్రేతను ♦ నియతికొఱకు. 268

క. ఈరీతిఁ గొంతకాలము, ధారణిఁ జరగంగ మనుజ ♦ తతు లొండొండఁ
భూరితరమోహమున ధ, ర్మారంభము చేయ మాని ♦ యతిలోభమునన్. 269

క. ధర్మముల లక్ష్యపెట్టక, నిర్మలబుద్ధులను వీడి ♦ నిత్యము హింసా
కర్మము లొనరించుటకై, కర్మి మనూక్తులను మాని ♦ స్వేచ్ఛఁ జరింపన్. 270

ఉ. తా నొనరించినట్టిగురు ♦ ధర్మనిబంధనవార మెల్ల న
మ్మానవు లాచరింప కవ ♦ మానము సేయుట నెంచి పూన్కిమై
ధ్యానసమాధియుండి మను ♦ వాత్మమహాద్భుతశక్తివర్మిచే
మానవనాయకోత్తముల ♦ మాన్యులఁ బుట్టఁగఁ జేసె నిర్వరన్. 271

సీ. శతరూప యనఁబొల్పు ♦ సాధ్వియందుఁ బ్రియవ్రతోత్తానపాదాఖ్య ♦ బొల్పుఁబుట్టి
రాజులలో నెల్లఁ ♦ బ్రథము లై వెలసిరి యప్పటినుండియే ♦ యవనివిభులు
సృజియింపఁబడుట, యా♦క్షితినాయకులు దండధారు లై ధర్మసం♦తతిని గాచి
నిపుణత వెలసిరి ♦ నృపతతిరంజనంబున రాజు లనుపేర ♦ భూమిపతులు
తే. పిలువఁబడి రిట్లు వారలె ♦ పృథివిఁగలుగు, పాపములఁదోలుచుండిరి ♦ ప్రజలుచేయు
చున్న ప్రచ్ఛన్నపాపంబు ♦ లొగి నశింపఁ, జేయఁజాలక పోయి రా♦క్షితిపవరులు.
చ. కనుఁగొనరానిపాపములఁ ♦ గాంచి మనుష్యుల కెల్ల నర్హదం
డనము విధించుచుండుఁ బితృ♦నాయకుఁ డా యముఁ డొక్కఁడే సుమీ
మనుజు లొనర్చుపాపముల ♦ మాన్పఁగఁ జాలుదురే మనుష్యు లో
మునివర! యవ్వలన్ వినుము ♦ మోదము నింపు చరిత్ర మెంతయున్. 273
ఆ. ఆయుగంబునందు ♦ నఖిలవర్ణవిభాగ, మతిశయిల్లె మంత్ర♦వితతి బ్రహ్మ
తనయు లొంచు వెలయు ♦ మునులచే యజ్ఞముల్, సేయఁబడియె దాన♦సిద్ధులొదవె.
క. చతురాస్యుండును నిర్జర, పతియును లోనైనవారు ♦ స్వాయంభువుఁ డీ
క్షితిఁ బాలించెడుతఱిఁ దమి, క్రతువృద్ధిని బొందునట్లు ♦ గాఁ జేసి రొగిన్. 275
క. జపమును సత్యము దానముఁ, దపమును త్రేతాయుగైక♦ధర్మము లయ్యెన్
నెప మిడక చేయుదురు వా, రెపుడును శ్రద్ధాత్తభక్తు ♦ లెసఁగుచు నుండన్.
ఉ. ఈయుగధర్మసంఘముల ♦ నే రొనరించుచు నన్యధర్మముల్
పాయక వీటిఁబుచ్చుచును ♦ బ్రాహ్మణభక్తియు, దేవపూజ, హిం
సాయుతమైన ధర్మములఁ ♦ జయ్యనవీడుట యివ్వి ముఖ్యముల్
గా యని యాచరించుచును ♦ గాలముఁ ద్రోయుచు నుండి రా నరుల్. 277
సీ. శూరు లాయుష్మంతు ♦ లారబ్ధనిజకర్మ లతిబలు లత్యున్న♦తాఖిలన్వ
లఖిలశాస్త్రజ్ఞులు ♦ నంభోజపత్త్రాక్షు లురుతరోరువులు వ♦రోపకృతులు
మదదంతిగమనులు ♦ మహనీయమూర్తులు సత్త్వాతిశయు లురు♦చాపధరులు
పంచాననాంతకు ♦ లంచితబ్రహ్మవాదులు చక్రవర్తులు ♦ ధూతపాపు
తే. లెల్ల సుగుణాశ్రయులు నయి ♦ యిద్ధచరితు
లగుచు వర్తింతు రా క్షత్త్రి♦యాన్వవాయు
లఖిలజనపాపములఁ దోలి ♦ యంచితపథ
మందు నరులను ద్రిప్పుచు ♦ నాదరమున. 278
వ. ఆచక్రవర్తులు న్యగ్రోధపరిమండలు లై యుందురు బాహువులు న్యగ్రోధంబు లని
చెప్పంబడు. మఱియు బారయు న్యగ్రోధంబు నాఁ బరఁగు. ఊర్ధ్వదేహంబు నమ

ముగ బార యుండవలయును. ఊర్ధ్వాధశ్శరీరభాగములు తుల్యంబు లగునేని
న్యగ్రోధమండలం బనఁబడు మఱియును. 279

క. అరదము, రత్నము, సతి, కుంజరమును, దురగంబు, నిధియుఁ ♦ జక్రంబును నా
బరఁగెడు నివి యేడును భూ, వరపతులకు రత్నములుగ ♦ భాసిలుచుండున్. 280

సీ. చక్రంబు మణియును ♦ స్యందనంబును ఖడ్గచర్మరత్నములు ధ్వ♦జంబు నిధియు
నను నివియేడును ♦ నగుఁ బ్రాణహీనముల్ మఱి పురోహితుఁడును♦మానినియును
హస్తియు రథకృత్తు ♦ లశ్వసేనానులు మంత్రియుఁ బ్రాణులు ♦ మానధనుల
కిట్టి రత్నములు చె ♦ న్నొనఁగు సిద్ధము లయి చక్రవర్తుల కివి ♦ సర్వకాల
ఆ. ముండఁదగును మఱియుఁ ♦ బుండరీకాక్షాంశ
సంజనితులె యెల్ల ♦ చక్రవర్తు
లాగతం బతీత ♦ కైనమన్వంతర
సమితిఁ గలుగఁజాలు ♦ జంతువితతి. 281

వ. పూర్వోక్తరత్నాదిభద్రచిహ్నములు చక్రవర్తులకుఁ ద్రేతాయుగంబునఁ గలిగి
యుండు. మఱియు సత్యద్భుతంబు లగుబలధర్మసుఖధనంబు లన్యోన్యావిరోధం
బునఁ జక్రవర్తులం బొందుచుండు. త్రివర్గంబులును, యశోవిజయంబులు నవ్వారికి
సులభంబులై యుండు. 282

తే. మఱియు నణిమాదికైశ్వర్య ♦ మహిమచేత
శ్రుతతపస్సులఁ బ్రభుశక్తి ♦ సొరిది మునుల
ధిక్కరింతురు క్షితిపతుల్ ♦ దేవదనుజ
మనుజులను నల్లి బలతపో♦మహిమవలన. 283

క. వార లమానుషలక్షణ, వారమ్మునఁ బుట్టి దేహ♦వైభవము దగం
గా రహిమించిరి తద్విధ, మేరికి వినఁ జిత్ర మగుచు ♦ నెసఁగుచు నుండున్. 284

ఉ. సుందరకేశముల్ మిగుల ♦ శోభిలు స్నిగ్ధము లై లలాట మా
నందద మా మహోచ్ఛ్రతను ♦ నాల్క విశుద్ధతఁ జెన్నుమీఱు మె
చ్చం దగు నోష్ఠనేత్రములు ♦ చారుతరాకృతిఁ దామ్రకాంతితో
నందము నింపు రోమతతు ♦ లాధరణీశుల కూర్ధ్వరూపతన్. 285

క. శ్రీవత్సాంకము రాజిల్లు, భూవిభులకుఁ దామ్రహస్త♦ములుఁ గృశకటియున్
భావజతను వాజానువు, లై పఱలెడుబాహువులును ♦ హార్వొందుఁ గడున్. 286

తే. మృగపతిస్కంధములఁ జాల ♦ మిగిలి మత్త
గజగతుల మీఱి భుజశీర్ష♦కములఁ గ్రాలి

మఱియు న్యగ్రోధపరిణాహ ♦ మాన్యు లగుచు
వెలసి రాచక్రవర్తులు ♦ లలితరీతి. 287

వ. మఱియును. 288

చ. చరణతలంబులందు ఝష♦చక్రసమాహ్వయచిహ్నరాజముల్
కరముల శంఖపద్మములుఁ ♦ గ్రాల శరాష్టసహస్రసంఖ్యచేఁ
బరఁగి రవృద్ధత౯ జగతి♦బాహుజు లంబరపర్వతంబులన్
శరధిరసాతలంబుల న♦సంగగతుల్ మెఱయంగఁ బెంపుతోన్. 289

క. దానంబుఁ దపము యజ్ఞము, సూనృత మాత్రేతయందు ♦ శోభిలు ధర్మ
స్థానతవర్ణాశ్రమభా, గానూనవిధిప్రయుక్తి ♦ నయ్యయ్యగతులన్. 290

తే. ప్రజలమర్యాద స్థాపింపఁ ♦ బరఁగు దండ
నీతి ప్రజ లెల్ల హృష్టాత్ము ♦ లై తనూజ
పౌత్త్రియుతు లై యరోగు లై ♦ పావను లయి
పూర్ణకాము లై పొల్చిరి ♦ పుడమి నపుడు. 291

తే. వేద మొక్కటియే చతు♦ష్పాద మగుచుఁ
ద్రేతయందుఁ బ్రవర్తిల్లు ♦ నాతఱి జను
లెల్లఁ ద్రిసహస్రవర్షాయు ♦ వుల్లసిల్లఁ
బొల్చి క్రమముగఁ బోదురు ♦ పూజ్యగతికి. 292

క. ఇది త్రేతాయుగధర్మం, బది తత్సంధిని జెలంగు ♦ నేకాంఘ్రిక మై
పదిలముగ నంతమాత్రమె, పొదలును సంధ్యాంశకాల♦మున మునినాథా. 293

యజ్ఞప్రవృత్తి.

చ. అన విని శాంశపాయని మ♦హామతి సూతుని గాంచి త్రేతయం
దున మఖ మెట్లు వర్తిలె వి♦ధూతమహాఘము నయ్యెనే సవం
బనఘ! కృపానిధీ! తెలియ♦నట్లుగఁ జెప్పుము సంధికాలయు
క్తిని గృత మేఁగ నావయిని ♦ దేఁకువఁ గాల మఖండరీతిఁగన్. 294

తే. వర్తిలంగను ద్రేతాఖ్యఁ ♦ బరఁగు యుగము
రాఁగ నోషధులెల్ల భూ♦భాగమందు
నంకురింపఁగ వృష్టియు ♦ నవనిఁ గురియ
వేదహితవార్త వ్యాపించి ♦ వెలయుచుండ. 295

వ. ఆవేదంబు గృహాశ్రమపరమధర్మంబుల బోధింపుచుండ నక్కాలంబున మహా
త్ములు వర్ణాశ్రమవ్యవస్థను సంఖ్యాక్రమంబునఁ జేయ స్వాయంభువుండు ప్రజలం

బాలింపుచుండ సర్వసంభారసంభృతం బై యజ్ఞం బెవ్విధి నొనరింపఁబడియెనో
యావృత్తాంతం బంతయు నెఱింగింపవే యని యడుగుటయు. 296

చ. మునిపతి శాంశపాయని ప్ర♦మోదమహాంబుధి నోలలాడఁగా
ఘనభణితిఁ బలికెం జె ముని♦శాంతుఁడు సూతుఁడు మౌనిచంద్రమా
విను మెటులయ్యెనో మఖము ♦ వేడుక ముం దెవ రాచరించిరో
విన వినఁ జిత్రమౌ నవన♦వృత్తముఁ దెల్పెద నానుపూర్విగన్. 297

సీ. సంధికాలముఁగూడి ♦ చనియెను కృతయుగం బవిరామముగఁ దే♦త్రయంకురించె
నోషధు లుదయించె ♦ నుర్వి వృష్టియుఁ గల్గె గృహము లాశ్రమములు♦విహితరీతిఁ
దనరె వేదాచార♦మును బ్రవర్తిల్లె వర్ణాశ్రమస్థాపన ♦ మవుడు నేయఁ
బడియె మహాబుద్ధు♦లౌడికముతోఁ గూడి సంహితమంత్రవి♦సరము నెల్లఁ

తే. గర్మముల కనుకూల మౌ ♦ కరణిని విడఁ
దీసి యాయయికర్మముల్ ♦ నేసి తృప్తి
నొందుచుండిరి ప్రజలెల్ల ♦ నుద్యమమున
వారిత్రోవని నడిచిరి ♦ భూరిభక్తి. 298

చ. హరిహయుఁ డత్తఱిన్ బరిక♦రావళిఁ గూడి ముదంబుమీఱ ని
ర్జరులు సహాయు లై తగఁ దు♦రంగమహామఖ మాచరింపఁగాఁ
గరము పవిత్ర మౌస్థలము ♦ గానఁబడన్ వితతప్రయోగసం
దరముగఁ జేయఁబూనఁ గ్రతు♦తంత్రముఁ గాంచెను వేడ్క పొంగఁగన్. 299

క. మునివరు లరుదెంచిరి పా, వన మతు లఖిలార్థవిదులు ♦ భవ్యకృపాసీ
రనిధులు భూతసమూహా, వనపరతం త్రాంతరంగ ♦ వారిజు లెలమిన్. 300

సీ. ఋత్విజుల్ కర్మప♦రీతాంతరంగు లై యుండంగ సామగు ♦ లురుమనోజ్ఞ
మౌస్వరంబున గాన ♦ మలరుచుఁ జేయ నధ్వర్యు లెల్లెడఁ గర్మ♦తంత్రనిరతి
బహుమేధ్యపశువులఁ ♦ బట్టి హింసింపఁగఁ బూనియుండ హవిస్సు♦ మానితాగ్ని
బాడబుల్ వేల్వంగ ♦ భవ్యమంత్రంబుల యజ్ఞభాగార్హులౌ ♦ నమరు లెల్లఁ

ఆ. బిలువఁ బడుచు నుండఁ ♦ బ్రీతిచే నింద్రియా
త్మకులు భాగభుజులు ♦ మాన్యులు నయి
కల్పముఖము నందె ♦ కలిగి యెప్పుడు నుండు
దివిజు లలరు చేఁగు♦దేర మఱియు. 301

మును లింద్రుతోఁ గలహించుట.

వ. అధ్వర్యు లాత్రంబున దేవతలం బిలుచు చుండ మహర్షులు లేచి దీనంబు లయి

యున్న పశుసంఘంబులం గాంచి తత్పరిదేవనంబు తమహృదయంబులఁ బగిలింప
శతముఖుం గాంచి యేకవాక్యంబుగ నిట్లనిరి. 302

చ. బలవదధర్మరూప మగుఁ ♦ బ్రాణివధం బదియే ప్రధాన మై
వెలసెడు నీమఖైకవిధి ♦ వృత్రరిపూ! త్రిజగత్ప్రభూ! విని
ర్మల మని దేనినుండి బహు♦రమ్యము గాఁగ గ్రహించినాఁడవో
తెలుపుము వేగ విందుము దు♦దిం గలసంశయరాశి వీడఁగన్. 303

తే. ప్రాణిహింస యధర్మ మై ♦ పరఁగునందుఁ, బలుక నేరనిపశువులఁ ♦ బట్టి చంపు
టది యధర్మకదంబంబు ♦ నందుఁ బ్రబల, మట్టిదీనిని జేసెద ♦ వకట! నీవు. 304

ఉ. ధర్మ మడంచులే పశువి♦తానముఁ జంపుట; యిద్ది యెవ్విధిఁ
ధర్మముగాఁ దగున్ వినుమ♦ధర్మమె యా నిది; హింసయెట్లు స
త్కర్మ మటంచుఁ జెప్పఁ జనుఁ ♦ గా దిది కృత్యము వేదరాశి నీ
వర్మిలిఁ జూచి యైన నిఁక ♦ నధ్వర మిట్టులు సేయ కుండుమీ. 305

తే. యజ్ఞకర్మము సేయంగ ♦ హర్ష మేని
యాగమోక్తవిధిం జేయు♦వయ్య! ధర్మ
సేతువిచ్ఛేదకం బయి ♦ చెలఁగుదీని
మాను మిఁకనైన మానుము ♦ మాను మనుచు. 306

క. కరుణాంతరంగు లా భూ,సురమౌనిప్రవరు లిట్లు ♦ శుంభదభంగ
స్వర మలరఁ బలికి మఱియును, హరిహయుఁ గని పల్కి రిట్టు ♦ లాదర మెసఁగన్.

క. అవ్యవసేతువు విధిహిత, మవ్యయఫలదంబుఁ గాదె ♦ యజ్ఞం బది నీ
వీవ్యవసాయమునం దమి, భవ్యత నొనరింపఁ బావ ♦ ఫలదంబె యగున్. 308

చ. హరిహయ! యేపదార్థముల♦యందుఁ గనంబడరాదొ హింస య
వ్వరతరబీజసంతతుల ♦ భవ్యములం ద్రిసమాబ్దకాలమున్
జరపి యనంకురంబు లయి ♦ తత్స్థలి వర్తిలువానిఁ గూర్చి య
ధ్వరమును జేయుఁ డంచు మును ♦ ధాత వచించె నయంబు మీఱఁగన్. 309

చ. అని యిటు లమ్మహామునులు ♦ యజ్ఞముఁ దద్విధిఁ జేయరామిఁ దె
ల్పిన విని తత్త్వదర్శకులు ♦ వేదవిదుల్ మును లేకవాక్యతన్
మనమున భీతియేని యను♦మానమయేని యొకింత లేక న
గ్గని పలుకంగ నేమి పని ♦ గల్గెనో యం చెవ నెంచ కంతటన్. 310

క. కలహించె వారితో నా, బలసూదనుఁ డిట్లు కలహ ♦ బహుళం బగుడున్
గలవిలపా టొందిరి మా, నులు మఱియును నింద్రుఁడును మ♦నోగర్వమునన్.

తే. స్థావరంబులలో మఱి ♦ జంగమముల, లోన యజ్ఞంబు వేనిచే ♦ నౌను జేయఁ
జెప్పుఁడీ యని యడిగినఁ ♦ జిత్త మెంతొ, తత్త్వదర్శనలోలమై ♦ తనర మునులు.

చ. శతమఖువాక్యరీతి విని ♦ సంశయ మెల్ల నడంగఁగా స్మృతి
ప్రతతి కధీశుఁడై జగతిఁ ♦ బాలన సేయుచు ఖేచరుండు నై
యతులగుణాఢ్యుఁడౌ వసువు ♦ నప్పుడు గాంచి మహామతీ! మహా
క్రతువిధి యెట్లు తెల్పు శ్రుతి♦కాండము నారసి యంచు వేఁడినన్. 313

క. మునివరులభాషితంబులు, విని వాదబలాబలముల ♦ విచికిత్సేచ్ఛ
దనగతిని విచారింపక, యనువేదస్మృతుల నరసి ♦ యప్పుడె వసుఁడున్. 314

సీ. ఏకాలమునకు నే♦యేపదార్థంబులు చిక్కు నవ్వానిచేఁ ♦ జేయవచ్చు
నస్త్రతంతువు శాస్త్ర♦సరణిని మఱి మేధ్యపశువుల బీజాళి ♦ ఫలవితతుల
నాచరింపఁగఁదగు ♦ నార్యులార! వినుండు హింసాస్వభావమై ♦ యొనఁగుఁ గ్రతువు
చిరతపోయుక్తి మైఁ ♦ జెలఁగు మహామునుల్ తారకాదికము లౌ ♦ దర్శనములు
ననువదించెను దేవ♦తావళి మంత్రముల్ తనరు హింసాలింగ♦తను నటంచుఁ

తే. దత్ప్రమాణంబు మదినమ్మి ♦ తగవచించి, నాఁడ నెయ్యదిలభియించు♦నయముమీఱ
దానఁ జేయంగఁదగు సత్త్ర♦తంతువనుచుఁ, బలికి మఱియునునిట్లను♦వసువు స్వేచ్ఛ.

క. అమ్మంత్రరాజములె మీ, నెమ్మదులు ప్రమాణము లని ♦ నిశ్చయరీతిన్
సమ్మతిఁగను నే నవ్విధి, నిమ్మఖకృత్యంబు జరపుఁ ♦ డెనఁగెడు వేడ్కన్. 316

చ. శతధృతిచోదితం బయిన ♦ సద్విధి నమ్మక యజ్ఞభంగి దు
ష్కృతమతిఁ జేయునే జడుఁడు ♦ స్వేచ్ఛ నతం డురుపాపవారిధిన్
బతనము మీఱి దాఁటి చనఁ ♦ జాలక యుండె మునుంగుఁ గాన సం
స్తుతమతులార; మీర లెటు ♦ తోఁచిన నట్టులు చేయకుండుఁడీ. 317

తే. శాస్త్రజాలంబు నరసి యా ♦ శతధృతిప్ర, చోదితం బగురీతిని ♦ మోద మలరఁ
జెప్పినాఁడను గాన నీ♦సిద్ధమార్గ, మునని నడువంగఁ జను హిత ♦ మ్మనుచు నెఱిఁగి.

క. ఏరీతిఁ దనకుఁ దోఁచిన, నారీతి వచించు మనుజుఁ ♦ డఘ మొందును మీ
రారసి యనృతోక్తుల నిఁకఁ, గూరిమిఁ బలుకంగఁ జనదు ♦ గురుమతులారా.

చ. అని పలుకంగ నమ్మునులు ♦ యజ్ఞవిధానము శాస్త్రజాల మొ
ప్పనివిధిఁ జెప్పె నీవసువు ♦ బాపురె! యే మిఁకఁ జేయవచ్చు నం
చని రిటు లిట్టులే శ్రుతులు ♦ నాగమముల్ వచియించునేని యీ
ఘనవిధి నమ్మ కుందుమె య♦ఖండఫలంబులఁ బొంద కుందుమే. 320

తే. చేయునది నేర కిరీతిఁ ♦ జెప్పి మునులు, భూరికరుణాంతరంగులై ♦ భూతహితముఁ
గోరి యేమియుఁ బలుకంగ ♦ నోరురాక, యూరకుండిరి మదిఁ గోప ♦ ముజ్జగించి.

చ. వసువు శ్రుతిస్మృతిప్రకర♦భాసురమార్గ మెఱుంగలేక స్వే
చ్ఛ సకలవేదశాస్త్రములఁ ♦ జక్కఁగఁ జూచినయట్లు వల్కఁ బా
పసమితి యూర్ధ్వలోకముల ♦ వర్తిలు నవ్వసుచక్రవర్తినిం
వెన నట నుండనీక యతి ♦ విస్మయభంగినిఁ ద్రోసెఁ గ్రిందికిన్. 322

ఉ. భూతలముం రసాతలము ♦ భూరిసుకీర్తికిఁ జక్రవర్తివి
ఖ్యాతున కంత వానమున ♦ కర్హము లయ్యెఁ గటా! ధరిత్రిలో
నేతఱి నేనిశాస్త్ర విధి ♦ నెంతయు నారయ కెవ్వఁ డాడినం
బాతకవహ్నియాజడుని ♦ వారక కాల్పక పోవనిచ్చునే. 323

ఆ. అఖిలధర్మవంశ♦యచ్ఛేదకుండును, జక్రవర్తియు నయి ♦ స్వర్గలోక
వాసి యగుచు నలరు ♦ వసు వధోగతుఁ డయ్యె, నన్నృతవచనదోష♦మధికతరము.

ఉ. కావున నే బహూజ్ఞుఁడ న♦ఖండతరప్రతిభావిశేషసం
భావితకీర్తి భూవినుత ♦ వర్తనుఁడన్ బహుధర్మవేత్త సం
చీవిధిఁ బొంగి లోకమున ♦ నెంకటివాఁడును ధర్మసంశయం
బావహిలంగ స్వేచ్ఛ చెలు♦వారఁగఁ బల్కిన దోషయుక్తుఁ డౌ. 325

తే. ధర్మ మిద్ది బహుద్వార♦తను జెలంగు, వానిగతిసూక్ష్మమును దూర♦తరమునగుచు
నలరుఁ గావున నిట్టివాఁ♦డైన నొకఁడు, చెప్పఁగా రా దశక్యమై ♦ చెలఁగుచుంట.

ఆ. దేవమునుల యనుమ♦తినిఁ గాని స్వాయంభు, వుండు విధులుపలుకు♦చుండుఁగాన
నతఁడు దక్క నన్యు ♦ లవ్విధిఁ బలుకంగఁ, జాల రెట్టి సూరి♦జనులు నైన. 327

సీ. ఇక్కారణమున న♦హింస ధర్మద్వార మని మహర్షులచేత ♦ ననువదింపఁ
బడియె మహాముని ♦ ప్రవరులు వ్రతపన్నులను దివ మొందిరి ♦ వినుము మౌని
వర! యట్టు లౌటను ♦ బరమతపోయుక్తి నలరు మహామునుల్ ♦ యజ్ఞదాన
ములఁ బ్రశంసింపరు ♦ మునుకొని యుంఛవృత్తిని సమార్జించిన ♦ దివ్యధాన్య

తే. మును ఫలంబులు రుచిమూల♦ములును శాక
ముదకపాత్రము వీనిలో ♦ నున్నయంత
కలిమి దేనిని నైనను ♦ గ్రాలు భక్తి
నిచ్చి స్వర్గాలయంబున ♦ కేఁగుచుండ్రు. 328

వ. అద్రోహం, బలోభంబుఁ, దపోభూతదయాదమంబులు, బ్రహ్మచర్యసత్యంబులు,

నను క్రోశంబు, క్షమాధృతులు, నను నీ పదివిధంబులు సనాతనధర్మంబునకు మూలహేతువు లని చెప్పంబడు. నిష్కల్మషస్వాంతు లగు బ్రహ్మక్షత్రియాదులు వీనిం బరిగ్రహించి ముక్తు లగుదురు. మఱియుఁ బ్రియవ్రతోత్తానపాదులును, ధ్రువమేధాతిథివసువులును, సుధాముండును, విరజుండును, శంఖపాండ్యజులును, ప్రాచీనబర్హియుఁ, బర్జన్యుండును, హవిర్ధానుండు లో నగునృపులును మఱియుఁ బెక్కండ్రుపుణ్యాత్ములు స్వతపోబలంబుల దివంబు నొందిరి. వీరికీర్తి స్థిరంబుగఁ బ్రపంచంబునందు వ్యాపించియుండు. 329

సీ. సర్వకారణముల♦సవతంత్రమునకంటెఁ దప మెక్కువై యుండు ♦ ధాత మున్ను
సర్వప్రపంచంబు ♦ స్వతపోబలంబున సృజియించెఁ గావున ♦ శ్రేష్ఠమయ్యెఁ
దపము; యజ్ఞం బెన్న ♦ ద్రవ్యమంత్రాత్మక మయ్యెఁ దపం బెన్న ♦ సకళనాత్మ
కం బయ్యె యజ్ఞంబుఁ ♦ గడుభక్తి నొనరింప, దేవత్వ మబ్బును ♦ బానన మగు
తే. తపమువలన విరాట్పుప♦దంబు గలుగు
బ్రాహ్మకర్మము సన్న్యాస♦వశతఁ గలుగుఁ
బ్రకృతివిజయంబు గల్గు వై♦రాగ్యకలన
జ్ఞానసిద్ధిఁ గైవల్యవా♦సంబు దొరకు. 330

క. ఈపంచగతులు జగమున, వ్యాపించుమనుష్యతతికి ♦ సమరుచు నుండున్
గావురుషు లిట్టి సధోగతు, లై పోదురు పుణ్యదూరు♦లయి వర్తిలుటన్. 331

తే. అనుచు యజ్ఞప్రవర్తన♦మందు మునుల, కయ్యెఁ గలహంబు వజ్రితో♦నంత ధర్మ
ఫలమున వినాశితం బగు♦ననువచనము, లెక్కసేయక మును లేఁగి ♦ రిక్కువలకు.

చ. మునివరు లేఁగ నిర్జరులు ♦ మోదము మీఱఁగ సధ్వరక్రియన్
బనివడి పూని రివ్విధి స♦వంబు జగంబుల నాటఁగోలె స
ద్వినుతులఁ గాంచుచున్ వెలసె ♦ వేడ్క సహింప యటంచు నెంతయున్
మనుజులు సేయుచుందు రది ♦ మాన్యతఁ గాంచుచు నుండు నెప్పుడున్. 333

యుగధర్మములు.

క. అని పలికి మఱియు సూతుం, డనియె న్మునితో ద్వితీయ ♦ మై త్రేతాఖ్యన్
జనుయుగము గడవ ద్వాపర, మనుయుగ మేతెంచె దాని ♦ నభివర్ణింతున్. 334

క. దానిచరితంబు చిత్రం, బై నెగడు విన్న వచింప ♦ నటు గాన భవ
స్నానపవిత్రుప్తి పొంకెన్, బూనివచించెదను శ్రద్ధఁ ♦ బూనుడ! వినఁగన్. 335

క. త్రేతాయుగంబు కడవట, నేతిరున గాలసిద్ధి ♦ యొనఁగ నవనిపైఁ

జేత స్వస్తి వసించిరొ, యాతీరున ద్వాపరాది,♦ నలరిరి మనుజుల్. 336

క. వరుస ననంధిగఁ ద్రేతయు, ధరణినిఁ బెడవాసి చనినఁ ♦ దద్యుగసిద్ధుల్
పరిశిథిలము లైన ననం, తర మాద్వాపరయుగమ్ము ♦ తనరె నవగతిన్. 337

క. ధర వర్ణసంకరంబులు, పరఁగెఁ విపరీతకార్య♦పద్ధతు లలరెన్
గరువంబె సహజగుణ మై, నరు లందుఁ జెలంగుచుండె ♦ నానాత్వముగన్. 338

తే. దండమదములు యజ్ఞావ♦ధారణమ్ము
దంభబలములు శాంతియుఁ ♦ దనరెఁ గ్రమము
గా రజస్తమములఁ గూడి ♦ కార్యసరణి
ననుసరించుచు నభిమాన ♦ మవని నొప్పె. 339

చ. కృతయుగమందు ధర్మవిధి ♦ కేవలసత్యసమాశ్రయంబు గాఁ
బ్రతిహత మింత లే కెటుల ♦ భాసిలు నట్టులె త్రేతయందు సం
స్తుత మగు; ద్వాపరంబునను ♦ దోఁచును వ్యాకులతన్ స్వరూప మే
ది తగుఁ జతుర్థమౌ యుగ ము♦దీర్ణత రాఁగ ససత్యయుక్త మౌ. 340

సీ. వర్ణముల్ చెడిపోవు ♦ వర్ధిల్ల వాశ్రమధర్మముల్ స్మృతులు వే♦దంబు లెల్ల
ద్వైవిధ్యముం గను; ♦ ధర్మకదంబంబు వేదాగమములు ద్వి♦విధము లగుట
నిశ్చయాత్మక మయి ♦ నెగడవు కావున వానితత్త్వమ్ములు ♦ మానవులకుఁ
దెలియక యుండు నీ♦ తీరున ధర్మతత్త్వమ్ములు తెలియమి ♦ వరుస నొకని

తే. మతము వేఱొక్కరునకు సం♦మ్మతము గాక
యుండు నీగతి మతము లొం♦డొండు వేఱ
గుటను దృగ్విభ్రమమునను ♦ క్షోణి నుండి
ధర్మ మిదొ కాదొ యని యెన్నఁ ♦ దరము గాక. 341

చ. నరులకు దృష్టివిభ్రమము ♦ నైజము గాఁ దగ నేమి హేతు వం
చురుతరసంశయాత్మకత ♦ నొందెద వేమొ మునీంద్ర ? కారణో
త్కర వికలత్వముఁ మఱియుఁ ♦ గార్యములందు ననిశ్చయాత్మతన్
బరఁగుటయుఁ మతిభ్రమణ♦భంగియు హేతువు లయ్యె దానికిన్. 342

తే. ఇవ్విధంబున నరులకు ♦ దృష్టివిభ్ర
మంబు గలుగుటచేత శా♦స్త్రంబులందు
విముఖు లై యాకులత్వంబు ♦ విశదపడఁగఁ
జేసి రాద్వాపరంబునఁ ♦ జిత్రభంగి. 343

చ. కృతమునఁ ద్రేతయందు శ్రుతి ♦ యేకవిధంబున నుండు మానవ

ప్రతతికి నాయు వల్పముగఁ ♦ బ్రజ్ఞయు నల్పము గాఁగ నొట నా
శ్రుతియును నాల్గుపాదముల ♦ రూఢిఁ గనంగను ద్వాపరంబునన్
మతిప్రభమీఱఁజేసి రొగి ♦ మానులు కాలవిధిజ్ఞు లొటచేన్. 344

సీ. మఱియు నమ్మానులు ♦ మంత్రబలంబున దృగ్విభ్రమమున శ్రుతిని వరుసఁగ
మంత్రమ్ము లనియును ♦ మంత్రకృత్యంబులఁ దెలుపంగ బ్రాహ్మణ♦ము లని యిట్లు
స్వరవర్ణ భేదైక♦సరణిని ఋగ్యజుస్సామనామకముల ♦ నరగ బహుత
నొందంగఁ జేయుచు ♦ నుద్యమంబు తగంగఁ బఠియించి రామ్నాయ♦పద్ధతులను

తే. నవియు సామాన్యవైకృతా♦ఖ్యలఁ జెలంగు
నొక్కతఱిఁ గల్పసూత్రమ్ము ♦ లురుతరార్థ
బోధకంబులు నగు నట్లు ♦ పూజ్యమతులు
చేసి రివ్విధి లోకాళి ♦ సిద్ధిఁ గోరి. 345

క. సుమహితులు నేయు నీ నియ, మము లెల్లను ద్వాపరమున ♦ మనుజులచే న
య్యముమీఱ నాదృతములగుఁ, గ్రమమున నశియించుఁ గలియు♦గం బిలరాఁగన్.

తే. ఒక్కరీతి నాధ్వర్యవం ♦ బొప్పు మున్ను
ద్వివిధ మయ్యెను సామాన్య♦వికృతభావ
ములను శాస్త్రంబు మథియింపఁ ♦ బూన నిట్లు
క్రమముగాఁ బెక్కుత్రోవలు ♦ గలిగె నందు. 347

వ. వ్యాకులీకృతంబు లగునాధ్వర్యవప్రస్థానంబులచేతను, నథర్వఋక్సామవికల్పము లచేతను నానాత్వ మొందినదర్శనంబులచే వేదంబులు భేదంబుం బొరయు. ఆ భేదప్రతిభేదంబులు లోనగునవి ద్వాపరంబున నాదృతంబు లగుచుండు. కలియుగంబున నశించు. అట్టి విపర్యయంబులవలన ననావృష్టియు, నకాలమరణంబును, వ్యాధిభీతియు, వాఙ్మనఃకర్మజనితంబు లగుదుఃఖమ్ములవలన నిర్వేదంబును, దానివలన దుఃఖమోక్షవిచారణమ్మును, దానివలన వైరాగ్యంబును, దానివలన దోషదర్శనంబు, నాదోషదర్శనంబువలన నజ్ఞానప్రవృత్తియు, దానిబలంబున స్వాయంభువమన్వంతరమ్మున ద్వాపరయుగంబున శాస్త్రద్వేషు లుద్భవించుటయు, నాయుర్వేదవికల్పమ్మును, జ్యోతిషార్థశాస్త్రవికల్పనమ్ములును, హేతుశాస్త్రవిభేదనంబును, ప్రక్రియాకల్పసూత్రభాష్యవిద్యావికల్పనంబును, స్మృతిభేదనమ్మును, ప్రస్థానత్రయభేదనంబును నివి మతిభేదాశ్రయు లగునరులచే నొనరింపఁబడియె. మఱియు నక్కాలంబున మనుజులు మనోవాక్కాయకర్మములఁ బూన్కి వచియించినవాక్యంబె చిరకాలంబునకు ఫలించుచుండు. 348

ద్వాపరయుగధర్మము.

సీ. ద్వాపరంబునయందుఁ ♦ దనుబహుక్లేశంబు మనుజుల కెల్ల స♦మాన మగుచుఁ
గన్పట్టు లోభంబు ♦ గలిగియె యుండును బో వృత్తియుఁ వణి♦క్పూర్వ మగుచుఁ
బరఁగు నిశ్చయముత♦త్త్వములందు లేకుండు నిగమాగమములందు♦ స్నేహవృత్తి
నమసి పోవును ధర్మ♦సంకరం బగు నట్లె వర్ణాశ్రమంబులు ♦ వరుసఁ జెడును
తే. గామవృద్ధియుఁ గ్రోధవి♦క్రమము గలుగు, రాగలోభంబు లభివృద్ధి♦ రాజులు మఱి
యొకరి నొకరు వధించుట♦ యుర్వి యందుఁ, బాపవృద్ధియుఁ గన్పట్టు♦ బహువిధముల.

చ. మనుజుల వారివృత్తుల స♦మానుషబుద్ధి నెఱింగి ద్వాపరా
దిని వెన నాల్గురీతుల శ్రు♦తిం బ్రకటించెను వ్యాసమౌని య
మ్మనుజులు వారియానతిని ♦ మస్తకవంక్తి ధరించి వాని నె
ల్లను బఠియించి రీగతి ని♦లాస్థలి ద్వాపర మ్మట్లె పాసినన్. 350

తే. దానిపోలిక తత్సంధి ♦ గానఁబడును
ధర్మ మప్పుడు యుగసమ♦త్వమున వెలయు
సంధి యన నయ్యుగాంగ మే ♦ సరణి యుగము
గదల మెల్లన వచ్చు న♦క్కలియుగంబు. 351

తే. ద్వాపరం బంశశేష మై ♦ తనరు నపుడె
కలియుగోద్వృత్తి భూస్థలిఁ ♦ గానఁబడును
అనృతహింస లనూయయు ♦ నట్లు మాయ
మునివధము తత్స్వభావ మై ♦ కనఁబడు నొగి. 352

మ. నరు లెల్లం దమధర్మవృత్తులను మా♦నం బూనిక్కమై నుందు రొ
క్కరుఁ డెంతో శ్రమపూని ధర్మలవముం ♦ గావించి హర్షించు ధ
ర్మరతుల్ పాడగుఁ గర్మమానసవచో ♦ మాహాత్మ్య మొప్పంగ భ
క్తిరతిం జెప్పినమాట యైన నది సి♦ద్ధిం బొంద సందేహమా. 353

కలిధర్మములు.

మ. కలియం దెల్లెడఁ బ్రాణికోటులను రో♦గవ్రాతముల్ చుట్టి వే
పొలియం జేయు ననావృష్టిభీతియును క్షు♦ద్వ్యాధార్తియుఁ దేశసం
కులఘోరార్తియు నొక్కమాఱుగఁ బ్రజా♦కోటిన్ భయం బంది యా
విలచిత్తంబులఁ గుందఁ జేయుఁ జెడు స♦ద్వృత్తంబు లెల్లన్ ధరన్. 354

క. వ్రతము లెల్ల నప్రమాణత, గతి యేది యడంగు వేద♦కాండం బన దై
మృతి నొందినగతి నుండును, సతతము దుర్వృత్తు లవని ♦ సాగుచు నుండున్. 355

సీ. గర్భంబునం దుండి ♦ కాలుని కడ కేఁగు నొకఁడు యౌవనమున ♦ నొక్కఁడంగు
నొక్కఁడు ముసలి యై ♦ యొక్కఁ డడంగును గౌమారమున యందె ♦ నేమమొదలి
మృతి నొందు నొక్కండు ♦ సతతంబు దుష్టాభిలాషంబులను దుష్టు♦ల సహవాస
మునను దుర్విద్యల♦మూలంబునను దుష్కృతములను దుష్టాగ♦మముల మఱియు
తే. త్మానురులు చేయుకర్మదో♦షముల వలన
భయము గల్గును నప్పటి ♦ ప్రజల కెల్లఁ
జెల్ల వాచారరీతులు ♦ కల్ల లాడు
వారలే పూజ్యులై యుందు ♦ వారు భువిని. 356

సీ. హింసయు మాయయు♦నీర్ష్యయుక్షమయుఁ గ్రోధంబసూయయు నివి♦తనరుచుండు
గలియుగంబున జంతు♦వుల కెల్ల రోగభయమ్ము లెప్పుడు సహ♦జమ్ము లగును
గాలంబు సంక్షోభ♦కరముగాఁ గన్పట్టు వేయివర్షంబులె ♦ యాయు వగును
దద్యుగాదిని మఱి ♦ ధరణీసురులు వేదములఁ బఠింపరు యజ్ఞ♦ముల నొనర్ప
తే. రెల్లసుఖములు చెడిపోవ ♦ హీనబుద్ధు
లలర క్షత్రియవైశ్యులు ♦ నల్లై యగుదు
రింకను విచిత్ర మరుదాని ♦ నెఱుకపఱతు;
వినుము కలిరీతు లద్దాన ♦ విశద మగును. 357

చ. చరణభవుల్ నికృష్టకుల♦జాతులు వృద్ధి దగన్ జెలంగ భూ
సురు లభిమానము న్విడిచి ♦ సుంతియు ధర్మము లోన నెంచ కా
తురు లయి వారితోఁడి సుమ♦తుల్ చెడ నాసనభుక్తి శయ్యలన్
నిరతము మైత్రిఁ గూడుదురు ♦ నేర రొనర్పఁగ రా దిదం చెదన్. 358

చ. ధరణిపతుల్ మనోజ్ఞగుణ♦తాపరిహీను లధర్మమార్గత
త్పరులును శూద్రసంయుతులు ♦ నల్పమనస్కులు నై చరించువా
రరుదుగ నుంద్రు ధర్మమతు ♦ లాయువు, మేధ, బలంబు రూపవి
స్ఫురణము, వంశశీలములు ♦ పూర్ణము గాఁగ నశించు నక్కలిన్. 359

కవిరాజవిరాజితము. ధరణి సురుల్ సత♦తంబును శూద్రు ల♦ధర్మముఁబూనుదు రప్పు
వరమముదంబున ♦ బ్రాహ్మణకృత్యము ♦ భవ్య మటంచును బూనుదు రీ [దజాల్
వరుసను జోరులు ♦ బాహుజవృత్తు ల♦బాహుభవుల్ మఱి చోరులవృ
త్తి రతినిఁ బొల్తురు ♦ జేఁకువ లేక వి♦ధిప్రతిబంధము గల్గుటచేన్. 360

తే. భృత్యు లనుమాత్రశేషు లై ♦ హీనకార్య
ములను బొల్తురు; సత్యవా♦క్కులను విడిచి

దుష్టశీలంబులను బొల్చి ♦ దోషచిత్త
లగుచు మద్యంబుఁ గ్రోలుచు ♦ మగువ లుంద్రు. 361

వ. మఱియు నక్కాలంబునఁ బ్రమదలు మాయాస్వభావ లై స్వేచ్ఛాచారపరాయణ లై యుందురు. 362

సీ. మునివర్య! కల్యంత♦మునఁ బతివ్రత లెల్ల నశియింతు రెల్ల వ♦నంబు లందు
వ్యాఘ్రములు చెలరేఁగు ♦ నల్ల నల్లన గోవు లభివృద్ధి నొందక ♦ యంతరించు
సాధువిద్యలు చెడు ♦ సకలధర్మంబులు పా డగుఁ ద్యాగంబు ♦ చూడరాక
క్రమముగ నశియించు ♦ బ్రహ్మచర్యం బాది యా నాశ్రమంబుల ♦ యఖలధర్మ

తే. ములును శైథిల్యమును బొందుఁ ♦ గలుషరాశి
వృద్ధి యగుచుండు మఱియును ♦ బృథివి యల్ప
ఫలము నిచ్చు నొకప్పుడు ♦ బహుళఫలము
నీయఁ జాలకయే యుండు ♦ నెచట నైన. 363

మ. బలివిత్తంబు భుజించుచున్ మనుజులం ♦ బాలింపఁగా లేక రా
జులు భార్యానుతసేవకాళిని ధన ♦ స్ఫూర్తిన్ గడుం గాచు చ
ర్మిలి సాధుప్రతతిం గులోచితభుజా ♦ మేయోద్ధతిన్ వ్యాప్తతన్
వెలయం జేయక యుంద్రు గౌరవము న ♦ ద్వృత్తంబు శూన్యం బగున్. 364

తే. ద్విజులు శూద్రోపజీవులు ♦ వృత్తిరహితు, లగుట యే గాక వందన♦మాచరింత్రు
పాదజాతుల కిట్టు ల ♦ ప్పావకాల, మందు; నేమని చెప్పంగ ♦ నగు మునీంద్ర.

సీ. అట్టకాలంబులె ♦ యగును దేశము లెల్ల శివశూలురై ద్విజుల్♦చెలఁగు చుంద్రు
లలనలు కేశశూ♦లలు నగుచుందురు కలియుగాంతంబు నాఁ ♦ గను దలంప
యజ్ఞతపస్సుకృ♦తావళి నమ్ముదు రుర్వీసురోత్తము ♦ లొక్కమొగిని
సన్న్యాసను లుందు ర♦సంఖ్యులై భోజనప్రియులు వంచకులు నై ♦ పృథివియందుఁ

తే. జెలఁగి పర్జన్యుఁ డెప్పుడు ♦ చిత్రవృష్టి
నిగుడఁ జేయునొ యప్పుడె ♦ నిశ్చయముగఁ
గలియుగం బంత మా నని ♦ కాలవిదులు
పల్కుచుందురు జ్ఞానదృ♦క్పాటవమున. 366

వ. మఱియు న క్కలికాలవిశేషం బొక్కదాని నెఱింగించెద. 367

తే. వీరు వా రన నేల యు♦ర్విఁ గలమనుజు, లెల్ల వాణిజ్యవృత్తిచే ♦ నుల్లసిల్లు
చుందురీ మఱికూటవాదకు♦లోలిమిగిలి,నంచరించుచునుందురి స్వేచ్ఛనెపుడవని.

క. మనుజులు క్రమ కోర్చి రయిన, ర్భినపుణ్యము నమ్ముకొందురి ♦ సి గ్గడలి కుచ్ఛ

త్రిని బోషింతురు భార్యా, తనయుల నాతిథ్య మిడరు ♦ తత్త్వజ్ఞులకున్. 369
సీ. దుశ్శీలతను బహు ♦ దోషంబులను నింద్యు లై సపాపంబులు ♦ వ్యాధితుల్యు
లై సంచరింతు ర ♦ య్యవని నెల్లెడలను వనితలసంఖ్య య♦ల్పంబు గాక
యుండును బూరుషు ♦ లుందు రల్పం బగు సంఖ్యగఁ గల్యంత ♦ సమయమందు
జనులు నిత్యంబు యా♦చకులయి యొండొరు వేధించుచుండ్రు దు♦ర్వృత్తులగుచుఁ
తే. బల్కు లెల్లను విరసతఁ ♦ బరిధవిల్లు, నార్జవం బన్న శూన్య మౌ ♦ న ట్లసూయ
వృద్ధి యగు మేలు చేసిన ♦ విశ్వసింప, కాతఁ డతనికిఁ గీడ చే♦యంగఁ గోరు.
క. పరమాఘలతావాలము, పరమార్థ ద్వేషము నగు ♦ పాపయుగం బీ
వరున గతింపఁ దదంశం, బరుదెంచును దానిరీతి ♦ యట్టివిధం బౌ. 371
చ. ధరణియు నన్యశూన్యత ని♦తాంతము భీకర మై కనంబడున్
నరపతు లెల్లఁ గ్రూరత ధ♦నంబులు గొంచుఁ బ్రజావనక్రియా
పరతఁ బరిత్యజించి కుల ♦ పావనశీలము వీడి స్వేచ్ఛమైఁ
దిరుగుచు నన్యకాంతల మ♦దిం దలపోయుచుఁ గోరుచుం ద్రొగిన్. 372
చ. మనుజులు కామలోలుపులు ♦ మందమనీషులు సాహసప్రియుల్
త్రిణయనభక్తిశూన్యు లతి ♦ దీనముఖుల్ పరిముక్తకేశు లా
ర్జనపరు లూనషోడశశ♦రత్పమజీవితులున్ వినష్టకృ
త్యనిచయు లాత్మవంచకులు ♦ నై చరియింతురు తోఁచినట్లుగన్. 373
సీ. కాషాయవస్త్రసం♦క్రాంతు లై ముండు లై పరిశుభ్రరదను లై ♦ పరిఢవిల్లి
విజితేంద్రియులపోల్కి ♦ విఱ్ఱవీఁగుచు శూద్రు లెల్లధర్మ్ముల ♦ నెఱిఁగినట్లు
చరియించుచుందురు ♦ చరణజసేవలఁ జేయుచు నితరులు ♦ సిగ్గులేక
తిరుగుచు నుందు రీ ♦ తీరున స్వోచిత వృత్తులు చెడిపోవు ♦ విషమవృత్తు
తే. లెల్ల సహజంబు లై యుండు ♦ నెల్లజనులు
నన్యచోరులు మఱి వస్త్ర♦సంచయాప
హారు లయి చోరగృహముల ♦ యందుఁ జొచ్చి
ధనముఁ గొనిపోవుచుందు రా ♦ తరుణమందు. 374
క. నీతి నెఱయంగ దండ్యుని, భూతలపతి శిక్షచేయఁ ♦ బూనిన నతనిన్
భీతి యినుమంత లేకయె, యాతఁడు దండించి స్వేచ్ఛ ♦ నరుగు బలిమి మైఁ. 375
తే. జ్ఞానకర్మమ్ము లల్లన ♦ శాంతి నొందు, నిష్క్రియులు లోభమతులు వి♦నీతిరతులు
నగుచు మానవు లెల్లెడ ♦ నడ్డు లేక, తిరుగుచుందురు సర్వమ్ము ♦ తెలిసినట్లు. 376
ఉ. అంతటఁ గోటిమానక మ♦హాఘను లమ్మనుజాధమవ్రజం

ఱెంతయు భీతి నొందునటు ♦ లేవుడఁ బుట్టి చరించు క్షేమ మిం
క్కింతయు లేక రోగతతు ♦ లెల్లెడ బాధల నొందఁజేయఁగాఁ
జింతల వంతలం దగఁ గృ ♦ శింతురు మానవు లక్కలిం గడున్. 377

వ. మఱియు సమ్మానవులు నీచము లగుకాశికాదిదేశంబులకుం బోయి జీవింతురు వెండియు. 378

మ. అతిదుఃఖంబుల నొందువన్నరుల కా ♦ నాయుస్సు నూరేఁడు లీ
గతి సమ్మానవు లుండ వేదగణ మా ♦ కాలంబునందుండెనో
క్షితిలోఁ దూరముగా వసించునది యే ♦ క్షేమం బటం చెంచి ని
ర్గతశక్తిం జనెనో యటంచు చనఁగ ల ♦ క్ష్యంబై తగుఁ జూచితే. 379

తే. వేదములమాట యిట్లుండ ♦ వివిధయజ్ఞ
వార్తఁ దెలుపంగవలెనె య ♦ వార్యనీతి
బాహ్యకృత్యమ్ములను జిక్కి ♦ పాడగు క్షితి
వఱలుచుందురు కాషాయ ♦ వస్త్రులెలమి. 380

సీ. విద్యావిహీను లై ♦ విగతసదాచారు లగుచుఁ గాపాలికు ♦ లలరుచుండ్రు
వేదవిక్రయు లయి ♦ విప్రు లుందురు కొంద ఱేర్పడఁ దీర్థంబు ♦ నెలమి నమ్ము
కొనుచు జీవింతురు ♦ కులగతాచారవైరులు భ్రష్టనీతులు ♦ కలుషమతులు
నైనపాషండులు ♦ హాఱ్ఱొందగాఁ బుట్టి సంచరింతురు మఱి ♦ చరణజనితు

తే. లఖిలవేదంబులఁ బఠించి ♦ యందఱకొఁగి
సకలధర్మంబులను దెల్పఁ ♦ జాలి జ్ఞాను
లగుచు వెలయుదు రశ్వమే ♦ ధాదియజ్ఞ
ముల నొనర్తురు శూద్రయో ♦ ను లగున్నృపులు. 381

చ. తరుణుల బాలవృద్ధసము ♦ దాయము గోవులఁ జంపుచుం బర
స్వరహితు లౌచు లోభమునఁ ♦ బాడయి వృత్తులు పోవఁగా నిరం
తరము స్వకార్యసాధనముఁ ♦ దత్పరబుద్ధి నొనర్చుచుం మహీ
శు లిటు లుందు రక్కలిని ♦ నామముచేతనె ధర్మ మొప్పెడున్. 382

తే. దుష్కృతోక్తులు వచియింపఁ ♦ దొలఁగుఁ గొంత
ప్రబలరోగాళి నొకకొంత ♦ రయము మెఱయఁ
దగ్గుచుండు నాయువ్య ము ♦ ధర్మపరత
వృత్తి మెల్లను దుష్టమై ♦ మెలయుఁ జావ్వె. 383

చ. వనితలు పూరుషుల్ మదిని ♦ వైరముఁ బూని చరించుచుండ్రు గా
వునఁ దగ భ్రూణహత్య కలిఁ ♦ బూరుషులందును సంక్రమించు దా
నని నశియించు సోయగము ♦ నైజబలాయువు లంతరించుఁ బా
వనమతు లెల్లఁ బా డగును ♦ వర్ధిల వెచ్చటనైన ధర్మముల్. 384

ఆ. అయు వల్పమౌట ♦ నఖిలవాంఛలు వారి, కల్పకాలసిద్ధి ♦ నందు చుండుఁ
గొంచెమేని తపము ♦ చంచలమతి బిగఁ, బట్టి చేయఁ బూర్ణ♦ఫలము గలుగు.

సీ. ధన్యాత్ము లైనకొం♦దఱు భూసురులు ధర్మ మొనరించువారు శ్రు♦త్యుక్తరీతి
స్మృతిచోదితం బగు♦గతిఁ గర్మములఁ జేయఁ బూర్ణఫలంబులఁ ♦ బొందు టరుదె
యనసూయు లై గతా♦హంకారు లై ధర్మముల నాచరింపఁగఁ ♦ గలుగుఫలము
త్రేతాయుగంబునఁ ♦ దీవ్రభక్తిని నొక్కవత్సరం బొనరింప ♦ ఫలము గలుగు

తే. ద్వాపరంబున మాసమా♦త్రమున ధర్మ, కృత్య మొనరింపఁగ ఫలించు ♦ సత్యమిద్ది
కలి యథాశక్తి ధర్మంబు నెలమి నొక్క, దినమునం జేయు లభియించు♦దివ్యఫలము.

కలియుగాంతమున విష్ణు వవతరించుట.

వ. ఇద్ది కలియుగవ్యవహారంబు. కలిసంధ్యయు సంధ్యాంశకంబును యుగధర్మానుసారంబు లై యుండు నని యెఱుంగునది. ప్రతియుగంబునందును ఫలసిద్ధులు త్రిపాదమ్ములు క్షీణించుచుండు. యుగస్వభావంబును దత్సంధు లనుసరించు చుండు. సంధ్యంశములు సంధిస్వభావంబును ననుసరించియే యుండు. ఇట్లు కలియుగాంతంబునఁ దత్సంధ్యంశంబు ప్రాపింప నప్పటికాలంబున నున్నయసాధువు లగుభృగురాజులవినాశంబుకొఱకుఁ జంద్రగోత్రంబున మాధవునంశంబునఁ బ్రమితి యనుమహాత్ముం డుదయించి యిరువదివత్సరంబుల వయస్సు గతింప భూతలంబెల్లఁ గ్రుమ్మరి సవాజిరథకుంజరం బగుసైన్యంబును గూర్చికొని యాయుధవిద్యానిపుణు లై యున్న బ్రాహ్మణు లనేకులు తనకుం దోడ్పడ వారితోడం గూడి యపారపరాక్రమంబున మ్లేచ్ఛులం దునుమాడి శూద్రయోనిజు లగు రాజుల నధర్మపరులను ద్రుంచి పాషండుల నిశ్శేషంబుఁ గావించి యించుకయేని ధర్మతత్పరులు గాక యధర్మలంపటు లై యున్నవారి నెల్ల ఖండించు మఱియును. 387

సీ. సంకరకులజు లౌ ♦ జనుల వారలఁ గూడి యున్నవారల నధ♦స్తోపలబ్ధ
భాగ్యు లై తనరెడు ♦ పర్వతీయుల నుదీచ్యుల మధ్యదేశజా♦తులఁ బ్రతీచ్యు
లను మఱియును బ్రాచ్యు♦లను వింధ్యపృష్ఠచరుల దాక్షిణాత్యజ♦నులను సింహ

శకద్వీపసంభవు♦లను సల్లి గాంధారపారదులను బహ్లా♦వ యవనులను
తే. శకతుషారాహ్వయులను ఘు♦ల్లికుల దరద
బర్బరులఁ జీనఖశ దేశ♦భవులఁ గ్రూర
కతకలంపాకకైరాత♦వితతి మఱియుఁ
బెక్కుజాతుల దుష్టుల ♦ నుక్కడంచు. 388

క. క్రూరు లగుమ్లేచ్ఛులను బ్రియ, మారఁగఁ దునుమాడి భూమి♦యందంతట ని
చ్ఛారతిగ నదృశ్యుం డై, భూరమణుఁడు తిరుగుచుండు ♦ బుధజనహితుఁ డై. 389

వ. అమ్మహాత్ముండు తొలిజన్మంబునందును మాధవునంశంబునఁ బ్రమతి యను పేరఁ జంద్రవంశంబున జన్మించి ముప్పదిరెండవయేటఁ గ్రూరహాననంబున కుద్యమించి యిరువదివర్షంబులు దుష్టమానవవిధ్వంసనంబు గావించి భూతలంబున మానవతతిని బీజావశేషంబు గావించి క్రూరతరకర్మంబున కోర్చియైనను దుష్టమానవనిర్మూలనంబున నధర్మలతామూలచ్ఛేదనంబు గావించితి నని సంతసించుచు నమ్మహాత్ముండు గంగాయమునలకు మధ్యభాగంబున ననుచరసహితుం డై నివసించి తపోనిష్ఠానిరతుం డై యుండఁ గలియుగాంతంబు రా నెప్పటియట్ల క్రూరజనులు ప్రబలుటయు నమ్మహాత్ముండు మరల ననుచరులం గూడి క్రూరరాజులను మ్లేచ్ఛులను సంహరించి కలిసంధ్యాంశకాలంబు కించిచ్ఛేషం బగుటయుఁ బృథివియం దచ్చటచ్చట బీజభూతంబుగ మానవావళి యుండుటయుఁ గాంచి యుద్ధప్రయత్నంబు మాని నిర్వేదంబు నొంది గంగాయమునాతరంగిణ్యంతర్భాగంబున నుండ నంత. 390

చ. జనులు దురాగ్రహప్రబల ♦ సాధను లై బలవత్పరిగ్రహం
బున ధనరాశిఁ గూర్చి నిజ♦భోగపరత్వము నొంది లోభతం
దనరి పరస్పరంబు బహు♦దారుణవాక్కలహంబు సేయుచున్
మనమున నోర్పు లేమి జన♦మండలనాశము సేయుచుండఁగా
జనపతి లేమిఁ దుర్యుగ♦శక్తిని దప్పి లెల్లెడన్ భయం
బునఁ గడువ్యాకులత్వము న♦భూతిని దారల గేహసంతతిన్
దనయుల వీడి చంచలమ♦నంబుల దుఃఖము లంతకంతకున్
గనుఁగొన రానిపోల్కిఁ దముఁ ♦ గాఱియపెట్టఁ దపింతు రెవ్వరున్. 391

ఉ. శ్రౌతము స్మార్తమం చనెడు ♦ శాశ్వతధర్మములం ద్యజించి వి
ఖ్యాతకులార్హగౌరవ మ♦దంతయు నాశము సేసి శాంతియున్
బ్రీతియు స్నేహమున్ వదలి ♦ వే చనఁ గానల సంచరించుచుం

ద్రాశ్రితి దిక్కులేక గత • మార్గులు గాఁగ మునిపుంగవా. 392

తే. ధర్మ మెల్లను నశియింప • నిర్మలమతి
చెడిన నత్యల్పజీవితుల్ • జడమసీము
లెంతయును హ్రస్వకాయులు • హీనబలులు
నగుచు సర్వమ్ము విడనాడి • యార్తు లగుచు. 393

సీ. సతతం బనావృష్టి • నంహతు లై యాత్మజనపదంబుల వీడి • సత్వరముగఁ
బ్రత్యంత దేశసం•శ్రయులయి మఱియును సలిలభూములు, సింధు•వులును, నదులుఁ
బర్వతమ్ములు స్వీయ•వాసార్హములు సయి తనరంగ నందుండి • వనజము లగు
జంతుమాంసంబుల • వింత లౌ కందమూలమ్ముల వన్యఫ•లమ్ముల నొగిఁ

తే. బ్రీతి భక్షించి దుఃఖసం•వీతు లగుచుఁ
జీర్ణ వస్త్రాజినంబులఁ • జెలఁగి కట్టి
నిష్క్రియులు నిష్పరిగ్రహుల్ • నిరభిమాను
లగుచు వర్ణాశ్రమవిహీను • లయి పొగులుచు. 394

వ. అత్యల్పసంఖ్యచే నప్పటి ప్రజలు జరావ్యాధిక్షుత్పరిపీడితు లై కాలంబు గడపుచు నిర్వేదంబు నొందుదురు. నిర్వేదంబువలన సామ్యావస్థయు, సామ్యావస్థాత్మక బోధంబును, నాబోధంబువలన ధర్మశీలతయుఁ బరఁగు నిట్లమ్మానవు లుపశమయుక్తు లౌటయు. 395

మ. కలిశేషం బిసుమంత యుండఁగఁ బ్రజా•కాండంబు నష్టాహమై
జలరాశిం బడియుండు నంతట భవి•ష్యత్కాలశక్తిం గృతం
బెలమిన్ మెల్లగ వచ్చుఁ బావనగతిన్ • హీనాంగ మౌ ధర్మరూ
పలతాపర్వము సత్యవర్ష మునఁ బెం•పం బూను వాంఛారతిన్. 396

క. కలిశిష్టు లైనమనుజుల, వలనం గృతయుగమనుష్య•చారము పుట్టున్
బలశౌర్యధైర్యనీతులఁ, జెలఁగుచుఁ బరమార్థతత్త్వ•చింతాయుక్తిన్. 397

చ. నరులకుఁ దత్త్వబోధన మ•నారతముం దమిఁ జేయఁ బూని యం
బరమునఁ బావనంబు లగు • పర్వతకందరసీమలన్ నదీ
వరగురుతీర్థభూములను • వాసము సేయుచు దుష్టమానవో
త్కరముల దృష్టులం బడక • కాలము పుచ్చుచు నుండి వెండియున్. 398

మ. వరదైవం బెద సప్తమానవులు నెబ్బంగిన్ గతాహంక్రియుల్
సురపూజారతు లిద్ధచిత్తులు శ్రౌత•స్మార్తపుణ్యక్రియా
చరణాయత్తులు నై మహానియతు లై • సాయుజ్యముం గాంతురో

ధరణీభాగమునందుఁ జెప్పె దఘసంతానంబు క్షీణించునో. 399

చ. అని తలపోయుచుం దపము ♦ నంతట దీనజనావనార్థమై
మనమున సంశయింపక యమానుషశక్తి వ్యయింపఁజూని పా
వనతను లై చరించెదు తపస్విపరేణ్యులు శాంతమూర్తు లా
మునులును సిద్ధులున్ మనువు ♦ మోదము నొందుచు వచ్చి వారికిన్. 400

వ. శ్రౌతస్మార్తరూపం బగుధర్మరాశి నుపదేశింప సప్తర్షిమనుప్రదర్శితం బగునా ధర్మంబు నవలంబించి మనుష్యులు కృతకృత్యు లగుదు రిట్లు ప్రాక్కాలంబున నైరి. సప్తర్షిమనువులు సఫలప్రయత్ను లై చనుచుఁ గొందఱు మహాత్ములను మనుష్యులకు ధర్మోపదేశంబు సేయుమంచు నునిచి చనుదు రమ్మహాత్ములు కల్పాంతంబువఱకు భూతలంబునం దుండి ధర్మోపదేశంబు సేయుచుండుదురు. ఇట్లఖిలధర్మంబులు భూస్థలి వ్యాపించె నిట్లు భవిష్యత్కలియుగంబున జరుగఁగలదు మఱియు. 401

చ. అనలుఁడు దుష్టవృత్తముల ♦ నాత్మమరీచులచే దహింపఁ గా
ననములు శూన్య మౌటయు ఘనప్రకరంబులు భూరివృష్టి భూ
మిని నిగిడింప నంత మొల ♦ మొల్లఁగఁ దత్కాలమూలసీమ నుం
డి నిఖిలభూరుహమ్ములు జనించినరీతిఁ దురీయమౌ యుగం
బునఁ దగుమానవావళికిఁ ♦ బుట్టిరి సత్యయుగీయ లోకటన్. 402

ఆ. దుష్టవృత్తములకు ♦ వృష్టికారణమునఁ
బుట్టి భూరుహములు ♦ పూతము లయి
పొలుచునట్లు కలి నరులనుండి పుట్టిన
వారు తపము బలిమిఁ ♦ బరమపూతులై. 403

వ. ఇవ్విధంబునఁ బ్రతియుగమునందును బరస్పరసంతానంబు గలుగుచు నిద్ది మన్వంతరక్షయంబువఱకు నవ్యయం బై యుండు. మఱియు సుఖాయుర్బలరూప ధర్మార్థకామంబు లనునివి చతుర్యుగంబులందును ద్విత్రిపాదంబులుగ క్షీణించుచుండు. ఏకయుగధర్మంబు లాయాయుగసంధ్యాంశకాలంబువఱకుఁ దెలియుచుండు నిద్ది ప్రతిసంధిక్రమంబు చతుర్యుగంబులయం దీరీతిగని ధర్మసిద్ధులు తెలియుచుండు. ఈచతుర్యుగంబులు సహస్రగుణితంబు లైన నక్కాలంబు పితామహున కొక్కదినార్ధంబగు. రాత్రిప్రమాణంబు నంతియ. రాత్రియందు జడభూతంబు లై బీజావశిష్టంబు లై భూతంబు లుండు. చతుర్యుగలక్షణం బింతియ యని యెఱుంగఁదగు. ఈచతుర్యుగంబు లేకసప్తసంఖ్యాగుణితంబు లైన నొక్కమన్వం

తరప్రమాణం బగు. ప్రతియుగంబునందును ధర్మసిద్ధులు పూర్వయుగంబునం దెట్లు వర్తించు నట్లె వర్తిల్లుచుండు. ప్రతిసర్గంబును సృష్టిభేదంబు లెల్లఁ బంచ త్రింశ ద్భేదంబులు న్యూనాధిక్యంబులు లేకయుండు. అట్లె కల్పంబులు కృతాది యుగంబులతోడఁ బూర్వలక్షణంబులఁ గూడియుండు. ప్రతికృతయుగమునందును ధర్మవృద్ధియు నధర్మక్షయంబును సెన్నారు నట్లె తక్కుంగల యుగంబులందు ను నెఱుంగందగు. సకలమన్వంతరంబులం దివియె లక్షణంబు లని తెలియ వలయు. 404

సీ. ఒకయుగ మేఁగ వేఱొకయుగం బరుదెంచుఁ దత్స్వభావంబులు ♦ తనరు నట్లె
స్థిరముగ నుండక ♦ తిరుగుచుండును యుగజాలమ్ము లట్టులె ♦ జంతువితతి
ప్రళయమందు లయించి ♦ భావికాలంబునం దగుయుగోదయమున ♦ నవతరించి
మఱిమఱి క్షీణించి ♦ మరల వృద్ధినిఁ బొందుచుండు నీరీతి బ్రహ్మాండమందు

తే. సృష్టివిలయంబు లెప్పుడు ♦ చెలఁగుచుండు
ననువదించితి యుగములం ♦ దలరు లక్ష
ణాళి విస్తృతముగ నింక ♦ నఖలమనువు
లంతరించుట పుట్టుట ♦ ననువదింతు. 405

వ. అతీతానాగతమన్వంతరంబు లెల్ల నిప్పుడు పేర్కొనంబడినమన్వంతరలక్షణం బులను గూడియుండు. విశేషం బేమియును లేదు. కల్పంబుల తెఱం గింతియు. ప్రస్తుతకల్పంబురీతిని రాఁబోవు కల్పం బుండు నని బుద్ధిమంతుఁడు తెలిసికొనం దగు. ప్రతికల్పంబునందును బ్రతిమన్వంతరంబునందును దుల్యాభిమానంబులును దుల్యలక్షణంబులును గలజంతువు లుదయించుచుండు. మఱియు మన్వంతరాధి పతు లయి యున్నయష్టవిధదేవతలును, ఋషులును మునులును, స్వప్రయో జనంబులచేఁ దుల్యు లై యుండువారు. వారు వర్ణాశ్రమప్రవిభాగమ్ముల నొన రించుచు, ధర్మబోధ చేయుచుందురు. కల్పాధిపతి యగుమనువు వాని నెల్ల నరయుచుండు. వర్ణాశ్రమప్రవిభాగంబులును, యుగంబులును, యుగసిద్ధులును సృష్టిక్రమంబును విస్తారంబుగ నెఱింగించితి నని సూతుండు మునులతోఁ బలికి మఱియు నిట్లనియె. 406

యుగ త్ర య ల క్ష ణ ము.

చ. వినుఁ డిఁక మౌనులార ! పృథివీస్థలి నానురయక్షరాక్షసుల్
మనుజపిశాచసర్పము లమర్త్యులు లోనగుజాతు లేయుగం
బున కను వైనరూపములఁ ♦ బొల్చిరొ తత్పరిమాణ మెవ్విధిం

దనరునొ తెల్పువాఁడ నత♦తంబు మదిం దమి నొందఁజేసెదున్. 407

ఆ. వారిజీవితంబు♦ వరుసఁగా ద్విజధర్మ, సాధు దేవమాని♦సముదయముల
లక్షణములు యతుల ♦ లక్షణంబులు నెఱిఁ,గింతుఁ దెలియవచ్చి♦నంత దనుక.

క. ఉరగాసురగంధర్వా, మరయక్షాదులకును బరి♦మాణము నమ పై
వరిణాహోచ్ఛ్రియములఁదగఁ, బరఁగునుగృతయుగమునందు♦భవ్యం బగుచున్.

క. తొంబదియాఱంగుళము ల,నం బరఁగిననంఖ్య కుద్ది ♦ నాకులతను బృం
దంబులు స్వాంగుళమితి నె, న్నంబడు నన్నిఁటను గొలత ♦ నయహితమగుచున్.

క. ఇది స్వాభావిక మౌ నా, యదితిజులకు నీయుగంబు♦నందలిమనుజుల్
పొదలుదు రావరిమితి ని, య్యది కలియుగశేష మలర ♦ నవనిగతనరుల్. 411

క. సురతనువరిమితికంటెను, నరయఁగ హీనప్రమాణు ♦ లై విబలత నుం
దురు న వ్వన వ్వకాంగుళ, పరిమితి లోపించియుండుఁ ♦ బ్రజ్ఞయుఁ దఱుగున్. 412

సీ. కలిజాంగుళంబులఁ ♦ గ్రాలు దేవాసుర పరిమితి నూటయేఁ♦బది యెనిమిది [యుఁ
యుచ్ఛ్రియమున మఱి♦యును గృతయుగమున నరుల దేహ ప్రమా♦ణంబు దెలి
డెనుబది పై నాలు♦గే యంగుళంబు లాపాదమ స్తక మగుఁ ♦ బ్రతియుగమున
నది తగ్గుచుండు న♦ర్వాతీతము లనాగతములు నౌ యుగములఁ ♦ దనరుచుండు

ఆ. జేన లెనిమిదింట ♦ మానవకాయమ్ము
పాదమస్తకమ్ము ♦ వఱకుఁ దాళ
నవక మగునొ యెట్టి ♦ నరున కాజానుబా
హు వన నెగడు నాతఁ ♦ డుర్వియందు. 413

క. అతఁ డమరసంఘపూజ్యుం, డతులగుణాఢ్యుండు నగుచు ♦ నలరును గరిగో
తతితురగమహిషముఖజం,తుతతికి క్షయవృద్ధు లిట్లె ♦ తోఁచుయుగములన్ .414

తే. అమరు డెబ్బదియాఱంగు♦ళములు మూఁపు
రంబు తుదకును బొడువు న♦ర్వపశువులకు
నంగుళాష్టకతో త్సేధ ♦ మమరుహ స్తి
గణమునం దిట్లు పరిమితి ♦ గణనకెక్కు. 415

వ. తొమ్మన్నూటయాఱువదియంగుళంబులును, బంచాశద్వ్యవప్రమాణంబు నుత్సే
ధంబు సాధారణంబుగ సకలవృక్షంబులకుం గలిగియుండు. మనుష్యశరీరసన్ని
వేశం బెవ్విధి నలరు నాలక్షణంబు తత్త్వదర్శనంబువలన దేవతలకుం గూడ
నట్లె చెన్నారుచుండు. మఱియు బుద్ధ్యతిశయమున నలరు దేవశరీరంబు సాతి
శయం బగుమనుష్యశరీరం బనియే తెలియఁదగు. ఇట్లు దివ్యమానుషనంబం

ధంబు లగుభావంబుల ననువదించితి. పశుపక్షి ద్రుమగోఘోటకహస్త్యజావి
ముఖ్యంబు లీభూతలంబున యజ్ఞోపయుక్తంబులుగ నమర్పఁబడియె. దేశ
స్థానంబున మరల సృష్టియందు దేవత లుదయించుచుందురు. వారి యభిప్రా
యంబులు, దేహంబులు తత్ప్రమాణంబున మనోజ్ఞంబు లై యొప్పుచుండు.
ఆట్టిరూపాదులవి మనుష్యులయందునుగూడఁ బుణ్యాత్ము లొందుదురు గావున
శిష్టలక్షణంబులు వినుం డని సూతుండు వెండియు నిట్లనియె. 416

సీ. బ్రహ్మవాచక మయి ♦ పరఁగునశ్ఛబ్ద మయ్యది వాచ్యవాచకం ♦ బనఁగ నొప్పు
సంబంధమును గల్గి ♦ సాజాత్యమునఁ దగు వారు సచ్ఛబ్దైక♦వాచ్యు లగుదు
రవ్వారి దశవిధ♦యంబుల నష్టలక్షణకారణంబుల ♦ శాంతి నూని
క్రోధమెఱుంగక♦కుతుకంబు నొందుచు విజితేంద్రియులు నయి ♦ వెలయుచుంద్రు
తే. బ్రాహ్మణక్షత్రియార్యులు ♦ పరమధర్మ
ములను సామాన్యసద్ధర్మ♦ములను గూడి
యుంద్రు గాన ద్విజాతు లై ♦ యొప్పుచుండు
వార లీరీతి ద్విజులు చె♦న్నారుచుండ్రి. 417

క. మనుజుఁడు ధర్మజ్ఞుం డనఁ, దనరును శ్రౌతంబు స్మార్త♦ధర్మంబు నెఱిం
గిన కతన మఱియు విద్యా, ధనమును సాధింపఁబరఁగు ♦ ధర సాధు వనన్. 418

క. గురుహితుఁడు బ్రహ్మచారిగఁ, బరిగణితుం డౌ గృహస్థు ♦ భవనాగతభూ
సురపూజనాదికృత్య, స్ఫురణము సాధింపఁ గీర్తి♦శోభితుఁ డగుఁజా. 419

క. వనమునఁ దపంబు సాధిం, చిన వైఖానసుఁ డవంగ ♦ స్థిరకీర్తిఁ గనుఁ
ఘనయోగసాధనంబున, కనువగుయత్నంబుఁ జేయు ♦ నతఁడె యతియగున్. 420

తే. ఇట్టు లాశ్రమధర్మంబు ♦ లెల్లఁ దమిని, సాధనము చేయువారె పో ♦ సాధువులనఁ
బరఁగుచుందురు వారలె ♦ బ్రహ్మచారి, యన గృహస్థ వైఖానసు♦లనయతియన.

చ. సుర పితృ మాని మానవులు ♦ శోభిలుధర్మ మెఱుంగలేరు ను
మ్మరయఁగ భిన్నదర్శనత ♦ నందుట ధర్మ మధర్మ మన్న యీ
నిరుపమశబ్దముల్ వఱలు ♦ నిర్మలరీతిఁ గ్రియాత్మకంబు లై
బరున చరింతుఁ గర్మముల ♦ వైభవమెల్లఁ బరిస్ఫుటంబుగన్. 422

— శ్రౌత స్మార్త ధర్మ నిర్ణయము. —

సీ. కుశల మా కర్మంబె ♦ కోవిదుల్ పొగడఁబడు ధర్మ మన సకలశీల మైన ♦ యది యధర్మ
ముఖుండు ; ధారణా♦ర్థాత్మక మౌ ధృతి ధాతు వయ్యది కీర్తి♦తంబె యగును
శబ్దశాస్త్రంబునఁ ♦ ఇది వధారణము సాత్త్వికము వధర్మంబు ; ♦ ధరణి నిష్ట

ఫలసాధనమ్మునఁ ♦ బరఁగును ధర్మం బటంచు నిర్దేశించి ♦ రమలమతులు
తే. లలి సధర్మం బనిష్టఫ♦లంబుఁ గూర్చు
నందు రాచార్యు లన వృద్ధు ♦ లాత్మవంతు
లును నలోలు లదాంభికు♦లును ఋజువులు
శాస్త్రవిద్వర్యులును నయి ♦ క్ష్మాతలమున. 423
ఉ. తానుగ నాచరించుచును ♦ దానిని లోక మెఱుంగునట్లు సం
స్థానము నొందురీతిఁ దగ ♦ స్థాపనచేయుచు వేదశాస్త్రసం
తాన మొనర్చి సత్యనిర♦తిం బగుపూన్కి నెసంగునాతఁడే
మానితుఁ డాతఁడే ఘనుఁడు ♦ మానధనుం డతఁడే తలంపఁగన్. 424
క. అతఁ డాచార్యుం డనఁబడు, నతులితధర్మస్వరూపు ♦ లగుభూసురులా
తతిరీతి నిర్ణయించిన, గతి వెలయును ధర్మశాఖ ♦ క్ష్మాస్థలమందున్. 425
క. శ్రౌతస్మార్తాత్మక మై, ఖ్యాతిం గనుధర్మభూరు♦హం బందుఁ దగన్
శ్రౌతము దారజ్వలనా, త్యాతతసంబంధతన్ మ♦హానియతి మెయిన్. 426
క. యమనియమాత్మకవర్ణా, శ్రమవివిధాచారములను ♦ స్మార్తం బని ధ
ర్మము పిలువంబడు మఱి శ్రౌ, తము పూర్వశ్రుతమటంచుఁ ♦ దనరును ఖ్యాతిన్.
క. మునిసత్తము లీవిధమున, ననుపమధర్మస్వరూప ♦ మభివర్ణించెన్
లివు మవల ఋగ్యజుస్సా, మనికర మంగమ్ము వేద ♦ మండలి కెల్లన్. 428
క. గతమనుకాలవిచార, ప్రతతుల మది నెఱిఁగి మనువు ♦ ప్రజలకు నెల్లన్
హితముగఁ దెలిపెనుగానని, ధృతి ధర్మము స్మార్తమనుచుఁ ♦ జెప్పంబడియెన్. 429
తే. అదియె వర్ణాశ్రమవిభాజ♦కాయతంబు, మఱియు నద్దియె బహువిధ♦మార్గములను
వెలయు నం దొక్కభాగంబు ♦ చెలఁగుశిష్ట, సమ్మతాచార మనుపేర ♦ నరసగతిని.
సీ. శేష మనఁ శబ్దంబు ♦ శిష్ట మ్మనంబడు శిష్టశబ్దార్థంబె ♦ శేష మనఁగ
మన్వంతరమున భూ♦మండలి శేషించి ప్రళయబాధలఁ జిక్కఁ♦బడనియట్టి
ధార్మికుల్ లోకసం♦తానకారణమున కయి యున్నసప్తర్షు ♦ లాది యైన
మాననీయులు మహా♦మతిమంతులే శిష్టు లనఁబడు మంత్ర ♦ మన్వాదు లైన
ఆ. శిష్టవరులు దేనిఁ ♦ జేరి తా మాచరిం
చిరో తగంగ నదియె ♦ పరమధర్మ
మనఁగఁ గీర్తనీయ ♦ మట్టి దయ్యె నీరీతిఁ
బరఁగు స్మార్తధర్మ♦పద్ధతు లిల. 431

సత్యాదులక్షణములు.

వ. త్రయీవార్తయు, దండనీతి యాగంబులును, వర్ణాశ్రమాచారంబులును, బూర్వమునులచే నాచరింపఁబడుకతంబున శిష్టాచారం బనంబడియె. 432

క. దానదయాసత్యతపో, జ్ఞానేజ్యలు విద్య యఘము ♦ నమయించెడు స
న్మానిత మౌ వ్రజనంబును, జానుగ నీయష్టకంబు ♦ చను ధర్మమనన్. 433

వ. పూర్వోక్తాష్టకంబు శిష్టాచారలక్షణం బని యెఱుంగవలయు. ప్రతిమన్వంతరంబునఁ బూర్వమనుకాలశిష్టు లగుమును లాచరించుట శిష్టాచారనామంబు సార్థకం బై యుండు. శ్రవణంబువలన శ్రౌతంబును, స్మరణంబువలన స్మార్తంబు ననంబడు. ఇజ్యావేదాత్మకంబు శ్రౌతం బయ్యె. వర్ణాశ్రమాచారాత్మకంబె స్మార్తం బనంబరఁగు. ఇంక ధర్మప్రత్యంగంబుల వివరించెద నాకర్ణింపుం డని సూతుండు వెండియు నిట్లనియె. 434

చ. గతసమయంబునం దయిన ♦ కార్య మెఱింగి జనప్రతీతి తో
వితమున నుండు నావిధము ♦ వేమఱుఁ దా విని యుండియున్ మనో
గతబహుసంశయంబుల వి♦కార మడంపఁగఁ బ్రశ్నచేయ దు
ష్కృతమతి దాఁచ కెవ్వఁ డిడు ♦ నేర్పడ నుత్తర మద్ది సత్య మౌ. 435

తే. బ్రహ్మచర్యము మౌనజ♦పంబు లట్టు
లే నిరాహార మను నివి ♦ యే భయంక
రములు దుస్సాధ్యములు నయి ♦ క్రాలు తపము
నకును లక్షణములు ముని♦నాథ వినవె. 436

సీ. ద్రవ్యహవిస్సులు ♦ దక్షిణబుగ్యజుస్సామముల్ పశువుల ♦ సమితి బుత్వి
జులు వీరికూడిక ♦ వెలయు యజ్ఞంబన నాత్మతుల్యంబుగ ♦ నాత్మమిత్ర
శత్రువులందును♦సమదృష్టి వెలయించు టదియెఘృా దయయందు♦రాత్మవిదులు
బలవంతపఱచినఁ ♦ బరిభవించినఁ గోప మొందక హింసింప ♦ నూలుకొనక

తే. వాఙ్మనఃకర్మముల నొక్క ♦ వరుసనుండు
టదియె క్షమ యుత్తమం బగు ♦ నదె తితిక్ష
సర్వజనసమ్మతం బయి ♦ క్షమ తెలంగు
నీగుణంబులు గలవాఁడె ♦ యెసఁగు జగతి. 437

చ. ధనము నిజేశరక్షణను ♦ దద్దయు నొప్పినఁ గార్యసంగతిన్
మనమున విస్మృతిస్ఫురణ ♦ మైకొన రక్షణ చేయకున్నఁ ద

ద్ధనము పరస్వ మంచు మమ♦తన్ గొనకుండుటయే యలోభమం
చు నుతిఁ దగంగఁ గాంచు నిది ♦ చొప్పడు నేరి కతండె ధన్యుఁడా. 438

తపో దాన లక్షణములు.

చ. మనమునఁ జింతఁబూనుటను ♦ మానుట జల్పము లాడకుంట మై
థున మనువాక్యమే మదికిఁ ♦ దోఁచక యుండుట బ్రహ్మచర్యపా
వననియమంబుఁ గర్మతతి ♦ వారక మానుట భవ్య మౌ తపం
బని ఘనసంస్తుతిం గనుచు ♦ నాత్మసమానము లేక వర్తిలున్. 439

క. తనకై పరులకునై యే, ఘనధిషణుని యింద్రియముల ♦ కాండం బెపుడై
నను మిథ్యాకార్యరతిన్, గనకుండునొ యట్టు లుంట ♦ గ్రాలు శమ మనన్. 440

వ. ఎవం డీయష్టహేతువులందును బ్రాగుక్తదశవిషయంబులందును దగులక తత్ప్రీతిహాతి నొందక యుండు నతండు జితాత్ముం డని చెప్పంబడు మఱియును. 441

తే. ఎద్ది యాత్మకుఁ బ్రియ మయి ♦ యెనఁగు చుండు
న్యాయసంపాదితంబు నౌ ♦ నట్టిధనముఁ
దనరుభక్తినిఁ బ్రతిగృహీ♦తకు నొసంగు
టదియె దానంబు నాఁ బల్కు ♦ రార్యజనులు. 442

సీ. దానంబు మూఁడువి♦ధంబులఁ దగుజ్యేష్ఠమధ్యమాధమముల ♦ మమత ముక్తి
కై చేయునది జ్యేష్ఠ ♦ మై యెప్పు భూతహితంబునకై చేయు ♦ దాన మగును
మధ్యమం బనుపేర ♦ మఱి స్వార్థసిద్ధికై చేయఁ గనిష్ఠసం♦జ్ఞకము ధర్మ
మెది శ్రుతిస్మృతులకు ♦ హిత మయి వర్ణాశ్రమాత్మకమును నగు ♦ నదియె సాధు

ఆ. సమ్మతంబు గాఁగ ♦ నిమ్మహి విఖ్యాతి, నందు నద్ది శిష్టు ♦ లాచరించు
నట్టివిమల మైన ♦ యాచారమున కను, గుణము గావలయును ♦ గుఱుతు లివియె.

చ. తనకు సుఖంబు దేన నగు ♦ దాని నుతించుట, నిష్ట మే దిడున్
మనమున దానిపై నలుక ♦ మానుట యుండుట యివ్వి లేక యే
జనుఁడు విషాదతాపముల ♦ సంతతమున్ సమదృష్టిఁ జూచు న
య్యనఘుఁడె పో విరాగి తగ ♦ నారయ నద్దియె పో విరక్తి నాన్. 444

క. కృతకర్మము లకృతంబులు, జతపఱచి పరిత్యజింప ♦ సన్న్యాసం బౌ
ఱితిఁ గుశలాకుశలంబుల, మతి వీడుట న్యాస మంద్రు ♦ మహనీయు లొగిన్.

వ. అచేతనంబు బహువికారంబు నగు నీతనువునం దవ్యక్తంబు లగు విశేషంబుల నెఱింగి చేతనాచేతనాన్యత్వ విజ్ఞానంబు గలిగి యుండుట జ్ఞానం బనంబడు నీవిధంబున ధర్మప్రత్యంగమ్ముల లక్షణంబు వివరించితి. స్వాయంభువమన్వంత

రంబున ధర్మతత్త్వజ్ఞు లగుమునులచే నెఱిఁగింపఁబడినవిధి నెఱిఁగింతు ప్రతిమన్వంతరంబునందుఁ జాతుర్హోత్రంబునకును, జాతుర్విద్యకును శ్రుతి వేఱువేఱగుచుండు. ఋగ్యజుస్సామములు ప్రతియుగమందును భిన్నత్వము నొందు. శతరుద్రీయంబుమాత్ర మాభూతసంప్లవంబు నట్లెయుండు. మఱియు ద్రవ్యస్తోత్రంబు, గుణస్తోత్రంబు, ఫలస్తోత్రం, బాభిచారికస్తోత్రం బని స్తుతి చతుర్విధంబుల నలరు. సర్వమన్వంతరంబులయందు దేవత లెట్లు భిన్నరూపంబుల వర్తింతు రట్టివారి కనుగుణంబు లగుస్తోత్రంబుల నలువ నిర్మించుచుండు. ఇట్లె మంత్రగణంబులకు నాల్గుతెఱంగుల నుత్పత్తి యలరుచుండు. 446

సీ. ఉగ్రతపస్సుల ♦ నొనరించు మౌనుల మ్రోలఁ జతుర్వేద♦ములయు మంత్ర
ము లుభయానంతోష♦ములను దుఃఖంబున సుఖమున మఱియును♦శోకమునను
వెలసె నీకారణ♦ముల నింక ఋషులకుఁ దారకాహ్వయ మగు♦దర్శనమున
నలరు ఋషిత్వంబు ♦ ననువదించెద లక్షణములతోడ గణించి♦నమునులు మఱి

ఆ. భావిమునులు వీరు ♦ పంచవిధంబులఁ
బరఁగుచుండ్రు గాన ♦ వారిజనన
మతివిచిత్ర మమల♦ మతిపుణ్యదము నగు
వినిన భూరికీర్తి ♦ వృద్ధి యగును. 447

వ. త్రిగుణంబులు సమభావంబు నొందుట మహాప్రళయం బనంబడు. అప్పుడు వేదంబు లవిభాగంబులై యేకత్వంబు నొందు. అనిర్దేశ్యం బగుతమస్సు వ్యాపించియుండు. జ్ఞానం బబుద్ధిపూర్వం బయి యొప్పు. జ్ఞానంబుచేత బుద్ధిపూర్వకం బగు. కావున నవి రెండును మత్స్యోదకంబులువోలె నవినాభావసంబంధంబుగ నుండు నని యెఱుంగవలయు. జ్ఞానాధిష్ఠితం బగుజంతువు గుణాత్మక మయి ప్రవర్తించు. కారణత్వంబువలన దానికార్యంబు వర్తిల్లు. విషయిత్వమువలన విషయంబులు, నర్థత్వంబువలన నర్థంబును నట్లే వర్తిల్లు. ఇంద్రియాత్మకంబు లగుభేదంబులు ప్రావణీయకాలంబువలన సిద్ధించు. ఆమీఁదఁ గ్రమంబుగ మహదాదులు వ్యక్తంబు లగు. మహత్తువలన నహంకారంబును, దానినుండి భూతేంద్రియంబులు నావిర్భవించు. భూతంబులవలన భూతభేదంబులు గలుగు. ఇ ట్లెల్లజీవులు పరస్పరంబుగ నుత్పత్తి యగుచుండ్రు. అంత సంసిద్ధకార్యకరణుం డై యీశ్వరుండు వెలుఁగొందు. ఉల్ముకంబువలనఁ ద్రుటు లనేకంబు లేక కాలంబున నుత్పత్తి యగున ట్లొక్కకాలంబు కారణంబున నీక్షేత్రజ్ఞులెల్ల వికారంబు నొంది రంత. 448

చ. మిడుఁగుఱుఁబుర్వు చీఁకటిని ♦ మించి వెలింగెడునట్లు గాఁగ జీ
వుఁడు నలరారు నిన్నమతిఁ ♦ బోల నతండె శరీరి దివ్యతే
జుఁడు సకలజ్ఞుఁడై జగమె ♦ శోభిలు గేహము దాని ద్వారమం
దుడుగక దా విభుం డగుచు ♦ నుండు స్వతంత్రుఁడు చూచు నెప్పుడున్. 449

తే. ఘనతమఃపారమున విల♦ఉణత వెలుఁగు
నందె నివసించి జ్ఞానమ♦యాంగుఁ డగుచు
స్థిరత నుండును సర్వజ్ఞుఁ ♦ డరయ నతఁడె
పలుఁబలుకు లేల యాతండె ♦ పరమగతియు. 450

క. వినమే "తమసో౽౦ తే" యని, యనువాదము సేయుచుండు♦నామ్నాయము లా
తనిచరిత మిట్టు లింకను, వినిపించెద సృష్టిరీతి ♦ విశ్రుత మగుటన్. 451

సీ. అంత నాతనిబుద్ధి ♦ యావిర్భవించె నైశ్వర్యవైరాగ్యవి♦జ్ఞానధర్మ
ములను చతుర్విధం♦బుల నివ్వి నాల్గు సాంసిద్ధికంబులును వి♦జ్ఞేయములును
నగు నీశ్వరున కిట్టు ♦ లమ్మహాత్ముఁడు శరీరములోన వ్యాపించు ♦ టమలసిద్ధి
యని చెప్పఁగాఁబడు ♦ నందఱ కాతఁడె జ్ఞానసిద్ధుల నిడు ♦ మానితముగఁ

తే. బొల్చు నట్టిక్షేత్రజ్ఞాన♦మున నితరులఁ
ద్రోచుచుండును గావునఁ ♦ బురుషుఁ డయ్యె
బుద్ధి వ్యాపించి యుండుట ♦ బోధరూపుఁ
డయ్యె సర్వజ్ఞుఁ డగు నెల్ల ♦ నతఁ డెఱుఁగుట. 452

వ. అట్లు క్షేత్రజ్ఞానసంయుక్తుం డై క్షేత్రజ్ఞుండు సకలవ్యాపకుం డయ్యె. వివృత్తి
సమకాలంబును బుద్ధిచే నెఱింగి స్వయంభూతుం డగువాఁడు ఋషి యనంబడు.
జ్ఞానసాగరపారంగతుం డగుట పరమర్షి యని చెప్పంబడు. ఋషతి ధాతువు
గత్యర్థబోధకంబు. స్వయంభూతుండు గావున ఋషి యనియుఁ జెప్పనొప్పు.
ఋషిత్వంబన స్వయంభూతవిజ్ఞానధర్మ్యం బయ్యె. ఈశ్వరునివలన నుద్భవించిన
ఋషులు బ్రహ్మమానసపుత్త్రు లనంబడుదురు. ఏమహాత్ములు సకలసద్గుణంబుల
జ్ఞానసారంబు నొంది రట్టివారు మహర్షు లనంబడుదురు. వారు పరమజ్ఞానంబుఁ
గన్నబుద్ధిధనంబు గలవా రని యెఱుంగవలయు. మఱియు నాఋషిపుత్త్రికులు
మానసపుత్త్రులు నౌరసు లని యిరుదెఱంగు లైరి. వారి కహంకారతపంబులు
గలిగి యుండు. అందువలన భూతాదినిఁ దత్త్వదర్శనంబువలన సత్యర్షులు వ్రా
క్యతము లైరి. ఋషిమిథునసంభూతులు ఋషిపుత్త్రులును, ఋషీకులు నసం
బరఁగుదురు. వారు తన్మాత్రలు సత్యంబు నెఱింగిరి. ఋషీకులతనూజాలును

ఋషిపుత్త్రికు లని యెఱుంగవలయు. తత్త్వవిశేషంబులు సత్యంబు నెవరి యందుఁ బ్రకాశించు, శ్రుతిపారంబు నెవరు గాంతు రట్టిమహాత్ములు పరమర్షు లనంబడుచుందురు. అవ్యక్తమహదహంకారభూతేంద్రియాత్మలచే వారిజాతి పంచవిధం బయ్యె. ఇంక బ్రహ్మమానసపుత్త్రిల నామధేయంబు లెఱింగింతు సావధానంబుగ నాకర్ణింపుఁ డని సూతుం డిట్లనియె. 453

బ్రహ్మమానసపుత్త్రులు.

ఆ. అత్రి భృగు మరీచు ♦ లంగిరసుండును
మను వసిష్ఠ దక్షు ♦ లనఘుఁ డైన
పులహమునియుఁ గ్రతువుఁ ♦ బొల్చు పులస్త్యుండు
ననెడువీరు పదుగు ♦ రయిరి సుతులు. 454

చ. శతధృతిమానసాత్మజులు ♦ జ్ఞానధనుల్ పరతత్త్వవిద్వరుల్
సతతము లోకభావుకవి♦శాలత రేఁప మనస్సరోజ లు
న్నతపదవీనియుక్తులు స♦నత్వరవీర్యులు నాట వార లీ
ఖ్యాతిఁ బరమర్షు లంచు నుతిఁ ♦ గెందిరి లోకమహోపకారతన్. 455

వ. వీ రీశ్వరు లనంబరఁగుదురు. వీరిపుత్త్రిలు ఋషు లన నొప్పుదురు. వారినామం బుల తెఱం గెఱింగించెద. 456

సీ. కావ్యబృహస్పతుల్ ♦ కర్దమచ్యవనులు వామదేవోతథ్య♦వాలఖిల్య
శక్తినామకులు వి♦శ్రవసుండ పాస్యోశిజులు సర్వతుండు నా ♦ నలరు ఋషులు
తపముచేతను ఋషి♦త్వముఁ గాంచి రింక నిమ్మహనీయమునుల కా♦త్మజులుగలిగి
రవ్వారును ఋషీకు ♦ లనఁ జెలంగిరి భరద్వాజుండు బృహదుక్థ్య♦వత్సరులును
తే. శాంశపుండు దధీచి వా♦జశ్రవసులు
శుచియు నగ్నహూపరాశరుల్ ♦ శుభ్ర తేజు
లగుశరద్వతమునియు వ♦శ్యాశ్వవైశ్ర
వణులు దీర్ఘతముండు నాఁ ♦ బరఁగు మునులు. 457

క. సత్యప్రవర్తనంబున, నిత్యం బగుఋషిత నొంది ♦ నెగడిరి ధరణిన్
సత్యప్రవృత్తి యన సం, స్తుత్యం బని యెఱుఁగఁదగు వి♦భూతాఘము నా.
తే. పైని వాక్రుచ్చి నట్టియ♦ప్పరమమునులు
మఱి ఋషీకులు నాఁబడు ♦ మాన్యతములు

జ్ఞానరూపవిరాజితుల్ ♦ సత్యనిరతు
లనఁ జెలంగిరి వారిమ♦హాత్త్వ మరుదు. 459

వ. వీరు మంత్రకర్తలు. మఱియు భృగు కావ్య ప్రచేతసులును, రుచికాత్మవంతులును, ఔర్వజమదగ్ని విద సారస్వ, తార్ష్టిషేణ, యుధాజి ద్వీతహవ్య సువర్చసులును, వైన్యపృథు దివోదాసులును, బాధ్యశ్వ, గృత్సమ, శౌనకులు నను నీపందొమ్మండ్రుగురు భృగువులు. వీరు మంత్రవాదులనం బరఁగుదురు. అంగిరోవైద్యగ భరద్వాజ బాష్కలులును, ఋతవాక గర్గ శిని సంకృతి పురుకుత్సులును, మాంధాతయు, నంబరీషుండును, యువనాశ్వ పౌరకుత్సులును, త్రసద్దస్యు, దస్యుమంతులును, సహార్యమానియు, నజమీఢ, తుక్షయ కపి వృషాదర్భ విరూపాశ్వ, కణ్వముద్గలోధ్యసన ద్వాజవాజశ్రీవసులును, నయాస్య, చక్రవర్తి, వామదే, వాసిజ, బృహదుక్థ్య, దీర్ఘతమ, కక్షీవంతులను నీముప్పది ముగ్గురు నాంగిరసులు మంత్రకర్తలు నయి వెలయుదురు. 460

సీ. కాశ్యపు లార్వురు ♦ కాశ్యపవత్సారులును నైధ్రువుఁడు రైభ్యుఁ♦డును నసితుఁడు
దేవలుండును వీరు ♦ పావనమానసుల్ బ్రహ్మవాదులు నయి ♦ పరఁగువార
లత్రి యర్చనసుండు ♦ శ్యావమోగవిష్ఠిరు లావిహోత్రరుఁ డన ♦ నలరుమునియుఁ
బూర్వాతిథియు నాఁగఁ ♦ బొల్చు మహర్షి వీరాత్రు లనంగ మ♦హార్షు లఖిల

తే. మంత్రకారులు మహనీయ♦మతులు మఱి వ
సిష్ఠశక్తి పరాశరుల్ ♦ నిష్ఠఁ దనరు
నింద్రశబ్దంబు మున్నుగా ♦ నెనఁగు ప్రమతి
యనఘుఁ డైనభరద్వసుం ♦ డనెడు నతఁడు. 461

క. వరమతి కుండినమైత్రా, వరుణాఖ్యమునిద్వయంబు ♦ భాసిలు నీయే
డ్వురు బ్రహ్మవాదు లగుచును, బరఁగుదురు వసిష్ఠు లనెడు♦వారలె వీరల్. 462

వ. గాధేయుం డగువిశ్వామిత్రుండును, దేవరాతోద్గలమధుచ్ఛందసులును, నఘమర్షణ, నాష్టక, లోహితక, తకోల, దేవశ్రీవసులును, రేణుపూరణధనంజయు లను నీపదుమూవురు కుశికు లనం బరఁగు మునులు. వీరిని ధర్మిష్ఠులుగ నెఱుంగవలయు. అగస్త్య, దృఢాయు, రిధ్మవాహు లనునీముప్పురు బ్రహ్మిష్ఠులు అగస్త్యు లనంబరఁగుచుఁ గీర్తిసంపన్ను లై యుందురు. వైవస్వతపురూరవను లనునిరువురు క్షత్త్రియులు మంత్రవాదు లన నొప్పుచుందురు. భలందనవత్సనంకీలు లనుముప్పురు మంత్రకర్తలు వైశ్యులు. ఈనవతిసంఖ్యాకమునులు మహా

త్మ లని చెప్ప నొప్పుదురు. మంత్రకర్త లని మున్ను పేర్కొనఁబడినవారు వీ
రలే యని యెఱుంగఁదగు నింక ఋషిపుత్త్రుల తెఱం గెఱింగించెద నని సూ
తుం డిట్లనియె. 463

ఋషిపుత్త్రులు.

క. మునివర్య! విను ఋషీకుల, తనయులు ఋషిపుత్త్రు లనఁగఁ దనరుదు రవ్వా
రిని గొనియాడఁగ శుభమగు, ననఘుల భూసురుల వారి యభిధానములన్. 464

సీ. భార్గవసాంకృత్య పైలజాజలులు సంధ్యాస్తియు నటఁ బరాశరుఁడు యాజ్ఞ
వల్క్యవమన్యువుల్ బాష్కలిమాఠర మాండూకు లింద్రప్రమతియు శోక
పాణి శాకలి నైల పౌలా, లకులు పన్నగులు మఱి పతఙ్గంతులును వీరు
షడశీతిసంఖ్యన్ చంద్రులు బ్రాహ్మణుల్ బహ్వృచుల్ సాంద్రత వన్నమాహి
ఆ. తాత్మ లయి శ్రుతర్షు లనఁగ నొప్పుచు నుంద్రు
వీరికీర్తి జగతి వెలయుచుండు
మఱియు భూరినియతి మహితుల మౌనుల
నెఱుకపఱతు వినుఁడు హితము మెఱయ. 465

వ. వైశంపాయన లౌహిత్య, కంఠకాల, వశావధ, శ్మశానవతి, పలాండువులు, నాలం
బికమలాపతులును, వారిశిష్యప్రశిష్యులును, షడశీతిసంఖ్యాకశ్రుతర్షులు వీరు
బ్రహ్మర్షులును, చరకాధ్వర్యులు నయి యొప్పుచుందురు. జైమిని భరద్వాజ
కావ్య పౌష్యంజి హిరణ్యనాభి కౌశల్యలౌగాక్షి కుసుమి లాంగలి శాలిహోత్ర
శక్తిరాజ భార్గవులును, సామగాచార్యు లగుపురూరవసుం డనురాజును వీరి
శిష్యప్రశిష్యులును నలుబదియాఱుగురు శ్రుతర్షు లనంబడుదురు. కౌశతి కంక ము
ద్గ, కుండక పరాశర లోభాలోభ ధర్మాత్మ బ్రహ్మబల కుంథల మదగల మా
ర్కండేయు లను నవతిసంఖ్యాకమునులు బ్రహ్మచారులు హోత్రవత్పరిగణితు
లగుచుందురు. వీరు చరకాధ్వర్యులు బ్రాహ్మణానుమంత్రంబుల నానక్తు లయి
యొప్పుదురు. చటాభి సుమతి, దేవవరానుకృష్ణాయువులును, వసుభూమి, వ్రతి,
కృతులును, సుకుమాలిబాష్కలులు లనువీరు చరకాధ్వర్యకాధ్వర్యులు, బ్రహ్మ
చారులు నయి యుందురు. వైయాసిక శుక, లౌక్షి, భూరిశ్రవస్సోవిరతునాంత
కృధౌమ్యకాశ్యపులు, నారణ్యనామకులు, నిల, కోపమన్యువులు, భార్గవ, మ
ధుక, పింగ శ్వేతకేతుప్రజాదర్పకహోత్రయాజ్ఞవల్క్యశౌనకానంగ, విరజాలు
ను లనువీరు మధ్యమాధ్వర్యులు నవంబడుదురు. దేవమాతయు, బలాపయు,

మానవియు, నూర్వశియు విశ్వరూపయు మద్గలానుజీవలును యశస్విని యగు
తారయుఁ, బ్రతిమేధియు, మార్గయు, సుజాతయు, మహాతపయు, లోపాముద్ర
యు, ధర్మజ్ఞయుఁ, గౌశీతికయు ననువీరు బ్రహ్మవాదినులు నప్సరసలును రూప
సంపద్విరాజమానలు నై యుందురు. 466

చ. మునివర ! తెల్పినాఁడఁగద! ♦ ముఖ్యుల గొందఱ వీరు మానిరా
ట్తనయులు వేదశాస్త్రముల ♦ తత్త్వ మెఱింగి పఠించువార లిం
కను ఋషు లెల్ల సత్తపసు ♦ గ్రాలఁగ నొప్పుచు మంత్రవక్తలం
చును బహుకీర్తిఁ గాంచెదరు ♦ సూనృతలోలురు నై చెలంగుచున్. 467

ఆ. మఱియు ఋషికు లెల్ల ♦ మానివంశాళులే
యగుదు రింక వారి ♦ యనుఁగునుతులు
మంత్రపఠనరతులు ♦ మాన్యులు నై యుందు
వారు ఋషులతోడఁ ♦ గారు సములు. 468

చ. మునులు తదాత్మజుల్ మునిస♦మూహముతో నరివచ్చుచున్ మనో
జ్ఞనయము గల్గు నాఋషిక♦సంతతి వెల్గెడు నీరినుండియే
ఘనతమ వేదవాక్యములు ♦ గల్గె నటంచు నెఱుంగు మింక వీ
రనఁ గడు మంత్రదృష్టులు మ♦హాత్ములు నై తనరారువా రిలన్. 469

సీ. ఆజ్ఞాప్రయుక్తమై ♦ యద్వైతమై దీప్తమై గభీరార్థశ♦బ్దాంగమగుచు
నత్యంత మహరోత్థ♦మై లింగమై నామమై పరిదానంబు♦నై సమస్త
భూతాన్యభూతమై ♦ ఖ్యాతమై మఱి నిరుక్తప్రోక్తమాన్యతా♦త్పర్యమగుచు
వఱలుస్వాయంభువు♦వాక్యమం చెఱుఁగుము నామవిభక్తిమం♦త్రయుతమగుచుఁ

ముని మానవ వాక్య భేద నిరూపణము.

తే. దనరి ప్రత్యక్షము నభిహి♦తంబు నైన, యదియె మునివచనం బన♦నలరుచుండు
బహుళనైగమశబ్దని♦పాతమగుచు, వఱలునదియె ఋషీకుల♦వచనమండ్రు. 470

క. ఘనవంశయ మస్పష్టం, బును జింతాస్పదము నగుచుఁ ♦ బొల్చును ఋషిపు
త్త్రినిచయవచనమ్మంచును, మనమున నెఱుఁగంగవలయు ♦ మఱియును వినుమీ.

తే. హేతు దృష్టాంత బహుళమై ♦ యొసఁగి చిత్ర
శబ్దము నపార్థకంబు న♦శక్తము నగు
వాక్య మది మానుషం బని ♦ పలుకఁ దగును
మానినాయక ! తెలియు మిమ్మాడ్కి మదిని. 472

సీ. ఉత్కర్షనైచ్యంబు ♦ లొప్ప జాతివ్యత్యయప్రభవులును మ♦హత్త్వమునను
ఋషిధర్మమొందుచు ♦ నెనఁగువారలు మిశ్రులని చెప్పఁబడుదురు ♦ జననదుఃఖ
శతిచికిత్సనమును ♦ దత్త్వవిద్గురుబలమునఁ బ్రవర్తన మొందు♦చును నితాంత
భూతభవ్యజ్ఞాన♦మును నయి రొప్పారు వాక్యమ్ము మిశ్రుల ♦ వాక్య మంద్రు
తే. పూర్వకాలికు లైనట్టి ♦ బుధులుగాన, నివ్విధంబును మది నిల్పి ♦ యితరులకును
బోధసేయంగఁ దగుఁదీనిఁ ♦ బూజ్యబుద్ధి, వినిన సకలార్థసిద్ధులు ♦ వెలయు టరుదె.
మ. స్మృతిశాస్త్రంబు రచించి స్వీయమహిమం ♦ జెలొ్వంది సర్వజ్ఞులై
క్షితి నెందేనిఁ జరింప నేర్చి యతుల ♦ స్ఫీతోపకారక్షమా
యతయోగంబునఁ బొల్చువారు ఋషులై ♦ హర్వొందుచుందు ర్బృహ
స్పతిసారస్వతశుక్రనామకులునుఁ ♦ వ్యాసుండు సత్కీర్తులై. 474
ఆ. వ్యాసనామములను ♦ వఱలుచుందురు శాస్త్రి
ములఁ బ్రణయనమునను ♦ భూతలమునఁ
బరఁగువారు పిల్వఁ♦బడుచు వేదవ్యాసు
లనఁగ భూరికీర్తి ♦ నలరువారు. 475
క. మేధాధికులై సంతత, సాధితపురుషార్థు లగుచు ♦ సదవరజులునై
యీధాత్రి విభవయుతి నా, రాధితులే ఋషు లనంగ ♦ రాజిలువారల్. 476

వేదముల లక్షణములు.

చ. పురుషుఁడు మౌనిభావనముఁ ♦ బొందఁగఁ గారణముల్ వయస్సునుం
దరుణముఁ గావు సన్మతియు♦తం బగుశీలము పొందు నవ్వఁ డా
పురుషుఁడె శైశవంబుఁ దగఁ ♦ బొందినను శ్రుతవంతుఁ డై యశ
స్స్ఫురణఁ జెలంగుచుం ఋషిత♦శోభిలు నంచు నెఱుంగఁగా నగున్. 477
సీ. అక్షరసంపద ♦ ననుపొందఁ బాదంబు లలరుమండఁ బ్రయుక్త ♦ మై మఱి విని
యుక్తావసాన మై ♦ యొప్పునయ్యది ఋక్కు పాదాక్షరనియతిఁ ♦ బడయకెద్ది
యొప్పుచుఁ దగ నని♦యుక్తావసాన మై కరణసంఘముచేతఁ ♦ గ్రాలుమంత్ర
మది యజు స్సనఁబడు ♦ సర్వాల హ్రీంకృతి ప్రణవగీతులు మఱి ♦ పరమ మైన
ప్రస్తావమును దగు ♦ ప్రతిహోత్రమును నుపద్రవనిధనంబు ని♦ట్టివిధ మైన
తే. నియమసప్తకమున నొప్పి ♦ నిర్మల మయి
యలరునది సామవేదం బ♦టంద్రు బుధులు
హ్రీంకృతి ప్రణవంబులు ♦ శంక లేక
విడువ నది పంచవింధ్య మై ♦ వెలయుచుండు. 478

వ. పరబ్రహ్మధర్మంబు నర్థమువలనఁ దెలియఁబఱచుటయుఁ; బ్రసంఖ్యాతంబును, బరిదేవనయుఁ గ్రోధంబునొండె ద్వేషంబునొండెఁ బ్రశ్నాఖ్యానంబును నివి సర్వవిద్యామంత్రలక్షణంబు లని యెఱుంగవలయు. ఋగ్యజుస్సామలక్షణంబులు గలమంత్రంబు లెల్ల నవవిధంబులు గలిగియుండు. స్మృతినిద్రాప్రశంసాక్రోశతోషప్రశ్నానుజ్ఞాఖ్యానాశాస్త్రివిధు లనునివి నవలక్షణంబులు. చతుర్వింశతిలక్షణంబులు గలమంత్రభేదంబుల నెఱింగించెద. ప్రశంసా, స్తు, త్యాక్రోశనిందా పరిదేవ, నాభిశాపవిశాపప్రశ్న, ప్రతివచనాశీర్య, జ్ఞాక్షేపా, ఖ్యాఖ్యానసంకథావియో, గాభియోగకథాసంస్థావరప్రతిషేధోపదేశ నమస్కార స్పృహావిలాపంబు లనునివి చతుర్వింశతిలక్షణంబులు. యజ్ఞతత్త్వజ్ఞ లగుఋషులచే మంత్రబ్రాహ్మణంబు దశవిధలక్షణవంతం బని పరిగణింపఁబడియె. హేతునిర్వచన నిందాప్రశస్తిసంశయవిధిపురాకృతి, పురాకల్పవ్యవధారణకల్పనలు, నుపమయు ననునివి దశలక్షణంబులు. ఇవి సర్వశాఖలందును మంత్రబ్రాహ్మణంబునకుఁ గలిగియుండు. వాని సిద్ధాంతంబు లెఱింగించెద వినుం డని మరల నిట్లనియె. 479

హేతునిర్వచనాదుల లక్షణములు.

తే. చెప్పఁబడినట్టియర్థసం♦సిద్ధికొఱకు
గతినిఁ గల్పింప నద్దియే ♦ క్రాలు హేతు
వనఁగ; నిర్వచనంబు వా♦క్యంబునందు
నొప్పు నర్థావధారణ ♦ మురివిఁ దనరు. 480

చ. మునివర! నింద నాఁ బరఁగుఁ ♦ బో యొకదోషము గాంచి దానినిం
దనమును జేయువాక్యము; గు♦ణప్రవిభూషణమే ప్రశస్తి నాఁ
జను; నిది యిట్లె కా దనఁగ ♦ సంశయ మౌ; నిది యిట్లు చేయు టొ
ప్పను నదియే యగుఁ విధి; మ♦హామతులే నియమించి రీగతిఁ. 481

తే. అన్యమున కన్యథాత్వంబు ♦ ననువదింప
నది పురాకృతి; యెద్ది ♦ యత్యంతమును బ
రోక్ష మగు నర్థవాదంబు ♦ రూఢి మహిని
దనరు నదియె పురాకల్ప ♦ మనఁగ నొప్పు. 482

క. జరగినగాథను బరమా,దరమున వచియింప నద్ది ♦ తనరుచు నుండుఁ
ధరణిఁ బురాకల్పం బన, నరయఁగ నిర్వచన మిద్ది ♦ యఖిలహితం బౌ. 483

సీ. మంత్రోపమములు బ్రాహ్మణసన్నిభంబులు పరిశుద్ధములును నై ♦ పరిఢవిల్లు

నిగమపుంజములచే ♦ నిశ్చయింపఁబడక కల్పింపఁబడు నది ♦ శ్రుమఁ దెలంగు
వ్యవధారణాఖ్యక♦ల్పన యన ; నిది దాని వలె నద్ది యిద్దాని♦నలె నటంచుఁ
జెప్పంగ నుపమ యగు ; ♦ సిద్ధించె లక్షణ దశకంబు నిట్లు మం♦త్రపదపూర్వ
తే. మైన బ్రాహ్మణమునకు వి♦ద్యావిశారద, తత్వమొందినబుధులు మం♦త్రములకెల్లఁ
గర్మముల కుపయోగించు♦కరణిసూత్ర, తతిని నిర్మించిరెంతొ వి౦♦తగముదమున.
తే. సారమల్పాక్షరంబు ని♦స్సంశయంబు
విశ్వతోముఖ మత్యంత ♦ విస్తృతార్థ
మమల మనవద్య మస్తోభ ♦ మగుచుఁ దనరు
సూత్ర మనుచు వచించిరి ♦ సూత్రవిదులు. 485

వేదవిభాగము.—వ్యాసశిష్యులు వేదముల వ్యాపింపఁజేయుట.

చ. అని యిటు సూతుఁ డమ్మునుల ♦ కందఱకుఁ బహుమోద మబ్బున
ట్లనువుగఁ జెప్ప నట్లు శ్రుతు ♦ లన్నియు వ్యస్తము లయ్యెఁ జెప్పుమా
మునివర ! సూత ! మా కనిన ♦ మోమున సుస్మిత మంకురింప ని
ట్లని వచియించె నవ్విధము ♦ నంతయు, మీకు వచించెదం దమిన్. 486
క. మును పవమానుఁడు మౌనులఁ, గని పల్కినవిధము మౌని ♦ కాండం బటు వేఁ
డిన సూతుఁడు వల్కెను దన, మనమున సంతసము పొంగ ♦ మౌనులతోడన్.
మ. మును స్వాయంభువునంతరంబున జగం♦బుల్ గ్రాలఁగా ద్వాపరం
బున నబ్జోద్భవుఁ డవ్యయుండు శ్రుతులం ♦ బోషించు కౌతూహలం
బెనయంగా మనువుఁ దగం బిలిచి నీ♦వే వేదరాశిఁ రయం
బున రక్షింపుము స్వల్పవీర్యులుగదా ♦ భూదేవతల్ ధాత్రిలోన్. 488
మ. యుగదోషైకపరీవృతాత్ము లయి యే ♦ యొప్పారుటఁ బర్వవ
ర్ణగతుల్ సత్త్వవిహీను లై చెడిరి ; యా♦మ్నాయంబులం గాంచినఁ
జగతిఁ ధర్మము లెల్ల వర్ధిలు వినా♦శం బొంద విం.కైన ని
మ్ముగఁ దత్కార్య మొనర్పు మిద్ది యిపుడో ♦ ముఖ్యంబు కర్తవ్యమున్. 489
సీ. యుగవశంబునని యా♦యుస్సు స్వల్పం బయ్యె సత్యయుగప్రోక్త ♦ సరణిఁ దలఁప
నయుతాంశశిష్ట మై ♦ యాయువు గన్పట్టుచున్న దిప్పుడు వీర్య ♦ మన్న నున్న
యయ్యెఁ దేజం బట్టి ♦ దయ్యె బలంబును గ్రమమున క్షీణించెఁ ♦ గాన వేద
కర్మముల్ సెడకుండఁ ♦ గాపాడవలయు నయ్యది చెడ యజ్ఞంబు ♦ లవుడె చెడును
తే. యజ్ఞము నశింప వేదంబు ♦ లనెడిమాట, యే నశించును దానవే ♦ యెల్లకర్మ
ములు నశించును నన్నియుఁ♦బోవు దావఁ, గాన వేదంబు రక్షింపఁ♦గడఁగవయ్య.

క. శ్రుతి యాదిఁ జతుష్పాదము, శతసాహస్రప్రమాణ ♦ సమ్మిత మయ్యెన్
శ్రుతి కృష్ణాఖ్యయె యజ్ఞము, క్షితి దశగుణలక్షసంఖ్యఁ ♦ జెలఁగెఁ జెలువుగన్.
ఆ. సర్వకామధుక్కు ♦ సంస్తవనీయ మ, య్యదియెసు ష్మటంచు ♦ నజుఁడు పలుక
లోకహితము పొంపెఁ♦గాక ప్రవర్తింప, వలయు ననుచు మనువు♦తలఁచి మదిని.
చ. సరసిజసూతియాజ్ఞ శిర♦సా వహియించి చతుష్పదంబుగా
ధరణిఁ జెలంగు వేదమును ♦ దా నవు డొయ్యన నాల్గుగా మనో
హరగతి వీడఁదీసె నజుఁ ♦ డౌ నని మెచ్చుకొనంగ సూక్ష్మబు
ద్ధిరహితభూసురోత్కరము ♦ దీనిఁ బఠించిన మేలె యౌఁగదా. 493
తే. వర్తమానమన్వంతర ♦ భాసమాన, వేదకల్పనమును మీకు ♦ విస్తృతముగఁ
బ్రాహ్మసుప్రోక్తవేదక♦ల్పనముతోడఁ, దెలియఁబలిచెదవినుఁడింకఁ ♦ దృప్తిమీఱ.
క. అమరుఁ బరోక్షము ప్రత్య, క్షముతో స్ఫుటరీతిఁ దెలియఁ ♦ గా నటుగానన్
సుమహిత మగు శ్రుతివిభజన, మమలం బగుఁ బావనమితి ♦ నణఁచు వినంగన్.
సీ. ఇవుడు పారాశర్యుఁ ♦ డే వ్యాసుఁ డనఁబడు ద్వైపాయనుండునాఁ ♦ దనరి భగవ
దంశంబున జనించె ♦ నజునిచే నాజ్ఞప్తుఁ డై వేదమును జెప్పె ♦ నంత వేద
కారణు లై గుణా♦కరులు నై యొప్పెడు శిష్యుల నల్వురఁ ♦ జేకొని తమి
నామ్నాయముల నేర్పె ♦ నంతటఁ బైలుండు ఋగ్వేదమును నేర్చె ♦ నెలమితోడ
ఆ. నిండుమతి యజుస్సు ♦ నేర్చె వైశంపాయ, నాఖ్యమునియు సామ♦మనెడు వేద
మును బఠించె శ్రద్ధఁ ♦ బూని జైమిని; సుమం, తుం డధర్వమధిక♦తుష్టిఁ గఱచె.
క. ఇతిహాసములఁ బురాణ, ప్రతతిని బఠియించినాఁడ ♦ వ్యాసునివలనన్
సతతము భక్తిని నేసీ, వితమున శిష్యుల గ్రహించె ♦ వేమకమునియున్. 497
తే. ఒక్కటైన యజుర్వేద♦మొగిఁ జతుర్వి, ధములనొనరింపఁబడియెన♦ధ్వరముచేయు
విధులు దానినప్పుట్టె ని♦ర్విధముగాఁగ, వేదములను విభాగించె ♦ విదితయశుఁడు.
వ. ఆవేదంబు చాతుర్హోత్ర మనంబరఁగె. ఆనాల్గుభాగంబులలో యజుస్సులచే నధ్వర్యుండును, ఋక్కులచే హోతయు, సామంబులచే నుద్గాతయు, నధర్వణమంత్రంబుల బ్రహ్మయు యజ్ఞవిధుల నల్పుదురు. అంత ఋక్కుల నొక్కచోటఁ జేర్చి ఋగ్వేదంబును, యజుస్సుల నన్నిటి నొక్కచోఁ గలిపి యజుర్వేదంబును, సామంబుల నన్నింటి గూర్చి సామవేదంబును, నధర్వమంత్రంబుల నొక్కట యోగంబుచేసి యధర్వణవేదంబును నేర్పఱచె. మఱియును. 499
క. ఆఖ్యానంబుల మఱియు ను, పాఖ్యానంబులను గథల ♦ నట్టులె కల్ప
ప్రఖ్యాతోక్తుల నొనరిచె, విఖ్యాతపురాణములను ♦ వెలయించె మహిన్. 500

యజుర్వేద ప్రాముఖ్యము.

క. మునియు యజుశ్శ్రుతిశిష్టం, బున యజ్ఞవిధుల నెల్లఁ ♦ బొనరించెను దా
న నది యజుర్వేదం బన, ఘనవిస్తృతిఁ గాంచె శాస్త్ర ♦ కాండంబులలోన్.

సీ. విషమపాదంబుల ♦ వెలయుట వేదపారంగతులును దపో♦రాజితులును
నైన ఋత్విజులచే ♦ ననువదింపఁగఁబడుకారణంబున యజ్ఞ♦కాండమందు
విఖ్యాత మయి యజు♦ర్వేదంబు భాసిల్లె నశ్వమేధాదిక ♦ యజ్ఞబహుళ
సంయుక్తి నయ్యది ♦ శాశ్వతకీర్తినిఁ గాంచెడుఁ బైలవి♦ఖ్యాతమునియు

తే. ఋక్కును బఠించి దానిని♦ రెండుభాగ,ములుగ భాగించె నవి సంహి♦తలనఁగఁబడు
వాని శిష్యులకొసఁగిన♦ వార లెలమి, మీఱఁ బఠియించి మించిరి ♦ మేదినిఁ గడు.

ఆ. భానమాను లైన ♦ వారెవ్వరనిన నిం,ద్రప్రమత్తుఁ డొకఁడు ♦ తనరు; బాష్క
లాఖ్యమునియు నిట్టు ♦ లామునీంద్రులు మహా,కీర్తిరాజితులు ని♦కృత్తరిపులు.

ఉ. భాగములందు నాలుగుగ ♦ బాష్కలుఁ డంతయు శ్రద్ధమీఱఁగా
బాగుగఁ జేసి ఋక్శ్రుతిని ♦ భక్తిరతాత్ముల శిష్యులన్ మహా
భాగుల దానిం జదువు ♦ భంగిగఁ జేసె మనోజ్ఞభంగి యా
లాగున వారు దానిని వి♦లాసముమీఱఁ బఠించి రెంతయున్. 504

ఆ. బోధ్యప్రథమశాఖ ♦ పొలిచెడు నగ్నిమా,త్యరము రెండవదిగఁ ♦ దనరె మూఁడ
వది యెసంగెఁ బుడమిఁ ♦ బారాశరి యనంగ, యాజ్ఞవల్క్యమయ్యె♦నవలిశాఖ.

క. మునివరుఁ డింద్రప్రమతియు, ఘనభక్తిన్ శ్రుతిఁ బఠించి ♦ కడుఁ బ్రీతి యశ
స్కుని మాండూకేయుని దా,నిని జదువఁగఁ జేసెఁ దనదు ♦ నేర్పు మెఱయఁగన్.

క. అతఁడున్ సత్యశ్రవసు న,దితిసుతసంకాశు నతఁడు ♦ ధిషణసముని ను
న్నతగుణుని సత్యహితునిన్, మతిమంతునిఁ జదువఁ జేసె ♦ మాన్యత దోఁపన్.

క. ముని యాతఁడు సత్యశ్రియు, ననుపమసూనృతవరాయ♦ణాత్మునిఁ జదువం
గను జేసె నిట్లు మూవురు, వినయమునఁ బఠించి రల్ల ♦ వేదము భక్తిన్. 508

చ. ఋతము నెఱింగి కాలహిత♦రీతిఁ బ్రవర్తన మొప్పఁ జేయఁగా
సతతము నేర్చి సర్వహిత ♦ శాస్త్రములం బఠియించి మించి యుం
చితముగ వేదకర్మముల ♦ సిద్ధికినై పనివూని మానవ
ప్రతతికి బోధచేయుచును ♦ వర్తిలి రమ్మునివర్యు లెంతయున్. 509

ఆ. అట్టివారిలోన ♦ నయ్యె శాకల్యుండు, ప్రథమగణ్యుఁ డవల ♦ బాష్కలియును
మఱి రథీతరుండు ♦ గుఱి దప్పకుండ శా,ఖాప్రవర్తకులు ని♦గంబునందు. 510

శాకల్యముని మరణము.

మ. జనకక్ష్మాపతి చేయుయజ్ఞమున వి♦జ్ఞానం బహంకారముల్
దనరన్ నిర్జరమిత్రుఁడై సకలశా♦స్త్రప్రౌఢిఁ జెన్నారు న
మ్ముని శాకల్యుఁడు దేహముల్ వదలె నా ♦ భూమీసురశ్రేష్ఠు లా
య్యన నాశ్చర్యము నొంది యే మిది య♦హో యంచున్ విచారింపఁగన్. 511

తే. శాంశపాయని యడిగె వి♦చారమయ్యె, ననఘ! శాకల్యవృత్తాంత♦మింతయు వినఁ
గోరుచున్నవి శ్రోత్రముల్ ♦ భూరికరుణ, ననువదింపుము మునియెట్టు♦లంతమొందె.

క. జ్ఞానబలగర్వితుం డా, మౌనియు జనకాశ్వమేధ♦మఖమున కేఁగం
గా నచట వాద మేలొకొ, మౌనికి సంప్రాప్తమయ్యె ♦ మానుగఁ జెపుమా. 513

ఉ. ఎవ్వఁడు చీరెఁ జివ్వకు ము ♦ నీశ్వరుఁ డాతఁడు జ్ఞాని యయ్యు నం
దెవ్విధి మృత్యురూపపణ ♦ మియ్యది యంచుఁ దలంపఁ డయ్యెనో
యెవ్వరు శాంతమూర్తు లట ♦ నియ్యది కూడ దటంచు మాన్పరో
యవ్విధ మెల్లఁ దెల్పుము మ♦హాత్మ నితాంతవిచార మయ్యెడిన్. 514

చ. అని తమి మీఱఁ ద న్నడుగు♦నట్టి మునీశ్వరు శాంశపాయనిం
గని యిటు పల్కె సూతుఁడు ము♦ఖం బొనరించుకుతూహలంబునన్
జనకమహీధవుండు ముని♦సత్తములం బిలిపించె నంత స
య్యనఘులు మౌను లచ్చటికి ♦ నాదర మొప్పగ వచ్చి రందఱున్. 515

క. రాజర్షి యైనజనకుం, డాజగతీసురులఁ జూప ♦ హరులను దేజో
భ్రాజితుల దిదృక్షువులను, నోజం గవి మదిఁ దలంచె ♦ నూహ చెలంగన్. 516

ఉ. వచ్చిరి మౌనివర్యులు స♦వంబును జూడఁగ నెందఱెందఱో
వచ్చినవారిలో నెవఁడు ♦ వర్యుఁడొ యె ట్లిది నిశ్చయింపనౌ
ముచ్చట నొందునామదిని ♦ బూనికఁ దృప్తి యొనంగునట్లుగా
నిచ్చటఁ జేయ నౌనొ యని ♦ యెంచి యుపాయముఁ గాంచి వేడ్కమై. 517

ఉ. ధేనుసహస్రముల్ మఱియు ♦ దివ్యసువర్ణపురాశిరత్నసం
తానముఁ జేటికావితతిఁ ♦ దప్పక పండెడుభూము లెల్లెడన్
జానుగ నొప్ప రాజిలుచుఁ ♦ జారుధనాఢ్యము లైనగ్రామముల్
తా నొకచోటఁ గూర్చి మది ♦ ధన్యత దోఁప వచించె నివ్విధిన్. 518

ఉ. భక్తుఁడ మీకు రక్ష్యుఁడఁ బ్ర♦పన్నుఁడఁ ద్వచ్ఛుభపాదవారిజా
సక్తుఁడ మూఢచిత్తుఁడ న♦శాంతుఁడ శాస్త్రవిహీనుఁడన్ భవ

త్వత్ప్రోక్తమహార్థవాక్యనివ♦హోదితనీతివిశేషుఁడై భవ
చ్ఛక్తి నెఱుంగఁ జాల మునిచంద్రములార! యొకండు చెప్పెదన్. 519

చ. ధన మిది మానిసంఘమున ♦ దత్త్వవిదుత్తముఁ డెవ్వఁ డాతఁడే
కొనఁ దగువాఁడు గాన నిటఁ ♦ గోరికమీఱఁగ వచ్చి చేకొనుం
డనితరలభ్య మీధన మ♦యత్నముగా లభియించు మీకు నా
కనితరసాధ్యపుణ్యము త♦నంతన చేకుఱు నిశ్చయంబుగన్. 520

క. ధనరాశి నపారంబును, గని ధనలోభంబు తమ్ముఁ ♦ గాఱియపెట్టన్
మునివరు లొండొరుఁ జీరుచుఁ, జనుదెంచిరి ద్రవ్యరాశి ♦ నరగునఁ గొనఁగన్.

మ. శ్రుతివిజ్ఞానమదోల్బణంబున మునుల్ ♦ రూక్షేక్షణంబుల్ నిజో
ద్ధతిఁ దెల్పన్ ఘననాదమట్లు గళనా♦దం బొప్ప రండో మహీ
పతి వందెం బిడె వేదశాస్త్రములలోఁ ♦ బాండిత్యమున్ గల్గనే
నతివేగంబ యటంచుఁ బిల్చుచు ననూ♦యాయత్తులై యందఱున్. 522

తే. ఒండొరులపేరు లెత్తి రం♦డో యటంచు, నాది ధన మిది కా దిది ♦ నీ దటంచు
ద్రవ్యలోభంబుచే మౌని ♦ రాజులెల్ల, వచ్చి రత్యంతవైభవ♦వాంఛలోలయ.

క. ఇది నాది కాదు నీ దిది, యిది నా దని నీవు పలికె ♦ దేల యటంచున్
మదమున ధనలోభంబున, వదరుచుఁ గలహించి రెల్ల♦బ్రాహ్మణు లచటన్. 524

సీ. ఈరీతిభూసుర♦లెల్ల వాదింపంగఁ దత్త్వవిద్వర్యుని ♦ తనయుఁ డొకఁడు
యాజ్ఞవల్క్యాహ్వయుం ♦ డధికతపంబునఁ బూజ్యుఁడై నియతిచేఁ ♦ బొలుపుమీఱి
బ్రహ్మవిద్వర్యుఁడై ♦ బ్రహ్మాంశజనితుఁడై పరఁగునతఁ డివి యిట్లు ♦ పలికెఁ జారు
గళనినాదము మీఱఁ♦గా బ్రహ్మవేత్త యగు నిజశిష్యవరుతోడ ♦ నెమ్మి తనర

తే. ధన మి దంతయు నాదియే ♦ తథ్య మిద్ది
వేగకొనిపొమ్ము కొనిపొమ్ము ♦ సాగు మిచట
నిలువవల దింక విద్యార్థి! ♦ నిశ్చయముగ
లెమ్మటంచాజ్ఞ యిడె మఱి ♦ లీలఁ బలికె. 525

చ. శ్రుతులను శాస్త్రసంఘమున ♦ సూరిజనుల్ నుతియింప వాదముం
బ్రతిన రొనర్చి నల్పుదు నె♦వం డిట మత్సముఁడై తనప్పు నే
క్షితిసురుఁ డేని లేది నను♦ జివ్వకుఁ జీరునొ చూచెదం గదా
మతి ననుమాన మేల నను♦మార్కొనఁ జాలినవాఁడు గల్గునే. 526

చ. అన విని మౌనులెల్లఁ గ్రుధ♦నాతురులై భ్రుకుటీభయంకరా
ననములఁ బొల్చి యుంటఁ గని ♦ నావయిఁ గోపముఁ జూపుచున్న వా

రనితరసాధ్యుఁ డీద్విజుఁ డ◆టంచు నెఱుంగరు దీన నేమి యా
వని మఱి యాజ్ఞవల్క్యుఁ డను◆హర్షముపొంగఁగ సుస్మితాస్యుఁ డై. 527

చ. వలవనికోవ మూని బల◆వంతునితోఁ బగఁ గొన్నయట్లు ఘూ
ర్ణిలఁ బనియేమి శాంతముగ ◆ నిశ్చయ మొక్కటి చేసికొం డిఁకం
గలహము చేయఁ జాలుదురొ ◆ కావర మూనక మౌన మూని ని
ర్మలమతి నుండఁజాలుదురొ ◆ రాజసమక్షమునందుఁ దెల్పుఁడీ. 528

మ. అనినం గ్రోధము దమ్ము రేఁప మును ల◆త్యంతప్రవాదంబుఁ జే
సిన మే లంచుఁ దలంచి యొక్కమొగి సం◆సిద్ధాత్ము నయ్యాజ్ఞవ
ల్క్యుని విద్వాంసు జయించుపట్టుదలతో ◆ నొప్పారి వాదించి ర
ర్థనికాయోన్నతశబ్దముల్ వెలయఁగా ◆ ద్రవ్యప్రలోభంబు మై. 529

తరళవృ. పలువిధంబులఁ బూన్కి మీఱఁగ ◆ వాద మిట్టులు సేయఁగాఁ
గలిగె విప్రుల కెల్ల నీర్ష్యయుఁ ◆ గాంచనంబును జూడఁగా
నిల మునీశుల కిట్లు వాదము ◆ హెచ్చె నక్కట! యంచు లోఁ
గలవిలంపడి భూమినాథుఁడు ◆ కాంచుచుండె మనోవ్యథన్. 530

సీ. వేదశాస్త్రపురాణ ◆ వాదంబు లధ్యాత్మవిషయవాదం బయి ◆ విస్తరిల్లి
జనకభూపతి పరీ◆క్షకుఁ డగి యుండంగఁ జూచు వారెల్లరుఁ ◆ జోద్యమందు
చుండంగ ఋషులెల్ల◆నొక్కవంకను యాజ్ఞవల్క్యుఁ డొక్కరుఁ డొక్క◆వంకనుండి
వాదించుచుండంగ ◆ వాగ్వైభవంబున యాజ్ఞవల్క్యుఁడు వారి ◆ నడుగు ప్రశ్న

ఆ. ములకు నుత్తరంబు ◆ మునులెల్లఁ జెప్పంగఁ
జాల కుండి రంత ◆ సకలమునుల
వాదమున జయించి ◆ బ్రహ్మరాశి యితండు
బుద్ధిమంతుఁ డనెడు ◆ పొలుపుఁ గాంచి. 531

క. తనతో వాదించెడు న, మ్ముని శాకల్యుని మహాత్ము ◆ భూరిగభీర
స్వనుఁ గాంచి చెప్పఁబూనిన, యనువున రాజించె దేల ◆ యద్భుతరీతిఁ. 532

క. మనుజేశ్వరుండు పణముగ, ధన నిచయముఁ బెట్టెఁ గాదె ◆ దానిం గొనఁ జా
లినవాఁడ నౌటఁ గొంటిని, అనుమానము లేక సభ్యు◆లందఱుఁ బొగడఁ. 533

చ. అని యిటు యాజ్ఞవల్క్యముని◆యందఱుఁ జూచుచునుండఁగాఁ గ్రుధం
దన కవమాన మాజనక◆ధారణినాథునిమ్రోలఁ గూర్పఁగా
విని రుషఁ బూని మోమునను ◆ వింతవహిలాశనుఁ డంకురింప దృ
ష్టిని ఘనవహ్నికీలలు వి◆చిత్రముగాఁ గురియం బటుధ్వనిన్. 534

క. పలికెఁ శాకల్యుం డిటు, లులువతనము నూని మునుల◆తో నాతోడం
బలుకుటయు కాక తిట్టితి, బల మెఱుఁగక తెలివిలేక ◆ పరవశమతితోన్. 535

చ. క్షితివిభుఁ డీపణంబును వి◆జృంభితయోగతపోమహత్త్వమా
నితతి పరిగ్రహింప మది ◆ నిశ్చయ మొప్పఁగఁ జేసి యుంచె జ్ఞా
నిత నభివృద్ధిఁ గన్నముని◆నేతవలెన్ గ్రహియింపఁ జూచె దే
గతి నని క్రోధవేగమునఁ ◆ గన్నుల నిప్పులు రాలఁ బల్కినన్. 536

మ. బలముం దేజము మానివర్యులకు నె◆బ్భంగిన్ బ్రకాశించునో
పలుకం జాల కెఱుంగలేక కడుఁ జా◆పల్యంబునం బల్కుప
ల్కులు శ్రోత్రంబులఁ దూఱి వేగమున లో◆లోనన్ దహింపంగ నా
విలమై చిత్తము గ్రాల మాని యనుఁ బృ◆థ్వీనాథుఁ డార్తిం గనన్. 537

ఉ. క్రేలెద వేల తోఁచినటు ◆ విప్రకుమారక! మాట లింకఁ జా
ల్చాలును గామ మర్థతతి◆సంయుతిఁ గాంచఁగ రాజిలుంగదా
మే లగునట్టు లుంట యని ◆ మించెకు వేడుక నర్థసంగతిన్
గ్రాలె మదీయచిత్త మిది ◆ గా దన నేర్తురె యెవ్వరేనియున్. 538

తే. ప్రశ్న మెట్టులు చేయంగఁ ◆ బడియె నట్టి
యుత్తరంబున నెల్లర ◆ నొప్పఁ జేసి
వసుమతీశుండు పెట్టిన ◆ పణముఁ గొంటి
వనిన శాకల్యుఁ డెంతయు ◆ నాగ్రహించి. 539

క. మై మఱచి యాజ్ఞవల్క్యుని, తో మరలన్ బలికె నవుడు ◆ తోఁచినరీతిన్
ధీమహితుఁడవే నిప్పుడు, నామాటల కుత్తరంబు ◆ నయగతిఁ జెపుమా. 540

సింహరేఖ. మౌని యీవి◆ధంబుగాఁ బొ, ల్పౌని పల్కఁ◆గా నతండున్
మానసంబు◆నందుఁ గోపం, బూని సంత◆సంబుఁ బొంగన్. 541

తే. పల్కె నట్టులె కానిమ్ము ◆ వాద మనఁగ
నిరువురకు నయ్యెఁ గలహంబ ◆ హితద మగుచు
నందు శాకల్యుఁ డడిగిన ◆ యట్టివేయి
ప్రశ్నముల కుత్తరము యాజ్ఞ◆వల్క్యుఁ డొసఁగె. 542

క. ఆదట శాకల్యుఁడు ని, ర్వాదుం డయి యూరకుండఁ ◆ బౌరుషమహితభు
గ్భాదీపితమానసుఁడై, భూదయితుఁడు వినఁగ ననియె ◆ మునిబాలకుతోన్. 543

చ. విను మొకప్రశ్న చేసెదను ◆ వేగమ దాని నెఱింగి యిప్డు నీ
వనుపమబుద్ధిమంతుఁడవ ◆ యాట యథార్థమయేని నుత్తరం

బును వచియింపు శాబ్దికముఁ ♦ బూనుము పందెము గెల్వలేనిచోఁ
జనవలయుం బరేతవిభు♦సన్నిధి కం చని పల్కి వెండియున్. 544

వ. ఆప్రశ్నంబు సాంఖ్యయోగాధ్యాత్మధ్యానవిషయంబులలో నొక్కదాని కను గుణంబై యుండు. సహస్రప్రశ్నముల నొసంగితివి. వానికిఁ బ్రత్యుత్తరం బిచ్చితిఁ గదా. నేనొక్క ప్రశ్నమిచ్చిన దానికి నుత్తరం బిమ్ము. దానిలో నోడిన మృత్యుప్రాప్తియే పణంబు. నీ వందులకుఁ బ్రత్యుత్తర మిచ్చిన నేన యమసదనంబున కరిగెద నని పలికి యాజ్ఞవల్క్యుండు ప్రశ్న చేయుటయు. 545

చ. ఘనతమ మైనప్రశ్న మది ♦ కావున నుత్తర మియ్యఁజాల క
మ్మునితనయుండు దైవహతి ♦ బుద్ధిజడత్వము గల్గెఁ జిక్కితిన్
జనపతిమ్రోల నంచుఁ దన♦స్వాంతమునందుఁ దలంచి యాజ్ఞవ
ల్క్యునిఁ గనుచుం దృణించె ముని♦కూటము చింతిల దేహ మచ్చటన్. 546

చ. తను వతిచంచలంబు సుత♦దారధనాదు లశాశ్వతంబు లౌ
ననుచుఁ దలంచి యవ్యయము ♦ నై తనరారుపదంబునొంద నా
నని మది నిశ్చయించి తను ♦ వల్లన వీడినమాడ్కిఁ బ్రాణముల్
చనియె మహీశుఁడున్ మునులు ♦ చాల వ్యథాకులులై కనుంగొనన్. 547

తే. మూర్ఖత వహించి శాకల్య♦ముని యిటు మృతిఁ
గనిన నవ్వేల యాజ్ఞవ♦ల్క్యముని యచటి
ద్రవ్యమును గొంచు శిష్యసం♦తతినిఁ గూడి
యశముఁ బ్రకటించు చరిగె గే♦హమున కెలమి. 548

వేదశాఖాభేదములు.

తే. దేవమిత్రుండు పూజ్యుండు ♦ ద్విజవృషభుఁడు
నైన శాకల్యమునివరుఁ ♦ డైదుసంహి
తలను రచియించె నతని శి♦ష్యులు మహాత్ము
లైదుగురు వారిపేరుల ♦ ననువదింతు. 549

వ. వారు ముద్గల, గోఖల, ఖలీయ, ద్వత్స, శైశిరేయు లనునామంబుల నొప్పి వేద ప్రవర్తకు లయి ప్రవర్తిల్లిరి. శాకపూణుం డగురథీతరుండు సంహితాత్రయంబును నిరుక్తంబును నిర్మించె. పై, లేతులవక, శతబలాక గజాహ్వయ శిష్యచతుష్టయం బాతనికిఁ గలిగియుండె. బాష్కలి యనుభరద్వాజుండు మూఁడుసంహితల నిర్మించె. అపనావ, పన్నగారులు నార్జవుండు నగుశిష్యులు మువ్వు రాతనికిం గలరు. వారెల్ల సువ్రతపరాయణులును, వీతరాగులును, మహాతేజోవిరాజితులు

నై యుందురు. వీరెల్ల బహ్వృచులు. వీరిచేత సంహితలు ప్రవర్తింపఁజేయఁబడి
యె. ఇంక యజుర్వేదప్రవర్తకులను వచించెద నాకర్ణింపుము. 550

క. తనరెను వైశంపాయనుఁ, డను శిష్యుఁడు వ్యాసమునికి ♦ నాతఁడు గల్పిం
చెను బ్రేమ యజుస్సంహిత,లను నెనుబదియాఱిటిన్ వి♦లాసముమీఱన్. 551

తే. అవి పఠింపఁగఁ జాలిన♦యట్టి శిష్యు, లకు నొసంగిన వారలు ♦ ప్రకటనియతిఁ
గైకొనిరి యాజ్ఞవల్క్యుఁడన్♦గ్రాలుమునియు, విడువఁబడియె మునీశ్వర♦వితతిచేత.

తే. వార లెనుబదియార్గురు ♦ భూరినియతు
లెల్ల సంహితలను బఠి♦యించి వాని
బుద్ధిచేత వికల్పించి ♦ శ్రద్ధ నూని
సంహితలనెల్ల నెఱపిరి ♦ క్ష్మాతలమున. 553

సీ. ఎనుబదియాఱు సం♦హితలెల్ల మూఁడుభేదంబు లై యలరె నా♦తరుణమందు
దీచ్యముల్ మఱి మధ్య♦దేశ్యముల్ ప్రాచ్యమ్ము లనఁబడు నివ్వాని♦కైరి జగతిఁ
బ్రకటనకర్తలు ♦ వరమునుల్ శ్యామాయని యుదీచ్యములకెల్ల ♦ నేత; మధ్య
దేశప్రతిష్ఠాత ♦ తివిరి యానురియయ్యె నాలంబిప్రాచ్యశా♦ఖాధికారి

తే. యయ్యె నీరీతిఁ జరకాహ్వ♦యములఁ బొల్చు
మునులు భూసురపుంగవు ♦ లనిన మౌను
లక్కథకుఁ గాంచి చరకు లె♦ట్లైరి వీర
లే యనుష్ఠానమునఁ బొంది ♦ రీనమాఖ్య. 554

క. అని ప్రశ్నించిన మౌనుల, కనిమోన్ సూతుండు కార♦ణాంతరమున నీ
మునులెల్లఁ జరకనామముఁ, గని రక్కథఁ దెల్పువాఁడఁ ♦ గౌరవ మలరన్. 555

చ. మును మునులెల్ల మేరుతల♦ముం గన నేఁగి తదీయవృత్తమం
దున నొకచోటఁ జేరి యొక♦నూతనపద్ధతి నిశ్చయింప న
మ్మునుల నెంచి భూమిఁ గల♦మౌనులు రావలయున్ మనోముదం
బున నలరారి యేడుదిన♦ముల్ గడువిందున కెల్లవారికిన్. 556

ఉ. భూసురుఁ డెవ్వఁ డీనియమ♦మున్ విడనాడునొ బ్రహ్మహత్యయే
చేసినపాతకంబుఁ గను ♦ సిద్ధ మటంచు వచించినం గడున్
దోసము వచ్చు నంచుఁ ద్వర♦తో మును లెల్లరు వచ్చి రెంతయున్
గాసిలి వైన నానమయ♦కల్పితపాపభయార్తి నొందుటన్. 557

క. అప్పుడు వైశంపాయనుఁ, డప్పలుకుల నాలకించి ♦ వైన భయమ్మున్
జొప్పడమి నచటికేఁగఁడ, తప్పదు విధియత్న మెట్టి ♦ తపసుల కైనన్. 558

క. మునివాగోఘ మమోఘము, కనుక మహాబ్రహ్మహత్య ♦ కడువడిఁ బొందన్
మనమున దుఃఖించుచు న,మ్ముని నిజశిష్యులను బిల్చి ♦ మునుకొని పలికెన్. 559

క. ఘోరధరామరహత్యా, భారం బిది గ్రమ్మె నాదు ♦ పనువున మీ రీ
భారంబుఁ బూని నాకై, ధారణిఁ జరియింపుఁ డీని ♦ తాంతపుభక్తిన్. 560

చ. గురువునిమిత్త మీ రిపుడ ♦ క్షోణిఁ జరింపుఁడి హత్య నూని వే
గిరమ బుధు ల్నుతింపఁ జిర ♦ కీర్తిని వెల్గఁగఁ జేయువారొ దు
ర్భర మిది యంచు మానెదరొ ♦ పల్కుఁడి యందఱుఁ గూడి యోజనా
స్ఫురణ మెసంగనన్నముని ♦ ముఖ్యునిఁ గాంచి నితాంతభక్తిమై. 561

చ. అనఘుఁడు యాజ్ఞవల్క్యుఁ డను ♦ నార్యవరా ! భవదుక్తరీతి నేఁ
జనియెద వీర లేల మది ♦ సంతసమయ్యెఁ దపోవిశేషముం
గనఁబఱుపంగ నియ్యదియె ♦ కాలము లీలగ హత్యఁ బూని కుం
భిని జరియించెదన్ భవద ♦ భీప్సితకార్యము దీర్చెదం గదన్. 562

క. గరువంబు నూని యివ్విధి, దురుసుగ వచియింప మాని ♦ తోడన కోపో
ద్ధురతం ద్యజించె నాతని, గరువము గురుచిత్తమును వి ♦ కావిక సేయన్. 563

క. తనశిష్యుని వైశంపా, యనుఁ డిటు విదనాడి పలికె ♦ నాతనితో నిం
క నిట వసియింపఁ దగ వీ,వు నిజేచ్ఛం జనుమ యెటకుఁ ♦ బోవఁ దలఁచినన్. 564

చ. మదము చెలంగఁ బల్కితివి ♦ మాటలు పెక్కులు ; వేయు నేల మా
నదనమునన్ వసించి గడు ♦ శ్రద్ధఁ బఠించినవిద్యలెల్ల స
మ్ముదమున మమ్ముఁ జేరఁ దగుఁ ♦ బో ముని వేగ యొసంగు మీ యటం
చుదితమహోగ్రకోపమును ♦ నూల్కొని పల్కిన యాజ్ఞవల్క్యుఁడున్. 565

తే. కక్క నప్పుడు రూపసం ♦ కలిత మయిన
యాజుషంబును రుధిరది ♦ గ్ధాంగమును ము
నీశుఁ డంతయు వెడఁ గంది ♦ యే కనంగఁ
గొదువ యిసుమంత లేకుండఁ ♦ గుతలమందు. 566

చ. చదివినవిద్యయెల్ల గురు ♦ శాసనరీతినిఁ దన్నుఁ బాసినన్
మదిని దపించి యమ్ముని య ♦ మానుషశక్తిని ధ్యానయోగమున్
బొదల సమస్తవేదమయ ♦ మూర్తిని భాస్కరునిం దలంచె భ
క్తి దనరఁగా నినుండు కృత ♦ కృత్యత నొందఁగఁ జేసె నమ్మునిన్. 567

క. అవనిఁ బడినట్టియాశ్రుతి, జవమున నినమండలంబు ♦ శాశ్వతపద మై
నువిమలము నాట జేగెను, రవియుం దమి నొసఁగె బ్రహ్మ ♦ రాతున కంతన్. 568

సీ. ఉపదేశవిధి యెల్ల ♦ నొగి నెఱింగించెద భాస్కరుండును బ్రహ్మ♦పరిసరమునఁ
దాను జదివినట్లు ♦ భ్యాససంతుష్టుఁ డై యశ్వరూపుం డగు ♦ యాజ్ఞవల్క్య
ధీమంతునకు నుప♦దేశ మిచ్చెను యజుస్సులవి వాజసను♦వులఁ జెలంగె
నవ్వేల బ్రహ్మహ♦త్యను బూని యమ్ముని శిష్యులు భూస్థలిఁ ♦ జెలఁగి తిరుగు
తే. చుండి రవ్వారి చరకాఖ్య ♦ నొప్పి రిలను
బ్రహ్మహత్యను బొందిన ♦ బ్రాహ్మణముని
శిష్యులే చరకాభిఖ్య ♦ స్థిరము గాఁగ
నొంది రియ్యది చరకుల ♦ యుద్యమంబు. 569

వ. కణ్వబోధేయమధ్యందినసాపత్యవైధేయాద్ధ, బౌద్ధకులును, దాపనీయ, వత్స జాబాలకేవలులును, నావటియుఁ, బుండ్ర, వైణేయ, పరాశరు లనునీపంచదశసంఖ్యాకమానులు యాజ్ఞవల్క్యమునిశిష్యు లైరి. యజుస్సంహితలు వాజిత్వంబు నొందుటఁ దత్పాఠకులును వాజు లనంబడుదురు. యజుర్వికల్పకంబులు నూటొక్కటియయి యొప్పు మఱియును. 570

క. తనపుత్త్రు సుమంతుని జైమిని వేదముఁ జదువఁ జేసె ♦ మెలఁకువ నతఁడున్
దనసూనుని సుత్వానుని, ఘనమతి వేదమును జదువఁ ♦ గాఁ జేసెఁ దమిన్. 571

చ. అతఁడు సుకర్ముఁ డనుతనయు ♦ నవ్విధి వేదమునం బ్రవీణుఁగా
మతివిభవంబు పేర్మి నస♦మానునిఁగా నొనరింప నాతఁ డ
ప్రతిమతపస్వి యై సుగుణ♦భాసురుఁ డై మహనీయమూర్తి యై
వితతసహస్రసంహితలఁ ♦ బ్రీతిఁ బఠించి చెలంగె ధాత్రిలోన్. 572

క. శతపత్త్రమిత్త్రతేజుని, నతయోగిగణున్ సహస్ర♦నాముని శిష్యున్
గృతకృత్యు సుకర్ముండును, శ్రుతిపారగుఁ జేసె సహజ♦శుంభత్ప్రీతిన్. 573

సుకర్ముం డను ముని కింద్రుఁడు వరము లిచ్చుట.

క. శ్రుతుల ననధ్యాయంబుల, మితి మీఱిన వేడ్కఁ జదువ♦మించు సమర్థున్
శతమఖుఁడు సహస్రాఖ్యుని, ఱతినురు దండించె నట్లు ♦ చేయం దగమిన్. 574

చ. హరిహయుఁ డాత్మశిష్యుని మ♦హామతిఁ గొట్ట సుకర్ముఁ డార! యీ
కరణి శతక్రతుండు శ్రుతి ♦ కర్మవిదున్ గురుభక్తు నిష్మహీ
సురవరుబాలకున్ సుగుణ♦శోభితుఁ గొట్టఁగఁ జన్నె యంచు ని
ర్భర మగురోష మూనుచుఁ ద♦పంబు మహాత్త్వము పెంపు మీఱఁగన్. 575

క. ప్రాయోపవేశ మొందిన, నాయుద్ధతి నెఱిఁగి దేవ♦తాధిపుఁ డకటా!
యీయవనీసురుఁ డల్గ న, పాయం బగు నంచుఁ దలఁచి ♦ భయ మొంది వడిన్.

చ. మునివరుఁ జేరఁ బోయి పద♦ముల్ నిజభాలము సోఁక మ్రొక్కి యా
ర్యనుత! మహాత్మ నాదగు మ♦హావకృతిః క్షమియింపు మింక మీ
వనువు నొనర్చెదర్ దెలివి♦వచ్చె మహాత్ములజోలి కిప్పుడుం
జన నిది యాదిగా; వరము ♦ నంతన మెప్పఁగఁ గోరు మిచ్చెదర్. 577

తే. శిష్యు లిద్దఱు మీరొద్దఁ ♦ జేరి వేయి, సంహితల నేర్తు రిలలోన ♦ సమత లేని
బ్రహ్మవర్చస్సుచేఁ బొల్చు♦వారు వారు, బుద్ధిమచ్ఛ్రేష్ఠు లై తగఁ♦బొల్పుఁగం ద్రు.

చ. అని వర మిచ్చి క్రోధము న♦హార్యము శీతలవాక్యసేచనం
బునఁ గడు శాంతిలంగఁ దన♦బుద్ధిచమత్కృతి మీఱఁ జేసి యొ
య్యన శతమన్యుఁ డేఁగుటయు ♦ నయ్యవనీసురమౌళి కోపముఁ
మనమున వీడి జ్ఞానమహి♦మంబున శ్రద్ధ చెలంగ నంతటన్. 579

ఆ. తనకు శిష్యుఁ డగుట♦కును వచ్చినట్టిపౌష్యంజి యనెడి వాని ♦ నవనిసురుని
త్యాతలేంద్రుఁ డైన♦కౌశల్యుఁ డనువాని, శ్రుతినిఁ జదువఁజేసె ♦ నతఁడు ప్రీతి.

సీ. పౌష్యంజి యనఁబడు ♦ బ్రాహ్మణుం డేనూఱు, సంహితలను నేర్చె ♦ సామములవి
మహినినుదీచ్యసా♦మములనఁ బ్రఖ్యాతిఁ, గాంచెఁ దచ్ఛిష్యులా♦కరణి వానిఁ
జదివిరి; కౌసల్యుఁ ♦ డుదితవిజ్ఞాని నపాదశతంబులై ♦ వరఁగుసంహి
తలను బఠించె నా♦తనికిఁ గుశీదిలాంగలులును లౌగాక్షి♦లలితబుద్ధి

తే. యైన కుశుమియు ననుపీర ♦ లైరి శిష్యు, లందఱును బ్రాచ్యసామగు♦లై చెలంగి
రమలశీలురు వేదవే♦దాంగవిదులు, శాంతబుద్ధులు నయి పొల్చి♦రంతొ వేడ్క.

వ. ఇంకఁ బౌష్యంజిశిష్యుల నెఱింగించెద. నాడాయనీయ, వైన, సునహులును, సునాముండు ననునల్వురు సకలగుణరత్నాకరు లై యొప్పిరి. వీరందఱు లౌగాక్షిసంతతివారు. కుశుమిశిష్యులు పరాశరనాభివిత్తసమాహ్వయంబుల నొప్పిరి. శౌరిషు, శృంగిపుత్త్రు లనునిరువురు చిరవ్రతు లనంబడుదురు. రాణాయనీయు, సామిత్రు లనువీరిద్దఱు సామవేదవిశారదులు. శృంగిపుత్త్రుండు సంహితాత్రయంబు నిర్మించె. వైనప్రాచీనయోగసురాలు లనువారొక్కొక్కరు సంహితాషట్కంబు నిర్మించిరి. ఆనురాయణ వైశాఖ్యు లనునిరువురు వేదవరాయణులు. ప్రాచీనయోగపుత్త్రుం డగుపతంజలియుఁ బారాశర్యుండును షట్సంహితల నిర్మించిరి. లాంగలశాలిహోత్రులు సంహితాషట్కంబు గావించిరి. భాలిని, జ్యామహాని, జైమిని లోమగాయని కండుకొహలు లనునామంబుల నానంహిత లొప్పు. ఇయ్యది తత్ప్రవర్తకనామంబులచేఁ జెలువారు. వీ రెల్ల లాంగలిముని శిష్యు లై యొప్పుచుందురు. 582

క. కృతనాముఁడు కౌశల్య, క్షితిపతికిఁ శిష్యుఁ డయ్యెఁ ♦ జేసె నతండుం
శ్రుతిభాగములఁ జతుర్వింశతి సంఖ్యల నవ్వి తనరు♦సంహిత లనఁగన్. 583

చ. అతఁడును స్వీయశిష్యులకు ♦ నాత్మకృత శ్రుతిసంహితావిభా
గతతినిఁ జెప్పె వారలును ♦ గాఢముదంబున భక్తిచేత సం
హితలఁ బఠించి లోకమున ♦ నెంతయుఁ గీర్తి వహించి మించి వి
శ్రుతకులులై చరించి రల ♦ శుభ్రయశస్కుల నెన్నఁగాఁ దగున్. 584

వ. రాడియు రాడవీయు, వాహన తలక మాండూక, శాలిక రాజికగౌత, మాజబస్త
సోమరాజపుష్టిపరికృష్టోలూఖలకశాలులును, అంగులీయకౌశికశాలిమంజరిపాక
శధీయకానీనిపారాశర్యులు ననువీరు సామసంహితాపాఠకులునై వెలయుదురు.
సామవేదభాగంబులందెల్లఁ బౌష్యంజికృతు లనునీయిరువురు రచియించినసంహి
తాభాగంబులు శ్రేష్ఠంబులై చెలంగు చుండు. 585

చ. చెలఁగి యథర్వ మను శ్రుతినిఁ ♦ జిత్తముమోదపయోధిమగ్నమై
యలర సుమంతుఁ డంతట మ♦హాముని యైనకబంధనామని
ర్మలమతికిం దగం దెలిపె ♦ మాన్యుఁ డతండును భక్తి మీఱ శా
ఖలను బఠించె రెంటి నవి ♦ క్రన్నన వృద్ధినిఁ గాంచె భూస్థలిన్. 586

తే. అతఁ డౌక్కకసంహిత ♦ నరసి రెండు, గాఁగ నొనరించి పథ్యుఁడన♦త్త్మాసురునకు
నొసఁగభాగద్వయంబు వే♦ఱొక్కభాగ,యుగము దేవదర్శునకును♦నొసఁగెఁ బ్రీతి.

సీ. దేవదర్శుండు ద్వి♦తీయార్థమును నాల్గుభాగంబులుగఁ జేసి ♦ బ్రహ్మబలుఁడు
మేదుండు మఱి పిప్ప♦లాదుండు శౌల్కాయనియు ననుశిష్యుల ♦ నెమ్మిఁగూర్చి
వారల కిచ్చెను ♦ వారెల్ల నిశ్చయవ్రతులు ధర్మజ్ఞులు ♦ భానమాన
కీర్తిరాజితులు న♦కృత్రిములును నయి క్షమఁ జెలంగిరి యంతఁ♦గ్రమముదనరఁ

ఆ. బభ్యమునియు మరల ♦ భాగత్రయము నేసి, శిష్యవరుల ముగురఁ♦జేర్చి యొసఁగెఁ
గోర్కి దనరుచుండఁ ♦ గుముదాదిజాబాలి, శౌనకులు ననంగఁ ♦ జనిరి ధరణి. 588

క. శౌనకమునియును రెండుగ, దానినిఁ గావించి యొక్క♦దాని నొసంగెన్
హాని యగుబభ్రువునకున్, మానితనయశీలునకును ♦ మహితాత్మునకున్. 589

తే. సైంధవాయని మౌనిధూ♦ర్జటికి రెండ
వదియు నగుభాగమును నిచ్చె ♦ ముదము మెఱయ
నద్ది నాలుగువిధముల ♦ నవసిఁ బరఁగు
వానిపేరులఁ దెల్పెద ♦ వరమునీశ. 590

తే. ్రమముగా మంజుకేశ్యన♦క్ష త్రకల్ప, ములును వైతానకాంగిర♦స్సులును శాంతి
కల్పమునునను నివి యైదు♦గాఁ జెలంగు, నివె యథర్వమునందుఁ జె♦న్నఁగుచుండు.
క. ఇతిహాసములుఁ బురాణ, ప్రకృతియుఁ బఠియించినాఁడ ♦ వ్యాసునివలనన్
గృతకృత్యుఁడ నై వానిని, హిత మతి మునిరాజులకును ♦ నెఱుకపఱచితిన్. 592
వ. ఆత్రేయ సుమతి కాశ్య పాకృతవ్రణ, భారద్వాజ, వాసిష్ఠ మిత్రసావర్ణి సోమ
దత్త సుశర్మ శాంశపాయనులు నాకు శిష్యు లైరి. వీ రఖిలపురాణవిదులును
దత్త్వజ్ఞులును నై చెలంగిరి. 593
సీ. అందు మువ్వురచేత ♦ నఖిలపురాణముల్ మూఁడుసంహితలుగ ♦ ముదముమీఱ
నొనరింపఁ బడియె వా♦రిని దెల్పువాఁడఁ గాశ్యపుఁడు సావర్ణియు ♦ శాంశపాయ
నుండును మఱియు నే♦నును;మూలసంహితల్ సంఖ్యాచతుష్కతఁ♦జనుఁ;నవియును
బాదచతుష్కతఁ ♦ బరఁగుచు నేకార్థవాచికంబులు నయి ♦ వఱలుచుండుఁ
తే. దవిలి పాఠాంతరమున వ్య♦ర్థములునగును
వేదశాఖలఁబోలుచు ♦ విమలము లయి
శాంశపాయనకథితమౌ ♦ సంహితయును
గాక నాలుగువేలసం♦ఖ్యను దనర్చు. 594
వ. ఋజువాక్యార్థమండిత యగుసంహిత సావర్ణిసంహిత యనం బరఁగు. శాంశపాయ
నసంహిత నోదనార్థవిభూషితమై యుండు. ఋక్కులు షట్శతాధికాష్టసహస్రం
బులు. మఱియుఁ బదునైదును, బదియుఁ బదియును వేఱ్వేఱు ఋషికీర్తితంబు
లిందుఁ జొచ్చియుండు. వాలఖిల్యఋక్కు లేడు నిం దిమిడియుండు. ఇవియె సుప
ర్ణఋక్కు లనంబడు. సామము లెనిమిదివేలుఁ బదునాలుగు. వీనిని సారణ్యకం
బుగ నహోహంబుగ సామగులు గానమ్ము సేయుదురు. 595
క. ధరణీసురులకు వ్యాసుఁడు, సొరిదిం బండ్రెండువేల్ య♦జుర్వేదమున
ధ్వరజీవికంబు నొనరిచె, సురలెల్లను బ్రీతినొందు♦చుం దనుఁ బొగడన్. 596
వ. యజుర్వేదంబు సగ్రామ్యారణ్యకం బగుట సమంత్రకరణం బని పిలువంబడు.
ఆ పై నున్నభాగంబంతయుఁ బూర్వశబ్దపూర్వకం బై ఋగ్బ్రాహ్మణయజు స్సని
పిలువంబడు. అట్లే హారిద్రవీయం బగుభాగంబులకు ఖిలోపఖిలసంహితావ్యా
యంబు చెల్లు. తైత్తిరీయంబులకుఁ బరక్షుద్ర లనునామం బొప్పు. వాజసనేయ
కవేదంబులు రెండును శతన్యూనంబుగా రెండువేలు నై యుండు. ఋగ్బ్రా
హ్మణంబు పూర్వోక్తసంఖ్యాచతుర్గుణమితం బై చన్నారు. యాజ్ఞవల్క్యఋగ్య
జుస్సులకు సశుక్రియంబు సఖిలంబునుగా నెనిమిదివేలు నవమన్నాటయెనుబది

సంఖ్య లలరు. ఇంకమీఁద నారణ్యవిద్యలకుఁ బ్రమాణం బెఱింగించెద. ఋక్కు-
లాఱువేలునిరువదాఱును, దీనికి ద్విగుణంబుగ యజుస్సును, మఱియొకశా
ఖకు ఋక్కులు పదివేలుఁబదియు, వేఱొకశాఖకు ఋక్కులు పదివేలునెనుబది
రెండును, నింకొకశాఖకు సహస్రమాత్రంబును, నింక ననేకభేదంబులు గలవు.
విస్తరభయంబున విరమించితి. అథర్వఋక్కు లైదువే లని నిశ్చితంబు లయ్యె.
వేఱొకభాగం బిరువది తక్కువగ సహస్రమాత్రం బని గణింపఁబడియె. ఇద్ది
యంగిరశ్శాఖలకు సంఖ్యాక్రమంబు. ఇట్లు భేదంబులు గలుగుటకు హేతువు శా
ఖాకర్త లనేకు లగుటయే యని యెఱుంగవలయు. సకలమన్వంతరంబున నిట్లే
శాఖాభేదంబులు విస్తరిల్లు. ప్రాజాపత్యశ్రుతి నిత్య యయి యుండు. దానివికల్పం
బు లీపైఁ జేర్కొనంబడియె. 597

క. సురలెల్ల ననిత్యంబుగఁ, బరఁగుట మంత్రాళిఁ బుట్టుఁ ♦ బలుమఱు నిటు ద్వా
పరమున మరలను భేదో, త్కరము గలిగె వేదములకుఁ ♦ గావున శ్రద్ధన్. 598

మ. శ్రుతిభేదంబు లెఱింగి వ్యాసమునిశి♦ష్యుల్ సద్గుణుల్ నేర వి
శ్రుతరీతిం దగ వారికిం దెలిపి వా♦రుం దృప్తి నొందంగఁ దా
నతివేగంబ వనంబుఁ జేరి తప మ♦త్యంతంబుచే యుంగ న
మ్మతిఁ దచ్ఛిష్యులు వారిశిష్యులును నా♦మ్నాయార్థవిజ్ఞాను లై. 599

తే. వేదశాఖల నొనరించి ♦ పెంపుగాంచి, రరయ విద్యలు పదునాలు♦గయ్యె నాల్గు
వేదములుసంగములునాఱు♦నినుమున్యాయ,విస్తరంబునుమీమాంస♦విమలచరిత.

తే. ధర్మశాస్త్రపురాణముల్ ♦ తనరు నివ్వి, విద్య లనఁబడుఁ బదునాల్గు♦వేదములకు
నుపకరించును నన్నియు ♦ నొగి శ్రుతులును, సర్వవిద్యలలోన శ్రే♦ష్ఠతఁ జెలంగు.

క. మునుకొని యాయుర్వేదం, బును మఱి కోదండవేద♦మును గాంధర్వం
బును నర్థశాస్త్రమును నివి, యును గూడం బదునెనిమిది ♦ యొగి విద్య లగున్.

తే. వరుసఁగా బ్రహ్మమునులు దే♦వమును లవల
వారినుండి రాజర్షులు ♦ వఱలుచుందు
రిట్లు మువ్విధముల భూమి ♦ నెసఁగుచుందు
మునుల ప్రకృతులు స్తోత్రార్హ♦ములు నయి తగు. 603

సీ. అత్రివసిష్ఠకా♦శ్యపులు భృగ్వంగిరసులు ననునైదుగు ♦ రలరుమునులు
వీరిగోత్రంబుల ♦ వెలయు జన్మింతురు బ్రహ్మవాదులు నైన ♦ పరమమునులు
పరమాత్మ నెఱుఁగుట ♦ బ్రహ్మర్షు లనుపేరు గలుగు; ధర్మపుల స్త్య♦కశ్యపపుల
హ క్రతుప్రత్యూషు ♦ లనఁబడువీరికిఁ దనయు లై జన్మించి ♦ రనఘు లైన

ఆ. దేవమునులు నామ♦ధేయంబు లవ్వారి, వమల తమము లగును ♦ నట్టు లౌట
నెఱుక వఱతు వాని♦నెల్ల సంప్రీతిని, శాంశపాయనీ వి♦చారరహిత. 604

క. నరనారాయణు లనుని,ర్వురు దేవర్షులును ధర్మ♦పుత్త్రులు శ్రుతివి
ద్వరులు సనాతనులును నై, ధరణికి నుపకర్తలగుచుఁ ♦ దనరిరి శక్తిన్. 605

క. క్రతుసుతులు వాలఖిల్యులు, జిత లే రవ్వారికి ముని ♦ సముదయమందున్
మతిమంతుఁ డైన పులహుని,సుతుఁ డయ్యెం గర్దముండు ♦ శుభగుణనిలయా. 606

సీ. పరఁగఁగుబేరుండు ♦ పౌలస్త్యుఁడయ్యెఁ బ్రత్యూషునితనయుఁడై ♦యొప్పెదలుఁడు
పర్వతనారదుల్ ♦ పరమదేవర్షులు కశ్యపతనయు లై ♦ క్రాలి రవని
వేదవిజ్ఞానము ♦ వెలయుట దేవర్షు లనఁబడుచుందు రి ♦ ట్లవనియందు
జన్మించి సకలార్థ♦సారమ్ముల నెఱింగి ప్రౌఢిఁగాంచిరి ఖ్యాతిఁ ♦ బరఁగు మనువు

ఆ. వంశమందు నైల♦వంశమందు జనించి, ఖ్యాతిఁ గాంచి మించి ♦ త్మాతలమున
నలరుచుండి రట్టి ♦ యైక్ష్వాక నాభాగ, ముఖులె రాజమునులు ♦ మునివరేణ్యా.

క. మనుజుల రంజించెదురీ, తిని బాగుగ మనసునందుఁ ♦ దెలియుటవలనన్
దనరెన్ రాజర్షి యనం, జనుకీర్తి జగంబునందు ♦ సాధువినుతమై. 608

చ. సరసిజసూతి దేవసుర♦సత్తమలోకములందు సంస్థితిం
బొరసెడువారు పొందుదురు ♦ పూజ్యత బ్రహ్మసురర్షు లంచు భూ
వరమును లంచు నెన్నఁబడి ♦ వారు మనోజ్ఞపదంబులందునుం
దిరుఁగుచు నుండ్రు వారిఁ గనఁ ♦ దృప్తి యొసంగు మనుష్యకోటికిన్. 609

చ. కులమున సత్తపోనియతి ♦ గూఢమహత్తరమంత్రవిస్ఫూర్తిన్
విలసిలుటన్ ద్విజర్షు లని♦వృత్తిమహత్త్వముచేత దేవమా
ను లనియు రాజమానులని ♦ నూల్కొనుకీర్తులఁ గాంచువారిగు
ర్తుల నెఱిఁగించువాఁడఁ దమి♦తో విను మింక మహీసురోత్తమా. 610

ఋషుల లక్షణము.

సీ. భూతభవ్యం బయి ♦ పొలిచి సత్యాభియుక్తంబు నై యొప్పుజ్ఞా♦నంబు గలిగి
సంతుష్టహృదయాంబు♦జాతు లై బుద్ధు లై స్వతఃప్రసిద్ధు లై ♦ జననిగర్భ
మందుండియే జ్ఞాన ♦ మలవడ భాసిల్లి మంత్రోపదేష్ట లై ♦ మహితవిభవ
మున సర్వగతులునై ♦ పూజ్యు లై ద్విజదేవ రాజర్షి విఖ్యాతి ♦ రాజిలంగ

ఆ. సర్వభావవిదులు ♦ సర్వశాస్త్రజ్ఞులు, నగుచుఁ బరఁగువార ♦ లైరి ఋషులు
పూర్వసత్త్వగుణవి♦భూతి నొప్పుట ఋషి, సత్తకంబు నాఁ బ్ర♦శస్తిఁ గండ్రు. 611

ఉ. వారలు దీర్ఘజీవికులు ♦ భాసురమంత్రసమూహకోవిదుల్
భూరియశోవిరాజితులు ♦ బుద్ధులు జ్ఞానదృశుల్ పరేశప
త్పారసనక్తచిత్తులు సు♦దారులు ధర్మసమాదరుల్ కులో
ద్ధారకు లప్రమత్తులు స్వ♦తంత్రులు నై తనరారుచుం ద్రొగిన్. 612

తే. వెండియును గర్మషట్కసం♦వృతులు తుల్య, వర్తనుల్ గృహమేధులు ♦ భావికర్మ
వేత్తలయి సర్వశాస్త్రసం♦విదులునగుచు, వన్యఫలభోక్తలై యుందు♦వారువారు.

చ. మతివిభవంబుపేర్మిఁ దగి ♦ మానినులం దమిఁ గూడి కానన
స్థితిని వహించి యోగనియ♦తిం దగి సత్యయుగంబునందు ను
న్నతకులధర్మముల్ నడవ ♦ నైజతపోమహిమల్ చెలంగ సం
తతము నెసంగు చుందు రతి♦ధార్మికు లై మును లెల్ల నిమ్ముగన్. 614

క. త్రేతాయుగముఖమున నం, ప్రీతిని బ్రాగ్గ్యకులాళి ♦ విమలతపశ్శ్రీ
ఖ్యాతిఁ దగి యుండ నందున, నే తగ జన్మింతు రితర ♦ హితములఁ దీర్పన్. 615

చ. జనకుఁడు సూనుఁ డై యతని♦సంతతిసూనుఁడె తండ్రి యై జగం
బున నిటు సంతతిం బెనిచి ♦ పూర్ణముగా జగ మెల్లఁ దామె యై
తనరుచు నుందు రీఋషులు ♦ ధర్మము తప్పక యుండఁ గాచుచున్
వనరుహసూతిసృష్టి ధర♦వర్ధిలుదాఁక నితాంతశక్తిచేన్. 616

క. ఎనుబదియెనిమిదివేలుగఁ, జను నాగృహమేధివరుల♦సంఖ్య రవిపథం
బునకున్ దక్షిణభాగం, బనఁబడుఁ బితృయాన మనఁగ ♦ నందుం దమితోన్. 617

చ. సతులను గూడి హవ్యవహ♦సంగతి పేదక తృప్తి చేయుచున్
సుతధనధాన్యసంయుతిని ♦ శోభిలుచున్ మఱియుం బ్రజాతతిన్
క్షితి నభివృద్ధిఁ జేయుచు సు♦ఖంచుచు నుందురు వీరిసంఖ్య ని
శ్చిత మయి యొప్ప దింత యని♦చెప్ప వశక్యము హానిచంద్రమా. 618

తే. లీలఁ గొందఱుగృహములు ♦ లేక యే శ్మశానముల నుండువారలు ♦ నవిత్రును త్త
రంబునం దగువార లీ♦ప్రజలవిధము, గాక మును లయి దివమును ♦ గాంచువారు.

—— వేదవ్యాస నిర్ణయము. ——

సీ. ఊర్ధ్వరేతస్కు లై ♦యొప్పి మంత్రబ్రాహ్మణంబుఁ జేయుచు నాయు♦గంబునఁదగు
వార లీరీతిగా ♦ వరుసఁ జెలంగుచు నుంద్రు ద్వాపరయుగ♦మొంద నార్ష
విద్యల నెల్లను ♦ వివిధభాగంబులు గాఁగఁ గల్పించుచు ♦ నాగమోక్త
కర్మములను బూని ♦ క్రమముగా నడుపుచు వేదంబు లెల్లను ♦ విమలబుద్ధి

తే. నిరువదెనిమిదివిధముల ♦ నెసఁగునట్లు
కీర్తి మెఱయుట కై విభా♦గించి రిట్లు
మౌనులెల్లను దమతపో♦మహిమఁ జేయు
చుండువారలు పరహిత♦మూని యెపుడు. 620

వ. ప్రథమద్వాపరంబున వేదంబుల స్వయంభువుండు విభాగించె. ద్వితీయద్వాపరంబునఁ బ్రజాపతి వేదవ్యాసుం డయ్యె. తృతీయంబున శుక్రుండును, జతుర్థంబున బృహస్పతియుఁ బంచమంబున సవితయు, షష్ఠంబున యముండును, సప్తమంబున నింద్రుండును, నెనిమిదవయుగంబున వసిష్ఠుండును, దొమ్మిదవయుగంబున సారస్వతుండును, బదవయుగంబునఁ ద్రిధాముండును, బదునొకండు మొద లిరువదవద్వాపరంబునయందుఁ గ్రమంబునఁ ద్రివర్ష, సనద్వాజ, జాంతరిక్ష, ధర్మ, త్ర్యారుణి, ధనంజయ, కృతంజయులును, ఋజీష, భరద్వాజ, గౌతములు వ్యాసనామంబులం బరఁగి వేదవిభాగం బొనరింతురు. మఱియు నిరువదొకండవద్వాపరంబున నుత్తముండు నాపై హార్యవనుండును. దరువాత వేనవాజశ్రవసులును, నామీఁద సోమముఖ్యాయనతృణబిందువులును, నాపిదపఁ దతజాహ్వయ, శక్తులును, దరువాతఁ బరాశరుండును, మఱియు నామీఁద జాతూకర్ణుండును, దదనంతరద్వాపరంబున ద్వైపాయనుండును నిట్లు ద్వాపరంబు లిరువదెనిమిదింటను వేదవ్యాసులై వేదవిభాగం బొనరించిరి. భవిష్యద్ద్వాపరంబున నశ్వత్థామద్వైపాయనుం డనం బరఁగు. 621

ఆ. తపము బలిమి సత్య♦తఁ ధర్మనిరతిని, వ్యాసు లగుచు శ్రుతివి♦భాగ మొప్పఁ
జేయుచుంద్రు వేద♦సిద్ధియే ఫల మని, కాలమునకుఁ దగిన♦కరణి మునులు. 622

ఆ. వ్యాసు లిట్లు తపము ♦ బలిమిని వర్ధిల్లి, సకలమౌనివరుల ♦ సమ్మతంబుఁ
బడసి వేదరాశి ♦ భాగించి జనులకు, శ్రుతుల నొసఁగి కీర్తి♦రూఢిఁ గంద్రు. 623

క. ఎవ్వఁడు ద్వైపాయనుఁ డన, నివ్వటిల్లుఁ జగతి నాత♦నికె ప్రాప్తము లౌ
నవ్వేదము లవ్యయములు, నవ్వియె యవి కలుగు వాని♦కలరుఁ దపంబుల్. 624

క. దానం గర్మము ప్రాప్తం, బౌ నద్దానఁ యశంబు ♦ నలరు ఘనం బై
దానన తేజస్సందును, దానఁ సత్యంబు నాఋ♦తంబు గలుగుటఁ. 625

తే. అవ్యయానంద మలవడు ♦ నదియె బ్రహ్మ
మమృత మద్దియె బ్రహ్మమే ♦ యమృతమనుచు
శ్రుతి వచింపఁగ వినలేదె ♦ ధ్రువ మయి తగు
నోమనెడు నక్షరం బదె ♦ యొప్పు మిగుల. 626

నిర్గుణస్తుతి.

మ. తనకుం దాని వివృద్ధి నొందఁ బరత♦త్త్వం బై తగం బొల్చు వే
దనుతం బై యలరారునట్టు లగుటం♦దా బ్రహ్మ మన్ ప్రస్తుతిం
గనియెన్ భూర్భువరాదు లా ప్రణవసాం♦గత్యంబునం బొల్చు నం
దు నెనంగున్ శ్రుతు లట్టి బ్రహ్మమున కెం♦తో భక్తిఁ గై మోడ్చెదన్. 627

తే. లోకజననావనవినాశ♦నైకహేతు
వగుచుఁ బరమంబు గుహ్యంబు♦నై మహత్తు
నగుచు మదినెన్నఁగా నసా♦ధ్యంబునయిన
బ్రహ్మమున కేను జేసెద♦వందనములు. 628

సీ. కనుఁగొన సాధ్యంబు♦గాక యపార మై యతియ్యము నగాధ♦మై ప్రపంచ
మోహాసంభవము నై♦మునుకొని సంప్రకాశ ప్రవృత్తులచేత♦సాధుతమము
లై తనరెడు పురు♦షార్థప్రయోజన మై సాంఖ్యవిజ్ఞాను♦లైనవారి
కతిశయనిష్ఠాఖ్య♦మై మతి శమదమాత్ములకును గతి యన♦నలరి యమృత

ఆ. మగుచుఁ బ్రకృతి యనఁగ♦నవ్యక్త మనఁగ శా
శ్వత మయోని యనఁగ♦సత్త్వ మనఁగఁ
బ్రప్రధాన మనఁగఁ♦బరఁగు బ్రహ్మంబున
కిడుదు వందనమ్ము♦లెలమి చెలఁగ. 629

క. అవిభాగ మక్షరంబును, వివిధాత్మకముం బ్రభాభి♦వృతమును బ్రహ్మం
బు విమలము నైన తత్త్వము, సువిహితముగ హృదయమందు♦శోభిలఁగూర్తున్.

క. కృతయుగమునఁ జేయఁగఁ దగు, హితకర్మము లుండవింక♦నేమకృతము లొఁ
గృత మయ్యె నర్వ మొకపరి, కృతాకృతము గాఁగ నెల్ల♦కృత్యము లలరున్. 631

క. వినఁ దగినయర్థనిచయము, వినఁబడినది మంచి చెడ్డ♦వేద్య మవేద్యం
బును స్ప్రష్టవ్యము భోజ్యము, గనఁ దగినది మునులవలనఁ♦గథితం బయ్యెన్.

క. ఘ్రాతవ్యముఁ బ్రష్టవ్యము, నై తగు నిదియనుచు మౌను♦లాకృతయుగమం
దే తగ బోధించిరి య, త్యాతతగతి వార లెఱుఁగ♦నట్టివి గలవే. 633

ఆ. ఎఱుఁగఁ దగినయట్టి♦దెన్నియుండునో వాని, నెల్ల నవ్యయుండు♦నెఱుక పఱచె
నవ్వఁ డేమి సేయు♦నవ్వాసుదేవోక్తి, యందు నద్ది యుండు♦నం చెఱుఁగుము.

చ. ఇతరులు చెప్పలే రెచట♦నేనియు వీనిని నేన చేసితిన్
మతివిభవంబు దోఁప వని♦మానసమందుఁ దలంచు నెప్పుడుం
బ్రతిమనుజుండు; నెవ్వరును♦బాముల కోరిచి యిమ్మహాక్రియల్
క్షితితలమందు నెన్నఁడును♦జేయఁగ లే దను చుంద్రు కొందఱున్. 635

సీ. అజ్ఞానమును జ్ఞాన ♦ మనురాగము విరాగ మప్రియప్రియములు ♦ నట్లె ధర్మ
ము నధర్మమునుసుఖం♦బునుదుఃఖమును మృత్యు వమృతం బధోభాగ♦మంతరంబు
నూర్ధ్వతిర్యక్కులు ♦ నొగి నివ్వి వేత్త్వఱ జ్ఞానహీనునియందె ♦ కానఁబడును
బరమేశ్వరుం డగు♦ బ్రహ్మకు నావ్వయంభువునకు సమములై ♦ పోలఁ దోఁచు
తే. మఱియు రెండవయుగమందు ♦ మనుజులకును
భేదముగఁ దోఁచె నివి ద్వాప♦రాది భిన్న
ములుగ నందఱకును దోఁచె ♦ మునివరేణ్య
యిట్లె వచియించె బ్రహ్మయు ♦ నివ్వి యెల్ల. 636

చ. మునులు యుగానుసారముగ ♦ ముఖ్యములై తగుభేదముల్ మదిం
గనుఁగొని సంహితాఖ్యములు ♦ గా నొనరించిరి వేదసారముం
జననము నొంది రమ్మునులు ♦ క్ష్మాస్థలిపైని శ్రుతర్షు లట ప్రతీ
తిని గని లోకసంతతికిఁ ♦ దెల్పి రొసంగెడుకౌతుకంబుతోన్. 637

క. ఎనుబదియెనిమిదివే లని, మునిసంఖ్య చెలంగు వారి♦ముఖములవలనం
ఘనసంహిత లన్నియుఁ బ్రబ, లెను భూస్థలి నవియె మహిత♦లీలం దనరున్. 638

తే. దక్షిణం బగుపథమునఁ ♦ దగ వసించి
మఱి శ్మశాననివాసులై ♦ మెఱియు వారె
ప్రతియుగంబున సంహితా♦హ్వయములను గ్ర
మంబున నొనర్చుచుందురు ♦ మనుజుల కయి. 639

మ. అవియే శాఖలు వారలే మునులు వే♦దాధ్యాపకుల్ వారె వా
రె వచింపం దగువార లద్దియె ధరి♦త్రిం బొల్చు సద్గ్రంథ మై
సువిచారక్షమ మై మహర్షినుత మై ♦ శోభాస్పదం బై మహో
త్సవసంధాయక మై సమస్తమనువుల్ ♦ శాసించురాజ్యంబునన్. 640

వ. పూర్వంబులోఁ బశ్చిమంబును, వర్తమానంబులో నుభయంబును గ్రహింపఁ
దగు. ఇట్లు వేదంబులును, మునులును, మనువులును మంత్రంబులతోడ నూ
ర్ధ్వంబు నొందుచు మరలివచ్చుచు నుందురు. జనలోకంబున సురలు దశకల్పం
బులు గడపి పర్యాయకాలంబు రాఁగ మరలఁ బుట్టుచుందురు. పావకీపంబునఁ
గొందఱు రోగపూర్వకంబుగఁ బుట్టుచుందురు. ఇట్లు దశదేవయుగంబు లందు
గడిపి జనలోకంబునుండి తపోలోకంబున కరుగుదురు. అందు దశసహస్రదేవ
యుగంబులు గడిపి బ్రహ్మలోకంబునకు మునులతోఁ గలిసి పోవుదురు. ఈప్ప

త్తాంతం బానుపూర్వికంబుగా వచియింప నశక్యం బై యుండు. కాలం బనాది యై యుండు. ఏయేకల్పంబు లెన్ని మన్వంతరంబులు గతించె నద్ది వచింప నెవరికిని సాధ్యంబుగాదు. కల్పంబు లెన్నియో వేనవేలుగ గతించె. మన్వంతరాంతంబున సంహారంబును, సంహారానంతరంబున సృష్టియుఁ గలుగుచుండు. దేవర్షి పితృమనువులసంఖ్య యింత యని వచింప వర్షశతంబులకైన నలవిగాదు. మనుష్యమానంబున గతమన్వంతరకాలంబు ముప్పదికోట్లు నలువదియేడులక్షలు నిరువదివేలును గతించె. దేవమానంబున మన్వంతరభవిష్యత్కాలంబును వచించెద. ఎనిమిదిలక్షలు నేఁబదిరెండువేలు దివ్యవత్సరంబులు గల వని పరిగణితం బయ్యె. చతుర్దశగుణితం బయ్యేనేని భూతక్షయపర్యంతకాలం బగు. చతుర్యుగ సహస్రంబు బ్రహ్మ దినప్రమాణం బగు. వెండియు. 641

క. అంతట భాస్కరకిరణము, లింత యనఁగ రానితైక్ష్ణ్య ♦ మొనఁగ దహింపఁగ
బంత మొదలి భూతవ్రజ, మంతము నొందంగ వాయు ♦ లమరులు త్వరతోన్.

క. పరమేష్ఠిపురస్కృతు లై, సురవర్యు ననాది నజుని ♦ శుద్ధమనఃపం
కరుహుఁ నారాయణుఁబొం,ది రహిఁ గనియెదరు శాంతి♦దృప్తిమెఱయఁగన్.

శా. భూతవ్రాతములఁ సృజించు నతఁడే ♦ పోషించుఁ ద్రుంచుఁ మహా
ఖ్యాతిం గాంచు పరాత్పరుం డతఁడె సూ ♦ కల్పాది సంతంబునం
బ్రీతిఁ స్థిత్యనుకూలుఁ డై నెగడు సం♦ప్రీతక్రమం బొల్చు నే
యాతంకంబును బొంద కుండు నని పుణ్యాత్మా! మదిఁ నమ్ముమా. 644

చ. అని యిటు లోకసంస్థితికి ♦నాయతమై తగుకాలమెల్ల దే
వనికర నిర్ణయంబుగనె ♦ భాసిలెడుం బ్రతిసంధిఁ జెప్పెదఁ
వినఁ దగు నద్దియుఁ యుగస♦విస్తరమెల్లను మునుఁ వచించినాఁ
డనుగద ! యాయుగంబుల క♦డం బ్రతి సంధి యొసంగు నెవ్వాడుఁ. 645

మ. అనఘా ! మానిప ! యేకసప్తతిగుణం ♦ బౌ తద్యుగవ్యూహ మా
మనుకాలం బని నిర్ణయించె హరి య♦మ్మాడ్కిం దగుఁ సర్వ మా
మనుకాలంబును నందు సృష్టియుఁ బున♦స్సర్యంబు పల్మాఱు దా
నిన చెప్పం జను కాల మింకఁ బ్రతిసం♦ధిం బ్రీతి నాలింపుమా. 646

సీ. మన్వధికారమి♦మ్మాడ్కిని జరగంగఁ దైత్రిలోక్యపతు లైన ♦ దనుజవైరి
సప్తర్షిముఖు లెల్ల ♦ సంపూర్ణ మై మను నధికార మొగి క్షీణ♦మందు వెదల
వరసి మహర్లోక♦మందు వసింపంగ నిశ్చయమ్మును జేసి ♦ నెమ్మిఁ గృతయు

గంబు శేషించును ♦ గాన భవిష్యత్ప్రభుత్వమ్ము మదిఁ గోరి ♦ పుట్టు చంద్రు

తే. మునులు పితరులు దేవతల్ ♦ మనువు లెల్ల-
నిట్లు కల్పాంతమున వీర ♦ లెనఁగు పూన్కిఁ
గృతయుగార్థము నిట్టులై ♦ యెల్ల మనువి
నాశములఁ బుట్టుచుందురు ♦ నైజమహిమ. 647

క. మనువు గతింపఁగ వేఱొక, మను వధికారంబు నొంది ♦ మనుజాదుల వే
దనుతవిధిం బాలించును, గన నించుకయైన లేదు ♦ కాలవిషమతల్. 648

సీ. వర్షంబు గురియంగ ♦ ద్వంద్వముల్ వర్ధిల్ల నోషధు లెల్లఁ దా ♦ మూర్విఁ బొలయ
మానవుల్ విరహిత♦మందిరులై యుండ వేదవృత్తాంత మీ ♦ విపులఁ జెలఁగ
ధర్మంబు శేషింప ♦ స్థావర జంగమ సృష్టి యెల్లెడల న♦శింప గ్రామ
పురవిరహిత యయి ♦ భూమి యొప్పఁగ నాశ్రమములు వర్ణంబులు ♦ మాసిపోవఁ

—— దేవపితృఋణములఁ దీర్చువిధము. ——

తే. పూర్వ మన్వంతమందును ♦ బోకనిలిచి
యున్న ధార్మికశిష్టులై ♦ యొప్పుచున్న
సప్తమౌనులు మనువును ♦ సంతతికయి
తపమొనర్తురు దాన సం♦తతి జనించు. 649

క. పరమాశ్చర్యమ్మును దుష్కర మగునవ్వారి తపము ♦ కలిమి జనించుఁ
గర మరుదుగఁ బూర్వమువలె, ధరణిఁ మనుజోత్కరంబు ♦ దైవం బలరన్. 650

క. సురముని పితృ నర కాకో, దర భూతపిశాచయక్ష♦దైతేయముఖో
త్కరములు పుట్టెను ధర్మ, స్ఫురణం బొలుపొందునట్లు ♦ పుడమి నొనర్చెన్. 651

క. మునిసప్తకమనువులు తొలు,తను గర్మము లాచరింప ♦ ధరఁ బూనుదు ర
మ్మనుజులు ఋణములఁ దీర్పఁగఁ, జనుఁగావునఁ బూనువారు♦సత్కర్మములన్. 652

క. మునిఋణము బ్రహ్మచర్యం,బునఁ బితరుల ఋణము వంశ♦మును నిలుపంగా
నను వగుసంతతి యజ్ఞం,బున దేవఋణంబు మాన♦వులు తీర్పఁదగుఁ. 653

ఆ. లక్షవత్సరము లి♦లాతలంబున ధర్మ, మధివసించి యుండు ♦ నమలవర్ణ
తను జెలంగి యపుడు ♦ మునులు త్రయీవార్త, దండనీతి వర్ణ♦తతులనెల్ల. 654

చ. ధరణిఁ జలింపకుండఁ జెడు విధంబునఁ జేసి సురేంద్రవర్తన
స్థిరవసతిం గనంగఁ జనఁ ♦ జిత్తము [illegible] నిర్ణయింతు రీ
వరుస మనూత్తకాలము ప్ర♦వాహమురీతిని ధర్మమెల్ల ని
ర్భరముగ నుండఁగా జరగు ♦ భవ్యమతుల్ మనుజుల్ చెలంగఁగన్. 655

చ. మనులయకారికాలము న♦మానుషయత్నముచేఁత రాఁగ న
ద్దనుజవిరోధులున్ మునులు ♦ ధన్యమనంబుల నిజ్జగంబునన్
గనుఁగొనరానిరూపములఁ ♦ గ్రమ్మఱి పోయి యనామయంబు నై
తనరెడు లోకవాసము ము♦దంబునఁ గాంతురు మానిచంద్రమా. 656

క. మునివర్య ! మహర్లోకం, బనఁబడు నది దానియందె ♦ యలరి సురాదుల్
మునులును గతాధికారం,బున నిశ్చింతల వసింత్రు ♦ పూనిక మెఱయన్. 657

చ. సురముఖు లిట్లదృశ్యు లగు♦చున్ ధరఁ బాసిన దేవతాలయో
త్కరములు శూన్యమౌట సుర♦ధామము వీరికి ముందుఁ జేరి యీ
ధర కరుదేర నెంచువిబు♦ధప్రకరంబులు యోగసంయుతిన్
గురుతరమూర్తు లై మహిమ♦కుం దగినట్లుగ రూపధారు లై. 658

తే. స్థానములనెల్లఁ బూరించి ♦ సత్యమునను, బ్రహ్మచర్యశ్రుతంబులఁ♦ బరఁగియుందు
రిట్లు మన్వంతరంబుల ♦ నెల్ల యందు, వచ్చుచును బోవుచుందు రీ ♦ వరుస సురలు.

వ. పూర్వమన్వంతరంబులకుఁ బ్రతిసంధానలక్షణం బిదియు. ఒక మన్వంతరంబు గతింప వేఱొకమన్వంతరం బారంభం బగు. వ్యవహారసాధనం బేకవిధంబ. ఇట్లు ప్రళయాంతంబువఱకు సంతతికి విచ్ఛేదంబు లేకయుండు. సర్వంబు సత్యంబునఁ బ్రతిష్ఠితం బై యుండు. సత్యోద్భవంబు లై కాలగతి నానాత్వంబు లై ప్రతిసర్గకాలంబున వికారంబు లై విషయప్రవాహంబున నారాయణునొందు. ఇట్లు మన్వంతరంబులు విధిస్వభావంబునఁ జిరప్రవృత్తంబు లగుటయు జీవలోకంబు శాశ్వతస్థితి నొందక క్షయోదయంబులు గలిగి యుండు. 660

క. మునినుతములు ధార్మికములు, సనాతనము లైన మనువి♦కాలాంతరముల్
అనిలప్రోక్తము లై తగు, మునివర ! తత్కీర్తనంబు ♦ పుణ్యప్రద మౌ. 661

సీ. మన్వంతరములెల్ల ♦ క్ష్మాధీశమునిసురబ్రహ్మర్షియుతములు ♦ భవ్యదేవ
పితృభూతఫణినృప♦వినరసంయుతములు నయి చెలువారు న♦త్యంతవిమల
వంశసంజనితులు ♦ ప్రవిమలమానసుల్ సత్కీర్తిరాజితుల్ ♦ సకలపుణ్య
వంతులు నై యొప్పు ♦ వారలచారిత్ర మిందుఁ జేర్కొనఁబడె ♦ నిద్ధి విమల

తే. మౌట స్వర్గప్రదంబు ర♦హస్య మౌట
సంతతిప్రద మగ్ర్య మై ♦ సరస మౌట
జవ్యమును దుఃఖహారణద♦క్షమును నగుట
నాయురారోగ్యద మ్మయి ♦ యలరుచుండు. 662

ఉ. మనుసురసంఘదేవ నృప♦మానుల జన్మవిధంబు పావనం

బనుపమపుణ్యదంబు నగు ♦ నట్లగుటఁ దమి భక్తితోడ దీ
నినిఁ బఠియింప శ్రీహరియు ♦ నీప్సయు జ్ఞానము సర్వకామముల్
దనరఁగ నిచ్చుఁ గావున ని ♦ తాంతము పఠ్యముగుఁ మునీశ్వరా. 663

తే. ఇద్ది స్వాయంభువునిగాథ ♦ యెలమితోడ
విస్తరించి వచించితి ♦ వింటివిగద
యింక నెయ్యది వినఁగోర్కి ♦ యంకురించు
నొక్కొ యెఱిఁగింపు మన విని ♦ యూహ చెలఁగ. 664

శేషమన్వంతరాఖ్యానము.

మ. అను సూతుం గని శాంశపాయని మునం ♦ బత్యంతహర్షంబునం
దనరం బల్కె మనుప్రజాంతరములన్ ♦ నాకేశముఖ్యాళి, వా
రనుశాసించినపద్ధతిం దెలుపు మీ ♦ యన్నన్ మునిశ్రేష్ఠులో
ననియెన్ సూతుఁడు చారువాగ్భణితి పొం ♦ గారన్ మనస్తృప్తిమై. 665

తే. మనుగతానాగతాంతర ♦ మండలంబు
విస్తరంబుగ వచియింతు ♦ వేడ్కయలర
వినుము మౌనీంద్ర ! సంతోష ♦ విస్మిత మగును
చిత్త మవ్విషయంబులు ♦ చెవులఁ బడిన. 666

సీ. స్వాయంభువుండును ♦ స్వారోచిషోత్తమ తామస రైవత ♦ నాము లవలఁ
జాక్షుషుండును వీరు ♦ షణ్మనువు లతీత కాలు రనాగత ♦ కాలు రైన
వారల వినుము సా ♦ వర్ణియు రౌచ్యభౌత్యులు మఱి వైవస్వ ♦ తుండు వీరె
దశమనువులు చరి ♦ త్రంబున నాద్యుని వచియించినాఁడ న ♦ వలిమనువుల
తే. బ్రహ్మమానస జనితుల ♦ భవ్యచరిత
మనువదించెద స్వారోచి ♦ షాఖ్యమనువు
పాలనముచేయఁ బూన దే ♦ వతలు తుషితు
లనఁబడెడువార లై రట్టి ♦ యవసరమున. 667

క. పారావతు లనఁబడియెడు, వారలు విద్వాంసు లతుల ♦ భాలసదంగుల్
నారీమణి యౌతుషితకు, వారలు క్రతు వనుమునీంద్రు ♦ వరమహిమమునన్. 668

క. జనియించిరి పన్నిద్దఱు, అనఘులు నిరుదెగలు నాచు ♦ నవ్విద్వాంసుల్
మను వగుస్వారోచిషునకు, ననుఁగుంజెలు లై మహాత్ము ♦ లై యలరి రటన్. 669

వ. వారెవ్వరెవ్వరంటేని దివస్పర్శ, జామిత్ర, గోపద, భానురులు, నజ, ద్రవిణా
యు, మహాజనులును, జకిత్వంతుండు, విశ్రుంతుం, దంతుండు, ఋతుండు నను

నామంబులం బరఁగి ద్వాదశసంఖ్య నాతుషితులు ప్రసిద్ధిఁ గాంచిరి. ఈక్రతుపుత్త్రిలు సోమపాయినులు, ప్రచేతసుండును, విశ్వదేవ, సమంజాలును, సజిఃష్మారి సుర్ద, నాయుర్దాన, మహామాన, దివ్యమానులును, నజేయ, మహాభాగ, హోతృ, యజ్వలు ననువీరు పారావతాఖ్యలం బొల్తురు. ఈయిరువదియొంగుల దేవతలును గలిసి చతుర్వింశత్సంఖ్యాకు లగుదేవతలై సోమపాయులై యొప్పుదురు. వారల కింద్రుండు విపశ్చిన్నాముండు లోకవిశ్రుతుం డొప్పు. వసిష్ఠపుత్త్రుం డగునూర్జుండును, గాశ్యపుండగుస్తంబుండును, భార్గవుం డగు ప్రాణుండును, నంగిరసుం డగుఋషభుండును, పౌలస్త్యుం డగుదత్తుండును, నత్త్రియుఁ, బౌలహుండు ననువీరు సప్తర్షు లనంబరఁగుదురు. చైత్ర, కింపురుష, కృతాంత, విభృత, రవి, బృహదుక్ష, నప, సేతు, శ్రుతులను నీతొమ్మండ్రుగురు స్వారోచిషునకుఁ బుత్త్రులైరి. 670

క. మను దివిజపితృసమూహము, మునిసప్తక మివ్వి నాల్గు♦మూలంబులగుర్
మనువుల యంతరముల కెల్లను వీరలవలనఁ బ్రజలు ♦ లభియింతు రిలన్. 671

చ. సురవరు లెల్ల మానులకు ♦ సూనులు నిర్జరవారసూనులై
పరఁగెడువారు సర్వపితృ♦ వర్యులు దేవతసూజులై ఋషుల్
ధరణిఁ బ్రసిద్ధులౌదు రిది ♦ ధర్మము శాస్త్రవినిశ్చితంబునై
కరము ప్రసిద్ధమై తనరుఁ ♦ గా మునిశేఖరా! మహామతీ. 672

చ. మనువు మహీవరోరుజని ♦ మండలమున్ ; ఋషిసప్తకంబు పా
వనధరణీసురావళిని ♦ బర్వఁగఁ జేసిరి ముఖ్యులత్తఱిం
బనఘ! యిదే యగుం బ్రకృత ♦ మా మనుకాలమునందు విస్తరిం
చిన ఫల మే మటంచు లఘు ♦ సిద్ధిగఁ జెప్పితి సృష్టియంతయున్. 673

క. స్వాయంభువుఁ డేరితిని, జేయంగాఁ గలిగె నెల్ల ♦ సృష్టుల నట్లే
పాయక స్వారోచిషుఁడును, జేయును భేదంబు చెప్పఁ ♦ జెల్ల దొకండున్. 674

చ. ప్రతికులమందు మానవులు ♦ పల్మఱుఁ బుట్టుట వృద్ధినొందుటన్
మృతిగనుటన్ వచించిన య♦దే మును గావున నిప్పు చెప్ప మా
నితి నిఁక నుత్తమాఖ్యుని న♦నింద్యచరిత్రుని యంతరంబునన్
గత మయి పోయె దాని విసఁ♦ గానలయున్ మునివర్య! ప్రీతితోన్. 675

చ. క్రతుభుజులందుఁ బంచగణ ♦ కల్పితభేదమునం జెలంగుచుం
ద్రుతగ సుధామకూటమును ♦ రూఢము నై తగువంశవర్తిపూ
ర్వతఁ దనరారు వంశము శి♦వ స్థిర మొప్ప ప్రతర్దనాఖ్యమున్

స్తుతిఁగనుసత్యకూటమును ♦ శుభ్రియశంబుల నెన్నఁజాలుచున్. 676

వ. సత్య, ధృతి, దమ, దాంత, క్షమ, క్షామ, ధ్వని, శుచీ,షోర్జ, శ్రేష్ఠ, సువర్ణ లను పండ్రెండుగురు సుధామకూటంబున నొప్పుదురు. సహస్రధారవిశ్వాయున్సమితారబృహద్వసువిశ్వధువులును, విశ్వకర్మమానసవిరాజసజ్యోతిర్విభాసు లను వారు వంశవర్తికూటంబునఁ జెన్నుమీఱుచుందురు. అవధ్యుం, దవరాతి, దేవ, వసుధిష్ణ్య, విభావసు, విత్తిక్రతు, సుధర్మ, ధృతిధర్మ, యశస్విజ, దర్శోర్మి, కేతుమంతు లనువారు ప్రతర్దను లనంబరఁగుదురు. హంసస్వర, ప్రతర్దన, యశస్కర, సుదాన, వసుదాన, సుమంజస, విష, యమ, వహ్ని, యతి, సుచిత్రు లనువారు శివకూటంబున నలరుచుందురు. వీరు యజ్ఞీయు లనంబడుదురు. దిక్పతి వాక్పతి విశ్వశంభు స్వమృడీక, దివి వర్చోధామ బృహద్వపురశ్వసదశ్వక్షే, మానందు లను నీపండ్రెండుగురు సత్యకూటంబునఁ బ్రకాశించువారు. మఱియు. 677

చ. అలరుచు నైదుకూటములయందుఁ బరోపకృతిఁ జెలంగుమాన్యుల కమరావతంసముల ♦ కొయ్యన నింద్రుఁడు దానుశాంతినాఁ
జెలఁగుచు మూఁడులోకముల ♦ సిద్ధచరిత్రతఁ జెన్నుమీఱి లో
కుల కనురంజకుండు నయి ♦ కూరిమి బ్రోచుఁ ద్రిలోకముల్ దగన్. 678

క. మునివరుఁ డైన వసిష్ఠుని, తనయులు సప్తర్షు లైరి ♦ తగనుత్తముఁ డే
లునపుడు తన్మనుపుత్త్రుల, వినిపించెద వారి వినుము ♦ విశ్రుతచరితా. 679

వ. అజ, వరశు, దివ్య, దివ్యౌషధి, నయ, దేవాంబు, జాప్రతిమ, గజ, వినీత సుకేతు సుమిత్ర సుమతి శ్రుతు లనుపదుమువ్వురు పుత్త్రులు మహాత్ము లై చెలంగి క్షత్త్రియమార్గప్రదర్శకు లై యొప్పి రీయుత్తమ మనుసర్గంబు స్వారోచిషసర్గతుల్యం బై యుండు నింకఁ దామసమన్వంతరంబు తెఱం గెఱింగించెదనని సూతుం డి ట్లనియె. 680

క. తామసుఁ డన విఖ్యాతుం, డౌ మను వేలంగ నతని ♦ యంతరమున నుద్దామభుజశౌర్యదివిజులు, దా నలరిరి నాల్గుతెగలఁ ♦ దత్త్వజ్ఞవరా! 681

తే. సత్యగణము సురూపవ్రజంబు మఱియు, సుధిహారిగణంబులుసని వెసురగణమ్ము
లివ్వియుఁ బులస్త్యపుత్త్రిత నెనఁగి తామ, సాంతరంబున వర్ధిల్లు ♦ నమరవురిని.

తే. ప్రతిగణంబునఁ జూడంగఁ ♦ బంచవింశ
తివిబుధులు గ్రాలు చుందు రీ ♦ త్రిదశులకును
నింద్రియంబులె సమములు ♦ హృదయారూఢ

డగును మనువు శిరోభూమ ♦ ణాఖ్యఁ జెలఁగు. 683

మ. వినుమా నిర్జరనేత యయ్యె శిబి నా♦విఖ్యాత శౌర్యుండు త
న్మనుకాలంబున మాను లేడ్వురు తపో♦మాన్యుల్ శ్రుతిప్రోక్తక
ర్మనిబద్ధాత్ములు కాశ్యపాగ్నిపృథునా♦మభ్రాజితుల్ చైత్రుఁడుఁ
ఘనుఁ డా పీవరనామకుండు చరకా♦ఖ్యుఁ డెల్లు మానీంద్రుఁడున్. 684

వ. మఱియు భార్గవుం డగుజ్యోతిర్ధాముండు ననువీరు సప్తర్షు లనంబడుదురు. జానుజంఘశాంతినరఖ్యాతిశుభప్రియభృత్య పరిక్షిత్ప్రస్థల, దృఢేషుధి, వృశాశ్వ, కృతబంధువు లనువారు తామసమనుపుత్త్రులు. స్వారోచిషమన్వంతరంబున దేవగణంబు లని వచియించితి నవ్వారి గణనామంబు లెఱింగించెద. అమితాభులును, భూతరయులును, వైకుంఠులును, సుమేధసులును, వరిష్ఠులును ననువీరు వసిష్ఠబ్రహ్మపుత్త్రులైరి. ఉగ్రప్రజ్ఞులు, నగ్నిభావప్రజ్యోతులు, నమృతసుమతి విరావధామనా శ్రవస్సులును, వృత్తియు, నాశీస్సును, వాదశబరు లనుపదు నలుగురు నమితాభగణంబునందలి దేవతలు. మతి సుమతి ఋతు సత్యేంధనులు, నధృతి, విధృతి, దమ, నియమ, వ్రతవిష్ణుసహాద్యుతిమంతులు, సుశ్రవసులు ననుపదునలుగురు భూతరయోగణంబునం జెలువొందు దేవతలు. వృష, భేత్తృజయభీమశుచిదంతయశోదమనా, ధావిజేయకృశగౌరధ్రువకీర్తు లనుపదు నలుగురు వైకుంఠగణంబున భాసిల్లు నిర్జరులు. మేధస్సును, మేధాతిథి, సత్యమేధస్సులును, బృశ్నిమేధస్సు, నల్పమేధస్సును, భూయోమేధో, ప్రభుదీప్తమేధస్సులును, యశోమేధస్సున, స్థిరమేధస్సర్వమేధః ప్రతిమేధస్సులును, మేధజుండును, మేధహంతయు ననువీరు సుమేధోగణంబునఁ బ్రబలు నమరులు. వీరల కింద్రుండు విక్రాంతపౌరుషుం డనంబరఁగు. రైవతమన్వంతరంబున దేవబాహు సుధామ హిరణ్యరోమ వేదశ్రీర్విఖ్యాతులును, నూర్ధ్వబాహుపర్జన్య సత్యనేత్రు లనువీరు సప్తర్షు లయి వెలయుచుందురు. మహావీర్య సుసంభావ్య సత్యకవరహాఖ్యశుచిబలబంధునిరామిత్రకంబు శృంగధృతవ్రతు లనువారు రైవతమనుతనయు లయిరి. 685

ఆ. త్యామరేంద్ర ! వినుము ♦ స్వారోచిషోత్తమ
నామధేయు లొగిని ♦ దామసుండు
రైవతుఁడు ననంగ ♦ రాజిల్లు వీరు ప్రి
యవ్రతాన్వయభవు ♦ లైన వారు. 686

తే. చాక్షుషుం డనుమనువు తా ♦ నరసిజభవు,నాజ్ఞ నధికారమునుబూన♦నాద్యులైన

పృథుకసంజ్ఞకదేవతల్ ♦ వెలసి మనుసహాయకృత్యంబు నొనరించి ♦ రతిముదమున.

క. ఐదు గణంబులుగాఁ దగి, యాదివిజులు ధరఁ జెలంగి ♦ రవ్వారికి నా
మాదులు మాతృసమంబులు, గాఁ దనరు నటంచు మౌని ♦ కాంతు లనిరి నృపా. 688

తే. అత్రిపుత్త్రికుఁ డారణ్య ♦ కాహ్వయుండు, వెలయు నాతని మునిమను ♦ వలయితనరి
యమరు లైరి గణంబుగ ♦ నష్టసంఖ్య, సురలు ప్రతిగణమందును ♦ శోభిలుదురు.

ఆ. అంతరిక్ష వసువు ♦ లతిధి,హ, వ్యానుమం,తలు ప్రియవ్రతుండు ♦ వెలయు,శ్రోత
మంత, యనఁగఁ జను ః ♦ పురులు ప్రథమగణ, మందు నలరువారు ♦ నార్యవినుత.

సీ. శ్వేతచక్షుస్సును ♦ శ్యేనభద్రుఁడు సుమనః, ప్రచేతో, వనే ♦ నసులు మునియు
నవల మహాసత్త్వుఁ ♦ డనఘుఁ డౌసుప్రచేతసుఁడు నాఁ దగువిబు ♦ ధప్రవరులు
రెండవకూటమం ♦ దుండిరి విజయన జయ మన స్యోదులు ♦ చారుకీర్తి
యైనట్టిపరిమతి ♦ యవ్వలఁ బ్రియనిశ్చయాఖ్యుండు మతి యను ♦ నట్టివాఁడు

తే. మఱి ప్రచేతసుఁ డనువీరు ♦ మాననీయ
మైనభవ్యగుణంబున ♦ నలరువారు
పృథుకగణమునఁ జెంపొందు ♦ విబుధవరులఁ
దెలియఁజెప్పెద మౌనీంద్ర ! ♦ తేటపడఁగ. 691

వ. ఓజస్థ, శకున వానదృష్ట, సత్కృత సత్యదృష్టిజిగీషు విజయులు, నజితుండు నను వీరు పృథుకగణీయులు. ఇంక లేఖాహ్వయంబునఁ బరఁగు వారి నెఱింగించెద. మనోజవ ప్రఘాన ప్రచేతసులును, ధ్రువ ధ్రువక్షి, త్యచ్యుత యువన బృహస్పతు లనువీరు లేఖాహ్వయంబున భాసిల్లుచుందురు. వారల కెల్ల నింద్రుం డవ్వాడు మనోజవుం డనంబరఁగు. ఉత్తమ, హవిష్మ త్సుధామ విరజసులు, సత్రిసహిష్ణు మధురాత్రు లనుమునులు సప్తర్షుల స్థానంబున నుండువారు. ఊరు, పురు, శతద్యుమ్న తపస్వి, సత్య, వాక్ప, త్యగ్నిష్టుత్తులును, నతిరాత్రసుద్యుమ్నాభిమన్యులు ననువీరు నాడ్వలేయు లయి చాక్షుష మనువు పుత్త్రులైరి. ఈ మనువు షష్ఠతముండగు. ప్రస్తుతమను వగువైవస్వతునితోడ సృష్టివైచిత్ర్యంబున నీ షష్ఠ మనువు సమానుం డనుటయు శాంశపాయనిప్రముఖు లగుఋషు లిట్లనిరి. 692

తే. ఎవరిదాయాదుఁ డయ్యెనో ♦ యెవరికాలము
నందుఁ జాక్షుషమనువు దా ♦ నవతరించె
నో తదన్వయమున నెంద ♦ ఱొగి జనించి
రో వచింపుము యారీతి ♦ నుద్యమమున. 693

క. అనిన సూతుఁడు వారల, కనియెం జాక్షుషునిసృష్టి ♦ యంతయు మీకున్

వినిపించెద నమ్మదమున, మునివరులారా! వినుండు ♦ మును పృథువిభుఁడున్. 694

క. నరపతు లింకను బెక్కం, డ్రురుతరకులముల జనించి ♦ రొయ్యన నాయా
చరితములు ప్రీతి నొసఁగుచు, గురుతరపాపద్రుమాళిఁ ♦ గూలం ద్రోయున్. 695

క. మునివరుఁ డనఁబడు నత్త్రియు, ఘనుఁ డగునుత్తానపాదుఁ ♦ గనుఁగొని, ప్రీతిం
దనపుత్త్రినిగాఁ జేకొనెఁ, గనుకన దత్తకుఁ డనంగ ♦ ఖ్యాతిఁ బరఁగెన్. 696

క. అతఁడును భూవిభుఁ డై యా, తతగతిఁ బాలించె ధరణి ♦ తలమెల్లను న
త్కృతు లలరఁ జేసె నాతని, వితతం బగు సృష్టియెల్ల ♦ వినఁదగియుండున్. 697

చ. కలువలతేనిబింబమును ♦ గా దనునాననకాంతి యొప్పఁగాఁ
బెలఁగెడు ధర్మపుత్త్రిక ప్ర♦సిద్ధ గుణాన్విత సూనృతాహ్వయం
బలరఁ ద్రిలోకవిశ్రుత మ♦హాయశముం గను నింతి గాంచెఁ దా
నలుగురుబిడ్డలఁ గ హృదయ♦నాథుఁడు పొంగుచు నుండ నత్తఱిన్. 698

ధ్రువుఁడు వరంబులఁ బడయుట.

క. ఉత్తానపాదుఁ డివ్విధిఁ, జిత్తము రంజిల్లఁ శ్రేయ♦సిం బ్రియ తనయా
యుత్తమతిఁ గాంచి మన్నన, లత్తఱిఁ గావించెఁ బ్రీతి ♦ యధికము కాఁగన్. 699

తే. ఖ్యాతిమంతుని ధ్రువుని దీ♦ర్ఘాయురమల
భాగ్యసంయుతు వసు వసు♦వానిఁ బుత్త్రి
కలను ధ్వరను మనస్విని ♦ బెలఁగుఁ జక్కఁ
దనము గలవారిఁ బడసె నె♦మ్మనము నిండ. 700

సీ. దశసహస్రామరా♦బ్దములు ధ్రువుం డొగి నిర్గతాహారుఁ డై ♦ నియమ మొప్పఁ
దప మొనరించెఁ గం♦దర్పతండ్రినిఁ గూర్చి త్రేతాయుగాది సీ♦తిరువఁ దప
మత్యంతనిష్ఠ మై ♦ నాతఁడు గావింపఁ బరమేశుఁ డతికృప ♦ బాలునకును
దివ్యమస్తోదయా♦దిరహిత మగుపద మ్మృతుపదంబున ♦ నిచ్చె నద్ది

తే. శాశ్వతం బగుఁ బ్రళయావ♦సానమందుఁ
జెడకయుండును వట్టి సం♦సిద్ధపదము
నొంది ధ్రువుఁ డుండ దానికి ♦ నుబ్బి మదిని
దైత్యగురుఁ డిట్లుచెప్పెఁ బ♦ద్యంబుఁ బ్రీతి. 701

ఉ. అచ్చెరు వయ్యె నీతని వ్ర♦తాతిశయంబును శాస్త్రపాండితిఁ
ముచ్చటఁ గాంచ నీతపము ♦ మున్నెవరైనను జేయఁ జాలిరే
యెచ్చటనున్నవాఁ డచటి ♦ కేఁగినొ చెప్ప నశక్య మౌఁ; దపం
బచ్చుపడంగఁ జేసిన మ♦హాత్ముల కెయ్యది దుర్లభం బిలన్. 702

తే. సప్త మానులు వొందంగఁ ♦ జాలనివద, మొండెఁ గ్రిందుగ నైరి వా♦రొప్పఁ దప్పి
చూడ్క బాలుండు తపమును ♦ జూడ నచట, నెవరు సేయని దైరొయొప్పఁ ♦ నితఁడె ఘనుఁడు.

క. ధ్రువునందె స్వర్గలోకము, సువిహితముగఁ జెన్ను మీఱు♦చుం గనఁబడు నా
ధ్రువుఁడే సర్వాధారము, దివస్పతి యనంగ నతఁడె ♦ తేజమునందున్. 704

క. అతఁడే సృష్టిరయొనర్చును, మతివిభవము పేర్మి నింక ♦ మానితమగు త
త్కృతసృష్టి వినుము ధ్రువుఁడును, క్షితిపతి యుగ్మమును దా సృ♦జించెఁ గడంకన్.

ఆ. సృష్టిభార్య లనఁగఁ ♦ జెలఁగిరి వారలు, తనదుఛాయఁ జూచి ♦ తరుణివగుము
వేగయనుచు సృష్టి ♦ వివరించి పలికినఁ, దరుణి యయ్యె నతి ము♦దంబుమీఱ.

చ. తరుణి యనన్యలభ్యగుణ ♦ తాఘనతాదులఁ బొల్పు మీఱఁగాఁ
గర మనురాగ మొప్ప నిజ ♦ కాంతను గాఁగ వరించి సృష్టియుఁ
సురుచిర లక్షణాన్వితుల ♦ సూనుల నిర్గతకల్మషాత్ములన్
వరగుణశాలురం గనియె ♦ వైభవ ముల్లసిలంగ సత్తతిన్. 707

సీ. వార లైదుగు రైరి ♦ ప్రాచీనగర్భ వృషభ, వృక, వృకలులు ♦ సజ్జనాగ్ర
యాయియశాద్యుతిమంతుఁ ♦ డనువీరు విఖ్యాతులందుఁ బ్రాచీనగ♦ర్భాఖ్యుపత్ని
యగు సువర్చసకాంచె ♦ ననఘును దారధి యనఁబడునృపవరు ♦ నతఁడు పూర్వ
జన్మమం దింద్రశ్వ♦సాంద్రాభిలాషచే వేయి యబ్దంబులు ♦ వినియతముగ

తే. భోజనం బాగిఁ జేయుచు ♦ బుధులువొగడఁ
దప మొనర్చెను దక్సిద్ధిఁ ♦ దనరె నిప్పు
డతనిభార్య వివంశయుం ♦ దనుకుమారుఁ
గనియె నాదేవి భద్రాఖ్యఁ ♦ గాంచి మించె. 708

చ. అతనిసతీలలామ మల♦రార రిపుం డనునామధేయసం
యుతునిఁ గుమారునిం గనియె ♦ నుగ్రరిపుంజయుఁ డైనయాతఁ డా
యతమతి యైనచక్షుషుని ♦ నంగన యాబృహతీలలామయం
దతిశయరూపసంయుతు న♦వార్యభుజాబలశాలినిం గనెన్. 709

చ. అనఘుఁ డతండు చాక్షుషుని ♦ నాత్మజు వారుణి కాలతాంగియం
దనితరసాధ్యశౌర్యసుగు♦ణాకరుఁ గాంచె మహర్షులార! యీ
మను వతఁడేకదా స్వమహి♦మంబున వెల్గు నటన్న మౌను లా
తని మునిరాజు సూతుఁ గని ♦ తద్దయు భక్తిని బల్కి రివ్విధిన్. 710

చ. అనఘ! మునీంద్రపూజిత! ప్ర♦జాధిపపుత్రిక వారుణీసమా
ఖ్యను గని నట్టు లాకథను ♦ గాథముదంబునఁ జెప్ప నందియుం

బును బెడవాపుకొందు మని ♦ పూనికఁ బల్కిన మౌనికాండముం
గని యిటు పల్కె సూతుఁ డతి♦కౌతుక మొప్ప ఘనాఘనార్భటిన్. 711

తే. వినుఁ డరణ్యానితనయుండు ♦ వినుతిహారుఁడు
దకుఁ డనెడువాఁడు వరుణుఁ డై ♦ దనరె నతని
సోదరియె గాన నీతన్వి ♦ శుభగుణాఢ్య
వారుణి యనంగఁ బ్రఖ్యాత ♦ వసుధలోన. 712

ఆ. సద్వలాఖ్యనెనఁగు ♦ నాతి విరజాపుత్త్రి, చాక్షుషునకుఁ బత్ని ♦ సరసమతులఁ
బదుగురను గుమార♦వరులను గనె వారి, నెఱుకపఱతు వినుఁడు♦హృదయమలర.

సీ. ఊరుండు పురుశత ♦ ద్యుమ్నతపస్వులు సగ్నిష్టు, దతిరాత్రు ♦ లవలఁ గృతియు
సత్యవాక్సుద్యుమ్న♦సంజ్ఞులు నభిమన్యుఁ డనుపదుగురు సద్వ♦లాఖ్యనుదతి
తనయులు వీరికిఁ ♦ దండ్రి యౌనామను వతి సంతోష మొప్పంగ ♦ సరసమతులఁ
గాంచుచు స్వేచ్ఛమైఁ♦గాలంబు గడిపె నం దూరుండు సద్గుణ♦యుతుల సుతులఁ

తే. బడసె నాఱ్వుఱ నజినుని ♦ వ్రజుని, శుక్రు
నంగ గయులను ఖ్యాతి నా ♦ నలరు వాని;
నందు నంగాఖ్యునకుఁ బత్ని ♦ యౌసునీథ
గనియె వేనునిఁ దనయు నొ♦క్కని ముదమున. 714

ఉ. వేనుఁడు భవ్యభూరిగుణ♦విస్తృతి గల్గినవాఁడ యయ్యుఁ బెం
పూనినగర్వలోభముల ♦ నొందుటఁ గాంచి సహింపలేక యే
మౌనులు క్రోధపూర్ణు లయి ♦ మన్నన వీడి ప్రజార్థ మాతనిన్
వే నొగులంగఁ బట్టుకొని ♦ విక్రమ మొప్పఁగఁ దక్షహస్తమున్. 715

క. బలవంతముగ మథింపఁగఁ, గలిగెను తత్కరమునుండి ♦ కమనీయనవ
ప్రలితుం డగుపృథు వను భూ, తలపతి పౌరుషము పొంగఁ ♦ దనరెఁ గడంకన్. 116

పృథుచక్రవర్తి చరిత్రము.

చ. అతనినిగాంచి మౌనులు మ♦హాత్ముఁ డితండె యగుం బ్రభుత్వసం
యుతుఁ డితఁడే ప్రజాతతుల ♦ నొయ్యన ధర్మము దప్పకుండఁ బ్రో
చి తవరఁ జాలువాఁ డితఁడె ♦ చిందఱవందఱఁ జేయుచుం బ్రజా
తతిని దహించు తస్కరుల ♦ దంభ మడంపఁగ దక్షుఁడం చెనన్. 717

క. తలపోసి యతని నాశీ, స్సులఁ దనిపి రతండు మిగుల ♦ శూరత మెఱయన్
లలితవిలాసము చెలఁగఁగ, నిల నేలెడు నేర్పుతోడ ♦ నెసఁగుచు నంతన్. 718

ఆ. ధనువు హస్తసీమఁ ♦ దాల్చి పై మఱుపును, దొడిగి తేజమునను ♦ గడఁగి వైరి

దహానదక్షుఁ డగుచు ♦ ధరణీశ్వరునిభంగి, వైన్యుఁడలర మునులు♦పలికి రిట్లు. 719

చ. నరవర! నీకు వృత్తియి ద♦నారతముం దగు దీనిఁ బూని సా
గరపరియుక్తమై తనరు♦ధాత్రిస్థలి నెల్లను బ్రోచుచుండు మీ
స్థిరతరకీర్తినొందు మని ♦ సిద్ధమహర్షులు పూన్కిఁ బల్క నా
ధరణివరుండు లోకముల ♦ ధర్మము తప్పకయుండఁ బ్రోచెఁ దాన్. 720

తే. రాజులకు నెల్లఁ బూర్వుఁ డా ♦ రాజితుండె, రాజసూయాభిషిక్తులై ♦ రాజిలున్నృప
వరులలోపల ముఖ్యుఁ డై ♦ వఱలునితఁడు, మహిమమీఱఁతని దిల నన♦మానతఁదగు.

చ. అతని పవిత్రసద్గుణ గ♦ణాయతకీర్తియశస్సులన్ సదా
స్తుతిరొనరింప మాగధులు ♦ సూతులు పుట్టిరి నాఁటనుండియే
క్షితిపయి వందిమాగధులు ♦ చిత్రగతుల్ మెఱయంగ భూభృదు
న్నతయశము న్నుతించుటలు ♦ నైజము లయ్యె నిరంతరంబుగన్. 722

చ. ధరణివిభుం డతండ తమి♦ధాత్రిని గోవుగఁ జేసి సజ్జనో
త్కరములు సంతసింప వివి♦ధస్ఫుట సస్యపయస్సుఁ బిండె నం
బరచరులా బలీ! యనఁగ ♦ వాసవముఖ్యదిగీశు లిద్దియే
యరు దగుకార్యమంచుఁ గొని♦యాడఁగ సిద్ధులు సన్నుతింపఁగన్. 723

చ. దనుజులు దేవమానవులు పృ♦థ్వాకులు సాధ్యులు సిద్ధు లచ్చరల్
ఘనపితరుల్ ద్రుమంబులు న♦గంబులు తీఁగెలు లోనుగాఁగ న
ద్వినుతము లైనవస్తువులు ♦ వేడుకమీఱఁగ భూమిధేనువున్
దనివిచనంగఁ ద్రచ్చి తమిఁ ♦ ద్రావెను వత్సయనున్ యథారుచిన్. 724

తే. వయసుఁగోరిలిన కతమున ♦ బ్రదికె నెల్ల, వస్తువులు వృక్షగుల్మముల్ ♦ పర్వతమ్ము
లెట్లు వేనికి నిష్టమా ♦ నెనక మెనఁగ, నవ్విధంబునఁ గ్రోలె న♦త్యాదరమున. 725

సీ. అన విని శాంశపా♦యని ఫల్కె నోసూత పృథుజన్మమును విస్త♦రించి చెపుమ
యతఁ డెట్లు ధరనుండి ♦ యఖిలవస్త్వంబులఁ బడసె నవ్విధి దేవ♦ఫణిమునీంద్ర
యక్షాప్సరస్సిద్ధ♦రాక్షస గంధర్వు లేయేప్రకార మా ♦ యిలను బితికి
పయసుఁ గైకొనిరొకో ♦ పాత్రవిశేషత బలిమి వేత్త్వెఱుఁగ ♦ బయ న దెట్లు

తే. వారి కలవడ నాగాథ ♦ వదలకుండ
విస్తరించి వచింపుమా ♦ వేడుకయ్యె
వేనన్పపవరుకర మెట్లు ♦ విహ్వలమతిఁ
గడఁగి మథియించిరో మాని♦కాంతులెల్ల. 726

క. మునివరులకెల్లఁ గోపము, జనియింపఁగ నేలొకో ప్ర♦శాంతులు గారో

జననాథుఁ డగ్గుచేసెనొ, కినియుటకుం గత మదేమి ♦ కీర్తింపు మిఁకన్. 727

చ. అని చెలువారుహర్షమున ♦ నక్కథ వీనుల కింపు సేయఁగాఁ
దనుఁ గడుశ్రద్ధమై నడుగ ♦ దానికి నుత్తరమిచ్చి వారి న
మ్మనములఁ దృప్తినింప నన♦మానకథాశ్రవణాభికాంక్షనే
ర్పునఁ దగఁ దీర్పనెంచి ముని♦పుంగవులం గని సూతుఁ డిట్లనున్. 728

చ. ధరణిసురేంద్రులార ! పృథు♦ధారణినాయకు జన్మరీతి ను
ర్వర నతఁ డెట్లుగాఁ బితికెఁ ♦ బౌరుషమొప్పఁగ దత్ప్రకారముల్
వరుస వచించెదం వినుఁడు ♦ భక్తిమెయిం నియతాంతరంగులై
సురుచిరసత్కథారసము ♦ శుద్ధమతుల్ వలఁతుల్ చవింగొనన్. 729

తే. అపరిశుద్ధుఁడు పాపియు ♦ నట్లశిష్యుఁ, డైనవానికి ధన్యంబు ♦ నాయురతుల
కీర్తికరమును వేదసం♦కీర్తనీయము నగుసీచరితముఁ జెప్ప ♦ ననువుగాదు. 730

క. వ్రతనియతిఁ దగులువారికి, సతతము ఋతవచను లగుచు ♦ సర్వజనసమా
దృతిఁ గనెడు నట్టివారికి, మితభాషణులకును జెప్ప ♦ మే లగుఁ జుండీ. 731

చ. వినుఁ డిఁకఁ జెప్పువాఁడ ముని♦విశ్రుతకీర్తితుఁ డైనవ్యాసమా
నిని స్మరియించి; రా జితఁడు ♦ నిత్యసుశీలుఁ డరాతిభీషణుం
డనఘమనీషుఁ డత్రికులుఁ ♦ డౌటను నీతనిసచ్చరిత్రమే
వినఁ దగు; నంగనామకుఁడు ♦ పెంపు వహించెను భూతలంబునన్. 732

ఉ. ఆనరనేతృమౌళికిని ♦ నాత్మజుఁ డై జనియించె మృత్యుపు
మానవనాథపుత్రికయు ♦ మానితశీలయు నౌసునీథకుం
వేనుఁ డనంగ నొక్కఁ డతి♦భీషణరూపుఁ డధార్మికుండు నై
మానవకోటి నేఁచ నభి♦మానధనుం డయి కాలసంగతిన్. 733

వేనుని చరిత్రము.

చ. నరపతియైన వేనుఁ డొక♦నాఁడు ప్రజాతతి నెల్లఁ జీరి ధ
ర్మరతిని వీడి స్వేచ్ఛ క్షితి♦మండలమందు మదాజ్ఞ యొక్కటే
పరఁగు నిరంకుశక్రమత ♦ భవ్యమునెంచెద నంచి దానినే
నిరతము పూను టొప్పు నని ♦ నిర్భయ మొప్పఁగఁ బల్కె నక్కటా. 734

చ. మఱియును వేదశాస్త్రముల ♦ మాట దొఱంగనియట్టు లెల్లెడం
బఱఁగెడునాజ్ఞచే మనసు ♦ భాసురమై విలసిల్ల సాధులం
బఱచెడునట్లు సేయుచు సు♦వార్యపరాక్రమ ముల్లసిల్ల నిం
దఱగొని మాఱులేక సమ♦ధార్ష్టిలి నేలె నతండు పాపియై. 735

ఉ. కాలము సన్నికృష్ట మయి ♦ క్రాలుట వేనుఁడు వేదశాస్త్రనా
మాళియె శూన్య మౌనటుల ♦ యంతటఁ జేసి మఖక్రియారతిం
దేలు వసుంధరామరుల ♦ నెమ్మనముల్ భయమొందఁజేయుచుం
జాలిశుఁ డై సతంబు సుర♦పాలురఁ జింతిలఁ జేసెఁ గ్రూరతన్. 736

తే. సోమపానవిహీను లై ♦ సురలు గుంద, యజ్ఞకృత్యము లేమి బ్రా♦హ్మణులు డెంద
మందు వగఁజెంద నరపతి ♦ యగుట వేనుఁ, డిచ్చవచ్చినగతిఁ జరి♦యించె నపుడు.

వేనుఁడు మునులఁ దిరస్కరించుట.

చ. ధరణితలంబునం దెవరు ♦ దానము సేయఁగ రాదు భక్తిన
ధ్వరములు సేయరాదు శ్రుతి♦తత్త్వ మెఱుంగఁగఁ గోర రాదు భూ
సురుల భజింపరా దనుచు ♦ శుంభదభంగురవిక్రమక్రమం
బరుదుగ నొప్ప వేనవిభుఁ ♦ డార్తినిబొందఁగఁ జేసె నందఱన్. 738

శా. నేనే పూజ్యుఁడ యజ్ఞభాగముల నేఁ ♦ డే ప్రీతి నార్జింపఁగా
నేనే యర్హుఁడ దేవభూసురులచే ♦ నే ర్పొప్పఁ బూజల్ గొనం
గా నేనే యధికారి నాకొఱకె యా♦గవ్రాతముం జేయు టొ
ప్పౌ నంచున్ మది గర్వ మూని యతి దా♦ర్ఢ్యం బొప్పఁగాఁ బల్కినన్. 739

చ. విని మదిలో మరీచిముఖ♦విశ్రుతమౌనులు కోపమూని యా
తనిఁ గని నూఱువర్షము లు♦దారతఁ జేయఁగఁ బూనినార మో
జనవర ! యజ్ఞ మొం డిటుల ♦ శాసనముం జరఁగంగఁ జేయ ధ
ర్మనియతి గాదు చేయకుము ♦ మానుము మానవ యేని హాని యౌ. 740

చ. క్షితిపవరా ! సనాతనము ♦ సిద్ధజనాదృతిఁ గన్నధర్మ మన్
లతను నధర్మదాత్రము వి♦లాసము మీఱ ధరించి త్రెంప నే
గతిఁ బనిపూనినాఁడవొకొ ♦ కా దిది కృత్యము మానవాళి న
త్కృతిఁ దగ నేలువాఁడ వని ♦ తెల్లముగా మును పల్కలేదొకో. 741

తే. నమయ మీరీతిఁ జేసి యి♦చ్చమెయి నివ్వి
డాజ్ఞ సేయుట తగునొకో ♦ యనుచుఁ బలుకు
మౌనులను గాంచి నవ్వి యి♦ట్లాడెఁ బలికె
వేనభూనాయకుండు దు♦ర్మానధనుఁడు. 742

క. మునులార ! ధర్మమును మీ, దిని బుట్టించిన దెవండొ ♦ తెలుపవలెను దీ
నిని వినవలయునొ యెవ్వరి, ఘనముఖకమలమునుండి ♦ కదువడిఁ జెప్పుఁడా. 743

చ. బలమున సత్యవాక్కులఁ ద♦పంబున నెవ్వఁడు నానమానుఁ డీ
యిల ; మతిమాంద్య మూని యితఁ ♦ డెట్టిఁడొకో యని యెంచఁ జాల కీ
పలుకులఁ బల్కుటొప్పునె త♦పంబునఁ బేరునుగన్న మీకు ; ని
ర్మల మగుజ్ఞాన మున్న ముని♦మండను లొయ్యన నన్నెఱుంగరే. 744

చ. నను నెఱుఁగుండు భూస్థలిని ♦ నాయకుఁ డంచును ధర్మనేత యం
చును, వెఱి పేల నాకు ; భుజ♦శూరత మీఱి జగంబుఁ గాల్ప మే
దిని సలిలప్రవాహమునఁ ♦ దెంపున ముంపఁగఁ జాలువాఁడ నే
ననువుగఁ బుట్టఁ జేయుదు నొ♦కప్పుడు మ్రింగుదు నీవసుంధరన్. 745

ఉ. ఏపని నే నొనర్చినను ♦ నెవ్వఁడు నా కెదు రింత యేలొకో
యీపని చేయ నర్హమగు ♦ నియ్యది చేయఁగ రాని దంచు న
న్నేపున నాజ్ఞ నేయుజనుఁ ♦ డెవ్వఁడొ కానఁగ రాఁడు గాన మీ
కీపలుమాట లేల యిది ♦ యేటివిచారము ప్రొద్దుపోదొకో. 746

క. నను నాజ్ఞాపించుట మీ, పనియే యటు నేయుశక్తి ♦ పరఁగున మీయం
దును శిక్షింపఁగఁ బ్రోవఁగ, ఘనుఁడను మనుజప్రభుండఁ ♦ గడువడిఁ జనుఁడీ. 747

చ. అన విని క్రోధమూని చటు♦లార్భటి నార్చి భయంకరాకృతుల్
తనర మహర్షు లెల్ల నతి♦దాంతులు శాంతులు నయ్యు వేను నూ
నినక్రుధ నాఁపి ధర్మమును ♦ నిర్భయరీతిఁ జరింపఁ జేయఁగాఁ
జను నని యెంచి వాని ఘన♦సత్త్వము దూలఁగఁ బట్టి శక్తిచేన్. 748

మునులు వేనుని మథియించి పృథుచక్రవర్తిని బుట్టించుట.

తే. రెండుచేతులు బంధించి ♦ గండుమిగిలి, యఱచుచున్నమహీధవు ♦ నమరఁ బట్టి
వామహస్తంబు మథియించి ♦ రామునీంద్రు, లనదృశాగ్రహపరవశు♦లగుచు నంత.

క. జనియించె నొక్కఁ డాకర, మున నుండియె మిగుల గుజ్జ♦పురుషుఁడు కడు న
ల్లనితనువుతోడ నచ్చెరు, వునఁ జూచినవార లెల్ల ♦ బోరున నవ్వన్. 750

క. భీతుం డై ప్రాంజలి యై, యాతఁడు నిలువంగఁబడియె ♦ నవ్విధి నార్తుం
డై తనువు వడఁక నిలిచినఁ, బ్రీతిని మును లెల్ల ననిరి ♦ వింతపొలయఁగన్. 751

క. ఇతఁడు నిషాదుం డగు నని, జతనము మీఱంగఁ బల్క ♦ నరగున వాఁడుఁ
మతివిభవము పేర్మి తగఁ, క్షితిఁ దత్కులకర్త యగుచు ♦ జితరిపుచయుఁ డై. 752

చ. బలమునఁ దేజరిల్లి ముని♦వర్యులు చూడఁగ వేనకల్మషం
బుల జనియింపఁ జేసె నట ♦ భూరిబలాఢ్యుల దీవరాఖ్యులఁ

గలుమజులై నవారు గిరి◆కాననవాసులు వింధ్యశైలసీ
మలఁ జరియించువారు నయి ◆ మాంసలులై చరియించుచుం ద్రొగిన్. 753
తే. ఖశతుంబురతుంబరాఖ్యలఁ◆గ్రాలి ధర్మ, నిరతి లేకయె తిరిగెడు ◆ నరులవారి
వేనకల్మషజు లనుగా◆మానసమున, నెఱుఁగుఁడీ మౌనులార వా◆రే ఖలులన. 754
మ. మును లప్పావులఁ జూచి వే మరల నా◆భూపాలుఁ గోపాంతరం
గుని యామ్యం బగు కేలువట్టి యరణిం ◆ గూర్మిన్ శుచిప్రాప్తికై
ఘనయత్నంబునఁ ద్రచ్చినట్లు తరువం◆గా వేనహస్తాంతరం
బునఁ బుట్టెం బృథుచక్రవర్తి సకల◆క్షోణీశపూజ్యుండు గాన్. 755
తే. వేనువృథుహస్తమునఁ బుట్టి ◆ వెలయుట నతఁ
డయ్యెఁ బృథునామకుండు పెం◆పలర దేహ
కాంతి సాక్షా ద్ధుతాశన ◆ కల్పుఁ డయ్యె
నాజగవ మనుచాపంబు ◆ నంది యలరె. 756
మ. అది కోదండరవంబు భూరిరవ మ◆త్యంతస్ఫుటజ్యాన్వితం
బది క్రూరాంబకముల్ మహాంగమును నై ◆ యార్త్తార్తివిచ్ఛేదనా
స్పద మై యొప్పును గంకటంబు ఘనమై ◆ సారద్యుతిన్ మించు న
ట్టిద తూణీరము మించునల్లెడలఁ దీం◆డ్రించుక మహాస్త్రంయుతిన్. 757
సీ. వృథుచక్రవర్తి యీ◆విధమున జన్మింప సకలభూతంబులు ◆ సంతసించెఁ
దనయుఁ డీవిధిఁబుట్టఁ ◆ దండ్రి యమ్మంథనబాధకోర్వక యను◆ప్రతతి విడిచి
పాపుఁ డయ్యును వేన◆పతియు సత్పుత్రునికతమునఁ బున్నామ◆కం బగునర
కమున బాధలఁబొంద◆కయె స్వర్గమున కేఁగె నంతఁ బృథుక్ష్మేశుఁ ◆ డవనిఁ బ్రోవఁ
ఆ. దలఁచియుండ నతని ◆ ధరణికెల్లను మహా,నాయకునిగఁ జేయ ◆ నదులుకంధి
రత్నచయమొసంగి ◆ రయమున నభిషేక,సలిల మియ్యఁ దామె ◆ చనియె నటకు.
చ. జనవిభుఁ డిట్లు పుట్టుటయు ◆ సర్వజనంబులు పొంగుచుంటయున్
మనమున నెంచి ధాత యభి◆మానము మీఱఁగ దేవతాయుతిన్
జనియెను స్థావరంబులును ◆ జంగమముల్ పలుమాట లేల భూ
తనిచయ మంతయుం జనియె ◆ ధర్మమనస్కుని రాజుఁ జేయఁగన్. 759
చ. ధరణి భరింపు ధర్మగతి ◆ తప్పకయుండఁగ సద్యశస్సుచే
స్థిరతను గాంచుమీ సకల◆సిద్ధులఁ బొందు మటంచుఁ బల్కి భూ
భరముఁ బృథుక్షమాధిపుని ◆ పై నిడి రబ్జజుఁ డాది యైన యం
బరచరహానిముఖ్యులు ; వి◆భాసురుఁడై వృథుభూపుఁ డంతటన్. 760

తే. రాజరాజను విఖ్యాతి ♦ రాజిలంగ
నాతఁ డభిషిక్తుఁ డై ప్రజా♦వ్రాత మెల్ల
హర్ష మొందంగ సుప్రతా♦పాఢ్యుఁ డగుచు
రాజ్య మేలెను ధర్మంబు ♦ రమణఁ దనర. 761

తే. వేనుచే నపరంజితు ♦ లైన ప్రజలు, పృథుధరావరుఁ డిప్పుడు ♦ విపులధర్మ
పథము తప్పక యుండ స♦ర్వంసహఁ దమిఁ,బూని పాలింప రంజితు ♦ లై నెగడిరి.

క. కావున రా జనునామం, బానేశకుఁ గలిగె నహితు♦లందఱు వినయం
బూని తనుఁ సేవింపఁగ, భూనాయకుఁ డవని నేలె ♦ బుధులు నుతింపన్. 763

చ. సరిదధినాథుచెంతకును ♦ నశ్వర మేఁగుజలంబు లామహీ
వరునిమహాజ్ఞ నిల్చి కడుఁ ♦ బైరు ఫలింపఁగ భూములందునుం
బరఁగి సమస్తసస్యముల ♦ వర్ధిలఁజేసె మహీధరాళియుం
దరసి తదాజ్ఞమార్గముల ♦ నంతటఁ జేసిరి మానవుల్ తమిన్. 764

చ. హలముఖభిన్నమైన ధర♦యందునఁ గర్షకకోటి కెల్లఁ గా
వలసినయట్లు సస్యము ల♦వారిగఁ బండుచు నుండు గోగణం
బులును బ్రతిక్షణంబునను ♦ భూరిపయస్సు నొసంగుచుండు ని
ట్లిల సకలప్రకారముల ♦ నెంతయు మోదము నిచ్చుచుండఁగన్. 765

తే. పృథుమహీధవురాజ్యంబు ♦ పెంపుఁ బొగడఁ
దరమె యేరికి భూరుహ♦తతులయందుఁ
బ్రతిపుటకమందు క్షీరమ్ము ♦ ప్రభవ మొంది
కోరిలువారల కింపుగాఁ ♦ గారిలుచుండు. 766

చ. జనపతి యంత నొక్కతఱి ♦ జన్నము సేయఁగఁ బూని యర్హులై
తనరు వసుంధరామరుల ♦ దైవసమానులఁ బిల్వఁ బంచి వా
రనుమతి సేయ దీక్షఁ బొయి ♦ నధ్వరకృత్యముఁ జేయుచుండ నా
దినమునఁ బుట్టె సూతుఁడు మ♦తిస్థిరసంపద పెంపుమీఱఁగన్. 767

ఉ. సూతుఁడు పుట్టినంతటనె ♦ చొక్కి నృపాలుఁడు చూడ మాగధుం
డాతఱిఁ బుట్టె వేఱొకఁడు ♦ హాయిగ సామములన్ నుతింపఁగాఁ
బ్రీతిని వైశ్వదైవికము ♦ వేడుకమీఱఁగ సాగుచుండు న
ద్భూతముదంబుతో నతఁడు ♦ పుట్టుట మాగధనామ మేర్పడెన్. 768

చ. ఇరువురుపుట్టునందడిని ♦ నేరుఁ బ్రమాదముచేతఁ జూడమిన్
హరిహయుభాగమై తనరు♦నట్టి హవిస్సు సురేశదేశికా

ర్థరచిత మహాహవిస్సున ♦ కం దలపోయక చేర్చి రంత న
ధ్వరవిధి సాగ యాజకుఁడు ♦ వానవుఁ జేరుచు వ్రేల్చె నగ్నిలోన్. 769
ఆ. కర్మలోపమగుట ♦ గాక ప్రాయశ్చిత్త, మేర్పడంగ వేల్చె ♦ నిట్లు గురువు
భాగమును ద్యజించి ♦ వానవుభాగంబు, వేల్వవ్యత్యయంబు ♦ విదితమయ్యె. 770
సీ. అధరోత్తరాచార ♦ మయ్యెఁ గావున వర్ణవైకృతం బయ్యెను ♦ బ్రాహ్మణికిని
క్షత్రియునకుఁ బుట్టఁ ♦ జనునాతఁడే సూతుఁ డన వాని యాచార ♦ మవనిపతికి
సమముగ నగు నని ♦ శాస్త్రజ్ఞులు వచించి రది యెట్టులనఁగ రా♦జాశ్రయమ్ము
జీవనం బందు హ♦స్తితురంగరథవైద్యములచేత వారలు ♦ వెలయవలయు
ఆ. నివియె జీవనములు ♦ హితము లయ్యెను వారి
కంత భూమిదేవు ♦ లవనిపతిని
స్తవముచేయువారు ♦ తగుదు రం చనియెంచి
పొగడుఁ డితని మీర ♦ లగణితయశు. 771
క. మీకిరువురకును గృత్యం, బీకర్మము పాత్రభూతుఁ ♦ డీభూపతి యో
హో కర మనురాగంబున, నీకృత్య మొనర్పుఁ డన్న ♦ నెలమితనరఁగన్. 772
క. మునివరులతోడ వారలు, వినయం బొప్పార ఋషుల ♦ విబుధుల మేమున్
దనువుడుము వినుతి నీ భూ, వునిచరితము తెలియరాదు ♦ పొగడనెటు లగున్. 773
చ. ఇతఁ డొనరించుకృత్యముల♦నెల్లను నీతని కీర్తిలతుఁగ
ప్రతతి యెఱుంగలేమి నెటు ♦ రాజవరేణ్యుని సంస్తుతింతు మో
మతివిభవాఢ్యులార ! యన♦మానతపోధనులార ! తెల్పరే
జతనముమీఱ నల్లి నుతి♦నల్పుఁడ మంచు వచింప భూసురుల్. 774
చ. ఋతము వచించు నెల్లెడ న♦రిప్రకరంబుల రూపుమాపు దా
తృతఁ జెలువారుఁ గర్మముల♦నెల్లను జేయుఁ బ్రజానురంజకుం
డతిబలశాలి జ్ఞానమహి♦మాఢ్యుఁడుఁ గీర్తిధురంధరుండు సం
యత వివిధేంద్రియుం డితఁడు, ♦ హర్షమునం గొనియాడుఁడంచనన్. 775
చ. మునులిటువల్కఁగా విని ప్ర♦భూతముదంబున సూతమాగధుల్
మనుజవిభుః నుతించి బహు♦మానము మీఱ నతండు సేయ క
ర్మనిచయముం గడంగి బహు♦రమ్యపదోజ్జ్వలగీతవంక్తి నే
ర్పున విరచించి పాడి రల♦భూపతికీర్తి ధరం జెలంగఁగన్. 776
మ. తనుఁ గైవారముచేయుచుండఁ గని యా♦ధాత్రీశుఁ డెంతో ముదం
బున సూతాఖ్యునకుం జలావృతపదం♦బుం మాగధుం డన్నవూ

జ్యాన కిచ్చెఁ మగధక్షితిఁ ; ధరణి రా♦జుల్ స్తోత్రముల్ సేయువా
రిని బోషింతురు నాఁటఁగోలె నధిక♦ప్రీతిఁ మహోదారతన్. 777

తే. వందిమాగధు లారాజ♦వరుల శుభక
రోక్తులని హెచ్చరించుచు ♦ నుందు రిట్లు
పృథుమహీపతి యలరిన ♦ విధముఁ జూచి
ప్రజలతోఁ బల్కి రిట్లని ♦ వరమునులు. 778

మ. మనుజగ్రామణులార ! వృత్తి నొసఁగుఁ ♦ క్ష్మాపాలుఁ డీతండు వీరా
రనయంబుఁ భజియింపుఁ డీనృపుని నా♦నత్యాదృతిం గాంచి యో
జనపాలాగ్రణి ! వృత్తి మా కొసఁగవే ♦ సంసారశల్యంబు బా
ధను వేగంబునఁ దీర్పవే యనుచు నం♦తావమ్మునఁ వేఁడినన్. 779

— గోరూపంబునఁ బాఱుభూదేవిని బృథుచక్రవర్తి వెంట నంటుట. —

క. వృత్తిని గోరుచుఁ దనుఁ బ్రజ, లత్తఱిఁ బ్రార్థింప విని ధ♦రాధీశుఁడు పెం
దత్తఱమున రాగము దళ్కొత్తఁగ నవ్వాడ ప్రయాణ♦ మొయ్యనఁ జేయన్. 780

మ. శరచాపంబులు దాల్చి భీకరతర♦జ్యారావముల్ దిగ్ద్విపో
త్కరకర్ణజ్వరదాయకంబు లగుచుం ♦ గ్రాలంగఁ బూనిక్కఁ వసుం
ధరఁ బీడించి ప్రజాభిరక్షణము వి♦స్మానంబునం జేయ భూ
వరుఁ డెంతో వడిఁ బాఱ మేదినియుఁ ద♦త్ప్రాగల్భ్య మూహించుచున్. 781

క. గోరూపంబునఁ బాఱ ధ, రారమణుం డొడుగఱచి ♦ రయమునఁ జాప
స్ఫారాంచద్బాణుం డై, ధారమణిని వెంట నంటి♦పోయెఁ గడంకన్. 782

చ. ధరణియుఁ గూడ వచ్చు నృప♦శల్లజుఁ గాంచి భయంబు గ్రమ్మఁగా
సరసిజనాభునిం గనఁగఁ ♦ జయ్యనఁ బాఱుచు వెంట నంటి న
త్వరముగ వచ్చునవ్విభు న♦వార్యభుజాబలశాలిఁ గార్ముక
స్ఫురదురుబాహుభీకరుని ♦ శూరవరుఁ బృథురక్తలోచనుఁ. 783

చ. అమరులచేతనైన రణ♦మందు జయింపఁగ రాక యోగరీ
తి మహితుఁ డై భయార్భటులఁ ♦ దీవ్రగతిం దను నొవ్వ సేయ భీ
మమును బ్రజావనక్షమము ♦ మాన్యము నై తగుసాహసంబుతో
సుమహితరీతి వచ్చు పృథు♦శూరవరేణ్యుని గాంచి యంతలోన్. 784

చ. శరణము వేఱు లే దితని ♦ సాహసముం గన భీతి పుట్టెడుఁ
మరలి త్వదంఘ్రులే గతి ర♦మాధవ ! నా కిఁకఁగాదె యంచు దీ
నరతుని వేఁడుటొప్పు నని ♦ నాతి తలంచి కృతాంజలిస్ఫుర

త్కరతల నైయె త్రిలోకజన♦తావరిపూజ్యయు నిల్లు వేఁడెఁ దాన్. 785

చ. మనుజవరేణ్య ! స్త్రీవధము ♦ మాను మధర్మ మదెందునైన నీ
వనుపమసత్కులోద్భవుఁడ ♦ వాయతశౌర్యుఁడ వార్తకల్పకా
వనిరుహసన్నిభుండ వతి♦భాసురగాత్రుఁడ వయ్య నమ్మి నీ
పనికిఁ దొడంగు చింతయును ♦ బాడియె గా, దపకీర్తిహేతు వౌ. 786

చ. దుడుకుఁదనం బిదేల ? నృప♦ధూర్జటి ! మోదము మీఱునట్లు నా
కడుపున దాఁచి పెంచితిని ♦ గావున నీమనుజవ్రతానముఁ
గడువడిఁ బూన్కి మీఱునటు ♦ గావఁగఁ బూనితివయ్య ! నేనికా
యెడవక ప్రోచు చుంటి మది ♦ హెచ్చెడుతాలిమి తొంగలింపఁగన్. 787

క. నే నున్న లోక ముందును, నేనే లోకములఁ దాల్చు ♦ నేర్పున నుండుఁ
భూనాథ ! నేను విడిచిన, నీనిఖిలము చెడక యుండు ♦ నే తలఁపు మిఁకన్. 788

ఆ. అట్టి నన్నుఁ జంపి ♦ యఖిలమానవులను
గావఁ బూని తయ్య ♦ క్షాత్త్రధుర్య !
యిట్లు సేయ కీర్తి ♦ యెట్లు వాటిల్లునో
తలఁపు మొక్కసారి ♦ తత్త్వభంగి. 789

చ. మనుజవరేణ్య తత్త్వము ♦ మానుము నావచనావళిం బ్రియం
బున వినుమీ మనుష్య లేదఁ ♦ బూనినకార్య ముపాయభంగి నొ
య్యన సకలప్రయత్నముల ♦ నంతము నొందఁగఁ జేయఁగాఁ దగున్
దన కెటు తోఁచు నవ్విధిని ♦ నత్తఱిపాటునఁ జేయఁగాఁ జెడున్. 790

చ. నను నొకవేళ నీ వెద న♦నాదృతిఁ బూని శరాళిఁ జెండ నీ
మనుజుల నెట్లు కాచెదవొ ♦ మానవనాయక ! యే నెఱుంగఁ గా
వున నిఁక నీప్రయత్నమును ♦, బూనకు పూన నదృశ్యనైన న
న్గనుఁగొన నెట్లు సాధ్య మగుఁ♦గాని ప్రయత్నముఁ బూను టొప్పునే. 791

చ. తరుణు లవధ్య లౌదురుగ♦దా ! పశుపక్షిముఖంబులందు నే
నరయుము సత్త్వజాలముల ♦ యం దదియెట్టులొ రాజచంద్రమా
నురపతితో సమానుఁడవు ♦ నూటిగ ధర్మము గాంచు మిట్లు ధ
ర్మరతిని వీడి స్వేచ్ఛమెయి ♦ మానిని జంపఁగ న్యాయ మెట్టు లౌ. 792

మ. అని యీరీతి ధరాపతీతిలక మా♦ర్యస్తుత్యమార్గంబునన్
దనతోఁ బల్కిన ధర్మబోధకవచ♦స్తత్వంబు నాలించి చ
య్యనఁ గ్రోధం బువసంహరించి విపుల♦జ్యావల్లికన్ డించి మిం

చినవేద్యు నయపూర్వకంబుగ వచించె ప్రావృడభ్రధ్వనిన్. 793

మ. అనఘాంగీ! విను మెవ్వఁడేని నరుఁ డాత్మార్థంబునం గోరి కా
ని నయంబారఁ బరోపకారమయి కానీ యొక్క ప్రాణంబుఁ గా
వను వెక్కైనను నొక్కదాని నయినం ♦ బ్రాణిఁ వధింపంగఁ గా
న నగుం బాప మటంచు శాస్త్రములు విన్నాణంబుమైఁ జెప్పెడిన్. 794

క. ఎది చంపఁబడినఁ బ్రాణులు, బ్రదుకుదురు సుఖాభివృద్ధి ♦ భూమిని దానిన్
జదివిన నఘ ముపపాతక, ముఁ దగం బొంద దని శాస్త్రములు వచియించెన్.

క. కావునఁ బ్రజలం గావఁగ, నోవసుధా! నిన్నుఁ జంపు ♦ నుద్యమ మిపు డేఁ
గావించితి నీకఁ జంపుదుఁ, గావున నామాట ముందుగా వినవలయున్. 796

క. తరుణీ నామాట నిరా, కరణము గావించితేని ♦ కన నస్మద్భీ
కరశరమున వధియించెద, నరగున మానవులఁ గాతు ♦ సమ్మదమారన్. 797

క. మనుజాన నేన ధరించెదఁ, దనువును విస్తృతి నొనర్చెద మానవతీ
విను మీవు ధర్మభృద్వర!, వనుమానము లేక యస్మదాజ్ఞ నెఱపుమీ. 798

క. నరులను బ్రతికింపుము సత్వరముగ వృత్తుల రచింపు ♦ వారిజనేత్రా
పరమాద్భుతశక్తిమతీ, కరుణింపుము శక్తులెల్లఁ ♦ గ్రాలెడు నీలోన్. 799

మ. అతివా! నాకుఁ బ్రియాత్మజాత వీకఁ గమ్మా, యట్ల నీ విప్డు చే
సితివా నిన్ను వధింప నెత్తిన మహాసిఁ ఘోరసందర్శనం
బతిశక్త్యుద్ధతముం గృతాంతకము మాయాపాపవిచ్ఛేదమున్
సితధారం బగుదీని డింతు ననినం ♦ జిత్తంబు పొంగారఁగన్. 800

ఉ. భూమి వచించె రాజవర! ♦ పుణ్యమతీ పృథుచక్రవర్తి నీ
దామతిశాంతిభూతనివహాదరణంబును పౌరుషంబు ను
ద్దామమనఃప్రమోదమును ♦ దద్దయు నిచ్చెఁ దదాజ్ఞఁ బూనెదన్
నీమహితాజ్ఞ కంటె నీక ♦ నేరను వేఱుగ నేమి సేయఁగన్. 801

తే. వత్స నొకదాని నియమింపు ♦ పార్థివేంద్ర
దాని మూలంబునన క్షీర ♦ దాన మొగి నొ
నర్తు సాహసమును బూని ♦ నన్ను నమము
గాఁగ నొనరింపుమీ విను ♦ కారణంబు. 802

తే. వత్స సాన్నిధ్యమునన యవ్వారి గాఁగ
వెడలు క్షీరమ్ము సర్వత్ర ♦ విస్తరిల్లి

మొనఁగవలయును గాన రా♦జేంద్ర యట్టి
విధము నొనరింపు మని పల్కెఁ ♦ బ్రథితరీతి. 803

చ. అని వచియించి సూతముని ♦ యవ్వలి దాకథఁ జెప్పఁబూని యో
మునివరులార! యాదటను ♦ భూవిభుఁ డల్లి యొనర్చుసాహసం
బున నిజచాపకోటి మెయి ♦ భూరిశిలాతతి నెత్తివైచి స
మ్మని యొనరించి నంతటని ♦ పర్వతముల్ వఱలెన్ మహాకృతిన్. 804

క. గతమన్వంతరముల గో,త్రతతుల్ స్వల్పాకృతిన్ వి♦రాజిలుచుండున్
క్షితియున్ విషమాకృతిహీ,నతఁ గనుచుండున్ దపస్వి♦నాయకులారా. 805

క. మునుపటిసర్గంబున హె,చ్చును దగ్గును నైన భూమిఁ ♦ జొప్పడవు సుఁడీ
మునులార! పురములును గ్రా,మనికరములు వేఱువేఱ ♦ మాటలిఁ కేలా. 806

చ. ధరణిని సస్యజాలములు ♦ తథ్యముగాఁ గవరావు ధేనుగో
త్కరపరిరక్ష లేదు కృషి♦కర్మము లేదు వణిక్పథంబు లే
దరయఁగఁ బూర్వసర్గమున ♦ నంతటఁ దోఁచినయట్టు లుండి రా
వరు లికఁ జాక్షుషాంతరము♦న న్నకలంబును గల్గె నొక్కటన్. 807

సీ. మఱియు వైవస్వత♦మన్వంతరంబున నివి యెల్ల వెలసె నే♦యేస్థలముల
నమముగ నొప్పారె ♦ తత్స్థలముందంమఁ బ్రజలెల్ల వసియించి ♦ ఫలములమృదు
మూలకందంబులఁ ♦ జాల భక్షణ సేసి కష్టజీవనమునఁ ♦ గాల మెట్లొ
గడపుచు నుండి రన్ ♦ వెడ గగువాక్యంబు వినఁబడు నింక నీ♦పృథుమహీశు
తే. కాలమం దెల్ల వృత్తులు ♦ గలిగె నంతఁ, జాక్షుషాఖ్యునిమనువుభూ♦జానివత్స
ముగ నొనర్చి మహీస్థల♦మునను సస్య, పయసుఁ బిండెను దాన నా♦ప్రజలుమిగుల.

క. సంతోష నిర్భరాంచ, త్స్వాంతంబుల నప్పయసును ♦ దనివారఁగ న
త్యంతము గ్రోలి సుఖించిరి, వింతగదా! యిట్టిచరిత ♦ వినువారలకున్. 809

మ. మును లంతన్ గుమిగూడి వత్సముగ సో♦మునుం జేసి గోరూపధా
వనితం బిండ బృహస్పతిం బనిచి స♦ర్వచ్ఛందసుల్ పాత్రగాఁ
గ నితాంత ప్రమదంబునం దరువఁగాఁ ♦ గన్పట్టె నవ్వారికిన్
ఘన మా బ్రహ్మము సత్తవస్సనను వి♦ఖ్యాతస్ఫురత్క్షీరముల్. 810

చ. బలరిపు దొట్టిదేవతలు ♦ భవ్యహిరణ్మయపాత్రమందు న
య్యిల యనుగోవుఁ బిండిరఁట ♦ యెంతయు సేర్పున వత్స మింద్రుఁ డై
యలరె నిసుందు దోగ్ధ యయి ♦ యాదర మొప్పఁగఁ బిండె నూర్జమై
వెలయు మధుస్వరూప మట ♦ వింతగ నుప్పతిలెం దటాలునన్. 811

తే. దాని భుజియించి దేవతా♦తతి చెలంగు, నంతఁ బితరులు భూగోవు ♦ నమరఁ బట్టి
రాజతం బయి మెఱయు పా♦త్రంబునందు, బలిమిఁ బిండిరి స్వధయను♦ఫలము గలదె.

ఆ. వత్సమయ్యె నందు ♦ వైవస్వతుం డంత, కాఖ్యుఁ డయ్యె దోగ్ధ♦యమలవయను
గాఁగ స్వధను బొంది ♦ కడుముదంబును బొంది, రంచు వినినవాఁడ ♦ నయ్యలార.

చ. దనుజులు త్రచ్చి రంతట ము♦దంబున నాయసపాత్రమందుఁ బెం
పున దితినందనుం డపుడు ♦ పూని మథింపఁగ మాయలెల్ల నం
దున జనియించె మాయలనె ♦ తోఁగుదు రున్నతసత్త్వశాలురై
మనమునఁ గొంకులేక ముని♦మండనులార! వినుండు మీఁదటన్. 814

సీ. తక్షకోరగము వ♦త్సంబుగ నొనరించి వాసుకి దోగ్ధగ ♦ వసుధఁ బట్టి
పూన్కి మీఱఁగ నలా♦బూపాత్రమందునఁ బిడఃకంగఁ బయసుగ ♦ విషముఁ బుట్టె
నదియె యాహార మై ♦ యులరె నత్యుగ్రత వెలసెఁ దత్సంయుక్తి ♦ విషధరమ్ము
లామపాత్రమ్మున ♦ యందు వైశ్రవణుని వత్సంబు గాఁ జేసి ♦ బలిమి మణిధ

తే. రునికిఁ బిత యగు రజతనా♦భుని ని దోగ్ధ
గాఁగ నొనరించి మథియింపఁ ♦ గలిగెను వశి
యతఁడు మహితయశస్కుఁడై ♦ యవతరించె
నతనితోడని వర్ధిల్లి ♦ రంతవారు. 815

వ. రాక్షసులెల్ల సుమాలిని వత్సంబుగా నొనరించి మథియింప క్షీరంబు రుధిరంబు గాఁ గపాలపాత్రంబునం బుట్టె. కావున నంతర్ధానంబు రాక్షసులకుఁ బ్రధానం బయ్యె. వాణీహిరణ్యగర్భులు మథియించినఁ గుబేరుండు పుట్టె. పద్మపాత్రంబు నందు గంధర్వాప్సరోగణంబులు చిత్రరథుని వత్సంబుగాఁ జేసి వసురుచి యను మునికుమారుండు దోగ్ధగా మథియించిన గంధం బుదయించె. పర్వతంబులెల్ల హిమవంతుని వత్సంబుగా నొనరించి మేరుభూధరంబు దోగ్ధగా శైలపాత్రంబు నందు మహీతలంబును బిదికిన నోషధులు రత్నంబు లుదయించె. వానిచే శైలంబులు విఖ్యాతంబు లయ్యె. వృక్షవీరుత్తు లెల్లఁ బాలాశపాత్రంబునందుఁ బ్లక్షద్రుమంబు వత్సత్వంబు నొందించి మథియింప ఛిన్నదగ్ధప్రరోహణాత్మక పయ స్సుదయించె. ధాత్రియు, విధాత్రియు, ధారణియు, వసుంధరయు నను నామంబుల నొప్పునట్లు పృథుచక్రవర్తిచే మథియింపఁ బడె నని విని యున్న వాఁడ. సకలలోకోపకారక హేతుభూతుండు పృథుచక్రవర్తి యయ్యె నని మును లకుం దెలిపి సూతుండు పరమమోదంబున మఱియు నిట్లనియె. 816

చాక్షుష మన్వంతర సర్గ వర్ణనము.

తే. వినుఁడు మునులార! యబ్ధ్యంత♦విలసిత యయి
వసువును ధరించు చుండుట ♦ వసుధ యనఁగఁ
జనును మధుకైటభుల మేద♦మునఁ బరిప్లు
త యయి మేదిని యనఁగ స్తో♦త్రంబు గాంచె. 817

క. మఱియుం బృథుతనయాత్వం, బఱమఱలేకందియుంట ♦ నగుఁ బృథివి యనన్
వఱలెను నివ్విధిభూమికిఁ, దఱచుగ నామములు పెక్కు ♦ దైవవశమునన్. 818

సీ. పృథుమహీజానియు ♦ విభజింప నాకారవతియుఁ బత్తనసంఘ♦వతియు విప్ర
భూపాలవైశ్యాంఘ్రి♦భూ సమన్వితయును నయి రక్షితాంగియా♦నవని; యిట్లు
పృథుచక్రవర్తివా ♦ విభవప్రభావముల్ వెలసె నీవిధమునఁ ♦ బృథివిలోన
వంద్యుండుపూజ్యుండు♦బ్రాహ్మణోత్తములకు నితఁడెనమస్కార్యుఁ ♦ డెన్నిచూడ

తే. బ్రహ్మయోని సనాతన♦పార్థివుండు, సర్వజనవంద్యుఁడును నగు ♦ జగతి ననుచు
నెల్ల వారలు పొగడంగ ♦ నేపు మీఱె, నతని బొగడంగ నెవరికి♦నైనఁ దరమె. 819

చ. కలహ మొనర్పఁబూని జయ♦కాంక్ష మనంబునఁ బొంగ నున్నవా
రలితనికిన్ నమస్కృతిఁ గ♦రంబు ముదంబునఁ జేయఁగా జయం
బలవడు యుద్ధకృత్యమున ♦ కాది యతండె; రణంబు సేయుచో
నిల నెవఁడేని యీపృథునృ♦పేంద్రుని గీర్తనసేసి యవ్వలన్. 820

క. ఆరాధన మొనరింపఁగఁ, బాయవె యాపదలు జయము ♦ ప్రాప్తింపదొకో
వేయేల భయదరిపుల న,పాయం బొందించుఁ జుండి ♦ వరమునులారా. 821

తే. వైశ్యులెల్లరు నీనృప♦పర్య వృత్తి, దాతఁ బొగడి నమస్కృతిఁ ♦ దన్ని యవలఁ
దమ కులోచితవృత్తిని ♦ దగవహింప, ధనసమృద్ధి యొసంగును ♦ దప్ప దిద్ధి. 822

క. వినుఁ డవలఁ బైన నేఁ జెప్పిన దోగ్ధలు వత్సములును ♦ విపులశ్రద్ధన్
జనియింపఁజేసి రొక్కట, ఘనసస్యక్షీరములను ♦ గడుఁ బూన్కిమెయిన్. 823

చ. వరమతులార! పూర్వ మిటు ♦ పౌరుష మొప్పఁగ నెవ్వరైనఁ జే
సిరె పృథుభూవరుం డొకఁడె ♦ చిత్రముగా నిటు చేసె నంచు హృ
త్సరసిజసీమలందు నొక♦సంశయముం దగ నుంచఁ బోకుఁడీ
వరుస నెఱుంగఁ జెప్పెదను ♦ బ్రహ్మపురాతనకాలమందునన్. 824

చ. అతిబలువత్సరూప మగు♦న ట్లొనరించి మనోజ్ఞబీజసం
తతిఁ బిదికెం దదాదిగ స్వ♦తంత్రుఁడు గావున నెవ్వ డేమి యీ
క్షితిజను లెల్లఁ గోరుదురొ ♦ చెల్వమరంగఁ బితామహుండు సు

ద్ధతిఁ దగ నట్లు పిండు జన♦తా క్రియకృత్యము తా నెఱుంగుటన్. 825

వ. స్వాయంభువుఁ డాదిగాఁ జాక్షుషమనుపర్యంతకాలంబునఁ దత్తత్కాలోచితంబుగా నమ్మనువులనె వత్సరూపంబులుగా నొనరించి సస్యక్షీరంబుల గోరూపిణి యగుభూమినుండి పిదుకుచుండు. వైవస్వతమన్వంతరంబు ప్రాప్తింపఁ బృథుచక్రవర్తి చతురాననునట్లు భూమిని బిదికె. ఇట్లు గతాగతమన్వంతరంబు లందు నని యెఱుంగవలయు నింకఁ బృథుభూపాలుసంతతి నెఱింగించెద. 826

పృథుచక్రవర్తి సంతతి.

తే. తనయు లంతర్ధి పావను ♦ లనఁగ నిరువు
రైరి పృథుచక్రవర్తికి ♦ నందు జ్యేష్ఠు
నకు శిఖండిని యనఁబడు ♦ నాతి యయ్యెఁ
బత్ని ; యాపె హవిర్ధానుఁ ♦ బడసె సుతుని. 827

సీ. ఆగ్నేయిరూపాధిప♦నాఖ్యసాధ్వీమణి యతనికిఁ బత్ని యై ♦ యాఱుగురను
సూనులఁ గాంచెఁ బ్రా♦చీనబర్హిషశుక్లులను బ్రజాజినకృష్ణు♦లను గయునిని
వారిలోఁ బ్రాచీన♦బర్హిషుం డగుప్రేండు శ్రుతతపోబలవీర్య♦గతుల మేటి
యలరఁ బ్రాచీనాగ్ర♦ములుగఁ గుశాగ్రము లతని కెప్పుడు నుంట ♦ క్షితి నతండు

తే. పరఁగెఁ బేరునఁ బ్రాచీన♦బర్హిషుఁ డన, సాగరతనూజ యైనట్టి ♦ సరసధిషణ
సాధ్విసావర్ణ యనునింతి ♦ చానగాఁగఁ, బడసె దశపుత్త్రిలను దివ్య♦భవ్యగుణుల.

క. వారందఱును బ్రచేతసు, లైరి ధనుర్వేదవేత్త♦లై యొకచోటం
గూరిమి మీఱఁగఁ గూడి వి,చారము విడనాడి భక్తి♦ సల్పిరి తపమున్. 829

క. పదివేలవత్సరము ల్పా,యుదధిజలంబులనె పండి♦యుండి తపము భీ
తిద మగుదాని నొనర్పం,గ దానితో భూతలంబు ♦ కంపము నొందెన్. 830

క. ధరణియుఁ గంపము నొందఁ, దరుజాలము బెల్లగిల్లి ♦ తమసీడను నె
ల్లర జనములఁ గావక వే, విరతిం బొందంగఁ బ్రజలు ♦ విహ్వలమతులై. 831

తే. చాక్షుషాంతరమేఁగంగ ♦ జనులువాత, మింతయును లేమిఁ గదలుట ♦ కేని శక్తి
లేక పదివేలవర్షమ్ము ♦ లేకరణిని, కాలమునుద్రోసి రవ్వలఁ ♦ గదల లేమి. 832

చ. హరుఁ బరమేశు నెన్నుచు న♦హర్నిశముల్ కరణీయ మెంచుచున్
గురుతరశోకవేగమునఁ♦ గుందుచు నుండుట నాలకించి వ
త్వరముగ వారితాపమును ♦ బాపఁగ నెంచి ప్రచేతసుల్ తప
స్స్ఫురణముఖా ముఖంబులనె ♦ పుట్టఁగఁ జేసిరి పావకాగ్నులన్. 833

చంద్రుండు ప్రచేతసులం బ్రార్థించుట.

చ. చెలఁగెడి పావకాగ్నుల వి♦చిత్రతరప్రతిభావిశేషులం
గలయఁగఁ జూచి వా రనిరి ♦ కాఱియ పెట్టెడు వృక్షముల్ మను
ష్యులఁ బనిపూని వాని నివుఁ ♦ డోయ్యనఁ గాల్చి తపించు చున్నవా
రల కను వైనమారుతము ♦ రాఁగ నొసంగుట మేలు నావుడున్. 834

పంచచామరము. మరుత్తుపూన్కి మీఱ నిస్స♦మానధైర్య మొప్పఁగాఁ
దరువ్రజంబు లేపి వైచి ♦ ద్వాదశాత్మువేఁడిచేఁ
గరంబు వాడఁ జేసి మించెఁ ♦ గాల్చె నంత నగ్నివి
స్ఫురత్స్ఫులింగపంక్తిచేతఁ ♦ బోయె నంత వృక్షముల్. 835

చ. తరువులు నంక్షయంబు గనఁ ♦ దాను నిశాకరుఁ డిట్లు లైనచో
ధరణి వివృక్ష యై వగఁగుఁ ♦ దప్పుడె సృష్టివిచిత్ర మంచు న
వ్వరమును లున్న చోటికిని ♦ వచ్చి ప్రచేతసులార! మీతపో
గరిమను గంటి లోకహిత♦కార్యముఁ బూనితి రింక మానరే. 836

చ. మనుజులఁ గావ నెంచి మహి♦మం బలరారఁగఁ గ్రోధయుక్తి నీ
పని యొనరించినార లిఁకఁ ♦ బట్టినపట్టును వీడి క్రోధముఁ
మనమునఁ బూన కుండుఁ డిల♦మంజతరువ్రజముల్ జనించు నో
ఘనతరశక్తులార! శుచి ♦ గాలిని మాన్పరె మిమ్ము వేఁడెదన్. 837

సీ. భూమిజంబులలోనఁ ♦ బుట్టును మున్ముందు రత్నభూతసుశీల♦రమణి నాదు
కరుణచే మారిషా♦ఖ్యను గాంచు నాయింతి; వృక్షంబు లెల్ల న♦వ్విమలశీలఁ
బుట్టించు మీకు న♦ప్పొలఁతి భార్యయు నగు సోమగర్భ యనంగ ♦ సొంపుఁగాంచు
మీ తేజమున సర్ధ ♦ మాతరువని మదీయం బగు తేజస్సు♦నందు నర్ధ

తే. మును నొసంగుచు మారిషా♦వనితయందు
దక్షుఁ డనెడి ప్రజాపతిఁ ♦ దగ జనింపఁ
జేయఁగాఁ దగుదగ్ధయా♦క్షితిని దీని
మరల జనవంతులఁగఁ జేయు♦మమత నతఁడు. 838

క. అని పలికిన శీతాంశువ,చనములు విని క్రోధ ముడిగి ♦ చానను జంద్రా
ననఁ గైకొని రమ్మారిష, యనుపమసౌందర్యగరిమ ♦ నందఱుఁ దేల్చెన్. 839

క. అతన్వియందు వారలు, చేతస్సంయోగమునను ♦ సిద్ధాత్ము లన
ఖ్యాతుని దక్షుని గాంచిరి, శీతమయూఖాంశయుక్తిఁ ♦ జెన్నారఁ గడున్. 840

ఆ. ఇట్టు లవతరించి ♦ యొనఁగుశక్తిని దక్షుఁ, డలరి యాత్మబలత ♦ నప్పు డపుడు

మైథునంబువలన ♦ మహిని జరాచర, జంతువుల సృజించె ♦ వింతగాఁగ. 841

వ. అవి ద్విపదచతుష్పదంబు లై యుండు. ఇట్లు సృజించి వెనుక స్త్రీసృష్టి యొన
రించి మనఃప్రమోదంబున ధర్మునకుఁ గన్యకాదశకంబును, గశ్యపునకుఁ
ద్రయోదశకన్యకలను, గాలున కిరువురను, జంద్రున కిరువదేడ్వురను, నరిష్ట
నేమికి నలువురను, బహుపుత్త్రున కిరువురను, నంగిరసునకుఁ గన్యకాద్వయం
బును, గృశాశ్వున కొక్క కోమలాంగిని నొసంగె. ఇది చాక్షుషం డను
నాఱవమనువు నంతరంబు. ఇంక సప్తముం డగు వైవస్వత మన్వంతరంబున
వసుదేవ, ఖగ, నాగ, దితిజ, దానవ, గంధర్వాప్సరసలు లోనైన పెక్కుజాతు
లుద్భవిల్లె. నాటంగోలె లోకంబున స్త్రీపురుషసంయోగంబున సంతతి గలుగు
చుండు వెండియు. 842

తే. ముందు జరగినకాలంబు♦నందు స్పర్శ
మునను సంకల్పమున దర్శ♦మునను సృష్టి
కలుగుచుండెను దరువాతి♦కాలమందు
యోగమున సృష్టి యొనఁగెడు ♦ నుర్విమీఁద. 843

చ. అన విని మౌను లక్కథకు ♦ నట్టె కనుంగొని బ్రహ్మమౌని దే
వనికరదానవావళి భ♦వంబు వచించుచు దక్షు జన్మరీ
తిని వచియించినాఁడవు సు♦ధీవరుఁ డాతఁడు పద్మజానుసం
జనితుఁ డటంచుఁ బల్కితివి ♦ శాంతగుణా, మునిసంఘమండనా. 844

సీ. ప్రాచేతసత్వ మె♦వ్వగిది నాతని కయ్యె నిప్పు డీసందేహ ♦ మేఁచె మమ్ముఁ
జంద్రదౌహిత్రత్వ♦శాలిగదా దక్షుఁ డతఁ డెవ్విధంబుల ♦ నబ్జరిపుని
మామయయ్యెనొ యను♦మానంబు గుదియించె నెఱిఁగింపుమా సూత♦యెట్టు లిట్టి
సందేహశాంతియౌ ♦ నరగ నన్నమునీంద్రులకు సూతుఁ డిట్లు ప♦లికె వినుండు

తే. జననమరణంబు లవి భూత♦జాలములకుఁ, గలుగుచుండును నిత్యమ్ము ♦ కాలవేత్త
లైనఋషులు ప్రమాదంబు♦నంద రిందు, జ్ఞానవృద్ధులు నై యుండు♦కతన వారు.

చ. ప్రతియుగమందు దక్షముఖ♦భవ్యమనస్కులు పుట్టుచుందు రో
క్షితిసురవర్యులార! మఱి♦చెందుదు రంతము నట్లుగాన జ్యే
ష్ఠతయుఁ గనిష్ఠభావమును ♦ సాధువు లెన్నరు సత్తపంబె వా
రతిశయ మందు రద్దియె స♦ మంచిత మైనమహత్త్వ మిచ్చెడిన్. 846

క. ఈచాక్షుషమన్వంతర, సూచకసృష్టిక్రమంబు ♦ సొరిది నెవఁడు తాఁ
బ్రాచుర్యముగ నెఱుంగునొ, శ్రీచరితుం డై యతండు ♦ సిద్ధులఁ గాంచున్. 847

క. సంతతి గలుగును మఱి శ్రీమంతుం డై చెలఁగు లోక◆మాన్యతఁ గాంచున్
సంతత మాన్వర్గంబున, నింతం తన రానిసౌఖ్య ◆ మెసఁగ వసించున్. 848
తే. చాక్షుషం డనియెడిమను◆సర్గ మెల్ల, విస్తరించితి ని ట్లాఱు ◆ విధములుగను
మనువు లొగిఁ జేయు సృష్టిని ◆ మదినెఱింగి, సంత దెలిపితి మీ కెల్ల ◆ నధికభక్తి.
సీ. మఱియు నొక్కటి చెప్ప ◆ మదిఁ గౌతుకం బయ్యె నీసర్గరీతుల ◆ నెల్లవాని
యందున న్యూనమ్ము ◆ లతిరిక్తహీనమ్ము లగుధర్మములు గల◆వనుచు నెఱుఁగు
నతఁ డొందు వైభవ◆మాయుష్యమారోగ్య ధర్మార్థకామముల్ ◆ తగ నెసందు
మది ననసూయుఁ డై ◆ మానితాచారుఁడై పఠియించు నవ్వాఁడు◆వడయుముక్తి
తే. నింక వైవస్వతుని సృష్టి ◆ యెఱుకపఱతు
విస్తృతంబుగ మీ కెంతొ ◆ వేడ్క ననుచు
సూతుఁ డనుటయు మును లెల్లఁ ◆ జోద్య మంది
యవహితుల మైతి మని వార ◆ లనుటయుఁ దమి. 850

మ రీ చ సృ ష్టి వ ర్ణ న ము.

తే. ధరణి వైవస్వతుండు స◆ప్తమమనువయి, యలర మారీచుఁ డై నక◆శ్యపునివలన
రుద్ర, వసు, సాధ్య, విశ్వే, మ◆రుద్గణమ్ము, లై రి యాదిత్య, భృగువులు ◆ నంగిరసులు.
క. సుర లీగణాష్టకంబునఁ, బరఁగెడువా రెల్ల వినుఁడు ◆ భవ్యులు రుద్రుల్
మరుదాదిత్యులు కశ్యప, వగతనయులు సకలసుగుణ ◆ వర్ణితు లుర్విన్. 852
తే. భృగుగణంబెల్లఁ జూడంగ◆భృగుతనయులె, యంగిరసులంగిరసుఁడను◆నమరమౌని
యాత్మజన్ములె మిగిలిన◆యట్టివారు, ధర్మపుత్త్రిలు సుగుణసం◆తానఘనులు.
క. వైవస్వతమన్వంతర, మావహిలన్ ఛందజా లను ◆ నాహ్వయమున నీ
దేవతలు వెలయుదురు సుం,డీ వీరలు లయము గంద్రు ◆ నిత్యవిధిగతిన్. 854
క. ఇది కశ్యపునిసర్గం, బిది శుభతమ మగుచు నుండు ◆ నింద్రుం డింద్రున్
విదితమహాబలనాముఁడు, సదమలగుణశాలి యేలు ◆ జగముల నెల్లన్. 855
సీ. గతము లాగతములౌ ◆ కాలంబులం దెల్ల శతమఖుల్ తుల్యల◆క్షణగరిష్ఠు
లగుచు సహస్రాక్షు ◆ లగుచుఁ బురందరు లై భవద్భూతభ◆వ్యాధిపతులు
నై వజ్రహస్తులు ◆ నై మఘవంతు లై క్రతుశతంబులుచేసి ◆ కడఁకమూఁడు
జగములనేయేలి ◆ స్థావరచరము లై యలరునవ్వానికి ◆ నధిపు లగుచు
తే. వెలయు ధర్మాదికారణ◆ముల మెలంగు
వారు తపమును దేజస్సు◆బలవరాక్ర
మములు శ్రుతమును వారల ◆ కమితములుగఁ

దనేరుసీవిధ మంతయుఁ ♦ దమివినుండు.

తే. వెలయు భవ్య భవ దూృత ♦ ములను మూఁడు
మహాఁడులోకమ్ము లయి, ముని ♦ ముఖ్యులార!
దివియు నంతరిక్షంబును ♦ భువియు ననఁగ
వరున నవ్వానిపేరు లై ♦ వరఁగు చుండు. 857

చ. వరసిజనూతి లోకముల ♦ నన్నిఁటనామము లెవ్వి పెట్టఁగా
వరశుభదాయకంబు లయి ♦ వర్ణితసౌఖ్యము లౌ నటంచు ధ్యా
నరతిని బొంద వ్యాహృతి ము ♦ నంతము "భూ" రనునద్ది పుట్టె న
త్వరముగ "భూ" రనంగఁ జను ♦ భవ్యచరిత్రము లోక మయ్యెఁ దా. 858

వ. భూధాతువునర్థకంబు భూతత్వదర్శనంబువలన భూలోకం బయ్యె. ఇది ప్రథమలోకం బని పరిమితిఁగాంచె. భవత్తనునది రెండవపర్యాయ ముచ్చరింపఁబడియె. భవత్తన నుత్పద్యమానకాలంబున కగు. భవనంబున భువర్లోకం బను నిరుక్తిచే నంతరిక్షంబు భవత్తనుశామంబున నెుకు. ఇదియె భువర్లోకంబు. భవ్యశబ్దంబు మరల నుచ్చరింపఁబడియె. అనాగతమందు భవ్యశబ్దం బుపయోగింపఁబడు. కావున త్రిదివంబు భవ్యలోకం బనంబడు. భూశబ్దంబు భూలోకంబు. భువశ్శబ్దం బంతరిక్షంబు. భవ్యంబు త్రిదివంబు. లోకత్రయనిర్ణయం బిట్టిదియ త్రైలోక్యయుక్తవ్యాహారంబులచే మూఁడువ్యాహృతు లయ్యె. నాథయనునది పాలనార్థం బౌనంగు నని ధాతువేత్తలు పలుకుదురు. భూత భవ్య భవన్నాథు లగుట నింద్రులు ప్రధానభూతులును దేవేంద్రులు ననం బరఁగిరి. మన్వంతరరటుల నెవ రెవరు దేవగణంబు లని పేర్కొనంబడి రట్టివారు యజ్ఞభాక్కు లగుదురు. 859

క. దనుజపిశాచోరగయక్ష, మునివరామర మానవులును ♦ గడు మహిమను నిం
ద్రున కొనఁగఁ జాలువారలు, వినుఁ డతఁడు గురుండు తండ్రి ♦ వివిధవిధములన్.

క. ముదమున రక్షించుచు వ్యా, రి జవస్పతి బహుశధర్మ ♦ రీతుల బుద్ధుల్
గుదురఁగ జేయుచు జ్ఞాన, ప్రదుఁడౌ వారలకు నెల్ల ♦ రమణ దలిర్పన్. 861

చ. శతమఖలక్షణంబులను ♦ జక్కఁగఁ జెప్పితి విస్తరించి నం
స్తుతిఁ గనఁ జాలున త్తముని ♦ శోభనగాథ వచింతు నెవ్వరీ
క్షితి నభిమాన మొప్ప దివిఁ ♦ జెల్వమరంగ వసించువారొ సాం
ప్రతు లగువారిఁ దెల్పుదుఁ ద ♦ పస్థిరవిత్తకుజేరతుల్యులన్. 862

వ. గాధిపుత్త్రుం డగువిశ్వామిత్త్రుండును, జామదగ్ని యనం బరఁగుభార్గవుండును,

బృహస్పతి తనయుం డగుభరద్వాజుండును, గౌతముం డౌతథ్యుండు ననం జను
శారద్వంతుండును, స్వాయంభువుం డగునత్రియు, లోకవిశ్రుతుం డై వసిష్ఠ
పుత్త్రుం డగువసుమంతుండును, గశ్యపతనయుం డగువత్సరుండును నగునీ
యేడుగురుఋషులు సాంప్రతం బగుమన్వంతరంబున నుండువారు. ఇక్ష్వాకు,
నృగ, ధృష్ట, నరిష్యంత, నాభగ, రిష్ట, కరూష, పృషధ్ర, ప్రాంశువు లను
తొమ్మండ్రుగురు వైవస్వతమను తనూజులు. ఇవ్విధంబున సప్తమవైవస్వత
మన్వంతరంబు తెఱంగు వచించితి. విస్తరించి యానుపూర్వికంబుగా నీద్వితీ
యం బగుననుషంగపాదంబు వినిపించితి నింక నేమి తెలుపవలయు నెఱిఁగింపుఁ
డని సూతుం డడుగుటయు. 863

చ. మునివర నిర్జరోత్తమసమూహనిరంతరసేవితా భవా
దినిఖిలలోకరాడ్వినుత♦దివ్యమహామహిమా నిజాంఘ్రిసం
జనితతరంగిణీసలిల♦సారపవిత్రితలోకసంఘ పా
వనవరరత్నకూటతట♦భాసుర శేషగిరీశమందిరా. 864

గద్య. ఇది శ్రీమత్త్రిపురసుందరీ కరుణావాప్త గీర్వాణాంధ్ర కవితాప్రాభవ, కాశ్య
పాన్వయప్రభవ, శ్రీజనమంచి వంశాంబురాశి కుముదినీమిత్త్ర సుబ్రహ్మణ్య
మనీషి పుత్త్ర తాండవకృష్ణావరాభిధేయ శేషాద్రినామధేయ వినిర్మితం బైన
శ్రీమదాంధ్రబ్రహ్మాండమహాపురాణంబునందు ననుషంగపాదంబునందుఁ దృతీ
యాశ్వాసము.

అనుషంగపాదము సంపూర్ణము.

శ్రీరస్తు.



శ్రీ పరమేశ్వరాయ నమః.

శ్రీమదాంధ్రబ్రహ్మాండపురాణము

ఉపోద్ఘాతపాదము - ప్రథమాశ్వాసము.

వైవస్వతమనుసృష్టి.



శ్రీనారదమహతీవీ
ణానిర్మలశాస్త్రవిహితనాదశ్రవణా
నూనామోదితహృదయా
ఆనతసురనిచయ వేంకటాచలనాథా. 1

వ. మహాప్రభూ! అవధరింపు మంత సూతమహర్షిం గాంచి, 2

చ. మునిపతి శౌంశపాయని ప్రమోదమహాద్భుతమగ్నమానసం
బునఁ జెలువారి యోగిజనముఖ్య! మహాత్మ! ద్వితీయపాదముల్
వినితిమి తత్కథామృతము వీనులకుం దగ విందు సేసె నిం
కను దయతోఁ దృతీయముగఁ గ్రాలెడుపాదము యానతీయవే. 3

క. సోపోద్ఘాతంబుగఁ దగు, నాపాదము విస్తరించి యానతి యిమ్మా
తీపారు నాకథామృత, మేపారఁగఁ గ్రోలువార మెల్లర మనినన్. 4

ఉ. సూతుఁడు సేవమానపరిశుద్ధమనస్స్థిరదేవమౌనివ
వ్రాతుఁడు వల్కె మౌనివర! వల్కెద దానిని మీకు నే నుపో
ద్ఘాతసమన్వితంబుగ విఘాతము నొందక యుండ మీరలున్
జేతము లొక్కరీతిఁగను జేసి వినుం డిదె చెప్పఁ బూనితిన్. 5

మ. ఇది వైవస్వతమన్వంతరం బితని దా సృష్టిక్రమంబుల్ వచిం
చెద విస్తారము గాఁగ దాని వినుఁడీ చిత్తంబులున్ రంజిలం

గఁ దగన్ డెబ్బది యొకమహాయుగము లిం♦క్కాలంబుతోఁగూడ సౌ
ఖ్యదరీతిం జనెఁ గావె వింటిరిగదా ♦ యారీతులన్ ముందుగన్. 6

చ. మనుజులు దేవతావరులు ♦ మౌనులు దానవయక్షపన్నగుల్
మనువులు లోనుగాఁ దనరు ♦ మాన్యులు స్థావరజంగమంబు లీ
వననిధి మేఖలాయతభు♦వస్థలి నెవ్విధి నున్నవారొ మీ
వినినదియే యిఁకన్ వినుఁడు ♦ వేడుక మీఱఁగ నూత్నసృష్టినిన్. 7

తే. పూర్వమన్వంతరంబునఁ ♦ బొలుచుమునులు
ధరణి వైవస్వతాఖ్య నం♦తరము రాఁగ
దివికి నేఁగియు మరల వి♦ధిప్రసక్తిఁ
బుట్టి రాకథ మంతవ్య ♦ మెట్టు లనిన. 8

క. మును లగుభృగ్వాదులకున్, ఘనతేజం బైన మహత్త్వ♦కలితుం డౌ ద
క్షునకున్ శివుశాపంబున, జననము మరలన్ లభించె ♦ సంయములారా. 9

క. మునిసప్తకంబు మానస, తనయులు పరమేష్ఠి కైరి ♦ ధాతయు వారిన్
మనుజాభివృద్ధికొఱకే, జననం బందంగఁ జేసె ♦ జన్నమునందున్. 10

ఆ. యజ్ఞమందుఁ బుట్టి ♦ యతుల తేజస్స్ఫూర్తి, మించి మునులు భూత♦సంచయంబుఁ
బూర్వరీతి మీఱఁ ♦ బూర్వక్రమంబున, వెలయఁ జేసి రట్టి ♦ విధ మెటు లన. 11

ఆ. వారివంశభవులె ♦ వసుధ నెల్లెడలను, బరఁగునట్టిమాన♦వప్రవరులు
పూర్వరీతి వసుధ♦పాల్పఁ దారాగ్రహ, సమితితోడఁ గూడి ♦ సాంద్ర మగుచు.

మ. అనినన్ మౌనివరేణ్యు లేద్వు రెటు బ్ర♦హ్మాత్మోద్భవత్వంబునుం
గని రాగాథ వచింపు చిత్తములు వే♦డ్కం బొల్చె నోసూత నా
విని యాతం డనుఁ బూర్వసత్తమునిస♦ద్వృత్తాంతముం జెప్పితిన్
మును లవ్వారలె మున్ను శంకరుఁడు త♦మ్మున్ జూచి క్రోధంబునన్. 13

క. శపియించిన నమ్మును లవు, డపరిమితవ్యథను గుంది ♦ యపాత్రమహా
తపను లయి మరలి జనలో, కపదమ్మును బొంది దుఃఖ ♦ కలితాత్మకు లై. 14

మ. ఒకచోటం గుమిగూడి మౌనివరు ల♦త్యుద్భ్రాంతిచేతస్కు లై
యిఁకఁ జేయం గలకార్య మిద్ది యిపుడే ♦ యేపారెడిన్ వారుణ
ప్రకటానూనవిధానయాగము మహీ♦భాగంబునం జూడఁగా
నకలంకం బయి యొప్పె నింక మన మా♦యాగంబునం బుట్ట నౌ. 15

క. శతధృతి తనయుల మైనన్, గతి యొండు చెలంగు మనకుఁ ♦ గావున నిపుడే
క్షితిఁ బుట్టవలయు ననుకొని, మతివిభవము పేర్మి నెల్ల ♦ మౌనులు పూన్కిన్. 16

మ. జనలోకంబును వీడి వారుణతనూ♦సంపన్నులై శోభన
వ్వనజాతాత్మజుఁ డాత్మశుక్రమును వే♦ల్వం బూని సంతానకాం
క్షను నధ్వర్యుఁడు చెప్పినట్టివిధి భ♦క్తశ్రేణి పుట్టఁగవలెఁ
మనుశక్త్యుద్ధతి నంచుఁ బుట్టి రపుడే ♦ మహాత్ముల్ మనోజ్ఞాకృతుల్. 17

ఆ. వారి కిదియె రెండ♦వది యగుజన్మంబు, నాఁగ వినఁగఁబడియె ♦ నాతఁడు భృగువు
క్రతు మరీచు లంగి♦రః పుల స్త్యాత్రి వ, సిష్ఠపులహు లష్ట♦సిద్ధమునులు. 18

చ. అలరుతనూవిలాసముల ♦ నమ్మఖవర్యమహాంగసంతతుల్
వెలయుచు వచ్చెనోంకృతి ప♦విత్రముఖోజ్జ్వల మా యజుస్సు ని
ర్మలఘనసామముల్ క్రమస♦మన్వితమై తగు ఋక్కు బ్రాహ్మణో
జ్జ్వలతరసూక్తమంత్రయుత♦సామము వచ్చెను సంగముల్ దగన్. 19

తే. మఱియు గంధర్వపుంగవ ♦ మండితముగ, నొప్పె నధ్వరమయ్యెడి♦యోగినమస్త
మంత్రమండితమై జగ♦న్మాన్యమగుచు, దర్శనీయంబుగా నటఁ ♦ దనరె నంత. 20

తే. బ్రహ్మవేదంబు ఘోరమై ♦ పరఁగువిధుల, వలనఁ బ్రత్యంగిరోయోగ♦ములవలనను
దనరె ద్విశరీరశీర్షమై ♦ ఘనసుపర్వ, మండితం బయి మౌనీంద్ర♦మండితమయి. 21

సీ. బహువిధలక్షణ♦ప్రకరంబుగాశోభ బహునిరుక్తస్వర♦భక్తి యగుచుఁ
దనరె వషట్కార♦మును నాశ్రయం బయి వఱలెను నిగ్రహా♦ప్రగ్రహములు
నట్టివి యై యొప్పె ♦ నయ్యజ్ఞమును జూడ దీప్తిమూర్తులు నిలా♦దేవిదిశలు
దిక్పాలకులు మఱి ♦ దేవతాకన్యలు సురమాతృపత్నులు ♦ శుభ్రవస్త్ర

ఆ. ముల ధరించి వచ్చి ♦ రెలమి నప్పరమేష్ఠి
సోమయాజిగాఁగ ♦ సొంపుమీఱ
యజ్ఞమునకు తరుణు♦సంగముల్ ధరియించి
కనులఁ జూడఁగొనెడు ♦ కరణి మెఱసి. 22

చ. అతిశయరూపసంయుతల ♦ నందఱ నొక్కటఁ గాంచి నంతనే
శతధృతిశుక్ర మవ్వి శిల♦జాఱెను భావిఫలప్రసూచనా
యుతముగ దానిఁ జేకొనుచు ♦ నొయ్యన వేగ నృవంబునందు ను
ద్ధతి నిడి వేల్చె మంత్రవిత♦తంబుగ దాన జనించె భూతముల్. 23

తే. ఇట్లు వేల్చిన భూతమ్ము ♦ లిలఁ బరఁగెను, దైజసము లన నొప్పి స♦త్త్వమురజమ్ము
మాడ్కి నిట్టియిఁ బరమేష్ఠి♦మానసమున, నెసఁగు నుత్కర్షమున జంతు♦సృష్టి చేయ.

సీ. అతిశయప్రీతి నా♦జ్యస్థాలిఁ దవశుక్ర మిడి హోమమును జేయ ♦ నిద్ధతేజు
లనుపమానాంగకు ♦ లనులన్వహావులు మహాత్ములుపుట్టి ర♦మ్మఖమునందు

వినుఁడవ్విధంబుఁ దె♦ల్పెదను శుక్రుం డొక్కసారి హోమముచేయ ♦ జ్వలనశిఖల
వలనఁ బుట్టెను గవి♦జ్వలనునిమంటల భేదించి వచ్చు క♦విని గనుఁగొని
తే. పద్మసంభవుఁ డప్పుడు ♦ పలికె నీవు, భృగు వనఁగ నుండుమని యగ్ని♦భేదనమున
నాహ్వయంబది చెల్లువా♦యతుల విభవుఁ, గాంచి శంకరుఁడనియె వే♦డ్కమిలిమిలాల.
మ. పరమేష్ఠీ, సుతకాంక్షనై చెలఁగుచున్ ♦ భావించి యీబాలకున్
వరతేజస్కు నుదారరూపు మహిమా♦వర్ధిష్ణు నిమ్మా యనన్
గర ముప్పొంగి "తథాస్తు" నన్ భృగువు శ్రీ♦కంఠాత్మజుం డయ్యె శం
బరసంభూతసుతుండు శుక్రమును వే♦ల్పంబూనుపెంగోర్కితోన్. 26
ఉ. రెండవసారి శుక్రము స♦రిప్రళయప్రదుఁ బుత్త్రుఁ గోరి వే
మండెడునగ్నిఁ వైవఁగ న♦మానుషుఁ డంగిరసుండు మౌనిరా
ణ్మండనుఁడై జనించెను ధ♦నంజయుఁ డాతనిఁ గాంచి యౌర! యీ
తం డవఁడో ప్రమాత్ముఁ డని ♦ ధాతఁ గనుంగొని వేఁడ నిమ్మయిన్. 27
శా. రేతోధారణ తత్పరుండ నని నీ♦రేజాత్మజా! నాకుఁ దద్
జ్ఞాతుం బ్రీతి నొసంగవే యితని నా♦సంజాతమోదంబునన్
జేతోజాతసమానరూపుఁ దనయున్ ♦ జిత్తంబు రంజిల్ల నెం
తో తాల్మిన్ దగు నీతఁడం చొసఁగెఁ బు♦త్త్రిన్ వహ్నిమోదింపఁగన్. 28
తే. కీర్తిఁ గాంచె నంగిరసుఁ డా♦గ్నేయుఁ డనఁగ
ననుచు వింటిని మునులార! ♦ యవల బ్రహ్మ
యాఱుభాగంబులుగ శుక్ర♦ మపుడు చేసి
వేల్వ నద్భ్రిష్మ లొదవిరి ♦ విధి యలరఁగ. 29
క. చెలఁగుమరీచులవలనం, గలుగుటను మరీచి యయ్యెఁ ♦ గ్రతుజనితుం డై
యలరుటఁ గ్రతువనునామము, గలిగె ద్వితీయుఁడయియతఁడు ♦ గ్రాలెడిగుణలన్.
సీ. మూఁడవవాఁడయి ♦ పుట్టఁ గని "యహం తృతీయ" యనంగ న♦త్రి యనఁబరఁగె
నవలగేశనిచయ♦భవుఁ డౌటచేఁ బులస్త్యాహ్వయ మతనికి ♦ నమరె; లంబ
మానకేశ జనితుఁ ♦ డైనందునం బులహాహ్వయ మతనికి ♦ నబ్బును; దను
మధ్యసంజనితుఁడౌ ♦ మాన్యుఁ డేకద వసిష్ఠాహ్వయంబునఁ బొల్చు♦నాతఁ డిట్లు
తే. తనయు లార్వురు పరమేష్ఠి♦కిని జెలంగి
మానసోత్పన్ను లైరి మహా♦మాను లగుచు
లోకసంతాన కారకు ♦ లై కడంగి
రెల్ల మనుజులు వీరిచే ♦ నుల్లసిలిరి. 31

క. పితరులు దేవగణంబులు, మతిమంతులు సుగుణసంఘ♦మాన్యులును బ్రజా
పతులు నగువీరివలనఁ, గృతతను లై రసురగణము♦లేను చెలంగున్. 32

సీ. పౌలస్త్య మారీచ ♦ భార్గవాంగిరసముల్ వాసిష్ఠ కాత్రేయ ♦ పౌలహస్త్యు
లనుగణంబులు లోక♦మునువృద్ధిఁ జేయంగఁ జాలు నీగణముల ♦ సంగతి మును
విస్తరించితినింక ♦ వెలయు వేఱుగ మూఁడుగణములమూర్తముల్ ♦ కాంతిశూన్య
ములును జ్యోతిష్మంత♦ములును సవ్వానికి యముఁడు రాజయిపొల్చి♦యమవినిహత

ఆ. కల్మషుండు నగుచుఁ ♦ గడుఁ గీర్తి మించును, బ్రజల కెల్ల వేఱు♦పతులు గలరు
వారి నెఱుకపఱతు ♦ వర్ణ్యులే యవ్వారు, సకల మనుజపతులు ♦ సాధుగతులు.

తే. కశ్యపుండును శేమవి♦క్రాంతశుక్ర, వసులు కర్దమమునియు వి♦వస్వతుండు
బహులుఁడు సరిష్టనేమియు ♦ బహుసుశ్ర, చేతనులు లోనుగాఁ గల్గు♦సిద్ధులుమఱి.

వ. కుశోచ్చయము లగువాలఖిల్యు లుదయించిరి. వారు మనోజవులును, సర్వగతులును, సర్వభోగులును నై యొప్పుదురు. మహర్షిగణసమ్మతు లగుకొందఱు, యజ్ఞభస్మోద్భూతులు గలరు. వారు తపశ్శ్రీతపరాయణు లగువైఖానసులు. మఱియు రూపసమ్మతు లగునశ్వినీదేవత లిరువురు పుట్టిరి. పరమేష్ఠినేత్రసంచారము వలన ఋక్షరజసుం డనువాఁ డుదయించె. ఈతండె వాలిసుగ్రీవులకుఁ దండ్రి యయ్యె. మఱియుఁ గొందఱు ప్రజాధిపతులు శ్రోత్రంబులవలన నుద్భవించిరి. మఱికొందఱు మునులు రోమకూపంబులవలన నావిర్భవించిరి. స్వేదమలంబుల నుండి కొందఱు పుట్టిరి. అయనద్వయంబును, ఋతువులును, మాస, పక్ష, పక్షసంధి, సంవత్స, రాహోరాత్రంబులును, చిత్తంబును, జ్యోతిస్సును, రాద్రలోహితములు మొద లగునవి యుదయించె. లోహితంబె కనకం బనంబడు. అద్దియె తైజసం బనియుఁ జెప్పంబడు. ధూమంబులు పశువులు. అర్చిస్సుల వలన రుద్రాదిత్యు లుదయించిరి. అంగారములవలన దివ్యమానుషు లుదయించిరి. అప్పు డాపరమేష్ఠిం జూచి మహర్షు లత్యంతసంతోషంబున నిట్లనిరి. 35

క. జగముల కాదివి నీవే, యగణిత విభవాఢ్యుఁడవు మ♦హామతి వీవే
పొగ డొందఁ జాలు దీవే, జగములకుం దండ్రి వీవె ♦ శతపత్త్రభవా. 36

చ. మనుజుల కెల్ల నేత లయి ♦ మానవసంఘము సృష్టిచేయుచున్
ఘనతరసత్తపోనియతి♦గల్గి జగంబుల కెల్లఁ బాలక
త్వనియతి నొంది తత్త్వకలపి♦తానము వృద్ధి యొనంగఁ జేయుచున్
మనుదురుగాత యెప్పుడు వి♦నాశము లేక మహాప్రతిష్ఠ చేన్. 37

శా. శ్రుతులం బఠించి శాస్త్రముల ♦ సొంపు గణించి ఋకంబుఁ బెంచి సా

ధుత వెలయించి కల్మషవి♦ధూతచణప్రతిభావిశేషతన్
క్షితితలమందు నించి తమిఁ♦జెంది యొనంగుదు రెల్లకాల మీ
వ్రతు లలరారునట్లు దయ ♦ వర్ధిలఁ జూడు సరోజపుత్త్రికా. 38

తే. వీరలెల్లను బుత్త్రులఁ♦భోరుహాక్ష, జన్మ! త్వద్వంశవృద్ధికై ♦ సంతతంబు
పాటుపడువారు సత్యసం♦భరితమతులు, స్థానకాలాభిమానతం♦బూనువారు. 39

క. నీమాటుగ నిజ్జగము ల,నామయముల నొందకుండ ♦ నరయుచు సృష్టిన్
ధీమహిమ వెలయఁ జేయుము, నీమానులు లయమువలకు ♦ నెనఁగెడి వారల్.40

చ. అన విని నాల్గుమోములను ♦ హాసము పర్వఁగ లోకనాయకుం
డనియె మహాత్ములార! యిది ♦ యాత్మఁ దలంచియె సృష్టిచేసితిన్
మును లిఁక మీఁదఁ బుట్టుదు ర♦మోఘతపస్వులు సత్యవృద్ధి యౌ
నని మది నమ్ముఁడీ! పరమ♦హర్షము నొందుఁడి! మీర లింతటన్. 41

క. అని యీవిధమునఁ గంజజుఁ, డనూనమోదమునఁ బలికె ♦ నందు భృగువు నా
జను మౌని వంశచరితము, వినిపించెద వినుఁడు మనసు♦వేడుకపడఁగన్. 42

చ. ప్రతి యిల లేనిరూపమునఁ ♦ బర్వుచు నుత్తమవంశజన్మకీ
ర్తితఁ బొలుపారుచున్ విమల♦ధీమహిమన్ వెలుఁగొందుచున్ మనో
జ్ఞత యలరంగ నొప్పు గను♦సాధ్వుల నిర్వురఁ బెండ్లియాడెఁ బూ
జితుఁ డగునాభృగుండు గడుఁ ♦ జెల్వమరంగనితాంతవాంఛచేన్. 43

క. అందును హిరణ్యకశిపుని, నందన దివ్యాహ్వయంబు♦నన్ దనరారెన్
సుందరి పౌలోమి యనంగం దనరారెం బులోము ♦ కన్యయు నవనిన్. 44

చ. ప్రియునకు నిష్ట మౌఁగతిని ♦ భీతమృగాయతనేత్ర దివ్య తా
నయవినయంబు లొప్పఁగ "వి♦నా పతి మన్యగతి ర్హి నాస్తి ని
శ్చయ మను" మంచు భవ్య మగు♦స్వాంతములందుఁ దలంచి దేవతా
♣చయరిపుదేశికున్ గనియెఁ ♦ జయ్యన శుక్రుని సత్కవీశ్వరున్. 45

ఆ. అతఁడె యుశనసుండు ♦ నగుఁ గావ్యుఁ డనఁబడు
బ్రహ్మవిత్సమాహ♦వర్యుఁ డతఁడు
భృగుతనూజుఁ డగుచుఁ ♦ బెంపు వహించుట
భార్గవాఖ్యగలిగి ♦ వరఁగె ధరణి. 46

క. పితృమానసతనయ యశో,వతి గౌరనుతయుణి కవికి ♦ భార్యామణి యై
జతురుల నలువురుపుత్త్రిల, మతిమంతుల సుగుణసంఘ♦మాన్యులఁ గనియెన్. 47

ఆ. వారు త్వష్ట వరుని ♦ ద్వష్ట్రు చండామార్కు, లన వరత్రి యనఁగ ♦ వనజబంధు

సదృశతేజు లగుచు ♦ సరసిజభవకల్పు, లగుచు సుప్రభావు ♦ లగుచు నందు. 48

తే. రజతవిద్వాంసులును బృథు♦రశ్మియును బృహాంగిరోనామకుండును ♦ నైరి నలువు

రాత్మజను లవ్వరత్రికి ♦ నసురయాజ, కులును బ్రహ్మిష్ఠులును బండి♦తులునునైరి.

క. క్రతుధర్మవినాశార్థం, బతిమానుషు మనువుఁ జేరి ♦ యాచించిరి త

న్మతిరీతి నెఱిఁగి యంతయు, శతమఖుఁ డమ్మనువుఁ జేరి ♦ నరసతఁ బలికెన్. 50

చ. నలువురు వీరు భూవిబుధ♦నాయకు లాదురు వీరితోడనేఁ

గలిసి మఖంబు నీవలనఁ ♦ గ్రన్నన భూమిని వృద్ధిఁ బొంది యు

జ్జ్వల మగునట్లు చేయఁ గదు♦వాంఛిత మయ్యెడు నన్న వార ల

ప్పలుకుల నాలకించి వెతఁ♦బాఱిరి యాస్థలిఁబాసి యీర్ష్యచేన్. 51

చ. ధరణిసురేంద్రు లిక్కరణిఁ ♦ దామె తిరోహితు లౌటచే మనో

హరగతిఁ బొల్చు నమ్మనువు ♦ నంగనఁ బ్రీతి నచేతనాహ్వయన్

సురుచిరరూపవైఖరిని ♦ సొంపు నొనంగెడునుత్పలాక్షిఁ బం

కరుహనివాసినిం దెగడు ♦ కాంతను గూడి చరింప నెంచెఁ దాన్. 52

చ. దితితనయారి యప్పగిదిఁ ♦ దెంపునఁ జేయఁగ రానికార్య మ

య్యతనునిదాడి కోర్వకయె ♦ యాతురతన్ నడిపింపఁ బూనుటల్

మతివిభవంబుచే నెఱిఁగి ♦ మానులు వజ్రవినాశహేతు వౌ

జతనము సేయఁ బూనుటయు ♦ స్వాంతమునం దలపోసి యింద్రుఁడున్. 53

చ. మరలి ప్రయత్నపూర్వముగ ♦ మామకజీవితమున్ హరింపవ

చ్చిరె ముని లంచు నాగ్రహవ♦శీకృతచిత్తముతోడ వారి వి

స్ఫురశిఖలన్ భయాకృతిని ♦ బొల్చెడు దక్షిణవహ్నియందు న

ప్పరమతపస్వులన్ నియమ ♦ భాసురచిత్తుల వేల్చె నొక్కటన్. 54

తే. తొరఁగె శాలావృకంబుల ♦ తోడ వారి, శిరము లెల్లను ఖర్జూర♦తరువు లయ్యె

నందువలనను ; యివ్విధి ♦ నావరత్రి,తనయు లింద్రునిచే హ్రూత♦తను లగుటయు.•

చ. మరల జయంతియందుఁ గవి♦రూనినిఁ గాంచెను దేవయాని నా

సురుచిరరూపసంయుత ; యశోధరఁ బెండిలి యాడి త్వష్టయున్

శిరములు మూఁడు గల్గియు రు♦చిం దనరారెడు విశ్వరూపు రౌ

గరతుని విశ్వకర్ముఁ డను ♦ గాఢలి పుత్త్రిఁ గాంచె నర్మిలిన్. 56

ఆ. మఱియు భృగువులనన♦మరులుద్వాదశసంఖ్య,దనరువారు భృగువు♦తనయులైరి

దివ్య యనెడులేమ ♦ కావ్యునిసోదరు, లైనవారిఁ గాంచె ♦ నర్కనిభుల. 57

వ. భువన, భావ, సాంత్యులును, సంత్యాయన, క్రతు, శుచి, స్వమూర్ధానులు

ను, వ్యాజ, వసుదేవ, ప్రభవ, వ్యయు లనునామంబులఁ బరఁగి వారు భృగువు
లను పేర ద్వాదశసంఖ్యలు వెలసిరి. వీరు యజ్ఞీయు లనంబరఁగుచుందురు. 58

సీ. పౌలోమి రెండవపత్ని యాభృగుమునివలన బ్రహ్మిష్ఠుఁ డౌ వశిని గనియె
నప్తమమానమందా బాలకుఁడు క్రూరదనుజవిదారితతనుఁడయి మఱి
భృగుమునికరుణచేఁ బెంపొందె దనుజుఁడు గర్భంబుఁ జీరినకారణమున
జ్యవననామకుఁ డయ్యెఁ జచ్చియుఁ బ్రతుకుటచేఁ బ్రచేతనుఁ డనిచెప్పఁబడియె

ఆ. నతఁడె క్రోధవహ్ని నసురులమానుషా,దనుల నెల్లఁ గాల్చె ధన్యుఁ డయ్యె
మఱి సుకన్యయనెడు మానినియందు నా, భార్గవుండు పుత్త్రివరులఁ గాంచె.

తే. ఆప్రవానదధీచాహ్వయములవారు, సాధుసమ్మతశీలత నద్యశమునఁ
గ్రాలిరి దధీచమౌని సరస్వతియను, సతివయందు సారస్వతాహ్వయునిఁ గనియె.

చ. ఋచి యన నాప్రవానునకు సింతి యొనంగెను బత్ని గాఁగ న
వ్విచికిలకుట్మలాక్షి గని వేడుక నౌర్వుని మాఱుమండనుఁ
సుచరితు నమ్మహామతియు శోభిలు తేజముతోడఁ దల్లి యా
ఋచితోడఁ జీల్చికొంచు జనియించె సుపర్వులు సంతసింపఁగన్. 61

చ. అతనికిఁ గల్గె నొక్కసుతుఁ డయ్యె ఋచీకుఁ డనంగ నగ్నిస
మ్మితఘనతేజుఁ డట్టిఁ డగు మేటికి సాటి యొకండు లేఁడు స
త్యతఁ గను నామహామహుని వౌఘనవాక్కులు ; యోగి యై తప
స్థితిఁ జిరకాలముం గడపెఁ జెప్పెదు రాతని మౌనిరాట్టుగన్. 62

తే. సత్యవతియందు జమదగ్ని సంభవించె
నొగి ఋచీకునివలన సర్వగుణవర్యుఁ
డతఁడు యోగరతాత్ముఁ డత్యనుపమాన
తేజుఁడయి బాలభానునిదీప్తి మెఱసె 63

చ. క్రతు వొనరించుచో భృగు పఖండతపస్థిరబుద్ధి యయ్యు సం
తతముఖహోమకృత్యములఁ దద్దయు నభ్యసనంబు గల్గియుఁ
హితమని యొక్కచోఁ జరు సహీన ధరాచ్యుతభాగముల్ ప్రమ
త్తత విపరీత మౌవిధిని దా నటఁ గూర్చె నెఱుంగ రెవ్వరున్. 64

ఆ. వైష్ణవాగ్నిఁ జరువు వైచుట జమదగ్ని, కలిగెఁ దత్కళత్రమెలమి రేణు
క యనునింతి దేవకాంతతుల్యపరాక్ర, మునిని గాంచె రాముఁ డనెడువాని.

క. ధరణీసురావనిపతి మయుఁ, డురుతేజుఁడు పరశురాముఁ డొప్పారె నిలఁ
సరి యెవ్వ రతని కెచ్చటఁ, బరమేశుని యంశసంభవస్ఫూర్తిఁ గనున్. 66

చ. తనయులు నూర్వురైరి జమ♦దగ్నిపురోగము లౌర్వమౌని;
తనయులకెల్లఁ బుట్టిను సు♦తప్రకరంబు సహస్రసంఖ్యచేఁ
దనరుచు వార లెల్ల ముని♦తం జెలువారుచు భార్గవాఖ్య మే
దిని బహుకీర్తిమంతు లయి ♦ తేజనఁ బొల్చి రనూనసంపదన్. 67

వ. వత్సులు, విదులు, నార్ష్టిషేణులు, యస్కులు, వైన్యులు, శౌనకులు, మిత్రేయులు నను నేడుగణంబు లయి భార్గవులెల్ల ననమానవిఖ్యాతు లై రింక నగ్ని పుత్త్రుం డగు నంగిరసుని వంశంబు వివరింతు నని సూతుం డిట్లనియె. 68

ఆ. ఎవని యన్వయమున ♦ భవమొంది రలభర, ద్వాజు లంగిరసులు ♦ తేజ మలర
నొప్పు గౌతములు మ♦హోద్యోగనిరతులు, దేవనములు మేది♦నీవిబుధులు. 69

సీ. వినుఁ డథర్వణునకు ♦ వెలఁదులు మువ్వురు గలరు మరీచుని ♦ కన్యయైన
యట్టిసురూప నా ♦ నలగు కాంతామణి కర్దమ మునివరు ♦ కన్య యాస్వ
రాట్టు మానవి నైమె వి♦రాజిల్లు పథ్యయు వీరలవలన వి♦స్తారకీర్తి
సంయుతు లై కులో♦త్సవదాయకులు నగు తనయులఁ బెక్కండ్రఁ ♦ దాపసులను
తే. గాంచె నందు సురూపయుఁ ♦ గనె బృహస్ప
తిని స్వరాట్టును గౌతముఁ ♦ డనుతనయునిఁ
బరఁగెడు సుతధ్యు ♦ నుశితుని వామదేవుఁ
బథ్యధృష్ణి సంవర్తులఁ ♦ బడసె సుతుల. 70

వ. మఱియు నయాస్యుండు వారిసోదరుం డయ్యె. అయాస్యునకుఁ గితవుండును, సుతధ్యునకు శరద్వంతుండును, నుశితునకు దీర్ఘతముండును, వామదేవునకు బృహదుక్థ్యుండును, ధృష్ణికి సుధన్వంతుండును, ఋషభుండును ననునిరువురును బుట్టిరి. బృహస్పతికి భరద్వాజుండు గలిగె. అంగిరసు లెల్ల బృహస్పతికి సోదర భూతు లై యుందురు. మఱియు సురూపయం దనేకు లాంగిరసు లుద్భవిల్లిరి. వా రెవ్వరనిన నాథా, రాయ్యయు, ర్దను, దక్ష, దమ, ప్రాణ, హవిష్యంతులును, హవి హవిష్మవును, ఋతసత్యనామకులు దశసంఖ్యాకులు. అయాస్యులు, సుతధ్యులు ను, వామదేవులును, నౌశిజులును, భారద్వాజులును, సాంకృతులును, గర్గులు ను, గణ్వరథీతరులును, ముద్గలులును, విష్ణువృద్ధులును, హారితులును, గవులు ను, హూక్షభరద్వాజులు, నార్షభులుఁ, గితవులు నను పదునైదుగణంబులు, నంగిరసుని పక్షంబున వృద్ధినొందె. మన్వంతరంబుల ననేకభేదంబులుగ నాంగి రసులు ప్రబలిరి. ఇంక మరీచివంశక్రమం బుత్తమపూరుషమాత్రంబుగ నెఱిం గించెద. 71

ఉ. స్థావరజంగమాత్మకము ◆ సర్వము నాతనిసృష్టియే వినుం
డావసుధామరుం డొకటి ◆ ధ్యానము చేయఁగఁ బూని వేడ్కమైఁ
బావనసర్వసద్గుణవి◆భాసురుఁ బుత్త్రిసమృద్ధిఁ జేసి యీ
భూవనితామతల్లికను ◆ బూర్ణమనస్కను జేయుమానునిన్. 72

క. కలిగింప వలయు నని ని, ర్మల మగు మది నెంచి తమిఁ గ◆మలముల నెల్లన్
గలయంగఁ గూర్చి తనమది, విలసిల్లఁగఁ జేసి సుతునిఁ ◆ బృథుగుణనిలయున్. 73

చ. ప్రతి గనరానిసద్గుణవి◆భాసురబుద్ధి సరిష్టనేమి సం
తతిఁ గని భూస్థలంబున స్వ◆తంత్రత నొప్పి తపోవిభూతిఁ జెం
ది తగ వసించునట్లుగ న◆నింద్యమహత్త్వము నొప్పునట్లు సం
స్తుతిఁ గనునట్లు సేయఁ దగు ◆ దుష్టవినాశకుఁ గాంచె వేడుకన్. 74

చ. తనయుని యోగసక్తునిఁ గఁ ◆ దా నొనరింపఁగ నెంచి తద్విధుల్
చనువున నేర్పు నాతఁడును ◆ సాధ్వని వాక్కను పేర నొప్పు దా
నిని వరియించి పుత్త్రిల న◆నింద్యతపోయుతులన్ గనంగ నెం
చి నియతిఁ బూని నీటను వ◆సించి తపం బొనరించె భక్తితోన్. 75

క. హాయనసప్తసహస్రము, లాయనఘుఁడు తపము సల్పి ◆ యసమానయశుం
డై యలరె నతనికిన్ సరి, సేయఁగ నొక్కండు లేఁడు ◆ క్షితితలమందున్. 76

చ. ఖరకరమానసాత్మజుఁడు ◆ కశ్యపుఁ డన్ముని బ్రహ్మతేజముం
బరఁగఁగ బ్రహ్మయంశమున ◆ బ్రహ్మవిదుత్తముఁ డై జనించు సం
తరముల నెల్ల సమ్మనువు ◆ తద్దయు సంతస మంద నట్టి మౌ
నిరమణుఁ డొక్కనాఁడు సుత◆నిమ్మఁ గనంగ మహాభిలాషుఁ డై. 77

వ. కశ్యంబు పానంబుజేసినఁ గుపితుం డై దక్షుండు శపియించె. కశ్యం బన మద్యంబు. కశ యనునది హాస్యంబునందుఁ బ్రయోగింపఁ నను. వాఙ్మనస్సులు కశ్యంబు లనంబడు. కశ్యం బన మద్యం బని భూసురులచే సంజ్ఞితం బయ్యె. కశ మనునది క్రూరవాక్యం బని యర్థం బొనంగు. దక్షాభిశప్తుం డై కశ్యపుండు కశ్యపుం డయ్యె. కశ్యపానంబునఁ గశ్యపుం డనునాహ్వయంబు సార్థకం బయ్యె. నిష్కారణంబుగ శపింపఁబడుటయుఁ గశ్యపునియందుఁ గరుణించి పరమేష్ఠి దక్షపుత్త్రికలను గశ్యపుని కిచ్చునట్లు నియోగించె. వారందఱు బ్రహ్మవాదినులును, లోకమాతలు నయి వెలయుచుండు రియ్యది వారుణం బగుఋషిసర్గప్రకారం బుత్తమోత్తమంబు. దీనిం జదువ నాయుష్మంతులును,

బుణ్యశీలురును, శాశ్వతసుఖవంతులు నగుదు రిది సకలపాపనికృంతనచణం బై
యుండు నని చెప్పి సూతుం డిట్లనియె. 78

ప్రజాపతివంశ వర్ణనము.

మ. శతపత్త్రోత్త్రజుఁ డిట్లు చాక్షుషునిరా♦జత్వంబు శాంతింపఁగా
క్షితి భూతవ్రజమున్ సృజింపు మని శా♦సించెన్ బ్రజానేత యై
మతిసంభూతి నెసంగు దక్షుఁ గని య♦మ్మాన్యుండు పుట్టించె భూ
తతతిన్ స్థావరజంగమాత్మకము సం♦తస్వార మేపారఁగన్. 79

ఉ. మానసభూతజాలము స♦మానుమశక్తి సృజించె నంతటన్
మానవ దేవ రాక్షసులు ♦ మౌనులు యక్షపిశాచనాగముల్
లో నగుజంతుజాలములు ♦ లోకము సంతట నిండె నైన న
మ్మానసభూతసంతతి క్ర♦మంబున వర్ధిల దయ్యె నయ్యెడన్. 80

శా. భూతవ్రాతము లట్లు వర్ధిలమికిన్ ♦ బుద్ధిన్ విచారించి యే
రీతిన్ జంతువు లీధరాస్థలిని వ♦ర్ధిల్లంగ నౌ నంచుఁ జిం
తాతంద్రాయుతుఁ డౌచు మైథునముచే ♦ నానామహాభూతసం
ఘాతంబున్ సృజియింపఁ బోలు నని సం♦కల్పించె దార్ఢ్యంబునన్. 81

క. వీరణుఁ డనెడుప్రజాపతి, కూరిమికొమరిత, నసిక్నిఁ ♦ గోరి వివాహం
బై రహిమీఱెను దక్షుం, డారమణియుఁ దపముబలిమి ♦ నవనిన్ వెలసెన్.

తే. జంగమస్థావరాత్మక ♦ జగ మ దెల్ల
నేనితంబిని చే ధరి♦యింపఁబడెనొ
యట్టిమహిమాఢ్య దనకు ని♦ల్లాలు గాఁగ
దక్షుఁ డలరారె నసమాన♦తన్ ధరిత్రి. 83

ఆ. ఇతనిపూర్వగాథ ♦ యింక నొక్కటి గల, దవధరింపుఁడీ మ♦హర్షులార
వీరణాత్మజాత ♦ వెలఁది యసిక్ని ద,క్షూర్ధ్వదేహలక్ష్మి ♦ యగుటవలన. 84

క. తనరారుచు దక్షుఁడు భూ,మిని వెలసిన నతనివెంట ♦ మెయికొనుచు వడిన్
ఘనజలయుక్కూపంబులు, నవియెను నియుతంబులుగ వి♦చారము తొలఁగన్.

చ. గిరివరసీమలం బొడమి ♦ కృత్రిమభావ మ దేమి లేక యే
కరణి మహీధ్రముల్ విడిచి ♦ త్స్థలిఁ జొఱు నదీసమూహ మ
ట్లురవడి లక్షకూపములు ♦ నుగ్రజలౌఘము పొల్పుచుండఁ ద
త్పరిసరమంద పోయెఁ గడి ♦ దక్షుఁ డి దే మని యెంచునట్లుగన్. 86

చ. మునివరు లవ్విచిత్ర మతి♦మోదమునం గని వీనినిం బ్రతి
ష్ఠను గనుమట్లు చేయుము ప్ర♦శ స్తజగత్పరిపోషణంబు నే
యను దలపోసి తియ్యదియె ♦ యౌఁ గద దానికి లక్ష్య మన్న నా
ఘనులమహాశయంబుఁ గొని ♦ త్స్వస్థలమందు వెలుంగఁ జేయఁగన్. 87
తే. తలఁచె; దక్షుని మామ యై ♦ తనరునట్టి
వీరణుండు ప్రజాపతి ♦ వెలసె నాద్యుఁ;
డితఁడు ద్వైతీయుఁ డాదక్షుఁ ♦ డెలమి మునుల
పల్కులను బూని చేయంగ♦వలయు ననుచు. 88
చ. తలఁచి యసిక్నిఁ బ్రేయసిగఁ ♦ దా నవు డవ్వనిఁ జేసి నాతిపై.
వలపునఁ జేసి కాంచె సుత♦పర్యుల వేవురఁ దీవ్రభానుతే
జుల సుగుణాభిరాములను ♦ సుందరులన్ మితభాషులన్ వినం
గుల మఱి వారిమూలమునఁ ♦ గుంభిని మానవవృద్ధి సేయఁగన్. 89
చ. మనమున నెంచియుండ నొక♦మాఱు మహాముని నారదుండు వ
చ్చి నిజతనూజులన్ బిలిచి ♦ సృష్టిని మానుఁ డటంచు బోధ సే
సినఁ గుపితాత్ముఁడై యతని♦చేఁతకు రోసి శపించె దక్షుఁ డ
మ్మునియును జన్మమందె మఱి ♦ భూతపతిప్రియచిత్తజన్ముఁ డై. 90
చ. తపసియు ధర్మవాక్యములఁ ♦ దథ్యమె పల్కెను గాని నెమ్మదిం
గపటము వెట్టికొంచుఁ బలు♦కం డొకమాటయు; దక్షుఁ డంత సృ
ష్టిపథము మాన్పెనంచు నిటు♦సేయుట న్యాయమె యంచుఁ దిట్టె మా
నిపతియు బ్రహ్మపుత్త్రిత న♦నింద్యచరిత్రతయుం గనెం దుదిన్. 91
ఆ. మౌనిఁ దిట్టి యపుడె ♦ తాన మౌనులతోడ
బ్రహ్మపాలి కరిగి ♦ పలికె నార్య
నాదుకన్యయందు ♦ నారదుం డుదయించుఁ
గాక నీదుకృపను ♦ నాకుఁ గాఁగ. 92
చ. అని యిటు సంధిచేసి తన♦యాత్మజనుం బ్రియ నాఁగ నొప్పులే
మను దమి నిచ్చెఁ గైకొనియె ♦ మానుగ నప్పరమేష్ఠి దానికిన్
దనయుఁడు గాఁగ నారదుఁ డు♦దారమనస్కుఁడు పుట్టె శాపభీ
తిని గని; దాఁటఁజాల రిల ♦ ధీరులు నయ్యును శాపవాక్యమున్. 93
మ. అని సూతుం డన శాంశపాయనియు న♦య్యా! యేటి కానారదుం
డనుమానింపక వారిఁ దోలె నటు సే♦యన్ లాభ మేమైనఁ బొం

దని యేలా కడుఁ గ్రూరకృత్య మని చిం♦తింపందు చిత్తంబునన్
వినఁ గౌతూహల మయ్యె వేగ నెపుమా ♦ విఖ్యాతచారిత్రమున్. 94

క. అని యడుగుటయును సూతుం, డనుమోదము మోముననందె ♦ యలరఁగ నమ్మా
నిని గని పలికెఁ దక్షుని, తనయులు హర్యశ్వు లనఁగ ♦ ధాత్రిఁ బరఁగుచున్. 95

క. మనుజుల ధాత్రీస్థలిపైఁ, బొనరఁగ సృజియించి మున్ను ♦ పోలె జగంబున్
గనుపట్టఁ జేయఁగావలె, నని మనమున నిశ్చయించి ♦ యుండ నొకతఱిన్. 96

క. గుమిగూడి యుండ నారదుఁ, డమలమునీశం దలంచె ♦ నారా వీరల్
తమతండ్రి నియోగంబున, సమముగ సృజియించి భూత♦సంఘము నెల్లన్. 97

చ. ధరణితలంబు భూతసము♦దాయయుతంబుగఁ జేయనెంచి యి
ప్పరుసున వచ్చువార లని ♦ ప్రజ్ఞఁ దలంచుచుఁ జెంత కేఁగి యో
పరమకృపాళులార! యొక ♦ భారపుఁగార్యము పూనినట్లు దోఁ
చె రయము మీఱ నాదునుడి ♦ చిత్తములందును జొన్పుఁడీ తమిన్. 98

చ. తెలివి యొకింత యైనను మ♦దిం దనరాగదు నంచు నెన్నఁడుం
దలఁపఁగఁ జాల మీర లిటు ♦ ధాత్రి మనుష్యుల నిండఁ జేయఁగాఁ
దలఁచితి రిద్ది సాధ్యమె య♦ధస్స్థలి నూర్ధ్వమునందు మధ్యమ
స్థలమున నుండఁజాలు బహు♦జంతువులన్ సృజియింప నేర్తురే. 99

చ. ఉడుగుఁడు కానికార్య మిది ♦ యొప్పని చేయఁగ సాధ్యమైనచోఁ
గడఁగిన మేలె పొంద నగుఁ♦గాని యశక్యపుఁగార్య మిద్ది యీఁ
డడయక పొందు నాఁగ మదిఁ ♦ దద్వచనంబు నమంచికంబుగాఁ
గడువడిఁ జొచ్చినన్ విని య♦కార్య మశక్య మటంచు నెంచుమన్. 100

క. చేయఁ గడంగినయత్నము, నాయనఘునియాజ్ఞ విడిచి ♦ యుండ ఉదధికిం
బోయిన నదులవలెం జని, రేమొడకో మగుడ రిప్పు ♦ డేని మునీంద్రా. 101

చ. తనయసహస్ర మిట్లు ముని ♦ తత్త్వవచోహతిఁ దూలి యేఁగఁగా
వనితను గూడి తా మరల ♦ వైరణియందు సహస్రపుత్త్రులం
గని శబలాశ్వనామమును ♦ గాంచి మనుష్యుల సృష్టి చేయ నెం
చినఁ దలపోసి నారదుఁడు ♦ చెప్పెను ముందటిరీతి వారికిన్. 102

చ. మునివరువాక్యరత్నముల ♦ బుద్ధుల మే లని యెంచి మాని పా
వనతరబోధ చేసె నిది ♦ పథ్యము భ్రాతృపథంబుఁ బట్టుఁ డం
చును దలపోసి వర్గవిధి ♦ చొప్పడ దంచును నిశ్చయించి భ్రా
తృనిచయ మేఁగినట్టిపథ ♦ మొద్ది యటంచును రోయు చేఁగినన్. 103

చ. సుతు లిటు లందఱున్ జనిన ♦ చొప్పు నెఱింగి ప్రయత్న మెల్ల ని
ర్గతఫల మై చనంగ ముని♦రాజులు పల్కి తనూజరత్నసం
తతి నశియింపఁ జేసె నని ♦ దారుణకోపరసంబు గ్రమ్మ ను
ద్ధతి మునినిన్ శపించె నిటు ♦ దక్షుఁడు యోగబలంబు పెంపునన్. 104

చ. "మునివర యస్మదాత్మజస♦మూహకృతాయతసృష్టిమార్గనా
శనకరణాత్ప్రియాతుమ్మృతి♦సాంద్రఫలంత్వధునై వగర్భవా
సనిరయమవ్యనూన" మని ♦ చయ్యన నారదునిన్ శపించి య
వ్వనితను గూడి విశ్రుతల ♦ బాలికలన్ గనె షష్టిసంఖ్యలన్. 105

క. పరమేష్ఠియాజ్ఞచే నా, తరుణులఁ బత్నులుగ మునివ♦తంసుం డనఁగన్
ధర నొప్పఁ గశ్యపుఁడు తాఁ, బరిణయవిధిచే గ్రహించె ♦ భావం బలరన్. 106

తే. మఱియు ధర్ముండు సోముండు ♦ మానులొక్క
కొందఱును బెండ్లియాడి ర♦క్కోమలులను
దక్షుసృష్టిని దీని నే ♦ ధన్యుఁ డెలమిఁ
జదువు విను నాతఁ డొందును ♦ సాధుఫలము. 107

స్వాయంభువుని త్రైగుణ్యవర్ణనము.

క. వరమతి యోగానూతుం డీ, వరున్ వచియించుటయును ♦ వైవస్వతునం
తరమున సురదానవ ముని, వరుల నిసర్గంబుఁ జెపుమ ♦ పరిపూర్ణముగన్. 108

ఆ. అనుచు మౌనివర్యుఁ ♦ డడిగిన ధర్ముని
సర్గమును వచింతు ♦ సాధువర్య
వినుము దక్షుఁ డట్లు ♦ వెలఁదులఁ గని వారి
ధర్మముఖుల కిచ్చె ♦ ధన్యమతిని. 109

వ. అరుంధతియు, వసుర్జాములును, లంబయు, భానుమరుత్వతులును, సంకల్పయు, ముహూర్తయు, సాధ్యయు, విశ్వయు ననుపదుగురు పుత్త్రికలను దక్షుఁడు ధర్మున కొసంగిన నాతండు వారిం బెండిలి యై యందు సాధ్య యనుభార్య వలన సాధ్యు లనఁబడు ద్వాదశపుత్త్రులం గనియె. వారిని దేవతలలో నొక్కతెగవా రని దైవజ్ఞులు పలుకుదురు. మఱియు జయదేవతలు ముఖోత్పన్ను లగుట మంత్రశరీరు లై యలరుచుండిరి. వారు దర్శ, పౌర్ణమాస, బృహత్సామ, రథంతర, చిత్తి, సుచిత్తులును, నాకూతి, కూతి, విజ్ఞాతృ, విజ్ఞాత, మనో, యజ్ఞనామంబులఁ బరఁగుదురు. వీరి నామంబులు యజ్ఞంబులయందుఁ బ్రసిద్ధంబు లై యుండు. వీరెల్ల బ్రహ్మశాపంబున స్వాయంభువ సంతరంబున జితా

హ్వయంబునఁ బొలిచి, స్వారోచిషాంతరంబునఁ దుషితు లనం బరఁగి, యుత్తమ మనుకాలంబున సత్యనామంబులం దనరి తామసునికాలంబున హరిసంజ్ఞితులై, రైవతాంతరంబున వైకుంఠాభిధానంబుల నొప్పు మీఱుచుఁ జాక్షుషుని రాజ్యకాలంబున సాధ్యు లన నలరుచు, సుర లనం బరఁగుచుందురు. మఱియు ధర్మపుత్త్రిద్వాదశకంబున నున్నవారు వీరలే యని యెఱుంగవలయు. మున్ను స్వారోచిషునంతరంబునఁ దుషితు లనం బ్రభవిల్లి యొండొరులతో నాలోచించుకొనుచు మన మింక సాధ్యు లనునామంబున జన్మించిన శ్రేయంబు గల్గు నని నిర్ణయించి ధర్మునివలనఁ బుట్టువుం గాంచి వారెల్ల మరల నరనారాయణు లను నామంబుల నిరువురై పుట్టిరి. ఏకాలంబున నింద్రుండు విపశ్చిన్నామంబున నలరె నాకాలంబున వీరు సత్యహరినామద్వయంబునఁ బరఁగిరి. తుషితులకు సాధ్యత్వం బలవడిన నీనామంబులు చెల్లె. మఱియు మనోఽనుమంతృ, ప్రాణ, నరులును, నపాన, వితి, నయ, హయ, హంస, నారాయణ, విభు, ప్రభువు లను ద్వాదశనామంబులు వారికెల్లఁ జెల్లు. ఇంక స్వారోచిషునియంతరంబున వీరి నామంబు లెవ్వియనినఁ, బ్రాణాపానోదానసమానవ్యాన, చక్షు, శ్శ్రోత్ర, రస, ఘ్రాణ, స్పర్శ, బుద్ధి, మనస్సు లనునవి గల్గె. మఱియు వసువునకు వసువు లనఁ బడుపుత్త్రికులు గలిగిరి. వారు సాధ్యుల కనుజు లయి వెలయుదురు. ధర, ధ్రువ, సో, మాయువులు, నన, లానిల, ప్రత్యూష, ప్రభాతు లనునెనమండ్రు వసునామకులు, ఇందుధరునకు, ద్రవిణ, హుతవహ్య, రజోనామకులు పుత్త్రులు కలిగిరి. ధ్రువునకుఁ గాలుండును, సోమునకు వర్చసుండును, బుధ, గ్రహ, బోధన, ధరోర్మ్మి, కలిలనామకపంచపుత్త్రులు గలిగిరి. ఆయువునకు వైతదండ, శమ, శాంత, స్కంద, సనత్కుమారులను సూనులు కలిగిరి. అగ్నివలన స్వాహాదేవి లక్ష్మీసమన్వితుం డగుకుమారాఖ్యపుత్త్రునిం గనియె. అతనికి శాఖ, విశాఖ, నైగమ, ప్రష్టజను లనుతనయులు గలిగిరి. మఱియును. 110

ఆ. శివ యనంగ నలరు ♦ చెలువ యనిలునకు, సత్కళత్ర మగుచు ♦ సంతసమున
దత్త్వవిదుని గనియెఁ ♦ దనయు మనోజవు,నతఁడు జగతియందు ♦ ననముఁ డయ్యె.

తే. మఱియు విజ్ఞానగతి యను♦మాన్యుఁ దనయుఁ
గనియె శివ యనుననిలుని ♦ కాంత, ఖ్యాతిఁ
దవరు ప్రత్యూషునకు నయ్యెఁ ♦ దనయుఁ డొకఁడు
దేవలాఖ్యుండు మునిమహా♦తిప్రశక్తి. 112

క. దేవలున కిర్వు రాత్మజు, లావిఖ్యాతప్రభావు ♦ లతికాంతులు ప్ర

జ్ఞావనరానులు వెలసిరి, పావనమతు లనుచు నెల్లవారలు పొగడన్. 113

చ. గురునకుఁ దోడఁబుట్టు వగు శోమలి యోగరతస్వభావ వి
స్ఫురితనిజప్రభావ, రుచిశోభిని రాగా భువనాఖ్యభూస్థలిం
దిరుగుచు నొక్కనాఁ డొకట నెమ్మి చెలంగఁగ నున్నవాని శ్రీ
కరుని బ్రభానుఁ డన్వనువుఁ గాంచి వరించెఁ దదాత్తచిత్తయై. 114

క. కన విశ్వకర్మనామక, తనయుని నా శేమ యతఁడు ధాత్ర్సమత నొ
ప్పెను లోకవిశ్రుతిం గనె, వినుఁ డికఁ నొకసృష్టిఁ దెలియ వివరింతుఁ దమిన్.

వ. విశ్వ యనునింతివలన విశ్వేదేవతలు దశసంఖ్య లుదయించిరి. క్రతు, దక్ష, శ్రవ, సత్య, కాల, కామ, ముని, పురూరవస్సులును, మార్ద్రవానుండును, రోచమానుండు ననువీరు ధర్మపుత్త్రులు. శుభఫలప్రదు లగుదేవత లనంబరఁగిరి. మరుత్వతియందు మరుత్వంతులును, భానువులును, భానుజులును బుట్టిరి. ముహూర్తంబులు ముహూర్తాఖ్యనారియం దావిర్భవించె. సంకల్పయందు సంకల్పంబులు పుట్టె. జామాతరుణియందుఁ బథత్రయవిరాజమానంబు లగునవ వీథులు జనించె. 116

తే. పుడమి విషయంబు సర్వంబుఁ బుట్టె నయ్య
రుంధతికి నీమహాసృష్టి రూఢిఁ గాంచు
ధర్మసర్గ మియ్యది శాశ్వతముగ వెలయు
నింకను ముహూర్తభిల మీ కెఱుకపఱతు. 117

సీ. వినుఁడు దివానిశావిభజనం బనునది తారకాశ్రిత మయి తనరు చుండు
సకలముహూర్తముల్ సర్వనక్షత్రముల్ తగ నహోరాత్రభేదకము లగుచు
నలినహోరాత్రికలలలోన భాస్కరుగతివిశేషమ్మున ఋతువులందు
మడకీతికలలు శాస్త్రజ్ఞులు సొచ్చగు నంచు వచింతు రీ యదియుఁ బర్వ

తే. ములను గతి యని వేదవిదులు లెఱుఁగుదు రి
తరసమయముల నవిశేషతం దనరును
బగటియం దొప్పెడి ముహూర్తపంక్తి నింకఁ
దెలియఁబఱచెద మీమది దేటపడఁగ. 118

వ. రౌద్ర, సార్ప, మైత్ర, పైత్ర్య, వాస, వావ్య, వైశ్వదేవ, బ్రాహ్మ, ప్రాజాప, త్యం, ద్రేం, ప్రాగ్నులును, నిఋతి, వారు, ణార్యమ్ణ, భగసంజ్ఞకంబులును నీ ముహూర్తంబులు దివాభాగంబు నాశ్రయించియుండు. ఇవి దివాకరవినిర్మితం

బులు. శంకుచ్ఛాయావిశేషంబునఁ దత్ప్రమాణంబు లెఱుంగఁదగు. అజైక పాత్తును, నహిర్బుధ్న్య, పూషాశ్వి, యమ, దేవతలును, నాగ్నేయ, ప్రాజాపత్య, సౌమ్యా, దిత్య, బార్హస్పత్య, వైష్ణవ, సావిత్ర, త్వాష్ట్ర, వాయవ్యంబులనునీపంచదశముహూర్తంబులు రాత్రిముహూర్తంబులు. ఇయ్యవి చంద్రగతి సంభవంబులు. మఱియు నియ్యవి కాలావస్థలయందు దేవతాస్వరూపంబు లని గ్రహింపవలయు. 119

తే. స్థానములు మూఁడు ఖేచర♦నమితికెల్ల
విహితము లయి ప్రకాశించు ♦ విమలరీతి
దక్షిణోత్తరమధ్యసం♦స్థములు వానిఁ
గ్రమము మీఱఁగఁ దెలియంగఁ ♦ గడఁగవలయు. 120

తే. అందు జారద్గవంబు మ♦ధ్యస్థితంబు, గ్రాలు నైరావతం బుత్త♦రస్థితంబు
కెరలు వైశ్వానరంబు ద♦క్షిణగతంబు, స్థానములు వెల్గుమూఁడివి♦మానితములు.

క. తురగంబు కృత్తికాఖ్యము, భరణియు నివి నాగవీథిఁ ♦ బరఁగెడుతారల్
హారఘేందుభములురోహిణి, సురుచిరగజవీథియందు ♦ శోభిలుతారల్. 122

క. సురగురుతారాదిత్యము, లురగం బైరావతి యన ♦ నొప్పెడువీథిం
బరివర్తించెడు నవియు, త్తరవీథులు మూఁడు నివ్వి ♦ ధన్యమనీషా. 123

సీ. పరఁగు బూర్వోత్తర♦ఫల్గునుల్ మఘయునర్షభి యనువీథిని ♦ సంచరించు
హస్త చిత్రాస్వాతు ♦ లనునవి గోవీథి సంచరించెడిని వి♦శాఖ మొదలు
మూఁడునక్షత్రముల్ ♦ మొనసి జరద్గవీ వీథియం దలరారు♦వీథు లివ్వి
మూఁడు మధ్యమమార్గ♦ములు; మూలపూర్వోత్తరాషాఢ లజవీథి♦నమరుచుండు

తే. శతభిషంబును శ్రుతి ధని♦ష్ఠలును మార్గి
యనెడువీథిని నలరారు ♦ నవల భాద్ర
పదులు రేవతి యనుమూఁడు♦భములు వెలయు
చుండు వైశ్వానరీవీథి ♦ నొప్పు మిగుల. 124

వ. ఈవీథీత్రయంబు దక్షిణమార్గం బని చెప్పఁబడు మఱియు. 125

క. ఇరువదియొనిమిది కన్యల, నరసీరుహవైరికిని నొ♦సంగెను దక్షుం
డు రమణు లివ్వారలుఁ ధరఁ, బరికీర్తితు లైరి సుగుణ ♦ వైభవ మలరన్. 126

క. అందఱు జ్యోతిశ్శాస్త్రము, నందగ నక్షత్రము లను ♦ నామంబునఁ జె
న్నొందుదు రానారీతతి, కిం దనరినశిశువితతియుఁ ♦ గీర్తింపఁబడున్. 127

క. మిగిలినదక్షునికన్యల, సొగసునఁ దనరారువారి ♦ శుభవిధి మీఱం
గఁ గొనియెఁ గశ్యపుఁ డనుముని, ముజ్జగదంబ లనంగ వారు ♦ సంస్తుతి గనుచున్.

వ. అదితి, దితి, దను, కాష్ఠారిష్టనాయువులును, ఖశా, సురభి, వినతా; తామ్రా, ముని, క్రోధా, వశా, కద్రువులును నను పేరులం బరఁగి పదుమువ్వురును, సహజాత లై యొప్పుదు రింక వీరిసంతతి నెఱింగించెద. స్వాయంభువ మన్వంతరంబున ద్వాదశ దేవతలు వైకుంఠాహ్వయంబులఁ దనరు వారు సాధ్యగణంబుగ వెలసి యాదేవతలు చాక్షుషమన్వంతరంబునఁ బుట్టి వైవస్వతమన్వంతరంబు రాఁగ నదితిపాలై యుండుదురు. 129

క. సుతలాభము నెదఁ గోరి యు, దితి తము సేవించుచుంటఁ ♦ దెలిసి యవా యీ
యదితికుఁ దనయత వైవ, స్వతమన్వంతరమునందుఁ బొందు ♦ వారము ప్రీతిన్. 130

క. తనయుల మైనను మనదగు, జననము శ్రేయస్సు నీయఁ ♦ జాలు నటంచున్
బని పూని యెంచి కశ్యప, మునివలనన్ బుట్టి రవని ♦ బుధజను లలరన్. 131

తే. వారలే ద్వాదశాదిత్యు ♦ లైరి; శక్ర
విష్ణువులు సుద్భవించిరి ♦ పిమ్మట లదర
నరుఁడు నారాయణుం డను ♦ నామములను
దేవతల కెల్లఁ గలుగును ♦ జావు వినుఁడు. 132

వ. సూర్యునకు నుదయాస్తమయంబులు లోకప్రసిద్ధంబు లై యుండు నట్లు శబ్దాది ప్రమాణంబుల దేవతలకుంగూడ జననమరణంబు లణిమాద్యష్టసిద్ధిప్రాప్తితద్భావంబులవలనఁ దలంపఁబడుచుండు. ఇంతియేకాని వేఱొండులేదు. స్వచ్ఛంద జీవను లగువారు యథేచ్ఛముగా దేహంబులఁ దాల్తురు. వాని వదలివేయుదురు.

క. పరమేష్ఠిశాపమున నీ, ధరణిన్ జయదేవతలు వి ♦ తానం గనుచున్
బరఁగిరి స్వారోచిషమ, న్వంతరమునఁ దుషితాహ్వయంబు ♦ నన్ మునివర్యా. 134

తే. ఉత్తమునియంతరమున వా ♦ రుద్భవించి, సత్యదేవత లనెడి ప్ర ♦ శస్తిఁ గాంచి
రల్లి తామసునంతర ♦ మందు హరస, మాఖ్యచేతను జగముల ♦ నలరి యంత.

వ. చాక్షుషాంతరంబున వైకుంఠు లనం బ్రఖ్యాతివహించి సప్తమం బగువైవస్వతమన్వంతరంబున నాదిత్యు లనం దనరుదురు. ధాతయు, నర్యముండును, మిత్ర, వరు, ణాంశ, భ, గేంద్ర, వివస్వ, త్పూష, పర్జన్య, త్వష్ట్ర, విష్ణునామంబు లలరు ద్వాదశాదిత్యులు కశ్యపునితనయు లైరి. మఱియు సురభి యనుకళత్రంబువలన నేకాదశరుద్రు లుద్భవిల్లిరి. అంగారక, సర్ప, నిఋతి, సదసస్ప, త్యజైకపాత్తులును, నహిర్బుధ్న్య, జ్వర, భువనేశ్వర, మృత్యు, కపిలాహ్వ

యంబులఁ జెలంగుచుం ద్రిభువనేశ్వరు లై తల్లి యగుసురభి యత్యుగ్రతపంబున
నఁ బ్రజ్వలత్తేజు లై యొప్పిరి. మఱియు నాసురభి కశ్యపునివలన, రోహిణీ,
సుభగా, గాంధర్వీ, యశస్విను లనుకన్యకలం గాంచె. అందు రోహిణి సురూపా,
హంసకాళీ, భద్రా, కామదుఘ లనులోకవిశ్రుత లగుకన్యకల నలువురం గనియె
నందు. 136

సీ. కాంచె గోవుల నెల్లఁ ♦ గామదుఘయుఁ బ్రీతిచేత సురూపయు ♦ సిద్ధసుతుల
నిరువురఁ గనియె ; మ♦హిషముల నాహంసకాళిభద్రాదేవి ♦ గ్రాలు శక్తి
గొఱ్ఱెలఁ బుట్టించెఁ ♦ గూర్మి గాంధర్వయు వాజిశతంబుల ♦ వఱలఁ జేసె
నుచ్చైశ్శ్రవః పూర్వ♦ఘోరహయంబులు నాకాశగమనత ♦ నలరుచుండు
తే. నర్జునశ్వేతసారంగ ♦ హారితశోణ
వర్ణములను బిశంగస♦ద్వర్ణములను
నలరుచును దేవతాళివా♦హ్యంబు లగుచు
హయము లలరారు నయ్యవి ♦ యమలగతులు. 137

క. మరలన్ సురభిమహోన్నత, వరవృషభము మూపురమున ♦ భాసిల్లుచు శీ
తరుచిప్రభ నొప్పుచు నిర్భర శౌర్యము గలుగుదానిఁ ♦ బరఁగ సృజించెన్. 138

ఆ. సురభి యనుమతింప ♦ హరుఁ డంబికాపతి, ధ్వజముగా గ్రహించె ♦ దాని నిట్లు
కశ్యపాత్మజులను ♦ గ్రమమున నాదిత్య, ముఖులఁ జెప్పినాఁడ ♦ మునివరేణ్య.

తే. ధర్మసుతు లైరి వసువులు ♦ ధర్మకర్మ
నిరతు లై యొప్పు సాధ్యులు ♦ నియతచిత్తు
లైన యట్టి విశ్వేదేవ♦తాదు లిట్లు
జగతి నిండెను సంతాన ♦ సముదయంబు. 140

చ. జ్వలనుఁ డొకండె యింధనవ♦శంబునఁ జేసి బహుత్వ మొందు న
ట్లలరు పితామహుం డొకఁడె ♦ యైనను మూర్తిశతంబులం గనున్
విలయ మొనర్పఁ బాలనము ♦ వింతగఁ జేయ సృజింప సర్వరీ
తులఁ జెలువారు దేహములఁ ♦ దోరపువేడుకఁ దాల్చు లీలతోన్. 141

క. తను వొక్కటియే త్రితయము, గనుచుండు యథార్హరీతి ♦ గా మునులారా
వినుఁ డామూఁడుశరీరము, లను దాల్చినవాఁ డొకండె ♦ లక్షణ మిదియే. 142

సీ. పుట్టింపఁ బెంపఁగాఁ ♦ జోకార్ప బ్రాహ్మియుఁ, బౌరుషి, కాలాఖ్య♦వఱలుమూఁడు
తనువులం దెయ్యది ♦ మనుజులఁ బుట్టించు, నదియె రాజసి యన ♦ నలరుచుండుఁ
గాలాఖ్య యగునద్ది ♦ కడఁగి ప్రజాక్షయ, కారిణి యగునద్ది ♦ పౌరుషి యనఁ

దనరుచుండునో యట్టి ♦ తనువద్ది సాత్త్వికి పాలనదక్షులై ♦ క్రాలుచుండు

తే. బ్రహ్మ రాజసతనువునఁ ♦ బ్రబలి రొకటఁ
గశ్యపమరీచు లిరువురు ♦ కాలుఁడాది
లైన వారలు తామసి ♦ యనెడు తనువు
వలనఁ బుట్టిరి భవుఁడును ♦ బ్రబలె దాన. 143

క. ఎది సాత్త్వికి పౌరుషి యనఁ,గఁ దగునొ యాతనువునుండి ♦ కరుణారసమున్
బొదలఁగఁ జేయుచు విష్ణువు, సదయాత్మకుఁ డవతరించి ♦ జగములఁ బెంపన్. 144

క. పలువిధముల నీలోకం, బుల కుపకారంబుఁ జేయు ♦ పూనిక నిమ్మూ
ర్తులు గలిగె దేవదేవుఁడు, గలుగంగాఁ జేయు మేలుఁ ♦ గాలాత్మకుఁ డై. 145

ఉ. ఒక్కొకవేళ లోకముల ♦ నొయ్యనఁ బుట్టఁగఁ జేయుచుండుఁ బె
న్మక్కువ నొక్కవేళ జన♦మండలముం గడుఁ బ్రోచుచుండు న
ట్లొక్కొకవేళ దాని లయ ♦ మొందెడునట్లుగఁ జేయుచుండు నీ
లెక్కగ భూతనాథుని క♦ళేబరముల్ గను మూఁడురీతులన్. 146

తే. అలరుచుండుఁ బ్రాజాపత్య ♦ యనుచు, రౌద్రి
యనుచు, వైష్ణవి యనుచు నా♦తనువు లమర
వినుతిఁ గాంచుచు నుండు నీ♦విధము ధర్మ
శాస్త్రములలోనఁ గనఁబడు ♦ సాధువర్య. 147

సీ. కడఁగి పృథక్త్వమే♦కత్వంబుఁ జూపించు సాంఖ్యయోగులు, నభి♦జాతియును బ్ర
భావమ్ము దెలిసిన ♦ వార లౌ న్యాయవైశేషికులును దప♦స్సిద్ధిఁ గనుచుఁ
దత్త్వదర్శకు లయి ♦ తనరారు మునులు; నేకత్వబహుత్వముల్ ♦ గలుగునట్లు
వచియింతు; రా దేహ♦వరముల మూఁడింట భిన్నశరీరులై ♦ వెలయు బ్రజలు

తే. పుట్టి రామూఁడువిగ్రహ♦ములు పరేశు
నేకరూపంబునందుండి ♦ యెనఁగినవియె
యిది పరం బిది పూర్వమై ♦ యెనఁగు ననుచుఁ
బలుకుదురు భేదదర్శను ♦ లెలమి మిగుల. 148

ఉ. కొందఱు బ్రహ్మమూర్తి మఱొక ♦ కొందఱు నీరజసూతి, నీశ్వరుం
గొందఱు పద్మనాభు మఱి ♦ కొందఱు తోఁచినయట్లు జ్ఞానసం
స్పందిత చిత్తముల్ తనర ♦ సక్తిని దార్ఢ్యమునన్ వివేకముం
బొందనికారణంబునను ♦ బూని వచింతురు మౌనిచంద్రమా. 149

ఆ. కాలసత్త్వదేశ ♦ కాల్యకర్మంబులు

కారణమును దెలిసి ♦ గాదె మున్ను
అఖిలకార్యములను ♦ నమరులు హేతువు
లని వచించినార ♦ లమలమతులు. 150

చ. ఒకనిఁ బ్రశంసచేసిన మ♦హోన్నతి నందఁజు సన్నుతించి న
ట్లొకనిని నిందచేయఁ ద్రిద♦శోత్తములం గడు నిందచేసిన
ట్లొకనిని బూజలం దనుప ♦ నొయ్యన నెల్లరఁ దన్పినట్లు యా
సకలవిదుల్ వినిందలను ♦ నల్పరు దేవతలందు సన్మునీ. 151

క. సురలందు ద్వేషబుద్ధిని, మరలించి భయంబు భక్తి ♦ మాన్యతయుం గ
ల్గి రహిఁ సన్మతి రొప్పఁగఁ, బరిచర్య రొనర్పవలయు ♦ పరము గనుటకై. 152

తే. ఈశ్వరులు వీ రటం చెద ♦ నెఱుఁగ నెట్టు
లగు మహైశ్వర్య సంయుక్తు ♦ లౌట మొదట
నొక్కరూపముగా నుండి♦యును ద్రిధాత్వ
కలన మోహింపఁ జేయుదు ♦ రిలఁ బ్రజలను. 153

చ. తనువులు మూఁడు గల్గి ఘన♦తం దగియుండుటచేత వీరికిం
దనరెడు నంతరం బనుచు ♦ దద్దయు నమ్మి వివేకహీను లై
జను లొకమూర్తియందు ఘన♦శక్తియు నొక్కని యం దశక్తి నే
ర్పున నిడి మోహ మొందుదురు ♦ మోహ మదెంతటి కేనియుం దగున్. 154

చ. ఇది పర మిద్ది కా దనుచు ♦ నెంచుట జ్ఞానము లేకయే యన
విదితము యాతుధానులును ♦ వెత్తి పిశాచము లుండుచోట హె
చ్చొందవును యాతుధానులకు ♦ నొప్పమి కల్గుఁ బిశాచసంఘమం
దిది నిజ మంచు నెంచుటయె ♦ హీనగుణంబు తలంపఁగా మునీ. 155

తే. యాతుధానపిశాచమ్ము ♦ లరయ నొక్క
తనువునుండియె వెలువడి ♦ ధాత్రి భిన్న
తనువులుగ నొప్పు ; నివి యెల్ల ♦ ధర్మరూపుఁ
డౌ పరేశునియంశంబు ♦ లౌ మునీంద్రా. 156

చ. తను వొకఁడైన భిన్నగుణ♦ధర్మములన్ వివిధాత్వకల్పనం
బునఁ జెలువారి మానవుల ♦ మోహితచిత్తులఁ జేయుఁగాన నొ
క్కనికయి వేల్వ నందఱకుఁ ♦ గాఁ దగ వేల్చిన యట్లె యానుగా
పునను త్రిమూర్తు లేకముగఁ ♦ జొల్చి యెనంగుడు రిద్ది తత్త్వ మా. 157

తే. కాన భేద మభేద మెం♦క్కరణి లెక్క

సేయ నగును గతాగత ♦ సిద్ధి యెట్టు
లల్పతయును బహుత్వ మెట్లను వదింప
సాధ్య మగు మదిఁ దెలియంగఁ ♦ జను న దెట్లు. 158

చ. తలఁపఁగ నిర్విధిం ద్రిగుణ♦తం జెలువారుచుఁ దా సృజించుఁ బెం
చు లయము నందఁ జేయు నిది ♦ చూడఁగ నొక్కఁడె సుమ్ము భిన్నతం
జెలఁగుట నిట్లు లయ్యె; నిఁక ♦ సిద్ధమునిన్ హరు నింద్రుఁ డాదిగాఁ
గలిగినలోకపాలకులఁ ♦ గంజజు నాపరమాత్మ యుం ద్రొగిన్. 159

క. ప్రతిమన్వంతరమునఁ బ్రో, క్తతనుత్రితయంబు వెలయుఁ ♦ దనయంశమునన్
క్షితిక్షేత్రజ్ఞులఁ బుట్టించి తగన్ రాజిలఁగఁ జేయు ♦ సిద్ధతపస్వీ. 160

క. మతిచేతం దేజంబున, శ్రుతమునఁ గీర్తిని ద్రిపూరు♦షులకున్ సము లై
నుతు లుదయించిరి కొందఱు, హితమతులన్ జెప్పెదన్ ము♦నీంద్రా! వారిన్.

సీ. బ్రహ్మాయంశంబున ♦ రాజసతనువునఁ గశ్యపుండు మరీచి ♦ కలిగి రల్ల
తామసి యనఁబడు ♦ తనువునఁ గాలుండు కలిగె, రుద్రుం డనఁ ♦ గ్రాలు నతఁడె
సాత్త్విక తనువున ♦ సర్వేశునంశమ్మునన్ యజ్ఞ విష్ణు జ♦ననము గలిగె
మూఁడుజగంబుల ♦ ముఖ్యంబు లౌ బ్రహ్మతనువు లియ్యవి ప్రతి♦మనువునంత

తే. రమున లోకంబు సృజియింప ♦ మమతఁ బెంప
సంహరింపఁగ నలరారు ♦ సకలజంతు
జాలములును యుగాదిని ♦ జననమొందుఁ
దత్సమాప్తిని బొలియు నిం♦తయు నిజంబు. 162

మ. ప్రతికల్పాంతమునందు రుద్రుఁడు ప్రజా♦వారంబుఁ గాలాత్మతన్
మృతి నొందించు యుగాత్మఁ డౌ నతఁడు సు♦మ్మీ సత్తరశ్మిల్ భయా
కృతి రాజిల్లఁగ మూఁడులోకముల సం♦తేఁ బూన్కి మైఁ గాల్చు నా
శతపత్త్రప్రియుఁ డట్లై విష్ణువు ప్రజా♦సంఘంబుఁ బాలించెడున్. 163

క. ఆయాయియవస్థకుఁ దగ, నాయాహేతువుల నెన్ని ♦ యందఱఁ గృప నా
రాయణుఁడు పెంచు బ్రహ్మామి, యే యెడ నిదిచేయఁదగునొ ♦ యేపునఁ జేయున్.

సీ. స్వాయంభువుని దయి♦వఱలు నంతరమున నాకూతియందు నా♦రాయణుండు
తొలిజన్మ మందె సుజ్జ్వలరూపుఁ డాతండె స్వారోచిషుని దగు♦సమయమందుఁ
దుషితులతోడఁ దాఁ ♦ దుషితాంబకజితుండు నాఁగజన్మించె; స♦నఘుఁ డతండె
నౌత్తమాంతరమున ♦ యందు సత్యాంబకు సత్యదివిజులతో ♦ సత్యుఁ డనఁగ

తే. జననమందెను దామసు ♦ సమయమందు
హరి యనఁగ నొప్పుచును హిరణ్యాంబయందుఁ
బ్రభవ మందెను మఱియు వై ♦ వస్వతినిది
యైనకాలంబునందు నయ్యనఘుఁ డొకఁడె. 165

క. వైకుంఠుఁ డనెడుపేరున, నాకశ్యపమునికి నదితియందును మరలన్
బ్రాకటముగ జన్మించెను, శ్రీకరుఁడు ద్రివిక్రముండు ♦ చెల్వమరంగన్. 166

క. మనువుల యంతరముల నా, వనజాక్షుఁడె యవతరించి ♦ ప్రజలం గాచున్
వినుము జగ మెల్లఁ బుట్టును, చను విలయము నొంది యతఁడు ♦ శాసింపంగన్.

చ. వనజదళాక్షునంశమున ♦ వర్ధిలు చుండును దేవతాళి స
న్మనమును దేజముఁ బలము ♦ మాన్యతయుం గలుగంగ నింకఁ బృ
థ్విని గడు భూతిమంత మయి ♦ వెల్గుచు నెయ్యది వృద్ధిఁ బొందు న
వ్వనరుహనేత్రునంశ మట ♦ భాసిలు నంచు నెఱుంగు మోమునీ. 168

క. పరమేశ్వరు తేజం బీ, కరణిఁ జనియించె ననుచుఁ ♦ గా దనుచుఁ భీ
కరవృత్తివాదనిరతిఁ, బరమార్థ మెఱుంగలేక ♦ పలుకుదు రనఘా. 169

చ. సరసిజగర్భవిష్ణువులు ♦ శంకరుఁ డీముగు రొక్కరూపమే
పరశివుఁ డొక్కఁడే యిటుల ♦ భాసిలుచుండుఁ దనుత్రయంబుతో
హరపరమేష్ఠిచక్రధరు ♦ లాత్మమహామహిమంబుతోడ సు
స్థిరముగ వెల్గు చుందు రిది ♦ సిద్ధము వేదరహస్యవిద్వరా. 170

క. కావున ముమ్మూర్తులలో, నేవిధమున భేదముండ ♦ దేర్పడ నింకన్
[illegible]భావనమతు లగువారలు, శ్రీవిభవులు సర్వసుజన ♦ సేవితులు మునీ. 171

వ. భూతానువాదు లగువారల కమ్మువ్వురాద్యులును, భూతవాదులకు మధ్యస్థులు నై యుందురు. సాధువు లే విషయంబు నైనఁ బరీక్షించి పరిగ్రహింతురు. ఖలులు నిందింతురు. నావలన నీయుపాఖ్యానంబు వినిపింపఁబడియె. తత్త్వం బెద్ది యనిన నిమ్ముమ్మూర్తులు సకలదేవభూతములకుఁ బ్రవర్తకులు మహాకర్మములకుఁ గర్తలు. జగదీశ్వరులు. వేదవేత్త లీకారణంబులచే వారిని వేదవాక్యంబులం బొగడుదురు. బాలిశు లీవిధం బెఱుంగక న్యూనాధికభావంబుల నొందుచుందురు. యోగబలంబున సకలార్థంబులం బొంది విషయరక్తిప్రసక్తిం బొంది యామీఁదఁ దపం బొనరించి విషయనికృంతనంబు సూర్యుండు జ్యోతిర్గణంబులం బోలెఁ జేయవలయు నని యార్యులు పలుకుచుందు రని పలికి మఱియు సూతుం డిట్లనియె. 172

జయాదిదేవులయుత్పత్తి.

చ. సరసిజసూతివక్త్రములఁ ♦ జారువిలాసముతో జయాఖ్యలౌ
సుర లుదయించి రా దివిజ♦శూరులు మంత్రతనూవిరాజితుల్
పరశివపాదభక్తు లయి ♦ ప్రస్తుతిఁ గాంచిరి లోకవృద్ధికై
కర మనురాగ మొంది హరి ♦ గాదిలిపుత్త్రుఁడు వారిఁ గాంచెఁ దాన్. 173

ఉ. మున్ను వచించినట్టి సుర♦ముఖ్యులు ద్వాదశసంఖ్య లర్థసం
పన్నులు సర్వసద్గుణ వి♦భాసితు లై చెలువారఁ గాంచి మీ
రెన్నిక మీఱ మానినుల ♦ సిద్ధగుణాఢ్యులఁ గూర్చి యగ్నిహో
త్రోన్నతిఁ గాంచి దేవతల ♦ నొయ్యనఁ దన్పుఁడి పావనేష్టులన్. 174

క. అని పలికి యంబుజాత్మజుఁ, డనఘుల వారలను బంపి ♦ యంతర్హితుఁ డై
చనుటయు నా జయదేవత, లనూనమతిమంతు లౌట ♦ నబ్జజునాజ్ఞన్. 175

క. తలపోసి సృష్టికర్మ, ముల నప్పుడె కర్మనికర♦మును వీడి మనం
బులు గర్మవాసనలచేఁ, గలవిలపా టొందకుండఁ ♦ గాఁ జేసి కడున్. 176

తే. కర్మఫలములు శాశ్వతి♦కములుగామి
నిశ్చయించుచు నిర్మముల్ ♦ నిశ్చలాత్మ
లగుచు మరలను జన్మంబు ♦ నందకుండ
వలయు ననెడిమనఃకాంక్ష ♦ వఱలు చుండ. 177

క. పురుషార్థాదిత్రయమును, బొరయకయుండంగ మనసుఁ ♦ బూన్కి నిలుపుచుం
బరమజ్ఞానయుతాత్ములుఁ, బరమేశార్చకులు నౌచు ♦ భాసిలుచుండన్. 178

బ్రహ్మ జయదేవతల శపించుట.

మ. తనయాజ్ఞన్ శిరసావహింపక మహా♦ధన్యాత్ము లై నట్లుగా
మనసుల్ సృష్టి విరక్తిఁ బొల్చి తగ ని♦మ్మాట్కిన్ బునర్జన్మమా
ర్గనిరోధిక్రియు లై చెలంగుసుతులం ♦ గ్రౌర్యంబునం గాంచి య
వ్వనజాతాత్మునిముద్దుపట్టి యను వా♦క్పారుష్య మొప్పారఁగన్. 179

ఉ. ఆనతిఁ బూని చేయఁ దగు♦నట్టిగుణాఢ్యు లటంచు మిమ్ము నా
మానస మింతొ ప్రీతిఁ దగ ♦ మానసపుత్త్రులఁ గా సృజించితిం
గాని మదాజ్ఞఁ బో నడిచి ♦ కానిపథంబునఁ బోవ నెట్లగున్
సూనులు తల్లిదండ్రులను ♦ శోభిలకుండఁగఁ జేయ నౌనొకో. 180

తే. సృష్టిచేయఁడు యజ్ఞైక♦సిద్ధిఁ గనఁడు
జగతి నలరింపఁ డని మదా♦జ్ఞ మొనఁగుఁగద

యట్టి నాయాజ్ఞ నిస్సార ♦ మనుచుఁ దలఁచి
యిట్లు వైరాగ్య మొందితి ♦ రేలమీరు. 181

చ. జనన మిదేల హేయ మని ♦ స్వాంతములందుఁ దలంచినారొ స
త్తనయులఁ గాంచ కిట్లు నిర ♦ తంబు జుగుప్సను బొందినారొ నా
పనువునఁ గర్మమార్గమును ♦ బట్టక ముక్తిన కోరినారొ యి
ట్లనవరతంబు చింతిలఁగ ♦ నంతటి కార్య మ దెట్లు కల్గెనో. 182

చ. అలు కొకయింత లేకయె మ ♦ దాజ్ఞను మీఱితి రట్లుకాన మీ
రిలపయి నేడుజన్మముల ♦ నెత్తుఁ డటంచు శపించె నివ్విధిం
బలుకువెలంది నాయకుని ♦ భాషణ మెంతయు భీతి నింపఁగాఁ
గలవిలపాటు నొంది మదిఁ ♦ గార్యము తప్పె నటంచు నెంచుచున్. 183

చ. జనకునిఁ గాంచి మ్రొక్కి గురు ♦ శాపము ద్రిప్పి క్షమింపవే కృపా
వననిధి యంచుఁ బాదముల ♦ పైఁ బడి యేడ్చిన జాలిఁ బొంది వే
తనయుల దీనులన్ నతులఁ ♦ దత్త్వవిదుత్తములన్ బరంబునే
కనుఁగొనఁ గోరువారిఁ దమిఁ ♦ గాంచి యనున్ ఘనవారిదార్భటిన్. 184

క. కృతకర్మములకు ఫల మీ, క్షితితలమున నెవ్వఁడేని ♦ చెందకయె స్వతం
త్రత నొందియుండఁ జాలును, సుతులార! మదాజ్ఞ దాఁటు ♦ చొరవయెటులగున్.

చ. తమతమ పూర్వకర్మసము ♦ దాయశుభాశుభరూప మౌఫలం
బు మహిని బుట్టి యంతయును ♦ బొందఁగ నౌ నని శాస్త్రరీతి యా
సమరుల కైన మానవుల ♦ కైన సమానము దీని దాఁటుభూ
తము లెవియో చరాచరవి ♦ తానమునందు నెఱుంగ నక్కటా. 186

తే. ఎవ్వ రెవ్వ రెట్లెట్లు మ ♦ హీతలమున
సంచరించుచు నుందు రా ♦ సరణి నెల్లఁ
గాంచు చుందును నే సాక్షి ♦ గాఁ జెలంగి
యెల్లకార్యంబుల నెఱింగి ♦ యే చెలఁగుదు. 187

తే. ఆశ యనెడుబంధంబున ♦ నఖిలజగము
స్థావరము జంగమంబును ♦ సాంద్రము గని
బద్ధమై యుండ దాని నె ♦ వ్వగిదిఁ ద్రెంప
సాధ్య మగు నట్టి ఘనతర ♦ శక్తులకును. 188

తే. సకలకర్మంబులును శాస్త్ర ♦ సరణిఁ జేసి
తృప్తుఁ డై సర్వవిషయముల్ ♦ తెలిసి యవలఁ

గర్మములు మాని ముక్తిని ♦ గాంచఁ దగు ప్ర
యత్న మొనరింపవలయు జ్ఞా♦నాధికతను. 189

క. అని పలికి జ్ఞానచిత్తుల, ఘనతరవైరాగ్యయుతుల ♦ గాదిలిసుతులన్
గని ధ్రువముగ దండనమున, కనురూపు లటంచు నెంచి ♦ యనియెన్ గడఁకన్.

క. ననుఁ జులకన సేసి మదాజ్ఞను దాఁటి సృజించుపనిని ♦ నరగున విడి రౌ
తనుజాతులార ! మీ యిచ్చను దిరుగుట శాపఫలముఁ ♦ జనదే కుడువన్. 191

క. ఐనను నను వేఁడితి రటు, గాన శుభ మగును భావి♦కాలంబున మీ
మానసమున నెటుపుట్టఁగ, నా నని తలఁచెదరొ యట్టు♦లౌ జని విరాకున్. 192

క. మీ రేడుసారు లిల నవ, తారంబుల నొంది నాదు♦దారుణశాప
ప్రారంభముఁ బాసి యథే, చ్ఛారతి నాసన్నిధిని వ♦నంగుఁడు ప్రీతిన్. 193

క. వైవస్వతునంతరమున, నావాక్యమురీతి నంత ♦ మాఁగద శాపం
బావలఁ బ్రాగ్భవమున, నే వఱలుఁడు భీతిలకుఁడు ♦ హితమతులారా. 194

చ. అనుచుఁ బురాతనంబును మ♦హార్హము నై తగుశ్లోక మొండు న
వ్వనజజుఁ డిట్లు పాడె "శ్రుతి ♦ బ్రహ్మముఖోద్గత యై చెలంగు దా
నిని నవముల్ దపంబు శ్రుతి♦నిశ్చిత మై తనరారు శ్రాద్ధముల్
జను నివి నిత్యకర్మములు ♦ సర్వవిభుండు తదాకృతిందగున్." 195

చ. శతధృతిశ్లోక మీవిధిని ♦ నంతన మొప్పఁగఁ బాడి జాలిచే
సుతగుణులార ! శాపశుచి ♦ సాక్షికి రైనను దత్ఫలంబు నే
గతినయినన్ భజించి మఱి ♦ కాంతురుగాక మదీయసంగతిన్
హితముగ నుండుఁడీ యనుచు ♦ నేఁగె సదృశ్యుఁడు నై విరించి దాన్. 196

క. దీనజనాధారము వి, జ్ఞానమయం బై నతినువు ♦ చంచద్గతితోఁ
గానం బడక యదృశ్యం, బైన జయదేవు లంత ♦ నాతురు లగుచున్. 197

వ. స్వాయంభువు సర్గంబు గడువ స్వారోచిషోత్తమతామసమన్వంతరంబులఁ దుషి
త, సత్య, హరిసంజ్ఞలం బొలుపొందుచుఁ, దరువాతి మనువు నంతరంబున వై
కుంఠనామంబులను దాల్చి, చాక్షుషమన్వంతరంబున సాధ్యు లనంబరఁగి,
వైవస్వతమన్వంతరంబు రా నదితియందుఁ గశ్యపునివలన నాదిత్యులన భాసిల్లు
చుండు రిది జయదేవుల ప్రవర్తనంబును, బ్రహ్మశాపప్రాప్తియుఁ దద్విమో
చనంబును నెఱిఁగించితి. ఈయుపాఖ్యానంబును శ్రద్ధాభక్తులు గలిగి పఠించిన
విజయంబు గాంతు రింక మీ రేమి వినవలఁతు రని యడుగుటయు. 198

హిరణ్యకశిపుని చరిత్రము.

తే. దనుజనిర్జరభోగికం♦ధర్వభూత
వసు పిశాచ పతత్రిని♦వహముల యొద
యు నిధనమ్ముల వచియింపు ♦ మనఘ ! విస్తృ
తంబుగా దయతోడఁ జి♦త్తమ్ము పొంగ. 199

క. అనఁ గథకుఁడు దితి కశ్యప, మునివలనం బుత్త్రియుగ్మ♦మును బుత్త్రికనుం
గనియెం బుత్త్రులు పూర్వులె, యనఁదగుమరు శౌర్యమునను ♦ నందమునందున్.

వ. అతిరాత్రమునందు సాత్యాహస్సునందుఁ గశ్యపుని యాజ్ఞికులు హిరణ్యకశిపు నామకం బగుపృథగాసనంబును మథియింప దితిగర్భంబునుండి యుద్భవమంది శిశు వొక్కఁడు చెలంగె. తత్కార్యంబునఁ గలుగుట హిరణ్యకశిపుం డనం బరఁగె. 201

క. అన విని మునివరు లానూతునితోడ హిరణ్యకశిపు ♦ ధూర్తుం డని మున్
వినియుంట మతనిజన్మము, వినవలఁతుము తత్ప్రభావ ♦ విధ మెట్లనినన్. 202

చ. మునివరులార ; వే వినుఁడు ♦ భూరిముదంబున నంచు సూతుఁ డి
ట్లను మును కశ్యపుం డనుమ♦హాముని పుణ్యద మైనపుష్కరం
బున హయమేధయజ్ఞమును ♦ బూని నొనర్పఁగ నద్ది దేవతా
నినికరముఖ్యశోభితము ♦ నిర్మలకృత్యము నై చెలంగఁగన్. 203

సీ. అశ్వంబు విడిచి య♦ర్హాయత దేవతా స్తుతిపాఠములు పెక్కు ♦ శోభిలంగ
సౌవర్ణమయమహా♦సనములై దప్పు డేర్పఱువంగఁ బడియె వి♦రాజితాన
నాళిపై ముఖ్యర్త్వి♦జావళి గూర్చుండ హోత్రర్థ మేర్పడి ♦ యున్నయట్టి
మైదవయానవనం ♦ బంమనవుత్త్రిఁడై గూర్చుండె నంతటఁ ♦ గొమరుఁ దెలుపఁ
తే. జూచువారలు మదిలోనఁ ♦ జోద్యమంద, గళనినాదంబు వెలయ న♦ఖండశక్తి
నొక్కగాథను వచియించె ♦ నక్కజముగఁ, బౌధభంగిని గశ్యపు♦వల్కు లట్లు.

క. అతనిం గనుఁగొని మౌని, ప్రకతులు పేరిడియె యా హి♦రణ్యకశిపుఁ డం
చతిముదమునఁ దత్కృత్యం, బతనికిఁ దన్నామమునకు ♦ నాకరమయ్యెన్. 205

సీ. అతనికి సోదరుం ♦ డయ్యె హిరణ్యాక్షుఁ డనుజాతసింహిక ♦ యనఁగఁ బరఁగు
నామెయే రాహువు ♦ నామహిఁ బ్రఖ్యాతుఁ డై నట్టితనయు నె♦య్యమునఁ గనియె
నంతట నాహిర♦ణ్యకశిపుఁ డతిబలశాలు రౌ దానవ♦సముదయములఁ
గూడి చరించుచు ♦ గూఢస్థలంబున శతసహస్రాబ్దముల్ ♦ సాంద్రనిష్ఠఁ

తే. తపముచేసె సహస్రారుఁ ♦ డపగతాన్న, మూలఫలపత్త్రిభోజనుఁ ♦ డై లయేశు
మాడ్కి భీతికరుండయి ♦ మనసునందుఁ, బద్మభవు నెన్నికొనుచు స♦ద్భక్తివర.

చ. సరసిజగర్భుఁ డాతపము ♦ స్వాంతముఁ బ్రీతిని బొందఁ జేయ ని
ర్భరకరుణన్ సురావళులు ♦ పార్శ్వములన్ భజియించి రాఁగ వా
క్తరుణియు వెంటరాఁ గదలి ♦ తద్వనసీమకు నేఁగి ఘోరభూ
మిరుహసమూహాకీర్ణముగ ♦ మించిన యొక్క ధరాస్థలంబునన్. 207

చ. శిరమును భూమి నిల్పి గత ♦ చేష్టుఁడునై మనముల్ సరస్వతీ
వరుపదపంకజాతముల ♦ పైఁ దమి నిల్పి తపంబు చేయుభీ
కర నియమంబుం దపస్వివరుఁ ♦ గశ్యపసూనుని నందుఁ గాంచి యి
ట్లొరులు తపంబు సేసిరొకో ♦ యెవ్వాని యన్యుల కిద్ది సాధ్యమే. 208

చ. మనసు విచంచలం బయి స♦మస్తపదార్థవిరక్తిఁ బొల్చెదుర్
గనుఁగొని జాలి యయ్యె నిఁకఁ ♦ గాలము పుచ్చుట పాడిగా దటం
చనునయ మొప్ప నెంచి యమ♦లాత్ముని చెంతకుఁ బోయి శారదా
ఘనకుచకుంకుమారుణిత ♦ కమ్రకరంబుల దువ్వి యిట్లనున్. 209

చ. కనుఁగొన వేడు కయ్యె నిఁక ♦ గాదిలిపుత్త్రిక ! యీతపంబు చా
లును మది మెచ్చు వచ్చె నొరు♦లున్ దప మిట్టులు సేయ నేర రం
చును దృఢ మయ్యె నెన్నఁడును ♦ జూచి యెఱుంగను నిశ్చయమ్ము నీ
మనమున నేమి కోరె దను♦మానము మాని వచింపుమీ యనన్. 210

చ. వలగొని యంజలిం దనదు ♦ ఫాలమునన్ ఘటియింపఁ జేసి భ
క్తిం లీనచిత్త మొప్పఁ గడుఁ ♦ దిన్ననిపల్కులు బ్రహ్మమానసం
బలిమిఁ గనంగఁ జేయ నని♦యెం బరమేష్ఠి, చరాచరవ్రజం
బులకును నీవె నాథుఁడవు ♦ మ్రొక్కెద కైకొనవయ్య ! ప్రీతితోన్. 211

చ. నినుఁ గొనియాడ నేరుతున ♦ నీరజసంభవ ! యెల్లవారలుం
దనయులుగారె నీకు నిఁక ♦ దానవనిర్జరభేద ముండు నే
కనికర మొప్ప నామదిని ♦ గల్గిన కోర్కులఁ జెప్ప మంటి వీ
తనయుఁడు చాల బాలిశుఁడు ♦ తత్త్వ మెఱుంగఁడు శక్తిహీనుఁ డా. 212

క. నినుఁ బోలుమహాత్ముల దర్శనమునసే వాంఛ లెల్ల ♦ సమకూరు సరస్
వనజోద్భవ ! సంభాషణ, మొనఁగూడెన్ సిద్ధి నొంద♦ జూకొ నా కోర్కుల్. 213

ఉ. కోరుము వాంఛితం బని ము♦కుంఠితమై తగు ప్రేమఁ బల్కఁగా
నూరక యుంట గర్వ మని♦యుం దలపోయఁగ నౌనొ కాన నో

వారిజజన్మ ! నిర్జరత ♦ వర్ధిలునట్లును సర్వభూత సం
హారము సేయుశక్తి దివిజావలి నోర్చెడుశక్తి నీయవే. 214

చ. బలము నవార్యశౌర్యమును ♦ వర్ధిలునట్లును దేవదానవా
వళి గరుడోరగాదులును ♦ భక్తి చెలంగఁగ నావశంబునన్
జెలఁగెడు నట్లు నావయిన ♦ చేష్టలఁ జిక్కి స్వశక్తిలేక స
న్నొలిచెడునట్లు వాగధిప ♦ కోరెద నివ్వర మీయవే కృపన్. 215

చ. సురగణపూజితా ! వినుము ♦ శుష్కపదార్థముచేత నాప్రి యె
ధరఁ దగునప్పదార్థమునఁ ♦ దథ్యముగా మృతి గల్గకుండఁగా
తిరియుఁ బవల్ వినాశనము ♦ దేహము పొందక యుండఁ గోరెదన్
గరుణ చెలంగ నీయవె యఘద్రుమతీవ్రకుఠార ! వాక్పతీ ! 216

చ. మృతి యనుమాట నాశ్రుతి కమిత్రము గావున నద్ది లేమి
బ్రతుకఁ దలంచినాఁడ సుతు ♦ వాంఛితముల్ ఫలియింపఁ జేయవే
బ్రతుకు స్థిరంబుగా దనెడి ♦ పల్కును వ్యర్థము సేయుచున్ సహో
శతధృతి యన్న నాతని వి♦శాలమనోరథ మెన్ని బ్రహ్మయు 217

చ. తనమది నెంచె నీతఁ డిఁక ♦ దారుణశౌర్యముఁ జూపి దేవ
మునిగణముల్ బరాభవముఁ ♦ బొందఁగఁ జేయునొ యం... గంబు గ
ల్గిన యటు వాంఛితార్థమున ♦ లీల ఘటింపఁగ జేయువాఁ... నం
చని కడు నిశ్చయించి విధి ♦ యాతని గాంచి వచించె నిట్టు... . 218

చ. దితిసుత ! యివ్వరంబులు ము♦దిం దలపోయఁగ నబ్బురంబు లై
గతియుగమందు నెవ్వరికిఁ ♦ గాని లభింపకయుండు వాని నీ
వతిశయకాంక్షఁ గోరితివె ♦ యైన నొసంగితి జ్ఞానభానుసం
గతి విడనాఁడ కీవరని♦కాయములన్ సుఖయింపు మింక యు... 219

క. అని వరము లొసఁగి యప్పుడె, వనజోద్భవుఁ డసురనికర ♦ పరివారముతోఁ
జనియెన్ నిజలోకంబున, కనుమానము లేక నీకఁడో ఖలుఁడు చనుచున్. 220

క. పరమేష్ఠి చనినయంతన, వరగర్వముఁ బొంది దనుజ♦వర్యుండు రక్షో
వరులం దోడుగఁ గైకొని, చరాచరము లెల్ల నేల ♦ నఱిముఱి వెనన్. 221

తే. ఒక్కవేళ జయింపంగ ♦ నుద్యమించు
నొక్కవేళ సుఖింపంగ ♦ నూహ చేయు
నొక్కచోఁ గాల్పనెంచును ♦ నుక్కడగ ము
లొక్కవేళను గ్రీడించు ♦ చుండు నతఁడు. 222

చ. అతఁడె రవిత్వ మొందుచు సహస్రున వెల్గు సుధాంశుత్వ మనో
జ్ఞతఁ గను రాత్రి; వాయువయి • సర్వజగంబులలోఁ జెలంగు సం
తతమును స్వీయశౌర్యము నిదం దలపోయును దాని యంతకుం
బతి యయి యొప్పు సాధువులఁ • బంత మెలర్పఁగ నొంచు శ్రేల్మిడిన్. 223

తే. కర్షకుం డన నతఁడె యా • ఖండలుఁ డన
నతఁడె గోపాలకుం డన • నతఁడె వర్ణ్యుఁ
డతఁడె మంత్రవ్యుఁ డని చెప్ప • నతఁడె నేత
గోప్తగోపయితయు దీక్షకుం డతండె. 224

చ. సురలును దానవావళులు • సొక్కి తదీయపరాక్రమంబు హృ
ద్గురుతరతాపకారి యయి • కుందఁగఁ జేయఁగ దానులై సమ
స్కరణము చేసి నా ... • సంతసమ్ముం గలుగంగఁ జేసి త
చ్చరణము లాశ్రయించి తమశౌర్యములెల్ల నడంగ నుండ్రాగిన్. 225

శా. పూజ్యుండై ... కెవ్వఁ డీజగమ్ములం • బోలున్ సమానం బటం
చిజ్యప్రాభవ మొప్ప నిష్కరుణుఁడై • యేలంగ మౌనీంద్ర! స్వా
రాజ్యంబున్ విడనాడి దేవతలు ... • భ్రాంతాత్ములై యుండ సా
మ్రాజ్యం బొప్పఁగ దానవుం డతఁడు వి • క్రాంతాఖిలస్థానుఁడై. 226

తే. వెలయు నాతనిశౌర్యంబు • విఫలభోగ
ములను గని యోర్వఁ జాలక • కలఁగి సురలు
చేయునది లేక యు... • చింతఁ బూని
యుండి రాతఁడు ... • నుర్విఁ దనరె. 227

క. ఏయేదిక్కులఁ ..., యాయసురుఁడు వాని కెల్ల • నమరులు భీతిన్
బాయక కైమో... ఫలం, జేయుదు రవ్వారి యార్తిఁ • జెప్పం దరమే. 228

చ. పొనరఁగ నాహి...శిపుం డిటు లోకము లెల్లఁ దూలఁగా
మునులును దేవతావరులు • పొక్కుచు నుండఁగఁ జేయ వారి యా
ర్తినిఁ దొలఁగింపఁగాఁ దలఁచి • శ్రీహరి దాల్చె నృసింహరూపమున్
దనుజునిఁ ద్రుంపఁజాలు ఘన • దర్పము గల్గినదాని శక్తిమై. 229

క. నరమూర్తి గ్రాల భీకర, హరిమూర్ధము వెలయుచుండ • నాతని శ్రుతివి
ద్వరులు నృసింహాం డనుచుం, బరినుతిఁ గావించి రమల • భావమ్ములతోన్. 230

చ. పరిదధినాథుఁ డవ్విధిని • జయ్యన వృద్ధిని గాంచు బర్వమం
దురుతరసత్త్వయోనియుతి • నుజ్జ్వలదేహముతోడ నల్ల కే

నరిముఖుఁ డుగ్రుఁ డై మెఱసి ♦ శాతనఖంబుల గ్రూరరాక్షసే
శ్వరు ననిఁ ద్రుంప నెంచె దివి♦జప్రకరంబులు మొఱ్ఱపెట్టఁగన్. 231

సీ. పుత్త్రుని బాధించి ♦ భూరిరోషంబున నుగ్రవైరిఁ జూపుచూ ♦ మూఢబుద్ధి
యనువేళ నరసింహుఁ ♦ డచ్చటఁ బొడసూపి శౌహాయుద్ధమున మ♦త్సరపురోక్తి
నాహిరణ్యకశిపు ♦ నాత్మోరుతలము పైఁ బడవైచి శితకర♦ధవముఖములఁ
జించె నాతనిఁ జంచ♦లించె లోకంబులు క్రూరకర్మంబున ♦ కోర్వలేమిఁ
తే. గరరుహము లార్ద్రముంబను శు♦ష్కములుగావు
గానఁ బరమేష్ఠి యొసఁగిన ♦ కడిఁదివరము
సార్థకం బయ్యె నీరీతి ♦ నసుర దేహ
మును వదలె లోకములు ప్రీతిఁ ♦ గనియె నంత. 232

క. విను మిఁక హిరణ్యకశివుని, తనయుని దేవ్రనదని స♦త్ప్రకరము నో
మునిశతమఖ యాశ్చర్యం, బునఁ దేలుచు ననుచుఁ జెప్పె ♦ భూరిగిరోక్తిన్. 233

క. దనుజుండు హిరణ్యాక్షుం, డనుజుఁడు హిరణ్యకశిపు ♦ డనుజం డతిశౌ
ర్యనిధి మహాబలుఁ డాతని, తనయోత్తము లైదుగురు ప్ర♦తాపననిధుల్. 234

తే. శంబరాహ్వయుఁ డవ్వల ♦ శకునినాము
కుఁడును, విక్రాంత నామధా♦రుఁడును, మఱియుఁ
గాలనాభ మహానాభు ♦ లోలి వీరు
లమరభయ దైక సాహసు ♦ లై చెలఁగిరి 235

క. వారలపుత్త్రులు పౌత్త్రులు, ధారుణి శతలక్షసంఖ్యఁ ♦ దనరుచు నుందుర్
వారలఁ దరమే యెన్నఁగ, నీరజజనికైన శేష♦నకైనఁ దగన్. 236

వ. హిరణ్యకశిపునకుఁ బ్రహ్లా, దానుహ్రాద, సంహ్రాద, హ్రాదు లనునలుగురు పుత్త్రు
లు జనించిరి. అందు హ్రాదునకు సుంద, నిసుంద, మూకు లనుమువ్వురు పుత్త్ర
కులు గలిగి బ్రహ్మఘ్నులును, మహావీరులును నయి రందు. 237

ఉ. అగ్రజుఁ డైన సుందుఁ డభి ♦ యాతి భయంకరమూర్తి శౌర్యమం
దుగ్రుని బోలి తాడకను ♦ నొయ్యనఁ బెండిలి యై కుమారున
త్యుగ్రమనస్కుఁ డై తనరు ♦ చుండెమువానిఁ ద్రిలోకభీషణుఁ
నిగ్రహదక్షునిఁ గనియె ♦ నింగి నభశ్చరు లెల్ల భీతిలన్. 238

శా. ఆతండే కద దండకాటవిఁ బుల♦స్త్యబ్రహ్మపౌత్త్రాజ్ఞచే
సీతాజాని భ్రమింపఁ జేయ మృగ మై ♦ స్వీకతమూనాథవి
ఖ్యాతోగ్రాయతబాణహ్నాస్నిజతనుం ♦ డై స్వర్గముం జేరె నే

భూతవ్రాతము లట్టగింపఁ గలుగుఁ ♦ బుణ్యైకరాత్ముఁ ధరన్. 239

క. మూకుఁడు కైరాతంబున, నా కన్నడిచేఁ గూలె ♦ నవ్వల దైత్యా
నీకములు గలిగె వారల, మీ కెఱిఁగించెద వినుండు ♦ మిగులు ముదమునన్. 240

వ. సంహ్రాదునకు నివాతకవచులు పుట్టి తపోబలవిరాజితు లయి ప్రబలి దేవతాద్వేషులై రందు శతముఖునకుఁ బరమశత్రువులు శతదుందుభి, దక్షుసుర, చండులను నలువురు దైత్యస్వాము లయిరి. వీ రెల్ల బాష్కలపుత్త్రులు. కాలనేమితనయుల నెఱిఁగించెద. బ్రహ్మజిత్తును, క్రతుజిత్తును, దేవాంతక నరాంతకులు ననునలుగురు మహావీరులై చెలంగిరి. శంభునకు రాజాజ, గోమనామకు లిరువురు గలిగి విఖ్యాతులైరి. విరోచనునకు బలి యొక్కఁడు గలిగి ప్రతాపనీరరాశి యై తనరె. అతనికి నూఱుగురుకొడుకులు గలిగిరి. వారెల్ల భూపాలకులై రందు నలుగురు ప్రధానులును, ప్రతాపనిధులును, బలవంతులు నైరి. సహస్రబాహు, బాణ, కుంభగర్త, దయ, భోజ, కుంభచిత్తులు మొద లగు వారియం దాద్యులు ప్రసిద్ధులు. బలిదానవునకు శకునియుఁ, బూతనయు నను నిరువురు కన్యకలు గలిగిరి. బలిపుత్త్రి, పౌత్త్రి, ప్రపౌత్త్రులసంఖ్య వర్ణింపఁ దరంబు గాక యుండు వా రెల్ల బాలేయు లనఁ బ్రసిద్ధు లయి విక్రాంతపౌరుషు లయి యొప్పు చుందురు. బాణునకు లోహిన్య యనుభార్యయందు నింద్రధన్వుం డనుపుత్త్రుండు గలిగె. మఱియు. 241

చ. దితియును బ్రాణనాయకు న♦తస్థిరయోగుని భక్తియుక్తి నం
తత ముపచారభేదములఁ ♦ దద్దయు రంజిలఁజేయఁ గశ్యపుం
డతివను గాంచి నీ దయిన ♦ యాదృతి మెచ్చె మనంబు గోరు మో
నతి ! వర మన్న నాదితియు ♦ స్వాంతమునం దమిఁ బొంగ నిట్లనున్. 242

చ. మునివర మీరు నావయిని ♦ మోదము పొల్పెనలారఁగా వరం
బు నడుగు మింతిరో యనఁగఁ ♦ బూర్ణమనోరథ నైతి నైన నా
తనయులు దేవతావితతి ♦ దమ్ము రణంబునఁ జంపఁ జచ్చిరో
ఘనకరుణాలవాల ! మదిఁ ♦ గల్గెను దాపము మాన్పరాని దై. 243

చ. శతముఖుఁ డేచి నాతనయ ♦ సంతతిఁ గ్రౌర్యముఁ బూని చంపె నా
సుతుఁ డతనిఁ జయింపఁ గల ♦ శూరుఁడు పుట్ట ననుగ్రహింపవే
యతినియతిఁ మహాతపము ♦ సుదెవ నాకు జనించుపుత్త్రుఁ డా
శతముఖుఁ జంపఁగా వలయు ♦ త్రైస్థలి కీర్తి యొనంగఁగాఁ దగున్. 244

చ. అన దితివాక్యముల్ వినిన ♦ యంతనె దుఃఖరసంబు పొంగ న

మ్ముని యటులే యగుఁ భువన ♦ మోహిని! నీవు శుచిత్వ మొంది పు
త్త్రుని శతమన్యు యుద్ధమునఁ ♦ ద్రుళ్ళఁగఁ జేసెడువానిఁ గాంచు మీ
ఘననియతిఁ శుచిత్వమునఁ ♦ గాలము పుచ్చుము వేయివర్షముల్. 245

తే. నావచించినరీతిని ♦ నీవు సేయఁ
గలుగు పుత్త్రుండు లోకవి♦ఖ్యాతికరుఁడు
రూపజితమన్మథుండు ని♦రుద్ధశత్రుఁ
డనినఁ గశ్యపు వచనంబు ♦ లాలకించి. 246

క. పతివాక్యంబులఁ దలఁచుచు, నతిశయనియతిఁ భయంక♦రాకారసమ
న్వితు సుతుఁ గన దారుణతప, మతిభక్తి నొనర్చె ధైర్య ♦ మలరుచు నుండన్.

క. పావన మై మునిజనసం, భావిత మై యాశ్రమప్ల♦వనము తనరఁగా
నాననితామణి మునిజన, సేవిత మిది యనుచు నందు ♦ జేసెఁ దపంబున్. 248

చ. హరిహయుఁ డాసతీమణికి ♦ నమ్మునికిఁ గృహాంతుండు నై నవా
క్షరణి స్వకీయకర్ణబిల ♦ గాథవిభేదన మాచరింప నా
తరుణి వసించుచక్కటికిఁ ♦ దా నవు డేగి నమస్కరించి హృ
త్సరసిరుహంబు వి స్తృతిని ♦ దద్దయు వెల్ల వచించె నీగతిన్. 249

చ. జనని! త్వదీయసేవ కయి ♦ చయ్యన వచ్చితి దాసు గాఁగ న
న్ననుమతిఁ గొమ్ము; పుష్పముల ♦ వారిఫలంబుల నింధనంబులఁ
గొని పడిఁ దెచ్చి యిచ్చెదను ♦ గోరిన యప్పుడ సేవ చేసెదఁ
మనవి యిదే యటన్న నవ♦మానము లేక వచించె నాతి తాన్. 250

ఉ. బాలుఁడ వీవు నన్నుఁ గొల♦వంగఁ దమిం జనుదెంచినాఁడవే
యేలొకొ ?. కోర్కె యెయ్యదియొ ♦ యేపని తోఁచిన నర్హరీతిగాఁ
జాలుదె సేయ నట్లయిన ♦ సంతసమే యొనరింపు మర్థి కా
మేలు గనంగఁ జాలుదువు ♦ మించినవేడుకఁ గొల్వుమీ యనన్. 251

చ. కలుషము లేనిచిత్తమునఁ ♦ గాంత వచించినవాక్యజాలముఁ
గలుషితచిత్తమందుఁ జొరఁ ♦ గా శతమన్యుఁడు పొంగి సేవచే
లలనను బ్రీతఁ జేయఁగ వి♦లాసమె నాకని యెంచి తన్మతిం
దలఁచుచుఁ గాలయోగ్యముఁగఁ ♦ దా నొనరించె సపర్యలం గడున్. 252

చ. ఫలములు కందమూలము ల♦పారముగాఁ గొనితెచ్చి యిచ్చుచుం
దలిరుల శయ్యలం బఱచి ♦ తల్లికి సంతసమెప్పఁ గూర్చుచుఁ
బలరిపు డంఘ్రిలం గడిగి ♦ భక్తిఁ దనుశ్రమవాయ నట్టిసే

వల నొగిఁ జేసి రాత్రులు పవల్ విడనాడక కొల్చె నాదితిన్. 253

క. ప్రతిసంవత్సరములు బహు,శతపోనియతిన్ మనోవిలాసముతోడన్
దితికిం గొన్నియె కొఱఁతఁగ, గతమయ్యె నెఱిఁగి నాసిఁ గాంత యతనితోన్.

మ. పదివర్షంబులు శిష్టమై తనరెడిన్ భవ్యవ్రతం బంత మో
దద మై యొప్పె, సహోదరుం గనెద నంతస్సీకు మే లయ్యెడున్
మది మెచ్చం దగుసేవ చేసితి విఁకన్ మత్పుత్త్రితోఁ గూడి సం
పదలం జెందుము ప్రీతి లోకతతులం బాలింపుమీ శూరతన్. 255

తే. భక్తి నామీఁద నిలిపిన వానిఁ దనయుఁ
గాఁగఁ దలపోయుమను నీవు కడుఁ బ్రియతన
యుఁడవు నా కని పల్కె యా యుజ్జ్వలాంగి
మిట్టమధ్యాహ్నమున నిద్ర మించి గాఁగ. 256

తే. జానుసీమను జేర్చి శీర్షంబుఁ గేశ, జాలమును బాదములపైని గ్రాలునట్లు
చేసి నిద్రించె నాలేమ చింతలేక, నాభ్యధోభాగ మశుచి యనంగఁ బరఁగు.

చ. హరిహయుఁ డంతటన్ దితిని నశ్శుచిం గని యిద్ది యోగా నను నం
తర మని యెంచి గర్భమును దారుణరీతి వధింపఁ బావ మా
నరయఁగఁ గుక్షిఁ జొచ్చి యట గర్భముఁ ద్రుంచుట మేలటంచు ని
ర్భరతరబుద్ధి నెన్నికొని వైరము గర్భముఁ జొచ్చి యుండుకోన్. 258

మ. కనియెన్ దివ్యతపఃఫలాయుతు . న . . . దేహాన్ లస
ద్ఘనకాయున్ మహితౌజసున్ శిశు . . . దీర్ఘాత్మునిన్
వనజాతోద్భవతుల్యు సద్గుణనిధిన్ వర్ణ్యప్రభావోన్నతున్
వినుతప్రాభవశౌర్యవాంఛితభవున్ సత్త్వోత్తుం గుమారుం గ్రుధన్. 259

చ. కని శతమన్యుఁ డాత్మభయకంపితుఁడై పవిధార నర్భకుం
దునిమెను నేడు గా నతఁడు. దుర్భగవజ్రవిదారణంబునం
దనువు తపింప నవ్వుడె నితాంతరవంబున నేడ్చె నింద్రుఁ డా
యనఘునిఁ గాంచి యేడువకు మర్భక యంచని హెచ్చరించెఁ దాన్. 260

తే. మఱియు నాయేడుభాగముల్ మరల నొక్కొ
కొకటియేడుగ నఱికె వజ్రోగ్రధార
నంత నా దితి మేల్కని యకట చంప
వలదు చంపఁగ వల దని పల్కె నార్తి. 261

క. దితి తన్ను హెచ్చరించిన, మతిమంతుఁడు గాన నుదరమధ్యమ్మున నుం

డి తగ నరుదెంచి భక్తిని, శతముఖుఁ డంజలి ఘటించి ♦ నరసోక్తి ననున్. 262

ఆ. అపరిశుద్ధురాల ♦ నయి పాదములపైనిఁ
గేశజాల మలరఁ ♦ గృత్య మిట్లు
చేయ రానిదానిఁ ♦ జెంది నిద్రించితి
నంబ! యిద్ది సమయ ♦ మనుచు నేను. 263

చ. కలహమునందు న న్నడఁచి ♦ కాలునిపీటికిఁ బంపఁ జాలి యు
జ్జ్వల మగు తేజ మొప్పఁ దగు ♦ బాలకు భిన్నతరాంగుఁ జేసితిన్
గలుష మె యిద్ది దానా నయినఁ ♦ గాయముఁ గామకొనంగఁ దల్లిరో
తెలిసియె యీయకృత్యమును ♦ దెంపునఁ జేసితి సైపఁగాఁ దగున్. 264

ఉ. పిల్లలు తప్పు చేసినను ♦ బెద్దలు శాంతము నూని యోర్తు రో
తల్లిరో ప్రాణరక్ష కయి ♦ త ప్పొనరించిన నన్ క్షమింపు మం
చుల్లము రంజిలం బలుకు ♦ చున్న శతక్రతుఁ గాంచి యార్తిమైఁ
బెల్లున నేడ్చె నాదితి వి ♦ వేకము లేమికి భిన్నచిత్తయై. 265

ఉ. కన్నుల నీటి నాఁపి మదిఁ ♦ గల్గినశోకము నిల్వరించి యా
యన్నుల మిన్న యింద్రుఁ గని ♦ యాతఁ డొనర్చినకార్య మెంచి తా
నెన్నివిధంబులన్ గనిన ♦ నింకను గార్యము లే దటంచు జ్ఞా
నోన్నతి నిశ్చయించి నయ ♦ మొప్ప వచించె సుశాంతచిత్తయై. 266

సీ. పుత్త్రి నాయపరాధ ♦ మున గర్భము నశింపఁ; జేసితి విది నీకుఁ ♦ జేయఁ జెల్లు
నవరాధ మించుక ♦ యైన నీయది లేదు శత్రువు నైనను ♦ జంప లేదు
పాపంబు; భయ మొందఁ ♦ బనిలేదు మద్గర్భపోషణమును జేయ ♦ బుద్ధి గల్గె
దివి నేడుస్థానముల్ ♦ దేదీప్యమానముల్ గలుగంగవలయు ♦ నికార్యమీవు
తే. నేయ మయ్యవి గన నన ♦ పాయములును
వాతరూపంబులై యుండ ♦ వలయు నందు
సంచరింతురు గాక నా ♦ చక్కనిసుతు
లిదియె నాకోర్కి యొనరింపు ♦ మిపుడె ప్రీతి. 267

వ. వారు మరుత్తు లనం బరఁగుదురు. సప్తసప్తకు లయి లోకోపకారంబునకై చెలంగఁ గలవారు. ప్రథమస్కంధంబు భూమియందును, ద్వితీయంబు భాస్కరునందును, తృతీయంబు సోమునందును, చతుర్థంబు జ్యోతిర్గణంబునందును, పంచమస్కంధంబు గ్రహంబులందును, షష్ఠంబు సప్తర్షిమండలంబునందును, సప్తమభాగంబు ధ్రువునియందును నిట్లు వాతస్కంధసప్తకంబు వెలయఁ గలదు.

ప్రతిసృష్టియందు నిట్లి నాతనయులు వాతస్కంధాధిపతు లై యుందురు. మఱియుఁ బృథివియందుఁ బ్రథమస్కంధంబు మేఘమండలంబువఱకు వ్యాపించి యావహనామంబునఁ జెలఁగు. అందు నాపుత్త్రు లేడుగురు ప్రథమగణంబుగఁ బ్రవర్తింపఁగలరు. ద్వితీయస్కంధంబు మేఘమండలంబు మొదలు సూర్యమండల పర్యంతంబును బ్రవహనామంబునఁ దనరు. అందు నాపుత్త్రిద్వితీయగణం బుండు. అవ్వలఁ జంద్రమండలంబు దనుకఁ దృతీయస్కంధం బుద్వహాఖ్యఁ జెన్నారు నందు మత్పుత్త్రతృతీయగణంబు చెలంగు. అవ్వల నక్షత్రమండలంబు దాఁక నాల్గవస్కంధంబు మెఱయు. సయ్యది సంవహనామకంబందు నాసుతుల నాల్గవగణంబు మెఱయు. నక్షత్రమండలంబుపై గ్రహమండలావధి వివహనామంబునఁ బంచమస్కంధంబు దనరారు నందు నాపుత్త్రుల యైదవగణంబు దనరుచుండు. గ్రహంబుల కవ్వల సప్తర్షిమండలంబువఱకుఁ నాఱవవాతస్కంధం బనువహనామధేయంబున నొప్పు నందు షష్ఠగణంబు నివసించు. సప్తర్షిమండలంబు మీఁద ధ్రువమండలంబుదనుక సప్తమవాతస్కంధంబు పరివహనామంబునఁ గ్రాలు నందు సప్తమగణంబు గ్రాలుచుండు. నాపుత్త్రు లందఱు మరుత్తు లనం బరఁగి తద్విధకర్మంబు లొనరించుచుందురు. ప్రథమగణంబున నేడుగురు శక్రజ్యోతి, సత్య, సత్యజ్యోతి, చిత్రజ్యోతి, జ్యోతిష్మ, త్సుతప, శ్చైత్యనామంబులఁ బరఁగుదురు. ద్వితీయగణంబున నేడుగురు ఋత్విజి, త్సత్యజి, త్సుషేణ, సేనజి, త్సుకమి, త్రామిత్త్రి, సురమిత్త్రు లనునామంబులఁ బ్రకాశింతురు. తృతీయగణంబున ధాతు, ధన, దోగ్ర, భీమ, వరు, ణాభియు, క్తాక్షికనామంబుల సప్తపుత్త్రులు పరఁగుదురు. చతుర్థగణంబున సీదృ, గన్యాదృ, క్సపురి, ద్రుమ, వృతుక, మిత్త్రి, సుమిత్త్రినామంబుల భాసిల్లుదురు. పంచమగణంబున సీదృ, క్పురు, షాన్యాదృ, క్సమచేతస, సంమిత, సమవృత్తి, ప్రతిహార్తృనామంబుల నేడుగు రలరుచుందురు. షష్ఠగణంబున యజ్ఞసంబంధులును, స్తుతిపాఠకులును, మానుష, విశులును, దైత్యదేవత లనుమొద లైనగణంబులుగ నలరుదురు. సప్తమగణంబున బహువిధగణభేదంబుల నుండు రిట్లు నలువదితొమ్మండ్రుగురు మరుత్తులు పరఁగుదు రని దితి చెప్పి యింద్రునకు మరల నిట్లనియె. 268

క. వాతస్కంధంబులలో, నాతనయులు తిరుగఁ గలరు ♦ వార్షంబుగ నీ
రీతిగ వీరిం బ్రోవుము, చేతోమోదంబు నీకు ♦ సిద్ధించు ననన్. 269

క. ప్రాంజలి యై పాకారియు, నంజనితానందుఁ డగుచు ♦ జనని ! యటులె యా

వంశిక యేల త్వదాజ్ఞను, రంజిలఁ జేయుమఁ గుమార◆రత్నంబుల నే. 270

క. జననమృతు లై యుష్మ, త్తనయులు దేవతలతోడఁ ◆ దనరారుచు య
జ్ఞనిచయమున భాగంబులఁ, గొనుచుందురు గౌరవమును ◆. గొమరారంగన్.

చ. దితితనయుల్ సురాహ్వయము ◆ దేకువఁ దాల్తురు చింత మాను మం
చరితయభక్తిఁ జెప్పి దితి◆హర్షము నొందఁగఁ జేసి స్వర్గసం
గతిఁ గన నేఁగె నిక్కథ స◆ఖండతరం బగుభక్తిఁ బూని స
న్మతిఁ బఠియింపఁ జెప్ప విన◆మానితదిగ్విజయంబు గల్గెడిన్. 272

దనువంశ ప్రకారము.

క. అని మఱియు సూతుఁ డమ్మును, లను గని మమతన్ వచించె ◆ లలితభణితితో
దనువంశంబున నసురులు, జనియించిరి బాహుశౌర్య◆సారులు ఘనులున్. 273

తే. విప్రచిత్తిప్రధాను లై ◆ విపులసాహ
సంబు దనరార దృఢతప◆స్సారలబ్ధ
వరవిభవు లయి, గురుబాహు ◆ బలయుతు లయి
సత్యసంధులు నయి సత్త◆సంఖ్యఁ బొలిచి, 274

క. మాయాబలసారులు దృఢ, కాయులు క్రూరాత్మకులును ◆ గాఢజ్ఞానుల్
వాయుజవోపేతులు వ్యవ,సాయపరుల్ వీరులు నయి ◆ తమిఁ దనరి రొగిన్.

వ. ద్విమూర్ధుండును, శంబర, శంకురథ, శంకుకర్ణ, విపాద, గవిష్ఠ, దుందు, భారోముఖ, మఖవంతులును, కపిల, వామన, మయ, మారీ, చాసిప, మహామ, యోశిరసులును, భృశి, విక్షోభ, సుకేతు, కేతువీర్య, శతాహ్వ, యేంద్రజి, ద్వివిద, భద్ర, దేవజి, దేకచక్ర, మహాబాహు, తారక, మహాబల, వైశ్వానర, పులోమ, ప్రాపణ, మహాశిర, స్వర్భాను, వృషపర్వ, పురుంద, మహాసుర, ధృతరాష్ట్రసూర్యులును, జం, క్రేంద్ర, తావన, సూక్ష్మ, నిచంద్ర, చూర్ణనాభ, మహాగి, ర్యసిలోమ, సుకేశ, శఠ, మూలకోదర, జంభ, గగనమూర్ధ, కుంభమనో, మహోదక, ప్రమదులు, నర్ము, కువ, ఘోశ్వగ్రీవ, వీర్యవ, శైవమృగ, విరూపాక్ష, సువథ, హాలాహలులు, నతు, హిరణ్మయ, శతగ్రీవ, శంబర, శరభ, శ్వలభు లను నామంబులఁ బరఁగుదురు. సూర్యాచంద్రమసులిరువురు నసురులలోఁ బ్రభావవంతులు. వీ రెల్ల దనువంశప్రభవులు, వారిపుత్రపౌత్రులసంఖ్య యపరిగణ్యం బై యుండు. అసురదానవదైతేయ లోక

తెఱంగున నుందురు. పైఁ జెప్పఁబడినవా రెల్ల దనువంశపారంపర్యసంభవు లై విలసిల్లుదురు. మఱియు నేకా, శ్వాశ్వవ్ర, భారిష్ట, ప్రలంబ, నరకులు, నింద్రబాధన, కేశి, పురుష, శేషవంతులు; నురు, గరిష్ట, గవాక్ష, తాలకేతు వు లనువీరు దనువంశసంజాతు లగుమనుష్యులు. వీరు వధ్యులు. మఱియు.

ఆ. విప్రచిత్తివలన ♦ వెలసిరి సింహిక
యనెడు సతివయందు ♦ దనుజదైత్య
యోగమున జనించి ♦ యురుభీమసాహసు
లైనసైంహికేయు ♦ లవనియందు. 277

వ. శల, శలభ, నవ్య, సివ్యలు, నిల్వల, నముచి, వాతాపి, సుపుంజిక, హరకల్ప, కాలనాభ, భౌమ, కనక, రాహువు లనువారు సైంహికేయు లనం బరఁగుదురు. చంద్రసూర్యప్రమర్దనుం డగురాహువు వారియం దెల్లఁ బ్రధానుం డై యుండు. వీ రెల్లదేవతలకుం గూడ నజేయు లై, క్రూరు లై, బ్రహ్మద్రోహు లై యుందురు. వీరిగణంబులు పశసహస్రసంఖ్యాకంబులు గలవు. వీ రెల్ల బలశాలియు జామదగ్న్యుండును నగుభార్గవునిచే నిహతు లైరి. స్వర్భానునకుఁ బ్రభాఖ్యకన్యయుఁ, బులోమునకు శుచియు, వదన్యునకు నుపదానవియు, వృషపర్వునకు శర్మిష్టయు నను తనూజాతలు గలిగిరి. వైశ్వానరునకుఁ బులోమాకాలిక లనునిరువురు సుందరు లుదయించిరి. మఱియు. 278

తే. ప్రభకు నహుషుండు శుచి యను♦భామకును జ
యంతు డనుసూను లుదయించి ♦ రంతఁ బురుని
గనియె శర్మిష్ట, దుష్యంతుఁ ♦ డనెడుతనయుఁ
గాంచె నుపదానవియు గుణ♦గరిమ పేర్మి. 279

వ. వైశ్వానరుతనయ లగుపులోమాకాలక లనునిరువురు బహుసంతానముల భాసిల్లుదురు. వారిరువురు మారీచునకు భార్యలు. వారిసంతానములలో ముఖ్యలఱువదివేలు. అందు హిరణ్యపురవాసులు పౌలోమ, కాలకేయాదు, లమరుల కజేయు లై నను నవ్యసాచిచే నిహతు లైరి. 280

తే. రంభ మయునకు సత్కళ♦త్రంబు ప్రీతిఁ
గాంచె సుతులను నాల్వుర ♦ గడఁది బలుల
శౌర్యసారుల సద్గుణ ♦ సంఘయుతుల
వారిపేరుల నెఱిఁగింతు ♦ వరుసవినుము. 281

వ. వారు మాయావియు, దుందుభి, వృష్టి, మహిష, కాలి, కాజకర్ణు లనునామంబుల నొప్పుదురు. మందోదరి యనుకన్యక వారి యనుజాత యై సకలసద్గుణనికురుంబంబులఁ జెన్నారు. ఇద్ది దైత్యదానవసృష్టిప్రకారంబు. అనాయుష యనుదానికి నరరువు, బల, వృత్ర, విజ్వర, వృషు లనునైదుగురు తనయులు గలిగి రందు నరరు వనువానికిఁ గ్రూరాత్ముం డగుధుంధు వనునసురుండు గలిగె. ఆతం డుత్తంకవచనంబున బలంబునఁ గువలాశ్వునిచే హతుం డయ్యె. బలపుత్త్రులు నికుంభచక్రవర్మనామకులు వెలసి రందు నాద్యుండు ప్రాగ్జన్మంబునఁ గర్ణుం డై యుండె. విజ్వరునకుఁ గాలక, ఖరు లనునిరువురు తనయులు గలిగిరి. వృషునకుఁ గ్రూరతరకర్ము లగునలుగురు బుత్త్రులు పుట్టి, శ్రద్ధాద, యజ్ఞహంతృ, బ్రహ్మహా, పశుహంత లనునామంబులం దాల్చి యాయుర్విహీను లైరి. ఇంక వృత్రసంతానం బెఱింగించెద. ఇంద్రవిజయాభిలాషి యగువృత్రునకు బకాహ్వయులు బలవంతు లగురాక్షసు లుదయించి శతసహస్రసంఖ్యాకు లై మహేంద్రానుచరు లనం బరఁగి బ్రహ్మవిదులును శాంతస్వభావులు, ధార్మికులు సూక్ష్మమూర్తులును నై ప్రజలలోఁ గలిసి యుండియుఁ బిత్రుసిద్ధక్రూరనూత్రాచ్ఛాదకు లై యుండిరి. క్రోధ యనునారీమణివలన సిద్ధ, పూర్ణ, వహ్ని, పూర్ణాంశ, బ్రహ్మచారులును, శతగుణ, సుపర్ణ, విశ్వావసు, భానుసుచంద్రు లనుపుత్త్రులు దేవగంధర్వు లనం బరఁగువా రుదయించి రని మునుల కెఱింగించి సూతుండు మఱియు నిట్లనియె. 282

— గంధర్వాదులచరిత్రము. —

తే. వినుఁడు గంధర్వ లచ్చరల్ ♦ వెలయు చుందు
వారు మౌనేయు లనఁగ న♦వ్వారినామ
ధేయములు పావనంబులు ♦ తృప్తిదీఱఁ
దెలుపువాఁడను మునులార! ♦ తేటపడఁగ. 283

వ. భీమసే, నోగ్రసేన, సుపర్ణ, వరుణ, ధృతరాష్ట్రి, గోమాంశకులును, బత్రవ, దర్కపర్ణ, ప్రయుత, భీమ, చిత్రరథ, సర్వజిత్తులును, శాలిశిరః, పర్జన్య, కలి, నారదు లనుదేవగంధర్వులు మౌనేయులు. వీరియనుజాతలై యిరువదినలుగు రచ్చరలు వెలయుదురు. అరుణయు, వనపాయయు, విమనుష్యయు, వరాంబరయు, మిశ్రకే, శాసిపాణి, న్యలంబుషా, మరీచి, శుచికా, విద్యుత్పర్ణా, తిలోత్త, మాద్రికా, లక్ష్మణా, క్షేమా, దివ్యా, రంభా, మనోభవలు, వసి

తా, సుబాహూ, సుప్రియా, సుభుజా, పుండరీకలు, నజగంధా, సురసలు నను నామంబులఁ బరఁగుదురు. సుబాహు, హాహా, హూహూ, తుంబురు లనునలుగురు గంధర్వగణవర్యు లై యుందురు. హంసా, సరస్వతీ, సూతా, కమలా, భయా, సుముఖీ, హంసపాద లనునప్సరసలు లౌకిక లన నొప్పుదురు. హంస, జ్యోతిష్ట, మాచార, దారుణ, వరూధ, వరేణ్య, వసురుచి, సురుచి, విశ్వావసువు లనువారు గంధర్వవరేణ్యులు. మఱియు రిష్ట యనుసుదతి అరూపా, సురూప లనుభాసిని యనుముగ్గురు కన్యకలం గనియె. తుంబురునకు మనువంతీ, సుకేశి లనునిద్దఱు పుత్త్రికలు జనించిరి. వీరయిదుగురు పంచచూడ లనం బరఁగుదురు. మేనకా, సహజన్యా, పారిపర్ణినీ, పుంజికస్థలా, కృతస్థలా, ఘృతాచీ, విశ్వాచీ, పూర్వచిత్తికా, ప్రమ్లో, చానుమ్లోచ లను పదుగురు కన్యకలు, ననవద్యాంగియుఁ గులోచితయు నగునూర్వశియు ననునీపదునొకండుగురును నారాయణునివలన నవతరించిరి. 284

క. మేనుం డనఁబడువానికి, మేనక యనుపేర నొప్పి ♦ మించినగళని
స్స్వనంబును రూపంబును, గానంబడ నవతరించెఁ ♦ గాంతామణియున్. 285

తే. వీర లెల్లను జాల సం♦దవృత్తిగలిగి
బ్రహ్మవాదిను లయిరూప♦వతులు నగుచు
వెలయుచుందురు వారలఁ ♦ గలియఁజాలు
నింకఁ గొందఱ వచియింతు ♦ నిపుడె మీకు. 286

వ. ఆవృత్య, శోభవతీ, వేగవతులును, ఊర్జాగణంబును, యువతీగణంబును, స్రుక్కురవ, వర్షా, యామృత, మృద, మృగవ, రుచ, భీరూ, శోభయంతు లను నామంబులఁ బదునాల్గుగణంబులు వెలయుచుండు. 287

సీ. ఆవృత్య గణమెల్ల ♦ నబ్జజువలన శోభవతి నాఁ జనుగణ♦వరమునందు
భాసిల్లు నట్టియా♦భామ లెల్ల మరుత్తువలన నరిష్టయర్ ♦ లలనవలన
వేగవతీనతీ♦బృంద మూర్జాహ్వయ వామ లెల్లను వహ్ని♦వలన మఱియు
యువతీగణం బెల్ల ♦ నొగి రవికాంతుల వలన ; సోమునిరశ్మి♦వలనఁ గురవ

తే. గణము గలిగెను, స్రుక్కను ♦ గణము యజ్ఞ
భవము; కుశవతి యందు నా♦వర్షాయగణ
మవల నమృతాఖ్యగణమును ♦ బయసువలన
ముద యనుగణంబు వాయునం♦భూతమయ్యె. 288

క. ధరణిజ మామృగవగణం, బరయఁగ రుచగణము విద్యు♦దావిర్భవ మై

పరఁగెఁ భీరువు లందఱు, గురుమృత్యువువలనఁ బుట్టి ♦ కొఱురారి రిలన్. 289

ఆ. శోభయంతు లెల్ల ♦ సొరిదిగా మునికన్య, లైరి యిట్లు గణము ♦ లన్నియలరె
మఱియు నిట్టివెన్నొ ♦ మహినొప్పె గణములు, గణనసేయ నాకుఁ ♦ గాదు నిజము.

చ. మునులయు స్వర్గ మేలుసుర ♦ ముఖ్యులయుం జనుల్ కళత్రముల్
వినయవివేకధుర్య లయి ♦ వింతచరిత్రము లొప్పచుండఁ బా
వనగుణశోభితాంగముల ♦ భాసిలు నచ్చర లంచు నెన్నఁ జో
మునివరులార! వారలును ♦ భూతమహానియతల్ మనోజ్ఞలున్. 291

క. ఆనారులు దేవర్షుల, తో నిచ్చలు గూడియుండి ♦ తోరపుఁగ్రీడం
జానువడం గాంచిరి తమి, నూనులసాధారణు లన ♦ శోభిలువారిం. 292

క. నారదపర్వతు లనియెడు, వారలు జనియించి రతుల ♦ భాసురదీప్తుల్
సారతపశ్శాలురు సువి, చారు లరుంధతియు వారి ♦ సహజాత యగుం. 293

పక్షిజాగాదులజననము.

ఆ. దివిజమునులవలన ♦ భవ మొంది రటుగాన, దేవమౌను లనఁగఁ ♦ దేజరిల్లు
చుండువారు దివ్య ♦ ముజ్జ్వలమును నగు, తేజ మొనఁగుచుండ ♦ దివి భువిఁ గడు.

చ. వినతకుఁ బుత్త్రి లిద్ద ఱతి ♦ విక్రమసంపద గల్గి చారుకీ
ర్తిని దగువారు పుట్టి రుర ♦ రీకృతచక్రిసువర్ణుఁ డందులో
ననుజుఁడు, జ్యేష్ఠుఁ డయ్యె నరు ♦ ణాఖ్యుఁడు వీరు జగత్ప్రసిద్ధులై
తనరిరి వారిఁ బోలుగుణ ♦ ధన్యులఁ గాన మిలాతలంబునం. 295

తే. అలరు గ్రాయత్త్రి లోనుగాఁ ♦ గలుగు ఛంద
నులు మహామహిమను గూడి ♦ క్షోణిఁ జెప్పఁ
బడును సౌవర్ణము లటంచుఁ ♦ బక్షు లెల్ల
నల్లె కీర్తింపఁబడును శా ♦ స్త్రాళియందు. 296

ఉ. కద్రువ భూధరంబులను ♦ గాలమహాంగము లొప్పవాని ని
ర్నిద్రపరాక్రమక్రముల ♦ నిశ్చయమూనసవృత్తిగల్గి సో
పద్రవకాలకూటయుతి ♦ భాసిలుచుండెడి వేయినాగులం
భద్రమనీషతోఁ గనియె ♦ వారలు సంబరచారులై రొగిన్. 297

క. వారలనామము లెన్నఁగ, వారిజగర్భునకు నైన ♦ వశమె యైనం
జారుగుణాలంకారుల, ధీరులఁ గొందఱ వచింతుఁ ♦ దెలిసినదాఁకన్. 298

సీ. వరసర్పముల్ శేష ♦ వాసుకి, తక్ష, కా, కర్ణ, పింజర, హస్తి ♦ కర్ణ, కంబ
లాశ్వతరాఖ్య మహా ♦ పద్మకంబు లై రావతుండును ధృత ♦ రాష్ట్రపుష్ప

దంష్ట్రికర్కోటకుల్ ♦ తగు ధనంజయ మహాకర్ణ మహానీల♦కాళియాఖ్యు
లక్రూరదుర్ముఖు ♦ లలి పిండక బ్రహ్మ కరవీర దధిముఖుల్ ♦ కపిల సహాలు
తే. లట్లె ప్రవ్రద గరరోము ♦ లనఁగ ధరణి
యందుఁ దగు కాద్రవేయులు ♦ హరిదేహు
లౌచు భయదాకృతులఁ బొల్చి ♦ యలరువార
లవల ఖశ యనుదాని పు♦త్త్రికి వినుఁడు. 299

సీ. కాంచె నిద్దఱఁ బ్రీతి ♦ ఖశ యనుచాన పశ్చిమసంధ్యయందును ♦ జ్యేష్ఠసుతుని
బ్రాక్సంధ్యయందు స♦వరజునిఁ గాంచెను నందు జ్యేష్ఠుఁడు చతు♦రంఘ్రిబాహు
వేకలోహితకర్ణుఁ ♦ డించుక కదలెడు ప్రకృతియు ద్విగతియు ♦ భాసిలంగ
సర్వాంగకేశుండు ♦ స్వచ్ఛశీర్షుండును హ్రస్వాస్యదీర్ఘ జి♦హ్వాంచితుండు
తే. బహుళదంష్ట్రుఁడు పృథుహను ♦ భాసితుండు
రక్తపింగాక్షపాదుండు ♦ రౌద్ర తేజుఁ
డసితకంఠుండు దీర్ఘనా♦సాభిరాముఁ
డగుచుఁ దనరారె చూడ న♦త్యద్భుతముగ. 300

చ. కనియె నుమస్సునంశమున ♦ గాదిలిపుత్త్రిఁ గనిష్ఠుఁ గృష్ణలో
చనుఁ ద్రిశిరఃకరాంఘ్రికల♦శాలి మహోర్ధ్వకచుఁ శిలాళిసం
హనను దృఢాంగభాసితు మ♦హారవు దీర్ఘముఖుఁ మహోష్ఠునిఁ
ఘనతరదంష్ట్రి భీతికర♦కర్ణునిఁ బింగళనేత్రభీషణుఁ. 301
తే. లంబమేఢ్రిండపిండకు ♦ లక్షణాంగుఁ
దనయు నిట్లు మహోగ్రులఁ ♦ దన్వి వడసెఁ
గనిన యప్పుడె వార లు♦గ్రముగఁ బెరిగి
చూడఁ జాలనియట్లుగ ♦ శోభిలి కడు. 302

సర్పములు రాక్షసత్వము పొందుట.

ఉ. పుట్టిన యప్పుడే పెరిగి ♦ భూరిరవంబున నార్చి తల్లినిం
బట్టి క్షుధాతిరేకమునఁ ♦ బ్రల్లదముల్ పచరించి రంత న
ప్పట్టున జ్యేష్ఠపుత్త్రికుఁ ద♦భవ్యతరోక్తులఁ దల్లిఁ జేరి యిం
కెట్టులు నేను నాఁకలి స♦హింపఁగఁ జాలుదునో వచింపుమీ. 303
తే. నిన్ను మ్రింగెద నోతల్లి ♦ నిలువఁజాల
నింక నీయాఁకలి శరీర ♦ మొట్టులైనఁ

గావఁ దగుఁగాదె యన విని ♦ కడురయమునఁ
దల్లిఁ గావఁ గనిష్ఠుండు ♦ తగ వచించె. 304

ఉ. తల్లిని గాచు టొప్పగు; క్షు♦ధన్ గ్రసియించుట చాలఁ దప్పు పెం
పెల్ల నడంగు భూస్థలిని ♦ నెక్కుడు దోషము పొందు దాన నే
యెల్లజనుల్ దురాత్ముఁ డని ♦ హీనుని గాఁ దలపోయుచుందు రం
చల్లనఁ దల్లిఁ బట్టి భయ♦మారఁగఁ బల్కుచు నుండునంతలోన్. 305

క. అనుజద్వయ మిటు ఘోర, స్వనమున నార్వంగ వారి ♦ జనకుం డటఁ దోఁ
చెను బితరుని గని విభ్రమ, మున వారలు తత్తల్లి ♦ పొగ రడఁగంగన్. 306

క. ఏమి శపించునొకో యితఁ, డేమొయి మన మార్వఁ దోఁచె ♦ నిచ్చట ననుచుం
బాయనిభయమున వగచుచు, మాయం గొని లీనమైరి ♦ మానినిలోనన్. 307

చ. సతిఁ గని యామునీశుఁ డను♦జానరో! యే మిటు లాడఁ గారణం
బతిభయదార్భటిం బలుకు ♦ నట్టిప్రయత్న మి దేమి యంచు నీ
సుతు లివు డాడువాక్యముల ♦ చొప్పును దెల్పు మటన్న నింతి య
ప్పతికిని జెప్పఁ బూన మదిఁ ♦ బల్విడి రోమరసంబు పొంగఁగన్. 308

తే. తప్పు వారిది గాదు పు♦త్త్రికులు మాతృ
సమత వర్తిల్లుచుందురు ♦ సత్య మిద్ది
యెట్టిశీలము తల్లి దా ♦ నట్టిశీల
సంయుతుఁడె పుత్త్రుఁ డుదయించు ♦ క్ష్మాతలమున. 309

తే. ధరణి యేవర్ణమునఁ బొల్చు ♦ దానఁ బుట్టు
జలము తద్వర్ణ మై ప్రకా♦శంబు నొందు
కరణి మాతృసమానులే ♦ కద తనయులు
దుష్టపుత్త్రులు గలుగుట ♦ దుష్ఫలంబె. 310

చ. జనని సుశీల యైన గుణ♦శాలురు పుత్త్రులు గల్గువార లో
వనితరొ యంచుఁ బల్కు కడు♦బాలిశు లా సుతులం దలంచి సం
బినక్రుధ వారలం గనుచుఁ ♦ బేరులు పెట్టఁగ నెంచి తల్లి నే
మని రని లోఁ దలంప వచి♦యించెను భార్య సుతోక్తు లన్నియున్. 311

సీ. తల్లిని భక్షించు ♦ తలఁపునఁ బల్కిన కారణంబున నీకు♦మారకుండు
యక్షుఁ డనంబడు; ♦ నవలికుమారుండు రక్షింపఁ దగు నని ♦ రవము సేసెఁ
గాన రక్షోనామ ♦ కలితుఁ డయ్యెడు మని పల్కిన వారు శా♦పంబుఁ గాంచి
క్షుధితాంతరంగు లై ♦ కుండుటఁ దలపోసి చాల విమర్శించి ♦ స్వాంతమందు

తే. వారి కాహార మేర్పఱు♦పంగ నెంచి
బాలురార! మీహస్త సం♦స్పర్శమునని
రక్తధారలు పొడము స♦ర్వస్థలముల
రక్తమాంసవసాహా♦రతిని గనుఁడి. 312

చ. క్షితిఁ దనరారుఁడీ మఱియు ♦ సిద్ధబలంబును వీర్య మొప్ప దే
వతలను భూసురావళిని ♦ బట్టి గ్రసించుచు భుక్తికేళులన్
జతనము మీఱ రాత్రియె ♦ సల్పుచు రాత్రి బలోన్నతాంగసం
యుతిఁ గని యుండుఁడీ మఱియు ♦ నొప్పదు శౌర్య మహంబునం దగన్. 313

చ. జననిని గావుఁడీ యశము; ♦ శాశ్వత మై తగు దానధర్మమే
యనయము వృద్ధి నొందు నని ♦ యమ్మునివర్యుఁడు కశ్యపుండు ము
న్నన చెలువారఁగాఁ బలికి ♦ నైజమహోన్నతయోగసిద్ధి నొ
య్యన నట దృష్ట్యగోచరత ♦ నందిన నప్పృథుకుల్ మహోద్ధతిన్. 314

క. క్రూరులు స్వాభావికముగ, దారుణమూర్తులును నాటఁ ♦ దంష్ట్రవపు నా
ధారముగాఁ గైకొనక య, థారుచిగా మెలఁగి రతుల ♦ దర్పితు లగుటన్. 315

తే. జంతుహింస కృతఘ్నత ♦ యెంతొ పూన్కి
యివియె భూషణములు గాఁగ ♦ నెంచి భూరి
బలపరాక్రమదేహవి♦భాసురు లయి
మాయఁ దాల్చి భయదక♦ర్మములఁ బొల్చి. 316

చ. నలచినయట్టిరూపము ల♦నార్య ముదంబునఁ బొంది రోగహీ
నులు బహుదారుణాంగులును ♦ నూతనచర్యలు లోకబాధకుల్
విలయకరుల్ భయంకరకు♦వృత్తులు నై పితృదేవమానిము
ఖ్యులును బిశాచమానుషము♦ఖోత్కరముల్ దిగ మ్రింగుచున్ దగన్. 317

క. ఇచ్ఛమెయిం దిరుగుచు క్షితి, నచ్చరితము, మాయునట్లు ♦ చరియించుచు నం
పచ్చటులగర్వమునను వి, యచ్చరు లడరంగఁ జెలఁగి ♦ రక్కాలమునన్. 318

మ. ఒకనాఁ డొక్కట రాక్షసుండు మది న♦త్యుత్సాహ మేపారఁ గా
నకు నాహారముఁ గోరి యేఁగి కడుస్వా♦నం బందఁ జేయంగ న
వ్వికటస్వానము శ్రోత్రరంధ్రముల ను♦ద్వృత్తిం బడన్ వేగ యం
దకలంకప్రమదంబునం దిరుగువా ♦ రాలించి ధీసారతన్. 319

సీ. ఎవ్వఁ డీతఁడు మహో♦ద్వృత్తినార్చెడు నని బలపరాక్రమయుతుల్ ♦ పరమధైర్య

సారులు కపిసుతుల్ ♦ సహజులు పింగాక్షు లూర్ధ్వరోములు దారు♦ణోరునేత్రు
లయినకొండాజు లొ♦య్యనఁ గన్యకాయుగసహితు లై యడవిలో ♦ సంచరించు
చాకన్యకలకు నీ ♦ డైనవరుం డెందుఁ గనఁబడునో యని ♦ కడుమోదమునఁ

ఆ. తిరుగు చుండువారు ♦ దివ్యలక్షణయుక్తుఁ
గాఁగ నతని నెఱిఁగి ♦ కాంతి దీఱఁ
జూచుచుండి రపుడు ♦ శోభనాంగంబులఁ
గన్యకలును జెలఁగి ♦ కాంచి రతని. 320

క. లలనామణు లాయిరువురు, కులగుణరూపముల నేమి ♦ కొఱఁత వడక ని
ర్మలదృష్టిపాతమున నర్మిలిఁ జూచిరి భక్తిఁ గోరి ♦ మెలఁగెడునతనిన్. 321

ఉ. వారును భక్తి గోరి వని♦వైశమ గ్రమ్మరువారు గాన నా
వారవుఁ బీడ మాని తని♦వారఁ గనుంగొని రిట్టు లొండొరుల్
చేరువఁ జేరి యుద్ధతిని ♦ శీఘ్రము వాని జయింపఁ గోరి ర
వ్వారిని రాక్షసుండు నని♦పౌరుష మొప్ప జయింప నెంచెఁ దాన్. 322

క. అంతట నజకొండులు మది, నెంతయు నుత్సాహ మొప్ప ♦ నింతులఁ గని మీ
రెంతయుఁ బౌరుషమున మా, చెంతకుఁ గొనిరండు పొందు ♦ శీఘ్రమ యతనిన్.

చ. అని వనువంగ నవ్వనిత ♦ లవ్వడ తండ్రులయాజ్ఞఁ బోయి యా
తని బలశౌర్యసారయుతు ♦ ధైర్యము మీఱఁ గరంబుపట్టి తో
డ్కొని చని యప్పగింపఁగ న♦కుంఠితశక్తిఁ జెలంగు నాతనిం
గనుఁగొని నీదువృత్తము ద♦గం దెలుపం దగు నంచుఁ బల్కినన్. 324

మ. తనవృత్తంబు సమస్తముం దెలుప నం♦తన్ వానికర్మంబు వృ
త్తిని వంశంబును నాలకించి మదిఁ దృ♦ప్తిం బొంది కొండాజు లా
తని సత్పాత్రము గాఁ దలంచి యపు డు♦ద్వాహంబు సేయంగ నెం
చి నితాంతప్రమదంబునన్ దనయలన్ ♦ జెల్వంబు పొంగారఁగన్. 325

తే. అతని కొసఁగి పైశాచకం ♦ బనఁగఁ దగిన
విధిని బెండిలి సేయ న♦వ్వేలఁదు లతని
వరునిగా నెంచ కేడ్చిన ♦ బలిమి మీఱఁ
బట్టి తండ్రు లొసంగి ర♦వార్యశక్తి. 326

చ. పతిపయిఁ బ్రీతి లేనియల♦భామినులం దమయాత్మజాతలన్
జతురమనఃప్రచారలను ♦ జయ్యనఁ దృప్తిని బొందఁజేయుచోఁ

హిత మని లోఁ దలంచి ధన • మిచ్చెద మియ్యెద యంచుఁ బ్రీతి మై
నుతలకు బోధ చేసి తమ • నూన్నతవాగ్రతిఁ బల్కి రివ్విధిన్. 327

వ. ఈకన్య బ్రహ్మధనాహ్వయంబునం బరఁగు. సకలశుభలక్షణసమన్విత యగు. ఈబ్రహ్మధనం బన్యాపహార్యంబు గాక యుండు నని కొండాహ్వయుండును; నీకన్య జంతుధనాహ్వయంబునం బరఁగు. సర్వాంగ జంతిల యై జంతుభావధనాదాన యగు నని యజుండును బల్కి ధనంబు వారికి వినిపించి రంత సర్వాంగకేశపాశ యగునాజంతుధనాఖ్యసుందరి మహారవ యై యాతుధాన ప్రసూత యయ్యె. వారిద్దఱి సంతతి నెఱింగించెద. హేతి, ప్రహే, త్యుగ్ర, పౌరుషేయ, బుధ, విద్యుత్తులు, స్ఫూర్జ, వాతాయ, వ్యాఘ్ర, సర్పు లనుపదుగురు రాక్షసులు జంతుధనాపుత్త్రులు. మాల్యవంతుఁడు, సుమాలియు ననునిరువురు ప్రహేతిపుత్త్రులు. హేతిపుత్త్రుండు పులోముం డనుమహాత్ముండు. మహోగ్రుం డగులవణుం డాతనికిం దనయుం డయ్యె. మహాయోగబలోపేతుం డై మహాదేవు ననుగ్రహపాత్రుం డగు నుగ్రపుత్త్రుం డగు నుగ్రపుత్త్రుండు వజ్రహాహ్వయుండు విఖ్యాతిం గాంచె. పౌరుషేయునకుఁ, గ్రూర, వికృతి, రుధిరాద, మేదాశ, వపాశు లనునైదుగురు పుత్త్రులు మహాబలపరాక్రములును బురుషభక్షకులును గలిగిరి. బుధుఁ డనువానికి నిరువురు తనయులు విఘ్న, శ్మశాను లనువారు గలిగిరి. విద్యుత్తనయుండు రసనుం డనం దనరి రాక్షసుం డయ్యె. స్ఫూర్జునకు నికుంభుండు పుట్టె. నతండు బ్రహ్మరాక్షసుం డయ్యె. వాతపుత్త్రికుండు జనాంతకుం డై విరోధుం డన నొప్పె. వ్యాఘ్రతనయుండు నిరానందుం డన విఖ్యాతుం డై క్రతువిఘ్నకారకుం డయ్యె. సర్పుఁ డనువానికిఁ గ్రూరాత్ములైన సర్పంబులు రాక్షసాహ్వయంబున నొప్పునవి యనేకంబులు పుట్టె. 328

తే. యాతుధానుల సృష్టి యీరీతిఁ జెల్లు
నింక నాబ్రహ్మధానుల • నెఱుకపఱతు
వారు పైవారికంటె స•ర్వవిధములను
బాగడఁ దగియుండుదురు నామ•ములను గీర్తి. 329

వ. యజ్ఞాపేత, ధృతి, క్షేమ, బ్రహ్మాపేత, యజ్ఞహ, శ్వా, తోంబుగ, కేళి, సర్ప లనుతొమ్మండ్రుగురు బ్రహ్మధాన యనుకొండపుత్త్రికకుఁ దనయు లైరి. వారికిఁ దోఁబుట్టువులు రక్తకర్ణియు, మహాజిహ్వయు, క్షమా, చేష్టలును, నవహారిణియు ననునామంబులం బరఁగుదురు. వారి యన్వయంబుల బ్రహ్మరాక్షసులు ద్భవించిరి. ఇది రాక్షసునియన్వయక్రమం బింక యక్షుని వంశంబు తెఱం గెఱిం

గించెద యట్టుం డొక్కనాఁడు. 330

క. సరసగతిఁ గ్రతుస్థల యను, సురుచిరగుణమణిసమూహ ♦ శోభితదేహన్
బరిణయ మగుతలఁపున నుం, దరవనముల వెదకెఁ జాలఁ ♦ దత్పరమతి యై. 331

తే. సురభి చైత్రరథంబు వి♦శోక నంద, నములు వైభ్రాజమును సుమ♦నస్సమూహ
సేవ్యమానంబుగానొప్పు♦చిత్రవనము, మొదలుగాఁగలరమణీయ♦ములవనముల.

చ. కనియె నతండు కాంతమెయిఁ ♦ గామిని నందనమందు నప్సరో
వనితలఁ గూడి రూపజిత ♦ దానవపత్నియు నై చెలంగి ని
చ్చను దనరారుచున్న పుర♦శాసన వైరి సతీలలామ నాఁ
జనుమృదులాంగి సర్వగుణ♦శాలిని భీతమృగాక్షి నంతయున్. 333

చ. తనుఁ గని మెచ్చకున్న వని♦తామణి నెవ్విధిఁ బెండ్లియాడ నౌ
ననుచు నుపాయ మేమియును ♦ నప్పుడు తోఁపమికిం దలంకుచుం
దన తనుశీలభుక్తులు ల♦తామృదులాంగికి నింపు గామిఁ దా
మనమున నెన్ని యేగతిని ♦ మానిని దీని వరింప నౌనొకో. 334

ఆ. కొంతదనుక నిట్లు ♦ చింతించి యొకయుపా
యంబు మదికిఁ దోఁప ♦ నతఁడు మరలి
చని విచిత్రరూప♦శాలి యగు వసురుచి
యనెడు వాని రూప ♦ మాశ్రయించె. 335

క. అతఁడు గంధర్వాధిపుఁ, డై తనరుట నతఁడు గోర ♦ నౌఁ గాక యటం
చాతలిరుబోఁడిఁ బెండిలి, యై తమిఁ గ్రీడించెఁ జిత్త ♦ మలరుచు నుండన్. 336

చ. వసురుచి యే యితం డనుచు ♦ వైభవసద్గుణరూపసంపదన్
బిసరుహనేత్రుసామ్యుఁ డని ♦ పేర్మి చెలంగఁగ నమ్మి యింతి య
య్యసమశరప్రసంగముల ♦ నాతని సంతతతృప్తుఁ జేయుచుం
గిసలయపాణి సౌఖ్యములె ♦ కేవలమోక్షము గాఁగ నెంచుచున్. 337

చ. సరసిజనేత్ర యీవిధిని ♦ సాంద్రవిలాసము మీఱఁ బ్రేమమై
స్మరుశితబాణసంతతుల ♦ స్వాంతము చిందఱ వంద తైన నుం
దరు నెడఁబాయఁ జాలనిది ♦ తాకున సౌఖ్యమహాబ్ధిఁ దేల్చఁగా
నిరతిశయప్రమోదమున ♦ నిశ్చల మై తనచిత్త మొప్పఁగన్. 338

మ. అనుమానం బొకయింత లేక సుగుణా♦త్యంతప్రసిద్ధుం గుమా
రుని భార్యామణి సంతసింపఁ గని ని♦ర్ధూతాఘు నుచ్ఛ్రాయితం
గన నింపౌ పరిణాహభూతుల లస♦త్కాయుండు నై నాభి నాఁ

జనుధాత్రీశుఁడ నంచుఁ బల్కెఁ బితయుఁ ♦ నంతోష మందఁ దగన్. 339

తే. రజతనాభుఁడ వనఁగ ధ♦రాతలమున,నెగడు మీపుత్త్రి యని తండ్రి♦నెమ్మిఁబల్కె
నంత నాతఁడు రూపంబు ♦ నందుఁ దల్లి, వీర్యమునఁ దండ్రిఁబోలి ప్ర♦వృద్ధిఁగనియె.

క. తనయుఁడు గల్గినయంశ న, తనరూపము నొందె మరలఁ ♦ దన్వంగి కనుం
గొనుచుండ యక్షరాక్షసు, లనుదిన మిటు చేయుచుండు ♦ టది సాజమెనూ.

చ. వినుము మునీంద్ర ! శాంబరియు ♦ వింతగ నుండును గాని యద్దిని
ద్రను గనునప్పుడుఁ మృతిని ♦ గ్రౌర్యము నొందుశక్తిఁ మహాభయం
బును గనునప్డు హర్షమును ♦ బొందినయప్పుడుఁ గానరాదు త
క్కినసమయంబు లందు మది♦కిఁ భ్రమ పుట్టగఁ జేయుచుండెడిన్. 342

ఉ. అంతట గుహ్యకుండు చెలు♦వారుమనంబున మోహనాంగి యా
నింతిని గాంచి ప్రేయసి ! య♦హీనజవంబున నన్మదీయగే
హాంతరసీమ నెల్ల ముద♦మందఁగఁ జేయఁగ నేఁగుదెమ్ము నా
వంతము దీఱె నెమ్మదిసి ♦ బావనిముద్దులఁ దేలఁగాఁ దగుఁ. 343

చ. అని నిజరూపయుక్తుఁ డగు♦నాతని భీతిని గాంచి యప్పరో
వనితలు గ్రిందుమీఁదుగ జ♦వంబులఁ బాఱిరి వారి నాతఁడుం
గనుఁగొని కూడఁ బాఱి భయ♦కంపితచిత్తలఁ జేసి ప్రేయసిం
గొని నిజగేహముం జొరఁగఁ ♦ గోరెఁ దలోదరి యుమ్మలించుచున్. 344

క. పతి ననుసరించె నపుడా, ప్రతివదర్శినిని గాంచి ♦ పడఁతులు తల్లీ !
గతియేది యింకయక్షవి,తతిజననివి గమ్ము పొమ్ము ♦ ధైర్యము మీఱన్. 345

క. అని పలికి తోడి నెచ్చెలు, లనుతాపము మీఱఁ జనిన ♦ యంతటఁ బతితోఁ
దనయుని గొని చనెఁ బతిగృహ, మునకుఁ విధివంపు దాఁటఁ♦బోలునె మానీ!

తే. రోహిణంబును మఱియు న్య♦గ్రోధ మనెడి
తావు లవి రెండు గుహ్యక♦ధామము లగుఁ
గాన యక్షుండు ప్రియసుతుఁ ♦ గాంతఁ గూడి
యందు నివసించె మదిని నా♦నంద మొంది. 347

సీ. రజతనాభుఁడు యక్ష♦రాజయి గుహ్యకులకుఁ బితామహుఁడయి ♦ నకలవిదుఁడు
నై యనుహ్రాద నా♦మాంచితదైత్యుని తన యను మణివర ♦ యనెడుదాని
ననవద్యరూపరే♦ఖాదినంయుతఁ బెండ్లియాడి యత్తన్వంగి♦యందుఁ గనియె
మణిభద్రుఁ డనెడునా♦త్మభవుని హరిహయ సామ్యపరాక్రమ♦శాలి మఱియు

ఆ. భద్ర యనఁగఁ బరఁగు ♦ భార్యయందును మణి
వరుని గనియె వారి♦తరుణులు గుణ
ములను దేజరిల్లి ♦ పుణ్యజనియు దేవ
జనియు నాఁగఁ గీర్తిఁ ♦ గనిరి ధరణి. 348

వ. అందు మణిభద్రునివలనఁ బుణ్యజని సిద్ధార్థ, సూర్యతేజ, స్సుమనస్సులను, నందన, మండూక, రుచక, మణిమంతు లను, వసు, సర్వానుభూత, శంఖ, పింగాక్ష, భీరువు లను, నసోమ, దూరసోమ, పద్మ, చంద్రప్రభ, మేఘవర్ణ, సుభద్ర, ప్రద్యోత, మహాద్యుతి, ద్యుతిమంతు లను, గాంతిమంతుని, దర్శనీయ, సుదర్శను లనునిరువదినలుగురు కొడుకులం గనియె. 349

క. వా రెల్లఁ బుణ్యలక్షణు, లారూఢపరాక్రమాఢ్యు ♦ లయి పెంపునఁ జె
ల్వారిరి తత్సూనులు గం, భీరాకృతు లలర ధరణి ♦ వెలసిరి మహిమన్. 350

క. దేవజనియు మణివరుఁ డను, పావనమతి వత్ని భర్తృ♦భక్తిమహిమచే
భావజరూపులఁ దనయుల, వావిరిఁ గాంచెను మనోజ♦వైభవయుతులన్. 351

వ. పుణ్యభద్ర, హేమవంతులును, మణిమంత్ర, వివర్ధన, కును, చర, పిశంగ, స్థూలకర్ణ, మహాముద, శ్వేత, విమల, పుష్పదంత, జయావహ, పద్మవర్ణ, సుచంద్ర, పక్ష, బలక, కుముదాక్ష, సుకమల, వర్ధమాన, హిత, పద్మనాభ, సుగంధ, సువీర, విజయ, కృశ, పూర్ణమాన, హిరణ్యాక్ష, సారణ, మానసు లనుపుత్త్రిలం గనియె. వీ రెల్ల గుహ్యకు లనియు, యక్షు లనియుఁ బిలువం బడుదురు. వీరందఱు వేషరూపంబుల మనోహరులును, స్రక్చందనధారణులును, బ్రియదర్శనులును నై యుందురు. వీరిపుత్త్రపౌత్త్రిలు శతసహస్రసంఖ్యాకులై నెగడిరి. ఖశాయునివలనఁ గామరూపు లగురాక్షసులు పెక్కండ్రుద్భవిల్లిరి. వారియందుఁ బ్రధానుల వక్కాణించెద. లాలావి, క్రధన, భీమ, సుమాలి, మధు, విస్ఫూర్జన, బృహజ్జిహ్వ, మాతంగ, ధూమ్రిత, చం, ద్రార్క, భాస్కర, బ్రధ్న, కపిలోమ, ప్రసాదక, పీడావర, త్రినాథ, వక్రాక్ష, మధు, త్రిశిర, శ్వేతదంష్ట్రి, తుండకోశ, రాక్ష, సా శ్వాకంపన, దుర్ముఖ, నిశాచరు లను నామంబులు గల రాక్షసవరులు గణరూపులై సకలలోకంబులం దిరుగుచు దేవసమానవిక్రమంబుల మెఱయుచు నుందురు. వీరికి నాలంబయు, నుత్కచయు నుత్కృష్టయు నిఋతియుఁ, గపిలయు శివయుఁ, గేశినియు నను సోదరీమణు లేడ్వురు గలిగిరి. వారలవలన లోకవినాశహేతుభూతులును, యుద్ధదుర్మదులును, భయంకరాకారులును నగురాక్షసుల గణంబు లుదయించె. అం

దు నాలంబేయులు, నాత్కచేయు లనుగణంబులం గలరాక్షసులును, నాత్కా-
ష్ఠేయులును, శైవేయులును వీ రుత్తమరాక్షసు లనంబడుదురు. నేఋతుం
డను గణాగ్రణి త్ర్యంబకానుచరుండు. అతఁడు సృజించినవా రెల్ల శౌర్య
సంపన్నులును నై ఋతదేవరాక్షసు లనుపేరం బరఁగుదురు. వీరికెల్ల విరూపకుం
డనువాఁ డధీశుం డై యుండు. వాని సేనాళితంబు లెల్ల జగన్నాయకుం డగు
శంకరు ననువర్తించుచుండు. కుంభునిచే సృష్టి చేయంబడిన వారెల్ల మహా
బలపరాక్రమవంతు లయి కాపిలేయు లనం దగి దైత్యరాక్షసు లనంబడుదురు.
మఱియును. 352

క. అనఘుం డౌశపిలుఁడు కే, శినియందు సృజించె జనుల ♦ జృంభితబలులన్
మునినాథ! యక్షరాక్షసు, లనఁ బరఁగిరి, నీల వారి♦కయ్యె సహజయున్. 353

క. ఆలంబేయునిఁ బెండిలి, యై లలనామణియు నద్ది ♦ యాత్మజులను శూ
రాళి మద భంజనులఁ గనె, నైలు లనం దనరి లోక♦నాయకు లగుచున్. 354

క. చరియించి రెల్లతావుల, సరి లేనిపరాక్రమమున ♦ జగమున వారల్
పరఁగిరి సురలోకికు లనఁ, దరమే వారల గణింప ♦ ధాతకు నైనన్. 355

సీ. నీలకు వికచాఖ్య♦నెగడు పంకజనేత్ర కూఁతు రై జనియించెఁ ♦ గోమలాంగి
దాని విరూపకుం ♦ డూనినప్రీతిచే వరియించి పెక్కండ్ర ♦ నిరుపమాన
శౌర్యుల సాహస♦ధుర్యులఁ దనయులఁ గాంచె వారలను లె♦క్కించువాఁడ
గణము లై రొప్పారి ♦ రణదర్పితులు నయి రెల్లవారును ధైర్య♦ మొనఁగ నొనఁగ

తే. దీర్ఘకర్ణులు కుక్షివి♦స్తృతులు భయద
ఘోరదంష్ట్రిలు హారకుల్ ♦ రేరవాకు
లతులభీమకుల్ వాహకు ♦ లఖిలలోక
జనమహాత్రాసకులు నయి ♦ మనుదురుగడు. 356

క. వీ రెల్ల భూమిరాక్షసు, లై రోమవిదూషితాత్ము ♦ లై మందమతుల్
ఘోరపరాక్రములును నై, ధారణి నానాత్మతనువి♦తానము నెలఁగన్. 357

క. చరియించు చంద్రు ఖేచరు, లురుసత్త్వులు నసఁగఁ బేరు ♦ లొందుచుఁ దమి నం
బరతలమున నిచ్చమెయిం, దిరుగుచు నుందురు బలైక♦దీవ్యత్తనులన్. 358

తే. ధరణియంతయు వీరిచే♦తన నితాంత, మావరింపఁగఁ బడి యుండు ♦ నఖలదుష్ట
రాక్షసులు గొంద ఱుందు వి♦భ్రాజమాన,శౌర్యములుగల్గి తిరుగుచు♦రార్యవినుత.

చ. మునివర! యష్టసంఖ్యలను ♦ భూతభయంకరమూర్తులౌ సదా
వనిఁ జరియించు చుందు రసి♦వార్యమదోద్ధతు లుగ్రలోచనుల్

జనభయదుల్ శిశుప్రకర♦సంతతపీడకు లోచు వేనవే
లనియును జెప్ప శక్య మయి♦ యయ్యసురుల్ సరిపోల్పలేక యే. 360

క. వారలకుం బూతన యను, ఘోరనిశాచరి యొకర్తు ♦ క్షోణీసురవ
ర్యా! రహిఁ జనని భయంకర, ధారిణి వినుఁ డింక సుతుల♦చర్యల నెల్లన్. 361

చ. మనమునఁ గొంకొకింతయును ♦ మాని మనుష్యశిశుప్రతానమున్
గొని చన నెంచ బాలకుల♦కుఁ బహురోగము లుప్పతిల్లున
ట్లనువునఁ జేసి త్రాసకులు ♦ నాపకులుఁ మఱి స్కందు లందు నా
మనిచయముం జెలంగఁగ క్ష♦మఁ జరియింతురు భీకరాంగులై. 362

వ. ఇట్లు గణసహస్రంబులు భూతలంబునం దెల్లఁ గ్రమ్మరుచుండు. యక్ష, పుణ్యజన, పూర్ణభద్ర, నామంబులం బరఁగుదురు. యక్షరాక్షసాదుల కెల్ల నలకాధిపతి యగుకుబేరుండు నాయకుండై యుండు. మఱియును. 363

చ. మనుజులలోనఁ గల్గు ఘన♦మాంసవసాదుల దృష్టిఁ బీల్చువా
రనయము యక్షు, లింక విను ♦ మాసురు లంతరమందుఁ జొచ్చి యొ
య్యన నటు పీల్చువారు మఱి ♦ యార్తుల నొందఁగఁ జేయుచుం బిశా
చనికర మవ్విధంబునని ♦ చాలఁగఁ బీడన మొందఁజేసెడిన్. 364

చ. బలమున మీఱి సర్వగుణ♦భాసురులై మఱి కామరూపులై
కలహమునం బరాభవముఁ ♦ గాంచక శౌర్యపయోనిధానులై
వెలయుచు లోకసత్కృతిని ♦ వేడుకఁ బొందుచు సూక్ష్మరూపులై
లలి వెలయంగ దేవతలు ♦ లక్షణయుక్తులునై చరింత్రొగిన్. 365

తే. సురలపోలిక నసురులు♦సోయగమ్ము, మొదలుగాఁ గలసద్గుణ♦ముల నెనంగు
వారు పాదత్రయంబు దే♦వతలకంటెఁ, దక్కువగనుండ్రు గంధర్వ ♦ లోక్యరీతి.

తే. అచ్చరలు నల్లి పొల్తు రా♦యసురగుహ్య
కులును నై వారికంటెఁ ద♦క్కువ త్రిపాద
ములు గలుగ నుండు వీరికిఁ ♦ గలసిరికిని
బాదములు మూఁడును బిశాచ♦పతుల కలఁతి. 367

సీ. గంధర్వు లాదిగాఁ ♦ గలుగు నాలుగుదేవయోనులు ధర్మ మా♦యుస్సు రూప
బలధనబుద్ధిత♦పశ్శ్రీశౌర్యంబు లనువీనిచే హైన్య♦మందు చుంద్రు
పాదత్రయంబు నీ ♦ వరుస నొండొరు లింకఁ గోధనాఁబరఁగెడి ♦ కోమలాంగి
సంతతి నెఱఁగింతు ♦ వింతులుఁ పంక్తిండుగుహ గల్గి పులహుఁ డ ♦ ధరణిదివిజ

తే. హానికిని భార్య లై మహి♦మమున వెలసి
రట్టిసుదతుల నామంబు ♦ లనువదింతు
నవ్వి కీర్తింప శుభదాయ ♦ కాఘనాశ
కరము లై వెల్గుచుండును ♦ గానఁ బ్రీతి. 368

వ. మృగియు, మృగమందయు, హరిభద్రి, రావతులును, భృతా, కపిశా, దంష్ట్రిలును, ఋషా, తిర్యా శ్వేతలును, సరమా, సురసలు ననునామంబులు గలిగి యుందురు. అందు మృగి యనుకోమలాంగికి హరిణంబులును, శశకంబులును, శరభంబులును, దుప్పులును మఱియుఁ బెక్కువిధంబు లగుమృగంబులును జనించె. మృగమందకు భల్లూకంబులు, గవయమృగంబులును, మహిషోష్ట్రవరాహఖడ్గగౌరముఖాదిజంతువులు గలిగె. హరిభద్రకు గోలాంగూలంబులు లోనగువానరంబులును, గిన్నరలుఁ, గింపురుషులును జనించిరి. ఇరావతి మొదలాఱుగురు ప్రమదలకు సింహ, వ్యాఘ్ర, నీల, సర్ప, గ్రాహ, మార్జార, మూషిక, మండూక, నకుల, వల్కకాదులును, హంస, రణచంద్ర, శతముఖ, దీర్ఘముఖ, హరిత, హరివర్మ, భీషణ, శుభలక్షణ, ప్రథిత, మథిత, హరిణ, లాంగలి ప్రముఖులును జనించిరి. శ్వేత యనునింతికి వానరపుంగవు లగునూర్ధ్వదృష్టి, కృతాహార, సువ్రత, వినత, బుధ, పారిజాత, సుజాత, హరిదాసి, గుణాకర, క్షేమమూర్తు లనునామంబులు గలిగిన దశసంఖ్యాకులు జనించిరి. వీ రెల్ల రాజు లై యుందురు. వీరిపుత్త్రిపౌత్త్రిలు బలవంతులు. దుస్సహశౌర్యులును, దేవదానవమానవాదులచే జయింపఁబడనివారును నై యుందురు. మఱియు వీరికెల్ల నగ్నిశస్త్రవిషాదులచే మృత్యువు వాటిల్లకయుండు. భూమ్యంబరంబుల నసంగతు లై పాతాళలోకంబునం గూడఁ దిరుగుచు జలవాయువులయందు వినాశంబు లేకయుండురు. వీరిపుత్త్రిపౌత్త్రి లసంఖ్యులు శత సహస్ర లక్ష కోటి న్యర్బుద, ఖర్వ మహాఖర్వ, శంఖ, మహాశంఖ, మహాపద్మ పరార్థాదిసంఖ్యలు కోటికోటిగుణితంబు లైనసుం జాలవని చెప్పవచ్చు. వీ రెల్ల విరాజమానతనుకాంతు లై సకలభూషణభూషితు లయి యాహితాగ్ను లయి బ్రహ్మజ్ఞానసమన్వితు లై యుందురు. మఱియు సకలవిద్యాప్రవీణు లయి సకలశస్త్రాస్త్రప్రయోగోపసంహారంబుల నెఱింగి కామరూపు లై జరామరణవర్జితు లై మేరుపార్శ్వంబుల, హేమకూట, హిమాలయ, నల, శ్వేత, నిషధ, గంధమాదన, పర్వతంబులయందును, సకలద్వీపంబులందును, నెచ్చట గృహంబు లుండు నెందెందుఁ బర్వతంబు లుండు నందం దెల్ల నివసించి సకలపురనగరగ్రామపల్లికల

నాక్రమించి, సర్వర్తు కుసుమఫలమనోహరోద్యానంబులయందు విహరించుచు, మానససిద్ధినొందుచు, వానరసమన్వితులై మాధ్వీకంబును గ్రోలుచు, స్వర్గంబునందు దివిజులంబోలి సకల ధర్మంబుల నెఱింగి సకలదేవయోనులయందుఁ బుట్టుచు, దేవద్విజవరాయణులై సకలసద్గుణవిరాజమానులై దేవాంశసంభూతులై భవిష్యద్రామకార్యార్థమై యవతరించి వెలుఁగుచుందురు. ఇంక వీరి ముఖ్యసంతతి నెఱింగించెద నని సూతుం డిట్లనియె. 369

తే. ఊర్ధ్వదృష్టికిఁ దనుజాతుఁ ◆ డొప్పె వ్యాఘ్రుఁ
డతనిసోదరసహజాత ◆ లైరి పంచ
సంఖ్య లవ్వార లెల్లఁ గీ◆శవ్యూహపు
లగుచు వెలసిరి వ్యాఘ్రుఁ డ◆త్యంతశక్తి. 370

క. శరభుం డతనికిఁ దనయుం, డురుశౌర్యులు సహజు లతని ◆ కొప్పారిరి వా
నరపతులు నగుచు శౌర్యో, ద్ధురతఁ ధర్మాత్మతఁ వి◆ఖ్యాతార్యులై. 371

చ. శరభుని కొక్కనూనుఁ డతి◆శౌర్యధురంధరుఁ డయ్యె వ్యాఘ్రి జా
తరుఁ డయి శూరవర్యుఁడు శ◆తవ్రజహంతయు నాఁ జెలంగె వా
నరపతి ఋక్షనామకుఁడు ◆ నాశవిహీనుఁడు వైరివీరవి
స్ఫురదురుశౌర్యవహ్నిజల◆భూతుఁడునై చెలువారె నాతఁడున్. 372

చ. అతనివిభూతిఁ గాంచి సుగు◆ణాలయ హేమవిభూషితాంగి సం
తతవిబుధస్తుతిప్రియ స◆దారతగానరసప్రమోదినిన్
సుత విరజుండు గొంచుఁ జని ◆ సొంపుగ ఋక్షున కిచ్చె నాతఁ డా
సతి నెద మెచ్చి శాస్త్రవిధి◆సల్పె వివాహముఁ దండ్రి ప్రీతితోన్. 373

ఉ. ఆతరుణిం గనుంగొని ప్రి◆యంబునఁ గోరెఁ బులోమజాధవుం
డాతతకీర్తి యింద్రుఁ డభి◆యాతిభయంకరమూర్తి వారికిం
బ్రీతి జనింపఁ బుట్టె హత◆వీరుఁడు వాలి పరాక్రమైకసం
జాతయశోవిరాజితుఁడు ◆ సాహసశాలి విభూతిశాలి తాన్. 374

ఆ. విరజయందు నిట్లు ◆ వృత్రారికిని ఋక్షు
నకును బ్రీతిఁ బుట్టె◆నాఁడు గాన
బలపరాక్రమైక◆భవ్యుఁ డై వాలియు
నింద్రుఁ బోలి వెలిఁగె ◆ నెల్లయెడల. 375

చ. ఖరకరుఁ డత్తలోదరిని ◆ గాంచి ప్రియంబునఁ గోరి స్వేష్టముఁ
దరుణి కెఱుంగఁ జెప్పిన ము◆దద్విపకామిని సూర్యవత్కృపఁ

ఉరుతరశౌర్య నొక్కఁ నుతు ♦ నొయ్యనఁ గాంచ్యొరహస్య కేళికై
హరిగణచక్రవర్తి యయి ♦ యాతఁడు చెల్వగుచుం గ్రమంబునన్. 376

క. అతఁడే సుగ్రీవుం డన, ఖ్యాతిఁ గాంచెఁ బ్రసిద్ధి నిట్లు ♦ జృంభితశౌర్యా
న్వితులఁ నుతులం గనుచుఁ, బిత మోదనముద్రమాఁడు ♦ వెనఁ దేలెఁ గడున్.

మ. తపనీయోజ్జ్వలహారభూషితు నితాం♦తస్ఫీతతేజస్కు లో
కపతిఁ బుత్త్రిని వాలిఁ జేయఁగ మదిఁ ♦ గాంక్షించి మాసీంద్రనం
ఘవరీతుం డయి బుత్త్రుఁ డంత నభిషే♦కం బొప్పఁగాఁ జేసె భూ
తపతిత్వంబునఁ బొంగి సోదరయుతిఁ ♦ దా నేలె రాజ్యం బొగిన్. 378

చ. అలరి సుషేణపుత్త్రికయు ♦ హారిగుణోన్నతయుఁ జెలంగు ని
స్తులగుణరత్నరాజియును ♦ దోయజనేత్రయు నై నతారఁ బెం
డిలి యయి హాటకాంగదు వి♦నీతుని నంగదనామకుఁ సుతుఁ
విలసితరూపసంయుతుని ♦ వేడుకఁ గాంచెను వాలి యంతటన్. 379

క. అతనికి మైందునిపుత్త్రిక, యతిరూప కళత్ర మయ్యె ♦ నయ్యతివ గనెఁ
సుతుని ధ్రువాఖ్యుని; వానర, పతి యగువాలికిని బాహు♦బలసంపత్తిన్. 380

తే. ఈడుగా నున్న సుగ్రీవుఁ ♦ డనఁగి రుమను
బనసవానరతనయను ♦ భార్య గాఁగ
నంది ముగ్గురుతనయుల ♦ నధికశౌర్య
సాహసాధ్యుల రూప వి♦స్తారులఁ గనె. 381

క. వాలిని సద్గుణమాలిని, భూలలనాపతిని నెల్ల ♦ భూతపతినిఁ దాఁ
జాలవిధేయతఁ దమ్ముఁడు, శ్రీలీలం గొలిచి యుండ ♦ సిద్ధాత్ముం డై. 382

చ. అనుజుఁడు గొల్వ నింద్రసమ ♦ మై తగుభోగముతోడ వాలి యే
లెను ఘనరాజ్య మింక నొక ♦ లీల నెఱుంగఁగఁ జెప్పువాఁడ నో
మునివర! కేసరిప్రథితుఁ ♦ భూరియశోఘనుఁ డొక్క వానరుం
డనఘుఁడు కుంజరుం డనెడు ♦ నాతనికూఁతు వరించె నెమ్మితోన్. 383

చ. తరుణియు నంజనాహ్వయముఁ ♦ దాల్చి జోఁటులలోన మేటి యై
నిరుపమసుందరాంగుఁ డతి ♦ నిర్మలబుద్ధియు నై నకేసరిఁ
వరు ననురాగయుక్తుని న♦వార్యసుఖంబులఁ దేల్చు చుండ నా
స్మరుఁడును జూప జొక్కడి వి♦శాలనుమాంబకవృష్టి నింపఁగాన్. 384

చ. అనిలుఁడు నంజనావనిత ♦ వర్ష్మలిఁ జన్నతనంబునుండి న

మ్మనమునఁ గోరుచుండుఁ దగ ♦ మన్మథబాణవిభేదితాత్ముఁ డై
వనితయు వాయుదేవుని స♦భంగతరప్రమదంబునన్ మనం
బునఁ జెలువార నిల్పి గుణ♦ముఖ్యునిఁ గాంచెఁ గుమారు నొక్కనిన్. 385

శా. ఆతండేగద! వాయుపుత్త్రుఁ డను నా♦ఖ్యం దాల్చి ధీమంతుఁ డై
ఖ్యాతుం డై హనుమంతుఁ డన్ ప్రథితనా♦మాంచత్స్ఫురన్మూర్తి యై
చేతోజాతవిరోధిభక్తుఁ డయి సం♦సిద్ధాత్ముఁ డై యొప్పెఁ ద
ద్భ్రాతల్ శౌర్యసమృద్ధు లున్నతగుణుల్ ♦ భాసిల్లి రభ్యున్నతిన్. 386

సీ. హనుమంతుఁడగ్ర్యుఁడౌ ♦ నతనితమ్ములు మతిమంతుండు మతిశ్రుతి♦మంతుఁ డవల
కేతుమద్ధృతిమంతు ♦ లాతతగుణయుక్తు లన్నతో నీ డయి ♦ రందు జ్యేష్ఠుఁ
డనవరతము పటు♦వై చరించుచు దార గ్రహియింప నొల్లక♦క్రాలు చుండు
జవమున బలమున ♦ సాటి యెవ్వరు లేక వర్తిల్లు నలుఁ డను♦వాఁడు వహ్ని

ఆ. తనయుఁ డతఁడు పుట్టెఁ ♦ గనకబిందునియందు
వానరాధిపుఁ డయి ♦ వాసిఁ గాంచె
మఱియు వేలకొలఁది ♦ మానితుల్ వానరుల్
గలిగి రమలసత్త్వ♦కలితు లగుచు. 387

వ. మఱియుఁ దార, కుసుమ, పనస, గంధమాదన, విభవ, గవయ, వికట, నర, సుషేణ, సుబంధు, శతదుందుభి, వికచ, కపిల, రౌద్ర, పారియాత్ర, ప్రభంజన, కుంజర, శరభ, దంష్ట్రి, కాలమృతి, మహాసురవ, నంద, కందరసేన, నల, వారుణి, చిరవ, కరవ, తామ్ర, చిత్రయోధి, రథీతర, భీమ, శతబలి, కాలచక్ర, యతూస్య, గహన, ధూమ్ర, పంచరథ, పారిజాత, మహాదీప్త, సుతపో, బలసాగర, శ్రుతాయు, ర్విజయకాంక్షి, గురుసేవి, యథార్థక, ధర్మచిత్త, సుహోత్ర, శాలిహోత్ర, సర్పగ, పుండ్రావరగాత్ర, చారురూప, శత్రుజి, ద్వికట, కటవ, మైంద, బిందుకా, రాసురాంతక, భీమరథ, విభ్రాంత, మితాహార, దృఢభక్తి, ప్రమర్దన, జాజలి, పంచముకుట, బలబంధు, పయఃకీర్తి, బిందుకేతు, సహస్రపద, సవాక్ష, హీననేత్ర, జీమూత, బలాహక, గజ, గుణాకర, వీరబాహు, ద్వివిద, కుముద, సుముఖ, కపక, జీవసేన, వృషాకృతి, గవాక్ష, వరదేవ, సుకేతు, సహస్వర, శుభక్షేత్ర, పుణ్యధ్వంస, విలోహిత, నవచంద్ర, బహుగుణ, సప్తహోత్ర, గోధామ, గోలాంగూలు లనువారు వానరప్రధానులు వెలయుచుందురు మఱియును. 388

చ. వనరుహసూతికైనఁ బృథు♦వీర్యసమగ్రత నొప్పు కీశవీ
రసముదయంబుఁ జేర్కొనఁగ ♦ రాదు మదద్విపకోటిసన్నిభం
బనదృశ మౌ బలంబు దగ ♦ నందఱు ద్వీపము లావరించుచున్
మనలుదు రెల్లకీశముల ♦ మన్నన తోఁపఁగ నేలు వాలియున్. 389

తే. అతఁడు కిష్కింధ యనుపుర♦మందు నిలిచి
యెల్లవానరముఖ్యుల ♦ కుల్ల మలర
నాయకుం డయి పాలించు ♦ న్యాయరీతి
నతని కెదు రెవ్వరును లేరు ♦ క్షితితలమున. 390

వాలి రావణుని జయించుట.

ఉ. వాలి పరాక్రమైకవ్రత ♦ వైరి చిరత్నకిరీటమాలి దో
ర్మూలధృతాద్రిపాళి గుణ♦ముఖ్యమణీగణశాలి యంచు నెం
తో లలిమీఱఁ జెప్పుకొన ♦ ధూర్తుఁడు రావణుఁ డౌర! యిట్టిఁడే
వాలిఁ గనుంగొనం దగు న♦పారభుజాబలసార మేర్పడన్. 391

చ. అని మది నిశ్చయించి దితి♦జాగ్రణి సర్వసమానమేతుఁ డై
చని యట పుష్పకంబు దిగి ♦ సత్త్వము పొంగఁగఁ గీశముఖ్యుఁ డై
తనరెడువాలినిం బిలువఁ ♦ దత్పురబాహ్యకవాటరక్షకుం
డనితరసాధ్యశౌర్యుఁ డగు ♦ నట్టి భటాగ్రణి వాని కిట్లనున్. 392

ఉ. వానరనాథు నిట్లు పిలు♦వన్ గత మేమి సురాసురోత్తముల్
మానవిపూన్కతోడ నభి♦మానము వీడి మదీయనాథునిన్
గానము సేయువారు జిత♦కాలుఁడు వాలి యహంక్రియన్ గత
జ్ఞానుఁడ వై రణంబునకుఁ ♦ జయ్యనఁ జేరెద వేమి రావణా. 393

తే. దక్షిణంబున భయద మై ♦ తనరువార్ధి
కేఁగి యున్నాఁడు మావాలి ♦ యిపుడె నిష్ఠ
నలుప నిలువుము నీ కంత ♦ సమ్మదంబ
యేని రణకృత్య మన్న నా ♦ దానవుండు. 394

క. మనమునఁ బొంగుచు నసురుఁడు, చని చని దక్షిణసముద్ర ♦ చారుతటమునం
గనుఁగొనియె భూరిభూధర, మన నొప్పెడుమేనివాని ♦ నతి బలశాలిన్. 395

చ. కని మది జంకి నేరుపునఁ ♦ గాని మహాత్ముని వీని నోర్వఁ గా
దని కడుఁ నిశ్చయించి తన♦యాకృతి సంకుచితంబు చేసి వం
చనమెయి మెల్లఁ జేరి బల♦శౌర్యసమగ్రుని వాలిఁ బట్టినన్

దనుజనికృత్య మెంచి మది ♦ ధైర్యము శౌర్యము పొంగ వాలియున్. 396

చ. కరములఁ జిక్కఁ బట్టి తన♦గాఢపరాక్రమ మెల్ల రావణా
సురునకుఁ జూప నెంచి సుర♦శూరులఁ జెండి సితాద్రినెత్తి యీ
శ్వరు వెఱఁ గందఁ జేసిన వి♦శాలకరంబులు నుగ్గునూచ నై
గురుత దొఱంగి బెండుపడఁ ♦ గోర్కె నడంచె బలంబు మీఱఁగన్. 397

చ. అదిమినయంతనే కరము ♦ లట్టిటుఁ దీయఁగ రామి కెంతయున్
మది వగ పావహిల్ల సుర♦మండలి నోర్చినపౌరుషంబు న
య్యదనున నిష్ఫలం బగుచు ♦ నార్తి నొనంగుట నెంచి కీశసం
ఘుదయితుచేతఁ జావు గలు♦గన్ లిఖయించెని దైవ మక్కటా! 398

చ. సురల జయించినాఁడ రణ♦శూరుల రాజుల నొంచినాఁడ నీ
శ్వరు నలరించినాఁడ యము♦శౌర్య మడంగఁగ జేసినాఁడ న
వ్వరుణకుబేరశక్తులను ♦ వర్ధిల కుండఁగఁ జేసినాఁడ వా
నరశిశుకత్సభాగముల ♦ నా దగుశౌర్యమడంగె నిస్సిరో! 399

చ. అని తలపోయుచుండ దను♦జాధిపును క్కడఁవంగ నెంచి యీ
శునిపదపంకజాతముల ♦ సొంపున హృత్సరసీజమందుఁ జ
య్యనఁ బరఁగంగఁ జేసి జవ♦మారఁగ దాఁటెను బశ్చిమాబ్ధికిన్
దినకరు నర్ఘ్యదానమునఁ ♦ దృప్తుని జేసెడుకాంక్ష పొంగఁగన్. 400

క. తాళస్తంభముగతిగా, ద్రేలాడుదశాస్యుతోడ ♦ విక్రమజవముల్
గ్రాలఁగఁ బఱచెను దివి న, వ్వాలియు సుర లెల్లఁ గాంచి ♦ వర్ణనసేయున్. 401

ఆ. అపరవార్ధి కరిగి ♦ యర్ఘ్యదానంబున
రవినిఁ దృప్తుఁ జేసి ♦ రయము దనర
నుత్తరాబ్ధి కరిగి ♦ యురుముదంబున నల్లె
ప్రాక్సముద్రతీర♦పదముఁ బొంది. 402

చ. ఖరకరు నర్ఘ్యదానమునఁ ♦ గాంతమనస్కుని జేసి యివ్విధిన్
గురుగమనంబునన్ మఱి య♦కుంఠితశౌర్యమునన్ బలంబునం
దిరిగి పురంబుఁ జేరఁ జని ♦ దీనతఁ జింకను వ్రేలుచున్నజ్ఞా
నరహితు రావణాసురుని ♦ నశ్యదనూనపరాక్రమక్రమున్. 403

క. నేలఁ బడవైచి యొఱఁగని, పోలిక రావణుని జూడఁ ♦ బుడమిం బడి ప్రా
ణాళి కృశించినఁ బలుకన్, జాలక విహ్వలమసీమ ♦ వత్త్వము దూలన్. 404

క. శవముగతినున్న రావణు, జవమున నొకవృతమూల ♦ సాంద్రచ్ఛాయన్

గవకవ నవ్వుచుఁ జేరిచి, భువనముల నుశీతలములఁ ♦ బొందుగఁ దడిపెన్. 405

చ. జలములు చల్లినంకటన ♦ స్వాంతము తెప్పిరిలంగ లబ్ధసం
జ్ఞులఁ దనరారురావణుని ♦ సాహసహీనుని నష్టగర్వితం
గలవిలపాటునం బలుకఁ ♦ గా నయిసం దనచేతఁ గామి వి
హ్వలమతి నున్నవానిఁ గని ♦ హర్షము విస్మయముల్ మదిం దగన్. 406

తే. మది విచారించె నీతండు ♦ మదమనీషఁ
డెల్ల వారికిఁ గీడె తా ♦ నెంచుచుండుఁ
గాన మదభంగ మొనరించి ♦ జ్ఞానపథముఁ
దెలిపి పంపెద నని యెంచి ♦ పలికె నిట్లు. 407

సీ. హరిహయప్రతిమాన ♦ యాతుధానాగ్రణి యముని నోర్చి జలపతి♦నని నడంచి
యక్షేశు నోడించి ♦ నక్షత్రనాయకు నినుని జయించి దే♦వేంద్రుశౌర్య
భంగంబుఁ గావించి ♦ బవరంబునన్ మరు దాదిత్య రుద్రుల ♦ నార్తి ముంచి
వసువుల భంగించి ♦ బరశౌర్యధుర్యులఁ గాలకేయాదులఁ ♦ గెలిసేసి

తే. సిద్ధగంధర్వభుజగప♦క్షిగ్రహౌఘ
సంతతులఁ జెండి మఱియుఁ బి♦శాచగణము
గదల కుండఁగఁ జేసి భూ♦మిదయితులను
నాశ మొందించి సౌమ్యమా♦నవుల మ్రింగి. 408

చ. మనమునకంటెమున్ వడి న♦మానుషవిక్రమ మొప్ప చుండ మే
రునగము నెత్తి బాహుబల♦మావనమగ్రుల భూపవర్యులన్
ఘనభుజవిక్రమంబు దగఁ ♦ గా నని మించి హరించి వేడ్క లో
కనిచయ మెల్లఁ గ్రమ్మరిన ♦ కాలభుజంగము వీవు రావణా. 409

ఉ. కొండలఁ బిండి చేసి మదిఁ ♦ గోరిక మీఱఁగ నేమదీవులం
దెండయు వాన నాక మద♦వృత్తిమెయిం జరియించి యెల్లచోఁ
జండపరాక్రముం డనఁగఁ ♦ జాలిననీ వొక వానరుండ నై
యుండిననాకుఁ జిక్కితి వ♦యో! గత మేమొకో? రాక్షసేశ్వరా. 410

మ. బలవంతుండను గాను వానరులలో ♦ బాలుండ నిట్టిండ నై
యిల నవ్వల్పస్థల మేలునాకరములో ♦ నిబ్భంగిమైఁ జిక్కితే
బలవంతం బగుశాప మొందితివో యే ♦ బ్రహ్మణ్యుచే నైన ని
స్తులవిజ్ఞానధనా! మహా♦భుజబలా శూరోత్తమా చెప్పుమా. 411

తే. అభయ మిచ్చితి నింక నా ♦ కనుఁగుపఖుఁడ

వేమియును భీతి నొందకు ♦ మెలమి మిగుల
నున్నవార్తను వచియింపు ♦ మన్న భీతి
విహ్వలాత్మత సాంత్వోక్తి ♦ వెలయఁ బలికె. 412

చ. గురువర ! మీరు వల్కినటు ♦ ఘోరరణంబున సిద్ధసాధ్యకిం
పురుషుల దిక్ప్రభూత్తముల ♦ భూభుజులన్ దితిజావలిన్ ఫణీ
శ్వరముఖులన్ జయించితి నిజంబ యగున్ భవదీయ బాహుని
ర్భరతరపీడఁ బెంపు చెడె ♦ బాహుబలం బది యేమిచిత్రమో. 413

చ. బల మది యేమికారణమొ ♦ వమ్మయి పోయె జగత్త్రయంబునం
గలిగినవీరు లెవ్వరును ♦ గారు సమానము నీకుఁ గాన నో
యలఘుతమప్రతాప! భవదంఘ్రుల కియ్యెడ మ్రొక్కి నీదు న
చ్చలిగ నను న్గ్రహింపు మిదె ♦ జీవితదానము నాకు నెంతయున్. 414

చ. తెలివి యొకింత లేక గతధీవిభవంబున నిన్నుఁ బట్టఁగాఁ
గలుగు నటంచు నెంచితిని ♦ గాని భవద్గురుశక్తి నెన్నిభం
గులనయినం దలంప నిదె ♦ కోరెద స్నేహము దీనుఁడన్ విభూ
తలఁపకు వేఱుగాఁగ నను ♦ దాసునిగా మది నెన్నుమీ తగన్. 415

చ. అన విని సుస్మితంబు చెలువారఁగ రావణుఁ జూచి వాలి యి
ట్లనియె భయంబు లేదు దనుజాధిప! మిత్త్రుఁడవే నిజంబు నా
మనము ప్రమోద మందె నిఁక ♦ మద్గృహసీమ వసించి సాధుగో
ష్ఠిని ననుఁ బ్రీతుఁ జేసి చను ♦ శ్రీయుతిఁ గాంతువు శాంతియుం దగన్. 416

క. అని పలికి దానవేశ్వరు, ననునయములఁ దనిపి ప్రేమ ♦ మలరారఁగ నా
తనితోడఁ బురమునం గడు, వినోదములఁ బ్రొద్దుపుచ్చి ♦ వీడ్కొల్పుటయున్.

క. మృతుఁ డయి మరలం బ్రదికిన, గతి వాలిని జెనకి బ్రదికి ♦ గర్వము దూలన్
దితిజాధిపుండు లంకకు, హితసైన్యము తోడఁ బోయి ♦ యేలుచు నుండెన్. 418

క. రావణునిగర్వ మడఁచి మ, హావైభవ మలర వాలి ♦ యన్నసమృద్ధిన్
గావించెఁ బెక్కుజన్నము, లావిబుధులు భూరితృప్తినంది నుతింపన్. 419

వ. విమలదక్షిణాసమృద్ధంబులుగ నగ్నిష్టో, మాశ్వమేధ, రాజసూయ, నరమేధప్రముఖయజ్ఞంబుల దేవతలం దృప్తి నొందించి చిరకాలాగ్నిహోత్రంబుల బ్రహ్మను దృప్తిపఱచి సుగ్రీవుండు తనయాజ్ఞ మెలంగ రాజ్యంబుఁ బ్రాజ్యసామ్రాజ్యంబునం బాలించుచు వానరుల కెల్ల నిర్భయస్థితి నొసంగి బ్రహ్మణ్యుండై ధర్మసేతు వై యలరె. నారదుండు యజ్ఞంబుల నావాలిగాథ నేకదా వచించె నని చెప్పి

యజ్ఞంబుల దానజపపరాక్రమవేగంబులఁ ద్రిలోకంబుల వాలితుల్యుం డశ్రుతా
దృష్టపూర్వుం డని సూతుండు వలుకుటయు శాంశపాయని యిట్లనియె. 421

సీ. బలవంతుఁ డై తగు♦వాలిదుర్జయుఁ డని యజ్ఞకర్తయు నని ♦ యఖిలరాజ్య
పాలకుం డనియును ♦ బలికితి వెంతయు సంతోష మందితిఁ ♦ జారుగాథ
యిది యింకఁ జెప్పవే ♦ యెనఁగుకౌతూహలంబునను మార్తాండున ♦ కనఘగతికి
మార్తండభావమే ♦ మాడ్కి నిరుక్తం బ దెట్లు విస్తృతిక్తినన ♦ నెంచి సూతుఁ

— మార్తండశబ్దనిరుక్తి. —

తే. డనియె మునివర్య! విను మద్ది ♦ యమలతరము
భూతముల నెల్ల సృజియించి ♦ మూఁడులోక
ములకుఁ బర మైన తేజము ♦ నలరఁ దిగిచి
యదితి హృదయంబుఁ జేర్చె, రో♦గాధికతను. 422

వ. తదీయగర్భం బండతుల్యంబు గావున నందుఁ దేజంబు ప్రవర్తిల్లుచుండు. ఇ
ట్లతం డందు వృద్ధి నొందించుచుండ దేవతలు నిస్తేజసులు నై యఖిలతేజోవిశేషం
బుల నెల్ల గ్రహించి యం దునిచినవాఁ డని యెఱింగి భీతు లై యిట్లనిరి. 423

చ. పరమకృపానిధీ భువన♦భాసుర మై తగు తేజ మెల్ల మీ
రురుతరశక్తిఁ దీసికొని ♦ యొయ్యన డాఁచితి రింక మేము ని
ర్భర మగు తేజముం గలుగు ♦ భాగ్యము లేక శవాకృతిన్ ధరన్
దిరుగుచు నున్నవార మిది ♦ తెల్లము గాదె భవన్మనంబునన్. 424

తే. స్థావరంబులు చరములు ♦ సకలవిధము
లైనజీవులు నశియించు ♦ దేనియందు
బలము తేజంబు నిడినారొ ♦ చెలఁగుకరుణ
దాని మరలను దయచేయు ♦ మానవలదు. 425

క. ఏది లేక యున్నశ్రేయం, బొదవదొ మాకెల్ల దాని ♦ నురుతేజంబుఁ
బొదవింపు మరల దేవా, యది గల్గిన బ్రదుకువార♦మనమత నెమ్మిన్. 426

క. అని పలుమరుఁ బ్రార్థించిన, మనమున రోషించి దేవ♦మాన్యుం డండం
బునఁ గలబలతేజంబుల, నునిచెద నని బుద్ధి నెంచె ♦ నుద్యమ మడరన్. 427

క. బల మండంబునఁ దగఁ దే, జలరెను శిశురూప మింక ♦ నండం బె కదా
బల మనఁబడు శిశు వనఁబడు, లలితం బగు తేజ మోయ ♦ లానురవర్యా. 428

తే. అదితిగర్భంబునం దుండి ♦ యవతరించె
శిశువు మృతపిండతుల్య మై ♦ చింత నుండి

చూచి పరమేష్ఠి యండంబు ♦ సొంపు నెంచి
రెండుగాఁ జేసెఁ జతురిమ ♦ మెండుకొనఁగ. 429

సీ. శకలద్వయంబును ♦ వరిగ వేఱొనరించి యొకదాని గనుఁగొన ♦ నురుతరంబ
యయ్యు దుర్బలభావ ♦ మంది గర్భం బుండ, దానియం దలరించెఁ ♦ దాను సంగ్ర
హించిన తేజంబు ♦ నెల్ల నయ్యదిచక్క నదితియంకంబున ♦ నమర నునిచె
దాని నంతటఁ గని ♦ తాని యిట్లు వచించె నండంబున జనించి ♦ నందువలన
తే. నితఁడు మార్తండుఁ డనఁబడు ♦ నెల్ల తేజ
ములకు నితని తేజంబె ♦ ముఖ్య మగుచుఁ
దనరు నని పల్కెఁ గాన మా♦ర్తండుఁ డనుచుఁ
బిలువఁబడుచుండు సూర్యుండు ♦ పృథివియందు. 430

వ. ఆకపాలద్వయంబు బలం బనంబడు. తన్నాభియందలి బలంబును సంగ్రహించి యిరావతిగర్భంబున నునుచుటయు నందుండి దేవోపవాహ్యంబులును, బలోత్తరంబులు నగుచతుర్దంతావళపుంగవంబు లుదయించె. ఐరావణ, కుము, దాంజన వామనంబు లని వానిపేరులు. వీని చరిత్రంబు మీకు భవిష్యదితిహాసంబులలోఁ జెప్పెద. లోకప్రధానుం డయి విమలచేతశ్శాలి యై సూర్యుండు రశ్ములచే సకలంబుఁ బ్రకాశింపఁ జేయుచుండు. లోకాలోకాంతరం బగునిజ్జగత్తంతయు నిరాలోకం బనంబడు. తద్బహిస్స్థలంబు తమోమయం బనంబడు. మునీంద్రా! మీ రడిగినవిషయంబునకుఁ బ్రత్యుత్తర మిచ్చితి వ్యాసులవలనను సనత్కుమారునివలనను వాయువువలనను వినినదియుఁ బురాతనమునివరులచే వేఱువేఱుగ సిద్ధాంతీకృత మైనదియు నగునీవృత్తాంతంబు సర్వార్థసాధకం బై యుండు. శ్రద్ధాభక్తి దీనిం బఠించిన భయవిరహితుం డై చరించు. మార్తండజననవృత్తకం బెవనియింట నుండు నెవఁడు పఠించు నెవఁ డితరులకు వినిపించు నతనితోఁ దుల్యపుణ్యవంతులు లే రని యెఱుంగుము. అకాలమృతియు, బాల్యమరణంబును గలుగవు మఱియును. 431

తే. వానరుం డగుఋక్షుని ♦ భగిని రక్ష
యనెడుభామిని పద్మజు ♦ మనమునందు
నిలిపి ఋక్షేశుఁ గీర్తిసం♦దీప్తుఁ గాంచె
జాంబవంతుని విమల వి♦జ్ఞానవిదుని. 432

క. అతఁడును వ్యాఘ్రి యనం దగు, సతివను బెండ్లాడి ప్రీతి ♦ యలరార సురూ
పతఁ దనరుజాంబవతి యను, సుతఁ గాంచెను సకలసుగుణ♦శోభితచిత్తన్. 433

క. శ్రీవాసుదేవునకు జిత, భావజనతి యైనదానిఁ ♦ బ్రమదం బలరం
గా వరమతి యై యొసఁగెను, దా వరవర్ణినియుఁ బ్రియ ని♦తంబిని యయ్యెన్.

వ. మఱియు నాఋక్షరాజునకు జయంత, సర్వజ్ఞ, మృగరా, ట్సంకృతి, జయ, మార్జార, బలిబాహు, లక్షణజ్ఞ, భోజ, రాజసజి, చ్ఛరభ, శలభ, వ్యాఘ్ర, సింహ, నామకు లగుతనయులు పెక్కండ్రు గలిగిరి. వానిపుత్త్రపౌత్త్రు లసంఖ్యలుగా జన్మించిరి. అందు ఋక్షగణంబు దేవదానవపూజితంబు. మార్జారునకు మార్జారు లనుపేరులం బరఁగు పెక్కండ్రు తనయులు గలిగిరి. ఆమార్జారంబు లెల్ల శ్వాపదాదుల కాచార్యకత్వంబు వహించి మూషికపక్ష్యాదుల భుజించుచు, లాఘవప్లవనంబులు గలిగి, గ్రామంబుల, వనఖండంబులఁ, గోటరంబుల, గుహావితతి, గృహంబుల, గృహగర్భంబులఁ, దనరారుచు, నానావిధగమనంబులఁ దిరుగుచు, గ్రామచరంబులు వనచరంబులు నయి రాత్రిచరంబులును దివాచరంబులు నయి నీల, జీమూత, కపిల, వర్ణంబులను గేకరారుణంబులును, కృష్ణపింగచిత్రవర్ణంబులును గలిగి నఖదంష్ట్రాయుధంబుల భయంకరంబులై మయూరసమభాషణంబులై చెలంగుచుండు మఱియును. 435

క. సరమకు శ్యామ శబలు లన, నిరువురు తనయులు జనించి ♦ రెక్కుడు సత్త్వం
బురుజవము గలిగి యమునను, చరులై వర్తించి రట్టి ♦ శౌర్యయుతులకున్. 436

క. తనయులు గలిగిరి సత్త్వ, త్త్రినిచయయుతు లగుచు నవనిఁ ♦ దద్వంశమునన్
జనియించి సారమేయాఖ్యను బరఁగిరి ఘోరరూపు ♦ లతి దర్పోగ్రుల్. 437

క. నరులకు భయంకరము లై, ధరఁ దిరుగుచు గ్రామ♦తతి నివాసము గాఁగన్
గురుతరవిషవహ్నులవి,స్ఫురణమునన్ మెఱయుచుండు ♦ క్షోణీదివిజా. 438

తే. ఇద్ది దంష్ట్రిలచరిత మిం♦పెసఁగ దీని
నెవఁడు పఠియించు వినిపించు ♦ నెవుడు దంష్ట్రి
భయము లేకుండఁ దిరుగుచుఁ ♦ బ్రాభవమునఁ
దనరు చుండును జోరభీ♦తిని జయించి. 439

సీ. మఱియు నీయితిహాస ♦ మందనంబుఁ బఠింప నపమృత్యుబాధయు ♦ నంతరించు
బంధనప్రాప్తియు ♦ వర్ణసాంకర్యముఁ బొందక విజ్ఞాన♦మునఁ జెలంగి
మునిసేవితం బగు♦ముక్తి నొందు నరుండు దివ్యబలజ్ఞాన ♦ ధీసమృద్ధి
నలరారు దేవయో♦నులయందె జనియించు నింకఁ దెల్పెద విను ♦ మెలమి మృగుల

ఆ. శరభములును ద్వీపి♦శల్యకవ్యాఘ్రసిం
హములు నీలమాయ♦వములు ఋక్ష

మండలియును గీశ ♦ మార్జారలోచన
ములును బదునొకండు ♦ మెలఁగుచుండు.

వ. ఇప్పుడునొకండును వానరజాతు లనంబడు. వీని కెల్ల వాలియె ప్రధాననాయకుండు. దేవాసురసమరంబునఁ జావునకుం దప్పిన రక్కసుల నుక్కడంగింప వరసిజాసనుండు యోజించి యీజాతులం గల్పించె. ఇది హరిజన్మప్రకారంబు. ఇంక నిరావతివంశక్రమం బెఱింగించెద వినుం డని కథకుండు శౌంశపాయని కిట్లనియె. 441

ఐరావతోత్పత్తి.

తే. సూర్యు నండకపాలముల్ ♦ సొంపుమీఱ
హస్తములఁ బూనుచు రథంత ♦ రాఖ్యసామ
మునను గానంబు పద్మజుఁ ♦ డొనరఁ జేసె
నంత నళియించె నవి చూడ ♦ నద్భుతముగ. 442

ఆ. సామమున జనింప ♦ నరసిజుఁ డాశిశు, విదిగో కొను మటంచు ♦ నిచ్చె నవు డి
రావతికిఁ దనూజుఁ ♦ డీవిధంబునఁ బుట్టెఁ, గన విచిత్ర మిద్ది ♦ వినుట కైన. 443

క. అతిబలమునఁ జెలఁగి యిరా, వతికిం దనయుండు నాట ♦ భాసిలె నైరా
వత మనుపేరున గజపతి, శతమఖునుపవాహ్యా మగుచు ♦ క్షమ నలరారెన్. 444

వ. ఐరావతంబు శ్వేతాభ్రచ్ఛాయంబును, జతుర్దంతవిరాజితంబును నై యొప్పు. బంగారుకాంతి నలరి షడ్దంతం బయి బలివాహనం బై తనరి భద్రనామకం బగు గజంబునకుఁ దనూజాతం బై, యంజననామకం బై తనరు. సుప్రతీక, వామనంబులు మహాబలవంతంబు లై యలరారు. అభ్రమునామకగజంబునకు భద్ర, మృగ, మంద, సంకీర్ణంబు లనునామంబులు గల చతుర్గజంబు లుదయించె. అంజనసంకీర్ణనామద్వయంబు గలగజంబు యమునకు వాహనంబు. భద్రనామకసుప్రతీకంబు వరుణవాహనంబు. పద్మచ్ఛాయం బై భద్రజాతి యగు మందనామకగజంబు మృగశ్యామతనుకాంతి యై పావకవాహనం బై యుండు. చప లారిష్ట సంజ్ఞలు గల గజంబునకు నెనమండ్రు సుతులు గలిగిరి. శ్వేతవాలంబులు, పింగనఖంబులు, బృహద్దేహంబులు గలిగియుండు. ఇంక సామజంబుల మఱికొన్నింటి నెఱింగించెద. 445

ఆ. పుండరీకకపిల ♦ ములు రథంతరసామ, మున జనించె నవ్వి ♦ ఘనతరములు
సుతత నొందె నంత ♦ సుప్రతీకప్రమ, ర్దనము లనుగజములు ♦ తద్ద్వయమున.

ఉ. శూరతఁ గాంచి యున్నతము ♦ స్థూలము నొశిర కొప్ప దంతముల్

చారుతరంబు లై మెఱయ ♦ సాంద్రసితప్రభ వాల మొప్పఁగా
భూరినఖంబులుం దనర ♦ భూతవినమ్రత సొంపు నింపఁ ద
ద్వారణముల్ చెలంగు నుతి ♦ పాత్రము లెంతయు భూతలంబునన్. 447

ఆ. పుష్పదంతగజము ♦ పుట్టె బృహత్సాము, మునను నాఱుదంత♦ములును బద్మ
పుచ్ఛమును దగంగ ♦ భువనమోహనరీతి, దాని వంశ మవనిఁ♦దనరె మఱియు.

సీ. తద్వంశమునఁ బుట్టి♦దంతులు లంబోష్ఠములును మహానీల♦ములు ఘనంబు
లయినగాత్రంబులు ♦ నట్టి తుండంబులు బలవన్ముఖంబులు ♦ గలుగునట్టు
లందును వామదే ♦ వాఖ్య మంజనమును వామనంబును సామ♦భవము లయ్యె
నంగన యనుపేరు ♦ శృంగారరూపంబు గలభార్య వానికి ♦ నలరు చుండు

ఆ. నుతులు నీలవర్ణ♦శోభితంబులు చండ
చారుకంధరాన్య♦భూరివాల
ముఖము లై నయంగ♦ములు దనరారఁగ
వాని వంశమందు ♦ వఱలెఁ గొన్ని.

వ. వైరూప్యనామంబున సుప్రతీకం బుదయించె. దానికిఁ బ్రహారి, సంపాతి, పృథువు ననుగజంబులు పుట్టె. అవి యున్నతంబులును, దీర్ఘతాలోష్ఠంబులును, మృదుసంభోగంబులు నై యుండు. తదన్వయంబున నట్టిగజంబులు పెక్కులు గలిగె. అంజనం బనునామంబునుండి యంజనాంజనావతు లనునాగంబు లావిర్భవించె. ప్రమాధిపురుషాహ్వయంబులు తజ్జాతంబులు. తదన్వయంబున స్నిగ్ధజీమూత సన్నిభచ్ఛాయంబులు, విశాలస్కంధంబులు, పీనముఖంబులు గలుగు దంతావళంబు లుదయించె. చంద్రమనం బనునామంబునఁ గుముదద్యుతి యను హస్తి యుప్పతిల్లె. అది పింగలాఖ్యజాయయందు మహాపద్మోర్మిమాలిను లను ద్విరదంబులఁ గాంచె. తత్కులోద్భవంబుల శైలమేఘతుల్యకాంతియు బలమ్మును యుద్ధప్రియత్వంబును గల వానినిగా నెఱుంగుము. వీనినే దానవులతో సంగరంబు ప్రవర్తిల్లినపుడు దేవతలు విజయార్థంబు గ్రహించిరి. దంతద్వయంబున ద్విరదం బనియు, హస్తవిశేషంబున హస్తి యనియుఁ, గరవిశేషంబునఁ గరి యనియు, భయవారణంబున వారణం బనియు, దంతంబుల దంతి యనియు, గర్జనంబున గజం బనియుఁ, గుంజచారంబున గుంజరం బనియు, నగమ్యం బగుట నాగం బనియు, మదంబు నొందుట మాతంగం బనియు, ద్విప్రకారజలపానంబున ద్విపం బనియు, సామంబులవలనఁ బుట్టుట సామజంబు లనియు, నిట్లు పిలువంబడు. ఇవియె యేనుంగుల నామంబుల నిర్వచనంబు. వీనికి

జిహ్వాపరావృత్తి యగ్నిశాపంబునఁ గలిగె. తమబలంబు దమ కెఱుకపడమియు గూఢముష్కతయు నివి రెండును సురశాపంబువలన సంభవించె. దేవ దానవ గంధర్వ పిశాచోరగ రక్షఃకన్యకలయందు దిఙ్నాగంబులవలనఁ గలిగినగజంబులు బహువిధంబులు. గజోత్పత్తి సంధూతి యనియుఁ బ్రసూతి యనియుఁ బరఁగు నని నిర్వచనంబు చేయఁబడియె. ఈగజంబుల కెల్ల నైరావతదంతావళంబు ప్రభువుగ నొప్పు. కౌశికి మొదలు సముద్రంబువఱకును గంగానదికి నుత్తరం బగుభాగం బంజన మ్మనుగజంబునకు నిలయభూతారణ్యంబు. వింధ్యోత్తరంబును గంగాదక్షిణంబును గంగోద్భేదంబు మొదలు సకేరుస్థలంబువఱకును సుప్రతీపంబునకుఁ బత్తనంబు. ఉత్కలావరభాగంబును, గావేరీపశ్చిమప్రదేశంబును వామనాఖ్యనాగంబున కునికిపట్టు. లౌహిత్యపశ్చిమతటంబు మొదలు సింధుపర్యంతంబును గలపశ్చిమభాగంబు పద్మగజంబున కావాసభూధరంబు. భూతాంబయు, రుద్రానుచరభూతంబులం గనియె. అవి స్థూలకృశతనువులును, దీర్ఘ, వామ, నావయవంబులును, లంబకర్ణోష్ఠంబులును, లంబమానజిహ్వలును, దనూదరంబులును, నేకనేత్రాదులును, మఱియు లోహితాననంబులు భయంకరంబుగఁ గ్రాలమెఱయుచుండు. ఇట్టి బభ్రువులు శబల, ధూమ్రవర్ణంబులు గలిగి సర్పయజ్ఞోపవీతంబు లలర ఘోరరూపంబులు గలిగి సరస్సముద్రపర్వతనదీపులినదేశనివాసంబులఁ దనరి తీక్ష్ణనఖదంష్ట్రిల భయం బొసఁగుచు, బహువిధరూపభేదంబులతోఁ బ్రకాశించుచు, సకలవిధాహారంబులఁ దృప్తి నొందుచు, దివాసంధ్యానిశాచరంబు లై యుండు. ఈభూతంబు లెల్ల నూర్ధ్వరేతస్కంబు లయి యుండుటంజేసి భార్యాపుత్త్రవిహీనంబు లై యుండు. భూతసంఖ్య లనేకంబులు, ఇవి యెల్ల రుద్రపార్శ్వవర్తనంబు గలయవి యని యెఱుంగుము. మఱియును.

తే. కశిప కాంచెను గూశ్మాండ ♦ గణము మిథున
యుక్తిని బిశాచములవర్ణ ♦ మొప్పఁ గపిశ
మగుటఁ గానఁ బిశాచాహ్వ ♦ యమ్ము గలిగెఁ
బలల మాహారముగ నవ్వి ♦ చెలఁగు చుండు. 451

క. పదునాఱుమిథునములు భీ, తిదములుగా జగతిఁ బరఁగుఁ ♦ దెల్పెద వానిన్
మదిఁజాల వేడ్కఁ గలిగెం, చుఁ దగన్ విను హానిచంద్ర ♦ శుభగుణసాంద్రా.

వ. భగలుండు భగలయు, వక్త్రుండు వక్త్రముఖయు, దుష్పూరుండు పూరణయు, సూచియు సూచీముఖుండును, విపాదియు విపాదుండును, జ్వాలయు సంగార

కుండును, గుంభపాత్రుండును, గుంభియుఁ, బ్రతుండుండును, బ్రతుండికయు, నుపవీరుండును వీరయు, నులూఖలుండు నులూఖలియు, నకర్మకుం దకర్మియుఁ గుమండుఁండును, గుమండికయుఁ, బాణిపాత్రుండును బాణిపాత్రియును, బాంశుండును, బాంశుమతియు, నితుండుండు నితుండియు, నిపుణుండు నిపుణియు, బాలాదుండును గోణపాదియుఁ బ్రస్కందుఁడును స్కందికయు ననునీవదాఱును బిశాచదంపతులు, అజాముఖ, వక్రముఖ, పూరణ, స్కంది, విపా, దాంగారిక, కుంభపాత్ర, ప్రతుండ, కోపవీ, రోలూఖలి, కార్కమర్క, కుమండిక, పాంశు, పాణిపాత్ర, నైతుండ, నిపుణంబు లనునీపదునాఱు పిశాచకులంబులు. ఇవ్వియెల్లఁ గూశ్మాండజాతులు, వివరించి చెప్పితి. ఈ పిశాచగణంబుల రూపనామాదికంబు లనంతంబులు. కావునఁ బిశాచలక్షణంబులఁ గొన్నింటి నెఱింగించెద. 453

తే. ఎల్లకావులఁ గేశంబు ♦ లెసఁగ వృత్త
దృష్టులును, దంష్ట్రిలును దగఁ♦దిర్యగంగ
ములు చెలంగఁగ నాహార♦ములు ననవ్యా
ముగను గల్గిన యవి యజా♦ముఖము లయ్యె. 454

తే. కర్ణరోమవిహీనత ♦ గలిగి వస్త్ర
ముల ధరింపకయే చర్మ♦ముల ధరించి
యవిరతాహారనిరతమ్ము ♦ లయిన యవి కు
మండకపిశాచము లనంగఁ ♦ జను ధరణిని. 455

సీ. వక్రాంగతతిబాహు ♦ పాదంబు లలరంగ వక్రశీలమతముల్ ♦ వఱలుచుండఁ
గామరూపంబులు ♦ గలయవ్వి వక్రముఖము లౌపిశాచముల్ ♦ గా నెఱుంగ
వలయు; లంబోదర♦ములు తుండనాసికల్ ప్రాస్వమ స్తకకాయ ♦ హస్తములును
రక్తప్రియత్వంబు ♦ రాజిల్లఁగా నుండు నవి నితుండసనంజ్ఞ ♦ నమరు చుండు

తే. వానరాకారమును గల్గి ♦ వాక్ప్రవృత్తి
తియును బ్లుతగమనంబును ♦ దివ్యవృత్తు
వనతి యన్న ప్రియత్వంబు ♦ వఱల నుండు
వర్కమర్కపిశాచంబు ♦ లఖలదిశల. 456

చ. కరములఁ ద్రైకి నెత్తుకొని ♦ కన్నుల మూయక యిచ్చవచ్చిన
ట్లరయక సంచరించుచుఁ గ♦రావళిఁ జిమ్ముచుఁ బాంశుసంజ్ఞ చేఁ

బరఁగుపిశాచముల్ ; వసన♦భాసురముల్ సితవర్ణదేహసుం
దర ముపవీరసంజ్ఞఁ దగి♦ ధాత్రిఁ జెలంగుఁ బిశాచవార మా. 457

తే. కన్నులను మూయకయె యులూ♦ఖలములఁ గొని
వానినే యాభరణములు♦ గా నెసంగు
వేడ్క ధరియించి నీచ మా♦వృత్తిరత్న
ధారనామపిశాచసం♦తతులు వెలయు. 458

చ. కరతలపాత్రముల్ వెలయఁ♦గా బలిభోజను లై మహోష్ట్రికుం
జరములశీర్షముల్ బలె సి♦జస్ఫురదున్నతమస్తకంబు లై
ధరఁ దగుఁ గుంభపాత్రములు♦ తత్త్వవిదుత్తమ! మానిచంద్ర! యీ
వరుసఁ బిశాచజాలములు♦ వర్ధిలుచుండు ననేకభంగులన్. 459

వ. రోమకూపబహుళంబు లయి, పింగళవర్ణంబు లై యున్నపిశాచంబులు నిపుణంబు లనం బరఁగు. బృహత్కర్ణంబులు, హరితాననంబులు, లంబమానభ్రూయుగంబులు, స్థూలనాసికంబులు, శూన్యాగారప్రియంబు లగునవి పూరణంబు లనం జెన్నారు. హస్తపాదంబులచేఁ దుండంబులం గప్పి హ్రస్వంబు లయి క్రింది చూపులు గలిగి సూతికాగృహవాసంబు లై యున్న పిశాచంబులు బాలరక్షకంబు లనంబడు. పృష్ఠగతపాణిపాదంబులును, వాయువేగంబులును, గలిగినవి విపాదకంబు లని ఖ్యాతి నొందు. దిగంబరంబు లయి, నిలయంబులు లేక, లంబమానశేఫాండపిండకంబు లై యుచ్ఛిష్టాన్నంబుల భుజియించునవి స్కందినులనఁ బ్రఖ్యాతంబు లగు. ఇవి పిశాచజాతిభేదంబులు. 460

క. ఏవంవిధగుణశీలము, లై వఱలుపిశాచములను♦ నతిదీనములన్
భావించి కరుణ మెయి నే, యేవిధమునన్నైన బాధ♦యే లేకుండన్. 461

తే. చేయఁ దలఁచి విరించి యా♦త్మీయశక్తిఁ
గామరూపం బదృశ్యతఁ♦ గాంచురీతి
సంధ్యలన్ రెంటియందు, సం♦చారమును జి
రతర మగుజీవనము నిచ్చె♦ రమణతోడ. 462

క. ఎందెందు భగ్నగేహము, లెందెందున్ శూన్యగృహము♦ లేపారు నిలన్
అందందు నిలుచునట్టు ల, మందానందమున వరము♦మానుగ నొసఁగెన్. 463

వ. శిథిలగృహంబులు, నాచారరహితగేహంబులు, ననమ్మృష్టోపలిప్తంబులును, సంస్కారవర్జితసద్మములును, రాజమార్గోపమార్గంబులు, నిష్కుటాదికంబులు,

నదీనదచైత్యవృక్షమహాపథంబులును నీపిశాచంబులకు స్థానంబు లగుచుండు.

చ. సురలు పిశాచసంతతికి ♦ సొం పగుజీవన మెల్ల పాపులం
చరసి వచించి రెంతయుఁ గృ♦పార్ద్రమను లై తగు ధర్మమార్గత
త్వరత వహింప కున్నజన♦వారము శిల్పిజనుల్ దురాత్మ త
స్కరులును లోనుగాఁ గలుగు ♦ జాతు లధర్మధనార్జకుల్ ధరన్. 465

ఆ. ఎట్టి క్రియలుగాని ♦ యెట్టిధర్మంబులు
గాని మొదలుపెట్టఁ ♦ గలిగిరేని
యటఁ బిశాచజాల ♦ మావరించి చెలంగు
చుండు వారికృత్య ♦ మొగిఁ జెఱుపఁగ. 466

సీ. మధుభేదములు బహు♦మాంసముల్ తిలపిష్ట
మును హారిద్రపుయాన్న♦మును మహోగ్ర
ధూపభేదంబులు ♦ తాపకరంబు లౌ
కృష్ణవస్త్రంబులు ♦ కేవలోగ్ర
వస్తువుల్ పైశాచ ♦ బలి కుపయోగముల్
పర్వసంధులఁ జేయ ♦ వలయు బలిని
బ్రహ్మయు దయ నాధి♦పత్యంబును నొసంగె
దంష్ట్రి యను భామిని ♦ తనయులఁ గని
వ్యాఘ్రమృగేంద్రద్వీ♦పంబుల మాంసభో
జనముల జంతుహిం♦సను దగంగఁ

తే. జేయువానిని సంతత♦జీవభీతి, పరపులఁ ఋషయనునాతి ♦ గన్నయట్టి
వృత్తికల నీకు నెఱిఁగింతుఁ ♦ బూనివినుము, మౌనిచంద్రమ,సద్గుణ♦మాన్యధన్య.

వ. మీనయు, నమీనయు, వృత్తయుఁ, బరివృత్తయు, ననువృత్తయు నను నైదుగురు రూపయౌవనసంపన్నలు. అందు మీన యనునాతి సహస్రదంష్ట్రంబు లనుమత్స్యంబులను, మకరంబులఁ, బాఠీనంబులఁ, దిమి రోహితంబులం గనియె. అమీన యనునింతి చతుర్విధంబు లగు గ్రాహ, మద్గుర, శంకు, శింశుమారంబు లనుగ్రాహజాతులం గాంచె. వృత్త యనుతరుణి కూర్మవిశేషంబుల, ననేకజలచరంబుల, బహువిధశంఖభేదంబుల సృజియించె. అనువృత్త యనుభామిని, మండూకభేదంబులు గనియె. ఐణేయంబుల, శంబూకంబుల, శుక్తిభేదంబుల, వరాటకవిశాలంబుల, విచిత్రశంఖజాతులం బరివృత్త పుట్టించె. ఇట్లు ఋషావంశంబు పంచప్రకారం బై విలసిల్లె. 468

తే. స్వేదజనితంబు లై ధరఁ ♦ జెలఁగుజంతు
జాలములు గొన్ని బహువిధ♦జాతు లగును
నందు నూకాదిజంతువు ♦ లవని దేవ
జాతి యం చని పేర్కొనఁ ♦ జాలియుండు. 469

వ. మనుష్యస్వేదజంబు లగునానాపిపీలికగణంబును, గీటకంబులును, శంఖోపల వికారంబులును క్షత్త్రియజాతి యనంబడు. ఘర్మతప్తంబు లగుజలంబులవలనను, వృష్టివలనను, మృగశరీరంబుల వలనను, గొన్నిజంతువులు పుట్టుచుండు. మక్షికాదిజంతువులు మలోత్పన్నంబులు. బిల్వజంబ్వామ్రపూగంబుల ఫలంబుల నుండియు, ముద్గతండులాదుల నుండియుఁ, దరుకోటరంబుల నుండియుఁ, గొన్నిజంతువు లుదయించుచుండు. అవి చిరకాలంబు జీవింపఁజాలవు. తురగాదులవలనను, విషపదార్థంబులనుండియుఁ, జిరకాలం బొకచోట నుంచినగోమయంబునుండియుఁ గొన్ని పుట్టుచుండు. వృశ్చికంబులు శుష్కగోమయజనితంబులు. మఱియుఁ బెక్కుపదార్థంబులనుండి యనేకజంతువు లుదయించు. 470

తే. పూర్వకర్మవశంబునఁ ♦ బుట్టుచుండు, జంతుజాలంబు లివి బహు♦సంతతులుగ
మఱియుఁ బెక్కువిధంబుల ♦ మహిని బుట్టు, నవ్వి యుపసర్గజములన♦నలగుచుండు.

క. యోనిజములు భూతము లనఁ, గా నుతి కెక్కుమఱి తలచుఁగా దేవగణం
బౌ నుపపత్తిజ మని యిఁక, జానుగ దేవతలు యోని ♦ సంభవు లనుచున్. 472

తే. కొంద ఱందురు మఱియును ♦ గొంద ఱమరు
లగుదురు నిమిత్తసంభవు ♦ లనుచు నింక
వినుము దుర్లోలకలలోహు ♦ లనెడు వారి
వరమ యిరువురఁ గాంచెను ♦ సంభ్రమమున. 473

వ. ఆయిరువురకు స్వమరాదులు నల్వు రుదయించిరి. మఱియు శ్యామ, శబల, లోహిం, తాంజన, కృష్ణ, ధూ, మ్రారుణ, కద్రుకు లనునెనమండుగురు సర్పకుమారులు దుల్లోలకునకుం బుట్టిరి. సురస యనేకశత శిరస్సులుగల సర్పంబులం గనియె. మఱియు. 474

చ. ఉరగవరాళికెల్ల విభుఁ ♦ డొప్పెడు తక్షకుఁ డౌను; నాగభూ
వరుఁ డగు హానిశీతకర ♦ వాసుకి యాఫణిమండలంబు కో
వరతిఁ దమోమయంబు గల♦వంశము గల్గిన వంచు నమ్మిమీ
వరమతి నైన యవ్వాలహా ♦ వంశము వర్ణనచేయఁగాఁ దగున్. 475

తే. ఫులహాసుకుఁ దామ్ర యనునింతి ♦ వెలయు రూప
సుగుణ గణములఁ బెంపొంది ♦ క్షోణి మించి

కాంచె నార్గురఁ గన్యలఁ ♦ గాంచనాంగు
లను మనోహారిణులను విలాసవతుల. 476

వ. వారు గృధ్రి, భాసి, శుకి, క్రౌంచి, శ్యేని, ధృతరాష్ట్రిక యనుపేళ్లం బరఁగి రందు. 477

క. అరుణునకుం గృధ్రి యనం, బరఁగెడు సీమంతిని దగ ♦ భార్యామణి యై
గురుమూర్తులఁ గాంచె మనో, హరులఁ గుణగణ్యులను మహాత్ముల బుధులన్.

తే. అందు సంపాతి జ్యేష్ఠుఁ డై ♦ యలరు ననుజుఁ
డొప్పెడు జటాయువును వీర ♦ లొగి సృజించి
రెలమిఁ బక్షుల బహుసంఖ్య ♦ నెనఁగువాని
వినుము తత్సృష్టిఁ దెలిపెద ♦ విమలధిషణ. 479

తే. విజయనామకు లై మహి ♦ వెలయఁ గీర్తి
నొనర సంపాతిసూనులు ♦ ఘనతరాకృ
తిని చెలంగిన కంకాదు ♦ లనఘుఁ డైన
యాజటాయువు సంతతి ♦ యైతనర్చు. 480

వ. భాసి మొదలయిదుగురు కన్యకలు గరుత్మంతునకు దార లై రందు భాసి యనునింతి సుఖ, సునేత్ర, విశిఖ, సురూప, సురస, బల లనునాఱుగురఁ బుత్త్రులం గాంచె. వారి పుత్త్రపౌత్త్రులు పదునాలుగువేలు. వారెల్లఁ బన్నగాహారులు. వారి సంతతి యెం దెందు వ్యాపించియుండు నాయాస్థలంబులఁ దెల్పెద. శాల్మలీద్వీపంబు, దేవకూటాద్రియు, మణిమచ్ఛిఖరంబును, బర్ణమాలంబును, సుకేశ, శతశృంగాద్రులును, గౌరర, పంచశిఖరహేమకూటంబులును, గరుడులచే నావృతంబు లై యుండు. ఈపక్షులలోఁ దక్కిన ముగ్గురసంతతు లులూక, కాక, కుక్కుట, మయూర, కలవింక, కపోత, లావ, తిత్తిర, క్రౌంచ, శ్యేన, సారస, బకంబులు చేరియుండు. ధృతరాష్ట్రి యనుసతీలలామంబు హంసంబులఁ గలహంసలఁ జక్రవాకాదివివిధజలపక్షులం గనియె. ఇర యనునొక్క ప్రమద గరుడునిం బెండ్లాడి ముగ్గురు పుత్త్రికలం గాంచె. లత లతా వీరుధ లని వారినామంబులు తనరు. లత యనునాతి వనస్పతుల కెల్ల జననియయ్యె. అలత సకల గుల్మజాతులం గాంచె. వీరుధ యనుసతివ నానావిధలతాగుల్మంబులఁ బ్రసవించె. మునీంద్రా! సృష్టియం దేకదేశంబు మీకెఱింగించితి. ఇది మారీచసర్గంబు. తెలిసినంత వచింపఁ దగినయంత వచించితి. సర్వంబును దెలుపుట కనేకవర్షంబులు పట్టు. మఱియు. 481

సీ. ధర్మశీల యగుచుఁ ♦ దనరారు నదితి, యా దితి బలశీల యై ♦ ధృతిఁ జెలంగు
సురభితపశ్శీల ♦ గురుతరమాయాస్వభావ యై దనువను ♦ ప్రమద తనరు
ముని! గంధశీల యై ♦ కనుఁ గీర్తిఁ గ్రోధయధ్యయనశీల యనంగ ♦ నవని మించు
గీతశీల యరిష్ట ♦ ఖ్యాతిఁ గాంచినఖశ క్రూరశీల యనంగ ♦ రూఢి నొప్పు
ఆ. క్రోధశీల యగుచుఁ ♦ గొమరారుఁ గద్రువు, శుచితనొప్పు గ్రోధ ♦ శుభచరిత్ర
వినత వాహశీల ♦ వెలయుఁ దామ్రయు ఘాత, శీలయిర దయాభి ♦ శీలయెయగు.
చ. జనములు లోకసంతతికిఁ ♦ జారు భయంకర శీలయుక్తలై
మునివర! పొల్పుమీరుదరు ♦ బుద్ధిని ధర్మమునందు శీలయు
క్తిని బలరూపసంపదలఁ ♦ ద్రిప్రథితామలసద్గుణాప్తిచే
జనులఁ బోలి తత్సుతులు ♦ తత్స్థలి వర్ధిలువార లాయ్యనన్. 483
వ. దేవాసురగంధర్వయక్షరాక్షసపిశాచ పన్నగపశుమృగపతంగవీరుత్తులు దాక్షాయణులవలనను, మనుజకాంతలవలనను గలిగె. దేవాదులు మనుష్యప్రకృతులని చెప్పఁబడుదురు. మనుజులు ధర్మార్థకామమోక్షసాధకు లగుదురు. కావున నీసృష్టి యర్వాక్స్రోత స్సనంబడు. దేవాదులు కార్యసిద్ధ్యర్థము మానుషతనువులం దాల్తురు. ఇది సురాసురాదిజననప్రకారంబు. విస్తరించి యెఱింగించితి. ఇద్ది శ్రోతవ్యంబును గ్రాహ్యంబును నై యుండు. ఈజనన్ప్రకారంబు నెవరు నియమమునఁ బఠింతురు వా రపత్యలాభంబు నొందుదురు. ధనధాన్యసౌఖ్యంబులంగూడఁ బొందుదు రని సూతుండు శాంశపాయనికిం జెప్పె. మఱియును.
ఉ. సూతుఁడు శాంశపాయనినిఁ ♦ శుభ్రశరద్ధిమరశ్మిచంద్రికా
స్ఫీతయశోవిరాజితునిఁ ♦ జెన్నన లారెడు మందహాస మొం
తో తనరార నిట్లను వి♦ఘాతమహాఘము సత్ఫలప్రదం
బై తగునీచరిత్రము మ♦హామునిచంద్ర! వచింతుఁ బ్రీతితోన్. 485
తే. ఇవ్విధమ్మునఁ గశ్యపుఁ ♦ డెనఁగఁ జేసె
సృష్టి నెల్లెడభూతముల్ ♦ చెలఁగుచుండె
స్థావరంబులు చరములు ♦ స్థాపితంబు
లయ్యె వేత్త్వేఱ సంతత ♦ నజుఁడు ప్రీతి. 486
క. భూతము లెల్లెడఁ దమతమ, స్వాతంత్ర్యముతోడ నుండఁ ♦ జనదనివిభులన్
ఖ్యాతిగ నేర్పఱచుట మే, లై తగు నని నిశ్చయించి ♦ యతిమతిభూతిన్. 487
చ. ధరణిసురగ్రహాళికి ల♦తాతతికిన్ మఱి తారకాళికి
ధ్వరములకుం దపంబులకుఁ ♦ బాలకుఁ డీయమృతాంశుఁ డంచుఁ దా
నరసిజగర్భుఁ డిందునకుఁ ♦ జయ్యనఁ బట్టము గట్టె దేవతా

వరగురుఁ డంగిరస్తనయ♦వారవిభుం డగు నంచుఁ జెప్పుచున్. 488

చ. దితిసుతపూజ్యుఁ డౌకవి స♦తిస్థిరబుద్ధి భృగుప్రసూతుఁ డై
క్షితిఁ దగువారి కెల్లఁ బతిఁ♦ జేసెను విష్ణువు నిర్జరాళికిం
బతి యని పల్కె నప్పగిదిఁ♦ బావకుఁ డౌ వసురాజికిం బ్రజా
పతులకు మేటి దక్షుఁ డగు♦వాసవుఁ డౌను మరున్మహాళికిన్. 489

క. దితినందనుఁ బ్రహ్లాదునిఁ, బతిఁ జేసెను దైత్యతతికి ♦ వరవృషవాహాం
కితునిన్ రుద్రులకున్ సా, ధ్యతతికి నారాయణుని ని♦లాధిపుఁ జేసెన్. 490

సీ. దానవావళి కెల్లఁ ♦ దగు విప్రచిత్తి రా జని నిశ్చయించె న♦య్యజుఁడు మఱియు
వరుణుండు విభుఁ డగు♦వారి కెల్లను రాజ వరుఁ డగు ననియె నీ♦వైశ్రవణుఁడు
యక్షరాక్షసపార్థి♦వాళికి ధనమున; కవ్వల వైవస్వ ♦ తాఖ్యుఁడు పితృ
గణపతి యని పల్కెఁ ♦ గాంచన గిరి చాపధారి యౌను బిశాచ♦తతికి భర్త

తే. శైలముల కెల్లఁ దుహినాద్రి ♦ క్ష్మావరుండు
నదుల కెల్ల సముద్రుండు ♦ నాయకుండు
చిత్రరథుఁ డౌను గంధర్వ♦సేనలకును
వాజితతి కెల్ల నుచ్చైశ్శ్ర♦వంబు మేటి. 491

క. గరుడుఁడు పక్షుల కెల్లను, వరుఁ డగు, భూతముల కెల్ల ♦ వాయువు; వృషభం
బరయఁగ నాలకుఁ బతి యుం, చరసి విధాతయు వచించె ♦ నర్హత మీఱన్. 492

సీ. కోఱలు గలజంతు♦కూటంబునకు శేషుఁ డెల్లనాగంబుల ♦ కీశుఁ డయ్యె
వాసుకి; సర్పాళి ♦ పన్నగాదుల కెల్లఁ దక్షకుఁ డధినాథ♦తఁ జెలంగె
సాగర మేఘాది ♦ సంతతి కెల్లను బర్జన్యుఁ డధిపతి♦పట్ట మొందె
నప్సరఃకాంతల ♦ కాకామదేవుఁ డౌ నయనర్తుమాసప♦క్షాదులకును

ఆ. గణితభేదములకు ♦ క్ష్మాపతిసంవత్స
రంబు విరజునకు ♦ రహి సుతుండు
ఘనసుధన్వుఁ డనఁగఁ ♦ గ్రాలెడు నాతనిఁ
బ్రాగ్దిగధిపతినిగ ♦ వరుసఁ జేసె. 493

క. పరమేష్ఠి దక్షిణాశకు, వరునిగఁ గర్దమతనూజు ♦ భాసురసుగుణో
త్కరు శంఖపదుని జేసెను, సరియని యవ్విబుధులెల్ల ♦ సంతస మందన్. 494

క. పతిఁ జేసె రజోనాముని, సుతుఁ డౌనా కేతుమంతు ♦ శోభితగుణునిన్
శతధృతి పడమరదెస క, త్యతులితవిభవంబు పొంగు♦నట్లుగ నెలమిన్. 495

తే. రాజ్యపట్టంబు గట్టె హి♦రణ్యరోము

నకును దుర్ధర్షనూనుం డనఘుఁడు నైన
వానికు త్తరదిక్కును • బూని యేల
ధర్మసంరక్షణార్థమై • ధాత యపుడు. 496

క. మనుజేశుని వైవస్వతుఁ, డనుమనువును జేసె వీర • లందఱుఁ దమి మే
దిని నేడు దీవులను ధర్మనిరతిఁ బాలించువారు • మౌనివతంసా. 497

మ. మనుకాలంబు సమాప్తమైన క్షితిభృన్మాన్యు ల్గతింపంగ న
వ్వనజాతాక్షుని కూర్మిపుత్త్రుఁడు మహీభారంబు దాల్పంగ నూ
తనుఁడై పొల్పుమనుం బ్రజేశతఁ గనం • దాఁ జేయుచుండున్ స్థిరా
వనిభృత్త్వంబున నుండువారు గలరే • యూహింప నీసృష్టిలోన్. 498

తే. రాజసూయంబు నందు నీ • రాజులెల్లఁ
బృథునరేంద్రున కభిషేక • మెలమిఁ జేసి
రతఁడు ధర్మానుసారత • నవని నేలె
వినుము కశ్యపుచరితంబు • మునివరేణ్య. 499

చ. మునిపతి కశ్యపుండు జగముల్ బరిపాలన సేయఁజాలు న
త్తనయుల నీవిధిం బడసి • తన్వి చెలంగనిగోత్రవృద్ధి న
మ్మనమునఁ గోరి శాంతి మహిమన్ దప మొప్పఁగఁ జేసె శ్రద్ధతోఁ
దనయులు గోత్రకర్తలు నితాంతయశస్కులు పుట్టఁగోరుచున్. 500

ఉ. ధ్యానము చేయుచుండిన మహర్షికిఁ దోఁచిరి పుత్త్రరత్నముల్
జ్ఞాననిధుల్ పితామహుని • సాంద్రతరాంశముఁ బూని యిర్వు రా
సూనులఁ గాంచి కశ్యపుఁడు • చోద్యము నందుచుఁ దృప్తి నొందఁగా
మానితరూపశీలమహిమల్ తనరారఁగ బ్రాహ్మణోత్తముల్. 501

తే. అసితవత్సారు లనుపేరు • లమర బ్రహ్మ
వాదు లయి; నిధ్రువుం డను • వాని రేభ్యుఁ
డనెడువానిని వత్సారుఁ • డాత్మజులఁ
గాంచె రేభ్యుఁడు రైభ్యునిఁ • గనియెఁ బ్రీతి. 502

వ. చ్యవనపుత్త్రికయందు నిధ్రువుండు సుమేధసుం డనునాత్మభవునిఁ గాంచె. నిధ్రువునిభార్య కుండపాయినుల కెల్లఁ దల్లి యయ్యె. అసితున కేకపర్ణ యనునతివయందు వసిష్ఠుండు గలిగె. శాంతితుల్యుల కెల్లఁ గూటపురుషుం డై దేవలుండు పేరొందె. నిధ్రువ, శాండిల, రైభ్యు లనుమూఁడుపక్షంబులుగాఁ గాశ్యపులు విభజింపఁబడిరి. ఇంద్రాదిదేవతాధిపతులు దేవతలును గశ్య

పాత్మజులై నెగడిరి. చతుర్యుగంబు లేకాదశవారంబులు గడువ ద్వాపరంబున నాకశ్యపునకు మరుత్తును, నతనికి దముండును బుట్టిరి. దమునకు సధృతి యుదయించె. అతనికి నరుండు, నతనికి వేగవంతుండు, నతనికి బుధుండు, నతనికి దృణబిందువును గలిగిరి. తృణబిందువునకు నలంబుసాగర్భ సంభూత యను నేలావిలయందుఁ బౌలస్త్యకులవర్ధనుం డగు విశ్రవసుండు పుట్టె. బృహస్పతి దేవాచార్యుం డన నెగడె. దేవవర్ణినియుఁ, బుష్పోత్కటయు, వాకయు, మాలిపుత్రిక యగు కైకసియు నను వారు జగత్ప్రసిద్ధ లగు నారీమణులు. వారి సంతానంబు తెలియం గీర్తించెద. 503

తే. దేవవర్ణిని నూనుని ♦ దేవహాని, సదృశ తేజునిఁ గనియె రా♦క్షసునిఁ బోలు
కాయ మొప్పెడువాని స♦ఖండబలునిఁ, ద్రిపదు స్థూలశిరస్కుని ♦ దీర్ఘకాయు.

తే. అష్టదంష్ట్రి, హరిచ్ఛ్మశ్రు, ♦ హ్రస్వబాహుఁ,
బింగళుని, శంకుకర్ణు వి♦భీషణుని, సు
బుద్ధు, వైవర్తు, విజ్ఞాన♦మునఁ జెలంగు
వాని ఘనతమమూర్తిని ♦ భాసురాస్యు. 505

చ. తనయునిఁ గాంచి తండ్రియు ము♦దంబునఁ బల్కెఁ గుబేరుఁ డంచు మే
దినిఁ బొగ డొందు వీఁడు ఘన♦ధీరుఁ డటంచు; మునీ! తదర్థముల్
వినుము శరీర మేర్పడఁగ ♦ బేర మనం జనుఁ గుత్సితార్థమం
దును క్వతిశబ్ద మాట మదిఁ♦దోఁచుఁ గుదేహి కుబేరుఁ డం చొగిన్. 506

క. సుతుఁడొటను విశ్రవసున, కతిశయసుగుణాప్తిచేత ♦ నట్టిం డొటల్
మతిమంతులు వైశ్రవణుం, డితఁ డని పల్కిరి కుబేరు ♦ నెలమి చెలంగన్. 507

ఉ. కోరిక బుద్ధియందు నల♦కూబరుఁ గాంచెఁ గుబేరుఁ డంతటన్
వారిజనేత్ర కైకసియు ♦ బాహుబలాఢ్యుని రావణాసురున్
దారుణుఁ గుంభకర్ణుని సు♦తం దగ శూర్పణఖన్ విభీషణున్
జారుగుణాఢ్యు ధార్మికుని ♦ శాంతమనస్కుని గాంచె నుల్వరన్. 508

సీ. శంకుకర్ణుండు ద♦శగ్రీవుఁ డతిరక్తచికురజాలుం డతి ♦ వికటమూర్తి
పాదచతుష్కుఁ డి♦గ్వదిభుజంబులఁ దగువాఁడు జాత్యంజన♦ప్రభదలిర్పు
వాఁడు లోహితగళ♦భ్రాజితుండు మహాబలాంగుండు రూపబ♦లాదికముల
రాక్షసతుల్యుండు రావణుండు భయంకరాకృతి లోకభ♦యప్రదుండు

తే. నగుచుఁ దనరారుఁ దొలిజన్మ♦మునం దికండె
క్రాలెఁ బదునాఁడవ్రుమహాయు♦గములు జగము

నేలెను హిరణ్యకశిపుఁ డై ♦ లీల మెఱయ
సకల దేవభయంకర ♦ సత్త్వుఁ డగుచు. 509

వ. రావణుం డై దుకోట్లు నఱువదియొకలక్షలు నఱువదివేలవర్షంబు లారాజ్యంబు చేసె నని పెద్దలు చెప్పుచుందురు. 510

చ. సురలను మౌనిపుంగవుల ♦ శూరశిఖామణు లైన రాజులన్
బరవస మొప్పఁ దోలి భయ♦భారము నొందఁగఁ జేసి చంపి కిం
పురుషముఖాదులన్ జదిపి ♦ భూతభయంకరకాలరుద్రున
ట్లురుభయదాకృతిన్ బొలిచె ♦ నుద్ధతి రావణుఁ డుగ్రశౌర్యుఁ డై. 511

చ. వనితలఁ బట్టి తత్పతులు ♦ వందురుచుండఁగఁ గొట్టి నాతులం
గొని చని బంది వెట్టి కడుఁ ♦ గ్రూరనిశాచరకోటియుక్తి మై
మనుజులఁ గీటడంచి కొఱ♦మాలిన కార్యము లెన్నియో మనం
బున కనుకూల మైనగతిఁ ♦ బూని యొనర్చి చరించె నిచ్చమై. 512

ఆ. సాగరాక్షితుల్య ♦ సంఖ్యగా త్రేతాయుగంబునందు రాము ♦ కాంతకొఱకు
నాన గొనిన రావ♦ణాసురు రఘురాముఁ, డని సపుత్త్రికముగ ♦ నణఁచెఁ గడిమి.

తే. ఉవిదపుష్పోత్కటాఖ్యమ♦హోదర ప్ర
హస్తఖరముఖపుత్త్రుల ♦ నతిబలయుతు
లను దమిం గాంచెఁ గుంభీన♦సిని కుమారి
రాక్షసాకారసత్త్వవి♦రాజితులను. 514

సీ. దూషణత్రిశిరులు ♦ ధూర్తువిద్యుజ్జిహ్వుఁ డనుపాలికాఖ్య యై ♦ నట్టిసుతయు
వాక నాఁబడు నింతి ♦ వలనఁ గల్గిరి; క్రూరకర్ము లై బహుపరా♦క్రమసమగ్రు
లై నట్టిపౌలస్త్య ♦ లరయ నీపదుగురు దేవతలకును సా♦ధింపరాని
భీషణబలశౌర్య ♦ భూషణు లజలబ్ధవరసమన్వితు లాత్మ♦భవసమేతు

తే. లగుచు వర్ధిల్లి రవనిలో ♦ యాతుజాతు
లకును పౌలస్త్య లీశు లై ♦ ప్రకటశక్తి
నొప్పు చుందురు సర్వలో♦కోత్తరయశ
మున నెసంగుచు బహుశౌర్య♦ములఁ బొలుచుచు. 515

వ. అగస్త్యవైశ్వమిత్రులను క్రూరబ్రహ్మరాక్షసులు వేదాధ్యయనశీలత నొప్పి, తపోవ్రతంబులఁ బూని యొనర్చుచున్నవారికెల్ల పౌలస్త్యం డగుటై దవికుండు రాజయి వెలింగె. ఇతరరాక్షసులు యాతుధాన, బ్రహ్మధాన, వార్త్ర, దివాచరు లనునాల్గు తెఱంగుల విలసిల్లుదురు. యజ్ఞహర్త లగురాక్షసులు మూఁ

డు తెగలుగ నొప్పుదురు. ఈసత్త్వగణంబుల రూపం బెఱింగించెద. వీరెల్లవృత్తాక్షులును, పింగలాంగులును, మహోదరకాయులును, శంకుకర్ణాష్టదంష్ట్రులు, నూర్ధ్వరోములు, హరితాననులు, ధూమ్రకేశులును, స్థూలశీర్షులు, దీర్ఘబాహువులును, లంబజిహ్వోష్ఠులును, స్థూలనాసికులును, నీలాంగులును, లోహితగ్రీవులును, నతిభాషులును, మహాభయంకరస్వరులును, బరహింసాకరకర్ములును, నందుఁ గొంద ఱన్నభక్షులునుఁ గొందఱు మాంసాశనులును, గొందఱు పురుషమాత్రభక్షకులును, నగుదు రిది రాక్షసగణసామాన్యరూపం బని బుధులు నిశ్చయింతురు. వా రెల్ల బుద్ధిసామ్యంబు లేక పలుదెఱంగుల నుందురు. వారియందు మాయాయుద్ధ నైపుణ్యంబు సామాన్యంబై యుండు మఱియు.

చ. పులహునకుఁ మృగంబులును ♦ భూరిఫణివ్రజముల్ పిశాచపం
క్తులు గజవానరంబులును ♦ క్రూరమృగంబులుఁ గిన్నరావళుల్
గలిగెను; మౌని యాక్రతువు ♦ కాంతను గోరమిఁ బుత్త్రిపౌత్త్రిసం
కులత నెసంగకుండెఁ దన♦కుం గలజ్ఞానము వాంఛనొంచుటన్. 517

తే. అత్రివంశము నెఱిఁగింతు ♦ నతఁడు బ్రహ్మ
లందు మూఁడవవాఁడు; త♦దంగనలొగి
సుందరాంగులు సద్గుణ ♦ శోభితలు ప
తివ్రతలు వానిసంతతిఁ ♦ దెలియ వినుము. 518

వ. భద్రాశ్వునకు ఘృతాచి యను నప్సరస తొలికళత్త్రం బయ్యె నామె దశపుత్త్రికల నొక్కకొడుకుం గనియె. భద్రయు, శూద్రయు, మద్రయు, శలభయు, మలదయు, బలాహలలును, గోచలపయుఁ, దామరసయు, రత్నకూటయుఁ, బ్రభాకరుండును ననునామంబులం బరఁగిరి. ఈప్రమద లెల్ల నత్రిపత్నులయి రందు.

ఆ. మద్రయందుఁ గనియె ♦ మౌని యశస్కునిఁ
జారుమూర్తి సోము ♦ శశధరు; మును
రాహు వేచి మ్రింగ ♦ రయమున రా మూర్ఛ
భీతి నొందె నట ర♦వియుఁ గలంగి. 520

చ. తను వతికంప మొంద వ్యథఁ ♦ దాళఁగ లేక దివంబునుండి య
వ్వనరుహమిత్త్రుఁడుం బుడమి ♦ పైఁ బడుచుండఁగ నంధకారముల్
ఘనతర భీకరాకృతిని ♦ గాంచి సమస్తము నావరింపఁగాఁ
దన మది నన్ని యొక్క ప్రభఁ ♦ దా నవు డత్రి సృజించె శక్తి మై. 521

చ. ఖరకిరణా! శుభం బగును ♦ గాక యనన్ మునివాక్యశక్తి నం

బరమున నుండి క్రిందఁ బడు ♦ భానుఁడు తొల్లిటియట్ల స్వస్థితిం
బెరసె ధరిత్రి నత్రిముని ♦ పేర్కొనఁ జాలెడు గోత్రబృందముం
బరఁగఁగఁ జేసె నాత్మగుణ♦భవ్యులఁ గాంచెను నాత్మజన్ములన్. 522

ఉ. వారలలోన సర్వగుణ♦వర్ధితకీర్తులు బ్రహ్మవాదు లు
ర్వీరమణప్రపూజితులు ♦ వేదవిదుత్తము లార్యధర్మసం
ధారనమగ్రు లుత్తములు ♦ భాసురతేజులు యోగనిష్ఠు లీ
ధారణి వారిఁ బోలుగుణ ♦ ధాఘను లెంచను లేరు చూడఁగన్. 523

తే. దత్తదుర్వాసు లిరువురు ♦ తరుణి యొకతె
వారిసోదరి యిమ్ముప్ప ♦ రార యనఁగ
ఖ్యాతిఁ గాంచిరి పుత్త్రయు♦గ్మము గుఱించి
పద్య మొండు పఠింతురు ♦ ప్రౌఢమతులు. 524

చ. సరసిజనాభు నంశమున ♦ త్ర్యాస్థలి నుద్భవ మొందె నత్రిభూ
సురునకు శాంతమూర్తి పరి♦శుభ్రయశశ్శరదిందుచంద్రికా
పరివృతదిగ్వధూమకుట ♦ భవ్యకలుం డఖిలార్థవేది నుం
దరతనురాజితుండు కరు♦ణానిధి పుణ్యసముద్రుఁ డెంతయున్. 525

క. దత్తాత్రేయుం డనఁగ ను, దాత్తమతిం దనరుచుండుఁ ♦ దదనుజుఁ డలరున్
జిత్తజరిపు నంశమున గు, ణోత్తముఁ డై వేత్త యగుచు ♦ నురుతేజమునన్. 526

తే. శ్యావముద్గరముఖులు ది♦వ్యప్రకాశుఁ
డైన జ్యేష్ఠున కాత్మజు ♦ లైరి మఱియుఁ
గశ్యపుఁడు నారదాహ్వయుఁ ♦ గాంచెఁ బర్వ
తాఖ్యుఁడు నరుంధతియుఁ గశ్య♦పాత్మజను లె. 527

క. మునివరుఁడు వీరి మానస, తనయులఁ గాఁ గాంచె నంతఁ ♦ దరుణిని సహజా
తను నారదుఁడు వసిష్ఠుం, డనువానికి భార్యగాఁగ ♦ నలరుచు నొసఁగన్. 528

తే. ఊర్ధ్వరేతస్కుఁ డై యొప్పి♦యును విధిగతి
నారదుఁడు దక్షుశాపమ్ము ♦ భూరిభయద
మును దగం బొందె నిర్జర ♦ దనుజవరుల
కొకట సంగ్రామ మయ్యె ము ♦ న్నొక్కసారి. 529

చ. దురమునఁ బోరు చుండి రణ♦దుర్యుల శాత్రవులం జయింపఁగా
భరముగ నుంట లోకములఁ ♦ బాలన సేయుట మాని వాసవుం

దురుతరశక్తిలేమి యట•నుండఁగ వర్షములేమి మానవో
త్కరములు భీతి నొందఁ గని • తాన వసిష్ఠుఁడు యోగశక్తిచేన్. 530

చ. ఫలముల మూలికావితతి • భవ్యసుగంధిలతావిశేషముం
గలుగఁగఁ జేసి మానవులఁ • గాచెఁ, దపస్స్ఫురణప్రభూతది
వ్యలతలనుండి కాఱుమృదు • లామృతముం దమి దీఱఁ ద్రాగి స
త్ఫలముల మెక్కి మానవులు • తన్విఁ జెలంగిరి మౌనిచంద్రమా. 531

క. వనజాక్షియరుంధతి మౌ, నిని సంతోషింపఁ జేసి • నెమ్మిఁ గుమారుం
గనియెన్ శక్తిసమాహ్వయు, ననుపమయోగప్రసిద్ధ • నర్కప్రభునిన్. 532

తే. అతఁ డదృశ్యంతి యందు న•శ్యనఘమూర్తిఁ
గాంచెను బరాశరుని మౌని•కాంతు నమలు
నతఁడె స్మృతికర్త సకల•వేదాంతవేత్త
దివ్యచారిత్రయుక్తుండు • దేవసముఁడు. 533

శుకమహాముని సంతతి.

క. తనయుని ద్వైపాయనుఁ దను, మునికులతిలకుని సమస్త•భూతసమునిఁ గాం
చెను గాల్యయందు నాఋషి, ఘనకీర్తియు ధర్మవేత్త • కరుణాత్ముఁడు నా. 534

ఆ. అతఁ డరణ్య యనెడు•సతియందుఁ శుకాఖ్యుఁ, దనయు విమలగుణవి•తాను జ్ఞాన
వారిరాశిఁ గనియె • వారిజలోచనఁ, బీవరిని సతండు • పెండ్లియాడి. 535

తే. వరుస భూరిశ్రవాఖ్యునిఁ • బ్రభువు, శంభు
కృష్ణగౌరసమాఖ్యుల • నెలమిఁ గనియెఁ
బుత్త్రిపంచకమును నొక్క•పొలఁతిఁ గీర్తి
మతి యనెడుదాని సద్గుణ•మాననీయ. 536

వ. అయింతి బ్రహ్మదత్తునకుఁ దల్లియు నణుహామునికి భార్యయు నయ్యె. శ్వేత, కృష్ణ, పౌర, శ్యామ, ధూమ్ర, చం, డోమ్మద, దారిక, నీలనామంబులఁ, బరాశరగణం బష్టవిధం బయ్యె. ఇంక నింద్రప్రమితి సంతతి నెఱింగించెద. వసిష్ఠునకు ఘృతాచి యనునామాంతరము గల కపింజలియందుఁ గుణీతి యనుపుత్త్రిందు గలిగె. అతఁ డింద్రప్రమితి యనఁ బ్రసిద్ధుం డయ్యె. వృథుతనూజాత నతండు కళత్త్రంబుగా గ్రహించి వసు వనుకొడుకుం గనియె. అతని కుపమన్యు వనునామం డుదయించె. అతని పుత్త్రు లౌపమన్యవు లనంబరఁగిరి. వారెల్ల నేకాక్షేయులు వాసిష్ఠు లనం దగుదురు. ఈరీతి వాసిష్ఠులు పదునొకండువిధంబు లైరి. మునీంద్రా! బ్రహ్మమానసపుత్త్రి లైనమంత్రగురు విఖ్యాతు లై వంశ

కర్తలై త్రిలోకంబుల నేలం జాలు పుత్త్రులం గనిరి. వారి పుత్త్రపౌత్త్రప్ర
పౌత్త్రులెల్లఁ ద్రిలోకంబులయందు వ్యాపించి యుందు రనిసూతుండు చెప్పుటయు.

మ. విని మౌనుల్ పరమప్రమోదభరితో ♦ ద్వేగాంతరంగంబులన్
మునిపూజ్యుం డయి సత్పురాణవిదుఁ డై ♦ మూర్తీభవజ్ఞాని యై
మన మాబ్రహ్మపదాంబుజంబులఁ దగన్ ♦ మాన్యుండు నై పొల్చునా
తుని సర్వార్థవిదున్ మనోజ్ఞగుణసం♦దోహున్ గతాహంకృతున్. 538

చ. కనుఁగొని పల్కి రిట్లు ముని♦కాంత! వచింపుము దక్షపుత్త్రి యై
తనరు సతీసమాఖ్య హిమ♦ధామునిపుత్త్రిక యై యుమాహ్వయం
బున జనియించె నేల పితృ♦పుత్త్రిక యై తగు మేనకాంబయం
దొనర ద్వితీయజన్మమును ♦ నొందుట కేమి యవశ్యకార్యమో. 539

తే. పితరులకు మేనకాంబ యే ♦ విధితనూజ
యయ్యె వా రెవ్వ రెవ్వరో ♦ నెయ్య మలర
నీవిధం బంతయును దెల్పు ♦ మా విచిత్ర
మిద్ది సతిగోత్రజాత యై ♦ యెనఁగు టెల్ల. 540

వ. మైనాకుండు దౌహిత్త్రుండును, పార్వతి దౌహిత్త్రియు, నేకపర్ణయు, నేకపాట
లయు నను నిరువురును పితరులకుఁ బుత్త్రికాపుత్త్రికు లైన తెఱంగును వినిపిం
పుము. సరిద్వర యగుగంగ వీరందఱకంటె హిమవంతున కగ్రపుత్త్రిక యని
విందుము. 541

క. వినిపింపవలయు నీవా, ర్తను దేశికువలనఁ దృప్తి ♦ దైవారంగా
విని నాఁడవో యాతీరున, మనమలరఁగఁ గరుణచెలఁగ ♦ మాన్యతపోధన్. 542

చ. వినఁ గడువేడుకయ్యె నిఁక ♦ విశ్రుతయోగరతా! మహాత్మ! నీ
కనుపమయోగసిద్ధి చెలు♦వారెడుఁ గాక పితృప్రశంస గా
వున నిట శ్రాద్ధపద్ధతియుఁ ♦ బుత్త్రికులా పితృదేవతాళి కే
ఘనమతు లుద్భవించిరో య♦ఖండదయన్ వినిపింపఁగాఁ దగున్. 543

క. పితరులకుఁ బితృత్వం బే, గతి గల్గెనొ పేరు లెట్టు ♦ గాఁ గల్గెనొ యీ
వితతి యెల్లఁ దెలియఁ జెప్పుము, పితృసంతతి వినఁగఁ గోర్కె ♦ వెలసెడు మాకున్.

చ. మన మతిభక్తిచే సబహు♦మానముగాఁగ నొసంగు పిండముల్
మనమునఁ దృప్తి నింపఁ బితృ♦మండల మూర్ధ్వజగంబు లందుఁ బెం
పున నివసించువారలె వి♦భూతిదలిర్పఁగ నేమిహేతువో
కనఁబడ కుంటకున్ దివిని ♦ గ్రాలెదు వారల సంఘ మెద్దియో. 545

క. నరకమున నుండు పితరు లై, వరివరాకో వారిశీల♦వైభవ మెట్లో
పరికింపఁ జిత్రముగఁ దోఁ, చు రహిం దెలియంగఁ బలుకు♦ సుగుణనిధానా. 546

చ. తనజనకుండు నాతనికిఁ♦ దండ్రియుఁ దండ్రికిఁ దండ్రితండ్రి యీ
ఘనపితృవర్గ మెప్పగిదిఁ♦ గా సుతుఁ డిచ్చెడుపిండదానముం
గొని పరితృప్తి నొందుఁ బితృ♦గోత్రమునామము లుచ్చరించి యి
య్యన నరుఁ డిచ్చుతర్పణ జ♦లాదులు నెట్టులు చేరు వారలన్. 547

చ. నరకమునందు నుండి పితృ♦నాథులు మానవకోటివాంఛితం
బరసి యొసంగు టెట్లు; నర♦కాలయులై తగువారినామముల్
కరుణ దెలంగఁ జెప్పుమ యిఁ♦కన్ దివినుండెడు నట్టి దేవతా
వరులఁ బితృవ్రజంబు నతి♦ భక్తిని గొల్చుట యెవ్విధంబొకో. 548

ఉ. నీవు బహుశ్రుతుండ వని♦ నిశ్చయ మయ్యెను మామనంబులం
గావున నన్యశాస్త్రములఁ♦ గ్రమ్మఱఁ జూడఁ డటంచుఁ దెల్పఁ గీ
వే వెన మాకుఁ దృప్తి యగు♦నట్లు వచించిన నట్లు తెల్పుమా
పావనచిత్త, సూతముని♦ భద్రము నీ కగు నెల్లకాలమున్. 549

చ. అన విని మౌనిచంద్రముల♦ నందఱఁ గాంచి కృపారసంబు పొం
గిన గతి గా గభీర మయి♦ కేవల దేశికభక్తిసాంద్ర మై
తనరు ఘనార్భటిం బలికెఁ♦ దత్త్వవిదుత్తములార! మీ రెఱుం
గనివిషయంబులుం గలవె♦ కాంచినచో శ్రుతిశాస్త్రసంతతిన్. 550

తే. ఐన వచియించువాఁడ నె♦య్యమున నెంత
విన్నవాఁడనొ మదిని ని♦ల్పితినొ యెంత
యంతయును శ్రద్ధ మీఱ మీ♦ రాలకింపుఁ
డనుచు గురుపాదభక్తిచే♦ ననియె నిట్లు. 551

వ. దేవమాను లగుపితరు లెల్ల మన్వంతరంబులఁ బుట్టుచుందురు. అతీతానాగతు లగువారు క్రమంబున శ్రేష్ఠకనిష్ఠు లనం బరఁగుదురు. గతమన్వంతరంబులఁ బితరులు దేవతలం గూడి యంతరించిరి. వర్తమానస్థితి నొందియున్న వారి తెఱం గెఱింగించెద. వీరిని శ్రాద్ధక్రియలందు శ్రాద్ధదేవుం డగుమనువు ప్రవర్తింపఁ జేసె. బ్రహ్మ దేవతలం బుట్టించి నన్నుం బూజింపుఁ డని పలికె. సర్వదేవతాస్వరూపుం డగుబ్రహ్మను విడిచి ఫలాభికాంక్షు లితరులఁ బూజింతురు. ఆ తెఱం గెఱింగి బ్రహ్మదేవుండు. 552

తే. సప్తసంజ్ఞలు మూధులు♦ గష్టజీవి, తులును నాదరుగా కని♦ పలికెఁ గ్రోధ

వివశహృదయంబులఁ గోప♦వృత్తమెంచి, భీతచేతస్కులై వార♦లాతురమున.

క. తెలియక చేసినపనికై, యలుగం దగునయ్య శార♦దాధిపతీ! మ
మ్మెలమిం గావు మటం చని, పలికినఁ గరుణయుఁ జెలంగఁ ♦ బ్రతివిధిఁ దెలిపెన్.

క. నాయానతి మీఱితి రిఁక, నీయెడ వ్యభిచారదోష ♦ మెక్కెను మీపైఁ
బ్రాయశ్చిత్తము చేసినఁ, బాయును దద్విధము మీకుఁ ♦ బలికెద వినుఁడీ. 555

చ. తనయులచెంత కేగి ప్రమ♦దంబున నిమ్మతి యెద్ది చెప్పుఁడీ
యని యడుగం జనుం దనయు♦లప్పుడ చెప్పుదు రవ్విధంబు దా
నిని యొనరింప నీయఘము ♦ నెట్టనఁ బాయును జ్ఞాన మబ్బు నం
చని పరమేష్ఠి పల్క విధి ♦ యానతి చొప్పున దేవతావళుల్. 556

చ. శతధృతి యేవిధిం జనఁగ ♦ నంతన చెప్పఁగ నాజ్ఞ యిచ్చె నా
గతిఁ జని యర్హరీతి నుతి♦కాండముఁ గాంచి తనూజులార! వే
ప్రతికృతిఁ దెల్పుఁడీ యనిన ♦ వారలకుఁ శ్రుతిధర్మరీతిగా
మతివిభవంబు పేర్మి ననుమానము వీడఁగఁ దెల్పి రంతయున్. 557

తే. వాఙ్మనఃకర్మజము లనఁ ♦ బరఁగునవ్వి
యనినఁ దనయులతోడ నె♦య్యంబుమీఱఁ
బల్కి రుపలబ్ధసంజ్ఞులై ♦ వారిజభవు
పల్కుఁ దగ నెంచి యోజించి ♦ ప్రౌఢభణితి. 558

క. సాధకబాధకములు దగ, బోధించితి రమలవిధిని ♦ బొందితి మిట మీ
యాధారంబున జ్ఞానము, బోధకు లగుమీకు మేము ♦ పుత్త్రులము చుఁడీ. 559

తే. జ్ఞానధర్మవైరాగ్యముల్ ♦ నూనులార
మాకుఁ దెలుపుఁ డటం చని ♦ మఱియు నడుగు
దేవతలఁ గాంచి పరమేష్ఠి ♦ తృప్తిమీఱఁ
బలికె దేవతలార! మీ ♦ పలుకు నిజము. 560

చ. తనయులతోడ నెప్పలు కు♦దారమతిఁ వచియించి తీర లో
య్యన నది యట్టులే యగు మ♦హామతు లాభవదీయపుత్త్రికుల్
పొనరఁ బితృవ్రజం బనెడు ♦ భూరి నుతిం గను వారు వారికిఁ
గనికరమెప్ప నీవరముఁ ♦ గాంచెదు నర్హత నే నొసంగితిన్. 561

తే. బ్రహ్మ పలికినగతిఁ బితృ♦త్వంబు దేవ
తనయులకుఁ గల్గె విబుధులు ♦ తనయు లైరి
గాన నివ్విధిఁ దండ్రులు ♦ మాను లైరి

తనయు లెల్లరు వారికిఁ ♦ దండ్రు లైరి. 562
క. పరమేష్ఠి పలికె మఱియును, ధరణి నెవండేని వీరిఁ ♦ దన్పెడు వేళన్
గురుతరభక్తిన్ విడిచిన, సురరిపు లాఫలముఁ గుడిచి ♦ శోభిలువారల్. 563
తే. శ్రాద్ధములచేతఁ బితరు లా♦రాధితు లయి
సోము సంతోష పఱతురు ♦ సోముఁ డలరి
యెల్లలోకంబులను బ్రీతి ♦ యొనఁగ వృద్ధిఁ
బొందఁ జేసెడు వాఁడు స♦త్పురు చంద్ర. 564
చ. పితరుల కెల్ల సోముఁ డను♦ఏరుఁడు మేటియు నై చెలంగు న
ప్రతిమగుణాఢ్యుఁ డాతనిని ♦ శ్రాద్ధవిధిం బరితృప్తుఁ జేయ నీ
క్షితి గలసర్వభూతములఁ ♦ జేతనయుక్తిని బొందఁ జేయుచున్
సతతము వృద్ధిఁ జేయుఁ దరు♦జాతముఁ దీఁగెల నాతఁ డెంతయున్. 565
ఉ. పుష్టిని గోరి భక్తిమెయిఁ ♦ బూనుచు లెవ్వరు శ్రాద్ధముల్ సము
త్కృష్టవిభూతిఁ జేయుదురొ ♦ తృప్తిని బొంది యతండు ప్రీతి మై
నిష్టఫలంబు లిచ్చి పరి♦తృప్తి నెసంగఁగఁ జేయుఁగాన న
ర్వేష్టదు లైనయప్పితరు ♦ లెప్పుడు పూజ్యులు మానవాళికిన్. 566
తే. పిండములమూఁట నెవ్వారు ♦ పితృవరులను
గోత్రనామమ్ములు స్మరించి ♦ కుతుక మలరఁ
దృప్తిఁ జేయుదు రాపితృ♦దేవతలును
వారిపితరులఁ దృప్తు లై ♦ గారవింత్రు. 567
క. వనజభవుం డిటు శాసన,మును మును గావించె దాన♦మును నధ్యయనం
బును దపమును శాసించెను, వినుసంయమివర్య! బ్రహ్మ ♦ విధి కృత్యంబౌ. 568
తే. జ్ఞానమొసఁగుదు రాదేవ♦సూను లనుచు
బ్రహ్మ వచియించెఁ గాన దే♦వతలు తనయు
లమర తనయుల్లు నావార ♦ లమరపితరు
లయినవిధ మిత్తెఱంగు సం♦యమివతంస. 569
మ. అని యీరీతిని సూతుఁ డెంతయు ముదం♦బారన్ సురబ్రహ్మవా
దనితాంతాశయు మొప్పఁ జెప్ప విని సాం♦ద్రం బైన మోదంబునన్
మును లయ్యా! మునివార మెట్టు లలరెన్ ♦ ముం దెట్లు సోమప్రవ
ర్ధనముం గాంచిరి తేటతెల్లముఁగ వృ♦త్తాంతంబు వే చెప్పుమా. 570
క. నిరతిశయజ్ఞానంబును, గురుతరభక్తియును శ్రద్ధ ♦ కోర్కులు దేనం

బరిపక్వము లగు దానిం, గరుణ వచియింపఁ బూని ♦ గంభీరోక్తిన్. 571

క. వచియించె నాతఁ డమ్ముని, నిచయంబుం గాంచి యోమును♦లప్రభులారా
రుచిరతరం బీప్రశ్నం, బచలిత మతు లలర వినుఁడ♦టంచుం బేర్మిన్. 572

ఆ. పలికె దీని మున్ను ♦ దానవగురువును
శంయునాముఁ డడిగె ♦ సాధుభణితి
నుత్తరంబుఁ జెప్పె ♦ నొగి వచించెద నది
మీకుఁ దృప్తినించుఁ ♦ గాక యిపుడు. 573

చ. సురగురుఁ జూచి భక్తిదగ ♦ నూనుఁడు శంయుఁడు వల్కెఁ దండ్రి మీ
రరసి వచింపుఁ డీపితరు ♦ లంచుఁ జెలంగెడువార లెవ్వరే
కరణి జనించినారొ పితృ♦కల్పన మెట్లొకొ వార లెంద ఱ
ధ్వరముల నెట్లు గాచెదరొ ♦ వాన మ దెచ్చటఁ జేయుచుందురో. 574

సీ. ఎవని నుద్దేశించి ♦ యీఁ దగుఁ బిండోదకంబులు దానఫ♦లం బదేమి
తీర్థంబులందు న♦దీతీరములయందు శ్రాద్ధంబు సేయ న♦క్షయఫలంబు
గలుగు నంచువచింత్రు♦గాన నవ్విధ మెట్టులొక్కొ యెచ్చట శ్రాద్ధ ♦ మురుతరంపు
శ్రద్ధ మై నొనరించి ♦ త్మానురుం డఖిలార్థసిద్ధిని బొందుఁ ♦ దచ్ఛుద్ధకాల

తే. మెద్ది విధి యెట్లు తద్విధి ♦ నెవ్వ రనున
రించి యొనరించిరో శ్రాద్ధ♦రీతి యెల్ల
వినఁగఁ గౌతూహలం బయ్యె ♦ వే వచింపు
మానుపూర్విగ ననుటయు ♦ నూనుతోడ. 575

చ. కరుణ చెలంగ గీష్పతి య♦ఖండతర ప్రతిభావిశేషసుం
దరుఁ డతిగోప్య మై పరఁగు ♦ ధర్మ మెఱుంగఁగఁ గోరి పుత్త్రుఁ డీ
కరణిని బ్రశ్న చేసె నని ♦ గారవ మొప్పఁగ బాలకా! మనో
హర మిది ప్రశ్న ముత్తరము ♦ నట్టిద యై తగు నాలకింపుమీ. 576

చ. ధరణి దివంబు స్వర్గమును ♦ దారకలున్ దెసలున్ గ్రహంబులున్
ఖరతరశీతరశ్ములు ప♦గల్ నిశ లిట్టివి భాగహీన మై
పరఁగ జగంబు నట్టియెడ ♦ బల్విడిఁ జీఁకటి గ్రమ్మి యంతటన్
నిరతిశయప్రతాపమున ♦ నెట్టన రాజ్యము నేలుచుండఁగన్. 577

తే. కటికచీఁకటి గల్గు న♦కాలమందు
నొకఁడె కూర్చుండి నియతి మై ♦ నుగ్రతపము
బ్రహ్మ గావించె లోకైక ♦ పాలనంబు
గోరి యన విని దేవేంద్ర♦గురువుతోడ. 578

ఉ. అచ్చెరు వయ్యె వేదనిధి ♦ వైయె సకలాగమపారదృశ్వుఁడై
యిచ్చ సమస్తలోకముల ♦ నెంతయు నేర్పునఁ బుట్టఁ జేయుచున్
ముచ్చటఁ గాంచి మోదమున ♦ మున్నెడు నప్పరమేష్ఠి యేలొకో
సచ్చరితా! తపం బటుల ♦ నల్పెను గారణ మెద్ది? చెప్పవే. 579

మ. అనినన్ సూనునిభాషణంబులకు నెయ్యంబున్ మనస్తృప్తియున్
అనురాగంబును బొంది యిట్లనియె సన్నా! చాల గంభీర మై
తనరెం బ్రశ్నము దీని కుత్తరమునుం ♦ దాదృగ్విధం బై యొనం
గినఁ గాదే పరితృప్తి నించు విను మీ ♦ కీర్తింతు సర్వంబునున్. 580

తే. తపము లెన్నొవిధంబులఁ ♦ దనరు వాని
యందుఁ జూడంగ యోగంబె ♦ యలరు మేటి
యగుచుఁ గావునఁ బరమేష్ఠి ♦ ధ్యానయోగ
శక్తిఁ దనరారి సృజియించె ♦ జగములఁ దఘి. 581

సీ. భూతభవ్యజ్ఞాన♦ముల లోకముల వేదముల లోకనాథుఁడా ♦ సలిలజార్భ
కుఁడు పుట్టఁగాఁ జేసెఁ ♦ గోరిక లోకసంతానులై భాస్వరు ♦ లైనయట్టి
వైరాజు లనఁబడు ♦ వారు పొల్చిరి; పైని దపముతోఁ గూడుచుఁ ♦ దనరుయోగ
యుక్తుఁడై బ్రహ్మ యు♦ద్యుక్తుఁడై దేవాళిఁ బుట్టించెఁ జిరకాల♦సుఁను జెలంగు
తే. వారి నవ్వార లాది దే♦వత లనంగఁ
బరఁగి సత్కాంతి భాసురుల్ ♦ ప్రబలసత్త్వ
లఖిలకామదు లర్చనీ ♦ యాంఘ్రులు నయి
పొలిచి సప్తవిధంబుల ♦ నిలిచిరి దివి. 582

వ. ఆసప్తగణంబులలో మూఁడమూర్తంబులు, నాలుగు సమూర్తంబులు. అమూర్తగణంబులు మూఁడు నుపరిభాగంబునను, వానిక్రింద సమూర్తగణచతుష్టయంబును నివసించు. వానిక్రింద సామాన్యదేవతలును, వారిక్రింద భూమియు నుండు. ఇదియె లోకపరంపరాప్రకారంబు. లోకంబునందు దేవతలు వృష్టిని గలుగఁజేయుదురు. దానఁ బర్జన్యుండు పుట్టు. అతనివలన నన్నంబును, దానివలన లోకులును గలుగుదురు. సోముని సన్నంబును సంయోగంబున నాప్యాయితుం జేయుదురు గావున లోకుల కాదేవతలు పితరు లనం బరఁగుదురు. వారు మనోవేగులును, స్వధాభుక్కులును, సర్వకామపరిష్కృతులును, లోభమోహభయసమన్వితులును, నిశ్చింతులును, శోకవర్జితులును నగుదురు. 583

తే. వీరు యోగంబు విడనాడి ♦ హరిదర్శ, నీయలోకంబులను బొంది ♦ నెమ్మినుండు
వారు పితరులచరిత మీ♦రీతిఁ జెల్లు, నింక దేవతలమహత్త్వ ♦ మెఱుకపఱతు.

చ. ఘనతరపుణ్యమూర్తులు ని♦కామ తపోనిరతుల్ మహామతుల్
వినుతయశోవిరాజితులు ♦ విచ్యుతమోహులు నైనవారలే
కనుఁగొన దేవవర్యులు, యు♦గంబులు వేలు గతింప బ్రహ్మకుం
గనఁ దగి బ్రహ్మవాదు లనఁ♦గా నలరారుదు రాత్రివిష్టపుల్. 585

చ. మరల సురోత్తముల్ విమల♦మానసు లై ఘనయోగ మూని మా
త్సరరహితు లై పయిం వెలుఁగు ♦ దేవత లై మఱి మోక్ష మొందు వా
రరయ సమూర్తమూర్తములు ♦ నొగతులం విడనాడి యోగసం
భరితమనంబులం బ్రబలి ♦ వారు నశింతురు మౌనిచంద్రమా. 586

తే. మించు వెలుఁగున దివిని న♦మందితముగఁ
గనఁ బడినయుల్క నశియించు ♦ క్షణములోన
నట్లె క్రమమున యోగబ♦లాతిశయము
మాఱ నశియించువారు సు♦మీ దివిజులు. 587

చ. తనువుల నెల్ల మాని మది ♦ దార్ఢ్యమునం దనరారు యోగయు
క్తిని విమలంబు నై సుకృత♦గేయము నై తగుమోక్షమందు వా
రనుపమసౌఖ్యరీతిఁ జెలు♦వారుదు రెల్లనముల్ జవంబునం
జని కడలిం దమిం గలిసి ♦ సంతస మందుచుఁ బొంగురీతిగన్. 588

క. గురుపూజాక్రియలం యో, గరతిం బొందుదురు దేవ♦గణవర్యులు వా
రు రహిం శ్రాద్ధక్రియలం, బరితృప్తులు నైన యోగ♦బలమున సోమున్. 589

క. అలరం జేయుదు రెంతయు, జలజారియుఁ దృప్తినొంద ♦ జగములు మూఁడుం
గలవిలపా టొందక ని, ర్మలగతి సుఖ మొందుఁ గాన ♦ శ్రాద్ధము భక్తిన్. 590

క. ఒనరింపం జను యోగం, బునఁ బితరుల కెల్ల యోగ♦ము సుమీ ముఖ్యం
బని తెలియవలయు నయ్యది, యొనరింపక యున్న సౌఖ్య ♦ మెప్పుడు జగతిన్.

సీ. అతిథుల నియుతసం♦ఖ్యాకుల నన్నదానమున సంతృప్తకు♦నసులఁ జేయఁ
గలుగు నేసత్పుణ్య♦ఫలమది మంత్రజ్ఞ నొకనిఁ దృప్తుని జేయ ♦ నొగిఁ జెలంగు
మంత్రజ్ఞులను లక్ష♦మహితాత్ములను దృప్తిఁ జేసిన నేపుణ్య♦సిద్ధి గలుగు
స్నాతకు నొక్కని ♦ సంతృప్తుఁ జేసినఁ గలుగు వీరందఱఁ ♦ గడఁగి భక్తిఁ

తే. దృప్తిఁ జేసిన నేఫల♦మెసఁగు నద్ది
యోగనిరతాంతరంగుని ♦ నొకనిఁ దృప్తుఁ

జేయ నలరారు సకలవాం♦ఛితము లబ్బుఁ
గాన యోగియె పూజ్యుండు ♦ మానవులకు. 592

చ. అరయ గృహస్థముఖ్యు లగు ♦ నందఱకంటెను సర్వరీతులం
బరినుతి గాంచు యోగి, యప♦వాదము నొందినవాఁడు లోభి త
స్కరుఁడును నాస్తికుండు గత♦కర్ముఁడు వెండియు నెవ్వఁడేని యో
గరతునిఁ బూజసేసి గత♦కల్మషుఁ డై తరియించుఁ బాపముల్. 593

చ. అని వచియించె ధాత మును♦పట్టిమహాత్మునియందు సర్వస
జ్జనులు బితృప్రజంబులును ♦ సమ్మదచిత్తము లొప్ప గౌరవం
బు నెఱపుచుందు రెంతయుఁ బ్ర♦భూతవు వర్షముచేతఁ గర్షకుల్
మనమున సంతసంబు గను♦మాడ్కిని గావున యోగిశ్రేష్ఠుఁ డా. 594

చ. ధరణిసురేంద్ర! శ్రాద్ధమున ♦ ధ్యానసమన్వితు లై చెలంగుభూ
సురుల నిమంత్రణంబునకుఁ ♦ జొక్కపుభక్తిని జెప్పఁగాఁ దగున్
బరధన హర్త లై తనరు ♦ బ్రాహ్మణు లర్హులు గారు జ్ఞానసం
స్ఫురణమునన్ వెలింగెడు ద్వి♦జుండె కదా పితృతృప్తికిం దగున్. 595

శా. ధ్యానస్ఫూర్తిఁ జెలంగువాఁడు తనయుం ♦ డై నం దదీయాత్మజుం
డై నం జెప్పఁగ వచ్చు నన్యకుసురేం♦ద్రాలాభముం గల్గినన్
ధ్యానస్ఫీతుఁడు నట్టియాత్మజుఁడు ని♦య్యం బొప్పఁగాఁ జిక్కఁడే
మౌనీంద్రా! తమి బ్రహ్మచారి గుణస♦న్మాన్యున్ వరింపం దగున్. 596

చ. అతఁడు లభింపఁడేనియు గృ♦హస్థుని శాంతమనీషు నెన్నినం
బితరులు తృప్తి నొందుదురు ♦ పెంపు వహించిననిష్ఠ నేకపా
దత శతవత్సరంబులు ని♦తాంతదృఢం బగుభక్తిచేఁ దపం
బతిశయసక్తి సల్పిన మ♦హాత్మునికంటెను యోగి యెక్కుఁ డా. 597

వ. మునీంద్రా! ప్రథమపితృగణంబు తెఱంగెఱుకపఱచితి. ఈగణంబు సర్వలోక క్షేమమ్ములం గోరుచుండు. ఇంకఁ దక్కినగణంబుల తెఱంగును వాని నివాసస్థలాదికంబు లెఱింగించెద నిట్లు బృహస్పతి వచించి మఱియుఁ గుమారున కిట్లనియె. 598

క. పితృగణము లేడు గల వం, దతనువు లౌ మూఁడు నాలు ♦ గగు సతనువు లీ
క్షితిపైని వెలుఁగుఁ దద్విధ, మతిశయకరుణన్ వచింతు ♦ నన్నా! వినుమీ.

తే. వారిపుత్త్రులు పౌత్త్రులు ♦ వసుధయందు
సంతతిని బెంచి లోకంబు ♦ సంతరించి

శాశ్వతం బగుపదమున ♦ సమధికమగు
భూతి నలరారుదురు లస♦న్మూర్తు లగుచు. 600

ఆ. అందమూర్తులయిన ♦ యప్పితరులు విరా, జాఖ్యఁ దైనబ్రహ్మ ♦ కాత్మజన్ము
లగుటవలన వార ♦ లైరి పై రాజులు, యోగసిద్ధిఁ గాంచు♦చుందు రెపుడు. 601

క. వారలు యోగబలంబున, సారసరిపుఁ దృప్తుఁ జేసి ♦ శ్రాద్ధంబులచేఁ
గూరిన తృప్తిం గాంచుచు, భూరిత రైశ్వర్యమహిమఁ ♦ బొలుతురు తనయా.

క. శతపత్త్రివైరి యెంతయుఁ, బితృతర్పితుఁ డగుచు మరల ♦ స్వీయబలమునన్
క్షితి నాప్యాయిత జేయును, నుత! యివ్విధి లోకరక్ష ♦ సారిదిం గాంచున్. 603

ఉ. మేన యనంగ నొప్పెడు న♦మేయతనూవిభవాఢ్య వారికిన్
మానసపుత్త్రియై తమి హి♦మక్షితిభృద్వరుఁ బెండ్లియాడి న
త్మానుని గాంచె రూపగుణ♦శోభితు గోత్రవరున్ మహాత్ము నిం
పై నుతి కెక్కుశీలమున ♦ నొ ననఁ జాలెడువానిఁ బూన్కి నై. 604

క. అతఁడు మైనాకుం డని, భూతలమున ఖ్యాతిఁ బొంద ♦ భూధరవరుఁ డై
చేతోజాతసమానుం, డౌతనయునిఁ గ్రౌంచనామ♦కాద్రిని గనియెన్. 605

తే. పార్వతియు నేకపర్ణ యన్ ♦ ప్రమద యేక
పాటలయు నాఁగ విఖ్యాతిఁ ♦ బరఁగుమువ్వురు
కన్యకలు మేనకాంబకుఁ ♦ గలిగి రందు
నేకపర్ణయు న్యగ్రోధ ♦ మెలమిఁ గొలిచె. 606

తే. ఏకపాటల రుచిరమై ♦ యొనఁగుపాట
లమును దమి నాశ్రయించె స♦య్యుమయు భక్తి
సకలలోకేశు, సర్వజ్ఞు ♦ సర్వగతుని
భర్తఁ బడయంగఁ గోరి త♦పంబుచేసె. 607

వ. లక్షదివ్యసంవత్సరంబులు దేవదానవులకుం గూడ నొనర్పరానియట్లేక పర్ణాహారయయి యేకపర్ణ తపం బొనరించె. పాటలయు నేకపర్ణ యొనరించినట్లు తపంబుచేసె. పార్వతియు నిరాహారయై నియమంబునఁ దుస్తర తపంబుఁ జేయ దల్లి యగుమేనాదేవి కూఁతుంగాంచి యిట్టి తపంబు వలవ దుడుగుమని నిషేధించిన మాతృస్నేహంబున నేదిచేయుటకుం దోఁపక యూరకుండె. నిరుక్తప్రకారంబుగ నుమ యనుపేరు ముల్లోకంబులయందుఁ బ్రసిద్ధం బయ్యె. ఆ కుమారికాత్రయసముద్భూతంబె యీస్థావరజంగమాత్మక ప్రపంచంబు. ఈ ముప్వురు తరుణులు సృజించిన జంతుజాలాదికంబును ధరిత్రి ధరించుచుండు. మఱియు. 608

ఉ. వారలు యోగనిర్మలత♦వస్ఫురణంబునఁ బొల్పు మీఱి గం
భీరమనీషులై సకల ♦ విద్యలనేర్చి వయస్స్థిరత్వమున్
భూరివివేకమున్ దనరఁ ♦ బొల్పును గాంచుచు బ్రహ్మవాదితన్
గారవ మంది లోకములఁ ♦ గాంచిరి శాశ్వతకీర్తి నెంతయున్. 609

చ. స్మరరిపుపత్నియై దివిజ ♦ మండల పూజ్యతఁ జెన్నుమీఱి నుం
దరవరరూపశీలములఁ ♦ దద్దయు నొప్పి తపోబలంబునం
బరఁగి మునీంద్రసేవితము ♦ భద్రదమై తగుదివ్యపాదపం
కరుహయునై యుమాతరుణి ♦ గ్రాలెను మువ్వురిలోనఁ జేర్మితోన్. 610

తే. దత్త, శోణను లనువారు ♦ తనయులైరి
పార్వతికి నంత నసితుసి ♦ భార్య యయ్యె
నేకపర్ణయు నసితుండు ♦ హిమవదద్రి
యెలమి నొసఁగిన కన్యకఁ ♦ దృప్తిఁగొనియె. 611

వ. అంతఁ గొంతకాలమున కేకపర్ణయు. 612

క. దేవలుఁ డనుసుతుఁ గనియెను, భావజసమరూపు జ్ఞాని ♦ భాసురు విమలున్
వావిరిఁ దండ్రియుఁ బొంగఁగ, భావము రంజిల్లఁ దపన♦భాస్వత్తేజున్. 613

తే. పుత్రికాత్రయమందును ♦ బొలుచు నేక
పాటల శతశలాకుని♦వరకుమారు
దివ్యరూపుని బ్రహ్మణ్యు ♦ దివిజపూజ్యుఁ
బెండ్లియాడెను దండ్రియుఁ ♦ బ్రియము నొంద. 614

క. తనయు లను శంఖలిఖితుల, ఘనుల నయోనిజులఁ బ్రీతిఁ ♦ గాంచెఁ గుమారా!
విను మట్లు తుహినభూధర, తనయలు విఖ్యాత లైరి ♦ ధాత్రీస్థలిలోన్. 615

క. అందఱిలోనం బార్వతి, సుందరతనువిభవసుగుణ♦శోభిని యగుచున్
డెంద మలరించె శంకరు, నిఁ దగ నరమే నొసంగి ♦ నెమ్మి నతండున్. 616

చ. అతిశయవత్సలత్వమున ♦ నాలును భర్తయు మన్మథాంబక
క్షతిహృతధైర్యసారు లయి ♦ సంతతసౌఖ్యమహాబ్ధిఁ దేలుచున్
శతమఖుఁ డంచి మత్పదము ♦ శౌర్యమునన్ గ్రహియింపఁ జాలువాఁ
డతివిభవాఢ్యుఁ డొక్కరుఁ డ♦హో యుదయించునొ యేమిసేయుదున్. 617

చ. తనయుఁడు రుద్రవీర్యమునఁ ♦ దప్పక పుట్టు నతండు లోకపా
లనచతురత్వ మందుట వి♦లాసము కాదె యిఁ కేమి సేయఁగాఁ
జనునొకొ యంచు దొట్రిలెడు ♦ స్వాంతముతో వెతఁ గుంది హవ్యవా

హానుఁ బిలిపించి యిట్లనియె ♦ నాతురతన్ దడబాటుమాటలన్. 618

చ. హుతవహా! యిప్పుడే కదలి ♦ యొప్పుగ దగం జని చంద్రశేఖరుం
దతులితశక్తి నొప్పునఁగు ♦ నాత్మజునిన్ సృజియింపఁ బూని వి
చ్యుతరతిఁ గూడియుండు సతి ♦ నొయ్యన దానికి నంతరాయమున్
మతి విభవంబు పేర్మి నను♦మానము వీడి యొనర్చి రమ్మిటన్. 619

క. ఇది గమ్య మిది యగమ్యం, బిది యద నిది కాదు సమయ ♦ మే యనుటయు నీ
కొదవదు కద నీవరుగం, గఁ దగని చో టెందునేని ♦ గలవే వహ్నీ. 620

క. అని పలికి యట్టె యుబ్బించిన వహ్నియు ముందుఁ గలుగు♦ చే టెఱుఁగక యిం
ద్రుని పనుపునఁ జని శంకరుఁ, గనియెన్ స్మరబాణతాప ♦ గత ధైర్యు వెసన్.

ఆ. కంతుకేళిఁ జొక్కి ♦ గాఢానురాగర, సంబు పులకలెత్త ♦ స్వాంత మలర
నున్న లోకనాథు ♦ నన్నుతాంగునిఁ గని, నంతఁ గరళకంఠుఁ ♦ డది యెఱింగి. 622

చ. సరగున లేచి పార్వతిని ♦ జయ్యనఁ ద్రోచి యమోఘవీర్యమున్
ధరణిపయిన్ దగన్ విడిచి ♦ తా నవు డచ్చోటు వాసి పోవఁ గా
గిరివరపుత్త్రి కామణి వి♦కీర్ణమనస్సుఖ యై జవంబునన్
బరిసరసీమఁ గాంచెఁ గ్రుధ ♦ వహ్నినిఁ గృత్రిమరూపసంయుతున్. 623

క. కని కోపవహ్నిరోచులు, కనుఁగొనలన్ వెడలుచుండఁ ♦ గాఁ బల్కె దురా
త్మ నినున్ శపియించెద వే, కొను మిదె నాశాపఫలముఁ ♦ గుందుము దానన్.

మ. సతియున్ భర్తయుఁ గూడియున్నతఱి ని♦శ్శంకం జనన్ రాదు దు
ర్గతి వాటిల్లును బోయినన్ స్మృతులు వ♦క్కాణించు సిబ్బంగి నీ
చత నీవిచ్చటు చేర వచ్చితివి నీ♦చందంబు చూడంగ నా
మతి నిన్నున్ శపియింపఁబూనెడుఁ గృపన్ ♦ మన్నింపఁగా రాదికన్. 625

చ. పరశివవీర్య మప్రతిమ ♦ భాసుర మై వర మై యమోఘ మై
సురుచిర మై చెలంగునది ♦ క్షోణిపయిం బడి వ్యర్థమాయె పా
పరత! హుతాశనా ఖల జీ♦వంబునఁ దాల్పుము గర్భమందు నీ
పరయక చేసినట్టి పని ♦ కా నిది యర్హము దండనం బనన్. 626

మ. గిరిజాశాప మమోఘమం చెద నెఱిం♦గం గాన వైశ్వానరుం
డురుదుఃఖంబున నక్కటా! పరుల నా ♦ నూహల్ వినన్ రాదిఁ కే
వరుసన్ గర్భభరంబు మోయఁ దగు నె♦బ్బంగిన్ వ్యధన్ బాధికొం
దు రహీన్ దిక్కగువార లెవ్వ రని యు♦ద్భూతార్తిమగ్నుండు నై. 627

క. చేయునది లేక హుతవహుఁ, డాయురుతరవీర్య మెల్ల ♦ నాత్మకరమునన్

హా యనుచుఁ దిగిచి తాలిచెఁ, బాయని దుష్కర్మ మెట్టి ♦ భంగిగ నైనన్. 628
క. చిరకాలం బిటు వై శ్వా, నరుఁ డాగర్భంబుఁ దాల్చి ♦ నయహితభణితిన్
సరిదుత్తమ యగుగంగా, తరంగిణిని గాంచి పలికెఁ ♦ దత్తఱపడుచున్. 629
ఆ. గర్భధారణమునఁ ♦ గడిఁది శోకం బేను, దాల్చుచున్నవాఁడ ♦ దయఁ దెలంగ
నన్నుఁ గాచుపొంటె ♦ నాగర్భమును దాల్పు, మంబ! లోకజనని ♦ యనుచు వేఁడి.
క. మఱియుఁ హుతవహుఁ డిట్లను, గఱకంఠుని వీర్య మిద్ది ♦ గావున నీకుఁ
గఱదలు వింతగఁ గలరె యిఁక, నెఱిఁ గాఁ డుదయించుఁ గీర్తి ♦ నెలకొల్పు భువిన్.
చ. అన విని పాపహారిణి మ ♦ హానది యాతని మోముఁ జూచి యి
ట్లనియె హుతాశనా! భవద ♦ హార్యమహాద్భుతశక్తి వీడి యీ
వనటఁ గృశింప నేలొకో శి ♦ వప్రకటాయతవీర్య మెల్ల నీ
వనువునఁ దాల్చెదన్ భయముఁ ♦ బాసి సుఖంపుము చింతఁ బాయుమీ. 632
ఆ. అనుచు భయము వాపి ♦ యాగర్భమును దాల్చె, దహ్యమానదిత్త ♦ తం జెలంగి
గంగ సకలలోక ♦ కల్మషధ్వంసిని, వహ్నిభీతి నెల్లఁ ♦ బాపుపొంటె. 633
శా. గంగా శైవలినీసుశీతలమహా ♦ గర్భంబు దీప్తాగ్నినాఁ
గం గాల్చెన్ శివవీర్య మద్భుతగతిన్ ♦ గష్టంబునం దాల్చి త
త్సంగత్యంబు భరింప రామి నదియున్ ♦ దద్గర్భముం బాఱ వై
చెం గాంతం బగునొక్కతావున జని ♦ చెం బుత్త్రుఁ డర్కప్రభన్. 634
ఆ. శంభుహవ్యవహన ♦ జాహ్నవీతనయుఁడై
శౌర్యసాహసనిధి ♦ శాంతమూర్తి
సకలలోకభూరి ♦ సంతాపహరుఁ డయ్యెఁ
బార్వతియును బ్రీతిఁ ♦ బరిఢవిల్ల. 635

వ. ఇట్లు కుమారుండు జనించిన నాకాశం బెల్లఁ బతత్త్రిసంకులం బై యొప్పె మెఱయునట్లు దివిజవిమానంబులతో నిండి యద్భుతంబుగఁ జూపట్టె. మధురస్వనంబుల దేవదుందుభులు మ్రోసె. సిద్ధచారణాదులు పుష్పవర్షంబుఁ గురిపించిరి. గంధర్వాప్సరసలు పాటల నాటలం బ్రమోదంబుఁ జూపిరి. సకలదేవగణంబు లరుదెంచి రాతనిదివ్యతేజస్సు దానవుల వెలవెలపాటొందించె. అప్పు డరుంధతి తక్కఁ దక్కిన ఋషికాంత లభ్యంగనాదుల నాతనిం బోషించి రామహాహుండు షణ్ముఖంబుల వారలం బ్రీతులం జేసెఁ గావున షణ్ముఖుండనియు, దానవుల దర్శనమాత్రంబున శోషింపఁజేయుట స్కందుం డనియుఁ, గృత్తికల చేతఁ బెనుపఁబడుటఁ గార్తికేయుం డనియుఁ బెక్కునామంబులం బరఁగు.

అంత నతనివదనగహ్వరంబునుండి యపరాజిత యనుశక్తి జ్వాలామాలాకుల యై యుదయించె. విష్ణు వతనికిఁ గ్రీడార్థము గరుడునివలన మయూరకుక్కుటంబులఁ బుట్టించి యొసంగె. సరస్వతి మహావీణ యొసంగె. వాయువు పతాకంబును, బ్రహ్మ దీర్ఘాయుర్దాయంబును, శంభుఁ డమోఘశక్తియు నొసంగిరి. షణ్ముఖుండు విలాసంబుగఁ గ్రౌంచగిరిని భేదించుటయుఁ ద్రిలోకకంటకుం డగుతారకాసురుం బరిమార్చుటయుఁ గాంచి దేవత లందఱు తృప్తహృదయు లై దేవసేనాధిపత్యమునం దాతని నభిషేకించిరి. బహువిధనామంబులం బొంది కుమారుండు సకలనిర్జరపూజ్యుం డయ్యె. 636

తే. ఎచ్చట మరీచి వసియించు • నచ్చట జను
లతనిపుత్త్రులు సోమపు • లనఁగఁ బరఁగు
చుందు రహార్య వ్యోమయానంబు • గాంచి దేవ
పూజనంబులఁ గొను చుంద్రు • మునివతంస. 637

తే. వారు బర్హిషదులు నాఁగ • వసుధ సోమ
పులు నటంచును విఖ్యాతిఁ • బొందువారు
వారిమానసకన్య యై • వలిని గీర్తిఁ
జెన్నుమీఱెడు నచ్ఛోద • సిద్ధచిత్త. 638

క. అచ్ఛోద మనెడుకొల నిల, స్వచ్ఛాంభఃపూర్ణ మగుచు • సాధువరులు త
న్నిచ్ఛఁ దిలకింపఁగా భం, గచ్ఛటలం జెన్నుమీఱఁ • గాఁ జూడ నగున్. 639

క. ఆకన్యక తనపితరుల, నేకాలమునందు నైన • నేవిధి నైనన్
జోకఁ గనుంగొనరామికి, నై కలవలపడుచు నుండు • ననవరతంబున్. 640

చ. మనమునఁ జింత నొందుచు సమావసుఁ డన్ ఖచరున్ మహాత్ము నై
లుని బితృత్వ వరించెఁ దమి • గోల దృగంచల యైన యద్రికా
ఖ్యను వరియించి యాతఁడును • గ్రమ్మ విమానము నెక్కి పోవ న
మ్మునివరుఁ డట్టిచోట నతి • గాఢమునన్ వరియించెఁ దండ్రిగన్. 641

ఆ. అతివ యిట్టు వ్యత్యయమగుకార్యముచేయ, దానఁ బాతకంబు • దవిలెఁ గాన
నూర్ధ్వగతిని వీడి • యురుగతిఁ బడఁ జొచ్చె, నీచలోకమునకు • నేది యపుడు.

మ. కరుణం బ్రోవఁగదయ్య తండ్రి యనుచున్ • గాఢవ్యథన్ వేఁడ నం
బరమందుం ద్రివిమానముల్ త్రసకణ • ప్రాయంబు లై బాలనుం
దరరీతిం జెలువారి కానఁబడె నుద్గామప్రభాధుర్యు లై
పరమప్రీతిఁ జెలంగు నాపితలు భాస్వన్మూర్తు లొప్పారఁగన్. 643

తే. అంతఁ దెలువారు సూక్ష్మ మా ♦ నాకృతులను
పహ్నిపహ్నిని జేర్చిన ♦ పడువునఁ గనఁ
బడిన నాయింతి యచ్ఛోద ♦ పలికెఁ గాన
రయ్య నాతప్పు మన్నింప ♦ రయ్య కరుణ. 644

క. అని పలికి యవాఙ్మురసున, మనమునఁ దగుదీనవృత్తి ♦ మలయుచు నుండం
గనఁబడు చున్నం గనుఁగొని, యనుకంపం బలికి రిట్లు ♦ లని యప్పితరుల్. 645

క. తరుణీ భయపడకు వసు౦, ధరఁ బొంద పటన్న నువిద ♦ ధైర్యస్ఫూర్తిన్
బరిపరి వారలఁ గని భ, క్తిరతిఁ వందనము సలుపఁ ♦ దివిరి పితరులున్. 646

చ. తనయను భ్రష్టవైభవ ను♦దారకృపం గని వ్యత్యయంపుఁ గా
ర్యనిరతి నిట్లు దుష్ఫలము ♦ నందితి వమ్మరో దేవకోటి యే
తనువునఁ గర్మముల్ సలుపు ♦ దానిన పొందును దత్ఫలంబు వే
మనుజులు దేహముఁ వదల ♦ మానక పొందుదు రాఫలంబులన్. 647

ఉ. కావున నీవు మర్త్యమునఁ ♦ గ్రమ్మఱఁ బుట్టి తపం బొనర్చి పెం
పావహిలంగ వర్తనువు ♦ నచ్చట వీడి ఫలంబు నొందు మో
హో వరవర్ణినీ వదలు ♦ నొక్క స్వకీయము లైనకర్మముల్
నీవు విచార మొందకుము ♦ నెమ్మిని బొందెద విప్పదంబునున్. 648

చ. మఱియు వచించి రప్పిత ల♦మావసువుఁ ధరఁ బుట్టుఁ బ్రీతి యే
డ్తెఱ సుత వై జనించి నృప♦శ్రీ ముద మందఁగఁ జేసి నీవు క్ర
మ్మఱ నిట రాఁగ నిప్పదము ♦ మానక పొందఁగ నా శుచిస్మితా
యఱమఱలేక తెల్పఁబడు ♦ నవ్విధ మంతయు నాలకింపుమీ. 649

వ. ద్వాపరంబునం దష్టావింశతిసంఖ్యాకయుగంబున మత్స్యయోనిజ వై యమా
వసువునకే తనూజాత వై యద్రిక యనుంగుఁ బుత్త్రిక వై పుట్టి పరాశరమహా
మునివలన నొక్క సుతునిం బడయుదాన వామహాముహుండు వేదంబును నాల్గు
భాగంబులుగ విభజించు మఱియు శంతనునివలన విచిత్రవీర్యచిత్రాంగదు లను
నిరువురు పుత్త్రుల ధర్మజ్ఞుల సత్త్వబలాధికులం బడసి మరల నీలోకంబులం బొం
దెదవు. పితృదేవతల యం దనాదరంబు గలిగి యుండుట నిట్టికుత్సితజన్మంబు
నీకు సంప్రాప్తం బగు. ఎవనియందుఁ బితృభావన నునిచితి నాతనికిం గుమారిక
వై యద్రికయందె పుట్టి కొంతకాలము మర్త్యలోకంబున నివసించి యాదట
నిప్పుణ్యగతి నొందెద వని పలికి రంత నాతరుణి దాశేయి యనం బుట్టె. సత్య
వతి యనునామాంతరం బామెకుం గలిగె. అప్పితృదేవతలు విరాజు లనం

బరఁగుదురు. అగ్నిష్వాత్తు లనం దగుపితరులు భాస్కరసంకాశ ప్రభాభాసమానులు. వారి దానవయక్షరక్షోగంధర్వకిన్నరభూతసర్పపిశాచంబులు ఫలంబులం గోరి యర్చించుచుందు. వీరెల్లఁ బులహపుత్త్రిలు. వీరికిఁ గుమారిక పీవరి యనం బరఁగు. ఆలలనామణి యోగిని యై యుండు. ఇరువదియొనిమిదవద్వాపరంబున మహాయోగి యగువ్యాసుఁడు జనించు. ఆవ్యాసున కరణ్య యనుభార్యయందు విధూమాగ్నితుల్యప్రకాశుం డై పరాశరకులోద్ధారకుం డగుశుకుం డవతరించు. అమ్మహామునివాలుం డాపితృకన్య యగుపీవరియందు నైదుగురు కొడుకులఁ బరిశ్రుతులఁ గృష్ణ, గౌర, ప్రభు, శంభు, భూరిశ్రుతు లనువారిని గాంతిమతి యనుకూఁతునుం గాంచు. ఆకుమారిక బ్రహ్మదత్తునకు జననియు నణువాలునకు భార్యయు నగు. ఇట్లు పితృగణంబులు మూఁడు వక్కాణింపఁబడియె. ఇంక మిగిలిన నాల్గుగణంబుల వివరింతును. 650

క. హవిష్మంతునకు స్వధ యనియెడు, సతివలన సుతులగుచుఁ గావ్య•లనఁదగి పితరుల్
దితిజారిలోకమునఁ బెంపు తగఁ జ్యోతిర్విశేష•మూర్తులు తనరన్. 651

క. చెలువారుదు రప్పితరుల, ఫలసిద్ధిని గోరి విప్ర•వరు లెల్లను ని
ర్మలకర్మములను గొల్తురు, ఫలదానమునందు వీరు • వలఁతులు పుత్త్రా. 652

తే. వీరిమానసకన్య యై • వెలసె నొక్క
చారుగాత్రి యోగోత్పత్తి • సంజ్ఞ దనర
నామెను సనత్కుమారుండు • హర్షమెనఁగ
శుక్రునకు నిచ్చె సనమునై • సుకతి యలరె. 653

సీ. భృగువంశవర్ధని • యగణితసద్గుణ యేకశృంగాహ్వ యు•హితమనోజ్ఞ
భామినియయి కడుఁ • బ్రఖ్యాతివహియించె సత్స్వయు మరీచి • శాత్మజాతు
లయి మానితాత్మకు • లైరి మానవు లెల్ల నంగిరసునిపుత్త్రు • లైనయట్టి
పితరులుసాధ్యసం•వృద్ధి గాంచిరి మును వారుపహూతు లన • ప్రబలకీర్తి

తే. నంది దివమందు వెలసిరి • యువనిపతుల
గణము లెల్లను వారలఁ • గాంచి మిగులఁ
గొలుచు చుందును ఫలసిద్ధిఁ • గోరి వారి
మానసకుమారి యలరె స•న్మాన్యశీల. 654

క. ఆవనితయును యశోదా, పావనవిఖ్యాతి నొందె • బహువిఖ్యాతుం
డై వఱలెడు ఖట్వాంగున, కావరవర్ష్మనియె తల్లి • యయ్యెఁ గుమారా. 655

వ. ఖట్వాంగుని యజ్ఞంబున మున్ను మహాష్టులందఱు గాథాగీతంబులు పలుక వగ్ని

వలన శాండిల్యుఁ డుదయించె. యజమానతుల్యుం డగుదిలీపుని దేవతలు కొ
నియాడిరి. మఱియు. 656

సీ. ఘనుఁడు గర్దముఁడను ప్ర♦జాపతిపుత్త్రుఁ డౌ పులహమహర్షికిఁ ♦ బుత్త్రులైరి
వారె యాజ్యపు లన ♦ వాసిగాంచిరి యట్టి పితృవర్యు లనువైశ్య♦బృందమెలమి
ఫలములఁ గోరి యు♦పాసించువీరికి మానసాత్మజ యయ్యె ♦ మానితాంగి
విరజాభిధాన పృ♦థ్విని పేరవర్యుఁ డగు ఖ్యాతిఁ గన్నయయాతి ♦ యనునృపతికిఁ
తే. దల్లి యయ్యెను నహుషుని ♦ యుల్ల మలరఁ
జేయఁ జాలుకళత్రమై ♦ చెలఁగె మఱి వ
సిష్ఠపితరులు సకలులన ♦ శ్రేష్ఠనామ
మున నెసంగిరి తద్వార్త ♦ మొనసి వినుము. 657

వ. వారు హైరణ్యగర్భమానసపుత్త్రులు. వారిని శూద్రు లుపాసింతురు. వారి మానసకుమారిక నర్మద యనంబరఁగు నదీవతంసంబు దక్షిణాపథగామినియు నగునానది భూతగణంబులఁ బవిత్రులఁ జేయుచుండు. పురుకుత్సుని వరించి త్రసద్దస్యునిఁ గనియె. ఇప్పితరుల యభ్యుపగమనంబు కొఱకు మనువు శ్రాద్ధంబులఁ బ్రవర్తింపఁ జేయు. ఇట్లు పితృగణంబుల యానుపూర్విక యెఱింగి స్వధర్మంబు ననుసరించి శ్రద్ధచే శ్రాద్ధంబులు చేయవలయు. 658

తే. ఎల్లపితరులమది నుల్ల♦సిల్లఁ జేయు, రాజతము లైనపాత్రముల్ ♦ రజతయుక్త
పాత్రములు నైనఁగాన స♦త్పాత్రములను, బిండదానముచేయంగ♦ వెలయు ఫలము.
తే. అదియు నాగ్రయణోత్తరా♦యణములందు, నశ్వమేధఫలంబిచ్చు♦నగ్నిసోముఁ
బితరులను బ్రీతిఁ జేయునే♦విమలబుద్ధి, యతనివంశంబు వృద్ధియై♦యలరుచుండు.
క. మనుజుం డెవ్వఁడు పితరులఁ, దనవంశమువారిఁ బింద♦దానంబునఁ దృ
ప్తినిఁ బొందఁజేయు నాతని, కనువుగ సంతతియుఁ బుష్టి ♦ హర్షము గలుగున్.
చ. కడఁగి సురుందు దేవతల♦కార్యము మానినఁగాని యవ్విధిన్
విడువఁగరాదు వంశపితృ♦విశ్రుతకార్యము నెవ్వడైన నే
ర్పడఁ బితృదేవకృత్యములు ♦ పర్యము లై తగు నైన నందు నొ
ప్పెడుపితృకార్యముల్ చెలఁగు ♦ విశ్వయశోభరితంబు లై తగన్. 662
క. సురతృప్తికంటెఁ బూర్వమె, గురుపితృసంతృప్తియే త♦గుఁగ జేయఁగ ని
ర్జరసంతతికంటెను బితృ, వరు లతిబలహీను లౌటఁ ♦ బట్టి కుమారా. 663
తే. సూత్త్రయోగంపుగమనంబు ♦ సురలకంటెఁ
బితరులకు స్వల్పమై యుండు ♦ విప్రసిద్ధ

తపముచే మానవులు తృప్తిఁ ♦ దగును జేయ
నదియె వారలకెల్ల నా♦ప్యాయనంబు. 664

వ. పితరుల నెవరు తృప్తి నొందింతు రట్టివారి కఖలసంపద లొడఁగూడు. పురుషులును స్త్రీలును యథావిభవంబుగ స్వవంశాభివృద్ధికై వారిఁ దృప్తినొందింపవలయు. పితరులు మూర్తిమంతులు నాల్గుతెఱంగులు. మూఁడుగణంబుల మూర్తిమంతులు. వారిని దేవతలుగూడ శ్రాద్ధంబులఁ దృప్తిపఱతురు. ఇంద్రాదిదేవత లెల్లఁ బ్రాంజలులై, తద్గతమానసులై, విశ్వేదేవతలను, సికత, పృశ్నిజ, శృంగి, కృష్ణ, శ్వేతాంబుజాదులను యథాన్యాయంబుగఁ బూజింతురు. మేఘ, మరు, దృషిహ్మాదినిర్జ, రాత్రిప్రముఖముని, యక్ష, పక్షి, నాగ, కిన్నర రాక్షసాదులును, పితరులును, పితరుల సకలవాంఛాభిపూర్తికై పూజింతురు. మఱియు. 665

సీ. అమ్మహాత్ములును శ్రా♦ద్ధాదుల సంతృప్తి నొంది స్వవంశ్యుల ♦ కొగి సమస్త
వాంఛితంబుల నిచ్చు♦వారుపితామహుల్ ముక్తిని మఱియోగ♦మును విరాగి
తను బ్రీతి నిత్తురు ♦ తనరు నైశ్వర్యమ్మె యోగ మనఁగ భువి ♦ నొనర నట్టి
దైనయోగైశ్వర్య ♦ మనునది లేకున్న మోక్ష మెవ్విధిఁ గల్గు ♦ మోక్షధర్మ
తే. మన్నిధర్మంబులను బెద్ద ♦ యనఁగఁ దగును
బితరులకృపను మోక్షంబు ♦ నతులితంబుఁ
బొందఁ జాలుదు రీద్యులు ♦ సుందరవర
మణికటంబాటికములఁ గు♦మారతిలక. 666

వ. మఱియుఁ బితామహులు సకలరత్నంబుల నిత్తురు. హంసబర్హిణసంయుక్తంబులును, ముక్తావైడూర్యమహితంబులును, గింకిణీకాజాలమండితంబులును, సకలవిమలపుష్పఫలవిరాజితంబులును, నగువిమానసహస్రంబుల నొసంగుదురు. సంతాన, పుష్టి, స్మృతి, మేధా, రాజ్యారోగ్యంబులను గూడ నిత్తు రని కుమారునకుం జెప్పి బృహస్పతి మఱియు నిట్లనియె. 667

—— శ్రాద్ధకల్పము. ——

కవిరాజవిరాజితము. పితరులకెల్లను♦ వేడ్క నొసంగుచుఁ♦బృథ్విఁ జెలంగును రాజతమై
హిత మగుపాత్రము ♦ హీనఫలప్రద♦మెవ్వఁడు దానిన యప్పితరుల్
మతిఁ దలపోయుచు ♦ మన్ననఁ గాంత్రు కు♦మార! తదీయకథాకథనం
బతిశయపుణ్యద ♦ మై తగురాజత ♦ మౌఘనపాత్రముఁ జూడవటా. 668

క. దానిని విప్రుల కిచ్చిన, చో నిఁకఁ జెప్పంగ నేల ♦ శుభఫల మనుచున్

మానవు లాన్వర్గంబును, జానుగ లోఁగొండ్రు ముక్తి ♦ సాధ్వీ! గన నగున్. 669

ఆ. రజతదాన మొసఁగి ♦ ప్రజఁ గాంచి పితరుల
దయకుఁ బాత్రుఁ డౌచుఁ ♦ దనరు మనుజుఁ
డట్టిపాత్రవరము ♦ నందె కదా మును
వృథ్వి పిమకఁ బడియెఁ ♦ బితృతతి కయి. 670

చ. వినుము కుమార! కృష్ణమృగ ♦ విశ్రుతచర్మము చెంత నుండినన్
బనివడి దాన మిచ్చినను ♦ భక్తిమెయిం దమిఁ గూరుచుండినన్
దనుజులబాధ పోవు మది ♦ ధైర్యము గల్గును బ్రహ్మతేజమున్
గొనకొని చేరుఁ బుత్త్రిలను ♦ గోగణముల్ మిఠి మీఱి యబ్బెడున్. 671

ఆ. తనను కనక, రజత ♦ దౌహిత్ర, తిల, కుత
పములు నాఁగఁ బరఁగు ♦ వస్తువులును
మఱి త్రిదండి యోగ ♦ మహితుండు శ్రాద్ధంబు
నందు ముఖ్యములుగ ♦ నమరి యుండు. 672

క. ఘనపైతృకమున విధియే, సనాతనము బ్రాహ్మ్యము నయి ♦ సంతస మిడు న
త్తనయాయుఃకీర్తుల ని, చ్చును మఱియును శ్రాద్ధవిధుల ♦ చొప్పిదె వినుమా.

వ. ఆగ్నేయభాగంబున వేదిస్థానంబు ప్రశస్తంబు. అయ్యదియు రత్నిమాత్రంబును జతురస్రంబునుగ నుండవలయు నట్లొనరించిన ధాన్యాయుష్యారోగ్యాదుల నిచ్చు. అందు మూఁడు గర్తంబులును, మూఁడు ఖాదిరదండంబులు నరత్నిమాత్రపరిమితంబులుగ నొనరించునది. గర్తంబులు ద్వాదశాంగుళాయతంబులుగ నుండవలయు. ఆజ, గవ్యపయస్సులతోడ, నుదకంబుతోడను బరిశుద్ధి చేయవలయు. ఇద్ది పితృతృప్తికరం బగు. ఇట్లొనరించు మానవుం డిహాముత్రసుఖంబులం బొందు. త్రిషవణస్నాతుం డై యెవండు పితరుల యథావిధి మంత్రంబుల నర్చించు నతం డశ్వమేధఫలంబుఁ బొందు. మఱియు నాగర్తంబుల నమావాస్యయందుఁ జతురంగుళంబులుగఁ ద్రిన్నప్తసంస్థంబులుగ నొసరించి పితరుల నారాధించునది. 'అట్టివారికిఁ బుష్టిస్థైర్యసంతత్యాయుర్వృద్ధులు గలుగు. పలుకు లేల యపవర్గంబుగూడఁ గలుగు. ఇంక "దైవతేభ్య" యనుమంత్రంబును శ్రాద్ధాద్యవసానంబులఁ ద్రిరావృత్తులు పఠించునది. పిండనిర్వపనంబున సమాహితుం డై ధ్యానించి జపించినఁ బితరులరాకయు రాక్షసులపోకయుఁ గలుగు. 674

ఆ. పిత్ర్యమంత్ర మిద్ది ♦ ప్రియభక్తుల జపింప
వలయు మూఁడుకాల♦ములఁ జెలంగి
బ్రహ్మవాదు లయిన ♦ బ్రాహ్మణులను గూడి
సకలవాంఛితములు ♦ సమకురు భువి. 675

క. రాజ్యంబు గోరు మనుజుఁడు, పూజ్యం బగుదీనిఁ బఠన♦మును జేయఁగ సా
మ్రాజ్యము కరబదరం బగు, నిజ్యకుమారా! వచింతు ♦ నింకను వినుమా. 676

క. ఏమంత్రమ్ము జపింపఁగఁ, గామమ్ములు సిద్ధి నొందుఁ ♦ గడఁగి పితరులున్
బ్రేమింతురొ ప్రియపుత్త్రిక!, యామంత్రమ్మును వచింతు ♦ ననువొందంగన్. 677

తే. మూర్తిధారులు మఱియు న♦మూర్తు లతుల
దీప్తతేజను లై సపి♦తృసముదాయ
మునకు యోగాక్షికిని ధ్యాన♦మునఁ జెలంగు
దానికి నమస్కృతులు నిరం♦తరపుభక్తి. 678

తే. దక్షమారీచమునుల కిం♦ద్రముఖదేవ
తలకు సప్తర్షులకుఁ బితృ♦తతికి నెవ్వ
రధిపతులొ సర్వకామదు ♦ లై నయట్టి
వారి కొగిఁ జేయుదును నమ♦స్కార మెలమి. 679

సీ. మన్వాదులకుఁ జంద్ర♦మార్తాండులకు నెవ్వ రధిపతు లవ్వారి ♦ నఖిలపితృవి
ధులయందు నతులిడు♦దును; మఱి తారకా గ్రహములకును పావ♦కపవనులకు
నవనికి దివికి నె♦య్యమునఁ గృతాంజలి నగువాఁడ; దేవర్షు♦లగణములకు
నధిపు లై సర్వలో♦కాదృతిపాత్రు లై సర్వభూతముల ర♦క్షణము సేయు
తే. మహితులకు మ్రొక్కుదును బితా♦మహుల కెలమి
వహ్నిసోములకును బ్రజా♦పతికి ధర్మ
గోపమూహమ్మునకును యో♦గులకు నిడుదు
భక్తిఁ గై మోడ్పులును సదా ♦ సక్తి నెపుడు. 680

వ. సప్తపితృగణంబులకును, సప్తలోకంబులకును, యోగచక్షు వగు బ్రహ్మకును నమస్కారం బని పరమపవిత్రం బగునీస్తోత్రంబు నెవండు త్రివారంబు లనుదినంబుఁ బఠియించు నతనికిఁ బితరు లన్నాదిసకలవాంఛాఫలంబుల నిత్తురు. మఱియు జితేంద్రియుం డై శ్రద్ధధానుం డై సప్తార్చిస్తోత్రంబు పఠించు నతండు సప్తద్వీపాధిపత్యంబు నొందు. 681

తే. గృహమునం దెద్ది వండినఁ ♦ గేవలంబు
భక్తిఁ బితరుల కర్పింపఁ ♦ బడక యుండఁ
దగదు; భోజ్యంబు గా దది ♦ తగ నివేది
తంబె భుజియింప నర్హమై ♦ తనరు చుండు. 682

చ. వినుము కుమార! పాత్రముల ♦ వే వివరింతు బలిప్రదానము
య్యున నొనరింపఁగాఁ గలుగు ♦ నట్టిఫలంబుల నానుపూర్వకం
బున వివరింప లోకహిత♦ము౯ భవదభ్యుదయంబు నౌ నటం
చనియె సురేశపూజ్యుఁడు మ♦హాత్మ! వినందగుఁ దత్ప్రసంగమున్. 683

తే. సర్వభూతాధిపతితఁ బ్ల♦క్షముల మోదు,గాఁకులను బ్రహ్మవర్చస్సు♦నందు రావి
ధనయుతుం డగు సంతాన♦తం జెలంగు, మత్తియాఁకులసర్వస♦మ్మాన్యుఁ డగును. 684

సీ. దనుజబాధ లడంపఁ ♦ దగును గుమ్ముడు; శ్రేష్ఠఫలదమౌ మాధూక♦పర్ణ వితతి
బ్రహ్మమేడి యొసంగు♦బహుకామితంబుల నర్కపత్త్రము లిచ్చు ♦ నతులకాంతి
బిల్వముల్ సంపదఁ ♦ బృథుతరాయుష్షు నొసంగును వైణవ♦సరసపాత్ర
ముద్యానములఁ దటా♦కోత్తమంబుల సస్యముల వర్షమొసఁగును♦సులలితముగ

తే. నిట్టిపాత్రంబులందును ♦ హితము మీఱ
భక్తి చెలువార భుజియించు ♦ బ్రాహ్మణులకుఁ
గర్తలకు యజ్ఞఫలములు ♦ గలుగు టరుదె
మనమునం దేమి కోరిక ♦ సనువుపడును. 685

క. పరిమళసుమమాలిక నె, వ్వరు పితరుల కిడుదు రెలమి ♦ వారు దివి నహ
స్కరుఁ బోలి వెలుఁగుచుందురు, సరియే పితృతృప్తి కెద్ది ♦ త్ర్యాస్థలిలోనన్. 686

తే. గుగ్గులాదికధూపంబు ♦ కోరి పితరు, లకు నొసం డిచ్చు యజ్ఞఫ♦లంబు నొందుఁ
బరిమళోపేత మగునధూ♦పంబునిడిన, సకలసౌఖ్యంబులు లభించు♦త్ర్యాదివముల.

సీ. భక్తిచే నాజ్యదీ♦పంబు సమర్పింపఁ దేజోయశస్సుకాం♦తిబలయుతుఁడు
మానవుఁ డగును గు♦మారవిమానంబు లందుఁ గ్రీడించువి♦ఖ్యాతి దివిని
గంధపుష్పావళి ♦ కలితంబు ధూపదీపాన్వితంబును నగు♦నట్టిపూజ
నము సల్పి యవల స♦న్నమ్మునఁ బితృతృప్తి చేయంగ వలయును♦వాయుభూతు

తే. లయి పితామహు లెలమి బ్రా♦హ్మణులఁ బొందు
వారు గావున భూసుర♦వరుల భక్తి
వస్త్రరత్నాదులను స్వాదు♦భక్ష్యములను
జారుఫలముల, గ్రామగో♦సైంధవముల. 688

చ. కనకమయంబులై మణిని♦కాయమనోజ్ఞములై సహారవం
క్తిని విభవానుసారము పి♦తృప్రియమౌ ననునిశ్చయంబు న
మ్మనమునఁ దొంగలింప నియ♦మంబునఁ దప్పినచోఁ బితృవ్రజం
బును ముద మొందుఁ గావునని ♦ భూసురపూజ యవశ్యమై తగున్. 689

తే. సవ్యహస్తమునను నప♦సవ్యహస్త, మున నముల్లేఖనంబుఁ జే♦సిన ఫలంబు
గలుగుఁ బ్రోక్షణమవ్వల♦వలయుఁ జేయ, శ్రాద్ధకృత్యంబునందు న♦క్షయఫలంబు.

చ. ఫలములు పుష్పముల్ తిలలు ♦ భక్ష్యములున్ మఱి దర్భలున్ సుగం
ధలలితచందనంబు నివి ♦ తద్దయు ముఖ్యము లౌను బిండముల్
వెలయఁగ జేయుఁజువ్వ పితృ♦వీరులమానసమున్ గుమార ని
ర్మల మగుభక్తిఁ జేయుక్రియ ♦ మానిశమై ఫలదాయకం బగున్. 691

వ. అంజనం బభ్యంగంబును గగణీయంబులు. పితరుల కంజనం బపసవ్యంబుగఁ జేయఁదగు. జానువులు భూమిస్పృశించు చుండ వస్త్రాదుల నీవలయు. దేవ పితరుల కేకవారంబును, బితరులకుఁ ద్రివారంబును జేయవలయు నని శాస్త్రంబు లుద్ఘోషించు. పవిత్రంబు కేల నిడుకొని చైలమంత్రంబుచేఁ బిండంబులకుఁ బూజ నలుపవలయు. పిండత్రయంబును నర్పిస్తిలలతోఁ జేరినయన్నంబున నొనరింపఁ దగు. సవ్యజానుస్పృష్టభూతలుండై పితృకర్మ మొనరింపఁ దగియుండు. పితృపితామహప్రపితామహులఁ బిలిచి పితృతీర్థంబున నపసవ్యంబుగఁ బిండంబులఁ బెట్టవలయు. మాతామహులకుం గూడ నిట్లుచేయవలయు నని కొందఱి మతంబు. వానిని జాన్వంతరంబున నంగుళుల నునిచి యథాక్రమంబునఁ బిండదానంబు చేయవలయు. సవ్యేతరహస్తంబుల ధారార్థముగ "నమోవఃపితర" యనుమంత్రం బుచ్చరించి క్షౌమసూత్రంబు నుంచవలయు. పత్త్రోర్ణ పట్ట సూత్రకౌశేయంబులు వర్జ్యంబులు. నవవస్త్రసూత్రం బర్హంబు. అయోగ్య సూత్రంబునఁ బితరులు తృప్తినొందకుండుటయె గాక కర్తకు హాని సంభవించు. త్రికకుదంజనంబును, కృష్ణతిలలనుండి తీయుతైలంబును, చందనాగరుధూపంబును, దమాలపద్మంబులును శ్రేష్ఠంబులు. శ్వేతగుగ్గులంబు తురుష్కప్రియంబు గావున నది యపవిత్రంబు శ్వేతపుష్పంబులు పరమపవిత్రంబులు పద్మోత్పలంబులును సువాసనాభరితసుమనస్సముదాయంబును బితృప్రియంబులు ఇతరంబు లనర్హంబులు వెండియుఁ. 692

తే. విగతగంధోగ్రగంధముల్ ♦ పితరులకుఁ బ్రి
యములు గావని యెఱుఁగు మ♦య్యవి త్యజింప

వలయు; సౌమ్యాభిముఖు లగు ♦ బ్రాహ్మణులను
కర్త యామ్యాభిముఖుఁ డయి ♦ క్రాలుభక్తి. 693

తే. పిండదానంబు జేయంగఁ ♦ బితరు లలరి
సకలవాంఛల నిత్తురు ♦ సమధికవిధి
నెఱఁగి కర్మాచరణము సం♦హీనశీల
మెప్పఁ జేయఁగ ఫల మియ్య♦రో కో! పితరులు. 694

సీ. హరితంబు లై పుష్టి ♦ నమరి స్నిగ్ధంబు లై మఱియు నరత్నిప్ర♦మాణము లయి
పితృతీర్థసంస్కృతి ♦ వెలసి మూలంబుల నీలంబులౌ దర్భ♦లోలి విష్ట
రమున కర్హంబులు ♦ రమణీయదూర్వలు శ్యామాకనీవార ♦ మట్టు లర్హ
మగు నశ్వవదనుఁ డై ♦ యలరు ప్రజాపతి బొలకు లవనిపైఁ ♦ బడిన యంతఁ

తే. గాశతను బొంది రందుచేఁ ♦ గాశదర్భ
లెల్లఁ బితరుల కతిశయ♦హృదయమోద
కరము లై యుండు వానిపైఁ ♦ గరము భక్తిఁ
బిండదానంబు సేయ న♦ఖండఫలము. 695

చ. అనితరభక్తి నెవ్వ రిటు ♦ లాచరణంబు నొనర్తు రట్టివా
రనితరసాధ్యభాగ్యరుచు ♦ లాయతకీర్తిబలంబు లంది వా
రనినియమంబుఁ గాంచి తమి ♦ రంజిలు వారని పల్కి దేశికుం
డనియెఁ గుమార! యామ్యముఖుఁ ♦ డై విధి మీఱఁగ నిర్మలాత్ముఁ డై. 696

ఆ. ఒక్కమారె దర్భ ♦ లుర్విపైఁ బఱవంగ
వలయుఁ బిండదాన♦ములను దూర్పు
కొనలుగాఁగ నైన♦వెన దక్షిణముగాఁగ
నైన నిదియె నియతి ♦ యనిరి మునులు. 697

ఉ. ఒందుతలంపు లుండఁ దగ ♦ వొయ్యన దైన్యము నొందరాదు క్రు
ద్ధుం డయి యుండఁగూడ దతి♦ధూర్తతయుం గొఱగాదు మానసం
బుండవలెఁ మనోజ్ఞ మయి ♦ యోతనయా! పితృకర్మమందు భూ
మండలపాలనాధికృతి ♦ మానుగ నొందఁడె యిట్టు లుండినన్. 698

తే. "అపరిశుద్ధంబు లగుపదా♦ర్థాళి పోయి
దేవతలు దృప్తి నొందిరి ♦ దితికుమారు
లఖిలయక్షులు మఱియు దు♦రాత్ము లెల్ల
నడఁగి రని మది నెంచఁగ ♦ నగును కర్త." 699

వ. ఈమంత్రంబు జపించుచు నియతుండై వేద్యుల్లేఖంబు చేసి శుభబుద్ధితో నుత్తరదిక్కును బొంది జలంబుల విడువవలయు. ఇట్లాచరించిన నసురులు తొలంగి చనుదురు. ఏయేస్థలంబుల నీమంత్రంబు పఠింపఁబడు నాస్థలంబులను రాక్షసులు విడనాడుదురు. అపరిశుద్ధాన్నజలంబుల విడిచి పవిత్రపాణియై యొనరింపవలయు. అట్లు కాదేని కర్త విపరీతఫలంబు నొందు. విధివిహితంబుగ నొనరించు మానవు లఖిలవాంఛితంబులం బొందుచుందురు. పితృపితామహాదులు సంతుష్టహృదయులై భక్తు లగుస్వవంశసంభూతులకు సకలమనోరథంబు లొసంగుచుందురు. 700

క. పితరులు హృష్టమనంబుల, వితతఫలంబుల నొసంగి ♦ వెలయింతురునూ
దితినుతబాధ తొలంగు దురితములు నశియించు సౌఖ్య♦రీతియుఁ గలుగున్. 701

వ. శూద్రులును, సవిక్షీరంబును, బల్బజంబును, వీరణంబును, ఓతువాలంబులును, లద్వంబులును, ద్రావ్యంబులు. యజ్ఞార్హంబు లగుతృణంబులు, సంజనాభ్యంగ గంధాదులు పితృప్రీతికరంబులు. పునర్భవంబు లగుశాకతృణంబు లశ్వమేధ ఫలంబు నిచ్చు మఱియును. 702

తే. దక్షిణాగ్నిని దెచ్చి య♦త్నంబు మీఱ
హోమ మొనరింపఁగాఁ జను ♦ నొందు క్రియకు
లౌకికాగ్నిని గ్రహియింపఁ ♦ గాకయున్న
కర్మఫలసిద్ధి వత్సు త్రి♦క! ధ్రువముగను. 703

వ. అగ్ని, కవ్యవాహశబ్దంబులు చతుర్థ్యంతంబులుగ నుచ్చరించి వానితో "స్వధానమః" యనుదానిం గూర్చి దానిని, "సోమాయ పితృమతే స్వధానమః", యనియు, "యమాయ వైవస్వతయే స్వధానమః" యనియు నుచ్చరించి పితృత్రయంబునకుఁ బ్రీతిగ దక్షిణోత్తరభాగంబులయందును వీనియంతరమందును హోమంబు చేయవలయు. స్వధాకారోల్లేఖన హోమజప నమస్కారప్రోక్షణాంజనాభ్యంగపిండనిర్వాపణంబు లశ్వమేధఫలప్రదంబులు మఱియు. 704

క. అనలుఁడు విధూముఁ డౌతఱి, మనుజుఁడు ప్రియ మలర హోమ ♦ మంత్రమ్ములతో
డను గర్మసిద్ధికై వే, ల్చినఁ బితరులు దృప్తినొంది ♦ చెలఁగుదురు తమిన్. 705

ఆ. అగ్ని యప్రబుద్ధుఁ ♦ డై యున్నతఱి హోమ
మొనఁడు చేయు నాతఁ ♦ డిహపరముల
బంధుఁ డై దరిద్రుఁ ♦ డై యుండు నని మును
లనఁగ విన్నవాఁడ ♦ ననుఁగుఁగుఱ్ఱ. 706

సీ. అల్పేంధనుం డయి ♦ యతిరూక్షశిఖుఁడయి విస్ఫులింగచ్ఛటా♦వృతుఁ డయి మఱి
ధూమావృతుం డయి ♦ తోఁచునన్నియ కడు నిష్ఫలదుండన ♦ నెగడుచుండు
దుర్గంధకృష్ణరే♦తులఁ దోఁచు నగ్నియుఁ గర్మములకు దూర♦గతుఁడు సుమ్ము
పిండితశిఖుఁ డయి ♦ వితతదీప్తులఁ బర్వ యాజ్యకాంచనకాంతి ♦ నందినట్లు
తే. తనరుచుఁ బ్రదక్షిణంబుగఁ ♦ గనఁబడుహుత
వహుఁడు సత్కార్యసిద్ధి కై ♦ పనికివచ్చు
మనుజనారీగణార్చితుం♦డును ఘనుండు
నగుచుఁ దనరారుసుమ్ము హ♦వ్యవహుఁ డెందు. 707

తే. మేడి మారేడు వృక్షస♦మిధలు పత్త్రి
ములును బావనములు శ్రాద్ధ♦మునఁ గుశూర
సజ్జనోత్తము లనఁబడు ♦ క్ష్మాసురులును
బితరులకుఁ దృప్తి యొసఁగుదు ♦ రతులితముగ. 708

క. ఏయేపాత్రంబులు ఫల, దాయకము లటంచు మున్న ♦ తగ నుడివితి నీ
కాయాతరువుల సమిధలు, పాయక తత్ఫలమె యిచ్చు ♦ బాలక! యెపుడున్. 709

సీ. ఆగ్నేయ మొనరింతు ♦ నని వహ్ని విప్రుల వలనఁ జేయుమటన్న ♦ వాణినొంది
ఘృతము గైకొని భక్తి♦హుతవహునందు వేల్వంగ ఫలం బిచ్చు♦వారు పితరు
లశ్వత్థబిల్వముల్ ♦ న్యగ్రోధకోదుంబరప్లక్షములును స♦రళపలాశ
దేవదారుముఖంబు ♦ లౌ వృక్షములు సమిత్కర్మమునం దగు♦ గ్రామ్యములును
తే. మఱియు నారణ్యకములును ♦మానితంబు, లగునటంచును బితరులొ♦య్యనవచించి
రింకఁ దత్ఫల మెల్ల నీ♦కెఱుకపఱచు, వాఁడ శ్రద్ధ చెలంగ నో♦బాలక తగ. 710

వ. విరిగి, వెలఁగ, కానుగు, బూరుగువృక్షంబులు నీవ, విభీతకంబులును, శ్రాద్ధదూషితంబులు. బల్వజ, కోవిదార, చిరిబిల్వ, తిందుకాదులును, దూషణీయంబులు. పక్షినివాసపాత్రంబు లగువృక్షంబులు యోగ్యంబు లైనను వర్జనీయంబు లై యుండు. స్వధాస్వాహాశబ్దంబులు పితృదేవప్రీతికరంబు లని యెఱుంగు మని కుమారునకు బృహస్పతి చెప్పె నని సూతుండు వచించి వెండియు నిట్లనియె.

విశ్వేదేవోత్పత్తి ప్రకారము.

క. మునివర్య! దేవపితృవరు, లనువారు పరస్పరంబు ♦ హార్వోంద నముల్
మునిమత మిట్టులె శ్రుతిమత, ము నిట్టులె యనుచు దేవ♦పూజ్యుఁడు పలికెన్.
చ. మునుకొని ముందు భక్తిఁ బితృ♦ముఖ్యుల కర్చన సల్పి దేవపూ
జన మటమీఁద సల్పుటయె ♦ శాస్త్రవిధానము దేవతావళుల్

మును మును పైతృకార్చనము ♦ ముఖ్య మటంచుఁ దలంచి కాదె యు
ట్లానరుతు రోమునీంద్ర! ముద ♦ మొందుచు నవ్విధి నల్పఁగాఁ దగున్. 713

తే. దక్షుకొమరిత విశ్వనాఁ ♦ దనరు తరుణి, ధర్ముని యనుగ్రహంబున ♦ దశసుతులను
గాంచె వారు త్రిలోకవి ♦ ఖ్యాతిఁ గాంచి, సర్వమానవపూజ్యాంఘ్రి ♦ జలజు లయిరి.

క. వా రెల్ల భక్తి హిమగిరి, భూరితరం బైనశిఖర ♦ భూమిని దివిజుల్
గారవమునఁ గనుఁగొనఁగా, ఘోరం బగుతపము సల్పు ♦ కుతుకముతోడన్. 715

మ. పరిశుద్ధం బగుమానసస్థితిని వి ♦ శ్వానూను లెల్లం దమిన్
సరసీరుద్భవు నాత్మలన్ నిలిపి యా ♦ శ్చర్యంబుఁ బుట్టించు రో
గరతిం బొల్చిన నుగ్రనన్నుఁ డయి లో ♦ కస్వామి సర్వర్షిని
ర్జరసంఘావృతుఁ డై పితృప్రతతియున్ ♦ రా వచ్చె మోదంబునన్. 716

చ. పితరులు ముందు వల్కి రిట ♦ వేడుక నించె భవత్తపంబు హృ
ద్గత మగుకోరికం దెలువు ♦ కాలము వచ్చె నభీష్ట మెద్ది నా
శతధృతియుం బ్రమోదమున ♦ సాంత్వనవాక్యము లొప్పఁగా మహా
మతివిభవాఢ్యులార! యిదె ♦ మాననకాంక్షను దెల్పుఁడీ తమిన్. 717

చ. అనితరసాధ్య మీతపము ♦ హర్షము నొందితిఁ జాలు లెందు మీ
మనముల నేమి కోరుచు న ♦ మానుష మాగతి సల్పినారొ నా
విని భయభక్తు లుల్లసిల ♦ విశ్వపతీ! కరుణాపయోనిధీ
ఘనతమ మై చెలంగు నొక ♦ కాంక్ష యొసంగెదు దానిఁ దీర్పవే. 718

తే. శ్రాద్ధములయందు మాకు సం ♦ శంబువలయు
నిదియె కోరిక పరమేశ! ♦ యెట్టులేని
దీనిఁ జెల్లింప వలయు నాఁ ♦ ద్రిదశపూజ్యుఁ
డట్లె యగు నిద్ది దివ్యమై ♦ యలరుచుండుఁ 719

క. పితరులు దీనికి దనువ, స్మృతిఁ దెలువఁగ వలయు ననిన ♦ మన్ననదోఁచన్
శతపత్త్రభవునివాక్యము, వితథం బగునే ఫలించు ♦ వేగమ మీకున్. 720

వ. మాతోడంగూడ మీకును భాగంబు గలుగు నిం దొక్కవిశేషంబు గలదు మమ్ము నుద్దేశించి చేయుశ్రాద్ధం బందు మిమ్ము మనుష్యు లర్చింపరు. అయినను మాల్యగంధాన్నాదుల మిమ్ముఁ బూజించి పిదప మమ్ముఁ బూజించునట్లు శాసించితిమి విసర్జనము మొదట మాకుఁ గావలయు. శ్రాద్ధరక్షణంబు మాయందె నిలిచియుండవలయు. ఇట్టైన నుభయులకు సంతోషంబు గలిగియుండు నని పితరులు పల్కిన విరించియు నట్ల యగుం గాక యని సకల పితృ

దేవ పరివృతుం డై చనియె. ఇది విశ్వేదేవ తపఃప్రకారం బింకఁ బంచమహా
యజ్ఞంబుల చరిత్రంబు వివరించెద వినుండు. 721

పంచమహాయజ్ఞములు.

తే. యజ్ఞపంచక మామ్నాయ♦మందుఁ జెప్పఁ,బడియె నరులకు శ్రద్ధచే ♦ వాని నాచ
రించుమానవులకుఫల♦సంచయములు, గలుగునొనరింపకున్న బా♦ములుపొసంగు.

క. విరజస్కము నిర్భయమును, విరహితశోకంబు మఱియు ♦ విన్యథమును నై
పరఁగెడుస్థానము పంచా, ధ్వరములఁ జేయఁగఁ దగును ♦ బ్రాహ్మ్యం బదియే.

చ. అనుపమ మైనస్థాన మది ♦ యందు వసించిన వారు శాశ్వతం
బనితర లభ్య మైనసుఖ ♦ మందుచు నుందురు గాని జన్మముం
గనరు మునీంద్ర! యట్టిదియె ♦ గావునఁ దత్పద మొందఁ గోరిన
జను విధి వానిఁ జేయ; సుఖ♦సంపద లబ్బును వాని వీడినన్. 724

తే. చరణజనితులు నీయజ్ఞ ♦ సమితి మంత్ర, విరహితంబుగఁ జేయంగ ♦ విధి విధించె
దీని మాని భుజించున ♦ యేని ఋణము, నిత్యమును దినువాఁడయి♦నెగడునరుఁడు.

వ. కావున మహాఫలదంబు లగునీపంచమహాయజ్ఞంబుల శ్రద్ధతో నిర్వర్తింపవలయు. బలిదానంబును, దర్పణంబును, నీశాన్యభాగంబునఁ జేయఁ దగు. బలిదానం బుచ్చైస్స్వరంబున మంత్రం బుచ్చరించుచు నర్పించు నది. ఇష్టంబు లగుభక్ష్యభోజ్యంబుల నివేదించవలయు నని కొంద ఱందురు. కొందఱు విప్రభోజనానంతరము పిండదానంబు విధివిహిత మని తలంతురు. బ్రాహ్మణపూజనమ్ము ప్రథమకృత్యం బని వారి మతంబు. ఇందు మునికీర్తితం బెద్ది యనిన. 26

క. పితృతృప్తికొఱకుఁ బిండ, ప్రతతి నివేదించి యవల ♦ బ్రాహ్మణుల నిమం
త్రితుల భుజింపఁగఁ జేయుట, యతిశయఫలమని మునిరేడ్యుఁ ♦ డారసి పలికెన్. 727

క. సోముని సంతృప్తమతిం, గా మహనీయైకయోగ ♦ కలితులు పితరుల్
నేమమునఁ జేయుచుండుట, చే మానవు లట్టియోగ ♦ సిద్ధపితరులన్. 728

తే. తృప్తిచేయంగ వలయు సం♦తృప్తు లయిన
పితరు లెల్ల శుభంబుల ♦ వేగ యొసఁగు
వారు విప్రులలో యోగ ♦ భాసురుండు
వర్యుఁ డగును నిమంత్రణ ♦ కార్యమునకు. 729

క. జలముల నగాధముల నోడలు దరియింపంగఁ జేయు♦టం జూడమె వి
ప్రులు యోగులు కర్తల నటు, లెలమిఁ దరింపంగఁ జేయ ♦ నెంతయు వలఁతుల్.

క. ధరణీసురు యోగనిరతుని, బరిపూర్ణమనస్కు విడిచి ♦ బాలిశుఁ గొనినం

బరమేశునాజ్ఞ కర్తను, బరిపరి దండించుఁ బాప ♦ భాక్కునిఁ జేయున్. 731

సీ. భోగార్థి యగుమాన♦వుఁడు పిండముల నగ్నిఁ బడవేయ వలయును ♦ బ్రజనుగోరి
కాని యుత్తమతమ♦కాంతిఁ గోరియుఁ గాని గోవులకిడఁ దగు ♦ గూర్మి మెఱయ
బ్రజ్ఞ యశస్సును ♦ వలయునయే జలంబులలోనఁ గలుపంగ ♦ వలయుఁ జుమ్ము
దీర్ఘాయు వొంద ను♦దిని గోర్కె యున్నచో వాయసంబుల కిడ ♦ వలయు వాని

తే. సాకుమార్యంబు గోరిన ♦ నరగఁ గుక్కు
టముల కర్పింపవలయుఁ బిం♦డములఁ; నిట్లు
పిండనిర్వాపణమునకు ♦ విధి చెలంగు
భూరిగుణసాంద్ర! మౌనివి♦బుధమహేంద్ర. 732

క. సురపథమున నైనను బుష్కరముల యందైన విడువఁ ♦ గాఁ జనుఁ బితరుల్
పరఁగుదురు దక్షిణాశను, దగ నాగునే యట్లుచేయఁ ♦ దత్ఫల మెన్నన్. 733

వ. విప్రానుజ్ఞాతుం డై ముందు పిండనిర్వాపణంబు సేయం జను. అగ్నియందు భ
క్ష్యాన్నమూలఫలాదుల వేల్చి దక్షిణాభిముఖుం డై పిండనిర్వాపణంబు సే
యవలయు. పితృతృప్తిఁ గావించి యవల విప్రభోజనంబు సలుపవలయు. యథా
శక్తి సంపాదితపదార్థంబులఁ గించిదున్నంబుల విప్రులకుం బెట్టవలయు. ఇట్లు
శ్రద్ధధానుం డై యొనరించిన నిష్టఫలంబులం బొందు. 734

సీ. దాక్షిణ్యమత్యుద్ర♦తయుఁ గృతజ్ఞానంబు సంస్కృతవచనయ♦జ్ఞములు దాన
తపములు గలుగుఁ బి♦తామహార్చనమున నిబ్బంగి భూసురు ♦ లెలమిఁ గుడిచి
తృప్తినొందినవారి ♦ సేర్పడఁ బ్రార్థించి యన్నశేషముఁ దిను ♦ టర్హము మఱి
ప్రాంజలి యయి భూసు♦రావళి వీడ్కొనవలయు వారలు ప్రీతిఁ ♦ జెలఁగ శుభము

ఆ. గలుగు లేక యున్నఁ ♦ గలుషంబు లొదవును, సర్వకర్మములను ♦ సర్వదేవ
పూజ్యులగుచునుంద్రు ♦ భూమిసురులుగాన, వారిఁ దృప్తిపఱుప♦వలయుఁ జుమ్ము.

—— శ్రాద్ధార్హము లగుపుణ్యస్థలముల నిర్ణయము. ——

క. అని సూతుం డమ్మానులఁ, గని పలికె బృహస్పతియును ♦ గారవ మలరం
గను బుత్త్రునికొఱకు వచించిన ధర్మములఁ వినుండు ♦ చిత్తము లలరన్. 736

చ. తనయ వచించెదఁ విను ము♦దారమనస్కులు యోగదార్ఢ్యపా
వనఘనచిత్తు లై సురుచి ♦ భాసితు లౌచిత్యవర్యు లర్చలం
దనిపిన సర్వకామములు ♦ నాకము మోక్షమునుం గ్రమక్రమం
బున లభియింపఁ జేయుదురు ♦ ముందు వచించెద సర్వనావిధిన్. 737

చ. సరసులు తీర్థజాలములు ♦ క్ష్మాధరవర్యములుం దటాకముల్

సురుచిరదేశముల్ మిగుల ♦ సొంపగు నాశ్రమముల్ వనంబులున్
వరమహిమాఢ్యముల్ చెలఁగు ♦ వాని మహోన్నత పుణ్యముల్ గరం
బరుదుగ నుండు నందుఁ జెలు♦వారెడు భక్తి నొనర్ప నావిధుల్. 738

చ. కల ధౌతపర్వతం బమర ♦ కంటకనామము సిద్ధచారణా
దులకు నివాస మై సతత ♦ ఘాతమహాఘము నై మునీంద్ర ని
ర్మలతరయోగసాధు వయి; ♦ మాన్యతముం డగు మౌనిసత్తముం
డెలమి చెలంగ నంగిరసుఁ ♦ డెన్నియొ వర్షము లందు భక్తితోన్. 739

ఆ. తపము సల్పె మున్ను ♦ దారుణమృత్యువు, నందుఁ జొరఁగఁ జాల ♦ దసురదనుజ
సముదయంబు లచటఁ ♦ జనఁగ శక్యముగామిఁ, దేరిచూడ కవలఁ♦దిరుగుచుండు.

తే. భీతియునలక్ష్మియుఁదగఁ బ్ర♦వేశమును గ, నంగలేవుకుమార ! సం♦తతము భూమి
భారమును దాల్చుచుండుఁ ద♦పంబు తేజ, మలరవయ్యద్రిపుంగవుఁ♦డద్భుతముగ.

వ. మాల్యవంతం బనుపేరున నలరు. దాని శృంగంబున వహ్ని ప్రకాశించు. మృదువులును, సుగంధము గలవియు నగుదర్భలు సువర్ణకాంతిచే నందు వెలయుచుండు. ఆదర్భలయం దెవండు పిండప్రదానంబు చేయు నాశ్రాద్ధం బక్షయఫలప్రదంబును, బితృప్రీతికరంబును నగు. 742

తే. అందు జ్వాలాహ్వయసరస్సు ♦ హర్షదంబుఁ
బుణ్యదము నయి యలరారుఁ ♦ బూన్కి నెవరు
పర్వముల నందు శ్రాద్ధంబు ♦ భక్తిఁ జేయు
వారొ స్వర్గంబునుం బొందు ♦ వారు పుత్ర! 743

ఆ. శల్యశేషము లగు ♦ సత్త్వంబులకు సుధ, కరణిగా విశల్య♦కరణి యనెడు
నది యొకండుతూర్పు♦నందుండిదక్షిణా, వృతిగఁ బాఱుచుండు♦వృజినహరము. 744

క. తనరును గళింగదేశం, బునఁ బశ్చార్ధమున శృంగ♦మున శ్రేష్ఠం బై
మునియుతసిద్ధక్షేత్రం, బనఁ జను నొకచోటు విమల♦మై యనదృశ మై. 745

క. ఈసిద్ధక్షేత్రం బతి, భాసుర మసురాదులకును ♦ భయదం బగుటం
జేసి వచియించె శుక్రుం, డీసరసును గుఱిచి భక్తి ♦ నొనఁగుచు నుండన్. 746

క. అతఁడే ధన్యుం డెవఁడా, క్షితిభృచ్ఛృంగాగ్రమున వి♦శేషశ్రద్ధం
బితరులకుఁ బిండ మిడు; న, ల్పతపంబున నందు సిద్ధిఁ ♦ బడయుట యరుదే. 747

చ. అలరు మహేంద్రభూమిధర♦మయ్యది శక్రనిషేవితంబు ని
ర్మలమతిదానిమూర్ధము న♦శ్రాద్ధము సల్పినఁ బుణ్య మబ్బు ను
జ్జ్వలతరకాంతియుక్తుఁ డయి ♦ వాసిఁ గనుం బితృతర్పణంబు భూ

తలమున సర్వకామములఁ ♦ దన్పఁగఁ జాలి యొసంగుఁ బుత్త్రికా. 748

వ. శైలాటశిఖరం బొండు గల దం దొనరించిన పితృతృప్తి దివ్యచక్షుఃప్రదం బగు సప్తగోదావరి యందును, గోకర్ణనామక తపోవనంబునందును స్నానం బొనర్చి పితృతర్పణంబు చేయ నశ్వమేధఫలంబు గలుగు. రుద్రుండు మున్ను తపం బొనర్చిన ధూతపాపస్థలం బొండు గల దందును గోకర్ణక్షేత్రమందును, దేవర్షి భవననామకమహీధరశృంగంబునందును, నియమంబునఁ బితృతృప్తి సేయ స్వర్గంబు కరతలామలకంబు. అందుఁ బుట్టి తామ్రపర్ణి యనునదీవతంసంబు చందనతరుశాఖాలంకృతతీరం బై సముద్రంబుఁ జేరు. ఆసంగమస్థలంబున శంఖంబులు, శుక్తులును బుట్టుం గావున నం దానలిలంబునఁ దర్పణం బొనరించిన నాధివ్యాధివివర్జితుం డై యమరావతి నొందు. ఆనదీసంగమస్థలంబున నియమంబునఁ బితృతర్పణంబు చేయ సకలపాపంబులు నశించు నని వేఱుగఁ జెప్పవలయునే. చంద్రతీర్థ, కావేరీ, కుమారీస్థలంబు లందును, శ్రీపర్వ తోశీరపర్వతంబులందును శ్రాద్ధం బవశ్యకరణీయం బాస్థలంబులఁ బలాశ, ఖదిర, బిల్వ, ప్లక్ష, అశ్వత్థాదివృక్షంబులు వెలయుచుండుఁ గావున నందు శరీరంబు వదలిన నమరావతిం బొందుట సులభంబు. 749

తే. పితరులకు నర్మదానది ♦ నుత యనఁదగు, నందుఁ జేసినపితృతృప్తి ♦ యక్షయఫల
మొసఁగుననుటబ్బురం బెయం♦దొవ్వుమాత్ర, రవనమందుఁ బితరులొగి♦ రాజిలుదురు.

చ. గిరివర మైనవింధ్యమునఁ ♦ గేవలసాధునిదర్శనంబుగాఁ
బరఁగును వారిధార యది ♦ పాపులకుం గన రాక యుండు నం
దురుతరభక్తిఁ దర్పణము ♦ నొవ్వఁగఁ జేయ ఫలం బనంత మా
నరయఁగ వెండికొండపయి ♦ నాగతి నల్పిన స్వర్గ మబ్బుఁజూ. 751

వ. మఱియు శార్పరక తీర్థంబును, బాలమంజరాద్రియు, సముద్రాంతస్థితపాండుకూపంబును, బిండారకటకంబును, స్వర్గరమ్యంబగుచిత్రకూటంబును, జంబూమార్గంబును, నసితగిరియుఁ బవిత్రంబులు. అందు శ్రాద్ధం బొనరింప నక్షయఫలంబు. మహోదధి, ప్రభాసతీర్థంబులం దట్టిదియె యగు. వృషాహ్వయకూపంబు సిద్ధనిషేవితంబు. దానియందు గోధ్వని నొనరించుచు జలధార వడుచుండు. అందు శ్రాద్ధం బనంతఫలదంబు. జాతవేదసం బనుశిల యొకటి గల దందు శాంతించిన యగ్ని మరలఁ బ్రభవిల్లె నందుఁ బితృక్రియ మహాఫలంబు. మఱియు. 752

తే. అలరఁ బంచాశ్వమేధద ♦ శాశ్వమేధ, తీర్థములు రెండు నందును ♦ దృప్తిచేయఁ
బితరు లిత్తురు క్రతుఫల ♦ మితరవాంఛి, తమ్ము లెన్నింటిఁ గోరిన ♦ నమ్మదమున.
తే. హయశిర స్తీర్థమందు స ♦ ద్యఃఫలప్ర, దంబు శ్రాద్ధంబు చేయఁ బి ♦ తరలు సర్వ
కామములనిత్తు రింక న ♦ ఘంబులఁ ద్రుంచు, నద్దిసుందనిసుందాహ్వ ♦ యమున నెగడు.
సీ. అజతుంగ మనుతీర్థ ♦ మందును విరజాఖ్య భూరుహం బెచ్చటఁ ♦ బొలుపు మీఱు
నందును బితృతృప్తి ♦ నాచరింపఁగఁ బుణ్య మక్షయ మగు; శివ ♦ ప్రాసము మఱియు
వ్యాసనరస్సు బ్ర ♦ హ్మహ్రదంబును మఱి యూర్జంతపర్వతి ♦ మొప్ప మెఱయు
నందు వసిష్ఠమ ♦ ర్షి యాశ్రమ మొప్పు ఋగ్యజుస్సామమ్ము ♦ లెలమి మత్త
తే. కములుగాఁ బుష్పసాహ్వయ ♦ కలితములగు, పక్షులొప్పగు నందుఁ బా ♦ వంబుపోవ
భక్తినర్చించునదితిప ♦ ప్రముఖములగు, కార్యములుసత్ఫలంబులఁ ♦ గలుగఁజేయు.
ఆ. పుండరీకతీర్థ ♦ మునఁ బుండరీకస, మఫల మబ్బు మఱియు ♦ మఖఫలంబు
బ్రహ్మతీర్థమందు ♦ భక్తిఁ దర్పణ మొప్పఁ, జేయఁ గోర్కు లెల్ల ♦ సిద్ధినొందు.
తే. సింధుసాగరసంభేద ♦ సిద్ధశైలముఁ, బంచనదమును విరజాఖ్యఁ ♦ బరఁగునదియు
సప్తనదతీర్థమునుసిని ♦ శ్రాద్ధయోగ్య,ములు ఫలం బక్షయంబయి ♦ పొలుచుమిగుల.
సీ. మానసాఖ్యంబును ♦ మఱిమహాకూటంబుఁ ద్రికకుదద్రి మహాన ♦ దియుఁ బవిత్ర
తరము లౌస్థలములు ♦ తర్పణవిధికి; నందందు మానవుఁడు శ్ర ♦ ద్ధం దనరుచుఁ
బితృకృత్య మొనరి పఁ ♦ బ్రీతాత్ము లగుదురు కృతబుద్ధి గాని య ♦ కృతమనీషుఁ
డై గాని సన్నిధి ♦ నందు బిన్నటికి ము సఁ పంగఁ జను మఱి ♦ స్వర్గమార్గ
తే. దం బనఁగ సోపాన సోర్ధ్వతీ ♦ ర్థంబు శీఘ్ర,వరదమై పొల్చు మున్నందు ♦ భక్తినలిపి
చీరలను వీడి స్వర్గంబుఁ ♦ జేరిరి ముని, వర్యు లేద్గురు; కనఁబడు ♦ వస్త్రము లట.
చ. సరఁ దట కేఁగి భక్తిమెయి ♦ స్నానము సల్పిన స్వర్గ మబ్బు నం
దరయఁగ నందికేశ్వరుని ♦ యాశ్రమ మొప్పు నతండు భక్తి త
త్పరులకె కాని యన్యులకు ♦ దర్శన మీయఁడు యూపసంచయం
బరుదుగ ధర్మనిర్మితము ♦ నై యటఁ గన్పడు వేనవేలుగన్. 759
చ. వలగొని మ్రొక్కినంతనె ది ♦ వంబున కేఁగుట యబ్బురంబె ని
ర్మలజల మై సుతీర్థ మన ♦ రాజిలు నద్ది సనత్కుమారున
న్నిలయము దానియం దొనర ♦ నెమ్మి నిలోదక మీయఁ బుణ్యముల్
గలుగుఁ బితృప్రమోద మని ♦ క్రమ్మఱ నేల వచింపఁ బుత్త్రికా. 760
ఆ. మంచిక్షేత్రమున న ♦ … వాస్యయ … శ్రాద్ధ … బుచేయ నక్ష ♦ యంబు మఱియుఁ
గ్రమము మీఱ కుండ ♦ గాఁ గురుక్షేత్రంబుఁ, జేరి తర్పణంబుఁ ♦ జేయవలయు.

వ. ప్లక్ష, ప్రశ్రవణ, వ్యాసతీర్థంబులును, దృషద్వతియుఁ, ద్విప్లక్షంబు, నోంకార పవనంబు, గంగయు, మైనాకంబు, యమునాప్రభవంబు నను నివి యుత్తమక్షేత్రంబులు. సూర్యపుత్త్రికయు, యమభగినియు నగు యమునయందు నక్షయ ఫలంబు. బ్రహ్మతుండహ్రదంబున స్నానంబు చేయ బ్రహ్మత్వంబు సిద్ధించు. అందు స్థాణుభూతుం డై వసిష్ఠుండు తపం బొనరించె. అందు ధర్మాధర్మనిదర్శిని యగుతుల యిప్పటికిం గానవచ్చు. పితరుల దుహిత యగుగంధకాలియుఁ బ్రసిద్ధ యై యుండు. అందు శ్రాద్ధంబు పుణ్యప్రదంబు. పరాశరకులోద్భవుం డగు వ్యాసుండు బ్రహ్మచతుర్థాంశంబు. వేదవిభాగం బాతండె యొనరించె. అచ్ఛోదం బనుసరస్సు పూజ్యతమం బం దచ్ఛోద జనియించె. ఆమె మత్స్యయోని యందుఁ గారణాంతరంబున జన్మించె. అం దొనరించిన తర్పణాదు లనంత ఫలదంబులు. 762

తే. కలుషహర మాకుబేరతుం♦గమున వ్యాస, తీర్థమున బ్రహ్మవేదిఁ బి♦తృక్రియలను
భక్తినల్ప ననంతంబు ♦ ఫలము; నంద, యనెడు వేదియుఁ బితరుల♦కాశ్రయంబు.

క. సురజుష్టము సిద్ధి యనం, బరఁగెడు క్షేత్రంబు దాన ♦ భక్తి దనర ని
ర్భరపితృమోదకకార్యము, లురుఫలముల నిచ్చు మరలఁ ♦ దుర్వేకి నరుఁడున్. 764

తే. విరజమందుఁబితృక్రియ ♦ వృజినహరము, నందయోగంబురవియుఁగ♦న్యాగతుండు
నైనసమయంబుఁగూడిన ♦ నవుడు సేయు, కార్యములసత్ఫలంబును ♦ గలమెపొగడ.

వ. కాకహ్రద, కౌమారసరస్సు లుత్తమఫలదంబు లందు దేవాలయంబునఁ దపం బొనరించినఁ ద్రిదివంబు నొందు. ఉమాతుంగ, భృగుతుంగ, బ్రహ్మతుంగముల యందు మహాలయంబులయందు నక్షయ ఫలప్రాప్తిఁ గోరువారు శ్రాద్ధంబుల నాచరించునది వెండియు. 766

క. కృతకృత్యులె యైనర దు, ష్కృతులకుఁ బ్రత్యక్షహీన♦మే ఫల మచటన్
గృతకార్యు లై నశిష్టుల, కతిశయపుణ్యంబు దోఁచు ♦ నందుఁ గుమారా. 767

క. దేవహ్రదనామక మగు, పావనతర మైనక్షేత్ర♦వర్యము గల దా
దేవహ్రద మగు శేషున, కావసథ మ్మందు శ్రాద్ధ ♦ మభిహితము సుమీ. 768

ఆ. పిండముల గ్రహించు ♦ వెండియు భక్షించు, శేషుఁ డిద్ది యట వి♦శేషమయ్యెఁ
గారవతి యనంగఁ ♦ గ్రాలును శాండిల్య, వేది యొకటి యచట ♦ వెలయుచుండు.

సీ. వామనగుహ యొప్పుఁ ♦ బావనమతినందుఁ దర్పణాదు లొనర్పఁ♦దగును జపము
ధ్యానంబు హోమంబు ♦ నాదియాకృత్యముల్ శాశ్వతసర్గసం♦సాధనమ్ము

లవలఁ గుమార ధా♦రాఖ్య నొప్పెడుతావు దర్శనంబునఁ బాప♦తతిని జెండు
మున్నందువాసాఖ్య♦ముని ధ్యాన మొగిఁ జేసె నయ్యాననం బిప్పు ♦ డలరుచుండుఁ
తే. గాంతి పురనన్నికృష్ట మై ♦ త్ర్యాధరంబు, చెన్నుమీఱెడు నద్దాని ♦ చేరువ నొక్క
పుష్కరిణియుఁ గిరాతనం♦పూజ్యయగుచు, వారిరక్షణమున నెప్డు ♦ వఱలుచుండు.

క. అందున్ స్నాన మొనర్చిన, డెందమ్మునఁ గల్గు నక్క♦డిఁదికోర్కులు నిం
పొందఁగ లభించుఁ జోద్యం, బొందక విను మోకుమార! ♦ యురుతీర్థములన్.

ఆ. కాలసర్పి యనఁగఁ ♦ గశ్యపమునికృత, తీర్థ మొండు గలదు ♦ దేవదారు
వనము దానిచెంత ♦ భాసిల్లు నీరెంట, ఫల మనంత మనుచుఁ ♦ బలుకనేల. 772

సీ. జాహ్నవీసంగమ ♦ స్థలము కాలంజర నై మిషంబులు కాశి ♦ నగరమును ద
గంగ యోగ్యంబులు ♦ కావునఁ బితృకార్యములను జేయఁగ ఫలం♦బు వచియింపఁ
దరముగాదు జపంబు ♦ ధ్యానహోమాదులునలుపంగ ఫలము న♦క్షయ్యమగును
నెన్న వై తరణి లౌ♦హిత్యంబు మఱి స్వర్గవేదియు గయ ధర్మ ♦ పృష్ఠ మవల
తే. బ్రహ్మశిరసును మఱి గృధ్ర ♦ వటము మిగుల
శ్రాద్ధమున కర్హము లగు భ♦రతునియాశ్ర
మమున కానన్న మగువన ♦ మమలతరము
తర్పణాదులఁ జేయ ను♦దారఫలము. 773

చ. ఒనర మతంగునాశ్రమ మ♦దొప్పును ధర్మనివాసభూత మై
జనులకుఁ దారకం బనఁగఁ ♦ జాలి; పవిత్రము దండకాఖ్య మా
వనము చెలంగు నందుఁ గడు ♦ భాసుర మై తగుచున్ విశల్య మన్
వినుతికి నెక్కుతీర్థ మది ♦ వేగమ సత్ఫలదానదక్ష మా. 774

ఆ. అందుఁ బాపచిత్తు♦లగుమనుష్యులు పోయి, స్నాన మాడ మునిఁగి♦నాశ మొందు
వారుమఱియునచట ♦ వాసిగాంచును మహా,హ్రదముఁ గౌశికియును♦నఖిలదములు.

వ. ముండపృష్ఠంబున మహాదేవుండు చిరకాలంబు తపం బొనరించె నందు మానవు లల్పకాలంబున వసించి తర్పణాదు లొనరింప సత్ఫలంబు కరబదరసమానంబు. సకలాఘంబులు జీర్ణవస్త్రంబుఁ బోలె నశియించు. ఆయాశ్రమంబు సిద్ధుల కామోదకరంబును, బాపులకు భయంకరంబు నై యుండు. క్రూరతరభోగిరక్షితం బై కనకనంది యనుతీర్థం బొండు గల దది ముండపృష్ఠంబున కుత్తర భాగంబున నుండు. అందుఁ బితృతృప్తి చేయవలయు నని బృహస్పతి మఱియు నిట్లనియె. 776

క. మానససరోవరంబున, సేనరఁ దవగాహనంబు ♦ నెద భక్తిమెయిన్
దా నడిపి తర్పణాదులఁ, బూని సలుపు నాతఁ డొందుఁ ♦ బుణ్యపదంబున్. 777

క. దేవాయతనము తద్గత, మై వెలుఁగన్ దాని నెక్కి ♦ యాత్మేశ్వరునిన్
భావించి జపించినచో, దేవపదము నొందు వారు ♦ తేకువ మనుజుల్. 778

క. ఉత్తరమానససరసును, జిత్తమ్మునఁ బొంగుభక్తిఁ ♦ జెంది మునుఁగ నా
క్కృత్తున స్వర్గము తన దగు, సాత్తుగఁ గైకొనఁడె జ్ఞాన ♦ శోభితుఁ డగుచున్. 779

ఆ. దివమునుండి జాఱి ♦ త్రిపథగ యాకాశ, మందుఁ దోరణమ్ము ♦ నట్లు తోఁచుఁ
గాన నందుఁ జేయు ♦ కార్యమ్ములన్నియుఁ, బుణ్యదాయకములు ♦ పుత్రి! వినుము.

చ. కనకమయంబుగా నచటి ♦ త్స్థల మెల్లను స్వర్గభూమి నాఁ
దనరుచు నుండు నందు నుద♦తంబులు శైవలినుల్ సునోజ్ఞపా
వనజలముల్ సుగంధినుమ♦వారలసద్ద్రుమసంఘతీరముల్
వనజముఖప్రసూనగణ♦భాసురమధ్యతలంబులై తగున్. 781

తే. చంద్రభాగయు సింధువు ♦ సరగ నేఁగి, పశ్చిమాంబుధిఁ జేరు శై♦వలిను లివ్వి
మానసోద్భవములె యందు ♦ మానసీయు,సింధు వయ్యది నదము సం♦సిద్ధిదంబు.

సీ. సకలధాతువిచిత్ర ♦ సానువు బహుయోజనాయత మమరగ♦ణాభిసేవి
తంబును నై తుహి♦నంబు తోఁ గప్పంగ నలరును దుహినాద్రి ♦ యనెడు పేర
నందు సుషుమ్నా ♦ నలరుపుష్కరిణి దేవౌఘభాసుర మయి ♦ యమరు దాని
జలముల మునిఁగిన ♦ జనులు జీవింతురు పదివేలు దివ్యసం♦వత్సరములు

తే. దానితీరంబునందు శ్రా♦ద్ధంబు సేయ, సద్ది దశపూర్వపరముగా ♦ సమలవంశ
జనితులను స్వర్గ మొందింపఁ ♦ జాలియుండుఁ,దరమె దానిని వర్ణింప ♦ ధాతకైన.

చ. సరిదధినాథునిం గలియఁ ♦ జాలిన శైవలినుల్, సముద్రముల్
పరమపవిత్రముల్ సతత ♦ భద్రఫలంబుల నీయఁ జాలుఁ బు
త్రి! రహి విధాన మొప్ప నొగిఁ ♦ దర్పణ దానములున్ జపంబులుం
బరిపరి సేయఁగా నొసఁగు ♦ భవ్యఫలంబుల నవ్వహంబులన్. 784

చ. ధరణిధరాగ్రసానువులఁ ♦ దద్గుహలన్ గిరిపార్శ్వభూమి సా
గరముల తోఁదిదిసీపులిన ♦ కాంత నదీనదసింధుసంగమ
స్థిరవనభూములందు సర♦సీరుహరాజితభూములందుఁ గం
దరముల గోష్ఠమందు ముని♦ధామములందును బుణ్యభూములన్. 785

చ. పితరులఁ బ్రీతితోఁ దలఁచి ♦ విత్తము గల్గిన యంతలోన లో

భిత విడనాడి శ్రాద్ధములఁ ♦ బ్రేముడిఁ జేయఁగ సర్వకామముల్
చ్యుతిగహితస్థలస్థితియు ♦ నాయుష్యనఁ గల్గును వహ్నిదిక్కునన్
బితరుల కర్చనాదులను ♦ వేడుక సల్పిన జ్ఞానసిద్ధి యగా. 786

తే. క్రోధమును బాఱఁదోలి త్రి♦గుణములఁగడు, వశ్యములఁ జేసికొని ద్విజ♦వరులుధర్మ
నిరతులై యుండు రేని యు♦నిశ్చయముగఁ, బితృసురార్చన కర్హులై ♦ వెలయువారు.

చ. ఋతమును జక్కఁగా ననుస♦రించుచుఁ దీర్థములందుఁ జేరి శు
ద్ధతఁ దనరారి యప్పితృవి♦తానముఁ బూజలఁ దన్పు చుండినన్
గృతదురితుండు నైన దరి♦కేఁగు ననం గృతపుణ్యమానవ
ప్రతతికి మోక్ష మబ్బు నని ♦ వర్ణన సేయఁగ నేల ? పుత్త్రికా. 788

చ. కృతదురితుండ డైన మదిఁ ♦ గేవలభక్తిఁ బితృవ్రజంబు నం
తతమును బూజలం దనుపఁ ♦ దత్కృత పాపము లెల్లఁ బోవుఁ గు
త్సితజని రాదు నీచ మగు ♦ దేశమునన్ మఱి పుట్టఁబోఁడు వి
వ్రతఁ గని ముక్తిసాధనము ♦ వారక చింతన సేయు భక్తితోన్. 789

తే. శ్రద్ధధానుండు గానట్టి♦జనుఁడు పాపి, నాస్తికుండును మఱియు ఛి♦న్నంబు గాని
సంశయము గలనరుఁడును ♦ సరగ హేతు,నిష్ఠుఁడునుతీర్థములను జెం♦దినఫలము.

తే. పరఁగ గురుతీర్థమునయందుఁ ♦ బరమఫలము, ధ్యానతీర్థమునందును ♦ దనరుసిద్ధి
దానికంటెను బ్రహ్మతీ♦ర్థంబు వరము, పరమ మద్ది సనాతన♦మరయఁ దనయ. 791

సీ. ఉపవాసముల నెన్ని♦యోచేయుటను మాని ధ్యానంబుచేయుట ♦ యమలపథము
ధ్యానంబు నానింద్రి♦యముల బంధించుట యని యెఱుంగుము తన♦యా వివేక
మునను ప్రాణాపాన♦ముల వశంబులఁ జేసి యింద్రియంబుల నట్టు♦లే యొనర్చి
బుద్ధిని మనసును ♦ బొందించి విషయేచ్ఛలను మాని యుండుట ♦ యనఘపథము

తే. ఎవ్వఁ డివ్విధి నొనరించు ♦ నవ్వరమతి
ముక్తిఁబడయంగనోవు జా♦ష్ము మఱియింద్రి
యముల బిగఁబట్టియుంట య♦త్యంత ఘోర
మనశనంబె తప స్సని♦యందు) జనులు. 792

క. మనసును బుద్ధిని బంధించిన వే ఱగు నూహ యెట్లు ♦ జృంభించు మనం
బున దానను సర్వాఘము, లును నాశము నొందు నిష్క♦ళుం డగు సతఁడున్.

ఆ. పరినివృత్తిఁ గాంచి ♦ పాపముల్ నశియింప, నింధనములు లేని ♦ కృష్ణవర్త్మ
ననుకరించి యింద్రి♦యముల వ్యాపారముల్, చెడు ననంతరంబ♦సిద్ధుఁ డగును.

క. తనవశమున నింద్రియములు, తనరారిన జ్ఞాన మలరు ♦ దానిన యతఁడుం

గను క్షేత్రజ్ఞుని యోగంబున సతనికి జన్మ మలరఁ ♦ బోలదు సుమ్మీ. 795

ఆ. సరగ బ్రహ్మ మనఁగ ♦ న త్తసత్తులు సద, సత్తుగా దతండు ♦ జ్ఞానరూపుఁ

డై విలక్షణుండు ♦ నై వెల్గు చుండును, గాంచువార లతని ♦ మించుభక్తి. 796

—— శ్రాద్ధకాల కర్తవ్య దాన ప్రశంస. ——

చ. వినుము కుమార యింక విని♦పించెద దానఫలంబు దేనిచే

మనము ప్రశాంతి నొందు నను♦మానము లెల్లను వీడు శ్రాద్ధమం

దున ననుకూలవస్తువుల♦నుఁ మఱి వర్జ్యము లైనవానినిం

గొనకొని మార్గశీర్షమునఁ ♦ గోరికమీఱఁగఁ గర్త భక్తితోన్. 797

వ. హిమప్రపతనకాలమందును, లేక హిమము సంగ్రహించియు నాగ్రయణేష్టి యొనరింప వలయు. అద్ది సకలవస్తుదోషంబుల నణంపఁ జాలియుండు. 798

తే. రాత్రి శ్రాద్ధము చేయంగ ♦ రాదు రాహు

దర్శనం బైనతఱిని గ♦ర్తవ్య మగుట

గ్రహణకాలకృతం బైన ♦ శ్రాద్ధ మొండు

దక్క మఱియొండుతఱిఁ జేయఁ ♦ దగదు సుమ్ము. 799

మ. ఉపరాగంబున శ్రద్ధ నూని మనుజుం ♦ డున్నంతలో విత్తలో

భపరత్వంబును బొంద కెంతయుఁ బితృ♦వ్యాపారముం జేయ నాఁ

గవటం బూని యెవండు చేయఁ డటు పం♦క ప్రచ్యుతిం గన్నధే

నువతిం బోలి భవాబ్ధిలోపలనె ము♦న్గుంజామ్మి భీతాత్ముఁ డై. 800

చ. పితరులఁ జిత్తసీమ నిడి ♦ విత్తము గల్గినమాత్ర శ్రాద్ధముల్

బ్రతిఫలముల్ మదిం గొనఁగ ♦ రా దని నిశ్చయ మొప్పఁ జేసి యా

దృతిఁ దగ నాచరించునరుఁ ♦ డెంతయు వేగ భవాబ్ధి దాఁటు న

ప్రతిమఁ జెలంగు నాకగతిఁ ♦ బాపము వీడి విముక్తిఁ గాంచుఁజూ. 801

వ. వైశ్వదేవ, సౌమ్యఖడ్గమాంసాదుల వర్జింపవలయు మున్ను శచీపతి, యజమానుండు దేవేశుండును నగుబ్రహ్మతోడ ధరణీభాగంబున సోమపానంబు చేయ నందు నవరాజితంబు లగుశ్యామాకంబులు పితృర్థ ముద్భవిల్లె. మఱి యింద్రుని నాసాశీకరంబుల వలన నిక్షువు లుదయించె. అవ్వి శ్లేష్మంబులు, శీతలంబులు, మధురంబులును నై పరఁగు. శ్యామాకేక్షువులచేత సర్వకామసిద్ధి కై పితృసమర్చనంబుఁ జేయవలయు. ముందాగ్రయణంబు చేసి యవ్వలఁ బితృతృప్తి చేయుట సకలసిద్ధిప్రదం బని వినుము. యజనంబున శ్యామాకంబులు నామ ద్వయంబులు. దేవసృష్టంబు లౌట నక్షయంబు లనంబడు. మఱియుఁ గొఱ్ఱలుఁ బచ్చపెసలును శ్యామాకగుణంబు గల యవి. మఱియు. 802

తే. మాష తిల శాలి యవలును ♦ మఱి మహాయ
వలును శ్రాద్ధక్రియాయోగ్య♦ములు దలంప
రాజమాషలు మొదలగు ♦ రక్తధాన్య
ములు పితృప్రీతి నొందమి ♦ నలర వివ్వి. 803

వ. మఱియుఁ జిఱుసెనగలును, గుసుంబాపుష్పంబులును, వర్షాతిక్రాంతయవలును, బిల్వామలకమృద్వీకపనసామ్రాతదాడిమీఫలంబులును, క్షౌద్రఖర్జూరకశేరుకోవిదారంబులును, దాలకందతమాలశాతకందాదులును, గాలేయ, కాలశాక, సువర్చలా, మాంసాక్షి, దువిశాకములును, ద్రాక్షాలకుచంబులును, నలాబు, గ్రీవక, కర్కంధువులును, వైకంకతాదులును, బృహతీఫల, పటోలఫలాదులు శ్రాద్ధయోగ్యంబులు. మఱియు శొంఠియు, దీర్ఘమూలఫలంబును బితృయోగ్యంబులై యుండు. వెండియు. 804

పితృయోగ్యములు కానివస్తువులు.

తే. శ్రాద్ధకర్మమునకు నన♦ర్హంబులైన
వస్తువుల నెల్ల నెఱిఁగింతు ♦ వరుస వినుము
లశునగృంజనములును బ♦లాండు పిండ
మూలకమ్ము లనర్హతఁ ♦ జాలియుండు. 805

చ. మును బలి దేవతాతతుల ♦ మోహరమం దెదిరించి మించి యిం
ద్రుని ఘనతీవ్రబాణములఁ ♦ దూలి ధరం బడె రక్తధార యా
తని తనునిస్సృతం బగుచుఁ ♦ దద్దయు ఘోరము నయ్యె నద్దియే
తనరెఁ బలాండుముఖ్యనము♦దాయము గ్రాహ్యము గాక దూష్యమై. 806

తే. మఱియు నూషరలవణంబు ♦ బిఱుసుఁదనము
గల్గువస్తువులును శ్రాద్ధ♦కర్మమునకు
నర్హములు గావు పుత్త్రికా! ♦ యతివలును ర
జస్వలలు వర్జనీయలు ♦ శ్రాద్ధమందు. 807

సీ. పల్వలోదకము దు♦ర్భరపూతిగంధవస్తువులును ఫేనవ♦స్తువులు రాత్రి
శ్రాద్ధదూష్యమ్ములౌ♦ష్ట్రంబు నావికమును మాహిషం బాశ్వచా♦మరము నైన
పయను వర్జ్యము; పితృ♦భక్తిపరాయణు లివ్విధంబు నెఱింగి♦యే యొనర్పఁ
దగును; గుదేశంబు ♦ లగుచోటులఁ దలంచి శౌచం బశౌచంబు ♦ నరగ నెఱిఁగి
తే. వన్యమూలఫలంబుల ♦ వరుసఁ గూర్చి, వానియందును వర్జ్యముల్ ♦ వదలి శ్రద్ధ
నూని యొనరింపఁ దృప్తిని ♦ నొందువారు పితరులద్దాన సిరి గల్గు♦ వెత దొలంగు.

క. కలుషదము జంతుయుక్తము, మలినము దుర్గంధయుతము మఱియును హింసా
కులము ననిష్టరవంబును, గలచో టపవిత్ర మనిరి కర్మవిధికిఁ జూ. 809

తే. వైకటం బను పేరునఁ బరఁగు దేశ,మునకు దక్షిణ మౌభాగమును మహాన
దికి నుదీచీస్థమునునైన దేశమును త్రిశంకుదేశం బటందురు సాధుమతులు.

సీ. అట్టి దేశంబున యందు ద్వాదశయోజనములు శ్రాద్ధంబున కమలమతులు
వదలి పెట్టుదురు సర్వశుభకరములైన దేశంబు లందె పితృక్రియలను
భక్తిఁ జేయంగ సత్ఫల మబ్బుఁ గారస్కరము కలింగ మ్ముత్తరమును సింధు
శైవలినికి నివ్వ సకలవర్ణాశ్రమధర్మహీనమ్ములై తనరుఁ గాన

తే. వర్జనీయము లౌఁ బితృవరుల క్రియకు
నగ్నముఖులను జూడంగ భగ్నమగును
శ్రాద్ధ మప్పితరులు నిరాశలను జనుదు
రాస్థలంబును విడనాడి యాగ్రహమున.

క. అనిన శంయుం డనియెన్, జనకా! దయమెయి వచింపఁ జను నగ్నుల యం
కనివహము ననిన నాతని, కనియెన్ గీష్మతి కుమార యవ్విధి వినుమా. 812

తే. భూతములకెల్ల నామ్నాయములు తలంప
నావరణములుగాఁ దెలియంగ వలయు
వాని మాని వర్తించెడు మానవాళి
లేకదా నగ్ను లగుదు రీయిలఁ దలంప. 813

చ. వినుము కుమారకా, వృషము వేదనివాసము నా నికేతనం
బనఘగృహం బదెందు క్షయమందునో ముక్తియు నాస్థలంబునుం
గనుఁగొన కేఁగు నమ్మనుజ కాండము దూష్యము పాపయుక్త మే
పనికిని దూషణీయముగ భద్రమనస్కులు చెప్పుచుం ద్రొగిన్. 814

తే. బ్రాహ్మణులు బాహుజులు వైశ్యవరులు నట్టి
వారె యైనను వృషలాఖ్యఁ బరఁగువారు
సంశయములేదు మున్ను నిర్జరసురారి
యుద్ధమున దానవులచేత నోడి సురలు. 815

వ. పాషండులై రట్టివారివలనఁ బుట్టినసృష్టి నగ్ననామంబునఁ బరఁగె. వృద్ధశ్రావకి, నిర్గ్రంథ, శాక్యాజీవిక, కార్పటు లనం బరఁగుదురు. ఎవ్వ రెవ్వరు కులోక్తధర్మంబుల నాచరింపక యుందు రట్టివారు నగ్ను లనంబడుదురు. వ్యర్థజటాధారియు, వృథాముండియు, వృథానగ్నుండును, వృథావ్రతియు, వృథాజాపి

యును నగ్ను లనంబడుదురు. మఱియుఁ గులధర్మంబుల నతిక్రమించి వృత్త్యంత
రంబులం బ్రవేశించి బహుకళత్రంబులం గైకొని కుమార్గప్రవర్తకు లై నెగడు
వారు పాపు లనంబడుదురు. వీరి నిమంత్రితులం జేసినను వీరు చూచినను నా
శ్రాద్ధంబు వ్యర్థంబు. మఱియును. 816

సీ. గురుతల్పగుఁడు నాస్తి♦కుండు బ్రహ్మఘ్నుండు దస్యుకృతఘ్నులు ♦ తగఁ గనుఁగొన
నాశ్రాద్ధ మపవిత్ర ♦ మై వ్యర్థ మగుఁ; బతితుల మఱి క్రూరక♦ర్ములను బూని
విడనాడఁ దగు మౌని♦వీరుల దివిజుల వేదంబులను మఱి ♦ వేదపాఠ
కులను నిందింతు రా♦క్రూరాత్ములను విడనాడంగవలయు దా♦నవులు దితిజ
తే. సంతతులు గాంచి రేని యా♦శ్రాద్ధ మపుడ
మాని దూరంబునకు నేఁగి ♦ మరల నాచ
రింపవలయు నటంచని ♦ ఋషులు పల్కు-
వారు శాస్త్రంబు లెఱిఁగిన ♦ వారు గాన. 817

చ. యుగములు నాల్గునన్ వరుస ♦ నొప్పును భూసుర భూభుజార్య శూ
ద్రగతుల నాదియందుఁ బిత్రు♦రాజులు పూజ్యులు త్రేతయందు దే
వగణము ద్వాపరంబునను ♦ బాహుపరాక్రమధైర్యశోభితుల్
తగఁ గలి దేవదూషకు లు♦దారతఁ గందురు గౌరవంబులన్. 818

తే. దేవదూషకు లనిన ఖ్యా♦తిం జెలంగు
చుం దగినవన్నులే; ప్రదో♦షులను గ్రామ
సూకరంబులఁ గుక్కుట♦స్తోమశునక
ములను గని శ్రాద్ధకృత్యంబు ♦ సలుపరాదు. 819

క. శునకంబు సూకరంబును, గొనకొని స్పృశియించినన్ ని♦గూఢమనీషుల్
ఘనతరపాపులు గనినన్, జను విడువఁగ నప్పదార్థ♦సంచయము దగన్. 820

ఆ. హవ్యకవ్యములకు ♦ నప్పదార్థంబులు, పనికిరావు కర్మ♦పరత నాప
దలు ఘటిల్లినట్లు ♦ తలఁచి యాక్రియఁ జేయ, వలయు సూక్ష్మధర్మ♦పద్ధతియిది.

వ. మఱియు నొకవేళ సామాన్యదోషంబులు గలిగిన నప్పదార్థంబుల పై శుద్ధోద
కంబును బ్రోక్షించి తిలసర్షపంబులు చల్లినఁ బరిశుద్ధంబు లగు. వెండియు
గురుసూర్యాగ్న్యాదుల దర్శించి పాదావశేషంబుఁ గావించినను బనికివచ్చు.
మఱియు మేధ్యంబులు కానిమృగంబు లంటినదియుఁ, బర్యుషితంబును, నతిప
క్వంబును, దగ్ధంబును, కీటపాషాణాదిసంయుక్తంబును, కేశాన్వితంబును,
హింగుసంయుతంబును, ప్రత్యక్షలవణీకృతంబును, నిట్టిదలగు దోషదూషి

తంబు లగుపదార్థంబులు పితృక్రియాయోగ్యంబులు గావు. మఱియును. 822

తే. పుత్త్రి ! దధిశాకవార్తాక♦ములను మత్తు
గలుగఁ జేసెడువస్తుని♦కాయములను
బూని విడువంగ వలయును ♦ మాన కున్న
శ్రాద్ధఫల మందఁ డతఁడు ని♦శ్చయము సుమ్ము. 823

సీ. సైంధవంబును మాన♦సభవము నౌలవణంబు శ్రాద్ధార్హ త♦మంబు పుత్త్రి
యగ్నియం దుంచి స్వ♦హస్తంబులం బరిశుద్ధంబులను జేసి ♦ సారిది మస్త
కమునందుఁ జల్లిన♦సలిలమే బ్రహ్మతీర్థం బంచుఁ జెప్పంగఁ ♦ దనరి యుండు
ద్రవ్యంబులను వారిఁ ♦ దడుపుట యొండె ప్రోక్షించుట యొండె చే♦సినఁ బవిత్ర

తే. ములగు నయ్యవి గ్రహియింప ♦ వలయుఁ జుమ్ము
అశ్మమూలఫలేక్షువు ♦ లల్లె రజ్జు
వులును జర్మము మొదలుగాఁ ♦ గలుగునవియుఁ
బూర్వరీతి శుద్ధంబులై ♦ పొలుచు మిగుల. 824

తే. దంతములు నస్థితతియును ♦ దారువులును
శృంగములు భూమి డాచిన ♦ సిద్ధి శుద్ధి
గలుగు; మృణ్మయములకు న♦ఘంబు గలుగ
మరలఁ గాల్చుటయే శుద్ధి ♦ మమత వినుము. 825

సీ. మణులముత్తెములను ♦ మఱియుఁ బ్రవాళాళిజలజంబులను గల్క♦ములను గాని
తిలకల్కమునఁ గాని ♦ వెలయు శుద్ధము లయి; యావికద్విపదాది ♦ శాఖలమృగ
ములు మృత్తుచేఁగాని ♦ జలములచేఁగాని పరిశుద్ధము లగు స♦ర్వమును నీటఁ
గడిగిన శుద్ధ మౌఁ ♦ గార్పాసికములకు భస్మలేపనశుద్ధి ♦ వలయుఁ జుమ్ము

తే. ఫలసుమాళిపలాశముల్ ♦ ప్లవనమునను
శుద్ధిఁ గాంచును; మఱియును ♦ క్షోణిశుద్ధి
ప్రోక్షణం బుపలేపంబు ♦ రోహితాశ్వ
యోగమును గోయుతియు ఖన♦నోద్యమంబు. 826

చ. ధరణియు వాయుపూత యయి ♦ తద్దయు రాజిలు నింకఁ బూరుషో
త్కరముఁ జతుష్పదావళి ని♦కాయము శుద్ధిని బొందు మృత్తుచేఁ
బరఁగు సనాతనం బగుచుఁ ♦ బ్రాజ్ఞనుతం బగునీవిధంబు ని
ర్భరముద జెప్పఁ జిత్తమున ♦ భాసిలఁ జేయుము పుత్త్రిరత్నమా. 827

తే. కార్యములకు నిర్దిష్టంబు ♦ గాక యాచరింప నర్హంబునా శుద్ధి♦రీతిఁ జెప్పఁ

జిత్తమెంతయు నమ్మదా♦యత్తమయ్యెఁ, గాన వినిపింతు దానిని♦గడఁగి వినుము.

చ. ఉదయమె లేచి దేవపతి ♦ నొయ్యన భక్తి చెలంగుచుండ హృ
త్పదమున నిల్పి యామ్యమునఁ ♦ బశ్చిమదిక్కున నైన నింటికిం
బ్రదర మెంతదూరము జ♦వంబునఁ బోయి ధరిత్రిఁ బొందు నం
తదనుక నేఁగి కంటకవి♦తానము లేనిమహీస్థలంబునన్. 829

క. శిరమును వంచి పురీషము, ధర విడువఁగ వలయు; శిరముఁ ♦ దనకరమునఁ దాఁ
క రయమునఁ బాప మంటును, బురుషార్థము లెల్లఁ జెడవె ♦ భూర్యఘయుక్తిన్.

ఉ. ఎండినగడ్డి కాష్ఠశిల ♦ లెంతయుఁ బూనిక వేణుపర్ణముల్
కొండొకచోట నుండి యొనఁ♦గూరిచి తెచ్చి ధరిత్రి వైచి త
న్మండిత మైనచోట నను♦మానము తీఱిచికొంట మేలు గా
కొండకరీతి నైన నది ♦ యుత్తమపుణ్యముఁ గోలుపుచ్చెడే. 831

చ. జలముల సంగ్రహించి మఱి ♦ చక్కనిమృత్తికనుం గ్రహించి ని
ర్మలముగ శుద్ధిచేయఁ దగు ♦ మౌనముఁ దాల్చుట యొప్పు నట్టి వే
ళల మదిఁ దోఁచుయుక్తుల వి♦లాసమునం వచియించు మానవుం
గలుషము లొందు వాఙ్నియతి ♦ గాదె నరుం గురుబుద్ధిఁ జేసెదున్. 832

తే. పగటివేళ నుదఙ్ముఖుం♦డుగను రాత్రి, శమనదిఙ్ముఖుఁ డై పురీ♦షమును విడువఁ
దగును; గుడిచేత వారిపా♦త్రంబుఁ బట్టి, సవ్యకరమునఁ జనుఁ జేయ♦శౌచనంబు.

సీ. దశవారములు మృత్తు ♦ దగఁదీసికొనుచు గుదంబునఁ బారిశు♦ద్ధ్యంబుఁ గోరి
శౌచంబు చేయంగఁ ♦ జనుఁ ద్రివారంబులు నైనఁ జేయఁగ వచ్చు ♦ నద్ది సవ్య
కరమునఁ జేయనౌఁ ♦ గరయుగ్మమున సప్తవారముల్ మృద్విధి♦వలయుఁ జేయ
నట్ల పాదములకు ♦ నబ్విధి నొనరించి వారిచి పాదధా♦వనము పూర్వ

తే. మగువిధంబున దేవకా♦ర్యమ్ములందు
నాచమనము ద్వివారంబు♦లగును జేయ
దుష్టభుక్తిని మూఁడురా♦త్రు లుపవాస
మొగి నొవర్పఁగఁ బాపంబు ♦ దెగుఁ గుమార. 834

క. అతిశయపాపములకు ని, ష్కృతి కష్టతరంబుగం వ♦చింపంబడియెం
మతి నెఱిఁగియుండె నెఱుఁగక, హితమని యుండెం శ్వపాకు♦నెవఁడు స్పృశించున్.

తే. ఏడుసారులు చేయ నౌఁ ♦ గృచ్ఛ్ర మట్టి, శ్వానసంస్పర్శమునకు; నె♦వండు మాను
షాస్థులను దాఁకు నాతఁ డ♦త్యధికనిష్ఠ,నువవసించిన శుద్ధుఁ డై ♦ యొప్పునరుఁడు.

సీ. మానుషాస్థిని స్నేహ ♦ మూని స్పృశించిన రాత్రిత్రయంబు ని♦ర్గతనిజాశ

నుఁ డయియుండినఁ బాప♦నుం డగుమతిప్రమాదంబున స్పృశియింపఁ♦దగులు పాప
మేకరాత్రంబున ♦ నేఁగుఁ గారస్కర శబరకళింగాంధ్ర♦జనులు భూతి
సేవనం బొనరించి ♦ పాపాపనోదన దక్ష మౌజలమును ♦ ద్రావి యువవ
తే. సించినం బాయుఁ బాపంబు ♦ సింధునదికి
దక్షిణంబున నున్నన♦దంబులు నదు
లును నఘంబును బాపం గ♦లుగును గాన
వాని సేవింపఁ బాపంబు ♦ వాయుఁ జుమ్ము. 837
చ. తనరు మహాత్ము లౌజనులు ♦ దాము స్మృతిప్రకరంబుఁ గాంచి యే
మని మది నిశ్చయించి యఘ♦మా నని యేక్షితిఁ జూడఁ బోవరో
జనపదముం దదీయజన♦సంతతిఁ జూడఁగఁ బోయెనేని య
మ్మనుజునిపాపసంతతిని ♦ మాన్పఁగఁ జాలవు నిష్కృతుల్ ధరన్. 838
క. అపవిత్రజనపదంబుల, నపవిత్రజనాళిఁ బొంద ♦ నభిమానింపన్
విపదంబుధి ముంచెడిపా, పపదంబుం బొందు నరుఁడు ♦ బహుకాలంబున్. 839
చ. అతిశయపాపసర్పము మ♦హానది జహ్నుకుమారియున్ సర
స్వతి భృగుతుంగ నామకముఁ ♦ బాఱఁగఁ దోలును దార్క్ష్యరీతి; సం
తతహిమరాజితం బయి త♦నర్చు ధరాధరసంభవంబు లై
క్షితి మునిపూజితంబు లయి ♦ చెన్ను వహించు నదీవతంసముల్. 840
చ. సరసులు నిర్ఝరంబులును ♦ సజ్జలపూర్ణతటాకముల్ మనో
హరముగ నొప్పు బావులును ♦ నట్టివి కావునఁ బాపసంతతిం
బరపన మొప్పఁ గాల్చుటకుఁ ♦ బంతము పూని నరుండు వోయి క్రుం
క రహితపాపుఁ డై వెలయుఁ ♦ గాంచన మగ్నిని శుద్ధ మౌగతిన్. 841
తే. మృతకసూతక మొప్పను ♦ క్షితిసురులకు
దశనిశల్ భూపవైశ్యశూ♦ద్రజనమునకుఁ
బదియు రెండును, బదునైదు ♦ పరఁగ మూన
మివ్విధంబున నాశౌచ ♦ మెఱుఁగఁ దగును. 842
తే. సర్వవర్ణంబులందు ర♦జస్వలామ, లినము నశియించు నాలుగు ♦ దినములకును
మతిరజోవతి సూతిక ♦ మరణజనిత, సైనయాశౌచసహితుని ♦ నంటరాదు. 843
సీ. శ్వానవగ్నాదుల ♦ శవవాహకుని దాఁక నాశౌచ మబ్బెడు ♦ నపుడు నరుఁడు
పంద్రెండుసారులు ♦ పరఁగ మృత్తికఁ బూసికొని సచేలస్నాన♦మును నొనర్ప
వలయు, మైథునమున ♦ వమనంబునందును చేయంగఁ దగు నాదిఁ ♦ జేయవలయు

మృత్తికచే శుద్ధి♦హితమతి నవ్వల హస్తసంక్షాళన ♦ మంత స్నాన
తే. మవిధంబున ద్వాదశా♦వృత్తులు సేయ
శుద్ధమతి యయి రాజిల్లు ♦ సొరిది నిల్ల
కృచ్ఛ్రములయందు నిట్లు ని♦ష్కృతి యొనర్ప
వలయుఁ జుమ్ము కుమార! పా♦పం బడంప. 844

వ. ఇద్ది యరణ్యవిషయం బింక గ్రామ్యశౌచంబు వచియింతు. గ్రామంబునఁ బంచదశవారంబులు మృత్తికచే శుద్ధి చేయవలయు. తరువాత స్నానంబును, మరల మరల నిట్లు రొనరింపవలయు. కంఠ శిరస్సుల నాచ్ఛాదించి రథ్యావణంబుల కేఁగినను బాదశుద్ధిచేయవలయు. పాత్రక్షాళనంబుచేసి యాచమించి జలాభ్యుక్షణంబు చేయవలయు. పుష్పతృణాదులకు జలప్రోక్షణంబు మలినహరం బగు. ఇతరు లంటినపదార్థంబు దేనినైన జలప్రోక్షణపూర్వకంబుగా గ్రహింపవలయు. దైవపైతృకక్రియల నీరీతిగా గ్రహించుట యత్యావశ్యకంబు. సవ్యకరంబునఁ బదార్థంబు గ్రహింపవలయు. దక్షిణకరంబునఁ బరిహరింపవలయు. దక్షిణహస్తంబున దక్షిణాస్వీకారంబును, వేదిశుద్ధికరణంబును జేయవలయు. వికిరంబును గరద్వయసహాయంబునఁ జేయఁ దగు. అభ్యంగాదులయందుఁ గూడ నిరుకరంబు లుపకరింపవలయు. ఉష్ట్రాదిస్పర్శనమునందును, సవాచ్యవాచకుల దర్శనంబునందును నిలుచుండి యాచమించిన నరుండు దోషనిర్ముక్తుండు గాఁడు. 845

ఆ. క్షోణి దాఁకునట్లు ♦ కూర్చుండి ప్రాగుద
ఙ్ముఖుఁడు నగుచు దైవ♦మును దలంచి
యాచమింపవలయు ♦ నది పారిశుద్ధ్యంబు
గలుగఁ జేయుఁ బుణ్య♦ఫలము నొసఁగు. 846

సీ. పాదముల్ గడిగి యా♦వస్త్రుల ముట్టంగఁ దగును సంతర్జాను ♦ వగుచు నరుఁడు
మూఁడుసారులు జలం♦బులఁ ద్రాగవలయు మార్జనకృత్యమును రెండు♦సారులట్లె
యభ్యుక్షణంబుఁ జే♦యం జను మూర్ధము హస్తపాదంబుల ♦ నాత్మ నముల
సలిలంబులను భక్తిఁ ♦ జల్లి శుద్ధంబులఁ జేయంగఁ దగు మఱి ♦ చిత్తమందు
ఆ. నెన్నినందియమ్ము ♦ లెవ్వా డెవ్వాడు గల్గు, నవ్వా డవ్వా డిట్లె ♦ యాచమనము
చేయ శుద్ధుఁ డగును ♦ జిరకాలతపము వేదములు యజ్ఞములును♦దగఫలించు.

చ. వ్రతములు దానముల్ మఱియు ♦ వాసిఁ జెలంగెడుకార్యముల్ మహా
మతివిభవంబు పేర్మి ♦ ననుమానము శాస్త్రముఁ జూచి యిడి ని
ర్జితసకలేంద్రియుం డగుచుఁ ♦ జేసినచో ఫలమొందు నట్టు లే
కతిశయగర్వయుక్తిఁ దగు ♦ నట్టు లొనర్చిన నిష్ఫలంబు లౌ. 848

ఆ. ఆచమించి మొదట ♦ సవ్వలఁ గృత్యముల్
సలుపవలయు నట్లు ♦ సలుపకున్న
సర్వకార్యములును ♦ సఫలంబు లగునెట్లు
భస్మహోమ మట్లు ♦ పరిణమించు. 849

వ. నిందింపఁబడక యితరులచే స్పృశింపఁబడక వాక్కాయబుద్ధిపూతంబు లగు పదార్థంబులఁ దెలిసి గ్రహింపఁ దగు. మనోవాక్కాయాగ్నికాలోపలేఖన విఖ్యాపనంబులవలనఁ బదార్థపారిశుద్ధ్యంబు నిర్ణయింపవలయు నట్లుగాక స్వేచ్ఛగా నాచారసాంకర్యంబు సేసిన నాఫలంబు రాక్షసపిశాచంబులం బొందు మఱియును. 850

తే. ఎవ్వఁ డశ్రద్ధధానుఁ డై ♦ యొనఁగుశుద్ధి, నతఁడు మ్లేచ్ఛకులంబున ♦ నవతరించు
నందియును లేదు దీనికి; ♦ శ్రద్ధనూని, యాచరింపఁగ మేలొందు ♦ టబ్బురంబె.

చ. క్రతువులఁ జేయకుండిన న♦ఘుంబులకున్ నిధి యైననీచవం
శతఁ గనినన్ నరుండు విధి ♦ సంస్కృతుఁ డైనను శుద్ధి నొంది దే
వతలకు వాసయోగ్య మగు ♦ స్వర్గమునన్ నివసించు దేవతా
ప్రతతులు శుద్ధికాము లగు♦వారు కదా సతతంబుఁ బుత్రికా. 852

తే. మఱియు బీభత్సు లశుచులు ♦ మాన్యవృత్తి
రహితులును నెవ్వ రట్టి న♦రవ్రజముల
సురలు విడనాడి యతిదూర ♦ మరుగు చంద్రు
శుచిని శాంతుని దయమెయిఁ ♦ జూచువారు. 853

క. జ్ఞానియు నతిథియు శుచియును, ధీనియతుఁడు దేవతాపి♦తృపరుఁడు నగు స
మ్మానవుని ద్విజుని నెవ్వఁడు, శ్రీనిలయునిఁ బితరు లెలమిఁ ♦ జేయుదురు సుతా.

వ. పితృదేవభక్తి సకలార్థసిద్ధిప్రదాయకం బగుట నిస్సంశయంబు గావున నట్టి దృఢభక్తి గలిగి యుండుమానవునకు లభింపని కోర్కులు లేవు. 855

క. సురలును బితరులు ప్రీతిం, బురుషార్థము లొసఁగువారు ♦ బుధవరుఁ డగు భూ
సురునకుఁ గావున శుచి యై, పరమార్థము నొందవలయు♦ బ్రాహ్మణుఁ డెపుడున్.

వ. అని మాతండు మహర్షులకుం దెలుపుటయు. 857

తే. అతిశయం బగుభక్తిచే♦నంతసూతుఁ, గాంచి మౌనులు సంతోష♦కలితహృదయు
లగుచు వింటిమి మీరు ద♦యను వచించి, నట్టి శ్రాద్ధవిధానంబు♦నాదరమున. 858

చ. అతిశయరీతి శ్రాద్ధవిధు♦లార్య! వచించితి రింకనున్ దయా

మతిని సమస్తవేదగత♦మంజుల సద్విధులన్ మునీంద్రు లే
గతిని గ్రహించినారో పితృ♦కల్పము లెవ్విధి నొప్పియుండునో
సతతమునన్ వినం దలఁచు ♦ స్వాంతము లెల్ల నన్ ముదంబునన్. 859

క. వచియించె నిట్లు సూతుం, డచలితబుద్ధిన్ వినుండు ♦ వ్యాసోక్తమునుం
బ్రచురమును నైనధర్మ, ప్రచయమును నెఱిఁగింతు నిపుడు ♦ శ్రద్ధాభక్తిన్. 860

తే. శ్రాద్ధకాలంబు విధులును ♦ క్రమముమీఱ, నిర్వచించితిఁగద మున్న ♦ నేనువాని
శేషమును జెప్పఁబూనితి ♦ క్షితివిబుధప,రీక్షణాదికమును శాస్త్ర♦సాక్షికముగ.

మ. అనుమానింపఁగ రాదు సుమ్ము ధరణీ♦హ్యవ్రాతముం బైతృకం
బున దైవంబునమాత్ర మట్లనుటయుం ♦ బోలంగ దోషంబు గా
వున విప్రోత్తమునిం బరీక్షితుని దే♦వుం గాఁగ భావించి కై
కొనుటే యుత్తమ మెందు దోషతతి చ♦క్షుర్గోచరం బౌ వెనన్. 862

క. విడువంగ వలయు నాతని, దడయక యెవ్వానినే న♦తని సంస్థితిచేఁ
గడఁగి గుణాగుణములు గనఁ,బడుచుండును దుష్టగుణులఁ ♦ బాయఁగవచ్చున్.

క. పిలువంగఁబడక కార్యం,బులు జరపెడుసమయమునకు ♦ భూదివిజుఁడు పెం
పలరంగ వచ్చెనేనియుఁ,గలవిలసాటొంద కతనిఁ ♦ గైకొనవలయున్. 864

ఆ. ఏలయుంటిరేని ♦ యొలమిసిద్ధగణంబు, విప్రరూపమునను ♦ విశ్వమెల్లఁ
దిరుగుచుండుఁ గాన ♦ ద్విజుని నభ్యాగతుఁ, గొనఁ దగును బరీక్ష♦కూడ దచట.

మ. అని శాస్త్రంబులు నిర్వచించెడుఁగదా ♦ యాతిథ్యముం జేయఁగాఁ
జను పెంతో ఘన మాఁ గృతాంజలిని వి♦శ్వశ్రేష్ఠు నభ్యాగతుం
గని యర్ఘ్యంబును బాద్యమున్ మొదలు గాఁ♦గం గల్గుపూజావిధుల్
మన మారంగ నొనర్చి భోజనము ప్రే♦మం బెట్టుటే శ్రేష్ఠ మౌ. 866

చ. మనుజుల ధర్మశాస్త్రసమ♦మార్గమునన్ నడిపింపఁ బూని మే
దిని సఖలంబు స్వేచ్ఛమెయి ♦ దేవతలున్ మునులున్ మనోజ్ఞవే
షనిచయముల్ చెలంగఁ దమ♦చర్య లెఱుంగక యుండఁగా దివం
బును నిశలన్ జరింతు రిది ♦ బుద్ధిని నిల్పి మనుష్యుఁ డర్మిలిన్. 867

వ. భయభక్తులఁ బరిచర్య సేయఁదగు. 868

ఉ. కావున వేళకే యతిథి ♦ కాండము వచ్చును దాని నెంతయున్
దేవమునీంద్రబృంద మని ♦ ధీమణి నిల్పి సుశాంతచిత్తతం
బావనభక్ష్యముఖ్యముల ♦ వారిక దృప్తి నొనర్చి పంపఁగా
దేవవిభుండు మాధవుఁడు ♦ తృప్తుఁ డగున్ గద పల్కు లేలొకో. 869

తే. వ్యంజనంబుల వివరింతు ♦ వానిఫలము
దెలియఁ దగినది తండ్రి! యా♦తీరుఁ దెలియ
భక్తి యభివృద్ధి యగు దానఁ ♦ బరఁగు శ్రద్ధ
యవ్వి రెండును గలుగఁ గా♦ర్యంబు పొసఁగు. 870

సీ. పయను నిచ్చిన యజ్ఞ♦ ఫలమొందుఁ బాయసం బట్టి ఫలంబు నీ♦నర్హ మగును
ఘృతదానమునఁ బెక్కు♦క్రతుఫలంబులుఁగల్గు మధువొసంగినయట్టి ♦ మానవునకు
నతిరాత్రఫల మబ్బు ♦ టద్భుతంబొకో నర్వ పరికరయుక్తమై ♦ పరఁగుభోజ
నంబు పెట్టిన వాంఛి♦తంబులు ఫలియించు విను మింక బాలకా! ♦ వివిధవస్తు

ఆ. తతులఁగూర్చి భుక్తి ♦ క్షితిసురునకుఁ బెట్ట, సర్వయజ్ఞఫలము ♦ సమకురు నని
వేఱ చెప్ప నేల ♦ పితృదేవకార్యంబు, లందు నతిథిపూజ ♦ యర్హతమము. 871

క. మతి శ్రద్ధ లేక యభ్యా, గతుఁ బైతృకవిధుల దేవ♦కార్యముల ననా
దృతి నల్పునతని విబుధులు, గతభాగ్యునిఁ జేయువా ర♦ఖండ క్రుధచేన్. 872

క. పితరులు విబుధులు నంత, ర్హితులై భూదేవుఁ బొంది ♦ యెలమిఁ దినుమ ర
ప్రతిమానలోకరతుఁగ, మతులై యట గాన నతిథి ♦ మాన్యతముం డౌ. 873

చ. అతిథి యపూజితుం డయిన ♦ నప్పుడ కాల్చును గర్తృవంశముఁ
గృతహితపూజనుం డయిన ♦ నెల్ల యభీష్టము లిచ్చుఁగాన న
మ్మతి నతిథిఁ రమేశుని ను♦మాధవుఁ గాఁ దలపోసి చాల న
త్యాదృతి నొనరింపఁగా వలయుఁ ♦ గేవలధర్మ మి దర్భకా! తగన్. 874

తే. అతిథిఁబోలె వానప్రస్థ♦నాదరమునఁ, బూని పూజింపఁ దగునర్వ♦భూతహితము
గానగార్హస్థ్యమయ్యది♦గలుగు వాని, నమలమతిఁబూజసేయ న♦ర్హంబు పుత్ర!

తే. వాలఖిల్యుని యతినిగాఁ ♦ బోలనెంచి, యతిథిపూజన మొగినల్పు ♦ వలరుముక్తి
పాక మగువేళ వచ్చిన♦వాఁడె సుమ్ము, తలఁప నభ్యాగతుండనఁ ♦ దనరుచుండు. 876

క. అతిథి యన నగ్నిసంగమ, కృత మయి యుండంగవచ్చు ♦ క్షితిసురుఁ డని యీ
వితమున శాస్త్రావళి యెంచి తగఁ నిశ్చయమునేసె ♦ సిద్ధమదియయా. 877

తే. అతిథియోగంబు గలిగిన ♦ యట్టిసమయ, మతిథికతిథిగఁ బొలుపారు♦నతిథియవ్ర
తుండు సంకీర్ణుఁడైనఁ బూ♦జ్యుండె సుమ్ము, విద్యరాకున్న నాతండ ♦ వేదరాశి.

ఆ. సర్వసంగరహిత ♦ సన్న్యాసితుల్యుండు
దాస్వతంత్రుఁ డరయఁ ♦ దగఁడు దండ
సముఁ సకతని మదిని ♦ నారాయణునిగాఁగ
నెంచవలయు నల్లె ♦ కొంచవలయు. 879

క. శ్రాంతుండు పిపాసితుఁడుఁ, దాంతుఁడు క్షుద్బాధితుండు ♦ ధరణీసురుఁడుఁ
శాంతుఁడు నగునతిథియు న్వని, శాంతంబును జూడరాఁగ ♦ సత్కృతులలరన్.
క. తగినంతలోన నాతని, కిఁ గలుగుబాధల నడంచి ♦ కేవలతృప్తిన్
దగునట్లు చేయునాతఁడు, పొగడం దగుయజ్ఞఫలముఁ ♦ బొందును పుత్రా.
క. ఆఁకలి గొని యేమైనను, నా కిపు డిడుఁ డనుచు వేఁడు ♦ నతిథికిఁ గలకో
ద్దే కరుణ నొసఁగఁ దగు నటు, గాక క్రుద్ధ లే దటన్నఁ ♦ గలుషము వచ్చున్.
క. అతిథి కిడి తా భుజించిన, మతిమంతుఁడు సకలదేవ♦మాన్యుల భక్త్యు
ద్ధతిఁ బూజించినయ ట్లగు, నతిథికి నిడుపూజ పూజ ♦ యనఁబడుఁ జుమ్మీ. 883

—— శ్రాద్ధనిమంత్రణార్హ బ్రాహ్మణ ప్రశంస. ——

చ. పితృవిధియందు నర్హు లగు ♦ విప్రులరీతి నెఱుంగఁ జెప్పెదన్
సుత ! విను మవ్రణుండు గుణ♦శోభితుఁడుఁ మఱి క్లేశహీనుఁడుఁ
హిత మగువృత్తి మీఱ నిత♦రేష్టము గోరి చరింపకే న్వతం
త్రతఁ దగి జ్ఞానయుక్తుఁ డయి ♦ ధ్యానరతిన్ బొలుపారి మౌని యై. 884
ఉ. శీలము గల్గి సాధుజన♦చిత్తగతాయతవర్తనమ్మునం
జాలఁగ వెల్గునట్టిఁ డగు ♦ త్మానురు శ్రాద్ధమునందు భక్తియుం
గ్రాలఁగఁ బిల్చి భోజనము♦ఖంబులఁ దృప్తుని జేయుకర్తయే
శ్రీలలితుండు పుత్త్రితతిఁ ♦ జత్తము పొంగ సుఖంచు నిందుఁ జై. 885
క. నీ కన్న మిడను పో పొ, మ్మా కదలుము లేచి పొమ్ము ♦ యని యతిథి నవం
డీకరణిఁ బలుకు నాతఁడు, వే కలుషపదంబు నొంది ♦ వ్రేగు నతతమున్. 886
క. అతినీచతమము లగునం, తతిశతములఁ బుట్టుఁ జా మ్మ♦తండఘతతివి
చ్యుతిఁ గాంచ లేఁడు గావున, నతిథిని బూజింపవలయు ♦ ననుఁగుఁగుమారా. 887
తే. పంక్తిభేదంబు లేకుండ ♦ బ్రాహ్మణులకు
ముదముతో మృష్టభోజన♦ము నొసఁగఁ దగు
నియమితుండును గాని య♦నిమితుఁ డైనఁ
గాని విప్రుఁడు హరియించుఁ ♦ గల్మషముల. 888
చ. యతి సకలాశ్రమాద్విజుల ♦ యందును మేటియు నగ్రగణ్యుఁడౌ
శ్రుతులను నేతిహాసములఁ ♦ జొప్పినమంతయుఁ దప్పకుండ వ
ద్గతిఁ బఠియించు బ్రాహ్మణుని ♦ కంటెను యోగపరాయణుండె యు
న్నతిఁ గనుఁ గాన వట్టి ద్విజ♦నాథు నిమంత్రితుఁ జేయు టొప్పగున్. 889

తే. వేదములు మూఁడు నేర్చిన ♦ ద్విజునికంటె
వేదయుగ్మంబుఁ జదివిన ♦ ద్విజుఁడు హీనుఁ
డతనికంటెను నొకవేద ♦ మభ్యసించు
నతఁడు నాతనికిని నుపా♦ధ్యాయుఁ డల్లె. 890

క. పరిశుద్ధు లనం దగుదురు, నిరుపమమతి నవ్వఁడే మ♦నీషిప్రవరుం
డురుతరసాంగశ్రుతులం, గరముఁ బఠించునొ యతండె ♦ ఘనుఁ డగుఁ జుమ్మీ. 891

వ. శ్రాద్ధకల్పంబునఁ జతుర్దశవిద్యావిశారదుండు గానీ యేకదానియం దైనఁ బారంగతుఁడు గానీ విప్రుండు పంక్తిపావనుం డగు. మఱియు సౌపర్ణులును, పంచాగ్నేయులును, సామగులును, నగుమొదలగువా రెల్లఁ బంక్తిపావను లగుదురు. వెండియుఁ ద్రిణాచికేతుండును, త్రైవిద్యుండును, ధర్మవిదుండును, బార్హస్పత్యశాస్త్రపారంగతుండును, ననుసీలోవగువార లెల్లఁ బంక్తిపావను లగుదురు. 892

తే. విప్రుఁ డామంత్రితుం డయి ♦ వెలఁదిఁ గూడె
నేని తత్పితరులు మాస♦మెల్ల నార్తి
నొగిలి రేతస్సునం బడి ♦ యుందువారు
గాన వప్పని చేసినఁ ♦ గలుష మొదవు. 893

క. ధ్యానాసక్తమనస్కుఁడు, సానుక్రోశుండు నైన ♦ యట్టిద్విజున కే
మేని నొసంగినఁ బుణ్యము, గాన నెఱిఁగి చెప్పవలయుఁ ♦ గార్యములందున్. 894

క. యతివాలఖిల్యులను పితృకార్యములందుఁ బ్రీతిఁ ♦ బిలిచి యిడినఁ ద
త్పితరులు దృప్తిం గాంతురు, సుత! వానప్రస్థపూజ ♦ శుభకరము సుమీ. 895

సీ. అలరిగృహస్థుని ♦ కన్నంబుఁ బెట్టినఁ దివిరి విశ్వేదేవ ♦ తృప్తి యగును
మునులు వానప్రస్థ ♦ ఘనపూజచేఁ దృప్తి వఱలుదు రింద్రుండు ♦ వాలఖిల్య
పూజనంబునఁ దృప్తిఁ ♦ బొందును యతిపూజ నలబ్రహ్మ పూజితుఁ ♦ డైన యట్లు
సంతోషపడు; నిట్లు ♦ చతురాశ్రమస్థుల పూజాఫలంబుల ♦ బుద్ధి నెంచి

తే. దైవపైతృకకార్యవి♦ధాన మెఱుఁగు
వార లామంత్రితులఁ జేసి ♦ బ్రాహ్మణులను
భుక్తియుక్తిని దన్పి వి♦భూతి గలిగి
నంతద్రవ్యంబు నొసఁగుడు ♦ రాదరమున. 896

క. ఈచెప్పిననియతుల నాలోచన గావించి యితర♦లోకులు నంకే

ర్ణాచారపరులు నైనను, శ్రాచుర్యము గా దటంచు ♦ వదలఁగ వలయున్. 897

క. చతురాశ్రమధర్మంబుల, మతిఁ దలఁపక గాలిఁ గ్రోలి ♦ మహితతపస్సం
యుతిగలుగువానిఁ జెప్పరు, పితృవిధికి నిమంత్రితునిగ ♦ విఫల మగుటచేన్. 898

తే. హేతువాదియు పయతియు ♦ నక్షిగోచ
రులుగఁ దోఁచినఁ బంక్తిదూ♦ష్యులుగ నెంచఁ
దగును; దీవ్రతపోయుక్తిఁ ♦ దనరి చిత్ర
వాదనము సేయువారల ♦ వదలవలయు. 899

తే. ఔపవస్తులుసాంఖ్యులు♦నట్లినాస్తి, కులును నామ్నాయతతినింద ♦ కులునుధ్యాన
నిందకులు నైనవిప్రులు ♦ పొందరాదు, శ్రాద్ధభోజనపంక్తిని ♦ శాస్త్రరీతి. 900

చ. శ్రుతిమత మెన్నకాత్మకును ♦ జొప్పడినట్టులముండు లై జటా
వితతి ధరించుచుం దిరుగు ♦ వెఱ్ఱులఁ గార్పటికాళి నిర్దయా
మతులను భిన్నవృత్తుల స♦మస్తము భక్షణ మొప్పఁ జేయునిం
దితులను శ్రాద్ధభుక్తి కయి ♦ దీసికొనం దగ దెప్డు బాలకా. 901

తే. కారుకాదుల మఱి యనా♦చారరతుల
వేదలోకబహిష్కృతి ♦ వెలయువారి
గాయకుల వేద మమ్మెడు ♦ ఖలుల విడువ
వలయుఁ బితృకార్యములయందు ♦ ఖలులు గాన. 902

చ. మదిని బ్రమాద మొంది బహు♦మాన్యు లటంచును నిట్టివారి ని
న్ని దగ వరించి భుక్తి నిడ ♦ నిర్గతపుణ్యఫలుండుఁ బాపియున్
వదలక సాధునిందకుఁడు ♦ బ్రాహ్మణహంతియు నైనవాఁడు పొం
దఁ దగినదుష్టపాపఫలముఁ ♦ దాఁ గనువాఁడును నౌ నిజంబునూ. 903

తే. వాయసం బయి జన్మించు ♦ వాఁడు మఱియు
నెవఁడు శూద్రునిపంక్తిని ♦ నెలమిఁ గూరు
చుండి భుజియించు నవ్వాని ♦ నుద్యమమున
విడువ వలయునుజుము శాస్త్ర ♦ విధిని గాంచి. 904

చ. ధరణిసురాళికిం గృషియుఁ ♦ దత్త్వవిదుత్తమనిందయున్ రిపూ
త్కరవరిసేవనంబుఁ బశు♦కాండముఁ బెంచుటయున్ దురాశ న
ద్గురుజనసేవ మానుటయుఁ ♦ గోరి వణిక్తతివృత్తిఁ గొంటయున్
దురితము లిచ్చుకార్యములు ♦ దూరముగాఁ దగు వీని జెప్పుదున్. 905

సీ. ఊరకకార్యంబు ♦ నుద్యమించుచుఁ జాల దుర్వృత్తు లయి యుండు♦దుష్టజనుల

మిథ్యాప్రవాదిదాం♦భికసూచకులు నిందచేయువాఁడును బాప♦చిత్తుఁడు నుప
పాతకయుక్తుండు ♦ శ్రౌతవిక్రయకుండు మోహాలోభఫలాభి ♦ భూతుఁ డాత్మ
విజ్ఞాన మమ్మి త♦ద్విత్తంబునం బొట్ట బోసికొనం జూచు ♦ భూరికలినుఁ
తే. డయిన వాఁడును వీరల ♦ నరసి యరసి, విడువవలయును బైతృక♦విధులయందు
వారి నెవ్వఁడు చెప్పగాఁ ♦ బాపమడరుఁ, గాన నామంత్రణీయల♦ఁగణము లివ్వి.
తే. వేదసంబంధమును జూచి ♦ విప్రుఁ బైతృ, కక్రియను బిల్చి భుక్తని ♦ గారవింప
ఫలము గలుగును లేకున్న ♦ వ్యర్థమౌను, దానమిచ్చిన నిష్ఫల♦త్వంబు నొందు.
చ. శ్రుతులను వేతనంబుఁ గొని ♦ యూఢిఁ బఠింపఁగఁ జేయువిప్రుఁడుం
వితతధనంబు లిచ్చి తగ♦ వేదముఁ దాఁ బఠియించువిప్రుఁడుం
బితృవిషయంబులందుఁ గ్రయ♦విక్రయులుం భుజియింప రాదు వా
రతిశయపాపయుక్తు లగు♦టారయ నింద్యు లటం చెఱుంగుమా. 908
సీ. క్రయవిక్రయము లివ్వి ♦ కల్పింపఁబడె వైశ్యవృత్తులుగా వాని ♦ విప్రుఁ డరయ
కాశ్రయించినఁ బాప ♦ మందునుమఱి వేదముల నమ్మి జీవించు♦ముగ్ధుఁ డొకఁడుఁ
బుత్త్రికాపతి యగు♦భూసురుండు ననర్హు లౌకప్రయోజనములే ♦ కొగి ననేక
వత్నుల గ్రహియించు ♦ బాలిశుండును వృథాధ్వరముల ద్రవ్యాశ♦నఱలఁ జేయు
తే. నతఁడు వార్ధకమున నొప్పు♦నాతఁ డెవని, నెలఁత యితరునిపైఁ బ్రేమ ♦ నిలిపియుండు
నతఁడు పరదారనక్తుఁడౌ ♦ నతఁడు నర్థ, కామరతుఁడు ననర్హులు ♦ గాదిలినుత.
క. ధనమును వడ్డికి నొసఁగుచు, దనసంసారమును దానఁ ♦ దన్పెడునతఁడుం
ఘనపితృసురకార్యములం, బని గొనఁగ ననర్హులయిన ♦ వారలు సుమ్మీ. 910
క. వర్ణాశ్రమధర్మంబుల, నిర్ణయమును వదలి వేద♦నిందకు లయి దు
ర్వర్ణులఁ గూడినవారల, వర్ణన మిపు డేలపుత్త్రి! ♦ వార లయోగ్యుల్. 911
ఉ. దొంగిలువాఁడు నెల్లెడలఁ ♦ దోఁచినయట్లు పరిగ్రహించువాఁ
డంగదఁ గొన్నవాఁ డయిన ♦ నప్పితృకార్యములందు దూషకుల్
పొంగడువేడ్కతో నిడినఁ ♦ బోవుదు రప్పితరుల్ నిరాశులై
వంగతి కూడ దా ద్విజు ల♦సారు లటంచు నెఱుంగఁగాఁ దగుం. 912
తే. వందివలె వంగి యెవ్వండు ♦ నందియంబుఁ
బాసి యన్నంబు తిను మఱి ♦ పాణితలము
నందు భుజియించు నెవ్వఁ డా♦యఘకరులను
బంక్తిదూషకు లని యెన్న♦వలయుఁ జుమ్ము. 913

సీ. ఇట్టివారలఁ బిల్చి ♦ యెవ్వఁ డన్నముపెట్టు నది పితృతృప్తిఁ జే♦యుంగ వలతి
శ్రాద్ధశేషాన్నంబుఁ ♦ జానలకును శూద్రజాతికిఁ బెట్టంగఁ ♦ జనదు; తెలియ
కెవఁ డిడునదియుఁ బి♦తృప్రీతి కై కాదు కావున మరలఁ ద♦త్కార్య మొనరఁ
జేయంగవలయును ♦ శిష్టపదార్థముల్ పుత్త్రాదులకె కాని ♦ పోల వితర
ఆ. జనుల కీయ, నవ్వి ♦ జ్ఞాతిజనంబులఁ
గూడి తా భుజింపఁ ♦ గోర్కు లలరు
నొగిని మంత్రితు లగు ♦ నుర్వీసురులకెల్లఁ
బుష్పముఖములఁ దగఁ ♦ బూజశుభము. 914

మ. అతిసంభాషణ మావు టొప్పగును గ♦వ్యం బందు; నన్నంబు ను
ష్ణత నెందాక చెలంగుఁ బశ్వ మయి సం♦సారంబుచే నొప్పు న
ప్పితరుల్ సంతస మొప్ప నంతవఱకే♦ ప్రేమింతు రాయన్న మి
వ్విత ముర్వి జిత్తమునందు నిల్పుకొనుమా ♦ వృద్ధిం గనంగాఁ దగున్. 915

వ. దానప్రతిగ్రహహోమభోజనబలులు సాంగుష్ఠంబుగ నొనరింపవలయు నర్ఘ్య పా
ద్యంబు నొసంగవలయు. వేఱొండువిధం బైన రాక్షసతృప్తి యగు. ఎల్లదా
నంబులును సంతర్జానువుగ నొనరింపఁ దగు. ఆచమనంబు నట్టి దగు. ముండుల
జటిలకాషాయుల శ్రాద్ధకృత్యంబున వదలవలయు. ఎవరు జ్ఞాను లై ధ్యాననిరతు
లై యుందు రట్టి దేవభక్తుల దర్శనంబు పవిత్రీకరణదక్షం బగు. శిఖధాతు
రక్తత్రిదండులకొఱ కెల్లదానంబు లొసంగునది. కుమారా ! ముల్లోకంబు
లు యోగీశ్వరవ్యాప్తంబు లై యుండు టెఱుంగవే. వా రెల్లకార్యంబులం
గనుచుందురు. వ్యక్తావ్యక్తంబుల వశగతములం జేసికొని సత్యాసత్యంబుల
నెఱింగి సదసత్తుల విమర్శించి మోక్షాదిసకలజ్ఞానసంపన్ను లై యుందురు గా
వున వారి కిడినయల్పద్రవ్య బనంతం బై యుండు మఱియు. 916

తే. ఋగ్యజుస్సామముల విచా♦రించి చదువు
వార లామ్నాయములను స♦ధ్వరములను బ
రేశు నెఱిఁగినవారలే ♦ యెవరు చిత్త
సిద్ధి నలరారుదురొ వారు ♦ సిద్ధు లరయ. 917

—— దానత్రశంస. ——

క. అని తెలిపి మఱియు గీష్పతి, తనయుని గని యిట్టు లనియె ♦ దానఫలంబుల్
వినిపించువాఁడ నవ్వాని, మనమున నిలుపుకొమ్మ ♦ నెమ్మిఁ గుమారా. 918

చ. అవి సకలంబుఁ గూర్చుఁ ద్రిద♦శాలయ మార్గముఁ జూపు లోకమం

దు వితతకీర్తి నించుఁ బెఱ ♦ త్రోవలఁ బోనక యుండఁ జేయుఁ బెం
పు వఱలఁ జేయుఁ గావున వి♦భూతి నొసంగెడు దానముల్ ఫలా
ళివివరణంబుఁ జేయుదు ఫ♦లింపఁగఁ జేయుము వర్తనంబునన్. 919

చ. పితరులతృప్తిపొంటెఁ గడు♦వేడుక శ్రద్ధయు భక్తియున్ సమం
చితముగ నొప్ప నర్థులకుఁ ♦ జిత్తము రంజిలునట్లు దాన మూ
ర్జితవిభవంబు చే నొసఁగఁ ♦ జేకురు టబ్బురమే దివంబు దే
వతలును దృప్తిఁ గాంత్రు పితృ♦వారముఁ దృప్తిని బొందు నంతటన్. 920

తే. అన్నదానంబు చేసిన ♦ యట్టిదాత, స్వర్ణమయ మయి భాస్కర♦భాసమాన
మయినదివ్యవిమానంబు♦నందు నచ్చ, రలు చెలంగఁగఁ బోవు స్వ♦ర్గంబునకును.

తే. శ్రాద్ధకాలమునందు వ♦స్త్రంబు నూత్న
ము నొసఁగినఁ బూర్ణ మాయుస్సు ♦ భూతిసకల
శుభ ఫలంబులఁ బొందును ♦ శుభ్రము లగు
జన్నిదము లీయ జ్ఞానంబు ♦ నరగఁ గలుగు. 922

క. జలపూర్ణం బయినకమం, డలు వొసఁగిన క్షీరములును ♦ నవనీతమ్మున్
లలితం బగు మధువును దగఁ, గలుగున్ శాశ్వతసుఖంబుఁ ♦ గలుగుఁ గుమారా.

సీ. పూనిచక్రావిద్ధ ♦ మైనకమండలు వొసఁగిన క్షీరదా ♦ నోరుతరము
లగు ధేనుశతముల ♦ నందును; మఱితూల పూర్ణపాదుకలను ♦ బూన్కి నొసఁగ
యానంబు లభియించు ♦ దావఁ బాదక్లేశ మాఱును; వ్యజనంబు ♦ నమలతాళ
వృంతంబు నిచ్చిన ♦ విప్రుండు సర్వపుష్పంబులఁ బరిమళ♦సాంద్రములను

తే. గలిగి చందనచారుచ♦ర్చల మెలంగి
సౌఖ్యవార్నిధిలో మున్గు ♦ శ్రాద్ధసమయ
మం దుపానహు లిచ్చిన ♦ యతఁడు వాజి
యుక్తనవయానమును బొంది ♦ యొప్పు మెఱయు. 924

చ. అతిశయభక్తి ఛత్త్రము మ♦హామతి యై క్షితిదేవపూజ్యుఁ డై
వితతగుణాఢ్యుఁ డై తనరు ♦ విప్రున కిచ్చినఁ దత్ఫలంబునన్
స్మృతిఁ గనునప్డు దివ్య మగు ♦ మేడను బొంది తదంతరస్థుఁ డై
గతభయుఁ డై చనున్ దివిజ ♦ కాండము మెచ్చఁగ స్వర్గసీమకున్. 925

వ. సశయ్యాభోజనంబుగ యతులకు మఠము గట్టించి యొసంగిన నాపుణ్యాత్ముండు స్వర్గపురమందిరోద్యానంబుల విహరించుచుండు. ముక్తాహైమదూర్యవస్త్రాదికంబులను వాహనంబుల ననేకంబుల నెవండు శ్రాద్ధకాలంబున నిచ్చు నట్టిదాత

సర్వకామసమన్వితంబును, సూర్యశశిప్రభాభాసమానంబును, మనోవేగంబును, గామగమనంబు, నప్సరోవనితాయుతంబును నగు విమానంబు నొందు. చిత్రక్రియాసమన్వితంబు లగుపాత్రంబుల దానంబు చేసిన సకలభోజ్యపదార్థంబులు సులభంబుగా లభించు. తిలేక్షుదానంబున మిత్రలాభంబును, స్త్రీలకు సౌభాగ్యంబును గలుగు. తైజసపాత్రదానంబున ధనప్రాప్తి గలుగు. రాజతకాంచన పాత్రదానంబున సకలకామంబులు సిద్ధించు. శ్రాద్ధకాలంబున ధేనువు నొసంగినఁ బయఃపూర్ణంబు లగు గోకోటులలాభంబు గలుగు. శిశిరకాలంబున సకాష్ఠాగ్ని నొసంగినఁ దేజశ్శాలి యగు. దారుదానంబున సంగ్రామవిజయంబు సిద్ధించు. సురభిపుష్పసంభృతంబు లగుపాత్రంబులఁ బితృప్రీతి కై దానంబుచేసిన వివిధసుఖంబులు, పతివ్రత యగుభార్యయుఁ గలుగు. భూశయనాంబరవాహన గృహాదుల నెవ్వ రిత్తు రట్టివా రశ్వమేధఫలంబులం బొందుదురు. మఱియును.

క. గుణవంతుఁ డైనవిప్రుని, గణుతించి యభీష్టవస్తు ♦ కలితునిఁ జేయన్
మణిమయభూషలు స్మృతియును, గణనాతీతాత్మజులును ♦ గలుగుదురు సుమీ.

ఆ. ఆజ్యపూర్ణ మైన ♦ యట్టిపాత్ర మొసంగఁ
గడవపా లొసంగఁ ♦ గలుగు గోశ
తములు గలుగు; విప్ర ♦ తతిగోరు ధనమీయఁ
బౌండరీకయజ్ఞ ♦ ఫలము గలుగు. 928

చ. సురుచిరపుష్పసత్ఫలవి♦శోభిత మౌవన మీయ ధేనుకా
ధ్వరఫల మబ్బుఁ; గూపమును ♦ వాపిఁ దటాకము క్షేత్రగోగృహో
త్కరము నొసంగఁగా శశియుఁ ♦ గంజహితుం డిల వెల్గఁ జేయుచుం
దురా దివి నంతకాల మతి♦తోషము మీఱ వసించుఁ బుత్రికా. 929

సీ. నవరత్నమయశయ♦నం బొసంగినఁ బితృవరులు మోదంబున ♦ స్వర్గవసతిఁ
బడయంగఁ గూర్తు ర♦వనిని స్యందన రత్నముఖములఁ గాంచి ప్ర♦మోదమందుఁ
బర్ణకౌశేయాది ♦ బహువిధాంబరగణ మజినకాంచనకంబ ♦ లాదికంబు
లొసఁగఁగా హయమేధ♦ మొగిఁ జేయుఫలమబ్బు; నతిశయరూపంబు♦లలర వెలుఁగు

తే. వనిత లెందఱు కోరిన ♦ వారల లభి
యించువారు నిరామయుం ♦ డెంచ నతఁడ
మఱియుఁ గౌశేయముఖముల ♦ నెఱి నొసంగఁ
గామితార్థంబు లొనఁగూడుఁ ♦ గాంచు సుఖము. 930

చ. తనయ వచించెదన్ సకల ♦ దైవతరూపము వస్త్ర మద్ది యౌ

వ్వని కరు దా నతండును ద♦వంబును యజ్ఞము నింక సద్దియే
ఘన మగుకార్యముల్ నలువ♦గా నెటు లర్హుఁ డగుల్ ద్విజుండు గా
వున వననాళి నియ్యఁ దమిఁ ♦ బొందు నభీష్టము లెల్లఁ బెల్లుగన్. 931

తే. మంచిభక్తి నిత్యశ్రాద్ధ ♦ మంచితముగఁ
జేయుచును బితృతృప్తికై ♦ చేయవలయు
వస్త్రదానంబు సకల స♦ద్వాంఛితములు
గలుగు టబ్బురమే యజ్ఞ♦ఫలము గలుగు. 932

సీ. భక్ష్యజాతంబుల ♦ భవ్యసితాయుక్తములను నువ్వులు బెల్ల♦మును గలిపిన
యట్టి పిష్టంబుఁ బా♦యసము జక్కనిపాకమున వండిన పులగ♦మును దగంగ
నొనఁగిన నవఫల♦మొందును గవ్యమౌ దధి బహువిధపాన♦కను రచించి
దాన మిచ్చిన బహు♦దానఫలంబు దీర్ఘాయువు యజ్ఞని♦కాయ జనిత

తే. ఫలముగల్గును; ఘృతమున ♦ బ్రాహ్మణులను
దృప్తి నొందింపఁ దగు మఱి ♦ ఘృతము పాఱ
వలయు నప్పటికే తృప్తి ♦ వఱలుఁ గాన
నట్లు చేసినఁ దత్ఫల ♦ మనదృశంబు. 933

వ. ఓదనంబును బాయసంబును సర్పిర్మధుమూలఫలాదులను నిచ్చిన నిహపర లోకసౌఖ్యంబు గలుగు. శర్కరాక్షీరసంయుక్తంబు లగునడుకు లిచ్చినఁ బితరులు సంవత్సరంబు తృప్తి నొందుదురు. మఱియు సక్తులాజాపూపలడ్వాదులను, యవపిష్టవికారంబులను, సర్పిస్సిక్తంబులఁ దడిపి బ్రాహ్మణున కొసంగవలయు. ఇట్లొసంగిన నవనిధులలోఁ బద్మనిధిని బొందు. శ్రాద్ధకాలంబున విప్రులకు నవసస్యంబుల నొసంగిన స్వర్గంబు కరతలామలకంబు. సకలవిధాపూపాదుల లేహ్యచోష్యంబుల నిచ్చినఁ గ్రతుఫలంబు నొందు. ఆఁకలిఁ గొనియున్న యతిథికి నత్యుష్ణరుచిరాన్నంబుఁ బెట్టవలయు. అవర్తసాధుపూజితవిమానంబు నొందు. వెండియు. 934

తే. అన్నదానంబుచేసిన ♦ యతఁడు కోటి, కన్యకల నిచ్చినఫలంబుఁ ♦ గాంచఁ గలఁడు
దానములలోన నన్నదా♦నంబు గొప్ప, దంతకంటెను గొప్పదీ ♦ యవని లేదు. 935

ఉ. అన్నమునుండి భూతనివ♦హంబులు పుట్టును జీవనంబు నా
యన్నము గాన జీవితము ♦ నందఁగఁ జేసినయట్టులేక దా
నన్నుతిఁ గాంచు లోకమున ♦ శాశ్వతసౌఖ్య మొసంగుఁ దత్పరం
బన్నది లేదు లోకముల ♦ నన్నిటి నిచ్చిన లాభ మబ్బెడున్. 936

తే. అన్నమే బ్రహ్మ మగుఁగాన ♦ నన్న మిమ్మట
కంటె వేఱొకదానంబు ♦ గలదె వినుము
దానిఁ బోలినదానంబు ♦ ధరణియందు
లేదు నిశ్చయ మిట్టిది ♦ లేదు లేదు. 937

క. పితృభక్తుఁ డైనమనుజుఁడు, ధృతిఁ గలిగిన సర్వరత్న ♦ సిద్ధిని వేవే
గ తగం బొందు గృహం బిడ, దితిజారులు వేడ్కఁ గంద్రు ♦ దివ్యనియతికై. 938

క. పైని వచించినబహువిధ, దానంబులఁ జేయువాఁడు ♦ ధరణికి నెల్లం
దాని యొకమీఁదు నగు మూఁ, డైనను రెండైన నొసఁగ ♦ నతిశయసుఖ యౌ.

తే. ధర్మములలోన ధర్మంబు ♦ దానమరయ, మూఁడు లోకంబులకు నెక్కి ♦ మీఁదుగాఁగఁ
గోర్కె గలిగిన దానముల్ ♦ కుంభినీత్రి,దశుల కొసఁగిన ఫలియించుఁ ♦ దథ్య మిద్ది.

మ. నరుఁ డెవ్వాఁడు పితృప్రసాదమును గాం ♦ క్షింబుం గనం జాలు న
న్నరుఁడుం రాజ్యవిహీనుఁ డైన ధరణీ ♦ నాథుండు నౌ నిర్ధనుం
డరయుం ద్రవ్యసమన్వితుం డగును శ్రీ ♦ నాయుష్కుఁ డాయుష్య భా
స్కరశీతప్రభులుండు దాఁకఁ గను స ♦ త్సౌఖ్యంబు దళ్కొత్తఁగన్. 941

—— తిథిశ్రాద్ధప్రశంస. ——

క. వినిపించెద నుతియు గీర్పుశి, తనయునకుఁ శ్రాద్ధవిధుల ♦ ధర్మవిధిజ్ఞ
త్వనియతి మెఱయఁగ నిశ్చయము, లనఘము లగు శ్రాద్ధవిధుల ♦ నన్నిటిఁ దమిఁతోన్.

తే. పాత్రిదారనిమిత్తకఁ ♦ బోలుచు నష్ట
కాఖ్య లగుశ్రాద్ధములు మూఁడు ♦ నవ్వి కృష్ణ
పక్షమునఁ జేయు నర్హముల్ ♦ ఫల మధికము
వాని దేవతాభేదంబు ♦ వరుస వినుము. 943

వ. ఆఖండలదేవతాకంబు ప్రథమంబు ప్రాజాపత్యంబు ద్వితీయంబు. వైశ్వదైవికంబు తృతీయంబు. ప్రథమం బపూపంబులఁ జేయం దగు. రెండవది మాంసంబులఁ గరణీయంబు. మూఁడవది శాకంబులచే నొనరింపఁ దగు. ఇది ద్రవ్యనియమంబు. చతుర్థంబు వేఱొకటుగల దది శ్రాద్ధసమానం బై యుండు నద్దియే పితృదేవతాతృప్తికరంబు. అవ్వేళ నొనరించిన నిహపరసౌఖ్యంబులం బొందు. పితరులు సర్వకాలంబులందును దిథికాలంబులందు దేవతలు నారాధితు లై తృప్తు లగుదురు. అట్లు చేయ రేని. 944

తే. మానమంతయు వేచి యే ♦ మాడ్కి నైనఁ
జేయకుండుటఁ దమయాశ ♦ సిద్ధిఁ బొంద

మికి మదిఁ గోరుచును గ్రుధ ♦ మిగులఁ బెఱుగఁ
బోవుదురు వారు గావునఁ ♦ బొందు నఘము. 945

తే. అర్చనలు సల్పువారల ♦ కధికశుభము, లవ్వి యొనరింప కున్నచో ♦ నధిక నీచ
గతియుఁ జేకురు; దైవకల్ ♦ గడఁగి పూజ, సేయువారిని జూతురు ♦ చెల్వమీఱ.

క. హితమతి నై యొనరించిన, సుకధనబలసుఖము లలర ♦ శోభిలు మఱియు
ద్బుకఫలము కలుగుఁ దిథినం, గకఫలములఁ జెప్పువాఁడ ♦ గాదిలితనయా. 947

సీ. ప్రతిపత్తునందును ♦ శ్రాద్ధంబు చేసిన ధనలాభ మగుద్వితీ♦యను బశువులు
గలుగుఁ; దృతీయయం ♦ దలరును విజయంబు; శత్రువిచ్ఛేదంబు ♦ చవితియందుఁ
బంచమి ధనలాభ ♦ మంచితంబుగఁ గల్గు షష్ఠియం దలరుఁ బూ♦జ్యత్వ మనని
సప్తమియందు రా♦జ్యప్రాప్తి యొనఁగూడు నష్టమి సంపద ♦ లలరుచుండు

తే. నవమినైశ్వర్యలాభంబు ♦ నరుఁడు పొందు,దశమి సంపద లలరు వే♦దమ్ము లబ్బు
నవని నేకాదశిని జయ♦ములరు ద్వాద,శిని త్రయోదశి దీర్ఘాయు♦వును లభించు.

వ. మఱియుఁ ద్రయోదశియందు యువజనులు మృతినొందిన నట్టివారికి శ్రాద్ధం బొనరించుట యావశ్యకంబు. శస్త్రహతులకుఁ జతుర్దశియందుఁ జేయవలయు. అమావాస్యయందుఁ బ్రయత్నపూర్వకంబుగా శ్రాద్ధంబు కర్తవ్యంబు. ఇట్లొనరించిన కర్త స్వర్గలోకంబున శాశ్వతంబుగా నివసించు. అమావాస్యయందు యమళజన్ములకుఁ దృప్తినేయవలయు. పితరులు ప్రత్యక్షంబుగ వచ్చి భుజించిన యట్లగు నని చెప్పి మఱియుఁ బుత్త్రునకు బృహస్పతి యిట్లనియె. 949

నక్షత్రశ్రాద్ధ ప్రశంస.

క. వినవయ్య! పుత్త్రి శశిబిం, దునకుఁ యముఁ డొల్లు చెప్పెఁ ♦ దొల్లి తెలియ నా
వినిపింతుఁ దారకాశ్రా, ద్ధనివహ మది యిష్టసిద్ధిదం ♦ బగుఁ జమ్మీ. 950

తే. కృత్తికాయోగ మెప్పటి ♦ కినఁగు నవ్వా, దగ్నిహోత్రము నర్పించి ♦ యధికభక్తి
శ్రాద్ధమును జేయ స్వర్గంబు ♦ సంభవించు, నల్లి రోహిణియందు వం♦శాభివృద్ధి.

సీ. మృగశీర్షయందుఁ గాం♦తిగురుత్వ మింపొందు నార్ద్రయం దతితీవ్ర ♦ మైనకర్మ
ములు సంభవించును ♦ గలుగును బుత్త్రిందు తగఁ బునర్వసునామ♦తారయందుఁ
బుష్యమి యందును ♦ బుష్టిలాభం బగు నాశ్లేష వీరసు♦తాప్తి దనరు
మఘయందు నస్వంశ♦మండనుం డగుఁ బూర్వఫల్గుని సౌభాగ్య♦ఫలము గలుగు

తే. నుత్తరాహ్వయతారయం ♦ దొప్పు సుతుఁడు
హస్తయందు నభాశ్రేష్ఠుఁ ♦ డగును జిత్ర

యందు స్వర్గంబు లభియించు ♦ నమలనుగుణ
శోభితులు పుట్టుదురు సుమ్ము ♦ సుతులు ఘనులు. 952

వ. స్వాతియందు వాణిజ్యలాభంబును, విశాఖలయందు సంతానప్రాప్తియు, ననూ
రాధయందు భూభుజత్వంబును, జ్యేష్ఠయందు రాజపూజ్యతయు, మూలయం
దారోగ్యంబును, బూర్వాషాఢయందు యశోలాభంబును, నుత్తరాషాఢయం
దు విశోకస్థితియు, శ్రవణంబునఁ జరమగతియు, ధనిష్ఠలయందు ధనప్రాప్తి
యు, శతభిషయందు వైద్యసిద్ధియుఁ, బూర్వాభాద్రయందు గోసహస్రలాభం
బును, రేవతియందు నిధిలాభంబును, నశ్వినియందు వాజిసమృద్ధియు, భరణి
యందు శాంతియు శ్రాద్ధంబు చేయుటవలనఁ గలుగు. 953

క. అని శశిబిందున కెంతయు, వినిపించెం దమి యముండు ♦ వితతశ్రాద్ధం
బున నగుఫలములు వానిని, తనయా యెఱిఁగించి నాఁడఁ ♦ దగినవిధమునన్. 954

పితృయోగ్యపదార్థ ప్రశంస.

చ. అన విని శంయుఁ డిట్లనియె ♦ నార్యవరా! పితృదేవతాళి కిం
పనఁ దగువస్తు వెయ్యది? ము♦దావహమై చిరకాలతృప్తిదం
బును నయి యొప్పు వస్తు వెది? ♦ పూత మనంత సుఖప్రదంబు నై
తనరెడునప్పదార్థ మెది? ♦ తండ్రి యెఱుంగఁగ జెప్పుమా కృపన్. 955

చ. మది యలరార ని ట్లడుగు ♦ మంజులవాఙ్నిరతుం దనూజు నిం
పొదవఁగఁ గాంచి యిట్లనియె ♦ నోసుగుణాకర! యోహవిస్సులా
స్పదములు తృప్తి కంచు నయ♦శాస్త్రవిదుల్ వచియింతు రట్టి వా
నిఁ దగ నెఱుంగఁ జెప్పెదను ♦ నీ వతిభక్తుఁడ వన్ననమ్మికన్. 956

ఆ. తిలలు వ్రీహి యవలు ♦ ఫలమూలములు మాష
ములును దృప్తి నొసఁగఁ ♦ గలుగు ననిరి
గాన వానితోడఁ ♦ గడుభక్తి శ్రాద్ధంబుఁ
బెట్ట మాసతృప్తి ♦ పితరుల కగు. 957

సీ. మత్స్యమాంసంబున ♦ మాసద్వయంబును మాసత్రయము లేడి♦మాంసమునను
శశకమాంసమున మా♦సచతుష్టయంబును బక్షిమాంసంబునఁ ♦ బంచమాస
ములు మహాకరిమాంస♦మునను షణ్మాసముల్ ఛాగమాంసమ్మున ♦ సప్తమాస
ములు నద్ది పర్వతం♦బున నున్నచో నష్టమాసముల్ దుప్పి దా♦మాంసమునను

తే. మాసనవకంబు గురుపోతు ♦ మాంసమునను
మాసదశకంబు గొఱ్ఱె దా ♦ మాంసయుక్తిఁ

బదునొకం డవుమాంసముల్ ♦ భవ్యగవ్య
పయసుచేతను సంతృప్తి ♦ వత్సరంబు. 958

క. పితరులకు ఖడ్గమాంస, స్మృతిశయసంతృప్తి నొసఁగు ♦ నద్ది దొరకినఁ
మతిఁ బొంగు చుందు రెప్పుడు, సుత ! పాయస మట్టి దాను ♦ శుభకర మైనన్.

తే. యజ్ఞపశుమాంసమునఁ గల్గు ♦ నట్టితృప్తి
శాశ్వతం బయి నెగడు శా♦స్త్రవిదు లెల్లఁ
జెప్పుదురు కొన్ని గాథల ♦ నిప్పు డవ్వి
నీకు వివరింతు వినవయ్య ♦ నెమ్మినరు. 960

క. విశ్వదేవతలు వచించిరి, క్షితిని త్రయోదశి మఘాఖ్య♦సిద్ధక్షసమా
యుతి వర్షర్తువునం దమి, వితత శ్రాద్ధంబు చేయు ♦ వృద్ధిని గాంచున్. 961

క. తనయుల బహుసంఖ్యులఁ గోరినఁ గల్గుదు రందు లోన ♦ ఋషిమతిఁ గోర్దఁ
ఘనపుణ్యాదానదక్షు, మ్మని తలఁచుచు గయకు నొక్కఁ ♦ డైనం బోవున్. 962

తే. గౌరి యనుసంజ్ఞఁ బరఁగెడు ♦ కన్యఁ బెండ్లి
యాడఁ దగు నామెకుం బుట్టి ♦ నట్టిసుతులు
పుణ్యవంతులు కీర్తిసం♦పూర్ణు లగుదు
రట్టివారలు గల్గ స♦దన్వయ మగు. 963

తే. నీలగోవును విడుచుట ♦ మేలు దాన
నకలశుభములు గలుగును ♦ స్వర్గ మబ్బు
ననుచుఁ బితరులు పల్కెద రో ♦ యనుఁగుఁగుఱ్ఱ
యనిన శంయుఁడు పల్కె నె♦య్యంబు మీఱ. 964

సీ. గయ లోనుగా క్షితిఁ ♦ గల్గుక్షేత్రంబులఫలము వచింపుమీ ♦ పరమధార్మి
కోత్తమా యట కేఁగి ♦ యురుభక్తి నేనేమిచేయంగఁ దగుదాన ♦ నేయమూల్య
ఫలములు లభియించుఁ ♦ బరమభక్తుఁడఁ గాన నన విని పుత్త్రున ♦ కనియె గురుఁడు
గయయందుఁ జేసిన ♦ కార్యమ్ము లక్షయఫలదంబు లగును జ♦పంబు హోమ
తే. మందుఁ బితృమృతతిథియందు♦నాచరించు, శ్రాద్ధమక్షయసంతృప్తి♦నరగనొసఁగు
గౌరియందును గన్నకు♦మారుఁ డిరువ, దొక్కతరముల వారల ♦ నుద్ధరించు.

క. నీలచ్ఛాయాంగమునం, గాశిలెడు వృషభమును విడువఁ ♦ గా నగుఫలముఁ
బోల వచించెద నో తన, యా లలి విను మద్ది యద్భు♦తావహము సుమీ. 966

క. లలి తనకు మున్ను పదితరములు వారిని దనకుఁ బిదపఁ ♦ బుట్టెడు ప్రియసూ

నులఁ బదితరముల వారిని, వెలయించును దివిని దనకుఁ ♦ బ్రీతిచెలంగన్. 967

తే. దాన మొనఁగెడువేళ ను♦దకము గొంచె,మైన నది యక్షయంబయి ♦ యప్పితరుల
కిచ్చు నంతృప్తిసంగమ్ము ♦ లేవి దాని, వుదకమును దాఁకు నాజల♦మొసఁగుఁ దృప్తి.

చ. చెలఁగి వృషంబు భూస్థలము ♦ శృంగఖురంబులఁ ద్రవ్వనట్టిదా
స్థలము మధుప్రవంతి యయి ♦ శాశ్వతమై తగుతృప్తి నిచ్చుఁ బూ
యలరి సహస్రసల్వమితి ♦ యైనతటాకముఁ ద్రవ్వి దాని వి
వుల్రిల కొనఁగంగ నేఫలము ♦ రూఢి వృషంబున నాఫలం బగున్. 969

తే. గుడము గలిపిన తిలలను ♦ క్షోణిసురుల, కీయ నక్షయఫలము సు♦క్మ్మెవఁడు తిలల
లోన మధువును బోసి మే♦లుగ నొసంగ, నక్షయం బగుఁబితరుల ♦ కద్దివృత్త్రి.

చ. క్షితిదివిజాం బరీక్షణము ♦ సేయఁగ రా దది దైవపైతృక
త్యతతులయందుఁ జెప్పఁబడు ♦ నట్లగుటన్ విధిఁ బూని శీలతన్
మతివిభవంబునన్ నియతి ♦ మానుగఁ గల్గినవానిఁ గాఁగ ని
శ్చితమతి నెన్ని భుక్తికిని ♦ జేరుట మే లగుఁ బుత్త్రిరత్నమా. 971

సీ. సర్వవేదవ్రత♦స్నాతులు పంక్తిపావనులు భాషావిదుల్ ♦ ఘనులు రుచిర
శుభతరాంగులు ధర్మ♦శుంభన్మతుల్ వ్యాకరణ పురాణజ్ఞులు ♦ బ్రహ్మదేవ
భక్తులు ఛందోగ♦పరిగతమానసుల్ జ్యేష్ఠసామగులు సు♦ శ్రేష్ఠమతులుఁ
బంచాగ్నులును గ్రతు♦ప్రకరదర్శనసక్తు లవభృథస్నాతులు ♦ హరిశాంత

తే. భూషితులుఁగోత్రధరహితులుఁ♦బూజ్యతములు, నైనవిప్రులనియమింప♦నగునువీరి
కొసఁగునదికొంచె మైనసు♦నురుతరంబు, నక్షయంబయివిలసిల్లు♦ననుఁగుఁబుత్త్రి.

క. క్షితిసురవర్యులు యోగ, వ్రతనిరతులు మువ్వురైన ♦ శ్రాద్ధక్రియకున్
శతధృతిహరిహరులట్లు సు,గతిఁ గల్పింతురు తపస్సు ♦ కలిమిఁ దనరుటన్. 973

తే. మహితధర్మాళియోగధ♦ర్మంబు వరము, పావనంబులలో నది♦పావనంబు
మంగళంబులలో నది ♦ మంగళంబు, గాన యోగరతుం జెప్పఁ♦గలుగు ముక్తి.

సీ. పశుపాలకుఁడు సాధు♦పంక్తిదూషితుఁడును సురఁ గ్రోలునాతండు ♦ దురితకర్మ
కరకితవులు మఱి ♦ గ్రామయాచకుఁడును వడ్డిని గోరి ద్ర♦వ్యంబు నిచ్చు
వాఁడు సంగడి పెట్టి ♦ వ్యాపారమును జేయునాతండు గృహదాహి♦హాలమొరులఁ
జంపఁ బెట్టెడువాఁడు ♦ సాధునిందకుఁడును గాండపృష్ఠుండును ♦ గుండభోక్త

ఆ. వృషలమధుపసోమ ♦ విక్రయుల్ జలధి మ
ధ్యంబు నందు నున్న ♦ యట్టివాఁడు

భృత్యకూటసాక్షి • పితరులఁ దండ్రితో
జగడమాడువాఁడుఁ • దగరు వీరు. 975

వ. ఎవనిభార్య కులట యగునట్టివాఁడును, స్తుతిపాఠక, స్తేన, శిల్పజీవనులును, సూపకారుండును, మిత్రులచే నిందింపఁబడినవాఁడును, గాణ, ఖంజక, నాస్తిక, వేదవర్జిత, షండులును, భ్రూణహ, గురుతల్పగ, భిష, క్షాత్రికనికులును, బరతరుణీసేవకుండును, బ్రహ్మవ్రతముల నమ్మి జీవించుపాపియును శ్రాద్ధంబున కనర్హులు. మఱియును. 976

తే. నాస్తికున కిచ్చువిత్తంబు • నష్టవిత్త
మగు వ్రతఘ్నున కిచ్చిన • యవి యఫలము
వాణిజకునకు నొసఁగుద్ర•వ్యంబు నిహప
రములకును దూర మయినట్టి • యమరుఁ బుత్ర. 977

సీ. కారుకనిక్షేప • హారకపాణవికకృతఘ్నులు నధర్మ•కలితులు శ్రుతి
నిందకుల్ వాణిజ్య • నియతచిత్తులు శ్రాద్ధ భోజనంబునకును • బోల రట్టి
వారల కిడునట్టి • వస్తువుల్ భస్మహోమసమానము లటంచు • మది నెఱుంగు
మట్టి పునర్భువు • నందు దత్తం బగుప్రతివస్తువును జెడు • మతివిహీన
తే. మున నొసంగఁగ రా దది • ముదము నింప
కుండుటయె గాక పితరుల • కొగిని గ్రోధ
మంకురింపఁగఁ జేయు నట్లగుట నెఱిఁగి
శ్రాద్ధమునకును బిల్వఁగాఁ • జనఁ గుమార. 978

వ. కాణుం డఱువదియు, షండుండు నూఱును, కుష్ఠరోగి నైదునూఱులును, బాపాత్ముండు సహస్రంబును దాతసుకృతంబుల హరియింతురు. కావునఁ గర్త యగువాఁడు చక్కఁగఁ బరీక్షించి యోగ్యుం డగువిప్రునెఱింగి పరిగ్రహింపవలయు. ఏవిప్రుండు శిరోవేష్టనంబుతోడ భుజియించు, మఱి యెవండు దక్షిణాభిముఖుం డై కుడుచు, నెవండు పాదుకలతోడ నన్నంబు దిను నట్టి పాపాత్ముల కిచ్చిన దానాదికంబు పాపఫలంబుల నొసంగు. ఇట్లొనరించినశ్రాద్ధఫలంబులు రాక్షసప్రీతికరంబు లని బ్రహ్మ శాసించె. మఱియును. 979

క. శ్వానము బ్రహ్మఘ్నుండును, గానఁగ రా దన్నభుక్తి • కాలంబందుం
గానఁ బవిత్రపరీవృతు, లై నియమంబున భుజింప • నా శ్రాద్ధమునన్. 980

చ. వసనము చుట్టి నూపులను • భక్తిని నన్నము మీఁదఁ జల్లి రా
క్షసులు భుజింత్రుగాక యని • కాననరీతిని బల్కు దానవుల్

వినఁ బఱుగెత్తువారు వృథివీస్థలి శుద్ధము చేసి శుద్ధ మా
వసనము జుట్టి శ్వానములు ♦ పాఱుత మంచని చెప్పఁగాఁ దగున్. 981

ఆ. దర్శనంబువలన ♦ దంష్ట్రియుఁ బక్షివా, తమునఁ గుక్కుటంబుఁ ♦ దగ హరించు
శ్రాద్ధకృత్యమును ర♦జస్వల స్పర్శనం,బున హరించు శ్రాద్ధ♦మును ధ్రువంబు.

చ. నరనుల ప్రోదినీగణవి♦శాలతటంబుల నిర్ఝరాళిఁ గం
దరముల చెంత నిర్జనవి♦దాహితసీమల శ్రాద్ధకార్యముల్
జరపుట మేలు దానఁ బితృ♦సంతతి తృప్తిని బొందు బాలికో
త్కరములు పల్కునట్లుగ వి♦కారవుఁబల్కులు పల్కరాదు·నూ. 983

తే. జానువులపైని జేసాచి ♦ శ్రాద్ధకృత్య
మేమియును జేయరా దటు♦లేని పితరు
లాశమాని దివంబున ♦ కరుగువారు
ధర్మసూక్ష్మంబు లివ్వియే ♦ తనయ వినుము. 984

చ. విమలపవిత్రపాణి యయి ♦ వృద్ధిని బొందఁగఁ గోరి శాస్త్రరీ
తి మదిని బొందఁ జేసి పితృ♦తృప్తిని గోరి క్రియాకలాపముల్
మమత నొనర్పఁగాఁ దగిన ♦ మానవుఁడే కృతకృత్యుఁ డౌ సదా
ప్రమదము నొందు చిత్తముల ♦ భాసిలువిప్రులఁ బిల్వఁగాఁ దగున్. 985

మ. సితపక్షంబునఁ బూర్వభాగముననే ♦ చిత్తంబు వశ్యంబుఁ జే
సి తగన్ శ్రాద్ధ మొనర్పఁగా వలయు సం♦సిద్ధంబు కృష్ణంబునం
దతిభక్తిన్ దనరం బరాహ్ణమునఁ గా♦ర్యంబుల్ నివర్తించినం
గృతకృత్యుం డగుఁ జుమ్ము శాస్త్రవిధి యు♦త్కృష్టం బ దెబ్బంగిగన్. 986

వ. దేశకాలంబుల తెఱం గెఱింగి మహాత్ములై పూజ్యు లయిన పితృదేవతలం బూజింపవలయు. అట్టి మానవుం డిశరాలభ్యంబు లగుమనోరథంబులం బొందు. శుభాశుభకర్మంబులు మాని ధ్యానయోగంబున ముక్తిని బొందవచ్చు. మోహాకరంబు లగుయజ్ఞంబుల మాని గుహయందుఁ దపస్సుచేసిన బ్రహ్మప్రాప్తి యగు నని కశ్యపుండు పలికె. రహస్యయోగామృతంబు శ్రేష్ఠం బని సనత్కుమారుండు చెప్పె. ఇంక దేవమునులతాత్పర్యంబు పితృభక్తిచే దుర్లభం బగుముక్తి కలుగు నని యలరారు. కుమారకా! శ్రాద్ధకరణంబును, దత్ఫలంబును, నేయేపదార్థంబుల నది యక్షయఫలం బగు నవ్విధంబును, క్షేత్రమాహాత్మ్యంబును నీకుం జెప్పితి. దీని నెఱింగి యేమానవుం డిట్లు చేయక యుండు నట్టిబాలిశుండు నరకకూపంబున మునుంగు. యోగులం దిరస్కరింపఁగూడ దట్లైనఁ గ్రిమిజన్మంబు సంభవించు. ధ్యాననిరతులైన యోగుల వవమా

నించిన ఘోరనరకంబు సంభవించు. నరకం బట్టి పాపులచే నావృతంబై యుండు. కావున యోగితిరస్కరణంబున స్వర్గంబు దుర్లభంబు. యోగు లాక్రోశించి నంత నరకకూపప్రవిష్టుం డగుఁ గావునఁ యోగిస్తుతి శుభకరం బని యెఱుంగుము. కండక్రొవ్వునఁ దిరస్కరించినఁ గుంభీపాకపతనంబుఁగాని, జిహ్వాచ్ఛేదనంబుగాని గలుగుఁ గుమారా మనోవాక్కాయకర్మంబుల యోగిద్వేషంబు మానవలయు. మఱియును. 987

చ. శ్రుతిశతులం బఠించినను ♦ రూఢిగఁ గర్మము లెన్ని చేసినన్
గతభయుఁ డై వికారములఁ ♦ గానక యచ్యుత మౌ పదంబునం
గతిఁ గనలేఁడు; లోకముల ♦ గ్రమ్మఱఁ బుట్టుచుఁ జచ్చుచున్ వృథా
గతి దగ నుండుఁ గాని మఱి ♦ గాంచఁగ లేఁడు మనోజ్ఞమార్గమున్. 988

తే. ప్రకృతిపారంబు గని గుణ♦త్రయపుఁ బార
గతుఁడు నై నను నిష్కల ♦ మతిశయముగఁ
దత్త్వపారగుఁ డైన నా♦తండె పార
గతుఁడు శ్రుతిపారగుఁడు పార♦గతుఁడు కాఁడు. 989

చ. జననముఁ గాంచుచున్ మృతిని ♦ జయ్యనఁ బొందుచుఁ బుట్టుచుం బున
ర్జననము నొంది యిప్పగిది ♦ సారెకు సారెకు జన్మమృత్యువుల్
తినుఁ గుదియింప కుంటకుఁ ♦ దత్త్వము యోగముచే నెఱుంగ న
జ్జనుతుఁ డై చెలంగు బహు♦పారశరం బగునప్పదంబునన్. 990

తే. వేదమున వేద్యుఁ డగువాని ♦ వేదపార, గతుఁడు వోలె నెఱుంగు యో♦గమున నరుఁడు
వేదపఠనము లేకయే; ♦ వేదవేత్త, యోగి గాకున్న మోక్షంబు ♦ నొందలేఁడు.

సీ. యోగంబున నెఱుంగ♦ను కుశలపదమును విశ్రుధకుఁ డెఱుఁగును ♦ బ్రహ్మముదిరాఁ
దపము యజ్ఞంబులు ♦ దానఫలంబులు బహువిధానేక సౌ♦ఖ్యములెల్లఁ
విశ్రుభక్తిపరులకు ♦ నేకంబ లభియించు నందియు మ్మేల య♦టందు రఖిల
వేదపారగు లైన ♦ విప్రులు మఱి శ్రద్ధగాఁ విశ్రుతంత్ర మ♦క్కరణి నేను

ఆ. చెప్పినట్టిదీని ♦ సిద్ధకృత్యం బని, యెఱిఁగి చదువువారి♦కెల్ల దాన
ఫలములొగిఫలించుఁ♦బ్రత్తియోగ్యులునయి, చెలఁగుచుండ్రు వారు ♦ క్షితితలమున.

చ. చరితము దీని భక్తిమెయి ♦ శ్రద్ధగ విన్నను మూఢబుద్ధు లౌ
నరులకుఁ జెప్పినం గలుగు ♦ నాకసుఖంబు ననూయ వాయు దు
స్తర మగు క్రోధమూఱు బహు♦దానఫలంబు లభించు మోక్షముం
గరబదరాయమాణమగుఁ ♦ గాన వినం దగుఁ జెప్పఁగాఁ దగున్. 993

చ. అమలినభక్తి దీని సభ♦లందు సమంచితరీతిఁ బర్వకా
లములఁ బఠింప సంతతి యి♦లాస్థలి శాశ్వతరీతి నొప్పఁ దే
జము వెలుఁగొందు దేవిగణ♦చారువిలాసవిమానసంస్థితిం
గొమరుగఁ బొందు వేఱుబలు♦కుల్ పనిలే దిఁకఁ బుత్త్రిరత్నమా. 994

తే. ఇట్టు లపవర్గ మొసఁగుచు ♦ నెసఁగు దీని
శ్రాద్ధకల్పంబుఁ దెల్పిన ♦ సరసమతికి
సర్వగతునకు బ్రహ్మకు ♦ శాశ్వతునకు
యోగివరునకు వందన ♦ మొగి నొనర్తు. 995

—⋙ పితృగణవిభాగము. ⋘—

చ. అని వినిపించి దేవగురు♦వాగ్మిజుతో మఱియుఁ వచించె నో
తనయమణీ! పితృప్రజయు ♦ దానవ వైరులకుం బ్రపూజ్యులై
తనరుట వానియందుఁ గురు ♦ ధర్మమురీతి నటించు టొప్పువా
రును నగభాగసంస్థితిని ♦ యాధికఁ గాంతురు సర్వకాలముల్. 996

క. వీరు ప్రజాపతితనయులు, భూరిగుణోపేతు లమల ♦ బుద్ధులు శాంతుల్
సారజ్ఞానులు గావున, వీరిచరిత్రంబు వినుట ♦ వీనులవిందౌ. 997

వ. ఆసప్తగణంబులయందు మొదటిగణంబు యోగానుయోగవివర్ధనంబు. ద్వితీయగణంబు దేవతాస్వరూపంబు. తృతీయంబు దానవాదిపూజితంబు. చతుర్థాదిగ నాలుగుగణంబులు సర్వవర్ణపూజనీయంబులు. దేవతలు సర్వజ్ఞానశోభితులౌట వీరి నారాధింతురు. చతురాశ్రమనిష్ఠులును యథావిధి వీరిఁ బూజింప నగు. సంకరజాతులును మ్లేచ్ఛాదులును బూజింతురు. ఎవరు వీరి నారాధింతు రట్టివారియందుఁ బితరు లత్యంతసంతోషంబుఁ జూపుదురు. పితరులు పుష్టి నొసంగువారు. పుష్టిసంతతులను బితామహు లొసంగుదురు. మఱియును. 998

తే. దేవకార్యంబుకంటెఁ బి♦తృవిషయ మగు
కార్య ముత్కృష్ట మగుఁ దొలి ♦ కార్యమందు
రమరులకుఁ గూడఁ బితరు ల♦గ్రార్చకులుగ
నెంచఁబడి రటు గావున ♦ నిద్ధతేజ. 999

క. పితరులకుం గలయోగిక, గతి మర్త్యుల కెఱుకపడమిఁ ♦ గడుఁ దపమున నా
గతి నెఱుఁగుట కష్టమ్మన, నితరము లగుమానవదృష్టు ♦ లేమి యొఱుంగున్. 1000

సీ. రాజత మైనపాత్రం బది లేకున్న రజతసమ్మిశ్రపాత్రంబు గాని
దానయోగ్యం బగు ♦ దాన దేవతలును బితరులు సంతృప్తి ♦ విజ్ఞప్తిఁ గు
వార లెవ్వరిఁగూర్చి ♦ బాంధవుల్ పిండత్రయంబును నామగోత్రాదు లెలమి
వరుసఁగాఁ బఠియించి ♦ వసుధ దర్భను వైచి యద్దానిపై నిడ ♦ నములమదము
తే. నొందువారలు పితరు లట్టులొవ్వ రెవ్వ
రెట్టి కర్మంబులను జేయ ♦ నట్టిఫలము
గలుగుచుండును దత్కర్మఫల మతనిని
పొందు వత్సంబు తనతల్లిఁ ♦ బొందినట్లు. 1001

వ. మంత్రంబు జంతువుఁ గర్మఫలంబుఁ బొందునట్లు చేయు. నామగోత్రమంత్ర దత్తాన్నంబు లుద్దేశించినవారిని బొందు. ఇట్లు బ్రహ్మదేవుండు శాసించె. లోకంబుల కక్షయఫలంబులు గోరు పితరుల సృజించు నప్పుడు పితామహుం డు జగదుపకారంబుఁ గోరి పలికె. పితరులును లోకంబులు తద్దౌహిత్రస్థానం బు లనియు, యజమానులు దౌహిత్రు లనియును నాచేఁ జెప్పంబడియె నని బృహస్పతి పలుకుటయు. 1002

చ. ఎలమి చెలంగ శంయుఁ డనియె గురువర్య! పితృప్రశంస ని
ర్మలత యొనంగు నట్టులో తమాధవసంఘవరేణ్యు యెట్టిదో
తెలియఁగఁ జెప్పఁగాఁ బడియె ♦ దీని సమస్తము వింటి నింక నీ
యలఘుపథంబునందె యుపారఁగఁ జేసెద మన్మనం బనన్. 1003

క. చరితం బిది యంగిరసుం, డురుముదమున మునుల కెల్ల ♦ నొగి వినరించెఁ
బరితుష్టిని బొందిరి య, ధ్వరమును జూడంగఁ జనిన ♦ వా రెల్లఁ గడున్. 1004

తే. వేయివర్షంబు లావధ ♦ వెలసె నందు
బ్రహ్మయె సదస్పతియు గాఁగఁ ♦ బరఁగె సవల
గోష్ఠి నేఁబదిశతములు ♦ కూర్మి జరపఁ
బడియె మును లెల్లఁ బ్రీతి మై ♦ వటలి రపుడు. 1005

వ. మాను లమ్మహాత్ముని శ్లోకంబులం బొగడిరి. ఆసభయందు మొదటఁ బితరుల కన్నాదికంబు పెట్టఁబడియె. లోకహితంబుఁ గోరి పరమేష్ఠి పితరుల కట్టిపద్ధతి యుక్తం బని యాజ్ఞాపించె నిట్లు బృహస్పతి తనపుత్త్రుం డగుశంయునకుఁ జె ప్పిన విధంబు సూతుండు శాంశపాయని కెఱింగించి పితృభక్తివరాయణుం డగు భార్గవరాముని చరితంబు గల దది వశిష్ఠనగరసంవాదంబు దాని నెఱింగించెద నని యిట్లనియె. 1006

క. లీలామాత్రవినిర్మిత, పాలితలోకౌఘ, వేద ♦ పరివర్ణిత, శ్రీ
నీలాదివామనయనా, లోలస్వాంతాంబుజాత ♦ లోకపతి విభూ! 1007

గద్య. ఇది శ్రీమత్త్రిపురసుందరీకరుణావాప్తగీర్వాణాంధ్రకవితాప్రాభవ, కాశ్యపాన్వయప్రభవ, శ్రీజనమంచివంశాంబురాశికుముదినీమిత్ర, సుబ్రహ్మణ్యమనీషిపుత్త్ర, తాండవకృష్ణావరాభిధేయ, శేషాద్రినామధేయవినిర్మితం బగు శ్రీమదాంధ్రబ్రహ్మాండమహాపురాణంబునందు మధ్యమభాగంబున నుపోద్ఘాతపాదంబునఁ బ్రథమాశ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు.



శ్రీ పరమేశ్వరాయ నమః.

శ్రీమదాంధ్రబ్రహ్మాండపురాణము

ఉపోద్ఘాతపాదము - ద్వితీయాశ్వాసము.

పరశురామ చరిత్రము.



తత్త్వమసీత్యాది
శ్రౌతమహావాక్యవేద్య ♦ శాశ్వతరూపా,
ధాతృముఖదేవవినుతా
యాతతగుణసాంద్ర, వేంకటాచలనాథా. 1

వ. మహాప్రభూ! అవ్వలివృత్తాంతంబు నవధరింపుము. 2

చ. ధరణివిభుండు శాంతగుణధాముఁడు నా నగరుండు మౌని నై
గురు వగునవ్వసిష్ఠు మదిఁ ♦ గోరిక మీఱఁగ జామదగ్నిస
చ్చరితముఁ జెప్పవే యనిన ♦ సత్త్వధనుం డగునాతఁ డిట్లనున్
బరమముదంబు మీఱ విను ♦ పార్థివసత్తమ! తచ్చరిత్రమున్. 3

సీ. జమదగ్ని తనయుండు ♦ సకలశాస్త్రవిదుండు వేదవిత్తముఁడు సంగన్యస్తయుక్తుఁ
దురుతరకరుణుఁ డత్యుగ్రశౌర్యుండును నగు రాముఁ డతిశయ ♦ మైనభక్తిఁ
దండ్రికి శుశ్రూష ♦ తనరఁ జేయుచు వినీతాత్ముఁ డై యుండంగ ♦ నతఁడు చేయు
శుశ్రూష యలరించె ♦ శుభకర్ముఁ డౌ జమదగ్ని నీరీతి సుందరమైన

ఆ. శ్రద్ధ రాముఁ డుండ ♦ సంవత్సరంబులు
కొన్ని గడచె నంతఁ ♦ గోర్కి తనరఁ
దండ్రి తండ్రిఁ జూడ ♦ దైవంబు తోడ్పడ
నిచ్ఛపొడమె రాము ♦ హృదయ సీమ. 4

పరశురాముఁడు పితామహులం దగుఋచీకమునియాశ్రమంబున కరుగుట.

ఉ. అంతట రాముఁ డెంతయును ♦ హర్షము మీఱఁగఁ దాత పాదముల్
వింతగఁ బట్టి శీర్షమును ♦ విశ్రుతచారువరాగయుక్తిన
త్యంత పవిత్రమై తనరు ♦ నట్లుగఁ జేసి నయంబునన్ మనం
బెంతయు సత్కృపారసము ♦ నించెడునట్లు వచించె నివ్విధిన్. 5

క. తలఁ పొక్కటి నామనమునఁ, గలిగెన్ విధివశమువలనఁ ♦ గావున దానిన్
వెలిఁబుత్తుఁ దల్లియున్ మీ, రెలమిం గైకొనఁగవలయు ♦ హృదయమునందున్.

తే. మత్పితామహుఁ జూడంగ ♦ మనసు పొడమె
మీర లంగీకరించిన ♦ మేలు వారి
పార్శ్వమునఁ గొంతకాలంబు ♦ భక్తిఁ గొలువు
సేయ నంపుఁడు వోయెదఁ ♦ జిత్త మలర. 7

సీ. మాటిమాటికిఁ బితా♦మహిప్రేమచేఁ బిల్వఁగా నంపెను బహుము♦ఖములనన్నుఁ
జూడంగ మదిఁ గోరు♦చుండ గాన వారల నిరువురఁ జూచుట ♦ హితము నాకు
నన్ను జూచుట వారి ♦ కెన్న సంతోషంబె కావున నేఁ బోవఁ ♦ గా ననుజ్ఞ
దయసేయుఁ డన నశ్రు♦ధారలు కన్నుల నిండి పైఁ బొంగంగ ♦ నెమ్మితోడ

తే. సతినిఁ గౌఁగిటఁ జేర్చి మా♦యన్న కాన
యనుచు సంకస్థలిం జేర్చి ♦ హర్షపులకి
తాంగములఁ బొల్చి మూర్కొని ♦ యాశిషములఁ
దనిపి యిట్లని పల్కిరా ♦ జనకులు దగ. 8

చ. తనయ! పితామహాశ్రమము ♦ దాపుననే గల దద్ది చూడఁగా
మనమునఁ గోర్కి పుట్టుటయు ♦ మంచిదియే సుఖయుక్తిఁ బొమ్ము తా
తను సకళత్రుఁ గాంచుము ము♦దంబున వారును జూతు రెండు నీ
వను వగురీతివ ర్తిలు మ♦హర్నిశముల్ గడు జాగరూకతన్. 9

క. శుశ్రూషలఁ దన్పుచు వా, రేశ్రమమును బొంద కుండ ♦ రెబ్బంగిని ద
త్ప్రక్రియమునఁ గొల్చుచు నయ్యాశ్రమమున నిలువవయ్య ♦ యతిమోదమునన్.

క. చిరకాలము నివసింపక, త్వరపడి యేఁ బోదు ననక ♦ వారివనుపునన్
మరలుము క్షేమంబునఁ బుణ్యరతా నినుఁ జూడఁ దలఁతు ♦ మహరహ మెంతలన్.

క. తనయునిఁ గానక యున్నన్, మనమున దిగులొందవుఁ గాన ♦ మమ్ముం జూడం
గను రమ్ము ముద్దుకుఱ్ఱా, చన దట బహుకాల ముంట ♦ సౌఖ్యము గొల్పై. 12

తే. వారియాజ్ఞను గైకొని ♦ వారితండ్రి
యాశ్రమంబున కేఁగి య♦య్యనఘమూర్తి
దర్శనము చేసి శుశ్రూషఁ ♦ దనిపి వారి
యాజ్ఞఁ గొని రమ్ము పొమ్మని ♦ యనఁగ నతఁడు. 13

చ. నతు లొనరించి యంతట ఘ♦నం బగువారల యాశిషంబు గాం
చి తరలి ప్రేమ మీఱఁగ ఋ♦చీకునియాశ్రమసీమ కేఁగి శి
ష్యతతులసొంపు దింపుచును ♦ సంతతవేదనినాదజుష్టమై
ప్రతి యన లేక రాజిలఁగ ♦ రాముఁడు గాంచె మహాద్భుతంబుగన్. 14

వ. మఱియు నమ్మహాశ్రమంబు శ్రుతివిహిత నినాదమనోహరద్విజవరసమాశ్రితంబు
గావున వింధ్యారణ్యంబును, ప్రశాంతవైరసత్త్వాఢ్యంబు గావున ముక్తికాంతా
నిలయంబును, సుమనస్సమూహసమన్వితంబు గావున దివిషల్లోకంబును, బుధ
గురుప్రముఖతేజోమండితంబు గావున శింశుమారచక్రంబును, సరస్వతీ లక్ష్మీ
గౌరీ బ్రహ్మా విష్ణు శివముఖమనోహరంబు గావున మహాతాండవసభాభవనంబు
ను, నిరతిశయవిభంగకాండభూషితతలంబు గావున నాయుధాగారంబును,
మకరకచ్ఛపశంఖవరగంభీరప్రదేశంబు గావునఁ గుబేరపుటభేదనంబును, రం
భాదిదర్శనీయస్థానంబు గావున నింద్రసభాభవనంబును నై యొప్పు నాప్రదే
శంబుఁ జొచ్చి యందు. 15

చ. నిరతిశయప్రభావమున ♦ నిర్జరదేశికు సాటిఁ గాంచి భా
స్వర మగునాసనంబున న♦భంగరుచిన్ వెలుఁగొందునా ఋచీ
కు ఋషివరేణ్యు శిష్యులను ♦ గూడి శ్రుతీరితవాక్ప్రసంగ మం
బరమునఁ బోవుదేవతలు ♦ వర్ణన సేయఁగఁ జేయునాఘనునన్. 16

చ. కనుఁగొనునంతలో జ్వలన ♦ కల్పుఁడు సత్యవతీనిషేవితుం
డనితరభేద్యతేజుఁడు న♦హఃపతితుల్యుఁడు నా ఋచీకుఁ డా
య్యనఁ దనుఁ జేరవచ్చుమహి♦మాఢ్యుని గాంచి యి దేమి యెవ్వఁ డీ
ఘనభుజుఁ డంచుఁ జూచి గురు♦కాయుని గాఢతపోవిరాజితున్. 17

తే. సర్వలక్షణయుక్తుండు ♦ శాంతధనుఁడు
చూడఁ బాలుఁడు సౌశీల్య♦శోభితుండు
ప్రశ్రయంబున గాంభీర్య ♦ వశత నీతఁ
డద్భుతంబుగఁ జూపట్టు ♦ ననుచుఁ దలఁచి. 18

క. రాముఁడు సద్గుణనవమణి, ధాముఁడు మెలమెల్లఁ బోయి ♦ తన్నికటమునన్
నామము గోత్రము నుడువుచుఁ, దా మహి సాష్టాంగనతివి♦ధానము సల్పెన్. 19

చ. చరణయుగంబు హస్తముల ♦ జానుగఁ దాఁకి శిరంబు భక్తిఁ ద
త్పరిసరమందుఁ జేర్చి పద♦పంకజసక్తపరాగయుక్తమై
శిరము పవిత్రమై తనరఁ ♦ జేసిన నాతని గ్రుచ్చి యెత్తి ని
ర్భరముద మొప్ప దీవనల ♦ రాజిలఁ జేసిరి దంపతుల్ దగన్. 20

ఉ. అంకమునందుఁ జేర్చి తన♦యా యిదె వచ్చినవాఁడవే మన
స్సంకట మెల్లఁ బాసెఁ బితృ♦సత్తముఁడున్ జనయిత్రియున్ సదా
పొంకముగాఁ దపశ్చరణ♦ముం దమిఁ జేయుచు నుండువారె ని
శ్శంక వచింపుమా సహజ ♦ సంతతియున్నదె నీకుఁ బాలకా. 21

చ. అడవులలోన జీవనము ♦ హాయిగఁ బుచ్చుచు నున్నవారె లోఁ
బడరుగదా ! వ్యథావళిక ♦ బ్రాహ్మణు లుందురు కాదె చుట్టు నే
జడమతు లేని వచ్చి మది ♦ శాంతము పోవఁగ దుష్టచేష్టలన్
వడి వడి సల్ప రారు గద ♦ వర్ధిలు చుందురె యోగసంతతుల్. 22

క. అని యడిగిన రాముం డతి, వినయంబునఁ దాతపాద♦వృత్తి సహజవృ
త్తినిఁ దల్లివిధముఁ దనరాఁకను గ్రమముగ నెఱుఁగఁ జెప్పెఁ♦గడుభక్తిమెయిన్.

ఉ. ప్రీతి చెలంగ రాముఁ డట♦వీస్థలియందు ఋచీకనామవి
ఖ్యాతపితామహాశ్రమము ♦ నందు వసించి సవర్ణ్యలన్ హృద
జ్జాతము శోభిలంగ ముని ♦ చంద్రుఁడుఁ దత్సతియుం దగన్ ఘృణా
పాదముచేఁ గృతార్థునిఁగ ♦ బల్విడిఁ జేయఁగఁ గొన్నిమాసముల్. 24

క. చిరకాల మిట్లు గడువఁగ, వరశుభరుండైన రాము ♦ భవ్యగుణాఢ్యుం
బరమప్రీతిని దన గురు, వరుపాలికిఁ బోవ నవుడు ♦ పనిచెఁ గడంకన్. 25

తే. వారిచే సెల వొంది యౌ♦ర్వముని యున్న
యాశ్రమంబును జూచెదు ♦ నభిహితంబు
దనరు చుండంగ రాముండు ♦ త్వరితగమన
మునఁ జని మునివరేణ్యుని ♦ పూతగృహము. 26

చ. కనియె నతండు శాంతగుణ♦కమ్రవిభాసితమానిరాశి యై
ఘనసుమవాసనామిళిత ♦ గంధవహాశరవృక్షవార మై
వినుతఫలోత్కరం బయి వి♦విష్కిరహారిరవప్రతృప్తస
జ్జనహృదయంబులై శ్రవణ♦చారుతరశ్రుతినాదయుక్తమై 27

తే. మంత్రములతోడ భక్తి హో ♦ మంబు చేయ
జ్వలనకుండంబునుండి దా ♦ జనన మొంది
యాశ్రమం బంతటను జుట్టి ♦ యలరు ధూమ
మునఁ దొలంగినయఘ మయి ♦ తనరు దాని. 28

చ. మునితనయుల్ సమిత్కుశలఁ ♦ బూని శ్రుతీరితదండమేఖలా
జినములఁ జెన్నుమీఱ శ్రుతి ♦ సిద్ధము లై తగు కార్యయుక్తిమై
వినయము భూషణం బగుచు ♦ వెల్గఁగ నొప్పఁ జిరంతనీనమూ
ఖ్యను దగి లాజపుష్పతతి ♦ హోరికరంబులఁ జూడ వేడ్కఁగా
వనితలు భాసమాన లయి ♦ వర్తిల నొప్పెడుదాని నెంతయున్. 29

చ. హరిణకిశోరముల్ చెలఁగి ♦ సారభటిన్ బఱుగెత్తఁ దోడన
త్వరగతి మీఱ నిర్భయతఁ ♦ బాఱి వరాంగణబాలభూరుహో
త్కరములచెంత నిల్చి తమఁ ♦ గాంచెడు వారిని జక్కఁబట్టి ని
ర్భరముగ మేను నాఁకుచు వి ♦ రాజిలు లేళ్లను బొల్చు దానినిన్. 30

క. ఘనమోదావహకేకా, స్వనవిలసత్కేకివార ♦ భాసుర నటనం
బున వెలయు దాని మృగతతి, యొనరుచు రోమంథములను ♦ నొప్పెడు దానిన్. 31

తే. ఆతపము సోఁకకుండ స ♦ మ్యగ్విధముగఁ
బందిరిలు వేయకుండుట ♦ వలన నెండ
కున్న నీవారరాసుల ♦ నన్నుతింపఁ
దగినమునిమహిమంబునఁ ♦ దనరుదాని. 32

క. శ్రుతిహితకాలంబుల నా, హుతివహులన్ మండఁ జేసి ♦ యొగి వేల్చి గృహా
గతు లగునతిథుల కను వగు, గతిఁ బూజ యొనర్చు మునులు ♦ గలిగినదానిన్. 33

క. శ్రుతులం జదువుచు వేదో, దితకర్మము లాచరింప ♦ దేకువఁ జర్చల్
హితభంగిఁ జేయుచుఁ మఱి, స్మృతులం బఠియించుమునులఁ జెలఁగెడుదానిన్. 34

క. సురపితృకృత్యంబులఁ జే, యు రతిం ద్వరపడుచు విప్రు ♦ లొప్పఁగ భూతో
త్కరమంజుల మై మునిజన, శరణం బయి యలరుదాని ♦ సత్త్వనిలయమున్. 35

క. కాపురుషవిరహితం బయి, పావనజనసేవ్య మగుచుఁ ♦ దత్త్వసమృద్ధిం
జూపట్టుచు విధిలోకము, నీపగిదియె యనుచుఁ జెప్ప ♦ నెసఁగెడు దానిన్. 36

చ. వికసితపుష్పసౌరభము ♦ ప్రీతిని రమ్మని పిల్వ వేగమె
ప్రకటరవంబు లొప్ప మధు ♦ పంబులు వోయి తదంతరంబునన్

వికవిక నవ్వి పుష్పరస♦పీతపథిశ్రమ మొప్ప మ్రోయఁగాఁ
బికములు గూయఁగా ననిల ♦ వీరుఁడు సంచరణంబు సేయఁగాన్. 37

చ. అలరులు పుష్పవల్లికల ♦ నల్లన విప్పి హాసింప నర్భకుల్
చెలఁగి శ్రుతుల్ పఠింప మఱి ♦ సిద్ధులు యోగపథంబు జెప్ప నిం
పొలయుచు నున్న యాశ్రమము ♦ నొయ్యనఁ జూచి ప్రమోద నుంది మం
దలలీతసద్గతిం బరశు ♦ ధారి వినీతమతిం జనెం దగన్. 38

తే. పుణ్యవంతుఁడు స్వర్గంబుఁ ♦ బొందుమాడ్కిఁ
బరశురాముఁడు చొచ్చి లో ♦ గురువు తండ్రి
తండ్రి మునిశిష్యసంఘశో♦తంబు లలర
భద్రపద్మాసనంబునఁ ♦ బరఁగువాని. 39

సీ. దర్భాసనస్థితిఁ ♦ దనర సితశ్మశ్రు యజ్ఞోపవీతజ♦టాభిరమ్యుఁ
డగుచు దక్షోరుమ♦ధ్యస్థభాసురవామజంఘయుం దలరువి♦శాలయోగ
పట్టిక గలవానిఁ ♦ బలు తెఱంగులఁ బ్రశ్నములఁ జేయు మునిపుంగ♦వులు వెలంగ
వ్యాఖ్యానముద్రాస♦మన్వితమై సవ్యపాణి యందంబునఁ ♦ బ్రబలుచుండ

తే. యోగపట్టంబుమీఁద నొ ♦ ప్పెసఁగువామ
కరము నునిచి పరేశుహృ ♦ త్కమలమందుఁ
జేర్చి యుపనిషదర్థంబుఁ ♦ జెప్పుచుండు
వానిఁ దండ్రిపితామహు ♦ భాసురాంగు. 40

క. కని డాయఁ బోవ నాతని, ఘనతేజోధర్షితు లయి ♦ కనుఁగవ ముకుళిం
చి నిలిచి మును లందఱుఁ గడు, ననుమానముతోడ నుండి ♦ రప్పుడు వేడ్కన్.

క. తనయునిమనుమఁడు వచ్చుట, మనమునఁ దలపోసి మోద ♦ మగ్నుం డయి త
క్కినపనుల మాని చూచుచు, మునిపతిభృగువుండఁ బ్రమద♦మున రాముండున్.

చ. వినయము భక్తియుఁ భయము ♦ నింతగ ముప్పిరి గొన్నమాడ్కిఁ దోఁ
ప నతు లొనర్చి బ్రహ్మకును ♦ వాసవుఁడుం బలెఁ జెంతనున్న య
మ్మునులకుఁ దత్తనూజులకుఁ ♦ బూర్వపరప్రతిభేద మొప్పఁ గా
ననునయభాషలన్ నతుల ♦ నందఱఁ దేల్చె వయోవిభేదతన్. 43

ఉ. రామునిఁ గాంచి యప్డు ముని ♦ రాజులు దీవన లిచ్చి బ్రహ్మతే
జోమహిమాఢ్యతన్ వెలుఁగు ♦ శూరత వైరులపొం గడంపుమీ
యోమహితాత్మ యం చనఁగ ♦ నుజ్జ్వలతేజునిఁ బుత్రపౌత్రు ను
ద్దామతపోనిధిం గని య ♦ దభ్రముదంబున నాభృగుం డనున్. 44

తే. నీకుఁ దండ్రి కనుజులకు ♦ నిరతిశయకు
శలమొ నీతండ్రితండ్రికి ♦ సమ్మదంబె
ఎవ్వరే నంపిరే నీవె ♦ యెలమి నన్నుఁ
జూడఁగా నిచ్చటికి వచ్చి ♦ నాఁడవె సుత. 45

చ. అని యడుగం బితామహుని ♦ యభ్యుదయంబును దండ్రినేమమున్
జననియనామయంబు సహ ♦ జన్ములభద్రముఁ దండ్రితల్లివ
ర్తనమునుఁ దాఁ బితామహునిఁ ♦ దత్సతినిం గనివట్టిరీతి నే
ర్పున వివరించె భక్తి నయ ♦ పూరితవాక్యసుధాప్రసంగతన్. 46

క. బాలుం డయ్యును బ్రియము న, శీలముఁ దనరార భక్తిఁ ♦ జెప్పిన యవ్వా
గ్జాలమున కెంతొ భృగు ముని, పాలుఁడు సంతోష మంది ♦ పరశుధరునకున్.

క. మన మలరారెడు వడువున, మునియుతుఁ డై యాశిషముల ♦ ముంచి యుటజసీ
మను నిలిపి గారవించెను, దనప్రపితామహునితోడఁ ♦ దా వసియించెన్. 48

క. జరగ నిటు కొలఁదిదినములు, గురుతరకరుణన్ భృగుండు ♦ కోర్కి దగ నుప
హ్వారమునకుఁ బిలువ నమ్ముని, వరుఁ జేరం బోయి మ్రొక్కి ♦ ప్రశ్రయభణితిన్.

క. కై మోడ్చి భయము గదురఁగ, రాముఁడు నిలువంగఁబడిన ♦ రమణ నతని ను
ద్దామప్రతిభారాజితు, నేమంబునఁ బిలిచి మౌని ♦ నృపతియుఁ బలికెన్. 50

తే. వత్స! విను నావచించెడు ♦ వాక్య మిపుడు
లోకహితమును నీకును ♦ మాకు హితము
శీతగిరిఁ జేరఁ జని యందు ♦ స్థిరమతి వయి
యాశ్రమంబును గల్పించి ♦ యందు నిలిచి. 51

చ. హరుఁ బరమేశు నీలగళు ♦ నార్తిహరున్ మది నిల్పి సత్తపో
నిరతిని శాస్త్రచోదిత మ ♦ నింద్యము నానియమంబునన్ వ్రతం
బురుతరభక్తి సల్పి హరు ♦ నొయ్యనఁ బ్రీతునిఁ జేయు మంత ను
స్థిరయశ మొందు నిన్ను నికఁ ♦ జేయకుమా మది నొండుయోజనన్. 52

సీ. నిశ్చలభక్తిచే ♦ నీవు సేవించినఁ బ్రీతుఁ డౌ హరుఁడు వి♦రించినుతుఁడు
చెప్ప నేటికి నీకు ♦ సిద్ధించుఁ గోరికల్ భక్తవత్సలుఁ డైన ♦ పార్వతీశుఁ
డతఁడు ప్రసన్నాత్ముఁ ♦ డైన సిద్ధింపని కోర్కులు గల్గునే ♦ కుతలమందు
నస్త్రశస్త్రంబుల ♦ నడుగుము పుత్త్రికా దేవాళివాంఛలఁ ♦ దీర్పవలయు

తే. పట్టికర్మంబు నీయందె ♦ యలరి యున్న
యది సుదుష్కర మితరుల ♦ కట్టి లోట

శంకరుని వేఁడి యాతని ♦ సాంద్రకరుణ
నొందుమా యస్త్రనివహముం ♦ బొంగి వచింప. 53

—— పరశురాముఁడు హిమాచలంబునఁ దపంబు చేయుట. ——

క. ఇవ్విధమున భృగుమునిపతి, మవ్వుఁ బ్రేమమునఁ బల్క ♦ మది సంతసముం
జివ్వనఁ బ్రేరేపింపఁగ, నవ్వసుధామరకుమారుఁ ♦ డాతురమతి యై. 54

చ. వలగొని శీతశైలమునఁ ♦ బర్వతరాజకుమారికాపతిన్
ఖలజనభంజనున్ మరిత♦ఖండను శర్వునఁ బ్రీతుఁ జేసి యిం
పలరఁగ నస్త్రశస్త్రముల ♦ నంది వెసన్ జనుదెంచు వాఁడ నం
చలరుచుఁ బల్కి ప్రశ్రయము ♦ నాదరముం దగునట్లు మ్రొక్కినన్. 55

చ. మునిపతి కౌఁగిలించుకొని ♦ మూర్ధము మూర్కొని పోయి రమ్ము నీ
కనితరసాధ్యశక్తి యల♦రారు మహేశునను గ్రహంబునన్
జను మిఁక జాగు సేయక ప్ర♦శస్తతపంబును జేయు మంచు దీ
వన లిడి పంపఁగా మునుల ♦ భక్తిని వీడ్కొని పోయె నిష్ఠకై. 56

చ. వనముల దేశజాలములఁ ♦ బర్వతసంఘముఁ బుణ్యపూరుషా
వనచణమౌనిగేహముల ♦ భవ్యసరోవరరాశిఁ దోఁటలన్
గనుఁగొనుచున్ వెసం జనియె ♦ గాదిలితండ్రిపితామహుండు చె
ప్పినగతి నిష్ఠ నల్పుటకు ♦ వృద్ధిని బొందుకుతూహలంబునన్. 57

—— హిమాలయవర్ణనము. ——

ఉ. మౌనులఁ జూచుచున్ నిగమ ♦ మంత్రములం బఠియించి మించి వి
జ్ఞానమె విత్తమై పరఁగ ♦ శాశ్వతసౌఖ్యము నొందఁ గోరును
జ్ఞానులఁ గాంచి మ్రొక్కుచును ♦ సత్వర మాగమనంబునం గనెన్
శ్రీనిలయంబు శీతగిరి♦సిద్ధమహర్షిజనాశ్రయంబునన్. 58

చ. తరువుల వల్లులం జెలఁగి ♦ దర్శనయోగ్యము వాసయోగ్యమున్
వరమునిసంఘసేవితము ♦ వర్ణ్యము నై తనరారి దీర్ఘశృం
గరతిని వ్యోమమున్ మిగులు ♦ కామమునన్ స్పృశియించుమాడ్కి నుం
దరముగ నొప్పుదాని బహు♦ధాతువిచిత్రము నైన శైలమున్. 59

చ. వివిధవిచిత్రరత్నపరి♦పీతలసద్గురుసానుయుక్తిఁ గ
న్గవకు ముదంబు నింపుచును ♦ గ్రుమమహౌషధులం జెలంగి శు
ష్కవననికాయమం దనిల ♦ ఘట్టనఁ బొంగి దహించు నగ్నికాం
తి వెలుఁగుచున్నభాగముల ♦ నింగి వెలుంగఁగఁ జేయు గోత్రమున్. 60

చ. ఖరకరసంయుతిం గరఁగి ♦ గాఢముగా హుతభుక్కణంబులన్
బరవన మొప్పఁ గ్రక్కు గురు ♦ భాస్కరకాంతశిలాతతిన్ వనం
బరుదుగఁ గాలసూర్యరుచి ♦ నట్టి గరంగిన హైమవారి భీ
కరదహనప్రతాప మడఁ♦గం జెలువారెడుదాని నెంతయున్. 61
ఆ. స్ఫటికనీలరజత ♦ ధర్మరాశి ప్రభా, న్యోన్యయుతివిచిత్ర ♦ మురుతరమ్ము
నై నకాంతి నభ్ర♦తావహం బగుచున్న, వనములెల్లఁ దనర ♦ వఱలుదాని. 62
ఆ. ఒక్కచోట సూర్య ♦ నుజ్జ్వలకాంతులఁ
గొలువ భూధ్రనికట ♦ కుతలశిలల
పై వసించుసిద్ధ♦బాలకు లొప్పంగ
నభినుతింపఁదగిన ♦ యట్టి దాని. 63
క. హారిదశ్వరశ్మిఁ జామీ,కరశిలలు విభిన్నము లయి ♦ గ్రాలఁగ యత్నో
త్కర మాశిలలవయిం బడ, గురుశిఖఁ బడురీతి నున్న ♦ క్షోణి దనరఁగన్. 64
ఆ. గుహలనుండి వెడలి ♦ గుఱువెట్టుచు సివంగు
లట్టి దాఁటుచున్న ♦ నడలి పరుగు
లిడుచుఁ బోవుచున్న ♦ మృగయూథముల దన
నిస్వనాళిగుహల ♦ నెగడు దాని. 65
మ. కిరిశార్దూలము లేచి యారభటి న♦క్షీణప్రభావంబునన్
గురురావంబులు సేసి మార్గాని కదుం ♦ గ్రూరంబుగాఁ బోరఁ ద
చ్చరణాఘాతవిశీర్ణభూర్యవలచం♦చత్క్షిప్తధూళ్యావృతాం
బర మై చాల భయంకరధ్వనులతో ♦ భాసిల్లుదానిం దగన్. 66
చ. కలభము లెల్లఁ బాలకయి ♦ గాఢముదంబునఁ బాఱ వానికిం
దొలఁగి చనంగఁ గోరి బహు♦దూరము పాఱెడుహస్తినీచయం
బులఁ గని భీతి నేఁగు గుఱు♦పోతుల గిట్టలరాపిడిన్ శిలా
తలములు ధూళి గాఁగఁ దగు♦దాని మనోజ్ఞము నైనదానినిన్. 67
తే. మదపుటేనుఁగు లొకకొన్ని ♦ మార్గానంగఁ
దత్పదాఘాతచూర్ణీకృ♦తంబు లయిన
గండశైలము లొకవంకఁ ♦ గానుపింప
దర్శనీయస్థలం బయి ♦ తనరు దాని. 68
చ. గజముల బృంహితధ్వనులఁ ♦ గ్రమ్మెడుమోదముతోడ వానిఁ జే
రఁ జనెడు సింహపాదముల ♦ రాయిడిఁ జూర్ణము లై నఱాలచేఁ

బ్రజలకు భీతి నింపుచును ♦ రాజిలు దాని, మృగాళిశూన్య మై
విజనము నై కనంబడుచు ♦ వేడుక నింపెడుదాని నెంతయున్. 69

చ. ద్విరదవిరోధిశాతనఖ♦భిన్నమహోత్తరకుంభకుంభిని
ర్భరరవపూర్యమాణవన♦వర్ణిత మై తగుదాని, నుల్లస
చ్ఛరభబలాభికర్షితని♦జస్ఫుటకేసరసింహజాలభీ
కరరవభేద్యమానవర ♦ కందర మై తగుదాని నొక్కచోన్. 70

తే. శబరభీతినిబాఱు ఋ♦ఙ్కములగుముల, పాదఘాతవిభిన్న మై ♦ పరఁగుప్రస్త
రాళి గలదాని, గిరికుంజ♦జాలమందుఁ, గేళి సల్పెడుద్వీపజాతిఁ ♦ గ్రాలుదాని. 71

క. కరిణీగణముల వెనుకొని, తిరుగుచు మదదంతు లెల్ల ♦ దీర్ఘరవము లం
బర మద్రువఁ జేయఁ జకితశ, బరసముదయయుతము నగుచు ♦ భాసిలుదానిన్. 72

తే. నిద్రవోవుచు సింహముల్ ♦ రౌద్రభంగి, దీర్ఘనిశ్వాసముల సంత♦తిని విడువఁగఁ
దన్మరుత్పూర్ణగుహలచేఁ ♦ దనరుదాని, భవ్యమృగశోభితంబయి ♦ పరఁగు దాని. 73

చంపకమాలిక.

గురుతరభీతిఁ గాననని♦కుంజతలంబుల నంశయంబుతోఁ
దిరుగుమృగావళుల్ గలిగి ♦ తీ రగువాలమునందుఁ బొల్చు సుం
దరమృదురోమజాల మతి♦దారుణకంటకసన్నిబద్ధ మై
కరము విలాసముం జెఱచుఁ ♦ గావున శీఘ్రగతుల్ పొసంగ వం
చరసి నటించుమాడ్కి మృదు♦లాంఘ్రితలంబుల మెల్లమెల్లఁగాఁ
దిరుగుచు వింతచూపులను ♦ దిక్కులకుం జమరీమృగావళుల్
పరఁగఁగఁ జేయ నందముగ ♦ భాసిలు తావులుఁ గల్గుదానిఁ; గం
దరములఁ గిన్నరీమణు లు♦దారత వేణువు లూని పాడ ని
ర్భరసుఖగాననిస్వనము ♦ భవ్యముగాఁ బ్రసరింప నంద మై
పరఁగుమహావితానముల ♦ భాసిలు దాని, నరణ్యదేవతో
త్కర మెలమిం జరింపఁ బద♦కంజములం దలరారులత్తుకల్
ధరణిఁ గరంగి పాఱఁగ ము♦దంబునఁ జూడఁగ నైనదానినిన్. 74

తే. నెమిలి బర్హంబు విప్పి ని♦ర్నిద్రరభస
మొప్పనాడంగఁ గేకిను ♦ లుగ్రరవము
సేయ గుహలెల్ల మాఱుగ ♦ మ్రోయ సుంత
భయము నొనఁగుచు నెల్లెడఁ ♦ బరఁగు దాని. 75

క. జలజస్థలజాయతనుమ, తుల నొయ్యన రాల్చి దివ్య♦ముగ నొప్పావరీ

మళము వెదఁజల్లుమలయా,నిలడింభకుఁ డోలయుచుండ ♦ నెగడెడుదానిన్. 76

తే. విరహిణుల కెల్ల నత్యంత♦భీతి నించు
నట్లు రొదసేయుపుంస్కోకి♦లాళి నిండఁ
బర్వఁగను దమ్ములకు విందుఁ ♦ బర్వఁ జేయు
లలితసహకారములగుమి ♦ వెలయుదాని. 77

క. సురుచిరసుమగళదమలమ,కరందమును గ్రోలి క్రొవ్వి ♦ కడురభసమునన్
బరిపరి మ్రోసెడునిందిం,దిరములు గలపొదలవలనఁ ♦ దీ రగుదానిన్. 78

క. కలనిస్వనవిహగవరా, వళిరవబధిరీకృతద్రు♦వారముతో సుం
జాలసుమవిలస న్నవమృదు,లలతాకుంజములతో వి♦లాసము మీఱున్. 79

క. కనువిందు సేయుదానిన్; ఘనసానుగణంబునుండి ♦ గండోపలరా
శిని బడునిర్ఝరముల ని,స్వనమున ఘూర్ణిల్లుగుహావి♦సరములదానిన్. 80

వ. హిమాలయంబుం గాంచె నది మఱియుఁ గదంబ, నింబ, తిందుక, హింతాల, తమాల, కంకోల, ప్రియాళు, సర్జ, బంధూక, కపిత్థ, పన, సాశోక, సహకార, చంపక, పున్నాగ, కోవిదార, ప్రియంగు, వకు,ళామలక, మధూక, జంబూ, బి,ల్వార్జున, కరం, జామ్ర, బీజపూర, ద్రాక్షా, పిచు, లాంబష్మ, కనక, వైకంకత, పుత్రజీ, వాథ, యారిష్ట, లో,హోదుంబర, పిప్పలాద్యనేకవిధ భూరి భూమిరుహ శోభితంబును, సాంద్రభూరుహచ్ఛాయా నివారిత చ్ఛాయాప్రాణేశ తీవ్ర కిరణజాలంబును, నానాపక్వఫలాస్వాదనలోలుప ప్లవంగమళతసంగతంబును, మనోహరగిరిగుహావినిర్గతనిమ్నగాభిరామంబును, సరోవరభాసురంబును నయి నెఱయ మెఱయు చున్న నాపర్వతంబును సమీపించి యచ్చటివినోదంబుల కచ్చెరు వంది పరశురాముండు. 81

ఆ. వనముఁ జొచ్చి యందు ♦ ఘనమహీరుహముల, ఛాయవిశ్రమించి ♦ సరసనుఫల
ములను మెక్కి హరిణ♦ములఁ గాంచి మెచ్చుచు, సంచరించె నతఁడు♦శంకమాని.

తే. భీతిఁ జంచలదృష్టిన♦రాతిభయదుఁ
బరశురామునిఁ గాంచి యా♦హరిణచయము
వెదఱి పాఱుచు నిలుచుచు ♦ వెతలఁబడుచుఁ
జూచె నొకకొంత నిలుచుచు ♦ శుభ్రదృష్టి. 83

చ. పరిమళపుష్పసౌరభసు♦వాసితదేహమునన్ వనంబునం
దిరుగుచు వాతడింభకుఁడు ♦ తెల్లముగాఁ గనుపట్టె రాముఁ డ
చ్చెరువున లక్ష్మివేడుక వ♦హింప వనంబున కేఁగుదెంచె నం

చరసి ముదంబునొందె వన ♦ మంతయు నుజ్జ్వలభంగి రాజిలెన్. 84

తే. ద్వంద్వధాతువు లెల్లెడఁ ♦ దనరియుంటఁ, గాంచి యాతఁడు మదినిట్టు♦లెంచె నార
బ్రహ్మచే సర్వశైలాధి♦పత్యమునకుఁ, బట్టభద్రుని జేసిన ♦ భంగి నిపుడు. 85

క. గిరిరాట్టను నామంబున, కరుదే యితఁ డర్హుఁ డనుట ♦ యరయఁగ ధాత్రీ
స్థిరవృష్టిఁ దెల్పు నీతఁడు, పరిపరికీచకనినాద ♦ భంగి నెలమితోన్. 86

తే. వరసితంబస్థలానక్త♦గురుతుషార,రాశి నీతండు శ్వేతాంబ♦రంబుఁ గప్పి
కొనినవడువున నంబర♦మును స్పృశించు, టరయ మూర్ధాభిషిక్తుఁడౌ♦కరణిఁదోఁచె.

ఆ. బహుళధాతునికర ♦ పరివృతుం డౌటఁ జం,దనమృగమదసుఖప♦దార్థనికర
మును నలంకరించు♦కొనినవిలాసి నాఁ, గనుఁగొనంగ నొప్పుఁ ♦ గాదె యహహా.

సీ. పంచాస్యహతదంతి ♦ పతికుంభవిచ్యుత స్థూలమౌక్తికభూషి♦తుండు నగుట
బహువృతువల్లికా♦భవసుమావృతమూర్ధజుండౌట; ఘనవితా♦నుండు నగుట
నమలధాతువిచిత్ర♦తాంగుఁడై తనరుట భవ్యకైలాసాత♦పత్త్రిఁ దగుట
గజవాజిముఖయూథ ♦ కలితుఁడై వెలయుట విమలరత్నదీప♦వితతవిమల

తే. మంజుళద్వారకందర ♦ మందిరుండు, నగుట ఘనగహ్వరాస్థాన ♦ కాంతరత్న
రమ్యసింహాసనస్థాన ♦ రాజితుండు, నగుట రాజేంద్రుకరణి నీ♦యద్రి యలరు. 89

క. విలసితమయూరనృత్యం,బులు కిన్నరమిథునగాన♦ములు బహుసత్త్వం
బులు సేవించుట నితఁ డుజ్జ్వలశైలాధీశుఁ డనఁగ ♦ భాసురుఁ డయ్యెన్. 90

తే. ధరణినంతయు నేలంగ ♦ దాని పూని
యున్ననీయద్రిపై భవ ♦ మొన్నఁ దరమె
యనుచు రోజించి యాతుహి♦నాద్రిసాను
తటములం దోలిఁ దిరిగె నం♦తనము చెలఁగ. 91

క. తిరుగుచు నం దొక్కయెడన్, సరోవరముఁ గాంచె విమల♦నళిలాపూర్ణం
బురుమత్స్యనికరబహుభా,సురమును నై చెలఁగువాని ♦ సురగణనుతమున్. 92

క. భూరితరోత్పలవరక, ల్హారామలకుముదనికర♦హారితరంబై
నీరజపీతారుణపరి, వారితమై యానరస్సు ♦ భాసిలెఁ గడఁకన్. 93

మ. కలహంసంబులు సారసప్రకరముల్ ♦ కారండవానేకప
క్షులు కోలాహలముల్ దగన్ జలరుహా♦స్తోమంబుపైఁ గ్రీడ స
ల్ప లతాకుంజలసద్ద్విరేఫగణముల్ ♦ వ్యాకోచపుష్పవ్రజా
మలమాధ్వీకము గ్రోలి ఝుంకృతులు ప్రోల్లాసంబు గనుం జేయఁగాన్. 94

తే. మందవాయువు సేవింప ♦ మత్స్యనికర,ములు మనోజ్ఞంబుగాఁ గేళి♦సలుప లలిత

భంగవితతుల నాట్యంబు ♦ పరఁగ నలువు, నానవోవరలక్ష్మి యే♦యనఁగఁ దనరి. 95

చ. అలరులజొంపముల్ తటము ♦ లందుఁ జెలంగఁగ నొప్పుచున్నని
ర్మలకమలాకరంబు మది ♦ రంజిలఁ జేయఁగ దానితీర భూ
స్థలమున నాశ్రమంబు శుభ♦దం బగు నంచుఁ దలంచి కట్టెఁ బ
త్త్రలతల నల్లిబిల్లిగను ♦ రాముఁడు సాంద్రతపోవిభూతి కై. 96

చ. ఫలములు మూలశాకములు ♦ పాణము నిల్పఁగఁ జాలుమాత్రమే
యొలమిని బుచ్చుకొంచు మది♦నీశ్వరు హైమవతీశ్వరుఁ సదా
నిలిపి వినిర్జితేంద్రియత ♦ నిశ్చలయోగపరాయణంబునన్
సలిపెఁ దపంబు దేవతలు ♦ సన్నుతి చేయుచు మెచ్చునట్లుగన్. 97

ఉ. తాతకుఁ దండ్రి యై శ్రుతిహి♦తం బగుధర్మము సల్పుచుఁ బ్రాద
జ్ఞాతలసత్పరేశుఁ డయి ♦ సారససంభవతుల్యుఁ డై లస
త్ఖ్యాతుఁడు నౌభృగుప్రవరుఁ ♦ డాదర మొప్పఁగఁ జెప్పి నట్టు లా
రీతిని బూజ సల్పెను గి♦రిప్రభ వేశునకుఁ ముదంబుగన్. 98

తే. మఱియు వర్షర్తువునను స♦ద్మమున నిలువ
కొగిని శిశిరర్తువునను వా♦ర్యుదరమందు
నిలిచి గ్రీష్మర్తువున మహా♦గ్నులను నైదు
స్థలములఁ నిల్పి తన్మధ్య♦తలమునందు. 99

క. నివసించి సాంబశివు హరు, భవహరు నెద నిల్పి శాస్త్ర♦పద్ధతిఁ బూజల్
వివిధవిధానంబులఁ జే,సె "విభోమాంపాహి" యనెడు ♦ చింతన మలరన్. 100

తే. అరిసమూహంబుఁ దోలి కా♦మాదు లైన
యూర్మిషట్కంబుఁ దెగటార్చి ♦ యొగిని ద్వంద్వ
బాధ కెడమీక భూరితా♦పములఁ గలఁతఁ
జెంద కతిశయభక్తిని ♦ జేసెఁ దపము. 101

తే. యమనియమముల శుద్ధాత్ముఁ ♦ డగుచు దేహ
సంస్థితుం డగుపవను వ♦శంగతునిగఁ
జేసికొనుచుఁ బ్రాణాయామ♦సిద్ధి నతఁడు
స్థిరతరస్వాంతుఁ డై భక్తి ♦ శివుఁ దలఁచుచు. 102

క. స్థిరయోగంబున నతఁడు,కరమును వశగతము చేసి ♦ కడుఁ జంచల మై
పరఁగెడుబుద్ధిని నేకా,గ్రరీతి నెలకొల్పి తపము ♦ రాముఁడు సేసెన్. 103

తే. ధారణాదులవలన జి♦త్తంబు స్థిరత, నందఁ జేసి సదాశివు ♦ నద్రిజాధ

వుని బరేశ్వరుధ్యానించి♦ఘనశపంబుఁ, జేసె బాధారహితుఁ డయి♦చింతమాని. 104

క. ధ్యానంబునఁ గనుఁగొనియెఁ, జ్ఞానమయాంగునిమహాత్ము ♦ శాశ్వతు నచలున్
మానితు సకలాధారుని, శ్రీనిలయుని లోకగురునిఁ ♦ జిత్తజహరునిన్. 105

ఆ. మంత్రజపము సేసి ♦ మనమున ధ్యానించి, సర్వభూతహితుని ♦ శంభుఁ దనదు
హృదయపంకజాత♦సదనునిగాఁ జేసి, గాఢభక్తిఁ దలఁచె ♦ ఖండపరశు. 106

తే. నిష్కళంబును శాంతంబు ♦ నిర్మలంబు
పరమచింత్యంబు జ్యోతిస్సు ♦ భవహరంబు
ధ్యేయ ము త్తమతమము ని♦ త్యేష్టదంబు
నింద్రియాగోచరంబు న♦హీనధరము. 107

తే. అచల మానందరూపంబు ♦ వ్యాపకంబు, సర్వగము సర్వవేదాంత♦సమధిగమము
నై నశంకరురూపంబు ♦ నాత్మఁ దలఁచి, పరశురాముండు చేసెఁ ద♦పంబు భక్తి. 108

→ { ఈశ్వరుండు జామదగ్న్యునితపస్సు పరీక్షించుటకు
వ్యాధరూపంబుఁ దాల్చి వచ్చుట. } ←

క. అనుచు వచించి వసిష్ఠుం, డనఘా యో సగరేశుతోడ ♦ నారాముం డి
ట్లనుపమగతి నియమంబున, మనమున శివుఁ దలఁచి భక్తి ♦ మౌనముతోడన్.

చ. పరశివుఁ గూర్చి శంసితశ♦పం బొనరించుట నాలకించి స
త్వరముగ మౌనిపుంగవులు ♦ సర్వ్యతపఃపవనప్రభూతభీ
కరతరపాపతూలు లతి♦కర్మరతుల్ విధివేత్త లున్నతుల్
పరజనవృద్ధికాంక్షితులు ♦ పల్వురు వచ్చిరి రాముఁ జూడఁగన్. 110

తే. క్రతువు జాబాలి భృగువు మృ♦కండు నత్రి
మునివరేణ్యుఁడు లోనగు ♦ మునులు రాము
తపము గొనియాడుచును వచ్చి ♦ తన్మహాశ్ర
మమున కొక కొంతదూరస్థ♦లమున నిలిచి. 111

క. ఆనియతి నాతపస్విసర, మానిశ్చలచిత్తవృత్తి ♦ నాభక్తియు నా
జ్ఞానము నాముఖతేజము, మౌనులు మది మెచ్చి యాశ్ర♦మంబుల కరుగన్. 112

చ. తను మది నిల్పి రాముఁడు ని♦తాంతవిధిప్రతిపాదితంబు వే
దనిరుతిశోభితంబు నగు ♦ దారుణయోగము నూని మౌని యై
మునిజనతోషణంబు భవ♦ముక్తికరం బగుసత్తపంబు ని
ష్ఠను దమిఁ జేయుచుంటఁ దన♦స్వాంతమునం దలపోసి యీశుఁడున్. 113

చ. అతనితపంబు భక్తియును ♦ నారయఁ గోరి ప్రహృష్టచిత్తుఁ డై

యతిభయదంబుగాఁ దనరు ♦ వ్యాధునియాకృతిఁ దాల్చి మెల్లఁగా
ధృతమృగదేహుఁడై యతుల♦తీక్ష్ణదృగంచలుఁడై వినీలదే
హతఁ జెలువారి భీకరశ♦రాసనబాణము లూని చెచ్చెరన్. 114

వ. మఱియు నమ్మహాపురుషుం డుత్తుంగహనుబాహ్వాంసుండును, పింగళశ్మశ్రుమూర్ధజుండును, మాంసవసాగంధుండును, సర్వప్రాణిహింసకుండును, నకటంకలతాస్పర్శితవిగ్రహుండును, సాసృక్సంచర్మమాంసఖండుండును, మాంసభారద్వయలంబమానకంధరుండును, నూరువేగకంపమానమహీరుహుండును నై తదాశ్రమంబుఁ జొచ్చి యుండు. 115

చ. కుసుమితభూరిశాఖలను ♦ గోమలపల్లవరాజిఁ జాల పెం
పెసఁగుతరువ్రజంబుల న♦హీననికుంజములన్ మనోజ్ఞమై
ననరనుతీరమందున ఘ♦నం బగుమాంసపు భార మట్టిడిం
చి నరగునన్ గనుంగొనిమె ♦ జృంభితరోషగరతున్ మహాహనున్. 116

చ. కనుఁగొనినంతనే యతనిఁ ♦ గమ్రతనూధరు స్థైర్యచిత్తు న
జ్జనసుతుఁ జేరఁ బోయి సర♦సం బగువాక్తతిఁ బల్కరించి యా
తనిధిషణాచమత్కృతి ను♦దారతపస్స్థిరశక్తిఁ జూడఁగా
నను వని చెంత కేఁగి యన♦హంకృతి మీఱఁగఁ బల్కె నిర్వ్యథిన్. 117

తే. నళరచాపకరంబుతో ♦ సాధువర్య
యనుచు సంబోధనము సేసి ♦ యమృతజలద
భూరినిస్వన మలరారఁ ♦ బూన్కిఁ బలికె
సురుతరగుహాళి ప్రతిశబ్ద ♦ మొసఁగుసట్లు. 118

సీ. వ్యాధుండఁ దోషప్ర♦వర్షుఁ డన్వాఁడ నివ్వనమందు నివసింతు ♦ వలసినట్లు
సప్రాణితరులతా ♦ సంచయాంచిత మగు నివ్వనంబున కేన ♦ యీశుఁడఁ దగ
సముచితమున నిందు ♦ సంచరింతును సర్వ సత్త్వమిషుండనై ♦ సర్వభూత
సముఁడనై పటుతర♦శౌర్యుండనై యుందు జనకాదు లిల లేరు ♦ సాధువర్య

ఆ. కృత్య మిది యకృత్య ♦ మిది యనువిధియందు, వలసినట్టు లుందు ♦ వాఁడఁగాని
యొకరిమాట వినుట ♦ యొప్పదు నాబుద్ధి, యొక్కచో నివాస ♦ మున్కి లేదు. 119

ఉ. దీనుఁడఁ గాన దెవ్విధి మ♦దిం దగ నూహ జనించు నట్టులే
మూనక చేయువాఁడ శత♦మన్యుఁడునైన బలంబు నందుఁ ద
గ్గా వని యెంచువాఁడ మదు♦పాశ్రయమై తగుసీప్రదేశ మో
జ్ఞానధనా ! మదాజ్ఞఁ గొని ♦ త్వావిభులైనను జొత్తు రిచ్చటన్. 120

క. ఇది నావృత్తాంతం బిఁకఁ, గొదువవడక యుండఁ జెప్పు ♦ కుతలామరవ
ర్య! దగఁ నీవృత్తాంతము, వదపడి నాయాశయంబు ♦ భంగిఁ దెలిపెదన్. 121
ఆ. ఎవఁడ వీవు వచ్చి ♦ యిట కేమి పనికయి, యెందుఁ బోవఁ దలఁచి ♦ యిట నిలిచితి
తెలుఁగఁ జెప్పవయ్య ♦ యించుక సంశయ, మొదవకుండ ననుచు ♦ నొగిఁ బలికిన.
చ. నిమునము మౌన మూని యతి ♦ నిర్మలబుద్ధివిశేష మొప్ప నా
న్యము నినుమంత వంచి జల ♦ దార్భటిఁ బల్కెడు నీతఁ డెవ్వఁడో
యమితరుచిఁ వెలింగెడు న ♦ హా! వచియించినపల్కులందు న
ర్థము స్ఫుటరీతిఁ గాక మది ♦ రంజిలఁ జేయును ద్వంద్వభంగితోన్. 123
చ. తనురుచిఁ గాంచినంతనె ని ♦ తాంతము నందియు మంకురించె స
జ్జనవరుఁ డీతఁ డిప్పగిదిఁ ♦ జావశరంబులఁ దాల్చి నీచజా
తిని దెలువంగఁ గారణము ♦ తెల్లముగా దిది యేమిహేతువో
యని తలపోయ రామునకు ♦ నయ్యె శుభావహచిహ్నసంతతుల్. 124
తే. ఎదుటఁ దనువున శకునన ♦ ముదయమయ్యె, తోఁచుచుండుట మదినెంది ♦ తొట్రుపడక
యోజనాశక్తి దనర వా ♦ గున్నతత్వ, మరల నిట్లని పలికె నా ♦ న్యంబు నత్తి. 125
సీ. జామదగ్న్యుండను ♦ త్మానుఁ డనురాముఁ డనఁబడువాఁడ ని ♦ య్యాటవియందుఁ
దప మొనరింపఁగా ♦ దగు నంచు గురువు శాసించుట సర్వజ్ఞ ♦ శివుని సర్వ
గతుని భక్తిని శాస్త్ర ♦ హితరీతిఁ బూజింప నరుగుదెంచినవాఁడ ♦ నట్టి లోట
సర్వశరణ్యుని ♦ శంకరు నభయప్రదునిఁ ద్రినేత్రుని హరు ♦ భూతకాము
తే. నాశ్రయించి సరస్థిర ♦ మందు నిందు, నియమ మొప్ప నుపాసించి ♦ నెమ్మి నాతఁ
డెప్డు ప్రత్యక్ష మౌ నాకు ♦ నిందు నంత, దనుక నివసింప నిశ్చయ ♦ మనఘచరిత.
ఉ. కావున నెందుఁ బోవ మదిఁ ♦ గాంక్ష జనించెనొ నీకు నేఁగుమా
పోవఁ దలంప నూహ మదిఁ ♦ బుట్టద యేని వసింపు దాన నా
కేవిధ మైనహాని జని ♦ యింపదు నా దగుభక్తి కెంతయుఁ
నీవును మాననీయుఁడవె ♦ యెచ్చట నుండిరేమి యిందుఁ జేరుటల్. 127

వ. మఱియు నేను మీదేశంబునకు వచ్చియుండుట నతిథిపూజ కర్హుండ నై యుం
దు నైన నీసన్నిధిని వసించుట కేవలపాపఫలం బొనఁగూర్చుచుండు. మత్స
మీపస్థితి నీకుంగూడ సుఖోదర్కంబుగా దని తలంతు. ఒకవేళ నానమీపంబు
న నుండ నీకిష్టంబ యేని యాఘోరవ్యాపారంబు మాని సుఖవై శాంతుండ వై
యుభయలోకకీర్తికరం బగుమార్గంబునఁ బ్రవర్తింపు మని హిత ముపదేశించిన
వ్యాధుండు రోషకషాయితుం డై యిట్లనియె. 128

తే. క్ష్మాదివిజ! యేల నానివా♦సమునకు దోష, కరముగా నెంచి దూషించె ♦ దరసిచూడ
భువిఁ గృతఘ్నమనుష్యుండ♦వోలె నీవు, భాషణంబులు క్రోధదీ♦పకము లకట.
క. నావలన దుష్ట మౌఘల, మీవే మే మనుభవించి ♦ యిట డస్సితివో
యేవిధిని గీడు పరులకు, నావలనం గలిగెనో ఘ♦నస్ఫుటకీర్తీ. 130
ఆ. అనపకారి నైన ♦ నను నిట్టు లవమాన, భాషణముల డిందు ♦ పఱుపఁ దగున
క్ష్మాసురేంద్ర నాదు ♦ సన్నిధి యఘదంబ, యేని నన్నుఁ గూడి ♦ యిచటనుంట.
క. పలుకుట నను(జూచుట యివి, కలుషం బొనఁగూర్చు నట్లు ♦ గావున నిందుఁ
నిలువంగఁదగదు వేగమ, తొలఁగుము చనవయ్య యింక ♦ దూరంబునకున్. 132
క. ఆఁకలిఁ గొని యుండిన నే, నేకడకుం జనఁగ నేర్తు ♦ నిం దుండుదు నీ
వే కదలిపొమ్ము నిలువుము, నీకష్టము గలిగెనేని ♦ నిశ్చలబుద్ధిన్. 133
క. పో నెంచ నింక నెచ్చటి, కైనఁ గ్షుద్బాధ గలఁచె ♦ నని వ్యాధుఁడు పెం
పూని వచించిన రాముఁడు, తా నించుక కోపయుక్తిఁ ♦ దగ నిట్లనియెన్. 134
ఆ. వ్యాధజాతిజగము ♦ నందుఁ గ్రూరతఁ దగి, భూతభయద మగుచుఁ ♦ బొల్చు దుష్ట
కర్మమంచు నెపుడు ♦ కడుఁబ్రీతిఁ దగియుండు, నందుఁ బుట్టినాఁడ ♦ వకట నీవు.135
క. భూతంబుల హింసించుచు, నేతతినే దుర్మనీష ♦ నెడఁబాయక సం
జాతక్రోధభయావకు, లై తగువ్యాధు లిల గొర♦వార్హులె చెపుమా. 136
తే. సజ్జనులు నిందచేయంగ ♦ జాతిహీన, తను సదాప్రాణిహింసకుఁ ♦ డనఁగ నొప్పు
నీవు దూరము చనుటొప్పు♦నిన్నుఁగూడి, యుండ దుర్నీతిపాపంబు♦నొందుసుమ్ము.
వ. శరీరభరణంబుకొఱకుఁ బాటుపడుట తప్పుగా దంటివేని కంటకాదుల రాపిడికి నోర్వక నీవు తొలంగునట్లు సకలభూతంబులును బ్రాణంబులపైఁ బ్రేమగలిగి వర్తించు. ఆపత్సంపదలును సుఖదుఃఖంబు లనునివి సకలజీవంబులకు సమానంబై యుండు. "అహింసాపరమోధర్మ" యని ధర్మశాస్త్రంబులు ఘోషించు. ఈనియమంబు నతిక్రమించి వర్తించిన సజ్జనులు దూషింతురు. నీదేహరక్షణంబు కొఱకెల్లభూతంబుల హింసించుట న్యాయం బగునే? అట్టి నిన్ను సజ్జను లెట్లు సన్మానింతురు? ఓపురుషాధమా! శీఘ్రంబ తొలంగిపొమ్ము. నీసాంగత్యంబు నాకు శ్రేయస్కరంబు గాకుండుటయే గాక తపోవిఘ్నకరంబుఁ గూడ నగుఁ గావున నీవు తొలంగి చన నిచ్ఛయింపవేని నేన తొలంగిపోయెద నింక నర్ధనిమేషం బైన నిలువఁ దగదు. ధర్మద్వేషియుఁ గ్రూరాచారుండు నగు వానిసాంగత్యంబున నెవండు మే లొందు ననిన రాముని వచనంబులు సంతోష

దాయకంబు లైనను లేని కోపంబుఁ దెచ్చుకొని వ్యాధరూపి యగుపినాకపాణి
యిట్లనియె. 138

మ. వ్యవసాయం బిది నాకుఁ జూడఁగఁ గదన్ ♦ వ్యర్థంబుగాఁ దోఁచెడిన్
నవవిధ్వంసకుఁ డై శ్మశాననిలయాం♦చన్మూర్తి యాశంభుఁ డే
డ వపుశ్శ్రీమక యోగ మేడ యిది యా♦టంకంబు సుజ్ఞానరూ
పవరస్థానము నొందుత్రోవ కిది యో ♦ పాటుండ! చాల్చాలికన్. 139

ఉ. ఏల శ్రమించె దిట్టికవ♦మేటికి మూఢమతీ! ప్రయాన మిం
తేల వృథా ప్రవృత్తికయి ♦ యేలొకొ యాశుఁడు తృప్తి నొందు లో
కాళికి నొక్కయాచరణ ♦ మాతని కొక్కటి యగా విరుద్ధధ
ర్మాళిని గూడుశంకరుని ♦ నర్చన చేసి కృశింప నేలొకో. 140

ఆ. దుష్టబుద్ధి వగుచు ♦ దోషాకరుం డగు, నీశుఁ గొలిచె దేల ♦ యేల యిట్టి
వ్యర్థ మౌప్రయాన ♦ మంఃప నానత్త్రియు, మానుమాను మట్లు ♦ మానవేని.

సీ. నేనపోవుట మేలు ♦ నీసంగతిని వీడి పూజ్యుఁ డీశ్వరుఁ డంట ♦ పూజకుండ
వీ వంట యిట్టిమీా ♦ యిసుపుర సంగతి నెడఁబాసి పోవుట ♦ యే సముచిత
మగునాకు; నీకు న♦య్యాభవుఁడే పూజ్యుండుగాఁదగుభువనసం♦కలితుఁ డతఁడు
భవునకుఁ బూజకుఁ ♦ డవుట కీవేయర్హతముఁడవు నీకంటె ♦ ధరణి నతని

ఆ. కొరులు లేరు సుమ్ము ♦ యోగ్యులు పరమేష్ఠి
శిరముఁ ద్రుంచి వైచి ♦ హరుఁడు బ్రహ్మ
హత్య నొందెఁ గాన ♦ నట్టిపుణ్యాత్మునిఁ
బూజసేయ నీకుఁ ♦ బోలు నహహ. 142

క. హరుఁ డుపదేశకుఁ డగు నీ, వరయఁగ నుపదేశ్యుఁడవు న♦వారికి నీకున్
బరఁగును వాదాత్మ్యము దుష్కరతపమున నిష్టసిద్ధిఁ ♦ గాంచుము విప్రా. 143

క. జనయిత్రిఁ జంపి సర్వజ్ఞ, నని రాకృతి నొంది నిర్జ♦నం బగునటవిన్
ఘనయోగవ్యాజంబున, జననిందను బాపికొనఁగ ♦ నరగఁ దలఁచితో. 144

తే. బ్రహ్మహత్యయు జనకుని ♦ పత్నిఁ జంపి
నట్టిపాపంబుఁ దొలఁగఁ జే♦యంగ నెంచి
తప మొనర్చెదవయ్య! యా♦శివముచేతఁ
బావ మయ్యది పాయదు ♦ పాయ దెపుడు. 145

క. కలుషమ్ములకును నిష్కృతి, గలదు జననిఁ జంపినట్టి ♦ కలుషంబునకున్
దలఁపఁగ నిష్కృతి యొందును, బలుకంబడ దెంచిచూడఁ ♦ బావనుఁడీపా. 146

క. ఎంచ నహింసాలక్షణ, మంచితధర్మం బటన్న ♦ యాశయ మది సా
ధించుట నీ కభిమతమే, నిర్ఘృణకయును గొంక కంబ ♦ నెటు చంపితివో. 147

చ. తెలివి యొకింత లేక యతి♦ధీరుఁడ వై సుజనాళిగర్హితం
బులఁ దమిఁ దీఱఁగా వినుచు ♦ భూతదయారహితాత్మయుక్తి నో
ఖలధిషణా! నినుం గనిన ♦ గాదిలితల్లి న దెట్లు చంపితో
యిలపయి నెట్లు నిల్చితివొ ♦ హీనత నెట్లు మనంగ నెంచితో. 148

తే. ఇట్టిపుణ్యాత్ముఁడవు నీ వ ♦ దెట్లు మరల
ధార్మికుఁడువోలె నొరుల నిం♦దావచనము
లను బలికి యడికింప నే♦ల మది నెన్ను
మా స్వకృతదోషఫలము నో ♦ యార్యవంశ. 149

క. తనదోషంబు నెఱుంగక, మనమున లజ్జయును లేక ♦ మాటల నొరులన్
బనిపూని నింద సేయఁగ, గనుఁగొంటిని నిన్ను నొకని ♦ ధరాసురవర్యున్. 150

చ. తనకులధర్మముల్ విడిచి ♦ తా నెవఁ డన్యకులోచితప్రవృ
త్తిని గొని స్వేచ్ఛఁగాఁ దిరుగు ♦ దేవత లాతని శిక్ష సేయుదుర్
విను మొకమాట నే నటుల ♦ వీతకులోచితధర్మరక్తిచేఁ
దనరెడువాఁడ నంచు మదిఁ ♦ దప్పక తోఁచినఁ జెప్పుమీ ద్విజా. 151

తే. నీమనంబున కవ్విధి ♦ నిశ్చయముగఁ, దోఁచినన్ నింద సేయు కు♦లోచితంపు
మార్గమున నున్నవాఁడను♦మాతృపితల, భరణమున కిట్టివనిఁబూన♦వలసె నాకు.

తే. జనని జనకునిఁ గావంగఁ ♦ జనును గానఁ
బ్రాణిహననం బొనర్చి య♦వ్వారిఁ గాచు
చున్నవాఁడను భార్యయు ♦ నున్న దింట
ననుఁగుఁదనయులు గలరు నా ♦ కవనిపవిజ. 153

చ. తనయులఁ దల్లిదండ్రులను ♦ దన్విని రక్షణసేయుకార్య ము
వ్వనుగద నాకు వృత్తి యిది ♦ పూర్వమె ధాతృవినిశ్చితంబు గా
వున నది యెట్లు మాన నగుఁ ♦ బోలున శాస్త్రపథంబు మానఁగా
జనకముఖాదిరక్షణము ♦ సల్పెద మాంసముచేతనే ద్విజా. 154

ఆ. నాకుటుంబపోష♦ణముకంటె నధికంబు
గాఁగ జంతుహింసఁ ♦ గడఁగి చేసి
మాంసమును గ్రహింప ♦ మది నూహ గలిగినఁ
బాపమబ్బు నాకు ♦ బ్రాహ్మణవర. 155

ఆ. విధిహితంబుఁ బూని ♦ విపులకుటుంబపో, షణము చేయుచుంట ♦ సాధునిందఁ
బొందువాఁడఁ గాను ♦ భూసుర! యిది మది, నెఱిఁగి నింద నేయ ♦ నిష్టమేని. 156

సీ. సాధువో మఱియు న♦సాధువో ప్రాగ్విహితం బగుకర్మంబు ♦ తగును జేయ
నాపదయందైన ♦ నట్టులౌటను మన యంతరం బెఱుఁగు మె♦య్యది హితంబు
యెద్ది యవిహితమో ♦ యెవ్విధిచే నైన స్వకుటుంబరక్షణా♦సక్తమతిని
నేను; నీ వన్ననో ♦ నిజమాతను వధించి వృద్ధుఁ డౌ తండ్రిని ♦ విడిచి యటవిఁ

తే. దపము నర్పఁగ వచ్చిన ♦ ధార్మికుఁడవు, మూలధర్మ మెఱింగినఁ ♦ జాల మేలు
గాన నిం దెవ్వరిని జూడఁ♦గలుగునో యఘు, మెఱిఁగి కొమ్ము మనంబున♦నింకనైన.

వ. మునీంద్రా! నీతత్త్వంబే నెఱుంగుదు. తపోవ్రతానుష్ఠానం బికఁ జాలింపుము. కాయక్లేశకరం బగునీతపంబుఁ జాలించి సుఖంబుఁ గోరి యెందేనిఁ జరింపుము. నిన్నెఱింగినచోటున కరుగ దూషింతురు గావున నెందేని నిన్నెఱుంగనిదేశంబున కరిగి సుఖంపు మని వ్యాధరూపుం డగుసదాశివుండు పలికె నని వసిష్ఠముని చెప్పి మఱియు సగరున కిట్లనియె. 158

రామునకు శివుఁడు ప్రత్యక్షం బగుట.

క. ఇలదార్భటి వ్యాఘ్రం బిటు, పలికిన నిక్ష్వాకువంశ♦పాలక! రాముం
డెలమిని మది యోజించుచుఁ, బలికెను వినయంబు భక్తి ♦ బయలుపడంగన్. 159

చ. ఎఱుఁగక యేమి పల్కితినొ ♦ యెవ్విధి వాక్కు చరించెనో కటా!
మఱచి యు వెల్ల మీదగున♦మానుషచర్యను దెల్పుఁడీ ప్రభూ!
బిఱుసుఁదనంబు వాక్కునకు ♦ వృత్తిగదా మముఁబోటివారికిన్
ఎఱుఁగమి గాఁ దలంచి దయ♦నేలుము కావుము ప్రీతి మీఱఁగన్. 160

క. ప్రాకృతపురుషుండవు గా, వీకరణిఁ బరీక్ష సేయ ♦ నేతెంచినయా
పాకమదభంజనుఁడవో, శాకున్నను దేవాళోభ ♦ గ్రాలునె యిటులన్. 161

చ. అతిమృదులంబు చిత్రతర♦హారిపదార్థగభీరమున్ మనో
జ్ఞతయును గల్గి మీపలుకు ♦ సర్వవిదుం డగుశంభు వాణియ
ట్లతులిత మై చెలంగె బవ♦నానలసంయమిపాళియక్షరా
ట్పృతమఖశంకరాబ్జభవ♦చంద్రులలోన నొకండ వౌదునూ. 162

మ. అనుమానం బినుమంత లేదు వినవ♦య్యా! నీవు మాయావి వై
తనరన్ విష్ణువుగాఁ జెలంగెదవు కృ♦త్యం బెంచఁగా నాతపం
బును వీక్షింపఁగఁ గోరి వచ్చినటు నా ♦ బుద్ధిం గడుం దోఁచెడిన్
వినిపింపం దగు నీచరిత్రము నిఁకన్ ♦ వేగంబ సర్వేశ్వరా. 163

చ. ఒకట యథేష్టచారి మహి♦మోరుయశస్కుఁడు పూర్వపూర్వుఁడున్
సకలవిదుండు సర్వజన♦సమ్మతుఁ డీశుఁడు శంకరుండు శ్రీ
తికలితచిత్తుఁ డై యిటుల ♦ దివ్యతనూవిభవంబు దాఁచి హిం
సకతనువున్ ధరించుకొని ♦ చయ్యన వచ్చెనొ యంచు నెంచెదన్. 164

చ. ఇతరుల కిట్టి వాక్పటిమ ♦ యిట్టిగభీరత కల్గు టెట్లు ని
ర్జితసకలప్రపంచుఁ డయి ♦ చిత్రచరిత్రుఁడు నై యెసంగు నా
శితిగళుఁడే యటంచు మదిఁ ♦ జింతననేసెన వాస్తవంబుఁ దె
ల్పి తగినభంగిఁ గావఁ దగు ♦ లే విల వ్యాధుల కిట్టిరూపముల్. 165

తే. ఇదె నమస్కార మోదేవ ♦ యింక నీదు
వాస్తవం బగుతనువును ♦ బయలుపఱచి
నాదునందేహమును బాపి ♦ నన్నుఁ బ్రోవ
వయ్య ! మహిమానుగుణ్య దే♦హం బ దెట్లొ. 166

క. కనఁబఱుపుము కరుణాకర, మనమునఁ దగుసందియంబు ♦ మాన్పుము జ్ఞానం
బును వృద్ధిసేయు మజ్ఞత, చనునట్టు లొనర్పు సుప్ర♦సన్నుఁడ వగుమీ. 167

క. ప్రార్థించెద నిను శంకర, యర్థిని ననుఁ గాచు టొప్పు ♦ నాదరము దగన్
వ్యర్థుండ నైన ననుఁ బుధ, సార్థనమన్వితుని జేయు ♦ టదియె ఘనమునన్. 168

చ. అని వచియించి రాముఁ డవు ♦ డాదరభక్తిభయంబు లొప్పఁగాఁ
బ్రణతులు సేసి యాశివి♦రాజిత వాఘనరూప మూర్తిలిం
గనుఁగొన నెంచి భూమివయిఁ ♦ గ్రమ్మఱ నాసనసంస్థితాంగుఁ డై
మనమున ధ్యానయోగమహి♦మంబును బూని యతాశ్యకాయుఁ డై. 169

తే. ప్రాణసంచారమును గట్టి ♦ వైచి యింద్రి
యముల వశగతములఁ జేసి ♦ యంత మనము
హృదయమునఁ జేర్చి బంధించి ♦ యెల్లలోక
గురువు నీశ్వరుఁ దలఁచె భృ♦గుప్రభుండు. 170

తే. ధ్యానదృష్టిని వీక్షించెఁ ♦ దనదుభక్త, సంతతులఁ బ్రోవఁ దలఁచెడు♦సాధుమతిని
ఘనమృగవ్యాధరూపుని ♦ గరళకంఠు, సర్వలోకనమస్కృతు ♦ శాంతచిత్తు. 171

క. కన్నులు దెఱచి పురస్థలి, సన్నుతమగువ్యాధరూప ♦ శాలిలసద్ధ్యా
నోన్నతదర్శితరూపుఁ బ్ర, పన్నపరిత్రాణచణునిఁ ♦ బరమాత్ము హరున్. 172

క. పులకాంచితుఁ డై సమ్మద, జలసిక్తాక్షుండు సాచు ♦ శాశ్వతుపాదా

మలజలజంబుల పైఁ బడెఁ, గలుషహరా! కావు మనుచుఁ ♦ గడు దీనతతోన్.

తే. అతనిభక్తికి మెచ్చి యా ♦ హరుఁడు తనదు
తనువుఁ దాలిచి సంతోష♦మునఁ జెలంగి
లేవ నెత్తిన రాముండు ♦ లేచి నిలిచి
దేవదేవుని వినుతించె ♦ భావ మలర. 174

తే. దేవదేవజగన్నాథ ♦ దివ్యరూప, శంకరా, శాశ్వతా, భక్త♦సముదయసుఖ
దాయకా, సర్వలోకసం♦త్రాణనిరత, వందనమ్ములు సేసెద ♦ వరద, గిరిశ. 175

తే. నీలలోహితమూర్తికి ♦ నీలకంఠు,నకును భూతాధిపతికిని ♦ నాయకునకుఁ
బర్వతేశ్వరునకు భూత♦పతికి నీకు, వందనమ్ములు సేసెద ♦ వరద గిరిశ. 176

వ. మహాత్మా! శివుండవు, బహురూపుండవు, త్రినేత్రుండ, వనన్యవేద్యరూపుండవు, సర్వలోకనమస్కృతుండవు నానమస్కారములు గైకొనుము. అనన్యగతికుండ న న్నుద్ధరింపుము నీపాదారవిందంబుల నాశ్రయింతు నన్నుఁ గాపాడుమని రాముండు వినుతించినఁ బరమేశ్వరుం డగుసదాశివుం డిట్లనియె. 177

చ. నిరతిశయైకభక్తిఁ దగ ♦ నీ వొనరించిన యాతపంబుచేఁ
బరమముదంబు నొందె మది ♦ భక్తికి మెచ్చితి నీదుకోరికల్
వరుస ఫలింపఁజేసెదను ♦ భక్తగణాగ్రణి వైతి వింక న
త్వరముగఁ గోరుసంశయముఁ ♦ బాయ వచించెద నొక్కవాక్యమున్. 178

తే. వత్స! మామకరౌద్రాస్త్ర♦ధారధరణ, మందు నీ కిప్డు శక్తి లే ♦ దరయ నింక
ఘోరతప మాచరింపుము ♦ సారశస్త్ర, ధరణశక్తియుఁ గలుగు నా♦కరుణవలన.

చ. ధరణిఁ జరించి యెల్లెడల ♦ దారుణపాపహరంబు లై మనో
హరసలిలంబులం దనరి ♦ యచ్యుతపుణ్యము నిచ్చుచున్ నిరం
తరమునిసేవితంబు లయి ♦ ధన్యము లై తగుతీర్థసంతతిన్
గురుతరభక్తిఁ గాంచి యటఁ ♦ గోరిక స్నానము చేసి యాదటన్. 180

పరశురాముఁడు తీర్థయాత్ర జరుగుట.

క. వర్థిశుద్ధతనుఁడ వై నిర్భరశస్త్రమ్ములను నీవు ♦ ధరియింపఁగ సం
స్ఫురితం బగుశక్తిని గాంచి రహిన్ వర్తింతు వనుచు ♦ శివుఁ డచ్చోటన్. 181

క. అంతర్ధానము నొందిన, వింతగ రాముండు భక్తి♦వివశాత్మకుఁ డై
చింతించె ఖండపరశు న,నంతుని సకలేశు భూత♦నాయకు సభవున్. 182

క. హరుఁ దలఁచి మేదినీస్థలిఁ, దిరుగన్ యత్నించి యొక్క♦తీరున భూమిన్

దిరుగుచు దీర్ఘస్నానం, బురుభక్తిచెలంగ రాముఁ డొగిఁ గావించెన్. 183

క. దేవాలయములఁ గనుచుం, బావనతం బొందఁ గోరి ♦ బహువిధముల స
ర్వావిధు లలరుచు నుండన్, సేవించుచుఁ దిరిగె ధర వి♦చిత్రపు గతితోన్. 184

మ. ఉపవాసంబులు సల్పుచుం దపము న♦త్యుగ్రంబుగాఁ జేయుచున్
జపనిష్ఠం దనరారి హోమముల నా♦సక్తిన్ దగన్ సల్పి శం
భుపదాంభోజమునందుఁ జిత్తమును ని♦ల్పున్ స్నానముల్ చేయు దే
వపతిన్ గొల్చు మనోజ్ఞవాక్యభణితిన్ ♦ వర్ణించు రాముం డొగిన్. 185

క. ఈరీతిఁ గొంతకాలం, బారాముఁడు భూప్రదక్షి♦ణాదులచేతం
దా రాజిల్లెఁ బవిత్రతఁ, దారాపతిఁ బోలి పూర్ణ♦తనుఁ డై యంతన్. 186

ఆ. ధరణిఁ దిరిగి తిరిగి ♦ వరతీర్థములఁ గ్రుంకి, దేవతాళిఁ గొలిచి ♦ దివ్యపూత
తనుఁడు నగుచు మగిడి ♦ తా మున్ను నివసించి, నట్టిచోటి కేఁగె ♦ నభవుఁ గొలువ.

క. అరిగి యటఁ బూర్వరీతినిఁ, బరమేశునిఁ గూర్చి భక్తి ♦ బహువిధతపముల్
గురుతరయోగంబులు సుం,దరపుష్పార్చనలు సేసి ♦ ధన్యుం డయ్యెన్. 188

చ. హరపదభక్తి నూని తప ♦ మాతఁడు సేయుచు నుండునంత ని
ర్జరపురిఁ బుట్టె భీతి దివి♦జప్రవరాళి జయించి పూర్వని
ర్జరులు దివంబుఁ జూఱకొన ♦ స్వాంతములందుఁ దలంచుటన్ నిరం
తరపరివేదనాతురత ♦ నాకవిభుండు విలోలచిత్తుఁ డై. 189

చ. గురువరుతోడ యోజనలు ♦ గూఢముగా సలుపంగ నంత నా
సురు లమరాలయంబుఁ గదు♦శూరత మీఱఁగ నాక్రమించి ని
ర్జరులను జుట్టుముట్టి రణ♦రంగమునందుఁ బరాభవింపఁగా
సురపతి దొట్టి యోధు లొక♦చోటను గూడి గతాత్మసారు లై. 190

చ. దనుజులు శౌర్యధైర్యములఁ ♦ దమ్ము రణంబున మించి స్వర్గముం
గొనుటకు సమ్మతించి దమ♦కున్ గతి యీశ్వరుఁడే యటంచు ని
మ్మనముల నిశ్చయించి పర♦మర్దితు లౌట సహింపలేక యీ
శుని శరణంబుఁ జొచ్చి బల♦సూదనముఖ్యులు పల్కి రివ్విధిన్. 191

చ. హర! పరమేశ! శంకర! య♦హంకృతి మీఱఁగ రాక్షసుల్ భయం
కరగురురూపముల్ దనరఁ ♦ గామము మీఱి దివంబుఁ గొంచు ని
ర్జరులను బాఱఁ దోలి రిఁక ♦ శాత్రవులన్ వధియింప నీవె మా
కరయఁగ దిక్కుగావ సమ♦రారులఁ దోలి మహాత్మ! కావవే. 192

ఆ. శరణమొండు లేదు ♦ సంతాపమందఁ బోదు, నీవె దిక్కు మాకు ♦ నిర్మలాత్మ

కావవయ్య మమ్ముఁ ♦ గ్రవ్యాదులను జంప,వయ్య! మాకొసంగ♦వయ్య దివము.
క. అని వేఁడిన వాసవముఖ, దనుజారులబాధ విన్ని ♦ దర్పంబున న
ద్దనుజుల వధించు టొప్పని, తనమనమున నిశ్చయించి ♦ ధైర్యస్ఫూర్తిన్. 194
తే. చెంతనున్న మహోదరుఁ ♦ జేరఁ బిలిచి
వత్స! తుహినాద్రిదక్షిణ♦భాగమందు
నన్ను గుఱిచి మునీంద్రులు ♦ సన్నుతింపఁ
దప మొనర్చెడు నొక విప్ర♦తల్లజుండు. 195
క. గురుతర తేజోరాజితుఁ, డరిభీకరమూర్తి రాముఁ ♦ డనువటు వతనిన్
ద్వరితముగఁ బోయి కనుఁగొని, సురకార్యము నాదు నాజ్ఞ ♦ సారిదిం జెపుమా.

రామునిం దోడ్కొని వచ్చుటకు మహోదరుని శివుఁడు పంపుట.

క. ఆనతి యించుక దాఁటఁడు, గానన్ శిరసావహించి ♦ కడురయమున నీ
తోవ యరుదెంచుఁ దోడ్కొని, యానిర్జరు లిందె యుండ ♦ నేతెమ్ము వడిన్. 197
క. అని యానతి యొసఁగిన నీశునిపాదంబులకు మ్రొక్కి ♦ సురలు ముదంబుం
గన వాయువేగ మమరఁగఁ, జని కనియెం దపమునేయు ♦ సాధువరేణ్యున్. 198
మ. కని దాయం జని పార్వతీశ్వరుఁడు ని♦న్గాంచం గడుం గోరి న
న్ననుపన్ వచ్చితి వేగ రమ్ము శివపా♦దాబ్జంబులం గాంచఁగా
ననినన్ రాముఁడు సస్మితాననము చె♦ల్వారంగ శీఘ్రంబె యీ
శునియాజ్ఞన్ శిరసావహించి కదలెన్ ♦ శుంభత్త్వరోపేతుఁడై. 199
తే. అమ్మహోదరుఁ డనుచరుఁ ♦ డగుచు రాఁగఁ
జనియె నింద్రాదిదేవతా♦సమితి యలర
భూతసంసేవితం బయి ♦ పొలుపు మీఱు
రజతగిరిసన్నివాను ని♦రమ్యతనుని. 200
చ. మునిజనసేవితాంఘ్రి శశి♦ముగ్ధశిరస్కుని నాగచర్మవ
స్త్రుని దతభూతిలిప్తుని వి♦భావుని నీలగళున్ సదాశివున్
త్రిణయనుఁ బింగసాంద్రజటు ♦ దివ్యరుచిప్రతిభాసురున్ మనో
జ్ఞుని ధృతనాగభూషు నరి♦శూరగజద్విరదారితుల్యునిన్. 201
ఆ. అష్టభుజుని, సౌమ్యు♦నానందముఖుఁ, గాంత, భర్మపీఠసంస్థుఁ ♦ బార్వతీశు
దేవనృత్తగీత ♦ పావనరవలిక,సితహృదయకమలుని ♦ సిద్ధవంద్యు. 202
చ. కనుఁగొని భార్గవుండు పులకప్రకరాంచితదేహుఁ డై గిరీ
శునినికటంబుఁ జేరి పరిశుభ్రము దాతురగద్గదాక్షరం

బును భయభక్తిసూచితము ♦ మోదకరంబును నైనసంస్తుతిఁ
దనియఁగఁ జేసి యోపరమ♦ధార్మిక, శంకర యంచు దీనతన్. 203

ఆ. వ్యాకులాత్మకముల ♦ వఱలుస్తోత్రంబుల, నభవుఁ బొగడి యీశు♦నం బ్రియముగను
దనశిరంబు సోఁకఁ ♦ దద్దయు భక్తివే, నతు లొనర్ప భూత♦నాయకుండు. 204

క. కరయుగళి నత్తి గురుతర, కరుణామిళితాత్మకములు ♦ గ్రాలఁగ వత్సా!
సుర లిదె స్వర్గచ్యుతు లై, యరివీరుల నోర్వలేక ♦ యరుదెంచిరిసూ. 205

క. దనుజులు తమ్ముఁ జయింపఁగ, ననన్యశరణంబు గాఁగ ♦ ననుఁ గాంచ నిటం
జనుదెంచిరి నాయాజ్ఞను, మనసులకుం బ్రియమొనర్పు ♦ మహితస్ఫూర్తిన్. 206

చ. చని దనుజావళిం దొడరి ♦ శౌర్యము పొంగ నడంచి స్వర్గవ
ర్తనమును దేవతావళి కు♦దారత నిచ్చి, సురాళి నిర్భయం
బున వెలుఁగొందఁ జేసి భృగు♦పుంగవ రమ్మిదె పొమ్ము నావుడున్
మనమున సంశయించుచు ను♦మాధవునిం గని రాముఁ డిట్లనున్. 207

ఆ. ఎఱుకపడని దెద్ది ♦ యీశ్వరా! మీమది, నైన మనవి సేయు ♦ మానసంబు
తొందరించెఁ గానఁ ♦ దోఁచిన మాటను, విన్నవింతుఁ గరుణ ♦ వినఁగ వలయు.

కవిరాజవిరాజితము. దనుజులు దేవవి♦తానమునోర్చిన♦ధైర్యసమగ్రులు, శౌర్యధనుల్
మనమునఁ గొంకరు ♦ మానము నెంచరు ♦ మాయ నెఱుంగుదు రట్లగుటన్
ఘనభుజశౌర్యులఁ ♦ గాలసమానులఁ ♦ గాఢమదాంధుల నాజిని నో
ర్వను దగుసాయక ♦ వార మెఱుంగను ♦ ఖండనపాండితి లేదు గదా. 209

ఆ. ఇట్టి నేను వారి ♦ నెట్లు లొత్తును జెప్పు,మయ్య! లోకనాథ ♦ చయ్యన నన్ఁ
గాలగళుఁడు వేగ ♦ కాలాగ్నిరుచిఁ దీక్ష్ణ, శైవతేజ మస్త్ర♦భావ మెలమి. 210

క. రామునియం దునిచె మహో, ద్దామం బగు తేజ మిట్లు ♦ తనలో విడువం
గా మహి నతండు వెలిగెను, దామరసాప్తునివిధంబు ♦ దనరఁగ నంతన్. 211

చ. పరశువు నిచ్చె నాతనికిఁ ♦ బర్వతజాధవుఁ డస్త్రసార మై
పరఁగెడుదాని శత్రువుల ♦ బాహుబలంబు నడంచుదాని ని
ర్జరవరకార్యసిద్ధి కయి ♦ రాముఁడు ప్రీతిని బొంది చూడ శం
కరుఁడును దేవతల్ వినఁగఁ ♦ గంబుఘటార్భటి చెన్ను మీఱఁగన్. 212

క. నాకరుణ శత్రుసూదన, పీఁకం జరియించు శక్తి ♦ వెలసెన్ దనుజా
నీకములగం డడంపుము, చేకొను విజయంబు దేవ♦ చిత్తము లలరన్. 213

చ. ఇదె యొక ఘోరసాధన మ♦హీనరిపుప్రకరంబునైనఁ ద్రుం
చి తిరుగ వచ్చు యుద్ధజయ♦సిద్ధిని నీవ యొసంగు దంచుఁ బ్రీ

తి దనరఁ బల్కుచున్న హరు♦దేవవిభుం నుతియించి మ్రొక్కి స
మ్మద మలరార నస్త్రము న♦మానుషముం గ్రహియించె భక్తితోన్. 214

తే. విష్ణుతేజోంశభవుఁ డయి ♦ వెలయు రాముఁ
డప్డు రుద్రప్రభాయుక్తి ♦ నలరెఁ దీక్ష్ణ
భాస్కరుఁడు వోలె నంతశి♦వపదజలజ
ములకు వేడుక మ్రొక్కి సు♦రలను గూడి. 215

రాముఁడు స్వర్గంబునం దున్న రాక్షసుల వధించుట.

చ. దనుజులఁ జంపి కాని మఱి ♦ దర్పకవైరిని జూడఁ బోవ నం
చని నియమంబు సేసికొని ♦ శాత్రవు లెప్పుడు కంటికింపుగాఁ
గనఁబడువారొ యంచు సుర♦కాండముఁ గూడి దివంబుఁ జేరి చ
య్యన ఘనసింహనాదభయ♦దాకృతిఁ బొల్చిన రాక్షసోత్తముల్. 216

చ. త్రిదశుల మార్కొనంగఁ జను♦దెంచి మహాద్భుతశౌర్య మొప్పఁగాఁ
బ్రదరములం గలంచి గురు♦పాశములం బిగియించి మించి నీ
రదనమఘోరనాదముల ♦ రాక్షసు లార్చి సురాళి నొంచి య
భ్యుదితపరాక్రమంబు దగ ♦ నొప్పిన నింద్రముఖుల్ మహార్తులై. 217

చ. అసురులశౌర్యధైర్యముల ♦ నాఁపఁగ లేక భయంబు గ్రమ్మఁగా
వెసఁ గతి యేది పాఱఁ గని ♦ విక్రమసంపద పెంపుమీఱ శ
త్రుసమితిఁ దాని మార్కొని స♦రోషమహాధ్వనితోడ బాణముల్
దెసలను నింపి వారి నతి♦దీనులఁ జేసి పరాక్రమంబునన్. 218

చ. పరశుహతిం సురారితతిఁ ♦ బట్టి వధించి సహస్రసంఖ్యలం
గురుతరసాయకప్రతతిఁ ♦ గూల్చి లయాంతకుఁ బోలి సర్వ ని
ర్జరు లలరంగ దానవుల ♦ సంతతి నంతయుఁ ద్రుంచి కాంతవి
స్ఫురణముతోడ శంకరునిఁ ♦ జూడఁగ రాముఁడు వోవ నెంచినన్. 219

వ. హతశేషు లయిన దానవులు ప్రళయకాలరుద్రునిం బోలి పొలిచినరామునిం గాంచి భయభ్రాంతు లై నలుదెసలకుం బాఱిన దేవతలు రాముం బురస్కరించుకొని స్వర్గంబు చేరి యతని బహూకరించిన భార్గవుండు వారి వీడ్కొని స్వాశ్రమంబు నొంది తపస్సమాహితచిత్తంబున మృగవ్యాధరూపంబు మనంబునఁ బదిలపఱచుకొని నిర్మలకుసుమాక్షతాదికంబులం బూజించి బహువిధంబుల వినుతించి తదేకధ్యానంబున నుండె నని చెప్పి వసిష్ఠుండు సగరునకు మఱియు ని ట్లనియె. 220

పరశురామున కీశ్వరుండు ప్రత్యక్ష మగుట.

చ. అనితరసాధ్యమై తనరు ♦ నట్టి తపం బొనరింప నంత రా
మునిదృఢభక్తి కెంతయును ♦ మోదము నొంది మరుద్గణంబు లె
ల్లను గొలువంగఁ దోఁచెను వి♦లాసము మీఱఁగ రాముముందటన్
ద్రిణయనుఁ డంబికాధవుఁడు ♦ దేవవరార్చ్యుఁడు కోర్కు లీయఁగన్. 221

తే. తారకేశ్వరభూషుఁడై ♦ ధాతృముఖ్య
వంద్యుఁడై భూతగణపరి♦వారుఁ డగుచు
నెదుట నిల్చినవృషవాహు♦నీశుఁ గాంచి
సంభ్రమప్రీతు లలర నా♦ననము డిగ్గి. 222

చ. నతు లొనరించి లేచి సుర♦నాయకవంద్యుని పాదపద్మముల్
మతి నెలకొల్పి భక్తిమెయి ♦ మంజులవాఙ్నిపుణత్వ మేర్పడన్
గృతకరసంపుటుం డగుచుఁ ♦ గీర్తన సేసెఁ దదేకనిష్ఠతో
శతముఖుఁ డాది యౌసురలు ♦ సంభ్రమ మొప్ప వినంగఁ బ్రీతితోన్. 223

తే. దేవదేవ పరంధామ ♦ దివ్యరూప, లోకనాయక, త్రిపురాంత♦కా, కఠోర
చిత్తవిద్వేషకా, మాని ♦ చిత్తసదన, భక్తవత్సల! నీ కిదె ♦ వందనమ్ము. 224

క. భూతాధిప, వృషభధ్వజ, ప్రీతినిధీ, సర్వలోక♦విశ్రుత, శూలీ
యాతతకపాలధారీ, చేతోభవహరణ నతులఁ ♦ జేకొను శర్వా. 225

తే. ఎవని కావెండికొండయు ♦ హీన మైన
దనఁగ నొప్పు శ్మశానంబు ♦ గనఁబడు సమ
ముగ విషామృతములు తుల్య♦ము లగు నెవని
కట్టినీకు నమస్కార ♦ మభవ, యిదిగో. 226

క. భూతిని సురవంద్యుఁడు నై, పూతభవంబున స్వయంభు♦వుం డై లోక
వ్రాతకృతకర్మసాక్షియు, నై తగు నీ కభవ! వంద♦నావళి యిదియే. 227

క. గంగాతరంగిణీమణి, సంగతఫేనాన్వితేందు ♦ చారుశిరస్కుం
డుం గజచర్మాంబరుఁడు న,నంగవిరోధియగు నెవఁడు ♦ నతు లతని కివే. 228

క. ఎవనికి నేత్రంబులు సూ,ర్యవిధుధనంజయులొ, యంబ♦రంబు వసనమో
వవవైరి కతని కివె భ,క్తవరదునకు నీశ్వరునకుఁ ♦ గడుభక్తి నతుల్. 229

తే. పార్వతీకుచకాశ్మీర♦పంకసంక,లితమహోరస్కునకును ని♦ర్లిప్తునకు మ
హోగ్రునకుఁ గృత్తివాసున♦కు గ్రరూపు,నకును శంభున కివె భ♦క్తినతిశతములు.

తే. యోగిసంస్తవ్యరూపుండు ♦ యోగగమ్యుఁ డాత్మభక్తహృదబ్జమ♦ధ్యస్థితుండు
సకలవేదప్రసిద్ధాంత ♦ సారరూపుఁ, డగుసదాశివునకు వంద♦నౌఘ మిదిగో. 231

వ. సకలయోగీంద్రబోధకుండును, సమృతాత్ముండును, సకలజగద్వ్యాప్తమహి
మ్నుండును, విశ్వరూపుండును, నాదిమధ్యాంతవిహీనుండు, వ్యక్తావ్యక్తస్వరూ
పుఁడును, స్థూలసూక్ష్మాకృతియు, వేదాంతవేద్యుండును, విశ్వజ్ఞానస్వరూపుండు
ను, సురాసురశ్రేణిసంపూజితోత్తమాంగుండును, లోకకర్తయును, సత్త్వరజస్తమ
స్స్వరూపుండును, జగత్సంహారకారణుండును, రుద్రరూపుండును, పరాపరవి
దుండును, నవికారుండును, సదసదాత్మకుండును, వస్వాదిత్యమరుత్సాధ్యాది
సేవితుండును నగుపరమేశ్వరునకు నమస్కారంబు లని పలికి మఱియును. 232

తే. ఎవనిమాయ నెఱుంగ లే♦ రెల్ల దేవ
తలును విభ్రాంతమతు లయి ♦ కలఁత నొందు
వారొ యలసాంబశివునకు ♦ భూరియశున
కంతకాంతకునకు నతు ♦ లాచరింతు. 233

ఆ. అజుఁడు నిర్వికారుఁ ♦ డమలాత్ముఁ డతి సూక్ష్మ, తనుఁ డనావముండు♦ ఘనుఁడునగుచు
యోగివరుల కైన ♦ నొగి వచింపనసాధ్యుఁ, డయిన హరుని శరణ♦మందువాఁడ.

క. శతధృతిముఖు లెల్లను ని, న్నతులితవిజ్ఞానరూపు ♦ నజ నెఱుఁగక సం
సృతిఁ బడుదురు చిరకాలము, గతి యనునది లేని నిన్ను ♦ శరణము గందున్. 235

క. ఏవాఁడైనను దావక, పావనచరణములఁ గాంచు ♦ పర్యంతము పా
పావిలసంసారంబునఁ, దా వినుగుం జెందు చుండు ♦ దర్పకహరణా. 236

చ. పరమపవిత్రతావకవి♦భాసురపాదసరోజమందు సం
స్థిరమతి నై స్వచిత్తమును ♦ జేర్చు నెవం డతఁడే మునీంద్రుఁడుఁ
బరమపవిత్రుఁడుం గృతియు ♦ భవ్యమనస్కుఁడు బండితుండు మో
క్షరమను బొంద నర్హుఁడును ♦ శాశ్వతకీర్తిని బొందు నాతఁడున్. 237

క. అతిసూక్ష్మంబును గహనము, శ్రుతిమయమును నగుచు మిగుల ♦ శోభిలుచుండున్
శితికంఠ ! నీదుభావము, కృతు లెఱుఁగరు నాదుమాట ♦ యేల వచింపన్. 238

ఆ. మహినశబ్దగమ్య ♦ మహిమంబు నీయది, హరి విరించి ముఖ్యు ♦ లైన నెఱుఁగ
రట్టి దాని నెట్టు ♦ లభినుతింతును మంద, బుద్ధి నయిన నేను ♦ భూతనాథ. 239

తే. ధృఢతరాజ్ఞానపాశబం♦ధీకృతుండ
నైన పతిభక్తిచేతనే ♦ యభవ! నిన్ను

సంస్తుతించెదఁ బ్రీతియు ♦ శాన్వంతుఁడ వగు
ము మహిలో భక్తవాత్సల్య♦మున నెగడుట. 240

ఈశ్వరుండు రామునకు వరంబు లిచ్చుట.

చ. అని వినుతించి రాముఁ డభ♦వాంఘ్రినిబద్ధదృగుత్పలుండుఁ బా
వనమతి భక్తితత్పరుఁ, డ♦భంగురమోదసమన్వితుండు నై
తనరిన శంకరుండు జల♦దస్వన మొప్పఁగఁ బల్కె నుస్మితం
బున వదనంబు చెన్నెసఁగ ♦ ముందట రాముఁడు మోద మందఁగన్. 241

శా. రామా! నీ స్తవముల్ దృఢవ్రతము, వి♦భ్రాజత్తపోయోగ ము
ద్దామస్ఫీతభయావహారికతిహృ♦ద్ధార్ఢ్యచ్యుతిం జేయు నీ
భీమాటోపముఁ బొందఁ జేసె మదిలోఁ ♦ బ్రీతిన్ మనోభీష్టముల్
వేమారుం దలపోసి తెల్పుకొనుమీ ♦ వేగంబ యిత్తుం దమిన్. 242

ఆ. అనుచు నాజ్ఞ యొసఁగ ♦ నతిభక్తి రాముండు, దోసి లొగ్గి యాశ♦తో వచించె
వరము లడుగునంత ♦ వాఁడనుగా మీకుఁ, దోఁచెఁ గాన నడుగు♦దుర్మహేశ.

చ. హరుఁ బరమేశు నిన్నుఁ గరు♦ణాకరుఁ బ్రీతిని బొందఁ జేయు నే
వరమయినం దమిం జెలఁగి ♦ వారక యిత్తు నటంచు దృష్టిగో
చరతను నీవు పల్కితివి ♦ శస్త్రములందును శాస్త్రసంఘమం
దరసిన నాకు నీ డయిన ♦ యట్టిఘనుం డిల నుండ కుండుతన్. 244

తే. ఎల్లలోకంబులందు నా ♦ కెదురు లేని
విక్రమంబును దురమున ♦ విఱ్ఱవీగి
నన్నుఁ గొలువంగఁజాలిన ♦ యున్నతుండు
లేక యుండుత మోదేవ ♦ శ్రీకర హర. 245

క. నీకరుణ నాదువిక్రమ, మీకరణిం జెలఁగుఁగాత ♦ మెల్లయెడల ని
శ్శ్రీకు లయి యరులు చెడుదురు, గాక యిదే మదిని గల్గు ♦ కాంక్షిత మన్నన్.

సుగంధివృత్తము. మందహాస మంకురింప ♦ మాధవానుజాధవుం
డెందు నిన్ను నోర్చువార ♦ లిలను లేక యుండ నీ
కెందు సముఁడు నధికుఁ డేని ♦ యేర్పడంగ లేక యుం
డం దమిన్ వరంబు లిచ్చి♦నాఁడఁ బ్రీతిచే ననన్. 247

ఆ. మోద మంకురింప ♦ ముఖపద్మ మల్లన
నట్టె వికసనంబు ♦ నంది యలర

రాముఁ డున్న హరుఁడు ♦ రయమున నిచ్చె
స్త్రముల మంత్రతంత్ర♦సహితములుగ. 248

తే. ఒగిఁ బ్రయోగోపసంహార ♦ యోగకలన
నస్త్రవితతిఁ జతుర్విధ ♦ మైనదాని
దయ నొసంగెను పార్వతీ♦ధవుఁడు శివుఁడు
మోదరసమగ్నుఁ డైన రా♦మునకు నపుడు. 249

సీ. వాయువేగంబును ♦ వరలక్షణోపేత హయయుగంబును గేత♦నాంచితమ్ము
నగు స్యందనంబు బా♦ణాళిని దఱుగని తూణీరయుగళమ్ము ♦ దుష్టవైరి
వితతిక భేద్యమై ♦ వెలయుపంజరమును దృఢశింజినీయుక్తి ♦ దివ్య మగుచు
విజయప్రదంబు నై ♦ వితతమ్మునౌ చాపమును; శస్త్రతతిసహా♦మును విచిత్ర

ఆ. మైనచిత్రకవచ ♦ మాజి జయం బియ్యఁ
జాలు శౌర్యమును నొ♦సంగ మఱియు
వలసినంత దనుకఁ ♦ బ్రాణంబుల భరించు
శక్తిఁ గరుణమెయి నొ♦సంగె శివుఁడు. 250

వ. సకలమంత్రరహస్యంబులను, శాశ్వతకీర్తియు నుండునట్లును, నతనిపేరం బరఁగున ట్లొకయస్త్రంబును బ్రసాదించె నదియె భార్గవాస్త్రం బనంబరఁగు. మఱియు నిరంతరాచంచలభక్తియు మనోనిర్మలత్వంబును, గూడ నొసంగి పరితుష్టహృదయునిం గావించి శంకరుండు సకలదేవపరివృతుం డై యంతర్ధానంబు నొందె నంత రాముండు కృతకృత్యుం డై యీశ్వరునకు నమస్కరించి చెంత నున్న మహోదరుం గాంచి యి ట్లనియె. 251

తే. ఓమహోదర! యీశ్వరుం ♦ డొసఁగినట్టి
స్యందనధనుర్ముఖంబుల ♦ సకలభూత
భయదముల నాకొఱకు గాన ♦ పాలనంబు
సేయుచుండుము నాదుకాం♦క్షితముదీర. 252

క. పని గలిగినప్పు డివ్వా,నిని నా కందిమ్ము నిన్ను ♦ నెమ్మదిఁ దలఁతున్
జనుదెమ్మ యప్పుడే యని, పనిచిన నౌఁగాక యనుచు ♦ వానిగ్రహించెన్. 253

క. కృతకృత్యుండును ఘనుఁడును, శితికంఠపదాబ్జభక్తి ♦ సిద్ధమనస్కుం
డతిమోదశాలియును నై, పితరులఁ జూడంగఁగోరి ♦ బ్రియము తలిర్పన్. 254

చ. పితరులఁ జూచువాంఛితము ♦ పెంపెసలార హిమాచలేంద్రసం
గతి విడనాడి తా వెడలి ♦ కాననమార్గమునందుఁ బోవుచున్

వితతగిరీంద్రకందరము ♦ వింతగఁ జొచ్చెను భావికర్మచో
దితమతి యై భృగూద్వహుఁడు ♦ దివ్యరుచిప్రతిభావిశేషుఁ డై. 255

చ. కనుఁగొనె నందు బాలకుఁ డొ♦కండు భయంకరపుండరీక మూ
ర్చి నిగిడి పైఁ బడన్ దుముకఁ ♦ జేయఁగఁ గృత్యము దోఁప కెంతొ భీ
తిని దనప్రాణరక్ష కయి ♦ దేఁకువమాలి మహార్తిఁ బాఱఁగా
ఘనకరుణాలవాలుఁ డయి ♦ గ్రాలెడు రాముఁడు కందరంబునన్. 256

పరశురాముఁడు వ్యాఘ్రముం జంపి విప్రబాలకునిఁ గాపాడుట.

చ. మతిభయ మింత లేకయె య♦మానుషవిక్రమ మొప్ప రాముఁ డు
ద్ధతి ఘననిస్వనంబున న♦దల్చి భయంకరపుండరీకమా
మృతి నిను డాగురించె నిఁక ♦ నిచ్చటి కేఁగదు సుంత నిల్వ మం
చతిరయ మొప్ప దానిదెస ♦ నప్పుడ పాఱె భయంకరాకృతిన్. 257

చ. వెనుకొని యాతతక్షువును ♦ విక్రమసంపద యొప్పఁగా నద
ల్చిన నది ఘూర్ణలోచనము ♦ జృంభితకోపము నై భయంకర
స్వనమున నార్చె నాశిశువు ♦ ప్రాణభయంబునఁ బాఱుచున్ భయ
ధ్వనికిఁ గలంగి భూస్థలము ♦ పైఁ బడియెం గడు దీనవక్త్రుఁ డై. 258

ఉ. అంతట రాముఁ డాతని భ♦యార్తుని భూపతితుం గృపారసా
క్రాంతమనంబుతోడఁ గని ♦ కాచెద నంచు వచించు నంతలోఁ
బంతము మీఱ వ్యాఘ్రి మతి♦పౌరుష మొప్పఁగ భూమి సోలి య
త్యంతభయాతురుం డయిన ♦ యర్భకుఁ బట్టెను హింసచేయఁగన్. 259

క. వడవడవడఁకుచు భూమిం, బడియున్నకుమారు నతని ♦ పైఁ బడు ద్వీపిన్
వడిఁ గని తృణమూలముఁ గొని, తడయక మంత్రించి వైచె ♦ దానిం దునుమన్.

చ. కులిశనఖంబులన్ శిశువుఁ ♦ గోరికఁ బట్టి వధింప నెత్తఁగా
జ్వలనసహస్రతేజమునఁ ♦ జయ్యన నస్త్రముపోయి తన్నఖం
బులు శిశుదేహమంటుటకు ♦ మున్న గళంబును ద్రెంచి యట్టికున్
గళమున కేమి నెయ్య మనఁ♦గాఁ దగునట్టులు చేసె వింతగన్. 261

తే. ఇవ్విధంబున బ్రహ్మాస్త్ర ♦ మేఁగి వ్యాఘ్రి
మును వధించిన నస్త్రాగ్నిఁ ♦ దనువు దగ్ధ
మగుట గంధర్వరూపంబు ♦ నవుడె తాల్చి
సాదరంబు రామున ♦ కనియె నిట్టు. 262

మ. వినవయ్యా! సుకృతాత్మకా! యిఁకను నా♦వృత్తాంతముల్ భూసురుం

దనఘుం డొక్కట శాప మిచ్చుటయు నీ♦వ్యాఘ్రంగ మెప్పంగ నిం
దనయంబుం జరియించుచుంటి నిపు డ♦త్యంతోగ్ర శాపంబు మీ
యనుకంప న్నశియించె స్వర్గపురికి ♦ మార్గంబునం బోయెదన్. 263

క. అనిపలికి యాతఁ డరుగుట,యును విస్మితుఁ డగుచు రాముఁ♦ డొయ్యన దీనా
నను బాలకుఁ గని చేరం, జని కరుణ వచించె లెమ్ము ♦ సర్వము శుభ మౌ. 264

తే. అనుచు లేవంగ నెత్తి య♦య్యనఘమూర్తి
వే స్పృశించెఁ దదంగముల్ ♦ విమలహస్త
తలముచేఁ బ్రాణభయము సం♦శయును లేక
యుండుఁ గాక యటంచు బా♦లుండు నలర. 265

క. రామునికరసంస్పర్శము,చే మరలం బ్రతికినట్లు ♦ సిద్ధాత్ముం డై
భూమీసురబాలుఁడు తన, మో మెత్తి కనెం దయాస♦ముద్రుని నతనిన్. 266

క. కని యంతట నలుదెసలను, గనుఁగొని వ్యాఘ్రంబు భస్మ♦కాయం బయి యుం
టను జూచి యబ్బురంబున, మనమున నెలకొనినభీతి ♦ మాని యతఁ డనెన్. 267

చ. పరమముదంబు మీఱ నిటఁ ♦ బ్రాణము లీయఁగ వచ్చినట్టియీ
శ్వరుగతి నొప్పి వ్యాఘ్రమును ♦ జంపినమీ రెవరో యెఱుంగఁ గం
దరముఁను జొచ్చు వేళ ఘన♦దర్పము చూపఁగ నేల తెల్పుమీ
శరణము మీరె నాకు విన ♦ నంతన మయ్యెఁడు వృత్త మంతయున్. 268

ఆ. అపమృత్యు వనఁగ ♦ నతిభీషణం బగు, వ్యాఘ్రి మిపుడు చచ్చె ♦ నైననాల్గు
దెసల నదియె నాకు ♦ దృష్టిగోచర మయ్యెఁ, జావుదప్పె భయము ♦ పోవఁ దిపుడు.

ఆ. తల్లి దండ్రి గురుఁడు ♦ దాతయు వీరు వా, రనఁగ వేల సర్వ ♦ మరయ మీరె
సాదరమున వినుఁడు ♦ నాదువృత్తాంతంబు, శాంతుఁ డనెడుమౌని ♦ సత్తముండు.

క. సారతపోయోగవ్రత, పారంగతుఁ డతని కేను ♦ బ్రథమాత్మజుఁడన్
ధీరవ్రత! పితృనానతి, నారయఁ జనువాఁడఁ దీర్థ♦యాత్రలకొఱకై. 271

వ. సాలగ్రామతీర్థపయస్సుల మునుంగ నరుగుచు గంధమాదనపర్వతదర్శనేచ్ఛచే నిందు వచ్చి సకలమునిగణజుష్టం బగుబదరికాశ్రమంబునకుఁ బోవ నుద్యుక్తుం డనై మార్గంబు దప్పి యీదుర్గమారణ్యంబుఁ జొచ్చి ప్రాగ్దిగభిముఖుండ నై క్రోశమాత్రంబు నడిచి దైవవశంబున నిమ్మహావ్యాఘ్రవదనగహ్వరంబుఁ జొరవలసి వచ్చె. కరుణాకరా! మృత్యువక్త్రంబుం బోలుమహాతరక్షువదనంబు నుండి తప్పించి పునరుజ్జీవితునిఁ జేసిన తండ్రివి నీవకదా యని పలికి వెండియు నిట్లనియె. 272

క. ఇది నావృత్తాంతం బిఁక, సదయస్వాంతా! యటంచు ♦ త్ర్యాసురబాలుం
డుదితామలభక్తిని దన, వదనము వంచిన మహేశు ♦ భక్తుం డతనిన్. 273

క. కనుఁగొని దయారసంబును, దనరఁగఁ జేరంగఁ దిగిచి ♦ ధైర్యోక్తుల నా
తని భీతివాపి యచ్చటఁ, దనివార న్నిలిచి రల్పతరకాలంబున్. 274

ఆ. అల్పకాల మిట్టు ♦ లచ్చట నిరువురు, నిలిచి యిష్టకథలఁ ♦ నెమ్మిఁ గొంత
తృప్తి నొంది రంత ♦ ననఁగు వేడ్కను రాముఁ, డరుగ ♦ నిశ్చయించి యచటువదలి.

క. పితరులఁ జూచెడు కౌతుక, మతిశయముగఁ దోఁపఁగా గుహాముఖమున నా
క్షితిసురుని విడిచి వేగ ప్రపితామహుం జూడఁ బొలుచు ♦ వేడుక యలరన్. 276

వ. పయనంబయ్యె. వ్యాఘ్రభయంబున భూమిం బడి రామునిచే రక్షితుం డయిన బాలుం డకృతవ్రణుం డనం బరఁగె. నాటంగోలె నాతండు రామునకుఁ బ్రియమిత్త్రుం డై యుండుటం బట్టి రామునితోడం గలిసి భృగుమౌనిసన్నిధి కరిగె నంత రాముండు ప్రపితామహునిం గాంచి. 277

క. వలగొని మ్రొక్కిన దంపతు, లలరుచుఁ గౌఁగిటను జేర్చి ♦ యతులతరాశీ
స్సులఁ దనిసి యిష్టకథలఁ, జెలఁగుచుఁ గాలమ్ముఁ గడిపి ♦ శివభక్తి మెయిన్. 278

క. మనుమనికిం గలిగినశ, క్తిని నాతనివలనఁ గలుగు ♦ దివ్యయశంబుఁ
మునియుం బత్నియుఁ దలఁచుచు, ననూనమోదంబునొంది ♦ రంత నతండున్.

క. ప్రపితామహుగురునిం బొం, ది పితామహుఁ జూచుతమి మదిం ద్వరసేయఁ
దననోపముఁ జ్యవనుని శి, ష్యవరీవృతుఁ గానఁ బోయి ♦ యాశ్రమసీమన్. 280

తే. శాంతభూషణు శిష్యవ్రజనము పేతు
నియమితస్వాంతుఁ గని మ్రొక్కి ♦ నెమ్మి నతని
భార్య యైనసుకన్యకుఁ ♦ బ్రణతు లొనరఁ
జేసి నిలిచిన మనుమని ♦ భాసురాంగు. 281

మ. కని వా రిర్వురుఁ గౌఁగిలించుకొని శ్రీకంఠుండు సంతుష్టుఁ డై
తనయిష్టార్థము దీర్చు నంచుఁ బలుకం ♦ దాత్పర్య మేపార నా
తని నాశీర్వచనంబులం దనిపి యంతం బ్రీతిమైఁ బంప నా
ర్యునిపుణ్యాశ్రమ మొంది నంతకతపఃపూతాత్ము శాంతాలయున్. 282

క. నిరతోపవాసు శంకర, వరచిత్తునిఁ గాంచి మ్రొక్కి ♦ భవ్యాశీస్సం
భరితాత్ముఁ డై తదాజ్ఞను, బరశుధరుఁడు నిలిచె నందు ♦ భక్తిరతుం డై. 283

వ. అకృతవ్రణునితోడ వారి యనుమతిం బుచ్చుకొని కదలి ఋచీకు నాశ్రమంబున

కరిగి పితామహులం దగుసతని కభివాదనంబు చేసి యాతనిసాధ్వీరత్నంబునకుఁ
బ్రణమిల్లి వారియమోఘాశీమంబులఁ బొంది వారలడుగ వృత్తాంతంబంతయుం
జెప్పి కొంతకాలం బం దుండి తదాజ్ఞఁ దండ్రినిం జూచుకౌతుకంబున నురియా
దుచిత్తంబుతోఁ బయనంబై సత్వరంబుగఁ జని తల్లిదండ్రులం గాంచి. 284

తే. భక్తి మ్రొక్కినఁ దనపుత్త్రుఁ ♦ బాదనికట, సంగతోత్తుంగ శీర్షుని ♦ సాధుమతిని
గ్రుచ్చియెత్తిఁ గౌఁగిటఁ జేర్చి♦ కుతుకమలర, హర్ష సలిలంబుల న్మంచి ♦ యాదరించి.

క. తొడపై నిడుకొని శీర్షము, పుడికి శరీరంబుఁ దడవి ♦ పోయిన తెఱఁగుల్
దడయక వచింపు ముద్దుల, కొడుకా యని యడిగి మఱియుఁ ♦ గుదురనిమదితోన్.

ఉ. ఎచ్చటి కేఁగినాఁడవొకొ ♦ యెవ్వనిసన్నిధి నింతకాలముల్
మచ్చిక నేయ నుంటివొకొ ♦ మానధనా! పని యేమి చేసితో
యిచ్చట నిన్నుఁ బాసి వసి♦యింపఁగఁ జాలుదు మన్న యేల యి
ట్లిచ్చగఁ బోతి వన్న గత♦మెయ్యది సర్వము మాకుఁ జెప్పుమా. 287

తే. ఎవరిచెంగట నుండి యే♦మేమి విద్య
లభ్యసించితివో చెప్పు♦మన్న మాకు
నించుకయు దాఁచ కనిన న్వ♦వృత్త మెల్లఁ
వారి కెఱిఁగింప నెంచి య♦భంగురోక్తి. 288

పరశురాముఁడు తల్లిదండ్రులతో నిజవృత్తాంతంబు నెఱింగించుట.

క. వినయంబు దోఁపఁగా ని, ట్లనియెను మీచేత సెలవు ♦ నంది గురువులం
గని వారియనుమతిం గొని, చనినాఁడను హిమగిరీంద్ర♦సానుస్థలికిన్. 289

క. హరు నెద నిల్పి దృఢవ్రత, మరసి మునుల్ మెచ్చుకొనెడు ♦ నట్లు తపంబుల్
గర మరుదుగఁ గావించిన, హరుఁడుం బ్రత్యక్ష మయ్యె ♦ నంత నుమేశున్. 290

క. సుతులం దనిపితి శంకరుఁ, డతులానుగ్రహముతోడ ♦ నప్పుడు ననుఁ గాం
చి తగంబల్కెను రౌద్రా, స్త్రతతిం గొను నంత శుద్ధి♦చాలదు వత్సా. 291

తే. తీర్థయాత్రలు సల్పి మ♦దీయ విశుద్ధ, తరముగాఁ జేయు మంత న♦స్త్రముల నెల్ల
నొసఁగువాఁడ నటం చని ♦ యోగగమ్యుఁ, డట నదృశ్యతనొందె నే♦నంత భక్తి.

క. శితికంఠునాజ్ఞ తీర్థ, ప్రతతిం గని క్రుంకి మరలఁ ♦ బ్రాలేయాద్రిన్
జతనమున నొందితపమును, మతివిభవము పేర్మిఁ జేయ ♦ మత్పుణ్యమునన్. 293

వ. శివుండు దూత ననిపినఁ బోయి వటమూలంబు క్రింద. 294

క. హరుఁ దక్షియుగపరోగో, చరుఁ డైన భక్తి మ్రొక్కి ♦ శైవాస్త్రములం
బరశువును జాపతూణమ్ముల రహి నతనివలనఁ బొంది ♦ లలితోక్తులతోన్. 295

క. వినుతించిన ఘనమోదంబున ననుఁ గని వత్స! వేగ ♦ పొమ్ము సురపురికిన్
దనుజులఁ బరిమార్పుము దేవనిచయముం గావుమనుచుఁ ♦ బలుకం బ్రీతిన్. 296

చ. హరుని యనుజ్ఞ నంది సుర♦లందఱు వెంబడి రాఁగఁ బోయి ని
ర్జరపురిఁ జుట్టుముట్టి రిపు♦సంతతిఁ బోరికిఁ జీరి వారలన్
దురమున నోర్చి కొందఱిని ♦ దోలి విశేషము చేసి దేవతేం
దిరను బ్రియంబున న్నిలిపి ♦ దివ్యులయానతి వచ్చి భక్తి శం
కరునకు విన్నవింప నతి♦గాఢముదంబునఁ బార్వతీశుఁడున్. 297

వ. ప్రయోగోపసంహారక్రమంబున సకలాస్త్రంబులు స్వచ్ఛందమృతియు నొసం
గినఁ దదనుజ్ఞ వడసి వచ్చుచో వ్యాఘ్రభయంబున నున్న సీతనిం గాపాడి
వచ్చితి నిదియ నావృత్తాంతం బని విన్నవించుటయు జననీజనకు లతిసంతోషం
బునం బొదలి రంత రాముండు. 298

కవిరాజవిరాజితము. పికగుల నెంతయుఁ ♦ బ్రీతులఁ జేయుచుఁ ♦ బృథ్వి నితాంతయశంబును
ది తమిని భ్రాతల ♦ దేవతలంబలె ♦ నెమ్మది నెంచుచు మానివరుల్ [నొం
నతతము తన్ను బ్ర♦శంసను జేయఁగ ♦ శంకరు భక్తి స్థిరంబును గా
మతి నలరించి య♦మానుషచర్యల ♦ మానధనుం డయి వర్తిలఁగాన్. 299

తే. మునిజనంబులు సంతోష♦మునఁ బొదలుచు
నౌర యీతనిసాటి యీ ♦ యవని నితఁడె
యనుచు సంస్తుతి చేయంగ ♦ నభవభక్తి
రాముఁ డలరంగ నంత సు♦ద్దామశక్తి. 300

హైహయుఁడు వేఁట కరుగుట.

(ప్రభాతకాలవర్ణనము.)

మ. చతురంగంబులఁగూడి హైహయుఁడు ప్రాం♦చచ్ఛౌర్య మేపార వేఁ
టతమిం బూని యరణ్యసీమలను జం♦డస్ఫూర్తి నొప్పారుహ
స్తితతిన్ వ్యాఘ్రములన్ మృగేంద్రముల దం♦ష్ట్రివ్రాతముం జంప ను
ద్ధతిఁ బోవం బయనంబు చేసె మృగయుల్ ♦ తా మార్పుచున్ వెంటరా. 301

తే. గగనవనితయు రక్తాంశు♦కంబుఁ గట్టి
వెలయుచుండఁగఁ దారకా♦వితతిరుచుల
నడఁచు బంధూకకుసుమాయి ♦ తారుణాంశు
సంతతులు నిండ వ్యాపించె ♦ సాంద్రముగను. 302

క. మెలమెల్లనఁ బ్రాభాతిక, మలయానిలశిశువు కుముద♦మండితసరసీ

తలముల స్పృశించి శీతల, విలసితవననీమనుండి ♦ వెడలెఁ జెలువన్. 303

క. పతగములు నర్మదాతీ,రతరుకులాయములపైన ♦ రాజిలి స్వకులో
చితములు మానసకర్ణవి, హితములు నగు పలుకు లలర ♦ నెలుఁగులనెత్తెన్. 304

చ. సురుచిరనర్మదాంతరవి♦శుద్ధజలంబులఁ బాపవృక్షభీ
కరవిలసత్కుఠారములఁ ♦ గాయము ముంచి మునివ్రజంబు ని
ర్జరు నజు నచ్యుతుం బరుని ♦ శాశ్వతు బ్రహ్మము సన్నుతింపుచున్
వరగున నాశ్రమమ్ములకు ♦ నంతన మొప్పఁగ నేఁగునట్టిచోన్. 305

ఆ. పుణ్యతటినులందుఁ ♦ బూర్వశాస్త్రోదిత,కృత్యములను దీర్చి ♦ సత్యనిరతు
లగుచుఁ గర్మయోగ♦ములరంగ నొప్పెడు,మునులు స్వాశ్రమముల♦కును జనంగ.

చ. తెలతెలవేగనంచుఁ గడుఁ ♦ దీవ్రగతిం దగ వీరవత్సు లా
కులపడుచున్ గృహక్రియల♦కుం జనుచుండఁగ; విప్రబాలకుల్
కలకల మంచు హోమమున ♦ కై; త్వర ధేనుగణంబుఁ బిండ; ని
ర్మలగళనాద మొప్ప శ్రుతి ♦ రమ్యముగా శిశువుల్ పఠింపఁగన్. 307

చ. సరసిజముల్ హసింపఁ దమి♦షట్పదముల్ గళమెత్తి ఝుంకృతి
స్ఫురణమునన్ దిశావితతి ♦ సొంపుగ నింపఁ గులాయవాసముల్
ద్వరగఁ ద్యజించి యెల్లెడల ♦ వ్రాలుచుఁ బక్షులు దిగ్వితాన మం
బరమును నావరింప; సితవర్ణము నంతటఁ దోఁచె నెల్లెడన్. 308

ఆ. అరుగవలయు నూళ్ల♦కని యిభంబులఁ దురం
గములస్యందనములఁ ♦ గడఁగి యెక్కి
తెల్లవాఱె ననుచు ♦ నల్లాపములుమాని
పథికు లరిగి రపుడు ♦ పనులఁ దీర్ప. 309

చ. శ్రుతులఁ బఠించుచున్ దమిఁ బ్ర♦సూనములం బరిశుద్ధవారిఁ గొం
చతిరయమొప్పఁ గాలమున ♦ కందగఁ జేయఁగ మౌనిబాలకుల్
జతనము మీఱఁ బోవ ముని♦సత్తము లొక్కట దీప్తవహ్నియం
దతిశయభక్తి వేల్వఁ గన ♦ నందముఁ బుణ్యము నిచ్చె నత్తఱిన్. 310

చ. మునివరు లర్హకృత్యములఁ ♦ బూని నొనర్పఁగ సూర్యకాంతు లు
ర్విని గనఁ బ్రీతి రాఁ దలఁప ♦ విహ్వలచిత్తమునం దమస్సు భూ
మిని నిలువంగ లేక మెల♦మెల్లన నగ్నిశిఖాగ్రమార్గమే
తనకు సహాయమై తనర♦ దర్పముఁ బాసి చనెం గ్రమంబునన్. 311

సీ. రవికాంతు లెల్లెడ ♦ రయమున వ్యాపింపఁ గటికిచీఁకటులెల్లఁ ♦ గళవళింప

నలఘుతరుచులు త♦మంతన తీఱింప సౌగంధికాళి శీ♦ర్షముల వంప
సరసీరుహంబులు ♦ చయ్యన వికసింప దిఙ్మహిళాస్యముల్ ♦ తెల్వి నింపఁ
బికకూజితంబులు ♦ పెంపును వహియింప విషయసుఖాసక్తి ♦ వేకృశింపఁ
తే. గర్మఠులు వేగ స్నానాది ♦ కాల్యకృత్య
ములను దగ నిర్వహింపఁ బ్రే♦ముడిని నుదయ
శిఖరిశిఖరాగ్రమున దివ్య♦సింహపీఠి
నతిముదంబున నినుఁ డెక్కి ♦ యధివసింప. 312
క. హితులును మంత్రులును బురో,హితులును మృగయులును వెంట ♦ నేతేరంగా
క్షితివిభుఁడు హైహయేశ్వరుఁ,డతిముదమున వేఁటసల్ప ♦ నడవికి వెడలెన్. 313
వ. మఱియుఁ జతురంగబలంబులు నడువ సమానవయస్కు లగురాజపుత్త్రులు కూడ నడువ రథఘోషంబుల దిక్కులు నదలించుచు సకలబలపదాఘాతసంజాతధూళి విమానశతసంకులం బగునంబరంబుఁ గప్పుచుఁ జని చని దుర్గమారణ్యంబుఁ జొచ్చి యందు. 314
చ. ధరణివిభుండు వేఁటరులు ♦ దానును నవ్వన మావరించి భీ
కరమృగసంతతిం బిలుచఁ ♦ గాలుపురంబున కంపుచున్ భయం
కరశరజాలముం బఱపి ♦ క్రన్నన దిగ్భ్రమ నొందఁ జేసి కుం
జరముల నొంచి వ్యాఘ్రముల ♦ సామజవైరులఁ గూల్చి రత్తఱిన్. 315
తే. పరఁగ నాకర్ణకృష్టచా♦పచ్యుతోగ్ర,నిశితమార్గణసంతతి ♦ నిగిడి గాత్ర
మర్మములఁ జీల్పశార్దూల♦మండలములు, పర్వతంబులవలె నిలఁ♦బడియె నొకట.
ఆ. అడరి కాల్బలంబు ♦ లతితీక్ష్ణఖడ్గధా,రలను గూల్ప వనవ♦రాహతతులు
రక్తసిక్తతనువి♦రాజితములు నయి,ధరణిఁ బడియె ధాతు♦తతులఁ బోలి. 317
ఉ. ఈఁటెలఁ బూని కొంద ఱట ♦ నేపున గ్రమ్మఁగ లాఘవంబు మై
దాఁటుచు నేఁగి యేఁగి గతి♦ధైర్యబలంబులతో మృగావళుల్
నూటిగ సైన్యసంఘములఁ ♦ జూచుచుఁ బృథ్విని బండి యుండ వ
జ్రోటనికృత్తపక్షముల ♦ నార్చి ధరం బడుకొండలో యనన్. 318
తే. బహుళనారాచభిన్నస♦ర్వస్థలములు,రక్తసిక్తాంగములు నయి ♦ రయము మీఱ
సింహశరభాదిజంతువుల్ ♦ చింతతోఁడ,ధరణి నిమురించెఁ దనువు ల♦స్థిరము లనుచు.
ఉ. కుక్కలు కూయుచుం దఱుమఁ ♦ గో యని యార్చుచుఁ గాల్బలంబులున్
మక్కువ వెంబడింప శర♦మండల మెల్లెడ నావరించి యే
దిక్కున కేఁగనీయక య♦దీర్ణత మీఱఁగ నిల్వరింప నిం

కెక్కడిజీవమంచుఁ దపి♦యించుచుఁ గూలె మృగౌఘ మొక్కడన్. 320

క. శునకములు తఱిమి తముఁ బట్టినఁ గాల్బల మంతలోఁ గ♦డిందిమగఁటిమిన్
సునిశితకుంతంబులఁ గ్రుమ్మిన విడిచెను బ్రాణములను ♦ మృగము లొకయెడన్.

ఆ. ప్రళయకాలరుద్రు ♦ భంగి వీరౌఘంబు, దిరిగి తిరిగి మృగత♦తిని జెలంగు
పౌరుషాగ్నిఁ గాల్ప ♦ వన మెల్ల బ్రహ్మాండ, మట్లు లాకులత్వ ♦ మందె నపుడు.

వ. వెండియు నాసైనికులు సింహశరభవ్యాఘ్రసూకరమదగజాదిసత్త్వంబులను, శ్వాపదశశకులాద్యల్పమృగంబులను, చమరీ, రురు, గోమాయుగవయర్క్షవృకాదిభయదప్రాణఘాతుకమృగంబులను విడువక పొడుచుచుఁ గృష్ణసారాదులం బట్టి బాధించుచుఁ, బాలతరుణవృద్ధమిథునగణభేదంబులఁ బోనీక హింసించుచు నిట్టు లలవు చలము మెఱయ నెఱయం బొలిచి పొడిచి యలసి రంత. 323

ఉ. వన్యమృగంబులం జమవు ♦ వారిదె రాజును సైన్య మిద్ద ప్రా
ధాన్యమె వీరి కీమృగవి♦తానముఁ గాంచుట యొప్పు నంచు రా
జన్యునకుం దదీయులకు ♦ సంతతతాపము పుట్టఁ జేసి సా
జన్యము చూపఁగా ద్యుమణి ♦ చయ్యన మధ్యనభంబుఁ జేరెఁ దాన్. 324

చ. అరదము చయ్యనం జనుట ♦ సంగము లార్తిని బొంద సుంత భా
స్కరుఁడు నభోంతరాళమునఁ ♦ గాయపుఁగ్లేశము మాన్ప నెంచి స
త్తురగగతిప్రగల్భతను ♦ దోడని యాఁపుననూరు మెచ్చుచుం
దిరముగ నున్న మాడ్కి రవి♦తీవ్రగతుల్ గన మంద మాటయున్. 325

చ. రవి యిటు వ్యోమమధ్యమున ♦ రాజిలుటన్ జనపాలసేన భూ
ధవుఁడును దీవ్రకాంతుల ని♦తాంతము డస్సిరి హైహయుండునుం
దవిలినయాతురంబున ని♦దాఘపుఁదాపము నాఁపునర్మదా
ఖ్యవరతరంగిణిం గనఁగ ♦ నవ్వడ పోయెను సత్వరంబుగన్. 326

మ. తనసేనల్ తను గూడి నర్మదకు తా ♦ దాహంబు నార్పంగ నా
ధునిలోన్ విమలోదకంబులను నెం♦తో కూర్మిఁ ద్రావంగ నేఁ
గినఁ దోడం జని సైనికుల్ హితులు పం♦కేజాతముఖోల్లస
ద్వనముల్ త్రావుచు మున్గుచుండఁగను భూ♦పాలుండు మోదంబునన్. 327

చ. జలకము లాడి శీతలము ♦ స్వాదువునై తగువారిఁ గ్రోలి ని
ర్మలబిసనాళముల్ మదిని ♦ రంజిలఁ జేయఁగ మెక్కి తీరభూ
ములఁ దరుషండయుక్తముల ♦ మూఁగినసైన్యముతో వసించె శీ
తలమలయానిలార్భకుఁ డు♦దారమతిన్ దనుఁ దృప్తి సేయఁగన్. 328

తే. అల్పకాలము నివసించి ♦ యవనివిభుఁడు
భూరివింధ్యాద్రివనగత ♦ భూములందు
నుండఁ జాలక పురమున ♦ కుద్యమమునఁ
బోవఁ దలపోసి మంత్రుల ♦ బుద్ధి నెఱిఁగి. 329

క. వెలువడి సైన్యంబులతోఁ, గలయం ద్రిమ్మరుచు నిమ్న ♦ గాతీరమునన్
వెలయు నొకయాశ్రమంబును, గలనాదమనోజ్ఞపక్షి ♦ కాండావృతమున్. 330

క. కని యది జమదగ్నియనం, జనుమునివరు నాశ్రమముగ ♦ స్వాంతమునందున్
మననము జేయుచుఁ జని చని, కనుఁగొనియెన్ మానిచంద్రుఁ ♦ గరుణాసాంద్రున్.

తే. సైన్యముల దూరమున నిల్పి ♦ సచివమిత్త్ర
మితపరిజనులఁ గొని చని ♦ వితతభక్తి
నప్రదక్షిణనతుల నా♦నంయమీంద్రు
నలరఁ జేసిన నమ్మౌని ♦ యాదరమున. 332

చ. నరపతి గౌరవించి జత♦నంబున యానసముఖ్యవస్తునం
భరితసపర్యలం దనివి ♦ వారక యెల్లరక్షేమవార్తలా
దరమునఁ బ్రశ్నచేయ వసు♦ధాపతి యానసన్నివిష్టుఁడై
పరమమునీంద్రు నాతని న♦పారముదంబును బొందఁ జేయఁగన్. 333

వ. అన్యోన్యకుశలప్రశ్నాదికథనంబులఁ గొంత ప్రొద్దు పుచ్చి రంత మునివరుండు నృపవరునితో నిట్లనియె. 334

క. నరవర! యాతిథ్యంబును, బరిగ్రహింపుము సమస్త ♦ వసుమతిఁ బ్రీతిం
బరిపాలించెడి మీ రిటు, లరుదెంచుట భాగ్య మబ్బి♦నట్టులు గాదే. 335

చ. అన విని మౌనితో ననియె ♦ హైహయుఁ డోమునివర్య! నే పురం
బున కరుగం దలంచియె మ♦ముం గని యాశ్రమ మంది పోవఁగా
మనమున నుత్సుకం బలర ♦ మంత్రిపురోహితసైన్యయుక్తి నో
య్యన నిట వచ్చినాఁడ నను ♦ నంపుటకున్ మది సమ్మతింపుఁడీ. 336

వ. అదియునుం గాక సైన్యంబుతోడ నా కాతిథ్యం బొసంగుట శక్యంబుగాదు. తప శ్శక్తి నట్లు చేయుట సులభంబ యైన నింతటి ప్రయాసం బేల? నన్నుఁ బంపుఁ డని వేఁడిన మునిసత్తముండు నృపోత్తమున కిట్లనియె. 337

చ. అనుచరసంఘముల్ సచివు ♦ లంగనలున్ దనరార మీరు వ
చ్చినయదియే యదృష్టమని ♦ చెప్పఁగ నొప్పు నృపాల! నిల్వుమా
మనమునఁ గొంకొంతయును ♦ మాని యభీష్టమురీతి శక్తినే

ర్పున నొడఁగూర్చెదఁ గ విమల ◆ భోజనయుక్తపదార్థజాలమున్. 338

క. అని పలికి రాజసమ్మతిఁ, గనఁ జేసి తలంచె దోగ్ధ్రిఁ ◆ గడురయమున వ
చ్చినకామధేనువుం గని, జనపాలునిసైన్యతతికి ◆ సచివుల కెల్లన్. 339

చ. హిత మగునట్లు సత్కృతి య◆హీనపదార్థసమాయుతిం దగం
జతనముమీఱఁ గూర్పు మని ◆ చారువచఃప్రతిభావిశేషసం
యుతిఁ దనరారువాక్యముల ◆ నొయ్యన నాజ్ఞ యొసంగ ధేను వ
ప్రతిమనిజప్రభావమున ◆ బల్విడిఁ బిండఁ బయస్సులం దగన్. 340

క. సురభిప్రభావమహితం, బురుతరమున నన్యసాధ్య ◆ ముజ్జ్వలమును నై
పరఁగుట భృగుగేహము నిర్జరరాడ్గేహంబు పోలె ◆ రాజిల్లెఁ గడున్. 341

వ. అనేకరత్నోజ్జ్వలచిత్ర శాతకుంభమాలాపరివీతంబులును, పూర్ణనిశాకరరుచిర శృంగవిరాజితంబులు నగుప్రాసాదంబులు గలిగి, కాంస్యారకూటరసతామ్ర హేమరజతమయదారువినిర్మితసౌధంబులఁ దనరారి, నయనమనస్సంతోషదాయకంబులు, నమూల్యరత్నహేమమయవేదికానిష్కూటసోపానాదికంబుల మెఱసి, కవాటార్గళకుడ్యదేహళ్యాదులం దనరారి, విచిత్రపుష్పతోరణంబుల భాసిల్లి, నవరత్నమయాంగణంబులం బ్రశస్తం బయి, బహువిధరత్నపుత్రికాసహస్రంబుల నొప్పి, యత్యున్నతామూల్యమణిమయరుచిరతరవరసింహాసనంబుల విరాజిల్లి, సకలవిధభక్ష్యభోజ్యాదుల నిండి యుండుపాకశాలలుం గలిగి యాయాశ్రమంబు నగరప్రతికాశం బై యొప్పి యుండె నప్పుడు. 342

కామధేనువు రాజునకు విందుచేయుట.

చ. మునివరధేను వీగతి న◆మూల్యగృహంబుల సృష్టి చేసి యం
దనితరలభ్యదేహరుచు ◆ లంగపటుత్వములుం జెలంగఁ బా
వనగతు లొప్ప వెల్గు వర◆భామినులన్ సృజియించె వార ల
త్యనుపమరత్నభూషణవి◆తానములం దనరారి రెంతయున్. 343

తే. మఱియు నాభామినులు నూత్న◆మణివితాన
పుంఖితామూల్యరుచిర న◆వ్యభూషణములఁ
దగ నలంకృతదేహ లై ◆ తనరి రమర
సుదతులను ధిక్కరించుచు ◆ సొంపుమీఱి. 344

తే. హావభావాభిచేష్ట ల◆నంగకాంతి
రుచిరసౌందర్య సద్గుణ◆నిచయయుక్తి
వలరి దంతచ్ఛవిపరాజి◆తాబ్జవైరి

మండలం బగు నాన్యప♦ద్మమున నొప్పి. 345

సీ. తరుణభారాలస♦తతవల్గువాక్కుల నప్రేమరుచికటా♦క్షవరదృష్టిఁ
బ్రీతిసమన్విత♦చేతస్సులను గల్పతరుసుమమాలికా♦తతశరీర
ములను; దేవాంగనా♦తులితసౌభాగ్యరూపాభిరంజితపురు♦షావళులను
గటిభరాక్రమణసం♦కలితభేదచ్యుత రక్తనిభాంఘ్రిసం♦సక్తలేప

తే. నములఁ గేయూరమణికంక♦ణముల హేమ
కంఠసూత్రంబులను శ్రుతి♦కమ్రభూష
ణముల మణిహారముల విచిత్ర♦ముగ నలరు
తరుణు లాగృహసీమలఁ♦దనరి రెలమి. 346

వ. మఱియు నొక్కొక్కతావునఁ గల్పతరుసుమహారంబులఁ దాల్చి కేశపాశంబులలర, నూపురఝంకృతులు మెఱయ నర్తాలాపపరిపాటిం దనర, హావభావవిలాసాదికంబులఁ బొదలి ధీరపురుషమనోధనాపహరణధురీణాపాంగవిలాసంబుల నలరారుభామినీమణులును; దంత్రీస్వనోపమగానవిజితగంధర్వతరుణు లగు ప్రమదలును, వీణాప్రవీణతరపాణితలాంగుళీగ్రామంబులఁ గులుకు కలుకులును, బ్రచురతరైశ్వర్యసమన్విత లగునాతులును, బొదలుచుండి రొక్కొక్కతావున గృహకృత్యంబుల నొనరించుచు, సద్గుణశీలంబులఁ దనరారుచు, నతిథుల నాదరించుచుఁ, బ్రమోదించువనితలును, సద్గుణవచోగరిమ నొప్పుపురుషులును మెఱయ నాగృహంబులు మనోహరంబులు నయనాభిరామంబులు నయి యొప్పె మఱియు. 347

సీ. ఘంటాపథంబులఁ♦గమ్రసౌధంబుల నిర్జరాలయముల♦నిలిచి ప్రజలు
సంతోషముఖములఁ♦జతురభాషణముల నొప్పుచు నుండంగ♦నుప్పరంబుఁ
దాఁకురథాళిమా♦తంగఘోటకములు వెలయుచుండెడు నట్టి♦విపులసద్మ
ములు రాజమంత్రిప్ర♦ముఖులుసామంతులు,హితులును మఱిపురో♦హితులునైన

తే. జనులు నివసింపఁ దగిన వి♦శాలగృహము
లఖిలసద్వస్తువులఁ గ్రాలు♦నట్టిగేహ
ములును ధనికులయాలయ♦ములును మఱియుఁ
బెక్కుగృహములు గలిగి య♦వ్వీడు తనరె. 348

చ. సురుచిరరత్నగేహముల♦శుంభదనూనవిలాసమొప్ప వా
రరమణు లెల్లగానముల♦రావము దిక్కులఁ బిక్కటిల్ల ని
ర్జరరమణీవితానముల♦సాధ్వసలజ్జల నొందఁ జేయఁగాఁ

బుర మది స్వర్గపత్తనము ♦ వోలె వెలింగె మనోహరంబుగన్. 349

తే. గోపురంబులు నవరత్న♦కూటములును
నర్తనాలయములు చిత్ర♦వర్తనముల
వెలయుపటములు ధ్వజములు ♦ గలయ మెఱసి
యలరు నప్పట్టణము గన ♦ నర్హ మగుచు. 350

చ. సరసిజకైరవోత్పల వి♦శాలమనోహరపత్త్రిగంధముల్
పరిమళయుక్తిఁ గూర్చుటయు ♦ వారినువాసిత మై యొసంగ సుం
దరసరసుల్ మనోజ్ఞరుచి♦తం దనరారఁ దటాకసంఘముల్
వరుస వెలింగె నప్పురిని ♦ వారిరుహంబులఁ గూడి యొంతయున్. 351

తే. చారుసహకారముఖతరు ♦ వార మెల్ల, నిండి యుండఁగఁ దగు వన♦కాండములును
భూరిపక్షినినాదముల్ ♦ పుష్పవాన, సలును వెలయుంగ నప్పుర ♦ మలరు నపుడు.

మ. సకలర్తుస్ఫుటసౌరభాంచితమరు ♦ త్సంచారశోభప్రదం
బకలంకంబు మనోహరంబు నయి యొ♦ప్పారెన్ బురీతల్లజం
బు కడున్ నేర్పు చెలంగ నిప్పగిది స♦భ్యాధిమాశవాసార్థ మై
సకలస్వచ్ఛపదార్థ మై తనరఁ బ్రాం♦చచ్ఛక్తినిర్మించెఁ దాన్. 353

ఆ. హోమధేను విట్టు ♦ లుద్యానంబునఁ బుర
మలరఁ జేసి మునికి ♦ నవ్విధంబుఁ
దెలుప ముదమునొంది ♦ కలయుం గనుంగొని
మదిని మెచ్చుకొనుచు ♦ మౌని యపుడె. 354

చ. తనకుఁ బ్రియుండు శిష్యుఁడు సు♦దారగుణుండును వాక్సమత్కృతిం
దనరినవాఁడు నైన వసు♦ధాసురసూనునిఁ బిల్చి వేగ మీ
వనుపమకీర్తి యౌ నృపుని ♦ యంతికసీమకు నేఁగి చెప్పుమా
"జనవర! రాఁ దగున్ ద్వరగ ♦ సర్వము సిద్ధ మ" టంచుఁ బంపినన్. 355

చ. అతఁడు రయంబు మీఱఁ జని ♦ యానృపునిం గని యాతిథేయస
త్కృతి సకలంబు సిద్ధ మని ♦ తెల్పు మటంచు గురుండు పంపె నా
క్షితిపతియున్ ససైన్యముగఁ ♦ జేరి మనోహర మాపురంబుఁ ద
త్కృతికి వినోదమందుచు ము♦దిం దలపోసె విచిత్రరీతిగన్. 356

ఉ. కంటిమె యెందు నిప్పగిదిఁ ♦ గ్రాలుపురంబును భూస్థలంబునన్
వింటిమె యెందునైన నిటు ♦ వీణలమీటుచుఁ బాడుపాటలన్
మింటఁ జెలంగు నచ్చరల ♦ మించెడు నాకృతిఁ జెన్నుమీఱు వా

ల్గంటుల నిట్టివారి; ముని ♦ గాథతపస్స్ఫురణం బదెట్టిదో. 357

క. అనుచుం దలపోయుచు ముని, ఘనతరశక్తిం దలంచి ♦ కడుఁ బొగడుచు నా
జనపతి తత్పురమధ్యం,బును జేరె సమస్తమంత్రి♦ముఖ్యులతోడన్. 358

చ. జనపతి యప్పురోనయన ♦ షట్పదపానపవిత్రపాత్రమూ
ర్తిని జెలువార వర్తనమ♦తిస్థిరచారుగతిం జెలంగఁ జొ
చ్చినయెడఁ జూడ నొప్పె సుర♦సిద్ధగణావృతుఁ డై కుబేరువ
ర్తనమును జొచ్చునింద్రుని వి♦ధంబున సూర్యకులాబ్ధిచంద్రమా. 359

తే. అలరి ఘంటాపథంబున ♦ నరుగుచున్న, నృపునిపైని బురస్త్రీలు ♦ నెమ్మిఁజల్లి
రమలసూనాళి లాజల♦నాత్మసౌధ, తలములందుండి మఱిఁ బ్రమో♦దమ్ముపొదల.

మ. పురిఁ దాఁ జొచ్చుట నాలకించి ప్రమదం♦బుం బొంది పౌరాంగనో
త్కర మవ్వారిగఁ జల్లులాజలుఁ దగం ♦ గాలేయపంకప్రగం
ధరతిన్ వాననఁ జెందు నందనవనో♦త్థస్వచ్ఛపుష్పంబులన్
వరరోలంబసమూహగీతములునున్ ♦ స్వాంతంబుఁ బొంగింపఁగన్. 361

క. జనవరుఁ డలరెన్ శశిరుచు, లను వెల్గెడుమంథరాచ♦లంబుపగిది న
మ్మునివర్యతపోలక్ష్మిని, మనమునఁ దలపోసి రాజ♦మాన్యుఁడు మఱియున్. 362

ఆ. ఇది దురాసదంబ ♦ యిది యనన్యప్రాప్త, మిదియె బ్రాహ్మీ, లక్ష్మి ♦ యిదియె కోరఁ
దగిన దింతకంటెఁ ♦ దలపోయ వే ఱొండు, లేదు మిగులునద్ది ♦ లేదు లేదు. 363

చ. అని తలపోసి రాజవరుఁ ♦ డప్పుడు వాఙ్నిపుణత్వ మేర్పడం
గను బొగడెన్ నృపాలకమ♦హాస్థలిమర్త్యభర్గావ హైమెనవి
ప్రనిచయసౌభాగ్యలక్ష్మికి ని♦భం బని చెప్పుట పాడి గాదిఁ కం
దును శతభాగ మైన సరి♦దూఁగునె మాటలు వేయు నేటికిన్. 364

చ. అనుచు నుతింపుచుండఁగ, జ♦నావళి తన్నతిగౌరవంబునం
గనుఁగొన మంత్రిముఖ్యులును ♦ గాల్బలముం దనవెంట నంటి రాఁ
జని హితదర్శితప్రచుర ♦ సౌధమునందు వసించెఁ బౌరు ల
త్యనుపమపారితోషికము ♦ లర్పణ సేయఁగఁ గైగ్రహించుచున్. 365

వ. ఇట్లు నృపతికుంజరుండు మందమందగమనంబునం జని హోమధేనుకల్పితంబు ననల్పశిల్పకల్పనానైపుణఫలంబును నగుదివ్యప్రాసాదంబుఁ జొచ్చుచో నడ నడఁ బౌరు లర్పించు నుపాయనంబులం బరిగ్రహించుచు, జయజయశబ్దంబు లొనరించు స్తుతిపాఠకుల మెచ్చుచు, వివిధవిధతూర్యనాదంబులకు శ్రవణంబు లర్పించుచుఁ, గక్ష్యాంతరంబులు మూఁడు గడచి జనసంకులంబు వడంపఁ,

గాంచనవేత్రంబులం బూని కంచుకులు బరాబరులు సేయ, మంత్రిముఖ్యుండు కై దండఁ గొని చన, బురోహితప్రవరు లాశీర్వదింప, సుందరపురంధ్రీలలామలు కర్పూరదీపంబుల నివాళింప, నంతరంగంబు సంతోషసాగరంబున న్మునుంగ నభ్యంతరంబుఁ బ్రవేశించి యందు. 366

చ. వరనవరత్నముల్ పొదిగి ♦ భర్మమయం బయి శాస్త్రరీతిఁగాఁ
బరఁగెడువిష్టరం బొకటి ♦ భాసిల నం దుపవిష్టుఁ డయ్యె; ని
వ్వరి కెది యుక్త మట్టి వయి ♦ వర్ణన కెక్కినయాసనంబులం
బురజనయుక్తి మంత్రిగురు♦పుంజము లచ్చటఁ గూరుచుండినన్. 367

తే. తూర్యనాదంబు లొక్కెడ ♦ నార్యవేద
పాఠ మొక్కెడ నలరార ♦ బహువిచిత్ర
వేషభాసురపౌరసం♦వృతుఁడు నగుచు
నృపవరుఁడు కొంతకాలంబు ♦ నెమ్మిఁ గడిపె. 368

చ. కులహితరీతి నర్థవిధి ♦ కూటముఁ దీర్చి మహర్షి యెవ్విధిం
బలుకు సుమంత మైనఁ బ్రతి♦పల్కక యర్థము లైనకృత్యముల్
నలువుగ నల్పుచుం బరిజ♦నంబులు నట్టి యొసంగు చుండ ని
ర్మలగతి నాదినాంతమును ♦ రాజవరుం డొగిఁ బుచ్చెఁ బ్రీతితోన్. 369

తే. వేఁకువని మేలుకాంచి యా ♦ విశ్వపతియుఁ
గృత్యములఁ దీర్చి మంత్రులు ♦ నెలమిఁ గొలువఁ
గొలువు సేయంగఁ దగినట్టి ♦ కూటమునకు
వచ్చెఁ బౌరులు హితులును ♦ బలసి కొలువ. 370

చ. కనకమయాసనంబున న♦ఖండవిభూతి చెలంగఁ బౌరులున్
మునిజనులుం బురోహితులు ♦ మోదముతోఁ దనుఁగూడి యుండ న
జ్జనపతి దేవతానివహ ♦ సంవృతుఁ డై తగునిర్జరేంద్రుఁడో
యనునటు లొప్పె దివ్యవని♦తావళిచామరయుక్తిఁ గొల్వఁగన్. 371

వ. గణికాజననర్మహాసక్రీడావిలాసపరితుష్టుఁ డగుచుఁ గొంతప్రొద్దు గడిపి భోజనానంతరంబున మరలఁ గొలువు సేరి సత్కథాప్రసంగంబులఁ బ్రొద్దు గడిపి రాత్రి యగుటయుఁ దనసైనికుల నిజనివాసంబులకుం బనిచి తాను నభ్యంతరమందిరంబుఁ బ్రవేశించె నంత రాజసైనికులు తమతమశౌర్యసాహసంబులం బ్రశంసించుచుఁ జని స్రక్చందనంబుల నలంకృతు లై వివిధాన్నపానాదులం బ్రమో

దితమనస్కులై త్రిదశాలయంబున నిర్జరులుం బోలె సుఖనిద్రం జెంది రందుఁ
గొంద ఱొక్కచోఁ జేరి యిట్లనిరి. 372

చ. ధనములు నన్నపానములు ♦ దర్పణసౌధము లేమి గోరినన్
మునిపతియాజ్ఞ సిద్ధ మయి ♦ మోదము నింపెడు నన్మదీయ గే
హానికరమందు నేమి కల ♦ దార ! పురం బిది చెన్నుమీఱె నిం
దె నిలిచియుందుమా యని మ♦దిం దనరారె నటంచుఁ బల్కుచున్. 373

తే. సంతసంబునఁ బొదలిరి ♦ క్ష్మాతలేంద్రుఁ
డంత భుజియించి శయనంబు ♦ నందు నెమ్మి
మీఱ శయనించి సుఖనిద్ర ♦ మించ విశ్ర
మించె నారాత్రిశేషంబు ♦ నంచితముగ. 374

హైహయుఁడు నిజపురంబున కరుగుట.

కరిబృంహితము. భూతలపతివరేణ్యుఁ డతిశయ♦భూతిమెఱయఁ బరుండఁగా
సూతజనులును, మాగధులుఁ బరి♦సుప్తి మెలఁకువ నొంద సం
ప్రీతి విధిహితకృత్యముల నొన♦రింప నుతులను సల్ప నెం
తే తమిని జనుదెంచి పలికిరి ♦ దివ్యగళరవ మొప్పఁగాన్. 375

తే. మేలుకొలుపులు పాడుచుఁ ♦ దాళగతులు
తప్ప కుండ విపంచికా♦తతినినాద
మొలయఁ జేయుచు వేణువు ♦ లెలమి నూఁది
కర్ణసంతోష మొనరించి ♦ కడఁగి మఱియు. 376

తే. మూర్ఛనాగ్రామసూచితం♦బును మనోహ,రంబు నగుకంఠరవమున ♦ దంబుమీఱ
సాధుగేయంబు లనుపాడి ♦ క్ష్మాతలేంద్రు, మేల్కొలిపిరి వినుతుల ♦ మిగులుకీర్తి.

చ. క్షితివర, తావకాన్యనర♦నీరుహలక్ష్మిఁ బరాజితాంగుఁడై
యతిశయదుఃఖచిత్తుఁ డయి ♦ యల్లన శీతమరీచి యస్తభూ
ధ్రతలముపొంత కేఁగెడి ధ♦రాతలముం దెవఁడైన నోర్చునే
ప్రతి యొకఁ డుండు టారసి య♦భంగురకీర్తి కృశింపుచుండఁగన్. 378

క. తమసులఁ బోఁ ద్రోయుచు నా,ఘుమణీ ! రాజేంద్ర! ప్రేమ♦తో నీముఖముర్
ద్యుమణిగనుంగొననిదె యుద,యము నొందెను సుజనుఁజూడ ♦ నరుదెంత్రు ఘనుల్.

క. శతపత్త్రిశత్రువంశజ,నితభూపాలకశిరోమ♦ణీ! మేల్కొనుమీ
హితకృత్యము లొనరింపఁగఁ, గృతకృత్యత నొంద ననుచుఁ ♦ గేల్మోడ్పులతోన్.

ఉ. సూతులు వందిమాగధులు ♦ శుంభదభంగురవాక్పటుత్వ ము
ద్భూతమనఃప్రమోదముగఁ ♦ బొల్పుగఁ బల్కిన నానృపాలకుం
డాతతి నిద్రఁ బోవిడిచి ♦ యాహ్నికకృత్యము లాచరింప సం
జాతకుతూహలుం డగుచుఁ ♦ బయ్యన లేచి వినిద్రనేత్రుఁ డై. 381

మ. హితకృత్యంబులఁ దీర్చి హవ్యవహు నెం♦తే భక్తి మీఱంగ నా
హుతులం దృప్తుని జేసి యర్థిజను లో♦హో యంచుఁ ద న్వేఁడ గో
తతి దివ్యాంబరభూషణాదికమహా♦దానంబులం బూజలన్
మతి మోదంబుల నొందఁజేసి యటఁ దా♦మాల్యంబులం దాల్చుచున్. 382

క. ధరణీసురులను గోవుల, నరయుచు వందనము సేసి ♦ యాత్మపురికి న
త్వరగతిఁ బోవఁ దలంచిన, నరపతిఁ జేరంగ మంత్రి ♦ నాథులు రాఁగన్. 383

చ. మునిపతిచెంత కేఁగి హిత ♦ ముఖ్యులతోడ నమస్కరించి యా
తనిఘనపాదపద్మరుచి♦ధన్యకిరీటశిరస్కుఁ డై న మ
న్ననఁ జెలువార హైహయుని ♦ నైజతపఃఫలభూతదివ్యవా
క్యనికర మొప్ప దీవనల ♦ నాదృతిఁ దెల్పి వచించె మౌనియున్. 384

తే. సుఖముగా రేయిఁ గడిపితే ♦ శూరవర్య
మృగములంబోలె నడవిని ♦ నెపుడు తిరుగు
మాకుఁ గా కన్యులకు నెట్లు ♦ మనను గొల్పు
నడవి వసియింప వన్యఫ♦లాళిఁ దినఁగ. 385

చ. వనములలో వసింప నల♦వా టగు నెట్లు పురీలలామమం
దనవరతంబు సౌఖ్యముల ♦ నందుచు నున్నభవాదృశక్షితీ
శనికరపూజ్యపాదులకు; ♦ సర్వము దుష్కర మిందు మాకు నొ
య్యన సహజంబ, సానుగుఁడ ♦ వై నివసించితి విద్ది చిత్రమా. 386

చ. అని యిటు లాదరోక్తుల న♦యంబుగఁ బల్కిన మౌనిపుంగవుం
గనుఁగొని సుస్మితం బలరఁ♦గా వచియించె మునీంద్రచంద్ర! యే
మని వచియింతు మీ దగుమ♦హాద్భుతశక్తిని విస్మయంబునన్
మనము చలించెఁ జూచినది ♦ మాటల విన్నదిగాని లేదు సూ. 387

చ. తమ రొనరించుసత్కృతిని ♦ దద్దయుఁ బొంగి యిటుల్ వసింప నై
ష్యము మదిఁ గోరుచున్నయది ♦ నాకును నట్లె కనంబడెన్ మహా
త్మ, మునివరేణ్య సర్వమును ♦ దావకశక్తి సృజించు, బ్రహ్మతే
జము వర మౌ నుతింపఁగను ♦ శక్యమె దానిమహత్త్వ మేరికిన్. 388

చ. ఇది యొకచిత్రమే భవదభీష్టము దేనివయిం జెలంగు న
య్యది యపుడే సృజింపఁబడు, ♦ నద్భుతశక్తి యెసంగు మీకుఁ ద్వ
త్పదజలజంబులం గొలిచి ♦ ధన్యుఁడనైతి నిఁ కేగువాఁడ మ
త్పదమున కాశిషంబులను ♦ బ్రాప్తయశస్కునిఁ జేసి పంపవే. 389

చ. అని యిటు కార్తవీర్యుఁడు సవినయం బలరార వచింప నెంతయున్
మనమునఁ బొంగి దీవనల ♦ మౌనియు నాతనిఁ దృప్తుఁ జేసి యో
జనపతి! పోయి రమ్ము సుఖసంపద లబ్బును గాక, న్యాయ మెం
దనునయ మొప్పఁగాఁ జెలఁగు ♦ నప్పటనే విజయంబు గల్గెడున్. 390

మానినివృ. భూరమణేంద్రుని కీర్తిధురంధరు ♦ భూతదయాకరు దానపరున్
గోరిక మీఱఁగ మౌనివరుం డిటు ♦ కోరి వచించి ప్రయాణము గా
గౌరవ మొప్ప ననుజ్ఞ యిడన్ క్షితికాంతుఁడు సైన్యముతోడ మహా
భారమునన్ ఫణివర్యుఁడు భీతిలఁ ♦ బత్తనసీమకు నేఁగె వడిన్. 391

తే. త్రోవ నేఁగుచు జమదగ్ని ♦ దుర్లభంపు
శక్తిఁ గొనియాడి యావురే ♦ సాంద్రయోగ
సిద్ధి విస్మయకర మగుఁ ♦ జిత్రరీతి
హోమధేనువు సృజియించె ♦ నొగి సకలము. 392

సీ. సకలరాజ్యంబును ♦ సామజహయరథసైన్యము ల్గల వైన ♦ స్వల్పవిభవ
మగు; సిద్ధియంతయు ♦ సొగసుగా నక్కామధేనువు సృజియించె ♦ దివ్యవస్తు
వితతి నెంతయు శక్తి ♦ శతమఖు సిరియును దీనిసమానమే ♦ మౌనికాంతు
సంపద నే మని ♦ సంస్తుతింపఁగ శక్య మింద్రభోగము దీన ♦ నేర్పడంగ

తే. షోడశాంశంబుఁ బోలంగఁ ♦ జొప్పడ దిది
నిశ్చయం బగు నని మది ♦ నిర్ణయించి
విస్మయంబునఁ బొదలుచు ♦ విభుఁడు పోవు
చుండఁగాఁ జంద్రగుప్తుండు ♦ దండ కేఁగి, 393

చంద్రగుప్తుఁ డనుమంత్రి హోమధేనువును బట్టుటకు హైహయునిఁ బ్రోత్సాహము చేయుట.

క. వినయమునఁ జేతు లొగ్గి య,వనివిభు శార్దూల, పురికి ♦ వనరుచుఁ బోవం
జనునే యీగోవును గొని, చనలేక పురంబుఁ జేర ♦ సౌఖ్యము గలదే. 394

తే. మఱియు గోరత్నశూన్యసద్మమ్ము వ్యర్థ
మట్టిధేనువు లేనిరాజ్యంబు శూన్య
మనుచు నార్యులు పదియింతు ♦ రవనినాథ
విను మ దొక్కవిశేషంబు ♦ విన్నవింతు. 395

చ. మనమున కింపుఁ బెంచి బహు♦మానము నించుపవిత్రగేహముల్
కనుఁగొన యోగ్యశీలతను ♦ గాంతిఁ జెలంగెడుభామినీమణుల్
కనకపురానులుఁ గృశతఁ ♦ గాంచనరత్నచయంబులుఁ విభూ!
కనుఁగొనుచుంటినే నవియుఁ ♦ గ్రమ్మఱ ధేనువుఁ బొందె ప్రేల్మిడిన్. 396

చ. పుర మది మీరు వీడఁగనె ♦ పూర్వపురీతిఁ దపోవనంబె యై
పరఁగె నిదంతయుం గనఁగ ♦ భవ్యమునీంద్రుని ధేనుశక్తియే
ధరణిప, యిట్టిగోవు గల ♦ ధన్యున కెయ్యది దుర్లభంబు మా
నిరమణు వేఁడి దానిఁ గొని ♦ నెమ్మిఁ బురంబున కేఁగు టొప్పగున్. 397

తే. దేవరకుఁ జెప్పనంతటి ♦ తెలివిలేద
యైనఁ బ్రభువులక్షేమంబు ♦ మాననమున
గోరిచెప్పఁగఁ దగు నొక ♦ కొంతయైన
సేవకుల కిదె ధర్మువు ♦ క్షితితలేంద్ర. 398

క. తనమంత్రి చంద్రగుప్తుని, యనుపమహితవచనములకు ♦ నలరియు నందే
హానిబద్ధచిత్తుఁ డై యా, జనపతి వచియించె సాధ్వ♦నంబును గనుచున్. 399

క. గో విట్టి దనుచు నామది, భావింపఁగ లేదు మున్ను ♦ బ్రహ్మస్వంబున్
దా విత్తవీగి కై కొనఁ, గా వచ్చునె యనుచుఁ దోఁచెఁ ♦ గా యని పలుకన్.

క. విను చుండి పురోహితుఁ డి, ట్లని పలికె నరేంద్ర, భూసు♦రార్థము గొనఁగా
మనమున నైనఁ దలంచుట, తనునాశము కొఱకె యిద్ది ♦ తథ్యము సుమ్మీ. 401

క. భూసురవర్యునివిత్తము,తో నరియానది ధరిత్రిఁ ♦ దోఁచదు వే ఱొం
డోనరవధిమణి భూపా, యాసింపఁగ రాదు చిత్త♦మందున నైనన్. 402

చ. ధరణిసురేంద్రవిత్తము ని♦దం దలపోయుక యెవ్వఁడేఁ గొనుఁ
గురువిషరూప మై యతనిఁ ♦ గుందఁగఁ జేయును, బ్రాహ్మణస్వమే
యరణి తదుద్భవం బయిన ♦ యగ్ని దహించు సమూలవంశముఁ
భర మది దుర్భరం బగుఁ బ్ర♦పంచమునం దతిఘోరరూప మా. 403

క. తనయులఁ బౌత్త్రుల వారల, తనయుల దహియించు నుమ్ము ♦ ధరణీశా యే
మని చెప్ప వచ్చు దానిని, ఘనహాలాహలము కంటెఁ ♦ గడుఁ దీవ్ర మగున్. 404

ఆ. దుష్టబుద్ధు లైనఁ ♦ దోడన విప్రస్వ
హరణమందు బుద్ధి ♦ యంకురించు
నట్టినృపతు లరయ ♦ ననదాత్మ లనఁబడు
వారు నింద సేయఁ ♦ బడుదు రవని. 405

వ. నేత్రదోషంబున విప్రస్వంబుఁ గొనం దలంచుట దగదు. నీవు దక్ష క్షత్రియ జాతియం దుద్భవించినవాఁడ వైనఁ బరిగ్రహణంబున కంగీకరించునే. దాన ప్రతిగ్రహంబులు బ్రాహ్మణార్హంబు లై యుండు. సకలన్యాయవిదుండ వగు నీ విట్టిసజ్జననింద్య మగుకర్మమ్మునఁ బ్రవర్తింపఁ జన్నె. నామాటల కలుగకుము. ఇక్కార్యంబు కీర్తిహానికరం బై యుండు. సద్వంశోద్భవుండ వై దాతృకోటియం దగ్రగణ్యుండ వై యొవ్వనీ విట్టియనర్హకృత్యంబునం బ్రవర్తించి యశస్సుఁ బోఁగొట్టుకొనకుము. కట్టా! అనుచరు లధిపునిఁ దత్ప్రసాదజీవను లయ్యు దుఃఖసాగరంబున ముంతురు. నీతి నెఱుంగక బోధించునట్టిమూఢుల పల్కులు పాటింపఁ జనదు. అట్టివారి మాటలం బాటించిన భూపతి దుఃఖించుచుండు. అజ్ఞాతనీతి యగుమంత్రిప్రభువు నన్యాయసాగరంబునఁ దనతోడఁ గూడ లోహనిర్మితనౌకవలె ముంచు. యోగ్యవంశసంజాతుండ వగునీ విమ్మంత్రియాశయంబు ననుమతింపకు మని పురోహితుం డగుగర్గుండు వచియించిన నతని నధిక్షేపించుచుఁ జంద్రగుప్తుం డిట్లనియె. 406

క. తనజాత్యభిమానంబును, మనమున నిడుకొని యితండు ♦ మనకు హితంబుం
దనరంగ బోధ సేయఁగఁ, బని పూని వచించె నార! ♦ ప్రాజ్ఞఁడువోలెన్. 407

తే. రాజకార్యంబు లెన్నొ ధ♦రాసురులకుఁ
దెలియఁబడ కుండుఁ బ్రభువె స్వ♦దివ్యబుద్ధి
వలన నెఱుఁగంగఁ జను సందు♦వలనఁ గార్య
సిద్ధి గలుగుచు నుండు నో ♦ క్షితితలేంద్ర. 408

క. వినుఁడు ప్రతిగ్రహమును భో,జనమును బ్రాహ్మణులసొమ్ము ♦ జనవర! నృపకా
ర్యనికరమున భూసురవరు, ననుమతి గోరుటయు వ్యర్థ♦మందురు సూరుల్. 409

క. నిత్యంబు బ్రాహ్మణోత్తము, సత్యనిరతుఁ గొల్వఁ దగును ♦ సంభావింపఁ
గృత్యంబుల నడుగుటయును, బ్రత్యయ మునుచుటయుఁ దగును ♦ రాజవతంసా.

క. ప్రతిసంగ్రహమ్ము సేయుట, క్షితిసురులకు ముఖ్య మయ్యె ♦ గించిత్తును వే
ఱితలంపుల నాతని యను,మతి నడుగుట నిష్ఫలంబు ♦ క్ష్మాపతితిలకా. 411

క. కావునఁ బురోహితుం డితఁ, డీవిధమునఁ జెప్పు చుండు ♦ నీతనిపలుకుల్
పో విడిచి ధేనువుం గొని, పోవుదము పురంబునకును ♦ భూపాలమణీ. 412

క. కాదేని రాజ్యమును విడి, భూదయితా, సత్త్రపంబుఁ ♦ బూని యడవికిం
బోఁ దగు నీ కవు డిందున, నేదియొకో యుత్తమంబు ♦ నెఱుఁగుము మదిలోన్.

క. ధరణీసురులకు శాంతియు, ధరణివిభుల కిల్లఁ జూడ ♦ దండన మట్లే

పరవిత్తముఁ బ్రసభంబుగ, హరించుటయు నర్హాకృత్య ♦ మందురు సుజనుల్. 414
చ. నరవర, హోమధేనువు స♦నాగర మొప్ప బలాద్విధిం గొనన్
గురుతరపాపహేతు వది♦కూడ దటం చెద నెంతువేని స
ద్ద్విరదతురంగముఖ్యములఁ ♦ దెంపున నిచ్చి మునీంద్రు ధేనువున్
గర మనురాగ మొప్పఁ గొనఁ ♦ గాఁ దగు నీతియు నిట్లు చెప్పెదన్. 415
చ. మనుజులఁ గాచు టొక్కవని ♦ మండలనాథుల నోర్చు టొక్క టా
వని, యివి గల్గి యుంట నర♦పాలక, రత్నధనంబు ముఖ్య మా
మునుల కదేల శాంతియును ♦ మోదము యోగబలంబు నివ్వియే
మునువిధి యేర్పఱించెఁ గద ♦ ముఖ్యము లంచు నెంచి నేర్పునన్. 416
తే. ధరణిపాలక నీమీఁదఁ ♦ దత్త్వవేత్త, వైనయమ్మౌని విశ్వాస ♦ మలరఁ జూపు
వాఁడు గావున ధేనువు ♦ వలదనక యొసంగు నందియు మేలు నీ♦స్వాంతమందు.
క. ఒకవేళ హోమగోవును, సకలఫలప్రద మటంచుఁ ♦ జయ్యన నీయన్
నకలంకబుద్ధియై యెం, చక యుండినఁ బ్రతిధనంబు ♦ సమధికముగొనున్. 418
ఆ. ఎట్టులైన నేమి ♦ యెంతధనంబైనఁ, గొనిన నేమి హోమ♦ గోవు నిచ్చు
రత్నలాభ మెవుడు ♦ రాజు మానఁగ గాదు, నామనీష యిదియ ♦ నరవరేణ్య.
చ. అన విని మానసంబున ధ♦రామరువాక్యమునం దసూయయున్
దనసచివాళియంబున ని♦తాంతము ప్రీతియు నంకురింపఁగా
మునిపతి చెంత కేఁగి మన♦ముం గరఁగించి తదీప్సితార్థముం
బనివడి తీర్చి గోవుఁ గొని ♦ వైళమ రమ్మని మంత్రి నంపినన్. 420
తే. మంత్రివిధిచోదితుండయి♦హానివర్యుఁ, డైనజమదగ్నివసియించు ♦ నాశ్రమమున
కేఁగె నటరాజుపోవుట ♦ నెఱిఁగి రాముఁ, డాత్మమిత్త్రునితోఁగూడి♦యడవికరిగె.

హైహయునిమంత్రి జమదగ్ని హోమధేనువును బలవంతముగఁ గొనుట.

సీ. అకృతవ్రణునితోడ ♦ నడవికి రాముండు చనిన యప్పుడ చేరెఁ ♦ జంద్రగుప్తుఁ
డాయాశ్రమమును సే♦నాన్వితుం డయి యట జమదగ్ని నిష్ఠమై ♦ జపము సేయ
నతిభక్తి వలగొని ♦ యమ్మంత్రి వచియించె మునినాథ, మారాజ♦ముఖ్యుఁడనువ
వచ్చితి నవరత్న♦వంతుఁడై నరపతి యుండఁగాఁ జనుఁగాదె ♦ యుర్వియందు
ఆ. రత్నభూత యగుచు ♦ రాజిల్లు నీధేను, విద్ది ధేనుజాతి ♦ కెల్ల మేటి
కాన రత్నములను ♦ గనకంబు మూల్యంబు, గాఁగఁ గొనుము గోవుఁ♦గరుణనిమ్ము.
చ. అని పలుకంగ నవ్వచన ♦ మాత్మఁ గలంగఁగఁ జేయఁ బల్కె న
మ్మునిపతి హోమధేను విది ♦ ముఖ్యముగా నుపయుక్తమై చెలం

గుసు గద దీని నిచ్చుటయుఁ ♦ గూడదు మీనృపుఁ డెన్న దాత దీ
నిని ధరణీసురార్థమును ♦ నిమ్ముఁ గొనఁగ మదిఁ గోరనే యనన్. 423

తే. రత్నభాక్త్వంబుచేత మా♦రాజు దీనిఁ, గోరఁ గావున మునివర్య ♦ గోసహస్ర
మెలమిఁగొని దీని నొసఁగుము ♦ నృపతికడకు, వేగపోవంగవలయునా♦వింతదోఁప.

క. అనయము క్రయవిక్రయముల, కనర్హ్మఁ దగుఁ జువ్వె భూత♦లామరుఁ డదియుం
జనుహోమధేను వనఁ గావున నీయఁగఁ జాల వేగ ♦ పొమ్మా యనఁగన్. 425

తే. ధరణి నెల్లను బాలింపఁ ♦ దగినవాఁడు, బాహుజుండు ధనంబు నా♦వశ్యకంబు
గాదె యతనికి లోకార్థ♦మైదయమెయి, ధేనువొసఁగుము శ్రేయస్సు♦దానఁగలుగు.

ఉ. జ్ఞానము లేక పల్కు నృప♦సత్తముమంత్రిని జూచి యిట్లనున్
మౌనివరుండు ప్రాణములు ♦ మైఁ దనరాగుచు నుండునేని నీ
ధేనువు నీయఁ బూనుకొన ♦ దేవవిభుండును గోరనేని వి
జ్ఞానధనుండు మద్గురువు ♦ జానుగఁ గోరిన; జేని కిత్తునే. 427

వ. అని మునివరుండు పల్కుటయుఁ జంద్రగుప్తుం డిట్లనియె. 428

ఉ. భూరితపోధనా, యొసఁగఁ ♦ బూనుము ధేనువు లేనిచో మహీ
ధారుఁడు గోవు నీయమికి ♦ దారుణకోపమునం దనంతనే
కోరికఁ గైకొనంగ నెదఁ ♦ గుందుట కాని యొనర్తు వెద్ది నా
భూరమణాప్తగర్వమును ♦ బుద్ధిఁ దలంచి మునీంద్రుఁ డిట్లనున్. 429

తే. ద్విజుల కెల్లను దాత ధా♦త్రిని నృపుండె
యతఁడె బలవంతముగ గోవు ♦ నపహరించు
నేని దత్ప్రేషితుండనా ♦ నే నిఁ కేమి
సేయువాఁడను ధర్మమే ♦ చెప్పె టిట్లు. 430

క. అని తెలిపి వసిష్ఠుఁడు నగరునికోర్కె మఱియుఁ బల్కె ♦ రూఢిగ నిట్లే
మునివరుఁడు న్యాయరీతిగ, ననూనవిధిఁ బల్క మంత్రి ♦ యాగ్రహవశుఁ డై.

వ. బలాత్కారంబున ధేనువును గ్రహించుట యుచితం బని తలపోయుచుండు
నెఱింగి జమదగ్ని పట్ట రానికోపంబున మరల నిట్లనియె. 432

—— హైహయునిభటులు జమదగ్నిని జంపి ధేనువత్సంబును గొనిపోవుట. ——

చ. ధరణిసురస్వముం గొనుట ♦ ధర్మువె జ్ఞానము గల్గునట్టియే
పురుషుఁడుఁ జేయఁ దప్పనిని; ♦ బుద్ధివిహీనతచే బలాద్విధిన్
బరఁగ మదీయగోవుఁ గొనఁ ♦ బావముఁ దా భుజియించు దుర్మతీ
వరవరుఁ డట్టిఁ డా నొకొ వి♦నాశము నొందఁగఁ జూచునే కటా. 433

తే. ఆయు వెల్ల నశించిన ♦ యట్టు లైన, నివ్వనిని జేయు లేకున్న ♦ నేఁగుఁ బురికి
బలిమిఁ గొన నేరి కైనను ♦ వశముగాదు, తాన వచ్చి గ్రహింపఁగఁ ♦ బూనవచ్చు.

వ. బ్రాహ్మణద్రవ్యంబును దానవిధింగాక వేఱొండువిధంబున గ్రహించి హైహ
యుండు తప్ప మఱియెవ్వండు శతవర్షంబులు జీవింపఁ దలంచు ననిన నక్కుటిల
వాక్కుల నుద్దీపితం బగునమర్షంబునఁ జంద్రగుప్తుండు కాలచోదితుండై. 435

ఉ. ఉక్కును బెంపు సొం పలర ♦ నుద్ధతిఁ దోఁపఁగ దీవ్రపాశముల్
పిక్కటిలంగఁ గొంచుఁ గసు ♦ బీరము లాడుచు సైనికుల్ తగన్
నిక్కుచు రాఁగ గోవును ము♦నిప్రవరుండు కనుంగొనంగ న
ల్దిక్కుల నావరించి యవ♦లీలఁగఁ బట్టుకొనంగ నుగ్రుఁ డై. 436

తే. భావికర్మప్రచోదితుం ♦ డై విరోధి
వర్గమునఁ జిక్కి భీతిచే ♦ వణఁకుచున్న
ధేనువును గొని పోకుండ ♦ దీవ్రవాక్య
నికర మలర నిరోధించెఁ ♦ బ్రకటశక్తి. 437

క. కుమనీషులార, యీగో,వు మదీయము ప్రాణవితతి ♦ పో కుండిన నే
మిముఁ గొని చననీయ నటం, చమితక్రుధ దానిఁ బట్టె ♦ నార్భటి దనరన్. 438

వ. ఇవ్విధంబున బాహుయుగళంబుచే గోవుకంఠంబుఁ బట్టి కట్టలుక నిలువరించిన
క్రోధపరీతాత్ముం డై చంద్రగుప్తుండు కృపాలవంబు లేమి వీని వెడలఁగొట్టుఁ
డని సైనికుల కాజ్ఞ నేయ వార లప్రధృష్యుం డగునమ్మానివర్యునిఁ జుట్టుముట్టి
బలవంతంబుగ దండంబులఁ గశాఘాతంబుల లగుడతాడనంబుల నొప్పించి
గోవును దీసికొని కొంతదూర మరుగుటయును జమదగ్నియు. 439

చ. పరిజను లిట్లు తన్నుఁ బలు♦బాములు వెట్టినఁ దీవ్రవేదనా
తురమతి యయ్యుఁ గ్రోధమును ♦ బూరఁగనీక మనంబునందు న
త్త్వరతిని బొందియుండె జమ♦దగ్ని, మహాత్ముల కెల్ల శాంతమే
స్థిరతరవిత్తమై యెసఁగు ♦ ధీరవరా, రవివంశభూషణా. 440

తే. హైహయుని సైన్యముల నెల్ల ♦ నాతఁ డొక్క
నిమిషమున భస్మముగఁ జేయ ♦ నేర్పు గలిగి
గోవు రక్షింపఁజాలియుఁ ♦ గోప మూనఁ
డయ్యె లోకంబులకు బాధ ♦ యౌనటంచు. 441

మ. మును గోపించి సపత్నిఁ జంపుటకు నై ♦ ముమ్మాఱు శాసించె రా
ముని స్వీయాత్మజు నప్పు డాతఁ డటు న♦న్మోదంబునం జేసి తా

తను హృష్టాత్మునిఁ జూచి భక్తినడిగెం ♦ దల్లిం బునర్జీవితఁ
ఘనశక్త్యుద్ధృతిఁ జేయు మంచు నటులే ♦ కావించి శాంతిం గనెన్. 442

తే. క్రోధ మూనుట దానఁ గ♦ల్గుఫలమును ద
లంచి కోపంబు మాని యు♦లఘుమనీష
నిర్ణయించెను శాంతంబు ♦ నిలుపుకొనుదు
ననుచుఁ గావునఁ గోపంబు ♦ నందఁ డయ్యె. 443

చ. మునిపతి యంత వీరభట ♦ ముఖ్యవిదారితదేహుఁ డౌట ని
మ్మనము వశంబుగామిని ♦ క్షమాస్థలి వ్రాలె గతాసువై కటా!
సునిశితవజ్రసాయకము ♦ సోఁకిన, గూలుధరాధరేంద్రమో
యనఁగ నరేశుమంత్రి ముని ♦ యప్పగిదిం బడు టెంచి యాత్మలోన్. 444

తే. కింకరుల నెల్లఁ బిలిచి మీ ♦ రింక వేగ
ధేనువర్యముఁ గొని చనుఁ ♦ డేను గలుగ
భీతి యేలని పలికిన ♦ నాతతాయు
లైనవారలు పౌరుష ♦ మతిశయిల్ల. 445

ఆ. వత్సతోడ గోవుఁ ♦ బట్టంగఁ దలఁచి వే
సుదృఢపాశములను ♦ సొరిదిఁ బట్టి
కశలఁ గొట్టి దానిఁ ♦ గలవిలపాటొందఁ
జేసి పట్టుకొనఁగ ♦ నాసఁగొనిన. 446

చ. ధరణిపతీంద్రసైనికులు ♦ తన్నిటు గొట్టుట నాగ్రహించి ని
ష్ఠురలగుడంబు లూని తన ♦ సొంపును శక్తిని గానలేక న
శ్వరముగ నొంచు టెంచి యిఁకఁ ♦ బౌరుష మూనక యుంట పాడి గా
దు రయము మీఱి వీరలను ♦ దోలుదుఁగా కని యెంచి ధీరతన్. 447

వ. పాశంబులు లగుడంబులు హస్తంబులం గ్రాలఁ దనచుట్టు నిలుచున్నవారలం గాంచి పొంగిపొంగి వచ్చుక్రోధంబున దేహంబు విదిర్చి విగతబంధనరశ్మియై నిల్చి హుంకరించి సైనికులపైఁ బడి విషాణంబులపోటులచేతను, నిష్ఠురఖురతాడనంబులచేతను, బుచ్ఛాగ్రప్రహారణంబులచేతను, వారలం జీకాకుపఱిచినఁ గలంగియు విఱిగి పఱచి వారెల్ల దూరమున నుండి జూచుచుండ నాకసంబున కెగిరి యదృశ్యం బగుడు సైనికు లెల్ల విభగ్నప్రయత్నులును, భగ్నాంగులు నయి దానివత్సంబును గరుణలేక పట్టి కట్టిన దానితోడన మంత్రియు హైహయుని చెంత కరిగి నమస్కరించి వృత్తాంతం బంతయు నెఱింగించుటయు. 448

రేణుక మృతుఁడయిన భర్తను గాంచి శోకించుట.

క. విని హైహయజనపతి ముని, హనన మదృశ్య మయి ధేను ♦ వరుగుటయును న
మ్మనమునఁ గలంగి చింతా, వననిధిని మునింగియుండెఁ ♦ బాపురె! యనుచున్.

తే. కటకటా! యంచుఁ దెలివొంది ♦ కడు నృశంసుఁ
డను మహాపాతకుఁడను నా ♦ తనువు వ్యర్థ
ముభయలోకంబులందు న ♦ న్నురుతరముగ
నిందసేయరె పరలోక ♦ మొందఁ గలనె. 450

సీ. బ్రహ్మస్వహరణంబు ♦ బ్రహ్మహానీంద్రుని వధయును ననునివి ♦ వరున గర్హి
తములు నాగతి యెట్లు ♦ సుమహితచిత్తుని గోవుఁ గైకొనఁ దగ ♦ దీవిధమున
నని చెప్ప నైతి నీ♦యన్యాయ మొదవుట నెఱుఁగంగ లేనైతి ♦ నింక నేమి
సేయువాఁడను జిత్త♦సిద్ధి యెట్లగు నని చింతించి చింతించి ♦ చిత్త మెల్లఁ

ఆ. దావవహ్నిఁ గాల ♦ దరియంగఁ జొచ్చెఁ బ
త్తనము హైహయుండు ♦ తనబలముల
తోడఁ గూడి యిచటఁ ♦ దోయజాయతనేత్ర
సాధ్వి రేణుకాఖ్య ♦ శాంతచిత్త. 451

చ. త్వరగఁ గుటీరము న్వదలి ♦ దావున నక్షతసర్వదేహుఁ డై
ధరణివయిం బరుండి భయ♦దం బగురక్తనదిఁ మునింగి ని
ర్జరపురి కేఁగినట్టి యను♦వంతటి గల్గిన దేహ మొప్పఁగాఁ
బరఁగుని జేశ్వరుం గనియె ♦ భామిని గుండెలు తల్లడిల్లఁగన్. 452

చ. కులిశముతాఁకునం బడెడు ♦ గోత్రశిరం బనునట్లు హా యటం
చిలవయిఁ గూలి తెప్పిరిలి ♦ యెంతయు దుఃఖముతోడ నాయకుం
బలుమఱు చూచి ప్రాణములఁ ♦ బాయు టెఱింగి ధరాతలంబుపైఁ
జెలువ పడెఁ మహావ్యథను ♦ జేయఁగ నేమియుఁ దోఁచ కొక్కటన్. 453

ఆ. మఱియు లేచి మరల ♦ క్ష్మాతలంబున వ్రాలి
పొరలిపొరలి వచ్చు ♦ భూరిదుఃఖ
మాఁపుకొనఁగలేక ♦ యార్తనాదంబున
నేడ్చె నానెలంత ♦ యిద్ధచరిత. 454

చ. ధరణివరాగ్ర మంగములఁ ♦ దద్దయుఁ గప్పఁగ నశ్రుపూర్ణదు
ర్భరనయనాబ్జ యై పలికెఁ ♦ బ్రాణవిభూ, కరుణాకరా, మనో
హరచరితా, మహాత్మ, సుగు♦ణాకర, న, న్నిడఁ బాసి పోవ నె

క్కరణిని గాళు లాడెనొకొ ◆ కాలుఁడు నీ కెటు బోధచేసెనో. 455

ఆ. దుఃఖసాగరమునఁ ◆ ద్రోసి నన్నట కేఁగి, తయ్య న్యాయమయ్య ◆ యార్యధర్మ
మయ్య దిక్కులేని ◆ యతివరా నని మదిఁ, గరుణ గలుగదయ్య ◆ కావ వయ్య.

సీ. సజ్జనస్నేహంబు ◆ సాప్తపదీనంబు గాదె మిమ్మున నమ్మి ◆ గాదె చాల
కాల ముంటిని గూడి ◆ కావున మీ రొంటిగా నేఁగఁ దగునయ్య ◆ కరుణ మెఱయ
నను గొని పోవంగ ◆ న్యాయంబు హా నాథ యిట్టిదుస్థితి నున్న◆యట్టిమిమ్ముఁ
గాంచు నాహృదయంబు ◆ కడువడి వ్రక్కలై పోదుగా భువిలోనఁ◆బొలఁతులెల్లఁ

ఆ. గఠినచిత్తు లనుట ◆ కడునిశ్చయం బయ్యె
ననుచుఁ జాలి వగచి ◆ యంబుజాక్షి
రామరామ యనుచుఁ ◆ బ్రేమ మీఱఁగఁ బుత్త్రిఁ
బిలిచి పిలిచి వగలఁ ◆ బొగులు చుండె. 457

చ. వనమున కేఁగి రాముఁ డట ◆ భవ్యఫలంబులుఁ గాష్ఠభారముం
గొని యకృతవ్రణాహ్వయుని ◆ గూడి నికేతనసీమ కేఁగఁగా
మనమున నెంచునంత నను◆మానముఁ దోఁపఁగఁ జేయుచిహ్నముల్
కనఁబడె వానికిఁ వగచి ◆ క్రన్నన నాశ్రమ మొందె భీతుఁడై. 458

చ. తనయుఁడు గేహముం జొరఁగఁ ◆ దా నటుచూచి విచారసాగరం
బునని మునింగి యుండియును ◆ బుత్త్రినిఁ జీరి నవీనశోకవ
హ్నిని హృదయంబు గాలఁ గడు ◆ నేడ్చి భయంపడి రాముఁ డిద్ది యే
మనుచు వికాకు నొంద హృద◆యప్రభుఁ బిల్చుచు భూరినాద మై. 459

తే. రెండుచేతుల హృదయంబు ◆ బెండుపడిన
రాముఁడును జూచుచుండంగ ◆ రమణి మోఁదు
కొనియె సూర్యాన్వయాంబుధి ◆ కువలయాళి
బాంధవా, యేమి చెప్పుదు ◆ వార్త నింక. 460

చ. పరశుధరుండు దుశ్శకున ◆ వారముచే నశుభంపువార్త దు
ర్భరముగ శ్రోత్రసీమఁ బడఁ ◆ బాపదినం బిది యంచు సంశయా
తురుఁ డయి వచ్చు చుండుటను ◆ తోడన తల్లిని గాంచి హా! యటం
చురుగతిఁ బోయి తల్లిఁ గని ◆ యోర్వఁగఁజాలక మూర్ఛనొందెఁ దాన్. 461

తే. తెలిసి యంతట ధైర్యంబుఁ ◆ దెచ్చుకొని య
తండు దుస్సహదుఃఖభా◆గుండు నయ్యు
విచ్యుతాశ్రుకణాపూర్ణ◆విపులలోచ

నములు గలమోము నటు వంచి ♦ క్షమను గనుచు. 462

ఉ. చిత్తము పొక్కఁ గృత్యమును ♦ జెప్పు మటంచు పచింపరామిచే
నత్తటి నూరకున్నఁ గని ♦ యాతని మిత్త్రుఁడు శూరవర్య, నీ
విత్తరుణీలలామమును ♦ నెంతయు నూరటఁ జెందఁ జేయ శీ
ఘ్రోత్తలపాటు నొందఁ దగు ♦ నొక్కొ మహాత్ముల కిద్ది యర్హమే. 463

వ. మీబోఁటిమహాత్ము లెచ్చటను శోకింపరు. దుఃఖంబు సర్వసంతాపకరంబు. సకలేంద్రియపరిశోషకరంబు. కావున మహాత్మా శోకంబు విడువుము. మీవంటిసత్పురుషులు శోకపాత్త్రులుగా రిద్ది యైహికాముష్మికార్థనిరోధకంబుగాదే. అట్టిశోకంబునకు మనస్సునఁ జోటీయఁ దగునే. శోకాంబుధి మునింగినతల్లి నూరార్పుమీ. వైధవ్యవ్యథాకులితచేతస్సున భవజ్జనయిత్త్రి కుందుఁ బొందుచున్నయది. వ్యతిక్రాంతపదార్థంబునకుఁ బునరాగమనంబు దుర్లభంబు కదా. కావున గతమునకు వగనక కృత్యంబుఁ దలంపు మని సాంత్వనవచనంబుల బోధించినఁ దెలివొంది యించుకనే పూరకుండి యాత్మబోధ నొందె నంత రేణుకయు నేకవింశతివారంబులు కరతలంబుల హృదయంబు మోఁదుకొనుటం జూచి రాముండు డగ్గఱి తల్లీ, దుఃఖంబు చాలింపు మని వెండియు నిట్లనియె. 464

చ. అరసితిఁ గార్య మంతయును ♦ నంబ యథార్థముగా వచింతు నే
నిరువదియొక్కమారులు లవ♦నీశకులంబు వధింతు శౌర్యవి
స్ఫురణము దేవతల్ పొగడ ♦ సూనృతవాక్యము దీని నమ్మి శో
కరతిని బొందకుండఁ గడఁ♦కన్ మనసున్ ధరియింపు వేఁడెదన్. 465

చ. క్షితి గతవస్తు వెప్పుడును ♦ జెందఁగ నేర్చునె వ్యస్థితిన్ మహా
మతివిభవంబు గల్గియును ♦ మాతరొ, యివ్విధి నేడ్వఁ బాడియే
పితృవధ చేసిపోవు నరి♦వీరుని నోర్చెద నూఁదిల్లుమం
చతిశయభక్తిఁ బల్కుతన♦యాత్మజు వాక్యము లార్తిఁ బాపఁగన్. 466

ఆ. అతివ యూరడిల్లి ♦ యాత్మజా చెప్పిన
యట్లు చేయుమనుచు ♦ నతనితోడఁ
బలికె నంత రాముఁ ♦ డలుకతో దమ్ములఁ
గూడి కృత్య మెంచి ♦ బాడబులను. 467

క. పిలువంగఁ బంచి తండ్రికి, జ్వలనునిచేఁ జేయఁదగిన ♦ సత్కృతిఁ జేయన్
వలయు నటం చని చెప్పిన, పలుకులు విని సుతులతోడఁ ♦ బలికె జనని తాన్.

తే. తనయవరులార ! నేను మీతండ్రితోడ

స్వర్గమున కేఁగఁ దలఁచితి ♦ సాధుశీలుఁ
డతఁడు గావునఁ గూడనే ♦ నరుగు దాన
ననుమతింపుఁడు మీరెల్ల ♦ నప్పని కొఁగి. 469

చ. పతి నెడఁబాసి యుండు టది ♦ భామల కెల్ల నధర్మ మందు దు
ష్కృతిఫల మా సనం దగును ♦ స్త్రీలకు భర్తృవిహీన మట్టియా
స్థితిఁ గని యిందు నుంట యికఁ ♦ జెప్పఁగ నేటికి పాప మంచు స
ద్గతి కరుగం దలంచితిని ♦ గావున మీరలు సమ్మతింపుఁడీ. 470

చ. ధరణిపుఁ బ్రియుం గలిసి ♦ తత్పదభక్తిని బొంది సౌఖ్యసా
గరమున మున్గి యుంటిఁ గద ♦ కాలవశంబున భర్త పోయె ని
ర్జరపురి కేను బోయెద సురప్రభుప త్తనసౌఖ్యమెల్ల సుం
దరవరవేశ్మజాలములఁ ♦ దద్దయుఁ బొందెద సర్వకాలమున్. 471

ఆ. మండు చున్నయగ్ని ♦ కుండంబులోఁ బడి, ప్రాణనాథుఁ గలిసి ♦ పరమభోగ్య
పితృపురమ్ముఁ జేరి ♦ పెంపు వహించెద, సమ్మతింప వలయు ♦ సాధుబుద్ధి. 472

సీ. ప్రతి వచియింప ధర్మంబు గాదుకుమారులార మత్ప్రియమును ♦ మీరు గోరి
యుందురే నని పల్కి ♦ యుద్యమ మలరంగ నగ్నిఁ బ్రవేశించి ♦ యాత్మవిభుని
సంగతిఁ బోవంగ ♦ స్వాంతంబు నిశ్చయాధీన మానటు చేసి ♦ ధీవిలాస
మలరంగఁ గుండంబు ♦ సందుఁ బ్రవేశింపఁ బూనియుండఁగ దివంబున జనించె

తే. నొక్కయశరీరవాణి యో ♦ యక్క వినుము
సుతులు నీవును, మీ కెల్ల ♦ హితము చెప్పఁ
బూనితిని సాహసక్రియఁ ♦ బూనరాదు
చచ్చు టొప్పగు నెట్టులో ♦ చాన చెపుము. 473

—— అశరీరవాణి రేణుకను సహగమనము వల దని బోధించుట. ——

క. జీవించి మంగళంబుల, నేవిధముననైనఁ బొందు ♦ మీల్గిన నే మాఁ
గావున ధైర్యధనంబున, నీవిధమునఁ జేయఁ బూనె ♦ దేల శుచిమతీ. 474

వ. "జీవన్ భద్రాణి పశ్యతి" యనుశాస్త్రంబు నెఱుంగవే. కాలకాంక్షిణివై
నిమిత్తంబుఁ గల్పించుకొని మరణంబు నొందు టేల? ఈప్రయత్నంబును మా
ను మని మఱియు నిట్లనియె. 475

కొంచపదము ఎన్నఁగనీప్రాణేశుఁడు నీకుఁ ♦ హితమొందఁ దవరఁగ ♦నిల స్థితిఁ గాంచుఁ

సన్నుతి నీకుం గల్గను సాధ్వి ♦ సకలసుఖములను ♦ జగమునఁ బొందన్
గన్నకుమారుల్ గారవ మొప్పం ♦ గరుణఁజెలఁగఁ బద♦కమలముఁ గొల్వన్
జెన్నుగ నీ వుండందగుఁ గాన ♦ జితిఁ బడి పొరలకు ♦ స్థితిఁ గనుమన్నన్. 476

తే. సాధ్వి యచ్చెరు వందె నా♦సమయమందె
పరశురాముఁడు తమ్ముల ♦ బంధువితతిఁ
గలిసి జమదగ్ని దేహంబు ♦ కడఁగి యాశ్ర
మంబునకు వేగ కొనిపోయి ♦ మఱుఁగున నిడి. 477

క. పేరాసలు దవరఁగ మది, వారలుఁ సందియముతోడ ♦ వసియింపఁగఁ జె
ల్వారఁగఁ జేసెడు శకునము, లారడముగఁ దోఁచెఁ బెక్కు♦లాసమయమునన్. 478

క. వానికి నించుకస్వస్థత, నూని కుమారులును దల్లి♦యున్ ముద మొప్పం
గా నిలిచి యుండ విధిబల, మూని భృగుప్రవరుఁ డచటి ♦ కొయ్యన వచ్చెన్. 479

సీ. ఎవఁ డధర్వణ మన ♦ నెసఁగు వేదంబున నసమానవిఖ్యాతి ♦ నంది యుండు
వేదమ్ములును మఱి ♦ వేదాంగములు శాస్త్రసంఘ మెవ్వానివ♦శతనుఁ గాంచు
సతత మెవ్వనిస్మృతి ♦ సంజీవనీవిద్య మృతిఁ గన్నదనుజుల ♦ మేలుకొలుపు
నాశనం బన ♦ నలరుశాస్త్రము నెవ్వఁ డఖిలభూపత్యర్థ ♦ మలవరించె

తే. నట్టిప్రాజ్ఞుండు సకలపు♦ణ్యముల ప్రోగు, అచ్చటికి వచ్చి శోకతా♦పాభిభూతు
లగుచు దిక్కేదియున్నట్టి♦యాత్మజులను, సతివఁ గాంచెను వారప్పు♦డతనిఁ జూచి.

చ. మనముల హర్ష మొంది బహు♦మానము మీఱఁగ నాసనం బొసం
గిన మది సంతసిల్లి వర♦కీర్తియు వారల నాదరించి త
జ్జనకునివార్త యేమి యన ♦ సర్వముఁ దెల్పిరి వార లంత న
య్యనఘుఁడు వారిఁ దెప్పుకొని ♦ యప్పుడె నిష్ఠ మెయిన్ జపించుచున్. 481

—— భృగుమహర్షి జమదగ్నిని బ్రదికించుట. ——

వ. మృతసంజీవనీవిద్యచే నభిమంత్రించి గతప్రాణుండై పడియుండిన జమదగ్నికళే బరంబు నభిషేకించి పరమేశ్వరుం దలంచి యిట్లనియె. 482

క. భూరితపోమఖవీర్యం, బారయ నాయందు నలరు ♦ నట్టిదయేనిన్
భూరమణనిహతి స్వర్గముఁ, జేరిన యితఁ డిపుడె బ్రదుకుఁ ♦ జిరకీర్తిఁ గనున్. 483

తే. నిద్ర లేచినగతి లేచు ♦ నెమ్మి నితఁ, డనుచు శుభకార్థి యైనయ♦మ్ముని వచింప
నపుడు కూర్చుండె జమదగ్ని ♦ యార్తిఁ బాసి యితఁడె రెండవ భృగువన♦నుతులు పొంగ.

క. ఈరీతి లేచి యమ్ముని, వారిజజని భూమి దిగిన ♦ వైఖరిఁ దేజ
స్ఫారుండై సపితామహు, భూరియశస్సాంద్రు భృగువుఁ ♦ బొడఁగని భక్తిన్.

క. అంజలిబంధం బొనరిచి, నంజనితామోదపరవ♦శం బగుమదితో
డం జతురిమ మెఱయఁగఁ బలి,కెం జమదగ్నియును స్వీయ♦కృత్యం బలరన్. 486

క. కృతకృత్యుండను ధన్యుఁడ, నతిశయఫలవంత మయ్యె♦ నస్మజ్జన్మం
బితరాలభ్యభవత్పద, హితసందర్శనముచేత♦ నిపుడు మహాత్మా. 487

చ. దనుజులు దేవతావిభు లు♦దారభవత్పదపద్మసేవచే
తన యఖిలార్థసిద్ధిఁ గని♦ తత్త్వవిదుత్తము లైరి గాదె పా
వనమతి నీవు త్వత్పదవి♦భాసురధూళిని మత్కులంబుఁ జ
య్యన సుపవిత్ర మై తనరు♦నట్లుగఁ జేయవె యంచు భక్తితోన్. 488

చ. తనయుఁడు పాద్య మర్ఘ్యమును♦ దత్పరతం గొని రాఁగ నిచ్చి త
ద్వనములచేత మస్తకము♦ ధన్యతఁ గాంచెడునట్లు చేసి యి
ట్లనియె దయన్ వచింపుము మ♦హాత్మ దురాత్ముఁడు హైహయుండు సాం
త్వనవచనార్ఘ్యపూజలను♦ వారక పొందియు నిట్లు చేసెనే. 489

తే. ఏమిపాపంబు చేసెనో♦ యిట్టిదుష్ట
బుద్ధి గల్గుట కని పల్కఁ♦ బూన్కి దనర
ధ్యాననిష్ఠను యోజించి♦ తత్త్వ మరసి
భృగుముని వచించెఁ దనయుతో♦ నెలమి మిగుల. 490

చ. విను వచియింతుఁ దండ్రి యవి♦వేకి యతం డని చెప్పరాదు ప్రా
గ్జని నొనరించెఁ బాపమును♦ గాన వసిష్ఠుఁడు శాప మిచ్చె "దు
ర్జన, ధరణీసురాపకృతి♦నత్త్వము దూల వినాశ మొందుమీ!"
యని యది యేల తప్పును మ♦హాత్ములవాక్య మమోఘ మౌఁ గదా. 491

ఉ. నీతనయుండు రాముఁ డత♦నిం బొరిపుచ్చఁగఁ జాలువాఁడు ని
ర్భీతుఁడు మున్ ప్రతిజ్ఞ యొన♦రించెను దల్లి కరద్వయంబునం
జేతము గుందఁ దాడనము♦ చేసె నురస్స్థల మెన్నిమాఱు లా
ఖ్యాతచరిత్ర కింపు దగ♦ నన్నియె సారులు క్షత్రియావళిన్. 492

చ. తునిమెద నంచుఁ బల్కె హత♦దుష్టుఁడు వీఁడు త్వదాత్మజుండు నీ
వనునయ మొప్పఁగా వలవ♦దంచు వచించిననైన భావికా
ర్యనియతి మానఁ డీశుఁడు ప♦రాజితుఁ జేయుమ బ్రాణము ల్గొనున్
ఘనభుజు వానిఁ జంపఁగ న♦ఘుం బొనఁగూడును నిశ్చయంబుగన్. 493

క. క్షితిపతి హరియంశంబున, మతివిభవము పేర్మి లోక♦మాన్యుం డగుచున్

క్షితిఁ దగు దత్తాత్రేయుని, హితబోధఁ జెలంగు భక్తి ♦ నెంతయుఁ గ్రాలున్. 494

తే. అట్టినరపాలుఁ జంపిన ♦ నఘము గల్గు, టబ్బురంబే యటంచు నె♦య్యమ్ము దనర
విధివశంబునఁ జేయును ♦ వేయునేల, యూరడిల్లు మటంచని ♦ యొప్పఁ బలికి.

వ. కాలవిపర్యాసంబున నతం డచ్చట నిలువనొల్లక యథేచ్ఛం జనియె నని వచిం
చిన వసిష్ఠమునీంద్రుం గని సగరుం డిట్లనియె. 496

జమదగ్నితోఁ బరశురాముఁడు కార్తవీర్యునిఁ జంపక మాననని శపథము చేయుట.

చ. వనజభవాత్మజా, కరుణ ♦ భార్గవచేష్టిత మెల్లనున్ వినం
గను ద్వరపెట్టు మానసము ♦ క్ష్మాపతి నెవ్విధి నోర్చె నాజి న
ట్లనుపమశక్తి యెవ్వగిది ♦ నాతనికిన్ లభియించెఁ జెప్పవే
యనిన వసిష్ఠుఁ డానగరు ♦ నాత్మ చెలంగఁగఁ బల్కె నివ్విధిన్. 497

చ. భృగుముని యేఁగ రాముఁ డరి♦వీరుఁ దలంచుచుఁ గోపవహ్నిచేఁ
బొగ లెగయంగ మండిపడి ♦ భూరిభయంకరరీతి రోఁజుచున్
జగములఁ గాల్పనున్నయమ♦కానకుఁ డై తగు రుద్రుఁబోలి భీ
మగతి వచించె నేత్రముల ♦ మంటలు గ్రమ్ముచు నుండ నార్చుచున్. 498

తే. మూఢుఁ డై దుష్టబుద్ధియై ♦ మునివరేణ్యుఁ
జంప నెవ్వాఁడు యత్నంబు ♦ సలిపె నట్టి
కార్తవీర్యునిచేష్టలు ♦ గాల్పకున్న
నా మనంబును సన్ముని♦నాథులార. 499

క. దైవం బధికం బని మది, భావింపఁగ వచ్చు దైవ♦వశమునఁ బ్రాణుల్
కావింతురు శుభ మశుభము, నావిధ మట్లునిచి నాదు ♦ నాశయము దగన్.

చ. వినుఁడు మునీంద్రులార! రణ ♦ విక్రమ మచ్చెరువందఁ గార్తవీ
ర్యుని దునుమాడి తండ్రిపగ ♦ నొప్పఁగఁ దీర్చెద వజ్రిముఖ్యులన్
దనుజులు వచ్చి కాచినను ♦ దారుణసంగరమందుఁ జంపి మ
జ్జనకునిఁ జంపినట్టికసి ♦ చయ్యనఁ దీర్చి సుఖంతు నిద్ధరన్. 500

క. అనుచుఁ బ్రతిజ్ఞను దగఁ జేసినపుత్త్రుని గాంచి తండ్రి ♦ చిత్తము దూలన్
మును లెల్ల నా ననం బలికెను రామ,కుమార, హితముఁ ♦ గీర్తింతుఁ దమిన్.

క. వినుము సనాతనధర్మంబును దేనిని వినిన మాన♦వులు ధర్మరతిం
గని సత్కృత్యము చేయుదు, రనయము ముక్తిని గనంగ♦నాశయుఁ బొడమున్.

మ. తను నిందించినఁ గొట్టినన్ క్షమయె స్వ♦ద్రవ్యంబుగాఁ గల్గిన
మ్మును లాకారహితుల్ సుశాంతమనసుల్♦మోదంబునే శాంతు ర

య్యనఘుల్ ప్రత్యవాయముం దలఁప క♦త్యంతసుఖావంతులై
పునరావృత్తివిహీన మాపదమునే ♦ పొందంగ నుందుర్గదున్. 504

తే. ఎవఁడు దుష్టులచే నతి♦హీనవాక్యములను దండాది తాడనం♦బులను బొంది
యునుమదిఁ క్షోభ మొందక♦యుండునతఁడె,సాధువనఁబడువానికే ♦ సౌఖ్యమబ్బు.

క. దండించినవానిని బ్రతి, దండనమును బొందఁజేయు ♦ దౌర్భాగ్యుఁడు భూ
మండలమునఁ దగుపాప, త్ముం డని చెప్పంగ దాన ♦ దొసఁగులు పొసఁగున్.

తే. పుత్త్ర, క్షమచేతనే సాధు♦వులుగ విప్ర, జాతులముగ బ్రసిద్ధిని ♦ శాశ్వతముగఁ
బొందినారము నరనాథ♦ముఖ్యుఁ జంపఁ,బాతకం బగు,నద్దానిఁ♦బాయఁ గలమె.

ఆ. కాన శాంతినొంది ♦ కడఁగి తపంబూని, కాలమొనరఁ ద్రోయఁ♦గాఁ దగు నన
దండ్రిఁ గాంచి పలికె♦ధైర్యంబు చెలువార, భయము నయముమదినిఁ♦బరిఢవిల్ల.

—— పరశురాముఁడు తండ్రిని బ్రార్థించుట. ——

క. వినవలయు నాదువిన్నప, మును జనకా శాంతగుణము ♦ ముఖ్యం బని నా
కు నయము బోధించితి రా, ఘనబోధ నమంచితంబె ♦ కా దన నెట్లా. 509

చ. శమ మది దేశికాళిపయి ♦ సాధువులై తగుదీనులందునుం
బ్రమథగణేశభావనలఁ ♦ బర్వఁగఁ జేయుట మేలు దుష్టచి
త్తముల మెలంగువారియెడ ♦ దానిని జూపుట చూడఁగా నసౌ
ఖ్యముగనె తోఁచె నామదిని ♦ గావున నాతనిఁ జంపు టొప్పగున్. 510

చ. జనక, ఘృణాతిరేకమునఁ ♦ జయ్యన నానతి యిందు పౌరుషం
బునఁ జని యాత్మ వైరమును ♦ బూనికతో నెఱవేర్చెదన్ మనం
బున నిఁక వేఱుగాఁ దలఁపఁ ♦ బోకుఁ డటం చని విన్నవింపఁగాఁ
దనయునితోడఁ బల్కె మదిఁ ♦ దత్త్వము నారసి సాంత్వనోక్తులన్. 511

ఆ. భావిదైవగతిని ♦ బట్టి నీబుద్ధియుఁ, గార్యపరత నొందెఁ ♦ గాన దాని
మార్ప నెట్టు లగుఁ గ♦మలయోనిపాలికిఁ, జని హితాహితములఁ ♦ జక్కఁ దెలిసి.

క. పనిఁ బూను మతఁడు కార్యము, వినిపింప సమర్థుఁ డట్టు ♦ విధి పంచిన నా
తనియాజ్ఞ శిరసునం దిడు, మని తెల్ప నమస్కరించి ♦ యరిగె జవమునన్. 513

క. చని కనియె నతఁడు ప్రాకృత, జనవివాగమ్యమతుల ♦ శాంతమనస్స
న్మునివితతిశరణ్యము నా, ఘనతరవిధిలోకమును ని♦కామ ప్రీతిన్. 514

సీ. శాతకుంభస్తంభ ♦ సముదయభవ్యంబు ప్రోల్లసత్ప్రాకార♦యుక్త మమల
మణిమయభువకుడ్య ♦ మండితంబును నగుదివ్యగేహంబందుఁ ♦ దేజరిల్లు
రత్నాసనంబున ♦ రత్నభూషణభూషితాంగుఁడై ధ్యానని♦ష్ఠాంతరంగ

మున సిద్ధసురసాధ్య ♦ ముఖ్యసంవేష్టితుఁ డగుచు విద్యాధరీ ♦ హారినృత్య

తే. మును గనుంగొని సస్మిత♦ముఖకమలము, దగఁ దపఃఫలదాత యై♦జగములందుఁ
దాని వంద్యుఁడునై పూర్ణ♦తత్త్వవేత్త, యగుచుఁ బరమేశుఁదలఁచెదు♦నట్టివాని.

క. యతమానసుఁడై భక్త, ప్రతతికి గుహ్యతరయోగ ♦ వైఖరిఁ దెల్పన్
జతనంబు మీఱ నుండిన, కృతకృత్యుని దేవబృంద ♦ కీర్తితు నజునిన్. 516

క. అమితౌజసు శాంతధనుం, గమలజుఁ గని భక్తి దనరఁ ♦ గా రాముఁడు నా
మమును స్మరించి నమస్కృతి, మమతం గావించెఁ "బాహి♦మా" మనుచుఁ దగన్.

తే. పాదములమీఁదఁ బడియున్న♦పరశురాము
నెత్తి యాశీర్వదించుచు ♦ నెలమి మిగుల
వత్స, కుశలంబె మీకు నే♦వనిఁ దలంచి
వచ్చినాఁడవో తెల్పుమా ♦ వాంఛితంబు. 518

క. ఫలియింపఁ జేయువాఁడను, ఫలమును బొందంగఁ దగిన♦వాంఛితమేనిన్
ఖలశమనా, పరశుధరా, విలయకరాత్యంతభక్త ♦ వేగమ యనినన్. 519

క. తనపితృవృత్తాంతంబును, మనుజాధిపుచరితమును స♦మంజసభణితిన్
వినిపించెఁ బరశురాముఁడు, వనజభవుం డటఁగియు విని ♦ వార్తను దానిన్. 520

క. పరిణామసుఖావహుఁ డా, పరశుధరుం గాంచి పలికె ♦ వనజోద్భవుఁ డీ
శ్వరభక్తవర్య వత్సా, పరుషంబుగఁ గానఁబడియెఁ ♦ బ్రతినయు నాకున్. 521

తే. దుర్లభం బది క్రుధచేతఁ ♦ దోఁచినట్లు, చేసినాఁడవె యివు దున్న♦సృష్టి యెల్లఁ
గరుణచే వత్స, నాచేతఁ ♦ గల్పితంబు, గాఁగఁ జూపట్టుచుండు జ♦గంబునందు; 522

క. శ్రమపడి సృజియించితి లో, కము దీని వినాశితంబు ♦ గాఁ జేయఁగ నే
మము సేసినాఁడ వయ్యో, క్షమ యించుకయైన లేమ ♦ గా నీమదిలోన్. 523

చ. ఇరువదియొక్కమాఱు లవ♦నీశులఁ జంపి పరాక్రమంబునన్
ధరణి విభావ యై తనరఁ ♦ దావకవాక్యము చేయఁ బూనె; నో
పరశుధరా, యొకండు నర♦పాలుఁడు చేసినతప్పిదంబు న
వ్వరమునికైన యప్పరిభ♦వంబును సృష్టిని జంపఁ బాడియే. 524

ఉ. క్ష్మాసుర భావ పైశ్య పద♦జాతసమన్వితమై యపూర్వమై
భాసిలుసృష్టి యిద్ది హరి♦వంకను పుట్టును గిట్టుచుండు నో
భూసురడింభకా, విఫల♦భూతము గాదు భవత్ప్రతిజ్ఞ యా
యానము నొంది సిద్ధి యగు ♦ నయ్య భవుం గన నేఁగు మిప్పుడే. 525

మ. శివలోకంబున కేఁగి యాహరుని సం♦సేవించి భక్త్యున్నతిన్
భవునాజ్ఞం గను; మీశకింకరులు దు♦ర్వారుల్ మహీనాథ లీ
శవరప్రోన్నతు లుండు రవ్వనుమతి♦శవ్రాతముం జంపఁగా
శివునాజ్ఞం గొనకున్న నెవ్వ రిల సం♦సిద్ధక్రియుల్ బాలకా. 526

వ. కావున దివ్యామోఘకవచంబును, దురాసదంబు లగుశక్తిప్రముఖాయుధంబులను ధరించునుపాయంబు వెదకి జయబీజంబు సంపాదింపుము. త్రైలోక్యవిజయకవచంబు పరమాద్భుతం బది యత్నంబున సంపాదింపఁదగు. సురాసురుల కది దుర్లభంబు. శంకరుండు నీసుగుణంబులకుఁ బ్రసన్నుం డగు. స్వభావకరుణాకరుండు దీనవత్సలుండును నగుసదాశివుండు నీయెడం గరుణించి దివ్యపాశుపతంబునుగూడ నొసంగు. నిస్సంశయం బని పరమేష్ఠి యెఱింగించుటయు. 527

పరశురాముఁడు శివలోకంబునకుఁ బోవుట.

క. చతురాస్యుం డిటు తెల్పిన, నతిశయమోదమున నజున♦ కభివాదనసం
తతుల నొనరించి వేగమ, శితిగళులోకంబుఁ జూడఁ♦ జిత్తం బలరన్. 528

క. శతధృతిలోకముపైన ని,యుతసమయోజనము వేఁగ♦ నొగి లక్ష్యం బై
వితతంబు విలక్షణ మ,ప్రతిమమ్మును నగుచు మిగుల♦ భాసిలుదానిన్. 529

సీ. వైకుంఠ పవనస్య♦భాగమందును వామమునను గౌరీలో♦కమును ధ్రువునకు
వాసార్హమహాలోక♦వరము క్రిందుగ నుండ సర్వలోకోర్ధ్వసం♦స్థంబు గాఁగ
వలరారు శివలోక♦ మతితీవ్రయోగతపశ్శక్తిగతి గల♦ పరశురాముఁ
డచటఁ గనుంగొనె♦ నయ్యది యుపమానరహిత మై సౌఖ్యవా♦రాశి యగుచుఁ
తే. దనరు చుండును యోగీంద్ర♦తతులు సిద్ధ
పాశుపతులును గోటిక♦ల్పతపములను
సిద్ధు లై యున్న మౌనులు♦ చేరి యుండ
నొప్పు; నయ్యది స్తుత్య మై♦ యుండు నవుడు. 530

క. సురభూజ కామధేనువి, సర మెల్లెడఁ గ్రాలుచుండ♦ శంకరయోగ
స్ఫురణభవం బై యలరుచుఁ, బరినుత మై యొప్పుదాని♦ భవవాసంబుల్. 531

చ. కనుఁగొనె నద్ది శిల్పిజన♦ కాండగురుం డగువిశ్వకర్మ య
య్యనుపమవర్తనంబుఁ గల♦ నైన నెఱుంగఁడు; సృష్టి చేయ నే
ర్చునె? ఘనపద్మరాగమణి♦ శోభితచారునరశ్మితంబులం
దనరు సముల్లసన్మణివి♦తానపువేదికలన్ ఘనంబుగన్. 532

చ. కనకమణీవినిర్మితముఁ ♦ గమ్రము నై తగు సాల మొప్ప శ్రీ
రనిభము స్వచ్ఛమున్ గగన ♦ రాజితమున్ నవపద్మరాగర
త్ననిచయభంగికంబును ని ♦ తాంతఘనంబును నై తనర్చి పా
వనతమ మై చెలంగు శివ ♦ వాసముచే మునికాండయుక్తిచేన్. 533

ఆ. దానియంతరమునఁ ♦ దగు సౌఖ్యభవనంబు, మణివినిర్మితంబు ♦ మహితవిభవ
సంయుతంబు నగుచు ♦ సాంద్రసింహద్వార, శోభితంబు దానిఁ ♦ జూచె నతఁడు.

సీ. వికృతరక్తాక్షు లై ♦ విషమదంతాస్యు లై దగ్ధశైలోపమ ♦ తనువు లలర
బలపరాక్రమయుక్తిఁ ♦ బ్రబలి విభూతిభూషితసర్వదేహు లై ♦ చెలఁగి వ్యాఘ్ర
చర్మాంబరంబుల ♦ జానుగ ధరియించి శూలపట్టిసముల ♦ సొరిదిఁ దాల్చి
బ్రహ్మతేజంబునఁ ♦ బరిఢవిల్లుచు నున్న ద్వారపాలకుల ని♦ద్దఱను జూచి

తే. మదిని భీతిల్లి ధైర్యంబు ♦ మఱియు నూని
వినయవినమితగాత్రుఁ డై ♦ వితతభక్తి
యలరఁ బలికె నమస్కార ♦ మార్యులార
శివుని జూడంగ నిపుడు వ♦చ్చితిని బ్రీతి. 535

ఉ. శంకరునాజ్ఞ నొంది శివు ♦ సన్నిధికిం గొని పొందు నన్ను నా
శంకరకింకరుల్ చని వి♦శాలసభాంతరపీఠసంస్థితున్
బంకజనాభజిష్ణుముఖ ♦ భాసురపార్శ్వుని గాంచి చెప్ప నే
ణాంకుఁడు రా ననుజ్ఞ నిడ ♦ నప్పుడ వారలు వచ్చి రామునిన్. 536

క. కనుఁగొని భక్తవరా, యీ,శునియానతి యయ్యె రమ్ము ♦ శుభ మగు నీకుం
జను మిఁక లోని కటం చని, పనుపం జని కనియె దివ్య ♦ పర్యంకమ్మున్. 537

తే. సిద్ధచారణముఖ్యసం ♦ సేవితంబు
నగుచు వెలుఁగొందుసభలోన ♦ నమలపీఠ
మందు శాంతాత్ముఁ డై యొప్పు ♦ నట్టివానిఁ
జంద్రశేఖరుఁ ద్ర్యక్షుని ♦ సత్త్వశాలి. 538

తే. వ్యాఘ్రచర్మాంబరుని త్రిశూ ♦ లాభిశోభి, తకరు భస్మావలేపను ♦ దాంతునాగ
యజ్ఞసూత్రవిరాజితు ♦ నాత్త విమల, భవ్యవిజ్ఞానపూర్ణుని ♦ భవహరు హరు.

చ. వనరుహమిత్త్రకోటిరుచి ♦ భాసురుఁ బంచముఖున్ సుశాంతభ
క్తనివహరక్షణాదరు న♦ఖండవిభూతియుతుం బ్రలంబదో
ర్వనుతలశాభిశోభితుని ♦ బ్రీతినరిత్పతి, జ్ఞానయోగముల్
మునులకుఁ దెల్పు చుండుగురు♦ముఖ్యుని శంకరు లోకశంకరున్. 540

క. యోగీంద్రప్రమథనుతుఁ, భోగివిభూషణుని రుద్రు ♦ భూతప్రముఖ
ప్రాగల్భ్యస్తవమోదితు, నాగలసచ్చర్మధరుని ♦ నాకావృతునిన్. 541

ఆ. కాంచి వందనములు ♦ కడుభక్తిమెయి సల్పి, వామదక్షభాగ♦భాసమాను
లైనకార్తికేయ ♦ హస్తీంద్రముఖులకు, వందనము లొనర్చి ♦ పరశుధరుఁడు. 542

వ. నందీశ్వర మహాకాళ వీరభద్రులకు నమస్కారంబులు సలిపి శివభుజాంతరంబున నలరుచు శతభుజంబుల భాసిల్లు దుర్గను గొనియాడి నమస్కరించి శంకరుం గనుంగొని గద్గదస్వరంబున నిట్లని వినుతించె. 543

పరశురాముఁడు శంకరుని వినుతించుట.

తే. విభుఁడ వై వ్యాపకుండ వై ♦ విశ్వరూప
ధరుఁడ వై యవ్యయుండ వై ♦ తత్త్వనిలయ
మూర్తి వై సృకపాలంబుఁ ♦ బూని తాల్చి
వెలయునీ కిదె నతితతి ♦ విషమనేత్ర. 544

వ. మహాత్మా, సర్వలోకవిభుండ వై బ్రహ్మాదిరూపంబుల సృష్టిస్థితిలయంబుఁ జేయుచుఁ గృపాసముద్రుండ వై వెలయు నిన్ను వేదంబులును స్తుతింప నసమర్థంబు లై యుండు. అవాఙ్మానసగోచరుండ వై నిరామయుండ వై యుండు నీకు నమస్కరించెద. శక్రాది దేవమునిమనుప్రముఖు లెఱుంగఁ జాలనినిన్ను సేవించెద. భవదీయాంశంబున జనించిన దేవతలు లోకంబుల సృజింతు రాలోకంబులు మరల నీయందు లీనంబు లగు. జగన్మయుండ వగు నట్టి నీకుఁ గైమోడ్పు లర్పించెద. తావకీనకోపసంభూతహవ్యవాహుండు లోకంబుల దహించు నట్టి హరుండ వగు నిన్నుఁ గొలిచెద. పృథ్వ్యంబుపవనానలాంబరయజ్వచంద్రసూర్యులు జగత్పూజ్యంబు లగునీరూపంబు లగు నట్టియజ్ఞరూపంబుగ నొప్పు నిన్ను వినుతింతు. కాలరూపుండ వై జగదాదికర్త వై జగన్మయుండ వై సర్వసాక్షి వై జగంబుల విలయంబు నొందించుచు రుద్రరూపధరుండ వై యుండు నట్టి కాలరూపుండ వగు నీకుఁ జేమోడ్పు లర్పింతు నని పలికి పరశురాముండు భక్తినిర్భరమానసుం డై శంకరుని పాదారవిందములకు వందనములు సేసిన సదాశివుండు వామకరంబున నతని లేవ నెత్తి యతని యుత్తమాంగంబునఁ దన కరం బునిచి యాశీర్వచనంబుల నతని సంతుష్టుం గావించి యంతికంబునఁ గూరుచుండ నియోగించి స్వకీయదయితాముఖకమలంబుఁ గాంచి సుస్మితముఖుం డై సాదరంబుగఁ బరశురామున కిట్లనియె. 545

ఉ. బాలక, యేకులంబు నతి♦పావనముం దగఁ జేయఁ బుట్టితో

శీల మదెట్టిదో మదిని ♦ జెందినకోరిక యెవ్విధంబొ నీ
వేల మదంతికంబునకు ♦ నిప్పుడు వచ్చితొ తెల్పుమా గుణ
శ్రీలలితా ఫలింపఁగను ♦ జేసెద నీ దగువాంఛితంబులన్. 546

చ. అని యడుగన్ భృగూద్వహుఁ డ♦హార్యశరాసను దివ్యపాద వం
దన కృతకృత్యుఁ డై మఱియుఁ ♦ దత్పదయుగ్మము స్వీయనేత్రసం
జనితజలప్రవాహమున ♦ సంస్నపనం బొనరించి లోకపా
వన గురునామశంకర భ♦వా యని పల్కె ముదంబుమీఱఁగన్. 547

పరశురాముండు శంకరునితోఁ దనయభీష్టమును దెల్పుట.

క. జమదగ్నిసుతుఁడ భృగువంశమునన్ జనియించినాఁడ ♦ శంకర మన్నా
మము రాముఁ డనుచు నొప్పును, మిముఁ గొల్వఁగవచ్చినాఁడ♦మేలగు ననుచున్.

క. వచ్చినకార్యము నించుక, ప్రొచ్చెము లేకుండఁ దెల్పఁ ♦ బూనితి వినుఁడీ
సచ్చరితా, యది సఫలం, బిచ్చుట నగు నంచు మదిని ♦ నెన్నదఁ జుండీ. 549

తే. వేఁటనెపమున వచ్చిన ♦ విశ్వపతికిఁ
గార్తవీర్యున కొనఁగె నో ♦ కాలకంఠ
యాతిథేయసత్కారమ♦ర్హ మగురీతి
శాంతి ఘనుఁ డై నజమదగ్ని♦నంయమిపతి. 550

చ. మనుజవరేణ్యుఁ డింతయును♦మానము భీతియు నైన లేక మ
జ్జనకుని మందబుద్ధి యయి ♦ చంపెను ధేనువు నంత మొందున
మ్మునిపతిఁ గాంచి దుఃఖమున ♦ మున్గి స్వలోకముఁ జేరఁ బోయె న
జ్జనపతి యించుకంతయును ♦ శాంతము నొందఁడు కాలకంధరా. 551

చ. మునిపతి ప్రేతనాథుపుర♦ముం గన నేఁగెఁ గటా యటంచు న
మ్మనమున నెంచ కేఁగె భట♦మండలముం గొలువంగ రాజు మ
జ్జననియు నేడ్చె నప్పు డట ♦ సర్వవిదుం డగునాభృగుండు నం
జనితకృపాతిరేకమునఁ ♦ జయ్యన వచ్చెను మమ్ముఁ జూడఁగన్. 552

తే. వనమునకుఁ బోయి యున్న నే ♦ వచ్చినాఁడఁ
దమ్ములును దల్లి వలవింప ♦ దారుణంపుఁ
గృత్యమును రోసి భృగువును ♦ సత్యశీలుఁ
డాట బ్రదికించె నృపతికా♦ర్యం బెఱింగి. 553

వ. భృగుమహర్షి మాయాశ్రమంబునకు రాక మున్నె ప్రతిజ్ఞ యొనరించినాఁడ. తల్లి నూరడించుచు నిరువదియొకపర్యాయము లురస్తాడనంబుఁ జేసికొంటివి గాన

నన్ని పర్యాయము లఖిలక్షత్త్రియులఁ జంపెద నంటి. తత్ప్రతిజ్ఞ నెఱవేర్ప
మీరు దక్క వేఱుశరణంబు లే దని వచ్చితి నని పలుకుటయు నదాశివుండు. 554

దుర్గాపరశురాములసంవాదము.

చ. తనప్రియురాలి మోముఁ గని ♦ తా నవు డేమియుఁ బల్క కూరకుం
డిన మది విస్మయం బొదవ ♦ నేర్పునఁ బల్కె భవాని మౌనిరా
ట్తనయ యరాజకంబుగను ♦ ధాత్రిని జేయఁగఁ బూనినాఁడ వే
మని వచియింప వచ్చు నిఁక ♦ హా! భవదీయమనస్స్థిరత్వమున్. 555

చ. ఇరువదియొక్కమాఱు లవ♦నీశులఁ జంపెడుసాహసంబు భూ
సురతనయా మదిం దలఁపఁ ♦ జోద్యముగాఁ గనుపట్టు; నస్త్రసం
స్ఫురణము లేదు నీకు నని♦శూరుఁడు భూపతి సర్వసైన్యభీ
కరుఁ డలరారు నర్జునుఁడు ♦ కావున నెట్టులు సాధ్యమౌఁ గటా. 556

తే. ఎవనిభూభంగలీలగ♦రువము దక్క, రావణాసురునంతటి ♦ రాక్షసుండు
చనియె నట్టినహస్రాక్షు♦నుని భయంబు, దక్క చంపెద నంటివే ♦ యుక్కు మీఱి.

క. అతనికి దత్తాత్రేయుం, డతిశయఫలదంబు నైన ♦ యట్టికవచమున్
బ్రతిమాల నొసఁగె వైష్ణవ, మతిభీకరవైరి మృత్యు ♦ వద్ది తలంపన్. 558

క. అరిభీకరశక్తియు నీ, యిరుసాధనముల నొసంగె ♦ నెట్టు లతని భీ
కరమూర్తిఁ జంపఁబూనితి, వరుదగు నీప్రతిన యెట్టు ♦ లౌనో యెఱుఁగన్.

క. ఎక్కార్యమైన శంకరుఁ, డొక్కఁడె తీర్పంగ నోర్పు ♦ నోపెడు నొరు లిం
కొక్కరుఁ జాలరు నీ వెటు, లిక్కార్యముఁ బూనినాఁడ ♦ వెఱుఁగక చెపుమా.

తే. నీ వొనర్చిన ప్రతిన ని♦క్కాభవజారి, తీర్ప నోపెడు నని పల్కు ♦ దేవి యనుమ
తిని శుభస్కరవాక్యంబు ♦ దేవదేవుఁ, డాత్మభక్తునితోఁ బల్కె ♦ నవుడు ప్రీతి.

శంకరుఁడు పరశురామునకు దివ్యాస్త్రము లిచ్చుట.

చ. ఇది మొద లాత్మజన్ముఁడు న♦హీనబలాఢ్యుఁడు నాకుమారుతో
మదిఁ దలఁపన్ సమానుఁడవు ♦ మాట లిఁకేటికి మంత్ర మిత్తు న
య్యది యమరాళికైనఁ బడ♦యంగ నసాధ్యము పేర్మి నీ కొసం
గుదుఁ గవచంబు సిద్ధిదము ♦ కోరిక లన్నియుఁ దీఱు నీ కిఁకన్. 562

క. అవలీలఁ గార్తవీర్యు న, చివయుతముగ నొంపఁ గలవు ♦ సిద్ధము వక్షా
న్నృపరవిహీనమ్ముగఁ జే, యవలయు ననుకోర్కె దీఱు ♦ నని పలికె వెసన్. 563

సీ. నారాయణాగ్నేయ ♦ వారుణవాయవ్య గాంధర్వజృంభణ ♦ గారుడాది
దివ్యాస్త్రములును శ♦క్తియు శూలగదలును దండంబు మొదలగు♦చండశస్త్ర

వితతి నొసంగిన ♦ వేడ్క సమంత్రకముగ దాని గ్రహియించి ♦ మోద మంది
శంకరగణపతి ♦ స్కందదుర్గాంబల కభివాదనము చేసి ♦ యాశిషముల
తే. సందిపుష్కరతీర్థంబు ♦ నందుమంత్రకవచములను జపించువే♦డ్క మదిఁ బొదలఁ
బోయి జపియించి సాధించి ♦ భూతలపతి, సైన్యపరివారయుతముగఁ ♦ జంపివైచి.
క. మునమునఁ దలఁచినకార్యం, బును సఫలము గాఁగఁ జేసి ♦ పురుషవరేణ్యుం
డనఘుఁడు నగు రాముఁడు చనెఁ, దనయాశ్రమసీమ కెలమి ♦ దనరారంగన్.

త్రైలోక్యవిజయకవచప్రశంస.

చ. అనుచు వసిష్ఠమౌనివరుఁ ♦ డాడిన నాసగరప్రజావిభుం
డనియె మహాత్మ, రామకథ ♦ నంతయు వింటి మనంబు తృప్తినొం
దెను గవచంబు భక్తి వినఁ ♦ దీవరపెట్టుచు నున్న దిప్డు నా
మనము ప్రసన్నచిత్తమున ♦ మామక వాంఛను దీర్పవే మునీ. 566
తే. అట్టి త్రైలోక్య విజయాహ్వ♦యంబు గాన
వినఁగ వేడుకవుట్టెడు ♦ వేగ తెల్పు
మంచుఁగోరెడు భూపతి ♦ కామహాత్ముఁ
డనియె నీభంగిగా సుస్మి♦తాస్యుఁ డగుచు. 567
చ. వినుము కుమార, దివ్య మయి ♦ విశ్వహితం బయి యద్భుతంబు నై
తనరెడు సద్ధిమంత్రమును ♦ దాదృశ మై యలరారు సాధకా
వసచణ మైనమంత్రమును ♦ వర్ణన చేసెద నాలకింపుమీ
జనుఁ డెవఁడేని భక్తిమెయి ♦ సన్నుతరీతి జపింప సిద్ధుఁ డౌ. 568
తే. పార్థివేశ, 'గోపీజన' ♦ పదముతోడ
'వల్లభాయ' యటంచను ♦ పదముఁ గూర్చి
కడను 'స్వాహా' యటన్న య♦క్షరయుగంబు
సంయుతముసేయ మంత్ర మౌ ♦ సకలదంబు. 569
క. పదియక్షరములు రాజిలు, సది భుక్తిని ముక్తి నొసఁగు ♦ సద్దానివిధం
బెద నెఱిఁగి యుంట మే లగుఁ, బదిలమ్ముగ నమ్మి యుండు ♦ పార్థివనాథా. 570
క. దానికి సదాశివుండే, మౌనియు ఛందస్సు పంక్తి ♦ మాధవుఁడు సదా
గానరతుం డగుకృష్ణుఁడు, జానుగ దేవత యటంచు ♦ శాస్త్రము పలుకున్. 571
క. వినియోగం బఖిలాప్తికి, ననుమానం బేల దీని ♦ యంతటిమంత్రం
బును జూడఁ జాల మవనిన్, గను మిఁకఁ ద్రైలోక్యవిజయ ♦ కవచమురీతిన్. 572
తే. కవచమునకుఁ బ్రజాపతి ♦ యవు ఋషి యగ

తి యనుఛందస్సు పొలుపారు • దీని కెలమి
దేవుఁ డగును రాజేశ్వరుం • డీవిధంబు
సకలవిజయాప్తి కై పొల్చు • నగరభూప. 573

సీ. నాశిరస్సును రక్ష•ణము సేయుఁ బ్రణవంబు శ్రీకృష్ణునకు నమ•స్కృతి యొనర్తు
నిలను గపాలంబుఁ • గృష్ణుండు గాపాడు నయనంబులను గాచు • నలిననేత్రుఁ
డై నకృష్ణుఁడు ప్రేమ • హరి నాదు భ్రూలతఁ బాలించుఁ బ్రణవసం•వర్క మైన
గోవింద శబ్దంబు • శ్రీవిభవంబునఁ బాలించు నాసికఁ • బ్రమదమునను
తే. గమ్రగోపాలమంత్రంబు • గండతలముఁ, గాచుఁ గ్లీంబీజయుతముగఁ•గ్రాలుకృష్ణ
మంత్ర మయ్యాదిశ్రోత్రయు•గ్మమును బ్రోచుఁ, గల్పతరు వెట్టులట్టుల•ఖండకరుణ.

వ. శ్రీబీజయుక్తం బగుకృష్ణమంత్రం బోష్ఠద్వయంబును, సప్రణవగోపీశమంత్రంబు దంతసముదయంబును, శ్రీకృష్ణత్ర్యక్షరమంత్రరాజంబు రదచ్ఛదంబును, సవ్యాహృతశ్రీకృష్ణమంత్రంబు జిహ్వికను, రామేశ్వరమంత్రవర్యంబు తాలువులను, రాధికేశ్వరమంత్రంబు కంఠంబును, గోపీగణేశమనుశ్రేష్ఠంబు గ్రీవాభాగంబును, సప్రణవం బగుగోపీశమనువు స్కంధంబులను, గిశోరవేషమంత్రంబు పృష్ఠభాగంబును, ముకుందమంత్రం బుదరంబును, మాయాలక్ష్మీ కామరాజబీజత్రయం బాదియందుఁ గలకృష్ణమంత్రంబు కరంబులను, ప్రణవసమన్వితవిష్ణుమంత్రంబు బాహుయుగ్మంబును, ప్రణవమాయాబీజపురస్సరంబును స్వాహాంతంబును నగు భగవన్మంత్రంబు నఖవ్రజంబును, నమోనారాయణా యను దివ్యమంత్రంబు నఖరంధ్రంబులను, సప్రణవమాయాలక్ష్మీబీజత్రయపద్మనాభమంత్రంబు నాభిస్థలంబును, సప్రణవసర్వేశమంత్రంబు కేశపాశంబును, నమఃపూర్వకకృష్ణమంత్రంబు బ్రహ్మరంధ్రంబును, మాధవమంత్రంబు ఫాలంబును, సప్రణవమాయాశ్రీబీజత్రయరసికేశమంత్రంబు కటిప్రదేశంబును, నమశ్శబ్దపురస్సరం బగుగోపీజనేశమంత్రం బూరుద్వయంబును, సప్రణవనమశ్శబ్దపూర్వకదైత్యనాశనమంత్రంబు జానువులను, యశోదానందనమంత్రంబు జంఘాకాండంబును, రాసారంభప్రియమంత్రంబు స్వాహామాయాబీజాంతంబు మనస్సును, బృందాప్రియమంత్రంబు సకలాంగంబులను గాపాడవలయు. పరిపూర్ణమనస్సహితుం డై కృష్ణుండు ప్రాగ్దిగ్భాగంబును, గోలోకనాథుం డాగ్నేయంబును, బూర్ణబ్రహ్మస్వరూపుండు దక్షిణాశను, కృష్ణ, హరి, గోవింద, రసికేశ్వర, బృందావనప్రియులు నైరృత్యాదిదిక్కులను, బృందాప్రాణేశ్వరుం డూర్ధ్వభాగంబును, బలిధ్వంసిపాతాళంబును, జలస్థలాంతరిక్షంబుల

నృసింహాఖ్యుండును, జాగ్రత్స్వప్నంబుల మాధవుండును, సర్వాంతరాత్మయు నిర్లిప్తుండును నగు భగవంతుండు సర్వకాలసర్వావస్థల నన్నుఁ గాపాడు నను నిది సర్వాఘౌఘవినాశనం బగుత్రైలోక్యవిజయకవచంబు. శివునివలన మున్ను వింటి నియ్యది యెవ్వరికి నీయఁదగదు. ఎవ్వఁడు గురుపూజ నొనరించి భక్తిచేతఁ గంఠబాహుస్థలంబుల నందైన ధరించు నతండు విష్ణువే యగు. నిస్సంశయంబు. అతనియింట లక్ష్మీసరస్వతులు నివసింతు రతండు జీవన్ముక్తుం డగు. కోటి వర్షంబులు భగవదారాధనంబువలనఁ గలుగుఫలంబు గలుగు. రాజసూయ సహస్రంబులు, వాజపేయశతంబులును, సకలమహాదానంబులును, భూప్రదక్షిణంబును, జేసినపుణ్యం బీకవచపఠనపుణ్యైకాంశంబు నైనఁ బోలదు. వ్రతోపవాసనియమస్వాధ్యాయాధ్యాపనంబులును, సర్వతీర్థస్నానంబులును దీని యం దేకాంశఫలంబు నీయంజాలవు. శ్రీహరిదాసభూతుండును, సిద్ధుండును, దేవతుల్యుండును నగు. ఎవండు సిద్ధకవచుండై మంత్రంబును దశలక్షవారంబులు జపించు నతండు దిగ్విజయంబు నొందు. రాజ్యంబును గాని శిరస్సును గాని ప్రాణంబులు గాని యిచ్చిన నీవచ్చుం గాని దీని నితరుల కీయఁ జనదు. సగరభూపాలకా, నిన్ను రక్షించుపొంటె దీని వచించితి. దీని ధరించి చక్రవర్తి వగు మని వసిష్ఠుండు పలుకుటయు సగరుం డిట్లనియె. 575

—— మృగీమృగసంవాదమును బరశురాముండు వినుట. ——

క. మునినాథ, భవదనుగ్రహ, మునఁ గృతకృత్యుండ నైతి ♦ ముఖ్యం బగునీ
ఘనకవచ మొసఁగితిరి భూ, మిని స్వేచ్ఛగ నుండువాఁడ ♦ మించెదుశక్తిన్. 576

తే. అస్త్రముల నార్వుఁ డతికృప ♦ నమర నొసఁగెఁ
గవచ మొసఁగితి రిపు డీరు ♦ కాన సకల
వాంఛితంబులు దీఱె న ♦ న్పరశురాము
చరితమును జెప్పవే నాకు ♦ సంయమీంద్ర. 577

క. కృతవీర్యతనయు నెవ్విధి, మృతి నొందఁగఁ జేసె యుద్ధ ♦ మెవ్విధిఁ జెల్లెన్
హితుఁ డగు హరునకు రాముఁడు, క్షితిపతి దత్తమునివర్యు ♦ శిష్యుండు గదా.

క. ఇరువురు విక్రమధుర్యులు, సరిపోలువఁ దగినవారు ♦ శస్త్రాగ్నులతో
దుర మెట్లు సల్పిరో ముని, వర! పరశుధరుం డ దెట్లు ♦ వైరిఁ దునిమెనో. 579

క. అని యడిగిన మునివరుఁ డి, ట్లనియెం బృథ్వీశ, చరిత ♦ మది పాపహరం
బును శ్రోతవ్యమ్మును నా, వినిపించెద సంగరంబు ♦ విధ మెల్లఁ దగన్. 580

చ. హరముఖనిర్జరచ్యుత మ ♦ హార్యము దిగ్విజయప్రదంబు నై

పరమము నై నయిక్కవచ ♦ వర్యము నొంది మహాముదంబునం
బరశుధరుండు భక్తి మెయిఁ ♦ బర్వతిచాపుని లోఁ దలంచుచుఁ
ధర శయనించుచుం ద్రిషవణం బగుస్నానము చేసి వార్చుచుఁ. 581

క. శతవత్సరములు నిశ్చిత, మతి యై పుష్కరముచెంత ♦ మాయావిభునిం
బ్రతిదినముం బూజించుచు, స్తుతులం దన్పుచు వసించె ♦ శుభతమనియతిఁ. 582

క. అకృతవ్రణుండు రాముస, కకలంకహరాంఘ్రిభక్తి ♦ ననుదినము సుమా
ఘుకుశాదివస్తుతతులఁ, సకలపదార్థములఁ దెచ్చి ♦ నరగున నొసఁగుఁ. 583

క. సతతంబు దృఢధ్యానన,హితమతి యయి రాముఁ డాశ్రయించెను గృష్ణుఁ
శతవత్సరతుణుఁ గల్మష, తతిహరు శ్రీరాధికేశు ♦ దరచక్రధరుఁ. 584

తే. ఇవ్విధంబున రాముం డ ♦ భీష్టసిద్ధి
కై శతాబ్దము లతినిష్ఠ ♦ గడలుకొనఁగఁ
దప మొనర్చుచు నొక్కనాఁ ♦ డుదయమునని
స్నానమున కేఁగె భక్తిఁ బుష్కరమునకును. 585

చ. కనియె మృగీమృగంబులను ♦ గాండధరుం డయి వ్యాధుఁ డేత్రఁ
వెనుకొన భీతిచేఁ గలఁగి ♦ వేగను పాఱి పిపానఁ దీర్పఁ దా
వనములఁ గ్రోల వచ్చి తమి ♦ వర్ధిలఁగా సరసీతటంబుపైఁ
జనియెడువాని నందు మృగ ♦ సాధ్వియు వెన్కని రాఁగ లేడియుఁ. 586

చ. చని యట నంశయం బడరఁ ♦ జల్లనివారిని గ్రోలుచుండఁగా
వెనుకని బాణచాపముల ♦ విక్రమనంపద రొప్పఁ దాల్చి వ
చ్చెను మృగయాతురుం డగుచుఁ ♦ జేరువ కల్లన వ్యాధుఁ డచ్చటం
గనియె భృగూద్వహుం డగుచుఁ ♦ గ్రాలెడు రాముని దీర్ఘబాహునిఁ. 587

తే. అతనిచెంగట నకృతవ్ర ♦ ణాఖ్యుఁ డనెడు
మిత్త్రుఁ డలరారు చుండంగ ♦ మిగులు తేజ
మలర నాసీనుఁ డై యున్న ♦ యనఘు రాముఁ
గాంచి భయకంపితాంగుఁ డై ♦ గర్వ ముడిగి. 588

చ. ఇతఁ డగు దుష్టనాశకుఁ డహీనబలాఢ్యుఁడు చెంత నున్నయీ
క్షితిసురుఁ డట్టివాఁడె యగుఁ ♦ జేయఁగ నేమియుఁ దోఁచఁ దక్కటా
గతి యిఁక నేమి నా కగు మృగంబులఁ జంపు ట దెట్లు వీర లు
న్నతభుజు లిట్లు చూడఁగ వినాశన మొందఁగఁ జేయ వచ్చునే. 589

తే. అనుచుఁ జింతించి యేమి సేయుంగ నేర

కచటఁ జాటునఁ గూర్చుండె ♦ వ్యాధుఁ డంత
మృగిని మృగమును రాముండు ♦ వెగడు పడుచు
వనములను గ్రోలుచుండంగఁ ♦ గనియె నచట. 590

చ. అరుదుగఁ దోఁచుచున్నయది ♦ వ్యాఘ్రము గానఁగ రాదు వ్యాధభీ
కరశితబాణచాపములు ♦ గానఁగ రా విఁక హేతు వెద్దియో
పరిచకితేక్షణంబులను ♦ వారిని గ్రోలెడు భీతి నొందు టె
క్కరణియొ తోఁచకున్నది మృ♦గంబుల కియ్యది నైజవృత్తియో. 591

మ. జలపానంబునఁ జంచలేక్షణవిలా♦సంబుల్ గనం జేసె భీ
తిలుటం దెల్పెడు నిద్ది కంప మమరెన్ ♦ దేహంబునం దంతటన్
జలముం గ్రోలుచు ఖేద మొందుటయునున్ ♦ జాతిస్వభావంబొకో
కలఁగం బాఱెడు నామనం బనుచు నే♦కాంతంబుగా నెన్నుచున్. 592

తే. తనదుమిత్త్రినితోఁ గూడి ♦ తత్తటమున
నధివసించెను సందేహ ♦ మందుమనను
తోన రాముండు మృగములు ♦ తోయపాన
విరతిమై వృక్షములనీడ ♦ విశ్రమించె. 593

వ. ఇట్లు విశ్రమించి యామృగంబులు రామునిం గాంచి నిర్భీతచిత్తంబు లయ్యె
నందు మృగి మృగంబులతో నిట్లనియె. 594

ఆ. ప్రాణనాథ, పరశు♦రాముండు నివసించె
నిందు నాతఁ డుండు ♦ నెంతవఱకు
నంతదనుక నుంద ♦ మాత్రియు భీతియుఁ
గలుగ కుండు మనకుఁ ♦ గలుగుసుఖము. 595

ఉ. ఈతఁడు చూచుచుండ బల ♦ మేర్పడ నిన్నును నన్నుఁ జంపఁగా
నాతతబాహుశౌర్యమున ♦ వ్యాధుఁడు వచ్చునయేని భస్మమై
భూతలమందుఁ దాఁ బడును ♦ బో యనఁ గాంతను జూచి యిట్లనున్
బ్రీతిమెయిం గురంగము వి♦భీతిని బాపెడువల్కు లొప్పఁగన్. 596

చ. ఎఱుఁగుదు నిమ్మహామహుని ♦ యేత్తెఱ యెల్లను ముందుముందె యే
యుఱగొఱ లేక పొల్పు నితఁ ♦ డద్భుతవీర్యుఁడు చెంత నున్న వాఁ
డతిముఖి వ్యాఘ్ర మొక్కటి య♦హంకృతిఁ బైఁ బడ రామునత్కృపన్
గఱకునఖంబులం బడక ♦ క్రమ్మఱఁ బుట్టినయట్లు తా మనెన్. 597

క. ఘనుఁ డితఁడు పరశురాముఁడు, జనపతి కృతవీర్యసుతుఁడు ♦ శౌర్యఘనుం డి

తనితండ్రి నలఁతిచూపునఁ, గనుఁగొని మ్రందింపఁ బ్రతినఁ ♦ గడఁకం జేసెన్. 598

ఆ. ఇరువదొక్కమాఱు ♦ లుద్ధతరశౌర్యంబు
దనర భూపగణము ♦ దారుణంపుఁ
బరశుధారఁ దునుము ♦ వాఁడ నం చని దాని
పూర్తికయి యితండు ♦ పోయి యజుని. 599

వ. భక్తిపూర్వకంబుగాఁ గాంచి నమస్కరించి తనకార్యం బెఱింగించిన నవ్విరించి యాలోచించి శివలోకంబున కరుగ నియమింప వేగంబ కైలాసంబునకుం జని తనయుదంతం బంతయు నెఱింగింప మహాదేవుండు భక్తవత్సలుండు గావున సీతనికి శ్రీకృష్ణమంత్రంబు సభేద్యకవచంబును, స్వీయపాశుపతంబును మఱియు ననేకాస్త్రంబులు నొసంగె. తదనుజ్ఞాతుండై యాతం డిందు శ్రీకృష్ణకవచంబును జపించుచున్నవాఁడు. శతవర్షంబులు గతించె, ఇంకను సిద్ధి గా కున్నయది. దీనికిం గారణం బెఱింగించెద నాకర్ణింపుము. 600

క. ప్రమదా, విను భక్తియుఁ ద్రివిధముగను నలరారు చుండు ♦ ధాత్రీస్థలి ను
త్తమమధ్యమాధమంబులఁ, గ్రమమున నెఱిఁగింతు వాని ♦ గారవ మొప్పన్. 601

వ. శివ, నారద, శుకాంబరీష, రంతిదేవ, మారుతి, బలి, విభీషణ, ప్రహ్లాదుల భక్తి యుత్తమ మని చెప్పఁబడు. వసిష్ఠాదిమౌనులయు మన్వాదులయు భక్తి మధ్యమం బని చెప్ప నొప్పు. నిరతానుష్ఠానపరుం డౌట సీరామునిభక్తి మధ్యమం బని యెన్నఁదగు. ఈతం డహరహంబు గోపీశ్వరుని సేవించుచుండును గాని సిద్ధి లభింపదయ్యె నని మృగం బెఱింగించిన మృగి సంతుష్టహృదయ యై యిట్లనియె. 602

క. పలు కిది యలౌకికంబుగ, నలరెడు నోనాథ, యిట్టి ♦ యమలజ్ఞానం
బలవడె నెట్టులు నీ కది, తెలుపుము విన వేడుకయ్యెఁ ♦ దృప్తిగ నాకున్. 603

క. అన విని మృగ మిట్లను నో, వనితా చపలాయతాక్షి ♦ వచియింతుఁ దమిం
విను జ్ఞానము పుణ్యవశంబున నే జనియించు నట్టి ♦ పుణ్యముఁ గలిగెన్. 604

చ. పరమతపోధనుండు భృగు ♦ వంశపయోనిధిశీతరశ్మి యై
పరశుధరుండు పుణ్యమతి ♦ భక్తవరుండును గాన నిందు న
చ్చెరువుగ దర్శనం బొదవె ♦ చెందెను జ్ఞానము నన్నుఁ గృష్ణభ
క్తిరతునిదర్శనంబుఁ గడ ♦ తేర్పఁగఁ జాలదె భామినీమణీ. 605

వ. మఱియు సీభార్గవుండు మునిజనపూజ్యుండు వినుము. 606

క. గురుశుశ్రూషణ మొనరిచి, వరమంత్రప్రాప్తిచేత ♦ భాసిల్లెడు నీ

పరశుధరుని దర్శనమున, నరుఁడే జ్ఞానంబు పొందు ♦ టబ్జాతముఖీ. 607

ఆ. ఎల్లలోకములను ♦ నెయ్యెడ జరగునో, చెప్పఁ జాలి యుండి ♦ చిత్రతరము
నాఁగఁ దోఁచుజ్ఞాన ♦ మీగతి లభియించెఁ, గాన నితనిచరిత ♦ గాన నయ్యె. 608

క. ఇతనిచరితంబు పావన, మతిలోకం బాదరమున ♦ నతిభక్తి వినం
గృతపాపంబులు తొలఁగు సు,గతి కరబదరంబు నగుచుఁ ♦ గనఁబడు నబలా. 609

తే. విమలవిజ్ఞాన మనునది ♦ వెలఁది యుత్త
మంబుగా నేను జెప్పిన ♦ మాటరీతి
భక్తి యొనఁగూడదేని యె♦వ్వరున నైన
సిద్ధి యొనఁగూడ దేమని ♦ చెప్పవాఁడ. 610

సీ. కవచంబు మంత్రయు♦క్తంబుగానియుతాబ్దములు జపియించిన ♦ జలజనయన
సిద్ధింపఁ జాల దీ♦బుద్ధిమంతుఁ డగస్త్యు నాశ్రమంబున కేఁగి ♦ యతనికరుణఁ
గృష్ణామృతస్తోత్ర ♦ మెపుడు పొందునో యుత్తమం బగుభక్తి క్ష♦ణంబునందె
పొందు నీతని నప్పు♦పొలుపొంది నంసిద్ధకవచుండు నగు నయ్య♦గస్త్యుఁ డభయ

తే. దుండుఁ దత్త్వార్థవేత్తయు ♦ దోషరహిత
వత్సలుండును నగుఁగాన ♦ వలసినట్టి
దాని నుపదేశ మొగిఁ జేయు ♦ మాన కిపుడె
పోయి కృష్ణామృతస్తోత్ర♦మును గొనఁ దగు. 611

వ. ఆదివ్యస్తోత్రంబు కృష్ణనామగ్రథితం బై యుండుఁ గావున నాకృష్ణప్రేమామృతస్తోత్రమును బఠించిన మహామతిమంతుఁ డగు. ఆమీఁద నంసిద్ధకవచుం డై హైహయాధిపతిని సపుత్త్రబాంధవసచివమిత్త్రపరివారంబుగ నడంచి యిరువదొక్కసారులు భూస్థలంబును క్షత్త్రియవిరహితంబునుగాఁ జేసి విజయంబు నొందు నని మృగంబు చెప్పె నని వసిష్ఠుండు పలుకుటయు సగరభూపాలుండు.

— మృగము మృగితోడఁ దనపూర్వజన్మచరిత్రము చెప్పుట. —

చ. నుతచరితా, మహర్షిపర ♦ నూతనసత్కథ లెల్లఁ బ్రీతిచే
మతివిభవంబు గొల్ప బహు♦మానమునన్ వచియించుచుంట నా
కతిముద మయ్యె నంత మృగి ♦ యాత్మవిభుం గని రాముగాథ నే
గతి వినఁ బ్రశ్న చేసె వినఁ ♦ గౌతుక మయ్యెడు దానిఁ దెల్పవే. 613

ఆ. అనిన విని వసిష్ఠుఁ ♦ డవనీశపుంగవ, వినుము తెల్పువాఁడ ♦ వేడుకలరఁ
బ్రాణవిభుఁడు తెల్పెఁ ♦ బతికిఁ గాంతయు నిట్లు, జన్మముక్తిదంబు♦చరిత మిద్ది.

చ. ఎవనినుదర్శనం బఘము ♦ నెల్లను బాపి యతీంద్రియార్థసం

భవ మగు నట్టిజ్ఞానమును ♦ భాసిలఁ జేసెనో యట్టిపుణ్యరా
శి వసుధ నింటిమే యఖిల♦ సిద్ధులు గల్గు న దెట్టికర్మమే
భవమునఁ జేయు నీచ మగు ♦ పాపుజన్మ మి దెట్లు గల్గెనో. 615

తే. ఇట్టిపశుజన్మ మెబ్భంగి ♦ నిద్దతికిని
సంభవించెనో తెల్పుమా ♦ సరగున ననఁ
బ్రాణనాయికతో నిట్లు ♦ పలికె స్వీయ
చరితమును జెప్పఁ గౌతుక ♦ మరుదుగఁ దగ. 616

క. వనితారత్నమ, తెల్పెద, వినుమీ మృగజన్మ మొందు ♦ విధ మెల్ల భవం
బనయము కారణ మగు నీ, జనిభావంబునకు ఘోర ♦ సంసారమునన్. 617

వ. సదసద్భూరికర్మములవలన జీవంబునకు స్మృతి గలుగుచుండు. ఇంక నాజన్మ
స్థితి నెఱింగించెద. 618

క. మునిసముదయసేవిత మై, తనరారెడు ద్రవిడజనప♦దంబున మును నే
జనియించితిఁ గౌశికుఁ డను, మునిగోత్రము గల్గు విప్ర♦ముఖ్యునియింటన్. 619

తే. సకలశాస్త్రవిశారదుం ♦ డకలుషమతి, పూతచరితుండు శివదత్తుఁ ♦ డాతఁడె పిత
యయ్యె నాకంటెఁ బెద్దవా♦రైరి ముగురు, సకలసద్గుణసంయుతుల్ ♦ శాంతిఘనులు.

తే. అందు రాముండు జ్యేష్ఠుఁ డా ♦ సతనితమ్ముఁ
డలరె ధమనాముఁ డాతని ♦ యనుజుఁడు పృథు
వేను నాలవవాఁడ నో ♦ యింతి నూరి
శర్ముఁడను సాధుభక్తుండ ♦ సరసమతిని. 621

చ. జనకుఁడు సక్రమోపనయ ♦ సంయుతపుత్త్రిచతుష్కుఁడై ముదం
బున మము వేదపారకులఁ ♦ బూనిక చేసి తదంగముల్ క్రమం
బున వచియించె జ్ఞానమును ♦ బొంది గురుప్రియకార్యసంగతిన్
మనము లెసంగ నల్వురము ♦ మానక తండ్రికి సేవ చేయుచున్. 622

చ. అడవికి నేఁగి కాష్ఠకుసు♦మాళి ఫలాంబువులన్ ముదంబునన్
గదుజవ మొప్పఁ దెచ్చి ముని ♦ కాంతున కెంతయుఁ బ్రీతి పుట్టున
ట్లాడికము మీఱఁ జేసి శ్రుతు♦లొక్కట యొగిం బఠియించుచున్ భయం
బడరఁగ నుంటి మిప్విధిని ♦ హర్షముగాఁ జనెఁ గాల మంతటన్. 623

సీ. ఒకనాఁడు వనమున ♦ కొప్పమీఱఁగఁ బోయి కృతమాలయను పేర♦నెసఁగునదికిఁ
జేరువ నొప్పారు ♦ భూరిపర్వత మాద్యభిదాహ్వయ మొందు మే♦నుచటి కరిగి
నదియందు భక్తి స్నా♦నంబు చేసి సకాలమందె యర్ఘ్యంబు లిచ్చి ♦ యువనరార్హ

కృత్యంబులను దీర్చి ♦ క్షితిధరాగ్రము నెక్కి సరళార్జునద్రుమసాలపనస
ఆ. పూగ కోవిదార ♦ భూరుహంబులు తమా, లప్రియకములు మఱి ♦ లలితనారి
కేళ చూతములును ♦ కేళీవనంబుల, ధాత్రి నిండి యుండఁ ♦ బ్రీతిఁ గనుచు. 624
చ. తరువులనీడఁ బక్షినిన ♦ దంబుల మేలుగ నాలకించుచున్
హరిశరభేభభల్లభయ ♦ దారవభూరితరక్షుముఖ్యకం
దరగృహానత్రస్వనంతతుల ♦ నాదము లొప్పఁగ వెల్గుతావులన్
బరువడిఁ జూచి యచ్చటను ♦ బల్విడిఁ గొంత వసించి యంకటన్. 625
వ. కుంద మందార కదంబ కర్ణికార పాటలా మల్లికాదిసుగంధికుసుమవిసరపరిమళం
బులు గలస్థలంబులందు నిలిచి తావులకుఁ బ్రమోదించుచు, నీలపీతసితారుణ
మణిగణసంవృతశృంగంబులం గాంచి యచ్చెరువందుచు, నత్యున్నతస్థలంబుల
నుండి క్రిందఁ బడుచు, రొదలు సేయుచున్న సెలయేఱుల గాంభీర్యంబునకు వె
ఱగందుచు, మేము నలువురము దిరుగుచుండు నంత. 626
ఆ. అననుభూతపూర్వ ♦ మైనసంతోషంబు, వలన నొడలు మఱచి ♦ ప్రస్తరములఁ
బోలి యుంటి నంత ♦ భూరిపిపాసచే, మృగి యొకండు వచ్చె ♦ సొగసు గులుక.
క. సెలయేటివిమలసలిలం,బులఁ గ్రోలెదు నానతోడఁ ♦ బోయి నదిని వే
జలముల నానుచు నుండఁగ, బలుగాకి తరక్షు వొంచు ♦ వఱతెంచి పడిన్. 628
ఆ. వంగి నీరు ద్రావు ♦ చుం గరం బొరియించు
తృషను బాపుకొనదు ♦ దివ్యమృగిని
బట్టుకొనియె వ్యాఘ్రి ♦ వల్లభంబు యతేచ్ఛఁ
దానిఁ గాంచినాఁడ ♦ నేను దన్వి. 629
క. ఉరుతరభయముల నేనును, బరుగిడి యత్యుచ్చశిలల ♦ పైఁ బడి యేనిన్
స్మరియించుచు విడిచితిఁ దను,వు రమణి యామృగియె నీవు ♦ పొలుపొందంగన్.
తే. మదిఁ గురంగిని మఱి మఱి ♦ స్మరణ చేయు
చును త్యజించితి నాదేహ ♦ మును గనుకను
మృగముగాఁ బుట్టినాఁడనో ♦ సొగసులాడి
యెఱుఁగ నెటు పోయిరో భ్రాత ♦ లెల్ల నచట. 631
క. తరళాయతాక్షి, మన దగు, చరితం బిది భూత; మింకఁ ♦ జక్కఁగ వినుమీ
పరమాద్భుతము భవిష్యం,బు రామసందర్శనమునఁ ♦ బొడము తెలిపెదన్.
క. మనలను హింసింపఁగ నీ, వనమున కరుదెంచి యిపుడు ♦ వారక దూరం
బునఁ బొంచి యున్న వ్యాధుఁడు, వనజాక్షీ! యంతమొందుఁ ♦ బరశుధరుచేతన్.

శా. రామాస్త్రోద్ధతిఁ బ్రాణముల్ విడల స్వ ♦ ర్గం బొందుఁ జుమ్మాతఁ డీ
రాముండే పరమాత్ముఁ డౌహరి సురా ♦ రాధ్యుండు నీరంబులం
బ్రేమం గ్రోలఁగఁ గాంచెఁ గాదె మనలన్ ♦ భీతిల్ల నేలా యఘ
స్తోమంబుల్ నశియించె నీకుఁ దరుగం ♦ దోడ్తోన పోవం దగున్. 634

క. నెమ్మి నగస్త్యమునీంద్రుం, డిమ్మహితాత్మునకుఁ గవచ ♦ మిచ్చున్ దానిన్
సమ్ముదమున విని శుభలోకమ్మునకుం బోద మింకఁ ♦ గామాక్షీ, వెసన్. 635

వ. అని యిట్లు తనవృత్తాంతం బంతయుఁ జెప్పి మృగం బూరకుండె. రాముండును మృగోక్తంబు విని యచ్చెరు వంది యగస్త్యాశ్రమమునకుం బోవ నిశ్చయించుకొని యకృతవ్రణసంయుతుండై స్నానంబు సేసి నిత్యక్రియలం దీర్చి పయనంబై వెడలుతఱి వ్యాధుండు మృగహననప్రయత్నంబున నుండం గాంచె నవ్వా డా వ్యాధుండు సమీపాగత సింహనఖముఖ వ్యాపాదితుం డై పడియె. రాముం డర్ధయోజనం బరిగి పుష్కరాంబువుల స్నానంబుచేసి మాధ్యాహ్నికక్రియలం దీర్చి తనకు హితం బెఱింగించినమృగంబులను దలంచుచుఁ దనవెనుక వచ్చుచున్న మృగయుగ్మంబుఁ గాంచుచు నగస్త్యాశ్రమంబునకుం బోవుచు విష్ణుపదంబు, సప్తర్షినివాసాశ్రయం బగునాగకుండంబును, గాంచి పరిశుద్ధాంబువుల స్పృశించుచు బ్రహ్మసుత యగుసరస్వతి యగ్ని దగుకుండత్రయంబును బూరింపఁ బుట్టినో యాతీరంబునం దున్న యగస్త్యాశ్రమంబుఁ గాంచె నప్పుడు. 636

తే. కుంజరంబులు సింహముల్ ♦ గోతరక్షు
వులును, బభ్రువులును ఫణి ♦ వ్యూహములును
గోరికలు మీఱ నాడుచుఁ ♦ గూడి యుండ
నచ్చెరువు నొందె రాముఁ డ ♦ య్యాశ్రమమున. 637

తే. పారిభద్రార్జునాశోక ♦ భాసురంబు
ఖదిర కుటజావనీరుహా ♦ క్రాంతతలము
నగుచుఁ జూపట్టు నయ్యాశ్ర ♦ మాభిరామ
మునకు మెచ్చుచు లోనికిఁ ♦ జనియె నతఁడు. 638

చ. చని యట మౌనిపుంగవుని ♦ శాంతమనస్కుని నిశ్చలంబుగాఁ
దనరు మనంబునందుఁ బర ♦ తత్త్వము ధ్యానముచేయుచున్ సమా
ధినియతి నొందువాని పతి ♦ దీగుని వేదనిధిన్ సమస్తశా
స్త్రనిపుణు నేణచర్మపరి ♦ రాజితదేహుఁ గుశాసనస్థితున్. 639

క. కని యపు డగస్త్యు వలగొని, తనపేరు స్మరించి శాస్త్ర ♦ ధర్మమురీతిన్

గొనకొని నమస్కరించుచు, ననియెను జమదగ్నిసుతుఁడ ♦ నార్యవతంసా. 640

తే. రాముఁ డనఁబడువాఁడ న ♦ రాతిభయద
మిమ్ముఁ గనుఁగొనఁ గోరి వ♦నమ్ముఁ జొచ్చి
కాంచినాఁడను బ్రాగ్జన్మ ♦ కర్మవశత
లోకపూజిత, మునినాథ ♦ లోకవినుత. 641

క. అనుచుం బలికెడురాముని, గనుఁగొన నున్మీలితాక్షి ♦ కమలుం డయి య
మ్మునిపుంగవుండు స్వాగత,ము నడిగి యాసనము వెట్టఁ ♦ బూనిచె శిష్యున్. 642

చ. తనప్రియశిష్యుఁ డాసన ము♦దారమనంబునఁ బెట్టఁ గాంచి య
మ్ముని మధుపర్క మిచ్చి ముద♦ముం దనరారఁగ జామదగ్ని ! మీ
కును బితృమాతృసోదరుల♦కుం గుశలంబె తపంబు లెన్నఁగా
ననుదినముల్ యథావిధిగ ♦ నౌనె కొఱంతలు మీకు లేవుగా. 643

తే. మాని యిటువలెఁ బల్కిన ♦ మానసమునఁ
గొంత సంతృప్తి నొందుచుఁ ♦ గుశలమునకు
సందియం బేల మిముఁ గాంచ ♦ సకలశుభము
లబ్బు టబ్రమె నాకథ ♦ యాలకింపు. 644

చ. వనమున మధ్యపుష్కరవి♦భాసురతీరమునందు విశ్రమిం
చి నియతిఁ దీర్పఁబూన నొక ♦ చిత్రము దోఁచె మృగద్వయంబు నా
కనుగవఁ దోఁచి నా దయిన ♦ గాథను భూత మనాగతంబుఁ జె
ప్పిన విని మిమ్ముఁ గాంచ నతి ♦ వేగమ వచ్చితి నన్నుఁ బ్రోవవే. 645

సీ. శివుఁ డుపదేశ మి♦చ్చెను భవ్యమంత్రంబుఁ గవచంబు నవ్వానిఁ ♦ గడఁగి శ్రద్ధఁ
గృష్ణుని మనమునఁ ♦ గీర్తించుచుఁ శతవర్షముల్ జపియించి ♦ బడలినాఁడఁ
గాని మంత్రము సిద్ధిఁ ♦ గాంచదు కావునఁ దావకశరణంబు ♦ తారకంబు
గా నెంచి వచ్చితిఁ ♦ గరుణాంతరంగంబు గల్గిన మాన్యులు ♦ గాన నన్నుఁ

తే. బాలనము సేయుఁడీ యని ♦ పలుక రాము
వచనముల కాత్మ మోదించి ♦ బరవనమున
నుంత ధ్యానించి మృగమున ♦ వృద్ధి నెఱిఁగి
నరసగతి వచ్చుమృగముల ♦ జాడఁ దెలిసి. 646

వ. పరశురామునితో నీయిష్టంబుఁ దీర్చెద వంత నొందవల దని యూరడించి కృష్ణప్రేమామృతస్తోత్రశ్రవణంబున మృగంబులకు ముక్తిగలుగుటయు నిశ్చయించి పరశురామునకు వెండియు నిట్లనియె. 647

అగస్త్యుండు పరశురామునకుఁ గృష్ణప్రేమామృతస్తోత్రమును జెప్పుట.

మ. వినవయ్యా జమదగ్నిపుత్త్రక భవద్వృత్తాంత మాద్యంతముల్
విని నంతం గృప దొంగలించె మనువుల్ వేగంబె సిద్ధించు రీ
తిని వాక్రుచ్చెదఁ దోఁచినంత నిఁక భక్తిన్ మూఁడుమార్గంబులం
దనరన్ దాని నెఱుంగ మే లనుచుఁ జిత్తం బందు నూల్కొల్పుమీ. 648

తే. ఇవ్విధంబున నవ్వాండు హితమతి నెఱుఁగు నతఁ డొందును సిద్ధి మునుపొకవరి
యే ననంతునిఁ జూడంగ నిచ్చగించి, పోయినాఁడను పాతాళమునకు భక్తి.

వ. సకలనాగరాజేంద్ర పరివృతం బగు పాతాళలోకంబునకుం బోయిన సనకాది సిద్ధులను, నారదగౌతమజాబాలిక్రతుహంసారుణివాల్మీకిశక్తిప్రముఖ మహర్షులం గాంచి వా రెల్ల నిర్భరభక్తిమానసంబుల ననంతు నారాధించుచు జ్ఞానసిద్ధిని గోరియుంట నెఱింగి వారలం గూడి యనంతునకు నమస్కరించి తత్సమ్ముఖంబునఁ గూరుచుండి యుంటి నప్పుడు. 650

చ. ధరణి సమస్తభూతములఁ దాన ధరించుచు దివ్యరూప యై
పరఁగెడుసాధ్వి నాగపతి ప్రక్కన నుండి ముకుందుగాథలన్
బరమముదంబు మీఱ విని ప్రౌఢవచస్సులఁ బ్రశ్న చేయ న
య్యురగవిభుండు చెప్ప విమలోక్తుల వించు మునీంద్రు లుండఁగన్. 651

వ. నేనును వారితోడఁ దత్కథాలాపంబుల వినుచుండి శ్రీకృష్ణప్రేమామృతస్తోత్రంబును వింటి నీవును దాని నపేక్షించి వచ్చినాఁడవు గాన దానిం జెప్పెద వారాహాద్యవతారచరితంబు పాపనాశనంబు జ్ఞానవిజ్ఞానప్రదం బింతియేల మోక్షప్రదంబును నగుం గావున భూమి ఫణిపతి వచించినగాథలను వినుచుండి శ్రీకృష్ణవిచేష్టితం బెఱుంగం గోరి యిట్లనియె. 652

భూదేవి కాదిశేషువు కృష్ణప్రేమామృతస్తోత్రంబును జెప్పుట.

తే. చక్కఁ గైసేయఁబడుఁగాదె జన్మమెట్టి పురుషనివహంబునకు నందపూజ్యవసతి
యందుఁ గాఁపురముండంగ ననువుపడునొ, దేవదేవుని కృష్ణుని దివ్యమహిమ.

సీ. ఒగి విజరోపాధి యుక్తంబు లౌనామములు స్తవ్యముల వెన్నొ గలవు వాని
యందునుగూడ ముఖ్యంబు లౌనామాళులను వినఁ గౌతూహలంబు గలుగు
చుండు నెల్లప్పుడు చండారిభీషణ సర్పనాయక, వాని సాంద్రకరుణ
మెఱయంగ నర్జున మిత్త్రుని నామాళిఁ బావతూలాగ్నిని భవ్యతమము

ఆ. విస్తరింపవయ్య వేడుక మీఱంగ, నంతకంటెఁ బుణ్యవంత మైన
దాని దేని వినఁగ నా వటుగావున, నే వచింపు మనుచు వేఁడుటయును. 654

చ. ఉరగవిభుండు వేడ్క దలఁ ♦ కొత్తఁగ భూమిని గాంచి పల్కె నో
ధరణి సమస్తపుణ్యఫల♦దంబును ముక్తిదముం గఠోర దు
ర్భరతరపాపతూల ఘన♦వహ్నియుఁ దీర్ఘఫలప్రదంబు నై
పరఁగు ముకుందనామముల ♦ భక్తి వచించెద నాలకింపుమీ. 655

చ. మొనసి సహస్రనామముల ♦ మూఁడువిధంబుల భక్తి సన్నుతిం
చిన ఫల మొద్ది గల్గు నది ♦ చేకురుఁ గృష్ణుని నామ మొండుఁ గీ
ర్తన మొగిఁ జేయఁ గోరికలు ♦ తప్పక సిద్ధిని గాంచుఁ గాన న
య్యనుపమనామసంతతి న♦ఘాపహృతంబును బూన్కిఁ జెప్పెదన్. 656

తే. ధరణి, ఋషి దానికేన ఛం♦దస్సనుష్టు, పగును దేవత శ్రీకృష్ణుఁ ♦ డగు సమస్త
మానసేష్టార్థసిద్ధి కై ♦ మహితనామ,పఠన మనివిని యోగంబుఁ ♦ బల్కవలయు.

వ. ఆనామంబు లెవ్వియనిన శ్రీకృష్ణ, కమలానాథ, వాసుదేవ, సనాతన, వసుదేవాత్మజ, పుణ్య, లీలామానుషవిగ్రహ, శ్రీవత్సకౌస్తుభధర, యశోదావత్సల, హరి, చతుర్భుజాత్తచక్రాసి గదా శంఖాద్యుదాయుధ, దేవకీనందన, శ్రీశ, నందగోపప్రియాత్మజ, యమునావేగసంహారీ, బలభద్రప్రియానుజ, పూతనాజీవితహర, శకటాసురభంజన, నందవ్రజజనానందీ, సచ్చిదానందవిగ్రహ, నవనీతవిలిప్తాంగ, నవనీతన, టానఘ, నవనీతనవాహారీ, ముచుకుందప్రసాదకృ, త్షోడశస్త్రీసహస్రేశ, త్రిభంగీ, మధురాకృతి, శుకవాగమృతాబ్ధీందు, గోవింద, గోవిదాంపతి, వత్సపాలనసంచారీ, ధేనుకాసురమర్దన, తృణీకృతతృణావర్త, యమలార్జునభంజన నామంబులును, సుత్తాలతాలభేత్తృనామంబును, తమాలశ్యామలాకృతి, గోపగోపీశ్వర, యోగి, సూర్యకోటిసమప్రభనామంబులును, ఇలాపతి, పరంజ్యోతి, ర్యాదవేంద్ర, యదూద్వహ, వనమాలీ, పీతవాసోనామంబులును, పారిజాతాపహారక గోవర్ధనాచలోద్ధర్తృ, గోపాల, సర్వపాల, అజ, నిరంజన, కామజనక, కంజలోచన, మధుహ, మథురానాథ, ద్వారకానాయక, బలి, బృందావనాంతసంచారీ, తులసీదామభూషణ, స్యమంతమణ్యుధర్తృ, నరనారాయణాత్మక కుబ్జాకృష్ణాంబరధర, మాయీ, పరమపురుష, ముష్టికాసురచాణూరమల్లయుద్ధ విశారద, సంసారవైరి, కంసారి, మురారి, నరకాంతక నామంబులు, సనాదిబ్రహ్మచారీ, కృష్ణావ్యసనకర్షక, శిశుపాలశిరశ్ఛేత్తృ, దుర్యోధనకులాంతకృ, ద్విదురాక్రూరవరద, విశ్వరూపప్రదర్శక, సత్యవా, కృత్యసంకల్ప, సత్యభామారత, జయీ, సుభద్రాపూర్వజ, విష్ణు, భీష్మముక్తిప్రదాయక, జగద్గురు, జగన్నాథ వేణువిద్యావిశారద, వృషభాసురవిధ్వంసి, బకారి, బాణబాహుకృ,

ద్యుధిష్ఠిరప్రతిష్ఠాతృ, బర్హిబర్హావతంసక, పార్థసారథి నామంబులును, నవ్యక్త గీతామృతమహోదధీ, కాళీయఫణిమాణిక్యరంజితశ్రీపదాంబుజ, దామోదర, యజ్ఞభోక్తృ, దానవేంద్రవినాశన, నారాయణ, పరంబ్రహ్మ, పన్నగాశనవాహన, జలక్రీడాసమాసక్తగోపీవస్త్రాపహారక, పుణ్యశ్లోక, తీర్థపాద, వేదవేద్య, దయానిధి, సర్వతీర్థాత్మక, సర్వగ్రహరూపీ, పరాత్పరనామంబులు, నను నివి శ్రీకృష్ణాష్టోత్తరశతనామంబు లనంబరఁగు నీయవి కృష్ణభక్తుం డగు సుభద్రాపతి గీతామృతంబు గ్రోలి కృష్ణప్రియకరంబుగ నీనామశతకంబుల సంస్తుతించె. ప్రచ్ఛన్నవేషంబున నుండి నేను వింటి. ఇయ్యది కృష్ణప్రేమామృతం బనునామంబున నలరు. పరమానందసంధాయకం బగు. సకలాపత్పరిహారంబును, బరమాయుఃప్రదంబును నగు. దీని వినుచు దానవ్రతతీర్థస్నానతపంబు లొనరించిన నయ్యవి కోటికోటిగుణితఫలంబు లొసంగు. అపుత్రులకుఁ బుత్త్రిప్రదంబును, సగతికలకు సుగతిప్రదంబును, దరిద్రులకు ధనప్రదంబును, జయేచ్ఛువులకు జయప్రదంబును, సకలప్రాణిసౌఖ్యప్రదంబును బాలరోగగ్రహోద్యాపశమనంబును, నంత్యంబునఁ గృష్ణస్మరణం బొసంగు నదియు, భవతాపము నడంచునదియును నగు. ఎవండు 'కృష్ణాయ యాదవేంద్రాయ జ్ఞానముద్రాయ యోగినే, నాథాయ రుక్మిణీశాయ నమో వేదాంతవేదినే' యను నిమ్మంత్రంబును రేయిం బవళ్లు స్మరించు నతండు సర్వగ్రహానుగ్రహం బొంది యెల్లరకుం బ్రియుం డై పుత్త్రిపౌత్త్రిసమన్వితుం డై సర్వకార్యసిద్ధులం గాంచి సకలభోగంబుల ననుభవించి కడపట ముక్తి నొందు నని యగస్త్యుండు పలికె భార్గవా యిట్లు శేషుండు వచియించి సంకర్షణనామకుండును ధరాధరుండు గావునఁ గార్యాంతరంబున నూరకుండె. ఈదివ్యస్తోత్రంబును వినుచున్నమును లందఱు నానందసముద్రమగ్నులై మహాత్ముం డగు శేషుపు నిట్లు సంస్తుతించిరి. 658

తే. దీనమానవరక్షక ♦ దేవదేవ
భూభరణదక్ష విశ్వేశ ♦ భూతనాథ
భుజగనాయక జ్ఞానాబ్ధి ♦ పూర్ణచంద్ర
భక్తి వందన మొగిఁ జేయు♦వార మెలమి. 659

తే. ఒనరఁ గృష్ణామృతస్తోత్ర♦మును జవిగొనఁ, జేసితిర లఘుంబులు ♦ వాసె ముక్తి
కరతలామలకంబుగాఁ ♦ గానఁబడియె, నింకఁ గొఱఁతయొ లేదు సు♦మ్మింత నిజము.

క. అనుచు నమస్కారము చేసిన మమ్మతఁ దతులభక్తి ♦ చిత్తులఁ గని ప్రే
మను సత్కరించె నిది విన, ఘనపాపములెల్లఁ దొలఁగుఁ ♦ గాంక్షితమలరున్. 661

చ. పరశుధరా, స్తవం బిది ప్ర♦పంచమునం బొరలాడుచున్న పా
మరులకు, జ్ఞానసిద్ధు లగు♦ మౌనులకున్, సురదానవాళికిన్
బరమఫలప్రదంబు నగుఁ ♦ బావనమంత్రనుతుల్ చెలంగు నం
దరయ వరేణ్య మై తనరు ♦ న ట్లగుటం బఠియింపఁ గాఁ దగున్. 662

క. అని పలికి వసిష్ఠుం డి, ట్లనియెన్ బృథివీశ ! చరిత ♦ మద్దాని వినన్
జనుదెంచె వ్యోమయానం, బనితరసాధ్యంబు మృగము ♦ లద్భుత మందన్. 663

చ. అతిజవసత్త్వరూపముల ♦ నందము గుల్కుచు నొప్పువాజులన్
జతురత మీఱునచ్చరల ♦ జా నగు పుష్పక మిట్లు రాఁగ న
మ్మతి మృగియున్ మృగంబు బహు♦మానము మీఱ నగస్త్యమౌనికిన్
నతితతి సల్పి యెక్కి దివి ♦ నారదముఖ్యులు సన్నుతింపఁగన్. 664

తే. దేవతాదేహములఁ దాల్చి ♦ దివ్యశంఖ
చక్రముఖచిహ్నములఁ బొల్చి ♦ శార్ఙ్గపాణి
లోకవరమును దేవతా♦లోకవంద్య
మును వరేణ్యము నాదానిఁ ♦ బొందె నెలమి. 665

క. ముని యగునగస్త్యుఁడును గనుఁగొన రాముఁడు చూచుచుండఁ ♦ గోరిక మీఱన్
జనియె మృగీమృగములు పావన వైష్ణవలోకమునకుఁ ♦ బ్రమదం బెసఁగన్. 666

వ. అని యెఱింగించి సగరచక్రవర్తితో వసిష్ఠుండు మఱియు నిట్లనియె. 667

క. శరణాగతరక్షణతత్పర, బహుకోట్యబ్జమిత్త్ర♦భాభాసుర, సా
ధురతా, చిన్మయతనుసుందర, దరచక్రాదిసాధ♦నప్రియ, శౌరీ. 668

గద్య. ఇది శ్రీమత్త్రిపురసుందరీకరుణావాప్తగీర్వాణాంధ్రకవితాప్రాభవ, కాశ్యపాన్వయప్రభవ, శ్రీజనమంచివంశాంబురాశికుముదినీమిత్త్ర, సుబ్రహ్మణ్యమనీషిపుత్త్ర, తాండవకృష్ణాపరాభిధేయ శేషాద్రినామధేయవినిర్మితం బగు శ్రీమదాంధ్రబ్రహ్మాండమహాపురాణంబునందు మధ్యమభాగంబున నుపోద్ఘాతపాదంబున ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు.



శ్రీ పరమేశ్వరాయ నమః.

శ్రీమదాంధ్రబ్రహ్మాండపురాణము

ఉపోద్ఘాతపాదము - తృతీయాశ్వాసము.



మంగాఖ్యమహాల
క్ష్మీమండితవామపార్శ్వ సిద్ధగరుడసా
ధ్యామరమకుటాంచత్పద
యామోదస్వాంత, వేంకటాచలనాథా. 1

వ. మహాప్రభూ, అవ్వలివృత్తాంత మవధరింపు మంత. 2

క. కనుఁగొని పరశుధరుం డది, మనమున నుప్పొంగునాప్రమదమున హానిం
గని తద్వృత్తాంతంబును, వినిపించెను బూర్ణముగను వేడుకమీఱఁగన్. 3

తే. అమ్మునీంద్రుఁడు మోదమ్మునంది పరశు,రాముఁ గనుఁగొనివల్కె మహామతీ, స
దాశివాంఘ్రిరతా, వినుతత్త్వమెఱుక,పఱతుదానినచేయుము ఫలముగలుగు. 4

చ. ఇచటికి దూరమందు హ్రదయేష్టద మావసుదేవపుత్త్రిభ
వ్యచరణచిహ్నసుస్థలము భాసిలు నందుఁ బదంబు లొప్పు ము
న్నచలవిభూతి నొప్పు బలి నందఱుఁ జూడ జయించువేళ నీ
యచరణనీరజాతమున నన్నిజగంబుల నావరించుచోన్. 5

ఆ. కలిగ నొక్కతటిని కడురయంబున నేఁగి, యందు మునిఁగి మౌన మచట నిలిచి
నియతభక్తి సలిపి నియమంబున జపింపు, మంత్రకవచములను మహితవీర్య. 6

వ. మనస్సంకల్పితార్థంబులెల్లఁ గరబదరాయమాణంబులగు. శత్రునిగ్రహం బవలీల నైయుండు ననినఁ బరశురాముం డగస్త్యునకు నమస్కరించి యాశ్రమంబు వెడలి చని యుత్తరవాహిని యై స్వర్ణది యెచ్చటఁ బ్రవహించుచుండు నచ్చటి కరిగి శిష్యసంయుతుఁ డై నియమంబున. 7

పరశురామునకుఁ గృష్ణుఁడు ప్రత్యక్ష మగుట.

క. శ్రీకృష్ణపేరిమామృత, మై కడుదివ్యంబు నైన ♦ యా స్తవమును స్వ
ర్గౌకను లచ్చెరు వడఁగాఁ, బ్రాకటభక్త్యతిశయమునఁ ♦ బఠియించెఁ దమిన్. 8

క. దివ్యస్తవంబుఁ బాడుచు, భవ్యమతిన్ నియమతంత్ర ♦ పరతంత్రుం డై
సేవ్యునిఁ గరుణోదధిమం,తవ్యుని సేవించె భక్తి ♦ తనరారంగన్. 9

చ. తను మది నిల్పి సంతత మ♦తంద్రితబుద్ధిని బూజసేయు రా
మునకు నభీష్టముల్ ఫలముఁ ♦ బొందఁగఁ జేయఁగ నెంచి వచ్చి ద
ర్శనము నొసంగె దేవపతి ♦ సంతతపూజితపాదపద్ముఁ డై
తనరెడునాపరాత్పరుఁడు ♦ దైవము భక్తసురద్రుమం బొగిన్. 10

సీ. వ్యూహచతుష్కాధి♦పుఁడు కంజలోచనుఁ డర్కవర్ణకిరీట ♦ హారికుండ
లోజ్జ్వలుఁ డనురాంత♦కోపముం డాద్యుండు కౌస్తుభోద్భాసివ♦క్షస్స్థలుండు
పీతవస్త్రుండు జీ♦మూతకాంతిశరీరుఁ డభిరామమురళీర♦వాదరుండు
మోహనాకారుండు ♦ మునిజనవంద్యుండు శంఖచక్రాదిభా♦స్వత్కరుండు

తే. భక్తజనకల్పవృక్షంబు ♦ పరమముక్తి
దాయకుఁడు వసుదేవమో♦దప్రదుండు
సచ్చిదానందమూర్తి వి♦శాలకీర్తి
కృష్ణుఁ డరుదెంచి రాముని ♦ యెదుట నిలిచె. 11

క. తనమ్రోల నిలిచి యుండిన, ఘననీలాకారుఁ గృష్ణుఁ ♦ గంజాతాక్షుం
గని లేచి దండవన్నతు, లొనరిచె భక్త్యతిశయమున ♦ నొగి విధిరీతిన్. 12

పరశురామకృత శ్రీకృష్ణస్తుతి.

క. చేతులు మొగిడ్చి యిట్లను, భూతరుణీశ్రీవిలోల ♦ భూతశరణ్యా
పాతకహరణా మ్రొక్కెద, నీతఱి ననుఁ గావవయ్య ♦ కృష్ణా యనుచున్. 13

వ. మఱియు నిట్లను మహాత్మా నీవు కారణవిగ్రహుండవు. ప్రసన్నజనపరిపాలనాదరుండవు. సురేశ్వరార్తిహరణుండవు. విరించి శితికంఠశచీపతిప్రముఖనిఖిలలేఖావిభుమునివిభుసంస్తవనీయపాదారవిందుండవు నానమస్కారం బిదె కైకొనుము. ఏమహాత్ముని వివిధవేదప్రకారంబులచేత నీశానముఖులు స్తుతింప నేరరట్టి యనిర్దేశ్యమహిముండవు. పురాణపురుషుండ వగు నట్టి నిన్ను భజియించెద. ఎవం డొక్కండయ్యు బహువిధరూపభేదంబులం దాల్చి, నానావిధదేవమనుష్యతిర్యగ్గణంబుల గల్పించి విహరించుచుండు నట్టి భక్తానురక్తుండ విందిరాదులయందును విరక్తుండవు నగునిన్ను వినుతించెద. ఏమహాత్ముని సురాసుర

నరకిన్నరాదు లెల్ల సమస్తవిషయంబుల విడిచి భజియింతు రట్టి దేవదేవుండవు, భక్తానుగ్రహతత్పరుండవు, నిరీహుండవు, గుణవర్జితుండ వగునీకు నమస్కారంబులు గావింతు. పరమేశ్వరా, కొందఱు బహువిధతపంబుల సంతుష్టి పఱతురు. నానావిధయజ్ఞంబులచేతను, నియమంబులచేతను నారాధింతురు. మఱి కొందఱు సంసారజలధి దాఁట నెంచి యనన్యచిత్తులై స్మరింతురు. భక్తి నమస్కరించుచుఁ బూజించుచు, సభాముఖంబున నుతించుచు, ననేకజన్మార్జితపంకసంశోషణార్థులై తదేకధ్యానంబున వినుతించుచు సంసారంబును దరింతురు. నేను జిరకాలంబుగ మిమ్ముఁ బూజించుచు నాభాగ్యవశంబున నేఁడు మిమ్ము గంటి నింకఁ గోరఁ దగిన దెద్దియో తెలియఁ జాల నని నమస్కరించి తనముందర నిలువఁబడియున్న పరశురామునిం గని కరుణాశరధి యగుశ్రీహరి యిట్లనియె. 14

—— శ్రీకృష్ణుఁడు పరశురామునకు వరంబు లిచ్చుట. ——

మ. ఫలియించెన్ భవదాశయంబు కవచ ♦ ప్రాశస్త్యమున్ స్తోత్ర ని
స్తులమాహాత్మ్యముఁ జెప్పెదన్ విను మిఁకన్ ♦ ధూర్తున్ మహాహంకృతున్
గలుషాత్ముఁ గృతవీర్యపుత్త్రు ననిలో ♦ ఖండించి మీతండ్రికిం
గలవైరంబు నడంచి భూమి గతభూ ♦ కాంతంబుగం జేయుమా. 15

తే. కార్తవీర్యుండు చక్రాంశ ♦ కలితుఁ డగుట, నతఁడు నిరుపమభూతిచే ♦ నలరుచుండు
నైనఁ దెగటార్పు మాతని ♦ నసము నాదు,కరుణఁ దనరారు దో ♦ పరా ♦ క్రమముచేత.

సీ. ఇది మొదలీవు నీ ♦ యిలపై మదంశసంకలితుండవై యుండఁ ♦ గలవు విప్ర
కర్తవై హర్తవై ♦ త్రేతాశేంద్రేంద్రుండవై, యథేచ్ఛముగ న ♦ హార్యశౌర్య
మలరఁగా రాఁబోవు ♦ నట్టి కాలంబున నొగిఁ జతుర్వింశ మ ♦ హాయుగమునందుఁ
ద్రేతాయుగంబున ♦ నాతతరఘువంశమందు జన్మించి రా ♦ మాఖ్యఁ గాంచి
తే. రమణఁ గౌసల్యకును దశ ♦ రథునివలనఁ
బుట్టి ముద్దులపట్టి నై ♦ పూని గాధి
తనయుయజ్ఞంబుఁ గాచి వే ♦ జనకపురముఁ
జేరి హరుచాపమును దుంచి ♦ పౌరుషమున. 17

చ. జనకజఁ బెండ్లియాడి నిజ ♦ సైన్యముతోఁ బురి కేఁగుచోఁ బథం
బున భవదంతరస్థ మయి ♦ పొల్చెడు మద్వరతేజమున్ జవం
బునఁ గొనువాఁడ నంచు బహు ♦ మోదమునన్ వచియించి కృష్ణుఁ డ
మ్మునిఁ గనుచుండ నచ్చటనె ♦ పొందె నదృశ్యత రాజచంద్రమా. 18

పరశురాముఁడు కార్తవీర్యునికడకు దూత నంపుట.

చ. హరి యిటు లత్యగోచరత ♦ నందఁగ రాముఁడు కీర్తిశాలి ని
ర్భరహరిదివ్యదృష్టులకుఁ ♦ బాత్రునిగాఁ దను నెంచి శిష్యుఁ డా
దరభయముల్ పెనంగొనఁగఁ ♦ దన్నడఁబాయక వెంట రాఁగ భీ
కరకరవాల మొప్ప శర♦కాండము మంటలు గ్రక్క నేఁగెఁ దాన్. 19

వ. ఏఁగి యేఁగి ముందట. 20

చ. ఘనతరపాపభూరుహని♦కాయకుఠారము నై సరిద్వరా
ఖ్య నెగడి ఘోరపాతకుల ♦ నైనఁ బవిత్రులఁ జేయుచున్ సుద
ర్శనమున సర్వకాలముల ♦ సత్వరరీతి ఫలింపఁ జేయుచుం
దనరెడు నర్మదానదిని ♦ దాఁ గనియెన్ శివభక్తుఁ డెంతయున్. 21

ఉ. ఎందు మహేశ్వరుండు మును ♦ పేర్తెఱఁ బొల్చెడు రాక్షసావళిన్
మందమనీషులన్ దివిజ ♦ మండలనాశనహేతుభూతులన్
గుందఁగఁ జేయ నెంచి కను♦గూఢముగా మది యోజనావిధం
బుం దగ నిశ్చయించె నది ♦ పొల్చెఁ బవిత్రతలంబుగా మహిన్. 22

ఉ. ఏ మని చెప్పవచ్చు ధర♦ణీశ్వర నర్మద పెంపు సొంపు సం
దేమనుజాధముండయిన ♦ నెంతయు భక్తి మునుంగ దేవతా
ధామములలోన స్వేచ్ఛమెయి ♦ భోగములందు ధ్రువంబు భక్తితో
రాముఁడు దానిఁ గాంచె నరి ♦ రాజభయంకరమూర్తి ముందటన్. 23

మ. కని డాయం జని నర్మదానదికి వే♦డ్కన్ వందనాఘంబు నే
సి "నమో దేవి, హరోద్భవే మయి కృపాం ♦ సిద్ధక్రియాం స్థాప్య స
జ్జన దూష్యం నృపతిం గతాను మతుల♦స్ఫారాత్మశక్త్యా కురు
ష్వ నమో దేవి నమో నమో" యనుచు సం♦ప్రార్థించె భక్త్యుద్ధతిన్. 24

ఆ. అట్లు వేఁడి దాని ♦ కభివాదనశతంబు
లపుడు చేసి దూత ♦ ననుపఁ దలఁచి
పలికె దూతతోడ ♦ బహువేగమునఁ బోయి
కార్తవీర్యనృపతిఁ ♦ గాంచి నీవు. 25

క. నేను వచించిన చొప్పున, భూనాయకుతోడఁ బలుకు ♦ మోమాటమి లే
కేనెలవులందు దూతలు, గానరు సంశయము చంపఁ ♦ గాఁ దగరు గదా. 26

చ. వరవర, నీవు హానిగణ♦నాయకుఁ డా జమదగ్ని సేబల
స్ఫురణమునం దిరస్కరణ♦ముం గడుఁ జేసితొ తొల్లి తత్సుతుం

దురుభుజశౌర్యశాలి యిదె ♦ యుద్ధము చేయఁగ నేఁగుదెంచె ర
మ్ము రణము నల్ప వేగముగ ♦ మూఁతిన మీనము గల్గి యుండినన్. 27

ఉ. వచ్చెను జూడుమా యిదిగొ ♦ భార్గవవీరుఁడు ధీరుఁ డింక నీ
వెచ్చటి కేఁగినన్ బ్రదుక ♦ నీయఁడు రమ్ము రణంబు చేయఁగా
ముచ్చట లెల్లఁ దీర్చుచు య ♦ ముం గనఁ బంపును నిన్నుఁ బుణ్యమే
వచ్చు రణంబునన్ మడియఁ ♦ బల్కు లిఁకేటికి లెమ్ము భూవరా. 28

క. అని నేను వచించితి నని, యనుమానము లేక పల్కి ♦ యరుదెమ్ము జవం
బున మంగళంబు నీ కగు, నని పంచిన దూత వోయి ♦ హైహయుతోడన్. 29

“చ. నరవర నీవు మానిగణ ♦ నాయకుఁ డౌ జమదగ్ని నేబల
స్ఫురణమునం దిరస్కరణ ♦ ముం గదుఁ జేసితొ తొల్లి తత్సుతుం
దురుభుజశౌర్యశాలి యిదె ♦ యుద్ధము చేయఁగ నేఁగుదెంచె ర
మ్ము రణము నల్ప వేగముగ ♦ మూఁతిన మీనము గల్గియుండినన్. 30

ఉ. వచ్చెను జూడుమా యిదిగొ ♦ భార్గవ వీరుఁడు ధీరుఁ డింక నీ
వెచ్చటి కేఁగినన్ బ్రదుక ♦ నీయఁడు రమ్ము రణంబు చేయఁగా
ముచ్చట లెల్లఁ దీర్చుచు య ♦ ముం గనఁ బంపును నిన్నుఁ బుణ్యమే
వచ్చు రణంబునన్ మడియఁ ♦ బల్కు లిఁ కేఁటికి లెమ్ము భూవరా.” 31

చ. అని యిటు పల్క హైహయధ ♦ రాధిపుఁ డుద్ధతవిక్రముండు న
జ్జనుతశౌర్యసారుఁడు వి ♦ శాలమహాధవమాళి మండితాం
ఘ్రినఖరుఁ డప్పు డుగ్రశుచి ♦ రీతిగ నిప్పులు రాలుచూడ్కులన్
గనుఁగొని దూతతోఁ బలికె ♦ గాఢగళధ్వని మువ్వతిల్లఁగన్. 32

క. దత్తాత్రేయుం డొసఁగిన, యుత్తమదోర్బలము నాకు ♦ నొప్పును దానన్
మత్తుల రిపువీరుల నా, చిత్తము రంజిల్లఁ గట్టి ♦ చేర్చితిఁ బురమున్. 33

తే. అట్టిబల మిప్పుడును నాకు ♦ నలరు చున్న
యది భవాదృశయాచకు ♦ లొదవినపుడు
దాన మిచ్చుట ధర్మంబు ♦ గాన యుద్ధ
మిచ్చినాఁడను చను మని ♦ యెంచి పలికె. 34

ఉ. దూతను బంపి సైన్యపతిఁ ♦ దోడన పిల్వఁగఁ బంచి చెప్పె నే
నాతనిఁ గూర్పు దానిని ర ♦ ణంబున కాయిత మై చెలంగున
ట్లీతఱిఁ జారుశక్తుల న ♦ హీనబలం బలరారఁ జెవ్వ మీ
నూతనయుద్ధ మియ్యదియె ♦ మూల్కొనఁ జేసెదు నన్నుఁ బూన్కితోన్. 35

క. ఇదె వచ్చెఁ బరశురాముఁడు, కదనము సలుపంగ నిపుడె ♦ కడఁగెద నీ వి
య్యదనున నాయితపఱుపఁగ, మది నెన్నుము బొమ్మటన్న ♦ క్ష్మాధవునాజ్ఞన్. 36

చ. కరిహయసంతతిన్ రథని♦కాయములన్ భటవర్యవారమున్
బరబలభంగదక్షముగ ♦ బాగుగఁ గూర్చి ప్రతాపనాఖ్యుఁ డా
దరమున భూభుజేంద్రునకుఁ ♦ దత్క్షణమే యెఱిఁగింప నాతఁడున్
గర మనురాగ ముప్పతిలఁ♦గా సకలాభరణాళిఁ దాల్చుచున్. 37

తే. సూతుఁ డాయత్తపఱచిన♦శుభకరరథ
మరిజనభయంకరము నెక్కి ♦ యఖిలరాజ
సంయుతుండు సక్షౌహిణీ♦శతసమన్వి
తుండు నై యేఁగెఁ గార్తవీ♦ర్యుండు ఘనుఁడు. 38

సీ. దానధారాపూర్ణ ♦ మానసీయస్వర్ణ ఘనకరాలంకృతి♦గలకరులును
సకలలక్షణవిచ♦క్షణజాతి ధృతినొప్పు హరినికాయంబులు ♦ స్యందనములు
భటవీరులును జూడఁ ♦ బడిరి సంద్రముపోల్కి సంఖ్యకు మీఱి రా♦జన్యవరులు
బహువంశజనితులు ♦ బాహుశౌర్యస్ఫూర్తు లఖిలసంగరవిదు ♦ లతికుశలులు
తే. బహుళశస్త్రాస్త్రవేత్తలు ♦ ప్రబల వైరి, సంతతిచ్ఛేదనాదరుల్ ♦ సకలరత్న
భూషితాంగులు నై పొల్చి ♦ పోరి కరిగి, రమరవరులెల్ల మెచ్చ స♦హార్యశక్తి. 39

వ. మఱియు సరదంబు లతిదీర్ఘంబులు, జవనాశ్వయుక్తంబులు, సకలఘృణిఘృణిసి
రంధ్రంబులు, గంభీరధ్వనియుక్తంబులు నై ప్రావృట్కాలధారాధరంబులంబోలి
వెలయ, భటవరులు ఖడ్గఫలకంబులం దాల్చి యహంపూర్వికంబుగాఁ బౌరు
షంబులు పలుకుచు ననికి నడిచి రప్పుడు. 40

తే. కార్తవీర్యార్జునుం డిటు ♦ కదనమునకు, సరుగ సైన్యంబుతోడన ♦ యరుగు దేరఁ
దత్పదాఘాతజాతసాం♦ద్రఘనరజము, దిక్కులను దేవపథమును ♦ దివిరి ముంచె.

క. కరిహయబృంహితహేషల, సురుతరవాదిత్ర బహువి♦ధోద్యద్ధ్వనులన్
బరితస్సంవ్యాప్తం బై, సురమార్గము శబ్ద మగుచు ♦ శోభిల్లెఁ గడున్. 42

క. కృతవీర్యసుతుం డరుగుచు, మతివిభవము దొంగిలించు ♦ మాడ్కిని దగు న
శ్రుతపూర్వదుష్టశకున,ప్రతతిని గనుఁగొనియెఁ దనదు ♦ పౌరుష మడఁగన్. 43

క. ధరణీశ్వర! దుశ్శకునో,త్కర ముర్వీపతికి హానిఁ ♦ గల్గించును వే
సరిఁ దొలఁగఁ జేయు మృతిగో,చరుఁ గా నొనరించు గాన ♦ జన దట్టియెడన్. 44

వ. మఱియుఁ గార్తవీర్యార్జునుండు దుశ్శకునశంకావిరహితమతి యై యరుగుచుం
డుటయు నుండు. 45

తే. కేశభారంబు జాఱఁగ ♦ గృష్ణవస్త్ర
మమర ధరియించి విగతనా ♦ సాస్య మొప్ప
నేడ్పుతో వచ్చు చున్నట్టి ♦ యింతి నొకతు
కను గనుంగొని భూపాల ♦ కాంతుఁ డపుడు. 46

సీ. కాషాయవస్త్రంబు ♦ గప్పి నగ్నుం డయి భగ్నాంగుఁ డయి దుఃఖ♦పరవశమున
వచ్చెడు పురుషుని; ♦ వారిహీనపుఁగుంభమును శశకంబును ♦ భూరిశల్య
మృగమును నుడుమును ♦ మించెడుసర్పంబుఁ గార్పాసలవణాస్థి♦ఖండతైల
కచ్ఛపంబుల రోగ ♦ కలితుఁ డౌపుల్కనుఁ గనుఁగొనియెను మఱి♦కదురవంబు.

తే. చేయుచును గుడిప్రక్కనఁ ♦ జెలఁగు నక్క
నొక్కదానిని డేగఁ బే♦రుక్కు మిగులు
భల్లుకంబును వృషభంబు ♦ నుల్ల మాగలఁ
గాంచెఁ దనమృత్యువును ముందుఁ ♦ గాంచినట్లు. 47

క. మనమున వానిని నుంతయు, జనపతి లెక్కింప కేఁగె ♦ సంగరకాంతుం
డెనఁగొనునాశను; రాముఁడు, తనశిష్యుని గూడి నర్మ♦దానది చెంతన్. 48

తే. ఘనతరం బగుమఱ్ఱివృ♦క్షంబునీడ
విశ్రమించి ముదంబునఁ ♦ బృథివిపాలు
వీరశతకోటి నృపులు శ్రే ♦ జేరిరాఁగ
వచ్చువాని మదోన్మత్తు ♦ నరుసఁగనియె. 49

క. ఒక్కొక్కనృపతి ప్రక్కనఁ, బెక్కులు సైన్యములు నెఱయఁ ♦ బెఱయుచురాఁగా
నుక్కును శౌర్యంబునఁ బెం, పెక్కినకృతవీర్యసుతుని ♦ నెదుటం గనియెన్. 50

క. కని యప్పటి కాత్మం దలఁచిన కార్యము సఫలమయ్యెఁ ♦ జెండాడెద నీ
చుని రాజు నితని నాదృ, ష్టిని బడ నిం కెందుఁ బోవఁ ♦ జెల్లు నితనికిన్. 51

తే. అనుచు రోషించి పరశువు ♦ హస్తమందుఁ
దాల్చి మదహస్తిఁ గని పైకి ♦ దాఁటు కోడె
సింగమట్లు విజృంభించి ♦ సింహనాద
మొగి నొనర్పఁగఁ గని సైన్య ♦ మురుభయమున. 52

మ. శితికంఠప్రియశిష్యుఁ డీశుఁ డిదిగో ♦ సేనాళిఁ జంపంగ ను
ద్ధతిచే నియ్యెడ వచ్చె నంచు భటు ల♦త్యంతక్రుధాక్రాంతు నా
క్షితిదేవేశ్వరు రాముఁ గాంచి భయముం ♦ జిత్తభ్రమంబుం దమ్ముఁ
గతియే తోఁచక యుండున ట్లొనరుపం♦గాఁ గుంది రత్యార్తితోన్. 53

పరశురాముఁడు కార్తవీర్యుసైన్యంబు దైన్యంబు నొందించుట.

చ. అనిలజవంబు మీఱఁగ మ♦హర్షికుమారుఁడు రాముఁ డాగ్రహం
బున శివదత్త మాపరశు♦వుం దగ వైచిన దంతివాజిశూ
రనిచయ మున్నుగ్గు తున్గిన శి♦రంబులు కంఠము లంఘ్రిహస్తముల్
తనరఁగఁ గూలె నేరయిన ♦ దైవము మార్కొనఁ జాలియుండు రే. 54

చ. కరి మదవారియుక్తగురు♦గండతలంబుల నొప్పి యెంతయుం
బరుగిడి నాలకాననముఁ ♦ బా డొనరించు విధమ్మునన్ మహా
త్తరనిజపౌరుషంబున మ♦దంబునఁ బొల్చెడు వీరయోధులం
బరశుహతిన్ వధించె నర♦పాలుఁడు చూచుచు నుండ లీలతోన్. 55

చ. అనితరసాధ్యపౌరుషము ♦ నంది మహోద్ధతయోధవారముం
గనికర మింతలేక యల♦కాలుని వీటికిఁ బంపు రామునిన్
వినుతధనుర్విలాసుఁ గని ♦ విక్రమ ముల్లసిలంగఁ జాపశిం
జిని యురుదార మ్రోయ నిజ♦సేనను గావఁ బ్రయాణ మయ్యెఁ దాన్. 56

చ. అరదము నెక్కి యక్షయశ♦రాళిఁ దనర్చు తూణముల్ భయం
కరగదఖేటముం గొనుచుఁ ♦ గ్రన్నన మత్స్యమహీధవుండు కే
సరిపయి కేఁగు లేడివలెఁ ♦ జయ్యనఁ బోయి శిలీముఖంబులం
బరశుధరాంగమార్తిఁ గన ♦ బల్విడి నింపి యెదుర్కొనెం గడున్. 57

చ. తనపయి కేఁగుదెంచి బల♦ధైర్యము లొప్పఁగ బాణవృష్టి నిం
చినధరణీశుఁ గాంచి మదిఁ ♦ జెందిసక్రోధము పెంపునన్ ధను
స్సును గ్రహియించి శింజినిని ♦ సొంపుగ మీటుచు మారుతాస్త్రముల్
గొనయమునందుఁ దీవ్రముగఁ ♦ గూర్చి యహంకృతిమీఱ వైచినన్. 58

చ. తెరలక యుద్ధరావిభుఁడు ♦ తీవ్రవిరోధిశరంబు నాఁపుభీ
కరతరపర్వతాస్త్రమును ♦ గాఢరవంబు గుణమ్మునందు ని
ర్భరముగఁ బుట్ట వైప నది ♦ వాయుశరంబు జవంబు నాఁపి ని
ర్జరులు నుతింపఁగా నిగుడ ♦ రాముఁడు క్రోధవిఘూర్ణితాక్షుఁ డై. 59

చ. అతిబలశాలి యాతఁ డని ♦ యారసి పెక్కుశరంబు లేసి ని
ర్జితును వైరి యై తనరి ♦ చెన్నువహించు రమేశు నస్త్రముల్
శితిగళదత్తముం గొని వి♦జృంభితశౌర్యము మీఱ మంత్రసం
యుతిఁ గనఁ జేసి వైవ నది ♦ యుజ్జ్వలభంగిఁ జనెన్ జవంబునన్. 60

పరశురాముఁడు మత్స్యరాజుం జంపుట.

క. నారాయణాస్త్ర మీగతి, వేరా దిశ నెల్ల నిండి ♦ వీతెంచువడిమో
దారపము ప్లీని నరేంద్రుఁడు,దారుఁడు చలియించె నంత♦ధైర్యము దూలన్. 61

క. భూరమణుఁ డంతఁ దన దగు, ధీరత్వము మీఱ నిలిచి ♦ తేజరిలుట లో
నారసి రాముం డితఁడు, సారబలుఁడు సర్వశస్త్ర ♦ సంపాదకుఁ డా. 62

క. కావున నీయస్త్రంబునఁ, జావక చలియించె బాహు♦సామర్థ్యమునన్
జేవ నడంగం జేసెద, భావజరిపుఁ దలఁచి యనుచుఁ ♦ బ్రౌఢిమ తనరన్. 63

మ. శర మొక్కంట ధ్వజంబు మార్గణచతు♦ష్కం బేసి యశ్వంబులన్
శరయుగ్మంబునఁ జాపమున్ శరమునన్ ♦ సారథ్యముం జేయు న
ప్పురుషున్ మూఁడుశరంబులన్ రథము సం♦పూర్ణంబుగాఁ ద్రుంచి వే
యరదంబున్ దిగి భూమి నున్న నరనా♦థాగ్రేసరున్ ధీరునిన్. 64

మ. హరదత్తంబు నభంగురంబు రిపువ♦ర్యత్రాధరేంద్రాశని
స్ఫురణం బుగ్రము నావరశ్వధమునం ♦ బోకార్చె శీర్షంబు భీ
కరశబ్దం బొగిఁ జేయుచున్ రుధిరసి♦క్తస్ఫారదేహంబుతో
ధరణిం దాఁ బడి భూధవుండు చనె నై♦ంద్రస్థానముం జూడఁగన్. 65

తే. రాజు వ్రోయిన సేనల♦రాముఁ డస్త్ర, వహ్నిఁ గాల్పంగ భస్మమై♦వసుధఁబడియెఁ
జంద్రవత్స్యుండు జనపతి ♦ చచ్చుటయును, సేన లంతంబు నొందుటఁ ♦ జింతదీఱె.

వ. పరశురాముండు ముదంబు నొంది ధనుర్జ్యావల్లి మ్రోయించి దిక్కులఁ బ్రతిధ్వ
నిఁ బుట్టించి సింహనాదంబు సేసి శంఖం బొత్తి గజశాబకంబులం గని యార్చు
భీకరప్రౌఢసింహంబుకరణిఁ బొలిచి నిలుచుటయు. 67

బృహద్బలసోమదత్తాదిరాజులు పరశురామునిచేఁ బడుట.

మ. అని మత్స్యేశ్వరుఁ డీల్గినం గనలి యు♦ద్ధారంభమోదంబునం
జననాథుం డగు కార్తవీర్యుఁ డరిదో♦స్సారంబు దూయింపఁ బం
చెను భూపేంద్రుల శౌర్యసారుల లవ♦చ్చిత్రాశ్వుల నిర్జితా
బ్దనినాదస్ఫుటచాపటంకృతుల దో♦ర్దండప్రభాశాలురన్. 68

ఆ. మగధనిమధనామ ♦ మండలేశ్వరులు వి,దర్భనాథసోమ♦దత్తనృపతి
మించుఖ్యాతి గల్గు ♦ మిథిలాధిపతియు బృ,హద్బలుండు నడిచి ♦ రని నవుడు. 69

చ. అనిహతవిక్రమస్ఫురణ ♦ నందిన మేటిరథుల్ భయంకరా
స్త్రనిచయముల్ ఘనార్భటిని ♦ రామునిమీఁదఁ బడంగ వైచి యా

ర్చిన ద్విగుణీకృతాగ్రహముఁ ♦ జెంది పినాకముఁ గేలఁ బూని య
మ్మునికులపుంగవుం డెదురు ♦ పోయి తమగ్రత మాశ్వ సెంచుచున్. 70

చ. మనమున నాగపాశము న♦మంత్రముగాఁ జను వైవ వీరి పై
నని యటువైవ గారుడశ♦రాహతి దానిని రూపుమాపెఁ జెం
పునఁ దగుసోమదత్తుఁ డది ♦ పోలఁగఁ జూచి మహేశదత్తమై
తనరెడుశూల మెత్తి ఘన♦ధైర్యమునన్ వడి మోఁదె నాతనిన్. 71

తే. ప్రబలగద వైచి యాబృహ♦ద్బలు విదర్భ
పాలకుని ముష్టిఘాతము♦చే లయంబుఁ
గనఁగ నొనరించి మైథిలు ♦ ఘను నిమధ్వ
రేశు ముద్గలశక్తుల ♦ సేవ మాపి. 72

క. చరణాహతి మాగధు యము, పరిసరమున కనిపి య స్త్ర♦పటలిన్ సేనన్
బోరిగొని తృప్తిం జెందక, యురుకంఠధ్వనిని బిల్చె ♦ నుర్వీపతులన్. 73

క. సమరము చేయఁగఁ బిల్చెడు, నమితబలుం బరశురాము ♦ నత్యుద్ధతుఁ బో
ల మహీధవు లెల్లను గని, తమమృతి నెంచియును సమర♦తత్పరమతు లై. 74

క. మార్కొని తనుబిరుదంబులఁ, జేర్కొని విజయంబు నొందఁ ♦ జెక్కువిధములం
దార్కొని పోరిరి రాముం, దర్కప్రభ వెలిగెఁ గాని ♦ యార్తిఁ గనఁడు నూ. 75

తే. కాన్యకుబ్జులుసౌరాష్ట్ర♦ఘను లవంతి, యోధవీరులు మార్కొని ♦ యుగ్రశరము
లేసి ముందిరి రాముని♦భానుగాంగుఁ, గాన రాఁ డయ్యె శరవృష్టి♦కలితుఁడగుట.

చ. అపు డకృతవ్రణుండు హరి ♦ యానతి యిచ్చినయట్ల భాస్కరా
తపసమకాంతి యయ్యు నము♦దగ్రవిరోధిశరాబ్దసంవృతున్
దపనుఁడు వోలెఁ గప్పడక ♦ తా నటు లుంటకుఁ జింతనొంది యా
శ, పరమదైవమా యితనిఁ ♦ జయ్యన గావు మటంచు వేఁడినన్. 77

క. శరజాలమధ్యగతుఁ డౌ, పరశుధరుం డమలమంత్ర ♦ పటలవిదుఁడు తీ
కరవాయువ్యాప్తింబున, విరియించి వెలింగె సూర్యు ♦ విధమున నంతన్. 78

తే. మూఁడుదివసములు సంగర♦మున జవంబు,తఱుగకుండఁగఁ బోరి యం♦దఱసుదీవ్ర
శరపరంపర వధియించి ♦ సరగ ననిపెఁ, గాలువీటికి శౌర్యంబు ♦ గ్రాలుచుండ. 79

వ. ఇట్లు ద్వాదశాక్షౌహిణులం దీవ్రకుఠారంబు కదళీకాండంబుల ఖండించువడు
వున ఖండించి యాసేనాధిపతుల నందఱ నేలం బెట్టి కాలం జమరి యవార్యశౌ
ర్యంబునం బొలిచి నిలిచిన నాతనిం గాంచి యౌర్వుం జాలక యవ్విధు. 80

సీ. సూర్యవంశార్ణవ ♦ శుభ్రమరీచుండు శౌర్యసాహసగుణ♦శాలి యుద్ధ

మర్త్యవిదుండు భూ♦మండలనాథులు నియతంబు గొలువంగ ♦ నెలమి వచ్చె
నక్షౌహిణీసప్త♦కాంచితుఁడై సుచంద్రావనీశ్వరుఁడు జ♦యాభిలాష
పైకొనఁగా భూమి ♦ పతులెల్ల నార్చుచుఁ దోయదంబులమాడ్కిఁ ♦ బాయకొక్క
ఆ. పెట్టఁ జుట్టు ముట్టి ♦ పెక్కుశరంబుల, ముంప వాని నెల్ల ♦ ముగ్ధహసిత
వదనచంద్రుఁ డలర ♦ వారించి కాలాంత, కునిశరంబుఁబోలు ♦ ఘనపరశువు. 81

సుచంద్రపరశురాముల ద్వంద్వయుద్ధము.

చ. కరమునఁ బట్టి శంకరుని ♦ ఖండశశాంకుని లోఁ దలంచి భూ
వరు లటుకాంచు చుండ భట♦వారము నెల్లను ద్రుంచె లీలనై
ఖరతరదాత్రధారలను ♦ గర్షకుఁ డొయ్యనఁ బక్వసస్యముం
దరుణముఁ గాంచి కోసెడువి♦ధంబునఁ జూపరు లెల్ల మెచ్చఁగన్. 82
తే. లక్షరాజన్య సైన్య మీ♦లాగు సమసి
పోవఁ గాంచి సుచంద్రుండు ♦ పొగులువగల
నుండి చిత్తంబు మరలించి ♦ చండపౌరు
షమున రాముని వడిఁ దాఁకి ♦ జయముఁ గోరి. 83
ఉ. ఒండొరు మీఱుపౌరుషము ♦ లొప్ప సుచంద్రుఁడు రాముఁడున్ మహో
ద్దండపరాక్రమంబునను ♦ దారుణశస్త్రము లేసి యార్చుచున్
భండనభీము లౌచు వృష♦భంబులఁ బోలి రణంబు సల్ప రా
ముండును మీఱి మార్గణస♦మూహము నించె భయంకరార్భటిన్. 84
తే. రాముఁ డేసినశస్త్రాస్త్ర ♦ రాజి నాసు
చంద్రుఁ డవలీల మరలించి ♦ చండకాండ
సమితి రాముని మెయి నాటి ♦ సాంద్రకోప
మొనఁగఁ గాంచి జయేచ్ఛచే ♦ నెంచి చూచి. 85
క. సకలాస్త్రవిదుం డౌటఁ బ్రతికృతిని గావింప నోపుఁ ♦ దెంపున నతనిన్
వికలితతనుఁ జేయఁగఁ జను, నింక నాలస్యంబు గూడ ♦ దెంచఁగ ననుచున్. 86
తే. ఆచమించి నారాయణా♦స్త్రాభిఖ్య మించు
దివ్యసాయక మరిపోసి ♦ తిరుగఁదట్టి
వైరి పై వైచినను దీనఁ ♦ బదున్నపాలుఁ
డనుచు శతభానుసన్నిభం♦బును సభక్తి. 87
క. గుణనిస్వనమున నారా, యణశరమును వైవ నదియు ♦ నరిసూదన మై
ప్రణుతిం గను దానిని బో, నణఁచుశరం బొండు లే దఘహార్యం బదియున్. 88

క. నిగిడి పఱతెంచు నస్త్రం, బగణితశక్తియుత మంచు • నవనీశుఁడు తా
మగిడింపఁ బ్రయత్నింపక, తగ రథమును డిగ్గి భక్తి • దండం బిడియెన్. 89

క. సర్వాస్త్రపూజ్యతరముగ, నుర్విని వెలయంగ మున్ను • యొనరిచె హరియున్
సర్వవిదుం డై యస్త్రము, శర్వగతిన్ భాసిలంగఁ • గాంచఁ దరంబే. 90

క. తనకొఱకుఁ గేలుమోడ్చిన, జనదిశ నయ్యస్త్రవరము • సమయింపక చ
య్యన నేఁగెఁ జక్రపరిసర, మునకుం దద్విధముఁ గాంచి • మునుకొనుకినుకన్. 91

వ. తన నారాయణాస్త్రం బిట్లు విముఖం బై చనుటకును సుచంద్రభూపతి యథా
స్థితి నొంది యుండుటకును మనం బాకులంబు నొంద నాడుగఱచి పరశు
రాముండు. 92

చ. పరశువుఁ దోమరాయుధముఁ • బట్టిసమున్ గద లోనుగాఁగ దు
ర్భరములుగాఁ జెలంగి రణ•రంగమునన్ విజయం బొనంగుభీ
కరతరసాధనంబులను • గాఢరయంబునఁ ద్రిప్పి వైవ న
న్నరపతి వానిఁ బట్టి వద•నంబున సుస్మిత మంకురింపఁగన్. 93

క. హరశూలంబును వైచెను, ధరణీపుపై రాముఁ డదియుఁ • దత్కంఠమునం
బరఁగె నవపుష్పమాలిక, కరణిన్ విస్మయము దోఁపఁ•గా నపు డచటన్. 94

ఆ. సర్వలోకజనని • సారసాయతనేత్ర
సుస్మితాస్యపద్మ • శుభదవాక్య
పరశురాము నెదుటఁ • బరిఢవిల్లెను దేవి
యతనిఁ బ్రోవ వైరి•నణఁపఁ బూని. 95

వ. మఱియు నమ్మహాదేవి ముండమాలాలంకృతయు, భయంకరాస్యయు, సింహ
వాహనారూఢయుఁ, ద్రినేత్రయుఁ, ద్రిశూలాయుధధారిణియు నై తోఁచినఁ
బరశురాముండు. 96

రామునకు భద్రకాళి ప్రత్యక్ష మగుట.

చ. వలగొని భక్తి మ్రొక్కి శర•వర్యముఁ జాపముఁ బాఱ వైచి ని
శ్చల మగునాస్వరూపమును • జూచుచు బాష్పనిమీలితాక్షుఁ డై
కలఁగనిమానసంబున న•ఖండతరప్రతిభావిశేష మొ
ప్ప లలినుతించె దేవతలు • ప్రస్తుతిచేయఁగఁ జాలువల్కులన్. 97

సీ. శంకరురాణి యై • సమలంకృతాంగియై సింహవాహనమునఁ • జెలువుఁ గాంచి
దీనజనవ్రాత•మాననీయత్రాణ పటుదీక్ష వహియించి • ప్రభుతఁ గాంచి
దక్షకుమారి నాఁ • దనరుఖ్యాతిని మించి శివునర్ధదేహసం•స్థితిని మించి
చంద్రకళోల్లస•చ్చారు[illegible] జేర్చి భువనాధిపత్యంబు • పొదల వఱలి

తే. తార, శివపత్ని యనఁబడు ♦ పేరు లలర, గణపతిప్రియపూజిత ♦ కమ్రపాద
పద్మ యయి పొల్చుశ్రీదేవి♦భక్తిదనర, వందనము సేయువాఁడ నం♦బ శుభ మిమ్ము.

దండకము. శ్రీశంకరార్ధాంగలోలా, విభిన్నామరద్రోహజాలా, సదాభక్తసంత్రాణశీలా, పరిచ్ఛిన్న ఘోరాపదుర్వ్యధ్రమాలా, నవస్వర్ణచేలా, సదావానగాంగేయ శైలా, తనూవల్లి తల్లీ మహాఘోరతాపత్రయంబుల్ వడిం ద్రుంచి లోకంబులం బెంచి మాసేంద్ర దేవాళి నంరక్షణార్థంబుగాఁ ద్రైపురంబుల్ వడిం ద్రుంచి విద్యావిలాసంబు గల్పించి నీచోచ్చవృత్తంబులం గాంచి ఖండించి పోషించి సౌఖ్యంబు గల్పించి మత్తద్విపస్ఫూర్తిఁ గాన్పించు వారిం దమిం ద్రెంచి గీర్వాణు లెల్లన్ నుతింపంగ మోదించి స్వేచ్ఛాసువృత్తంబునన్ మించి యాశుండ నిన్నిచ్చ లోకాళిఁ బాలించుచున్ నీలశైలాభదేహచ్ఛవిం గాంచి నూత్నక్రమారాధ్య వై భక్తమందారవృక్షంబ వై లోలనేత్రాబ్జ వై నాశమే లేక లాక్షారసాలంకృతాంఘ్రిల్ దగన్ సర్వలోకంబులన్ లీల సృష్టించి రోగంబులం ద్రుంచి రాజ్యంబు స్థాపించి సామ్రాజ్యలక్ష్మీపరిస్ఫూర్తిచే మించి కామేశుఁ గామించి రత్నప్రభాయుక్తిఁ జెన్నారి యుద్దండదర్పంబునన్ మీఱి యున్నట్టిలోకేశ్వరీ నీకివే వందనంబుల్ తమిం గొమ్ము పాలింపుమీ భక్తలోకేశ్వరీ, సర్వలోకేశ్వరీ, భద్రకాళీ నమస్తే నమస్తే నమః. 99

తే. తల్లి నాదుప్రతిజ్ఞ సా♦ర్థకముగాఁగఁ, బాలనము సేయుమీ భద్ర♦కాళి నీవె
దిక్కు నిను నమ్మినాఁడను ♦ దేవి! గరుణఁ, బ్రోవవమ్మ సహాయంబుఁ♦బూనవమ్మ.

చ. అని వినుతింప నమ్మదము ♦ నంది వరంబుల నిచ్చు వేడ్కతో
ననియె భవాని వత్స! ముద♦మందితి నీ స్తవరీతిచే వరం
బును మది నెంచి కోరు మెది ♦ పూనికనే నెఱవేర్పఁగాఁ దగున్
వినుతులు చాలు నింక నన ♦ వేగమ లేచి వచించె నాతఁడున్. 101

చ. వర మొసఁగం దలంచి యని♦వార్యకృపం జనుదెంచు టొక్కటే
వర మగు నీసుచంద్రజన♦పాలకు నేను జయించునట్టిదు
ర్భరతరకార్య మొప్ప నటు ♦ భద్రద మావర మిమ్ము తల్లిరో
దురమున వీరుఁ డారిపునిఁ ♦ ద్రుంచుటకన్న నభీష్ట మున్న దే. 102

తే. ఏయుపాయంబుచే నైన ♦ నీసుచంద్రుఁ
జంపఁ జాలెదువట్టిదో ♦ శక్తి గలుగ
నిమ్మ దయ తొంగలింప నో ♦ యమ్మ యనిన
నతని గారవమునఁ జూచి ♦ యనియెఁ గాళి. 103

క. ఈతఁడె నాగ్నేయాస్త్రం, బీతని పై వైవఁ జచ్చు ♦ నితఁడు పరిచరుం
డై తనరునాదుగృహమున, బ్రీతియు నా కిట్లు నీవు ♦ వేగమ చేయన్. 104

చ. అని వచియింప రాముఁ డపు♦డాత్మమనంబు యథార్థరీతిగా
నొనరిచి యగ్నిదైవతము ♦ నుజ్జ్వలమున్ భయదంబు నైనయా
సునిశితసాయకంబుఁ గొని ♦ శుభ్రమనూత్తమనంయుతంబుగా
నొనరఁగఁ జేసి వైచె నది ♦ యుగ్రముగాఁ జని గిట్టె నాతనిన్. 105

తే. సగరభూప! వచింప న♦సాధ్య మట్టి
విధము నద్భుత మై యొప్ప ♦ వేగ యస్త్రి
మతని దేహంబు భస్మమై ♦ యలరఁ జేసె
నతని తేజంబు పొందె దు♦ర్గాలయంబు. 106

వ. ఇట్లు సుచంద్రు నంతంబు నొందించి భద్రకాళికి నమస్కరింప నంబయుఁ దన లోకంబున కరిగె. రాముండును భూపవధోద్యమంబునం బోయె నని చెప్పి మరల వసిష్ఠుం డిట్లనియె. 107

సుచంద్రపుత్రుండు పుష్కరాక్షుండు పరశురామునిచేఁ జంపఁబడుట.

చ. ధరణిపవారవారణణి, ♦ దర్పనముగ్రుఁడు నాసుచంద్రుఁ డి
క్కరణి శరీరమున్ విడిచి ♦ కాలవశంగతుఁ డౌటఁ దత్సుతుం
డురుతరశౌర్యశాలి యయి ♦ యొప్పెడు పుష్కరనేత్రుఁ డప్పు డ
వ్వరశుధరున్ జయింప వడిఁ ♦ బాతె యెదుర్కొనెఁ బౌరుషంబుతోన్. 108

చ. అరదము నెక్కి భీకరశ♦రాననమున్ ధరియించి యుద్ధభీ
కరుఁ బ్రళయాంతకోపము న♦ఖండతరప్రభ నొప్పువాని శం
కరపదభక్తు రాముఁ గని ♦ గాఢరవంబున నార్చి పేర్చి వే
శరముల నించె భార్గవుఁడు ♦ సాయకవృష్టి మునింగి యంతలోన్. 109

ఉ. సాహన మొప్ప వెల్వడి ని♦శాతశిలీముఖపంజరంబుఁ దా
బాహుబలంబుచే నతికి ♦ పార్థివసూనుని పుష్కరాక్షు ను
త్సాహముతోడఁ దీక్ష్ణశర ♦ జాలముఁ బర్వఁగఁ జేయువాని ఘో
రాహవకాంతు మిూఱి భయ♦దాకృతిఁ బొల్చిన వాని ముందటన్. 110

క. కనుఁగొని కన్నుల నిప్పులు, ఘనబాణాననమునుండి ♦ కనదస్త్రములన్
బనివడి వెల్వడ పులుకవహు, ననువున రాముండు చూడ ♦ నవు డొప్పారెన్.

వ. అట్లు మండిపడి నియతుం డై చాపంబు దీటుచు వారుణాస్త్రంబు సంధించి వైచుటయు నందు ధారాధరంబు లుదయించి యుఱుముచు జలధారల నవని

తలంబు ముంచినఁ బుష్కరాక్షుండు వాయవ్యాస్త్రంబు చాపంబున సంధించి ప్రయోగించినఁ దద్వాయుస్పర్శంబున ధారాధరంబులు పలాయనంబు నొందె నంతఁ బరశురాముండు ప్రచండక్రోధంబున. 112

తే. భక్తి బ్రహ్మాస్త్రమంత్రంబుఁ ♦ బఠనచేసి, దాని గుణమునఁ గూర్చి ల♦స్తకముపట్టి
యాశ్రుతికి లాగి విడిచెన♦య్యస్త్రమదరఁ, బుష్కరాక్షుండు దానిన♦పూనివైచి.

క. ఆయస్త్రంబు నడంచిన, నాయత కోపమున రాముఁ ♦ డప్పుడు దండా
పాయము దప్పిన భుజగము, పాయక తీండ్రించునట్లు ♦ పటుదర్పమునన్. 114

క. అరిపై కుఱికిన నాతని, నురుశౌర్యునిఁ బుష్కరాక్షుఁ ♦ డౌయ్యనఁ గని దా
ఖరసాయకపంచకమును, శరాసనమునందుఁ జేర్చి ♦ జ్యారవ మడరన్. 115

క. అడరించిన నవి పాముల, వడువునఁ బఱతెంచి బాహు♦వక్షశ్శిఖలం
గడు నరిది యైనశిరమునఁ, బడినం ద్వరమాని నిలిచి ♦ బరవన మలరన్. 116

చ. శరములబాధ సైచి యటు ♦ చాపము వైచి పరాక్రమంబునం
బరశువుఁ దాల్చి పై కుఱికి ♦ బాహుబలం బలరార దానిచే
శిరముఁ బగుల్ప నాతఁడును ♦ శీర్ణశిరస్కుఁడు రక్తసిక్తభీ
కరసకలాంగుఁ డై పడియె ♦ క్ష్మాస్థలిపై వడి నంగలార్చుచున్. 117

ఆ. దేహ మద్ది రెండు♦తెఱఁగుల భాగింపఁ, బడినయట్లు చీల్పఁ♦బడియె నవ్వి
ధంబు గాంచి సురలుఁ♦దత్సైనికులు వెఱ, గంది కంది కుంది ♦ రంతఁ బూన్కి.

క. బలమును జలమును బూన్కియు, నలరారఁగ రాముఁ డతని ♦ దగుసైన్యంబుం
జ్వలనుఁడు వనమును గాల్చెడు, వడువునఁ దునుమాడె దేవ♦వారము పొగడన్.

చ. పరశువు చేతఁ బట్టి పరి♦పంథుల పైఁ బడి రాముఁ డట్టి భూ
వరకృతదుస్సహావమతి ♦ బాధితచిత్తముతోడ శౌర్యవి
స్ఫురణము మీఱ నేనుఁగుల ♦ శుభ్రహయంబుల వీరయోధులం
బరువడిఁ జంపె నచ్చట శ♦వంబులకోటులు కూలెఁ గుప్పఁగన్. 120

ఆ. కఠినచిత్తుఁ డగుచుఁ ♦ గడునడిఁ కైఁబడి, పరశుధారఁ దునుమఁ ♦ బ్రాణమెడలు
నవుడు తల్లిఁ దండ్రి ♦ ననుజులఁ జుట్టాలఁ, దలఁచి పిలిచి చనిరి ♦ ధర్మపురికి. 121

వ. ఇట్లు క్షణమాత్రంబునఁ బుష్కరాక్షుని నవాక్షౌహిణీసైన్యంబును నిరవశేషంబుగాఁ ద్రుంచి తత్సహాయు లగురాజన్యవరుల నంతకుచెంతకుం బనిచి యార్చిన నాసింహనాదంబు రోదసీకుహరంబుల నిండ సహింపక కార్తవీర్యార్జునుండు. 122

చ. తనకు సహాయు లై రణ ము♦దారపరాక్రమరీతిఁ జేసి శ

త్రునిఁ గన నేఁగు రాజులను ♦ గోటిభటద్విపవాజులం గనుం
గొని వెలిఁ బాఱుశోకధుని ♦ గుందఁగఁ జేయఁగరామిఁ గన్నులన్
వనకణముల్ దొరుంగ నిఁక ♦ బాహుబలంబును జూపు టొప్పగున్. 123

పరశురామకార్తవీర్యుల ద్వంద్వయుద్ధము.

క. అని తలఁచి హాటకస్యందన మెక్కి భయంకరాస్త్ర ♦ తతు లొప్పఁగ న
ర్జునుఁ డఖిలపరికరమ్ములు, గొని యేఁగె రణంబు సేయ ♦ కోరికతోడన్. 124

వ. అమ్మహారథంబు దశనల్వప్రమాణంబును, శతవాజియుతంబును నయి యతిభయంకరంబుగఁ జూపట్టె నందు సహస్రబాహువు లొప్ప నాయుధంబులం దాల్చి స్వర్లోకదర్శనోత్సుకుం డై పోవు సుకృతివిధంబున నడచె. తండ్రి వెంట యుద్ధవిశారదు లగునూఱుగురుతనయులు వెడలిరి. సకలసైన్యంబులు పౌరుషంబు మూర్తిభేదంబుల వెలుంగునట్లు పొలిచియుండె నప్పుడు. 125

సీ. కార్తవీర్యుఁడు లయ ♦ కాలాంతకోపము రాము జయించుక్రౌ♦ర్యంబుపూని
దక్షబాహువులందు ♦ దారుణాంబకములఁ బంచశతంబుల ♦ వామబాహు
పంచశతంబుల ♦ భండనోద్దండకోదండంబులను బూని ♦ ఖండనంబు
సేయువేడుక మదిఁ♦జెంది నాట్యము సల్పఁ బరశురాముని మీఁద ♦ బాణవృష్టి
తే. జలధరంబులు వృష్టి నే ♦ చందమున ధ
రిత్రి పైఁ బర్వఁజేయు నా♦రీతిఁ బఱపె
బాణసత్కార మొంది యా♦భార్గవుండు
ప్రతికొనర్పఁగఁ బూనిన♦వడువుదోఁప. 126

చ. శరమునఁ జావ మంది రిపు ♦ కాండభయంకరటంకృతుల్ దగన్
శరముల నేసె నర్జునుఁడు ♦ శాతశరంబుల రాము నొంచె ని
క్కరణి మదద్విపంబులును ♦ క్ష్మాధరయుగ్మముఁ బోలి పోరి రా
దురము విధంబుఁ జెప్ప మదిఁ ♦ దోఁపదు భూపతిమౌళిరత్నమా. 127

చ. పెనఁగుచు నుండ నర్జునుఁడు ♦ భీకర మైనవిరించిబాణముం
గొని తగ మంత్రయుక్తముగఁ ♦ గూర్చి వియచ్చరు లార్తి నొంద రా
మునిపయి వైవ నాతఁడును ♦ మోమున సుస్మిత మంకురింప దా
నిజ గుణమందుఁ గూర్చి తన ♦ నేర్పు సురల్ పొగడంగ వైచినన్. 128

చ. జ్వలనదివాకరప్రతిమ ♦ బ్రాహ్మ్యము గాఁ దగునస్త్రయుగ్మ మా
విలమతు లై వియచ్చరులు ♦ వెల్వెలఁ బాఱఁగ సర్వలోకముల్
గలవిలపాటు నొంద దివి♦గాధరవం బలరారఁ బోరి నీ

ప్రళయము మాన్పఁగాఁ దరమె ♦ భర్గుని కైన నటంచుఁ బల్కిరా. 129

వ. అట్టి ప్రళయంబుఁ గాంచి పరశురాముండు తదస్త్రంబుల బాధఁ జల్లార్ప నెంచి నేత్రద్వయంబుచే వానియుగ్రప్రభను పానంబు సేసి క్షణకాలంబు ధ్యానయోగం బవలంబించి తత్ప్రభావంబున సకలలోకపతిత్వభాసమానుం డైన నయ్యస్త్రంబులు నిశ్శేషప్రకాశంబు లై ధరం బడియె నంత లోకంబు లాకులపాటు దక్కి సుఖంబడియె. రాముండు జగంబులఁ బుట్టింపఁ బెంప సంహరింప శక్తుం డయ్యును దనప్రభావంబు రహస్యంబుగ నునిచె. సభాపూజ్యుండును, సత్యవాదియు, సకలశస్త్రాస్త్రకోవిదుండును నగు నాభార్గవుండు సకలలోకంబుల జయింప సమర్థుండు గానఁ గార్తవీర్యునిఁ జంపఁ జాలు నని లోకు లెన్న మరల యుద్ధోద్యముం డై హైహయవంశకేతు వై పొలిచి నిలిచి యనిరుద్ధక్రోధంబున నప్పుడు. 130

సీ. తూణీరముననుండి ♦ బాణయుగ్మము దీసి నారిని గూర్చి భూ♦నాథుకర్ణ
యుగము చక్కఁగఁజూచి ♦ యురుతరదివ్యచూడామణి గ్రహియింపఁ ♦ దామనమున
నెంచి ప్రయోగింప ♦ నృపతి నికృత్తకర్ణములతో నొప్పారి ♦ నైజతేజ
మపహృతం బయ్యె నం ♦ చాత్మలోఁ దలపోసి విగతప్రకాశుఁ డై ♦ విన్ననగుచు
ఆ. క్షణము యోగివరుని ♦ చందంబు దోఁపంగ, నూరకుండె; నతని ♦ యుజ్జ్వలాంగ
మపుడు చిత్రకారుఁ ♦ డనువున లిఖయించి, పెట్టినట్టి బొమ్మ♦విధముఁ దెలిసె. 131

ఉ. అంతట భూపకాంతుఁడు గ♦తాయతనైజతనుప్రకాశుఁ డై
చింతిలి మున్ను రావణుఁడు ♦ చేరి రణం బొగిఁ జేయువేళ నా
క్కింతయు టొంకు లేకయె జ♦యించితి నిప్పుడు రాము నల్లి కా
లాంతకుచెంత కన్పడ న♦టంచుఁ దలంచి నిమీలితాక్షుఁ డై. 132

చ. తనకు గురుండు బంధువును ♦ దైవము నెయ్యుఁడు నైన సత్తమం
జ్ఞాని మునివర్యు నత్రిముని ♦ శుభ్రకలాంబుధిపూర్ణసోముని
దన మది నెంచె నాతని మ♦తంబు విధంబున నేకదా నురే
శుని మతి దిక్పతివ్రజము ♦ శూరత నొంది జయంబు చేకొనెన్. 133

తే. పరశుధరుచేత నృపతిప్ర♦భావ మెప్పు, డపహరింపంగఁ బడియెనో ♦ యపుడె మౌని
శిష్య విడనాడి స్వస్థలిఁ ♦ జేరెఁ గాన, దర్శన మొసంగఁ దయ్యె నా♦ధరణిపతికి. 134

ఉ. ఖిన్నత నొంది తా మరలఁ ♦ గీర్తన చేసియు ధ్యాననిష్ఠుఁ డై
యన్నరనాథుఁ డెంతయును ♦ హర్షము భక్తియుఁ దొంగలింపఁగా
మున్నవఁ గాత్రు మార్య యని ♦ మువ్వురుఁ బల్కుల నేఁడినా ధరా

భృన్నతుఁ డైన రాజునకు ♦ విప్రుఁడు దర్శన మీయఁ డోవిభూ. 135

తే. అతఁ డపరాధ మెంచని ♦ యట్టిఘనుఁడు
దాంతుఁ డలఘుతపస్వి యు ♦ దారచిత్తుఁ
డయ్యు నరపతి దోషకృ ♦ త్యంబువలన
దృక్పథంబునఁ బడఁ డని ♦ తెలియవలయు. 136

చ. నరపతి మానిదర్శనము ♦ నా కిఁకఁ గా దని యెంచి శోకవి
స్ఫురణము నొందఁ గాంచి పర ♦ శుప్రతిభాసురహ స్తపద్ముఁ డా
ధరణిసురుండు నెమ్మదిని ♦ దత్త్వ మెఱింగి సమీపసీమకుం
ద్వరగతి నేఁగి పల్కె విడు ♦ వైళమ శోకము భూపచంద్రమా. 137

సీ. వినుము వేత్తలు శోక ♦ విహ్వలమతులు గా రదిగాక సృష్ట్యాది ♦ యందు నేను
నిన్నుఁ జంపఁగఁ బుట్టి ♦ నిర్భరశక్తిచే వధియింతు నని ముందు ♦ పల్కినాఁడఁ
గాన ధీరాత్ముఁడ ♦ వై నిల్చి యుద్ధంబు చేయుము జగమున ♦ స్వీయకృతము
శుభఫలం బైన న ♦ శుభఫలం బైనను దైవవశంబునఁ ♦ దప్ప కనుభ

తే. వించుచుందురు దానిఁ ద ♦ ప్పించుకొనఁగ
వలఁతు లెవ్వరు గల్గుదు ♦ రిలను నీవు
గొప్పతపము నొనర్చితి ♦ కోర్కి తనరఁ
దాని దర్శన మీయఁడే ♦ తపసి నీకు. 138

ఉ. నీ వొనరించు దుష్కృతము ♦ నేఁడు ఫలింపఁగఁ బూని దీని నీ
వేపెర వొప్పఁ బూనినను ♦ వీడదు మద్గురునందు నీవు ము
న్నావును గొన్న వేళ మన ♦ సార నొనర్చిన యాతిరస్కృతిం
జేవ దలిర్పఁ గర్ణములఁ ♦ జీల్చితిఁ దత్ఫల మిద్దియే సుమీ. 139

వ. నీచూడామణి తత్పాపంబుననకాదె నాచేత నపహృతం బయ్యె నని బాణప్రయోగంబు చేసిన నజ్జనుండు మరల యుద్ధోన్ముఖుం డై రాము నోడింప నమకట్టి శూలశక్తిగదాచక్రఖడ్గపట్టిసతోమరంబుల నొప్పించిన రాముం డవలీల నాయాయాయుధంబుల ఖండించి ప్రచండవిక్రమంబునం బేర్చినం గనలి భూపాలుండు.

తే. అస్త్ర మాగ్నేయ మరిఁ బోసి ♦ యదరఁ జేయ
లీలవోలెను దగ మర ♦ లించె దానఁ
బరశురాముండు గాంధర్వ ♦ బాణ మేయఁ
గ్రోధిమ నడంచె వాయవ్య ♦ బాణనిహతి. 141

క. ధరణిపుఁ డహిశస్త్రింబును, బరఁగించిన గారుడాస్త్ర ♦ పటిమ నడంచెన్
బరశుధరుం డిత్తెఱఁగున, సరి పోరిరి వార లట్లు ♦ సాహస మొప్పన్. 142

కార్తవీర్యుండు గూలుట.

సీ. దత్తమహేంద్రప్ర♦దత్త మహాశూలంబు మంత్రపూర్వకముగ ♦ మహీపుఁ డేఁచి
కైకొని రామునిఁ ♦ గదనంబునం జంప శతసూర్యరుచివిభా♦సితము నగుచు
ననివార్య మై యొప్పు ♦ నద్దానిఁ గొని వైచె నయ్యది పర్వత ♦ మట్ల రాము
శిరమునఁ బడియెఁ ద♦ద్గురుబాధకోర్చక హరిని స్మరించుచు ♦ నతఁడు మూర్ఛ
ఆ. నొంది పడియె నంత ♦ నుద్యమ మలరంగ, దివిజులెల్లఁ బెలుచ ♦ దివమునుండి
స్వర్ణగర్భచక్రి♦శంకరులను గూడి, యరుగుదెంచి యవ్వి ♦ డతని జూచి. 143
వ. ఈశ్వరుండు మృత్యుంజయుండు గావున సంజీవనీవిద్యచే నతనికి జీవంబు లొసం
గిన లబ్ధచేతనుం డై పరశురాముం డెదుర నున్ననిర్జరులను త్రిమూర్తులనుం
గాంచి నమస్కరించి సులలితభక్తి నంస్తుతింప వా రంతర్ధానంబు నొందిన జామ
దగ్ని యాచమనంబు చేసి శివదత్తకవచంబును బఠించి నారి సారించి జగంబులం
గాల్చువగిది భయంకరంబుగ నరివీరునిం గాంచి పాశుపతాస్త్రంబు కేల నంది
పరమగురు వగుశంకరునిం దలంచి యవ్వీడు. 144
చ. శరము గుణంబునందుఁ గదు♦సాహస మొప్పఁగఁ గూర్చి పేర్చి ని
ర్జరులును జోద్య మందఁగ న♦రాతి వధింపఁగ వైవ నాభయం
కరగురుసాయకంబు చని ♦ కాయము శీర్షము రెండు గాఁగ న
చ్చెరువుగఁ జేసె నర్జునుఁడు ♦ చచ్చెఁ భూస్థలి వైచె దేహమున్. 145
తే. కార్తవీర్యార్జునుండు చ♦క్రంబువలనఁ, బుట్టియుండుట నప్పుడ ♦ పోయి యతని
దివ్యతేజంబు చక్రంబుఁ ♦ జెంది వెలసెఁ, దత్తనువుభస్మరాశి యై ♦ ధరణి మెఱసె.

కార్తవీర్యునికొడుకులం జంపి రాముండు కైలాసంబునకుం బోవుట.

చ. జనకునిచావుఁ గాంచి భుజ♦శౌర్యసమగ్రులు తత్సుతుల్ మునీ
శుని భృగువంశవర్ధనుని ♦ శూరశిఖామణిఁ జుట్టుముట్టి యిం
క నెటుల జీవనంబు ధృతిఁ ♦ గ్రమ్మఱ నిల్పుకొనంగ వచ్చు నం
చని వెసమాటలాడుచు భ♦యంకరనాదము లొప్పఁ బల్కుచున్. 147
ఆ. వారునూర్వు రొక్క ♦ వరున నక్షౌహిణీ, శతకములను గూడి ♦ సరభసమునఁ
జుట్టుముట్టి యార్చి ♦ పట్టిసాదులఁ గ్రుమ్మ, వారిఁ గాంచి రాముఁ ♦ డీరసమున.
క. కృతవీర్యతనయపుత్త్రుల, శితసాయకచాపదండ ♦ చిత్రకరుల నా
శితికంఠపరశువుం గొని, వెతలం బొందించె దివిజ♦వీరులు మెచ్చన్. 149
ఆ. భుజబలంబు మెఱయఁ ♦ బోరెడు సేనల, నాల్గుగడియ లుగ్ర♦నాద మడర
కదన మొగి నొనర్చి ♦ కాలువీటికిఁ బంపె, సేనలెల్లఁ జావఁ ♦ బూని నృపులు. 150

క. ఇం. కెందుఁ బోయెదవు నీ, బింకము లడఁగింతు మనుచు ♦ భీకరవచనా
లంకృతులై వలయమ్ముగ, శంకరభక్తునిని జుట్టి ♦ శాతశరములన్. 151
తే. నొవ్వ నేసిన రాముండు ♦ నివ్వటిల్లు
శౌర్యమున వారిమధ్యమ ♦ స్థానమందు
నుండి చక్రగనాభి నా ♦ నొప్పె నంత
హైహయాత్మజు లెల్ల నహంకృతి దగ. 152
ఉ. రామునిఁ జుట్టుముట్టి ప్రదరంబుల మేన నలంకరింప నా
రాముఁడు గోపికాగణవిరాజితుఁ డౌహరిపోల్కి నొప్పె ను
ద్దామవిమానరూఢు లయి ♦ తద్దయు వేడుక మీఱ నందనా
రామనుగంధపుష్పముల ♦ రంజిలఁ జేసిరి దేవతోత్తముల్. 153
వ. శస్త్రాస్త్రసంఘట్టనధ్వనియు, హుంకారారవంబులును, బాణతతజనితనాదంబును, దార్యత్రికంబుభంగి మెఱసె. పరశురాముని బాణనిహతిచే భిన్నాంగులై పడుచున్నవీరుల యాక్రందనధ్వనులు సురగాయకగానంబులం బోలి యుండె నిట్టి సంకులసమరంబుఁ గాంచి దేవతలు విస్మయంబునం బొదలి రాము నభినుతించి రంత రాముం డుదీర్ణక్రోధంబునఁ జాపంబు కేల నంది నారి సారించి.
చ. ధరణివరాత్మజన్ములను ♦ దారుణచాపశరౌఘధారులన్
వరుసగఁ బంచపంచగురు♦బాణములం బరఁగించి నొంచి యు
ద్ధురతరవిక్రమంబున వి♦ధూతము ఛిన్నము నైనమండల
స్ఫురణ చెలంగఁ జేసె గత♦శూరతఁ బాఱిరి వార లందఱున్. 155
వ. అందు శూర వృషాస్య వృష శూరసేన జయధ్వజు లనువారు హిమాలయప్రాంతకాంతారంబునకుం బాఱిరి. మఱికొంద ఱంతకుఁడెంత కరిగి రిట్లు నృపచక్రవధంబు గావించి రాముండు కృతకృత్యుండై యకృతవ్రణునిం గూడి నర్మదానదిం గ్రుంకి నిత్యకృత్యంబులం దీర్చి వృషభధ్వజునిఁ బూజించి కైలాసంబున కరుగఁ బయనం బై మిత్త్రినిం దోడ్కొని మనోవేగంబునం గైలాసంబున కేఁగి యందు వివిధమణిగణవిభ్రాజమానసౌధనికాయపరిశోభితంబును, విచిత్రభూషణాలంకృత బహువిధరూపధరయక్షనికర సమలంకృతంబును, రసాలబిల్వాశ్వత్థపనసాదిబహువృక్షమనోహరారామభాసురంబును, బంకజాతవ్రాతకుముదసముదయాభిరామసరస్తటాకప్రాదవిలాసంబును, సకలనదీసమలంకృతప్రాంతంబును సగుసలకావర్తనంబును గాంచి యందు దేవాంగనలు జలకంబు లాడఁ దత్సుగంధమంజాళంబు లగుజలంబులం గ్రోలు మత్తదంతావళం

బులం గాంచి యానందించుచు, వీణావాదనంబులను గానంబులను వాద్యంబు
లను గ్రీడించుయక్షస్త్రీలం గాంచి మెచ్చుచుఁ జని చని తదూర్ధ్వభాగంబున
నలరు శిఖరంబును గాంచి నమస్కరించి యద్దానిపై కరిగి యుండు. 158

తే. కాంచె ముందట రాముండు ♦ కమ్రసాంద్ర, మైనఛాయాసమన్వితం ♦ బై చెలంగు
కొక్కవటభూరుహంబు మ♦హోజ్జ్వలంబు, దాని క్రిందుగ సాలంబు ♦ తనరఁ గనియె.

సీ. శతయోజనాయత ♦ మతిరమ్యమమలరత్నాంచితంబును బ్రమ♦ఘావృతంబు
ద్వారచతుష్కం బు♦దార మహాప్రాకారమందు నందీశర♦క్షత్తముఖులఁ
బింగలాక్షాహ్వయు ♦ వికటోదరుని మహా♦కాలాభిధాను వి♦శాలనయను
భైరవమందార ♦ బాణవిరూపాక్షు భైరవరురునామ ♦ వీరకాఖ్య

తే. వీరభద్రులఁ జండుని ♦ భృంగిరిటిని, మఱియు సిద్ధేంద్ర నాథు న♦మాధవాంఘ్రి
కమలపూజాధురంధర ♦ కమ్రిమతులఁ, గాంచె నపిశాచయక్షాది♦గణముల నొగి.

క. బేతాళరుద్రయోగి, వ్రాతంబుల మునుల సాధ్య ♦ వారము మదిలోఁ
బ్రీతి యలరార బహువిధ, చేతోమోద ప్రదులను ♦ సిద్ధులఁ గాంచెన్. 159

తే. అందు శివమందిరము మనో♦హరము వెలయు
యోజనచతుష్కవిస్తార ♦ మొప్పు నున్న
తూర్పువాకిటఁ గుడిప్రక్కఁ ♦ దోఁచు విఘ్న
పతిని వామాంకమున స్కందుఁ ♦ బటుతరబలు. 160

క. కనుఁగొని నమస్కరించుచు, ఘనభూషణభూషితాంగ ♦ కలితుల సింహా
సనగతుల క్షేత్రపాలకు, లను గొందఱఁ గాంచె గుణవి♦లాసుఁడు భక్తిన్. 161

తే. వారిఁ జూచుచు లోనికిఁ ♦ ద్వరగ నేఁగు, పరశురాముని వవ్విఘ్న♦పతి ముదమున
క్షణము నివసింపుమీ యిందు ♦ శంకరుండు, దేవితోఁ గూడ నిపుడు ని♦ద్రించెఁ గాన.

సీ. శంకరు నాజ్ఞను ♦ నరగ లోనికిఁ బోయి నమయమారసివత్తు ♦ క్షణము నిలువు
మిందు సోదరవర్య ♦ యేను నీవును లోని కరుగుద మని పల్క ♦ నతనిమాట
లాలించి త్వరపడి ♦ యమ్ముని యిట్లను సోదరా! పోవలె ♦ నుద్యమమునఁ
బోయి తల్లినిఁ దండ్రిఁ ♦ బూజ్యులఁ గన్గొని వారిపాదములకు ♦ వందనములు

తే. సలిపి నిజమందిరమునకు ♦ నరగఁ బోయె
దను మహిం గార్తవీర్యుండు ♦ ధైర్యఘనుఁడు
పుత్త్రపౌత్త్రియుతుం డయి ♦ పాలిసె మఱి ను
చంద్రిఁ డీర్ఘను మడిసిరి ♦ త్మావిభు లాగి. 163

వ. కాంభోజ పహ్లవ శకకాన్యకుబ్జకోసలక ప్రముఖులు శంకరానుగ్రహంబున

నాచే నిహతులైరి. కావున నిప్పుడ శంకరునకు నమస్కారంబు చేసి పోయెద నని పలికి గణపతిద్వారాల నిలిచిన నాతనిం గాంచి మధురవాక్యంబుల గణపతి యి ట్లనియె. 164

గణపతిపరశురాముల వాక్కలహము.

చ. నియమము నిల్వుమా యిచట ♦ నీలగళుండు భవానియుం ముదం
బమరఁగ మాటలాడు సమ♦యం బిది గావునఁ బోవ రాదు ని
క్కము; వనితాపతుల్ కలిసి ♦ కమ్ర సుధామధురోక్తు లాడుచుం
మమత చెలంగ నుండఁ జన ♦ మానక పాపము వచ్చు సోదరా. 165

క. ఏకాంతసంస్థితు లై, పోక మెఱయు సరసగోష్ఠి ♦ శోభిలఁగా నీ
కీకరణిఁ బోవ నగు రా,మా కడునరకంబుగాదె ♦ మాట లిఁ కేలా. 166

తే. ఎవఁడు సుఖభంగమును జేయు ♦ నింతికిఁ బతి
కతఁడు నరకంబునం బడు ♦ నంద్రు పెద్ద
లందుఁ బితృగురుభావుల ♦ కట్లు సేయఁ
జెప్పనేర మహాఘంబుఁ ♦ జెందు నతఁడు. 167

క. కావున నేకాంతముగా, నేవాఁడు సతీయుతముగ ♦ నిచ్చఁ జరింపం
గా వెఱవు లేక చూచిన, నేవిధముల నరక మనుభ♦వించు ననిరినూ. 168

ఉ. కోరిక చేతనైన మతి ♦ కోరక యైనను సంగమోన్ముఖుం
జేరి తదీయసౌఖ్యఫల♦సిద్ధిని బొందక యుండఁ జేయు నే
పూరుషుఁ డేడుజన్మములఁ ♦ బొందు సతీవిరహంబు; క్రోణి, మో
మూరసి వక్షముం గను న♦రాధముఁ డొందు నఘంబు భార్గవా. 169

తే. తల్లినవజాత యాత్మజ ♦ యుల్లసిల్లు
చుండ వారలవక్త్రాదు ♦ లొయ్యనఁ గనుఁ
గొనినఁ బాపంబు గల దంచు ♦ వినయ మొప్పఁ
బలుకుగణనాయకునిఁ జూచి ♦ భార్గవుండు. 170

శా. ఏమేమీ వినఁ జోద్య మయ్యెను గదా ♦ యీవింత లెందేని నే
నీమూడ్కిన్ వినలేదు మున్ను మఱి నీ♦వి ట్లేల భాషించెదో
రాముం గన్గొని హాస్యయుక్తి నిచటన్ ♦ రంజిల్లఁగాఁ జేసెదో
యేమో నేను వచింపఁ జాల నిది యా♦నే భ్రాంతిమూలం బహో! 171

క. గణనాథ, నీవు చెప్పిన, భణితియుఁ గా దనను, మోహ♦పరవశు లగుచుం
గణనాతీతవికారము, లణపఁగఁ జాలనిదురాత్ము♦లందుం జెల్లున్. 172

ఆ. ఏవికారవుంజ ♦ మెఱుఁగక యుండిన
శిశువులకును దోష ♦ సిద్ధి యెట్లు?
జా గిఁ కేల నేను ♦ జనియెద లోనికి
నీవు నిలువు మిందుఁ ♦ బావనమతి. 173

వ. నమహోశితంబుగా లోపల మెలంగెద. లోపల మాత్రపిత లుండినట్లు నీవ వచించితిగాదే. జగన్మాతాపితరు లగుపార్వతీపరమేశ్వరులం గాంచెద నని పలికి యంతర్గమనోత్కంఠుం డగుభార్గవు నివారించిన నగ్గణపతిభార్గవులకు వాగ్యుద్ధంబు దుర్నివారం బై చెల్లినం జూచి కుమారుండు వారి నాశ్వాసించుచు బోధించినను వినక వారు బాహాబాహిఁ బెనంగుచుండునంత గణనాయకుం జూచి పరశురాముండు. 174

మహాస్రగ్ధర. పరమక్రోధంబు మీఱం ♦ బరశువుఁగొని య♦స్పార్ష దశోత్ష్మఁ జంపం
ద్వరతోనూలొక్కన్న రాముఁ ♦ బరిచలితతనుం ♦ బ్రౌఢకోదండబాణో
త్కరబాహుం గాంచి యంతఁ ♦ గణపతి నిజర♦థాపివిధం బెంచి యాత్మం
గరముఁ సారించి మూసిం ♦ గడువడి తనరఁ ♦ గట్టిగాఁ బట్టి యెత్తెన్. 175

వ. అప్పుత్తి భూలోకభువర్లోకస్వర్లోకాద్యూర్ధ్వలోకంబు లనువానిపై నున్నగోలోకంబును, గ్రిందిలోకంబుల నేడింటిని జూపించి మహాసలిలంబుల ముంచ నెంచి యత్యంతభయార్తుం డగుపరశురామునిం గరుణించి విడిచె నంత. 176

పరశురాముఁడు గణపతిదంతము విఱుగఁగొట్టుట.

క. మునిపతి యగుజమదగ్న్యని, తనయుం డిటు పార్వతీశ ♦ తనయునివలనం
తనకుం గలిగిన యవమతి, మనమునఁ దలపోసి దుఃఖ♦మగ్నుం డగుచున్. 177

క. తనముందు నిర్వికారం,బును ధైర్యసమన్వితంబుఁ ♦ బూజ్యము నగుని
మ్మనమున నిల్చినగణపతిఁ, గనుఁగొని క్రోధాగ్ని వెల్గఁ♦గా రాముండున్. 178

క. హారదత్తంబు నమోఘము, ఖరధారాన్వితము నై య♦ఖండప్రతిభా
పరియుతము నౌపరశ్వధ, పరసాధనమును దగంగ ♦ వైచె నతనిపై. 179

చ. తనపితృదత్త మైనయతి♦దారుణసాధన మా నమోఘ మం
చనితరసాధ్య మంచు మది ♦ నారసి వామతలస్థదంతముఁ
ఘనతరధైర్య మూని కడఁ♦కఁ బరశుప్రతిరోధకంబుఁ జే
సినఁ బరశుప్రహారమున ♦ ఛిన్నత నొంది ధరం బడెం గడున్. 180

తే. రక్తసిక్తాంగుఁ డై విఘ్న♦రాట్టు బెండు
పడినయటు లుండె దళనంబు ♦ వజ్రపాత

విగతశీర్షంబు నై పడు ♦ నగముపోల్కి
భూతలంబునయిం బడి ♦ పొలిచె మిగుల. 181

సీ. ద్వీపవ ర్తకములు ♦ తెలతెలవాఱెను భూతలం బెల్లను ♦ భీతి నొందె
మూఁడులోకంబులు ♦ మొనసి కంపించె హాహాకార మెల్లెడ ♦ నావరించె
దివి నుండి చూచు నా♦దేవతల్ భయమంది రంతయుఁ జూచున్కొం♦దాదు లట్టె
కోపఘూర్ణితనేత్రు ♦ లై పరాభవ మోర్వఁజాలక గర్జింపఁ ♦ జండగవము

తే. దిక్కులం బర్వె నిది యేమి ♦ తివిరె శబ్ద
మిట్టు లని శంకరుఁడు వచ్చె ♦ నింతితోడఁ
బార్శ్వమం దున్నగణనాథు ♦ భగ్నదంతుఁ
గాంచి పార్వతి స్కందునిఁ ♦ గాంచి యడుగ. 182

క. తల్లికి జరగిన వృత్తం, బెల్లను దెలియంగఁ జెప్పె ♦ నీశుఁడు వినఁగా
నుల్లమ్ము దల్లడిలఁగా, నల్లన వినుచుండె రాముఁ ♦ డచ్చటివార్తల్. 183

క. ఆవృత్తాంతము విని య, ప్పావనచారిత్ర లోక ♦ వారజనని రో
షావేశవివశ యై శివు, భావజహరుఁ గాంచి పల్కెఁ ♦ బరవస మలరన్. 184

మ. పరమేశా యిదె భార్గవుండు తనయ♦ప్రాయుండు శిష్యుండు నై
పరఁగుఁ నీవలనంగదా కొనియె ముఁ ♦ వాంఛానుకూలంబు భీ
కరశత్రుంజయముం గఠోరమును నై ♦ కమ్రంబు నావర్శమున్
గర మాశ్చర్యము గాఁగ భూపతివరుం ♦ గాజించె నద్దానిచేన్. 185

తే. లోకమును బాలనము చేయ ♦ ప్రాకటయశుఁ
గార్తవీర్యునిఁ దత్పుతో♦ఘమును జంపె
నంతఁ గృతకృత్యుఁ డై వచ్చి ♦ యర్హరీతి
గురువునకు నీకు దక్షిణ ♦ నరసి యొసఁగె. 186

ఉ. ఇయ్యది యెద్ది యం చనెద ♦ వేమొ యిదే కను మీశ, నీసుతుం
డొయ్యన నిందు నుండఁ బర♦శూగ్రహతిం దెగ నేసె దంతముం
గయ్యము చేసినాఁడె యిట ♦ గాదిలిపుత్త్రుఁడు దీనఁ బుత్త్రిపై
నెయ్యము సార్థకం బయి ము♦నిస్తుతి కర్హము నై చెలంగెడున్. 187

క. పరమేశ శిష్య నీతని, వరగుణరత్నాకరుం బ్ర♦భావమహితునే
యరసి దయఁ గాచుచుండుము, గురుకార్యము లెల్లఁ దీర్పఁ ♦ గోరినరీతిన్. 188

ఆ. చాలుచాలు నింకఁ ♦ జాలును శత్రు వా, నీదుచెంత నుండ ♦ రాదు సుతుల
నిరువురను దగంగ ♦ నిప్పుడె తోడ్కొని, తండ్రియిల్లుఁ జేరు ♦ దాన నేను. 189

క. సుజనులు తను వరియించిన, గజగామిని సత్కరింత్రు ♦ గాదే, నను నీ
వు జతన మొప్పఁగ నొకపరి,యుఁ జేయ వది యేమొ దాని ♦ నో జగదీశా. 190
క. నను సత్కరింపకున్నం, దనయునినై నను బ్రియంబు ♦ తనరఁగ నొకమా
టను సాధువచనముల మన, మును గరఁగింపవు వృథాకు ♦ ముఖ్యవిభూషా. 191
క. అని కోపఘూర్ణితాక్షియు, ఘనశోకపరీతయు నయి ♦ కాంత యిటు లనన్
విని యూరకుండె శంకరుఁ, డనుదితవచనుండు నగుచు ♦ నాత్మఁ దలఁచుచున్.
తే. కొంత సేపూరకుండి ముకుందుని సత, భక్తకష్టాపనోదనుఁ ♦ బరమపురుషుఁ
బూజ్యు గోలోకనాథుని ♦ భూతవిభుని, బహువిధానునయాలాప ♦ వందితేంద్రు.
వ. మనంబునం దలంచిన నప్పుడు గోలోకంబునుండి శ్రీభగవంతుం డరుగుదెంచి
ముందట నిలిచిన. 194
సీ. నీలమేఘాంగుని ♦ నిర్జితానంగుని భర్మాభచేలు భాస్వత్కపోలు
మకరకుండలకర్ణు ♦ మధురవాక్సముదీర్ణు మణిగణకేయూరు ♦ మంజులోరుఁ
గౌస్తుభాయతవక్షుఁ ♦ గంజాతపత్త్రాక్షు రాధానమాశ్లేషు ♦ రమ్యభూషు
నిర్మలచారిత్రు ♦ నిర్జరనుతిపాత్రు సద్గుణాలంకారు ♦ శౌర్యసారు
తే. గోపికానాథుఁ గనుఁగొని ♦ కూర్మితోడ
నాసనము పెట్టి యుపవిష్టుఁ ♦ డైన హృష్ట
మానసుం డయి భక్తి ను♦మాహృదబ్జ
శీతకిరణుఁడు హరుఁడు వ♦చించె నిట్టు. 195
చ. శ్రుతినుతసచ్చరిత్ర; యిదె ♦ శోభిలె నాయిలు మీరు వచ్చుటన్
గృతకరణీయకృత్యుఁడనె ♦ యే నని చయ్యన గేహమధ్యమం
దతిరమణీయపీఠమున ♦ నాతనిఁ జేర్చి సదుక్తు లాడఁ ద
త్పతి గిరిజాత పుత్త్రియుత ♦ చయ్యన వచ్చి నమస్కరించినన్. 196
క. గిరిజాతనయులు రాధా, వరునకు నంజలి ఘటింప ♦ భక్త్యుద్ధతిఁ ద
త్పరిసరమున మెలఁగెడు స, త్పరశుధరుం డమ్మహాత్ము ♦ పాదములఁ బడెన్. 197
క. కని పరశురాముఁ బార్వతి, మనమున సేవంబు తనరు ♦ మాడ్కిఁ దగంగాఁ
గని సాంత్వనోక్తులన్ గిరిజను శాంతను జేయఁ బూని ♦ సర్వేశుఁ డనున్. 198

శ్రీకృష్ణుఁడు పార్వతికి హితోపదేశంబు సేయుట.

చ. జితశశిబింబచారుముఖ ♦ శీతగిరీంద్రకుమారికా మనో
జ్ఞతమవిలాసినీ విమల ♦ సారసలోచని యార్యభృగూద్వహా

జితమునిరాజిఁ దావకవి♦శాలకరాబ్జము మౌళి నుంచి స
త్కృతి దగ సంకవీతి వసి♦యింపఁగఁ జేయుము నీసుతుం బలెన్. 199

తే. భవభయధ్వంసినీ శంభు♦వామభాగ, వాసినీ పాపనాశనీ ♦ హస్తిగమన
త్వత్పదంబులపైఁబడి♦ దయకుఁ బాత్రుఁ,డై కృతార్థుఁడునౌ వీని♦వరయుము తడిం.

క. వరమిమ్ము దేవి యీతని, కరయుము నావచన మొక్కఁ♦ డది సంశయముల్
బరిమార్చు నీకుమారుఁడు, సురుచిరగుణశాలి సకల♦ సుగుణాఢ్యుం డౌ. 201

తే. నీకుమారునియందు నో♦ నిత్యపూత
చరిత, శ్రీదేవి కామంబు♦ సాంద్రకోప
మల్లి యుద్వేగభయము లం♦హార్నిశంబుఁ
బొందనోడును నిర్జర♦పూజ్యుఁ డతఁడు. 202

వ. వేదస్మృతిపురాణసంహితలయందు నీకుమారునకు మహాత్మ్యలాదేశించిన పేరు లనేకంబులు గలవు. అవ్వి సకలపాపధ్వంసకరంబులై శ్రేయోదాయకంబులై యుండు వాని నాలింగించెద. బహువిధంబులుగ భాసిల్లు ప్రమథగణంబుల కధిపతి యగుట గణేశుండనియు, భూతభవిష్యద్వర్తమాన బ్రహ్మాండంబులు గుక్షి నుండుట లంబోదరుం డనియు, దైవయోగంబునఁ దునిఁగినశిరస్సు గజమస్తంబున సంయోజింపఁబడుట గజాననుం డనియుఁ, జతుర్థదినోదితచంద్రుండు దర్శిచే శపింపఁబడి త్వత్పుత్రికునిచే ఫాలతలంబున ధరింపఁబడుట ఫాలచంద్రుం డనియు, సప్తమునులచే శపింపఁబడి నశించిన యగ్ని గణపతిచేఁ బ్రకాశితుం డగుట శూర్పకర్ణుఁడనియు, మున్ను దేవాసురసంగ్రామసమయంబున దేవగణపూజితుం డై వారిదొసంగులు వారించుట విఘ్ననాశకుఁ డనియుఁ జెప్పంబడు. ఇపుడు పరశురామునికుఠారంబున భిన్నదంతుఁ డగుట నేకదంతుం డనియు వినుతిం గాంచు. భవిష్యత్కాలంబున బ్రహ్మకు వక్త్రంబుగాఁ గలఁడుఁ గాన వక్త్రతుండుఁ డనియుఁ బేరును గాంచఁగలఁడు. ఈనామంబులు స్మరణమాత్రంబునఁ బాపంబులం దొలఁగింపఁ జాలియుండు. త్రిలోకవిశ్రుతంబులు నగు. ఈకల్పంబునకు మున్ను పదుమూఁడవకల్పంబున గజాననుండు నావలన దేవతాపూజయం దగ్రపూజ్యత్వంబు గాంచునట్లు వరంబు నొందె. జాతకర్మాదులయందును, గర్భాధానయాత్రావాణిజ్యయుద్ధదేవార్చనాదులయం దెవ్వ రితనిఁ బూజింతు రట్టివారికష్టంబులు తొలంగు నని కృష్ణుండు చెప్పినఁ బార్వతి విస్మితాంతరంగ యై యూరకుండుటయు రాధ పార్వతి కిట్లనియె. 203

తే. ప్రకృతిపురుషులు మీరు సం♦వత్సరంబు, భేదమే లేక యుండియు ♦ ద్వివిధములుగ

నొప్పుచుండ్రు జగంబున•నొగి మన కిల, భేద మించుకయును లేదు • గాదె గిరిజ.

సీ. విష్ణువు నీవ యై • వెలయుదువే నన్న శివుఁడను; విష్ణువు • శివునిహృదయ
మందు నీరూపంబు • నంది యుండును నాదు రూపంబు నొందుచు • రూఢివిష్ణు
హృదయమ్మందు వసించు•నీశుండు; రాముఁ డితఁడు వైష్ణవుం డయ్యు • దగశివత్వ
మొందె గణేశ్వరుం • డొందె వైష్ణవమును గావున భేదంబు • గానరాదు

తే. పార్వతీ యంచు ముద్దుగాఁ • బలికి విఘ్న
పతిని దా నెత్తి ముద్దాడి • పాణిపద్మ
తలమునఁ దదీయశీర్షంబు • దడవె నంత
రక్తపూరంబు లింకఁగా • రమణ వెలిఁగె. 205

వ. పార్వతియు ఖేదంబు వాసి పాదంబులపైఁ బడి యున్న రాము నెత్తి మూర్ధంబుఁ దడవి సంతోషంబున నలరించె. అంతఁ గృష్ణుండు కుమారునిం జేరం బిలిచి తొడపై నిడుకొని సత్కరించె. శివుండు కృష్ణుని సత్కరించి స్వాంకపీఠి నిడుకొని గారవించె నంత. 206

పరశురాముఁడు పార్వతిని స్తుతించుట.

ఉ. ఎల్లరుఁ బ్రీతచిత్తముల • నెంతయు వేడ్కఁ వసింపఁ బార్వతిఁ
ఫుల్లసరోజనేత్రఁ గని • భూరిముదంబునఁ గేలుమోడ్పుతో
నల్లన రాముఁ డిట్లనియె • నంబ,భవాని,మహేశి,నిన్ను నే
నల్లలితోక్తులం బొగడఁ • జాల నట్లైన నుతింతు భక్తిచేన్. 207

సీ. ప్రకృతిరూపంబును • వికృతిరూపంబు నై వెలయు చుండెదువట్టి • విశ్వ మెల్ల
నిర్మింపఁ బాలింప • నియమింపఁగా నధికారిణి యై వి ప్ర•కాశరూప
నామంబు లలరార • నానావిధాకారములు దనరార ని•ర్మలత మీఱఁ
గరుణైకధామ యై • ఖండేందు ధరునకుఁ బ్రియభామ యై లోక•వినుతనామ

తే. యగుచు నున్నతిఁ గాంచి భ•క్తాంతరంగ
పద్మవేదిక వసియించి • ప్రౌఢిఁ గాంచి
పూర్ణమననున నలరారు • పొలఁతి దేవి
నన్నుఁ గాపాడుఁ గావుత • మున్నతముగ. 208

చ. సుగుణనిధాన యై లలిత•శోభఁ దనర్చుచుఁ గాలచక్ర మె
ల్లఁ గడు నియామకంబుగ వి•లాసము మీఱఁ జలించునట్లు చే
సి గిరిజ,యాశు రాణి,యని • సిద్ధమహర్షులు నేప్రధానమౌ
దగ వినుతింతు రట్టిరుచి•ధామను దల్లినిఁ గొల్తు నెప్పుడున్. 209

తే. ఖలజనులఁ జెండి సద్భక్త ♦ కాండపోష,ణమ్ము నొనరించి లోకజ♦నని యనంగ
సంస్తుతిని గాంచి లోకవి♦శాలకీర్తి, నంది వెలుఁగొందు శ్రీమాత ♦ నభినుతింతు.
చ. దనుజులఁ ద్రుంచి నిర్జరవి♦తానముఁ బెంచి ధరిత్రిఁ బొల్చువి
ప్రనిచయపోషణంబును ని♦రంతరముం బనిగా నొనర్చి వా
గ్వినుతినిఁ జేర్చి కాశిపురి ♦ విక్రమసంపద మీఱఁ గూర్చి స్కం
దుని గణనాథుఁ గూడి యిటుఁ ♦ దోఁచుసతీమణి సంస్తుతించెదన్. 211
సీ. హారునికటంబున ♦ హార్వొంది ప్రణతజనాభీష్టదుం డయి ♦ యలరు నెవఁడు
గోపకన్యోరోజ♦కుట్మలాంచితకుంకుమాగరుపంకది♦గ్ధాంగుఁ డెవఁడు
శంకరకృతబహు♦స్తవమున కర్హుఁ డై విదితవిధానుఁ డై ♦ వెలయు నెవఁడు
ధూతాంతరాయుఁ డై ♦ దురితసంహారుఁ డై జ్ఞానప్రదాత యై ♦ చను నెవండు
తే. గుణగరిమతఁ బెంపొంది ♦ గూఢచారుఁ, డగుచు శ్రీరాధికాహృద♦యాధినాథుఁ
డైన శ్రీకృష్ణుఁ డనుకంప ♦ యలర నాదు, తప్పు లెన్నక రక్షింపఁ ♦ దలఁచుఁగాక.
తే. జగము లెల్లను సృజియింపఁ ♦ జంపఁ బెంపఁ
దాని సాహాయ్య మొనరింపఁ ♦ దగి జనాథ
పూజ్య యై శంభువక్త్రసం♦భూతవినుత
సంస్తవామృతమును గ్రోలు ♦ జననిఁ గొలుతు. 213
సీ. ఏదేవిగర్భమం ♦ దెల్లలోకంబులు వసియించు నతి విరా ♦ ట్టనఁగుచుండు
నేయంబగర్భమం ♦ దేవిరాట్టును విరాణ్ణాభిగర్భమునుండి ♦ నాకవినుతుఁ
డై పుట్టి లోకంబు ♦ లనుపొందఁ బుట్టించి యభివృద్ధినొందెడు ♦ నట్లు చేసి
వెలయుచుండునో యట్టి ♦ విభులకెల్లను దల్లి యై యలరారు నా♦యంబ సర్వ
ఆ. శక్తియుక్త యగుచు ♦ సకలజగంబులఁ, బాలనంబు సేయు ♦ ప్రభ్వి రాధ
నన్నుఁ బ్రోచుఁ గాక ♦ నాపాపముల హరి,యించుఁగాక ప్రేమఁ ♦ బెంచుఁగాక.
వ. సకలప్రపంచనాథుం డై సర్వవ్యాపి యై సచ్చిదానందసాగరుం డై రాధానహచ
రుం డై యుండు శ్రీకృష్ణుండు నన్నుఁ గాపాడుఁగాత మని యిట్లు పరశురాముం
డు పార్వతీరాధికాకృష్ణుల వినుతించినఁ బ్రమోద మంది శ్రీకృష్ణమూర్తి కృతాం
జలి యై యున్నభార్గవున కిట్లనియె. 215
తే. నీవు సిద్ధుండ వైతివి ♦ పావనమతి, భార్గవా మత్ప్రసాదైక ♦ భాజనుఁడవు
గాన నీలోకమున నున్న♦మానవాళి, శ్రేష్ఠతముఁడవుగా నుండు ♦ స్థిరతఁ గనుము.
క. మును విష్ణుపదాశ్రమమున, ననుఁ గాంచితి వీవు భక్తి ♦ నాచే వరముల్
గొనినాఁడవు కద యయ్యవి, తనరుఁ బహువత్సరములు ♦ తథ్యము వత్సా. 21

తే. ఐన నొకమాట చెప్పెద ♦ నవధరింపు
మార్తజనులందు దయయు శ్రే♦యస్సునందుఁ
దమియు యోగంబునందు శ్ర♦ద్ధయు రిపువ్ర
జంబు సాధింపఁగా నిగ్ర♦హంబుఁ గొనుము. 218

చ. బలమునరియందుఁ దేజమున ♦ భక్తిని జ్ఞానయశస్సులందు నీ
యిలఁ గలమానవోత్తముల ♦ కెల్లను మేటివి నీ వొకండవే
చెలఁగుము నిస్సమత్వముగఁ ♦ జేరుము నీగృహమందుఁ దల్లిదం
డ్రులకును బ్రీతి సేవల ని♦రూఢిగఁ జేయుము సర్వకాలముల్. 219

క. తప మొనరింపుము తేజం,బు పరఁగు సద్దానివలన ♦ బుద్ధిస్థితివాం
ఛ పరిణతింబొందును వే, తపనసమానముగఁ గాంతిఁ ♦ దనరుము వత్సా. 220

వ. అని పలికి. 221

క. తనపతియంకస్థలమునఁ, దనరెడు గణనాథు నత్తి ♦ తాత్పర్యమునం
బొనరఁగ నాలింగనములఁ, దనిపి భృగుప్రవరుఁ జూపి ♦ తగ నిట్లనియెన్. 222

క. మీరిరువురు మిత్త్రములై, గారవ మేపాఱ నుండఁగాఁ ♦ గనుఁగొనఁగాఁ
గోరిక పొడమెడి మదిని కు,మారకు లిప్పనివి దీర్ప ♦ మంచిది యనినన్. 223

క. హరతనయుఁడు హరభక్తుఁడు, హరియానతి మౌళిఁ దాల్చి ♦ యప్పుడె మైత్రిం
బరఁగిరి రాధయు వారికి, వరముల నీయంగఁ గోరి ♦ ప్రమద మ్మెసఁగన్. 224

ఆ. ముద్దుతనయులార ♦ ముల్లోకముల మీరు
వందనీయతఁ దగి ♦ వైరిభీతి
కరచరిత్రు లగుచుఁ ♦ గలకాలమును నాకు
భక్తు లగుచు నెగడ ♦ వలయుఁ జుండి. 225

ఉ. మి మ్మెద సంస్మరించుచు న♦మేయఫలప్రదకార్యసంఘ మ
ర్థా మ్మగురీతి నేమనుజుఁ ♦ డారసి తా నొనరింపఁ బూను ని
త్యమ్ముఁ దదీయకార్యమును ♦ దథ్యముగా ఫలియించు మత్ప్రసా
దమ్మున నంచుఁ బల్కిన ని♦దం దమి హెచ్చఁగ గౌరి యిట్లనున్. 226

చ. హరిహరభక్తిధూర్వహుఁడ ♦ వౌటఁ జిరంతనజీవి వై వసుం
ధర వెలుఁగొందవయ్య మతి ♦ దార్ఢ్యము శౌర్యముతోడ నంచు భూ
ధరవరపుత్త్రి పల్కుటయుఁ ♦ దా విని శంకరుఁ డానతాస్యుఁ డై
పరఁగెడురాముఁ గాంచి కృప ♦ వర్ధిల నిట్లనియెఁ గభీరతన్. 227

క. మును పొసఁగినాఁడ వరముల, నిను మెచ్చి యవన్ని మేది♦నిం గలకాలం

బును బొందు నిన్ను సత్యము, విను మొక్కటి నూతనంపు ♦ వృత్తాంతంబున్.

చ. ఇది మొద లీధరాస్థలిని ♦ నివ్వఁడుగాని భవత్సమానతం
బొదలఁడు తేజమందు నినుఁ ♦ బోలఁగఁ జాలఁడు గాన నింక ని
మ్మదిని వసింపు మంచుఁ బర♦మప్రమదంబునఁ బల్కెఁ గృష్ణుఁడున్
సుదతిని గూడి దేహరుచి ♦ శోభిలఁ బోయెను వీటి కంతయున్. 229

క. వనజోదరుఁ డరిగిన న, మ్మునిపుత్త్రుఁడు శివుని నంబ ♦ మునుకొనుభక్తిన్
వినుతు లొనర్చుచు నాస్కంధుని గణపతి నాదరించి ♦ తోరపువేడ్కన్. 230

వ. అకృతవ్రణునిం గూడి పయనం బై నందీశ్వరాదులు నమస్కరింప బహుమా
నించి పితృగృహంబున కరుగుచు. 231

—పరశురాముండు తండ్రితోఁ దనవృత్తాంతము జెప్పుట.—

క. మును దాఁ జూచుచు నేఁగిన, జనపదముల బహువిధములఁ ♦ జారుక్షితిశో
భనముల వనరాజితములఁ, గనుఁగొనుచుం బోయెఁ దండ్రిఁ♦గనువేడ్కమెయిన్.

సీ. అకృతవ్రణునితోడ ♦ నరుగు రాముని గాంచి రచ్చటచ్చట ధార♦ణీశు లచట
నచటఁ దపోవనం ♦ బర్థించి దాఁగిరి రాముండు సతినత్వ♦రమునఁ బోయె
నచ్చట శాంతిస♦త్త్వాకీర్ణ మై వేదనాదముఖరిత మై ♦ నాగసింహ
శార్దూలగోసంఘ♦సంక్రాంత మై మూషికాగణమార్జార♦కలిత మగుచు

తే. సలరు నందున్న మృగములు ♦ హతభయంబు
లును బరస్పరమైత్రిచేఁ ♦ దనరునవియు
నగుచు నలరారు నట్టి పుణ్యా♦శ్రమంబుఁ
గాంచె రాముఁడు సంతోష ♦ కలితుఁ డగుచు. 233

వ. మఱియు నప్పరమపవిత్రాశ్రమంబు. 234

చ. జ్వలనసముద్భవం బగుచు ♦ సాంద్రము నై తగు ధూమజాల మె
ల్లెడలను నాకసంబువయి ♦ నెంతయుఁ బర్విన మేఘ మంచుఁ గే
కులు సుఖనాదముల్ చెలఁగఁ ♦ గూయుచు నృత్యము చేయుచుండ ని
ర్మలతరవేదపాఠములు ♦ మౌనులు చేయుచు నుండ రాజిలున్. 235

క. ప్రతిదినసాయంతనమున, క్షితిసురు లర్కాభిముఖముఁ ♦ జెందుచు నర్ఘ్యశ్రీ
ప్రతతి నిడ సలిలమయ మై, క్షితిఁ గన్పడు దాని మహిమఁ ♦ జెప్పం దరమే. 236

తే. బ్రహ్మచారులు నియమ సం♦వర్తిదనరి, యెల్లచో వేదశాస్త్రసం♦హితలఁ జదువు
చుండు రతిమోదమున దాని ♦ నొగినుతింప, వచ్చునే సూర్యకులకంధి♦వారిజారి.

క. ఏతాదృశగుణసంఘా, పేతం బగునాశ్రమమును ♦ బ్రీతిం గని వి

ఖ్యాతజమదగ్నిపదజల, జాతమ్ములఁ గొలువఁ జనియె ♦ ఛాత్త్రయుతుం డై. 238

క. మెలమెల్లన నాశ్రమమహి, మలనెన్నుచు వినయనుగుణ♦మాన్యుని దావ
జ్వలనాభ తేజుఁ జూడఁగ, లలితమతిం బోయె నయవి♦లాసము మెఱయన్. 239

వ. జయశబ్దనమశ్శబ్దంబుల నుచ్చరించుచు బ్రాహ్మణులు సత్కరింప లోనికిం జని సాక్షాద్భృగుతుల్యుండును దపోనిధియు నగు జమదగ్నిం గాంచి. 240

ఉ. ఫాలము భూమిఁ జేర్చి గురు♦భక్తి చెలంగ నమస్కరించి పా
పాళిమహీధ్రవజ్రనిభ; ♦ యాత్మజుఁడం జనుదెంచినాఁడ మీ
పాలికి దానదానుఁడఁ గృ♦పామతిఁ బ్రోవవె యంచు నంఘ్రిలం
బోల శిరంబుఁ జేర్చి మతి♦భూతి దగన్ వినుతించి యంతటన్. 241

తే. జననిచరణంబులకు మ్రొక్కి ♦ సంతసమునఁ, దల్లిదండ్రుల కిష్టమై ♦ యుల్లసిల్లు
నట్టు లిట్లను మీయాజ్ఞ ♦ నాదలనిడి, తపము సల్పి మహేశ్వరుఁ ♦ దన్ని యవల.

చ. అనిమొనఁ గార్తవీర్యుని మ♦హాద్భుతశౌర్యునిఁ బుత్త్రమిత్త్రవా
హనయుతుఁ జంపితిన్ సచివుఁ♦డల్లన నూల్కొనఁ జేయఁగా మదం
బున భవదీయశక్తిఁ గను ♦ బుద్ధియు నుండియుఁ బంత మూని చే
సినయుపకారరీతికిని ♦ జేసితిఁ బ్రత్యపకార మాజిలోన్. 243

తే. నాఁడు మీసెల వంది శ♦నక విరించి
కడకుఁ జని నాప్రవృత్తిని ♦ గలయఁ జెప్పి
నాఁడ నాతండు రోజించి ♦ నన్నుఁ బనిచె
శైవలోకంబునకుఁ బొమ్ము ♦ సరగ ననుచు. 244

చ. సరసిజజన్మునాజ్ఞఁ గొని ♦ చయ్యన నీశునిఁ గాన నేఁగి యా
హరునకు మ్రొక్కి పార్వతికి ♦ నల్లె నమస్కృతి చేసి వారితో
జరగిన దెల్లఁ జెప్ప విని ♦ శంకరుఁడుం గవచంబు మంత్రముల్
గురుకృప నిచ్చె దానిఁ గొని ♦ ఘోరరణంబున వైరి నోర్చితిన్. 245

క. పరునిం బొలియించి యమూ, పరుఁ గనఁ జని యందుఁ గంటి ♦ ద్వారస్థుల ని
ర్వురఁ గార్తికేయ లంబో, దరులను శౌర్యాధికులను ♦ దైవసములనున్. 246

క. కనుఁగొని వారికి నిర్వురకును వందనముల నొనర్చి కోరిక లోనం
జన యత్నింప గణేశ్వరుఁ, డనియె న్నిలు సమయ మిద్ది ♦ యర్హము గామిన్. 247

వ. అంత మా కిరువురకు దారుణవాగ్యుద్ధంబు సెల్లె నంత నేను బరశువును బూన్చుటం గాంచి యతండు తుండంబును జాఁచి నన్నుఁ ద్రిలోకంబులం ద్రిప్పిన నతి క్రోధంబునఁ బరశువుచేఁ బ్రహరించితి గణపతి దంతంబు భూమిం బడియె.

అవ్వార్త నెఱింగి యీశ్వరుం డుమానహితుం డై వచ్చి పార్వతి యీవిధం
బుఁ గాంచి రోషకలుషీకృతాత్మ యయ్యె. గోలోకంబునుండి రాధాకృష్ణు
లరుదెంచి నన్ను నవనతాననుం గని పార్వతికి హిత ముపదేశించి నాకు వరం
బు లిచ్చి గణపతితోఁటి సఖ్యంబుఁ గల్పించి చని రిట్లు వార లరుగఁ బార్వతీపర
మేశ్వరులవలన వరంబులం గొని వారిని వీడ్కొని యకృతవ్రణునిం గూడి
వచ్చితి నని పలుకుటయు జమదగ్ని యిట్లనియె. 248

చ. వినుము కుమార క్షత్రియుని ♦ వీర్యసమగ్రుఁ బ్రజావనున్ వధిం
చిన జనియించుఁ బాతకము ♦ చేయఁగ నా నీక నిష్కృతిం జవం
బునఁ జని దానిఁ దీర్పు మన ♦ మ్రొక్కి గురూత్తమ, దాని నెవ్విధం
బునఁ జనుఁ జేయ నీవ తగు ♦ పోల్కి నెఱుంగఁగఁ జెప్పుమా యనన్. 249

తే. వ్రతము లొనరింపు, నియమనం ♦ తతులు దీర్పు
తనువు శోషింపఁ జేయుము ♦ తగినశాక
మూలఫలముల భక్షింపు ♦ మోద మలర
ద్వాదశాబ్దంబు లొగిని ద♦వంబు నలుపు. 250

సీ. అని పల్క విని తాత ♦ యంఘ్రుల కెరగి వేగంబున శిష్యునిఁ ♦ గలిసి తరలి
పోయి మహేంద్రాఖ్య♦భూధ్రంబుపై నాశ్రమమునుగల్పించి ని♦యమములొప్పఁ
దపముల మఱి దేవ♦తాపూజనంబుల స్తోత్రపాఠంబులఁ ♦ బాత్రు లైన
యతిథుల నతిభక్తి ♦ నర్చించుకృత్యంబులను గొన్నివర్షంబు♦లను గడుపుచుఁ

తే. దండ్రి చెప్పిననియమంబు ♦ తప్పకుండ
రాజవధహేతుజనితదు♦ర్వారపాప
భూధ్రభిదురంబుగా నన్నఁ ♦ బోలునిష్కృ
తిని గడుందముఁ జేసె నే♦ర్పునను శ్రద్ధ. 251

కార్తవీర్యునిపుత్త్రులు జమదగ్నిని జంపుట.

క. చనియె నిటు కొంతకాలం, బనితరసాధ్యప్రతాపుఁ ♦ డై ధాత్రీపా
లన నిరతుఁ డైనశూరుం, డనుభూపతి కార్తవీర్యు ♦ నాత్మజుఁ డొకటన్. 252

క. చతురంగబలాన్వితుఁ డై, ప్రతి లేనిపరాక్రమమున ♦ భాసిలు ననుజా
తతతి గొలువంగ వేఁటకు, క్షితిపతి వెడలెన్ మహావి♦జృంభణ మొప్పన్. 253

ఆ. అడవిఁ జేరి యందు ♦ నరిభీకరము లగు, మృగములను వధించి ♦ మిగులు దప్పిఁ
బట్టి పగటివేళ ♦ బహుబాధ గాసిలి, నర్మదకును బోయె ♦ నరపతిమణి. 254

చ. అనుజులతోడ మంత్రివరు ♦ లందఱు రాఁ జని స్నానమాడి తీ

యనిసలిలంబు గ్రోలి విగ ♦ తార్తులు నై పురి కేఁగుచుండి త్రో
వను జమదగ్నియాశ్రమముఁ ♦ బావనముం గని లోనికేఁగువా
నిని గని యెవ్వ రుందురు మ♦నీషివరా యిట నంచు వేఁడినన్. 255

సీ. అమ్మౌని యిట్లను ♦ నధికతపశ్శాలి శాంతాత్మకుం డనఁ ♦ జని మునీశుఁ
డై యొప్పుజమదగ్ని♦యాశ్రమం బిది క్షత్త్రియభిద్వర్యుఁడౌ రాముఁ♦డితనితనయుఁ
డన విని రామశ♦ఙ్కాధికభీతులై రాముఁ డం దుండమి ♦ దా నెఱింగి
పూర్వవిరోధంబుఁ ♦ బూని కృపాణముల్ ధరియించి యొండొరు ♦ లురుతరముగ
తే. నార్చుచును దండ్రివైరమ్ము ♦ నార్ప నమయ
మొదవె మన కని లోనికి ♦ నొయ్యనఁ జని
హానులను జంపి జమదగ్ని♦మౌని నఱికి
శిరముఁ గొని బోయలట్ల యేఁ♦గి రొగిఁ బురికి. 256

చ. మునిపతిచావుఁ గాంచి యిల ♦ మూర్ఛిలి పుత్త్రకు లేద్వఁ జూచి యా
తనివనితాశిరోమణి ని♦తాంతభయార్తిని వజ్రభిన్నమై
కన నతిసాంపుగాఁ దగియు ♦ క్ష్మాస్థలిఁ ద్రెళ్లులతాప్రకాండరీ
తిని వెస మూర్ఛ నొందుచు న♦తివ్యధ తోఁచఁగ నుండి యంతటన్. 257

తే. చేతనము లేనియట్లుగా ♦ క్షితిని ద్రెళ్లి, కొంతసే పుండ మెల్లనఁ ♦ గూడె మరలఁ
జేతనం బంత నాయింతి ♦ చింతయనెడు, కడలి మునిఁగి మహాధ్వని♦యడర నేడ్చె.

క. అంతట హానులు నశ్వర, మం తేవాసితతి దెలుప ♦ నచ్చటి కరుగన్
జింతాంబుధిలో మునిఁగిన, కాంతామణి వారిఁ గాంచి ♦ కడువడి నేడ్చెన్. 259

ఆ. తెలిసి తెలిసి మూర్ఖ ♦ ధీవిలోలత భూప, తనయు లిట్లు చేయఁ ♦ దగునె యైన
శోక మొంద నేల ♦ సూనృతభాషిణీ, సుతుల నూరడింపు ♦ మతివిభూతి. 260

వ. అని యూరడించి తదనుమతిం గొని పుత్త్రులచేతఁ దండ్రికి నూర్ధ్వగతులు కల్పిం
పఁ బ్రయత్నించి తత్కళేబరంబుతోడ జాయాకళేబరంబును గాల్చి రిట్లు జననీ
జనకులు పొలియుటవలన నత్యంతదుఃఖంబున సుతులు పొగులుచుండ ద్వాద
శాబ్దతపశ్చరణంబు సమాప్తి నొందించి రాముండు మరలి పితృదర్శనంబు గోరి
శిష్యసహితుం డై యాశ్రమంబున కరుదెంచిన. 261

క్షత్త్రియరుధిరంబునఁ బితృతర్పణము సేయఁ బరశురాముఁడు శపథంబు సేయుట.

చ. మును లెదురేఁగి రామునకు ♦ మోహముల విన్నదనంబు దోఁప నీ
జనకుని హైహయాత్మజులు ♦ చంపి తదీయశిరంబుఁ గొంచుఁ బ

త్తనమున కేఁగ నీజనని • తానును స్వర్గముఁ జేరఁ బోయె నం
చు నెఱుఁగఁ జెప్పఁగా నతఁడు • శోకముపెల్లున నేడ్చె దీనుఁడై. 262

క. అకృతవ్రణుఁ డత్తఱిఁ ద, న్నికటంబున నుండు కతన • నిశ్చలభక్తిం
బ్రకటించుచు రామునకుఁ, నకలదునకు నెఱుఁగఁజెప్పె • శమముం బ్రీతిన్. 263

తే. హేతువులు శాస్త్రగాథ లెన్నేనియుక్తు
లమలదృష్టాంతములును శౌర్యప్రకటిత
గాథ లెన్నెన్నొ పచరించి • కడఁగి శాంత
మొనఁగు నట్లుగ నొనరించె • నెంతొ శక్తి. 264

వ. ఇట్లు శిష్యప్రోత్సాహంబున శాంత మూని దుఃఖంబు మాని భ్రాతలకడకుం బోయి వారితోడఁ గూడి దినత్రయంబు గడిపి పితృవధస్మరణసంజాతక్రోధోద్రేకంబున సకలలోకదహనప్రయత్నుం డగుత్ర్యంబకునిచాడ్పున మున్ను తల్లితోఁ జెప్పినప్రతిజ్ఞను సార్థకము సేయఁ గుతూహలుం డై సకలక్షత్త్రియమారణంబు సేయ నిశ్చయించుకొని యిట్లనియె. 265

చ. మునిపతి యై తపశ్చరణముల్ దనకృత్యము గాఁగ నెంచి న
మ్మనమున శంభు నిల్పి యమిమండనుఁ డాఘనకీర్తిఁ గాంచి యే
మనుజునకేని యించుక యమంగళ మెంచక యున్నమౌని మ
జ్జనకునిఁ జంపినట్టి క్షితిశాసకులన్ వధియించి పుచ్చెదన్. 266

చ. నరపతులన్ వధించి యిలనాయక హైన్యము నందఁ జేసి త
ద్వరతనురక్తపూరమున • వైరమ తండ్రికిఁ దర్పణంబు చే
సి రహితతాపయుక్తిఁ దగుచిత్తముతో మనువాఁడ నింక నం
చురుగతిఁ బల్కి తండ్రికిని • యుక్తవిధంబునఁ గర్మ చేసి తాన్. 267

వ. అకృతవ్రణసంయుతుం డై మాహిష్మతీపురంబునకుం జని పురోపకంఠంబున నభిరామం బగునుద్యానంబు చేరి మహోదరుం దలంచిన నతండు. 268

చ. అరదము చాపతూణములు • నంబులు శంఖము వేగ పంపె నం
గరమున కెన్నియే వలయు • గాథసుసాధనముల్ చెలంగు న
య్యరదము నెక్కి జ్యాలతిక • నప్పుడు మీటిన రుద్రదత్తభీ
కరతరచాపటంకృతులఁ • గంపిలె దిగ్వితతుల్ ప్రతిధ్వనిన్. 269

తే. తాన సారథి యై శంఖ • మూని దిక్కు
లదర మ్రోయించె నాధ్వని • నాలకించి
పురజనులు హస్తితతులును • భూరిభయము

వంది క్షోభించి రంత హైహయునిసుతులు. 270

చ. సమరముఁ గోరి భార్గవుఁడు ♦ శస్త్రము లూని మహాపరాక్రమం
బు మెఱయ వచ్చినాఁ డిదిగొ ♦ భూపతిసంతతి కంతకుండుగా
సుమహితశౌర్యసాహసవి ♦ శోభితు లౌనృపసూను లూరకుం
డ మఱియు నేపుమీఱు నని ♦ టంకృతు లొప్పఁగ హైహయాత్మజుల్. 271

క. చతురంగబలాన్వితు లై, హతవైరినికాయు రాము ♦ ననిఁ జంపు నము
ద్ధతితోడ నడిచి పక్షివ్రతతి దహను నెదిర్చి నట్లు ♦ దాఁకిరి పెలుచన్. 272

తే. అదరి పైఁ బడువారల ♦ నాఁపి యొక్క-
రథికుఁ డయ్యును బెక్కండ్ర ♦ రథికవరుల
తోడ భార్గవుఁ డప్డు పో ♦ రాడె సమిత
విక్రమంబునఁ ద్రిదశులు ♦ వింత పొగడ. 273

చ. అదరినమూఁక లెల్లఁ జను ♦ నట్లు ఘనార్భటి మీఱ బాణముల్
వడి నిగుడించి నొంచి పరి ♦ వారము భీతిలఁ జేసి హైహయుల్
కడువడిఁ దాఁక రోషమునఁ ♦ గాలునివీటికిఁ బంచి సైన్యముల్
బడలువడంగఁ జేసి క్షితిఁ ♦ బర్వఁగఁ జేసెఁ దదీయమస్త్రముల్. 274

చ. మిగిలినరాజమండలము ♦ మించినశౌర్యము నెంచ నేల యుం
చుఁ గదలి భగ్నయత్నముల ♦ శూరత వీడి పలాయనంబె యిం
కఁ గడునుపాయమంచుఁ గడ ♦ గండ్లకు వందురుచున్ మొగంబులం
దు గదురుశోకవేగమునఁ ♦ దోఁచక పాఱిరి రాముఁ డార్వఁగన్. 275

చ. నరపతు లిట్లు పాఱఁ గద ♦ నంబునఁ దృప్తిని బొంద కాతఁ డా
తురు లయి పాఱురాజులను ♦ దోలి వధించి సమస్తసైన్యముల్
బరువిడి కూడముట్టి పరి ♦ భగ్నశరీరులఁ జేసె దేవతల్
శరవణుఁబోలె దన్ బొగడ ♦ శంకరభక్తి మదిం జెలంగఁగన్. 276

తే. శత్రువుల నివ్విధంబున ♦ సమయఁ జేసి
తద్భటుల నంత మొంచించి ♦ తనమనమునఁ
బ్రజ్వరిల్లెడుకోపాగ్నిఁ ♦ బట్టలేక
హైహయపురంబుఁ గాల్ప నా ♦ నని తలంచి. 277

క. కాలానలసదృశం బై, జ్వాలలఁ గ్రక్కెడు శరంబు ♦ భయదాకృతితోఁ
గ్రాలెడుదానిని వేగమ, జ్యాలతికం గూర్చి వైచె ♦ నతికోపమునన్. 278

క. నరహస్తిస్యందనభీ,కరభటవాజివ్రజంబు ♦ గలిగి కడుమనో

హారముగఁ దగునాపురమును, బరువడి దహియించె నస్త్ర♦పావకుఁ డంతన్. 279

చ. పురము దహింప కున్న ననుఁ ♦ బోవఁగ నీయఁ డితండు భార్గవుం
డురుతరశౌర్యరాశి యని ♦ యొడి దహించెఁ బురంబు నగ్నియుం
దురగశతాంగహస్తిభట♦నూతనకేతనవప్రయుక్తమై
యరు దగుదానిఁ; బ్రాణభయ ♦ మారయ నెల్లర కున్న దేగదా. 280

తే. ఎల్లలోకంబులను మ్రింగ ♦ నెంచుకాలుఁ
డితఁడే యనఁ బెంపొంది ♦ యిట్లు పురిని
గాల్చి శత్రువులను ద్రుంచి ♦ గాదిలిచెలి
కానితోడ రథధ్వని ♦ గ్రాలుచుండ. 281

వ. నిఖలక్షత్త్రియవినాశంబు గలుగ నతండు మహేంద్రపర్వతంబునకుం జని భూమి యందు మరల క్షత్త్రియు లుదయించినఁ జంప నుద్దేశించి తపంబు సేయుచు క్షత్త్రియక్షేత్రములయందు బ్రాహ్మణులచే రాజులు సృజింపఁబడి రని యెఱింగి శరచాపంబులు దాల్చి శతసహస్రసంఖ్యల రాజులం బొలియించి వత్సరద్వయంబున భూమిని క్షత్త్రియవిహీనంబుగా నొనరించి పదిసంవత్సరములు మహేంద్రాద్రిఁ దపం బొనరించి మరల రాజులు విప్రోత్పాదితు లగుట నెఱింగి కాలాంతకునిం బోలి మెఱసి యరుదెంచి సంవత్సరద్వయంబున వారలం బొలియించి యి ట్లిరువదియొకమాఱులు రాజులం జంపి నిజజనని యిరువదియొక్కసారు లురస్తాడనంబు జేసి కొనియెఁ గావున నన్నిమాఱులు క్షత్త్రియులం జంపె నని చెప్పి వసిష్ఠుండు. 282

రాముఁడు కురుక్షేత్రంబునఁ బంచసరస్సుల నిర్మించి యందు క్షత్త్రియరుధిరంబు నించుట.

మ. హరిదశ్వాన్వయవార్ధిచంద్ర, సగర♦జ్యానాథ, యాలింపు మి
ట్లరివర్గంబు జయించి భార్గవుఁ డహో♦ర్వ్యన్మూర్తిఁ బండ్రెండువే
ల రహిఁ మించుమహీధవేశ్వరుల లీ♦లాలోలుఁడై చంపి భూ
తరుణిం భర్తృవిహీనఁ జేసెఁ దనదో♦ర్దర్పంబు నిండారఁగన్. 283

ఉ. అంతటఁ దృప్తి నొందక యి♦లాధిపవర్యసహస్రముఁ శరా
క్రాంతముఁ గొంచు మానిసని ♦ కాయములోఁ జని భూరిపుణ్యసం
క్రాంతమహీతలం బగుచుఁ ♦ గానఁగ నొకురుశబ్దపూర్వ మ
త్యంతమనోహరం బగుచు ♦ నందము నై తగుక్షేత్రసీమకున్. 284

వ. ఆకురుక్షేత్రంబున సరోవరపంచకంబు ద్రవ్వించి యందు సుఖావహజలంబులం గ్రుంకి రాజసహస్రంబును సమరంబునం జంపి తద్రక్తం బానరస్సులందు

నింపి పితృతర్పణంబు చేసి తల్లిదండ్రులకు శ్రాద్ధవిధు లొనరించి పితృ
పూజాపరాయణుం డై యందు నివసించె. నాటంగోలె నాతీర్థంబులు తీ
ర్థోత్తమంబు లనం బ్రఖ్యాతంబు లయ్యె. భృగూద్వాహుం డందు శ్రాద్ధతర్ప
ణహోమబ్రాహ్మణభోజనాదుల నొనరింపఁ బితరులు సంతృప్తు లై చనుట
నాస్యమంతపంచకంబు లోకవిశ్రుతం బయ్యె. 285

ఆ. ఎందుఁ జనినవారి ♦ యెల్లపాపంబులు
భూరిమారుతమునఁ ♦ బోవు శుష్క
పర్ణతతులయట్లు ♦ భస్మ మౌఁ దత్క్షేత్ర
మహిమ మనదృశంబు ♦ క్ష్మాతలేంద్ర. 286

క. గతపుణ్యు లైన మనుజుల, కితరక్షేత్రములభాతి ♦ నీసరసులు దృ
గ్గతములు గా నేక సేలా, శతజన్మములందుఁ బుణ్య♦శాలి గనుఁ జుమీ. 287

సీ. అలరు కురుక్షేత్ర♦మం దివ్వి శ్రేష్ఠముల్ వీనియందు మునుంగ ♦ విమలతీర్థ
ములనెల్ల స్నాతుఁడై ♦ వెలయునట్లు నరుండు కృతకృత్యుఁ డౌనిట్లు ♦ భృగువరుండు
మునివరులను గూడి♦ ముక్తసంతాపుఁడై వత్సరాంతము రాఁగ ♦ బ్రాహ్మణులను
దోడ్కొని గయ కేఁగి ♦ తోరపుభక్తిచేఁ బిండదానము సేసి ♦ విద్వదవని

తే. దివిజులకు నెల్ల దక్షిణల్ ♦ తృప్తిదీరఁ
గా నొసఁగెఁ జంద్రపాద మఁ♦ఖ్యాతి దనరు
శైవభూస్థలి మది పితృ♦సముదయమున
కెంతొ ముఖ్యంబు తత్సమ ♦ మిలను లేదు. 288

క. తనకుల పితరుల కచ్చటఁ, దనశక్తికొలంది గాఁగఁ ♦ దర్పణము నొస
ర్చినఁ బిండంబుల నిడినం, గను నక్షయపదము వాఁ డిఁ♦కం బలు కేలా. 289

క. నచ్చరితుం డగురాముం, డచ్చట భక్తిం గడంగి ♦ యాత్మపితరులన్
హెచ్చుగఁ దలంచి పిండము, లిచ్చెం దర్పణము సేసె ♦ హితవిధితోడన్. 290

క. జమదగ్నిపురోగము లై, కుమారునకు దర్శనంబుఁ ♦ గోర్కి నొసఁగి కృ
త్యము నెంచి పిండములఁ గొని, తమలోకమ్మునకుఁ బోవఁ♦దలఁచి యతనితోన్.

క. సురపథమున నిలువంబడి, సురుచిరభణితిం జెలంగు ♦ శుభకరవాక్య
స్ఫురణం గడుఁ బల్కిరి రామా, పరశుధరా రామ వినుము ♦ పరమహితంబున్.

క. ఇతరాసాధ్య మ్మయి యు, ప్రతిమం బగుకార్య మీవు ♦ భక్తి నలువ న
ద్గతికిం బోవఁగ జాలితి, మతిలోకం బిట్టికృత్య ♦ మమరెం దగఁగన్. 293

క. ఐనఁ దురాత్ముల మద, మూనదు నృపహత్య నేసి ♦ యురుకోపమునన్.

బూని యిటు తర్పణమ్మును, మానస మలరంగఁ జేయ ♦ మానిత మగు నే. 294

క. క్షేత్రప్రభావమునఁ దృ, ప్త్యాత్ముల మగు టింతె కాని ♦ పరశుధరా "య
స్యత్ర తే దర్శనం న హి, పాత్రై ర్లభ్య" మ్మటంచుఁ ♦ బలికి వగవునన్. 295

తే. వీరహత్యాదిపాపంబుఁ ♦ జేరె నిన్ను, దానిఁ బాచితమున వీడి ♦ ధర్మపరుఁడ
వగుము శాశ్వతవిఖ్యాతి♦నందవయ్య, క్షత్రియులఁజంపువనియింకఁ♦జాలునయ్య.

సీ. నీతండ్రిఁ జంపుట ♦ నృపుల కధర్మంబె యైన లోకంబున ♦ నరసి చూడ
స్వాతంత్ర్యముం దగు♦వారు లేరు నిజమ్ము ప్రాగ్జన్మమునఁ జేయు♦పాపఫలము
ననుభవింపక తీఱ ♦ దంద్రు నీతండ్రికి నట్టిమృతిఁ బ్రాసె ♦ నది తొలంగఁ
ద్రోయంగ నెవనికౌ♦మాయింపఁ బోషింప నొకనికైన స్వతంత్ర♦ముండదిలను

తే. దగు నిమిత్తంబు మృతికి నిం♦దకు మనుష్యుఁ
డర్హుఁ డగుఁగాని కార్యంబు♦నందు నెవ్వఁ
డైనను సమర్థుఁడు గనంగ ♦ నవని లేఁడు
సర్వమును గర్మవశముగ ♦ జరగుచుండు. 297

వ. కర్మానుసారంబుగాక యేభూతంబునుగాని బాధింప నెవండును శక్తుండు లేఁడు. మాకు హితంబు సమకూర్చుపొంటె క్షత్రియులపై ద్వేషంబు మానుము. శాంతి నొందుము. మా కదియ ప్రీతికరం బని పలికి పితరు లంతర్ధానంబు నొందినఁ దదిచ్ఛాయుత్తమానసుం డై శిష్యునిం గూడి సిద్ధవనాశ్రమంబునకుం బయనం బై చని తపస్సుచేయ నిశ్చయించుకొని రథచాపాదులు స్మరణమాత్రగమ్యంబులుగ సంకేతంబు చేసికొని సకలపుణ్యతీర్థంబుల మునింగి త్రివారంబు భూప్రదక్షిణంబు చేసి మహేంద్రపర్వతంబుఁ జేరి యం దాశ్రమంబుఁ గల్పించుకొని తపం బొనరించుచుండునంత. 298

తే. పరశురాముఁడు నియతిఁ ద♦పంబుచేయు
చున్నవాఁడు మహేంద్రాద్రి ♦ నన్నవార్త
విని మునీంద్రులు జ్ఞానైక♦ధనులు వచ్చి
రాశ్రమంబున కంత నె♦య్యమున నతఁడు. 299

క. కృతహితపూజారతుఁ డై, క్షితివిబుధుల క్షేమ మడిగి ♦ సిద్ధావనసం
తతిఁ గూరుచుండ వేఁడిన, హితభాషల కలరి వార♦లెల్లం బ్రీతిన్. 300

క. భాసురదర్శనములు, నాసీనులు నగుచుఁ గథల ♦ నలరించుచు యో
గాసనవిధములఁ దెల్పుచు, నాసక్తి నతండు వినుట ♦ కాత్మ నలరుచున్. 301

ఆ. సకలపాపరాశి ♦ సమయింప హయమేధ, ముత్తమం బటంచు ♦ నొత్తి చెప్ప
సమ్మతించి యజ్ఞ ♦ సాధనంబులఁ గూర్చి, ఋత్త్విజులను వే వ♦రించి యపుడు. 302
క. మునివరు లనుమతి సేయఁగఁ, దన కధ్వర్యునిగ నెన్ని ♦ తాఁ బ్రార్థించెన్
మునినాథుఁ గశ్యపుని న, య్యనఘుం డంగీకరించె ♦ నప్పని దీర్పన్. 303
సీ. ఉద్గాతగౌతముం ♦ డోగి హోత యయ్యె విశ్వామిత్రుఁ డనుమాని♦సత్తముండు
బ్రహ్మత్వమును బొందెఁ ♦ బరమమునీంద్రుఁడౌ నట్టి మార్కండేయుఁ♦డఖిలమునులు
నిలువంగఁ బడి హోమ♦నియమంబు జరపింప శిష్యప్రశిష్యులు ♦ చేరియుండఁ
గా సదస్యంబును ♦ గైకొని నెఱవేర్చి రాయజ్ఞవర మంత ♦ నఖిలమునుల
ఆ. కమితవిత్త మొసఁగి ♦ యధ్వర్యుఁ బూజించి, చారుగాత్రి నగర♦సంఘశోభి
తాంగిఁ గంధివసన ♦ నద్రికాననవన, భూపురంధ్రి నొసఁగెఁ ♦ బూజ్యమతిని. 304
క. తా నున్న మహేంద్రాద్రిని, దానము సేయుతఱి విడిచెఁ ♦ దనయాశ్రమసం
స్థానమునకు మిగిలినమహి, దాన మ్మొగి నొసఁగ భక్తి ♦ తత్పరమతితోన్. 305
క. తక్కంగలఋత్త్విజులకు, నెక్కుడు భక్తిం దగంగ ♦ హేమాంబరముల్
చక్కనిగోహయములఁ బె, న్మక్కువ గలిగించుహస్తి♦మండల మొసఁగెన్. 306
వ. ఇట్లుమాల్యదక్షిణల నిచ్చి ఋత్విక్సంతృప్తిఁ గావించి యవభృథస్నానానంతరంబున వారియనుమతంబున సర్వభూతహితుం డై యప్పర్వతంబునంద నివసించునట్లు నిశ్చయించి వారి సాగ ననిపి ధీమంతుం డగునకృతవ్రణునిం గలిసి తపం బొనరించె. నాటంగోలె భూమి కాశ్యపి యనం బరఁగె. మారీచానుమతంబునఁ బరశురాముఁ డమ్మహేంద్రాద్రియందు విష్ణుముఖోదితం బగుదీవప్రతిష్ఠావ్రతం బొనరించె. ఇది జామదగ్న్యచరితంబు. సర్వపాతకహరంబు నాతిసంక్షేపవిస్తరంబుగ వచించితి. కార్తవీర్యుని బోలినపరాక్రమశాలు రింకొరు లిలఁ గాలత్రయగతులు గా నోవరు. అతండు దత్తాత్రేయవరంబున బలశాలి యయ్యె. పరశురామనిహతుం డై ముక్తి నొందె. అతనియైదవపుత్త్రుండు జయధ్వజుం డతనికుమారుండు తాలజంఘుఁ డతనికి నూర్వురుతనూజులు గల రందు వీతిహోత్రాహ్వయుం డగ్రజుండు. పుత్త్రశతంబుతోఁ గలిసి యతండు హిమాలయగహ్వరంబునఁ గాలంబు పుచ్చె. అతనితండ్రియే రామబాణంబున కోర్వఁజాలక పరుగిడి హిమాలయంబున నివసించి శాకమూలఫలాశనుం డై కాలంబు గడిపి రాముండు శాంతిం బొందుట విని పుత్త్రపౌత్త్రసమన్వితుం డై స్వకీయరాజ్యంబునకు వచ్చి యథాపూర్వంబుగాఁ బాలించుచు రాజధాని నిర్మించుకొని సుఖం బుండె. 307

ఆ. అతఁడు పూర్వవైర♦హతమానసుం డయి, నీపురంబు గొనఁగ ♦ నేపుమీఱఁ
బుత్త్రిపౌత్త్రసచివ ♦ భూరిభటాళితో, వచ్చి ముట్టడించె ♦ వసుమతీశ. 308

క. అని మఱియు నగరభూపతిఁ, గనుఁగొని ముని పల్కె నిట్లు ♦ గాఢరవము ది
గ్వనితాకర్ణజ్వరభీ, తిని నించుచు నుండ వైరి ♦ ధీరులు రాఁగన్. 309

తే. ఫల్గుతంత్రుండు నీతండ్రి ♦ పట్టరాని
కోపమొప్పంగ సేనలఁ ♦ గూడి వృద్ధుఁ
డయ్యుఁ దరుణునిగతిఁ బోయి ♦ యరుల మించి
చించి చెండాడె విక్రమ♦జృంభణమున. 310

చ. కరుల వధించి ఘోటకని♦కాయముఁ ద్రుంచి రథాళిఁ జెండి భీ
కరభటవారముం జదిపి ♦ క్రమ్మఱ వైరిబలంబు దన్ననిం
బరిభవజాతకోపమునఁ ♦ బల్విడిఁ జుట్టిన వృద్ధుఁ డోటఁ దాఁ
బురము బలంబుఁ గోశమును ♦ బోయినఁ బోవు నటంచు దీనుఁడై. 311

తే. నిండుచూలాలి నీతల్లి♦నిం గడువడిఁ
దోడుకొని పాఱి యడవియం♦దుం వసింప
నెంచి యౌర్వాశ్రమంబును ♦ గాంచి యందుఁ
జాలకాలము నిలిచె నా♦శ్వాసితుఁ డయి. 312

క. చూలాలిని గనుఁగొని యు,ర్వ్యాలలనా యేమి చేయ ♦ నొవ్వ ననుచు వ్యా
లోలమతిఁ దుఃఖించుచు, నీలోకము విడిచి దివికి ♦ నేఁగె నతండున్. 313

చ. పతి సురభావ మొందఁ గని ♦ భామిని శోకపరిప్లుతాత్మయై
చితిఁ బతిదేహ ముంచి యిఁక ♦ జీవిత మేటి కటంచుఁ దాను న
గ్గతికిని బోవ నెంచి తన♦కాంతునితో మృతి నొందఁ బూన న
య్యతివ తలం పెఱింగి వల♦దంచు వచించుచు నౌర్వుఁ డిట్లనున్. 314

క. కలఁ డంబ నీదుగర్భం, బలరింప సుతుండు భూత♦లాధీశులలో
పల మేటి సార్వభౌముఁడు, ఖలహారణుఁ డటన్నమౌని ♦ కాంతుపలుకులన్. 315

ఆ. ఆలకించి సాధ్వి ♦ యాత్మజముఖపద్మ, మెపుడు చూడ నౌనొ ♦ యెపుడు దుఃఖ
శాంతి కలుగునొ యని ♦ సతతంబు మునిభక్తి, సతనియాశ్రమంబు♦నందనిలిచె.

తే. చూలు నిండిన శుభతమ♦కాలమందు, నిన్నుఁ గాంచెను మౌనియు ♦ నెమ్మినీకు
జాతకర్మాదు లెల్ల స్వా♦శ్రమమునంద, చేసి వృద్ధిని బొందించె ♦ నోసుచరిత. 317

వ. తరువాతివృత్తాంతం బంతయు నీ వెఱింగినదియ. ఇట్టిప్రభావమహితుం డగు
కార్తవీర్యుండు సకలసంపత్సమృద్ధం బగు రాజ్యం బేలి మడిసె. మీతండ్రి యే

వంశరాజులచేఁ బరాజితుం డయ్యెనో యావృత్తాంతంబు వచియించితి. ఇట్టి వ్ర
తంబు సర్వవ్రతోత్తమంబు. మంత్రతంత్రయుక్తంబుగ నొనరించినరాజునకుఁ
బురుషార్థంబులయందు లభ్యంబు కానిది లేదు. కార్తవీర్య పరశురామచరిత్రం
బును సంగ్రహముగ వివరించితి నింక నేమి వినఁ గోరెద వని వసిష్ఠుండు సగరచ
క్రవర్తి నడిగె నని మునివరులకు జైమిని వచించి మఱియు నిట్లను నంత వసిష్ఠు
నిం గాంచి సగరుం డిట్లనియె. 318

సీ. మునివర్య, యుపదేశ♦మున దీని నా కిమ్ము వ్రతకరణంబునఁ ♦ బావనమతి
నగుదు నా విని మౌని♦యాతని కుపదేశ మిచ్చె శాస్త్రోక్తమై ♦ యొనఁగుమార్గ
మున నంత భూజాని ♦ ఘనమతి వస్తువుల్ సమకూర్చి వ్రతమును ♦ సవిధి గాఁగ
నొనరించి మునివర్యు ♦ నురుభక్తిఁ బూజించి వ్రతసమాప్తి నొనర్చి ♦ పరమభక్తి
ఆ. సర్వకాల మిట్లు ♦ సలిపెద నీవ్రత
మనుచుఁ బలికె నంత ♦ నతని సెలిపి
మునివరుండు ప్రీతిఁ ♦ బోయె నాశ్రమమున
కధిపుభక్తి కాత్మ ♦ యలరుచుండ. 319

{ సగరుండు వాజిమేధము నొనరించి పూర్వవైరమునఁ గార్తవీర్యుని పౌత్త్రులను రాజ్యమునుండి వెడలఁ గొట్టుట. }

క. అని మఱియుఁ జెప్పె నాజైమినిముని మునివరులతోడ ♦ మిక్కిలి తేజం
బున నొప్పి సగరభూపతి, జనులను బాలించె శాస్త్ర ♦ సమ్మతి గాఁగన్. 320
క. ఆతఁ డయోధ్యాపురమునఁ, జేతస్సమ్మదము మీఱ ♦ స్థిరభోగములం
బ్రీతుం డై పాలించె ధ, రాతలమును శాస్త్రరీతి ♦ రంజిలు చుండన్. 321
తే. వయసునం బిన్నవాఁ డయ్యుఁ♦బాలనమునఁ, గర్మసంయుక్తి వృద్ధుని ♦ కరణి నొప్పి
రేయిఁ బవలును నిద్ర లే ♦ కే యుదార, చిత్తమునఁ దీర్పరానట్టి♦చింతఁ దాల్చె.
క. అతిశయనిశ్వాసము, హతి హృదయము భిన్న మగుచు ♦ నందము దప్పఁ
మతి చెడ సగరుఁడు వినియెం, బితృమరణము గల్గినట్టి ♦ విధము సకలమున్. 323
తే. తల్లి నిండుచూలాలుగఁ ♦ దనరు వానిఁ
గైకొని యరణ్యమున కేఁగి ♦ కష్టములకు
నోర్వఁ జాలక స్వర్గము ♦ నొంది యున్న
తండ్రిఁ దలపోసి పెతఁ గుందె ♦ ధరణిధవుఁడు. 324
చ. పరిభవజాతవేదనకుఁ ♦ బాల్పడి యాసగరక్షితీశ్వరుం
డరుల వధించి పుచ్చెద నటంచుఁ బ్రతిజ్ఞ యొనర్చి యుల్లస

త్వరితకరముల్ రణంబునకు ♦ బాగుగ నొప్పెడువానిఁ గూర్చ న
త్వరమున నాజ్ఞ యిచ్చి భట♦వారము సిద్ధము చేసి యుద్ధతిన్. 325

క. కృతకౌతుకమంగళుఁ డై, హితసచివభటౌఘయుక్తి ♦ సేవున వైరి
ప్రతతిని బొలియించి దిశా, వితతిని విఖ్యాతి నించు♦వేడుకఁ దరలెన్. 326

క. హరి గజ రథ జనితరజ, స్స్ఫురణంబున నాకసంబు ♦ చొప్పెఱుఁగంగాఁ
దర మేరి కనెడువిధమున, ధరణీశుఁడు పురము వెడలె ♦ ధైర్యస్ఫూర్తిన్. 327

చ. ఉరవడి నుత్పతిష్ణు వయి ♦ యొప్పుహయోత్కర మూర్మిమాలికా
సరణిఁ దగంగఁ బొల్చెడువి♦శాలసముద్రముభాతి నున్నత
ద్విరదకదంబ మాయతము ♦ విస్తృత మై తగుగోత్రశైలముల్
వరుసగ నిల్వ నొప్పు ధర ♦ వైఖరిఁ జూడఁగ నొప్పె నప్పుడున్. 328

క. తెలిగొడుగులు కేతనపట, ములు చంద్రునికాంతిఁ జిమ్మ ♦ పుష్కరతలమం
దలరఁగ సగరుఁడు పురమును, వెల్వడి చనియెఁ విరోధి♦విషయము పైకిన్. 329

మహాస్రగ్ధర. చనుచుఁ మార్గంబునం దు♦జ్జ్వలగజహతులఁ ♦ జాలభిన్నాంగులై సై
న్యనిపాతచ్ఛిన్నశీర్ష♦ణ్యముఖపరికర♦వ్యాప్తులై వైరులిల్లఁ
జనితామర్షంబునం దీ♦క్ష్ణశరనిహతర♦క్షస్సుఁ డౌనీశుపోల్కిఁ
మనుజేంద్రుం డప్పు డొప్పెఁ ♦ మహితసమరస♦న్నాహితాస్త్రవ్రజుం డై. 330

తే. ఎచ్చు టెచ్చుట రాజన్యు ♦ లెల్ల మిగులు, పౌరుషంబున నుండు రా♦పట్టణముల
సగరభూపాలకుఁడు గిట్టి♦త్స్థానశాలు,లను వధించుచు శరణన్నఁ ♦ గని విడుచుచు.

క. పలుదేశంబులకుం జని, పలుదెఱఁగుల వైరితతులఁ ♦ బరిమార్చుచు ని
ర్మలచిత్తుఁ డై నభూపతి, విలయము నొందించె శత్రు♦వీటుల నెల్లన్. 332

తే. ఇట్లు రాజేంద్రనికరంబు ♦ నెల్లఁ దునిమి
పాదపతితుల విడిచి క♦ప్పములఁ గొనుచుఁ
బూర్వవైరంబు పాటించి ♦ పోయి హైహ
యులను మార్కొనఁ బిలువంగ ♦ నొగిఁ జెలంగి. 333

క. అరుదెంచి పౌరుషంబున, నురుభుజశౌర్యముల మెఱసి ♦ యుద్ధోన్ముఖు లై
బరవసమున మార్కొన ని,ర్భరశౌర్యము మీఱ నతికి ♦ వారిఁ గడంకన్. 334

తే. హైహయుల నెల్లఁ జీకాకు♦నందఁ జేసి, కొందఱను జంపి కొందఱఁ ♦ గుందఁ జేసి
తత్పురంబును గాల్చి యం♦దఱిని గూడి, సగరభూనాయకుండు రా♦జ్యమున కేఁగి.

వ. ఇట్లు సగరుండు హైహయులఁ బాఱఁదోలి రాజ్యభ్రష్టులం గావించి యంతటఁ

బోసీక వారి వెనుకొని రిపుభీషణం బగు రౌద్రాస్త్రంబుఁ బ్రయోగించిన నయ్యా స్త్రంబు నలుగడల మంటలు గ్రమ్మ నిగిడి వారి నెల్లఁ జుట్టుముట్టి భస్మమా త్రావశేషంబు గావించె కొందఱు వరుగెత్తుచుండ వాయవ్యాస్త్రంబుఁ బ్రయోగించిన నయ్యస్త్రంబు భూరిజంబున వారిదృష్టి నిరోధంబు గావించె. అంత వారు దిక్కు గానక సకలాయుధంబుల విడిచి దిగంబరు లై యున్మత్తుల వలెఁ బరుగిడ రిట్లు హైహయులఁ జంపి తనివివననినమరకౌతుకంబునఁ గాంభో జుల జయింప నిశ్చయించి సగరభూనాయకుండు. 336

సీ. బహువిధ వాద్యని♦స్వనములతోడఁ దాఁ గాంభోజపురము న♦కారణంబ
కాఱింపఁ బోవ వి♦కారవృత్తులు భీతివిభ్రాంతచిత్తులు ♦ విగతధైర్య
లును నయి కాలింగు ♦ లనితరసాధ్యసంపద్విరాజిత రాజ్య♦పదము విడిచి
పాఱిన నవ్వారి♦ పాటు గాంచిన శకయవనులు తాలజం♦ఘాదు లైన

తే. రాజు లెల్లను బాఱిరి ♦ రయమున రిపు
సైన్యములు వెంట నంటి శ♦స్త్రములఁ బొడువఁ
బ్రాణభయమున గిరిగహ్వ♦రముల దూఱి
స్తిమిత మింతయు లేక చిం♦తించు చుండి. 337

క. కోసలపతి యనుమాట ను,దాసీనముతోడ నైనఁ ♦ దమముందట నే
యేసమయములం బల్కినఁ, గాసిం జెందుదురు భీతి ♦ గల్గుటకతనన్. 338

తే. తాళజంఘాదుల జయించి ♦ దర్ప మొప్ప, వారిరాజ్యముఁ గైకొని ♦ ఫల్గుపార
దులను నిర్జించి వారలఁ ♦ దోలి మఱియు, నితరరాజుల నోడింప♦ నెంచి వెడలి.

ఉ. రాజకుమారు లార, బవ♦రంబున ,మజ్జనకుఁ జయించి వి
భ్రాజితకీర్తిచేఁ దనరు ♦ రాజ్యముఁ గొంటిరి తత్సుతుండ నే
నాజికి వచ్చినాఁడ నను ♦ నందఱు మార్కొని పోరఁ జాలువా
రేఁ జను డెం డటంచు ధర♦ణీశుఁడు పెల్లుగఁ బల్కినంతటన్. 340

చ. కదుధ్వనిఁ బల్కువల్కు లొగిఁ ♦ గర్ణములం బడ రాజు లెల్ల నా
నుడులకు బెగ్గలించి తగు♦నూల్కొన లేమికి వంత నొంది పెం
దడవడకాడు చిత్తముల ♦ దారసుతాదులఁ గొంచుఁ బోయి యా
వుడమిదొరం గనుంగొని వి♦భూ సుతుఁ గావు, మటంచు వేఁడుచున్. 341

తే. శరణుఁ జొచ్చినవారల ♦ సాధ్వనంబుఁ, బాపి రక్షించెఁ గొందఱు ♦ పార్థివేంద్రు
లపుడె పఱతెంచి కులగురు ♦ వౌ వసిష్ఠు, కడకుఁ జేరి వచించిరి ♦ కనువయమున.

చ. శరణ మొసంగవయ్య, గురుసత్తమ, ప్రాణభయంబుచేత మీ
చరణసమీప మొందితిమి ♦ శత్రుసమూహముఁ గాలుపోల్కి మీ
ధరణిపతీంద్రుఁ డుద్ధతిని ♦ దప్పక చంపెడుఁ గాన మమ్ము నా
తురులను బూని కావు మిదె ♦ తోఁచెడు మృత్యువుపోలె నాతఁడున్. 343

చ. హితులను మంత్రులన్ సుతుల ♦ నెల్లధనంబుల రాజ్యముం బ్రియ'
వ్రత లయి పొల్చుకాంతలను ♦ బాసి యనూద్ధరణార్థ మిందుఁ జే
రితిమి మహాత్మ, మమ్మును బరీభవ మొందకయుండఁ గావవే
సుతులనుబోలె నంచు వ్యథ ♦ సొక్కుచుఁ బొక్కుచుఁ బల్కి రెంతయున్. 344

చ. బలమునయందు శౌర్యమున ♦ బాణకృపాణములందుఁ జూడఁగా
నిలవయి నట్టివాఁడు గన ♦ నెన్నఁగ లేఁ డిది నిక్క మోసుధీ
తిలకమ, సూర్యవంశజులు ♦ తెంపు వహించిన మేటిశూరు లు
జ్జ్వలమతి నిన్నుఁ గోరికొని ♦ వర్తిలుచుంద్రు త్వదాజ్ఞచేఁ గడున్. 345

ఆ. మీకు శిష్యుఁ డౌట ♦ మేదినీశ్వరుఁ డిప్డు, శిరము నందుఁ దాల్పు ♦ గురుని యాజ్ఞ
సాగరంబు వేల ♦ జవమునఁ దగునది, యయ్యు దాఁటునొక్కొ ♦ యార్యవినుత.

ఉ. తల్లియుఁ దండ్రియుం బ్రభువుఁ ♦ దత్త్వముఁ జక్కఁగ నేర్పు దేశికుం
డుల్లము సంతసిల్లునటు ♦ లొయ్యనఁ జేయుసుహృద్వరుండు నా
నెల్లవిధంబులం గనఁగ ♦ నీవ కదా రవివంశదేశికా
వల్లలితోక్తులన్ సగరు ♦ శౌర్యముఁ జూపుట మాన్పవే దయన్. 347

వ. అని పలికిన యప్పలుకులు హృదయంబు గరఁగించినఁ గటాక్షవీక్షణంబుల వారలం గాంచి వృద్ధస్త్రీబాలసహితు లై చెంగట భయభ్రాంతు లై యుంట నిరూపించి మృదువచనంబుల భయపడవల దని పలికి సమయంబుఁ దెలిపెద నంతదనుక నిలువుం డని స్వాశ్రమంబున నిలిపి వారి హృదయగత భయంబు మెల్లనఁ బాపి సగరుప్రతిజ్ఞను మాన్ప నెంచి సగరుపాలికిం బోయి రిపువీరులఁ బ్రాణంబులనిలువు మని యాచించిన నాతండు. 348

చ. మనమునఁ గోప మూనియు స♦మానుమశక్తియుతుండు దేశికుం
డనునయ మొప్ప వేఁడుటయు ♦ నట్లగుఁగాక యటంచు వారలన్
వినయవివేకహీనులను ♦ విప్రతిరస్కృతులం గులోక్తక
ర్మనిచయహీనులన్ మృతస♦మానులఁ గాఁ దలపోసి నెమ్మదిన్. 349

వ. మఱియు శకదేశాధిపతుల నర్ధముండులను, బల్లవులను శ్మశ్రుధారులుగను, యవనులను విగతశ్మశ్రులుగను, గాంభోజులను జటుకాన్వితులుగను నిట్లు

విరూపులనుగ నొనరించి జాతిభ్రష్టులను జేసి ప్రాణావశిష్టులనుం గావించి విడిచి
పెట్టుటయును. 350

సీ. వార లెల్లను సదాచార విహీను లై వ్రాత్యు లై సజ్జనవారదూష్యు
లగుచు లజ్జాహీను లై క్రూరు లై సంఘముగఁ జేరి మ్లేచ్ఛులనఁగఁబరఁగుచు
నగరనిర్ముక్తు లై చని కులాచారవేషంబుల విడనాడి శైలగుహాల
వనములఁ దిరుగుచు వసతి యొక్కట లేక యిచ్ఛ నైఁ జరియించి యెద్ది తమకు
తే. హితమటంచునుదోఁచిన నేవుమీఱి, యట్లె చేయుచునుందు ర య్యధమకులజు
లిప్పటికి నీచవర్తనమే స్వభావ, వర్తనంబుగఁ దిరుగుదు రాత్రి గనుచు. 351

వ. ఇట్లు సగరచక్రవర్తి రాజులం దోలి సత్యప్రతిజ్ఞుం డై నిర్వర్తితసకలక్రియుం డై
యుండె నని చెప్పి మఱియు జైమిని మునుల కిట్లనియె. 352

సగరుఁడు దిగ్విజయమునకై ప్రయాణ మగుట.

చ. అనఘుని నవ్వసిష్ఠుని మహామతిఁ బంచి బలౌఘయుక్తుఁ డై
తనమది దిగ్జయేచ్ఛఁ దగ దర్పము పొంగ విదర్భభూపతిన్
అనిమొన నోర్వఁ బోవ భయమందుచుఁ గేశిని యను కుమారికన్
వినుతగుణాభిరామను సువృత్త నొసంగిన వేడ్క నొందుచున్. 353

తే. అగ్నిసాక్షిగ నుద్వాహ మపుడు చేసి
కొని యతనియింట నొకకొన్ని దినము లుండి
సత్కృతులఁ బొంది పయన మై చని యవార్య
దర్పమునఁ బారిబర్హులదర్ప మణఁచి. 354

క. కరము గొని శూరసేనుల, పురముపయిం బోవ నారు పూజించిన నా
ధరణిపతి మాతృసోదర, ధరణీశులఁ జూడఁ బోయెఁ దాత్పర్యమునన్. 355

చ. ధనముల భూషణంబులను దప్పిన మాతులసత్కృతిం జెలం
గినమతితోడ నివ్విధిని గెల్చి దిశావలిఁ దప్పిదత్త మౌ
ధనమును గొంచు రాజసము దాయము రాజ్యములందు నిల్పి చ
య్యన స్వపురంబుఁ జేరెఁ దను నంచజుఁ బ్రీతి నుతింపుచుండఁగన్. 356

వ. ఇట్లు సకలరాజ్యంబుల జయించి యాయారాజన్యు లొసంగినధనంబులం గొని
యయోధ్య నొందినఁ దత్పురజను లంతకుమున్న దిగ్విజయం బొనరించి తమ
ఱేఁడు వచ్చుట విని పురంబు నలంకరించి మహోత్సవసమన్వితంబుగా నాయత్త
పఱచి రంత. 357

సీ. పరిమళజలసిక్త ♦ బహుళరమ్యభూభాగ మతిరమ్యహేమకుం♦భాన్వితంబు
నాకాశసంచర♦ద్వారికేతనశతాన్వితము సువాసిత♦విమలధూప
ధూమావృతము రత్న♦తోరణతుంగగోపుర రాజనివహైక♦భూషితంబు
సుమలాజవర్ష సం♦శోభితగురుపథ మత్యుత్సవానంద ♦ మతులము నయి
తే. దిగ్విజయయాత్ర సలిపి యే♦తెంచునృపునిఁ
గనుఁగొనెడుకాంక్షఁ బౌరులు ♦ కలయఁ దిరుగు
చుండఁ గనుఁగొనఁగా దగి♦యుండుమార్గ
ములును గలిగి యొప్పారె న♦ప్పురము కరము. 358

చ. జనపతి రాజబృందమును ♦ సంగరభూమి జయించి పత్తనం
బనుచరసంతతిం గలిసి ♦ యల్లదె వచ్చెడు నంచుఁ బౌరు లె
ల్లను నటగాయకవ్రజవి♦లాసముతోఁ జనుదెంచి మించి పు
ష్పనికరలాజవర్షముల ♦ సంతసముం దెలియంగఁ జేసినన్. 359

తే. జయజయధ్వని దిక్కుల ♦ సాంద్రబధిర
సంయుతంబులఁ గాఁ జేయ ♦ జనవిభుండు
బహుళవాదిత్రమధురని♦స్వనసమేతుఁ
డగుచుఁ బౌరులఁ గలిసి నా♦ట్యములఁ గనుచు. 360

సీ. ప్రజల నానందైక ♦ పరవశహృదయులఁ గాఁ జేయుచుఁ వేద♦గానములను
బ్రాహ్మణు లెల్లఁ గ♦ర్ణములకు విందును గావింప మెచ్చుచుఁ ♦ గంఠ మెత్తి
వందిమాగధసూతు ♦ లందంద వినుతింప వినుచు నయ్యెచోట్ల♦జనులు తన్ను
జయజయశబ్దసం♦జనితానురాగంబు గలవానిఁగాఁ జేయఁ ♦ గడుముదమున
తే. మదిని మెచ్చుచుఁ గరతాళ♦మందరవస,మన్వితామలవీణాది ♦ వాదినిస్వ
నములు గాయకగానమ్ము♦లమలమనసు, సరసముగఁ జేయఁగాఁ జన♦నగరుఁ డపుడు.

చ. విచికిలగంధు లిర్గడల ♦ వీచెడుచామరముల్ సలాజపు
ష్పచయముఁ జల్లుకామినులు ♦ స్వర్గలసత్సురవామలోచనా
నిచయముఁ గ్రిందు సేయఁ దగ ♦ నిర్జరనాథునివైభవంబు మీ
ఱి చెలఁగువైభవం బలర ♦ తేఁడు పురంబును జొచ్చె వేడుకన్. 362

వ. ఇవ్విధంబున మహేంద్రవైభవంబున నయోధ్యాపురంబుఁ బ్రవేశించి సుందర పురంధ్రులు సౌధంబుల నిలిచి లాజలు చల్ల నెద మెచ్చుచు, మృదుమధుర స్వనంబుల బ్రాహ్మణులు వేదపఠనంబు చేయుచు ముందు నడువ మందమంద గమనంబున వారివెనుకన చని యయోధ్యానగరమధ్యంబున నవరత్నవిరాజిత

సౌధంబుఁ బ్రవేశించి యానంబు డిగ్గి భార్యాయుగళసహితంబుగఁ దల్లి దర్శింపఁ జని తత్పదంబులు శిరంబు సోఁకఁ బ్రణమిల్లి యామె సంభ్రమంబునఁ గ్రుచ్చి యెత్తి కౌఁగిలించి యాశీర్వదింప స్వవృత్తాంతంబు నివేదించి యామె యనుమతి చేయ సభాభవనంబుఁ బ్రవేశించి గురువులకు నమస్కరించి తదాశిషంబులం గైకొని వారియనుజ్ఞ సింహాసనంబున నుపవిష్టుం డై నానాదేశాగతరాజన్యనివహంబులు పరివేష్టింప వందిమాగధులు కైవారంబులు గావింప సుకవివర్యులు వినుతింప వారకాంతలు నాట్యంబులు గావింప బంధుజనులు సత్కరింప గురువులు బహూకరింప మంత్రిగ్రామణులు సమయోచితంబుగా హెచ్చరింపఁ బౌరులు స్వకుశలంబుల విన్నవింప సామంతనరపతులు సంస్తుతింపఁ బండితాఖండలులు శాస్త్రంబులఁ బూన్కి వాదింప నిండుకొలువుండి యింద్రుసంబోలి సకలధరాధీశమౌళినిహితస్వాజ్ఞాచక్రుం డై ప్రతిజ్ఞను సార్థకంబు గావించి భూవలయంబును సర్వంబును బాలించుచు సుఖం బుండు నంత. 363

—— వసిష్ఠుఁడు సగరుకడ్డకు వచ్చుట. ——

క. చిరకాల మివ్విధంబున, సురరాడ్వైభవము మీఱ ♦ శోభిల్లెడున
న్నరపతిని జూచు వేడుకఁ, బరమర్షి వసిష్ఠుఁ డొకట ♦ వచ్చె నచటికిన్. 364

చ. మునిపతి యేఁగుదేర నతి♦మోదమునన్ వడి నేఁగి యర్ఘ్యమున్
ఖ్యనిఖిలపూజలం దనిసి ♦ యచ్చటి రాజులు తోడ రాఁగ నా
సనమునఁ గూరుచుండఁ డిట ♦ నంయమివర్య, యటంచు వేఁడి సం
దనములఁ దన్ప సమ్ముని యు♦దారమతిన్ నృపుఁ జూచి యిట్లనున్. 365

తే. "చిరతరాయుష్య మస్తు సు♦స్థిరయశస్స
మృద్ధి రస్తు సదా ధర్మ♦బుద్ధి రస్తు
చిత్రకాంతాసమూహసం♦సిద్ధి రస్తు
తే మహీపాల" యనుచును ♦ దీవన లిడి. 366

సీ. ఆసనముం గొన ♦ ననుమతి యిడ రాజు సింహాసనమున నా♦సీనుఁ డయ్యె
సామంతనృపు లెల్ల ♦ స్వస్వాసనంబుల విశ్రమించినయంత ♦ విప్రమౌని
సూర్యవంశోత్తమ, ♦ సుగుణరత్నాకర యభ్యంతరమున బా♦హ్యమున నీకుఁ
గుశలంబె మంత్రుల♦కును సాధుజనులకుఁ గుశలంబెకద జగ♦ద్గురుకటాక్ష
తే. మున రిపువ్రజవిజయంబు ♦ దనర నేఁగు, దెంచినాఁడవె వైరులు ♦ దీను లగుచు
సకలపరివారయుక్తి నిన్ ♦ సర్వకాల, సేవఁ దృప్తమనస్కునిఁ ♦ జేయువారె.

చ. పలికినపల్కు సత్యముగఁ ♦ బాలనచేసితి వప్పుడీయవా

క్కుల నెద గారవించితివి ♦ కోరినయట్లు విశీర్ణరాజ్యులై
కులగుణశీలముల్ వదలి ♦ కుంభినిపైఁ దిరుగంగఁ జేసితే
ఖలులను; దిగ్వితానము నఖండపరాక్రమ మొప్ప గెల్చితే. 368

ఉ. దిక్కుల కేఁగి భూపతుల ♦ ధీరుల నొంచి రణాంగణంబునం
దొక్కఁడు వీని మార్కొనఁగ ♦ నోపఁ డటం చిలఁ గీర్తి నొంది పెం
పెక్కినవైభవంబున న♦రేంద్రులు గొల్వఁగ నున్ననిన్నుఁ బె
న్మక్కువఁ జూడ వచ్చితిని ♦ మంజులభాషణ, శత్రుభీషణా. 369

చ. అని ముని పల్క నాసగరుఁ ♦ డాదరభక్తినయంబు లొప్పఁగాఁ
దనకరముల్ మొగిడ్చి యనెఁ ♦ దత్త్వవిదుత్తమ, మానినత్తమా
మనమున నుంతయేని యను♦మానము దోఁపదు శత్రుసంగరం
బున నది తావకీనకృపఁ♦బుట్టినధైర్యవిశేషమే సుమీ. 370

చ. సురల నహర్నిశంబు పరి♦శుద్ధమతిం దలపోసి నాకు ను
స్థిరయశ మబ్బునేని యదె ♦ సిద్ధి తపంబున కంచు నెంచుమీ
పరమపదంబులం గొలువఁ ♦ బాల్పడియుండిననాకు నిప్పుడేఁ
బరిభవ మేల కల్గెడిని ♦ వ్యాధిభయంబులు పొందు నే గతిన్. 371

తే. చరణసేవకు నన్నుఁ జూడ ♦ సంయమీంద్ర
మీరలే యేఁగుదెంచుట ♦ కోరి నన్నుఁ
గరుణఁ బోషింపఁ దలఁచుట ♦ కాదె తండ్రి
విజయయాత్రయు ముగిసె ని♦ర్విఘ్నముగను. 372

వ. భవదీయపాదసేవ నా కీర్తివిఖ్యాతి నొసంగె నాశక్తి యించుకయు నిష్ఫలంబు. అల్పప్రయత్నంబు బహుసాహసకార్యఫలంబు సమకూర్చె నని పలికిన సమ్మాటల కలరి సగరు నభినందించి వసిష్ఠుండు నిజాశ్రమంబున కరిగె నంత సగరచక్రవర్తి యయోధ్యయందె యుండి సకలరాజ్యంబును బాలించుచు భార్యాద్వయయుతుం డై సకలసౌఖ్యంబు లనుభవించు చుండు నంత. 373

సీ. మోమునందంబున ♦ ముగ్ధభాషణముల సద్గుణమణిహార ♦ సంతతులను
వక్షోజవిస్ఫూర్తి, ♦ భాసురానీలకుంచితకేశవిభ్రమ♦గతి, నవీన
యౌవనవిస్ఫూర్తి ♦ నలరారి సుమతియుఁ గేశినియును సదో♦త్కృష్టరూప
గరిమ శోభిల్ల భూ♦కాంతుఁడు వారలఁ గూడి యథార్హంబు ♦ కుంభినిఁ దమిఁ

తే. బాలనము చేయుచుండె భూ♦పాలశబ్ద, మితరులం దప్డు వ్యర్థ మై ♦ క్షితిని వెలసె
గుణమహోరాశి యై దుష్ట♦కూటభయదుఁ, డై ధరను బ్రోచె సగరధ♦రాధిపుండు.

వ. అలుబ్ధమానసుం డై యర్థంబును, విరాగి యై ధర్మంబును, వంశాభివృద్ధిం గోరి కామంబును బ్రవర్తింపఁ జేయుచు నమ్మహీకాంతుండు సుఖం బుండె నంత.

క. సగరునిచేఁ బరిపాలింపంగఁబడుక్షితి ధర్మదేవ ♦ పరిపాలిత యై
నాకేంద్రలోకముఁ బలె, విరతార్తిని సొంపు గాంచె ♦ విబుధస్తుత యై. 376

క. ధరణీసురముఖ్యుల ధర్మరతిఁ బెంపొంగఁ జేసి ♦ మనుహితధర్మా
చరణమున సగరుఁ డేలఁగఁ, బరమం బై ధర్మ మెల్ల ♦ భాసిల్లెఁ దగన్. 377

ఉ. ధర్మము భూమి భాసిలఁగ ♦ దారుణమృత్యువు మర్త్యలోకమం
దర్మిలి నుంట మాని విధి♦యందు వచించినరీతి వృద్ధులం
గర్మవశంబునం గొనుచుఁ ♦ గాలుపురంబున కేఁగుచాలు రే
కర్మముచేతఁగాని మృతిఁ ♦ గాంచరు భూపతి రాజ్య మేలఁగన్. 378

చ. జనపదముల్ ప్రజాబహుళ ♦ సాంద్రము లై రుచిరాలయంబులన్
వినుతిని గాంచె నంతఁ బుట♦భేదనముల్ వరసౌధరాజిచేఁ
గనుఁగొన వింత యై వెలసె ♦ త్పోసురుఁ బొక్కఁ దనాశ్రమస్థితిం
గనఁబడెఁ డెల్లకార్యములు ♦ కామితదాయకముల్ వసుంధరన్. 379

క. ఎది ప్రారంభించిన న, య్యదనున ఫలియించు చుండు ♦ నత్తఱిని శుభ
ప్రదము లగునవ్వకులకర్మాళిఁ దగన్ మొదలిడుదు రఘుము♦లీనతఁ గాంచెన్. 380

సీ. పురుషార్థముల నియ్యఁ♦బూనుకర్మంబులు పురపల్లికలయందుఁ ♦ బొలుచు నుత్స
వంబులు ప్రజలెల్లఁ ♦ బార్థివభక్తు లై యలరారు చుండు ర♦త్యంత బాధి
తుం డై ననరుఁడు, నిం♦ద్యుఁడు సాధుదూషితుఁ డై నమానవుఁడు లో♦భాభిభూతుఁ
డై నమనుష్యుండు ♦ గానంగ రా కుండుఁ బరగుణప్రీతు లై ♦ ప్రాజ్ఞవినతు

తే. లై సుసిద్ధసంకల్పు లై ♦ యుపయశోవి
భీతు లై దారసక్తు లై ♦ విషమవృత్తి
దూరు లై ధర్మతత్పరు ♦ లై రయమునఁ
గృత్య మొనరించుమనుజులు ♦ క్షితిఁ జెలఁగిరి. 381

క. ఋతుసంతతి ధర్మంబులు, క్షితి నెల్లప్పుడును దనరుఁ ♦ జిత్రమ్ముగ భూ
పతి వర్యుఁ డై నసగరుఁడు, హితగతిఁ బాలించువేళ ♦ నేమి కొఱఁతయా. 382

చ. వరున నవద్వయక్షితిప♦వర్యులు సేవకు వచ్చి యుండ భూ
వరశతముల్ సదా కొలిచి ♦ భక్తి మెలంగుచు నుండ రత్నసుం
దర మయి యొప్పునాసభను ♦ దా సగరుం డలవానవుండు నాఁ
బరఁగె నితాంతధర్మపరి♦పాలనదక్షత నొప్పి యెంతయున్. 383

ఉ. కానక లూని దూరమునఁ ♦ గ్రాలెడు దేశమునుండి వచ్చి భూ
జానిని గాంచువేడుకలు ♦ స్వాంతమునుం ద్వరపెట్టుచుండ న
న్యానముతోడ మాయనవి ♦ త్మావిభుమ్రోల నెఱుంగఁ జెప్పఁడీ
మానితకీర్తులార యని ♦ మాటికి వేఁడుచు నుండ్రు పార్థివుల్. 384

చ. అలరుననమన్నరేంద్రమకు ♦ టాంచితదివ్యమణిప్రఘర్షణం
బుల నకిణీకృతంబు లయి ♦ పొల్పుగఁ దచ్చరణంబు; లానృపుం
గలయఁ గనుంగొనం దలఁచి ♦ కాంచనరత్నవితానయుక్తలై
బలువిడి రాజు లొప్ప సభ ♦ భాసిలె మేరునగంబుకై వడిన్. 385

చ. తరణికులాబ్ధిపూర్ణశశి ♦ శత్త్వవిమందును నానరేశ్వరుం
దరిజనబాధ లేక జగ ♦ మంతయుఁ బ్రోచుచు సర్వమోదముల్
వరుసఁగఁ బొందెఁ గాని యన ♦ పత్యకుమారకదర్శనోద్భవ
స్థిరతరమోదముం దగ భ ♦ జింపఁగఁ జాలఁడ యేమి చెప్పుదున్. 386

శా. పుత్రోత్పత్తి యొనంగ దయ్యెఁ గద త ♦ త్పుణ్యంబు నేఁ జేయనే
గాత్రం బియ్యది నిష్ఫలంబె యగు నీ ♦ కష్టంబు నెట్లోర్తు నేఁ
బుత్రప్రాప్తివిహీనతం దనరినన్ ♦ బూజ్యాత్ములౌ నాపితల్
పాత్రం బై తగుపిండవిప్లవమునన్ ♦ భ్రష్టత్వముల్ గాంత్రుగా. 387

తే. ఎవనియింట సత్పుత్రకుం ♦ డెప్పు డుదయ
మందుఁ దజ్జాతకర్మము ♦ నందు నుత్సు
కమున నాయింటి కడ కేఁగఁ ♦ గడఁగువార
లట్టిపుత్రుఁడు లేకుండు ♦ టెట్టిబ్రదుకు. 388

వ. మహాత్తరపుణ్యంబునం గాని పుత్రలాభంబు గలుగదు. అపుత్రకునకు స్వర్గద్వారంబునం బ్రవేశింప దేవత లవకాశ మీయరు. సత్పుత్త్రుండు గలిగినఁ దత్పితృపితామహాదులు స్వర్గంబు నవలీలం జూఱగొందురు కదా. అనపత్యుండ నగుట నేను బుత్త్రవంతుల కగు సద్గతిని బొందఁ జాల. ఇంద్రపదవిఁ దిరస్కరించు నారాజ్యపదం బియ్యది నిష్ఫలం బై యున్నయది. మఱియు. 389

సగరుం డౌర్వాశ్రమంబునకుం బోవుట.

మ. వరసింహాసన మిద్ధి మత్కులజులై ♦ భాసిల్లు భూపాలకుల్
స్థిరసంపత్తిని నెక్కొరే నను ♦ జీవించుటల్ సేసి నా
తరువాతన్ బరరాజపాలగుఁ గటా ♦ తర్కించి తర్కించి దు
ర్భరదుఃఖంబును బొంద నేల యిక నొప్పం బోయి మౌనీశ్వరున్. 390

ఆ. శౌర్య భక్తిఁ గాంచి ♦ యాతనిపదముల
నాశ్రయించువాఁడ ♦ నాత్మజార్థ
మింతులను దగంగ ♦ నివ్విడఁ దోడ్కొని
పోయి యధ్వగు టొప్పు ♦ న్యాయరీతి. 391

చ. అతఁడు వచించినట్లు తగ ♦ నారసి కార్య మొనర్చువాఁడ నం
చతిశయబుద్ధి నెంచి మది ♦ రాజుల నిర్వురఁ గూడి రాజ్య మం
చితయశుఁ డైనమంత్రి వయిఁ ♦ జేర్చి వనంబున కేఁగె దద్ద్రిభా
యశరవ మభ్రఘోష మని ♦ యద్భుతమంది జనాళి చూడఁగన్. 392

చ. అరు దగునారవమ్ము విని ♦ యబ్బురపం బని కేకు లెల్ల న
చ్చెరువుగఁ జూడ భార్యలకుఁ ♦ జిత్రగతిన్ విహరించుచున్న యా
హరిణచయంబుఁ జూపుచుఁ ద ♦ మంతన దిక్కులు నింగిఁ జూచి వే
పరుగిడుచున్న వవ్వె కను ♦ పండువుగా హరిణంబు లం చొగిన్. 393

క. తరుణులకుఁ జూపుచు భా, స్వరపుష్పఫలంబు లగుచుఁ ♦ జాలుగఁ దగుభూ
మిరుహాళిఁ గాంచి యెంతయు, నరుదందుచుఁ బోయి పోయి ♦ యాదట నొకచోన్.

తే. వాడ నట్టిపుష్పంబులు ♦ స్వాదుఫలము
లమలశాద్వలభూములు ♦ నలర సాంద్ర
పల్లవంబులఁ జల్లఁగ ♦ భాసిలు క్షితి
తలము లొప్పునగంబుల ♦ వెలయుదాని. 395

మ. వరచూతాగ్రమనోజ్ఞపల్లవరసా ♦ స్వాదంబునన్ స్నిగ్ధ మై
పరమానందము నొపికార్భటి దగన్ ♦ భాసిల్లుదానిన్; మనో
హరభృంగారవఘూర్ణితం బయి మహా ♦ ర్హం బైనదానిన్ ఋతూ
త్కరసంసేవిత మైనదానిఁ గపియూ ♦ థక్రాంత భూజాతమున్. 396

క. కుసుమస్తబకానమ్రో, ల్లసమానలతాయతము వి ♦ లాసప్రదమున్
వినమాత్రప్రవాసయోగ్యం, బనదృశబహుపక్షినిస్వ ♦ నాయతవనమున్. 397

సీ. విద్యాధరీగాన ♦ విలసితంబును సంచరత్కిన్నరీగహ్వ ♦ రంబు, హంస
సారసావళిశుక ♦ చక్రాహ్వసుస్వర సంవృతాయతసర ♦ స్సంచయంబు
పంకేజముఖపుష్ప ♦ బంధురసద్వాస నావృతమరుదావృ ♦ తావనీజ
మతిశయవేదపా ♦ ఠాసక్తభూసురార్భకకంఠనాదవి ♦ రాజితంబు

తే. శాంతరససంభృతంబు వి ♦ స్తారభూజ
మండితంబు మహీసురా ♦ ఖండలాఘ

సంవృతము నై చెలంగు నాశ్రమముఁ గాంచె
నార్వమునిపాలితంబు ప్రియంబు మెఱయ. 398

ఉ. దానిమహత్త్వవైఖరియు దానివిలాసముఁ దచ్చమత్క్రియల్
మానసపంకజంబు నభిమానవిహీనముఁ జేసి శాంతముం
బూనఁగఁ జేయ మెచ్చుచును భూపతి లోనికిఁ బోకయే "నమో
హానిసురేశ్వరాయ" యని మానిసులం దగఁ గూడి భక్తితోన్. 399

ఆ. వాహనముల డిగ్గివరుసఁ జేతులు మోడ్చి, లోని కరుగు చుండమౌని మెఱిఁగి
సంతసింపుచుండ నగరుండు లోపలి, కేఁగి మౌనిఁ గాంచె హితముగదుర. 400

క. మునిసంఘసమాదృతుఁ డై, తనదారుమహర్షిఁ గాంచి తరుణీయుతుఁ డై
వినమితకంధరుఁ డై మ్రొక్కెను శీర్షము మునిపదముల క్రిందఁ జెలంగన్. 401

చ. మునిపతి వారిఁ గాంచి యతిమోదము మీఱఁగఁ బల్కె లెమ్ము రా
జనికరసేవితా! యిచట సాధ్వులతోఁ దమిఁ గూరుచుండుమా
యని యఖిలోపచారముల నాదృతిఁ దెల్పి ప్రహృష్టమానసం
బునఁ దనరారురాజుఁ గని భూరికృపన్ముని పల్కె వెండియున్. 402

క. ధరణీశ్వర! కుశలమకద, పరిపాలన మొగి నొనర్పఁ బొల్పుదువె ధ
ర్మరతిని; నీవు త్రివర్గ, స్ఫురణ ముపాయములఁ గెల్వఁ బూన్కిఁ దలఁచెదే. 403

ఆ. నీప్రయత్నమహిమ నీగుణంబులు ఫలి
యించుచుండు నొక్కొ యేవుఁ జూపు
శత్రువితతి యెల్ల నమసెనే భగవద
నుగ్రహమున నోసమగ్రవీర్య. 404

వ. ధర్మప్రకారంబుల రాజ్యపాలనంబు చేయుదువుకదా! ఎవరికి ధర్మమే శరణం బనునిశ్చయంబు గలిగి యుండు నట్టివారలకుఁ గార్యహాని యేల సంభవించు తన్ను రక్షించినవారిని ధర్మం బేల రక్షింపకయుండు? దిగ్విజయంబు గావించి గృహస్థాశ్రమమునఁ బ్రవేశించి నగరంబున సుఖంబున నుండితి వని విని యున్నవాఁడ. రాజులకుఁ బ్రజాపాలనంబు ముఖ్యధర్మంబు. నీవు రాజ్యంబును మాని భార్యలం గూడి నాసన్నిధి కేల వచ్చితి వని యడిగినఁ గృతాంజలి యై మధుర భణితి నగరుం డి ట్లనియె. 405

మ. భృగువంశోత్తమ తావకీనపదముల్ హృత్పద్మమం దుంచి స
మ్యగనూనార్చనలన్ సదా భజనసేయంజాలునాబోఁటికిన్
జగతిన్ సాటి యొకండు గల్గునె శుభేచ్ఛల్ సంతతంబున్ ఫలిం

చుఁగదా క్షేమము గల్గ కుండునె లభిం♦చుంగాదె సత్సౌఖ్యముల్. 406

తే. మీ కెఱుఁగద నాకు నస్త్రముల్ ♦ భూరిశాస్త్ర
ములును నొసఁగితి రింకను ♦ గలుగ కున్నె
వైరినిగ్రహ మోముని♦వర్య! శత్రు
సూదనుఁడ నై చెలంగుట ♦ చోద్య మొక్కొ. 407

క. గురుఁడవు ప్రియుఁడవు బంధూ, త్కరమున ముఖ్యుఁడవు దైవ♦కల్పుఁడవు మునీ
యరయఁగఁ బితరుఁడ వగుసీ, నరియెవ్వరు మాకు నొరులు ♦ జగతిం జెపుమా.

వ. మహాత్మా మీ రుపదేశించినయస్త్రబలంబున సకలభూవరుల నోర్చితి నయ్యది మీతపశ్శక్తియే గదా. తపోబలంబున జగంబును బవిత్రంబు సేయను సృజింపను బోషింపను జాలియుందు రనుటకు నిస్సంశయంబు. అనన్యసామాన్యంబగుమీతపోబలంబు విస్మయకరం బై యుండు. 409

చ. మునివర, మీతపోవనము ♦ ముందటఁ గాంచితి సింహ ముండఁగా
నను వగుచోట నిర్గత భ♦యంబున నొక్కకురంగశాబకం
బనిలజవంబునం బఱచి ♦ యంబువుఁ గ్రోలెడు నింపుమీఱ మే
దిని విని యుందుమే తలఁప ♦ దీనిమహత్త్వ మదేమొ తెల్పుఁడీ. 410

క. హరిణీస్వనంబు లఘు వై, పరఁగియు మీవనమునందు ♦ భాస్వత్సింహో
ద్ధురరవముఁ బోలి యొప్పెడు, నరుదా మీమహిమ యిచట ♦ నమలాత్మమునీ. 411

ఆ. మృగవిషాణమందు ♦ మిక్కిలి ప్రియమునఁ
దనరురురుమృగంబు ♦ తనదు గండ
తలమునందుఁ జాలఁ ♦ గలుగుకండూయన
మదిగొ వాపికొనెడు ♦ నద్భుత మిది. 412

చ. తనకులవృత్తిమై హరిణ ♦ తన్వని నప్పుడ కన్న దాని మో
మునఁ దొలకాడువృత్తితతి♦మోహమునం దగుఁదాని వ్యాఘ్రి యే
పున నొకచో వధించియుఁ ద♦పోవనమం దిదె చొచ్చి ప్రీతిఁ ద
త్తనయులఁ బెంచుచున్న యది ♦ దావకసత్త్వ మెఱుంగ శక్యమే. 413

క. ద్విరదమ్మును వెన్నాడుచు, హరి యొండు రయంబు మెఱయ ♦ నరుదేరఁగ నా
ద్విరదంబు హరియు నీవనిఁ, బరమప్రమదమున మైత్రిఁ ♦ బరఁగెడుఁ జూడీ. 414

సీ. నకులాఖుతదరిప♦న్నగమయూరంబులు శరభసూకరములు ♦ శశవృకములు
గవయముల్ హరిణముల్ ♦ గజములుసింహముల్ మహిషాదిజంతువుల్ ♦ మౌనివర్య
యీవనంబున వైర ♦ మేమియుఁ దలఁపక మైత్రిఁ బాటించెడు ♦ మార్గ మెన్న

భవదీయసత్త్వంబు ♦ పదునాల్గు జగముల విస్మయకరము నై ♦ వెలయుచుండ
తే. వేఱొకరియందు నీశక్తి ♦ వెదకిచూడఁ, గానరాదు భవత్పాద♦కమలసేవఁ
జేసి నేనును వైరుల ♦ గాసిపఱచి, రాజ్య మొందితి మన్మిత్ర ♦ రాడ్యుతముగ.
క. భవదనుశాసనరీతియొ, యవలంబనముగ విశాల ♦ మగురాజ్యము మం
త్రివరాన్వితముగ నేలుచు, బవరమ్ముల రిపుల నణఁచి ♦ ప్రౌఢతఁ గంటిన్. 416
తే. కొఱఁత లే దైన నోముని♦కులవరేణ్య
మిమ్ముఁ జూడంగ నొకకోర్కె ♦ నెమ్మనమున
నంకురించెను సాపేక్ష ♦ యగుచు దానిఁ
దెల్పువాఁడను విని దానిఁ ♦ దీర్పవలయు. 417
చ. అది యనపత్యరూప మగు♦నయ్యది మత్పితృపిండదానకృ
త్యద మగుఁ గానఁ దద్విధికి ♦ నంతము గల్గుట దుఃఖహేతు వై
పొదలె మనంబునందు నది ♦ పోవునుపాయముఁ జెప్ప మీరలే
గద యని వచ్చినాఁడ ననుఁ ♦ గావుము తాపసవర్యయంచనన్. 418
చ. నరపతిచిత్తతాపము న♦ణంచునుపాయము ధ్యాననిష్ఠమై
నరసి మునీంద్రుఁ డించుక న♦మంచితమౌనము నూని పల్కె నో
ధరణిపతీ! మదిం బొదలు ♦ తాపము దీఱఁగ దారయుక్తి మ
త్పురిసరమందు నిల్వ మల♦తాపము దూరగతంబు నై చనున్. 419
తే. కొంతకాలము నిల్చిన ♦ సంతతిఁ గని
యలరువాఁడవు నందియు ♦ మంద వలదు
నాఁగ భార్యాద్వయంబుతో ♦ నరవరుండు
మౌనిశుశ్రూష సేయున♦మ్మతిని నిలిచె. 420
సీ. అవనీశపత్ను ల♦త్యనురాగమున సర్వకాలంబు మునిపతి ♦ కరుణ గలుగ
నాచారమున భక్తి ♦ నతివినయంబున శుశ్రూష లొనరింపఁ ♦ జూచి చూచి
మునివర్యుఁ డనురాగ♦మును బొంది వారలఁ బిలిపించి యిట్లని ♦ పలికె రాజ
పత్నులార! మదీయ♦వాక్యంబువినుఁడింక సంతోష మొదవె నా♦స్వాంతమందు
తే. మీమనంబులఁ బొదలెడు ♦ నేమికోర్కె, నాకు నద్దానిఁ దెల్పుఁడు ♦ మీకు నద్ది
దుర్లభం బైననిచ్చెదఁ ♦ దోఁచినట్లు, పలుకుఁడీ నాఁగ వామాక్షు♦లెలమిమిగుల.
చ. వలగొని మ్రొక్కి యి ట్లనిరి ♦ వైభవముల్ మదిఁ గోర నేల మా
కిల బహుశౌర్యయుక్తు లయి ♦ యెంతయు శోభిలుపుత్త్రు లుండ ని
ర్మలమతి నివ్వరం బొకటి ♦ మౌనివరేణ్య యొసంగు మన్న నిం

తులఁ గని పుత్త్రులం గనుఁడు ♦ తోయరుహేక్షణలార! ప్రీతితోన్. 422

వ. మహీపాలుప్రియంబుపొంటె నీవరం బిచ్చితి మీరిరువురు పుత్త్రసంతతిం గని
వెలయఁ గల రొక్క వాక్యంబు వినఁ దగు. మీయిరువురలో నొకర్తుక యొక్కపు
త్త్రుం గలుగు. వాఁ డతిధార్మికుం డగు నైన నతనిసంతతి కల్పాంతమ్ము
వఱకుండు. రెండవదాని కఱువదివేలపుత్త్రులు గలుగువారు. వా రకృతార్థు
లై యచిరకాలమున నశింతురు. ఈవరద్వయంబున మీ కెద్ది యిష్టం బద్దాని
వేర్వేఱ నెఱిఁగింపుఁ డని పలుకుటయు. 423

తే. చారునేత్ర వైదర్భి వి♦చారశీల, వంశవర్ధనుఁ దనయుని ♦ వరము గోరెఁ
బుత్త్రివితతిని రెండవ ♦ పూవుఁబోఁడి, వరముగాఁ గోరె మునిపతి♦వరుస నొసఁగె.

చ. వరము లొసంగి మౌనిపతి ♦ వారల నెల్ల బహూకరించి యో
తరణికులాబ్ధిచంద్ర! మది ♦ దారుణతాపము దీఱెఁ గాదె నీ
పురమున కింకఁ బొమ్మచట ♦ భూరిసుఖంబులఁ బొందు మన్న వే
యరదము నెక్కి దారయుతుఁ ♦ డై పురి కేఁగి వసించె లీలతోన్. 425

తే. కాంతు మనమున మోదంబు ♦ గడలుకొనఁగఁ
గంజలోచన లిర్వురు ♦ గర్భభార
మందగతులను బెంపొంది ♦ రిందుఁ డాది
పక్షమున వృద్ధి నైనట్లు ♦ పరఁగి రొగిని. 426

చ. పురజను లెల్ల రాజవరుఁ ♦ బోలి ముదంబును బొంది రంత న
య్యిరువురలోనఁ గేశిని య♦భీష్టపరైకఫలాయితుం సుతుం
ఖరకరతేజుఁ గాంచె జని♦కర్మము లోనగుకృత్యసంతతిం
గురునుపదేశరీతిగన ♦ కూర్మి నొనర్చె నృపాలుఁ డంతటన్. 427

క. అనుపమతేజుం డగునా, తనయున కసమంజసాఖ్యఁ ♦ దమి నొనరిచె నా
తనిరెండవజాయయు వే, కనియె నలాబువును మంచి♦కాలమునందున్. 428

తే. సుమతి, భూపతియును మదిఁ ♦ జోద్యమంది
యేమి యిద్ది యలాబు వి♦ట్లిపుడు పుట్టెఁ
బరిహరింపఁగఁ దగు నని ♦ ప్రజ్ఞఁ దలఁప
నెఱిఁగి యౌర్వముని యట ♦ కేఁగుదెంచి. 429

వ. యథావిధి రాజచే నభ్యర్చితుం డై సందేహమనస్కుం డగురాజుం గాంచి
యీయలాబువు పరిహరింపం దగదు. షష్టిసహస్రపుత్త్రబీజభూతం బై యుండు.
కావున దీనిని నఱువదివేలభాగంబులుగ నొనరించి వేఱువేఱ ఘృతకుంభంబు

లం బెట్టి యాచ్ఛాదించి రక్షించు చుండవలయు. అట్లొనరించితివేని మదీయా
నుగ్రహంబున నొక్కొక్కకుంభంబువలన నొక్కొక్క తనయుం డుద్భవిల్లు.
వారెల్లఁ గాలంబు పరిణామం బగుడుఁ దమంతన తాము కుంభంబుల భేదించు
కొని వత్తు రని చెప్పి యంతర్హితుం డగుటయు రాజును గురునను మతిప్రకారం
బొనరించె నంత. 430

తే. వత్సరం బిట్లు గడువంగ ♦ వరుసనొకరి, వెనుక నొక్కొక్క రీరీతి ♦ వెడలి రాత్మ
జన్ము లారాజు ముదమంది♦సంఘముగనె, వారిఁ బెంచఁగ నియమించె♦భటులకెల్ల.

తే. ఎట్టికృత్యంబు చేసిన ♦ నట్లు సంచరించినను నేకరీతిగ ♦ మించి తిరుగు
చెల్లరును బాహుబలమున ♦ నేపురేఁగి, క్రూరబుద్ధులు గలిగియు ♦ క్షోణిఁదగిరి.

చ. తనయుల బాహుశౌర్యబల♦దర్పితులం గని భూవరుండు న
మ్మనమున మోదమందకయె ♦ మానితు సద్గుణుఁ గేశినీసతీ
తనయునిఁ గాంచి పొంగి యొక♦తన్విని పెండిలి సేసె నాతఁడుఁ
జనకునిఁ బౌరవర్గమును ♦ సంతస మందఁగఁ జేసె శీలతన్. 433

తే. సుగుణముల కాటపట్టువం ♦ జొగి నుతింపఁ
దగినయాయసమంజసుం ♦ డొగి నిజాను
రూపుఁ డై నట్టితనయు శ♦చీపతి సుతుఁ
గాంచినట్లుగఁ గాంచె స♦మంచితతను. 434

క. అతఁ డంశుమంతుఁ డనఁగాఁ, బ్రతి లేనిగుణంబులఁ దగి ♦ భాసిల్లి మహా
మతి యై పితృవర్గంబును, గుతుకంబును బొందఁ జేసెఁ ♦ గోరిక మెఱయన్. 435

ఆ. అంశుమంతుఁ డిట్టు♦లలరార నొకదిన
మధ్యభాగమందు ♦ మరణ మొందె.
నొకపిశాచబాధ ♦ నొగులుచు నసమంజ
సుండు జనకుఁ డెంతొ ♦ శోకమంద. 436

వ. పిశాచబాధగలిగినప్రకారంబు దెలిపెద వినుండు. 437

అసమంజసుని పూర్వజన్మవృత్తాంతము.

సీ. అసమంజసుఁడు తొల్లి ♦ యఖిలధర్మంబులఁ దెలిసినవైశ్యజా♦తి జనియించె
ధనధాన్యములు గల్గు♦జనపదంబున నతఁ డడవికిఁ బోయెఁ గా♦ర్యార్థియగుచుఁ
దిరుగుచు నందందు ♦ వరయుచు నుండంగఁ బూర్వపుణ్యంబున ♦ భూరివిత్త
రాశి గన్పడె దాని ♦ రయమునఁ గైకొన నాసక్తి పొడమె లో♦భాతిశయత

తే. సవ్వు డానిధి రక్షించు♦నట్టి భూత, మొందు పలికె మహాత్మ ! యో ♦ యూరుజవర !
యాఁకటఁగృశించుచున్నాఁడ♦నై నదీనిఁ, గాచుచున్నాఁడనిదినాది♦గాఁ దెలియుము.

ఉ. కావున నాదునాఁకలిని ♦ గన్నడ కుండఁగఁ జేయవయ్య; వే
గోవును జంపి మాంసమును ♦ గుక్షికిఁ జాలినయంత దెమ్ము నీ
వావల దీనిఁ గైకొనుము ♦ హారిధనం బిది యక్షయంబు నా
నావచనంబుఁ బోల విని ♦ యట్ల యొసంగద నీకుఁ దృప్తిగన్. 439

చ. అని వచియించి భూత మది ♦ యాజ్ఞ యొసంగ ధనంబుఁ గొంచు వే
చని వచియించినట్టు లొక♦సారియు మాంసపుఖండమైన నా
ఘనతరభూతతృప్తికిడఁ♦గాఁ దలపోయక వైశ్యుఁ డుండె న
మ్మనమునఁ గ్రోధ ముట్టిపడ ♦ మాంసమునే తలపోయుచుఁ బనిన్. 440

చ. ధనమును గోలుపోయితిని ♦ దా వచియించినరీతి మాంసముం
గనికర మూని యాతఁ డిడఁ♦గాఁ దలపండు దురాత్ముఁ డక్కటా!
యని తలపోసి యాఁకలికి ♦ నాతఁడు తాళఁగ లేక యంత మొం
దినఁ గుటిలుండు వైశ్యుఁడును ♦ తృప్తిగ సౌఖ్యముఁ జెందుచుండెఁ దాన్. 441

ఆ. కొంతకాలమునకుఁ ♦ గోమటి బాల్యంబు
నందె యంత మొందె ♦ నతఁడెనుండి
నగరపుత్త్రిఁ డయ్యె ♦ సాధ్వికిఁ గేశిని
కతులముదము నించె ♦ నతఁడె గాఁడె. 442

చ. ధనమును మాంసలోభమునఁ ♦ దా విడనాడి క్షుధాతురాత్ముఁడై
మనమున వైర మూని పలు♦మాఱులు భీతి జనింప నార్చుచుఁ
జనియె యమాలయంబునకుఁ ♦ జయ్యన ఛాయశరీరధారియై
జనపతిపుత్త్రిఁ బొంది యఘ ♦ సంతతిఁ బావఁగ నెంచి యంతటన్. 443

వ. పూర్వవైరబలంబున నతని యందె యావేశించి క్రూరచిత్తునిగా నొనరింప నతండు భూతావిష్టుండు గావున నస్వతంత్రుండై బాలకులను, వయస్కాములను, వృద్ధులను బట్టి వధియించి సరయూనదియందు వైవఁ బౌరజను లందఱు రాజున కవ్విధంబు నెఱింగింప నాతనిం బిలిచి న్యాయం బెఱిఁగించి వల దని వారించిన నుడుగక యాతండు పూర్వప్రకారంబునఁ జేయుచుండ లోకాపవాదంబు కై వగచి సగరుండు. 444

క. తనమాట వినక తిరిగెడు, తనయుని విడనాడి జనప♦దంబున నుండం
జన దని యాజ్ఞాపించినఁ, జనియె భటోద్ధూతుఁ డగుచుఁ ♦ జయ్యనవనికిన్. 445

సగరపుత్త్రులు లోకముల బాధించుట.

చ. తనయుని బాలుఁ దోలి జన♦తాఘనతావ మడంచి వాని యం
దునిచినపిమ్మ సర్వసుగు♦ణోజ్జ్వలుఁ డై తగుతత్తనూజునం
దు నిలిపి సంశుమంతుఁడను ♦ దోయజవైరివిధంబునం గ్రమం
బున నభివృద్ధి నొందె జన♦పూగము తన్ను నుతించు చుండఁగన్. 446

తే. సుమతితనయులు నేకత్వ ♦ మమర నొక్క
మతము నే పూని దుష్కార్య ♦ వితతియందె
బుద్ధు లలరారఁ గూర్రు లై ♦ భూతభయదు
లై విమూఢాత్ము లగుచు భ♦యంబు మాని. 447

క. జనుల కుపద్రవకరు లై, వినయాచారముల నెల్ల ♦ విడనాడి కడుఁ
దనుజులవలెఁ దిరుగుచు న, న్మనులను బాధించి యజ్ఞ♦ములఁ జెడనడువన్. 448

క. విగతస్వాహాకారం, బుగ నయ్యె జగంబు వేద♦ములఁ జదువంగా
జగతీదివిజులు మానిరి, వెగడొందె నదేవహాని♦బృందం బంతన్. 449

ఆ. అచల యనెడు పేరు ♦ నందియు ధర సాగ,రాభిభూత యగుచు ♦ నపుడు చల య
నంగ నొప్పెఁ దపము ♦ నశియింప మునులును, బలవిహీనులగుచుఁ ♦ బరఁగి రవని.

ఉ. హవ్యము కవ్యముం జెడిన ♦ యంతని దేవపితృవ్రజంబు వ
క్తవ్యము బ్రహ్మతోఁ దెలుపఁ♦గా మది నెంచి హరాన్వితంబుగా
భవ్యవిరించిగేహమును ♦ భక్తిని గాంచి తదంతరంబునన్
నవ్యుని దేవరూపుఁ గని ♦ శర్వముఖుల్ తమరాకఁ దెల్పినన్. 451

తే. అతిశయానందమున వారి ♦ నాదరించి
సగరపుత్త్రుల దుర్భర ♦ చర్య లెల్ల
వార లెఱిఁగింప క్షణకాల ♦ మూరకుండి
ధ్యానబలమున వారల ♦ కనియె నిట్లు. 452

మ. వినుఁడీ నిర్జరులార సాగరులు వే♦వే చత్తు రిప్పాట కా
దని భావింపకుఁడా దురాత్మకులు ని♦త్యంబుఁ దురూహల్ తగన్
మనుజవ్రాతము నొంచు చుంట దెలిసెన్ ♦ మర్యాద కా దింక ని
ల్చిన లోకంబె నశించుఁ గాలము ప్రతీ♦క్షింపం జనున్ మీ కిఁకన్. 453

తే. కార్యము తనంతనే సాగుఁ ♦ గాని హేతు
వించుక గనం బడం దగు ♦ నింక మీకుఁ
దెలుపఁ బూనినవార్తను ♦ దేశవమొయిఁ

జేయుఁ దద్దానఁ గార్యంబు ♦ సిద్ధి నొందు. 454

సీ. విష్ణువంశమునఁ బుట్టి ♦ వెలయును గపిలుండు జగములహితమును ♦ స్వాంతమందుఁ
దలపోయు చుండు, సు♦దధియగ స్త్యమునీశపీతజలంబు నై ♦ పెంపుదక్కి
యుండ నయ్యంబుధి ♦ నొకచోట నొక్కఁడ ధ్యానంబు సేయుచు ♦ నలరునతని
కడ కేఁగి హియాజ్ఞ ♦ గైకొని తెల్పుఁడీ స్తుతియింపుఁడీ ముని ♦ నతులనుతుల

తే. నాతఁడు సమాధిఁ జాలించు ♦ నపుడు తెల్పుఁ
డీసమాచార మంతయు ♦ నెఱుఁగునట్టు
లనునయించుచు నప్పాని ♦ యప్పనిఁ దగఁ
జేయ నూల్కొను నింక వి♦శేష మెుందు. 455

వ. వచియించెద వినుండు కపిలమునికి సమాధిభంగంబు సగరపుత్త్రులవలనఁ గ
లుగు నట్టియుపాయం బొనరింపుఁడు దాన మీయిష్టంబు సిద్ధించు నని పలి
కినఁ బితామహునకు నమస్కరించి కపిలుపాలికిం జని సాష్టాంగంబుగాఁ బ్రణ
మిల్లి యిట్లనిరి. 456

చ. మునివర! మమ్ముఁ గావఁజను ♦ మూర్ఖులుఁ గ్రూరులు నౌనరేంద్రనం
దనులు జగంబుఁ గాల్చుచు ను♦దారభుజాబలమేర్పడంగ నెం
దును దము నోర్చునట్టిఘన ♦ దోర్బలు లుందురె యంచు ధీరతం
దనరెడువారు లోకముల ♦ దైన్యము దీర్పవె మమ్ముఁ గావవే. 457

చ. దనుజనిషూదనాంశమునఁ ♦ దావకజన్మము గల్గెఁగాన స
జ్జనులను గావ దుష్టజన♦సంఘముఁ గూల్పఁ బరాకు గల్గునే
ఘనతరతాప మొందు మముఁ ♦ గావఁ గదయ్య దయాంతరంగ స్వే
చ్ఛను జరియించువాఁడవు ప్ర♦సాదము నొందఁగ మమ్ముఁ జేయవే. 458

తే. మనసుచేతనె జగమెల్ల ♦ మరలఁ బుట్టఁ
జేయఁ బోషింప హరియింపఁ ♦ జిత్రరీతి
వేఱువిధముగ నొనరింప ♦ విస్తరింపఁ
జాలుదువు నీవు యోగీంద్ర ♦ సంఘవినుత. 459

సీ. ధాతృవిష్ణీశాఖ్యఁ ♦ దనరు వాఁడవు నీవు గురుఁడవు బంధుఁడ ♦ వరయ నీవ
రక్షకుండవు నీవ ♦ రమ్ము కాపాడుము శరణాగతుల మమ్ము ♦ సాంద్రకరుణ
నాపద దొలఁగింపు ♦ మార్తులఁ బాలింపు సాగరదగ్ధు లౌ ♦ సాధుజనుల
రక్షింపకున్న లో♦కక్షయం బగు దేవ యిట్లకాలంబున ♦ నెల్లజగము

ఆ. పాలియఁ దగునె యంచుఁ ♦ బొరిపొరి దేవత, లార్తులగుచుఁ గొలువ ♦ నాలకించి

స్మితము చెలఁగఁ బలికె ♦ సిద్ధంబు వారికిఁ, జావుచింత యేల ♦ యీవిధమున.

ఉ. కాలము సన్నికృష్టముగఁ ♦ గానఁగ నయ్యెను గారణంబు గాఁ
జాలుదు నేను మీకొఱకు ♦ సారమదీయరుడగ్నికోల్లన
జ్వాలల దగ్ధులై చెడెదు ♦ వారు విచార మిఁకేల దానికిన్
వేళ యిదే కనంబడెడు ♦ వేగమ పొందు ఫలించుఁ గోరికల్. 461

క. గతభయులై మీ రరుగుఁడు, క్షితిపాత్మజు లంత మొదల ♦ సిద్ధముగా దు
ష్కృతులం జేయుచు నిర్గతి, మతివైభవు లగుచు నున్న ♦ మాడ్కిం గనుఁడీ. 462

వ. అని వచియించి కపిలుండు మఱియు నిట్లను నిర్జరులార! మంతకాలము ప్రతీక్షింపుఁ డంతఁ గార్యసిద్ధి యగు ననిన సంతసిల్లి మునివర్యు నెలవుఁ గైకొని తమతమనివాసంబుల కేఁగి రంత నిచ్చట సగరుండు. 463

తే. వాజిమేధంబు నాఁ గ్రతు ♦ వరముచేయ
సర్వసంభారములఁ గూర్చి ♦ సకలవార్ని
పరివృతుండయి నియమైక ♦ బద్ధుఁ డగుచు
దీక్షితుం డయ్యె మఖశాల ♦ సుక్షణమున. 464

క. తురగమును భూమి నంతటఁ, దిరుగంగాఁ జేయఁ బూని ♦ ధీరులఁ బనుపన్
నరపతి మనమునఁ గోరుచు, వరపుత్త్రులఁ బిల్వఁబంచి ♦ పలికెఁ బ్రియమునన్.

ఆ. నాకుమారులార! ♦ ప్రకటభుజశౌర్య, శాలురార! యజ్ఞ ♦ సైంధవమును
దీనిఁ బుడమి నెల్లఁ ♦ ద్రిప్పి శీఘ్రంబ నా, యంతికమును జేర్పుఁ ♦ డెంతొవేడ్క.

—: సగరపుత్త్రులు యజ్ఞాశ్వంబువెంట నరుగుట. :—

క. అని పంచిన వారలు వే, జనకాజ్ఞను మౌళిఁ దాల్చి ♦ చంచద్భుజశౌ
ర్యనిరాకృతనిర్జరులై, చని రాఘోటకము వెంట ♦ సైన్యయుతముగన్. 467

చ. ధరణిపులార! బాహుబల ♦ దర్పితుఁ డౌనగరావనీశున
ధ్వరహయ మిద్ది శక్తిగల ♦ పార్థివు లెల్లను దీనిఁ బట్ట నా
పరిజనమృత్యు లౌనగరు ♦ నాత్మజు లీహయపాలు రంచు నా
తురగముఖంబునం దలరు ♦ తోరపుఁబట్టమునన్ లిఖించినన్. 468

చ. కనుఁగొని యధ్వరాశ్వమును ♦ గాఢభుజాబలయుక్తు లయ్యు నే
పునఁ జని పట్టఁ జాలియును ♦ బోలఁగఁ బట్టమునం జెలంగు వ్రాఁ
తను గని యున్సరంచు గత ♦ ధైర్యములం జనుచుండ్రు రాజులే
మని వచియింప నొవ్వ సగ ♦ రాత్మజగాఢపరాక్రమం బికన్. 469

తే. క్షితికలం బెల్లఁ గ్రుమ్మరి ♦ చెక్కుచెదర

తన్మఖాశ్వము లవణాబ్ధి ♦ యందుఁ జొచ్చె
సకలరాజన్యుల జయించి ♦ సగరసుతులు
కప్పములు గొంచుఁ జొచ్చిరి ♦ కడలిలోన. 470

వ. ఇట్లు సకలరాజలోకంబు సవార్యశౌర్యంబున మున్న సాధించినవార లగుట దర్శనమాత్రంబునఁ గప్పంబు లిడఁ బరిగ్రహించుచు నిస్తోయం బగుసముద్రంబును దురంగమంబుతోడఁ బ్రవేశించి రంత. 471

ఇంద్రునియనుమతిచే వాయుదేవుఁ డధ్వరాశ్వము నపహరించుట.

తే. రాకొమరు లిట్లు కడలిఁ జొరంగఁ జూచి
సమరవిభుఁ డెంచి యిద్దియే ♦ యదన నటంచు
మదిని యోజించి వాయుదేవుఁ దగఁ బిలిచి
పలికె నిట్లని యుక్తివాక్ప్రౌఢిమమున. 472

చ. ఇదె యిదె యధ్వరాశ్వ మదు ♦ డిచ్చటఁ జేరెను దీని లీల మైఁ
గుదియఁగఁ బట్టి యక్కపిలు ♦ గూఢమహాశ్రమసీమఁ గట్టి ర
మ్మదయులు వీరు కూలుదు రటంచు వచించిన వాయుదేవుఁ డా
త్రిదశవరాజ్ఞఁ జేకొని య♦దృశ్యము చేసె మఖాశ్వముం దగన్. 473

తే. సగరపుత్త్రకు లిది యేమి ♦ సవతురంగ
మెచ్చటికిఁ బోయెనో యంచు ♦ నెంచుచుండఁ
బవనుఁ డనమానజవమున ♦ వాజివరముఁ
గపిలుసన్నిధి బంధించి ♦ కడఁగి చనిన. 474

చ. క్రతుతురగంబు గన్పడదు ♦ కారణ మే మని సత్వరంబుగా
క్షితిపతిసూను లెల్ల రొద♦చేయుచుఁ గాననభూధ్రముల్ పుర
ప్రతతియుఁ జూచి చూచి మఖ♦వాజిని గానక దుఃఖితాత్ము లై
గతనిజధైర్యు లై జనకుఁ ♦ గానఁగ నేఁగి యయోధ్య చెంగటన్. 475

చ. మునిజనమండితంబు, శ్రుతి♦మూలము, సద్ద్విజశోభితంబు నై
కనుఁగొనఁ బాత్ర మై విమల ♦ గాన మనోహర మైనయజ్ఞవా
టిని గని లోని కేఁగి యట ♦ తీవి దగ నియమైకనిష్ఠుఁ డౌ
జనకునిఁ గాంచి సర్వమును ♦ సైంధవవార్తను దెల్పి దీను లై. 476

మ. ధరణిం గ్రుమ్మరి యుప్పుసంద్రమును గం♦ధర్వంబు చొచ్చెం దదు
ద్ధురవేగంబున మేముఁ జొచ్చితి మటం ♦ దోయంబు శూన్యంబుగాఁ
బరఁగెం జెప్ప విచిత్ర మౌఁ దురగముం ♦ బ్రాల్మాల కే మెల్లని

ర్భరశస్త్రాస్త్రము లూని కాచితి మ దెవ్వండో హరించెంగదే. 477
చ. అన విని నేత్రగోళముల ♦ యందు భయంకరపావకుండు వే
జనమము నొంది ప్రజ్వరిల ♦ సాంద్రరుడుగ్రనిరీక్షణంబులం
దనయులఁ జూచి దంతతతి ♦ దారుణనాదము పిక్కటిల్ల నిం
తని వచియింపరాని త్వరఁ ♦ దద్దయు ధిక్కరణంబు చేయుచున్. 478
మ. పలికెం గ్రూరమనీషులార! బహుదీ♦వ్యచ్ఛస్త్రముల్ తాల్చి మీ
రిలఁ బ్రాణంబులఁ గూడి యుండఁ దురగం ♦ బేరీతిఁ బోయెన్ దురా
త్ములు తా మెట్లు హరించి రింతయును మీ♦దుర్బుద్ధిచే నయ్యె వం
తలఁ బొందన్ ఫల మేమి యింకఁ జని య♦ద్దానిన్ రయం బొప్పఁగన్. 479
ఆ. వెదకి రండు దాని♦విడిచి మీ రిచ్చటి, కింక రాఁగ వలవ♦ దిట్టు లగుట
శౌర్యభంగ మనుచు♦స్వాంతంబునం దోఁచ, దొక్కొ యనినవార♦లుక్కుమిగుల.
వ. అంద ఱొకచోటఁ జేరి యిట్లనిరి. 481
చ. తిరిగితి మెల్లభూధ్రవన♦దేశములం దురగం బ దెచ్చటం
దిరిగెడునో యెఱుంగ మిఁకఁ ♦ దెంపున నంబుధిఁ ద్రవ్వి దానిక్రిం
ద రహిఁ దెలంగునాగభువ♦నంబును జూత మటన్ నవాశ్వమున్
వరుస గవేషణంబు నలు♦వం గన రాదొకో యంచుఁ బూన్కిమైం. 482
సీ. గుమిగూడి మేదినిఁ ♦ గ్రూరాత్ములై త్రవ్వి యోజనసాహస్ర♦ మొగిఁ బయోధి
లోఁ గల్పి రాచర్య ♦ లోకభీషణ మయ్యె భూతాళి వడఁకె ర♦సాతలంబు
కన్పడ నద్దానిఁ ♦ గాంచి సర్వయచిత్తులై చొచ్చి యందు మ♦ఖాశ్వ మలర
దానిఁ గాంచి ప్రమోద♦మూని దిక్కుమఖాశ్వ మంచుఁ గేకలు వేసి ♦ యతులరవము
తే. లలర నాడుచుఁ బాడుచు ♦ నచట నొక్క
దివ్యతేజోవిభాసితు ♦ దేవసంఘ
సంతతస్తవ్యు యోగని♦ష్ఠానమేతు
బద్ధపద్మాసనాసీను ♦ నిద్ధయశుని. 483
వ. నాసాగ్రన్యస్తలోచనుం డై ఋజ్వాయతశిరోగ్రీవుం డై పురోవిష్టబ్ధవక్షుం
డగుచు నివాతస్థదీపంబుమాడ్కి స్వతేజఃప్రకాశితసర్వస్థలుం డై యొప్పువాని
జ్ఞానమయవిగ్రహు, నిభృతాంభోధిం బోలి సమాధిగతచిత్తుం డైనవాని, నా
రూఢయోగుని, యోగసంలీనమానసునిఁ గపిలుం డనుమునిం గని యంద ఱిది
యేమి చిత్రం బని భయాక్రాంతచిత్తు లై యంత. 484
తే. కాలచోదితు లై వార♦లోలి పేఁచె, యశ్వమును దొంగిలించిన♦ యాతఁ డనుచు

జట్టుముట్టి యితండెవాఁ ♦ డోరుఁడనివి, నిశ్చయంబును జేసి వీని నివు డిచట.

క. పొలియింతమనుచు నిశ్చయ, మలరఁగ బ్రాకృతినిఁ గాఁగ ♦ నమ్మహానీయుం
దలఁచి హతబుద్ధులై దు, ర్బలుఁ బోలె నదల్చి యార్చి ♦ పరుషధ్వనులన్. 486

కపిలుని సగరపుత్త్రులం గాలియించుట.

తే. యోగభంగంబు గావింప ♦ భోగి వాల
తాడనంబునఁ గ్రోధంబు ♦ తోడ లేచు
విధమునం గోపఘూర్ణిత♦విపులనేత్రుఁ
డగుచుఁ జలితాధరుండయి ♦ యట్టె లేచి. 487

చ. అనలుఁడు కాలవాతచరి♦తాంగుఁడునై తగ మండుమాడ్కి న
ద్భి నిబిడమైనయార్వ్యగతిఁ ♦ దెవ్వునఁ గ్రోధమహానలుండు చ
య్యన ఫణిలోకముం జెఱుప ♦ నద్భుతరీతి జ్వలించునట్లు మం
డిన సగరాత్మజన్ములను ♦ నిర్భరదృష్టులఁ జూచె నొక్కటన్. 488

ఆ. పూర్వసంధ్యయందుఁ ♦ బూర్వపశ్చిమములఁ, బొలుచుపుష్పవంతు ♦ లలరునట్లు
కపిలులోచనములు ♦ కడు నెఱ్ఱవారి క, న్గొనఁగ రాక వెలిఁగెఁ ♦ గ్రోధయుక్తి.

చ. మునివరుఁ డప్డు డాగ్రహము ♦ మున్మను మార్గము చూపఁ జూచె నా
తనినయనద్వయప్రభవ ♦ దారుణహవ్యవహుండు లీలమై
వనమును గాల్చునట్లు నర♦పాలతనూజులఁ గాల్చె నుగ్రుఁడై
వనరుహబంధుపుత్త్రిఁ డాగి ♦ వారక లోకముఁ గాల్చుతీవిగన్. 490

వ. ఇట్లు కపిలునేత్రాగ్నిజ్వాలలు సకలదిగ్భాగంబుల వ్యాపించి సముద్రకుహరంబు నుండి వెడలుబడబాగ్నిజ్వాలలంబోలి సగరపుత్త్రులం జుట్టు ముట్టి భస్మంబు చేసె నప్పుడు సమీరప్రోజ్జ్వలితపావకజ్వాలలు నభంబు నావరించి భయంకరంబుగా వెలింగె, అయ్యద్భుతంబు చూచి జగంబు లెల్ల వ్యాకులితంబు లయ్యె. ఇట్లు క్రోధాగ్నిజ్వాలలు సకలభూవ్యోమభాగంబుల నావరించి దేవద్వేషు లగు సగరసూనుల భస్మంబు గావించియుఁ దురగంబునుమాత్రము విడిచి శాంతి నొందె నంత. 491

తే. పాపచేతను లౌనర♦పాలసుతులు, నీరసద్రుమపుంజముల్ ♦ భూరిదావ
పావకునియందు డిందెడు ♦ పగిదిఁ బడిన, దేవతలు చోద్యమందిరి♦భావములను.

తే. అహహా! దారుణపాతకు ♦ లైనవీరి, కొకట విలయంబు చేకూరె ♦ నుగ్రపాప
ములకు విలయంబు శీఘ్రంబె♦కలుగునటుల, కేమినం దేహమని మది♦నెంచిరిపుడు.

ఉ. వీరలు సర్వశాక్యతులు ♦ విక్రమధుర్యులు క్రూరమానసుల్

దారుణనేత్రు లుద్ధతులు ♦ ధారణిపాలకు లయ్యు నొక్కటన్
జేరిరి మృత్యువక్త్రమును ♦ సిద్ధము పాపులకెల్ల హాని నీ
కూరి యటంచుఁ జేరు గని ♦ కుంభిని నుండుట నింద్యమే కదా. 494

ఉ. నిందను బొందుచున్ జగతి ♦ నెమ్మిఁ జరించెడివారిజీవితం
బందము గాక యుండు మది ♦ నారయఁగాఁ బరఘాతుకుల్ జగం
బందు జుగుప్సితం బయిన ♦ యట్లు వసించుట కంటెఁ జచ్చుటే
సుందర మైన చెలంగుఁ గద ♦ నూరుల జన్మమె జన్మ మై తగున్. 495

తే. ఇచట శుభకర్మములఁ జేయ ♦ కెట్లు సుఖము, నొందఁ జాలును మానవుఁ ♦ డుర్విజనము
లున్న రని యేడ్వఁగా వీర ♦ లుద్ధతు లయి, బ్రహ్మదండహతిం జెడి ♦ భస్మ మైరి.

క. కావున మానవు లెప్పుడు, పావనశుభకర్మములను ♦ బరఁగం జేయం
గా వలయు లోకనింద్యము, లౌ వానిని జేయువాని ♦ నగు వర్జింపన్. 497

తే. తెలివి గలిగినవా రెల్ల ♦ దివి భువి జను, లెన్ను నట్టి కార్యంబుల ♦ నెల్లఁ జేయఁ
జను జగద్ద్రోహకృత్యంబు ♦ నరగ విడువవలయు జీవిత మధికచ ♦ పలము గాన. 498

క. తను వెల్లకాలముండదు, ఘనతరసంపదలు వీఁడి ♦ కానము లుగాఁ
దనరున్ సంసృతిసారము, గనరా దెటు చేయవచ్చుఁ ♦ గడునవహితముల్. 499

చ. అని సురమానవు లెల్లరు మ ♦ హాద్భుత మంది వచింప సాగరుల్
మునివరకోపవహ్నిఁ బడి ♦ ముందె నశించి తపింప రాని బా
ధను గనఁ జేయునారకముఁ ♦ దక్షిణమే చని పొంది రాత్మక
ర్మనిచయయుక్తి నిట్లు నగ ♦ రప్రజలన్ దహియించి యంతటన్. 500

తే. క్రోధవైశ్వానరుం డతి ♦ రూక్షశిఖల, లోకముల నెల్ల దహియింప ♦ వీక నావ
రింప భీతాంతరంగు లై ♦ కంపమొంది, యమరమానవులు నుతియించి ♦ రా కపిలుని.

— కపిలమునిని దేవతలు ప్రార్థించుట. —

చ. కపిలమునీ! త్వదీయరుడ ♦ ఖండశుచిన్ శమియింపఁ జేయు మి
ట్లవహ్నితసాగరం బగుచు ♦ నంతయుఁ గాల్పఁగ నెంచె నార్పవే
నివుడె యకాల మా ప్రళయ ♦ మేర్పడ వేగమ శాంతిఁ బొంద నీ
తపనునఁ జేయుమీ సురవి ♦ తానము గావు మటంచు వేడినన్. 502

చ. సురనుతులన్ మనం బలరఁ ♦ జోద్యముగా దివిఁ గ్రాలు కోపవి
స్ఫురదనలుం బ్రశాంతమును ♦ బొందఁగ జేసె క్షణంబులోన భూ
సురముని దేవసంఘములు ♦ సొంపు దలిర్పఁగ నంతసించె నా
తురమును వీడి లోకములు ♦ తోరపువేడుక మించె నంతలోన్. 503

ఆ. కోపవీతిహోత్ర ♦ ఘోరశిఖావళిఁ, బడక మిగిలితి మని ♦ ప్రజలు సంత
సింప నంత నచటఁ ♦ జిత్తంబు రంజిల్ల, నారదుండు సగరుఁ ♦ జేరఁ బోయె. 504

మ. దివిషల్లోకమునుండి యద్భుతగతిన్ ♦ దేవస్తుతుండై నమా
నివరుం డప్పు డయోధ్య కేఁగుటయు మౌ♦నిం గాంచి రాజేంద్రుఁ డ
ర్ఘ్యవిధిన్ సత్క్రియ లాచరింప ముదితుం ♦ డై యాసనాసీనుఁ డై
నృవరుం గాంచి గభీరవాక్సరణి రా♦ణించన్ మునీశుం డనున్. 505

ఉ. వింటివె రాజసత్తమ భు♦విన్ సరిలేనిభవత్కుమారకుల్
కంటకరాజసంఘములఁ ♦ గాఱియఁ బెట్టుచు ఘోటకంబుతో
మింట సురల్ నుతింపఁ జని ♦ మిక్కుట మైనమునీంద్రదృష్టిచే
బంటుతనంబు పోవ నట ♦ భస్మమయాకృతు లైరి కేమనన్. 506

తే. ఆవిధంబును దెల్పెద ♦ నాలకింపు
నీతనూజులు రక్షింప ♦ నెమ్మి భీతి
లేక యజ్ఞీయహయము దా♦పీకఁ దిరిగి ♦
విధివశంబునఁ బోయె న♦వ్విధ మెఱుఁగక. 507

క. నీతనయు లీతురంగము, మేతీరునఁ బాతె ననుచు ♦ నేవు మెఱయఁగా
భూతల మెల్లను వెదకి మ,హా♦తురగముఁ జూడఁ గాన ♦ కాతురమతు లై. 508

చ. తురగము నాగలోకమును ♦ దూఱెకొకో యని యెంచి దాని యం
తరమును దూఱ బె ట్లనుచు ♦ ధారణిఁ ద్రవ్వి తదంతరంబునన్
బరిజనహీన మైనమఖ♦వాజిని గాంచి యవార్యశూరతన్
బరిజనవారముం బనిచి ♦ వార్త నెఱింగి యపారకోపు లై. 509

ఉ. చెంగట నున్నవాని ముని♦శేఖరుఁ గాంచి యితండె యశ్వమున్
దొంగిలి తెచ్చెనంచుఁ గ్రుధ♦తో యముఁడుం బురికొల్ప నీసుతుల్
దొంగవు మౌనివేషమునఁ ♦ దోఁచినని న్విడువంగ వచ్చునే
యంగదఁ గుండఁ జేయ కని ♦ యార్చిన నక్కపిలుం డుదగ్రుఁ డై. 510

తే. తనసమాధికి భంగక♦ర్త లని యెంచి
కోపమున నేత్రములు విప్ప ♦ నేపున శుచి
యుద్భవిల్లిన నీసుతు ♦ లొప్పుదప్పి
క్షయము నొందిరి రాజేంద్ర ♦ క్షణములోన. 511

క. దురితాత్ము లౌట నీసుతు, లురుతరమునికోపవహ్ని ♦ నొగి మ్రందిరి భూ
వర వారి కింక శోకముఁ, బొరయక యారడిలు మిన్ను ♦ పొగులుట తగునే. 512

తే. ధైర్యధను లగుపండితుల్ ♦ తత్త్వవేత్త లగుట గత నష్టమృతములం♦బట్టి వాని

విషయమున శోక మందకు ♦ వినుము వాని, వాస్తవార్థ మెఱుంగని ♦ పామరుగతి.

క. ధరణీశ ! నీదుపౌత్రుని, వరగుణు, మతిమంతు యజ్ఞ ♦ వాజిని గొని రాఁ
గ రయమునం బంపుము త,త్తురగముఁ గొని తెచ్చు నతఁడు ♦ తోరపుశక్తిన్.

క. అనుచుఁ వచియించి మునీ, శనిచయ మూర్వీవరుండు ♦ సభ్యులుఁ జూడం
గ నదృశ్యుం డై నారద, ముని యరిగిన మాని వచన ♦ ముల దీనుం డై. 515

తే. దుఃఖశోకైకపరివృతా ♦ త్ముండు విగత, ధైర్యనిధియును నై నృపో ♦ త్తముఁడుచేయ
నేమిలోఁచక వంచిన ♦ మోముతోడ, నూరకుండెఁగుమారుల ♦ నోగిఁదలఁచుచు.

ఉ. దేశము కాలముం దెలిసి ♦ దేవగురుప్రతిభాఢ్యుఁ డౌచు మా
నీశుఁడు నాపసిష్ఠుఁ డని ♦ యోగ గతకార్యము నెంచి చింతలన్
గాశలమే సుధీరు లగు ♦ త్మాపతు లెల్లను మున్ తపించిరే
యీశునియాజ్ఞచే నడచు ♦ నెల్లపనుల్ తలపోసి చూచినన్. 517

క. ధీరత్వము పోవిడిచి వి,చారము మదిఁ జొన్ప నగున ♦ సారము గలదే
ధీరత కేమిఫలం బిఁక, భూరమణా! దైవయత్న ♦ మున నగును గ్రియల్. 518

తే. దార్ఢ్యనన్యంబు విడనాడి ♦ దైవవశము
వలనఁ గార్యంబు ధరణిని ♦ ఫలమునొందు
ననుచుఁ దలపోసి కర్తవ్య ♦ మైనదాని
నాచరింపఁగఁ దగు నని ♦ యతఁడు పలుక. 519

క. కులగురువు పలుకులన్ విని, కలవిలపా టొందుమనను ♦ గట్టిపఱచి పు
త్రులఁ దలఁచుతలఁపు వీడ్వక, పలికె మునీ! కృత్యమెల్ల ♦ వరుసనొనర్తున్. 520

చ. అని వచియించి భూరి విన ♦ యంబున రాజిలు నంశుమంతునిన్
మనుమనిఁ బిల్వఁ బంచి సుర ♦ మానులు భూజనులున్ వినంగ ని
ట్లనియెను బ్రహ్మదండహత ♦ లై భవదీయపితృవ్రజంబు పో
యినవిధ మెల్లవింటి గదా ♦ నేనియుఁ దోఁచదు బుద్ధి బాలకా. 521

అంశుమంతుఁడు కపిలమునికడ కేఁగుట.

వ. పాపాత్ములు గావున శాశ్వతనరకకూపంబునఁ బడి రింక నీవ నానంతరియందు శేషించి భూపరిపాలనంబు నేయ మిగిలితివి నాశ్రయున్సులకెల్లఁ బ్రధానకారణంబు నీవ. నాయాదేశంబు చేయం దగుఁ గావున నీ విప్పు డప్పాతాళంబున నుండుకపిలమునిచెంతకుం జని తుతగానయనప్రయత్నము చేయుచో నాతనిం బ్రార్థించి తురంగంబును గొని రమ్ము. శీఘ్రంబ పొమ్మని పనిచినఁ బితామహు నాజ్ఞ శిరసావహించి కపిలునాశ్రమంబునకుం జని యందు. 522

సీ. మునివర్యుఁ గనుఁగొని ♦ ఘనభక్తి సాష్టాంగవందనంబులు సల్పి ♦ వాంచి శిరము
భూసురోత్తమ మదిఁ ♦ బుట్టినకోపంబు శమియింపుమీ నిన్ను ♦ శరణుగంటి
మీరు కోపించిన ♦ మిగులునే జగములు శాంతింపుమీ లోక ♦ సమితి విగత
చిత్తజ్వరంబు సం♦సిద్ధకృత్యము నయి సంతసింపఁగఁ జేయు ♦ సౌమ్యదృష్టి
తే. నన్నుఁ జూడుము భవదుగ్ర ♦ నయనజనిత, వహ్నిదగ్ధుల సంతతి ♦ వాఁడ నేను
దండ్రి! యంశుమంతుం డనఁ ♦ దనరువాఁడ, నీమఱుఁగుఁ జొచ్చినాఁడను ♦ నీవదిక్కు.
చ. క్రతుతురగంబు మీకరుణఁ ♦ గ్రమ్మఱఁ గైకొని యధ్వరంబు సం
స్తుతిఁ గనఁ జేయువేడ్క మదిఁ ♦ దొందర పెట్టెడు మౌనివర్య! నా
క్షితిపతిబాలు వాక్యములఁ ♦ జిత్తము మోదము నొందఁ జేయ నా
క్షితిసురశేఖరుం డిటు వ♦చించె దయారస ముప్పతిల్లఁగన్. 524
తే. కుశలమే వత్స, నీ వేమి ♦ కోరి యిందు
వచ్చినాఁడవో తెలిసె నీ♦వాంఛితంబు
క్రతుహయంబును నీతాత ♦ కడకుఁ జేర్చు
సవము సాంతముగాఁ జేయు ♦ సగరనృపుఁడు. 525
వ. ము న్నధిక్షేపింపఁబడినయజ్ఞం బిప్పుడు నిరంతరాయంబుగా నెఱవేఱఁ గలదు. నీ వేమేని వరంబుఁ గోరిన దుర్లభం బైన నొసంగెద నని పలికి యుప్పాత్తుల మరణంబు నీపితామహున కెఱిఁగింపు మిట్టి దుష్టులమరణంబునకుఁ జింతింపం బనిలే దని కపిలముని పలుకుటయు. 526
క. మునివరునకు వందనముల, నొనరించి నచించె వినయ ♦ మొప్పఁగ మునివ
ర్య! నను వరముం గోరం, గను బురికొల్పితిరి గావఁ ♦ గాంక్షింతు నిఁకన్. 527
చ. ఉరుతరతాపకీనమహి♦తోగ్రరుడగ్నిశిఖాళిదగ్ధులై
నిరయము నొంది నాపితలు ♦ నిత్యము దుర్భరతాప మొందువా
రరయఁగ బ్రహ్మదండహతు ♦ లై సపితృక్రియ కెంతొ దూర మై
పరఁగుదు రట్టివారలకు ♦ భవ్యయశం బెటు లబ్బు నీక్షితిన్. 528
తే. పిండసంస్కారహీను లౌ ♦ ప్రేతల కెట్టు, పితృసమానపదం బబ్బు ♦ వేదవితతి
యుల్లఘోషించు వారల ♦ కరయ స్వర్గ, మబ్బు నావద్ధతిసి చెప్ప♦వయ్య! తండ్రి.
క. తుది లేనిస్వర్గలోకము, పితరులకుం గల్గునట్లు ♦ ప్రియమునఁ జెపుమా
కృతకృత్యుఁడ నయ్యెద నో, క్షితిసుర! మౌనీంద్ర! యనినఁ ♦ జిత్తమ్మలరన్.
క. పలికెఁ గుమారక నీపలుకులు మోదము నించె నింకఁ ♦ గోరినవరమున్
ఫలియింపఁ జేసెద విను, పలుకొక్కటి వీరి నిరయ ♦ బాధలఁ దీర్పన్. 531

క. నీవలనం గాఁ దగ దిది, యేవిధమున నైన వార ♦ లింకను నిరయం
జే వనతి గాఁగ నుందురు, పో వదలవు పాపకర్మ ♦ భూతము లెపుడున్. 532

ఉ. కాలము పోవఁ బోవ గత ♦ కల్మషు లౌదురు వారు వత్స, నీ
కాలమునందె స్వర్గగతి ♦ గాదు త్వరంపడ నేల పౌత్త్రినిం
జాల దపోధనుం గనుము ♦ శాశ్వతకీర్తియుతుండు వాఁడు భూ
పాలకులన్ గతశ్రమ్ముల ♦ వారక సేయు నవార్యశక్తిచేన్. 533

చ. అతఁడె భగీరథుండు సక ♦ లార్థవిదుండు పితృవ్రజంబు స
ద్గతిఁ గనునట్టి కార్యమును ♦ గౌరవబుద్ధి నొనర్చు స్వర్గసం
స్థితిఁ గనుగంగ భూతలము, ♦ జెందఁగఁ జేసి తదీయవారిఁ బా
వితులను జేయు నీపితల ♦ వేగమ తద్యుతినాశితాఘులై. 534

ఆ. స్వర్గ మొందువారు ♦ స్వర్గంగ భాగీర
థి యన భూమి కీర్తి ♦ దివ్యమహిమ
నొంది వెలయఁగలదు ♦ బృందారకస్తుత
యగుచు భక్తవాంఛ ♦ లొగి నొనఁగుచు. 535

చ. సురనదియందు సాగరులు ♦ శుభ్రితరాస్థినమూహులై తగన్
నిరయమునుండి స్వర్గగతి ♦ నిత్యసుఖంబును బొందఁ జాలువా
రురుతరశాంతిభూషణ, హ ♦ రోత్తమముం గొనిపొమ్ము, శోకముం
బొరయక యానృపాలునకుఁ ♦ బోల నెఱుంగఁగఁ జెప్పు మం చనన్. 536

వ. అంశుమంతుండు కపిలమునిపాదంబులకుం బ్రణమిల్లి యధ్వరాశ్వముం గొని సాకేతనగరంబున కరిగి సగరుం గాంచి వృత్తాంతంబు సర్వంబు నెఱింగించి యశ్వంబు నిచ్చి యింక నే నేమి చేయవలయు నానతి మ్మని యడిగిన సగర భూనాయకుండు. 537

సగరుఁ డశ్వమేధమును సమాప్తి నొందించుట.

ఉ. పౌత్త్రినిఁ గౌఁగిలించి ప్రియ ♦ భాషమునన్ దొడపైనఁ జేర్చి వే
దత్రయబోధ్యుఁడై సకల ♦ ధర్మమయాకృతి యాగపరేశుఁ డీ
గాత్రముఁ బ్రోచుఁగాతఁ జిర ♦ కాలము భూమిని బ్రోచి సజ్జన
స్తోత్రము నొంది యుండు మని ♦ శోభనవాక్యులు పల్కి వెండియున్. 538

తే. అధ్వరాశ్వంబుఁ దెచ్చితి ♦ వన్న, యింక, యజ్ఞపూర్తి నొనర్చెద ♦ ననుచు నెల్ల
ఋత్విజులఁగూడి దా నొన ♦ రించెఁ గ్రతువు, వేదగానమ్ము మింటిపై ♦ వెలయునట్లు.

సీ. శౌర్యవసిష్ఠాదు ♦ లైనమునీంద్రులు, విధియుతంబుగ దాని ♦ వెలయఁ జేయ
ధర్మనిర్మితవేది♦పాత్రమ్ములు సమాల్యములు యథాశాస్త్రంబు♦మునులమతము
గాఁ జెలంగుట యజ్ఞ♦కార్యమ్ము చక్కఁగ బరిపూర్తినొంద భూ♦వరుఁడు వారి
కధికదక్షిణ లిచ్చి ♦ యాశ్రయించినవారి కెల్ల సంతృప్తిగా ♦ హేమ మొసఁగి
తే. వార లాశీర్వదింపఁగ ♦ వారవనిత
లమల నాట్యముల్ సల్పసూ♦తాదు లభిను
తింప ఋత్విక్సమేతుఁ డై ♦దివ్యమాల్య
భూషితాంగుఁడు నై ఛత్ర♦భూషితుఁడయి. 540

వ. చామరంబులు వీవ నానావాద్యనిర్ఘోషంబులు దిగంతరంబుల బధిరంబులుగ నొనరింప సరయూతీరంబు నొంది సస్త్రీకుం డై యథావిధి నవభృథస్నానంబు సలిపి భూసురవ్రాతంబు సేవింప మంగళకర వీణావేణుమృదంగాదినాదంబులతో సకలవిధవైభవంబులతో నయోధ్యాపురంబుఁ జొచ్చి రాజదర్శనయోగ్యంబులుగ నొప్పుగృహంబులతో నంబరంబును స్పృశించు పతాకంబులతోఁ గైలాసాద్రిం బోలి మెఱయు సౌధంబులతో వెలయు రాజవీథులం జూచి యానందించుచు, నేఁగి పౌరస్త్రీలు లాజలు చల్ల బ్రాహ్మణోత్తము లందందు ఫలాక్షతంబు లీయఁ బౌరు లభినుతింప సద మెచ్చుచుం బోయి యభ్యంతరమందిరంబుఁ జొచ్చి యందఱ నానందపరవశులం జేసి సన్మానించి సకలదేశాగతనృపాలపూజితుం డై యింద్రునిం బోలి సభామండపంబున నాసీనుం డై రాజ్యతంత్రంబుల మంత్రు లనువదింప వినుచుఁ బ్రాజ్ఞుల సన్మానించుచు రాజ్యంబుఁ బూజ్యభంగిఁ బాలింపుచు సగరుం డొక్కనాఁడు. 541

చ. వినయనిధాన మై ప్రబల ♦ వీరగుణాన్వితుఁ డై చెలంగుపౌ
త్రుని ఘను నంశుమంతుని గు♦రుప్రతిపాదితరీతి యౌవరా
జ్యనిఖిలలక్ష్మిఁ బూనుమని ♦ యర్హవిధిన్ మది నొప్పఁ బ్రేమచేఁ
దనరఁగఁ గట్టెఁ బట్టమును ♦ ధన్యుఁడ నైతి నిఁ కంచు నెంచుచున్. 542

చ. జలనిధినుండి వెల్వడిన ♦ చంద్రుని మెచ్చెడునట్లుగాఁ బ్రజల్
లలితగుణాభిరాము సక♦లక్షితిపాలకసేవ్యమాను ను
జ్జ్వలతను నంశుమంతు నతి♦భక్తిని గొల్చి రతండు శుక్లప
క్షలలితచంద్రుఁ బోలి రుచి ♦ సంపద నొప్పెఁ గ్రమక్రమంబునన్. 543

తే. అంశుమంతుండు యౌవరా♦జ్యంబు చేయ
భార్య లిరువంకఁ గొల్వంగ ♦ బహుళసౌఖ్య

వారిరాశిని దేలె న♦వ్వసుమతీశ
చంద్రుఁ డానగరుండు ని♦ష్కంటకుండు. 544

చ. ఖరకరవంశశేఖరుఁ డ♦గణ్యసమంజసనద్గుణుండు భీ
కరరిపుకాలుఁ డార్యజన♦క్ష్మనుతిప్రియుఁ డుత్తముండు నై
పరఁగుమహీవరుండు తన ♦ పౌరుల కర్థుల కిష్టదాయి యై
చిరతరకాల మేలె క్షితిఁ ♦ జెందనిధర్మకదంబయుక్తితోన్. 545

సముద్రము సాగర మగుట.

చ. అని పలుకన్ మునీంద్రు లమి♦తామలభక్తిని జైమినీ మహ
ర్షినికరసేవితా నృపచ♦రిత్రము వీనులవిందు చేసె నిం
కను వచియింపఁగాఁ దగిన ♦ గాథ వచింపుము నా మునీంద్రుఁ డి
ట్లనియె గభీరవాగ్భణితి ♦ నయ్యవనీశుచరిత్ర మంతయున్. 546

క. వినిపించితి విస్తరముగ, జనగేయము పాపహరము ♦ సంస్తవనీయం
బును గావున వచియించితి, వినుఁ డిఁకఁ దచ్ఛిష్టచరిత ♦ వేడుక లలరన్. 547

తే. ఖండ మిది భారతాఖ్య మన ♦ ఖ్యాతిఁ గాంచు
దక్షిణోత్తరాయామంబు ♦ దనరు చుండు
నరగఁ దొమ్మిదివేలయో♦జనము లగుచు
సగరపుత్త్రులు తురగంబు ♦ జాడఁ జూడ. 548

చ. ఎనిమిదివేలయోజనము ♦ లెట్టా ధరిత్రిని ద్రవ్వి యబ్ధిలో
మునుఁగఁగఁ జేసి రాకడలి ♦ ముందటిపేరు తొలంగ సాగరం
బనఁబడెఁ జండి యానగరు ♦ నాత్మజు లెల్లను వృద్ధిసేయుటన్
జననుతిఁ గాంచఁ గల్గె నిది ♦ సాగరనామవిధాన మంతయున్. 549

వ. బ్రహ్మపాదావధి యగుభూతలంబును సతీర్థవనకాననంబుగా సముద్రంబు తన వారిపూరంబున లోఁగొనియె. తత్రస్థు లగుమనుజసురదైత్యులు దుఃఖార్తులై గోకర్ణక్షేత్రతీర్థంబుల నాశ్రయించిరి. తచ్చరిత్రంబు వినుం డని మునులకు జైమిని యిట్లనియె. 550

తే. సార్ధయోజనవిస్తృతి ♦ సపరవారి
రాశితీరంబునందు క్షే♦త్రం బసంఖ్య
తీర్థములుమహానందోహ♦దేవతాల
యములు పెక్కులు తనరారు ♦ నందు నెపుడు. 551

మ. శితికంఠాలయవర్యమై తనరుత♦క్షేత్రంబునన్ సిద్ధసా

ధృతతుల్ మౌనులు సర్వకాలము ముదంబారఁ బసింపంగఁ బా
వతతిం దోలుచుఁ బుణ్యదం బగుచు భాస్వచ్ఛంకరప్రీతిదం
బతిసంతోషద మై భువిం బరఁగు నయ్యంభోధితీరంబునన్. 552

తే. దానితీర్థము పశ్చిమ దక్షిణమున, గడలిఁ గలిసెను మౌనులు గాఢభక్తి
దాని తీరంబునఁ దపంబు నూనిముక్తి, వపునరావృత్తికంబును నంది రెలమి.

సీ. తత్ప్రభావంబున దాక్షాయణింగూడి సకలదేవతలును సర్వభూత
ములును దగ సేవింప వెలయు శంకరుఁ డందుఁ; గావున సద్బుద్ధి కలితు లగుచుఁ
దీర్థయాత్రకుఁ బోయి త్ర్యక్షుని సేవించు మనుజుల ఘోరాఘమండలంబు
శుష్కపర్ణంబులు సొరిది ఝంఝూవాతమునఁ గూలునట్లు నాశనము నొందుఁ

తే. బావ మతు లైనమానవపటలి కట్టి
యాత్రఁ బోవంగఁ దోఁచ దట్లగుటఁ బాప
మనుచు నెఱుఁగంగఁ దగుఁ జెంతఁ దనరువారు
పాపు లైనను యాత్రపోవఁగఁ దలఁపరు. 554

చ. వినుఁ డొకదిత్ర మచ్చటికి వేడుకఁ గాని వరాభివాంఛచే
తను మతి యెట్టులేని చని ధైర్యము నూని మృతిం గనంగఁ జ
య్యన సురధామ మొంది సుఖమందుదు రన్వహ మట్టిక్షేత్ర మెం
దును గనరాదు గావున మనుష్యులు ముక్తిని బొందు టబ్రమే. 555

ఉ. స్నాన మొనర్చి తీర్థముల శంకరుఁ గొల్చి జపంబు హోమము
మానుగ శాస్త్రరీతి ననుమానము లేక యొనర్చువారికిన్
జానుగ నొందు నిష్టములు సాధ్యులు సిద్ధులు యోగిసంఘముల్
మౌనులు సర్వదా యట నుమాధవుఁ గొల్చుచు నుందు రెంతయున్. 556

తే. వీతమత్సరు లై కామవిరహితు లయి
యెవరు నివసింతురో జను లెలమి నచట
నట్టివారికి ఫలియించు నఖిలవాంఛి
తములు పెఱవారలకును సాధ్యంబు లగునె. 557

క. శాంతులు నియతవ్రతు లత్యంతతపోహోమనిరతు లమలశ్రద్ధా
స్వాంతులు నై నివసించిన, వింతయె సిద్ధించు నిష్టవిషయంబు లనన్. 558

వ. మఱియు నాగోకర్ణక్షేత్రంబున దానహోమజపపితృదేవద్విజార్చనంబు లితర
క్షేత్రంబులకంటెఁ గోటిగుణితఫలంబు లొసంగు నట్టి క్షేత్రభాగం బంభోధి
సలిల మగ్నం బగుటయు నందుఁ దపంబు చేయుచు వాసము చేసి యున్నము

నులు సహ్యపర్వతంబునకుం జని వాసము చేయ నిశ్చయించి యందఱు గుమి
గూడి మహేంద్రాద్రిపై నివసించుభార్గవరామునిచెంత కరుగఁ బ్రయత్నించి
రనిన విని ప్రశ్నకు లిట్లనిరి. 559

చ. మునిపతి యైనగస్త్యుఁడు స♦ముద్రజలంబులఁ ద్రావ రిత్త యై
వననిధి రాజనందనులు ♦ వాజినిమిత్తము త్రవ్వ యబ్ధిలోఁ
గనఁబడకుండఁ ద్రోచిన య♦ఖండతరాశ్రమతీర్థబృందముల్
దనరఁగ నొప్పుభూస్థలము ♦ దారుణభంగి నడంగ నంతటన్. 560

తే. అందు నివసించి యున్న వా ♦ రార్తి నొంది
కష్టముల కోర్చి యుండిరో ♦ కదలి యెచటి
కేని పోయిరో భూస్థల ♦ మెప్పటివలె
నెంతకాలమ్మునకు నయ్యె ♦ నిద్ది చెపుమ. 561

క. అనిన జైమినిమునివరుఁ, డనియెన్ జలయుక్తినొప్పు ♦ నట్టికుతలమున్
వననిధిఁ గలిసిన నచ్చటి, జను లిటు నటు పాఱి రిష్ట♦నరణి భయమునన్. 562

క. కొందఱు కష్టమ్ముల నటఁ, బొందుచు నాక్షేత్రవర్య♦భూమి విడిచి వే
ఱెందుఁ జనలేక యుండే, కొందల మందియు వసింత్రు ♦ కోరిక మీఱన్. 563

తే. ఇట్టి సమయంబునం దట ♦ నెలమి సంశు
మంతునకుఁ బుత్త్రుఁ డుదయించె ♦ మాన్యకీర్తి
వైరిసమవర్తి వారిత ♦ పరజనార్తి
సరసగుణుఁడు దిలీపుండు ♦ శౌర్యధనుఁడు. 564

చ. తనయునిఁ బట్టభద్రునిగఁ ♦ దా నొనరించి విరక్తుఁ డై దిలీ
పునిజనకుం డరణ్యమును ♦ బొందఁగఁ దత్సుతుఁ డుర్వి నెల్లఁ బా
లన మొనరించె ధర్మము వి♦లాసము నొంది చరించుమాడ్కి దు
ర్జనుల నడంచి సాధుజన♦సత్కృతిఁ జేయుచు న్యాయశీలుఁ డై. 565

చ. అతఁడు భగీరథుం డనెడు ♦ నాత్మజుఁ గాంచెఁ ద్రిలోకవిశ్రుతుం
డతఁడు సమస్తధర్మవిదుఁ ♦ డై స్థిరపౌరుషుఁ డై చెలంగ నా
సుతునిని భట్టభద్రునిగ ♦ సొంపుగఁ జేసి దిలీపుఁ డేఁగె సం
తతము తపోవ్రతంబున వ♦నంబునఁ గాలముఁ బుచ్చువేడుకన్. 566

తే. సకలభోగమ్ములను బొంది ♦ స్వర్గపురిని
దనరు శతమఖుకైవడి ♦ ధారణీశుఁ
డఖిలభోగంబులను బొంది ♦ యరులనోర్చి

భూతలం జేలె నిష్కంటకాతతముగ. 567

క. తనపూర్వులవృత్తాంతము, విని పూర్వులు నిరయమందు విపులార్తిని బొం
ది నిలిచి యుండుటఁ దలఁచుచు, మనమున సంతాప మంది మానముతోడన్.

క. తలపోసె నకట! నాపూ,ర్వులు నిరయము నొంది యుండ భూస్థలినుండం
గలనే తపమున వారికి, గలబాధను దీర్తు ననుచు గాఢపుబూన్కిన్. 569

క. కమలాసను గుఱిచి తపం,బు మహిత నొనరింప నతఁడు ముందటఁ దోఁచెన్
గమలజుఁడీ నాయిచ్చగ, క్షమ బ్రదుకఁగ వర మొసంగి కావు మటన్నన్. 570

భగీరథుని వృత్తాంతము.

క. వనజోద్భవుఁ డాలాగే, తనయా వర మొసఁగినాఁడ ధన్యాత్ముఁడ వై
మనుమంచుఁ బలికె శతధృతి, చనిన భగీరథుఁడు పోయెఁ జయ్యన వనికిన్. 571

క. గంగను నాశితభక్తవి, భంగను బ్రార్థించి తపము భక్తి సలుపఁగా
జెంగట నిలిచిన శైవలి,నిం గని నన్ బ్రోవవమ్మ నెమ్మిం దల్లీ. 572

క. పావనరూపిణి జననీ, భావం బలరింప నీవు వచ్చితివే నీ
రావమ్మా క్షితితలమున, కీవమ్మా నాకుఁ బ్రీతి నీవర మనినన్. 573

క. నృపవరుమాటలకున్ వి,ష్ణుపది యలరి పలికె వత్సః జహ్నీ నాదై
నవతనము నోర్చి తలఁ దా,ల్చుపురుషునిం జెప్పవయ్య శుభగుణనిలయా. 574

క. అనినన్ వల్లే యని యీ,శుని గుఱిచి తపంబు సేయ నూరినుతుఁడు రా
జునకుం గన్పడి వరముం, గొనుమా నీవాంఛితంబుఁ గొనసాగింతున్. 575

చ. అన విని యాభగీరథుఁడు హర్షతరంగిణిలో మునింగి యి
ట్లనియె మహాత్మ, శంకర, రమాధిపునన్నిధినుండి గంగ భూ
మిని బరిశుద్ధభూత యయి మించఁగఁ జేయ వరం బొసంగె దా
నిని ధరియింప శక్తుఁడవు నీవెకదా కృప నట్లు సేయవే. 576

క. వరమొసఁగి నన్నుఁ బ్రోవుము, శిరమున శైవలిని దాల్పు శివ యనిన మహీ
వర, యిది యేమాత్రవుఁ బని, శిరమున ధరియింతు వలిల శీకరరీతిన్. 577

తే. వరగ రమ్మని ప్రార్థింపు శైవలినిని
లీలమైఁ దాల్తు నీమాఁదఁ గ్రాలుప్రీతి
ననినఁ బ్రియమంది యాదిలీపునినుతుండు
గంగఁ బ్రార్థించె రమ్మని కై మొగుడ్చి. 578

చ. నరపతి యిట్లు వేఁడుటయు నైజమహోద్ధతి మీఱ భూరిభీ
కరమకరాదిజంతుతతిగ్రాల జవంబున నేఁగుదెంచె నో

పరమతరంగిణీ సకల♦పావనివారిణి యంబ రమ్మటం
చరుదుగఁ గాంచుచున్న పశు♦ధాధిపుఁ డెంతయు మోద మందఁగన్. 579

చ. పరశివుఁ డాత్మశీర్షమునఁ ♦ బంకజనాభునినన్నిధానమం
దురతరవైభవంబున మ♦హోన్నతగౌరవయుక్తి వెల్గునా
సురతటినిన్ ధరించె నొక♦శుభ్రహిమాంబువు శీకరంబు నా;
శిరమున స్వీయగౌరవము ♦ చిక్కనడంగ నదీవతంసముల్. 580

క. చులుకోదకసమముగ నీ, శలలితమస్తకమునందు ♦ జవమతి యుండన్
గలవిలపాటున భూపతి, తిలకము శివ మాచరించె ♦ దీనత దోపన్. 581

క. భక్తుఁడు విధియుజ్ఞియమా, సక్తుఁడు లోకోపకార♦చణుఁడు తలఁపఁగా
శక్తిరహితుఁ డని శివుఁ డిఁక, యుక్తం బని గంగ విడిచె ♦ నొయ్యనఁ బ్రేమన్. 582

క. హారముక్త యగుచుఁ దటినీ, శిరోమణియు సతనివెంటఁ ♦ జిత్రంబుగ నేఁ
గరమణ గోవును వత్సం, బురుజవమున ననుసరించు ♦ నొప్పమరంగన్. 583

క. పరుగిడఁ బరుగిడుభూపతి, వరుఁ డాఁగిన నాఁగు మరల ♦ వడిఁ జనఁ జను నుం
దరమందగతిని జనఁగా, దరగతిఁ జనుఁ దటిని పుత్త్రి ♦ తల్లినిబోలెన్. 584

క. అరదం బెటు పోయిన నా, ధరనెల్లను ముంచి యాత♦తధ్వని చెలఁగన్
సురనది చనఁగా గనఁగా, నరుదుగఁ గన్పడియె దేవ♦తావళి కెల్లన్. 585

క. సాగరు లెచ్చటఁ గపిలుమహోగాధక్రోధవహ్ని ♦ నంతము గని రా
భాగము మనమున నిడికొని, యేఁగె భగీరథుఁడు తోడ ♦ నేగఁ దటినియున్. 586

క. చనిచని రాజర్షియొకం, డనూనవిధి నధ్వరంబు ♦ నతినిష్ఠను జే
య నచట గంగయుఁ బ్రవహించె నపారతరంగపతతిఁ ♦ జిత్రస్ఫూర్తిన్. 587

క. క్రతుభూమి నాకతటినీ, వితతోర్మిచ్ఛటల మునిఁగి ♦ విఫలం బైనన్
గతిలేదిది ఋత్విజుల్ దీ,నత మొఱయిడ జహ్నుమౌని ♦ నరపతి యంతన్. 588

క. కనులెఱ్ఱచేసి దానిని, గనుఁగొని రారమ్మటంచు ♦ గండూషజలం
బనుబోలె లీలమెయిఁ ద్రా,గెను భూపతి శోక మందఁ ♦ గీర్తింప సురల్. 589

క. శతవర్షములు భగీరథుఁ, డతనిం బ్రార్థించి పొందె ♦ నాగంగను నా
కతటినియును జాహ్నవి నా, క్షితిఁ బరఁగి పవిత్రమౌని ♦ సేవిత యయ్యెన్. 590

తే. అది భగీరథభూజాని ♦ ననుసరించి
తిరిగెఁ గావున భాగీర♦థి యనఁ బరఁగె
నంతఁ గపిలునికోపాగ్ని ♦ నంతమొంది
యున్నసగరాత్మజులభస్మ ♦ మున్నయెడకు. 591

క. చనిచని వారలపైఁ దన, ఘనజలపూరమును బంపఁ•గాఁ దత్సలిలం
బున ముక్తపాపు లై సగ,రనృపతితనయులు చెలంగి • రయమున దివికిన్. 592

ఆ. పోయి రంతఁ దటిని • పూర్వసముద్రంబు
నొంది వెలసె నట్టు • లుర్విఁ జాతి
సకలభూస్థలములఁ • జయ్యనఁ బావన
ములుగఁ జేసి జగతిఁ • జెలఁగె నంత. 593

వ. ఈమహానది మేరుమూర్ధంబునఁ బడినప్పుడె చతుర్భేదంబులు గలిగి చతుర్ది
క్కులకుం బాఱె. నామచతుష్టయంబు భూమిఁ బ్రథితంబయ్యె. సీతయనియు,
నలకనందయనియు, సుచక్షున్సనియు, భద్రవతియనియుఁ దన్నామంబులు.
అగస్త్యపీతజలంబు లై శుష్కాకృతుల నున్నచతుస్సముద్రంబులు గంగాతరంగి
ణీజలంబున నిండి పూర్ణంబు లై వెలింగె. సగరకుమారవర్ధితంబు లగుభూభా
గంబులు జలపూర్ణంబు లైనఁ దదంతరంబున నున్న జను లెల్లఁ బాఱి స్థలాంత
రంబుల నాశ్రయించిరి. గోకర్ణం బని మున్ను నేను జెప్పినక్షేత్రంబు సముద్రంబున
మునుంగఁ దదుద్ధారణార్థంబు శుక్రసుమిత్రాదిమహానులు సహ్యాద్రిపై వసించి
యున్నభృగుకులతిలకుని కడ కరిగి యచ్చటనుండి మహేంద్రపర్వతంబున
నతం డుండు టెఱింగి యచ్చటి కరుగ నిశ్చయించి. 594

మునులు పరశురాముని బ్రార్థించుట.

క. వనముల నారామంబుల, జనపదశతములను గడచి • శైవలినీవ
ర్యనిచయము దాఁటి చని చని, కనిరి మహేంద్రాచలంబుఁ • గడురమ్యంబున్. 595

క. ఘనభక్తి కేలు మొగిడిచి, జనవారము నుద్ధరింపఁ • జనుదెంచిన మా
పని సార్థక మగుఁగావుత, మని పలుకుచు దానినెక్కి • యందొకచోటన్. 596

క. శాంతక్రూరమృగాఢ్యము, సంతతఫలకలితభూమి • జవ్రజలలితం
బెంతయు రమ్యము నగు చో,క్కింతయు భయ మొనఁగకుండ • నెనఁగెడుదానిన్.

క. ఋతుషట్కాగతకుసుమఫలా,న్వితతరుపూగప్రమోద•వితతము స్నిగ్ధా
తతభూజచ్ఛాయము మా,రుతశిశుమంజులము సుఖని•రూఢము నగుచున్. 598

తే. వెలయుభార్గవునాశ్రమ • స్థలముఁ గాంచి
బ్రహ్మఘోషంబుచేఁ దన•రంగ మోద
మంది యందుఁ బ్రవేశించి • యందు నొక్క
భూతలంబునఁ గాంచిచేఁ • బొలుచువాని. 599

వ. మృదుకృష్ణాజినోత్తరం బగుబ్రహ్మాసనంబున నుపవిష్టుం డై శిష్యసంఘపరివృ

తుండై శాంతగుణభూషితుండై పూర్వము కాలాగ్నిం బోలి రాజలోకంబు దహియించి తద్దోషశాంత్యర్థ మతులతపోనియమంబు నొందినచందంబున వెలుంగుభృగువర్యునిం గాంచి భయభక్తులతోడ నమస్కరించి నిలువంబడినఁ బరశురాముండు. 600

చ. అలరెడు ప్రీతితో మునుల ♦ కర్ఘ్యముఖక్రియపూజ చేసి ని
ర్మలహృదయంబులో, శివము ♦ మౌనివతంసములార యంచు నే
ర్పలరఁ బ్రశ్నచేసి యట ♦ కందఱు రాఁ గత మేమొ చేయఁగా
వలసినకార్యముల్ గలవె ♦ వైళమ చెప్పుఁడి చిత్త ముబ్బెడిన్. 601

చ. అన విని మౌను లెల్ల నపు ♦ డారసి పల్కిరి మౌనివర్య మే
మనయము పశ్చిమాబ్ధినిక ♦ టాయతభూమి వసించువార మీ
వనమున మీర లుంట విని ♦ వచ్చితి మీదిన మెంతొ ధన్య మై
కనఁబడె నస్మదీయగురు ♦ కార్యములున్ ఫలియించె నిప్పుడే. 602

క. గోకర్ణక్షేత్రలస, చ్ఛ్రీకంఠపదాబ్జబంధు ♦ రీభూతమన
శ్శ్రీకలితుండవుగావున, నీకడ కరుదెంచితిమి ము ♦ నివ్రజనాథా. 603

చ. మును నగరాత్మజుల్ కుతల ♦ మున్ వడిఁ ద్రవ్విరి కారణాంతరం
బున నివ్వు డబ్ధినీరములు ♦ ముంచెను దానిని దీర్ఘయుక్తమై
మునిఁగెను క్షేత్రరాజ మతి ♦ ముఖ్యము పావనభూతలంబు దా
నిని మరలింపఁ గోరెదము ♦ నీవలనన్ నెఱవేఱు నద్దియున్. 604

ఉ. నందియ మింత లేదు గురు ♦ శక్తియుతుండవు శౌర్యధుర్యతన్
వందితదేవతాపతివి ♦ వారిజనేత్రునియంశ మీవె నా
విందుము నిశ్చయంబె యగు ♦ వే మరలింపుము లోకజాలమం
దెందును నీకుఁ జేయఁదగు ♦ నట్టిపనుల్ సులభంబుగా మునీ. 605

చ. అడిగిన వారి యీప్సితము ♦ నారసి వేగ ఫలించునట్లుగాఁ
బుడమిఁ ద్వదన్యుఁ డొక్కరుఁడు ♦ పూనఁగ నేరఁడు చేయఁ గావునన్
గడుభర మైనఁగాని దయ ♦ గల్గి యొనర్పుము సాధువర్య, మీ
రొడఁబడకున్న మాగతి యిఁ ♦ కెందును లేదని లోఁ దలంపుమా. 606

చ. గురుభవదీయశక్తిఁ ద ♦ గుం బని యిద్ది యపార్యశౌర్యవి
స్ఫురణమునన్ సముద్రజల ♦ మున్ వెడలింపుము క్షేత్రవర్యమున్
బరమదయం గనంబడ భ ♦ వత్ప్రతిరూపము పూజసేయ నో
పరశుధరా యొనర్పు మని ♦ పల్కిన రాముఁడు వారి కిట్లనున్. 607

క. ఎఱుఁగుదు నివ్విధమంతయు, గఱకంఠునిక్షేత్ర మద్ది ♦ కడుఁ బావన మై
వఱలుం జేయఁగఁ జాలుదుఁ, దఱిమి సముద్రోదకమును ♦ దత్కృత్యంబున్. 608
క. వినను మీ రెఱిఁగించిన, దానిని జేయంగఁ జాల ♦ దారుణ మదియుఁ
బూనిక బాణవ్యాహము,చే నేఁ జేయంగ నంబుఁ ♦ జేఁబూన నిఁకన్. 609
క. ఎల్లర కథయుం బోనఁగుచు, నుల్లమున నొకింత యేని ♦ నూహాలు లేమిఁ
దల్లడపా టొందమి రం, జిల్లెడు శాంతముఁ దపంబుఁ ♦ జెందుటవలనన్. 610
చ. తప మొనరింపుఁడీ యనుచుఁ ♦ దండ్రియనుజ్ఞ నొసంగ దాని నే
నపరిమితానురాగమున ♦ సార్థక మందఁగఁ జేయువాఁడ శ
స్త్రపటలముఁ ధరింప నని ♦ సజ్జను లెల్ల వినంగఁ బల్కి న
త్తప మొనరించువాఁడ నిట ♦ దాని నిఁ కెవ్విధి దాఁటఁ జాలుదున్. 611
చ. శరతతిసాధ్య మై పరఁగు ♦ నస్మునులార భవన్మనోరథం
బరయఁగ దాని వీడి యిట ♦ నద్రిశరణ్యుఁడ నై వసింతు ని
వ్వరున భవత్సుకాంక్షితముఁ ♦ బాలన సేయఁగఁ జాలువాఁడనో
పరఁగెడుజోలికాకృతిని ♦ స్వాంతము చంచల మయ్యె నక్కటా. 612
చ. అన విని శుష్కనామక మహాముని పల్కె నిజంబె నీవచిం
చినయది కాని బ్రహ్మ మును ♦ చెప్పెను సజ్జనరక్షణార్థ మై
య్యన ఋతముం దృజించినను ♦ నంటదు పాప మటంచు వింటివే
వనరుహనూతిపల్కు నిఁక ♦ బాణముఁ దాల్పుము కావు క్షేత్రమున్. 613

పరశురాముఁడు గోకర్ణక్షేత్రము నుద్ధరింపఁ బోవుట.

క. జగతిఁ ధర్మముఁ బాలిం,చిగదా సజ్జనులు కీర్తిఁ ♦ జెందుట నీవుఁ
దగు నిద్ది యొంచుఁ దాల్పుము, యగణితవిఖ్యాతి నీకు ♦ నవనిం గల్గున్. 614
క. అని జైమిని బోధించుచు, వినుఁ డవ్వలిచరిత మెంతొ ♦ వేడుక నొసఁగుఁ
మునివర్యులార, యివ్విధి, మనమున నొకకొంకులేక ♦ మహానివచింపన్. 615
చ. మునిజనవంద్యుఁ డై సుజనముఖ్యుఁడు నై దనరారు రాముఁ డో
య్యనఁ జన నెంచి ధర్మముని ♦ యందలి మేలున కై స్థిరంబుగా
నునిచెద నంచు వారుఁ దగనూఱడ వేగమె యామ్యపశ్చిమం
బునఁ జెలువారునబ్ధిఁ గనఁబోయె దృఢం బగునిశ్చయంబునన్. 616
తే. సహ్యభూధ్రము దాఁటి యాఁచాయ నొప్పు
కదలితీరంబునకుఁ జని ♦ కాంచె నతఁడు

భూరిమారుతసంవ్యాప్తి ♦ వారియందు
వ్యాకులత్వంబు తనరార ♦ నలరుదాని. 617

మ. వరరత్నాకర మై యనారతము సం♦భవత్పూరితం బౌచు ని
ర్భరగాంభీర్యము వర్ణనావిషయ మై ♦ భాసిల్లఁగాఁ జిత్త మె
ట్లరయన్ వెల్గునొ సజ్జనోత్తముల ద♦ట్లాహా యనం జాలువు
ష్కరపూరంబున భీతిదంబు లగు న♦క్రస్తోమముల్ వర్ధిలన్. 618

తే. అబ్జసంభవుఁ బోలుచు ♦ నప్రధృష్య, మై మహాత్ములఁ బోలుచు ♦ నమలరూప
మగుచు భూపతిఁబోలుచు ♦ నాత్మకరని,తాంతసంవ్యాప్తమేదినీ♦తలము నగుచు.

తే. అఖిలసత్త్వాశ్రయం బయి ♦ యగాధ
పతియు నై చలదుత్తుంగ♦భంగవితతి
నలరి యపరిమితాయామ ♦ మై చెలంగి
వర్ణనాతీతరూప మై ♦ వఱలుదాని. 620

చ. నికటలసన్మహీధ్రవర♦నిర్యదుదగ్రశిఖాప్రఘట్టనా
ధికతరఫేనభూషితన♦దీశతయుక్తము, భూరిఘోష మం
తకుగతిఁ జూడ భీతిద, మ♦నారతపూర్ణజలంబు నై వెలుం
గుకడలి మౌనిసంఘములఁ ♦ గూడి కనుంగొని రాముఁ డచ్చటన్. 621

చ. తనుఁ గన నేఁగుదెంచె నిదె ♦ ధన్యమనస్కుఁడు భార్గవుండు స
న్మునినికరంబుఁ గూడి యని ♦ మోదము నొంది తరంగశీకరా
ళిని గతమార్గఖేదునిగ ♦ లీల నొనర్చెదురీతి సంద్రముం
గనఁబడఁ దత్తటంబున ని♦కామముదంబున నిల్చె రాముఁడున్. 622

ఆ. నిలిచి సేదదేరి ♦ నిర్మలమనసుతో, దక్షిణాభిముఖుఁడు ♦ దర్పకహర
పాలితస్థలాభి ♦ పాలనమతియు నై, వరుణుఁ గూర్చి పలికె ♦ వాగ్విభూతి. 623

క. మునిసంఘయుతుఁడ నై నే, వననిధికిన్ వచ్చినాఁడ ♦ వరుణా, దేహం
బును దాల్చి దర్శనం బిడు, మని వేఁడిన రాక యున్న ♦ నాతఁడు మరలన్. 624

ఆ. మరల మరలఁ బిలిచి ♦ మఱిమఱి వేఁడిన
జెవిని బెట్టఁ డయ్యెఁ ♦ జెప్పఁ డయ్యె
నుత్తరంబు లిట్టు ♦ లత్తోయనాథుండు
కదల కుండె నెంత ♦ గర్వమొకొ. 625

చ. వరుణుఁ డలంఘనీయ మగు ♦ భార్గవవాక్యము లెక్కచేయ కా
తరుణమునందు నూరకయె ♦ తాను వసింపఁగఁ గార్యయుక్తి నైఁ

పరశుధరుండు నోర్చుకొని ♦ పౌరుష మూనక యుండె యంతలో
వరుణుఁడు స్వీయవాక్యమును ♦ పాలన సేయుమి నెంచి యుగ్రుఁడై. 626

చ. కలవిలపాటు నొందితగు ♦ కంధివిధంబున రోషరూఢుఁడై
చెలఁగెడుదృష్టిలో దృఢవిశృంఖల మొప్పఁగ నిర్జలంబుగా
జలధి నొనర్పఁబూని తనసత్త్వముఁ జూపఁగ నిశ్చయించి యు
జ్జ్వలవిజయాఖ్యచాపమును ♦ వార్చి కరంబునఁ బట్టె యాత్మలోన్. 627

చ. వారుఁ బరమేశు సాంబశివు ♦ నప్డు తలంచి యుదగ్రలోచన
స్ఫురణ మెసంగఁ గోటివయి ♦ సొంపుగ జ్యాలత నెక్కఁజేసి భీ
కరముగ నారి లాగుచు నఖండరవంబు నిగుడ్చె నాధ్వనిన్
ధరణి వడంకె దిక్కరివితాన మడంగె దివంబు ఘూర్ణిలెన్. 628

ఉ. అంతట రాముఁ డెంతయును ♦ నార్చి హిరణ్మయపుంఖయుక్తమై
యంతకనేత్రగోళసమ ♦ మై ప్రళయాగ్నివలెం జెలంగి రోచి
ష్కాంతయుఁ జూడ రాక సకలేష్టద మై తనరారుసాయకం
బెంతయు భక్తిఁ గూర్చె నది యే జ్వలనాంబక ముగ్రరూపమున్. 629

ఉ. నారిని మంత్రయుక్తముగ ♦ నాశితవైరినికాయమై మహా
సారమునం జెలంగు శుచిసాయకముం దగఁ గూర్చెనంతనే
ధారుణి శైలకాననవితానయుతంబుగఁ జంచలించె దే
వారిసుపర్వభోగిగరుడాదులు క్షోభము నొంది రెంతయున్. 630

తే. వీరవారణ నేల యా ♦ భృగువరుండు
క్రోధసంరక్తనయనుఁడై ♦ కోటిపైని
నారిమీఁబెట్టి యగ్ని బాణమును గూర్పఁ
గాఁ జరాచరమెల్లను ♦ గంపమొందె. 631

సీ. దిక్కులు ధూమౌఘతిమిరయుక్తంబులై యురుదయ్యె, వాతమ్ము ♦ లార్భటించె
పతిమంద రశ్మియై ♦ యర్కుఁడు సంరక్తమండలుండై తగె ♦ మఱియు నుల్క
లందందుఁ బడియె మహాశనివృష్టియుఁ బుడమిపైఁ గురిసె నిప్పు డిటు లగుట
కే మని యెల్లరుఁ ♦ దా మూహ సేయఁగ భార్గవుఁ డాయగ్ని ♦ బాణ మంత

తే. జ్వాల లతిభీతికరములఁ ♦ బరఁగఁజేయు
చుండఁ గల్పాంతవహ్నిసమముండు గాఁగఁ
దనరు రామునిఁ గాంచి యామ్మునులు భీతిఁ
బొంది రాజామదగ్నియు ♦ భూరిశక్తి. 632

చ. వరుణుఁ డి దేమి నావలు కంభంగ మటంచుఁ దలంప కిట్లు ని
ష్ఠురతరబాహుశౌర్యమునఁ ♦ బల్కక యుండెడు నంచుఁ గ్రోధవి
స్ఫురణముతోడ మండిపడఁ ♦ జూడఁగ రాక తదీయదేహముం
సరసిజమిత్రగాత్ర మనంసాంద్రరుచిం వెలుఁగొందె నంతయున్. 633

వ. మఱియు నతండు చక్రమండలంబున మెఱయు హారిభంగి బ్రతిఘస్ఫురత్ప్రళయకాలానలజ్వాలావరీతాకృతి యై నరసింహాకృతిని గనఁబఱచుచు, భృకుటీకుటిలాననుం డై త్రిపురసంహారసమయభాసమానమహేశ్వరరూపంబు ననుకరించుచుండఁ జూచి భయకంపితాంగు లై మహర్షు లెల్ల రామా! కరుణింపుము కరుణింపు మని ప్రార్థించి జయంబు సిద్ధించుఁగాత మనికోరుచుండ నయ్యస్త్రంబు ధూమజ్వాలావటలయుతం బై సముద్రంబును దహించు విధంబున వెలుంగ సముద్రంబు సంభ్రాంతసలిలపూరం బై యుండఁ దిమితిమింగిలగ్రాహమత్స్యాహికచ్ఛపాదులు చంచలించి స్వప్రాణభంగభయంబునఁ జరించుచుండఁ దచ్ఛలనంబునఁ దరంగంబు లుద్రేకించుచుండీ, శరసంభూతజ్వాలలు ఫూత్కారభీషణంబు లై సకలదిశలవ్యాపించుటయు నప్పు డతనికోదండంబు రక్తవితానంబు ననుకరించె నంతఁ బయోనిధి కల్లోలఘోషంబుల దిక్కుల బధిరంబులుగ నావరించుచు యమునిం గాంచినపాతకివలెఁ గలంగి సహజగాంభీర్యంబును విడనాడి భీరుత్వంబు నొందె నప్పుడు వరుణుండు సర్వాభరణభూషితుం డై జలంబు వెలువడి ప్రత్యక్షం బై కృతాంజలి యై భార్గవాంతికంబు నొంది యతనిపాదంబుల కెరగి సంభ్రమాకులితాక్షరంబులుగ భార్గవా! కరుణానిధీ! రక్షింపుము రక్షింపుము. శరణాగతునిం బ్రోచుట ధర్మంబు నాయపరాధంబు క్షమింపు మని పలికి వెండియు. 634

క. తెలియక యొనరించిన తప్పుల నెన్నక కరుణతోడఁ ♦ బ్రోవుము నన్నుం
ఖలవారణ, నేను జేయఁగ, వలసిన పనిఁ జెప్పు మనుచుఁ ♦ బ్రార్థించుటయున్.

—— సముద్రమున మునిఁగిన గోకర్ణక్షేత్రమును వెలువరింపు మని రాముఁ డాజ్ఞాపించుట ——

చ. ధరణితలంబునం బడి గంకస్థిరతం దగి యున్నయట్టియ
వ్వరుణునిఁ గాంచి మొక్కెడిన ♦ బాణము డించి యమర్షఁ బాసి వ
త్సరసిజనీమఁ గేల్మోగిచి ♦ సత్త్వము వాసి యొసంగునప్పతిం
బరమకృపాతిరేకమున ♦ భార్గవుఁ డల్లనఁ జూచి యిట్లనున్. 636

క. వరుణా గోకర్ణం బనఁ, బరఁగెడుక్షేత్రమున మున్ను ♦ వసియించినయా
వరమునులు నన్నుఁ జూడఁగ, నరుదెంచిరి వజ్రవర్వతాశ్రమమునకున్. 637

క. గోకర్ణం బను క్షేత్రం, బీకడలిం గలిసె; ము న్నహీనబలయుతుల్
గైకొనక యొరులవాక్యము, లాకరణిని సగరసూను ♦ లవనిం ద్రవ్వన్. 638

తే. క్షేత్ర మయ్యది కడలిలోఁ ♦ జేరి మునుఁగ
ముని నిషేవిత మై తగ ♦ మున్నపోలె
దానియందు వసింపఁగఁ ♦ దలఁచి వీర
లభిలషించెద రద్దాని ♦ నానఁ బూని. 639

క. వీరలు పూనికమెయి ననుఁ, బ్రేరేపించుటయు నిన్నుఁ ♦ బ్రీతిం జూడన్
నారాక లోకపావన, వారిపతీ వీరికొఱకు ♦ వారి నడఁపుమీ. 640

క. గోకర్ణక్షేత్రంబును, శ్రీకంఠనివాసదివ్య ♦ సిద్ధికరంబున్
వే కరుణ నొసఁగు మబ్ధిపతీ కడురయమున నసంగఁ ♦ దేకువ మెఱయన్. 641

చ. మనమున నూహచేసి యనుమానము వీడి వచించె భార్గవా
విను మిది సాధ్య మెట్టు లగు ♦ విక్రమసంపద నెవ్వరేని నా
వనమును ద్రోయఁజాల రిటు ♦ పద్మభవుండు వరం బొసంగె నా
కు నటులు గాన దుర్ఘట మగున్ హిత మొక్కటి చెప్పెదన్ దమిన్. 642

చ. గురుతరధైర్య మంతయు నకుంఠితతావకశౌర్య సంపదన్
బరుగిడిపోయె లోఁబడితిఁ ♦ ద్వద్ధిత మంచును వీరికోర్కె నే
నరసి ఫలింపఁ జేసెద నహార్యము నీ దగుపౌరుషంబు భూ
వరకులకాల, నీ విపుడు ♦ పల్కినయట్లె యుద్ధరించెదన్. 643

తే. దీని దైవప్రమాణంబు ♦ మానసమున
నెంచి వచియింప నీభార ♦ మిట్లు చేయ
నొప్పుదువ యోనిక్షేత్రంబు ♦ నుద్ధరింతు
నాత్మబలములఁ బోఁద్రోతు ♦ ననిన నతఁడు. 644

వ. వల్లె యని యెక్కిడినసాయకంబును డించి యథాస్థానంబునకుం బంపి స్రువంబును గొని సీమను జూపఁ బూనినరాముని రోషవిరహితునిగా నెఱింగి యనుజ్ఞాతుం డై వరుణుం డంతర్హితుం డగుటయు భార్గవుం డుదఙ్ముఖుం డై స్రువంబును ద్రిప్పి లవణార్ణవంబున వైవ నది యుత్తరపశ్చిమంబును జూపించుచు ద్విశతయోజనంబుల దూరంబునం బడియె. అప్పుడు శూర్పారకం బనుపేర సకలలోకవిశ్రుతంబును, సర్వపాపహరంబును నగుతీర్థంబు సముద్రతీరంబునఁ జెలంగు చుండు నద్దాని కవతల రామవిక్రమంబును సూచించుచు స్రువంబు పడుటయు రామకరచ్యుతస్థలంబు మొదలు శూర్పారకతీర్థంబు వఱకు గోకర్ణక్షే

త్రసీమ యని యెఱింగి సముద్రుండు జలంబులఁ దొలఁగించి భూమిని గనఁబఱచె. ఇట్టియద్భుతం బగుపౌరుషంబునకు దేవత లాశ్చర్యమంది రప్పు డందు సగరగ్రామసీమలు దోఁచె. ఇట్లతిగంభీరసాగరజలంబు తొలంగ దివ్యక్షేత్రంబు దృగ్గోచరం బగుటయు బరశురాముండు. 645

తే. ఋషివరులఁ జూచి పలికె వి♦రించికైన
బొగడ శక్యము గానియా ♦ పూతపృథ్వి
మీరు కోరినయట్లె యు♦ర్వారిరాశి
యొసఁగెఁ గొం డని తా వారి ♦ కొసఁగెఁ బ్రీతి. 646

ఉ. అంచితభక్తితోడ మును♦లందఱు నాతని గారవించి పే
ర్మించి మహాశిషంబులను ♦ మేదిని శాశ్వతకీర్తి నిల్పఁగా
కంచు వచించి రంత నతఁ ♦ డందఱచే సెలవంది స్వస్థలిం
గాంచఁగ నేఁగె నమ్మునులు ♦ గాఢముదంబున దాఁటి రంబుధిన్. 647

చ. వరిదధినాథు దాఁటి యట ♦ సాంద్రజలంబుల మున్గి యుండి శం
కరముఖ దేవతావళి క♦గారము గావున నించుకేని వి
స్ఫురదురునైజసుందరత ♦ పోవమిఁ జెన్ను వహించి యుండ భూ
సురవరు లద్భుతంపడుచుఁ ♦ జొచ్చి తదంతరసీమ నొక్కచోన్. 648

ఆ. విశ్రమించి యిద్ది ♦ భృగువంశవర్ధను, పౌరుషఫల మనుచుఁ ♦ బల్కి రిట్లు
జలధిమగ్నమైన ♦ శంకరక్షేత్రంబు, చెన్నుగాంచె వరుణు ♦ మన్ననఁ గని. 649

వ. ఇట్లు పరశురామునిచే వర్తులాకారంబుగ నాల్గునూఱులు యోజనంబు లుద్ధరింపఁబడియె. సముద్రం బతిభయంబున నింకను నాక్షేత్రంబు మీఱఁ జాలక దూరంబునందె యడంగి యుండు. భగవదంశసంభూతుం డగుపరశురాముండంబు విడువకయే యింతపని సాధించె. ఇద్ది పరశురాముని ప్రభావంబు. సగరచక్రవర్తిచరితంబునుగూడఁ బవిత్రంబు. సగరుని పుత్త్రులు వేయియోజనంబులు భూభాగంబును సముద్రంబునం గలిపిరి. దానియందుఁ దీర్ఘంబులతోఁగూడ నాఱునూఱులయోజనంబులు పరశురాముండు భూతలంబు నుద్ధరించె. సగరపుత్త్రవర్థితంబుగాన సాగరం బని లోకంబున సముద్రంబు విఖ్యాతినొందె. మునీంద్రులారా! జైమిని మునులకుం జెప్పినచరితంబును మీకుం జెప్పితి. కార్తవీర్యపరశురామసగరభూజానులచరితంబులు పవిత్రతమంబు లై యుండు నని బృహస్పతి మహాత్ముల కెఱింగించుటయు. 650

చ. వరకరుణాలవాల, పరిపాలితభక్తకుచేల, దుర్జయా
సురగణకాల, స్వర్ణమయుశోభితమంజులచేల, ప్రోల్లస
త్కరతలసంధృతామరనికాయయుతాయతశైల, సజ్జనో
త్కరపరిపాలనాదరణకమ్రసుశీల, పతత్త్రివాహనా. 651

గద్య. ఇది శ్రీమత్త్రిపురసుందరీకరుణావాప్తగీర్వాణాంధ్రకవితాప్రాభవ, కాశ్యపాన్వయప్రభవ, శ్రీజనమంచి వంశాంబురాశికుముదినీమిత్త్ర, సుబ్రహ్మణ్యమనీషిపుత్త్ర, తాండవకృష్ణావరాభిధేయ, శేషాద్రినామధేయవినిర్మితం బైన శ్రీమదాంధ్రబ్రహ్మాండమహాపురాణంబునందు మధ్యమభాగంబున నుపోద్ఘాతపాదంబునఁ దృతీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీ రస్తు.



శ్రీ పరమేశ్వరాయ నమః.

శ్రీమదాంధ్ర బ్రహ్మాండపురాణము

ఉపోద్ఘాతపాదము - చతుర్థాశ్వాసము.



పరతత్త్వనమాహ్వాయ
గోపతి దహనాది దేవకోటి నుత లస
ద్గ్రాపా, హృతసురతాపా
యాపన్నశరణ్య, వేంకటాచలనాథా. 1

వ. మహాప్రభూ ! తరువాతివృత్తాంతం బవధరింపు మంత మహర్షు లత్యంత
సంతోషంబునం బొదలి బృహస్పతిం గాంచి. 2

వరుణవంశానువర్ణనము.

తే. సురపురోహిత మీ కిట్లు • శూరు లైన, రాజవర్యులవంశమ్ము • నోజ వారి
స్థితియుఁ దత్తత్ప్రభావంబుఁ • దెలుపవయ్య, యనిన గీష్పతి వారల • కిట్టులనియె.
క. ఆపంవాదము మీకును, నే నరగ వచింతు వినుఁడి • యెంతయు శ్రద్ధన్
భూసుర వరులార, యటం, బానూతుఁడు చెప్పె నిట్టు • లతిమృదుభణితిన్. 4
క. మునివర్యుఁ డైన వ్యాసుం, డను మోదము మీఱఁ జెప్పె • నట్టులె మీకున్
వినిపించెద వినుఁ డంతయు, వనపతి యగువరుణునకును • భామిని తనరెన్. 5
క. స్తుత యనునామంబున నా, శతపత్రేక్షణయు వెలసి • చంచద్గుణులన్
సుతులం గలివైద్యుల నొక, సుతఁ గాంచెం దన్వియలరె • స్తుతయనునాఖ్యన్. 6
క. కలిపుత్త్రులు జయవిజయా,ఖ్యులఁ బరఁగిరి వైద్యుతనయు • లగుఘృణిమునులున్
బలశాలు రాచు నొప్పియు, ఖలవృత్తిం బూని చెడిరి • గర్వము ప్రబలన్. 7
క. సురయనుతరుణిని గని దా, వరియించి కనెం గుమారవరు సంజ్ఞేయున్

ఋరుషశ్రేష్ఠుఁడు మఱుఁ దనఁ,బరఁగునుతుం గాంచె నతఁడు ♦ ప్రబలయశస్కున్.

తే. హింస యనఁబడు లేమయు ♦ నెలమిఁ గలికి
దేవి యయ్యె నత్తన్వికి ♦ దేవనములు
స్మృతియు నిమ్నృతియును నాఁగఁ ♦ జెలఁగుసుతులు
గల్గి రింకొసు నల్వురు ♦ కలికి సుతులు. 9

క. ఆనల్వురు పురుషాదకు, లై నగడిరి నాక విఘ్ను ♦ లలభద్రముఁదుఁ
జానుగ విధముఁ దనంగా, నానల్వురు వెలసి రవని ♦ నతిపాపాత్ముల్. 10

వ. నాకుండు శరీరహీనుండు. విఘ్ననామకుం డశిరస్కుండు. భద్రముం డేకహస్తుండు. విధముం డేకపాదుండు.అందు భద్రమునిపత్నులు తామసీపూతనాఖ్యల నొప్పువారు. విధమునికళత్రంబు రేవతి. వీరియుభరిపుత్త్రిలు సహస్రసంఖ్యాకులు గలరు. నాకునకు శకుని భార్య యయ్యె. విఘ్నునకయోముఖ పత్ని యయ్యె. రేవతీపూతనాఖ్యల పుత్త్రిలు సంధ్యాద్వయచారులును, మహావీర్యులును నగురాక్షసులు. వారు నైఋతు లనం బరఁగుదురు. వీ రెల్లఁ బాలకులను గ్రహరూపంబున బాధించుచుందురు. వారి కెల్ల బ్రహ్మయాజ్ఞచే స్కందుం డధిపతి యయ్యె. మఱియును. 11

తే. ఎది బృహస్పతిభగిని యై ♦ యొన్నఁ దగిన
దగుచు మఱి బ్రహ్మచారిణి ♦ యై యలరెడు
ప్రభ యనంగఁ జెలంగు నా♦వామనేత్ర
వసువులం దష్టమునకుఁ దా ♦ భార్య యయ్యె. 12

సీ. ఆతన్వి సుతుఁగాంచె ♦ నఖిలశిల్పివరేణ్యు విశ్వకర్మ యనంగ ♦ వెలసె నతఁడు
త్వష్ట, విరాజుండు ♦ బహుశిల్పవేదినాఁ బరఁగి యాతఁడు యోగ♦పద్ధతి నెయి
దేవతావళి కెల్ల ♦ దివ్యవిమానముల్ నిర్మించె మానవ ♦ నిచయ మెల్ల
నతనివిద్య నెఱింగి ♦ యర్థసంపాదనమును జేసి జీవించు ♦ రనయ మతఁడు

తే. వినుతగుణశీల ప్రహ్లాది♦యనెడు నింతిఁ, బెండ్లియాడి విరోచనుం ♦ బ్రియకుమారుఁ
గనియె నాతనివివాహిత ♦ కంజనేత్ర, సురపురోహితుఁ డైనత్రి♦శిరసుతల్లి. 13

క. దితిసుతశిల్పి మయుం డన, క్షితిఁ గనె విఖ్యాతి నతఁడు ♦ కేవలశిల్పా
కృతి యైనవిశ్వకర్మకు, సుతుఁ డయ్యెను సకలసుగుణ♦శోభితుఁ డతఁడే. 14

వ. అతనికి సురేణు వనఁబరఁగునింతి స్వస యయ్యె. మఱియును ద్వష్ట్రి యను నొప్పు తరుణి సంజ్ఞాదేవి యనునామాంతరంబును దాల్చి సూర్యపత్ని యయ్యె. 15

చ. అతివ సరోజబాంధవుని ♦ యాకృతికిం దగి పుత్త్రిఁ గాంచె న
ప్రతిముని నాతఁడే మనువు ♦ భాస్కరు మీఁదె సమస్తవిద్యలన్
వితతగుణంబులన్ మఱియు ♦ భీరువు సూర్యుని వేఁడి పుత్త్రినిన్
సుతను గనెన్ యముం డనఁగ ♦ శోభిలు పుత్త్రుఁడు చారుశీలుఁడున్. 16

క. సుత యమున యనఁగ నెగడెన్, వితతనదీరూప మొంది ♦ వెస నేఁగి కురు
క్షితి బడబారూపంబున, నతిశయపుణ్యప్రదాత్రి ♦ యై తనరారెన్. 17

వ. ఆయమున యశ్విదేవతలం గాంచె. నాసత్యదస్రనామకు లిరువురు మార్తండుని నాసికనుండి పుట్టి రని చెప్పిన సూతుం గని మహర్షు లిట్లనిరి. 18

క. అరుణుఁడు మార్తండుం డని, పరఁగుట కేహేతు వెట్లు ♦ భామ విరూపా
ఖ్య రహిన్ స్వనాసికను సుత,వరులం గనెఁ జెప్పవయ్య ♦ వాంఛిత మలరెన్. 19

క. అనినన్ సూతుం డిట్లను, మునులార, వినుండు రవియు ♦ మునుపే సృజియిం
చెను బ్రహ్మాయండమును నిది,తనరుం బ్రాచీన మగుచుఁ ♦ దానవటువుగాన్. 20

తే. అనుచు రోషించి యాయండ ♦ మపుడు రెండు
భాగములు గాఁగఁ జేయ గ♦ర్భపథ మెన్ని
భ్రాంతుఁ డై కశ్యపబ్రహ్మ ♦ వరుగిడి రవిఁ
గాంచి పలికె దయాపరి♦క్రాంతమతిని. 21

తే. ఏల యండంబు రెండుగా ♦ నివుడు చేసి
తయ్య, మైనను నియ్యది ♦ యప్పటియటు
లలరుఁగాని నీవలన న♦శ్వయము నొందఁ
జాల దిఁక నీవు మార్తండ♦సంజ్ఞఁ గనుము. 22

వ. అండద్వయంబును జక్కఁగఁ గాపాడుటవలన మార్తండనామంబు రవియం దన్వర్థ మయ్యె నని పురాణజ్ఞులు వచింతురు. ఇంక మార్తండుసంతతి నెఱిం గించెద వినుం డని సూతుం డిట్లనియె. 23

చ. ఖరకరుభార్య సంజ్ఞ యనఁ♦గాఁ జెలువారుమనోహరాంగి యి
ర్వుర సుతులం గుమారికను ♦ భూరిముదంబునఁ గాంచె నంత నా
వరసుతులందు సద్గుణవి♦భాసితుఁ డౌ మను వగ్రుఁ డయ్యె భీ
కరతరసత్త్వశాలి యయి ♦ క్రాలె యముండు ద్వితీయసూనుఁ డై. 24

తే. యమి యనంగఁ గుమారిక ♦ యలరె మఱియు
భాస్కరునిభార్య యగుఛాయ ♦ వడసెఁ దపతి
యనుకుమారి శనైశ్చరుఁ ♦ డనుకుమారు

వీర లెల్లరు సూర్యకుమారు లైరి. 25

వ. వివస్వన్నామంబున సూర్యుండు కశ్యపాత్మజుం డతనికిఁ ద్వాష్ట్రి యనంబరఁగు సంజ్ఞ భార్య యనం బరఁగు. సురేణు వనునామాంతరంబు సంజ్ఞాదేవికిం గలదు. మార్తండనామ్ముం డగురవికి నామెయె ప్రియపత్ని. కశ్యపుండు స్నేహాబలంబున నీయండంబున నీతండు మృతుండు గాఁ డనియెఁ గావున మార్తండనామంబు చెన్నువహించె. మఱియును. 26

క. అట్టివివస్వంతుఁడు రుచి, యట్టిపడక త్రిభువనముల • గొగిఁ దాపంబుం బుట్టింపఁ జేయఁ జాలెడు, నట్టిమహాత్త్వంబొ తెలియ • నెవరికి వశమా. 27

ఛాయాదేవి సూర్యు నెడఁబాయుట.

క. అరుణుఁడు సంజ్ఞానామక, తరుణివలనఁ బుత్త్రియుగము • దన్వి నొకతుకక సురుచిరమార్తులఁ గాంచె న్వరిమితభుజశౌర్యు లగుచు • వఱలిరి తనయుల్. 28

తే. వారిపేరులు మున్ముందు • వర్ణితంబు
లయ్యె నింతటఁ బ్రాణేశు • నతులతేజ
మోర్వఁ జాలమి యెఱిఁగి య•య్యువిద తనదు
ఛాయవలన సవర్ణను • సాధ్విఁ జేసె. 29

తే. ఆమనోహరమృదుగాత్రి • ప్రాంజలి యయి
మ్రోల నిలువంగఁబడి తన్ను • లీలఁ గలుగఁ
జేసినట్టి మహాభాగ•భానురాంగి
తోడ వినయంబునం బల్కెఁ • దోట్రుపడుచు. 30

ఉ. ఏ నొనరింపఁగాఁ దగిన • దద్దిరయె కార్యము వేగ చెప్పుమా
మానిని నాఁగ నిట్లనియె • మన్నన మీఱ శుభంబు నీ కగుక
జాన! మదీయతాతవర•సద్మము నొందెద నిర్విశంక నీ
వీనలినాప్తుగేహమున • నేమఱ కుండుము నాకు మాఱుగన్. 31

ఉ. వీరలు నాకుమారకులు • విద్రుమమంజులపాణి! యుద్ది నా
కూరిమిపుత్త్రి వీరిఁ గొని • కోరిక మీఱఁగఁ బెంపవమ్మ యో
సారసనేత్ర, తల్లి దగు•చాటున నుండినవారిఁ గాఁగ నీ
వారయ చుండఁగా వలయు • నన్న ముదంబున నమ్మతించుచున్. 32

చ. తనయులఁ బ్రీతిఁ గైకొనుచుఁ • దాను దివాకరుఁ జేరి యుండఁగా
జనకునియింటి కేఁగి యట • సంజ్ఞయుఁ దండ్రిని గాంచి మ్రొక్కఁగాఁ
దనయను గాంచి క్రోధమునఁ • దత్తఱపా టొదవంగఁ బల్కె నీ

వనరుహబంధుపాలికిఁ ♦ వైళమ పొమ్మిదె పొమ్మటం చనన్. 33

తే. తండ్రి గర్జించి పొమ్మని ♦ తన్నుఁ బలుక
నిలువ నొల్లక బడబ యై ♦ నేర్పుతోడ
మాఱువేషంబు పూని యు♦మ్మానవతియు
నుత్తరకురుక్షితిస్థలి ♦ నొంది యుండె. 34

చ. వనరుహబంధుఁ డంతటను ♦ భార్యను వేఱొకదానిఁ గాఁగఁ దాఁ
గనుఁగొని కయ్యెడన్ సుతులఁ ♦ గాంచె స్వతేజసులన్ మహాత్ములన్
దనప్రియపుత్త్రుఁ డామనువు ♦ తానె యుగంబుగఁ బుట్టెనో యనం
గను దగువారి నిద్దఱను ♦ గమ్రతనూజ్జ్వలులన్ ముదంబునన్. 35

—— సంజ్ఞాదేవి యముని శపించుట. ——

వ. శ్రుతశ్రవ, శ్రుతకర్మ లనునామంబుల వారు వరఁగి రందు శ్రుతశ్రవుండు సావర్ణి యనుమనువై ప్రభవిల్లఁ గలండు. శ్రుతవర్మయు శనైశ్చరుం డనుపేరు గల గ్రహం బయ్యె. సంజ్ఞాదేవియు స్వపుత్త్రుం డగుశ్రుతశ్రవునిం బ్రేమించుచుఁ బూర్వపుత్త్రు లగుమనుయములఁ బ్రేమింపక యుండె. మనుయము లిరువు రతిసంతాపభారంబు వహింపనోప కుండి రందు యముండు భావికాల ప్రచోదితుం డై బాల్యచాపల్యంబువలనను రోషావేశంబువలనను దల్లి నదలించె నంత. 36

తే. పుత్త్రధిక్కరణంబునఁ ♦ బొగిలి సంజ్ఞ
జనకుభార్యను నిందింపఁ ♦ జనునె క్రూర
యిట్టియపకృతి సేయ ని♦న్నిట్లు విడుతు
నేకపాదంబు వడిపోవు ♦ నీకు ననుచు. 37

చ. జనని యహంక్రియాపరత ♦ శాప మొసంగిన ధర్ముఁ డార్తుఁ డై
తనసహజన్ముఁ డామనువుఁ ♦ దానును బోయి దినేశుసన్నిధిన్
జననిచరిత్ర మంతయును ♦ శాపమురీతియుఁ జెప్పి తద్భయం
బున నొడ లెల్లఁ గంపమును ♦ బొందఁగ ముందట నిల్చి దీనతన్. 38

ఉ. తల్లిని దన్నఁ బాదము సు♦దగ్రత మీఱఁగ నెత్తినాఁడ నా
యుల్లము కోపవేగమును ♦ నొందుటచేఁ దెలియంగ నైతి నిం
కెల్లవిధంబులం దనయు ♦ నెంతయుఁ బ్రేమను గాచు టొప్ప దే
తల్లిని దన్నలేదు గద ♦ తండ్రి, యవజ్ఞత నైపు మిత్త్రతిన్. 39

తే. శాపభీతుఁడ నైతి నా♦సాధ్వసంబు

వాపి నన్నిఁక రక్షింపు ♦ ద్వాదశాత్మ
యనిన వెఱఁగంది తనయున ♦ కనియె మిహిరుఁ
డన్న! యాశ్చర్య మయ్యె నీ♦విన్న తెఱఁగు. 40

సీ. సత్యవాదివి ధర్మ♦సరణి నెఱుంగుదు వైన నిట్టి క్రోధంబు ♦ మానసమునఁ
జేరి దోషనిగాఁగఁ♦జేసెఁ దల్లి యొనంగు శాపంబు మార్పఁగాఁ ♦ జాలఁ దనయ
క్రిములు నీమాంసంబు♦మమతఁ గైకొని భూమికరుగు నెప్పుడు పాద ♦ మలరునీకు
నప్పుడు సౌఖ్యంబు ♦ నటమీఁద లభియించు శాపఫలంబును ♦ బాపు కొనఁగ

తే. నేయుపాయంబు లేదు నీ♦కిట్లు ముక్తి, నెఱుఁగఁ జెప్పితి నని పుత్త్రి ♦ నిష్ట మట్లు
పూర్తినొందించి తనభార్యఁ♦బూని చూచి, పలికె నిట్లని భాస్కరుఁ♦డులికిపడఁగ.

క. లలనా పుత్త్రిల నందఱఁ, జెలిమిని నొకరీతిఁ జూడఁ ♦ జెల్లు నొకనిపైఁ
గలిగింప నగునె ప్రేమను, గలుగునె యద్దానఁ గీర్తి ♦ కలుషముగాదే. 42

క. అని పలికిన నామాటల, కనునయమున బదులు చెప్ప ♦ కతివయు మౌనం
బును దాల్చి యుండఁ గోపం,బున విజ్ఞానంపుదృష్టిఁ ♦ బూని యతండున్. 43

ఆ. తత్త్వ మెఱిఁగి పొలతి ♦ దారుణదృష్టిని, గాంచి శాప మీయఁ ♦ గాఁ దలంప
నతివ వెఱచి పతికి ♦ నంతయు వచియించె, నున్న తెఱఁగు నంత ♦ నుష్ణకరుఁడు. 44

చ. అతివ శపించు టేల యని ♦ యాగ్రహ మూని జవంబు మీఱ మా
మ తనకుమారి నేల యను♦మానము లేకయె నిల్పుకొన్న వాఁ
డితని మదీయకోపశుచి ♦ నిప్పుడ కాల్చెద నంచుఁ బోవఁగాఁ
నతనివిధం బెఱింగి ప్రియ♦మారఁగఁ బూజలఁ దృప్తుఁ జేయుచున్. 45

చ. హితవచనంబులం దనివి ♦ యొంతయు నేర్పునఁ బల్కె నిట్లు సం
స్తుతిఁ గనునీదు తేజ మతి ♦ దుస్సహ మౌట దివాకరా, మదీ
యతనయ తాళఁ జాలక భ♦యంబునఁ గానల శాద్వలస్థలిన్
వ్రత మొనరించుచున్నయది ♦ వారిజలోచనఁ జూచు టొప్పగున్. 46

తే. శ్లాఘ్యవర్తన యై వన♦స్థలిని యోగ,మూని వర్తించుఁ బ్రౌఢయ♦య్యనుభరింప
రాని తేజంబున న్నీవు ♦ రాజిలఁ గని, సమయ మిది మంచిదైనఁ దే♦జం బొకింత.

క. ఉపసంహరింపు మంతట, నపగతభయచిత్త యగుచు ♦ నతివయుఁ బొందుం
దవనా, నిన్నని పలుకుచు, నిపుడే సమయం బటన్న ♦ నినుఁ డూహమెయిన్. 48

వ. స్వతేజంబు తిర్యగూర్ధ్వాధోభాగంబుల నావరించి దుస్సహం బగుట నెఱింగి యందుల కనుమతింపఁ దదనుమతుం డై త్వష్టయు మార్తండుని భ్రమియం దారోపించి తేజంబు నడంచె. అంత దుర్నిరీక్ష్యతేజం బడంగుటయు భాస్క-

రుండు సంజ్ఞాదేవిని జూడ నిచ్ఛయించి యామెయు బడబారూపంబున దేవాగ
మూని సర్వభూతాదృశ్యరూప యై శాద్వలస్థలంబుల నుండు మెలఁగి తాను
నశ్వరూపంబుఁ గైకొని ముఖంబున ముఖమ్ముఁ జేర్చ నాపెయుఁ బరపురుషభ
యంబున నాసికాముఖంబునఁ బడ నడిచె. సూర్యునిశుక్లంబు నాసికావివరంబుల
నుండి నిర్గమించె నంత. 49

సీ. సూర్యనాసికముల ♦ సూను లిద్దఱు వైద్యశాస్త్రవిద్వర్యులు ♦ సాధుచిత్తు
లశ్వినామకు లుద♦యంబు గాంచిరి వారలందు నాసత్యాఖ్యుఁ ♦ డగ్రుఁడయ్యె
దస్రుండు రెండవ♦తనయుఁ డై విలసిల్లె నంత భార్యను జూచి ♦ యరుణకిరణుఁ
డెంతయు ముదమొందె ♦ నెలమి నామెయుభర్తననువొప్పఁ గాంచి నెయ్యమున
తే. నంత యముఁడును శాపభ♦యార్తుఁ డగుచు [మించె
ధర్మమున మించెఁ గావున ♦ ధర్మనామ
మతని కల్లెడ విదిత మై ♦ యలరె నతఁడు
ధర్మగుణమున విఖ్యాతిఁ ♦ దనరె మఱియు. 50

వ. ధర్మగుణంబునఁ బితృలోకాధిపత్యంబును, లోకపాలకత్వంబును బొందె. సావ
ర్ణియు మేరుపృష్ఠంబున నిప్పుడును దపం బొనరించుచున్నవాఁడు. తద్భ్రాత
యగుశనైశ్చరుండు గ్రహత్వంబు నొంది యాకసంబున మించె. త్వష్టయు సూర్య
తేజంబును హరించి విష్ణువునకుఁ జక్రంబుగ నొనర్చి యిచ్చె. ఆచక్రంబు సక
లదుష్టదానవవిచ్ఛేదనచణం బై యలరారు. వారికి సోదరి యగుయమునయు
లోకపావనరూప యై సరిద్రూప యై భూతలంబునఁ బ్రవహించె. సూర్యపుత్రు
లలో శ్రేష్ఠుం డగువైవస్వతమనువువంశంబు వివరించెద. ఇది సూర్యసంతతి
కీర్తనంబు. దీనిం బఠియించిన నాపద్వినిర్ముక్తుం డగుటయె గాక మహాయ
శంబు నొందు నని పలికి సూతుండు మఱియు నిట్లనియె. 51

— వైవస్వతమనుసంతతి. —

తే. చాక్షుషుం డనుమనువు నిర్జరులతోడ
భూమి బాలించుచనిమాని ♦ పోవ నవల
మనువు వైవస్వతుం డయ్యె ♦ మహితకీర్తి
కతని కిచ్చిరి రాజ్యంబు ♦ నమరులెల్ల. 52

క. అతనికిఁ బదుగురుపుత్రకు, లతులబలాన్వితు తండ్రి ♦ కన్నివిధములఁ
జత యని చెప్పం జాలుదు, రతిశయధిషణావిశేష ♦ లఖిలార్థవిదుల్. 53

వ. ఇక్ష్వాకు, నృగ ధృష్ట, శర్యాతి, నరిష్యంత, ప్రాంశు, నాభాగ, దిష్ట, కరూష,

పృషధ్రనామంబుల నలరు వీరు మానవులు. మఱియును. 54

క. సరసిజభవుఁ డొకపరి మను, వరివరమున కేఁగి పల్కె ♦ భవ్యాత్మ, మఖం
బురుతరకీర్తి యొసంగఁగ, గురుమతి నొనరింపు మనినఁ ♦ గోరిక మెఱయన్. 55

తే. తురగమేధంబుఁ జేయంగఁ ♦ దొడరెఁ బుత్త్రి
కామమున ఋత్విజుల్ విధి♦క్రమము తప్ప
కుండ వేల్వంగ నాహోమ♦కుండమందుఁ
దోఁచె నొకనారి సంఫుల్ల♦తోయజాక్షి. 56

వ. మిత్త్రావరుణాంశంబున నుదయించి దివ్యాంబరధారిణియు, దివ్యాభరణభూ
షితయు నై యొప్పె. ఆతన్వి యిలాహ్వయంబునఁ బరఁగె. అంత మనువు దం
డధరుం డై యాతన్వి కిట్లనియె. 57

తే. అతివ, నాయొద్దనుండుమీ ♦ యనిన నింతి
ధర్మసంయుక్త యై యొప్పఁ ♦ దగ వచించెఁ
బుత్త్రికామునిఁ బ్రజాపతిఁ ♦ బూజ్యచరితుఁ
గాంచి భయభక్తివినయముల్ ♦ గ్రాలుచుండ. 58

వ. మహాత్మా, యేను మిత్త్రావరుణాంశంబున జనియించితిఁ గావున వారియొద్ద
కేఁగెద నని ప్రార్థించి వారిసన్నిధి కరుగుటయు మనువును దద్వాక్యంబు యు
క్తియుక్తం బగుట నూరకుండె నంత నయ్యిల మిత్త్రావరుణుల కిట్లనియె. 59

క. మీయంశంబునఁ బుట్టితి, మీయనుమతి నేయఁ గోరి ♦ మీచెంతకు నే
పాయక చనుదెంచితి మీ, కేయుపచారము లొనర్తు ♦ నెఱిఁగింపుఁ డికన్. 60

క. తనయొద్ద నుండు మని య, మ్మనువు వచించినను నేను ♦ మది నెన్ని భవ
ద్ఘనపాదంబులచెంతకుఁ, జనుదెంచితి ననిన వారు ♦ నంతన యొప్పన్. 61

తే. అట్లె యగుఁగాక ధర్మంబు ♦ ననుసరించి
శాంతిఁ గైకొని సత్యంపు ♦ సరణియందె
మనసు నిల్పినసీయందు ♦ మామనసులు
సంతసం బందె విఖ్యాతి ♦ శాశ్వత మగు. 62

క. అని మఱియు నాతఁ డిట్లను, వినుఁ డిక సుద్యుమ్నుఁ డనెడు ♦ విశ్రుతగుణుఁ డ
మ్మనువంశవివర్ధనుఁ డగుఁ, దనరారియు స్త్రీత్వ మొందె ♦ దైవవశమునన్. 63

శా. నారీరూపము నొంది పర్వతసుతన్ ♦ నానాజగన్మాత స
ర్వారాధ్యాంఘ్రిసరోజ భక్తివశతన్ ♦ ధ్యానించి పూజించి స్వ
ప్రారంభంబు నెఱింగి పార్వతి దయన్ ♦ రాఁ దత్కృపాలబ్ధిచే
నారీరూపము సంతసం బిడెడుచం♦దం బైన వేగంబునన్. 64

చ. జనకుని గాఁగ నేఁగి తన ♦ స్వాంతమురీతి నెఱుంగఁ జెప్పి యా
తనిపెల వంది చంద్రసుతు ♦ ధర్మమూర్తిఁ బుధుఁ గాన నేఁగి ప్రీ
తి నతనిఁ బొంది యైలుఁ డను♦దివ్యతనూవిభవాఢ్యుఁ బుత్త్రునిం
గనియెఁ బురూరవ స్సనఁగఁ ♦ గాంచెఁ బ్రసిద్ధి నతండు భూస్థలిన్. 65
చ. తనయునిఁ గాంచి నంతటనె ♦ తాను యథావిధిఁ బూరుషుండుఁ గా
దనరె ననంతరం బతని ♦ తమ్ములు ముచ్చ్వరు లోకవిశ్రుతుల్
వినత, గ, యోత్కలాహ్వయులు ♦ వృత్రహరప్రతిమానరూపు లై
జనకుఁడు సంతసింప ఘన♦సత్త్వమునం బాలుపారి రెంతయున్. 66
తే. ఉత్కలం బనుజనపద ♦ ముత్కలునకుఁ
బశ్చిమస్థిత దేశంబు ♦ ప్రాజ్యకీర్తి
యైనవినతున కబ్బె గ♦యాహ్వయునకుఁ
బ్రాగ్దిగున్నత దేశంబు ♦ ప్రాప్తమయ్యె. 67

మనుపుత్త్రుం డగుసుద్యుమ్నుఁడు స్త్రీత్వంబు నొందుట.

క. అతఁడే గయ యనుపురమును, క్షితి వర్ధిలఁ జేసి కీర్తిఁ ♦ జెందెను మను వీ
గతిని సృజించెఁ దనూజుల, నతులప్రఖ్యాతులను మ♦హాత్ముల ఘనులన్. 68
వ. ఇక్ష్వాకుండు దశమభాగంబు నొందె. సుద్యుమ్నుండు స్త్రీత్వంబు నొంది యుంట భాగంబు నొందఁ జాలఁ డయ్యె. అతండు వసిష్ఠునివచనంబునఁ బ్రతిష్ఠానపురంబునం బ్రతిష్ఠితుం డయ్యె ననిన విని మహర్షులు సూతునిం గాంచి. 69
క. మనుపుత్త్రుఁడు సుద్యుమ్నుఁడు, వనితాత్వం బేల పొందెఁ ♦ బార్వతివలనన్
దనరూప మెట్లు పొందెను, వినిపింపు మటన్న ధరణి ♦ విబుధులకుఁ దమిన్. 70
తే. సూతుఁ డిట్లని పల్కె వి♦శ్రుతమనీషు,లార వినుపింతు వినుఁ డద్ది ♦ మీరువినఁగఁ
దగినచరితంబు చాల చి♦త్రం బటంచుఁ, బలికె గంభీరవాగ్రమ♦గ్రాలుచుండ. 71
చ. మును పొకవేళ మౌనిగణ♦ముఖ్యులు యోగపరాయణాత్మకుల్
సనకముఖుల్ కుమారకులు ♦ శంకరు నీలగళున్ భజింపఁగా
మనమున నెంచి భక్తిరస♦మగ్నకళేబరు లై యిలావృతం
బున కరుదెంచి యం దొకట ♦ భూతవిభుం గని రంబికాపతిన్. 72
చ. హరుఁ డపు డంబికాయుతి మ♦హాముద మొప్పఁగఁ గ్రీడనల్ప మం
దిరము చొరంగ రానియటు ♦ నిర్మిత మయ్యె మహర్షు లొక శం
కరుఁ గనువేడ్కఁ దద్గృహ మ♦ఖండితశక్తిని జొచ్చి రంత నా

ధరనుత సిగ్గునఁ శిరసుఁ ♦ దద్దయు వంచి వచించె భక్తితోన్. 73

ఉ. మానినుతా, మహాత్మ, యొక♦మాట వినం దగు నద్ది సౌఖ్యముల్
బూనికఁ గూర్చుఁ గాన వినఁ♦బోలు నెవం డిఁక మీఁద నివ్వనిన్
గానఁగఁ జొచ్చువాఁ డలరుఁ ♦ గామిని యై ధ్రువవాక్య మిద్ది యీ
శాన, విరించియైన గురు♦శాపము దీనిని బొందు వేగమే. 74

ఆ. మఱియు నొక్కవల్కు ♦ మన్నింపుము వచింతు
నివ్వనంబు చొచ్చు ♦ నెవఁ డతండు
దేవయువతిఁ బోలి ♦ దేదీప్యమానాంగ
మలరఁ బొలుచు సుంద♦రాంగి యగుచు. 75

వ. మఱియు భూతపిశాచంబులును బశువులుం గూడ స్త్రీభావంబున వర్తిల్లుచుండవలయు నని వల్కె నక్కారణంబున నవ్వనంబున కెవ్వరుఁ బోవ జంకుచుందురు. అందుఁ బిశాచభూతగణంబులతో రుద్రుండు స్త్రీభావంబు నొందియుఁ బార్వతిం గూడి విహరించుచుండు. మృగయావ్యాజంబున నెఱుంగక సుద్యుమ్నుం డందుఁ బ్రవేశించి నంత నారీరూపంబును బిశాచత్వంబు నొందియవ్వాడు. 76

మనుపుత్త్రివంశవర్ణనము.

తే. శంకరుని భక్తిఁ బ్రార్థించి ♦ శర్వకరుణ
మానుషత్వంబు నొందియు ♦ మానిని యయి
వెలయుచుండెను మునులార ♦ వినుఁడు శాప
మెపుడు వ్యర్థంబు గాక దా ♦ నెనఁగు చుండు. 77

క. మనుపుత్త్రివంశమును నే, వినిపించెద నింకమీఁద ♦ వినుఁడు పృషధ్రుం
డనువాఁడు గురువుగోవును, మనమున జంకక హరించె ♦ మాట లిఁ కేలా. 78

క. మునినాథుఁడు చ్యవనుఁడు నెమ్మనమునఁ గోపించి వల్కె ♦ మత్తుఁడ వై గో
వును దొంగిలించితివి కావున శూద్రత్వంబుఁ గనుము ♦ పొంక మ్మడఁగన్. 79

తే. అపృషధ్రుఁడె నుఁడి కరూ♦షాహ్వయమున
నలరెఁ గారూషులను క్షత్త్రి♦యులు గలిగిరి
వాని క్షత్త్రియులసంఖ్య ♦ వరఁగ వేయి
యగుచు సకలధరాస్థలి ♦ నావరించి. 80

వ. దిష్టపుత్త్రుండు నాభాగుండు భలందనుం గాంచె. ప్రాంశునామకుం డతనికి నూనుం డయ్యె. అప్రాంశువు ప్రజాపతితుల్యుం డగుబుద్ధి యనుతనయుం

గాంచె. అతండు సంవర్తునిసహాయంబున మిత్త్రబాంధవంబుగా దివంబు నొందె. తత్సహాయంబున సంవర్తబృహస్పతులకు దారుణశాక్యలహంబు సంఘటిల్లె. దేవత లది లోకనాశనకరం బగుట నివారించిరి. మరుత్తనుచక్రవర్తి నరిష్యంతుం గనియె. వానికి దముండు, నతనికి విజ్ఞాతుం, డతనికి సుధృతియు, నతనికిఁ గేవలుండును బుత్త్రు లైరి. కేవలాత్మజుండు బంధుమంతుండు. వేగవంతుం డాతనికుమారుండు. , బుధుండు వానిసుతుండు. తృణబిందువు వానియాత్మజన్ముండు. తృతీయత్రేతాయుగముఖంబున నీసంతతి వఱలె. తృణబిందువునకు విశాలాఖ్యుండు తనయుండు గలండు. విశాలాపురం బాతండ నిర్మించె. అతనికి హేమచంద్రుండును, వానికి సుచంద్రుండును, వానికి ధూమ్రాశ్వుండును, వానికి సృంజయుండును, వానికి సహదేవుండును దనయు లైరి. సహదేవాత్మజుని కృశాశ్వుం డతండు పరమధార్మికుండు. సోమదత్తుం డవ్వానికిం గన్నపట్టి. అతండు రాజర్షి యనంబరఁగు. జనమేజయుం డతనికిం గలిగె. ప్రమితి తత్తనయుండు. వీ రెల్లఁ దృణబిందుప్రభావంబున వైశాలికు లనం బరఁగిరి. వీ రెల్ల దీర్ఘాయుర్బలశౌర్యధర్మగుణంబులు గలిగి మెలఁగుదురు. మఱియును. 81

క. ఆనర్తుం డనఁ బరఁగెడు, సూనుఁడు శర్యాతి కయ్యె ♦ శుభగుణఖని యా
మానిని సుకన్య యనుసుత, యానెలఁతయె చ్యవనుపత్ని ♦ యయ్యెం గడఁకన్. 82

క. తనయుం డానర్తునకును, వినయాదిగుణాఢ్యుఁ డతుల ♦ వీర్యుఁడు రేవుం
డనువాఁడు గలిగె నతనికి, ననుపొందఁ గుశస్థలి యన ♦ నలరెఁ బురంబున్. 83

తే. అతని కలరెఁ గకుద్మి నా ♦ ననుఁగుఁదనయ
జ్యేష్ఠుఁ డాతండు, పిన్నవా ♦ రెనఁగిరి మహి
నొకటి తక్కువఁగా నూర్వు ♦ రొప్ప మిగిలి
పెద్దవాఁడు కుశస్థలిఁ ♦ బెంపు నొందె. 84

చ. తనయను గూడి రేవుఁడు పి♦తామహుపాలికిఁ బోయి గానమ
త్యనుపమరీతిఁ బాడ విని ♦ యద్భుతమోదరసప్రపూర్ణుఁ డై
మనమున స్వల్పకాల మతి ♦ మానుషమోదము నొందినాఁడ నం
చనుకొనెఁగాని మర్త్యమున ♦ నయ్యె ననేకశరత్తు లంతటన్. 85

చ. తనపురి కేఁగుదెంచి బహు♦ధామము యాదవసంవృతంబు వీ
రనిచయరాజితంబు గృహ♦రాజిమనోజ్ఞము భోజవృష్ణిము
ఖ్యనిఖిలభూపసంవృతము ♦ నై తగుద్వారవతీసమాఖ్యచేఁ
దనరుస్వకీయపత్తనము ♦ తా నటుగాంచి వికాకు నొందుచున్. 86

క. ఇది యేమిచిత్ర మీపుర,ము దగఁ నూతనము గాఁగఁ ♦ బాదలేఁ గత మె
య్యదియో యని యాశ్చర్యము, గదురఁగ వసుదేవముఖ్య ♦ ఘనవీరులలోఁ. 87
క. బలదేవుఁ డధిక తేజం, బలరఁగ రాజిల్లఁ గాంచి ♦ యాత్మజ కతఁడే
వెలయఁ దగినవరుఁ డని మొదఁ, దలఁచి యతని కిచ్చెఁ దన్వి ♦ తద్దయుఁ బొంగెన్.
చ. తనయ నొసంగి తత్పురము ♦ తాను త్యజించి సుమేరుభూధరం
బునఁ దప మొప్పఁ జేయఁ జనెఁ ♦ బోలఁగ రాముఁడు రేవతీయుతిం
గనుచును సౌఖ్యవార్ధి బహు ♦ కాలము దేలుచు నుండె నన్న న
మ్మునులును సూతుతో ననిరి ♦ మోదము నందియు మిక్కటం బగన్. 89
క. చిరకాల మైన రేవతి, తరుణత్వముతో న దెట్లు ♦ తా నలరారెఁ
జర యేల ముదిత నొందక, నరగున నెందేని చనియెఁ ♦ జయ్యనఁ జెపుమా. 90
తే. మఱియు గాంధర్వమహిమంబు ♦ మాకుఁ జెప్పు
మనిన సూతుండు వల్కె బ్ర ♦ హ్మ వసియించు
జగము నొందినవారికి ♦ జరయు మృతియు
నాఁకలియు దప్పి రోగాదు ♦ లంట వెపుడు. 91
వ. గాంధర్వంబు నెఱింగినకతంబున రేవతి సదా తరుణత్వంబు నొంది యుండు. 92
తే. మానులార! గాంధర్వంబు ♦ మానసమున
కింపుఁ బుట్టించునది యని ♦ యెఱుఁగవలయు
దానిమహిమము గన నసా ♦ ధ్యం బటంచుఁ
దెలియఁ దవ్వలిగాథను ♦ దెల్పువాఁడ. 93

శర్యాతివంశనిరూపణము.

తే. అలకకుద్మంతుఁ డిట్లు పు ♦ రావతంస
మును వదలి పోవ రాక్షసుల్ ♦ భూరిబలులు
చెలఁగి వాని కుశస్థలిఁ ♦ జేరి యాక్ర
మించి శౌర్యంబు పైఁ బొంగ ♦ మెలఁగి యంత. 94
చ. దనుజులు మించి శౌర్యమునఁ ♦ దార్కొని మార్కొని నిల్వరింప నా
తనియనుజన్ము లొక్క మొగి ♦ దారుణసంగర మొప్పఁ జేసి పే
ర్చివఁ గని రాక్షసుల్ గడఁగి ♦ చిందఱవందఱఁ జేయ దిక్కు లే
క నిలువఁజాల కొక్క మొగిఁ ♦ గాలికి బుద్ధులు చెప్పి యార్తులై. 95
క. నానాదిక్కుల కేఁగఁగ, భూనాథులవంశ మెల్ల ♦ భూతలమునఁ దెం
పె నిలిచె వార లెల్లను, జానుగఁ బిలువంగఁ బడిరి ♦ శార్యాతు లనఁగ. 96

వ. అందు ధృష్టుం డనువానికిఁ ద్రిసహస్రతనూజు లుద్భవించిరి. ఆవంశంబు ధార్ష్టకం బనం బరఁగె. నభగుం డనువాని తనయుండు నాభాగుం డన విలసిల్లె. మఱియును. 97

చ. అతనికి నంబరీషుఁ డను ♦ నాత్మజుఁ డుద్భవమందె నాతఁ డ
ప్రతిమబలాఢ్యుఁ డున్నతప♦రప్రజకాలుఁడు దుష్టభీకరుం
డతిమృదుమానసుండు సుజ♦నార్తిహరుండు సుకీర్తిశాలినా
క్షితి నుతికెక్కెఁ దత్సుతుఁడు ♦ చిత్రబలుండు విరూపనాముఁ డై. 98

సీ. వృషదశ్వుఁ డతనికి ♦ బుత్త్రుఁ డయ్యె రథీతరాఖ్యుండు తత్సూనుఁ ♦ డయ్యె వీర
లాంగిరసులు నాఁగ ♦ నవనిఁ జెలంగిరి మనువుదేహమునుండి ♦ మును జనించె
నిక్ష్వాకుఁ డనెడుమ♦హీశుఁ డవ్వానికి బుత్త్రశతంబును ♦ బుట్టె నందు
జ్యేష్ఠుఁ డయ్యె వికుక్షి♦శ్రేష్ఠు లై రబ్బంగి నిమి దండు లనఁగ న♦తులపరాక్ర
ఆ. మాభిరాము లైన ♦ యట్టికుమారకు, లందు శకునిముఖ్యు ♦ లైన యేఁబ
దుగురు రాజు లైరి ♦ ధూతాఘు లుత్తరా, పథసమాఖ్యదేశ ♦ వరమునందు. 99

ఇక్ష్వాకునృపతి తనకొడుకును బరిత్యజించుట.

వ. మఱియు నలువదియెనమండ్రు సోదరులు దక్షిణదేశపరిపాలకు లైరి. వారు ప్రముఖు లనం బరఁగుదురు. ఇక్ష్వాకునరపతి యొక్కనాఁడు వికుక్షి యనునగ్రకుమారుం బిలిచి యిట్లనియె. 100

తే. అష్టకాశ్రాద్ధ మేను జే♦యంగవలయు
నడవికిం బోయి మృగములఁ ♦ గడఁగి చంపి
మాంసమును దెమ్ము భక్తి మై ♦ మత్పితరులఁ
దృప్తిచేయంగవలయు నాఁ ♦ డెంపుమీఱ. 101

చ. పరిసరకాననంబునకుఁ ♦ బార్థివు నాజ్ఞను సైన్యయుక్తుఁ డై
సరగున నేఁగి భూరిమృగ♦సంతతిఁ జంపి శ్రమించి యొక్కచో
ధరణిపుఁ డాఁకలిం గొని ని♦తాంతము బాధితుఁ డై శశాంగమం
దరుదుగఁ దోఁచు మాంసమును ♦ నాతురతన్ గ్రహియించి మ్రింగెఁ దాన్. 102

ఉ. వింటను బాణ మూని యట♦విం జరియించు మృగావళిం గడున్
మంటలు గ్రక్కుచున్నగురు♦మార్గణముల్ పరఁగించి నొంచుచున్
మింట నురల్ నుతింపఁగ న♦మేయభుజాబలు మొప్పఁ జంపి వే
యింటికిఁ జేరె మాంసముల♦నెల్లను సైన్యము గొంచుఁ దోడరాన్. 103

చ. తనయుఁడు మాంసరాశిఁ గొని ♦ తాఁ జనుదేరఁ బితృక్రియార్థ మై

ఘనతరమంత్రపూతమును ♦ గా నొనరింపుఁ డటంచు భక్తిమై
జనపతి యవ్వసిష్ఠముని♦చంద్రుని వేఁడిన నాతఁ డట్ల యౌ
నని తగవొప్పఁ జేరఁ జని ♦ యద్ది పవిత్రము గామి కెంతయున్. 104

ఆ. పలల మిందుఁ గొంత ♦ భక్షితం బయి యుంట, కేమి కారణంబొ ♦ యిట్లు సేయఁ
దగునె యంచు క్రోధ♦మగణితం బయి యొప్ప, ధరణిపతిని గాంచి ♦ తగవచించె.

క. నరవర, మాంస మయోగ్యము, పరీక్షితం బై చెలంగ ♦ భవదాత్మజుఁ డా
తురపడి శశమాంసమ్మును, దొరకొని భక్షించెఁ గాన ♦ దుష్టం బయ్యెన్. 106

క. పితరులకుఁ బెట్టుటకు మును, క్షితిప, భవత్సూనుఁ డేచి ♦ కేవలగర్వో
ద్ధతి మ్రింగెఁ బితృవిదూష్యము, గతి యే మిఁక ననిన మనుజ♦కాంతుం డలుకన్.

చ. తనయునిఁ గాంచి యిట్లనియె ♦ ధర్మవె నీ కిటు చేయఁగా మునీ
శునిపటురోషపాత్రతను ♦ సూరివిదూషత నొందఁ బాడియే
ఘనపితృకార్యమున్ జరపఁ♦గాఁ బలలంబును దెమ్మటన్న నా
వనమునఁ బోయి యెవ్విధిని ♦ భక్షణచేసితివో శశాంగమున్. 108

చ. గురువచనంబు మీఱి మదిఁ ♦ గొంకొకయింతయు లేక యివ్విధిన్
దురునుతనంబుచే నెటుల ♦ దొంగిలి తట్లగుటన్ గుమార, నా
పరిసరమందు నుండుటకుఁ ♦ బాత్రత నొందఁగఁ జాల వేఁగు మీ
వరసి నివాసయోగ్య మగు♦నట్టిమహాస్థలి కంచుఁ బల్కినన్. 109

వ. శశాదుం డగువికుక్షి గురువచనచోదితుం డై వెడలి ధరణీతలం బెల్లఁ గ్రుమ్మరి యయోధ్యాపురంబున కధిపతి యై రాజ్యంబు పాలించుచుఁ దద్దోషంబున శకృన్మూత్రాదిసంకలితదేహుం డై కాలధర్మంబు నొందె. కావున నెవ్వరేని యీయాఖ్యానంబు విని యవిధిగఁ బలలభక్షణంబు సేయకుండు నది. మాంసభక్షణంబు సేయునాతం డూర్ధ్వలోకంబునఁ దజ్జంతువునకుఁ దా నాహారం బగు.

తే. అతని కొడుకు కకుత్స్థుండు ♦ హరిహయుండు
పూర్వమాడీబకంబున ♦ భూరిసంగ
రంబు జరగంగ వృషభ మై ♦ రాక్షసవధ
సేయఁ బ్రార్థింప మూఁపుపైఁ ♦ జేరి నృపతి. 111

క. దురమున సరివీరుల వే, పరేతరాట్పురికిఁ బంపి ♦ భవ్యయశంబున్
ధరణి వెలయింపఁ జేసెను, సుర లెల్లఁ గకుత్స్థుఁ డనిరి ♦ శుంభద్భణితిన్. 112

తే. అతనితనయుండు పృథు వను ♦ నతఁడు పటులుఁ
దత్తనూజుండు దృషదశ్వుఁ ♦ డుత్తముండు

వాని కార్ద్రుండు కొమరుఁ డ♦వ్వానితనయుఁ
డయ్యె యువనాశ్వనరపతి ♦ హారికీర్తి. 113

సీ. యువనాశ్వభూజాని ♦ కొనర శ్రావస్తుఁ డుద్భవమందె నతఁడె శ్రా♦వస్తి యనెడు
పురమును నిర్మించె ♦ భూజాని కతనికి బృహదశ్వుఁ డనువాఁడు ♦ వెలసెనుతఁడు
కువలాశ్వుఁ డాతని ♦ కొడు కాతఁడే ధుంధు వధచేత భూస్థలి ♦ వఱలె ధుంధు
మారుండు నా విని ♦ మౌనులు కథకుతో విన వేడు కయ్యె నా♦విపులచరిత

ఆ. మెట్లు ధుంధునాము ♦ నిమ్మహీపతి చంపె, యుద్ధ మెట్లు పొసఁగె ♦ నిద్ధచరితు
గాథ వినిన దుష్ట ♦ కర్మముల్ పాయవే, యనిన సూతుఁ డిట్టు ♦ లనియెఁ బ్రీతి.

కువలాశ్వుండు ధుంధువధ చేయుట.

చ. ఇరువదియొక్కవేలు ధర♦ణీశునకుం సుతు లుద్భవిల్లి రా
ధరణిపు లెల్లవిద్యలను ♦ ధర్మగుణంబున మేలుబంతు లం
నురుచిరకీర్తిఁ గాంచి రణ♦శూరవరేణ్యులు నై సదా మహా
ధ్వరము లొనర్చుచుం వెలసి ♦ వర్ణన కెక్కిరి సర్వదిక్కులన్. 115

క. అంతట బృహదశ్వమహీ, కాంతుఁడు కువలాశ్వుఁ దనయుఁ ♦ గమ్రగుణుని స
త్సంతతి గలవానిని భూ,కాంతుని నొనరించి వనికిఁ ♦ గడుఁ దమి నేఁగెన్. 116

చ. వనమున కేఁగునాన్నృపతి♦వర్యు నుతంకమునీశుఁ డప్పుడి
ట్లనియె మహీశ, యివ్విధి ధ♦రావనముం బెడవాసి పోవఁగాఁ
జన దిఁక నిల్వుమీ మదిని ♦ శంక యొకింతయు మాని రాజ్యముం
గొనకొని యేలవయ్య యొక ♦ కోరిక గల్గెడు దానిఁ దీర్పుమా. 117

చ. విను మది యేమటన్న నొక ♦ వీరుఁడు మామకసన్నివాసమం
దనుపమవిక్రమాఢ్యుఁ డొగి ♦ హాటక శైలసమీపవార్ధి చెం
తను ఘనవాలుకాస్థలిని ♦ దర్పము పొంగ వసించు నాతఁడుం
దనుజుఁడు దేవతాతతికిఁ ♦ దాన విభుండ నటన్న యెన్నికన్. 118

తే. వాలుకాంతరమందుండి ♦ బాహువీర్య
మలర మధుదానవునిసూనుఁ ♦ డైనధుంధు
వలరుచుండును లోకమ్ము ♦ లన్నియుఁ జెడఁ
దపము సల్పుచు లో నుండు ♦ ధరణివర్య. 119

చ. విడుచు మహీశ, యూరుపుల ♦ విహ్వల మంది చలించుఁ జూవె యీ
పుడమి, వనాళితోడ; నొక♦భూమియె కాదు నభంబు ఘూర్ణిలుం

గడువడి నేఁట నేఁట నిటు ♦ కావర మూని యతండు చేయు న
వ్వెడగయుధూళి సూర్యతను♦వుఁ దగఁ గప్పి యొసంగుఁ జెల్లుగన్. 120

తే. ఏడుదినములు భూకంప ♦ మెసఁగు నొక్క,సారి నిశ్వాసమూదను♦జనుతుఁ డేచి
విడువ ; నిశ్వాసవహ్ని యు♦వడిగమంట, లెగయనేతెంచు భరియింప♦నెట్టు లగును.

క. భరియింపఁ జాల నే నిఁక, ధరణీశ, మదాశ్రమంబుఁ ♦ దగ దని మానన్
స్ఫురియింపదు మదిఁ గావున, హరింపు మలదానవేంద్రు ♦ నతిశౌర్యమునన్. 122

క. హిత మగులోకంబుల కీ, విత మొనరుప నట్లు గాన ♦ వేగమ యతనిన్
శితశరములఁ బొలియింపుము, క్షితినాథ, మహీవిభుండ ♦ శ్రీపతి యనఁగన్.

చ. అతనివధంబుచే జనులు ♦ హర్షముఁ గాంతురుగాక లోకసం
తతు లొగి హాయి చెంది విత♦తం బగుతావకకీర్తి నెంతయున్
సతతము నిల్పుఁగాక శ్రుతి♦సంతతి చెప్పినచొప్పు దప్ప కు
న్నతి మెఱయంగ నోధరణి♦నాథ హరింపుము దైత్యనాయకున్. 124

ఉ. వాని వధింప నీవె భువి ♦ వాసికి నెక్కినబాహువీర్యమున్
బూనిన వాఁడ వివ్విధము ♦ పూర్వము చక్రి వచించె నిమ్మైఁ
గాన నరేశ లన్యులు న♦ఖండభుజాబలశాలు రయ్యు నా
దానవుశక్తి నార్పుటకుఁ ♦ దాము సమర్థులు గారు భూవరా. 125

చ. దనుజుఁ డమానబాహుబల♦దర్పితుఁ డొటఁ గనుంగొనంగ రా
దనితరసాధ్యబాహుబల ♦ మారయ నీమెయిఁ దోఁచుచున్న దో
జనవర, దేవదానవు ల♦శక్తులు వాని వధింప నంచు న
మ్మునివరుఁ డూని పల్క విని ♦ భూపతి యెంతయు భక్తియుక్తుఁ డై. 126

చ. తనయునిఁ బిల్చి ప్రేమ దగ ♦ దానవురీతి వచించి హానితో
ననియె మహాత్మ, నావలన ♦ నన్నిశరంబులు గొన్న వాఁడు మీ
వనువున నాకుమారుఁడు వి♦భగ్నశరీరునిఁ జేయుఁ గ్రూరుఁ డా
దనుజుని; ధుంధుమారుఁ డన ♦ ధాత్రి నెసంగెడు వీఁడు మీకృపన్. 127

తే. అనుచుఁ బుత్త్రుని మునితోడ ♦ ననిపి తాను
దపము సేయఁగ వేడ్కమై ♦ ధన్యచిత్త
మలరఁ జనియెను గువలాశ్వుఁ ♦ డప్పు డేక
వింశతిసహస్రసుతులతో ♦ వెడలి చనియె. 128

చ. దితిసుతుపైఁ జనంగఁ గని ♦ దేవవిభుండు కుశేశయాక్షుఁ డా
దృతి మెఱయంగ నానృపతి ♦ దేహముఁ జొచ్చె మునీంద్రుప్రార్థనన్

హిత మొనరించువేడుక న♦హీనరవం బొకఁ డుద్భవిల్లె భూ
పతి ప్రియమందు చుండఁగ న♦భస్స్థలసీమ నుదారమై కడున్. 129

ఆ. ఇతఁడు ధుంధుమారుఁ ♦ డిప్పుడె యగు వీని, కింతనుండి నామ ♦ మిదియె పరఁగు
ననుచు రవము గలుగు ♦ నంత దేవతలెల్లఁ, బూలు చల్లి నృపతిఁ ♦ బొగడిరి తమి.

సీ. దేవదుందుభు లెల్ల ♦ భావిఫలంబు శుభం బంచుఁ దెల్పెడు♦భంగి మ్రోయ
నరపతి యంతఁ ద♦నయులకు నంబుధితీరవాలుకరాశిఁ ♦ దెంపు మీఱఁ
ద్రవ్వఁ డంచని చెప్ప ♦ దర్ప ముప్పొంగ వా రట్టులు చేయంగ ♦ నచటఁ బశ్చి
మం బగుభాగమ్మ♦నం బర్వతోపమాకారంబుతోడ రా♦క్షసుఁడు దోఁచెఁ

తే. గాయ ముప్పొంగఁ గ్రూరరా♦క్షసుఁడు లవన
వహ్ని రాజకుమారుల ♦ వరుసఁ గాల్చి
జలముఁ జొచ్చెను యోగంపు ♦ బలము కలిమి
మువురు మిగిలిరి భూపతి♦ముఖ్యసుతులు. 131

చ. తనయులచావుఁ గాంచి నిజ♦దర్పము పొంగఁగ వారిదేహుఁ డౌ
దనుజుని యోగశక్తి గత♦దర్పునిఁ జేసి హరించెఁ బ్రాణముల్
తనువునఁ బర్వతంబువలె ♦ దానవుఁ డొప్పె నరేంద్రుఁ డవ్విధం
బును గనఁ జేసె మౌనికిని ♦ భూతభయంకరతీవ్రమూర్తితోఁ. 132

తే. అప్పు డుత్తంకుఁ డారాజు ♦ నద్భుతముగ, శక్తిఁ గొనియాడి యక్షయ♦త్వంబు శత్రు
విజయమును ధర్మరతియుఁ ద్రి♦విష్టపమున, సతతవాసంబు వరముగ ♦ నరగనిచ్చె.

వ. గతపుత్రు లక్షయలోకసుఖంబులు గలుగున ట్లనుగ్రహించె. ధుంధుమారునిపుత్రులు హతశేషులు మువ్వురందు నగ్రజుండు దృఢాశ్వుండు భద్రాశ్వకపిలాశ్వులు తత్సోదరులు. దృఢాశ్వతనయుండు హర్యశ్వుండు. తత్సూనుండు నికుంభనామకుండు. సంహతాశ్వుండు తదాత్మజుండు. కృశాశ్వాకృతాశ్వులు సంహతాశ్వుని కొడుకులు. అందు జ్యేష్ఠునిపత్ని హైమవతి యగుదృషద్వతి. ఆమెకుఁ బ్రసేనజిత్తుదయించె. అతనికి యువనాశ్వుండు గలిగె. అతనిపత్ని ధర్మగుణగరిష్ఠ యగుగౌరి యయ్యె. ఆమె భర్తచే ననుమతింపఁబడి బాహుదానది యయ్యె. ఆమెకొడుకు గౌరికుండు చక్రవర్తి యయ్యె. యువనాశ్వతనయుండు మాంధాత యనువాఁడు సకలలోకవిశ్రుతుండై పరఁగె. ఇతనిరాజ్యంబు మహర్షులచే నిట్లు వర్ణింపఁబడియె సవ్విధం బెఱింగించెద నని సూతుండు మునుల కిట్లనియె. 134

చ. ఖరకరుకాంత[illegible]తదస్తకగ ప్రసరించు జగంబునందు భా

న్కరుఁ డుదయించు నెచ్చటఁ ద♦గం గనరాక మఱుంగు నెందు నా
ధరణి సమస్త మాన్యపతి ♦ దార్కొని రక్షణసేయుచుండు ని
ర్జరనుతశౌర్యసారుఁడు న♦రాతిభయంకరుఁ డున్నతుండు నై. 135

తే. అతనిభార్య పతివ్రత ♦ యనదృశాంగ, సౌష్ఠవంబునఁ దనరారు ♦ శౌర్యశాలి
యైనశశిబిందుభూపతి ♦ యనుఁగుఁబుత్త్రి, బిందుమతి నా జగంబున♦ వెలయుచుండు.

చ. తనయులఁ గాంచె నానృపతి ♦ తత్ప్రియభామినియందు ముప్పురన్
వినయవివేకధుర్యులను ♦ విస్తృతశౌర్యుల నంబరీష నా
ముని బురుకుత్సు వారి గుణ♦ముఖ్యుని నమ్ముచుకుందు; నంబరీ
షునినతి వర్మదాహ్వయయు ♦ శూరుఁ గుమారునిఁ గాంచె నుత్తమున్. 137

తే. అతఁడు సంభూతినామకుఁ ♦ డతనిపుత్త్రిఁ
డయ్యె ననరణ్యభూపతి♦ యతఁడె సంక్రి
కంఠవినిహతుఁ డయ్యె భూ♦కాంతుఁ డతఁడు
గాంచె హర్యశ్వుఁ డనెడుభూ♦కాంతు నొకని, 138

వ. సుమతి తత్సుతుండు. త్రిధన్వుం డతనికిం గలిగె. త్రయ్యారుణి తత్తనయుం డయ్యె. సత్యవ్రతుం డతనికొడు కతండు కామాతురుం డై విదర్భనరపతిభార్యను బలవంతంబుగ హరించి వివాహంబు సేసికొనుటయు నట్టియకృత్యంబునకోర్వక తండ్రి త్యజించె. విడుచునప్పుడు క్రోధతామ్రాక్షుం డై త్రయ్యారుణి వీఁడు సంహరింపఁబడుఁగాక యనియె నప్పు డాసత్యవ్రతుం డెందుఁ బోవలయు నని యడిగినఁ దండ్రి నీవు చండాలురం గూడి వర్తింపు మని పురంబు వెడలించె. వసిష్ఠుం డవ్విధంబుఁ గాంచి యూరకుండె నంతఁ గొడుకు చండాలనివాసంబు చేరువ నివసించె. అతనిదండ్రి యడవుల కేఁగె. ఆదేశంబున ద్వాదశాబ్దంబులు వృష్టి గలుగదయ్యె నప్పుడు. 139

సత్యవ్రతుండు త్రిశంకు వగుట.

తే. విశ్వ మెఱియ గాధేయము♦నిప్రవీరుఁ, డట్టికాలంబునందు భా♦ర్యలను విడిచి
సాగరానూప దేశసం♦చారి యగుచుఁ, దపము సల్పుచు నుండె ని♦త్యవ్రతముల.

చ. అతనివధూటి మధ్యము ని♦జాత్మజుకంఠముఁ బట్టి నన్ను నా
పతి విడనాడెఁ బ్రోవఁ దగుఁ ♦ బాపవుఁగాలమునందు నంచు ని
శ్చితమతి యై తగం బలుకఁ ♦ జింతిలి యాతఁడు సోదరద్వయం
బు తనకు ద్రవ్య మాటఁ దగ ♦ బుద్ధిఁ దలంచి విచారచిత్తతన్. 141

తే. ధేనుశతమున కమ్మునఁ ♦ దెలిసి నృపతి
తనయుఁ డైనసత్యవ్రతుఁ ♦ డనునయించి
పుత్త్రికంఠంబుఁ బట్టిన ♦ పొలఁతిఁ గాచె
మునికిఁ బ్రీతియుఁ గరుణయుఁ ♦ దనరు ననుచు. 142

వ. విశ్వామిత్రద్వితీయపుత్త్రుండు గాలవుం డనం బరఁగె. మునిపత్నిని జక్కఁగ నతండు భయభక్తికఘణలు మెఱయ నరణ్యమృగంబులం జంపి పోషించుచుఁ దండ్రినియోగంబునఁ బండ్రెండుసంవత్సరంబులు నియతవ్రతుం డై యుండె. అయోధ్యాపురంబును దద్రాజ్యంబు నంతఃపురంబును వసిష్ఠమునిచంద్రుండు పాలించుచుండె నంత. . 143

తే. దైవవశమున భూపతి ♦ తనయుఁ డవ్వసిష్ఠమునిపైనిఁ గోపంబుఁ ♦ జెందియుండెఁ
గాన నాతనితండ్రి తఱి ♦ గాననముల, కనుపువేళ నివారింపఁ ♦ డయ్యె మౌని.

సీ. మఱియు విదర్భేశు ♦ మానిని హరియించునప్పు డుద్వాహమ♦హంబునందు
సప్తపదీనామ ♦ సంస్కార మగుచుండ గ్రహియించెఁ గావునఁ ♦ గలుగదఘము
ముని యివ్విధంబును ♦ బుద్ధిఁ దలంపక యాగ్రహం బూన నే♦మని తలంచి
క్రోధంబు విడువక ♦ కుందుచుండె మునీంద్రుఁ డతులతపోనిష్ఠ ♦ నలరుచుండెఁ

తే. దండ్రిగురువులపైని గ్రో♦ధంబు గలుగు
టపుడు ద్వాదశవర్షంబు♦ లవనివృష్టి
గలుగకుండె శతక్రతుఁ ♦ డలిగి యాజ్ఞ
చేయ కుండిన కతమునఁ ♦ జిత్రభంగి. 145

క. నరపతి విడిచెను గావున, ధరణీశసుతుం గొనంగఁ ♦ దగ దని ముని యా
కరణిఁ ద్వాదశవర్షము, లురునిమఁ దపంబు చేసె ♦ నుద్యమ మలరన్. 146

తే. ద్వాదశాబ్దంబు లేఁగిన ♦ ధరణిఁ బూనఁ, జేయువాఁడ నటంచని ♦ చిత్తమందుఁ
దలఁచె మౌనియు నరపతి♦తనయుఁ డద్ది, యెఱుఁగఁ డిద్దియె విధివశ♦మెన్నఁబడును.

క. క్షితి వృష్టి లేమి మూఁనము, క్షితినాథున కొదవదయ్యెఁ ♦ జింతిలి యొకనాఁ
డతఁడు మునిహోమధేనువు, నితరాలభ్యంబుఁ గాంచి ♦ యెంతయుఁ ద్వరతోన్.

క. మునియందున్నమహాగ్రహ,మున మోహంబునను క్షుధను ♦ మునుకొని గోవుం
దనకర్మవశమునం జం,పెను సత్యవ్రతుఁడు చోర ♦ వృత్తి యెసంగన్. 149

శా. గోమాంసంబు నతిప్రియంబున క్షుధా ♦ క్రోధంబుఁ జల్లార్ప వి
శ్వామిత్రాత్మజయుక్తుఁ డై తినియె నా ♦ త్మానాథపుత్త్రుండు గో
వీమాడ్కిన్ వధియింపఁగాఁ బడుట మౌ♦నీంద్రుండు చింతించి నీ

యీమూర్ఖ మరలఁ గ్రహింపఁ దగదం ♦ చెంతేఁ గ్రుధాపూర్ణుఁ డై. 150

చ. పలికె వసిష్ఠమౌనిపతి ♦ పార్థివపుత్త్రి, దురాత్మ, ధేనువుఁ
ఖలమతివై వధించితివి ♦ గావున నారక మొందువాఁడ; వీ
వలజనకాజ్ఞ మీఱుటయు ♦ నర్హము గా దని యెంచ కర్మిలిం
బలలము సంగ్రహించుటయుఁ ♦ బాయని శంకువు లివ్వి నీ కొగిన్ 151

వ. శంకుత్రయంబు గలుగుటఁ ద్రిశంకు వనం బరఁగుము. దురాత్ముండవు చీ పొమ్మని విసర్జించె నంత. 152

చ. తనయులభార్యలం గడఁగి ♦ ధర్మువు దప్పక కాచు చెంచి యు
మునిపతి గాధిపట్టి వర♦ముం గొను మిచ్చెద, రాజపుత్త్రి! నీ
కనినఁ ద్రిశంకు విట్లనియె ♦ నల్లన నీతనువుఁ ధరించియే
చనియెద స్వర్గసీమకు వి♦శంకటవృత్తి సురల్ నుతింపఁగన్. 153

చ. అన విని ద్వాదశాబ్దములు ♦ హా యని భూతతతుల్ తపింప ని
ల్చినయలకామబాధఁ గని ♦ చిత్తము తత్తఱపాటు నొందఁగా
జనకునిరాజ్యభారముఁ ద్రి♦శంకువుఁ బూనఁగఁ జేసె గాధినం
దనుఁడట మీఁద భూపతి ము♦దంబును బొందుచుఁ దన్ను వేఁడినన్. 154

క. సురలు వసిష్ఠుఁడు గనఁగ న, శరీరముగ నాత్రిశంకు ♦ జగతీశ్వరునిన్
సురపురిఁ బొందఁగఁ జేసెను, బరమతపోమహిమ గాధి♦పట్టియుఁ బూన్కిన్. 155

క. మునులార! యీచరిత్రం, బునఁ బౌరాణికులు శ్లోక♦మును జెప్పిరి దా
నిని మీకుఁ దెలియఁ జెప్పెద, జనపతిని వసిష్ఠశాప♦సంతప్తాత్మున్. 156

తే. స్వర్గ మొందించె నాభూమి ♦ వరుఁడు దివిని
నిర్జరులతోడఁ గూడి యం ♦ దూర్జితఘన
పుణ్యవశమున సుఖములఁ ♦ బొందు చుండె
నవల వినుఁ డన్వయక్రమ ♦ మద్భుతంబు. 157

సీ. ఆత్రిశంకుమహీశు ♦ ననుఁగుబత్ని యొనంగెఁ గైకయాత్మజ, పుణ్య♦కలితచిత్త
సత్యరతాహ్వయ ♦ చారుశీలుని హరిశ్చంద్రనామకుఁ బుణ్య♦శాలి సుతుని
గాంచెఁ ద్రైశంకవ♦ఖ్యాతి నాతఁడుగాంచి రాజసూయాఖ్యాధ్వ♦రమునఁ బొందె
సమ్రాట్టనెడు పేరు ♦ క్ష్మాపతి రోహితుం డనెడుకుమారకు ♦ ననఘుఁ గనియె

తే. వతఁడు హారితుని గనియె న ♦ య్యాత్మజుండె
చంచు వనఁబడు నాఘన ♦ సత్త్వశాలి
కనియె వినయానుదేవులఁ ♦ దనయవరుల
వినయుఁ డద్భుతకీర్తి యై ♦ వెలసె నవని. 158

వ. అతండు రురుకుం డనుకుమారుం బడసె. అతనికొడుకు బాహునామకుం డా
తండె హైహయ, తాలజంఘ, శక, యవన, కాంభోజ, పహ్లవ, పారదులతో
యుద్ధమొనరించి వ్యసనమొందె. సగరుం డాబాహుపుత్త్రుండు హైహయా
దులచేఁ దఱుమఁబడి యాసగరుండు భృగుమునియాశ్రమంబునకుం బాఱి య
తని శరణంబు నొంది యాగ్నేయాస్త్రం బాతఁ డనుగ్రహింపఁ దదస్త్రప్రభా
వంబున స్వదేశంబున కరిగి వైరుల నడంచె నని చెప్పుటయు మౌను లిట్లనిరి.

సగరుండు హైహయాదిరాజులం దోలుట.

మ. సగరుం డెట్లు జనించెనో గరముతో ♦ క్షాత్త్రైకశీలంబుతో
జగతిం బ్రస్తుతిఁ గన్న రాజవరులఁ ♦ శంకింప కేరీతి నీ
చగతిం బొందఁగఁ జేసెనో తెలుపుమీ ♦ సంతోష మేపార నాఁ
గఁ గథామూలవిదుండు సూతుఁ డనియెం ♦ గౌతూహలస్వాంతుఁ డై. 160

చ. వినుఁడు వచింతు హైహయులు ♦ వీరులు రాజ్యమదాంధు లైన యా
ఘనతరవీర్య తాళకులు ♦ గాఢపరాక్రమయుక్తు లైనరా
జనికరయుక్తు లౌ యవన♦జాతులు పహ్లవముఖ్యు లైనవా
రనితరసాధ్యశక్తు లొగి ♦ నందఱు రోషపరీతచిత్తు లై. 161

తే. చుట్టుముట్టిన వైరుల ♦ శూరవరుల
కోహటింపఁగ పోరాడ ♦ నోప కట్టి
బాహుభూజాని రాజ్యంబు ♦ వదలి తపము
సల్పఁ గానకుఁ బోయెను ♦ జాయఁ గూడి. 162

చ. వనమున కేఁగి యచ్చటఁ ద♦పశ్చరణంబున నుండి యొక్కనాఁ
డనుచరహీనుఁ డౌట నలి♦లాదృతిఁ దాఁ జనె వృద్ధుఁ డౌట న
మ్మనుజవరుండు దుర్బలత ♦ మార్గమునం బడిపోయె భర్త పో
యిన తెరువుం గనుంగొనుచు ♦ నింతియు గర్భిణి యేఁగెఁ జింతతోన్. 163

తే. కృత్రిమవిషంబు గర్భంబు ♦ కీడు నొందఁ
బెట్టియుండె సపత్ని య ♦ వ్వెలఁది యెఱుఁగ
దవ్విధం బంత నాతన్వి ♦ యటవి నరయు
చరిగి మృతభర్తృదేహంబు ♦ సచటఁ గాంచి. 164

క. చితిఁ బేర్చి దానిపైఁ దన,పతి నునిచి స్వదేహ మగ్ని♦పావితమునుగా
వతి చేయ నెంచి యుండఁగ, నతివేగమ వచ్చె నౌర్వుఁ ♦ డటవీస్థలికిన్. 165

క. కరుణాన్వితచిత్తుం డై, వరశుధరుం డామె నగ్నిఁ ♦ బడు దాని వచ

న్స్ఫురణన్ వారించి పడిన్, దరుణిం గొని యాశ్రమంబుఁ ♦ దగఁ జేరి సతిన్. 166

క. సోదరివలెఁ బోషించుచు, నాదరమ్మున మాటలాడి ♦ యార్తినడఁచుచున్
వాదములఁ బ్రొద్దు పుచ్చుచు, మోదమ్మున గడిపెఁ గాల♦మును నొకరీతిన్. 167

చ. గరమును గూడి పుత్త్రికుఁ ద♦ఖండతరప్రభ గ్రాల వెల్వడం
దరుణి ప్రమోదమంద శుభ♦ధామముహూర్తమునందుఁ బ్రీతి మైఁ
బరశుధరుండు శాస్త్రవిధి ♦ భాసిలుచుండఁగ జాతకర్మమున్
జరపి గరంబుతోడుత ని♦నంగుటచే సగరాహ్వయం బిడెన్. 168

చ. క్రమముగ వృద్ధి యయ్యెఁ బర♦రాజభయంకరుఁ డక్కుమారుఁ డు
ర్వమహిత తేజ మొప్ప ముని♦బృందముఁ బ్రీతి నుతింప నంత వే
దములు తదంగముల్ నిఖిల♦తంత్రము లాతనిఁ బొందె భార్గవుం
డమితకృపన్ పఠింప సక♦లాస్త్రము లాతని చెంత రాజిలెన్. 169

తే. పరశురామాజ్ఞఁ గొని నర♦వరుఁడు సకల
శస్త్రచ్ఛాపంబులను బూని ♦ శకయవనులఁ
బారదులను గాంభోజులఁ ♦ బహ్లవులను
బోర హరియింప దృఢబుద్ధిఁ ♦ బూని యపుడు. 170

చ. అరితతిఁ జుట్టుముట్టి నిశి♦తాస్త్రములం బరఁగించి నొంచినన్
శరముఖజీర్ణగాత్రు లయి ♦ శత్రువు లప్డు వసిష్ఠమౌనినిన్
శరణము వేఁడినన్ మునియు ♦ క్షత్త్రియవర్యులఁ గాంచి నిర్భయ
స్ఫురణ నెసంగుఁడీ యనుచు ♦ శుంభదభంగుర వాక్యరీతిచేన్. 171

ఆ. అభయ మొసఁగి సగరు ♦ నరిభయంకరుఁ జూచి, నాదునాజ్ఞఁ బూని ♦ నయవిదుండ
వగుట వీరిఁ జంప ♦ కభయం బొసంగుము, సూర్యవంశవార్ధి ♦ సోమ యనిన.

మ. గురువాక్యంబుఁ దలంచి శత్రుతతి పైఁ ♦ గోపించి తా మున్ను ని
ర్భరదర్పంబునఁ జేసినట్టి ప్రతినన్ ♦ భావించి యీరెండు నే
కరణిన్ సార్థక మౌనొ యవ్విధముగాఁ ♦ గావింప నూహించి నీ
తిరతిన్ బొందినచిత్త మొప్పఁ గడును♦ద్దీప్తప్రభావంబునన్. 173

సీ. శకభూమివిభులశీ♦ర్షమునందు సర్ధంబు ముండంబుగాఁ జేసి; ♦ గండుమిగులు
యవన కాంభోజ రా♦జ్యాధిపశీర్షముల్ ముండంబులం జేసి ♦ మొనసి పార
దాధినాథుల నెల్ల ♦ నరసి విముక్తకేశులఁ జేసి పహ్లవ ♦ శూరవరుల
శ్మశ్రుహీనులఁ జేసి ♦ చంపక విడిపించె నంత్యక్తకర్ములై ♦ క్షత్త్రాధినాథు
తే. లెల్ల జగమున వేదవి♦హీను లగుచు, శూద్రజాతులఁ బోలి వి♦శూన్యపారు

మములఁ బాఱిరి సగరభూ♦జాని యిట్లు, విజయుఁడై రాజ్యమెల్లఁ దా♦వృద్ధిపఱచె.

వ. అంత సగరుండు వాజిమేధంబు సేయం బూని యశ్వంబును విడువ నది పూర్వదక్షిణసముద్రమధ్యప్రాంతంబున నపహృతం బయ్యె. దాని నరయఁ గొడుకు లం బనిచిన వార లందుఁ గానక భూతలంబుం ద్రవ్వి యందు నాదిపురుషుండును, నారాయణుండు నగు కపిలమునిం గాంచి తత్క్రోధానలంబునఁ బడి భస్మమై రందు బర్హికేతు సుకేతు ధర్మరథ పంచజను లను నైదుగురు మిగిలి హరిం బ్రార్థింప వారివంశం బక్షయం బగునట్లును, వాజిమేధంబు సాంతం బగునట్లును సమసినవారి కెల్లఁ గాలాంతరంబున స్వర్గవాసంబు గలుగునట్లు ననుగ్రహించి సముద్రునిం బిలువ నాతం డశ్వసహితుం డై వచ్చిన నీవు సాగరం బనం బరఁగుమని యూఱడించి యంతర్హితుం డయ్యె. సగరుం డాయశ్వంబును గొని పోయి యధ్వరంబుఁ బూర్తిచేసి శతక్రతువు లొగి నొనరించె. సగరపుత్త్రు లఱువదివేలు దగ్ధు లయ్యును నారాయణానుగ్రహంబు వడసి రనుటయు మును లిట్లనిరి. 175

సగరవంశవివృద్ధి.

క. విన వేడుకయ్యె సగరుని, తనయులు పెక్కండ్ర దెట్లు ♦ తనరారిరొకో
మునిశాపంబున నీల్గుట, కును హేతు వదేమొ చెపుమ ♦ కోరిక మీఱఁగన్. 176

క. అనవుడు సూతుం డిట్లను, మునినాయకులార! సగరు ♦ ముదిత లిరువు రం
దును జ్యేష్ఠసాధ్వి కేశిని, యనఁ దగును విదర్భరాజు ♦ నాత్మజసుండీ. 177

తే. పరమధర్మిణి ద్వితీయ♦పత్ని యది య, రిష్టనేమికుమారిక ♦ ప్రియహితవచ
నయును బ్రతి లేనియట్టిసౌం♦దర్యదేహ, వారి కిరువుర కౌర్వుండు ♦ వరములిచ్చె.

చ. ఒకతె గనుం గుమారు సుగు♦ణోజ్జ్వలు సాధు జనప్రశంస్యు వే
ఱొకతె సహస్రషష్టితన♦యోత్కరముం వర మిద్దియే యటం
చకలుషబుద్ధి యౌర్వముని ♦ యన్నలమిన్నలఁ గాంచి పల్క నం
దొకతె విదర్భరాజసుత ♦ యొక్కనిఁ బుత్త్రునిఁ గోరెఁ బ్రీతితోన్. 179

తే. సుమతి యఱువదివేలను ♦ గొమరుల మదిఁ
గోరె నంతటఁ గేశిని ♦ కొడుకు నొకని
వంశవర్ధనుఁ గనియెఁ బా♦వనమనీషుఁ
డై నయసమంజసుండు నా ♦ నలరెఁ బృథివి. 180

సీ. సుమతియు గర్భతుం♦బము గాంచె నందుండి యఱువదివేలసం♦ఖ్యగలతనయు
లావిర్భవించి రా♦జ్యమయకుంభంబుల నవమాసముల కంత ♦ నరవిభుండు

తనయుల నందఱఁ దగినట్లు పోషింప యౌవనంబున వార లలరి రొకట
ననమంజసుండు మహాబలశాలి యై పౌరాహితుం డయి పరఁగుటఁ గని

తే. తండ్రి నగరంబు వెడలించె ధర్మబుద్ధి
నతనికొడు కంశుమంతుఁ డహార్యశౌర్య
శాలి యతఁడు దిలీపభూజానిఁ గనియె
నాతఁడు భగీరథునిఁ గనె ననఘమతిని. 181

చ. మురహరుపాదసంభవ సమూల్యనిజప్రతిభావిశేష ని
ర్జరనుత గంగ భూస్థలికి శంభుకృపన్ దగఁ జేర్చె నాతఁడే;
వరఁగెఁ దరంగసంఘములఁ బావనశైవలినీవతంస మా
ధరణిపతీంద్రుపుత్త్రి యయి ధాత్రిఁ బ్రశస్తిని గాంచి యెంతయున్. 182

క. అతనికి శ్రుతుండు తనయుం, డతఁడును నాభాగుఁ డనెడు నాత్మజుఁ గనె నా
క్షితినాథుఁ డంబరీషు ను, కృతనిధినిం గనియెఁ జారుకీర్తిని ఘనునిన్. 183

చ. ధరణినమస్త మాన్యపవతంసుని బాహువులందె నిల్పి దు
స్తరగురుతాపహీన యయి శాశ్వతసౌఖ్యము నొందఁ జాలె వీ
ర్యరమణుఁ డాత్మజన్ము నయుతాయువుఁ గాంచె నతండు ప్రీతితో
వరసగుణాభిరాముఁ డయి శాశ్వత కీర్తి నెసంగ భూస్థలిన్. 184

తే. అతఁడు ఋతుపర్ణుఁ గనియె నయ్యవనివిభుఁడె
యక్షహృదయాదివిద్యలయందు మేటి
నలమహీజానిసఖుఁ డయి యిలఁ జెలంగె
సర్వకాముండు గలిగె భూజానివలన. 185

వ. నలనామభూపతు లిరువు రని పౌరాణికులు వచింతురు. వీరసేనసుతుం డొక్కఁ
డనియు వేఱొకండు నలనామంబు గలభూపతి యనియు నెఱుంగుఁడు. ఋతు
పర్ణపుత్త్రుండు సర్వకామాహ్వయుం డతనికొడుకు సుదాముఁ డతని పు
త్త్రుండు సౌదాసుం డతఁడు కల్మాషపాదుం డనం బరఁగె. అతనికళత్త్రంబు
నందు వసిష్ఠుం డశ్మకునిఁ గలుగఁ జేసె. అతఁడు మూలకుం గాంచె. అమ్మూ
లకుండు పరశురామభయంబున స్త్రీసహితుం డై వివస్త్రుం డై తన్ను రక్షిం
చుకొనియెఁ గావున నారీకవచుం డనం బరఁగె. వాఁడు శతరథునిఁ బుట్టించె.
వాఁ డిడబిడుం దనుకొడుకుం గనియె. కృశకర్మ యానృపతనయుం డతఁడు ది
లీపుం గనియె. వాఁడు ఖట్వాంగు డనఁ బరఁగె. అతండె స్వర్గంబునుండి మరల
దేహంబునం బ్రవేశించి ముహూర్తమాత్రంబు వసియించి సత్యవాక్యంబుల

స్వాభిప్రాయంబుఁ దెలిపె. ఆనరపతికి దీర్ఘబాహుండును, వానికి రఘుభూపాలుండును గలిగిరి. రఘు వజునిం గాంచె. వాఁడు దశరథునిఁ గనియె. దశరథుండు రామునిఁ గనియె. రాముని సోదరులు భరతలక్ష్మణశత్రుఘ్ను లైరి. అందు శత్రుఘ్నుండు లవణాసురుం జంపి మధురాపురంబు నేలె. శత్రుఘ్నతనయులు సుబాహుశూరసేను లనం బరఁగిరి. వారు మధురాపురంబును బాలించిరి. అంగదచంద్రకేతువులు లక్ష్మణపుత్త్రులు. వారు హిమవత్పర్వత ప్రాంతదేశంబులం బాలించిరి. అంగదాపురం బంగదుండు పాలించె. చంద్రచక్రపురంబు చంద్రకేతునకు రాజధాని యయ్యె. తక్షపుష్కరులు భరతసూను లైరి. గాంధారదేశంబు తదధీనం బయ్యె. తక్షశిల యనునగరంబు తక్షపాలితం బై వెలింగె. పుష్కరావతి పుష్కరాధీనం బై తనరారె. మఱియును. 186

రామాయణకథాసంగ్రహము.

తే. రామచరితంబు నిట్లు పౌ♦రాణికులు వ
చింతు రాతండు వైరిజ♦నాంతకుండు
మితహితవచస్కుఁడు కృపాన♦మీహితమతి
దీర్ఘబాహుండు రాముండు ♦ దివ్యమూర్తి. 187

క. పదివేలవర్షములు భూ,మి దగం బాలించె దేవ♦మిత్రుం డయి జ్ఞా
నదుఁ డై శ్రుతిఘోషము ల,భ్యుదయము నందంగ ధర్మ♦మొగి వెలయంగన్.

చ. మునిజనభీతిదుం డయి ప్ర♦మోదమునం దగ హింసచేయుచుం
దనరెడువం క్తికంధరుని ♦ దార హరించినవ్యాజ మొప్పఁ జం
పెను దృఢబాణముల్ వఱపి ♦ వేయివెలుంగులవానిఁ జందురుం
దనతనుకాంతిఁ జెం పడఁచి ♦ ధాత్రి నెనంగె నరాతికాలుఁ డై. 189

చ. అనదృశబాహుశౌర్యమున ♦ నద్భుతబుద్ధిచమత్కృతియుం రతీ
శనమత నొప్పుదేహరుచి ♦ క్ష్మాస్థలి రాజులు రామచంద్రభూ
పసుతులు పోల్చి రక్కుశల♦వుల్ పితృతుల్యులు వారిలోన జ్యే
ష్ఠసుతుఁడు కోసలంబునకు ♦ క్ష్మాపతి యై తనరారె నెంతయున్. 190

చ. అతఁడు కుశస్థలీనగర♦మందు వసించె, జగంబు నేలెన
య్యతులగుణాఢ్యసోదరుఁడు ♦ హారితనూరుచి నొప్పునాలవుం
డతిశయబాహుశౌర్యమున ♦ నందఱకుం నుతి సేయ నర్హుఁ డై
పితృసముఁ డై స్వరాజ్యమును ♦ వేడుకఁ బాలనసేసె నున్నతిన్. 191

తే. అతని కుత్తరకోసలం♦ బయ్యె రాజ్య

మందు శ్రావస్తినగరమత్యనుపమంబు
రాజధాని యొనంగె నా రాజవరుల
లోనఁ గుశవంశమును వేడ్కఁ బూని వినుఁడు. 192

సీ. కుశునకు నతిథియన్ గొడుకు వానికి నిషధాఖ్యనామునుఁడు నలుం డతనికొడుకు
నభుఁ డనునామునఁ దన్నరపతి కయ్యెను బుండరీకుఁడు వాని పుత్త్రుఁ డతఁడు
క్షేమధన్వుని గాంచె క్షితిపతి యతఁడు దేవానీకుఁ గనియెఁ దదాత్మజన్ముఁ
డలరు నహీనగుం డనువాఁడు పారియాత్రాఖ్యుఁడు తత్పుత్త్రుఁ డతనికొడుకు
తే. దళుఁడు బలుఁ డనురాజు తత్తనయుఁ డయ్యె
వాఁ డులూకునిఁ బుట్టించె వజ్రనాభుఁ
డతనికొమరుఁడు శంఖణుఁ డతని సుతుఁడు
మఱియు నుషితాశ్వుఁ డతనికొమారుఁడు తనరు. 193

వ. విశ్వసహుం డతనికిం గలిగె. హిరణ్యనాభుం డతనివలన నుద్భవించె. వాఁడు పౌష్యంజి యనుమహాశిష్యుఁ డని ప్రాచీనసామలయందుఁ బ్రసిద్ధంబు. అనరపతి సామవేదప్రపూర్ణుం డతనివలన యాజ్ఞవల్క్యుండు యోగంబు సంగ్రహించె. పుష్యాఖ్యుం డాభూజానికిం బుట్టె. ధ్రువసంధి తత్సుతుండు. సుదర్శనుం డతనియాత్మజుండు. వానికొడు కగ్నివర్ణుండు శీఘ్రనామకుం డాతనికొడు కతఁడు మరునామకుం గనియె. ఆమరుండు యోగి యై కలాపగ్రామంబున నివసించె. పందొమ్మిదవయుగంబున నాభూజాని క్షత్త్రప్రవర్తకుండని యెఱుంగవలయు. ప్రభు వతనికొడుకు. సుసంధి వానికిం బుట్టె. సహస్వంతుం డతనిసూనుం డబ్బూభజాని విశ్రుతునిం గాంచె. బృహద్బలుం డాతనికుమారుం డయ్యె. ఇది యిక్ష్వాకువంశంబు. ఇం దనేకశతసంఖ్యాకులు పుట్టి రందుఁ బ్రధానుల నెఱిఁగించితి. ఈసూర్యవంశానుకీర్తనంబును బఠించిన మానవులు సంతానవంతు లగుదురు. సకలకల్మషదూరు లగుదు రని చెప్పి సూతుండు మహర్షులకు మఱియు నిట్లనియె. 194

మిథిలాధిపతుల వంశవర్ణనము.

తే. అనుజుఁ డయ్యె వికుక్షికి ననఘుఁడు నిమి, స్వర్గతుల్యంబుగాఁ బురనుత్తమంబు
నిమియొ కల్పించె నదిజయంతము, మునీంద్రుఁ, డై నగౌతమునాశ్రమ మందు నలరు.
చ. జనకమహీశుఁ డాధరణి జానికులంబునఁ గాదె పుట్టె న
య్యనఘుఁడు సర్వసత్త్వనుతుఁడా నిమి లోకములం బ్రసిద్ధుఁ డై
తనరు వికుక్షిసోదరుఁడు దైవవశంబున వవ్వసిష్ఠుచే
తను శపియింపఁగాఁబడి గతక్షితిసంపదుఁ డై రయంబునన్. 196

తే. అరణిఁ బర్వత్రయంబున ♦ నానిమి మథి,యించె నందునజనియించె ♦ నెలమిసుతుఁడు
గాన మిథియనఁబరఁగెను ♦ గడుఁ బ్రయత్న,మునజనించినకతమున ♦ జనకుఁడయ్యె.

క. ఆనరపతి మిథిలాఖ్య, శ్రీనగరము వెలయఁ జేసెఁ ♦ జెల్వొప్ప మహా
సేనుం డతని కుదావసు, వానతశాత్రవుని సూను ♦ నర్మిలిఁ గాంచెన్. 198

తే. నందివర్ధనుఁ డనునర♦నాథుఁ డతని
వలన జనియించెను, సుకేతుఁ ♦ డలరె నతని
తనయుఁడై దేవరాతుఁ డా♦ధరణివిభుని
కొమరుఁడై భూరియశమున ♦ క్షోణిమించె. 199

సీ. ఆదేవరాతున ♦ కాత్మజుం డలరారె బృహదుక్థుఁ డతనికి ♦ విక్రమాఢ్యుఁ
డామహావీర్యాఖ్యుఁ ♦ డతనికి ధృతిమంతుఁ డాతఁడు సుధృతినా♦మాత్మజన్ముఁ
గనియె నాభూజాని ♦ కాంచెను దనయుని ధృష్టకేతుని వాఁడు ♦ దివ్యరూపు
హర్యశ్వుఁ గనియె న♦య్యవనీశునకు మరు వతఁడు ప్రతింబకు ♦ నతఁడు కీర్తి

ఆ. రథుని గాంచి రిట్లు ♦ రాజిల్లె వంశమా, తనికి దేవమీఢుఁ ♦ డనెడుసుతుఁడు
గలిగి విబుధనాముఁ ♦ గాంచె వానికి మహా, ధృతి కుమారుఁ డగుచుఁ ♦ దేజరిల్లి.

వ. కీర్తిరాతుం డతనికుమారుండు. వానినుండి మహారోమ, స్వర్ణరోమ, హ్రస్వరోమ, నరిధ్వజు లొకని కొకరు కుమారులైరి. నరిధ్వజుండు భూమిని దున్నుచుండ దాశరథిమహిషి యగుసత్యవ్రత సీత యుదయించె నని చెప్పుటయు నమ్మునులలోన వైశంపాయనుండు సూతున కిట్లనియె. 201

క. ఏటికి ధరణీతల ముద్ఘాటితమై యులరె నందుఁ ♦ దన్వంగి మహీ
పాటి యొరు లుండ రనఁ దగు, బోటి గనంబడియె మౌని ♦ పుంగవ, చెపుమా.

చ. అన విని సూతుఁ డిట్లనియె ♦ సధ్వర మొక్కటి యశ్వమేధ మ
దనరు నృపార్హ మయ్యది ము♦దంబున రాజు నరిధ్వజుం డొగి
మునితతిదృష్టమార్గమున ♦ ముందుగ నగ్నిని నిల్పుచోటు దు
న్నిన నటఁ బుట్టె సీత యన ♦ నిత్యపవిత్ర చరిత్ర భూసురా. 203

తే. అనుజు లతనికి నిర్వురై ♦ రందు భాను
మంతుఁ డనువాఁడు మిథిలకుఁ ♦ గాంతుఁ డయ్యెఁ
దదనుజుండు కుశధ్వజ ♦ ధారణీశుఁ
డతులగుణశాలి కాశికి ♦ నధిపుఁ డయ్యె. 204

వ. భానుమంతునకుఁ బ్రద్యుమ్నుండు గలిగె. వానినుండి క్రమంబున మునియు, నూర్జవహుండును, సనధ్వజ, శకుని, స్వాగత, సువర్చసులును, సుశ్రుత, జయ,

విజయ, క్రతు, సునయ, వీతహవ్య, ధృతి, బహుళాశ్వ, కృతు లనువా రొకరి
కొకరు సుతు లై రిద్ది మైథిలువంశానుచరితంబు. ఇంక సోమవంశంబు తెలియం గ
లింగించెద నాకర్ణింపుం డని మునులకు సూతుం డిట్లనియె. 205

చంద్రవంశోత్పత్తి.

క. తారాధీశునిజనకుం డు,దారతపశ్శాలి యఖిల♦ధర్మవిదుండు తే
జోరాజితుండు శాంతుఁడు, ధారుణి విలసిల్లు నత్రి ♦ తత్త్వవిదుం డై. 206

క. మనసున వాక్కునఁ గాయం,బున నెయ్యది తలఁచు నద్ది ♦ భూతహితం బై
తనరారఁ గాష్ఠకుడ్యము, లను శిలలను బోలి గతచ♦లనగాత్రుం డై. 207

క. స్థిరయోగ మూని తపమును, గురుతరముగ సలిపె నత్రి ♦ కోరిక మదిలో
నిరసించు చూర్ధ్వబాహు, స్ఫురణంబున నితరమాన♦వుల కది తరమే. 208

ఆ. మూఁడువేలవర్ష♦ములు దివ్యములు పూని, తపమొనర్చె ననుచు ♦ ధర్మవిదులు
చెప్ప వింటి మున్ను ♦ చిత్ర మాతప మది, వర్ణనార్హ మగుచు ♦ వఱలు చుండు.

క. ముని యూర్ధ్వరేతసుఁడు మఱి, యనిమిషుఁ డై తప మొనర్ప ♦ నమ్మునిపతి దా
తను బొందెను సమృతత్వము, జనసుత మాసోమ మనెడు ♦ సంజ్ఞ నమృతమున్.

క. ఆసోమము పదితెఱఁగుల, భాసుర మై దిశల నెల్ల ♦ భాసిలఁ జేయం
గా సకలజను లి దే మని, యానమధిక తేజ మెన్న ♦ నయ్యది ఘన మై. 211

తే. వెలువడియె నేత్రములనుండి ♦ విధి మెఱయఁగ
దేవకాంతలు పదుగురు ♦ తృప్తి మీఱ
దాని ధరియించి రతిభార♦మై నెగడుట
నోర్వఁ జాలక దేవతా♦యోష లపుడు. 212

క. వెడలించిరి సోముం డనఁ, బుడమిం బడె శిశువు సర్వ♦భూతహితుం డై
పడి సతని భూతలపతితుం, గడు నరుదుగఁ గాంచి ప్రీతి♦కలితుం డగుచున్. 213

క. హిత మగు జగముల కని యు, య్యతిలోకుని స్వీయరథము ♦ నం దునిచి మహో
మతి యగు నీతం డని శత,ధృతి పెంచె నతండు వృద్ధి ♦ నొనఁగెఁ వడిగన్. 214

వ. బ్రహ్మమానసపుత్త్రు లాసోముని ఋగ్యజుస్సామాథర్వణంబుల స్తుతియించి
రతని తేజంబు లోకత్రయంబు నాప్యాయితంబు చేసె. సోముం డాపితామహు
స్యందనంబునందె యుండి యిరువదియొకపర్యాయంబులు భూప్రదక్షిణంబు
చేసె. ఇట్లు సంవర్ధితతేజుం డైనయానృపతినుండి యోషధు లుద్భవిల్లె. వాని
నుండి పుష్పలాభంబు జగంబులకుం గలిగె నంత ముని స్తవంబుల నతిశయతేజ
శ్శాలి యై దశనవతివర్షంబులు తపం బొనరించె నంత. 215

చ. శతధృతి యాతపంబునకు ♦ నంతన నుండి శశాంకుఁ గాంచి నీ
యతులతపంబు సంతసము ♦ నందఁగఁ జేసె మదీయచిత్తముఁ
క్షితిసురవారిబీజతతిఁ ♦ జిత్రతరౌషధులం జెలంగు ని
య్యతులితరాజ్యముం గొని మ♦హర్షినుతా, తమి నేలు చుండుమీ. 216

చ. వనజభవుండు రాజ్యమును ♦ బాలనసేయ ననుజ్ఞ నీయ న
వ్వనజవిరోధి రాజ్యమ్మును ♦ భాసిలఁ జేయుచు నుండునంత నా
తని కొగి సప్తవింశతిసు♦తామణులం దమి నిచ్చె దక్షుఁ డ
వ్వనితలు తారకాఖ్యల స♦భంబున వెల్గెడువారు ప్రీతితోన్. 217

చంద్రుఁడు రాజసూయమును జేయుట.

క. తారాధినాయకుం డై, యారా జొగి రాజసూయ ♦ మునుసధ్వరముఁ
శ్రీ రంజిలఁ జేయుంగ ను,దారమతిం బూని లక్ష ♦ దక్షిణ నొసఁగన్. 218

వ. హిరణ్యగర్భుం డుద్గాతయు, విరించి బ్రహ్మత్వంబును గ్రహించిరి. నారాయణుండు సదస్యుం డయ్యె. అందు సనత్కుమారప్రభృతులం గూడి చంద్రుండు సశాస్త్రంబుగా రాజసూయం బొనరించి లోకత్రయంబు దక్షిణగా నొసంగె నని వినుచుండు నిట్లు సకలమునిగణపరివృతుం డై సోముని సినీకుహూలును, వపుః, పుష్టి, ప్రభా, వసు, కీర్తి, ధృతి, లక్ష్ములు ననుదేవతాంగనలు తొమ్మండ్రుగురు సేవించి రంత నవభృథస్నానం బొనరించి సర్వదేవర్షినుతుం డై విమలతరతేజంబున వెలింగె నంత. 219

తారాశశాంకులచరిత్రము.

క. అతిశయ మై దుష్ప్రాపము, స్తుతిగర్హము నై నవదము♦తో రాజిలి య
ప్రతిమవిభవమ్మునం దగి, సతతము గురుభక్తుఁ డైన ♦ చంద్రుం డొకటన్. 220

క. గురువరుఁ డైనబృహస్పతి, పరిసరమున నుండ యతని ♦ పత్నిని దారం
దురితం బని భావింపక, పరిగ్రహము చేసెఁ గర్మ ♦ వశగతుఁ డౌటన్. 221

తే. అంగిరఃపుత్త్రి లెల్ల స♦య్యతివపాటుఁ, జూచి శిరసులు వంపఁగా ♦ శుభ్రరశ్మి
యమరమునివర్యులొగి వేఁడ ♦ నాదరింప, కాత్మవత్సలఁ దారను ♦ ననుపఁడయ్యె.

చ. అలిగి గురుండు దేవతల ♦ నందఱఁ గూర్చి సుధాంశు నొంపఁగాఁ
జెలఁగి ప్రయాణ మై శివునిఁ ♦ జేరి నిజావమతిం దలంచి క
న్నుల జల మూరఁ జెప్ప విని ♦ నొంచెదఁగాక సరోజవైరి నీ
కెలమి జనింపఁగా నని యు♦మీనధరుండు సహాయుఁ డౌటయుఁ. 223

చ. హరుఁ డమరుల్ సుధాంశుపయి ♦ నల్గుట నెంచి సురారిబృంద మా
సురతతి నొంపఁగా నిదియె ♦ చూడఁగ సత్సమయం బటంచు నా
సరసిజవైరి కిప్పు డిటు ♦ సాయము చేయుట మంచి దంచు న
త్వరముగ భార్గవుం డలరి ♦ వల్కఁగఁ జంద్రునిఁ గూడి రంతటన్. 224

క. సురపతి దేశికుతంద్రికి, హరుఁ డొకసమయమున శిష్యుఁ ♦ డౌట నిటు సుధా
కరుఁ డలరి నీచకృత్యము, నరి యని చేయుటయు నెంచి ♦ చాపముఁ దాల్చెన్.

చ. దనుజులు శుక్రుఁ డవ్విధుని ♦ ధైర్యముచే నొకచోట నుంచి తా
మనుచరయుక్తులై యడరి ♦ యాసురసంతతిఁ జుట్టి యెంతయున్
సునిశితబాణజాలముల ♦ స్రుక్కఁగఁ జేసినఁ బోరు ఘోరమై
తనరె జగత్త్రయంబునకుఁ ♦ దావలమై కన ఘోరరావమై. 226

చ. అనిమిషు లామహాహవము ♦ నందు సురారుల నిల్వరించి చం
పను మదిఁ గోరి యుండఁగను ♦ భార్గవుఁ డొక్కట హెచ్చరింప నా
దనుజవరేణ్యు లేచి పెను ♦ దర్పమునం బొడువంగఁ గొంద ఱు
ర్విని బడి రందుఁ జావ కట ♦ వీరత నిల్చిరి కొంద ఱత్తఱిన్. 227

తే. వారలే తుషితాహ్వయుల్ ♦ భూరిభీతి
నొంది బ్రహ్మను శరణంబు ♦ నొంద నతఁడు
దేవదానవయుద్ధంబు ♦ తీ రెఱింగి
యున్నవాఁ డొట నట వచ్చి ♦ యొప్పు మెఱయ. 228

క. సమరంబు నిలుపఁ దగు నిఁకఁ, బ్రమత్తు లయి దీనిఁ జేయఁ ♦ బాడియె యని యా
సమయోచిత వాగ్భణితుల, సమరోద్యమ ముడిపి యందు ♦ శంకరుఁ గనియెన్.

చ. రణ మొనరించు వేడుకను ♦ రాజధరుండు పినాకపాణియై
గుణరవ ముప్పతిల్ల మదిఁ ♦ గుందెడు దేవత లెల్ల నొక్కటం
త్రిణయన కావవే యనుచు ♦ దీనత వేఁడ సుదగ్రకోపియై
ఫణిపతివోలె రోఁజుచును ♦ బౌరుష మూనెడువాని నంతటన్. 230

క. శతధృతి చేరం జని యీ, దితిజుల వారించినాఁడఁ ♦ దెంపు గొనకుఁ డా
యతివను జేర్చెద గురునకు, శితకంఠా యనిన నుడిగె ♦ శివుఁ డాగ్రహమున్.

చ. దనుజులఁ బిల్చి యంతటఁ బి ♦ తామహుఁ డిగ్గురుపత్ని భర్తకి
మ్మనిన శశాంకుఁ డేమవక ♦ యాపె నొసంగిన గర్భభారయై
తనరెడుపత్నిఁ గాంచి మదిఁ ♦ దల్లడ మంది సరోషవాఙ్కృతుల్
గనుఁగొన దుస్సహాకృతియుఁ ♦ గ్రాల మహాభయదస్వనంబునన్. 232

క. వెడలింపు మింక గర్భము, వడి నిది పరకీయ మగుట ♦ భామా యన న
వ్వడఁతియు నాక్షణముననే, వెడలించెను దాని నుండి ♦ వెలువడె సుతుఁడున్.

మ. తనయుం డప్రతిముండు వెల్వడుటఁ జి♦త్రస్వాంతు లై దేవతల్
వనితా నిక్కము చెప్పుమీ తనయుఁ డి♦వ్వం కేజవైర్యుద్భవుం
డో నిజాధీశసముద్భవుండో యనఁగా ♦ నూటాడుచి త్తంబులో
ననుమానంబున నూర్కున్న గురుఁ డు♦ద్యత్క్రోధి యై యిట్లనున్. 234

క. అనుమాన మేల నీ కిఁక, వనితా వచియింపు నిజము ♦ పలుకక యున్నన్
నినుఁ జావఁగ శపియించెద, ననినన్ వారించి బ్రహ్మ ♦ యనియె యువతితోన్.

తే. పుత్త్రి వచియింపుమీ వేగ ♦ పుత్త్రుఁ డితఁ
డెవనిఁ దండ్రిగఁ బిలువంగ ♦ నెంచఁ దగును
సంశయము పాయుమీ యన ♦ సారసాక్షి
ప్రాంజలి యయి వచించెఁ జం♦ద్రాత్మజుఁ డని. 236

ఉ. అన విని చంద్రుఁ డత్తనయు ♦ నవ్వడ కౌఁగిటఁ జేర్చి ప్రేమతో
వనియె బుధుం డనంగఁ బడు ♦ నంబర మందుఁ దగంగ వెల్గు ని
య్యనఘుఁడు నిత్యమం చని మ♦హామహిమంబునఁ బల్కె నిద్ది సో
మునిచరితంబు పైకథను ♦ బూని వచింతు వినుండు వేడుకన్. 237

వ. ఆబుధుండు పురూరవసునిం గాంచె. ఆతఁ డూర్వసియందు నూర్గురు కుమా
రులం బడసె. చంద్రుండు తత్పాపంబున క్షయరోగంబు నొంది దానిచే బా
ధింపఁబడి ప్రక్షీణమండలుం డై యత్రిని శరణంబు వేఁడినఁ బుత్త్రివాత్సల్యం
బునఁ దత్పాపంబునకుఁ బ్రాయశ్చిత్తం బొనరించిన నెప్పటియట్ల వెలింగె నిది
చందోత్పత్తిప్రకారం బింకఁ దద్వంశంబు తెలియం గెలింగించెద నని కథకుండు
మునుల కిట్లనియె. 238

బుధపుత్త్రుఁ డగుపురూరవసుఁ డూర్వశినిఁ బెండ్లియాడుట.

ఉ. శీతకరుండు సౌమ్యుని వి♦జృంభితరూపునిఁ బుత్త్రుఁ గాంచె వి
ఖ్యాతయశస్కుఁ డాబుధుఁడు ♦ హారిగుణాకరు దానశీలు ని
ర్జితుని శత్రుశాలు నతి♦విస్తృత భూసురదక్షిణాధ్వర
వ్రాతుఁ బురూరవుం గనియె ♦ వంశము వృద్ధి యొనంగునట్లుగన్. 239

చ. అతఁడును సూనృతాభిరతుఁ ♦ డార్యహితుండును జ్ఞాని దుర్జయుం
డతులితశౌర్యసారుఁడును ♦ నై త్రిజగంబుల సాటి లేనియా
కృతిఁ దనరారఁ గాంచి మది ♦ నెన్ని వధూతిలకంబు నాఁగ నం

ప్రయాగక్షేత్రంబందు నివసించి రాజ్యంబు పాలించె. అతనికి బుత్త్రులాఱ్వు రింద్రసమానులు గలరు. వారెల్ల గంధర్వలోకంబునం బ్రసిద్ధులు. వారినామంబు లాయువు, ధీమంతుఁడు, వసూవసువు, విశ్వావసువు, శ్రుతాయువు, ఘృతాయువు నని మెసంగు. వీరెల్ల నూర్వశికిం బుత్త్రులు. 257

తే. అం దమావసువున కయ్యె ♦ నాత్మజుండు
భీమనాముండు బలశాలి ♦ విశ్వజేత
కాంచనప్రభునాముండు ♦ గనియెఁ దనయు
నతనికి సుహోత్రుఁ డనుకొడు ♦ కయ్యె నవని. 258

క. ఆతండు కేశిని యనెడు, నాతిం బెండ్లాడి జహ్ను ♦ నామకు గుణవి
ఖ్యాతుని గాంచె నొకట న, బ్జాతలపతి మఖముఁ జేయఁ ♦ బూని నియతిమై. 259

తే. తగినబుత్త్విజులం బిల్చి ♦ ధర్మనియతి
యజ్ఞ మొనరింప స్వర్గంగ ♦ యతిజవమునఁ
బాఱి యాస్థలి ముంచె న ♦ వ్వనుమతీశుఁ
డెఱిఁగి క్రోధము పైఁ బొంగ ♦ నిట్టు లనియె. 260

చ. సురనది యేఁగుదెంచి పరి♦శుద్ధమహాధ్వరభూమి నెల్ల ముం
చె రయము మీఱ దీని విడి♦చెచ్చెఱఁ ద్రావెదఁ జూడుఁ డంచు ని
ర్భరతరపౌరుషంబున స♦వార్యతపస్స్ఫురణంబునన్ దివిజాల్
కరము విచిత్రరీతిఁ గనఁ♦గా నదిఁ ద్రావె నుదారశక్తిమై. 261

వ. యువనాశ్వశాపంబు గలుగుటంబట్టి జహ్నుముని సురలప్రార్థనంబున గంగయం దర్ధంబు విడిచి శేషార్ధంబునఁ గావేరిని నిర్మించె. జహ్నుపుత్త్రుండు సునహుం డతనికొడు కజకాఖ్యుండు. వానికుమారుండు బలాకాశ్వుండు మృగయాశీలుండై వెలసె. కుశుం డాతనివలన జనించె. వానికిం బుత్త్రచతుష్కంబు కుశాంబ, కుశనా, భామూర్తయన, వసునామంబులఁ దనరె. ఇంకఁ గుశికు సంతతి నెఱింగించెద నని సూతుం డిట్లనియె. 262

చ. మును కుశికుండు భూమిపతి ♦ ముఖ్యుఁడు పుత్త్రిని గోరి వేయిహా
యనములు తీవ్ర మౌతపము ♦ నాత్మ దృఢం బగుభక్తిచేతఁ జే
సిన నమరేశుఁ డాతని వి♦చిత్రతపంబును గాంచి నేన నీ
తనయుఁడనై జనింతు నని ♦ దద్దయుఁ బొంగి మునీశుఁ డంతటన్. 263

క. శతమఖుఁడె గాధి యనఁగా, సుతుఁడై జనియించె నతఁడు ♦ సుందరి యనఁగా
క్షితిఁ దనరు పౌరకుత్సిని, సతిఁ గా గ్రహియించి కనియె ♦ సత్యవతిఁ దమిన్.

క. సుతకాముఁ డాఋచీకున, కతివను గాధి తగ నిచ్చె ♦ నంతట ముని య
ప్రతిమతనురేఖ వెలసెడు, సతితోడం గూడి తపము ♦ సల్పుచు నొకటన్. 265

క. మునిపతి సంతానము గోరిన గాధికిఁ దనకు శాస్త్ర ♦ రీతి వెలయఁగాఁ
దనయులకొఱకై చరుసాధన మొగిఁ గావించెఁ దనదు ♦ తపము బలిమిమైఁ. 266

చ. చరువిధి పూర్తి యైనతఱి ♦ సాధ్విని గాంచి వచించె భార్గవుం
డురుతరపుణ్యదం బిది న♦ముజ్జ్వలపుత్త్రద మై చెలంగు నో
తరుణి భుజింపుమా తమిని ♦ దల్లికిఁగూడ నొసంగు మాపె యా
చరువును దిన్నయంత నొక ♦ శౌర్యఘనుం డుదయించు నంబకున్. 267

తే. అతఁడు క్షత్త్రియుఁ డపిజేయుఁ ♦ డరివితతికి
నీవు భుజియింపఁ దగుచరు ♦ విద్ది నీకు
ధైర్యశాలియు సత్త్వముఁ ♦ దపము భూష
ణముగఁ గల్గిన యొక్క నం♦దనుఁడు గలుగు. 268

చరువ్యత్యయమున ఋచీకునకు క్షత్త్రియుండును గాధికి విప్రుండును జనించుట.

చ. అని వచియించి భార్యను గృ♦హంబున డించి యరణ్యసీమకుం
జనియె ఋచీకుఁ డాక్షణము ♦ క్ష్మాపతి గాధి సదారుఁడై ధరం
దనరెడుదివ్యధామములు ♦ దైవకృతంబులఁ జూచుచున్ దమిం
దనయను జేరువన్ మెలఁగు ♦ దానిఁ గనుంగొనఁ బోయె నంతటన్. 269

చ. జనకుఁడుఁ దల్లియుం బ్రియ మె♦సంగఁగ నింటికి రాఁగఁ జూచి య
త్యనుపమభక్తిగౌరవము ♦ లాదరముం దనరారు చుండఁగాఁ
దనపతి చెప్పినట్టి విధి ♦ దైవవశంబునఁ దోఁచకుండుటన్
జనని కొసంగ నచ్చరువు ♦ నత్సుతదం బని యూని చెప్పుచున్. 270

చ. చరుయుగమున్ గ్రహించి తను♦జాతకు, వే, తనకై తలంచి మా
నిరమణుఁ డిచ్చి పోయినది ♦ నెమ్మి చెలంగ నొసంగ నప్పుడే
వరశివు నాజ్ఞ నాసుదతి ♦ భర్తృననుజ్ఞ మదిం దలంప కా
తురముగఁ దాఁ గొనెన్ మదికిఁ ♦ దోఁచని కాలము తప్పి యున్నెడన్. 271

క. చరుభక్షణమహిమంబునఁ, దరుణియు నత్యుగ్రతేజ ♦ దర్పసమగ్రున్
ధరణీశవంశకాలుని, ధరియించెన్ గర్భమందు ♦ దైవవశమునన్. 272

చ. మునియు నరణ్యమందుఁ దగు ♦ మూలఫలంబులఁ గొంచు వచ్చి భా
ర్యను గని యోగదృష్టి గత♦మంతయు నారసి యూపశీలపా

ఘనగుణసంగతిం దనరు ♦ భార్యను గాంచి వచించె నక్కటా
మనమున నేఁ దలంచినది ♦ మాఱెఁ గదా, యిఁక నేమి చేయ నా. 273

క. జనని చరువ్యత్యయమున, నిను వంచన చేసె నింక ♦ నీ కుదయించుం
దనయుండు క్రూరకర్ముఁడు, వనజాక్షీ యుగ్రకాంతి ♦ భాసురుఁ డకటా. 274

క. నీతల్లి కనుఁ దపోధను, ఖ్యాతుని నీచరుయోగంబు♦నం దుంచితి నేఁ
బూతబ్రహ్మతపంబును, నాతీ యెవ్విధిని మార్ప ♦ నా కలవి యగున్. 275

క. అనినఁ విని సత్యవతియు, మునివరు మృదువాక్యతతుల ♦ మోదాత్మకుఁగా
నొనరించి పలికె నాసుతుఁ, డనఘా, క్రూరుండు గాక ♦ యలరఁగ వలయున్. 276

చ. అన విని బ్రాహ్మణోత్తముల ♦ యందు భవత్సుతుఁ డల్పుఁ డౌ మనం
బున నిటు లౌ నటంచుఁ దల♦పోయఁగ లేదు; మహోగ్రకర్ముఁ డౌ
తనయుఁడు నీకుఁ గల్గుటకుఁ ♦ దల్లియుఁ దండ్రియుఁ గారణం బిఁ కే
మనిన ఫలంబు లేదు చెలి♦యా యన వెండియు నాతి యిట్లనున్. 277

క. జగముల సృజియించెడు నేర్పు గలుగుమీ కాత్మజన్ముఁ ♦ బూతగుణాఢ్యున్
మగువకయి పుట్టఁ జేయఁగఁ, దగదే యిది యెంతపని యు♦దారమనీషా. 278

చ. పలికినపల్కు నర్థయుతి ♦ భాసిలు నెవ్విధి మార్ప వచ్చునో
కలికిరో యందురే సుగుణ♦కాండవిభూషితుఁ డైనపుత్త్రకుం
డెలమి జనించు నట్లు; చరు♦వే ఫలమిచ్చెడు నట్టిపౌత్త్రుఁ డు
జ్జ్వలశరచాపహస్తుఁ డిల ♦ వర్ధిలు నట్టులు చేయవే కృపన్. 279

క. అనుచుఁ జలజాక్షి వచియించిన వాణియు మోమునందు ♦ స్మితరుచియలరన్
వనితా నీకోరినవర, మును గృపచే నొసఁగినాఁడఁ ♦ బొగలకు మింకన్. 280

క. తనకిటు పతి వరమిచ్చిన, వనితామణి మంచివేళ ♦ వరగుణసాంద్రుం
దనయుని భార్గవు వేడుకఁ, గనియెను జమదగ్ని యనఁగఁ ♦ గ్రాలె నతండున్. 281

వ. మున్ను రౌద్రవైష్ణవచరువిపర్యాసంబు భృగు వొనరించె. వైష్ణవాగ్నిజననంబున జమదగ్ని పుట్టఁగలవాఁ డని బ్రహ్మ వచియించి యుండె. దాన నిట్టు లయ్యె నింక గాధిసంతతి వినుండు. 282

తే. కుశికనందనుఁ డౌ గాధి ♦ కోర్కె దనరఁ, దనయునంతవిశ్వామిత్రుఁ ♦ గనియె నతఁడు
బ్రహ్మముని యన రాజిల్లి ♦ ప్రబలశక్తి, నవని కుపకారి యై పొల్చె ♦ ననఘులార.

వ. సత్యవ్రతపరాయణ యగుసత్యవతియుఁ గౌశికి యనఁ బరఁగు. నదీరూపంబున జగదుపకారిణి యయ్యె. ఇక్ష్వాకువంశసంభూతుం డగురేణుకపార్థివుండు

కమలి యనం బరఁగు రేణుకను గనియె. ఆతన్వి జమదగ్నికళత్రం బయ్యె. ఆయింతివలన జమదగ్ని మహర్షియు, సకలవిద్యాపారగుండును, ధనుర్విద్యావిశారదుండును, క్షత్త్రియకులాంతకుండును, వైశ్వానరతుల్యతేజోవిరాజితుండు నగు రాముని బుట్టించె. 284

తే. సత్యవతిగాంచె మహనీయ ♦ సత్యనిరతు, నౌర్వమునికృపజమదగ్ని ♦ యనెడువాని
బ్రహ్మవిద్వర్యుఁ డై ధాత్రిఁ ♦ బరఁగె నతఁడు, నతనికయ్యె శునశ్శేఫుఁ ♦ డనుజుఁడవల.

క. అనుజుండు శునఃపుచ్ఛుం, డనఘుం డీరీతి ముగ్గు ♦ రైరి భృగువు నాఁ
దనరు మునికరుణఁ గల్గెను, దనయుఁడు విశ్వరథుఁ డనఁగ ♦ ధర్మాత్ముం డై. 286

క. ఆతఁడె విశ్వామిత్త్రుం, డై తనరెం గౌశికాన్వ ♦ యంబును ధాత్రిం
బూతంబును జేయంగా, నాతం డాత్మజునిఁ గాంచె ♦ నమలమనీషన్. 287

తే. ధర శునశ్శేఫుఁ డనఁ దగి ♦ ధరణిపతుల, లోన నుత్తముఁ డై పొల్చి ♦ మాననీయ
చరితుఁ డై నహరిశ్చంద్ర ♦ చక్రవర్తి, యధ్వరమునఁ బశుత్వంబు ♦ నందె నతఁడు.

క. సుర లావృత్తాంతము విని, కరము భయం బంది పశువు ♦ గాఁ దగఁ డితఁ డా
తురమునఁ దెచ్చితి వని ముని,వరునకుఁ బుత్త్రిని నొసంగఁ ♦ బరమప్రీతిన్. 289

వ. విశ్వామిత్త్రుండు సంతసిల్లె. దేవదత్తుం డగుటం బట్టి దేవరాతుఁ డనం బరఁగె. విశ్వామిత్త్రపుత్త్రిలలో నాతండె యగ్రజుండు. మధుచ్ఛందాదులు పెక్కండ్రు కల రందు కృత, దేవ, ధ్రు, వాష్టక, కచ్ఛప, పూరణులు ప్రధానులు. వారి గోత్రంబులు పెక్కుతెఱంగు లయ్యె. దేవరాత, యాజ్ఞవ, లోక్యదుంబర, వాతద్య, తాలకాయన చాంద్రవంబు లనియు, లోహిణి, రేణు, కాంబరీష, బభ్రు, ఫణి, ధ్యానజప్య, శ్యామాయన, హారిణ్యాక్ష, సాంకృత, గాలవ, దేవల, యామదూత, శాలంకాయన, బాష్కల, లలాటి, బాదరంబు లనియును, మఱియుఁ బెక్కునామంబుల విశ్వామిత్త్రుని పుత్త్రిగోత్రంబులు విలసిల్లె. కౌశికగోత్రంబులు కౌశిక, సౌశ్రుత, సైంధవాయన నామంబులం బరఁగె. విశ్వామిత్త్రునకు దృషద్వతి యనుపుత్త్రికయు నష్టకుం డనుపుత్త్రుండును ప్రధానులు. అష్టకునికి లౌహి పుత్త్రుం డయ్యె నని పలికిన సూతుం గాంచి మును లిట్లనిరి.

విశ్వామిత్త్రుఁడు బ్రహ్మర్షి యగుట.

చ. మునివర, యెట్టి దానతప ♦ ముల్ ఘనధర్మము వేదపాఠనం
బును దమిఁ జేయ బ్రాహ్మణతఁ ♦ బొందుదు రిమ్మహి క్షత్త్రియుల్ తగన్
విన విన వేడుకయ్యెడిని ♦ విశ్రుతదానతపఃప్రభావముల్
ఘనకృపఁ దెల్పవే యనిన ♦ గాధసుదంబున సూతుఁ డిట్లనున్. 291

తే. న్యాయ మెడలి యార్జించిన ♦ యర్థమెల్ల, విప్రులను బిల్చి యిచ్చిన♦వెడఁగు ధర్మ
ఫలము నొందఁడు వ్యర్థ.సా♦వ్యనితలంప,నందురార్యులున్మ ఋతిరహా♦న్యవిదులగుట.

క. ధనలోభంబున నెవ్వఁడు, మన మలరఁ గడింది తపము ♦ మహితనియతిమై
నొనరించి కడనొరులకును, ధనతపము నొసంగు ఫల మ♦తఁడు గనఁడు మహిన్.

తే. అట్టిమూఢుండు చేయుదా♦నాళి నిష్ఫ
లంబు హింసనొనర్చి ధ♦నంబుఁ గూర్చి
దాన మిచ్చిన, యజ్ఞంబు ♦ దక్షిణలను
బూర్ణముగఁ జేసినను ఫలం♦బు గనకుండు. 294

చ. ధనమును న్యాయ మించుకయుఁ ♦ దప్పక యార్జన మొప్పఁ జేసి న
మ్మనమున నెట్టికానుమును ♦ మానుగ నిల్పక యోగ్యుఁ డైనవి
ప్రునిఁ బ్రియమారఁ బిల్చి యిడఁ ♦ బొల్పుగ యజ్ఞము సేయ నాతఁడే
ఘనతరదానసత్ఫలముఁ ♦ గాంచు సుఖం బిడు దాన మద్దియే. 295

క. మునులార, భోగతతిసా,ధన మగు దానంబు సర్వ♦ధామనివానం
బును గల్పించును సత్యము, మనుజుఁడు తపమునను లోక♦మాన్యతనొందున్.

తే. తపముకంటెను సత్య ము♦త్తమముగాన, జ్ఞాన మన్నింటికంటెఁ శ్రే♦ష్ఠం బటంద్రు
తపము బలిమిని క్షత్త్రియుల్ ♦ ధరణిసురత, నొందఁజాలిరి విందుమి♦ట్లొప్ప ననుచు.

వ. విశ్వామిత్ర, మాంధాతృ, సంకృతి, కపి, కాశ్య, పురుకుత్స, శల, గృత్సమద, దార్ష్ణిషే, ణాజమీఢ, భార్గవ్యోమ, కక్షీవంతులు, నాశిజ, శిశిర, రథంతర, శౌనక, విష్ణువృద్ధాదులు నరపతులైనను దపంబు బలిమి ఋషిత్వంబు నొందిరి. వీరెల్ల రాజర్షులనంబడుదు రింక నాయుర్వంశంబు తెఱంగెఱింగించెద వినుం డని సూతుం డిట్లనియె. 298

— ఆయుర్వంశప్రవృత్తి. —

తే. ఆయువున కైరి యాత్మజు♦లైదుగురు మహాత్మకులు వంశదీపకు♦లాయువునతి
యయ్యె స్వర్భానుతనయ, ప్ర♦భాభిధాన, కత్తనూజులు రాజస♦త్తములు నుండి.

సీ. నహుషుండు ప్రథమత♦నయుఁ డయ్యెఁ క్షత్త్రవృద్ధాఖ్యుండు రంభాఖ్యుఁ ♦ డనలరజిర
సేనులన్వారలు ♦ మాననీయులు మూఁడు భువనంబులందు శూ♦రవరులందు
క్షత్త్రివృద్ధునకాత్మ♦జన్ముఁడు సునహోత్రుఁ డతనికి మువ్వురు ♦ సుతులు పరమ
ధార్మికుల్ కాశుఁడగ్♦తనయుఁ డాద్యుఁడు శలగృత్సమదులుసాంద్ర♦కీర్తియుతులు

తే. వారిలో గృత్సమదునకు ♦ భూరియశుఁడు
శునకుఁ డన్వాఁడు ప్రభవిల్లె ♦ సుతుఁ డతనికి

శౌనకుం డాత్మజుం డయ్యె ♦ నరసధిమణుఁ
డాకులంబున జనియించి ♦ రఖిలకులులు. 300

చ. పలువిధకర్మయోగముల ♦ బ్రాహ్మణభూపతివైశ్యశూద్రు లు
జ్జ్వలమతు లుద్భవించి కుల♦వర్ధను లై రిఁక నార్ష్టిషేణుఁ డ
య్యలఘుగుణుండు గాంచె శశి♦రాఖ్యుని శౌనకుఁ డార్ష్టిషేణుఁ డు
ర్వి లలితకీర్తు లిద్దఱును ♦ విక్రమసంపద నై రి భూభుజుల్. 301

వ. ఆర్ష్టిషేణుండు శలుపుత్త్రుండు. కాశ్యునకు కాశిపదీర్ఘతపులనుపుత్త్రులు గలిగిరి. దీర్ఘతపునకు ధన్వధన్వంతరులను కొడుకులు వార్ధకంబునఁ గలిగి రనిన మహర్షు లిట్లనిరి. 302

ధన్వంతర్యుపాఖ్యానము.

క. మునివర! ధన్వంతరి దే,వనికాయములో గణింపఁ ♦ బడు నతఁ డెట్లే
మనుజులలో జన్మించెనొ, వినవలతుము చెప్పు మనిన ♦ వేడుకతోడన్. 303

క. వినుఁడీ ధన్వంతరి దా, జననము వినిపింతు మున్ను ♦ సంద్రము మథియిం
చినతఱిఁ గల్గె నతండే, ఘనకలశమునందు మరలఁ ♦ గల్గెం జుండీ. 304

క. వనజాక్షుఁ దమ్మహాత్మునిఁ, గని యబ్జాహ్వయము నీవు ♦ గాంచుమనియెఁ గా
వున నబ్జనామ మతనికి, జనవిదితం బయ్యె మౌని ♦ శశధరులారా. 305

మ. వనజాక్షుం గని యబ్జుఁ డిట్లనియె నేఁ ♦ దత్పుత్త్రుండం గదా
నను బ్రీతిం గని లోకమం దెచటనై ♦నన్ నాకు నావాసముం
దనరం జేయుము యజ్ఞభాగమును దై♦త్యద్విట్సమూహంబులోఁ
గనఁగాఁ జేయుము నావు డిట్లనియె న♦క్కంజాక్షుఁ డుద్యత్కృపన్. 306

చ. దితిజులు దేవతల్ సవవి♦ధిప్రతిపాదనమందుఁ గూడి వే
దతతిని బ్రీతి మై నరసి ♦ తద్విధు లెల్లను నిర్ణయించి రా
గతి మునిపుంగవుల్ తమి మఖంబులు చేయుచు నున్నవార లో
సుత, యిఁకఁ గ్రొత్తఁగాఁ జనదు ♦ సుమ్ము విధిం దగ నిర్ణయింపఁగన్. 307

క. తనయా నీకై హోమం,బును జేయఁగ సాధ్యపడదు ♦ మును పుట్టినదే
వనికాయమునకె భాగం, బని నిర్ణయ మయ్యె మున్నె ♦ య ట్లౌట నీకన్. 308

తే. నీకుగా మంత్రములు లేవు ♦ నిఖిలమునులు
ప్రాగ్విధులఁ బూని హోమముల్ ♦ పరమనియతిఁ
జేయువారలు రెండవ ♦ సృష్టియందు

ద్వాపరంబున ఖ్యాతిఁ బొందఁగఁ గలవు. 309

క. అణిమాదికసంసిద్ధుల, గణనకు రాఁ గలవు పుత్త్రికా, సకలజన
ప్రణుతికిఁ దగు దేవత్వము, గుణవితతిం బొందఁ గలవు కోరిక మీఱన్. 310

వ. మఱియు ఘృతగవ్యాదులఁ జాతుర్మంత్రంబుల నిన్ను నుద్దేశించి ద్విజులు వేల్తురు. నీ వకాలంబున నాయుర్వేదంబు రచింపఁగలవు. పరమేష్ఠియు నీయర్థం బెఱుంగు నని పలికి పంకజాక్షుం డంతర్హితుం డయ్యె. ద్వితీయద్వాపరంబు రాఁగ సునహోత్రపుత్త్రుం డగు దీర్ఘతపుం డనుమహీజాని యబ్జు నుద్దేశించి పుత్త్రార్థి యై తపం బొనరించె నప్పుడు ధన్వంతరి ప్రత్యక్షం బగుటయు రాజిట్లనియె. 311

క. పరితుష్టమతివయే నీ, వురుతరసుగుణాలవాల నుత్తము సుతునిం
గరుణింపవె మహాత్మక, కరుణాకర, యనిన నబ్జు కావుత మనుచున్. 312

క. అంతర్హితుఁ డై యాధన్వంతరి చనఁగా నృపాలవరుఁడు చనియె శు
ద్ధాంతమునకుఁ దద్భార్యయు, సంగత గర్భంబుఁ దాల్చి యాత్మజుఁ గనియెన్.

క. క్షితిపతికిన్ ధన్వంతరి, సుతుఁ డై జన్మించె సుగుణశోభితుఁ డై ని
ర్జితశాత్రవసంచయుఁ డై, ప్రతి లేనిపరాక్రమమున భాసిల్లెఁ దగన్. 314

తే. కాశిరా జనునామవిఖ్యాతి నొంది
మునివరుం డౌ భరద్వాజు ఘనతరకృప
నభ్యసించె నాయుర్వేద మానుపూర్వి
కముగ నద్దాని నష్టవిధములఁ జేసి. 315

క. తనశిష్యుల కొసఁగె నతం, డనఘమతిం గేతుమంతుఁ డనుపుత్త్రునిఁ గాం
చెను భీమరథుం డనునం, దను నాతఁడు గనియె సుగుణధాముఁ డతండున్. 316

క. సుతుని దివోదాసునిఁ గనె, క్షితిపతి యాతండె కాశికిం బ్రభువరుఁ డై
హితముగఁ బాలించెఁ బ్రజా, తతి నంతసమంద శాస్త్రధర్మసరణితోన్. 317

—— కాశీపుర వృత్తాంతము. ——

క. అంతకు మును పావనస, మంతయు బలశౌర్యధైర్యహృత్పరిపాటిన్
సుంతయుఁ దఱుఁగక క్షేమకుఁ, డంతము నొందింప శూన్య మై యుండెఁ దగన్.

తే. మును నికుంభుండు నాఁ జను ఘనుఁడు కాశి, పత్తనంబును శపియించె వర్షదశక
శతము లిప్పురి శూన్యమై క్ష్మాతలమున, బరఁగుఁ గావుత మనియె దైవవిధి నంత.

వ. శాపాంతంబున దివోదాసుం డప్పత్తనంబుం బాలించె నప్పుడు మును లిట్లనిరి.

చ. ఘనమతి యానికుంభుఁ డట్లు కాశిని నేల శపించె నవ్వఁ డా

తని కిటు కోప మవ్వారవ♦శంసముపైఁ బరఁగంగఁ జేసె నా
తనిచరితంబుఁ జెప్ప మిఁకఁ ♦ దత్త్వవిదుత్తమ, సూతపుత్త్రి, నా
మునులకు సూతుఁ డిట్లనియె ♦ మోదరసైకనిమగ్నచిత్తుఁ డై. 321

క. మునులార, దివోదాసుం, డనుజనపతివరాని కాశి♦కాఖ్యపురము న
త్యనుపమగోపురసౌధ,మ్మును బొంది వసించె ధైర్య♦మున వ్రాతరిపుఁ డై. 322

చ. హరుఁడు మహీధరేంద్రసుత ♦ నర్మిలిఁ బెండిలి యై సతీప్రియం
బు రమణ దీర్పఁగాఁ దనదు ♦ బుద్ధిఁ దలంచి హిమాలయంబునం
దు రహి వసించె నీశ్వరుని ♦ తోరపునాజ్ఞను భూతవారముల్
నిరుపమవేషముల్ తనరఁ♦ నిల్చెను నాథునిచెంత నంతటన్. 323

చ. తనదువిభూతి కెంతయు ని♦తంబిని దానును నంతసంబునన్
దనరఁగ శీతభూధరుని♦తంబిని మేన యనవ్యా మొప్పఁగాఁ
దనసుత నల్లునిం గనుచుఁ ♦ దాఁ బరితోషము లేక పుత్త్రితో
ననియెఁ గుమారి, నీదుపతి ♦ యర్థవిహీనుఁడు రూపహీనుఁడున్. 324

తే. విరహితాచారుఁ డయ్యును ♦ వెడఁగుబుద్ధి, లజ్జ లేక వసించు నే♦లాగు నీకు
నిష్టపడియెనో యని తల్లి ♦ హెచ్చరింప, స్త్రీస్వభావంబునన్ క్షమఁ♦జెంద కపుడు.

చ. మనమున నెంతో యాతురము ♦ మైకొన నేమియు మాఱు పల్క కా
త్మ నలరినట్లు సుస్మితము ♦ తల్లి కనుంగొనఁ జేసి ప్రాణనా
థుని గన నేఁగి వ్యాకులత ♦ దోఁపఁగ నివ్విధిఁ బల్కె నిందె ని
ల్చిన నిఁక గౌరవంబు చెడుఁ ♦ జెచ్చెఱఁ జేర్పుము మానివేశమున్. 326

చ. సతి యిటు పల్కినంతటను ♦ శంకరుఁ డాత్మఁ దలంచి యట్లె నీ
పతికి యసౌఖ్యధామమును ♦ నందఁగఁ జేసెద నంచు లోకసం
తతిఁ బరికించి భూస్థలి న♦నామయ మై సుఖదంబు నై పవి
త్రతమము నై చెలంగు పుర♦రాజము కాశియె యంచు నెన్నుచున్. 327

తే. అది దివోదాసపాలితం ♦ బై తనర్చు, బెంచి పార్శ్వస్థు గణపతి ♦ హెచ్చరించి
వత్స! నీవేఁగి మృదుహిత♦వాక్యములను, బల్కు మాతండు దుర్భర♦బలుఁడుసుమ్ము.

క. మంచియుపాయమ్మును మది, నెంచి మహీపాలుచిత్త ♦ మెఱిఁగి యెటుల నే
మించిన శౌర్యంబున మర,లించి పురంబును గ్రహింపు ♦ లీలయ పోలెన్. 329

తే. అనిన గణనాథుఁ డానికుం♦భాహ్వయుండు
కాశికాపురి కేఁగి మం♦త్రకుఁడు నాఁగఁ
బరఁగుభూసురవరుని స్వ♦ప్నంబునందుఁ

గానఁబడి మోద మిగురొత్తఁ♦గా వచించె. 330

క. భూసురవర, నీయిష్టము, చేసెద నా కుండఁ దగిన ♦ క్షేత్రం బొం డీ
భాసురపురమునఁ జూపుము, శ్రీసంతతి యలరఁ బ్రతిమ ♦ చేయింపు మొగిన్.

క. పురమునకు వెలుపలన్ సుస్థిరదేవాలయము గట్టి ♦ చేర్పుము నన్నున్
గురుతరపూజ నొనర్పుము, పరితుష్టుఁడ నై యొసంగు♦వాఁడం బ్రియమున్. 332

క. అని స్వప్నంబునఁ బల్కిన, విని యాభూసురుఁడు లేచి ♦ వెఱఁగంది క్షితీ
శునియాజ్ఞఁ గొనుచు విధిఁ బత్తనబాహ్యమునందుఁ గట్టె ♦ దైవతగృహమున్.

చ. అనవరతార్చనంబుల మ♦హావిభవాధికగంధధూపదీ
పనికరచారుమాల్యముల ♦ స్వాదుతరాన్నములన్ యథార్హపూ
జనములఁ దృప్తుఁ జేయుచును ♦ సంతతముం దదుదీరితక్రమం
బున గణనాథు నెంతయును ♦ భూసురుఁ డొక్కటఁ బూజ సల్పఁగన్. 334

తే. వరసహస్రంబు లాగణ♦పాలకుండు
పురజనంబుల కిడుచుండెఁ; ♦ బుత్త్రికనక
ములను దీర్ఘాయువును భక్తు ♦ లలరునట్లు
కరుణ నొసఁగుచు నుండె న♦క్కాలమందు. 335

చ. జనపతిభార్య భవ్యగుణ♦శాలిని దైవతభక్తిఁ గ్రాలుకా
మిని సుయశాభిధాన, పతి ♦ మెచ్చి యనుజ్ఞ నొసంగఁ బోయి పూ
జనములఁ దృప్తుఁ జేసి తమి ♦ సంతతిఁ గోరెఁ గుమారవర్గమున్
మనమున నెంచి యాదివిజ♦మాన్యుఁ డొసంగక యుండెఁ బుత్త్రులన్. 336

ఉ. భూతలనాథుఁ డాగ్రహము ♦ పూనినఁ జాత మటంచు నుండఁగా
నాతి యహర్నిశంబులును ♦ నమ్మిక భక్తి సపర్య చేయఁగా
నాతఁడె సుంతయే వరము ♦ నాతఁ డొసంగమి నెంచి క్రోధ మ
త్యాతత మై యొసంగఁగ జ♦నాధిపుఁ డివ్విధిఁ బల్కెఁ గ్రూరుఁ డై. 337

తే. పురబహిర్ద్వారమున నున్న♦భూత మిద్ది, పౌరులెల్లను గోరిన ♦ వరము లొసఁగు
నాకొసంగదు వర మేమి ♦ నాదు తప్పు, గలదొ పూజల నావారు ♦ గా ఘటింత్రు.

క. చిరకాలము యాచించినఁ, గరుణారస మింత లేక ♦ కామినికి సుతో
త్కరలబ్ధికి వర మీయఁడు, గురుభక్తి కృతఘ్నుఁ డితఁడు ♦ కుంభినిలోనన్. 339

క. ఇఁక నాదగుపూజను నీ, వికటస్వాంతుండు గొనఁగ ♦ వెరవు గలదె నే
నిఁక నోర్వఁ జాల వేగమ, శకలంబులుగా నొనర్తు ♦ స్థానం బిపుడే. 340

తే. అనుచు శపథంబు పల్కి యు♦య్యవనివిభుఁడు

కల్మషాత్ముండు గావునఁ ♦ గీడుచేయఁ
బూను సెంతయు స్వకులవి♦భూతినాశ
కర మని తలంప కప్పుడ ♦ కదలి పోయి. 341

క. దేవాలయంబుఁ జూర్ణము, గావించినఁ గ్రోధరసము ♦ కడఁకన్ బొదలం
గా విభునిన్ శపియించెను, దేవాధిపుగణవిభుండు ♦ తీవ్రోద్యముఁడై. 342

క. అపరాధము చేయని న, న్నపగతసంస్థానుఁ జేసి ♦ తపనీశ్వర నీ
దుపురీలలామ వాఁ గడు, నపగతజనసంకులంబు ♦ హరికృప యున్నన్. 343

క. అనుచున్ శాపం బిడినం,తని పురి శూన్యంబు గాఁగఁ ♦ దనరిన నీశుం
గొని తెచ్చి నికుంభుఁడు పా,వనవసతిగ నెంచెఁ బురముఁ ♦ బరశివుఁ డంతన్.

క. గిరిజయు శంకరుమహిమ, స్ఫురణంబునఁ బొలుచు నట్టి ♦ పురమున వేడ్కన్
బరశివుని గూడి తమిమైఁ, జరియించెం ద్రిదశపూజ్య ♦ చరణాంబుజ యై. 345

చ. హరుఁ డొకనాఁడు గౌరిఁ గని ♦ యార్య, గృహం బిది చూడ నిత్యసుం
దర మయి యొప్పె దీని విడ♦నాడను నో యవిముక్త మై మనో
హరముగ నుండఁగా వలయు ♦ నస్మదగారము బుద్ధి నెన్న నీ
సురుచిరవర్తనం బటుల ♦ శోభిలుగాన వసింతు నెప్పుడున్. 346

ఉ. భామిని నన్నుఁ గూడి యిట ♦ భవ్యసుఖంబులఁ బొందు మంచు నెం
తో ముద మొప్పఁ బల్కె నిటు ♦ ధూర్జటి పల్కుటఁ గాశికాపురం
బీమహినం స్తుతింపఁబడు ♦ నెల్లరచే నవిముక్త మంచు ను
ద్దామవిభూతిమైఁ దుహిన♦ధామకుమారి వసించె భర్తతోన్. 347

తే. కాశికాపురి కాశాప ♦ కారణంబు
మానిమండనులార, య♦మ్మాడ్కిఁ గాన
నీశుఁ డప్పురి వసియించుఁ ♦ గృతయుగాది
కముల మూఁడింటఁ దా గౌరిఁ ♦ గలిసి తమిని. 348

క. కలియుగము రాఁగ నీశ్వరుఁ, డల గౌరియు దృష్టగోచ♦రాంగంబులతో
విలసిల్లుదు రవ్వలఁ గృత, మెలమిని రా నొవ్వు చుందు ♦ రెప్పటిభంగిన్. 349

తే. భద్రసేనునిపుత్త్రుల ♦ బలిమిఁ బట్టి
చంపి వైచి దివోదాసుఁ ♦ డంపితముగఁ
గాశి వసియించె రాజ్యంబుఁ ♦ గడిమిఁ గొనియె
భద్రసేనుని కడపటి ♦ బాలకుండు. 350

వ. దివోదాసునిచేఁ గరుణ మెఱయ విడువం బడియెఁ గావున వాఁ డొక్కరుండ

బ్రదికె. దివోదాసుండు ఋషద్వతియందుఁ బ్రతర్దనుం గాంచె. వాఁడు రాజ్యం బును బాలించె. వత్సగర్గు లనునిరువురుపుత్త్రులు ప్రతర్దనునకుం గల్గిరి. వత్స పుత్త్రుం డగునలర్కుండు సన్నతిం గాంచె. అఱువదియాఱు వేలసంవత్సరంబులు యౌవనంబున నలర్కుండు రాజ్యంబుఁ బాలించుచు లోపాముద్రాప్రసాదం బున దీర్ఘాయువు నొంది శాపాంతంబున క్షేమకరాక్షసునిం జంపి వారాణసీ నగరంబున వసియించు నని పూర్వు లొక్కశ్లోకంబున రాజును వర్ణించిరి. సన్నతిపుత్త్రుండు సునీథుం డతనితనయుండు క్షేమాహ్వయుం డతనికొడుకు కేతుమంతుం డాతనినూనుండు ధర్మకేతు వతనియాత్మజుండు సత్యకేతుం డత నిసుతుండు విభు వతనికొమరుండు సువిభు వాతనికుమారుండు ధృష్టకేతు వతనిదాయాదుండు వేణుహోత్రుం డతండు గార్గ్యునిం గనియె. ఆతనికులం బున బ్రాహ్మణక్షత్త్రియులు గల్గిరి. వీరు కాశ్యపు లింక రజనూనుల నెఱిం గించెద. 351

ఆ. రజి యనంగఁ దనరు ♦ రాజన కాత్మజు
లైరి యైదునూఱు ♦ లమర విభుని
కతిభయంబు నొనఁగు ♦ నట్టిశౌర్యంబులఁ
గ్రాలి రన్వయంబు ♦ రాజ మయ్యె. 352

దేవతలు బ్రహ్మకడకుం బోవుట.

చ. సురలకు దానవావళికిఁ ♦ జూడ భయంకర మైనయట్టిసం
గర మొనఁగూడె నంత సుర♦కాండము రక్కసు లబ్జనూతి మం
దిరమున కేఁగి యిం దెవరు ♦ నిర్జితు లై చనువార, లెవరు ని
ర్భరతరపౌరుషంబునని ♦ భాసిలువార లెఱుంగఁ దెల్పుమా. 353

చ. అన విని పంకజాసనుఁ డు♦దంచిత వాగ్భణితిఁ వచించె నో
దనుజవరేణ్యులార, విబు♦ధప్రభులార, రజిక్షమాధిపుం
డనుపమశౌర్యధుర్యుఁ డభ♦యుం బిడి యెవ్వరిఁ బొందు వార లే
పున విజయంబుఁ గాంతు రిది ♦ పోలఁ దలంపుఁ డసంశయంబుగన్.354

క. రజి నృపతి యొందు రాజిలు, విజయశ్రీతరుణి యచట ♦ వేడ్క వసించున్
విజయరమ యెందు నిల్చునొ, నిజముగ ధృతి యాస్థలమున ♦ నిల్చుం జేర్మిన్.

క. ధృతి యెందొ యందె ధర్మం, బతులితధర్మం బ దెందు ♦ నలరునొ జయ మ
ప్రతిమంబుగ నం చొప్పు వి,తతధర్మం బెందు నందుఁ ♦ దప్పక జయ మా. 356

చ. కతధృతి యివ్విధిం బలుక ♦ నంతన మంది సురాసురుల్ రజి

క్షితిపతిసాహ్యముం గొనఁగఁ ♦ జెచ్చెఱఁ బోయి మహాదరంబునన్
హితనుతులన్ నృపోత్తముని ♦ నెంతయు వేఁడి సురాసురుల్ మహీ
పతివర, కార్ముకంబుఁ గొని ♦ వచ్చి జయం బిడు మాకుఁ బ్రీతితోన్. 357

చ. దివిషదు లాసురుల్ విజయ ♦ తృప్తిఁ గనం బలుకంగ నంత భూ
మివరుఁడు పల్కె దేవతల ♦ మించినశౌర్యమునన్ జయించి దే
వవిభుఁడ నై చెలంగ్గెదను ♦ భద్రరమం దమిఁ బొందువాఁడ, దా
నవవరులార నా విని మ♦నంబుల నంతన మంది యాశరుల్. 358

క. మా కింద్రుఁడు ప్రహ్లాదుఁడు, వీక నశనికొలకు నేము ♦ విజయస్ఫురణం
బే కోరి రణ మొనర్పఁగ, నీకరణిని వచ్చినార ♦ మీావును గడఁకన్. 359

ఆ. సురల నిల్వరింపు ♦ క్షోణీశ, యన విని
యాతఁ డియ్యకొనియె ♦ నంతఁ ద్రిదశు
లతనితోడఁ బల్కి ♦ రమరులఁగూడి దై
త్యవ్రజంబు నోర్చి ♦ యమరపదము. 360

క. పాలింపు మింద్రనామము, గ్రాల నన్ సంతసిల్లి ♦ ప్రహ్లాదునకై
యేల జయింపఁగవలె దే,వాళిని దానవులఁ గెల్తు ♦ ననిలో ననుచున్. 361

క. సురలకు నభయం బొసఁగుచు, శరపూరిత చాపుఁ డగుచు ♦ సంగరమున ని
ర్జరరిపులఁ జెండె నని హత, గురు తేజుల నెల్లఁ దీవ్ర ♦ కోపస్ఫూర్తిన్. 362

చ. దనుజులచేతఁ జిక్క గత ♦ ధైర్యమునన్ వెతఁ గుందునిందిరా
వనజదళాక్షి లోఁ గొనియెఁ ♦ బౌరుష మూని రజిక్షమేశుఁ డా
తనిఁ గని దేవతాళియును ♦ దాను శతక్రతుఁ డిట్లు పల్కె నో
మనుజవరేణ్య, నే రజికు♦మారుఁడ నం చొగిఁ బల్కె వెండియున్. 363

ఉ. భూనుతకీర్తి, నీమహిమ ♦ పూని వచింపఁగ నద్భుతంబు నిం
దేను భవత్తనూజుఁడను ♦ నింద్రుఁడ నీవ యసంశయంబు నీ
సూనుఁడ నన్నఖ్యాతి మహి ♦ శోభిల నుండెద నన్న నింద్రుఁ డే
మో నిజమూడె నంచు మది ♦ నొయ్యన నమ్మి మహీశుఁ డీకొనెన్. 364

చ. శతమఖుభావలం బ్రియము ♦ సంధిల రాజు దివంబు నొంద భూ
పతినుతు లెల్ల స్వర్గమున ♦ భాగముఁ బొందఁగ నాక్రమించి రీ
గతిఁ జిరకాల మేగఁగ ని♦కామహృతాత్మ్యమందు నిర్గత
క్రతుతతిభాగుఁ డయ్యె సుర♦రాట్టు వరంతపుఁ డయ్యె నయ్యెడన్. 365

క్రాంచపదము. మించినశోకం బాత్మ దహింపఁ ♦ మృతిగనుటరయన ♦ మితసుఖమానం
చెంది సురేజ్యా శాంతమనీషా ♦ హితకరుఁ గనఁ జని ♦ యెనఁగెడిదుఃఖం
బందితధైర్యం బారఁగ నింద్రుం ♦ డవు డణఁచుచు నను ♦ తనదృశశక్తిం
గాంచిన వైరుల్ మామకలక్ష్మిం ♦ గరుణ విడిచి కొనఁ ♦ గనుగతిలేమిన్. 366

క. మీపాదసరసిజంబుల, నే పదిలము గాఁగ నమ్మి ♦ యేతెంచితి నో
తాపసవర్య, మఖాంశం, బేపగిది న్నాకుఁ జిక్కు ♦ నెఱిఁగింపఁగదే. 367

క. బదరీఫలమంతైనను, మదలక ప్రతిమఖమునందు ♦ భాగము నాకుం
గుదిరెడుగతి దయసేయవె, సదయాత్మా, బ్రహ్మసూని ♦ సముదయపూజ్యా. 368

తే. అల్ప మైనపురోడాశ ♦ మాదరమున
భక్షణము చేసి శీతల♦స్వాంతుఁడ నయి
బ్రతికి యుండెదఁ గృశుఁడ నై ♦ వంతలెల్లఁ
గాఱియ నలంప నున్నాఁడఁ ♦ గదలలేక. 369

క. బలమును శౌర్యము ధైర్యం, బలరజిపుత్త్రికులచేత ♦ నపహృత మయ్యెన్
విలయంబు చేకుఱెన, న్నలయింపక వైరు లుందు ♦ నటుచేయఁగదే. 370

చ. అన విని దేవరాజగురు ♦ వాతనిదైన్యముఁ గాంచి ప్రీతిమై
ననియె సురేశ, మున్న విని ♦ యార్తి వహించినవాఁడ నాట నే
ననయము నీదుక్షేమము నె ♦ యారయు చుందుదు నేను శక్తిగ
ల్గినఁ బనిఁ జేయకుందుదునె ♦ ఖేదము వాయుము మీఁద లగ్గగున్. 371

క. నీకై హితంబు సేయఁగ, నాకుం గల శక్తి కొలఁది ♦ నయహితచరితా
నాకవిభూ, పూనెద నిఁక, బ్రాకటసురరాజ్యలక్ష్మి ♦ రంజిలఁ బొందున్. 372

తే. చింత సేయకు మయ్య, య♦చిరముగ మఖ
భాగములఁ బొందువాఁడవు ♦ భద్ర మగును
గ్లేశమున కించుకయు నవ♦కాశ మీయ
కుము మనంబున నేఁ బోయి ♦ కోర్కెఁ దీర్తు. 373

క. అని పలికి యింద్రవృద్ధికి, ననుపమకర్మములఁ జేయ ♦ నారజితనయుల్
మనములు గలంగ మోహం,బునఁ బొదలిరి బుద్ధివిభవ♦ముల్ చెడిపోవన్. 374

వ. మఱియు నా రాజపుత్త్రికులు ధర్మశూన్యులు, బ్రహ్మద్వేషులు నగుట వీర్యపరాక్రమవిహీను లైన నింద్రుం డతిసులభంబుగ వారల జయించి స్వారాజ్యంబు నొంది రజిపుత్త్రులం దునిమి నిష్కంటకం బగు త్రిదివంబును బాలించె. ఎవ్వ

రీయింద్రప్రచ్యుతిప్రతిష్ఠలం జదువుదురు వినిపింతు రవ్వారలు దౌర్భాగ్యనివృత్తు
లగుదురు. 375

మరుత్కన్యావంశవర్ణనము.

క. అనినఁ విని సూతునిఁ గ,న్గొని మౌనులు సంతసంబు ♦ గోటికి నెక్కన్
మునివర్య ! యామరుత్తుని, తనయామణి దార యయ్యె ♦ ధరణివిభునకున్. 376
తే. ఎట్టివీర్యంబు గలవారి ♦ నెట్టిసుగుణ, సంపదను మించువారి నా♦సాధ్వి సుతులఁ
గాంచె నవ్విధ మెఱిఁగింపు♦కరుణననినఁ, గథకుఁ డిట్లను నమ్మౌని ♦ కాంతు లలర.
సీ. అన్నకామంబున ♦ నమ్మరుత్తు మహాత్ము, సోము నారాధించి ♦ శుభతమగుణుఁ
బ్రతిమాసమున నఱు♦వది వత్సరము లిట్లు ప్రార్థింపఁ దఱుఁగక ♦ స్వాదు వైన
యన్నం బొసంగె న♦య్యది యెల్లకోర్కుల నీయఁ జాలునుజుండి ♦ తృప్తిమీఱ
నొకమాఱు భుజియింప♦నుందునక్షయముగ నరుణోదయమునుండి ♦ యవిరతముగ
తే. నితరులకుఁ బెట్టి నను క్షయ ♦ మించుకయును
లేక వర్ధిల్లు నంత న♦బ్భూపకళత్రుఁ
దతిముదమున మిత్ర, జ్యోతి ♦ యనెడుఘనుని
తనయుఁ బెండ్లాడి యంత న♦త్తన్వివలన. 378
చ. కనియెఁ గుమారులన్ ఘనుల ♦ గాఢతపస్వుల, వారు మోక్షద
ర్శను లయి గేహధర్మములఁ ♦ జయ్యన వీడి యతీంద్రులై నిరం
జనుఁ బరమేశు లోకపతి ♦ శాశ్వతవైభవు దివ్యతేజు న
మ్మనముల నెన్నుచుండి రభి♦మానము వీడి కృపాంబురాసులై. 379
క. వనితయు మఱియు ననేనసుఁ, డనుసూనుని క్షత్త్రధర్ము ♦ నతిశౌర్యునిఁ గాం
చెను వాఁడును బ్రతిపక్షుం, డనుసూనుని శౌర్యశాలి ♦ నమలాత్ముఁ గనెన్. 380
చ. అతనికి సృంజయుం డనెడు ♦ నాత్మజుఁ డుద్భవమందె వాఁడు వి
శ్రుతగుణుఁ డయ్యె నాతనికి ♦ సూనుఁడు పుట్టె జయాఖ్యుఁ డంత న
య్యతుల గుణాఢ్యుఁడున్ విజయు ♦ నాత్మభవుం గనె వానిపుత్త్రుఁ డై
వితతయశస్వి యై జయుఁడు ♦ వేడుక నించెను దండ్రి కెంతయున్. 381
తే. అతఁడు హర్యశ్వుఁ డనుపుత్త్రు ♦ నమ్మహీంద్రుఁ
డాత్మభవు సహదేవుని ♦ నతులశౌర్యు
నతఁ డహీనాఖ్యభూజాని ♦ నాక్షితీంద్రుఁ
డంతఁ గనియె జయత్సేనుఁ ♦ డనెడువాని. 382

వ. వానికి సంకృతియు, నతనికిం గృతధర్ముండను మహాత్ములు పుట్టి రీపుత్త్రు లెల్ల
క్షత్త్రధర్మపరాయణు లింక నహుషసంతతి నెఱింగించెద నాలకింపుఁ డని
కథకుండు మఱియు నిట్లనియె. 383

యయాతి చరిత్రము.

చ. మునివరులార, సత్త్వగుణ♦ముఖ్యుఁడు పౌరుషశాలి లోకపా
వనమహిమాఢ్యుఁ డానహుష♦వల్లభుఁ డార్వురఁ గాంచెఁ బుత్త్రులన్
మనుజవరేణ్యులన్ సుజన♦మండలపోషకులన్ మహేంద్రులో
నన యగువారి భూతహిత♦కృద్ఘనచిత్తుల నెమ్మి మీఱఁగన్. 384

తే. యతి, యయాతి, వియతులు, సం♦యాతి యతని
తమ్ముఁ డాయాతి యతనికిఁ ♦ దమ్ముఁడు కృతి
యతియ యందఱిలో జ్యేష్ఠుఁ ♦ డతనికంటె
సద్గుణములన్ యయాతి శ్రే♦ష్ఠతరుఁ డరయ. 385

క. యతి కాకుత్థ్సునికన్యక, ద్వితీయగాఁ బరఁగ జ్ఞాన♦వృద్ధుం డయి శా
శ్వతపదము నొందఁ జాలెను, గతిఁ దలఁచుచు మౌనియయ్యెఁ♦ గమునియమమునన్.

క. తక్కంగలపంచక మొగి, నుక్కు మిగిలి వెలసె నందు ♦ నురుశౌర్యమునన్
ముక్కంటికినముఁడై నృపు, లొక్కటఁ గొలువన్ యయాతి ♦ యురుయశుఁడయ్యెన్.

చ. అతఁడును శుక్రపుత్త్రి యయి ♦ యందమునం దగు దేవయానినిన్
సతిగ వరించె బ్రాహ్మణులు ♦ శాస్త్రనుసిద్ధవివాహ మియ్యెలా
పతి కని చెప్ప నంత వృష♦పర్వని పుత్త్రిక దేవయానికిన్
హితముగ సేవ చేయుటకు ♦ నేర్పడి యుండెడుదానిఁ బ్రేమ చేన్. 388

క. పెండిలి యై యంతట భూ,మండలపతి దారయుగము ♦ మమతం గను చు
ద్దండభుజశౌర్యుఁ డై యా, ఖండలవిభవంబు మీఱ ♦ త్సౌస్థల మేలెన్. 389

తే. శుక్రకన్యయు యదుతుర్వ♦సులను గాంచె
దుహ్యు, వనుఁ, బూరు, శర్మిష్ఠ ♦ దోర్బలాఢ్యు
కులను ముప్పుర సూనులఁ ♦ గోర్కి గాంచె
నింద్రసంకాశు లై వార ♦ లెసఁగి రవని. 390

క. వారల శర్మిష్ఠ ప్రియుం, బారఁ గనినసుతుల ముగుర♦ వనిహతశౌర్యో
దారులఁ గని ముదితుం డై, చారురుచిన్ వెలుఁగు రథము ♦ శక్రుఁ డొసంగెన్.

క. కనకమయం బై యారథ, మనిఁ దనరుచునుండు; దాని ♦ యశ్వమ్ములు చి

త్తనిభగతిం దనరారుచుఁ, గొనియాడఁగఁ జాలియుండుఁ ♦ గుంభినియందున్. 392

చ. శతమఖదత్త మౌరథము ♦ సాయకహీనము గాక యొప్పు దు
ద్ధతిఁ దగుతూణముల్ గలుగు ♦ దాని యయాతిమహీంద్రుఁ డెక్కి ది
క్తతిఁ దగురాజవర్యులను ♦ దారుణయుద్ధమునన్ జయించి ని
ర్గతభయుఁ డై చెలంగె సుర ♦ రాజవిభూతి నెసంగు చెంతయున్. 393

వ. సురాసురస్తుతిపాత్రుం డై మహారథి యనం బ్రఖ్యాతిం గాంచె. కౌరవుం డగుజన
మేజయుండు రాజ్యంబు పాలించుకాలంబుదనుక నారథంబు నాశం బొందక
చెలంగు చుండియు గార్గ్యశాపంబున నశించెఁ. దన్నాశకారణం బెఱింగించెద
నని సూతుండు మౌనులం గాంచి. 394

తే. గార్గితనయుని నొక్కట ♦ క్ష్మావతీంద్రుఁ
డుద్ధతిని లోహగంధి వై ♦ యుక్కడంచెఁ
బాప మయ్యది కడువడి ♦ బాధచేయ
నొక్కచో నుండఁ జాలక ♦ యుర్విఁ దిరిగె. 395

చ. పురజను లామహీధవుని ♦ భూరితరాఘుని వే త్యజింప నా
ధరణివిభుండు సౌఖ్యము గ♦శం బయినన్ బహుదుఃఖభాగుఁ డై
స్థిరహృదయుండు గాక యిఁకఁ ♦ జేయఁగ నర్హపుఁ గార్య మెద్ది యం
చరయుచు శౌనకుం డనుమ♦హర్షినిఁ జేరఁగఁ బోయి దీనుఁ డై. 396

క. శరణమ్ము వేఁడినన్ ముని,వరుఁ డింద్రోతుని మునీంద్రు ♦ భవ్యమనీషన్
ధరణిపున కొసఁగి యీముని,వరుఁ జెప్పినయట్లు సేయఁ ♦ బాయు నఘ మనన్. 397

చ. మునివరుఁ డశ్వమేధమఖ♦ముం దమిఁ జేయు మటంచుఁ జెప్ప న
ప్పుని విధిగా నొనర్చి యఘ♦బాధ తొలంగఁగ సౌఖ్య మందె న
జ్జనపతియింట భాసిలెడు ♦ స్యందన మింద్రునిచెంత కేఁగె దా
ని నవుడు చేదిభూపతికి ♦ నెమ్మి నొసంగె మహేంద్రుఁ డాదృతిన్. 398

ఆ. శక్రదత్త మైన ♦ స్యందనంబును బొంది, యాధరాధిపుఁడు బృ♦హద్రథాఖ్యు
నొసఁగ నారథంబు ♦ నెక్కి స్వేచ్ఛాగతిఁ, దిరిగి యతఁడు చేరె ♦ సురపురంబు. 399

చ. క్రమముగ నారథంబును ధ♦రాపతివర్యులఁ బొందుచుం దగన్
ఱుమఁ దెలువారుచున్ మహిమఁ ♦ గ్రాలుచు నెందును నడ్డు లేక ని
ష్టముకొలఁదిం జరించుచును ♦ సంగరసీమల నాశమొంద శా
త్రవమహిమ సంస్తుతం బగుచుఁ ♦ దద్దయు రాజిలె నేమి చెప్పుదున్. 400

తే. దానిమహిమను వర్ణింపఁ ♦ దరము గాదు

స్యందనం బద్ది యాజరా♦సంధువశము
నందు నుండంగ ధర్మపు♦త్రాగ్రజుండు
భీముఁ డాతని ననిఁ జంపి ♦ ప్రియముతోప. 401

చ. అరదము స్వీకరించి తమ ♦ కావద కెల్లను బావ నున్నశ్రీ
హరికి నొసంగె నింక వినుఁ ♦ డాదర మొప్ప యయాతిగాథ నో
ధరణిసురేంద్రులార, ఘన♦తం జెలువారి యయాతి వృద్ధుఁ డై
కర మనురాగ మొప్ప సుతుఁ ♦ గాంచి వచించె మనోజ్ఞభాషలన్. 402

శా. ప్రేమం గంటిని నిన్ను నోసుత, గురు ♦ ప్రీత్యంతరంగా, మహా
భీమం బై జర నన్నుఁ బొందె నిదిగో ♦ పెంపొందు గాకేళముల్
కామిన్యాద్యతి మున్ను పొందియును, ని♦క్కాలంబునం దెల్ల నై
సామాన్యాద్యతినైనఁ బొంద విది యే♦ చందం బొకో యక్కటా. 403

తే. శుక్రశాపంబునం జేసి ♦ సారిది యౌవ
నంబునం దృప్తిపొందదు ♦ నాదుచిత్త
మట్లు గావునఁ దొలితన♦యా, గ్రహింపు
మీజరాభారమును మాట ♦ లింక నేల. 404

క. త్వరపడి గ్రహింపు మాత్మజ, జర దీని భరింప నేను ♦ జాల నటన్నన్
ధరణీశుతోడ యదుఁ డా, దరణము విడి పల్కె నివ్వి♦ధంబునఁ గడఁకన్. 405

యయాతి తనతనుపలితనయును గ్రహించి యావన మియ్యఁ డని కొడుకుల నడుగుట.

చ. ధరణిసురాఘురక్షణము ♦ ధర్మము నాకుఁ బ్రయత్నసాధ్యమై
పరఁగెడు నద్ది యట్లగుటఁ ♦ బార్థివసత్తమ, నే గ్రహింప నీ
జర నది భీతిదం బగుచుఁ ♦ జాల నమంగళమై చెలంగు, దు
ర్భర, మది దోషమూలకము ♦ పానమువందును భుక్తియందునున్. 406

తే. పలితకేశంబు లొప్ప నొ♦వ్వాలకురాశి, యైన ముఖమెల్ల దైన్యంబు♦నూన శిథిల
గాత్రుఁ డై దుర్బలాకృతి♦గాఁ జెలంగ, వలయు నెవ్వనిఁ జేయంగఁ♦గలఁడొ చెపుము.

క. ననుఁ గాంచి బాలురెల్లను, మనుజాధిప హాస్య మొల్క♦మాటలఁ బెలుచం
గనలింప నోర్వఁ గలనే, మనమున నేఁ గోర దీని ♦ మాట లిఁకేలా. 408

క. కల రాత్మజన్ము లింకను, బలువిధముల నీదువల్కుఁ ♦ బాటించి మనం
బలరింపఁ జేయువారలు, విలసిత యౌవన మొసంగ ♦ వేడ్కవడరోకో. 409

చ. తనయువరిష్ఠుఁ డిప్పగిది ♦ ధర్మము వీడి నిరంకుశంబుగాఁ
దన దగునాహఁ దెల్ప విని ♦ ధాత్రివిభుండు మహోగ్రకోపి యై

యనియె యదూ, మతోత్కటగు ♦ నాశ్రమమును వరధర్మమును మహిం
దనరుని దుష్టబుద్ధిఁ గొని ♦ నా దగునానతి చేయ కుండిపన్. 410

ఆ. న్యాయరీతి నిట్లు ♦ నరపతి వచియించి, యంత కంత కెక్కు ♦ దైన కోప
మంతరంగ మెల్ల ♦ ననలంబు వలెఁ గాల్ప, నాత్మజుని శపించె ♦ ననువు మెఱయ.

క. నావలన నుద్భవిల్లియు, యౌవన మొసఁగంగఁ జాల ♦ వాత్మగురువరుల
గావర మొప్పఁ దిరస్కృతి, నీవిధి నొనరించినాఁడ ♦ వి క్లాట నికన్. 412

తే. రాజ్యపాలనమందు సమర్హత గలుగదు
సంతతికి నీకు నిదియె నా♦శాప మనుచుఁ
దుర్వసునిఁ గాంచి పలికె నా♦డుముదిమిఁ గొని
యౌవనం బిమ్ము యిదియె నా ♦ యభిమతంబు. 413

చ. అన విని యూహ చేసి తన♦యగ్రజుఁ డవ్విధిఁ జెప్ప నవ్విధం
బునను వచింపఁ బూని యిటు ♦ పోలుగ పల్కఁగ వార్ధకంబు నేఁ
గొనఁ దలఁపంగఁ జాల నది ♦ కోర్కుల నెల్ల హరించు భోగముల్
మునుకొని మాపుఁగానఁ గొనఁ ♦ బూనను తండ్రి, భయంకరం బదే. 414

ఆ. సర్వకామములకు ♦ జర వినాశక మట్టి,దాని నే గ్రహింప ♦ మానసమున
కింపుఁ జెంప సౌఖ్య ♦ మీయంగఁ జాలిన, యౌవనంబు నీయ ♦ ననినఁ గనలి. 415

చ. తనయుఁడ వయ్యు నీవయును ♦ దండ్రికి నీయఁగఁ జాల నంచు దు
ర్వినయము మీఱఁ జెప్పెదవు ♦ పృథ్విని నీదుకులంబు నిల్వ దిం
కను బ్రతిలోమజాతియుతి ♦ గర్హిత మై పిశితాశనాఘ మై
కనుఁగొన నింద్య మాతుమకు ♦ త్స్మాపతి వాదువు మాట లేటికిన్. 416

క. గురుదారగమను లై పా, పరతస్వాంతములఁ బొల్చి ♦ పరఁగెదు మ్లేచ్ఛో
త్కరములతో వసియింపుము, స్థిరకీర్తిని మాని మూఢ♦చిత్త, కుమారా. 417

క. అని యిట్లు దేవయానీతనయుల శపియించి తనకుఁ ♦ దద్దయుఁ బ్రీతిం
గనఁబఱచెదు శర్మిష్ఠాతనయుని ద్రుహ్యుఁ గని పల్కె ♦ ధర్మ మలరఁగన్. 418

తే. వర్ణరూపంబులను మాపి ♦ వైభవమును
బొందఁ జాలనియటు చేయు ♦ ముదిమి వేయి
వర్షములు పొందు నీదుయౌ♦వనము నొసఁగు
మరల నీ కిత్తు వయసుఁ గు♦మారతిలక. 419

సీ. భరియింపరాక పా♦పములకు రాశియౌ నాజర మరల నే♦న గ్రహియింతు
ననిపల్క ద్రుహ్యుఁ డి♦ట్లను స్యందనంబును హయమును నెక్కంగ ♦ ననువుపడదు

కామినీరతిఁ బూనఁ♦గాదు సౌఖ్యంబులఁ బొంద నీయదు గాన♦ముదిమిఁ గొనఁగఁ
గాంక్షింప నోతండ్రి ♦ కరుణింపు మన విని యాగ్రహపరవశుఁ ♦ డై యయాతి
తే. పలికె నావలనం బుట్టి ♦ వయసు నడుగ, నీయఁజాలక పోతివి ♦ న్యాయ మెన్న
కిట్లు పల్కుటి గావున ♦ నింకఁ గాము, మనుభవింపంగ నేరక ♦ యార్తిఁ గనుము.
చ. సలిలములందు నావలను ♦ సంతతసంచరణంబు నీకగుఁ
గులమునఁ బూజ్యతం గొనక ♦ కుందుము భూపరిపాలనంబు నీ
కలవడ కుండుఁగాత మని ♦ యాగ్రహవృత్తి శపించి ద్రుహ్యు న
వ్వలఁ దనరారునట్టిసుతు ♦ వారక పిల్చి యయాతి యిట్లనున్. 421
ఆ. వేయి వత్సరములు ♦ నీయౌవనం బిచ్చి
నాదుముసలితనము ♦ నూఁది యుండు
మోయనూ, యటన్న ♦ నూహించి తండ్రితోఁ
బలికె ధర్మమార్గ ♦ మలరునట్లు. 422
మ. జర యంగంబుఁ దపింపఁ జేయ శిశు వే ♦ చందంబునన్ నిష్క్రియన్
బరఁగున్ దద్విధి నగ్నిహోత్రముల వే♦ల్వం జాల కత్యార్తితో
ధరణిం బొల్పుట పాడియే జనక, నా♦తాత్పర్య మేమన్న నీ
జర నేఁ బూనఁగఁ జాల నన్న నృపుఁ డం♦చత్క్రోధరక్తాక్షుఁ డై. 423
తే. నావలన నుద్భవిల్లియు ♦ యౌవనంబుఁ
దండ్రి కీయంగఁ దలఁప వో ♦ తనయ, యట్టు
లౌట దుర్భర మౌజరా♦వ్యాధిఁ దాల్చి
యుండఁ గల వింక నాశాప ♦ యుక్తి మఱియు. 424
చ. సుతులను గాంచి యౌవనము ♦ శోభిలు చుండఁగ వారు కాలుఁడే
గతి యని పోవ దుఃఖమును ♦ గాఱియ పెట్టఁగఁ గుందువాఁడ వా
హుతవహాలు వేల్వకే పతిత ♦ మొయ్యన దుఃఖము నొందువాఁడ వీ
వితమున నుండుమీ యనుచు ♦ వేడుకఁ జిన్నికుమారుతో ననున్. 425

పూరుఁడు యయాతికి యౌవన మిచ్చుట.

క. పూరునామక, పాపాకృతి, జర దీనిం బొంది నీకు ♦ సౌఖ్యావహ మై
పరఁగెడుయౌవన మిదుమీ, పరితృప్తిం బొందువాఁడ ♦ బహుసౌఖ్యములన్.
క. శతదశకవత్సరంబులు, హితగతి సౌఖ్యముల నొంది ♦ యెప్పటివలె నీ
గతి నొందువాఁడ నన విని, పితృవాంఛను దీర్ప నెంచి ♦ ప్రియముగఁ బలికెన్.
చ. ప్రియజనకా, భవద్విహిత♦రీతిని యౌవనముం గ్రహింపు నా

వయసు కృతార్థతం గనియె ♦ వార్ధక మొంది చరించువాఁడ సుం
తయు ననుమాన మొందక హి♦తంబుగ నిచ్చెద వే గ్రహింపు ప్రీ
తి యలర నన్న నాతనిమ♦తి స్థితికిన్ ముద మంది యిట్లనున్. 428

ఉ. ప్రీతుఁడ నైతి నీవలనఁ ♦ బెంపు వహింపుము రాజ్య మూని వి
ఖ్యాతి ధనంబుఁ గల్గి సుగు♦ణాలయు లై సుతు లొప్పి యెప్పుడున్
భూతల మెల్ల నేలఁగ వి♦భూతి దలిర్పఁగ సాధుమానినం
పూతము ప్రీతి నొంద నికఁ ♦ గాంచెద వాంఛితసౌఖ్య మేఁ దగన్. 429

చ. ఇదె గ్రహియింతు యౌవనము ♦ సిద్ధచరిత్రుఁడు భార్గవుండు పెం
పొదవఁగ నట్టిశక్తి నిడె ♦ నో తనయా, చిరకాల మిద్ది వె
ట్టిద మగునీజరం గొని ప♦టిష్ఠత మూని చరింపు నాకుఁ గాఁ
గొదవ యొకింత గల్గ దిఁకఁ ♦ గుంభిని నీయశ మొప్ప మెప్పగాన్. 430

క. అని పలికి శుక్రువరమునఁ, గనినమహాశక్తిచేతఁ ♦ గడఁగి తనయయౌ
వనము గ్రహియించి ముదునలి, తన మతనికి నిచ్చె నతఁడు ♦ తమి గ్రహియించెన్.

చ. ధరణివిభూత్తముండు సుఖ♦ధామముఁ బ్రాయము నొంది సమ్మద
స్ఫురణమునన్ మదిం దగులు♦పోలిక వాంఛలఁ గాంచుచున్ సుఖై
కరతిఁ జెలంగుచున్ స్మృతిని ♦ గాయము చెప్పినచొప్పుఁ దప్ప కా
తురపడ కాత్మశక్తి కొలఁ♦దుల్ మది నెంచి సుఖించె వేడుకన్. 432

వ. మఱియు నబ్భూపతిసత్తముండు. 433

చ. పితృతతి శ్రాద్ధసంఘమున ♦ విస్తృతయజ్ఞములన్ సురావళిన్
సతుల ననుగ్రహంబున, ద్వి♦జప్రకరంబుల నన్నపానసం
యుతిఁ, బరిపాలనాదృతుల ♦ నూరుజులం జరణోద్భవాళి నం
తత మభయప్రదానమున ♦ దస్యుతతిం దగునిగ్రహంబునన్
క్షితిపతిఁ బ్రోచె ధర్మరతిఁ ♦ జెంది ప్రజౌఘము రంజనక్రియన్. 434

మ. పురుహూతుం బురుడించుచున్ నహుషభూ♦పున్ ఖ్యాతిచే మించి యా
హరిశౌర్యంబున నొప్పి ధర్మమును గా♦నంతైనఁ బోనాడ కా
తురతం బొందక వాంఛలం గనుచు సు♦ద్ధూర్తి మై యౌవన
స్ఫురణం బొల్చి సుఖించె దేవతలు నా♦మోదింప నిర్గర్వుఁ డై. 435

క. విశ్వాచీసహితుం డై, శాశ్వతసుఖధామ మగుచు ♦ జగతిం దగుభ
ద్రాశ్వమున నందనంబున, శశ్వత్సుఖకేళిఁ దేలె ♦ క్ష్మాపతి వేడ్కన్. 436

చ. వలఁచినయట్టిసౌఖ్యములఁ ♦ బర్వతసానునికుంజపుంజముం
దలరెడునందనాద్యుపవ♦నాదులఁ దృప్తిఁగఁ బొంది యంత రా
త్త్రిలకుఁడు పూరు పుండెడుతీ♦తిం గన నేఁగి గ్రహింపుమీ భవ
త్సలలితయౌవనంబు. దయ♦చూపితి వింతటఁ దృప్తి నొందితిన్. 437

ఉ. నిండెను వేయివర్షము ల♦నింద్యచరిత్ర, మనంబునందు ను
ద్దండముగా నెనంగుతమి ♦ దాన ప్రశాంతిని బొందె నింక న
య్యండజవాహుఁ గొల్చెదు ప్ర♦యత్నము చేయుట మేలు రాజరా
ణ్మండన యౌవనంబుఁ గొని ♦ మామకవార్ధక మీయవే త్వరన్. 438

చ. జనకునివాంఛితంబు తన♦శక్తికొలందిని దీర్చువాఁడె పో
తనయుఁడు నాదునానతిని ♦ ధర్మపథంబునఁ ద్రోచినాఁడ విం
కను దడవేల రాజ్య మిదె ♦ కైకొను పుత్త్రులలోన నీవె నా
మనమున నెక్కినాఁడ వని ♦ త్సావతి వార్ధక మొందె నంతటన్. 439

ఉ. పూరువు యౌవనంబుఁ దమిఁ ♦ బొందె ననుంగుఁగుమారుఁ డిట్లు గం
భీరతరాకృతిం బొలిచి ♦ విశ్వముఁ బాలన చేయునట్టి దా
సౌరున వెల్గఁ గాంచి నృప♦సత్తముఁ డైనయయాతి పుత్త్రికిం
గారవ మొప్పఁ బిల్చి కుతు♦కంబున రాజ్యపదంబు నిచ్చినన్. 440

ఉ. చిన్నికుమారుఁ డిట్లు నృప♦సిద్ధపదంబును బొందఁ జూచి యా
పన్నులు గాఁ గుమారకులు ♦ పర్యులు జ్యేష్ఠులు నయ్యు రాజ్యసం
పన్నులు గాక యుంటఁ గని ♦ బ్రాహ్మణముఖ్యులు రాజవర్య, మా
విన్నప మాలకింపుఁ డిది ♦ పృథ్వి విచిత్రము గాఁగఁ దోఁచెడిన్. 441

తే. శుక్రమనుమండు సుగుణైక♦శోభితుండు
జ్యేష్ఠపుత్త్రుఁడు నై మహా♦నిష్ఠ వెలయు
యదువు విడనాడి పూరువు ♦ నమలరాజ్య
పదము నొందఁగఁ జేయు టే♦పద్ధతియొకో. 442

సీ. యదువసువులు దేవ♦యానితనూభవుల్ శర్మిష్ఠతోలుతటి ♦ యర్మిలినుతుఁ
డైనద్రుహ్యుఁడు వారి ♦ కవ్వలఁ బుట్టినవాఁడు పూరుం డిట్టి ♦ వరుసలోన
జ్యేష్ఠుల విడిచి క♦నిష్ఠున కొసఁగుట పాడియే రాజ్యంబుఁ ♦ బడయఁ జిన్ని
కొమరుఁ డర్హుఁడె యిద్ది ♦ కూడనిపని యైన మీరొనర్తురె ధర్మ ♦ మిత్త్రులయ్యు
తే. నిట్లు సేయుఁగఁ గారణ ♦ మేమి ధర్మ,పాలనము చేయునయ్య, యో♦పార్థివేంద్ర

యనినవిప్రేంద్రులనుమంత్రు♦లనుసనుంగుఁ, బ్రజలఁగనిపల్కె గంభీర♦భణితిఁదనర.

చ. సరసగుణాఢ్యులార, కృప♦నంధిల మీరు వచించినట్టివా
ఖరికి ముదంబు నొందె మదిఁ ♦ గల్గినయూహ వచించువాఁడ రా
జ్యరమను జ్యేష్ఠపుత్త్రునకొ♦సంగఁగ రాదని తోఁచెఁ గారణం
బరయుఁడి తల్లిదండ్రుల స♦మాదృతిఁ గాంచినవాఁడె పుత్త్రుఁ డౌ. 444

చ. యదువు కుమారవర్గమున ♦ యందును జ్యేష్ఠుఁడె యయ్యు మన్నియు
క్తి దగ ఫలింపఁ జేయకయె ♦ ధిక్కరణంబును జేసె నవ్వఁడే
ని దనదుతండ్రియానతిని ♦ నింద్యము గాఁ దలపోసి చేయఁ డ
య్యదనున వాఁడు పుత్త్రుఁ డని ♦ యార్యవరుల్ తలపోయ రెంతయున్. 445

చ. ఎవఁ డొగిఁ దండ్రియానతిని ♦ నెంచి యొనర్చు నతండె పుత్త్రుఁ డౌ
వివిధము లౌస్మృతుల్ తెలుపు ♦ వృత్తి ప్రధాన మటంచుఁ గానఁ బు
త్త్రివితతియందు నీయదువు ♦ తమ్మునిఁ గూడి మదాజ్ఞ చేయఁ డ
య్యె వరగుణాఢ్యులార, మది ♦ నెన్నఁగ సత్సుతుఁ డీతఁ డెట్లగున్. 446

తే. ద్రుహ్యుఁ డనువును నాయాజ్ఞఁ ♦ దోలఁగఁ ద్రోచి
రల కనిష్ఠుఁడు పూరుఁడు ♦ హర్ష మెసఁగ
నాదువాక్యంబు తల నిడి ♦ యాదరించె
నవ్విధంబును దెల్పెద ♦ నరయుఁడు మది. 447

చ. ముసలితనంబు గైకొని ప్ర♦మోదము నిచ్చెదు యౌవనంబు నా
కొసఁగను బూరుఁ డంత మది ♦ నొప్పెడుకోర్కుల నెల్లఁ బొందితిఁ
అన మెసఁగంగ ధాత్రి కతఁ ♦ డర్హుఁడుగాదె మదిం దలంచి యే
వెన ధరఁ బూను మంటి గత♦వృత్తముఁ దెల్పితి నిశ్చయంబుగన్. 448

ఆ. మఱియు నొండు వినుఁడు ♦ మానితగుణులార!
దేవయానితండ్రి ♦ యే వచించె
సుతులలో నెవండు ♦ హితుఁ డగు నీకు న
య్యతఁడె భూమిఁ బూన ♦ నర్హుఁ డనుచు. 449

చ. అని యిటు రాజు పల్కనఁ బ్ర♦హర్షము నొంది ప్రజల్ వచించి రీ
తనయుఁడు చిన్నవాఁడయియుఁ ♦ దండ్రియనుజ్ఞ నొనర్చెఁ గాన నీ
ఘనుఁడె క్షితీంద్రుఁ డై యెసఁగుఁ ♦ గాత మహాత్ముఁడు శుక్రుఁ డాత్మ ని
న్నినగతి నిర్వచించె దృఢ♦నిశ్చయ, పూరుఁడె రాజు మా కికన్. 450

వ. అని పల్కిన నహుషపుత్త్రుండు సంతసిల్లి పూరుఁ బట్టభద్రుఁ గావించి తుర్వ

నుని దక్షిణపూర్వభాగంబున నునిచి జ్యేష్ఠపుత్త్రుం డగుయదునామకుని దక్షిణ ప్రతీచీభాగంబునను, ద్రుహ్యుని, ననువును బశ్చిమోత్తరభాగంబులం బాలింప నునిచి తనరాజ్యంబు నైదుభాగంబులుగం జేసి ప్రధానాధిపత్యంబు పూరున కొసంగె. వా రెల్లం దండ్రియానతిచొప్పున ధర్మపథంబున రాజ్యంబుం బాలించి రాయయాతియుం బుత్త్రసంక్రామితరాజ్యసమాధురంధరుం డై యొనంగ నట్టి యయాతి యొక్క గీతంబు పాడె వినుండు. 451

తే. కూర్మ మెట్లంగముల నెల్ల ♦ గూఢములుగ
మేన నిముడించు నవ్విధి ♦ మించువిషయ
ముల మనుష్యుఁడు సంకోచ♦ములుగఁ జేయ
వలయు నొండొకవిధ మైనఁ ♦ గలుగు నఘము. 452

ఉ. కామము భోగయోగమునఁ ♦ గాంచదు తృప్తి నిఁకేమి యన్న ను
ద్దామగతిం జెలంగు నది ♦ తథ్యము వహ్నిహవిఃప్రదానతన్
దా మహిఁ శాంతి నొందునె ని♦తాంతము వృద్ధిని బొందుఁ గాక యిం
కేమి యొనర్చినం జెడదు ♦ హీన మగున్ గడు నోర్చి యుండినన్. 453

తే. కామ మడఁపంగ ధాన్యముల్ ♦ కనకము పశు
వితతి కామిను లాదిగా ♦ వెలయు నట్టి
వెల్లఁ జాలవు పీనినె ♦ యుల్లమందు
నమ్మి మోహంబు నొందు మా♦నవుఁడు గడఁగి. 454

చ. స్థిరముగ నుండఁ జాలి విని ♦ తెల్వి యొకింతుక గల్గి చూచినన్
నరుఁ డిటు లోఁ దలంచి విడ♦నాడిన మోహము పాయు నవ్వఁడే
నరసి సమస్తభూతముల♦యందు సమంగళభావ ముంచకా
త్మరతిని బొంది యుండినను ♦ దథ్యము జ్ఞానము నొందు నంతటన్. 455

క. మనసున వాక్కునఁ గాయం,బున నెవ్వఁడు సర్వభూత♦ములయందు శుభం
బొనఁగూడఁ దలఁచు నాతఁడె, వినుఁడీ జ్ఞానంబు నొందు ♦ విగత భయుం డౌ.

క. పరులన్ భీతిలఁ జేయక, పరులవలన భీతినొంది ♦ పాటిక కామో
ద్ధురతం బొందక ద్వేష, స్పృగణము నొందనియతండు ♦ పొందును ముక్తిన్.

చ. పరులోగి దుష్టబుద్ధు లయి♦నన్ విడనాడఁగ రాని దెద్ది? సుం
దర మగు దేహ మైన రుచి♦కం బెడబాపు జరం గ్రుశింపనే
దరయఁ గ్రుశింపకుండు, నది ♦ యంతము నొందఁగఁ జేయరోగ మై
తిరముగ నుండు, నట్టి దగు♦తృష్ణను వీడినవాఁడె ధన్యుఁడౌ. 458

తే. తనువు జరనొందజీర్ణించు ♦ దంతకేశ, సముదయము; జీవితాశయు ♦ స్వర్ణమందుఁ
దగులు నాశయు జీర్ణింప ♦ కొగిస్ఫుటత్వ, మొందు దానిసి వదలిన♦నొందుసుఖము.

క. నరుఁ డెవఁడు కామసుఖని,ర్జరపురసౌఖ్యములఁ గోరు ♦ సౌఖ్యము లవి యె
ట్లరసినఁ దృష్ణాత్యయసౌ,ఖ్యరమకు నీడగుని షోడ♦శాంశ౧ కైనన్. 460

వ. అని యిట్లు యయాతి పలికి ప్రశాంతచిత్తుం డై వనంబున కరిగి భృగుతుంగ
క్షేత్రంబునఁ దపం బొనరించి వ్రతానుష్ఠానంబున ధన్యుం డై దివంబున కరిగె.
అతనివంశంబు లైదు సకలజనమాన్యంబు లై యొప్పె. యయాతిచరితం బిది
పఠించిన వినిన సకలపుణ్యఫలంబుల నొనంగు నని మఱియు సూతుండు. 461

— యదువంశనిరూపణము. —

చ. నరవిభుఁ డౌయయాతి కొగి ♦ నందనులందును జ్యేష్ఠుఁ డై యశ
స్స్ఫురణమునం జెలంగుయదు♦భూపతివంశముఁ దెల్పువాఁడ వి
స్తరముగ నానుపూర్విగను ♦ దద్దయు వేడ్క, వినుండు వానికిం
దరణిసమాన తేజులు సు♦త ప్రవరుల్ జనియించి రొయ్యనన్. 462

వ. వా రైదుగు రందు సహస్రజిత్తు ప్రథముండు. క్రోష్టు, నీ, లాంజిక, లఘువు
లాతని కనుజులు. సహస్రజిత్తనయుండు శతజిత్తనువాఁడు బలశాలి యై వెలిం
గె. వారికొడుకులు హైహయ, హయ, వేణుహయు లనువారు ముగ్వురు పర
మధార్మికులు హైహయునిపుత్త్రుండు ధర్మనేత్రనామకుండు. వానికిం గుంతి
యనువాఁ డాత్మజుం డతనికి సంజ్ఞేయుం డవ్వానికి మహిష్మంతుండు కుమారుఁ
డతండు భద్రసేనుం గనియె. భద్రసేనుండు వారాణసి కధిపతి యని ముందే వివ
రింపఁబడియెఁగదా. తత్పుత్త్రుండు దుర్మదుం డతని దాయాదుండు కనకాఖ్యుం
డతనికొడుకులు కృతవీర్య, కృతాగ్ని, కృతకర్మ, కృతౌజసు లనునలువురు మ
హాత్ము లందుఁ గృతవీర్యాత్మజుం డర్జునుం డతండు. 463

— కార్తవీర్యార్జున జన్మము. —

చ. కరములు వేయి వెల్గ సుర♦కాండము లద్భుత మంది చూడ దో
షరహితుఁ డై సమస్తగుణ♦శాలియు నై జగతీతలంబుఁ బ్రో
చె రహితశత్రువారుఁ డయి ♦ చిత్తవిశుద్ధిని వత్సరాయుతం
బరితతిఁ ద్రొక్కి దత్తముని ♦ నాత్మఁ దలంచి తపంబు సేయఁగన్. 464

తే. అత్రిసంభవుఁ డమ్మౌని ♦ యతులకీర్తి
వరచతుష్కంబుఁ గృప నిచ్చెఁ ♦ బార్థివునకు
బాహువులు వేయి గల్గఁగ ♦ వరము గోరెఁ

దోలుతోలుత కార్తవీర్యుండు ♦ చెలఁగెడుతఱి. 465

తే. ఎవఁ డధర్మంబు మదిలోన ♦ నెంచు నతఁడు
మామకాజ్ఞను దానిని ♦ మాన వలయు
ధర్మమున రాజ్యలం బెండి ♦ ధాత్రి ధర్మ
పథమునఁ బ్రోచునట్టు లీ ♦ వరములు గొని. 466

చ. వినయము భక్తియుం దనర ♦ విక్రమసంపద సొంపు మీఱ మీ
ఘనకరుణన్ వరంబుఁ గొని ♦ క్రాలెదు నేను రణంబులో మృతిం
గనునటు లియ్యవే వరముఁ ♦ గల్మషదూర, యటన్న దత్తుఁ డ
ల్లన నటులే యగుం భుజవి♦లాసము మీఱఁగ సంచరింపుమా. 467

కవిరాజవిరాజితము.
అని యిటు పల్కి మహాత్ముఁడు దత్తుఁ డ♦హస్కరతేజుఁ డదృశ్యతఁ గాం
చిన ముదిఁ బొంగుచు సిద్ధబలుం డయి ♦ చేరి రణస్థలి మార్కొనుశ
త్రునిచయముం దగఁ దోలుచుఁ జెండుచు ♦ దోర్బలసంపద పెంపుగనన్
మనుజవిభుం డిటు మార్కొను వీరులు ♦ మానధనుల్ ధరఁ గల్గమికిన్. 468

క. మనమున సంతోషించుచు, ఘనబాహుసహస్ర మలరఁ ♦ గా ద్వీపము లే
డును నేలె బాహుసంతతి, యనిఁ దోఁచుచు నుండు నతని ♦ కతిచిత్రముగన్.

తే. మౌని యిచ్చినవరమహి♦మంబువలన
నద్భుతం బగుదోశ్శక్తి ♦ యలర ద్వీప
సప్తకంబున సప్తయ♦జ్ఞశతము లొగి
విధియుతంబుగఁ గావించె ♦ వేడుకలర. 470

చ. వినుఁడు విశేష మొక్కటి ప♦విత్రమనోజ్ఞచరిత్రులార, య
జ్ఞనిచయమందు వేదికలు ♦ స్వర్ణమయంబులు, యూపరాజి, కాం
చనమయమై చెలంగు, సుర♦సంతతి దివ్యవిమానపంక్తిపైఁ
దనరుచు నంశముల్ గొను సు♦దారరవంబున నెంత్రు కిన్నరుల్. 471

తే. అచ్చరలు నాట్యమాడంగ ♦ ముచ్చటలను
బ్రేమ గంధర్వులును బాడ ♦ విస్తరిల్లు
నతనియజ్ఞంబు లౌరౌర ♦ యనఁగ వచ్చు
మఱియు నొకవార్త యలరారు ♦ మౌనులార. 472

క. నారదగంధర్వులు మఖ, వారము దివి నుండి కాంచి ♦ పరమామోద
స్ఫారమనంబులఁ బొగడిరి, ధారణివిభుయశము వినఁగఁ ♦ దగునని మఱియున్. 473

మ. కృతవీర్యాత్మజుసాటి యెవ్వ రిల నం◆కీర్తింపఁగా యజ్ఞసం
తతి దానంబుల విక్రమంబున మనో◆ధైర్యంబునన్ వేద ము
ద్యుతభక్తిం బఱియించుకార్యమున సం◆తోషంబునన్ యుద్ధ ము
ద్ధతిఁ గావించెడుకృత్యమం దనుచు, స్తో◆త్రంబుం దమిం జేయుచున్. 474

మ. ఇతఁడే ద్వీపములందు ధన్వి యితఁడే ◆ యెంచంగ దివ్యాస్త్రకుం
డితఁడే ఖడ్గి యితండె, యా రథి యితం◆డే, పాలకుం డంచు సం
స్తుతులం దన్పిరి మానులార క్షితినా◆థుం డాతఁ డత్యంత నీ
తి తగన్ రాజ్యము నేలె బాహుబల ము◆ద్దీపింపఁగాఁ బూన్కితోన్. 475

వ. ఎనుబదియైదువేలసంవత్సరములు ధర్మంబుగ ధరాపాలనంబు చేసి సార్వభౌముం డై పశుపాలకుండు క్షేత్రపాలకుండు నై సకాలవృష్టి నొసంగఁ బర్జన్యున కాజ్ఞ నేయుచు బాహాసహస్రంబున రశ్మిసహస్రంబున సూర్యుండుపోలె వెలింగె. మఱియును. 476

తే. అతఁడు నాగసహస్రంబు ◆ బలర నున్న, ఘోరకర్కోటకునిసభఁ◆గూల్చియందుఁ
గట్టె మాహిష్మతీపురి◆గాఢశక్తి, దోర్బలంబున నసముఁ డై ◆ తోఁచు నతఁడు.

చ. జలనిధివేగము న్నిలిపి ◆ శాశ్వతకీర్తి యెసంగ నర్జునుం
డిల ఘనవృష్టిఁ బర్వఁగ స◆హీనపుశక్తి నొనర్చె నర్మదా
జలరుహనేత్ర యాతనివి◆శాలభుజంబులఁ జిక్కి యెంతయుం
గలవిలపాటు దోఁప మదిఁ ◆ గ్లైదు సంశయయుక్తి దీన యై. 478

ఉ. తుంగతరంగసంహతుల◆తోఁ దనదైన్యము విన్నవించున
ట్లంగద నొందెఁ దొల్లి యతఁ◆డంబుధి వేయికరంబులన్ మహా
భంగురవిక్రమం బలరఁ ◆ బట్టిన నిల్చి విహీననాద యై
క్రుంగిన లోనిరాక్షసులు ◆ గూడి తగం జని యార్తి నొందుచున్. 479

మ. బలిసద్మంబున దాఁగి రర్జునుఁడు జృం◆భద్బాహుసందోహముల్
వెలయన్ సంద్రముఁ బట్టి యూర్మివితతిన్ ◆ విధ్వంసముం జేయుచుం,
గలఁతం బొందఁగఁ జేయ మీనముఖముల్ ◆ గాసిల్ల నిశ్శబ్దతం
బొలయన్ ఫేనముఁ గ్రక్కుచున్ సుడులలో ◆ మూర్ఛిల్లి యుండెం గడున్. 480

మ. మును దేవాసురు లుద్ధతిం జెలఁగి సొం◆పున్ దోర్బలంబుం దగం
గను క్షీరోదధిఁ బట్టి మంథరమునుం ◆ గవ్వంబుగాఁ జేసి త్ర
చ్చిన నట్లార్తిని బొందె నట్లు నృపుడుం ◆ జిత్రంబు గా నిల్పి ని
ల్చెను భీమాకృతి రాజుఁ గాంచి భయహృ◆ద్వ్యస్థిరత్వంబునన్. 481

చ. నరపతిపౌరుషంబుఁ గని • నాగులు మూర్ధము లెల్ల వంచె భా
స్కరుఁ డోగి నస్తమింపఁ గుతుకంబును వీడి ముడుంగురంభల
ట్లురుదుగఁ; జాపకోటివయి • నల్లన నారిని గూర్చి పౌరుష
స్ఫురణమునం జెలంగి శరముల్ వడినైదు నిగిడ్చి రావణున్. 482

క. లంకాపురాధినాథుని, పొంకము నడఁగించి పట్టి • పురమున నునిచెన్
గింకరు లప్డు పులస్త్యుని, సంకటహరుఁ గానఁ బోయి • సర్వముఁ దెలుపన్. 483

క. అతఁ డరుగుదెంచి ప్రేమను, క్షితిపతివరు నర్జునాఖ్యు • జృంభచ్ఛౌర్యున్
హితవాక్యంబులఁ గరుణా, మతిఁ జేయుఁగ విడిచి పుచ్చె • మాన్యతదోఁపన్. 484

ఆ. ప్రళయకాలమందుఁ • బటుమేఘనిస్వన, మడరఁ బడెడుపిడుగు • లట్లు కఠిన
నిస్వనంబుతోడ • నిగుడునాతనిశర, తతుల నోర్వ నగునె • దస్యుతతికి. 85

క. అతులితశౌర్యంబున నా, క్షితిపతి వెలయంగ నతనిఁ • జిత్రరణమునన్
గృతకార్యుఁడయ్యె రాముఁడు, హృతబాహుసహస్రుఁడగుచు•నెంతయుఁబూన్కిన్.

తే. దర్పిగాని చిత్రభానుఁడు • ధరణివిభుని
వేఁడఁ గృతవీర్యసూనుండు • విపులనెల్ల
భానున కొసంగె నంత నుద్భాసితాత్మ
భానుఁ డై కాల్చె నాతండు • పౌరుషమున. 487

చ. పురముల గోష్ఠజాలముల • భూరినగంబుల గ్రామరాజి, భూ
వరునకుఁ బ్రేమపాత్రముగ • వర్ధిలుతోఁటల నెల్లఁ గాల్చె న
త్తరుణమునం దపాంపతికిఁ • దద్దయు ముద్దుకుమారుఁ డమ్మహీ
వరపురవర్యసీమఁ జెలువం బగునాశ్రమమందు భక్తిమై. 488

క. పరమేశ్వరు మది నిడి తప, మురుదుగ నొనరించు చుండ • నమ్మునివరుఁ డా
తరుణమున నచటికో చన, ఖరకరుఁ డా నృపతిఁ గూడి • కాల్చెఁ దానిన్. 489

చ. వరుణుఁడు మున్ను నందనుని • భాస్కరతేజుఁ గాంచె నాతఁడే
పరఁగు వసిష్ఠనామమునఁ • బ్రహ్మజతుల్యుఁ డతండు సూర్యుఁ డీ
వరుస నృపేంద్రునమ్మతిని • వారక యాశ్రమమున్ దహింప దు
ర్భర మగుకోపవేగమున • రాజు శపించెఁ దపఃప్రభావతన్. 490

ఉ. మానినివాన మై పరఁగి • మాన్యము నై తగునాశ్రమంబుఁ బెం
పూని త్వదాజ్ఞఁ దీక్ష్ణకరుఁ • డొయ్యనఁ గాల్చఁగఁ జూచు చుంటి వెం
తేని ఘృణాతిరేకమును • నిల్లదఁ దాల్పక యుంటి వందుచే
నోనరనాథ, శాపఫల • మొందఁగ నర్హుఁడ వెన్నిభంగులన్. 491

తే. దుష్కరంబగుకర్మముఁ ♦ దొడరిచేయఁ, దత్ఫలము తప్పదెప్పుడు ♦ ధరణియందు
మరలజన్మమ్ము నొందుము ♦ మానవేంద్ర, యర్జునుండనఁ గౌంతేయుఁ ♦ డన నెగడుము.

చ. అతిబలశాలి యాపరశు ♦ హస్తుఁడు రాముఁడు నీదుబాహువనం
తతిఁ దునుమాడి విప్రుఁడయి ♦ ధాత్రిఁ జెలంగియు నిన్నుఁ జంపు నం
చతిరభసంబునం బలికె ♦ నమ్ముని శాపమె మానులార యా
క్షితిపతి మృత్యువై తనరెఁ ♦ జెప్పెద నవ్వల నాలకింపుఁడీ. 493

వ. ఆరాజచంద్రుండు దత్తమునిని వరంబులం గోరుతఱి యుద్ధమరణంబును గోరియుండెఁ గదా యది యట్లుండె నతనిసంతతి వినుం డతనికిఁ బుత్త్రశతంబు గలిగె నందైదుగురు మహారథులు, సకలాస్త్రవేత్తలును, శూరాగ్రేసరులును, యశఃప్రకాశులు నై శూర, శూరసేన, వృషాస్య, వృష, జయధ్వజులనునామంబులం బొల్చి రందు జయధ్వజుం డవంతీశ్వరుం డై వంశకర్తయయ్యె. వానికిఁ దాలజంఘుండు గలిగె. వానిపుత్త్రులు తాలజంఘు లనునామంబుల నూర్వురు పరఁగిరి. వారెల్ల నైదుగణంబులుగఁ బ్రఖ్యాతులై రాగణంబులు వీతిహోత్ర, సంజాత, భో, జావంతి, తుండికేరాహ్వయంబులం బరఁగు. వీతిహోత్రాత్మజుం డనంతుం డతని కొడుకు దుర్జయుం డతని కనష్టద్రవ్యుం డనుకొడుకు కలిగి రాజ్యం బెల్లఁ బాలించి ధనసమృద్ధిఁ గొఱఁతవడక సార్థకాహ్వయుం డయ్యె నిది కార్తవీర్యార్జునవృత్తాంతంబు. దీనిం జదివిన సకలైశ్వర్యసమృద్ధిం గాంచి పుణ్యలోకంబులం బొందు నని చెప్పుటయు. 494

చ. వరమణిహార, ఘోరసుర ♦ వైరిమహీజకుఠార, సజ్జనో
త్కరపరివార, శేషగిరి ♦ కందరరమ్యవిహార, దుష్టభీ
కరభుజసార, జ్ఞానమయ ♦ కమ్రశరీర, సువత్సలిప్తసుం
దరఘనసార, మేరుగిరి ♦ నాయక ధీర, రమామనోహరా. 495

గద్య. ఇది శ్రీమత్త్రిపురసుందరీకరుణావాప్తగీర్వాణాంధ్రకవితాప్రాభవ, కాశ్యపాన్వయప్రభవ, శ్రీజనమంచి వంశాంబురాశికుముదినీమిత్త్ర, సుబ్రహ్మణ్యమనీషిపుత్త్ర, తాండవకృష్ణాపరాభిధేయ శేషాద్రినామధేయవినిర్మితం బైనశ్రీమదాంధ్రబ్రహ్మాండమహాపురాణంబునందు మధ్యమభాగంబున నుపోద్ఘాతపాదంబునఁ జతుర్థాశ్వాసము సంపూర్ణము.

శ్రీ ర స్తు.



శ్రీ పరమేశ్వరాయ నమః.

శ్రీమదాంధ్ర బ్రహ్మాండపురాణము

ఉపోద్ఘాతపాదము - పంచమాశ్వాసము.



నదనదివ్యభవనా
భాసురలావణ్యగాత్ర పరిజితమదనా
వానవసోదర, దుష్టమ
హాసురగిరిభిదుర, వేంకటాచలనాథా. 1

వ. మహాప్రభూ ! తరువాతివృత్తాంతంబు నవధరింపు మంత. 2

క. మునివరులు సంశయంబున, వినుతచరిత్రుండు, తత్త్వవేత్తయు నగుసూ
తుని గాంచి పల్కి రేమొకొ, వనదాహముచేసె నృపతి వరుఁ డాతురుఁడై. 3

కార్తవీర్యుఁడు వనదాహము చేయించుట.

చ. జనపతి యాపవుం డనఁగ సంస్తుతిఁ గాంచినయవ్వసిష్ఠునం
దనవమహావనంబుఁ దగ దగ్ధము చేసెఁ బ్రజావనంబునం
దనుపమశక్తి యాతఁ డని యందఱు చెప్పుదు రట్టితేఁడు పా
వనవనముల్ దహించుపనిఁ బౌరుష మూని యొనర్చె నేమొకో. 4

క. అని యడిగిన సత్కథకుం, డనునయ మొప్పారఁ బలికె సత్కథ వినఁగా
మనము లలరారు చుండుట, ఘనమే వినఁ దగినయట్టి గాథ యది నుఁడీ. 5

చ. ఖరకరుఁ డొక్కనాఁడు మదిఁ గల్గినకోరికఁ గార్తవీర్యభూ
వరునకుఁ దెల్పఁ గోరి తగ బ్రాహ్మణవేషముఁ బూని పోయి యో
ధరణివరా, ప్రభాకరుఁడ ధర్మగుణంబున మేటి వంచు ని
న్నరయుచు వచ్చినాఁడ క్షుధ నాఁపుము నా విని యర్జునుం డనున్. 6

చ. కులము పవిత్ర మయ్యె నిఁకఁ గోరిక యెట్టిది, యెట్టిభోజనం
బలవడఁ దృప్తి గల్గునొ దివాకర, తెల్పు మొసంగువాఁడ నా

జలరుహబంధు విట్టులను ♦ స్థావర మెల్ల నొసంగు మద్ది నా
కు లలితభోజనం బిఁక నఁగుఁ బరితృప్తి యొసంగు దానిచేన్. 7

ఉ. మానవనాథుఁ డిట్టు లను ♦ మానుషదేహముచేత స్థావరం
బేను దహింపఁజాల నిది ♦ యెంచఁగ శక్యము గానికార్యమే
యేను నమస్కరించెదఁ గృ♦పాకర, భాస్కర, యానతీయవే
వ్వాని యొనర్తు నవ్విధిని ♦ బాం కొకయింతయులేదు నాయెడన్. 8

క. రవి యను నర్జున, యొసఁగెద, వివిధాస్త్రము లవ్వి యెన్న ♦ విస్మయకరముల్
అవితథము లక్షయంబులు, వివిధముఖంబులును నగుచు ♦ వెలయుఁ స్ఫూర్తిన్.

ఉ. నా దగుదీప్తిఁ గూడియొ వి♦నాశముచేయును స్థావరంబు ని
మ్మేదిని శుష్కభస్మముగ ♦ మించఁగఁ జేయును దచ్ఛరావళుల్
త్మాదయితా, తగం గొను ము♦నంగద నంచు నొసంగె భక్తిమై
నాదర మొప్పఁ గైకొనియె ♦ నన్నరనాథుఁడు బాణపంక్తులన్. 10

వ. ఇట్లు బాణప్రతిగ్రహంబు సేసి. 11

చ. పురముల, నాశ్రమంబులఁ, ద♦పోవనరాజిని, గ్రామసంఘముం
ధరణిధరాళి, ఘోషముల ♦ ధామములం వనపంక్తి, నింకనుం
ధరఁ జెలువారుస్థానముల ♦ ధారణినాథుఁడు చాపమూని త
చ్ఛరముల నేసి కాల్చె నట ♦ త్మాసురులార, వచింపఁ జిత్రమా. 12

తే. సారతేజోవిజృంభిత ♦ శరము లవుడు
నిగిడి సకలంబుఁ గాల్పంగ ♦ జగతి వితృణ
యగుచుఁ దరుశూన్యముగ నొప్పె ♦ నంతకుమును
పావవుం డనుమాని యత్యంతనియతి. 13

చ. జ్వలను మహాత్ముఁ గూర్చి దృఢ♦భక్తి చెలంగఁగ హాయనాయుతం
బలరి తపంబుఁ జేసి సలి♦లాంతరమందు వసించి యంత ని
ర్మలతప మెల్లఁ బూర్ణమయి ♦ రంజిల లేచి యతండు దగ్ధభూ
తలమును గాంచి యద్భుత మో♦దం దగులంగ నిజాశ్రమస్థలిన్. 14

క. కనుఁగొన నయ్యాది సూర్యుని, ఘనదీప్తిలనచ్ఛరాళి ♦ గాల్పఁగఁబడి యుం
డినఁ గోప మదర మీాకే, మును చెప్పినరీతి శాప♦ముం దగ నిచ్చెన్. 15

క్రోష్టువంశము.

తే. క్రోష్టువంశంబువినుఁడు ము♦కుందుఁ డతని, వంశమునఁబుట్టెవృష్టిదా♦వంశమలరఁ
జేయఁ గావున సద్వంశ♦మే యగు నది, దానిచరితంబు పాపవి♦ధ్వంసకంబు. 16

వ. క్రోష్టువునకు వృజినీవంతుం డనుకుమారుండు గలిగె. ఆతనికి స్వాహియు, నతనికి రుశేకుండును గలిగి వర్ధిల్లి రారుశేకుండు. 17

చ. తనయులు లేమికిఁ బగచి ♦ తత్పరతం గ్రతుసంఘముల్ మహా
మునుల సహాయముం బడసి ♦ ముగ్ధయుఁ దానును శ్రద్ధఁ బూని చే
సిన భగవత్ప్రసాదమునఁ ♦ జిత్రరథుం డనఁ గల్గెఁ బుత్త్రుఁ డా
తనికి మఖాభిరక్తి వివిధప్రియదానరతుల్ చెలంగఁగన్. 18

క. ఘనుఁ డై జగ మేలినయా, తనికిని జైత్రరథి యనెడు ♦ తనయుఁడు గల్గెన్
ఘనుఁ డాతఁడు శశిబిందుని, గనియె నతఁడు చక్రవర్తిగా భువి వెలసెన్. 19

చ. అతఁ డయుతాత్మజాతుల మహావిభవాఢ్యులఁ గాంచె, వార లీ
క్షితిఁ దనరారి కీర్తిఁ దగి ♦ సిద్ధతపంబులఁ బెంపు నొంది రం
దతిశయశౌర్యసాహసగుణాధికతం దనరారి రాజ్ఞు రా
క్షితిపతినామధేయములఁ ♦ జెప్పెద నయ్యవి పుణ్యదంబు లౌ. 20

వ. పృథుశ్రవసుండును, బృథుయశుండును, బృథుకర్ముండును, బృథుంజయుం డును, బృథుకీర్తియుఁ, బృథుదాంతుండు నను నామంబులఁ దనరారి రందుఁ బృథుశ్రవసునకు సుయజ్ఞుండును, వానికి నుశనసుండును గలిగి రాయుశనసుండు.

తే. అశ్వమేధశతంబుల ♦ నమలదక్షిణంబుల నొనర్చె నతనితనయుఁడు ఘనుఁడు
రాజమాని మరుత్తను ♦ రాజతండు, వీరకంబలబర్హిఁ గుమారుఁ గనియె. 22

సీ. కాంచె నాతఁడు రుక్మకవచనాము నతండు కవచధారుల నెల్లఁ ♦ గదనమందు
నోడించి రాజ్యలక్ష్మిఁ గ్రన్నతిఁ దనరారి యశ్వమేధంబున ♦ నవనిసురుల
కర్హదక్షిణ లిచ్చి ♦ యతులకీర్తిని గాంచెఁ బుత్త్రపంచకమును ♦ బొందెనతఁడు
రుక్మేషువు, పృథు, ♦ రుక్ముండు, జ్యామఘుఁ డవ్వలఁ బరిఘుండువారియు ననఁగ

తే. వెలసి రందఱు ఘనులయి ♦ విశ్వపతులు, నద్యశులు నైరి పరిఘుని♦వత్త్వశాలి
యైనహరిని విదేహరాజ్యంబునందు, నునిచె నారుక్మకవచుఁ డయ్యుర్వి నేల.

క. క్షితి రుక్మేషుఁ డేలఁగ, నతనిం బృథురుక్మేషుఁ ♦ డతివినయమునన్
గతి యేది సేవచేయుచు, మతివిభవము లేక యుండె ♦ మందుఁడు పోలెన్. 24

క. వారలవలనన్ జ్యామఘుఁ, డీనమునఁ ద్రోయఁబడి విహీనస్ఫురణుం
డై రయమున మునియాశ్రమ, మారూఢావాన మనుచు ♦ నం దుండె వగన్. 25

వ. అందును విధివశంబున బ్రాహ్మణవిరోధంబు ప్రాప్తింప ధనుర్ధరుం డై యేకాకి యై నర్మదాతీరంబున నుండు మిరికాదివనంబులందుం దిరుగుచు బుక్షవంతం బనుపర్వతంబున కరిగె నంత. 26

చ. అతనికి నొక్కభార్య యల♦రారు మనోభవుభద్రదంతి నా
క్షితిఁ దగుఖ్యాతి మించి విల♦సిల్లుచు భర్తృపరత్వ మేర్పడన్
మతివిభవంబునం దనరు ♦ మానిని శైబ్య యపుత్రి యైన య
య్యతివను వీడి వేఱొకతె ♦ నాతఁడు కోరఁడు పెండ్లియాడఁగన్. 27

శా. యుద్ధం బయ్యె నరేంద్రసంతతికి న ♦ య్యుర్వీశుతో నొక్కనాఁ
డిద్ధప్రాభవుఁ డైనజ్యామఘుఁడు దై♦వేచ్ఛన్ జయం బందఁగాఁ
క్రోద్ధూతాత్మబలౌఘు లై నృపులు యు ♦ ద్ధోద్యుక్తు లై రంత సం
క్రుద్ధుం డై వడి జ్యామఘుండు చనియెన్ ♦ రూక్షేక్షణుం డై తగన్. 28

క. కినుకఁ బఱతెంచుభూపతిఁ, గని యార్తిని వారిలోన ♦ క్ష్మాపతి యొక్కం
డనునయ మొప్పారఁగ నా, తనయను గొని నన్నుఁ గావు ♦ ధర్మజ్ఞ యనన్. 29

క. వడిఁ బాఱుచున్నవైరులఁ, గడతేర్పఁగ నేల యనుచుఁ ♦ గన్యను గొని నే
ర్పడరంగ మరలి జ్యామఘుఁ, డడరెడుభీతిన్ వచించె ♦ నాత్మేశ్వరితోన్. 30

ఉ. కోడలు నీ కగున్ సుగుణ ♦ గుంభితయౌవమనోజ్ఞ యైనపూఁ
బోఁడి యటన్న శైబ్యయు వి♦భుం గని యెవ్వరి కిద్ది యౌనొకో
కోడ లటంచుఁ దీక్ష్ణముగఁ ♦ గోమలగాత్రి వచింప నంత నో
రాడక యూర కుండి వసు♦ధాధిపుఁ డిట్లని పల్కె మెల్లఁగన్. 31

చ. వనితరొ, నీకుఁ బుట్టఁ గల♦వాఁడు తనూజుఁ డొకండు వానికిన్
వనిత యిదే కళత్ర మయి ♦ వర్ధిలు నాఁ దరుణీలలామమున్
మనమున సంతసం బలర ♦ మాధవుఁ గూర్చి తపం బొనర్చినన్
దనయుఁడు గల్గె సర్వగుణ♦ధాముఁడు వంశమహాబ్ధిసోముఁ డై. 32

క. అతఁడే విదర్భనాముం, డతివను రణవిజయలబ్ధ ♦ నమలగుణమణిన్
హితమతిఁ బెండిలి యై తగ, సుతులను మువ్వురను గాంచె ♦ శుభతరతనులన్. 33

వ. క్రథకైశికు లనుశూరాగ్రేసరులం గాంచి లోమపాదుం డనుకొండికతనయునిఁ జిరకాలంబునకుం గాంచె లోమపాదునితనయుండు బభ్రునాముం డతనితనయుం డాకృతి యయ్యె. కౌశికునికిఁ దనయుండు చిది యనువాఁడు గలిగె. వానినంతతి చైద్యనామంబునం బరఁగె. విదర్భునిజ్యేష్ఠతనయుం డగుక్రథనామకుండు కుంతి యనువానిం గనియె. వానికి ధృష్టుం డతఁడు నివృత్తిం గాంచె. వానికి దశార్హుండు బలపరాక్రమసంపన్నుండు గలిగె. వానితనయుండు వ్యోమనామకుం డతనికి జీమూతుండు తనయుం డతనికి వికృతి గలిగె. భీమరథుండు వికృతికుమారుం డతనికొడుకు రథవరుం డమ్మాననీయచరిత్రుం డనవరతదాన

శీలుండు వేదవేదాంగపారగుం డాతనికి నవరథుం డాత్మజుండు. దశరథుండు తత్సుతుం డతం డేకాదశరథునిం గాంచె. వానికొడుకు శకుని వానిపుత్త్రుండు కరంభకుండు. వాఁడు దేవరాతుం గాంచె. దేవక్షత్త్రుండు తదాత్మజుండు. దేవనుండు వానికుమారుండు. మధు వతనికిం గలిగె. పురువసుండు తత్సంభూతుండు. పురుద్వంతుండు వానికుమారుండు. వాఁడు భద్రవతియందుఁ బురూద్వహునిం గాంచె నతం డైక్ష్వాకుని బెండ్లాడి సత్త్వం డనుకుమారుం గనియె. సాత్త్వనుం డాతనికిం బుట్టె. ఆదిజ్యామఘునివంశచరితంబు. దీనిం జదువఁ బ్రజావంతుం డగు నని తెలిపి సూతుండు మఱియును. 34

సాత్త్వతాదులవంశవృద్ధి.

క. మునులార, సాత్త్వతాదుల, తనయుల వివరించు వాఁడఁ దగ వినుఁ డందుఁ
ఘనకీర్తి సాత్త్వతుం డొక, వనజాక్షిని గౌశలిని వివాహం బయ్యెన్. 35

వ. ఆతరుణివలన భజమాన, భజి, దివ్య, వృష్ణి, దే, వాంధక, మహాభోజ, బ్రహ్మణ్యు లనుకుమారులం గనియె. వారిసంతతి నాల్గు తెఱంగు లయ్యె. 36

తే. జగతి భూరియశస్కుఁ డై విగతకలుషుఁ
డై నభజమానునకు సృంజయాఖ్యుఁ డొకఁడు
బాహ్యకయు నుపబాహ్యయుఁ బరఁగి రందు
సృంజయున కైరి పుత్త్రికల్ స్థిరవిభవులు. 37

క. అతనికళత్త్రము ననుజులు, సుతులను బడుగుం డ్రఁ బడసి క్షోణి వెలసి రా
నుతు లెల్ల నిందుయశమున, హ్రాతరిపు లై వెలయుచుండి రింకను వినుఁడీ. 38

వ. నిమ్లోచి, కింకణ, దృష్టి, పరపురంజయు లనువారు బాహ్యకాత్మజులు. అయుతాజిత్తు, సహస్రాజిత్తు ననువారలు, బాహ్యకాభగినీపుత్త్రు లైరి. భజమానునకు మఱియు దేవావృధుం డనుకుమారుండు గలిగి ఘోరతపం బొనరింపఁ బూని. 39

తే. సర్వగుణరాశి యై సుతుఁ డుర్విఁ దనర
వలయు నా కని మది నెంచి పర్ణభోజ
నంబు చేయుచు నొగినబిలంబుఁ గొనక
తప మొనర్పఁగఁ బూని సద్ధరణివిభుఁడు. 40

క. క్షితిపతి తపంబు చేసెడు, క్షితికిం జేరువ మెలంగు స్థిరజలమయ యై
నుతిపాత్త్ర మైనయొకనది, మతివిభవము దోఁప నెంచె మంజులరీతిన్. 41

చ. జనహితుఁ డాతనూభవుఁ డొసంగఁగఁ గోరి తపంబుఁ జేయు నీ

ఘనుఁ డిల నిట్టివాఁడు గల♦డం దగుభాగ్యము నాకుఁ గల్గునే
యనితరశక్యరూపమున ♦ నందఱు మెచ్చఁగ మానవాకృతిం
దనరి వరింతు నీతని ని♦కండు వరింపక యున్న నర్గ దమిన్. 42

ఆ. అనుచు నిశ్చయించి ♦ యావగ ముగ్ధ యై, క్షితిపవరు వరించెఁ ♦ జిత్తమందు
మెచ్చుకొని యతండు ♦ సచ్చరితను దానిఁ, బెండ్లియాడె నంత ♦ వేఁదిపేర్మి. 43

క. పతికిఁ హిత మొనరించుచు, మతి రంజిలఁ జేయ మెచ్చి ♦ మానిని నెంతో
హితవచనంబులఁ దన్పుచు, నతఁ డాదృతి గారవింప ♦ నంతటఁ జూలై. 44

తే. నవమమాసంబునందుఁ ద♦నయుని సర్వ, సుగుణరాశిని గనియె నా♦శుభచరిత్ర
బభ్రునాముని సర్వసం♦భావ్యచరితుఁ, గవులు కీర్తింతు రిట్టు లా♦ క్ష్మాతలేంద్రు.

తే. 'దూరమువనుండి దేవావృ♦ధునిగుణముల
వింటి మట్టులె చెంతను ♦ గంటి మిట్టి
సజ్జనోత్తముఁ డొదవునే ♦ క్ష్మాస్థలిన' ని;
యవల వినుఁడు తదాత్మజుఁ ♦ డవని మించె. 46

వ. నన ప్రతిపంచషష్టిసహస్రసంఖ్యగలపురుషులు దేవావృధ బభ్రువులవలన నమృతత్వ మొంది రట్టి పితృపుత్త్రులు సకలధర్మార్థకోవిదులు. శాంతులు. ధీరులు, సత్యసంగరు లై రంత ధృష్టి యనువానికి గాంధారియు, మాద్రియు ననునిరువురుభార్యలు గల రందు గాంధారి యంతర్వత్ని యై. 47

చ. కనియె సుమిత్రనామకుని ♦ గామసమానుని మాద్రియుం గనెం
దనయమణిన్ యుధాజితుని ♦ ధాతృసమానుని వాఁడె చూవె నా
ఘనకులముం బ్రసిద్ధిఁ గనఁ♦గా నొనరించినమేటి; సత్కులం
బున జనియించియున్ యశముఁ ♦ బొందినవాఁడె సుతుండు నాఁబడున్. 48

తే. మఱియు మీఢ్వాంసుఁ గనియె స♦మ్మాద్రి వెండి
యుఁ గనె ననిమిత్ర శినులను ♦ నుజ్జ్వలాంగు
లను దనూజుల నిర్వైర♦ఘనయశమున
మించి రవ్వారిసంతతి ♦ మించె నవని. 49

వ. అనిమిత్రసుతుండు నిమ్నుం డతనికిఁ బ్రసేన సత్రాజిత్తు లనునిరువురు తనయులు గలిగి రందు సత్రాజిత్తుండు. 50

చ. వనరుహబంధుమిత్త్రుఁ డయి ♦ వర్ధిలె నమ్మహాసీయుఁ డొక్కనాఁ
డనుచరయుక్తుఁ డై చని ని♦శాంతమునం దటినీజలంబులన్
మునుఁగఁగ నంత నచ్చటనె ♦ ముందటఁ దోఁచెను భాస్కరుండు, కాం

తిని జెలువారునర్కుఁ గని ♦ దివ్యవచస్స్ఫురణంబు గ్రాలఁగన్. 51

చ. పలికె మహాత్మ, విష్ణుపద♦భాగమునం దగఁ గాంతిరాశి వై
యలరఁగఁ గాంచినాఁడ నిను ♦ దట్టితనుద్యుతి మీఱు చుండు ని
న్నిలఁ గనినాఁడ నిట్టిరుచి ♦ యెవ్వరి కైనను గాంచ నొప్పునే
జలరుహమిత్త్ర, వాక్యములు ♦ సంస్తుతిచేయఁగఁ జాల నెంతయున్. 52

తే. ఇట్టి మహనీయునకు మిత్ర♦మే నయియును
ఫలము లేదని యుండెద ♦ భాస్కరాయ
టన్న నాతని భావంబు ♦ నరసి యొక్క
మణిని దమి నిచ్చె నదియె స్య♦మంతకంబు. 53

చ. ఘనమణిఁ గంఠమందుఁ దగఁ♦గ్రాలఁగఁ గట్టిను భూపవర్యుఁ డా
వనరుహబంధుఁడాకృతిని ♦ బాసి సుఖంబుగఁ జూడ నర్హమా
తనువున నిల్చె నంత రుచి♦ధామునిఁ గాంచి ప్రమోదచిత్తుఁ డై
యనియె నరేంద్రుఁ డోయనఘ ♦ యందఱు నిన్ను నుతింతు రెప్పుడున్. 54

సత్రాజిత్తునకు సూర్యుఁడు స్యమంతకము నిచ్చుట.

చ. జ్వలనున కీడు సూర్యుఁ డని ♦ సంస్తుతి చేయుట వింటి నట్టికాం
తుల నొసఁగూర్చునీమణిని ♦ నూతనమిత్త్రున కీయఁ జెల్లదే
జలరుహమిత్రమా యనిన ♦ సంతస మంది స్యమంతకంబు నీ
కెలమి నొసంగినాఁడఁ గొను ♦ మింటికిఁ బొమ్మిఁక రాజశేఖరా. 55

క. అనిన ముద మంది మణిం, గొని పురమున కేఁగె రాజు ♦ కోటీరవిరుచిన్
గనినట్లు పౌరు లలరఁగఁ, దను గని దేవతలు మెచ్చి ♦ తగ వినుతింపన్. 56

తే. ఇవ్విధంబున మణివర్య ♦ మెసఁగు చుండ
సూర్యసంకాశుఁ డై మహి ♦ శోభిలఁ గని
తదనుజుండు ప్రసేనుండు ♦ తమి నడుగఁగ
భ్రాతృవాత్సల్యమున నిచ్చె ♦ రత్నవరము. 57

శా. ఏదేశంబున నాస్యమంతకము సం♦హ్రాత్తావ ముండుం దగన్
భూదేవోత్తములార, తన్మణిఘృణిం ♦ బొల్పారుఁ బృథ్వీతలం
బాదేశంబునఁ గోరినప్పు డొగి మే♦ఘాళుల్ కడుంబూన్కి న
హ్లాదం బొప్పఁగ వర్ష మిచ్చు, భయ మా♦భూమిన్ వశించున్ వడిన్. 58

శా. గోవిందుం డొకనాఁడు పౌరు లెలమిం ♦ గూర్చుండి తద్రత్నమున్
భావంబుల్ వికసింపఁగాఁ బొగడఁగా ♦ స్వాంతమ్మునం దెంచి దా

వే వే దాని గ్రహింపఁగాఁ దలఁచి య♦ప్వీరోత్తముం గోరి సం
భావింపంబడఁడయ్యెఁ గృష్ణుఁడు వృథా♦వ్యాసంగ మయ్యెం దుదన్. 59

తే. శక్తి గలిగియు దానిని ♦ సంగ్రహింప
నొల్లఁ డయ్యె మహాత్ముఁ డై ♦ యొప్పుకృష్ణుఁ
డంత నొకనాఁడు వేఁటకు ♦ నరుగఁ దలఁచి
యాప్రసేనుఁడు పరిజను ♦ లలరి కొలువ. 60

చ. వనమున కేఁగి యందుఁ జెలు♦వంబుగఁ గ్రీడ యొనర్చులేదులం
గని ముద మొందుచున్ సుభట♦కాండము మీఱి భయంకరార్భటిన్
వెనుకొని క్రూరవన్యమృగ♦బృందముఁ జెండుచు నుండఁ జూచి నె
మ్మనమున మెచ్చుకొంచుఁ జని ♦ త్ర్యావతి సోదరుఁ డొక్కతావునన్. 61

శా. సింగంబుల్ చెలరేఁగు చుండ శరవృ♦ష్టిన్ ముంచి శంఖస్వనం
బుం గాఢంబుగఁ జేసి యార్వఁ జటుల ♦ భ్రూవల్లికల్ గ్రాలఁగా
నంగారాకృతిఁ గన్నులొప్ప ఘనసిం♦హంబుల్ పడిం జేరి త
న్నుం గాలాతిథిగా నొనర్పఁ దలఁపన్ ♦ నూత్నోద్యమం బొప్పఁగన్. 62

చ. ధనువున దివ్యబాణములు ♦ దారుణరీతి నమర్చి పేర్చి వా
నిని దునుమాడు చుండఁ గని ♦ నిర్భరరోషము మీఱ నార్చి చ
య్యన నృపుఁ జేరి శాతనఖ♦రాగ్రములన్ వడిఁ జీల్చి రత్నముం
గొని చనె నొక్కసింహ మెదఁ ♦ గోరిన పెన్నిధిఁ గాంచినట్లుగన్. 63

తే. జాంబవంతుండు ఘోరకే♦సరి వధించి, తాగ్రహించుచు నాన్యమం♦తకము దివ్య
రత్నలాభంబునొంది ధ♦రాధరస్థ, బిలముఁజొచ్చెను బ్రియపుత్రి♦కెలమినొసఁగ.

క. అటవికిఁ జనిన ప్రసేనుఁడు, మటుమాయం బైనఁ బ్రజలు ♦ మాధవుఁ డితనిం
గటకట! రత్నము కొఱకై, పటులోభంబున వధించెఁ ♦ బల్కు లిఁ కేలా. 65

క. అని నిందింపఁగఁ జొచ్చిన, విని యపవాదంబు వచ్చెఁ ♦ బృథ్వి నెటులు దీ
నిని బాపుకొందు నని సై,న్యనిచయముం గూడియేఁగె ♦ నటవి వెదకఁగన్. 66

చ. పురజను లెల్ల రాఁగ వన♦భూముల నెల్లెడఁ జూచిచూచి భూ
ధరవర శైలవింధ్యమునఁ ♦ దత్పరతన్ మఱి ఋక్షవంత మన్
ధరమునఁ జక్కఁగా వెదకి ♦ తన్నికటస్థితకాననంబులం
బరిజనయుక్తుఁ డై వెదకెఁ ♦ బంకజనాభుఁడు నింద కోడుచున్. 67

ఆ. వింధ్యనగము చెంత ♦ విపినంబులో నశ్వ, సహితముగ మృగేంద్ర♦శాతనఖర
ఛేదితాంగుఁ డగుచు ♦ మేదినిఁ బడియున్న, యాప్రసేనుఁగాంచి♦యార్తిఁజొగిలి.

కృష్ణుఁడు జాంబవంతు నోడించి స్యమంతకమణిని దెచ్చుట.

క. నరవరకళేబరముచెం,త రత్నముం గాన రామి ♦ నళినాక్షుఁ డి దే
కరణిని బోయెనొ యని యుం, దరయుచునుండంగ దాని ♦ కవ్వల నొకచోన్. 69

చ. హరి వధియించి ఋక్షుఁ డొకఁ ♦ డచ్చటఁ గ్రమ్మరినట్టిజాడఁ గే
సరిశవముం గనంబడిన ♦ సారసనాభుఁడు ఋక్షవర్త్మవ
త్సరణినిఁ బోయి కాంచెను వి ♦ శాలబిలోత్తమ మందులోని కేఁ
గ రమణి పాడుచుండ వినఁ ♦ గాఁ బడియెన్ శ్రవణాభిరామ మై. 70

ఆ. మఱియుఁ గొంతదూర ♦ మఱిముఱి శ్రీకృష్ణుఁ
డరుగ జాంబవంతు ♦ ననుఁగుసుతుని
దాది యెత్తుకొని ని ♦ తాంతముదంబునఁ
బలికె నివ్విధమునఁ ♦ బ్రౌఢభణితి. 71

చ. వినుము ప్రసేనుఁ జంపె హరి ♦ విక్రమ మొప్పఁగ జాంబవంతుఁ డా
య్యన మృగరాజుఁ జంపి తన ♦ యా, యిదె తెచ్చె స్యమంతకంబు నిం
కను భవదీయరత్న మిది ♦ గావున నేడ్వకు దీనితోడ నీ
మనమున కెక్కినట్లు వన ♦ మార్గమునన్ విహరింపు నిత్యమున్. 72

క. అని పలుకు చున్నవాక్యము, విని కృష్ణుఁడు నిర్భయముగ ♦ వివరము దూఱం
గనఁబడియె జాంబవంతుఁడు, ఘనతరదోర్బలుఁడు శౌర్య ♦ కలితుం డచటన్. 73

చ. హరి చనుదేరఁ గాంచి వన ♦ మందు హరిన్ వధియించి యమ్మణిన్
నిరుపమతేజముం గొనిన ♦ నిర్భరశౌర్యధురంధరుండు శ్రీ
హరి చనుదేర రత్నముని ♦ యాతఁడు కోరి బిలంబుఁ జొచ్చె నీ
నరుఁ డని వేగ మార్కొనియె ♦ నైజవిభుం డని యెన్న కక్కటా! 74

వ. ఇట్లు తలపడి బాహుబలంబు మెఱయ నొప్పించు జాంబవంతునిం గాంచి శ్రీకృష్ణుండు బాహుయుద్ధంబు సేయం బూని తలపడి దారుణప్రవిదారణంబు గావించుటయు నాతండు నీరసంబున వెనుక చిక్కక వీరరణం బొనరించుచుఁ గృష్ణున కాశ్చర్యంబు పుట్టించు చుండ నిరువదియొకదినంబులు గతించె. బిలంబు చొచ్చినకృష్ణుండు మరలమికి వగచి పౌరులు భటులును బురంబున కరిగి గోవిందుండు మరణంబు నొందె నని చాటి రంత నిక్కడ గోవిందుం డవలీల జాంబవంతుని జయించి స్యమంతకంబును జాంబవతిని ఋక్షరా జొసంగ గ్రహియించి యాతని నూరడించి బిలంబు వెలువడి పురంబు చేరి సత్రాజిత్తునకు సకల బంధుజనసమ్ముఖంబున నమ్మణి నొసంగి జాంబవతినిఁ బరిణయం బై సుఖం

బుండె. మిథ్యాపవాదభయంబునఁ గృష్ణుం డింతవ్యవసాయం బొనర్చె. సవండేని నిర్మలం బగునీగాథం జదువ మిథ్యాపవాదంబు తొలంగు నని మునులకుం దెలిపి సూతుండు మఱియు నిట్లనియె. 75

సీ. వినుఁడు సత్రాజిత్తు ♦ వెలఁదులఁ బదుగురఁ బరిణయం బయ్యె వారి♦వలనఁ గాంచెఁ.
బదివేలకొడుకుల ♦ భవ్యయశస్కుల భంగకారుం డందుఁ ♦ బ్రథముఁ డయ్యె
ద్వైతీయుఁ డయ్యె వా♦తపతిత్రుతీయుఁడై వెలసె నంతటబహు♦ప్రియుఁడుమఱియు
భంగకారునితల్లి ♦ పతిహితచారిత్ర వీరవ్రతి యనంగ ♦ వెలసె నవనిఁ

తే. గాంచెఁ గూఁతుల ముప్పురఁ ♦ గంజనయన, లనుసురూపల నందులో♦లలితదేహ
సత్యభామ వరిష్ఠ యై ♦ నిత్యకీర్తి, వఱలె వ్రతినియు మఱిదృఢ♦వ్రతయు నైరి.

చ. వ్రతము లొనర్చుచున్ హరిని ♦ భర్తను గోరుచు నున్నపుత్రికన్
క్షితిఁ దనరూపసంపదలఁ ♦ జెల్వమరారెడుసత్యభామ శ్రీ
పతికి నొసంగె నంత హరి♦భార్యలలోపల నగ్రగణ్యఁ గా
సతిని దలంచె భామినియుఁ ♦ జక్రిహితంబుగ వర్తిలెం దమిన్. 77

చ. విని శతధన్వభూమిపతి ♦ విక్రమసంపద గల్గువాఁడు గా
వున మణి వాసుదేవునకు ♦ భూపతి యీయమి; దాని నెవిధం
బున నయినన్ గ్రహింపఁ దల♦పోసి కుమారునిఁ బిల్చి సైన్యముం
గొని చనుదెమ్ము నా నతఁడు ♦ కోరిక సల్లె నొనర్చి తోడ రాన్. 78

క. అని మొన సత్రాజిత్తునిఁ, దునుమాడి నిశార్ధమందు ♦ దొంగిలి మణి నా
మనుజేశుఁడు శతధన్వుఁడు, తనయున కొసఁగంగ నతఁడు ♦ దాని ధరించెన్. 79

తే. మణిని గ్రహియించి భూపతి♦మండనుండు
సమయ మొక్కటి గావించి ♦ సత్యభామ
నొగి సముత్సుకఁగాఁ జేయ ♦ నుద్యమించి
యనిమె నివ్వార్తఁ జెప్పకు ♦ మబల యెచట. 80

మ. హరితోఁ బోరి జయంబు నొందఁగల మ♦య్యబ్జాక్షువాసార్హమౌ
పురమున్ ద్వారక వేగ కై కొనుదు మో ♦ పూఁబోఁడి నాఁ దండ్రి దా
మరణం బెంతయు నార్తి ముంప దివిమ♦న్మాన్యం బతిం జూడఁగా
నరదం బెక్కి జవంబునం జనియెఁ బు♦ణ్యాంభోధికిం గాశికిన్. 81

చ. పతిఁ గని భోజనుద్ధతియు ♦ భవ్యమణిగ్రహణంబుఁ దండ్రి దా
మృతియు నెఱుంగఁ జెప్పి ఘన♦మేచకవేణి నిజేశుపార్శ్వసం
గతి భజియించి యశ్రుకణ♦కాండకషాయితనేత్ర యై వగన్

క్షితిఁ గనుచుండె నంత నరసీరుహనేత్రుఁడు దుఃఖితాత్ముఁడై. 82

తే. లక్కయింటను బాండవుల్ • వెక్కసమున, శత్రువులు రాత్రివేళను • జ్వలనుశిఖల
నలకొలుప దగ్ధులైరను • నిశితవార్త, చెవుల సోఁకిన వచ్చెఁ గాశిక జవమున.

వ. అం దుదకక్రియ నొనరించి సాత్యకి నందె యునిచి సత్యభామామనోదుః
ఖంబుఁ దీర్ప ద్వారక కరుదెంచి బలరాముఁ గాంచి సింహంబు ప్రసేనునిఁ
జంపుటయు సత్రాజిత్తు శతధన్వునిచే ననిం బడుటయు నెఱింగించి స్యమంత
కంబు నన్వేషింపఁ జనుట కర్తవ్యంబుగదా, వేగంబ యరదం బెక్కి భోజుని
వధియించి స్యమంతకంబును గొనివచ్చెద నది మన కందఱకు సమానఫలదంబ
కదా యని పలికి యన్నచే ననుజ్ఞాతుండై శతధన్వుని మార్గంబునం జని యుద్ధం
బునకుం బిలుచుటయు నతం డకూరుని గలయం జూడ నాతండు కృష్ణునకు
భయపడినవాఁడు కావున దృగ్గోచరుండు గాక యుండుటం జేసి భీతిల్లి శతయో
జనగామియనం బ్రసిద్ధం బైన హృదయాహ్వయం బగునశ్వంబు నెక్కి పాఱు
టయుఁ గృష్ణుండు తోడన చనుటం గాంచి తనహయంబు జవంబునం బరుగిడఁ
జాల కుంట యోజించి మఱి మఱి త్వరపడి దానిం దఱుము నయ్యాది మార్గమ
ధ్యంబున బడలి విగతాసువై పడియె నంతఁ గృష్ణుండు తోడన వచ్చుబలరా
మున కిట్లనియె. 84

క. నిలువుం డిచ్చట మీరీ, ఖలుఁ దశ్వముతోడఁ బొఱఁగాఁ జాలఁ డికేఁ
నిలుచును గావున నే నిదె, విలయము నొందింతు నిదిగొ • వే చని యితనిన్. 85

క. అని రథము డిగ్గి పదగతిఁ, జని చని మిథిలోపవనము • సన్నిధి నతనిన్
గని పట్టి వధించియు న్యాతని కడ మణిఁ గానలేక • తత్తఱపడుచున్. 86

రామకృష్ణులకు విరోధము గలుగుట.

క. చనుదెంచినఁ దనతమ్ముని, గనుఁగొని హాలధరుఁడు పలికెఁ • గామితఫలదం
బని నుతిఁ గాంచుస్యమంతక,మును దెమ్మా యాత మెందఁ బ్రమోదము తోఁడన్.

చ. అన విని మందహాసము ముఃఖాబ్జమునం దనరారఁ గృష్ణుఁ డి
ట్లనియెఁ గటా! స్యమంతకమహామణి గానఁగ రాద దెందు దాఁ
చెనొ ఖలుఁ డాతఁ డందు మడిసెఁ మణిమాత్రము లేదు వానిచెం
త వనిన రోషతామ్రనయనప్రతిభాసురవక్త్రుఁడై తగన్. 88

తే. చాలు నిస్సీ! జనార్దన • చాలుఁ జాలు, భ్రాతృకాదోషమున రోషపడితిఁ గాని
వేఱుగాదు శుభం బగు • వీరవర్య, పోయి వచ్చెద నా కిచ్చ • పొడముకరణి.

క. నీతోడఁ ద్వారకతో, జ్ఞాతులతోఁ బనియ్యె లేదు • సర్వమ్మును నీ

వే తలపై నిడుకొను మని, యాతఁడు మిథిలాపురంబు ♦ నం దుండుతమిన్.
క. వనిఁ బూని చనియె నేమియు, నన నేరక యూరకుండె ♦ నాకృష్ణుం డ
ట్లనుజుని వీడి వడిం జన, మనమునఁ గొంగుచును బంధు♦మండలము వారిన్. 91
క. పూజించి రంత బభ్రుమ,హీజానియు విధియుతముగ ♦ నెల్ల క్రతువులం
దాఁ జేయుచు బ్రాహ్మణులను, బూజించుచు ద్రవ్యదాన♦మున నలరించెన్. 92
క. దీక్షామయసత్కవచమ్ము, రక్షార్థముగా నెనంగ ♦ రాజేంద్రుఁడు దా
నక్షయధనయుతుఁ డై ప్ర,త్యక్షసురేశ్వరునిభంగి ♦ నలరారుటయున్. 93
వ. జను లెల్ల విస్మయం బంది యది స్యమంతకమహిమం బని తలంచి రి ట్లతండు సకలయజ్ఞంబు లొనర్చుచుండె నచ్చట. 94
క. బలరాముఁడు మిథిలాపుర, మలరించెడు వార్త నెఱిఁగి ♦ యంతఁ గురువిభుం
డెలమి గదాశిక్షను బొం,దె లలిఁ భీముని వధింప ♦ ధీమహిమమునన్. 95
మ. బలరాముండు మణిప్రలోభమున స♦ద్భ్రాతృనిం బాసినం
గలగుం డై సకలాప్తాముర హరుం♦ గాంక్షింప నాతండు రా
బలరాముం గన నేఁగి వార్త నెఱిఁగిం♦పం దక్క క్రోధుండు ని
ర్మలచిత్తుండును నై పురోత్తమముఁ జే♦రెఁ ద్వారకఁ బౌరావళుల్. 96
వ. సంతసిల్లి రంత బలరాముండు బంధుమంతుని శత్రుఘ్నునిం బొలియించె. వారిరువురు భంగకారుం డను భూజానికి సుయజ్ఞపుత్త్రి యగు నరయందుఁ బుట్టి రవ్వా రక్రూరునకు సహాయు లగుట వారల బలరాముండు వధించి వారితండ్రి యగు భంగకారునిం గూడ వధింపఁ దలంచె. కృష్ణుండును భంగకారునివధకు సంతోషింపఁడయ్యె. జ్ఞాతిభేదభయం బాయసంతుష్టికిఁ గారణంబు. బలరామకృష్ణులకోపం బెఱింగి యక్రూరుండు ద్వారకానగరంబు విడిచి పాఱుటయు. 97
క. ద్వారక భయమున వెస నక్రూరుఁడు విడనాడ వృష్టి ♦ గురియక జలభృ
ద్వారము మెలఁగఁగ భీతిలి, యారాటము నొంది పౌరు ♦ లందఱు గుమి యై. 98
క. వెసఁ జని యక్రూరుని మా,నసభయమును బాపి ప్రార్థ♦నము సేయ నతం
డు సరగున వచ్చి ద్వారక, వసియింపఁ వృష్టిఁ గురిసె ♦ వారిధరంబుల్. 99
మ. మది నక్రూరుఁడు భీతి నొంది సహజ ♦ మర్యాద పొంగఁ దయా
సదనుం డౌహరి కిచ్చె శ్రీహరియు సం♦సన్మధ్యభాగంబునం
దుఁ దగఁ భోజకుమారుఁ డుండఁ గని యెం♦తో ప్రీతి రంజిల్లఁగా
సుదతిధ్యానసమానవాక్సరణి సొం♦పొప్పంగఁ బల్కెం దగన్. 100
తే. రత్న మయ్యది నీదుక♦రస్థితంబ

దాని నా కిమ్ము న్యాయమ్ము ♦ మాననీయ
చరిత, యన విని యక్రూర♦జనవిభుండు
పలుకకుండంగ మణి నిచ్చె ♦ బభ్రునృపతి. 101

చ. జనులు గనుంగొనంగ మణి ♦ సంతస మొప్పఁగ బభ్రు విచ్చినం
గొని హరి నీవె దీనిఁ గొను ♦ కోరిక మా కిదియే యటన్న న
మ్మనుజవరేణ్యుఁ డమ్మణి స♦మానుషలబ్ధముఁ బొంది వెల్గె నూ
ర్యునివలె నిస్సమానఘృణు ♦ లొప్పఁగ నెల్లరు మెచ్చి చూడఁగన్. 102

వ. ఇయ్యది మిథ్యాపవాదనిరాసనగాథావతంస మిద్దానిం బఠించిన మనుజులకు మిథ్యాపవాదభయంబు లేదు. మఱియు వినుం డనామిత్రునకు శిని యుదయించె. వానితనయుండు సత్యనిరతుం డగుసత్యకుం డతనికి సాత్యకి యుయుధాను లిరువురు సుతు లందు రెండవవానికి భూతి తనయుండు. భూతికి యుగంధరుండు కొడు కతండు భౌత్యుం డనం బరఁగె. యుధాజిత్తనువానికి వృష్ణియు వానికి శ్వఫల్కచిత్రకు లనుపుత్త్రు లిరువురు గల్గి రందు మొదటికొడుకు మహారాజనం బడమిఁ బ్రసిద్ధి నొందె. వానికాలంబున ననావృష్టివ్యాధిభయంబులు లేవు. కాశిరాజు రాజ్యంబుచేయుచుండ మూఁడువర్షంబు లారాజ్యంబున ననావృష్టి గలుగ నాతం డీశ్వఫల్కునిం గొని పూజింప సువృష్టి గలిగె కాశిరాజు తనపుత్త్రిక నాతని కొసంగె. ఆమెచరిత్రంబు చిత్రంబుగాఁ దనరారు వినుండు.

తే. పెండ్లియైనది మొద లామె ♦ ప్రియము మీఱ
గాందిని యనంగ నలరెడు ♦ కామధేను
వునకు నీ డగు గోవుల ♦ భూసురులకు
నిత్య మొసఁగుచు నుండు దా ♦ నెమ్మి మీఱ. 104

తే. తల్లిగర్భంబునందె యా♦తలిరుబోఁడి, చాలకాలంబు వసియింప ♦ జనవిభుండు
కాశిపతి యిట్టు లని పల్కె ♦ గర్భసంస్థ, మైనశిశువును బిలిచి నె♦య్యంబుమిగుల.

తే. ఉదరవాసంబు కష్టద ♦ ముర్వియందు, నందఱకు నటు లయ్యు నీ♦వందె యుండ
దేల వెల్వడవమ్మ నా ♦ నెలమి నిత్య,మొగిని గోదానమును జేయ ♦ నొప్పుకొనిన.

క. వెలువడి వచ్చెద గర్భము, గలవిలపా టొంద నేల ♦ గాదిలితండ్రీ
పలుకుము నీతాత్పర్యం, బెలమి ననిన నట్లొనర్తు ♦ నిది రొఖకమునకు. 107

వ. అనిన మూఁడుదినంబులకు నిర్గమించెద నని యట్ల యొనర్చె. తండ్రి నిత్యంబు గోదానం బామెవలనం జేయించె. ఆమె కుమారుం డక్రూరుం డతండు దాతయు, యజ్వయు, నిత్యసత్యవ్రతుండు నై శ్వాఫల్కుం డనం బ్రసిద్ధుం డయ్యె. వానికి

సువమంగు, మంగు, మృదు, రారిమేజయ, గిరిరక్షు, యక్షు, శత్రు, ఘ్నారిమర్దన, ధర్మవృద్ధి, సుకర్మ, గంధమాదులు, నవాహ ప్రతివాహులును గలిగిరి. వారివెనుక వసుదేవ యనుకూఁతురు గలిగె నంత నక్రూరునకు నుగ్రసేనతనూజాతయందు దేవవంతుఁడు నుపదేవుండు ననునిరువురు పుత్త్రులు దేవవన్నిభులుద్భవిల్లిరి చిత్రకుం డనువానికిఁ బృథు, విపృథులు, నశ్వగ్రీ, వాశ్వవాహ, సుపార్శ్వక, గవేష, గారిష్టనేములు, నశ్వాన్య, సువర్మ, వర్మభృత్తులు, నభూమి, బహుభూములు ననుకొడుకులును, శ్రవిష్ఠా శ్రవణలను పుత్త్రికలును గలిగిరి. సత్యకునివలనఁ గాశిరాజదుహిత, కుకుర, భజమాన, శుచి, కంబలబర్హిషు లనునలువురం గుమారులఁ గాంచె. కుకురపుత్త్రుండు వృష్ణి, వానికిం గపోతరోముండు వానికి విలోముం డతనికి నంధకుండు గలిగె రాయంధకునకుఁ జందనోదకదుందుభి యనునామాంతరంబు గలదు. వాని కభిజిత్తు పుట్టె. తత్సంజాతుం డగుపునర్వసుండు పుత్త్రకాముం డై యశ్వమేధంబు నొనరించుచుండ నతిరాత్రమధ్యంబున సభామధ్యభాగంబున నుండి పుత్త్రమిథునంబు వెలువడియె. ఆహుకుండు నాహుకి యని తన్నామంబులు. అం దాహుకిని మునులెల్ల "ననేకరథగజాశ్వపదాతియుతుం డై సత్యవాది యై సకలధర్మవిచక్షణుం డై యితండు వర్ధిల్లఁ గలఁ డ"ని పొగడి రంత నార్ద్రికునకు ధృతి పుత్త్రిం డని వినంబడియె. ఆహుకుండు సకలసేనాపరివృతుం డై చతుర్దిక్కులు తిరిగి విజయంబు నొంది యవంతీశునకు నాహుతి యనుతనతోఁబుట్టువు నొసంగె. ఆహుకునకు దేవసేనోగ్రసేను లనునిరువురుకొడుకులు కలిగి రందు దేవకునకు దేవవంతుండు, నుపదేవ, సుదేవ, దేవరక్షితు లనుకొడుకులు సార్థకాహ్వయులు గలిగిరి. వారివెనుక నేడుగురు పుత్త్రికలు గలిగిరి. వారినామంబులు ధృతదేవయు, నుపదేవయు, దేవరక్షితయు, శ్రీదేవయు, శాంతిదేవయు, సహదేవయు, దేవకియు ననం బరఁగు. వీ రెల్ల వసుదేవునకు భార్య లైరి. ఉగ్రసేనునకుఁ దొమ్మండ్రు పుత్త్రు లందుఁ గంసుం డగ్రజుం డయ్యె. న్యగ్రోధ, సునామ, కంక, శంకు, సుభూమి, సుతను, రాష్ట్రపాల, యుద్ధతుష్ట, తుష్టిమంతు లనువారు కంసానుజులు. వారికిఁ గంసయుఁ గంసవతియు, సుతను, రాష్ట్రపాలికలును, గంకయు ననునైదుగురు తోఁబుట్టువులు. ఉగ్రసేనుండు ప్రజావంతుఁ డై యశంబుఁ గాంచె. భజమానునకు విదూరథుండును, వానికి రాజాధిదేవుండును, వానికి వాత, నివాత, శోణిత, శ్వేతవాహన, శమి, గదవర్మ, నిదాంతు లనుకొడుకులు పుట్టి రందు శమీపుత్త్రుండు ప్రతిక్షత్త్రుండు.

వానికి స్వయంభోజుం డతనికి హృదికుం డవ్వానికి ద్వాదశపుత్త్రులు కలిగిరి. వారిలోఁ గృతవర్మ జ్యేష్ఠుండు. శతధన్వుండు మధ్యముండు. దేవబాహు సుబాహు, భిష, శ్వేతరథ, సుదాం, తాధిదాంత, కనక, కనకోద్భవులు మిగిలిన పుత్త్రులు. దేవబాహునకుఁ గంబలబర్హిషుండు గలిగె. వాని కసమౌజసుండు పుట్టె. అతనికి సునమౌజసుండు గలిగె. వానికి సుచంద్రవసురూపులు పుట్టిరి. వీ రెల్ల నంధకు లనంబడుదు రెవ్వ రే ననుదినం బీయంధకవంశంబును గీర్తించిన వంశాభివృద్ధి యగు. మఱియును. 108

ఆ. దేవమీఢుషుండు ♦ దేవాంగుఁ డశ్మికి, యందుఁ బుట్టె మారి♦షాఖ్య కెలమిఁ
బదుగు రాత్మజన్ము ♦ లుదయించి రవ్వారు, శూరవరులు యుద్ధ♦వీరు లైరి. 109

క. వినుఁ డానకదుందుభి యను, ఘనముని వసుదేవుఁ డాత్మ♦ధర్మునిఁ గనియెఁ
దనయోద్భవవేళను దివ్యమున నానకదుందుభియును ♦ మ్రోగెం బెలుచన్. 110

క. పరి లేనియారవము పుష్కరతలమున బహుళ మయ్యె ♦ స్వాదుతరసుమో
త్కరవృష్టి గురిసె నాతని, కరసిన నపుఁ డిలను లేఁ డ♦హంకారసముఁ డా. 111

క. తనురుచిఁ జంద్రున కెన యగు, మనుజాధిపుఁ డతఁడు గనె కు♦మారుని నొకనిన్
వనజారిసదృశుఁ గరుణా, వననిధి సుగుణాఢ్యు దేవ♦భాగాహ్వయునిన్. 112

వ. వానికి దేవశ్రవసుండు ననాధృష్టియు, వృకుండును, నందన సృంజయులును, శ్యామ, శమీక, గండూషులును దనయులు. వారితరువాతఁ బృథయు, శ్రుతదేవయు, శ్రుతకీర్తియు, శ్రుతశ్రవయు, రాజాధిదేవియు ననుపుత్త్రిక లైదుగురు గలిగిరి. వీరెల్ల వీరమాత లనంబడుదురు. 113

ఆ. కుంతిభోజుఁ డనెడు ♦ క్షోణీశునకుఁ బృథ, నొసఁగె దేవభాగుఁ ♦ డురుముదమున
నామె కుంతి యనెడు ♦ నంగనఁ గనె దానిఁ, బాండురాజు గొనియె ♦ భార్యగాఁగ.

పాండవ జననము.

క. కుంతియుఁ బృథ యనఁ బరఁగెను, శాంతుల జ్వలనాభదీప్తి ♦ శాలుర ఘనధీ
మంతులను శక్రతుల్యుల, సంతతమునఁ గాంచె ముగుర ♦ శౌర్యాన్వితులన్.

వ. వా రెవ్వ రెవ్వ రంటేని. 116

సీ. ధర్మాంశంబునఁ ♦ దత్సమానుం డయి తత్త్వనిధానుఁ డా ♦ ధర్మరాజు
మరుదంశమున నస♦మానబలంబును వీరత్వమును గల్గు ♦ భీముఁ డవలఁ
ద్రిజగదధీశుఁ డా ♦ దేవేంద్రునంశంబు గలుగుధనంజయుం ♦ డలఘుశౌర్యుఁ
డప్పాండుభూపతి♦యవలమాద్రిని బెండ్లియాడె నామెయుఁ గాంచె♦నాశ్వినేయ

తే. లైననకులుని సహదేవు • నతులరూప, వైభవంబున నొప్పెడు • వారి సుగుణ
శాలురను; గుంతితల్లియౌ • సాధ్వి పృథకు, ననుజయైనట్టిశ్రుతదేవి • యంబుజాక్షి.

వ. వృద్ధశర్మను బెండ్లియాడి కరూశాధిపతి యగుదంతవక్త్రునిం గాంచె. తదనుజాత యగుశ్రుతకీర్తి కైకయునిం బెండ్లియాడి సంతర్దనుం డనువానిం గాంచె నాతని యనుజులు చేకితానబృహత్క్షత్రు లనువారును, అవంతి కధిపతు లగు విందానువిందులు నైరి మఱియు. 118

క. మునులార, శ్రుతిశ్రవసయు, మనుజేశ్వరునిదమఘోషు • మానివతంసుం
బెనఁగొనుమోహమ్మున నా,తని బెండిలియై సుఖైక్య•తం గని యలరెన్. 119

చ. సుతు శిశుపాలుఁ గాంచె రణ•శూరుఁడు నాఁబడువం క్తికంతుఁ డ
క్షితి యశ మొందెఁ బూర్వజనిఁ • జెప్పఁగ నేల యతండె యీసుతుం
డతులితశౌర్యశాలి యయి • యద్భుతరీతిఁ జెలంగె వింటిరే
సుతు లెటు పూర్వకర్మమున • క్షోణి జనింతురో యీశునాజ్ఞచేఁ. 120

వ. వసుదేవునకుఁ బౌరవియు, రోహిణియు, మదిరయు, భద్రయు, వైశాఖయు, సహదేవయు, దేవకియు, శాంతిదేవయు, శ్రీదేవయు, ధృతదేవయు, సుపదేవయు, సుగంధయు, వనరాజియు ననుపదుముగ్గురు భార్య లైరి. మఱియు నిరువురు భోగకాంతలు గల రందు రోహిణియుఁ బౌరవియుం బాహ్లీకుని సహజాత లని తెలియవలయు మఱియు. 121

క. కని నానకదుందుభి యా, ఖ్యను జ్యేష్ఠ యనంగ నలరు • సతివవలన జ్యే
ష్ఠుని రాముని సారణశఠు, లను దుర్దమదమననాము • లను శుభాభిఖ్యున్. 122

సీ. పిండారకుని, బాహు•విక్రమాఢ్యుం డయి వెలయు కుశీతకు • విమలరూప
సంపద నలరారు • చానఁ జిత్రాఖ్యను జ్యేష్ఠయా రోహిణి • చెలఁగి కనియె;
రాముఁడు రణరంగ • భీముల నిశఠోల్ముకాఖ్యులఁ దనయుల • నతిశయాంగ
సౌష్ఠవంబున వెల్గు • చానలఁ బార్శ్వనిఁ, బార్శ్వమర్దిని, మంద•బాహ్వ, వత్స
తే. ధృతిని మఱియును గిరికుఁ డ • నుతునిఁ గాంచె
శుక్లగు ల్మాతిగుల్ముల • శుభచరితుల
గిరి దరి ద్రాంతకులఁ గాంచె • గీర్తనీయు
లైరి వా రెల్లజగమున • నతిశయధృతి. 123

వ. అర్చిష్మతియు, సునందయు, సురవయు, సువచస్కయు, శతబలయు ననునైదుగురు రామానుజం డగుసారణుని పుత్త్రికలు. బలరామసోదరుం డగుశఠుండు భద్రాశ్వ, భద్రగుప్తి, భద్రవిష్ట, భద్రబాహు, భద్రశత, భద్రకల్ప, సుపార్శ్వక,

కీర్తిను, రోహితాశ్వు లనుకుమారులం గనియె. వసుదేవుండు మదిరయందు నం, దోపనంద, మిత్ర, కుక్షిమిత్ర, బల, చిత్రోపచిత్ర, కృతక, తుష్టి, పుష్టిరథు లనుకొడుకులం బడసె. బిం, బోపబింబ, సత్వదంత, మహారాజసు లనునలువు రుకొడుకుల భద్రవైశాఖవసుదేవునివలనం బడసె. మఱియు వైశాఖ యను వసుదేవపత్ని సౌరిని గనియె. దేవకి యనువసుదేవుని సప్తమపత్ని సుషేణ కీర్తిమంతులును, దర్షి, భద్రసేనులును, ఋజుదాయుండును, భద్రసేనుండు ననునాఱుగురం గనియె. కంసుండు వారి నెల్ల వధించె నంత. 124

తే. అన్న కొడుకులఁ జంపిన • నతివపోగులు, చుండ నాస్థితియందుఁ బ•ద్మోదరుండు
లోకనాథుండు కృష్ణుండు • ప్రాకటముగ, జననమొందెను దేవకి • నంతసిల్ల. 125

తే. భద్రభాషిణి యైనను•భద్ర కృష్ణు, ననుజ యై తనరారె న•య్యతివ పార్థుఁ
బెండ్లి యై యభిమన్యుని • వీరుఁబడసె, నింక వసుదేవుసంతతి • నెఱుకపఱతు. 126

వ. వసుదేవుని సప్తభార్యలయం దుద్భవించిన సంతతిని వినుండు. సహదేవియందు శూరు లిద్దఱుదయించిరి. శాంతిదేవయందు జనస్తంబుం డుదయించె. వృకదేవియందు యాగవాహుండు పుట్టె. శ్రీదేవి మందకుం గాంచె. దేవరక్షిత యుపసంగ వసువులం గాంచె. వీరి నెల్లఁ గంసుండు సంహరించె. శిశిరావతి విజయ, రోచన, వర్ధమాన, దేవలులను గాంచె. దేవకి సునాముం డను పుత్త్రునిం గనియె. వైశ్యయందు శౌరి కౌశికుం బడసె. సుగంధియు, వనరాజియు ననునిరువురు శౌరికి భార్య లైరి. సుగంధి పుండ్రకపిలులం గనియె. వారిలోఁ బుండ్రుండు ప్రభువయ్యె. కపిలుండు తపంబునేయ వనంబున కరిగె. వేఱొకదానిం బెండ్లియాడి వసుదేవుండు బలి యనువానిం బడసె. వాఁడు ధనుర్ధరులలోఁ బ్రథముం డయ్యె. దేవభాగునకు మహాభాగుండు సుతుం డయ్యె. అనాధృష్టి యశస్వి యనువానిం గనియె. శ్రాద్ధదేవత యనుసుందరి శ్రాద్ధదేవుం గనియె. వానికి నైషాది యుదయించె. ఏకలవ్యుండు తత్తనయుండు. సంతానహీనుం డగుగండూషునకు శ్రీకృష్ణుండు చారుదేష్ణ, సాంబు లనుసుతులం బ్రసాదించె. వారిద్దఱు సకలశాస్త్రకోవిదు లైరి. 127

ఆ. పుత్త్రహీనుఁ డగుచుఁ • బొగిలెడువృకునకు
రంతి, రంతిపాలు • రమణ నొసఁగెఁ
గృష్ణుఁ డవలఁ గాంచె • సృంజయుండు విరాజ
సుండు ధనువు సనెదు • సుతుల ఘనుల. 128

తే. శ్యాముఁ డనవద్యుఁ డయ్యె వ♦నాంతరమున
కరిగెను శమీకుఁ డాతని ♦ యనుజుఁ డచటఁ
దప మొనర్చి ఋషిత్వమ్ముఁ ♦ దగ భజించె
నిదియె కృష్ణావతరణగా♦థ దగఁ బరఁగు. 129

క. ఎవఁ డీకృష్ణునిజన్మము, సువిహితనియమమునఁ జదువు ♦ శుభతమఫలదం
బు వినుఁడు మీ రని చెప్పెనొ, దివి గలసౌఖ్యములఁ బొందు ♦ దివిజవరుం డౌ.

సీ. దేవదేవుఁడు కృష్ణ♦దేవుఁడు నారాయణుండు జగన్నాయ♦కుండు లీల
మెఱయంగ భూస్థలి ♦ మిగులు వేడ్క నరత్వ మొందె దేవకి యను♦సుందరాంగి
వసుదేవుఁ డొక్కట ♦ భవ్యతపంబుల నొనరింప వారల ♦ నుద్ధరింపఁ
దనయుఁ డై జన్మించె ♦ ఘనతరవిజ్ఞాని భావాలచతుష్కవి♦భాసురుండు

తే. వ్యక్తలింగుఁడు మఱియు న♦వ్యక్తుఁ డతఁడె
సర్వవిభుఁ డని శ్రుతు లెల్లఁ ♦ జాటుచుండు
వ్యయము నవ్యయమును జేయ ♦ నతఁడె చాలు
పూర్వపూర్వుండు లోకైక ♦ పూజ్యుఁ డతఁడె. 131

చ. అతఁ డొగి నాభిపంకజము ♦ నందు జనింపఁగఁ జేసె నేర్పునన్
శతధృతి సృష్టికర్తఁ దగ ♦ సర్వగతుం డయి యుండియున్ శత
క్రతునకు సోదరుం డనఁగ ♦ ఖ్యాతిని గాంచె విలాసమాత్ర మీ
వితమున నాటలాడు సుర♦వీరుల కెల్ల సహాయుఁ డై తగున్. 132

— శ్రీకృష్ణావతారము. —

చ. సురరిపులన్ జయింప గత ♦ శూరతఁ గుందెడునింద్రు నూరడిం
ప రమణఁ బుట్టె యాదవుల ♦ వంశమునం దది పూజ్య మయ్యె శ్రీ
వరుఁడు యయాతిభూరమణు ♦ వంశమునం దుదయించువేళ సా
గరములు ఘూర్ణిలెన్ గిరులు ♦ గాఢగతిం జలియించెఁ బ్రీతి మై. 133

చ. జ్వలనుఁడు వెల్గె వాయు వొగి ♦ సవ్యగతిం జరియించె భూరజం
బు లడఁగెఁ దారకల్ వెలిఁగ ♦ భూతల మెల్లఁ బ్రమోద మందె సు
జ్జ్వలతర తేజ మొప్పఁ దమిఁ ♦ జక్రియు దేవకియందుఁ బుట్టఁగా
సలలిత మయ్యె సర్వమును ♦ శాంతరసంబె ప్రధాన మై తగెన్. 134

వ. రోహిణీనక్షత్రంబున విజయముహూర్తంబున జయంతి యనఁబడురాత్రియం
దవ్యక్తుం డగునారాయణుండు దేవకియం దుదయించి నప్పుడు. 135

తే. సకలజనులును మోహాబ్ధి ♦ వికలచిత్తు

లగుచు మునుఁగుచు, సామాన్య♦ముగఁ దలంచి
కృష్ణుఁ డితఁడె పరుఁ డని ♦ విష్ణు వనుచుఁ
దలఁపఁ జాలక యుండి ర♦ త్తఱిని దివిని. 136

క. సురదుందుభినినదములు, పరఁగెన్ సుమవృష్టి గురిసె ♦ భవ్యవచనముల్
నిరతశుభం బొదవఁగ మునివరులు తమిం బల్కి రంత ♦ భక్తి దలిర్పన్. 137

తే. అర్ధరాత్రంబునం దిట్టు ♦ లవతరించి
దివ్యలక్షణయుక్తుఁ డై ♦ తేజరిల్లి
వెలయు శ్రీవత్సలక్షణ ♦ విలసితుండు
నయినకొమరుని గని తండ్రి ♦ యనియె నిట్లు. 138

మ. పరమేశా, యుపసంహరింపు మిఁక రూ♦పంబుం దయన్ దీని మ
త్తరుణీసోదరుఁ డైనకంసుఁడొగిఁ బు♦త్త్రివ్రాతముం జంపె దు
ర్భర మై యాభయ మేఁచు చున్న దని సం♦ప్రార్థింప లోకేశుఁ డ
ప్పరరూప మ్ముపసంహరించి శిశురూ♦పంబున్ వెసం బొందినన్. 139

మ. వసుదేవుం డపు డాదరంబున సుతున్ ♦ భాస్వన్మహారూపు భా
నుసమానోజ్జ్వలతేజుఁ గాంచి తమియున్ ♦ నూత్నోత్సవంబున్ మదిం
బ్రసరింపంగ సుతాజ్ఞ చే నతని గో♦పస్వామి యానందు నా
వసథంబున్ వడిఁ జేర్చె నంత శిశువున్ ♦ వాత్సల్య మేపారఁగన్. 140

చ. కనుఁగొని యయ్యశోదయు న♦ఖండతనూరుచి సొంపు నొందుబా
లుని ముదమారఁ గొంచు మది♦లో నలరారెడు వేడ్కతోడ ని
ట్లనియె మహాత్మ, నీకరుణ ♦ నాత్మజుఁ డై కొనుభాగ్య మబ్బె నం
దనుఁ డితఁడే మదన్వయముఁ ♦ దావకవంశము వృద్ధిఁ జేయుతన్. 141

ఆ. దేవకీయశోద ♦ లావిర్భవత్పుణ్య, కలన నిరువు రొక్క ♦ కాలమున న
గర్భ లయిరి నందు♦ కాంత యశోద, దేవకియును వసుదేవు ♦ భార్య యయ్యె.

క. ఏరాత్రి దేవకికినా, శ్రీరమణుఁడు తనయుఁ డయ్యెఁ ♦ జిత్రం బొదవన్
ఆరాత్రి యశోదకు నొక, నారీమణి గలిగె లోక♦నాయకుకరుణన్. 143

క. వసుదేవుండు యశోదకు, నొసఁగి సుతుం జన్మయాంగు ♦ సురుశోకమునన్
వెసఁ గైకొనియెను దత్సుత, వసిక బలియిచ్చుకంసు ♦ నార్తిఁ దరింపన్. 144

చ. తనయు నొసంగి నందుఁ గని ♦ తావకవంశము నుద్ధరించు నీ
తనయుఁడు సాధులక్షణ ని♦ధానము యాదవవంశనేత యై
తనరెడు నీఁడె దేవకి ని♦తాంతమనోవ్యథ నాదుక్లేశమున్

గనఁబడకుండఁ జేయు నని ♦ కాంతను గైకొని పోయె నింటికిన్. 145

చ. సుతుఁ డుదయింప దేవకియు ♦ సాక్షి తనూవ్యథ నొంది యుండ నా
యతశుభలక్షణాకలిత ♦ యైనకుమారికఁ జెంత నుంచి నీ
సుత యిదె దీనిఁ జంపు మరి ♦ సూదనుఁ డైతగుకంసుఁ డాత్మలో
నితరముగాఁ దలంపఁ డిది ♦ యింతిగదా యని పెంచు నం చనన్. 146

చ. మనమునఁ బొంగె దేవకియు ♦ మానిని యంచును గంసుఁ డుగ్రుఁ డై
కనుఁగొన నాత్మసోదరిని ♦ గాంచి వచించెను నీకు నవ్విధిన్
దనయురొ నాకు నట్టులె క♦దా వగవం బని లే దిఁ కేమియున్
దనయులనంగ నేల మఱచి ♦ ధైర్యము నొందు మటంచుఁ బల్కఁగన్. 147

తే. దేవకియుఁ బొంగె నక్కన్య ♦ దివ్యరూప, మలర వృష్ణిగృహంబున ♦ ననుదినాభి
వృద్ధినొందెను సూనుఁగా ♦ వెలఁదిఁ బెంచె, నంత వసుదేవపత్నియు ♦ ననఘులార.

చ. వినుఁడు మునీంద్రులార, యిటు ♦ వెన్నుఁడు రాక్షసులన్ హరింపఁగా
మనుజత నొందె నాతఁ డ♦మానుషవిక్రముఁ గృష్ణుఁ డంచు సూ
రినికర మెంచుఁ బుత్త్రిక న♦రిందము లై తనరారు యాదవుల్
ఘనతరభక్తిఁ గొల్తు రల♦కాంతయె కృష్ణునిఁ బ్రోచె నేర్పునన్. 149

వ. ఏకకాలంబున నిరువురు జన్మించుటయు వసుదేవుండు కృష్ణునిఁ గొని చని నందు నింట నునిచి పుత్త్రికం గొనివచ్చుటయు దైవకారణంబులుగదా కృష్ణుండు కంసుచేఁ బడకుండుట కక్కన్య హేతుభూతురా లయ్యె ననిన మహర్షు లిట్లనిరి. 150

తే. కంసుఁ డేటికి వసుదేవు ♦ కాంతగన్న, తనయులం జంపె నిద్ది య♦ధర్మమనక;
మానివర్య, యెఱింగింపు ♦ మాకు దీని, వినఁగ వేడుక పొడమెడు ♦ ననినఁ బ్రీతి.

మ. వినుఁడీ మౌనివరేణ్యులార, క్షితిభృ♦ద్వృత్తంబు చిత్రంబు పా
వనమార్గంబును మాని దేవకిసుత♦వ్రాతంబుఁ దాఁ జంపె నా
తని భీతిం గన కుండఁ గృష్ణుని నం♦దస్థానముం జేర్చెఁ ద
జ్జనకుం డావసుదేవుఁ డం దలరెఁ జం♦చద్బాహుశౌర్యంబునన్. 152

తే. దేవకీసూనులం జంపెఁ ♦ దెలివి లేని, కంసుఁ డద్దాన మేలును ♦ గాంచఁజాలె
నే? వృథామతియయి చంపె ♦ నిట్టులన్న, చెడునుడినిమాత్రమే తాను ♦ జెందెఁగాక.

క. నందునిగేహంబున గో♦విందుఁడు వర్ధిల్లె రాజ♦వీరుం డయి సం
క్రందనసముఁ డగుకంసుఁడు, ముందఱ భయపడినచరిత♦మున్ వినిపింతున్. 154

క. తనజనకుఁడు వసుదేవున, కొనరన్ దేవకి నొసంగి ♦ యుద్వాహము చే

సి నిఖిలవస్తువు లొనఁగిన, జనఁగా వసుదేవుఁ డెంచి సాధ్వియుతుఁ డై. 155

వ. సకలవస్తువులం గొని స్యందనంబునం గూరుచుండి బంధువుల వీడ్కొని చనుచుండ యువరా జగుకంసుఁ డాత్మోత్సాహంబున ననుజాతతోఁ గూడఁ జనువాఁ డై సారథ్యంబునం బ్రచండపాండితిం బొరసియున్నవాఁ డగుటం జేసి యుగ్యంబులం జిత్రగతులం బఱపుచు నంతోషాంబుధి న్మునింగి యరుగుచుండ నప్పుడు. 156

ఆకాశవాణిపలుకులకుఁ గంసుఁడు భయపడుట.

చ. మనమున సంతసం బలర మానిని జావను స్యందనంబు పై
నునిచి విచిత్రరీతుల రథోత్తమముఁ బడిఁ దోలుచుం గటా!
చనియెద వొక్కమాటకు విచారము నొందెద వేమ దన్న నీ
యనుజకుఁ గల్గుగర్భముల నష్టమగర్భము నీకు మృత్యు వౌ. 157

శా. ఆకాశంబున నట్టిశబ్దము దుద్యన్నాద మై పర్వఁగా
భూకాంతోత్తముఁ డైన కంసుఁడు రుడద్భూతాగ్ని తామ్రాక్షుఁ డై
యాకాంతామణిఁ జంపఁగా దలఁచి దీర్ఘక్షురఖడ్గముం బూని ఘో
రాకారుం డయి పైఁ బడం జనఁగ భిన్నాకారుఁ డై యంతటన్. 158

చ. వినయముఁ బ్రేమ స్నేహమును వేడ్క జనింపఁగఁ జేయుమాటలం
దనరఁగ నడ్డ మై నిలిచి దారుణరూపముతోడ వచ్చుకం
సునిఁ బ్రియమారఁ బిల్చి విను శూరశిఖామణి నాదువాక్య మి
ప్పుని నొనరింపఁ జిన్న క్షితిపాలకుఁ డెందును నాతిఁ జంపునే. 159

తే. దోషములలోన దోషంబు తోయజాక్షిఁ
జంపు టివ్విధి క్షత్త్రియసంతతియును
నెవ్వఁ డైనను జంపెనే యిద్ది నీ వె
ఱుంగవే బావ, యిట్లు పోవంగ నేల. 160

ఉ. ఒక్క యుపాయ మేను మది కొప్పెడునట్లుగఁ జెప్పువాఁడ నా
ఫక్కి భవత్ప్రియం బగు నిపం బినుమంతయుఁ బూని చెప్ప నే
నక్కట! నీదుక్షేమమున యన్వహముం దమిఁ గోరువాఁడ నా
మ్రొక్కును గైకొనంగఁ దగు బుద్ధిఁ దలంపకు మయ్య వేఱుగన్. 161

చ. సురపథవాణి వ్యర్థ మగుచొప్పు వచించెద నేను నీసహో
దరి గనునష్టమాత్మజుని దప్పక నీకు నొసంగువాఁడ నో
ధరణిపతీంద్ర, యొప్పగిదిఁ దాపకచిత్తమునందుఁ దోఁచు న
వ్వరున నొనర్పు సాధ్వినముఁ బాయుము నన్ను ననుగ్రహింపవే. 162

క. అష్టమగర్భము నీకు న,నిష్టం బొనఁగూర్చు ననుచు ♦ నింగి, బలికె నీ
యిష్టము తీర్చెద బావను, హృష్టమతిం జేయవే మ♦హేంద్రప్రతిమా. 163

చ. మఱియొకమాట చెప్పెద న♦మానుషశౌర్య, మనంబునందు నే
యఱమఱ లేక కైకొను మ♦హర్నిశముల్ భవదున్నతిం గ,దా
నెఱిఁ దలపోయుచుండుదు మ♦నింద్యచరిత్రుఁడ వీవు సోదరిన్
వెఱవునఁ గంపితాంగి,యయి ♦ వింతగ నిల్చినదానిఁ బ్రోవవే. 164

క. ప్రతిగర్భంబును వలసిన, మతి నేమియుఁ జింతిలకయె ♦ మనుజాధిప నీ
హిత మెదఁ గోరి యొసంగెద, ఋత మిది యని నమ్మవయ్య ♦ యుద్ధవిచారా. 165

వ. అని యనునయించిన 'వసుదేవునివచనంబులం గైకొనియె. దేవకిప్రాణంబులు దక్కె నని వసుదేవుండును సంతసిల్లె. అంత దేవకిపుత్త్రులఁ గంసుండు కరుణ లేక వధించె ననిన సూతునకు మును లిట్లనిరి. 166

తే. సూత, వసుదేవనందులు ♦ ఖ్యాతిఁ గన్న, దేవకియును యశోదయు ♦ నేవిధమున
భూమి వర్ధిల్లి రిందు నే♦ భూరిపుణ్యుఁ, డంబుజోదరుఁ గనియె నె♦య్యమునఁ జెపుమ.

తే. కృష్ణుఁ డెవ్వనిఁ దండ్రియం ♦ చెవుడు పిలుచుఁ
గన్న దెవ్వతె యెవ్వతె ♦ కరుణఁ బెంచె
విస్తరించి వచింపుమా ♦ వినఁగ వేడు
కయ్యె నన విని సూతుఁ డ♦త్యాదరమున. 168

క. మునివరుఁడు కశ్యపుం డా, తని కదితి యనుంగుఁబత్ని ♦ ధాత్ర్యంశమునన్
జనియించె నామె మునియున్, జనిఁ గాంచెఁ బితామహాంశ♦సంగతిమహిమన్.

క. నందుఁడు ద్రోణుం డాతని, సుందరి యగునాయశోద ♦ క్షోణియె యగు సం
క్రందనసోదరుఁ డంబకు, నొందంగాఁ దగినకోర్కు ♦ లొయ్యన నొసఁగెన్.

చ. మురహరుఁ డాత్మమాయఁ గొని ♦ మోహాసనంబున నెల్లవారి ముం
చి రమణఁ బెంపు నొందుచును ♦ జీర్ణములై బహుధర్మముల్ చెడన్
ధరణిని ధర్మసంతతుల ♦ స్థైర్యము నొందఁగఁ జేయఁ బూని యా
దరమున వృష్ణివంశమునఁ ♦ దద్దయు వృద్ధిని గాంచె వింటిరే. 171

చ. దనుజుల పెంపడంచుటయు ♦ ధర్మము నిల్పుటయున్ సమస్తస
జ్జనులను వృద్ధిచేయుటయు ♦ సారసనాభు నిరాకరున్ ఫలం
బని యెఱుఁగం దగున్ మఱియు ♦ నంబుజనేత్రుఁడు వామనేత్రలన్
మును తను వేఁడి భూమివయిఁ ♦ బుట్టినవారి వరించెఁ బ్రీతితోన్. 172

వ. రుక్మిణియు, సత్యభామయు, రోహిణియు నను మొదలగు కాంతలం గోర్కి భూతలంబున జన్మించిన దేవవనితలం బెండ్లియాడె నందు రుక్మిణి ప్రద్యుమ్న, చారుదేష్ణ, సుదేవ, శరభ, చారు, చారుభద్ర, భద్రచారు, చారువిద్యు లనుకొడుకులను, చారుమతి యనుకూఁతును గాంచె. సత్యభామ సాను, భానువుల, నక్షరోహిత, జరోంధక, తామ్ర, చక్ర, సౌభరి, జరంధరు లనుకొడుకులను బడసె. వారివెనుక భానుమతియు, సౌభరికయుఁ, దామ్రవర్ణియు, జరంధరయు ననుకూఁతులం గనియె. జాంబవతి భద్ర, భద్రగుప్త, భద్రచిత్ర, భద్రబాహువు లనుపుత్త్రులను, భద్రవతియు, సంబోధనియు ననుపుత్త్రికలనుం గాంచె. సుదేవి యనుకృష్ణుభార్య సంగ్రామజి, చ్ఛతజి, త్సహస్రజిత్తు లనుకొమరలం బడసె. నాగ్నిజిత్తి యనుకృష్ణపత్ని వృక, వృకాశ్వ, వృకజిత్తు లనుకుమారులను, వృజిని యనుకూఁతుం గాంచి వారివెనుక మిత్రబాహు, సునీథు లనువారిం గనియె నిట్లు సహస్రలక్షసంఖ్యాకులు కృష్ణునకుం బుత్త్రులు గల రవ్వార లతిలోకు లని యెఱుంగవలయు. మునీంద్రులారా, కృష్ణవంశంబును వివరించితి. శైనేయుం డనం బరఁగుబృహదుక్షునిపుత్త్రి యగుబృహాతి పురు వనువానిం బెండ్లియాడి లోకవిఖ్యాతు లగుపుత్త్రుల ముగ్గురం గాంచె. అంగద, కనక, శ్వేతాఖ్యులం బరఁగి రవ్వారివెనుక శ్వేత యనుపుత్త్రిక యుదయించె. అగావహుం డనుయాదవునకుఁ జిత్ర, చిత్రరథ, చిత్రసేను లనుపుత్త్రులును, జిత్రవతి యనుపుత్త్రికయు నుదయించిరి. తుంబుఁ డనువానికిఁ దుంబ, తుంబవర్చను లనునిరువురు కొడుకులు గలిగిరి. ఉపనంగుఁ డనువానికి వజ్రారుండు, క్షిప్రుండు ననుపుత్త్రు లుదయించిరి. గవేషణునకు భూరి, భూరీంద్రసేనులు గల్గిరి. యుధిష్ఠిరుఁ డనువానికి సుధను వనువాఁడు జనియించె. అతనిపుత్త్రుండు కాశి యనఁ బరఁగునింతియందు సత్యప్రకృతు లగుదేవపంచకంబుఁ బడసె. ఇట్లు మూఁడుకోట్లు యాదవపౌత్త్రులు మహాత్ములై జగంబునం దంతటం బ్రబలి రవ్వారికెల్ల శ్రీకృష్ణుండు ప్రభువై పాలించుచుండు. భగవంతుఁ డగుకృష్ణునియాజ్ఞ సురదానవుల బంధించు. దేవాసురయుద్ధంబున దేవతలచేఁ జచ్చినయసురులు మనుష్యలోకంబునం బుట్టి పూర్వవాసనావశంబునఁ గ్రూరాత్ములై మనుష్యుల బాధింతు రట్టివారి నడంప భగవంతుండు యాదవకులంబునం బుట్టె. ఇది వృష్ణివంశానుకీర్తనం బిద్ది ప్రశంసనీయం బై పాఠకులకు యశస్సు నొసంగు నని చెప్పి సూతుండు మఱియు నిట్లనియె. 173

—— విష్ణువునకు భృగుశాపంబు గల్గుట. ——

ఆ. సాంబ, వాసుదేవ • సంకర్షణులును బ్రద్యుమ్నుఁ డిమ్మహాత్ము • లొగి మనుష్య
నాకృతిఁ గను దివిజు • లనిరుద్ధుఁ డట్టివాఁ, డై చెలంగు వీర • లమలయశులు.

వ. వసిష్ఠులును, కుబేరుండును, యజ్ఞ, మణివర, శాలూకి, నారద, ధన్వంతరి,
నంది, మహాదేవ, సాలంకాయనులను మఱియు దేవతలనుం గూడి యాది
దేవుం డగువిష్ణు వవతరించె నని చెప్పిన మహర్షు లిట్లనిరి. 175

చ. గరుడవరాకుఁ డేల భువి • దైత్యాసురబాహుజవంశసంభవ
స్ఫురణము నొందె జన్మములు • పోలఁగ నెన్ని గణించె నింక సుం
దరపరమేశుజన్మములు • ధారణిఁ బ్రోవఁగ నెన్నియున్న వో
నిరుపమపాండితీమహిమ • నేర్పునఁ దెల్పుము మానిసత్తమా. 176

—— సారథూతప్రశ్నము. ——

క. వనజాక్షుఁడు శౌర్యంబున, నొనరించినకర్మములను • నొగి విన మాని
మ్మనములు గోరెడు భగవ,జ్జనికర్మవితాన మెల్ల • నరగునఁ జెపుమా. 177

ఆ. ప్రకృతి యెద్ది దేవ • వారంబుతో వసు,దేవునింటఁ బుట్టెఁ • బావనమతి
వాసుదేవత నెటు • వలెఁ బుణ్యద మగు, స్వర్గమును ద్యజించి • వచ్చె నెట్లు. 178

చ. మనుజుల కాదితేయవర • మండలికిం బ్రభు వై చతుర్ముఖుం
డనఁ దగు బ్రహ్మకుఁ జనకుఁ • డై తనరారురమేశుఁ డేలొకో
తనువున మానుషత్వము ము • దంబునఁ గాంచఁగఁ జేసె నెంతయుఁ
వినఁ దగు నీకథోత్తమము • వీనుల కింపును జేయఁగాఁ దగున్. 179

క. మనుజులపైని మనోమయ, ఘనచక్ర మొకండు తిరుగుఁ • గాదె యతండే
మనుజత్వ మొందుబుద్ధిని, గనియెనొ యీగాథ వినినఁ • గలుష మడఁగదే. 180

తే. ఎల్లకాలము జగముల • కీశుఁ డవ్వఁ, డలమి నాచ్ఛాదకుం డగు • నిద్ధకీర్తి
యట్టివిష్ణువు గోపత్వ • మనుభవింప, నెంచెనో చిత్ర మయ్యె మే • మెఱుఁగకున్కి.

క. పరిగ మహాభూతంబుల, ధరియించుసృజించునట్టి • దామోదరుఁ డే
కరణి వధూగర్భంబున, నురుమోదమునన్ వసించెనో తెలుపఁగదే. 182

చ. చరణములం ద్రిలోకముల • సమ్మద మారఁగఁ గొల్చి దైత్యులన్
నిరుపమశక్తిచే నడఁచి • నిర్జితశాత్రవుఁ డై సురాళికిన్
గురుతరసంపదున్నతిని • గూర్చెఁ గదా త్రిజగంబులన్ మహా
త్తరభుజశక్తిఁ దాల్చెఁ గద • తామరసాక్షుఁడు మానిచంద్రమా. 183

చ. హరి నరరూపమును గొని మ • హాద్భుత మంది సురల్ నుతింప వి

స్ఫురణముచే హిరణ్యకశి♦పుఁ వధియించెఁగదా; సముద్రముల్
పరిమితి మీఱి పొంగఁ గని ♦ వహ్నితనూరుచి పెంపు నొంద సా
గరములఁ జొచ్చి యార్పఁ దనఁ♦గాఁ దగి నీరముఁ ద్రావఁడే తగన్. 184

ఆ. వేయిశీర్షములును ♦ వేయిపదంబులు, వేయిదీప్తు లొప్ప ♦ వెలయువాఁడు
చక్రి యనుచు నెల్ల ♦ సాధువులు వచింప, రే మహాత్మ నీకు ♦ సిద్ధచరిత. 185

సీ. ఏకార్ణవంబుగ ♦ నెసఁగునప్పుడు నాభి యరణిగా నొనరించి ♦ యం దవంక
జం బగునప్పంక♦జంబునఁ బరమేష్ఠిఁ బుట్టించెఁగద చక్రి ♦ భూరిశక్తిఁ
దారకాదిక లగు♦దైత్యుల సర్వదైవతమయ మగుచును ♦ వఱలుతనువు
ధరియించి యనిలోనఁ♦దఱిమి వధింపఁడే నారాయణుఁడు జగ♦న్నాయకుండు

ఆ. కాలనేమిముఖులఁ ♦ గాలుండు నై చంపె
నుత్తరాశయందు ♦ నొప్పునమృత
సాగరమున యోగ ♦ సంపద నలరార
సుఖసుషుప్తిఁ గాంచె ♦ శౌరుఁ డతఁడు. 186

క. పతిభక్తిపేర్మిఁ బుణ్య, వ్రతనియమసమృద్ధి నదితి ♦ పరమేశుని నా
శితవైరి గర్భమునఁ దాల్చి తమిఁ వామనునిఁ గాంచె ♦ సిద్ధమునీంద్రా. 187

చ. జనులకు మే లొనర్ప సుర♦సత్తముఁ డౌ పరమేశుఁ డుగ్రులౌ
దనుజులఁ బాఱఁ దోలి విగ♦తస్థిరతం గనఁ జేసి యబ్ధిలో
మునుఁగఁగఁ జేసి స్వర్గతల♦ముం గతభీతినిగా నొనర్చి వ
జ్రిని సురరాజుఁ జేసి మదిఁ ♦ జెందఁడె నిర్వృతిఁ జక్రి యోమునీ. 188

వ. మఱియుఁ బద్మనాభుండు విధివంతంబుగ నగ్నిప్రతిష్ఠాపనంబు మొదలగునియమంబుల నొనర్చి యజ్ఞంబు సేయున ట్లాజ్ఞాపించి యమరులఁ దద్భాగభోక్తలుగా నియమించెఁగదా. పితరులఁ గవ్యభాక్కులం జేసె. యజ్ఞకర్మంబున యజ్ఞస్వరూపుండు చక్రియకాదే. మఱియు యూపంబులు, సోమంబు, పరిధులు యజ్ఞీయద్రవ్యంబులు, సదస్యాదు లగుఋత్విజులు, విచిత్రాశ్వమేధరాజసూయాదికంబులు మొదలగు యాగంబులు రమాప్రాణేశకల్పితంబులుగదా. వెండియు, క్షణ, నిమేష, కాష్ఠలును, కాలత్రయంబును, ముహూర్తతిథిమాసదిన సంవత్సరంబులును, ఋతువులు, క్షేత్రంబులు, బలంబు, రూపసౌష్ఠవంబు, మేధావిత్వంబు, శౌర్యంబు, శాస్త్రసంతతి, త్రివర్గంబులు, త్రిలోకంబులు, త్రేతాగ్నులు, త్రైకాల్యంబు, కర్మత్రయంబు, మాత్రాత్రయంబు, గుణత్రయంబు నీమొదలగునవి యెల్ల విష్ణుకల్పితంబు లై యెసంగుఁగదా. మఱియు లోకేశ్వ

రులం గల్పించి యాయాయికర్మంబుల నియోగించి భూతగణంబులం బుట్టించి సర్వసాక్షి యై విహరించు చుండుసుగదా యని మఱియును. 189

క. గతమున కాగతమునకును, బతి యై ధర్మాత్ము లైన ♦ వారికిఁ దానే
గతియై పాపాత్ములసం,హృతిసేయున కాదె విష్ణు ♦ వెల్లయెడలఁ దాన్. 190

వ. చాతుర్వర్ణ్యజనకుండును, జాతుర్వర్ణ్యరక్షకుండును, జాతుర్విద్య' నెఱింగినవాఁడును, జతురాశ్రయసంశ్రయుండును నగుమహాత్ముండు వైకుంఠుండుగదా. పృథివ్యప్తేజోవాయురాకాశంబులును, సూర్యాచంద్రమసులును, దత్స్వరూపంబులుగదా యని ప్రశ్నించి వెండియు. 191

సీ. ఉత్తమదేవుఁ డ♦త్యుత్తమతపము నుత్తమచిత్తుఁడును బరం♦ధాముఁ డనుచు
నెవ్వఁడు సత్కీర్తి ♦ నెసఁగు జ్యోతిర్మయుఁ డై నయర్కునకెవ్వఁ ♦ డౌను మూల
మెవ్వఁడుదైత్యసం♦హృతికుండునగుయుగాంతములందునెవ్వఁడం♦తకుఁడుమఱియు
లోకాంతకాంతకుం ♦ డై కడుఁ దగులోక సేతువులకుఁ జూడ ♦ సేతు వెవఁడు
ఆ. మధ్యకర్మములకు ♦ మధ్యం బెవం డగు
వేదవేత్తలకును ♦ వేద్యుఁ డెవఁడు
భూతములకు సోమ♦భూతుఁ డుజ్జ్వలకాంతి
నలరు వాని కగ్ని ♦ యగు నెవండు. 192

క. మనుజులకు మనువు, తప మా, ఘనతాపసులకు, నయంబె ♦ కడుఁదృప్తిగ నుం
డినవారికి వినయంబయి, తనరెడువాఁ డెవఁడు దేవ♦తతివిభుఁడె గదా. 193

తే. విగ్రహములందుఁ జూడంగ ♦ విగ్రహంబు,గతియుత ప్రాణికోటికి ♦ గతియుఁ దేజ
మున వెలింగెడువారికి ♦ మూలతేజ, మెవ్వఁ డన నేల విష్ణువే ♦ యెన్ని చూడ.

సీ. ఆకాశమున వాయు ♦ వావిర్భవించె నద్దానినుండియె యగ్ని ♦ దనరె మఱియుఁ
బావకప్రాణులు ♦ వానవాదినువర్వ లగ్నికిఁ బ్రాణ మా ♦ నమ్ముకుండుఁ
డగ్నినుండి రసంబు ♦ నద్దాన శోణిత మద్దానివలననే ♦ యమ్మో మాంస
మదియ మేదస్సున ♦ కమ్యో'సంజనకంబు మేదస్సు నస్థిని ♦ మించఁ జేసె
ఆ. నస్థివలన మజ్జ ♦ యావిర్భవించె న, ద్దాన శుక్ర మయ్యె ♦ దానివలన
గర్భమాను మూల♦కారణంబు రసంబు, గర్భమున కటంచుఁ ♦ గాంచవలదె. 195

వ. శుక్రంబు సోమాత్మకంబు. శోణితం బగ్ని దేవతాత్మకంబు. ఈరెండును రసానుగంబులు. కఫవర్గంబున శుక్రంబును, పిత్తవర్గంబున శోణితంబును దనరు. కఫస్థానంబు హృదయంబు. పిత్తస్థానంబు నాభి యసి యెఱుంగవలయు. దేహమధ్యంబున హృదయం బలరు. అది మధ్యస్థానంబు. నాభిస్థానం బుదరం

బందు హుతాశనుం డలరారు. మనస్సు ప్రజాపతి యనియుఁ గఫంబు సోముం డనియుఁ, బిత్తం బగ్నియనియు నెఱుంగవలయు. జగంబంతయు నగ్నీషోమాత్మకంబు. ఇట్లు కర్కంధువన్నిభంబుగ గర్భంబు వర్తిల్లఁ బరమాత్మునాజ్ఞచే వాయు వందుఁ బ్రవేశించి పంచవిధంబులై వర్తిల్లు. ప్రాణాపానసమానోదానవ్యానంబు లని పంచవాయువులు పరఁగు నందుఁ బ్రాణవాయువు పరమాత్మను వృద్ధిఁబొందించుచుండు. అపానంబు దేహపశ్చిమభాగంబు నావరించియుండు. ఉదానంబు శరీరార్ధంబు నావరించియుండు. వ్యానంబు దేహంబునం దంతట వెలయు. సమానంబు సర్వసంధులయందుఁ బ్రవర్తిల్లు. పృథివ్యప్తేజోవాయువులు జ్యోతిస్సు ననునివి సర్వేంద్రియగోచరంబులై స్వస్వయోగంబును జేయుచుండు. దేహంబు పార్థివం బనియుఁ, బ్రాణంబు వాయుతం బరఁగుననియు, దేహవివరంబు లాకాశసంభవంబు లనియు, స్రావంబు జలసంభవం బనియుఁ, జక్షుస్సులు జ్యోతిస్సు లనియుఁ జెప్పంబడుఁగదా. సనాతనుం డగుభగవంతుఁ డివ్వాని నెల్ల నొక్కండ సృజియించు. నాశస్వభావంబు గలయీలోకంబున పరత్వంబు విష్ణు వచ్యుతుం డేల పొందె. సూతమునీంద్రా, యీసంశయములు దీర్పవలయు. విస్మయంబు దోఁచుచున్నయది గావున భగవంతునియం దవతారంబును దత్కార్యంబులను దెలియం బలుకుము. స్మరించినంతన శ్రీభగవచ్చరితంబు విస్మయకరంబుగదా యని వెండియు. 196

తే. శక్తిబలవీర్యుఁ డైనయా చక్రి జనన
మద్భుతావహకార్యంబు లాచరించు
టయును జెప్పంగ వినిన శతత్వ మూఱు
సత్త్వగుణవృద్ధి గాఁ గాన నరగ ననిన. 197

సూతుండు మునులకు శ్రీకృష్ణచరితంబును జెప్పుట.

క. పరమేష్ఠిజనకుచరితం, బరు దగుజన్మంబు నతని యత్యద్భుతకా
ర్యరతియు నిం కెఱిఁగించెదఁ, బరమామోదమున వినుఁడు పావనులారా. 198

చ. మనుజులయందుఁ బుట్టుటకు మానిశిరోమణి యా భృగుండు చ
క్రిని శపియించె మున్నొకటఁ గేశవుఁ డమ్మునిభార్యఁ జంపె ద
జ్జనితమహాఘసంగతిని జన్మము నొందును మర్త్యలోకమం
దనితరసాధ్యదుష్ట దనుజావలిఁ జంపుట కృత్య మౌఁగదా. 199

తే. యుగములం దుండఁ దగిన ధర్మోత్కరంబు
చెడుటయును గాల మెల్లను జీర్ణ మైన

భంగి నుండుటయును గాంచి ♦ పద్మనాభుఁ
డట్టిధర్మంబు రక్షింప ♦ నవతరించు. 200

క. వరుఁ దైత్యులరును దివిజు ల,సురబాధల కోర్వలేక ♦ సొక్కుచుఁ దన్నున్
శరణంబు వేఁడ భృగుముని, వరుశాపము పేర్మి ధరణిఁ ♦ బ్రభవం బందున్. 201

వ. అని చెప్పి వెండియు. 202

క. దనుజామరకృత మౌన,మ్మునిశాపము దాఁటు టెట్లు ♦ మునుకొని దానిన్
జననం బనునిమ్కృతిచే, తన ప్రీతిగ ననుభవించు ♦ దైత్యహరుండున్. 203

వ. అనుటయు మహర్షులు సూతుం గాంచి. 204

క. సురదనుజులకార్యములకు, బరమేశుఁడు సాయపడియు ♦ బాహుబలమునన్
బరవనమున నావనుల సు,కరముగ నొనరించి శాప♦కలితుఁ డగు టెటో. 205

క. విన వేడుకయ్యె మాకున్, మునివర, యెఱిఁగింపు మనిన ♦ ముదమంది వినుం
డని చెప్పఁ దొడఁగె సూతుం, డనఘుఁడు కరుణాంతరంగుఁ♦డై నియమమునన్.

క. మును దేవాసురులకు భీ, తిని గలుగఁగఁ జేయునట్టి ♦ తీవ్రరణము ల
య్యెను వాని నెఱుఁగఁ జెప్పెద, వినఁ దగు నవ్వానిచరిత ♦ వింతగఁ దనరున్.

క. ఖలుఁ డాహిరణ్యకశిపుం, డిల నేలెను వాని వెనుక ♦ నేచినశౌర్యం
బలరార బలియు లోకం, బుల నేలెను నఖ్య మంత♦పొనఁగె వినుత మై. 208

క. పదియుగము లివ్విధంబున, నుదితప్రేమమున సౌఖ్య ♦ యుక్తిని జరగన్
ముదమునఁ బొదలెను లోకము, లెదలం బోర లేక మెలఁగి ♦ రెల్లరుఁ గడఁకన్.

క. బలిచక్రవర్తి వామనుఁ, డెలమిని యాచించి రాజ్య ♦ మెల్లం గొని య
త్యలఘూపాయంబున న, బ్బలినిన్ బంధింపఁ గలహ ♦ బహుళం బయ్యెన్. 210

చ. జననివహాంతకం బగుచు ♦ జన్యము దారుణరీతిఁ జెల్లె నో
మునివరులార, యక్కలహ♦ముల్ కడు రాజ్యమునందు నాశచే
తన యని మీ రెఱుంగఁ దగు ♦ ద్వాదశవారము లయ్యె యుద్ధముల్
వినఁ దగుఁ దచ్చరిత్రములు ♦ వింతగ నుండు మదిం దలంచినన్. 211

వ. నారసింహంబు ప్రథమంబు, వామనంబు ద్వితీయంబు, వారాహంబు తృతీయంబు, సుధామథనంబు చతుర్థంబు తారకామయంబు పంచమంబు, ఆడీబకంబు షష్ఠంబు, త్రైపురంబు సప్తమంబు, అంధకారం బష్టమంబు, ధ్వజంబు నవమంబు, వార్త్రంబు దశమంబు, హాలాహలం బేకాదశంబు, కోలాహలంబు ద్వాదశంబు. వీనిజయాపజయంబులు యుద్ధకర్తల నెఱింగించెద వినుం డని సూతుం డిట్లనియె. 212

క. నరసింహాకృతితో మురహారుఁ డంత హిరణ్యకశిపు ♦ ననిఁ ద్రుంచె భయం
కరముగ నట్టినమీాకథ, జరగంగాఁ జూడలేదు ♦ నన్మునులారా. 213

తే. ముజ్జగంబులఁ దనపాద♦ములను గొల్చి, వానిఁ గొని యబ్బలిని గట్టి♦వైచె వామ
నాఖ్య నలరారు శ్రీపతి ♦ యతనికె తగు, నట్టియద్భుతచర్య లొ♦య్యన నటింప.

సీ. దేవతావళిఁ జంపు ♦ తెంపున వర్ధిల్లి సుజనకంటకుఁ డన ♦ క్షోణి నెల్లఁ
జీకాకుపఱుప వి ♦ జృంభించునతిబలశాలి హిరణ్యాక్షు ♦ నమయఁ జేయఁ
దలఁచి రమేశ్వరుం ♦ డెలమి వరాహమై ద్వంద్వయుద్ధంబునఁ ♦ దఱిమి దనుజ
భయదదంష్ట్రాహతిఁ ♦ బ్రాణవియుక్తాంగుఁ జేసె నాదేహంబు ♦ చిత్రభంగి

తే. ఖండయుగ మయ్యె నింద్రుం డ♦ఖండశక్తి
నమృతమంథనమందుఁ బ్ర♦హ్లాదు గెలిచెఁ
దత్సుతుండు విరోచనుం ♦ డుత్సహించు
నింద్రుఁ జంపంగ బలశాలి ♦ యినసముండు. 215

చ. తనమది నవ్విరోచనుని ♦ దానవభర్త జయింప నెంచి ప
జ్రి నిఖలదేవతల్ గొలువఁ ♦ జేరి విరోధి వధించె నూర్జితం
బనితరసాధ్యమై చెలఁగు ♦ నట్టిపరాక్రమ మొప్పఁ బంచమం
బనఁబడునీనమీాక మిఁక ♦ నాఱవయుద్ధము నాలకింపుఁడీ. 216

చ. హరు నెద నిల్పి తీవ్రతప ♦ మువ్రతిమంబుగఁ జేసి సాయకో
త్కరము నవధ్యతం బడసి ♦ దానవనేతయు నైనజంభుఁ డా
హరిహయునందుఁ జేరి సమ♦రారివిభంజనుఁ డైనచక్రిచే
దురమునఁ జంపఁగాఁ బడియె ♦ దుష్టులశక్తులు వృద్ధిఁ గాంచునే. 217

చ. వెలయుపురత్రయంబున వి♦భీతి నెసంగుచుఁ దారకాదిదై
త్యులు త్రిదివంబుఁ బట్టుకొన ♦ దోర్బలసంపద లేమి దేవతా
వళి భయ మంది నిల్వ ఘన♦బాహుబలంబునఁ జేర్చి శంకరుం
డలఘుతరప్రకాండమున ♦ నాసురవైరులఁ జంపె లీలచేన్. 218

సీ. దైత్యరాక్షసులును ♦ దానవు లాదిగాఁ గలుగు జాతులు లోక ♦ కంటకు లయి
తనరిన దేవతా♦తతియు మనుష్యులు పితరులు వారల ♦ విక్రమమున
నని మొనఁ దఱిమిన ♦ నందఱు వృత్రుని నాశ్రయించిన నాతఁ ♦ డద్భుతబల
మలరఁ బొల్చినఁ జూచి♦హరిహయుఁ డవ్విష్ణు సాహాయ్యమునఁ దీవ్ర♦సాయకమున

తే. వృత్రుని వధించె నంత న♦వ్విక్రమంబుఁ, గాంచి పాతాళమున కేఁగి ♦ సర్వమడిగి

రంతధ్వజుఁడనుదానవుఁ ♦ డలరె వాని,నింద్రుఁడనిఁజంపెఁ బరమేశుఁ ♦ డెదఁ జెలంగ.
తే. విప్రచిత్తియు ననుజనం♦వృతుఁడయి యని, దేవతలఁ బాఱఁదోల మ♦దిని దలంచి
దానవులఁ గూడి రాఁగశ♦శక్రతుండు,చక్రి సాహాయ్యమున వారి ♦ సమయఁజేసె.
క. హాలాహల ముదయించెడు,వేళఁ దానవులతోడ ♦ వృత్రారి క్రుధం
గాలాంతకుఁ బోలుచు నవ,లీలమెయిఁ దానవావ♦లిని ననిఁ ద్రుంచెన్. 221
ఆ. రజి యనంగఁ బరఁగు ♦ రాజవరేణ్యుండు, దనుజబలముతోడఁ ♦ దాఁకి యింద్రు
నకు సహాయమొనఁగ ♦ నాకులతోఁగూడి, దనుజసేనఁ జంపె ♦ దర్పమొప్ప. 222
వ. ఇవ్వి ద్వాదశయుద్ధంబులు. దేవదానవక్షయకరంబులు, హిరణ్యకశిపుం డొకయ
ర్బుదంబు రెండులక్షలు నేఁబదిరెండువేలు నగువత్సరంబులు త్రిలోకాధిపతి
యయ్యె. పారంపర్యంబుగ బలి త్రిలోకాధిపతి యై యొకయర్బుదంబు ముప్పది
లక్షలు నలువదివేలు నగుసంవత్సరంబులు నిష్కంటకంబుగ రాజ్యంబు పాలిం
చె. బలి యెంతకాలంబు రాజపాలనంబు సేసె నంతకాలంబు ప్రహ్లాదుండు దేవ
తలచేఁ బరాభవంబు నొందు చుండె. దానవులలో నింద్రులు ముప్వురు వెలసిరి.
వారిరాజ్యకాలంబె యుగదశకం బని చెప్పఁబడియె. క్రోధవశంబున శుక్రుండు
దశయుగంబులు రాక్షసరాజ్యంబు చెడునట్లు శపియించె. బలివలన రాజ్యం
బింద్రుండు గొనియె. మరలఁ బ్రహ్లాదుండు రాజ్యంబుఁ గైకొనినఁ గాలపర్య
యంబున నింద్రుండు దానిం బడసె నంత. 223
తే. యజ్ఞ మరుదెంచెఁ గూ్రరదై♦త్యాళివీడి, నిర్జరులచెంత కద్దాని ♦ నెమ్మిఁ గొనిరి
విబుధు లంతట శుక్రుని♦విబుధవిజయు,మును సహింపకయున్నవా♦నిని గనుఁగొని.
చ. గురువర, చూచు చుండఁగ న♦కుంఠితశౌర్యుల మమ్ము వీడి ని
ర్జరులను బొందె నేమియొకొ ♦ రాష్ట్రిము దీనిని బాసి పోవు టొ
ప్పొ రయము మీఱ నిందు స్థితిఁ ♦ బొందఁగఁ జాలము నాగలోకముం
జొరఁబడుటే సమంచితము ♦ చొప్పు మఱొక్కటి తోఁచ దేమియున్. 225
చ. అన విని చింతచేఁ బొగిలి ♦ యాసురవీరులతోడఁ బల్కె నో
దనుజవరేణ్యులార, మది ♦ ధైర్యము వీడుట పాడియే భయం
బును విడనాడుఁ డింకఁ దప♦ముల్ పలుమాఱు లొనర్చి కన్నశ
క్తిని ధరియించెదన్ మఖము ♦ దేవభయంకరశౌర్యముం గడున్. 226
చ. క్రతు వమరాళిఁ బొందె నటు ♦ గావున నోమధుల్ రసంబు దే
వతలను బొందె నైన నొక ♦ పాదము వారలయందు నుండు నో
దితిసుతులార తక్కినవి ♦ తెల్లముగా మిముఁ బొందునట్టు లూ

ర్జిత మగునాదుశక్తిమెయి; జేసెదఁ జింతిల కేగుఁడీ తమిన్. 227

వ. అని వారలం బంపిన నవ్విధం బెఱింగి నిర్జరు లెల్ల గుమిగూడి. 228

ఉ. దానవపక్షపాతము నెఱదం గలకావ్యుఁడు వీరిఁ గావఁ బెం
పూని ముదంబునం బొదలెఁ బూర్వసురావళి, దీనిఁ జూడఁగా
మానసముల్ వగం బొగిలె మాటలు పెక్కులేల నేల శాంతముం
బూని చరించి యప్పటికిఁ బోలిన రీతి జయింత మెంతయున్. 229

తే. ఓర్పున మెలంగి సుసమయ మొదవునపుడు
దానవుల నాగలోకంబు దారిబట్టఁ
జేయుద మటంచు యోజించి చింతమాని
యుండి రొకపరి చెలరేగి యుద్యమించి. 230

క. గుమిగూడి క్రూరరాక్షస, సమితిం దఱుమంగఁ దాళఁజాలక దైత్యుల్
తమగురువుపాలికిం జన, మమతం గొని వారిభయము మాన్పి యతండున్. 231

చ. తనమది శంకరుఁ నిలిపి ధ్యానబలంబున నిట్లు పల్కె శ
త్రునిచయముం గనుంగొని యహో! త్రిజగంబులు మీవశంబునం
దనరెడుపాసి వామనుఁడు దాఁ గొలిచెం బదయుక్తి నందు చే
మనబలి రాజ్య మిచ్చెను రమాపతికిన్ వగవంగ నేమి యో. 232

ఆ. జంభుఁ డంత మెండె నమసె విరోచనుం, డల్లె యఖిలదనుజు లని జయింపఁ
బడిరి పదియు రెండు వారముల్ చావఁగా, మిగిలినట్టివారు మీరు గారె. 233

చ. సురబల మెంతొ పెద్దదిగఁ జూడఁగ నా రణరంగమందు మీ
రరుల జయింప లేమి విదితార్థము చింతిల నేమికార్య మే
వరసి వచింపువాఁడ వినుఁ దండజు నూరక యుండుఁ డింక శం
కరుకడ కేఁగి మంత్రమును గామితదాయకముఁ గ్రహించెదన్. 234

— శుక్రుఁడు రాక్షసుల విజయంబుకొఱకు శివ్వరునికడ కేఁగుట. —

ఆ. నీలలోహితుండు నిర్మించుమంత్రాళి, విజయ మొసఁగఁ జాలు విబుధవితతి
పెన దహింపఁగలుగు నవమును గోరుచు, నోర్చియుండుఁ డీర లోకవిధము.

ఉ. మంత్రము సంగ్రహించి పెన మద్గృహసీమకు వచ్చి యంత దు
ర్మంత్రుల దేవవర్యుల నమానులఁ జేసి శుభం బొసంగెదం
దంత్రము పన్ని మీరలు వనంబున వల్కలముల్ ధరించి దు
స్తంత్రులు గానియట్లు నియమితంబుగ నుండుఁడు యోగయుక్తిని. 236

ఉ. శాసనసీమలందు మెలఁకగం దగువేషము లూని శస్త్రముల్

మాని తపంబు చేయఁ గని ♦ మంగళదేవత మిమ్ము వీడి స్వ
ర్గానుసృతిం దమిం గనియె ♦ నంచుఁ దలంచి వధింపకుండ వా
రే నరుదెంచి మంత్రమున ♦ నెల్లసురోత్తములఁ జయించెదన్. 237

చ. ఒనఁగెద మీకు రాజ్యము జ♦యోర్జితులై మెలఁగం దగుం గదా
యనమును గోరి కష్టముల ♦ నందుఁడు మీఁదను లగ్గుఁ మదిన్
వ్యసనము నొంద కుండఁ దగు ♦ భంగి మెలంగుచు నుండుఁ డిప్పుడే
జనపవిరాతుఁ గానఁ జను♦వాఁడ నటంచు గురుండు పోయినన్. 238

చ. కవి పరమేశుఁ గానఁ జనఁ♦గా సురోత్తము లెల్ల నొక్కటై
దివిజులతోడఁ బల్కి రిటఁ ♦ దెంపు వహించుట మాని యస్త్రపం
క్తి వదలి వల్కలంబులను ♦ గేవలభక్తి ధరించి కాననం
బె వసతిగాఁ దపోనియతి♦నే యొగిఁ గాలముఁ ద్రోతు మెంతయున్. 239

ఆ. స్వర్గపాలనంబుఁ ♦ జాలించితిమి గాన, మీర లేలుఁ డింక ♦ మీఁద ననుచు
భక్తియుక్తితోడఁ ♦ బ్రహ్లాదముఖు లాను,పల్కి లాలకించి ♦ బరవనమున. 240

సీ. సత్యమ్ము లని నమ్మి ♦ శక్రాదు లప్పుడె సురపురంబును బొంది ♦ శుభముహూర్త
మందు రాజ్యము నేల♦నంద ఆమోదించి రంత దైత్యులఁ గాంచి♦యనియె శుక్రుఁ
డిదె యేను బోయెద ♦ నింక మీరెల్లఁ దపం బూని యుండుఁ డీ♦వరునఁ గాల
సాధకుం డగువాఁడు ♦ సాధించుఁ గార్యంబు మీరు సవ్విధమున ♦ మెలఁగవలయుఁ

ఆ. దండ్రియాశ్రమమునఁ ♦ దప మొప్పఁ జేయంగ
నుత్తమం బటంచు ♦ నొనరఁ జెప్పి
దానవాళిఁ బంపి ♦ తాను శంకరుఁ గన
నేఁగె విజయకాంక్ష ♦ నెద వసింప. 241

చ. హరుఁ గన నేఁగి శ్వేతగిరి♦యందు నిరంతర యోగనిష్ఠుఁడై
పరమసుఖంబు నందుచు ను♦పాసనచేయుచుఁ దన్నుఁ దాన శం
కరుఁ డని చెప్ప నొప్పుచు స♦ఖండతనూరుచి వెల్గు శంభు నీ
శ్వరుఁ గని మ్రొక్కి భక్తివిభ♦వంబు బయల్పడఁ బల్కె నివ్విధిన్. 242

చ. దనుజగురుండఁ గావ్యుఁడను ♦ దానవవైరులఁ బాఱఁదోలఁగాఁ
దనయులపోల్కి నున్న భుజ♦దర్పవిహీనను రారివంతటిన్
వినుతజయంబుఁ గాంచి మది ♦ వేడుక పొంగఁగఁ జేయ నెంచి య
ప్పనిని ఫలింపఁ జేయఁ గల ♦ వారలె మీ రని వచ్చితిం బ్రభూ. 243

తే. మంత్రముల నిండు వానిచే ♦ మత్తులయిన

దేవతలఁ దోలి త్రిదివంబు ♦ దితిసుతులకు
నొసఁగువాఁడను భక్తుని ♦ సురకృపఁ గొని
వాని దయచేయవే భక్త♦వరద, యీశ. 244

క. సురదేశికుఁ డిటుఁగనిమను,వరముల దయచేయఁగదె కృ♦పానీరనిధీ
పరమేశ్వర, యని వేఁడినఁ, గరుణారస మొలుకుచుండఁ♦గా హరుఁ డనియెన్.

క. ననుఁగూర్చి వ్రతము సల్పుము, దనుజగురూ, బ్రహ్మచర్య♦తన్ నియతిని హా
యనము లొక వేయినిండిన, మనమునఁ గలవాంఛితంబు ♦ సుతీ ఫలియించున్.

క. తలక్రిందుగఁ గుండగతా,నలధూమముఁ గ్రోలుచుండి ♦ నన్ను మనమునన్
నిలిపిన మంత్రము లెల్లను, నలవడు నావలన నీకు ♦ నసురగణగురూ. 247

ఆ. అనుచుఁ బార్వతీశుఁ ♦ డాడిన శుక్రుండు, దేవదేవ, మీరు ♦ తెలిపినట్లు
చేయువాఁడ నని యు♦చితగతి వలగొని, తపము సలుపఁబూని ♦ దనుజగురుఁడు.

క. తలక్రిందు గాఁగ వ్రేలుచు, జ్వలనునిధూమంబె తన క♦శనముగ నెదలో
విలయకరు న్నిల్పి తపం, బలయక యొనరించి వేయి♦హాయనము లోగిన్. 249

వ. ఇట్లతిఘోరంబుగ బ్రహ్మచర్యం బూని శుక్రుండు తపం బొనరించు చుండ
నిచ్చట. 250

క. రాక్షసు లెల్లను భక్తిని, సుక్షేత్రమునందుఁ జేరి ♦ శుభవేషములం
ద్ర్యక్షుని గూర్చి తపం బతి, రూక్షంబుగఁ జేయుచుంట ♦ రూఢిగఁ దెలియన్.

క. దనుజాలపైఁ బొడమినదయ, వనముల కరుదెంచి రాజ్య♦భారము పూనం
డని వారిరాజ్య మిచ్చిరి, ఘనయశముఁ దలంచి త్రిదశ♦కాంతులు మరలన్. 252

చ. అసురులచిత్తవృత్తి విధ ♦ మంతయు నారసి వ్యాజ మూని ని
ష్ఠ సెలఁగ యోగమూని సుర♦పద్మముఁ గైకొన నెంచి రంచు శ
క్రునమితిఁ బూని గీష్పతియు ♦ సాయముగాఁ దమ వెంట రాఁగ న
య్యసురుల పైఁ బడం జనిన ♦ యంత సురారులు భీతచిత్తులై. 253

ఆ. సాయపడఁగఁ జాలు ♦ సద్గురుండు వనంబు, నందు నుంట నమరు♦లట్టు లొక్క-
పెట్ట రాఁగ వారి ♦ విధ మెల్ల నారసి, పల్కి రిట్లు వినయ♦భణితి మెఱయ. 254

చ. అజినములన్ ధరించి గహ♦నాంతరసీమలయందు నుండి యే
వృజినము చేయఁ బూనకయె ♦ హీనగతిం జరియించుచుమ్ము నే
ల జనితమత్సరంబునఁ జె♦లంగుచు నొంపఁగఁ బూను టిట్లు మీ
కె జయ మొసంగినార మిఁక ♦ నేఁచక వే కరుణింపఁగాఁ దగున్. 255

చ. గురువు వినాగ నెవ్వరును ♦ గోరరు యుద్ధము మాగురుండు సు

స్థిరతప మూని మీకు జయ ♦ సిద్ధి యొనంగెడుఁ గాక యుద్ధకృ
త్యరతిని బొందనట్టిమము ♦ ధర్మపథంబునఁ గావఁగాఁ దగున్
సురవరులార యుద్ధరతిఁ ♦ జొన్పకుఁడీ హృదయాంతరంబులన్. 256

క. అని పలికి దేవతలయు, ద్ధనియతి వే యుడిపి కావ్య ♦ తల్లికడకు నా
దనుజులు చని శరణాగతు, లను గావుము తల్లి, తనయు♦లం దమితోడన్. 257

క. భీతుల మై బలవదరి, వ్రాతంబుల కోడి యిటకు ♦ వచ్చితి మభయం
బో తల్లి యొసఁగి ప్రోవుము, నీతనయుఁడు లేఁడు గాన ♦ నెమ్మి దలిర్పన్. 258

చ. అన విని భీతు లైనదను ♦ జావళిఁ బ్రేమపురస్సరంబుగాఁ
గని యభయం బొసంగితని ♦ గావ్యుఁడు లేమికిఁ జింతయేల నే
ననయముఁ బ్రోచెదన్ మిము సు♦రాళికి నింక జయంబు లేదు నా
విని ముద మంది రందఱును ♦ విచ్యుతశాత్రవసాధ్వసాత్ములన్. 259

ఆ. కావ్యజనని యిట్లు ♦ క్రవ్యాదులం గొని, యభయ మిచ్చు టెల్ల ♦ నాత్మ నరసి
దుర్బలాంగు లైన ♦ దోషాచరుల నిఁకఁ; జంపు టొప్పు నిదియె♦సమయమనుచు.

క. చెలరేఁగి శస్త్రనికరం, బుల గొని నమయించు చుండఁ ♦ బొలఁతి నగవునన్
గలవిలపా టొందుచు నేఁ, గలుగ భయం బేమి యనుచుఁ ♦ గడుఁగ్రోధమునన్.

తే. అట్టహాస మొనర్చి య ♦ య్యతివ పలికె
న్యాయపథవృత్తి మాని యీ ♦ యమరు లిట్లు
చేయు టొప్పునె యోర్వంగఁ ♦ జిత్త మందు
నే కటా! యంచుఁ గ్రుద్ధ నూని ♦ యింక జగతి. 262

చ. శతముఖుపెం పడంచెద నె♦సంగసురావళిపొంక మార్చెదన్
గతి యిఁక నేది యంచు సుర ♦ కాంతలు భీతిఁ గనంగఁ జేసెదన్
సుతవరులార, మీ రిపుడె ♦ చూడుఁ డటంచుఁ దపోబలంబునన్
దితిజులు చూచు చుండఁ గను ♦ దెంపును బెంపును బొంగు చుండఁగన్. 263

క. స్తంభించె నింద్రు నంతట, జంభారియుఁ గదల లేక ♦ శౌర్యము దఱుగన్
స్తంభంబుపోల్కి నుండఁగ, దంభోక్తుల మాని సురలు ♦ తత్తఱ దోఁపన్. 264

క. శక్రుం డవశేంద్రియుఁ డై, యాక్రమమున నున్నఁ జూచి ♦ యార్తిఁ బరుగిడన్
జక్రి శతక్రతుఁ గని శౌ,ర్యక్రమ మొప్పంగఁ బలికె ♦ నను వెఱయఁగన్.265

చ. వినుము, శతక్రతూ, దివిజ ♦ బృందము లార్తిని బాఱె నింక నీ
వును నను బొందు మేను గొని ♦ పోయెద నా విని విష్ణునందుఁ జే
ర్చె నిజకళేబరంబు ధృతిఁ ♦ జెందినయింద్రుని గాంచి క్రుద్ధ యై

దనుజులఁ గావఁ బూనినని♦శంబిని యిట్లని పల్కెఁ బూన్కి మై. 266

చ. విను మిఁకఁ జక్రి తోడ నీను ♦ వేగ సురల్ కనుచుండఁ గాల్చెదన్
గనుఁగొను నాతపోబలము ♦ గర్వ మడంచెద నన్న నింద్రుతో
ననియె రమామనోహరుఁ డ♦యారి! యిఁకన్ భృగుపత్ని గెల్పు పె
ట్లనివఁ బురందరుండు మది ♦ నారసి యిట్లని పల్కెఁ జక్రితోన్. 267

చ. మునిపతి నిన్ను నన్ను నతి ♦ మూర్ఖము నూని తపోబలంబుపెం
పున రహియించునప్పనిని ♦ ముగ్ధ రయోనర్పక యుండఁ జంపు మో
వనజదళాక్ష, పౌరుషము ♦ భాసిల నీమె మహాపరాధముం
గొనకొని చేసెఁ గాన నిఁకఁ ♦ గోమలి యంచుఁ ద్యజింప రా దనన్. 268

మ. పురుహూతానుమతిన్ జనార్దనుఁడు పూఁ♦బోఁడిన్ వధింపంగ నెం
చి రయంబొప్పఁ బురందరావమతియున్ ♦ స్వీయాంతరంగంబునుం
ద్వరపెట్టంగఁ ద్రివారముల్ తలఁచి యు♦గ్రశ్రీన్ నిశ్చలస్వాంతుఁ డై
శర మొక్కం డరిఁబోసి వేగముగ శీ♦ర్షచ్ఛేదముం జేసినన్. 269

చ. వనితయు నక్కటా! యనుచుఁ ♦ బ్రాణములున్ వెడలంగఁ బృథ్విపై
ఘనవివదంబులోఁ బడినఁ ♦ గాంచి భృగుండు మహామునీంద్రుఁ డ
వ్వనజదళాక్షుఁ జూచి క్రుధ ♦ వర్ధిలఁ బల్కె రమాధిపా మదం
బున మునిపత్నిఁ జంపితివి ♦ పొందుము శాపము సత్వరంబుగన్. 270

ఆ. సకలధర్మములను ♦ సకలశాస్త్రంబుల, నెఱిఁగి యుండినట్టి ♦ యాపు వనితఁ
జంపఁదగదటంచు ♦ స్వాంతంబునం దెంచ, కకట! యిట్లు సేయు ♦ టర్హ మగునె.

ఉ. భీరువుఁ జంప రా దనుచుఁ ♦ బెక్కువిధంబుల ధర్మశాస్త్రముల్
వారక పల్కుచుండు ముని♦పత్నిని జంపుట యందునుం గన
ఘోరతరాఘ మ ట్లగుటఁ ♦ గుంభినిపై నిఁక స ప్తవారముల్
పూరుషజన్మముం గనుము ♦ పా ప్మిదె శాపఫలంబుఁ బొందఁగన్. 272

తే. అనుచు సక్రోధవీక్షణ ♦ మతనిపైని, బఱపి పలికె భృగుం డంత ♦ వసుధయందు
ధర్మము నశింప మానుష♦త్వంబునొందు, చుండుఁ జక్రియు; నంతట♦నుద్యమించి.

చ. మునిపతి యాభృగూద్వహుఁడు ♦ ముగ్ధను ద్యక్తశిరస్కఁ గాంచి స్వా
త్మను దలపోసె నీశిరము ♦ మానిత మైనతపంబు పేర్మి నం
గన దగుగాత్రముం దగులఁ♦గా వడిఁ జేర్చెద నందు నవ్విధిం
బొనరిచి దైవముం దలఁచి ♦ భూతము లెల్ల వినంగ నిట్లనున్. 274

భృగుమునిపత్ని మరల బ్రదుకుట.

చ. శ్రమముల కోర్చి ధర్మమును ♦ నల్పుడు నేని నమస్తశాస్త్రధ
ర్మముల తెఱంగెఱింగి మది ♦ రంజిలఁగాఁ జరియింతునేని స
త్యముని వచింతునేని విగ ♦ తానుకదంబ మదీయసాధ్వి జీ
వములను బొందుఁగాక భగ♦వత్కృపచేత గతాంగతాప యై. 275

ఉ. భూతము లెల్ల నచ్చెరువుఁ ♦ బొందఁగ సత్యబలంబు పెంపునన్
నాతి సుషుప్తిఁ బాసి జత♦నంబున లేచినయట్లు లేవఁగాఁ
బ్రీతమనస్కుఁ డై తపము ♦ పెంపున వర్ధిలు నామహర్షి వే
శీతలవారిఁ జల్లి సుఖ♦సిద్ధిని బొందు మటంచుఁ బల్కెనన్. 276

ఆ. శుభము శుభము శుభము ♦ శోభనాంగికి నని, భూతములు వచించెఁ ♦ బోల్పరాని
చోటనుండి రవము ♦ శోభిల్లె నమ్ముని, తపము బలిమి యపుడు ♦ ధాత్రి వెలసె.

చ. కలవిలపాటు చిత్తమునఁ ♦ గల్గగ నీయక యామునీంద్రుఁ డా
జలరుహనేత్ర, ప్రాణములఁ ♦ జయ్యన శక్తి మరల్చె నంత న
య్యలఘుతర ప్రభావమును ♦ నంతయుఁ గాంచి శతక్రతుండు భీ
తిలె భృగుపుత్త్రిఁ డేమని మ♦దిం దలపోయునొ యంచు నెంతయున్. 278

ఉ. భీతిఁ గృశించి భార్గవుని ♦ వీర్య మెఱింగి యుపాయ మెద్దియే
నీతతిఁ బన్నుకుంట తగ♦వే యని పుత్త్రిక యాజయంతి యన్
భీతమృగాక్షినిం బిలిచి ♦ ప్రేమ చెలంగ వచించె నమ్మరో
ఖ్యాతిని బొందునట్టి యొక♦కార్యము చెప్పెదఁ జేయఁగాఁ దగున్. 279

చ. కనుఁగొను మాతఁడే భృగువు ♦ గాదిలిపుత్త్రిఁడు నన్నుఁ జంప నీ
శుని మదిఁ జేర్చి యివ్విధిని ♦ శుంభదభంగతపోవిభూతిచేఁ
దవరెడు నీతపంబుఁ గన ♦ దారుణ మీతనిభీతిచేత నా
మనసు గలంగె నాభయము ♦ మాన్పి ముదంబును బొందఁ జేయుమా. 280

చ. మునిపతి నాశ్రయింపఁ జని ♦ మోద మెసంగఁ జరించుచున్ శ్రమా
పనయనకృత్యసంతతిని ♦ భార్గవు కోపమడంపుమీ జవం
బునఁ జను మన్న నానుదతి ♦ బుద్ధిచమత్కృతి నొప్పఁగా నిం
ద్రుని వెత నాఁపఁగాఁ దలఁచి ♦ [illegible]డన పోయె మునీంద్రుఁ గొల్వఁగన్. 281

తే. మనసుఁ గరఁగింపఁగాఁ జాలు ♦ మాటలఁ దమిఁ
బెంపు నొందించు నుపచార ♦ విధుల నించు
కంతయుఁ బ్రమాద మొందక ♦ యతిమనోజ్ఞ

తనువిభూతి జయంతి యమ్మునిని గొలిచె. 282

వ. మఱియు నాజయంతి దుస్సహనియమంబున నున్నశుక్రుని నేర్పునం గొలుచు
చుం దంద్రియానతిం దలంచుచు సమయానుకూలవాక్యంబులు పలుకుచు గా
త్ర సంవాహనాది కృత్యంబుల నాయాకాలానుసారంబుగం జేయుచుం గందూ
తిం బాపుచు సతనిమనంబు తెఱంగున నుపచారంబు లొనరించుచు బహు
వత్సరంబులు సేవించు చుండు నంత. 283

ఈశ్వరుఁడు శుక్రునకు వరంబు లిచ్చుట.

చ. అతిభయదం బసాధ్యము న•హార్యము నై తనరారి ధూమపా
నతం దగునట్టి సద్వ్రతము • నైజమహేశ్వరపాదభక్తి స
ప్రతిహము గాఁగ పూర్ణమయి • భర్గునకుం బ్రియమైన నద్రిజా
పతి కవిముందటన్ నిలిచి • ప్రౌఢతరోక్తులం బల్కె నివ్విధిన్. 284

ఉ. ఈవిధి మున్నవండు వ్రత • మెంతయు భక్తి నొనర్పఁ గాన మో
దేవవిరోధిపూజిత, య•తిస్థిరయోగము మాని తీవు నీ
భావముఁ దీర్పవచ్చితిఁ ద•పంబున బుద్ధిబలంబునన్ లస
ద్భావిభవంబునన్ దివిజ•వారము నొంపఁగ జాలు దీ వికన్. 285

తే. బ్రాహ్మణోత్తమ నీకుఁ జె•ప్పంగ రాని, దించుకయు లేదు యోగ్యుఁడ • వీవుగూఢ
విద్య లెల్లను నీయందె • వెలయునట్లు, చేయువాఁడ నొకింతయుఁ • జింత మాని.

చ. శ్రుతులు పురాణసంహితలు • నూరివశంగత తంత్రభేదముల్
స్మృతిఁ దనరారు మంత్రములు • చెప్పఁగ నేల సమస్తవిద్య లో
దితినుతపూజితా భవద•ధీనము లై తనరారు నీవె భూ
నుతుఁడవు మానివర్యుఁడ వ•నూనబలాఢ్యుఁడ వెల్లవేళలన్. 287

చ. అని వరమిచ్చి యయ్యభవుఁ • డాదర మొప్ప వచించె భార్గవా
ధనపతి వై ప్రజేశ్వరతఁ • దాల్చి యవధ్యుఁడ వై చెలంగు మం
చనితగలభ్యవాంఛల ద•యాకరుఁ డై యొసఁగంగఁ గావ్యుఁ డీ
శుని పదలేశు హర్షమునఁ • జొక్కుచుఁ గాంచి నుతించె నివ్విధిన్. 288

ఉ. ఏ మని సన్నుతింతు నిను • నీవె సురేశుఁడ వబ్జగర్భుఁడు
న్వ్యామరసన్నుతాంఘ్రి వి•శాలయశసుందరకంధరుండ వో
కామరిపూ, మహాత్మ, శితి•కంఠ, శ్రుతిస్తుతదివ్యరూప, యు
ద్దామబలాఢ్య, పర్వతసు•తాప్రియ, శంకర, వందనం బిదే. 289

వ. లెలిహానుండవు, లేహ్యుండవు, వత్సరస్వరూపుండవు, కపర్దివి, యూర్ధ్వరోముం
డవు, హర్యక్షవరదుండవు, సంస్తుతమహిముండవు, తీర్థస్వరూపుండవు, దేవ
దేవుండవు, రంహానుండ, వృష్ణిమధరుండవు, సువక్త్రుండవు, సహస్రాక్షుండవు,
వసురేతసుండవు, రుద్రాఖ్యుండవు, చీరవాసనుండవు, నిస్స్వుండవు, ముక్త
కేశుండవు, రోహితుండవు, కవి, రాజవృద్ధ, తక్షకక్రీడన, గిరీ, శార్కనేత్ర,
యతు లనునామంబులం దాల్చి యాజ్యవ, సువృత్త, సుహస్త, ధన్వి, భార్గవ,
సహస్రబాహు, సహస్రనేత్ర, సహస్రకుక్షి; సహస్రచరణ, సహస్రశీర్ష, బహు
రూపు లనునామభేదంబులం దనరారి, భవ, విశ్వరూప, శ్వేత, పురుష,
నిషంగి, కవచి, సూక్ష్మ, క్షపణ, తామ్ర, భీ, మోగ్ర, శివ, మహాదేవ, శర్వ,
విశ్వరూప, హిరణ్య, వసిష్ఠ, వర్ష, మధ్యమ, ధామ, పిశంగ, పింగ, శారుణ,
పినాకి, చిత్రేషుమ, ద్రోహిత,దుందు, భైర్యకపాద, బుద్ధ, మృగవ్యాధ, స్థాణు,
భీషణ, బహురూప, త్రిజే, తేశ్వర, కపి, లైకవీర, మృత్యు, త్ర్యంబక,
వాస్తోష్పతి, శంక, రారణ్య, గృహస్థ, యతి, బ్రహ్మచారిసాంఖ్య, యోగ, ధ్యాన,
దీక్షితాంతర్హిత, సర్వ, తావ్య, వ్యాపి, శుద్ధబుద్ధ, ముక్త, రోధో, బ్రహ్మిష్ఠ,
చైకితాన, మహర్షి చతుష్పాద, మేధ్య, వర్మి, శీఘ్రిగ, శిఖండి, కపాల,
దండ, విశ్వమేధస్సు లనునామవిశేషంబుల శోభిల్లుచు, సప్రతీత, దీప్త, భాస్క
ర, సుమేధ, క్రూర, వికృత, భీభత్స, శివ, శుచి, పరిధాన, సద్యోజాత, పిశిత,
శర్వ, మేఘ, వైద్యుత, దక్ష, జఘన్య, లోకేశ్వ, రానామ, యేధ్మ, హిర
ణ్యైకచక్షు, శ్రేష్ఠ, వామదే, వేశాన, మహాకల్ప, దీప్త, రోదన, దృఢధ
న్వి, రథి, భృగునాథ, శుక్ర, గహ్వరి, స్థామోఘ, ప్రశాంత,విప్రప్రియ, దిగ్వా
సః,కృత్తివాసస్సు లనునామవిశేషంబులభాసిల్లుచు, భగఘ్న, పశుపతి, భూతపతి,
ప్రభు, ఋగ్యజుస్సామరూప, స్వాహాస్వరూప, స్వధాస్వరూప, వషట్కారమ
య, మంత్రాత్మ, స్రష్ట, ధాతృ, కర్తృ, హర్తృ, క్షపణ, భూతభవ్య, భ
వేశ, కర్మాత్మ, వసు, సాధ్య, రు, దాది, త్యాశ్విరూప, దే, వాత్మాగ్ని
హోమ, విధిజ్ఞపశుమంత్రౌషధి, దక్షి, ణావభృథ, యజ్ఞాత్మ, తపస్స్వరూపా
దిదివ్యనామధేయంబులం బ్రసిద్ధినొందుచుఁ, ద్యాగ, శ, మాహింసా,లోభ, సువే,
షాదిశమహిమ, సర్వభూతేశ్వర, యోగాత్మక, పృథివ్యంతరిక్షత్రిదివస్వరూప,
జప, స్తవ, సత్యలోకాత్మ, కావ్యక్త, భూతేంద్రియస్వరూప, తన్మాత్ర, సత్త్వా
త్మ, నిత్యాలింగ,శుద్ధవిభవప్రముఖనామభేదంబుల విలసిల్లునీకు నమస్కారంబులు.
మహాత్మా, భవదీయప్రభావంబును బొగడ నాతరం బగునే. ఈ స్తవరాజం

బునం బాడమునపరాధంబుల క్షమించి భవదీయశిష్యునిం గృతార్థునిం జేయవే
యని ప్రార్థించె నని చెప్పి సూతుండు మఱియు మునుల కిట్లనియె. 290

శుక్రుం డింద్రపుత్త్రిక యగు జయంతిని ప్రేమించుట.

క. వినుం డవ్వలికథ, శంకరు, వినుతించి మహేశు శంభు ♦ విమలగుణు నీశా
నుని గని ప్రాంజలి యై నిల్చినకావ్యున కిట్టు లనియె ♦ శివుఁ డతికరుణన్. 291

తే. పుణ్యమతి వీవు భార్గవా ♦ పొలుపు మిగుల
జగతి మను మెల్లకాలంబు ♦ సకలమౌని
వినుతచరితుఁడ వై యంచు ♦ వేడ్కతోడ
నతనిగాత్రంబు స్పృశియించి ♦ శితిగళుండు. 292

ఆ. దివ్యదర్శనంబు ♦ దేవాభికాంక్ష్యంబు, నొసఁగి యభయమిచ్చి ♦ యుమయుఁ దాను
భార్గవుండు చూడఁ ♦ బ్రమథగణంబులతో, నత్యగోచరత్వ ♦ మందుటయును. 293

చ. అనుచరయుక్తుఁ డై యభవుఁ ♦ డంత యదృశ్యత నొందఁ గావ్యుఁ డ
వ్వనితను భక్తిచిత్తపరి ♦ భాసురగాత్రిని గాంచి కాంతరో
మనమున నేమి గోరి వన♦మధ్యమునందుఁ దపంబు చేయున
న్ననయముఁ గొల్చియుంటి వికఁ ♦ నంతయు నా కెఱుఁగంగఁ జెప్పుమా. 294

క. శ్రమ మొందిన శ్రను మొందుచుఁ, బ్రమదామణి! నన్నుఁ గొల్చి ♦ వనమున నీ వే
మి మదిం గోరి వసించితొ, క్రమముగ నెఱిఁగింపు వినఁగఁ ♦ గాంక్ష యొనంగన్.

తే. ప్రశ్రయముచేతఁ దమముచే ♦ భక్తిచేత
స్నేహమునఁ జేసి నాదగు ♦ చిత్త మేమి
చిత్రమోకాని కరఁగె నో♦చిగురుఁబోఁడి
కాంక్ష దెలుపుము తీర్చెదఁ ♦ గడఁగి యిపుడె. 296

చ. మనమున నేమి గోరితివొ ♦ మానిని యయ్యది దుర్లభంబుగాఁ
దనరిన నైనఁ దీర్చెద ము♦దంబునఁ జెప్పు మటన్న నామనం
బున నలరారువాంఛితము ♦ భూసురవర్య, తపోబలంబునం
గను మటు లైన సర్వమును ♦ గానఁబడుం గృపనట్లు చేయవే. 297

చ. విచికిలగంధి దంతరుచి ♦ వింతఁగఁ బర్వ వచింపఁ గావ్యుఁ డా
ప్రచురతరోక్తి కచ్చెరువుఁ ♦ బల్మఱుఁ బొందుచు దివ్యదృష్టిఁ గాం
చి చనువు దోఁపఁగాఁ బలికె ♦ జిష్ణునిపుత్త్రివి నీవు కోమలీ
శుచిమతి నంచు న న్గొలువ ♦ సొంపుగ వచ్చితి మెంతొ కూర్మిచేన్. 298

క. ననుఁ గూడి వర్షదశకము, మనసిజకేళిని జెలంగ ♦ మదిఁ గోరితి వో
వనితామణి భూతంబులు, గనకుండ సుఖించు కాంతు ♦ గలదని మఱియున్. 299
తే. ఇంద్రనీలతనుచ్ఛాయ ♦ యెసఁగ వామ,నయనములుగాఁ గ్రాలు నొప్పుచు ♦ నన్నుఁ గోరి
కష్టముల కోర్చియైన ని♦క్కడకు వచ్చి, తట్టులే సౌఖ్యమొందఁగ ♦ నలవరింతు. 300
క. అని పలికి సమ్మదంబున, వనితను మునుఁగంగఁ జేసి ♦ భామినితోడన్
దనగృహము చేరి స్వేచ్ఛం, దనరుచు సుఖియించె భూత ♦ తతి గనకుండన్. 301
వ. మాయాసంవృతతనుం డై సర్వభూతాదృశ్యుం డగుచు జయంతిం గూడి సుఖించుచుండు నంత దానవులు సఫలప్రయత్నుం డై భార్గవుం డరుదెంచె నని విని గురుదర్శనార్థ మరుదెంచి శుక్రునిం గానక తత్కారణం బించుక తెలిసి తనుతమగృహంబుల కరుగుటయు. 302
చ. దనుజగురుండు దానవసు♦తాసహితుం డయి ఛన్నరూపుఁ డై
తనగృహమందె యుండుట యె♦దం దలపోసి సముంచితంబుగాఁ
గనఁబడఁ గాల మిద్ది యిఁకఁ ♦ గావ్యునిశిష్యుల మోసపుచ్చి యిం
ద్రునకు హితంబు చేసిన వి♦ధూతభయాత్ములు నుంద్రు దేవతల్. 303

బృహస్పతి శుక్రరూపంబున దానవుల మోసపుచ్చుట.

తే. అనుచుఁ దలపోసి కావ్యుని♦యట్ల దేహ, మలర దైత్యులఁ గాంచిన ♦ నతని శుక్రుఁ
గాఁగ మది నెంచి దేశికుఁ ♦ గానఁబోవ, నతిశయప్రీతి యలరార ♦ నాతఁ డనియె.
చ. ప్రియతమశిష్యులార, యట♦వీస్థలి ఘోరతపం బొనర్చి శం
భు యమనిషూదనున్ శివుఁ బ్ర♦మోదము నందఁగఁ జేసి విద్యలన్
నియమమునన్ గ్రహించి మిము ♦ నెమ్మిఁ గనం జనుదెంచినాఁడ మీ
రయశముఁ బాసి కీర్తిఁ గను♦నట్టులు చెప్పెద సర్వవిద్యలన్. 305
క. హరుకరుణ నెన్నివిద్యలఁ, బరిగ్రహించితినొ మీకు ♦ వానిఁ దెలిపెదన్
సురలం దోలుఁడు విద్యా, స్ఫురణంబున దోర్బలమున ♦ సురరిపులారా. 306
క. అన విని యవ్వాక్యమునే, దనుజులు శ్రుతివాక్య మనుచుఁ ♦ దలఁచి ; రట జయం
తిని గూడి వర్షదశకము, మనసిజునకుఁ బ్రియము సేసి ♦ మౌనివరుండున్. 307
క. సమయమ్ము గడిచె, నిఁక న, య్యమరారుల స్థితుల నెఱుఁగ ♦ నగు నని దేవిం
బ్రమదామణిఁ బిల్చి సతీ, సమయముఁ జెల్లించినాఁడఁ ♦ జనువాఁడ నిఁకన్. 308
తే. శిష్యులను గానఁ బోవంగఁ ♦ జిత్తమిపుడు, నన్నుఁ ద్వరపెట్టుచున్నది ♦ సన్నుతాంగి
యబ్జదళనేత్ర, నీకోర్కు♦లరసి తీర్చి, నాఁడ నీభావ మే మన ♦ నాతి పలికె. 309
చ. మునివర, భక్తులం గనుట ♦ ముఖ్యముగాదె భవత్ప్రియం బె నే

వనయము గోరుదాన నటు♦లౌటను ధర్మమునందు లోపముం
గనునటు చేయ నెంతున. య♦ఖండముగా భవదీయకీర్తి మే
దిని వెలయంగఁ జేయఁ డన ♦ దేవవిరోధిగురుండు హృష్టుఁడై. 310
చ. తరుణిని వీడుకొల్పి ఘన♦దానవులం గనఁ బోయి దేవతా
గురువు స్వకీయరూపమునఁ ♦ గుత్సితవిద్యలఁ జెప్పఁగా మనో
హరముగ నాలకింపుచు భ♦యంబును భక్తియుఁ గల్గి యున్నక
ర్బురులను గాంచి యచ్చెరువుఁ ♦ బొందుచు భార్గవుఁ డప్పు డిట్లనున్. 311
తే. వెఱ్ఱిదానవులార, యీ ♦ విబుధగురుఁడు
కావ్యరూపంబుఁ బూని మీ♦కడకువచ్చి
మోస మొందంగఁ జేసె న♦మ్ముఁడు మదీయ
వాక్యమును నేనకావ్యుండ ♦ వదలుఁ డితని. 312
క. అచ్చెరువు వుట్ట నివ్విధి, వచ్చి గభీరోక్తు లాడు♦భార్గవుఁ గనుచుం
జిచ్చవసి పలుక నేరక, హెచ్చినసందియమున తమ్ము ♦ నేఁపఁ దనుజుల్. 313

గురుశుక్ర సంవాదము.

సీ. స్థిరవరాననములఁ ♦ జెలఁగుచు మందస్మితాననంబుల నొప్పి ♦ యతుల తేజ
ములఁ గ్రాలి తీక్ష్ణదృ♦ష్టులఁ బూన్కి నితరేతరంబు గాంచుచునున్న♦రాజతాంగు
లను గావ్యగీష్పతు♦లను గాంచి సమ్మోహ చిత్తులై యేమియుఁ ♦ జెప్పలేక
విభ్రాంతు లైనది♦విజవిరోధులఁ గాంచి పలికెఁ బ్రియంబున ♦ భార్గవుండు
తే. నేన శుక్రుండ మీ కెల్ల ♦ నేన గురుఁడ, దేవదేశికుఁ డీతండు ♦ తెలిసికొండు
నన్నుఁ గొల్వుఁడు వదలుఁడీ♦నాకగురుని, ననఁగ భేదంబు గానక ♦ యసురులెల్ల.
క. ఇసుమంతయు భేదంబుఁ దెలిసికొనఁగా లేక మోహ♦లీనాత్ముల నుం
డ నముచిశభావలఁ బల్కె సురేజ్యుఁడు సురగణాంబు ♦ కీర్తింపంగన్. 315
చ. ఇతఁడు సురేజ్యుఁ డేనగద ♦ యెల్లవిధంబుల మీహితంబు నం
తతమును గోరుభార్గవుఁడ ♦ నాదగురూపముఁ బూని దేవతా
హితమును గోరి వచ్చె నితఁ♦డే సురదేశికుఁ డిట్లు మిమ్ము వం
చితులనుగా నొనర్చెడు ని♦సీ! యని పల్కిన దానవోత్తముల్. 316
తే. ఏకవాక్యంబుగాఁ బల్కె ♦ రిమ్మహాత్ముఁ
డొగిని దశవర్షములనుండి ♦ యుద్యమంబుఁ
బూని చదివించె మము నెల్ల ♦ బుధనుతుండు
దేశికుఁ డితండె మాకెల్లఁ ♦ దెల్లమిదియు. 317

క. అని పలికి దేవపూజ్యున, కనురాగముతోడ మ్రొక్కి ♦ యాతనివచనం
బుని నమ్మి చదువఁ దొడఁగి యు,శనసుం గని క్రోధయుక్తిఁ ♦ బటులధ్వనితోన్.

—— దానవులకు శుక్రుఁడు శాపమిచ్చుట. ——

చ. గురు వితఁడే యగున్ దనుజ♦కోటికిఁ గాదు గురుండ వీవు ని
ర్జరగణదేశికుం డయిన ♦ రాతని దేశికుఁ డైన నీతఁడే
గురు వగు మాకు నీతనిన ♦ కోరి భజించెద మింకఁ బొమ్ము భూ
సుర, యిఁకఁ బొమ్ము నీపలుకు♦చొప్పు వినం దగ దంచుఁ బల్కుచున్. 319

తే. క్రోధసంరక్తనయను లై ♦ యాధరాము,రేశహితవాక్యజాలంబు ♦ నెంచ కతని
దూఱనాడినశిష్యులు ♦ మేఱ మీఱి, గర్వమున నాడఁగా విని ♦ కావ్యుఁ డంత.

మ. అవలేపంబును మాన్పరన్ నిలువుఁడీ ♦ న్యాయంబుగాఁ బల్కు కా
వ్యవచస్ఫూర్తి రుచించునే యనమతిం ♦ బొందంగఁ గాలంబు మి
మ్మవలంబించెఁ బ్రణష్టసంజ్ఞ లయి మీ ♦ రాదిత్యు లార్వం బరా
భవముం బొందుఁ డటంచు శాప మిడి యా♦పాఱుండు పోయెం గ్రుధన్. 321

చ. దనుజుల కెల్ల శాప మిడి♦తా భృగుసూనుఁడు పోవుటల్ గనుం
గొని సురరాజమంత్రి తన♦కోర్కి ఫలించెనకాఁ దలంచి య
ద్దనుజులఁ బాసి పోయె నిజ♦ధామము చేరఁగ నంత దైత్యు లా
తని దగుకృత్య మెంచుచు వ్య♦థాచలితాత్మకు లై తపించుచున్. 322

తే. వంచితుల మైతి మక్కటా! ♦ వాసవేజ్య
వలవ నిస్సీ! యటంచు న♦వ్వారిజాత
భవుఁడు ధర్మమునకు నెడఁ♦బాపె మనల
ననుచు వగఁ గుంది భయమున ♦ నడలుచుండ. 323

వ. రంధ్రాన్వేషణంబు చేయుచు నిర్జరు లెఱింగి దానవులం దలఁపడినఁ బాఱి ప్రహ్లాదు
ని ముం దిడుకొని శుక్రసన్నిధి కరిగి సిగ్గుచే నవాఙ్ముఖు లై పలుక నేరక యు
న్నవారిం గని భార్గవుం డిట్లనియె. 324

చ. తెలిసితి మున్ను సత్యమును ♦ దేవగురుం డితఁ డంచు మీర ల
వ్వలుకులసత్యముం దెలియు♦పాటి మనస్స్ఫురణంబు లేమి న
న్నలగురుఁ డంచు నెంచక యె ♦ న్నాత్మగురుం గొని గర్వ మూనుటన్
గలిగెఁ బరాభవం బనిన ♦ గావ్యునిఁ గాంచి నతోత్తమాంగుఁ డై. 325

తే. పలికెఁ బ్రహ్లాదుఁ డిట్లని♦భార్గవా న్వ, భక్తసంతతి వదలుట ♦ పాడి గాదు
మిమ్ము నెఱనమ్మియున్నాము ♦ మానసాఖ్య,మునను మించెడువారము ♦ వినుతచరిత.

క. భూతాద్యశ్యతఁ గొని మీ, రాతఱి నుండుటను దేవ♦తాధిపగురుఁడుర్
మీతనువుఁ దాల్చి మాకుం, జేతోముద మొప్పఁ బల్కి ♦ చేటొందించెన్. 327

తే. మోహితులమైతి మిజ్యాని ♦ మోనమునను, దీర్ఘదృష్టి విలోకించి ♦ దీనుల మముఁ
బ్రోవవే మీరు వదలినఁ ♦ జేవ దక్కి, చిత్తవిస్ఫూర్తి లేకయె ♦ చెడుదు మిపుడ.

క. సురవితతి నొంప కుండఁగఁ, ద్వరపడి మముఁ గావ కున్నఁ ♦ బాతాళంబుం
జొరఁ బడుదు మంచుఁ బల్కినఁ, గరుణారసదృష్టి చెలఁగఁ ♦ గావ్యుం డాత్మన్. 329

క. గతవృత్తము నారసి దితి, సుతులం గని పల్కె మీకు ♦ సురలవలన దు
ర్గతి గల్గకుండఁ గాచెద, మతినెడి క్రిందికిఁ జనంగ ♦ మాన ముడుగదే. 330

క. కనులం జూచుచు నే నుం, డినతఱి మీ రిపుమఁ గుడుప ♦ నేఁ గాంచితి హా!
మన మెఱియకున్న కాలం, బనునది బలవత్తరంబు ♦ నప్రతిమము నా. 331

తే. దాని మార్పంగఁ జాల రే♦మహానులైన, నాదుశాపవశంబున ♦ నాశ మొంది
నట్టివిరానంజ్ఞ వృద్ధి యో♦నట్లానర్తుఁ, గాలమునను మాఱి మీకను♦కూలమగును.

వ. మఱియు మత్ప్రసాదంబున మీయధీనంబై యున్న రాజ్యంబు యుగదశకంబు నిర్జరాధీనం బయ్యె. బ్రహ్మయు వారికి దశయుగంబులె రాజ్యప్రాప్తి యని వచించె. సావర్ణికాలంబున మీకు మరల రాజ్యలాభంబు గలుగు. మీకుం బౌత్రుండై సకలలోకేశ్వరుం డగుబలిదానవుండు ప్రబలునప్పుడు త్రైలోక్యరాజ్యంబు భవదధీనంబ యగుఁ గావున రాజ్యచ్యుతికి వగవం బనిలేదు. ప్రవృత్తు లెల్లఁ గామాభిసంధికంబు లై యులరు. సంతుష్టమతి యై సరసిజాసనుండు సావర్ణిమనుకాలంబున రాజ్యంబు మీకు లభించు ననియె. మఱియు నొక్క విశేషంబు గలదు. దేవరాజ్యంబు బలిదానవాధీనం బగు నని యీశ్వరునివలన వింటిఁ గావున నదృష్టంబు కాలాగమనంబుం గోరుచుండు. ప్రహ్లాదా! నీవియమంబున కలరి యమరత్వంబు పద్మభవుం డొసంగెంగదా. కావున నిరుత్సాహుండవు గావలదు. కాలంబుకొఱకు వేచి యుండుము. ప్రస్తుత మద్దానిని మార్ప నాతరంబగునే. భవిష్యత్కాలంబును గనిపెట్టి నేను నున్నవాఁడ. నాకు మీ రెట్లట్ల బృహస్పతికి సమరులు శిష్యులు. వారికుశలంబు నాతండు గోరువాఁడు. సురలచేఁ బరాజితు లైనమిమ్ముం గాపాడెద నని శుక్రుండు పలుకుటయు.

తే. అలరి ప్రహ్లాదముఖు లెల్ల ♦ ననుగవితతి
వెంట రాఁ బోయి రాగాది ♦ విషయమట్టి
చింతచేయుచుఁ గావ్యభా♦షితము సఫల
మొందు నని సంతసించుచుఁ ♦ గుందు మాని. 334

చ. చని యొకచోటఁ గూడి భుజ♦శౌర్యము బీరము గల్గువార మ
య్యును సురసంఘముల్ గెలువ ♦ నుద్ధతి మాని గతాభిమానతన్
మనుట యి దేల యందు బహు♦మానము వొంగఁగ శస్త్రపాణు లై
చని సురవర్యులం బిలువ ♦ జన్యసముత్సుకు లాసురాదులన్. 335

చ. తలపడి శౌర్యసారమును ♦ ధైర్యముఁ గన్పడ నూఱువర్షముల్
కులగిరు లేచి జన్యమున♦కుం జొరఁ బూనినయట్లు పోర నా
కులభుజశౌర్యసారములు ♦ కుంటువడన్ దితిపుత్త్రు లార్చుచున్
బలువిడి నొంప దేవతలు ♦ పాఱిరి రక్షకహీను లై త్వరన్. 336

క. వరుగిడి యొక్కట నిర్జర♦ వరు లెల్లను జేరి దనుజ♦వారమువలనం
బరిభవముఁ దలఁచి యికఁ గే, తరమును వగఁ గుంది నిశ్చి♦తస్వాంతములన్. 337

వ. కండామర్కప్రభావంబున దానవులు బలవంతు లై మనల నోడించి రింక నస్మ
ద్ధితంబు వొందు యజ్ఞంబుఁ గావించి మనలం బిలిచి భాగంబు లిచ్చినఁ దద్బ
లంబున నరుల దురంబునం బొరివుమ్మాట సులభం బని కండామర్కులం బిలిచి
యజ్ఞంబులందు భాగంబులు గొన దానసులం బిలువక మమ్ముం బిలువుం డనిన
వల్లె యని యథర్వుం డొనర్చి దేవతలం బిలిచి హవిర్భాగంబు లొసఁగుటయుఁ
దద్బలంబున మరల దానవులం దలపడి విజయంబు నొంది రంత దానవులు
పరాజయంబు నొంది దేవతలబాధల కోర్వఁజాలక యనాధారు లై శుక్రశా
పంబున జయంబు గలుగుట దుర్లభం బని నిశ్చయించి పాతాళంబుఁ జొచ్చి
రంత. 338

తే. వేయిగన్నులవేల్పు ♦ విక్రమించి
యజ్ఞముల వృద్ధిఁ జేసి య♦య్యజ్ఞభాగ
బలమునం బాఱఁ దోలె వై♦రులను యాగ
మెవుడు క్షీణించు ధర్మంబు ♦ హీనతఁ గను. 339

క. గరుడధ్వజుండు భూస్థలి, నరరూపము నొంది యపుడ ♦ నాకారుల శౌ
ర్యరమం గొని ధర్మంబులఁ, బరిరక్షణచేయుచుండుఁ ♦ బరమప్రీతిన్. 340

సీ. మఱియుఁ బ్రహ్లాదుని♦మాటఁ బాటింపక యుండు క్రవ్యాదుల ♦ నుగ్రమతుల
మనుజవధ్యుల నెల్ల ♦ మడియించు పనికయి చాక్షుషాంతరమున ♦ జననమొందె
వైన్యుఁ డన్మాపతి ♦ వైవస్వతాంతర మం దుదయించె బ్ర♦హ్మాదు లతనికి
వలరి పురోహితుం♦డయ్యె నాల్గవయుగమందు నావన్ను లై ♦ యమరు లుంటఁ
తే. గాంచి నరసింహరూపుఁ డై ♦ కనకకశిపు, నడఁచి దేవేంద్రుఁ గాపాడె♦నమితశాత్ర

రూప మత్స్యావతారంబు ♦ తాపసులకు, నైన దుర్గమ మవ్వేల ♦ ననురవరులు. 341

చ. బలి యనుదైత్యనాయకుని ♦ బాహుబలాఢ్యునిఁ గూడి యద్భుతో
జ్జ్వలతరశౌర్యసారమున ♦ స్వర్గముఁ గైకొని యేలి రవ్వేలన్
జలరుహనాభుఁ డయ్యమర♦సంతతిఁ గావఁగ వామనాకృతిన్
బలరిపుసోదరుం డగుచు ♦ స్వర్గముఁ గైకొని నేర్పు పెంపునన్. 342

—— వామనమూర్తి బలితో భాషించుట. ——

క. వినఁదగినగాథ యిది వా,మనుఁ డయి నారాయణుండు ♦ మాటలయందం
బును నయము దనుజహృదయం,బునులోఁగొన నపటి కేఁగి♦ముదమునఁ బలికెన్.

చ. వటుఁడను ముజ్జగంబులు భ♦వత్పరిపాలితముల్ గదా మన
స్తటమునఁ జాల కాంక్షయె యొ♦సంగదు నాకుఁ బదత్రయంబు వి
స్ఫుటభుజశౌర్యసారమున ♦ శూరుల దేవతలన్ జయించి ది
క్తటములఁ గీర్తి నించితివి ♦ గాన నొసంగుము దైత్యనాయకా. 344

చ. అన విని దానవోత్తముఁ డ♦యారె పదత్రయమాత్ర మాస్థలం
బునె దమిఁ గోరినాఁడవు ప్ర♦మోదమునందు మునింగెఁ జిత్త మే
మని కొనియాడువాఁడ నిను ♦ నద్భుత మిద్ది యొసంగినాఁడ నా
విని స్మితవక్త్రపద్ముఁ డయి ♦ విష్ణువు చెచ్చెరఁ బెంచె దేహమున్. 345

ఉ. ఒక్కపదంబునన్ దివము ♦ నొక్కపదంబున నభ్రవీథి వే
ఱొక్కపదంబునం బృథివి ♦ నుద్ధతి మీఱఁగ నాక్రమించుచున్
మిక్కుట మైనతేజమున ♦ మించి రవిప్రభ మాయఁ జేసె నే
దిక్కున దాన యై వెలసె ♦ దివ్యము తత్ప్రభ యప్రతీప మా. 346

తే. లోకముల నెల్ల నొక్కట ♦ నేకరీతి, వెల్గఁ జేయుచు రాక్షస ♦ విపులలక్ష్మి
నాదితేయుల కొసఁగి పు♦త్రాన్వితముగ, ననురవర్యునిఁ బాతాళ♦మందుఁ జేసె.

తే. నముచిశంబరు లనెడుదా♦నవులు విష్ణు
చక్రధారను దెగిరి రా♦క్షసులలోన
మేటి యైనప్రహ్లాదుండు ♦ మృత్యువక్త్ర
మునుండె వీరెల్లఁ గూర్రాత్ము ♦ లుర్వియందు. 348

క. బలిదనుజునకు జనార్దనుఁ, డలరుచుఁ గనఁబఱచె నాద్య ♦ మై సర్వజగం
బుల వెలయునాత్మరూపముఁ, గలదే భాగ్యంబు దానికంటెఁ బరంబున్. 349

చ. మునివరులార! చక్రధరు♦మూర్తి చెలంగని దించుకైన ను
ర్వని గన రాదు దివ్య మయి ♦ వెల్గు మహాత్మునిరూపముం గనుం

గాని పరమేశుతేజమున ♦ కుఱ్ఱ వెలుఁగందుచు దేవమానుషుల్
వినుతులొనర్చి రవ్విధము ♦ వేయిముఖంబుల వర్ణనీయమా. 350

చ. దనుజగురుండు నబ్బలియుఁ ♦ దక్కిన రాక్షసులుఁ రసాతలం
బునకు రమేశునాజ్ఞఁ జని ♦ బుద్ధి నజస్రము చక్రి నెంచుచుఁ
వినయవివేకసంపదలు ♦ వృద్ధిఁ గనం దనరారి రంతి నిం
ద్రునకు నొసంగె రాజ్యరమ ♦ ధూతవిరోధిచయంబుఁ బ్రీతితోఁ. 351

ఉ. వాసవు స్వర్గరాజ్యవర ♦ వైభవసంయుతుఁ జేసి చక్రి యు
ద్భాసితమూర్తి దా మనుజ ♦ తం జనరారె విభూతు లివ్వియే
వాసి త్యగంగ దివ్యములు ♦ వర్ణములఁ నుతిఁ గాంచె నివ్వి మూఁ
డా సకలేశుభూతు లిఁక ♦ జ్యాస్థలభూతు లెఱుంగఁగాఁ దగుఁ. 352

తే. చక్రి మనుజవిభూతుల ♦ సప్తసంఖ్యఁ
దనరువాని నెఱింగింతుఁ ♦ దత్త్వవేత్త
లార! వినుఁ డవ్వి వినినట్టి ♦ వారి కెల్ల
సంతసము నిచ్చు నిష్టార్థ ♦ సరణిఁ గూర్చు. 353

వ. దశమత్రేతాయుగంబున ధర్మంబు నశియింప మార్కండేయపురస్సరుం డై దత్తాత్రేయుండు పుట్టె. ఇది చతుర్థమానుషవిభూతి యనం బరఁగు. పదునైదవత్రేతాయుగంబున నుతథ్యపురస్సరుం డయి చక్రవర్తి యగుమాంధాత యన నుదయించె. ఇది పంచమం బగుమానుషవిభూతి యగు. ఏకోనవింశత్రేతాయుగంబున విశ్వామిత్రపురస్సరుం డై సర్వక్షత్త్రాంతకరుం డై యావిర్భవించె. ఇది షష్ఠం బనం దగు మానుషవిభూతి యగు. ఇరువదినాల్గవత్రేతాయుగంబున వసిష్ఠపురస్సరుం డై రావణునికొఱకు దశరథాత్మజుం డగు రాముం డన నుదయించె. ఇది సప్తమవిభూతి యనం జెన్నుమీఱు. ఇరువదియొనిమిదవద్వాపరంబున జాతూకర్ణపురస్సరుం డై పరాశరాత్మజుం డై వేదవ్యాసుం డన నవతరించె. ఇది యష్టమవిభూతి యనం జెన్నారు. మరలఁ గశ్యపాత్మజుం డై యదితియందు నావిర్భవించె. ఇది నవమవిభూతి యన నొప్పు. అవిదవ గార్గ్యపురస్సరుం డై దేవకియందు వాసుదేవుం డనం బుట్టె. ఇది దశమవిభూతి యనం దనరు. ఇట్లు విష్ణుమూర్తి లోకంబున బాలుఁడు క్రీడించుకెఱంగున విహరించుఁగావున నమ్మహాత్మునిమహిమలఁ బరిగణింపఁ దరంబగునే. ఆమ్మహాత్మునికన్న నధికుండు వేఱొకండు గలఁడే. అష్టావింశతితమద్వాపరంబున ధర్మంబు నశియింప వృష్ణికులంబున వాసుదేవుం డుదయించి

ధర్మసంస్థాపనంబు సేసి దుష్టు లగుదనుజుల ఖండించె. మఱియు నమ్మహాత్ముండు,

క. నిజయోగమాయవలనఁ, బ్రజలను మోహితులఁ జేసి ♦ ప్రచ్ఛన్నుం డై
సుజనులఁ గాపాడుచుఁ దా, విజితనిశాచరుఁడు నగుచు ♦ వెలయు మహిమచేఁ.

క. గురువుల కెల్లం దా నై, గురు వయి సాందీపనిముని ♦ గురువుగఁ దనరెఁ
బరమాత్ముఁ డతఁడె యవ్యయుఁ, డరితతి నడఁపంగఁ బుట్టె ♦ నవనీస్థలిపై. 356

సీ. కంససాల్వులను నా♦గంబును ద్వివిదుని బూతనారిష్టుల ♦ భూరిమదము
గలిగి స్వేచ్ఛగ మహిఁ ♦ గలవిలపాటొంద వెలసెడుకువలయా♦పీడనాఖ్య
గజమును మల్లునిఁ ♦ గడుదుష్టబుద్ధు లై మనుజాకృతిని బొల్చు♦దనుజవితతి
ఖండించె మఱి కాల♦గళువరగర్వంబుచే విక్రమించెడుఁ ♦ జెడుగుదాన

తే. పుని గరసహస్రశోభితు ♦ భుజబలాఢ్యు, బాణు నని మొనమార్కొని ♦ భంగపఱిచి
బాహువులఁ జెండె నరకయ♦వనులఁ జంపెఁ, గౌరవులమృతినొందించె ♦ గాథశక్తి.

వ. ఈదానవు లెల్ల లోకహితార్థంబు రసాతలంబుననుండి భూలోకంబున నవత
రించి యీయుగంబునందును భావికాలంబున ధర్మంబు క్షీణింప యుగసంధ్యవశిష్ట
కాలంబునఁ గల్కిరూపంబున విష్ణుయశుం డనుపేర నావిర్భవించుఁ. అప్పుడు
యాజ్ఞవల్క్యుండు పురోహితుం డగు. హస్త్యశ్వరథసంకులం బగు సైన్య
ముం గూర్చి గృహీతాయుధు లగుబ్రాహ్మణులశతసహస్రంబులం గూడి ధర్మ
దూషకులు, ధర్మకార్యభంగకర్తలు నగునుదీచ్యులమధ్యదేశీయుల, వింధ్య
పర్వతనివాసుల, దాక్షిణాత్యుల, ద్రవిడుల, సింహళుల, గాంధారులఁ, బార
దులఁ, బహ్లవుల, శక, తుంబర, శబర, పుళింద, దరద, లంపా, కాంధ్ర, కిరా
తప్రముఖులం జెండి బలవంతు లయి, పాపకార్యతత్పరు లగుమ్లేచ్ఛుల నామ
మాత్రావశిష్టులం గావించి సర్వభూతాదృశ్యుం డై సంచరింపఁగలఁడు. పూర్వ
జన్మంబున దేవసేనునకుఁ బ్రమితి యనునామంబునఁ బుత్త్రుం డై కలియుగంబు
సంధ్యావశిష్టం బగుతఱిఁ గల్కినామంబునం బరఁగు. మహామునులారా,
యివ్వి భగవంతునిదశవిభూతులు. ఆయాకాలానుసారంబుగ నాయాయితనువు
లం దాల్చి యాయాకారణంబులఁ ద్రిలోకంబులం బుట్టుచుండు. ఇరువదియైదవ
కల్పంబున నిరువదియైదుసంవత్సరంబులు భయంకరంబుగ యుద్ధంబు సేసి దుష్ట
భూతంబుల నెల్ల హింసించి నామావశిష్టంబులం గావించి యుపశాంతిం బొంది,
యధార్మికు లగునృపులుల శాంతి నొందించి మఱియుఁ బరస్పరంబుఁ గలహించు
మూర్ఖుల క్షయంబు నొందించి గంగాయమునామధ్యభాగంబున నివసించు
మఱియును. 358

కలియుగమానవస్థితి.

చ. హరి యిటు దుష్టమానవుల • నందఱఁ జంపి చనంగ నంత భూ
వరు లిల లేమి ధర్మముల • వర్ధిలఁ జేసెడువారు లేక యొం
దరసిన ధర్మమార్గరతు • లర్థవిధిజ్ఞులు లేక పాపులే
పరఁగుటఁ జేసి మానవు ల•భవ్యయశస్కులు గాఁగ వర్తిలన్. 359

తే. కలియుగాంతంబునం దిట్లు • కల్మషాత్ము
లౌచుఁ బరస్పర మతిఘోర•యుద్ధసహితు
లగుచు సంతోషవిరహితు • లగుచు దుఃఖ
మొందుచుండంగ నతిధూర్తు • లుద్యమమున. 360

సీ. పురముల గ్రామాళిఁ • జోరార్చి ధన మెల్ల నపహరించుచు నేఁచ • నపుడు ప్రజలు
నష్టశుక్రులును వి•భ్రష్టధర్ములు హ్రస్వతనులు నల్పాయుషుల్ • వననివాసు
లపగతసమ్మోదు • లతిదుఃఖభాక్కులు నై పత్త్రమూలఫ•లాశను లయి
యడవుల నేఱులఁ • గడువడిఁ దిరుగుచుఁ జీర్ణపత్త్రముల న•జినముల ధరి

తే. యించి సంకరజాతుల • నెంచ కంద
ఱొకట సంయోగ మొందుచు • నొకరివార్త
నొకరు చెవిఁ బెట్ట కుందు రి•ట్లొప్పుఁ గలియు
గాంత్యభాగంబునన్ స్థితి • యనఘులార. 361

క. మనుజులు క్రమముగ నాశం,బును బొందుదు రడవు లొకటఁ•బొలుచున్ జగతిన్
మునులార, కలియుగంబిటు, చనఁగం గృతయుగము వచ్చు • సంస్తుత్యంబై. 362

క. అందు స్వభావంబుగ నర, బృందము ధర్మములఁ బొదలి • పెంపొందుదు రీ
చందంబునఁ గృతయుగ మతి, సుందరముగ నొప్పు వినఁగ • జోద్యంబగుచున్.

వ. యనువంశ ప్రసంగంబున దేవాసుర విచేష్టితంబును, భగవ ద్విభూతులను వివ
రించితి నింకఁ దుర్వసుప్రముఖులవంశం బెఱింగించెద నని సూతుం డిట్లనియె. 364

తుర్వసువంశచరిత్రము.

క. మునులార, తుర్వసుం డను, జనపతికి సుతుండు వహ్ని• శౌర్యఘనుఁడు పు
ట్టెను వాఁడును గోభానుని, ఘనుఁ డతఁడు త్రిసానునామ•కలితుం గనియెన్.

వ త్రిసానునకుఁ గరంధరుండు సుతుఁ డయ్యె. వానికి మరుత్తుండు గలిగె. మరు
త్తుసంతతి యెఱుంగ సాధ్యంబు గా దని వింటి. మరుత్తు సంతానహీనుం డని
యుం జెప్పుదురు. పౌరవుం డగుదుష్యంతుని సుతునిగఁ బరిగ్రహించె. ఇట్లు
యయాతిశాపంబునఁ దుర్వసువంశంబు పౌరవవంశంబునం గలిసె. దుష్యంతు

నకు సహాపుండు కొడు కతనికి నాండీరుం డాత్మజుండు. వాఁడు నలువురుకొడుకులం బడసె. పాండ్య, కేరళ, చోళ, కుల్య లనునామంబుల వారు పెంపొందిరి. వారికిం గ్రమంబునఁ బాండ్య, కేరళ, చోళ, కుల్యదేశంబులు పరిపాల్యంబులయ్యె. ద్రుహ్యుం డనుయయాతిపుత్త్రునకు బభ్రుసేతువు లనుకొడుకు లిరువురు గల్గిరి. సేతువున కరుద్ధుండు పుత్త్రుండు. బభ్రువునకు రిపువు కొడుకయ్యె. ఇతండు యావనాశ్వునితో యుద్ధంబుచేసి మృతుం డయ్యె. అరుద్ధసూనుండు గాంధారుం డతండు గాంధారదేశంబులను సుప్రసిద్ధంబులను జేసె. గాంధారదేశాశ్వంబులు సకలదేశప్రసిద్ధంబులు. గాంధారపుత్త్రుండు ధర్ముం డతనికి ధృతుం డతనికి దుర్దముం డాతనికిం బ్రచేతసుం డతనికిఁ బుత్త్రశతకంబు గలిగె. తత్పుత్త్రులు నూర్వురు రాజులై మ్లేచ్ఛరాజ్యంబులం బాలించి యుదీచ్యరాజు లనం బరఁగిరి. ఇంక ద్రుహ్యానుజుం డగుననువుసంతతి నెఱింగించెద. వినుం డనువునకు ధర్మాత్ము లైనసభానర, కాలచక్షు, పరాక్షు లనుమువ్వురు గలిగిరి. సభానరునకుఁ గాలానలుం డాత్మజాతుం డతండు ధర్మాత్ముం డగు సృంజయునిం గాంచె. వాఁడు పురంజయునిం గనియె. వాఁ డింద్రసముం డై ప్రసిద్ధిఁ గాంచె. తత్సూనుండు మహామనసుం డతండు చక్రవర్తి యయ్యె. తత్సుతు లిరువు రుశీనర, తితిక్షునామకులు. ఉశీనరునిభార్య లైదుగురు. నృగ, కృమి, నవ, దర్వ, దృషద్వతినామంబులు వారికిం జెల్లె. వారివలన నుశీనరుండు పుత్త్రపంచకంబుం గాంచె. మఱియు నృగ, నవ, కృమి, సువ్రత, శిబినామంబులఁ బరఁగుకొడుకులం గాంచె. శిబికి శివపురంబును, నృగునకు యౌధేయంబును, నవనామునకు నవరాష్ట్రంబును, కృమికిఁ గృమిలాపురంబును, సువ్రతునకు నంబష్ఠాపురంబును ముఖ్యవర్తనంబులయ్యె. శిబికి నల్వురుకొడుకులు వృషదర్భ, సువీర, కేకయ, మద్రకనామకులు గలిగిరి. వారికిం గ్రమంబున స్ఫీతకేకయ, మద్రక, వృషదర్భ, సువీరదేశంబులు పాల్యంబులయ్యె. ఇంక నుశీనరానుజుం డగు తితిక్షువంశంబు వినుండు. తితిక్షువు ప్రాగ్దిక్కున భూపాలుం డై వెలసెం. అతనికి నుశద్రథుండును, వానికి హేముండు, నతనికి సుతపసుండును, వానికి బలియుం గలిగిరి. వామనబద్ధుం డగుబలిచక్రవర్తి భూలోకంబున మనుష్యయోనియం దుద్భవించె నని యెఱుంగవలయు. బలి చాతుర్వర్ణ్యకరు లగుకొడుకుల నంగ, వంగ, సహ్మ, యుద్ధ, కళింగనామకులం గనియె. మున్ను సరసిజాసనుండు ప్రీతుం డై బలికిఁ బ్రత్యక్షుం డై దీర్ఘాయుష్యంబును, విజయంబును, ధర్మప్రీతియుఁ ద్రైలోక్యదర్శనంబును బొంది

యుందు మని వరం బిచ్చి చాతుర్వర్ణ్యంబున నీవ వెలయఁ జేయు మనియె.
ఆపుత్త్రులు నంగ, వంగ, సుహ్మక, పుండ్రకళింగాదిదేశంబుల నేలిరి. వీ రెల్ల
బలిపత్ని యగుసుధేష్ణయందు దీర్ఘతమసుం డనుమునివలనఁ గలిగి క్షేత్రజు
లనం బరఁగి రనిన మును లిట్లనిరి. 366

ఆ. బలికి నెవ్విధమునఁ ♦ బంచకుమారులు, క్షేత్రజులుగఁ గల్గి ♦ రత్రిసమత
వెలయు దీర్ఘతముని♦వలనఁ జెప్పుమ యన, మునులఁ గాంచి వల్కె ♦ వినయ మొప్ప.

బృహస్పతి యన్నభార్యను గోరుట.

ఆ. ఉశిజుఁ డనఁగ వెలయు ♦ నొక్కమహాముని
మమత యనెడునతని♦మహిళ, రూప
విజితరంభ యగుచు ♦ విశ్రుతగుణముల
నలరె నుశిజుతమ్ముఁ ♦ డయ్యె గురువు. 368

క. అతఁడె సురాచార్యుం డనఁ, బ్రతి లేనియశస్కుఁ డనఁగఁ ♦ బ్రస్తుతిఁ గాంచెన్
మతిమంతుఁ డయ్యె మమతా, సతిఁ గనుఁగొని వల్కెఁ గామ♦సంగ్రామేచ్ఛన్.

చ. ననుఁ దమిఁ బొందు మింతి యన ♦ నాతి గురున్ మదిలోనఁ గోరకి
ట్లనియెను గర్భభారమున ♦ నార్తిని బొందుచు జ్యేష్ఠపత్ని నా
నను నెటు గోరితో యిదియు ♦ న్యాయమె యీశిశు వేదు, సాంగవే
దనిపుణతం జెలంగి సుర♦ధామగురుండవు నై తపస్వి వై. 370

వ. అమోఘవీర్యుండ వయ్యు నన్నుఁ బొంద నర్హుండవు గా వని పలికి కాలాంతరంబునన్ భవద్వాంఛితంబుఁ దీర్చుకొనువాఁడ వని పలికిన బృహస్పతి మహానుభావుం డయ్యుఁ దన్నుఁ దానె యింగక యామెతో బలవంతంబుగ సుఖించె నంత రేతోమోచనకాలంబున గర్భస్థుం డగుశిశు విట్లనియె. 371

ఆ. విడువఁ దగదు మునీ♦వీర్య మిమ్మెడఁ బుత్త్రి,యుగము సంభవించు♦టొప్ప దిపుడు
నీ యమోఘవీర్య♦నియతిఁ గంటి వ లైన, ముందుఁ జొచ్చినాఁడ ♦ నిందు నేను.

సీ. అని యిట్లు పలికిన ♦ నాతండు క్రుద్ధుఁ డై శపియించె నాబాలు ♦ నపరిమితము
దమున నే నుండఁగఁ ♦ దప్పుపట్టితి వోరి మూర్ఖ తమోదీర్ఘ♦మును గను మన
నాతండు దీర్ఘత♦మాహ్వయంబును గాంచె మఱియు బృహస్పతి ♦ మహితతేజ
మునను బృహత్కీర్తి ♦ యనెడుపుత్త్రుఁడు గల్గి యన్నయాశ్రమమున♦ మండెయుండె

ఆ. నతఁడు సౌరభేయ ♦ మనెడుబదువృషభంబు, వలన ధేనుధర్మ♦ముల నెఱింగె
పతని భ్రాత జ్యేష్ఠ♦పితయును నిర్జించి, రావనంబునన్ గృ♦హంబుఁ బ్రీతి. 373

వ. అగృహంబునఁ బృహత్కీర్తియు నివసించె నొక్కనాఁడు వృషభం బమావాస్య

ప్రయుక్తకర్మంబుకొలఁకుఁ బఱచి యున్నదర్భలయందుఁ దిరుగుచుండ దాని శృంగంబుల దీర్ఘతముండు పట్టుకొని నిలువరించుటయు. 374

క. మునివరనిరుద్ధ మాటను, ఘనవృషభం బయ్యెఁ గదలఁ◆గా నేరక యి
ట్లని వేఁడెను బలశాలీ, నను విడువుము నీకు నద్ది◆న్యాయము సుమ్మీ. 375

క. ఇంతటిబలశాలిని నిను, నెంతయు వినుతింతు నెందు◆నేఁ గానను గా
లాంతకుని శంకరుఁ బహి, యింతును గకుదమున భక్తి◆నెసఁగెడుమదితోన్.

తే. విడువఁగాఁ దగుఁ గావున ◆ విడువు విడువు
మతిబలోపేతుఁడవె వర ◆ మడుగు మిత్తు
ననిన నే నుండ నీ వెందు ◆ నరుగుదాన
వొగిఁ బరద్రవ్యముం దిను ◆ చున్న నీవు. 377

చ. అన విని యావృషం బనియె ◆ నార్యవరా, విను మాకుఁ బాతకం
బనునది లేదు స్తేయమున ◆ నాగతి మానఘ మంట దిట్లు మా
మనుగడ చెల్లుచుండు నొక ◆ మాట వచించెదఁ గృత్య మిద్ది చే
యను దగ దిద్ది భక్ష్య మిది ◆ యా ని దభక్ష్య మటన్న భేదముల్. 378

ఆ. కానరావు మాకుఁ ◆ గలుగ వేపాపముల్, పేయ మిద్ది మఱి య◆పేయ మిద్ది
గమ్య మిద్ది తగ న◆గమ్య మియ్యది యను, భేదమును నెఱుంగ ◆ మోదయాబ్ధి.

క. ఇది గోసముదయధర్మం, బిదియొ సనాతనము గాఁగ ◆ నెఱుఁగుదు మోభూ
త్రిదశవరా, నను విడువం, గఁ దగు నటంచనిన దానిఁ ◆ గరుణ విడిచెన్. 380

వ. నాటంగోలె గోధర్మంబు మదిం దలంచుచుఁ దద్గతమానసుం డై తదాచరణపరాయణుం డై యుండి సోదరుం డగుఉతథ్యునిభార్యను గోరిన నావెం యాక్రోశించుచు నిది ధర్మం బగునే యని యార్చిన నాదీర్ఘతమునియవలేపంబు సహింపఁ జాలక శరద్వంతుండు సమీపంబున నుండి వచ్చి గోధర్మంబుఁ బాలింప నెంచి గమ్యాగమ్యంబులం బాటింపక యున్నదీర్ఘతమునిం గాంచి క్రోధసంరక్తనయనుం డై యిట్లనియె. 381

సీ. గోధర్మమును బూని ◆ కోరితి పినారిఁ దగున యివ్విధిఁ గోర ◆ ధరణిదివిజ
దుర్వృత్త మిద్దానిఁ ◆ దొలఁగింప నెంచితిఁ ద్వత్కర్మమునఁ బోవఁ◆దగుదు వీవు
వృద్ధుఁడ వై దృష్టి ◆ విరహితుండవు పగపోమ్యుండవును నయి ◆ పొమ్ము నిలువ
వల దిందు దుర్వృత్తి◆వలన విభ్రాంతుఁడ వైతి పం చని పల్కి ◆ యతని క్రూర

తే. కర్మమును జిత్తమం దెంచి ◆ కడఁగి దీర్ఘ
తముని బిగఁబట్టి గంగాస్రో◆తంబునందు

వైచి యాతండు చనియె న ♦ వ్వసుమతీసు
రేంద్రుఁ డం దేడుదినముల ♦ నెట్లొ గడిపి. 382

చ. శరనిధిచెంత కేఁగుసుర ♦ శైవలినీబృహదూర్మిమాలికాం
తరమునఁ జిక్కి దాని వెస ♦ దాఁటి చనం దనశక్తి చాలమిన్
బరమనియామకంబు దగ ♦ బ్రహ్మము భక్తిఁ బఠించుచున్ జనం
గరము మనోహరం బగుచుఁ ♦ గంఠరవంబు చెలంగ నంతటన్. 383

తే. భంగసంగతి నవ్వేళఁ ♦ బ్రాహ్మణేంద్రుఁ
డరుగుచున్నాఁ డటం చని ♦ యతివఁ గూడి
గంగలో మున్గుచున్న రా ♦ జసవరేణ్యుఁ
డైనబలి సేవకులఁ బంపి ♦ యతనిఁ దెచ్చి. 384

వ. బంధనంబుల విడిపించి యంతఃపురంబున నునిచి బహువిధోపచారంబుల నా
తనిం బరితృప్తునిం జేయ రాజ్ఞి కాజ్ఞాపించిన నామెయు నాథునాజ్ఞ నాదల
ధరియించి యట్లె తృప్తినొందింప దీర్ఘతముండు ప్రీతుం డై బలిం బిలిచి వరంబు
వేఁడు మనుటయుఁ బుత్త్రార్థి యై బలి యిట్లనియె. 385

దీర్ఘతమునివలన బలి సంతానంబు వడయుట.

క. అనపత్యుండను గావున, వినుతచరిత్రా! మదీయ ♦ భార్యయందున్
దనయులఁ బుట్టింపుము నా, విని మానియు నీయకొనియె ♦ వెలఁదియుఁ బొంగెన్.

చ. నరపతియున్ సుధేష్ణఁ గని ♦ నాతి, తనూజులఁ బొందఁ గా మునీ
శ్వరుకడ కేఁగు మన్న నతి ♦ సమ్మతి నొందినయట్లు పల్కి భూ
సురుఁ డతివృద్ధుఁ డంధుఁ డని ♦ శోభనగాత్రి యె యాటఁ బోక సుం
దరి యగుదాసి నొక్కతె ని ♦ తాంతవిభూషితఁ జేసి పంపినన్. 387

క. మునియును విజ్ఞానోల్లస, దనూనవీక్షణముచేత ♦ నరసియు దానిం
గొని కక్షీవచ్చక్షుష, లనుపుత్త్రులఁ బుట్టఁ జేసె ♦ నతితేజసులన్. 388

క. వారల నిర్వురఁ గనుఁగొని, ధారణినాయకుఁడు పొంగి ♦ తగువిధమున వి
ద్యారమ వెలయఁగఁ జేయ న,పారబలప్రతిభఁ దనరి ♦ పరఁగిరి వారల్. 389

క. కృతసంస్కారుల నాగమ, హితులను శ్రుతిపాఠకుల న ♦ హీనబలుల నా
క్షితిపతి గనుఁగొని నాకున్, సుతులుగ నిమ్మనిన మౌని ♦ శుంభద్భణితిన్. 390

ఆ. నాకుఁ గాన వీరు ♦ నీకు సూనులు గారు, శూద్రయోనిభవులు ♦ శూరవినుత
వృద్ధు నంధు నన్ను ♦ వెలఁది కామింపక, దాసిఁ బంపె ననిన ♦ ధరణివిభుఁడు. 391

క. వినయమున భక్తియుఁ బొంగఁగ, వినుతుల మునివర్యుఁ దనిపి ♦ వేగ సుధేష్ణం

గన నేఁగి పలికెఁ బుత్త్రా, ర్థిని యయి చను దుంధుఁ దనక ♦ దీవ్యద్భక్తిన్. 392

చ. పతి యిటు పల్కినన్ సుదతి ♦ భావమునన్ ముద మంది చారుభూ
షితశుచిగాత్రియై చనినఁ ♦ జేడియతోడ మునీంద్రుఁ డిట్లనున్
బతిహితకారిణీ, వినుము ♦ భక్తియుతిం దనరారి నన్ను నం
చితశుభరూపుగాఁ దలఁచి ♦ చెప్పినయట్టు లొనర్పు మంతటన్. 393

వ. పుత్త్రోత్పత్తి యగుఁ దత్క్రియం బెఱింగించెద నట్లనిన దిగంబరుండ నై తైలాభిషిక్తుండ నగు నాయొడలినిండ లవణమిశ్రితదధిని బూయుము. జుగుప్స నొందక యాపాదతలమస్తకంబుగాఁ బూసిన నీతలంచిన కొడుకులం గాంచెద వనిన నల్లే యని తద్వచనానుసారంబు చేసి యపానస్థానంబును వదలిన నెఱింగి యిట్లనియె. 394

తే. ఇంతి యేకారణమ్మున ♦ నివు దపాన
మనెడుస్థలమును విడిచితి ♦ వాత్మజుం డ
పానవిరహితుఁ డై పుట్టుఁ ♦ బ్రథముఁ డనిన
పతివ భయభక్తు లలరార ♦ ననియె నిట్లు. 395

క. కటకట నాకుం దనయుం, డిటువలె జనియింపఁ జన్నె ♦ యిట్టితనూజుం
బటుయోగశక్తి గల్గి యు, ఘటనాఘటనైకమహిమఁ ♦ గ్రొలెయుమీరల్. 396

క. కరుణింపఁ దగునె యన విని, తరుణీ, యపరాధ మిద్ది ♦ తావకము సుమీ
తరమే మార్పంగ నాకును, జరితాపము నొంద నేమి ఫల ♦ మిఁక మీఁదన్. 397

వ. ఐన నీవాంఛితంబుఁ దీర్ప నెంచితిఁ గాన నిట్టివాఁడు పౌత్త్రుండు గలుగు వాఁ డపానస్థానవిరహితుం డై యుండియు రోగి యయి వెలయు నని దీర్ఘతమసుండు సుధేష్ణను జేరఁ బిలిచి స్పృశించి యిట్లనియె. 398

క. నామేనువఁ బూసినదధి, నోమానిని, బుచ్చుకొనుము ♦ యురుముదమున నీ
శా మహితగర్భ మది త్వ, త్కాయంబును దీర్పు ననినఁ ♦ గాంతయుఁ జొదలెన్.

వ. మఱియును వారి యిట్లను నీగర్భంబునఁ దేజశ్శాలు లై ధార్మికోత్తము లగునైదుగురుపుత్త్రులు గల రని పలికె నంత సుధేష్ణకు నంగ, వంగ, కలింగ, పుండ్ర, సుహ్మ లనువారలు ఉదయించి క్షేత్రజులనం బరఁగి రిట్లు దీర్ఘతమసుండు బలికిఁ బుత్త్రుల నొసంగినవిధంబు. బలికి సంతతి లే కుండ వరపొందనము తొక్కకారణంబునం గావించెఁ గావున మనుష్యయోని యందు బలి సంతానంబు అదెనంత సురభి యనుగోమాత దీర్ఘతమసున కిట్లనియె. 400

తే. పూర్వగోధర్మ మెఱిఁగి నీ ♦ వునుదదీయ, మార్గమునఁ బ్రవర్తింప ♦ మదిఁ దలంచి
తదియవంశోద్భ మునఁ గనా ♦ కనఘ దీర్ఘ, తమముఁ బోఁగొట్టుదాన ని ♦ తాంతకీర్తి

—— సురభి దీర్ఘతమునుని బాధలఁ బాపుట. ——

సీ. ఆర్య, బార్హస్పత్య ♦ హైనపాపము నీదుతనువున నున్నది ♦ దాన నద్ది
జరయు మృత్యుభయంబు ♦ నరగనిన్నుం బొందఁ గాఁ జేయుదానిని ♦ గ్రమ్మరింతు
నని దీర్ఘతమునుని ♦ యంగ మాఘ్రాణించె నప్పుడ జర మాయ ♦ మయ్యెఁ బ్రాయ
మభినవ మై తోఁచె ♦ నంత నేత్రంబులు విలసిల్లె నూతన ♦ విధముగాఁగ
తే. నన్నియును దోఁచె నంతన ♦ య్యవనిసురుఁడు, తపము సేయంగ నెంచి భూ ♦ ధరవరంబు
గాఁగ నలరారు తుహినాద్రి ♦ కడకుఁ జనియె, నతనితోడన తోలికోడు ♦ కరిగె ననిశి.
క. చని యటఁ గతీవంతుఁడు, మునివృత్తిని బొంది నియమ ♦ ములఁ దంత్రి వచిం
చివయట్ల నలువుచుం దప, మొనరిచె నజ స్నేతు నిలిపి ♦ యుగ్రము గాఁగన్. 403
క. అనుజుఁడు వచ్చిన నాతని, ననురాగముతోడఁ బిలిచి ♦ యఘము లడఁప ని
త్యనియతిఁ దప మొనరింపుము, గననగుఁ బురుషార్థములను ♦ గంజాక్షుకృపన్.
తే. అనుచు నుపదేశ మొనరించి ♦ యతనితోడఁ, దపము నలిపినఁ బాపముల్ ♦ తగవశింప
బ్రహ్మభూతుఁడు శాంతివి ♦ రాజితుండు, నై యపార్యప్రభావుఁడై ♦ యలరె నంత.
చ. తనయుని చెంత కేఁగి పరి ♦ తాపము లేక నితాంత శాంతుఁడై
యనుజుని గూడి యున్నఁ దన ♦ యా, యని వేడుకఁ బిల్చి నేఁటికిం
దనయులఁ గల్గువాఁడ నను ♦ ధైర్యము నొందితిఁ గీర్తిశాలివై
తపరితి వింతె చాలు నిఁక ♦ ధన్యుఁడనైతి నటంచుఁ బల్కినన్. 406
తే. తండ్రి కభివాదనముచేసి ♦ తత్త్వమర్మ
ముల నెఱింగి మహాత్ముఁడై ♦ వెలసె యతఁడు
గనియెఁ బుత్త్రసహస్రంబు ♦ వినయముఖ్య
సాగుణసంపత్తిచే మహిఁ ♦ దగినవాని. 407
వ. అకుమారు లెల్లఁ గూశ్మాండగౌతమాఖ్యలం బరఁగి రిది బలిదీర్ఘతమస్సుల వ
మాగమంబును, దత్పుంతతి ప్రకారంబును నగు. బలియు నాపుత్త్రపంచకంబున
కుం బట్టాభిషేకం బొనర్చి కృతకృత్యుండై యోగంబు నాశ్రయించి సర్వభూ
తాద్భుత్యుండై చరించుచుండె నంత. 408
క. బలియుం బౌత్రపుత్త్రిం డయి, వెలసిన యంగాఖ్యధరణి ♦ విభునాథునకుం
గలిగెఁ దథివాహనుఁ డను, బలశాలి సుతుండు ఘనుఁడు ♦ ప్రాభవ మలరన్.

కలియుగవృత్తము.

ఉ. దైవవశంబునం దనదు ♦ తల్లిఁ దిరస్కరణంబు చేయఁ బా
పావిలమానసుం డగుచు ♦ నంతన పాప విహీనుఁ డయ్యె న
భ్భూవిభునాత్మజుండు ఘృణి ♦ పూర్ణుఁడు సర్వకలాప్రవీణుఁ డం
బావిభుభక్తుఁ డై దివి ర ♦ థాహ్వయుఁ డై యలరారె నవ్వలన్. 410

చ. అతనికిఁ గల్గె ధర్మరథుఁ ♦ డాతఁడు శాస్త్రవిశారదుండు స
వ్వతి యయి విస్తరిల్లెఁ గలి ♦ మానవనాథులు భావికాలసం
గతిఁ గనువారు వీరు కలి ♦ కాలమునన్ జను లెల్లఁ బాపులై
ఘృతిఁ దిరుగంగ వారలను ♦ జెండి ఋతంబును నిల్పువా రొగిన్. 411

వ. వీ రైక్ష్వాకు లనంబడుదురు. బృహద్బలునియన్వయంబున శూరులు, సకలవిద్యాప్రవీణులు, సత్యసంధులు, జితేంద్రియులు నగుపుత్త్రు లుదయించి రీవిషయంబున భావికాలవేత్త లగుఋషు లిట్లు చెప్పుదురు. 412

క. ధర నిక్ష్వాకువువంశము, పరఁగు సుమిత్రాంత మగుచుఁ ♦ బ్రాభుసుమిత్రున్
గరుణాకరుఁ బొందినతఱిఁ, బరిసమితిఁ గనుఁ గలియుగమున ♦ బహుకాలంబున్.

వ. ఐలాదిరాజులవంశంబును విస్తరించితి నింక మాగధుం డగుబృహద్రథునియు, జరాసంధునియు, సహదేవునియు, నన్వయంబునఁ బుట్టినరాజులభూతభవిష్యద్వర్తమానకాలజనితుల నెఱింగింతు నని సూతుండు మునుల కిట్లనియె. 414

క. భారతసంగ్రామంబున, వైరిభయంకరశరాళిఁ ♦ బడి సహదేవుం
డీరసమున స్వర్గపుర,ద్వారము భేదించుకొనుచుఁ ♦ బరువడిఁ జనియెన్. 415

క. అతనికి సోమాపి సుతుం, డతఁ డేఁబదియెనిమి దైన ♦ హాయనములు స
మ్మతి నేలె గిరివ్రజమును, సుతుఁ డతనికిఁ గల్గె సుగుణ ♦ శోభితుఁ డగుచున్. 416

తే. క్ష్మాతలము నేలె నా శ్రుత ♦ శ్రవసుఁ డొకట, డెబ్బదాఱుశరత్తులు ♦ నిబ్బరమున
నతని కయుతాయు వాత్మజుం ♦ డవనినిరువ,దాఱుసంవత్సరంబు ల ♦ య్యనఘుఁ డేలె.

సీ. శతవత్సరంబు లా ♦ క్ష్మాపతి యాత్మజుం డవని నిరామిత్రు ♦ డనువు మెఱయఁ
బాలించె; సుతు క్షత్రి ♦ పార్థివుం డేలె షట్పంచాశదబ్దముల్ ♦ బాహుశౌర్య
మున వానిపుత్త్రకుం ♦ డనఘుండు దోర్బలశాలి బృహత్కర్మ ♦ క్ష్మాతలంబు
నేలె ధర్మమ్ముగ ♦ నిరువదిమూఁడేండ్లు వానికి నుదయించె ♦ మానుఁ డొకఁడు

తే. వాఁడె తపరు సేనాజిత్తు ♦ వసుధ నివ్వ, డేలుచున్నాఁడు మునులార ♦ యితనితనయుఁ
డా శ్రుతంజయుఁ డేలెడు ♦ సతులరీతి, సలుపదబ్దంబు లిఁక ముందు ♦ నయపథమున.

—— భవిష్యద్రాజుల చరిత్రము. ——

వ. తత్పుత్త్రుండు రిపుంజయుండు బాహువీర్యసంపన్నుండై ముప్పదైదుసంవత్సరం బు లేలఁ గలవాఁ డబ్బ్యాజాని రాజ్యంబున నేఁబదియెనిమిదిసంవత్సరంబులుండు. వానివెనుక క్షేమాభిధానుండు రాజై యిరువదియెనిమిదివత్సరంబులు వెలయు. అవ్వల సువ్రతుం డిరువదినాలుగబ్దంబులును, వానికిం బిదప ధర్మనేత్రుం డబ్ద పంచకంబును బాలింపఁగలరు. సుశ్రముండు ముప్పదియెనిమిదివత్సరంబులును, దృఢసేనుం డేఁబదియెనిమిదివర్షంబులును, సుమతి ముప్పదిమూఁడుసంవత్సరంబులు ను, సునేత్రుం డవ్వల నలువదిహాయనంబులును, సత్యజి త్తెనుబదిమూఁడుశర త్తులును, విశ్వజి త్తిరువదియేండ్లును, వానితరువాత నరింజయుం డేఁబదియబ్దం బులును బాలింపఁగలరు. వీ రెల్ల బృహద్రథు లనం బరఁగుదురు. వీరిరాజ్యం బింక సహస్రవర్షంబులకు రాఁ గలదు. 419

తే. ధర బృహద్రథు లనఁబడు ♦ ధారణీశు
లిట్లు రాజ్యంబు చేయుచు ♦ నెల్లసుష్ట
మనుజాలం బాలఁదోలుచు ♦ మనువు చెప్పి
నట్లు ధర్మంబు నడుపుచు ♦ నలరనంత. 420

క. వరుసగ వీరలు నమసిన, తరుణముస శునకనాము ♦ ధరణీశుఁ డిలా
వరుఁ జంపి తనకుమారుని, ధరణికిఁ బట్టంబుఁ గట్టు ♦ ధైర్యస్ఫూర్తిన్. 421

క. అతఁడే ప్రద్యోతాఖ్యుఁ, క్షితిపతు లాశ్చర్య మందఁ ♦ జిత్రభుజబలం
బతులితముగఁ గనుపట్టఁ బ్ర, ణతసామంతావనీశ ♦ నాయకుఁ డగుచున్. 422

క. ఇరువదిమూఁడేఁడులు రా, జ్యరమాయుతి నలరువాని ♦ యాత్మజుఁ డుర్విం
బరిపాలించును జక్కఁగ, నిరువదినాలుగుశరత్తు ♦ లేపు చెలంగన్. 423

తే. అతనికొడుకు విశాఖయూ ♦ పాఖ్యుఁ డంతఁ
బంచశతవత్సరంబులు ♦ పాలకుఁ డగు
నజకుఁ డిరువదియొకయేఁడు ♦ లవని కొడయఁ
డగుఁ దదీయాత్మజుం డొకఁ ♦ డార్యహితుఁడు. 424

క. ఇరువదియేఁడులు రాజ్యం, బిరఁ గూడె నతండు రాజ ♦ ధీరుం డనఁగాఁ
బరినుతుఁడు నందివర్ధన, ధరణీశుఁ డటంచు సుజన ♦ తతిహితకరుఁ డై. 425

వ. ఈయైదుగురు ప్రాద్యోతు లనం బరఁగుదురు. వారియనంతరంబు శిశునాగుం డు భూపాలకుం డగు. వారాణసియం దతండు వసించు. వానికొడుకు గిరివ్ర జంబున కరిగి రాజ్యంబు సేయు. శిశునాగుండు నలువదివత్సరంబులును, వాని

సూనుం డగుకాకవర్ణుండు ముప్పదియాఱువర్షంబులును, వానివెనుక క్షేమధర్ముం డిరువదివత్సరంబులును పాలకు లగుదురు. క్షత్రౌజసుండు నలుబదియేండ్లు పాలించు. విధిసారుండు ముప్పదియెనిమిదిహాయనంబులును, నిరువదియైదువత్సరంబు లజాతశత్రువును, దర్భకుండు పంచత్రింశదబ్దంబులును, వానివెనుక నుదయాఖ్యుండు ముప్పదిమూఁడుహాయనంబులును పాలింతు రందు దయాఖ్యుండు. 426

క. కుసుమాహ్వయపురమును వ,స్తుసమృద్ధము గాఁగ జహ్ను ♦ సుతకును యామ్యా
ర్వ్యసురలు మోదింపఁగఁ దా, ననమం బగునైపుణమున ♦ నగరం గట్టున్. 427

వ. ఆరాజు నలువదివత్సరంబులు భూమి నేలఁ గలఁ డతనికొడుకు మహానంది నలువదిమూఁడువత్సరంబు లేలు. శిశునాగుండు మొదలు రాజదశకంబు క్షత్రబంధుసంజ్ఞం దనరు. మరల నింతకాలంబు రాజులు రాజ్యంబు నేలువారు ఐక్ష్వాకు లిరువదినలువురును, పాంచాలభూపతు లిరువదియైదుగురును, కాలకసంజ్ఞులు నలువదినల్వురును, హైహయులు నలువదినల్వురు, నేకలింగు లనువారు ద్వాత్రింశత్సంఖ్యాకులును, శకనృపతు లిరువదియైదుగురును, ముప్పదాఱుగురు కురవరాజులును, వింశత్సంఖ్యాకులు మైథిలులును, శూరసేను లిరువది మువ్వురును, వీతిహోత్రు లిరువదిమందియుఁ దుల్యకాలంబున వీరియం దొక్కరొక్క రాయారాజ్యంబులం బూజ్యంబుగఁ బాలింపఁగలరు. 428

తే. శూద్రియందు మహానంది ♦ సుతుని గాంచె
సర్వరాజాంతకుఁడు శౌర్య♦శాలి యతఁడు
ఖ్యాతిఁ గాంచె మహాపద్ముఁ ♦ డనఁగ జగతి
నది మొదలు శూద్రయోనులె ♦ యఖిలనృపులు. 429

క. ఏకచ్ఛత్రంబుగ నతఁ, డేకద యీభూమి నెల్ల ♦ నేలం గలుగున్
భూకాంతమౌళి, కీర్తిర,మాకలితుఁడు సర్వమాని ♦ మాన్యుఁడు నుండీ. 430

తే. ఎనుబదెనిమిదివర్షంబు ♦ లేలుభూమి, నమ్మహాపద్ముఁ డతనికి ♦ నాత్మజన్ము
లష్టసంఖ్యలు గలుగుదు ♦ రందఱు నను, లగుదు రెల్లవిధంబుల ♦ నతనితోడ.

సీ. ఒవరఁ గౌటిల్యాఖ్యుఁ ♦ డుర్వీసురేంద్రుండు వారల నెల్ల నం♦హార్యమహిమ
నడఁచి నూఱేండ్లు దాఁ ♦ బుడమి నేలును మఱి చంద్రగుప్తుని రాజ♦చంద్రు సత్య
ధర్ముని గౌటిల్య ♦ ధాత్రీసురుఁడె పట్టభద్రునిఁ జేయున♦ప్పార్థివేంద్రుఁ
డిరువదినాల్గేఁడు ♦ లిమ్మహిఁ బాలించు భద్రసారుఁడు తరు♦వాతఁ నిరువ

ఆ. దైదువత్సరములు ♦ లవనిఁ బాలించు, నాగి పోకఁ దవల ♦ నార్వ ముప్ప

దాఱువత్సరమ్ము • లవ్వలఁ దత్పుత్త్రుఁ, డాతుశాలసంజ్ఞుఁ • డగునరపతి. 432

క. ఎనిమిదిహాయనములె యా, మనుజాధిపుఁ డతఁడు కీర్తి • మండనుఁ డగున
త్తనయుని శౌర్యోద్దాముని, గనును సమాష్టకము వాఁడు • క్ష్మాస్థలి నేలున్. 433

తే. బంధుపాలితుఁ డాతండె • వానితనయుఁ, డింద్రపాలితుఁ డేడేండ్లు • వృద్ధి నొందఁ
జేయు ధర్మంబు శతధను•వాయుదార, శౌర్యపుత్త్రుండు సప్తవ•ర్షంబు లేలు.

వ. బృహద్రథుం డనువాఁ డేడేండ్లు పాలించు. ఈతొమ్మండ్రుగురు మౌర్యు లనం బరఁగుదురు. వీరివలన రాజ్యంబు గ్రహియించి శుంగుం డనురాజు నూటమువ్వదేడేండ్లు పాలించు. బృహద్రథుం డనమర్థుం డై రాజ్యంబుం బోఁగొట్టుకొని యుండఁ బుష్యమిత్త్రుం డనుసేనాధిపతి యతని నుద్ధరించి రాజ్యం బొనంగు. మరల బృహద్రథుం డఱువదియేండ్లు పాలించు. వానివెనుక నగ్నిమిత్త్రుం డష్టవర్షంబులును, వానివిదప సుజ్యేష్ఠుండు సప్తహాయనంబులును, వానితరువాత వసుమిత్త్రుండు వర్షదశకంబు, నావిదప భద్రుండు రెండేండ్లును, బులిందకుండు మూఁడేండ్లును, ఘోషుం డనుభూపతి వత్సరత్రితయంబును, వజ్రమిత్త్రుండు సప్తశరత్తులును, భాగవతుం డనుభూపతి ముప్పదిరెండువత్సరంబులును, దత్తనయుం డగుదేవభూమి యనువాఁడు పదియబ్దంబులును బాలింతురు. ఈ రాజదశకంబు శుంగవంశజం బనంబడు. ఆతరువాత రాజ్యంబు కణ్వాసిం బొందు. 435

తే. బాల్యమున నుండువ్యసనంబు • పరిభవింప, వంత నొంది కృశించెడు•వాని దేవ
భూమి వధియించి వసుదేవ•భూమిపాలు, మంత్రి కణ్వాయనాఖ్యుచే • క్ష్మాస్థలిఁ దగు.

సీ. ఐదేండ్లు కణ్వాయ•నాఖ్యుఁడు పాలించి స్వాత్మజునకు నిచ్చు • నతఁడు భూమి
మిత్త్రుండు నాఁ దగి • మేదిని నిరువదినాలుగేఁడులు పాల•నంబు చేయు
నారాయణాఖ్యుఁ డా•నరపతి ద్వాదశహా•యనంబులు వాని•యాత్మజుండు
ధర సుశర్మాఖ్యుండు • స్థిరబుద్ధి నాలుగువత్సరంబులు ప్రోచు • వసుధ నిట్లు
తే. లనుభవింతురు కాణ్వాయ • నాహ్వయు లగు
భూభుజులు వారివెనుక నీ•భూమి యంధ్ర
రాజులను బొంది యనమత • రాజిలు వినుఁ
డవనిపాలుర వారల • నభినుతింతు. 437

చ. బలిమి సుశర్మభూమిపతిఁ • బట్టి వధించి గ్రహించు సింధుకుం
డలఘుబలుండు శౌర్యధనుఁ • డాతఁడు నిర్వదిమూఁడువర్షముల్
బొలుపుగ నేలు రాజ్యమును • భూరిబలాఢ్యుఁడు వానిసోదరుం

డిలఁ బదిహాయనంబు లొగిఁ • గృష్ణుఁడు పాలనచేయు నేర్పుతోన్. 438

చ. అతనికి శాంతకర్ణి యను • నాత్మజుఁ డొక్కఁడు గల్గు భూపతి
ప్రతతికి మేటి నాఁ దనరి • ప్రాభవ నేఁబదియాఱు వర్షముల్
క్షితితల మేలు నాతనికి • శ్రీపతిఁ బోలుకుమారుఁ డొక్కఁ డా
యతబలశాలి కల్గు నతఁ • డర్మిలిఁ బ్రోచు ధరిత్రి నంతయున్. 439

వ. వాఁ డాపోలవుం డనం బడు. ద్వాదశాబ్దంబు లాతని రాజ్యకాలంబు. పటుమంతుం డిరువదినాలుగబ్దంబులు, ననిష్టకర్ముం డిరువదియైదబ్దంబులును, హాలుం డొక్కసంవత్సరంబును, బత్తల్లకుండు పంచసంవత్సరంబులును, బురీషభీరుం డేకవింశతివత్సరంబులును, శాతకర్ణి యొకవర్షంబును, శివస్వాతి యిరువదియెనిమిదిహాయనంబులును, గౌతమీపుత్త్రుం డేకవింశతివత్సరంబులును, యజ్ఞభూపతి పందొమ్మిదియబ్దంబులును, విజయుండు షడబ్దంబులును, దండశ్రీశాతకర్ణి యనురాజు మూఁడువర్షంబులును, బులోమారి యనునరపతి యేడుహాయనంబులును బాలింపఁగలరు. ఈముప్పదిమందియంధ్రరాజులు రాజ్యంబు నేయుదురు. వారివంశంబు లైదుతెఱంగులుగను, మఱికొంతకాలంబున కేడువిధంబులుగను నగు. వారియనంతర మీరాజ్యము దశాభీరరాజులం బొందు. గర్దభిరాజు లేడుగురును, శకరాజులు పదుగురును, యవను లెనిమిదిమందియుఁ, దుషారులు పదునలుగురును, గురుండులు పదుముగ్వురును, మైనులు పదునొకండుగురును భూమిని బాలింతురు. గర్దభిరాజులు డెబ్బదిరెండుసంవత్సరంబులును, శకనృపతులు మున్నూటయెనుబదిహాయనంబులును, యవనులశీతిద్వయంబును, దుషారనృపతులు పంచవర్షశతంబులును, శతద్వయాబ్దంబులు మఱియుఁ బదుమూఁడువత్సరంబులును, గురుండు లనుమ్లేచ్ఛజాతులును, మైనులును మున్నూటపదునొకం డేఁడులును బాలింతురు. వీ రెల్ల క్షీణింపఁ గొంతకాలంబునకుఁ గిలకిలుం డనురాజు భూమి నేలు. వానివెనుక వింధ్యశక్తి తొంబదియాఱేండ్లు పాలించు. వానితరువాత నైదిశకులు పాలకు లగుదురు.

క. ఉరగాధిపుఁ డౌ శేషుని, వరపుత్త్రుఁడు నాగరాజ • వంశోద్భవుఁ డై
పరఁగు నొగి సురపురంజయ, వరీనృపుఁడు భూమి నేలు • శౌర్యస్ఫూర్తిన్. 441

వ. చంద్రాంశు, నఖవ, ద్ధనధర్మ, వంశజ, భూతి నందు లనువారు క్రమంబున రాజు లౌదురు. కడపటివానితమ్ముండు నందియశుండు పిదప రాజగు. తదన్వయంబున రాజత్రయంబు పుట్టు. దౌహిత్ర, శిశిక, వింధ్యశక్తినామంబులు వారికిం దనరు. వారు కాంచనకాహ్వయపురంబు రాజధానిగా నఱువదేండ్లు

పాలింతురు. వింధ్యశక్తి యథార్హదక్షిణలతో వాజపేయంబు లొనరించు. వానికి నలువురుకొడుకులు గలుగుదురు. అందుముగ్వురు వివాహితులై రాజు లగుదురు. అందు సుప్రతీకగభీరు లనువారు ముప్పదేండ్లు పాలింతురు. శంకమానుండు పిదప రా జగు. ఆపిదపఁ బుష్పమిత్త్రు లార్యఘుమ, శ్రీమిత్త్రులు పదుమువ్వురును రాజు లగుదురు. మేకలాగర్భసంభూతులైనరాజు లేడుగురు డెబ్బదేండ్లు పాలకు లగుదురు. కోమలాపుత్త్రులు బలపరాక్రమసంపన్నులు రాజు లగుదురు. వారు తొమ్మండ్రుగురు మేఘాహ్వయంబులం దనరారువారు. వారియనంతరంబు నైషధు లనురాజులు మనుక్షయంబుపఱకుం బాలింతురు.

మ. నలువంశంబునఁ బుట్టి ధర్మమతులై ♦ నానాత్వముం బొందుభూ
పుల నెల్లం దునుమాడి ధర్మమును బెం♦పుం బొందఁగాఁ జేసి భూ
స్థల మెల్లం దగ నావరించి బలముల్ ♦ శౌర్యంబు స్థాపించి ని
ర్మలభక్తిం బ్రకటించి యేలుదురు ధీ♦రస్తోమసంస్తుత్యులై. 443

క. అంతట విశ్వస్ఫురణి య, నంతకు నధినాథుఁ డగుచు ♦ నైజమహిమ భూ
కాంతుల నడంచి నూతన, సంతతి వెలయంగఁ జేయఁ ♦ జాలుఁ బలిమిన్. 444

సీ. కైవర్తులను, మద్ర♦కపులిందులను బ్రాహ్మణులను నానాదేశ♦ముల వసింపఁ
జేయు నాతఁడు యుద్ధ♦సీమ విష్ణువు నాఁగఁ గనువట్టు మందని♦కరణి నొప్పు
నని చెప్పుదురు నాతఁ♦డనదృశవిక్రమంబున నూత్నక్షాత్త్ర♦మును సృజించు
నవనాగు లుర్వికి ♦ నాయకులై పొల్చి చంపావతీపురి♦ నుత్తమంబు

ఆ. రాజధాని గాఁగ ♦ రాజ్యంబుఁ బాలింత్రు, వారివెనుక దివ్య♦వైభవమున
సప్తనాగు లొకట♦ త్మాతల మేలుదు, రవుడు మథుర ముఖ్య♦మగును జుండి. 445

క. సురశైవలిని ప్రయాగము, వరునగ సాకేతమగధ♦వరజనపదముల్
పరిపాలింపఁగఁబడు విమ, ధరకులజులచేత భూరి♦ధైర్యులచేతన్. 446

వ. మఱియు నైషధ, యదుక, శైశిత, కాలతోయక జనపదంబులు వారివశంబు నందె యుండు. కాశ, లాంధ్ర, పౌండ్ర, తామ్రలిప్త, సాగరప్రాంతజనపదంబులను జంపాపురంబును దేవరక్షితు లనుతెగవారు పాలింతురు. కళింగ, మహిష, మహేంద్రనిలయజనపదంబుల గుహుండు పాలింపఁ గలఁడు. స్త్రీరాష్ట్ర, భోజదేశంబులఁ గనకాహ్వయుం డేలు. వీ రెల్ల సమకాలంబునను రాజ్యంబు నేలువారు. మఱియు. 447

చ. దురితమనీషు లుద్ధతులు ♦ ధూర్తులు ధర్మవిహీనులుఁ మద
స్ఫురణత నొప్పి యల్పకృపఁ ♦ జూపుచు నయ్యవనుల్ ధరిత్రి ధీ

కరముగ నేలువార లిలఁ ♦ గల్గరు వారికి గౌరవంబు భూ
వరులకుఁబోలె రాజ్యపద♦పట్టము దుర్లభ మౌను వారికిన్. 448

సీ. యుగదోషబలమున ♦ నొగి దురాచారులై యవనులు పొల్తు రి♦లాధిపతులు
ధర్మహీనులు మఱి♦ద్రవ్యహీనులు నయి యుండుటచేఁ బ్రజ♦ లొవ్వ తఱుగ
మ్లేచ్ఛులయాచార ♦ మిచ్ఛయించుచు నుండ్రు దీర్ఘాయు రారోగ్య♦ధీవిభూతు
లెల్లను నశియించు ♦ నుల్లంబులం దసత్యము పాదుకొను లుబ్ధ♦తయును వెలయు
ఆ. ధరణినాథు లట్టి♦ధర్మంబు గలవార, లగుదు రపుడు వనిత ♦ లధికసంఖ్య
గల్గి యుందు రట్టి♦కాలంబునం దాయు, వల్ప మగును రూప ♦ మల్లె వెలయు.

చ. నరులు తృణాతృణంబును వి♦నశ్యదుదారమనీషులై చరిం
తురు జగతీశు లప్పటికిఁ ♦ దోఁచినరీతిఁ జరించి క్షీణతం
బొరయుదు రద్ది కాలకృత♦భూరిమహత్త్వమె యౌను దానిచే
వరుసగ క్షీణ మొందుదురు ♦ పౌరుషహీనత మ్లేచ్ఛభూపతుల్. 450

తే. కల్కి యనునామమున నప్డు ♦ కాంచనాంబ
రుండు చాపంబు చేఁ బూని ♦ చండమార్గ
ణాళిఁ బరఁగింప దుష్టభూ♦పాలి యంత
మొందునప్పుడె యుగసంధి ♦ యొప్పుచుండు. 451

చ. అవగతధర్మమార్గరతు ♦ లై నృపాలురు మానవుల్ విన
ష్టపదము నొంద శిష్టజన♦సంతతి సాధనహీనతన్ మహా
ధిపరివృతాంగముల్ గలిగి ♦ తేజము దూలి చరించు ధాత్రియం
దపరిమితంబుగా వెలయు♦నప్పు డధర్మము క్షామబాధయున్. 452

సీ. అన్యోన్యవధ్యులై ♦ యపగతాచారులై భీతచేతస్కులై ♦ వీతకరుణు
లై దుఃఖములఁ బొంది ♦ యాత్మపురంబుల విడిచి వనంబుల♦కడకు నేఁగి
యందె వసించుచు ♦ నమితలోభంబున మిత్త్రత్వమును మాని ♦ మిగుల శోక
బాధితులై నష్ట♦వర్ణాశ్రమాచారులై సంకరులఁ గూడి ♦ యద్రితటము
తే. లందు నదులందు వనముల♦యందుఁ గాఁపు
రములు చేయుచు మృతులవి♦ధమున నేమి
పనికి నుపయోగపడక ని♦వమ్ము వెట్టు
కొని చరించుచు నుందురు ♦ కుతలమందు. 453

వ. అంగ, వంగ, కళింగ, కాశ్మీర, కశి, కోశలాదిదేశంబులయందుమాత్రము మను
ష్యు లుండురు. గిరిగుహాలు మనుష్యాకీర్ణంబు లగు. హిమవత్పృష్ఠంబును, లవ

గోదధికూలంబును మ్లేచ్ఛార్యజనసంకులం బై యుండు. మఱియు సస్యంబులు నశింప మానవులు మృగమీనవిహంగమధుశాకఫలమూలంబులం దిని జీవింతురు. చీరవర్ణవల్కలాజినంబుల సంపాదించి మునిజనంబులం బోలి ధరించి మానరక్షణంబు గావించుకొనుచు నజైడకఖరోష్ట్రంబులం గాపాడుకొనుచు నదీజలపాలంబునం దృప్తి నొందుచుఁ బృథ్వీవ్యవహారంబున నితరేతరంబు బాధించుకొనుచు సంతానహీను లై శౌచాచారంబులు మాని చరింతురు. విశేషించి వచింపనేల. సర్వం బధర్మాశ్రితం బై యుండు వెండియు. 454

చ. ఇరువదిమూఁడువత్సరము♦లే యగు నాయువు దాని దాఁటి యే
నరులును నుండఁ జాలరు వి♦నాశము నొందును న్యాయరీతియుఁ
జరయును దుర్బలత్వమును ♦ సంతతముం దము నేఁచుచుండ సం
బరములు లేక శీతపరి♦బాధలపా లగు చుందు రెల్లరున్. 455

తే. జీవనంబున కే సదా♦చింతచేయు, చును జరింతురు మానవుల్ ♦ క్షోణి నెల్లఁ
గలియుగాంతంబునందు న♦క్కాలమేఁగ్ను, దివ్యవర్షసహస్ర మ♦భవ్య మగుచు.

చ. కలియుగశేష మిట్లు చనఁ♦గా రవిచంద్రులు తిష్యగీష్పతుల్
వెలయుదు రేకరాశిగతి♦ వేడుక సత్యయుగంబు వచ్చు నం
దలరును సర్వధర్మములు ♦ హర్షము గల్గును మానవాళి కు
త్పలముల కబ్జవైరి కను♦పట్టినయప్పటిభంగి నెల్లెడన్. 457

వ. ఇద్ది వంశక్రమంబు. యథాక్రమంబుగ నతీతానాగతవర్తమానకాలికుల చరిత్రంబులు పేర్కొంటి. మహానందాభిషేకాంతకాలంబు పరీక్షిత్తుకాలంబు మొదలుకొని పంచాశదధ్యుత్తరం బగువర్షసహస్రం బని యెఱుంగవలయు. మఱియు మహాపద్మోత్తరంబుగా నంతరప్రమాణం బెనిమిదినూఱులు ముప్పదియాఱువత్సరంబులు. ఈకాలాంతరం బాంధ్రరాజులపర్యంతం బని తెలియఁదగు. ఆకాలంబున సప్తర్షులు మఘానక్షత్రంబున నుందురు. అప్పు డాంధ్రులవంశంబు నూటయిరువదేడుభాగంబులుగ నలరు. సప్తవింశతినక్షత్రమండలంబున నూఱేసివత్సరంబు లొక్కొక్కనక్షత్రమునం దుందురు. ఇది సప్తర్షియుగం బిద్ది దివ్యవర్షసంఖ్యచే నని యెఱుంగుఁడు. దివ్యమానంబు లాఱును, దివ్యవత్సరంబు లేడును సప్తర్షియుగం బని చెప్పంబడు. సప్తర్షులకుఁ బూర్వంబు లై యుత్తరభాగంబునఁ గన్పడునక్షత్రద్వయంబునం దొక్కొక్కనక్షత్ర మంబరమధ్యభాగంబునం బొల్చుతఱి దానిలోఁ గూడి సప్తర్షులు నూఱువత్సరంబులు వసియింతురు. నక్షత్రంబులకును ఋషులకును భోగంబు గల దని నిదర్శనంబు.

ఆకాలంబున నిరువదినాల్గవయాంధ్రవంశంబు నూఱువత్సరంబు లిలాతలంబు న వెలయు. ఆసమయంబునఁ గలిధర్మంబులు పూర్వోక్తంబు లారంభము లగు నప్పుడు మానవు లనృతోపహతు లై యుందురు. శ్రౌతస్మార్తధర్మంబులు శిథిలంబు లగు. వర్ణాశ్రమాచారహీను లై సంకరులతోఁ గలిసి యుందురు. వెండియు. 458

చ. చరణజు లెల్ల విప్రకుల ♦ సంతతిఁ గూడి చరింత్రు, బ్రాహ్మణుల్ చరణభవాశ్రయంబుఁ గని ♦ సంతతసేవ యొనర్చు చుండి య ధ్వరములు వారు చేయఁ గలి ♦ వైభవయుక్తిని యాజనక్రియా పరిణతచిత్తు లై మెలఁగు ♦ వారు జఘన్యులు పొల్తు రెంతయున్. 459

ఆ. మంత్రవేత్త లగుచు ♦ మాన్యు లౌ ద్విజులను దుష్టవాక్యవితతిఁ ♦ దూలనాడు వారు శూద్రు లెల్ల; ♦ బ్రాహ్మణుల్ క్రమముగ క్షీణ మొందువారు ♦ త్రాణ లేమి. 460

క. కలియుగ శేషంబున విప్రులు క్షీణము నొంది నీచబుద్ధు లగుచు నా కుల మొందువారు పాపాత్ములు వృద్ధిని గాంచువారు ♦ మునివరులారా. 461

చ. జలరుహనేత్రుఁ డెప్పుడు ర ♦ సాస్థలవాసము మాని స్వీయ మా స్థలమున కేఁగు నప్పుడె ని ♦ తాంతవిలాసముతోడ వచ్చెడుం గలియుగ మెల్లధర్మములఁ ♦ గాఱియపెట్టుచుఁ దత్ప్రమాణముం దెలిపెద నాలకింపుఁ డిఁక ♦ నీతిధురంధరులార, యింపుగన్. 432

వ. మనుష్యమానంబునఁ ద్రిశతసహస్రంబు లఱువదివేలు కలిప్రమాణంబు. దివ్య వర్షసహస్రాబ్దములు దానిసంధిప్రమాణంబు. సంధ్యంశసహితంబుగాఁ గలియు గంబు గడువఁ గృతయుగం బరుగుదెంచు. ఐలేక్ష్వాకులవంశంబులు భేదసహి తంబులుగఁ బరిగణింపఁబడియె. మఱియు నొక్కవిశేషంబు చెప్పెద. ఇక్ష్వా కువంశంబు సుమిత్రాంతంబు వెలయు. ఐలవంశంబు క్షేమకాంతంబుగఁ దన రారు. వీరు వివస్వత్పుత్త్రులు. కీర్తిధురంధరు లగుదురు. అతీతానాగతవర్త మాను లగు బ్రాహ్మణక్షత్త్రియవైశ్యశూద్రులధర్మంబులు తెలుపఁబడియెఁగదా. ప్రతియుగంబందును సహస్రసంఖ్యలు మహాత్ములు వెలయుదు రట్టివారినామ ధేయంబులును, వారివంశంబులును వచింప నశక్యం బై యుండు. ఈ వైవ స్వతమన్వంతరంబునందె నిమివంశంబు సమాప్తి నొందు. 463

ఆ. కలియుగంబునందు ♦ క్షత్త్రియాన్వయ మెప్పు

దంకురించి మరల నవని ధర్మ
వృద్ధి చేయు నట్టివిధము వక్కాణింతు
వినుఁడు చిత్ర మద్ది యిందుఁ గొలువ. 464

సీ. కలియుగంబునఁ జాలకాలంబు గడువంగఁ బౌరవుం డైన దేవాపినృపతి
యైక్ష్వాకుఁ డగుమరు వనఁబడుత్స్మావతి వీర లిర్వురు బలోపేతులమల
యోగసంపన్ను లై యుర్విఁ గలావ మను గ్రామంబున వసించి త్స్మావతికుల
వృద్ధి చేయఁగ ధర్మవృద్ధి చేయఁగఁ గోరు వార లిర్వదినాల్గవకలియుగము

తే. నందు నిక్ష్వాకుపుత్త్రుఁ డై యులరుమరువు
ధరణిని సువర్చనుం డన్య దనరునొకటి
కొదువగా ముప్పదవయుగ మొదవునపుడు
వంశకర్త యితం డగు బాహుజులకు. 465

వ. దేవాపి పౌలుం డనునామంబునం బరఁగు నితం డైలవంశసంభూతుండును తద్వంశప్రవర్తకుండును నగు. వీరిరువురు క్షత్త్రియకులంబుల నుద్ధరింతురు. ఈరీతి నన్నివంశంబులయందును సంతతి మహాత్ములవలన వృద్ధిచేయంబడుచుండు. కలియుగంబు క్షీణింపఁ గృతయుగంబు రాఁగ సకలధర్మంబులు వృద్ధినొందు. త్రేతాయుగంబునుండి క్షత్త్రియగోత్రంబులు పఱదెఱంగుల విలసిల్లు. క్షత్త్రియులు ద్వాపరయుగసంధిపర్యంతము మహర్షులతోడం గూడి వెలయుదురు. కలియుగంబున క్షీణించినరాజవంశంబులు మరలఁ గృతయుగంబునందు క్షత్త్రియవంశంబులకు బీజభూతంబు లై యుండు. ఇబ్భంగిఁ బ్రతివర్యాయంబు నగుచుండు. క్షత్త్రియవంశంబు లంతరించుటయు వృద్ధినొందుటయు భూసురులవలన నని యెఱుంగవలయు. మన్వంతరసప్తకంబునందును బరస్పరసంబంధంబువలన బ్రహ్మక్షత్త్రియులు గలుగుచుందురు. వృద్ధి యె ట్లట్ల క్షీణత గలుగు. సప్తర్షులు దీర్ఘాయుష్మంతు లై యుండఁగల రివ్వరున నైక్ష్వాకువంశంబులు కల్యంతంబునం బుడమి వెలయుచు మన్వంతరక్షయంబువఱకు యుగసంబంధమున నుండు. 466
మఱియు.

చ. వరకుశభానమానఘనపాణి, సమస్తకలావిశారదుం
డరిజనకాలమృత్యువు నవార్యపరాక్రమశాలి, రాముఁ, డి
ద్ధరణిఁ జరించి రాజతతిధర్మనికేతనసన్నివాసులన్
వరుసగఁ జేయు నెల్లెడల వర్ధిలి దుష్టులు బాధచేయఁగన్. 467

ఉ. వ్యాకుల మయ్యె లోకము దురాత్ములబాధల కంతలోన న

ప్రాగవరాక్రమక్రములు • శుద్ధమనస్కులు భానుచంద్రవం
శాకరు లేకరీతి నిల•నంతటఁ గ్రుమ్మరి దుష్టభూపబా
ధాకలనంబు గానిగతి • నర్మిలిఁ గాతురు ధర్మమార్గమున్. 468

క. ఐలేక్ష్వాకాన్వయభూ, పాలకు లేకశతసంఖ్య • భాసిలి నృపశా
ర్దూలు రయ పట్టభద్రులు, నై లలి వెలయుదురు మఱియు•నవ్వల వినుఁడీ. 469

వ. వారియనంతరము భోజులు ద్విగుణసంఖ్యాకులు రాజ్యంబు పాలించిరి. ఇక్ష్వాకువంశరాజులతో క్షత్రంబునందుఁ దృతీయాంశంబు భోజులం బొందె. వారిపిదపఁ బ్రతివంధ్యరాజశతంబును, నాగహైహయ, ధృతరాష్ట్రభూపు లేకశతసంఖ్యకు లేలిరి. జనమేజయరాజు లశీతిసంఖ్యాకులు పాలించిరి. బ్రహ్మదత్తులు నూర్వురును, శారి, వీరసంజ్ఞకులు నూర్వురును, పాల, శ్వేత, కాశ్య, కుశాదులు నూర్వురును, శతబిందువు లేవురును, బాలించి రిందు శశిబిందురాజులు మఖంబులొనరించి రిట్లు రాజర్షు లసంఖ్యాకులు గతించిరి. వారిసంతతి యింతదనుక భూమి వెలయుచున్నయది. తన్నామకీర్తనంబు బహుత్వంబు గలిగియుంట నశక్యంబు. ఇంక మిగిలినవారిం జెప్పెద. నలువదిమువ్వురు మూర్ధాభిషిక్తులు వెలయఁగల రవ్వల వైవస్వతక్షయం బగు. మహాత్ములారా! రాజవంశంబులు పెక్కులు తెలియంబలికితి. ప్రతియుగంబున నెవ్వరెవ్వ రెట్లెట్లు పాలించినవిధంబు చెప్ప నశక్యం బని మీరె యెఱుంగుదురు. యయాతిపుత్త్రులవంశపంచకంబు వచించితినిగదా యని పలికి సూతుం డిట్లనియె. 470

క. ఈపంచవంశకీర్తన, మేపురుషుఁడు చేయు నాతఁ • డిష్టార్థంబుల్
శ్రీపతిపదపంకజరతి, నేపారఁగఁ బొందు సుజన•హితవర్తనమున్. 471

మ. ధన మాయువ్యము కీర్తివి వృతియుఁ బు•త్త్రవ్రాత మమ్మానసీ
యునకుం గల్గు నిరంతరస్మరణ మో•యోగీంద్రులారా, మనం
బున నేకాంతులఁ బొందఁగోర్కి పొడముం • బూర్ణంబుగాఁ బొందు నం
చని సూతుండు వచించి వ్యాసమునివ•ర్యధ్యానసానందుఁడై. 472

తే. మానులార, వచించితి • మది నెఱింగి
యున్నపట్టున నే మును • విన్నయంత
యును; దృతీయంబు పాద మి • ట్లొప్పె నింక
నేమి వినఁ గోరితిరొ నాకు • నెఱుఁగఁ జెప్పుఁడ. 473

క. అని పలికి వ్యాసమునివరు, మానమున ధ్యానించి యోగ•మహితుం బగుబు
ద్ధిని బొల్చి పర్వగతుఁ డా, వనజాక్షుని దలఁచు చుండె • భక్తిభరితుఁడై. 474

క. ఉపనిషదర్థప్రతిపా,ద్య, పరాత్పర, దేవమునిజ♦నావనదక్షా
రిపువిధ్వంసక, శాపా,ఘపరీతోద్ధరణనిరత ♦ కాంచనచేలా. 475

గద్య. ఇది శ్రీమత్త్రిపురసుందరీకరుణావాప్తగీర్వాణాంధ్రకవితాప్రాభవ, కాశ్యపాన్వయప్రభవ, శ్రీజనమంచివంశాంబురాశికుముదినీమిత్త్ర, సుబ్రహ్మణ్యమనీషిపుత్త్రి, శాండవకృష్ణావరాభిధేయ శేషాద్రినామధేయవినిర్మితం బైన శ్రీమదాంధ్రబ్రహ్మాండమహాపురాణంబునందు మధ్యమభాగంబున నుపోద్ఘాతపాదంబునఁ బంచమాశ్వాసము సంపూర్ణము.

ఉపోద్ఘాతపాదము సంపూర్ణము.


శ్రీరస్తు.



శ్రీ పరమేశ్వరాయ నమః.

శ్రీమదాంధ్ర బ్రహ్మాండపురాణము

ఉపసంహారపాదము - ప్రథమాశ్వాసము.



వాణీగిరిజేంద్రా
ణీవిభుముఖవినుతనిత్యనిర్మలకీర్తీ
పావనశుభమూర్తీ శ్రీ
గ్రావరజా, వరద, వేంకటాచలనాథా. 1

వ. మహాప్రభూ, తరువాతివృత్తాంతం బవధరింపు మట్లు వ్యాసపదాంబుజధ్యానపర
వశుండై కథకుం డుండుటయు. 2

చ. వనజదళాక్షభక్తిరసభారమనీషుని సూతుఁ గాంచి య
మ్మునివరు లిట్లు పల్కిరి ప్రమోదము పెంపెసలార, నింటిమీ
ఘనతరతావకీనమృదుకమ్రవచఃపరికీర్తితాఘనా
శనచణగాథలన్ విమలశాశ్వతముక్తి నొసంగువానినిన్. 3

క. పాదత్రితయముఁ జక్కఁగ, మీదయ వింటిమి మహాత్మ, మే మిఁక వినఁ ద
త్పాదము నుపసంహారము, నాఁ దగుదానిన్ దయన్ వినందలఁతు మిటన్. 4

సీ. ప్రాక్పూర్వమన్వంతరములతో మానుల యంతరంబులు వానియందు జరగు
ధర్మంబులును సృష్టికర్తృత్వంబు నెఱిఁగింపు మదిమాకు వినఁగఁ బ్రహ్మ మొదవె
సృష్టివైచిత్ర్యంబుఁ జెప్పితి వెన్నియో పర్యాయములుగ సంవర్ణనంబె
మఱిమఱి వినఁదగి మహితమై యలరారు నన విని సూతుఁ డిట్లనియె మౌని
గీ. వర్యులార, వినుండు నే వరుస నాల్గ, వదగు పాదంబు దీని భవ్యంబు మీకు
విస్తరంబుగ వినిపింతుఁ బ్రియము మీఱ, వఱలు వైవస్వతుండు సాంప్రతుఁడు మనువు.

వ. అతని యంతరంబునం దగుసృష్టియు, భవిష్యన్మనువర్తకంబునం గలుగంబోవు
సృష్ట్యాదివైచిత్ర్యంబులును, లోకప్రళయప్రకారంబును దెలియఁ జెప్పెద.

ముందు వైవస్వతసావర్ణిమనువులసృష్టి. యెట్లనినఁ గాళిక, జామదగ్ని, ద్వైపాయన, వసిష్ఠ, కృపులును, ఋష్యశృం, గాశ్వత్థాములు ననఁ నీయేడుగురు వరమహాను లై విలసిల్లువారు. సుతపసులనియు, నమితాభులనియు, సుఖులనియు దేవత లెల్ల ముత్తెఱంగుల నలరువారు. అందొక్కొక్కగణంబున నరువంద్రు ప్రముఖులుందురు వారినామంబుల నెఱింగింతు. ఋతు, తప, శ్శుక్ర, కృతి, నేమి ప్రభాకర, ప్రభాన, మానక్ర, ధర్మ, తేజసులును, రశ్మి, క్రతు, విరాట్టులు, నర్చిష్మ, ద్ద్యోతన, భాను, యశః, కీర్తి, బుధ, ధృతులు ననునీయిరువదినామంబులు గలదేవతలు సుతపస్సు లనంబరఁగుదురు. ప్రభు, విభు, విభాన, శేశ్య, హంతలు, నరిహానామకుండును, ఋతు, సుమతి, ప్రమతి, దీప్తి, నమాఖ్య, మహాలును, మహ, ద్దేహి, ము, నీన, పోష్ట్ర, నమ, సత్య, విశ్రుతులు ననువింశతి సంఖ్యాకు లమితాభు లనునామంబులం బరఁగు ద్వివిజులు. దామ, దాని, నామకులును, ఋశ, సోను, విత్త, వైద్య, యమ, నిధి, హోమ, హవ్య, హుత, దాన, దేయ, దాత్ర, తప, శ్శమ, ధ్రువ, స్థాన, విధాన, నియమ నామకు లగుదివిజులు సుఖ లనంబరఁగుచుందురు. వీరెల్ల సావర్ణిమన్వంతరంబున మారీచుం డనం బరఁగు కశ్యపమునికిం బుత్త్రు లై నెగడఁ గలవారు. సావర్ణికిం బుత్త్రు లగువిరజః ప్రభృతులు, తొమ్మండ్రుగురు ప్రబలు లై యలరఁ గలరు. మఱియు బ్రహ్మపుత్త్రు లై నలుగురు దివ్యదృష్టులం జెలంగి, దక్షపుత్త్రిక యగుక్రియాదేవికి మరలఁ దనయు లై, తపోవిభూతిం దనరారి, మేరుపృష్ఠనివాసు లై మహాలోకంబు నొంది యుండు రవ్వారు పూర్వము చాక్షుషాంతరమున జన్మించి యుండియు భవిష్యన్మనుస్థానంబు నొందఁ గలరు. వీరెల్ల సావర్ణు లనం బ్రసిద్ధి నొందఁ గలరు. మఱియును. 6

తే. కలిగె సావర్ణిసంజ్ఞ యర్క♦కాంతయందు
నతని కనుజుండు వైవస్వ♦తాహ్వయుండు
మనువు లిద్దఱు వీరు సం♦న్యాసనీయ
చరితు లఖిలార్థకోవిదుల్ ♦ నరసమతులు. 7

చ. శ్రుతులు స్మృతుల్ పురాణములు ♦ శుంభదభంగపరాక్రమోల్లస
ద్వితతదిగంతకీర్తుల నుతింగని రీవమనల్పురుఁ ఘన
స్థితిఁ గని ధర్మపాలకతఁ ♦ జెల్వ వహించిరి చెప్ప నేల యీ
గతిఁ బ్రతిసృష్టియందు మెలఁ♦గంగ నిబంధన మొందు రాజులున్. 8

ఉ. వీర జగత్పతుల్ హితులు ♦ వీర నముత్తమనుష్య దేవతా

వారలశరణ్యు లుత్తములు ♦ భాసురకీర్తులు భూమి నెల్ల దు
ర్వారపరాక్రమం బలర ♦ బాగుగ నేలి పరేశునాజ్ఞచేఁ
జేరుదు రూర్ధ్వలోకములఁ ♦ జిత్రముగాఁ గనుపట్టు నీకథల్. 9

తే. యుగసహస్రంబె వారలీ ♦ యుర్వి మనుట, మనువు లెల్లరు నీగతిఁ ♦ జనుదురొక్కరి
వెనుక నొక్కరుగా నిట్లు ♦ పృథ్వి నేలి, ప్రకటంబుగ నమ్మహా♦లోక మొంది. 10

క. వసియింతు రందుఁ బుణ్య, ప్రసవామలవాసనావి♦భాసితకాష్ఠా
విసరు లయి యుష్ణు మను వై, యసమానవిభూతిమహిమ ♦ నలరెదు ధరణిన్. 11

క. అతఁడె వైవస్వతుఁ డను, ఖ్యాతిఁ విలసిల్లు నింకఁ ♦ గలుగం దగు న
వ్ఫ్యాతచరిత్రుల మనువుల, వే తెలిపెద దేవమౌని ♦ బృందయుతముగన్. 12

తే. భూతలంబును బాలించి ♦ పోయినట్టి
మనువు లెల్లను మరలి యా♦త్మ్యాతలంబుఁ
జేర రా రూర్ధ్వలోకసం♦స్థితిఁ జెలంగి
యుండువారు తపస్సిద్ధి ♦ నొందుకతన. 13

వీరికి మనుచతుష్కం బుదయించుట.

మ. గతమన్వంతరరాజ తద్గతులఁ ద♦త్కాలస్థితిం జెప్ప నా
నతివిస్తారకథాప్రసంగ మిటు భా♦వ్యంబుల్ గతంబుల్ మహా
మతులారా, మనుకాలముల్ తెలియ స♦న్మానంబు సంతోషముం
గృతకృత్యత్వముఁ గల్గు వింటిరి గదా ♦ యేఁ జెప్పినంతం దమిన్. 14

శా. శ్రీరామాతిలకంబు రూపమున నా♦స్సీయంచుఁ జిత్తంగ నా
నారీరత్నము వీరిణీప్రమద వి♦జ్ఞానంబునం గాంచె ము
త్పారావారమునన్ మునింగి తనయన్ ♦ భద్రాంగి ధర్మిష్ఠ నా
నారూఢిం గనునింతి దక్షుఁడు మనో♦హర్షంబుపైఁ బొంగఁగన్. 15

చ. సరసిజనూతిసన్నిధికి ♦ జానను గొంచుఁ జనంగఁ గామినీ
నిరుపమరూపవైభవము ♦ నెమ్మదులం గరఁగింప ధర్ముఁడున్
బరిణయకాంక్షచే భవుఁడు ♦ భామినిఁ జూచుచుఁ బోయి రిట్లు ము
గ్గురు నొగి రాఁగ నారిఁ గని ♦ కోరిక మీఱఁగ బ్రహ్మ యిట్లనెన్. 16

తే. నీకుమారికయే దక్ష♦నిర్మలాంగ, భాసుర, వధూవతంస మి♦వ్వద్మగంధి
యాత్మజులఁ గాంచు నలువుర♦ననఘమతుల, ధర్మనిధులను మనువుల♦దర్పయుతుల.

క. వారలు చాతుర్వర్ణ్యము, గా రహిఁ జెలువార ధర్మ♦గతి ధాత్రిని దా
మూరసి రక్షింతురు నా, నీరజభవువాక్యములకు ♦ నిర్వ్యాజ గదురన్. 18

క. భవధర్మదక్షు లప్పుడు, సువిమలచిత్తములఁ గోరఁ • జూచి కమలజుం
డు వరించె మదిని నిర్వృతిఁ, బువుఁబోడి వరించి రంతఁ • బాలఁతుక యచటన్.

చ. తనయుల నల్వురం గనియె • ధర్మమనీషుల సత్యశీలురన్
ఘనుల రమాధురంధరులఁ • గార్యరతిం గను నుత్సుకంబునం
దనరెడువారి దేహరుచి • దర్పకు మీఱెడువారి బ్రహ్మయుం
గనుఁగొని చేకొనన్ సుతుల • గాదిలిప్రేమ చెలంగు చుండఁగన్. 20

వ. తక్కిన మువ్వురు నాగ్రహించి మానుషు లని పలుక నప్పుడు కలహంబు గలుగ
నంద శోకభావంబుఁ జెంది యిందెవ్వరు మనయం దెవ్వరిరూపంబును బోలి
యుండు రాతనయుం డాతని సుతుండు గాఁ గలండు మఱియు. 21

క. లావణ్యమున బలాఖ్యల, నేవాఁ డగు సాటి మనల • నెవ్వరితోడన్
భావింప నతఁడె తత్సుతుఁ, డీవిధమున నిశ్చయింత • మిద్దఱ మిచటన్. 22

క. తనురూపగుణము లీక్షితి, జనకుని సామ్యంబు నొందఁ • జనుఁ దనయునకున్
గనుచుందురు పితృమాతృస, మనిజగుణోత్కరుని సుతుని • మాన్యులసతమున్.

చ. అని సమయంబు చేసికొని • యాత్మజులన్ గ్రహియించి రంత నా
తనయులు భావికాలమున • ధాత్రి మనుత్వము నొందువారు; గా
వున నొగిఁ జాక్షుషాంతరము • పోయి వివస్వతునాత్మజుండు దా
మను వయి యున్న యుత్తఱిని • మానికి నారుచిరన్ దనూజుఁడై. 24

క. జనియించె రౌచ్యనామకుఁ, డనఘుం డగుకవికి భూతి • యందు జనించెన్
మనువతఁడు భౌత్యనామకుఁ, డినదత్తవరంబు పేర్మి • నెంతయు శక్తిన్. 25

వ. వైవస్వతసావర్ణు లిరువురు మనువు లని మున్నె వివరించితిఁ గదా. సావర్ణు
లనంబడు నీయిరువురును రౌచ్యభౌత్యులును మహర్షిపుత్త్రులు. వీరు నల్వురు
సకలకార్యార్థసాధకు లై లోకంబులం బాలింతురు. ప్రథమంబున మేరుసా
వర్ణి యనుదక్షపుత్త్రుండు మను వయి భూమిని బాలింపఁ గలఁ డితం డష్టమ
మనువు. తక్కిన భవిష్యన్మనువులు మరీచిగర్భసంజాతులు ముగ్గురును దక్షపుత్త్రి
పుత్త్రులు తక్కినవారును నగుదురు. ఒక్కొక్కరు ద్వాదశసంఖ్యాకు లై
పుట్టి యందుఁ బ్రముఖు లగుదురు. రాహు వీశ్వరాంశసంజాతుం డై పుట్టు.
వాజివ, వాజిజి, ప్రభూతి, ఋకు, దధిక్రావ, విపక్వ, ప్రణీత, విజయ, మ,
ధూతశోత్తమోత్తము లనుపండ్రెండుగురు మరీచిపుత్త్రులు. వర్ణ, గీర్వ, భు
రణ్య, ప్రజ, నాభి, తామిత, ద్రవకేతు, జంభులు, నజ, శక్రక, సుసేమ, ద్యు
తులు నను నీద్వాదశసంఖ్యాకులు సుధర్మ లనం బరఁగువారు. వీరల కింద్రుండు

భావికాలంబున నద్భుతనామకుండు గాఁగలఁడు. పార్వతీపుత్త్రిం డగు కుమారుండును, మేధాతిథియుఁ, గాశ్యపుం డగువసువును, భార్గవుం డగు నంగిరసుండును, వాసిష్ఠుండును, హవ్యవాహనుండును, సుతపనుం డగుపౌలహుండు ననునీయేడ్వురు శాహితు లనం బరఁగుదురు. ప్రథమసావర్ణికి ధృతికేతు, దీప్తకేతు, శావ, హస్త, నిరామయ, పృథశ్రవసులు, నసీక, భూరిద్యుమ్న, బృహద్యశులు తొమ్మండ్రుగురు పుత్త్రిలు గలిగిరి. దశమపర్యాయంబున ధర్మపుత్త్రిం డగుద్వితీయసావర్ణి మనువునకు రాఁబోవునంతరంబున నూర్వురు కొడుకులు గలుగుదురు. వారు సుధాము లనియు, విరుద్ధు లనియు రెండుగణంబులుగ నుందురు. వీరెల్ల భావికాలంబున ధర్మపుత్త్రిని మన్వంతరంబున దేవత లగుదురు. వారి కెల్ల నింద్రుండు శాంతినామకుం డగు. ఆ కాలంబున హవిష్మంతుం డగుపౌలహుండును, సుకీర్తియు, భార్గవుం డగు నాపోమూర్తియు, వసిష్ఠుం డగునపవుండును, పౌలస్త్యుం డగుప్రతిముండును, గాశ్యపుం డగునాభగుండును, ఆంగిరసుండు ననునీయేడ్వురు పరమర్షు లనం బరఁగువారు. అప్పుడు సుక్షే, త్రోత్తమౌజసులును, భూరిసేన, వీర్యవంతులును, శతానీక, నిరామిత్ర, వృషసేన, జయద్ధ్రథ, భూరిద్యుమ్న, సువర్చసు లనువారు దశసంఖ్యులు మానవు లన నొప్పుచుందురు. 26

సీ. పదునొకండవ దగు◆పర్యాయమునఁ దృతీయుండు సావర్ణి యు◆ద్దండరీతి
జగములఁ బాలింప ◆ సర్వసుపర్వులు మూఁడుగణంబు లై ◆ పొలిచి రందు
నిర్వాణరతు లన ◆ నెగడు వారాద్యులు కామగాహ్వయములఁ ◆ గ్రాలువారు
ద్వైతీయులనిచెప్పఁ◆దగుదు రల్లమనోజవులు తృతీయులునాఁగఁ ◆ జెలువుగాంతు
తే. రందు నొక్కొక్కగణమునం ◆ దలరుచుండు
వారు ముప్పండ్రుదేవతల్ ◆ వరుస నొక్క
మానమున నుండు ముప్పది◆వానరములు
గాన నీసంఖ్య గల్గెను ◆ గవినుతముగ. 27
క. వీరు దివాఖ్యులు రెండవ, వారు నిశాహ్వయులు మూఁడ◆వగణంబునఁ జె
ల్వారెడునిర్జరవర్యులు, పేరొంది ముహూర్తసంజ్ఞ ◆ వెలయుదు రుర్విన్. 28
క. ఈదివిజులు శతధృతికిని, గాదిలిపుత్త్రికులు మనుజ◆కల్పులు, సురరా
ట్టై దనరువృషాహ్వయుఁ డిఁక, మీఁదను సప్తర్షివరుల ◆ మీా కెఱిఁగింతుఁగా. 29
వ. కాశ్యపుం డగుహవిష్మంతుండును, భార్గవుం డగువపుష్మంతుండును, నాత్రేయుం డగు నారుణియు, వసిష్ఠకులసంజాతుం డగు నగాహ్వయుండును, సాం

గిరసుం డగుపుష్టియుఁ, బౌలస్త్యుండగు నిశ్చరుండును, బౌలహుం డగు వశితేజుండు ననం బరఁగుదురు. స్వర్గవేగ, సుధర్మ, దేవానీక, పురోవహ, క్షేమధర్మ, గృహేషువులు, నాదర్శ, పౌండ్రక, మరువులు ననుతొమ్మండ్రుగురు సావర్ణిపుత్త్రులు. మఱియును. 30

ఆ. రుద్రపుత్త్రుఁ డైన ♦ రుద్రసావర్ణియం, తరమునందు దివిని ♦ దనరునట్టి
యాదితేయగణము ♦ నాలకింపుఁడు మీఁర, లద్భుతావహంబు♦నగుఁ గథ యిది. 31

వ. పండ్రెండవపర్యాయంబునఁ జతుర్థసావర్ణి రుద్రసావర్ణి యనంబరఁగు. ఆకాలమందు దేవతలు హరిత, రోహిత, సుమన, సుకర్మ, సుతారనామంబుల నైదు గణంబు లగుదురు. ఋద్వ, త్సహస్రద, పర్వ, తానుచరులు, నపాళు, మనోజవోర్జసులును, స్వాహా, స్వధా, తారనామకులు ననుపదుగురు హరితగణంబునం దలరుదివిజులు. తపో, జ్ఞాని, ద్యుతి, వర్చో, బంధు, రజ, రాజ, స్వర్ణపాద, పుష్టి, విధు లనుసీదశసంఖ్యాకులు రోహితు లన నలరుసువర్వులు. తుషితాదులు ముప్పదిమూవురు సుమను లనం బరఁగుదురు. సువర్వ, వృషభ, పృష్ట, కపిద్యుమ్న, విపశ్చి, ద్విక్రమ, క్రమ, విభూతి, కాంతనామకులు సుకర్ము లనం బడుదురు. వర్షా, ది, వ్యాంజిష్ఠ, వర్చస్వి, ద్యుతిమ, త్కవి, శుభ, హవి, కృతప్రాప్తి, వ్యాపృతు లనునీపదుగురు సుతారు లనం బరఁగుదురు. వారల కింద్రుండు ఋతుధాముఁ డనంబడు. అత్తఱి వసిష్ఠపుత్త్రుం డగుద్యుతియు, నాత్రేయుం డగుసుతపసుండును, నంగిరసుం డగుతపోమూర్తియుఁ గాశ్యపుం డగుతపస్వియుఁ, బౌలస్త్యుం డగుతపోధనుండును, బౌలహుం డగుతపోరతియు, భార్గవుం డగుతపోధృతియు ననువారు సప్తర్షు లై సావర్ణియంతరాంత్యంబున భాసిల్లుదురు. దేవవంతుండు, నుపదేవ, దేవశ్రేష్ఠ, విదూరథ, మిత్రవంతులును, జిత్రసే, నామిత్రహులును, మిత్రబాహు, సువర్చసు లను వారు రుద్రసావర్ణిపుత్త్రులు. 32

తే. రౌచ్యమన్వంతరమున వి♦భ్రాజమాను
లై సదివిజులు త్రివిధంబు ♦లయి చెలంగు
నట్టి గణములుగా నల♦రారు వారు
వారిఁ దెలిపెద నవధరిం♦పంగవలయు. 33

వ. పదుమూఁడవపర్యాయంబున రౌచ్యుండు మను వగు. దేవతలు బ్రహ్మమానసపుత్త్రు లై మహాత్ము లై ప్రకాశింతురు. సుత్రాము లనియు, సుధర్ము లనియు, సుకర్ము లనియు వా రెల్లఁ ద్రివిధంబుగ నలరుదురు. యాగంబులయందు నాగ

ణంబుల దేవతలు క్రమంబుగ నాజ్యంబుచేతను, బృషదాజ్యంబుచేతను, గ్రహంబుచేతను దృప్తి నొందఁ గలరు. మఱియు సుత్రాము లనంబడు దేవత లాజ్యాశనులై ప్రయాజ్యు లనియుఁ, బృషదాజ్యాశను లైనసుకర్ము లనునిర్జరు లనుయాజ్యు లనియు, సుధర్ము లుపయాజ్యులనియుం బ్రఖ్యాతినొందఁగలరు. వారికి నింద్రుండు దివస్పతి యను పేరం బరఁగువాఁడు. ధృతిమంతుండు, నవ్యయుండు, తత్త్వదర్శి, నిరుత్సుక, నిష్ప్రకంప్య, నిర్మోహ, సుతపను లనువారు సప్తర్షులు. చిత్రసేన, విచిత్ర, నయ, ధర్మ, ధృతి, భ, వానేక, క్షేత్రవిద్ధ, సురస, నిర్భయు లను పదుగురు మనుసుతులు. 34

సీ. భౌత్యుఁ డనుమనువిల ♦ బదునాల్గవ దగుపర్యాయంబునఁ వెల్గు ♦ నపుడు పంచ
గణము లై దేవని♦కరములు మహిమల వెలయుఁ జాక్షుషులు, ప♦విత్రు లనియుఁ
దనరు వాచావృద్ధు ♦ లనియు గనిష్ఠులు భ్రాజితు లనియు ని♦బ్భంగి నైదు
భాగంబు లగుదురు ♦ పరున నిషాదాది సప్తస్వరంబులై ♦ చాక్షుషు లనఁ

తే. బడెడు దివిజులుగా నయ్యె ♦ భవ్యము లగు
చున్న బృహదాదిసామమ్ము ♦ లొప్పు నవని
యందును గనిష్ఠసంజ్ఞ లౌ ♦ నమరు లగుచు
సప్తలోకంబులు పవిత్ర ♦ సంజ్ఞఁ దనరు. 35

క. జలనిధు లేడును భ్రాజిత, విలసన్నామమున భూమి ♦ వెలయు గణమునం
దలరారు దేవతలుగాఁ, బలుమఱు వినుతింపఁ బడుచు ♦ భాసిలు వారల్. 36

వ. స్వాయంభువునియంతరంబున నెవరు సప్తర్షులుగ నుండిరో వారె భౌత్య మన్వంతరంబున వాచావృద్ధు లనంబడుదురు. 37

క. మనువులు సురపతు లందఱు, మునీశులఁ బలతపస్స♦మాధినియతులన్
గనుఁగొనఁ దుల్యులు భేదం, బనువది యాకాశకుసుమ ♦ మట్లరారున్. 38

క. గతిమంతంబులు ధ్రువములు, క్షితినేయేన తత్త్వములు ప్ర♦సిద్ధంబులుగా
నుతిఁగాంచు నవ్వియెల్లను, సతతము తుల్యగుణయుక్తి ♦ జానుగ వెలయున్. 39

వ. భూతాపవాదము లనియు, భూతవాదము లనియు, భూతాభవాదము లనియు దేవగణంబులు త్రివిధంబు లని యెఱుంగుఁడు. అగ్నీధ్ర, కాశ్యప, పౌలస్త్య, మాగధ, భార్గ, వాగ్నిబాహు, శుచివాహు, కాంగిర, శుక్ర, వాసిష్ఠ, పౌలహ, ముక్తనా, మాత్రే, యాజితనామకులు వేదప్రవర్తకులు. ఉరునామక, గురు, గంభీర, బుద్ధ, శుద్ధ, శుచి, కృతినామకులు, మార్జస్వి, సుబలు లనువారు మనుపుత్రులు. పలుగురు సావర్ణనామకమనువులు బ్రహ్మపుత్రులు. శైవస్వ

తుండె సావర్ణమను వయ్యె. రౌచ్యభౌత్యు లిరువురును బౌలహ, భార్గవ
నామక మనువులు. భౌత్యమనుకాలంబునఁ గల్పపూర్తి యగు. 40

చ. మనువులయంతరంబులు స♦మానము లై తనరార నంతమం
దున సకలంబు క్షీణ మయి ♦ తోఁచును నాశనకాల మంచు; ని
ట్లనుపమరీతి డెబ్బదియు ♦ నావయి నొక్కటి యా యుగంబు ల
ల్లన గడువంగఁ బోవు నచ♦లాస్థలిఁ బొల్చెడుసృష్టియంతయున్. 41

క. మనువులు పితరులు మౌనులు, చనినంత జగత్త్రియంబు ♦ సర్వముఁ జూడం
గ నిరాధారం బగు స, న్మనులార, నశించు స్థాన♦ములు క్షణమాత్రన్. 42

చ. తమతమస్థానముల్ చెడినఁ ♦ దారలు ఖేచరపంక్తితోడ స్థా
నములను మానుచుఁ వరున ♦ నాశము నొందుఁ ద్రిలోకపాలకుల్
క్రమముగ స్వస్థితుల్ చెడిన ♦ కాలమునందె నిరంతరాయలో
కమును మహాఖ్య మొందుదురు ♦ కాలము వ్యత్యయ మంచు నెన్నుచున్. 43

తే. వరుస నజితాదు లైన దే♦వతలు చెలఁగు, చందురాలోకమున వార♦లొకటనురలు
సరగ వచ్చి మహర్లోక♦శరణముగన, నచట నిలువంగ నెంచక ♦ యతిరయమున.

క. జనలోకమ్మున కప్పుడ, చని యనుచరయుక్తు లగుచు ♦ నశరీరములన్
ఘనమోదంబున నుండుదు, రనితర సాధ్యంబు స్థాన ♦ మది యొబ్బంగిన్. 45

వ. ఇట్లు జనలోకంబును నిర్జరవరులొందిన భూరాదిలోకంబులు శూన్యంబులుగాఁ దోఁచిన సరసిజాసనుండు యుగక్షయంబుగాఁ దలంచి సర్గంబుడుగఁ దలంపుఁ గొను. చతుర్యుగసహస్రాంతంబు బ్రహ్మ కహ స్సని తత్త్వజ్ఞులు చెప్పుదురు. రాత్రియు నంతియ. నైమిత్తిక, ప్రాకృతి, కాత్యంతికంబు లనుమూ త్తెఱంగులఁ బ్రతిసంచరంబు వెలుఁగొందు. బ్రాహ్మ్యంబు నైమిత్తికంబు. భూతంబులకుఁ బ్రతిసర్గంబునఁ గరణక్షయంబు ప్రాకృతంబు. జ్ఞానంబువలనఁ గారణాసంభవం బాత్యంతికం బిట్లు కాలజ్ఞులు వచింతురు. 46

చ. సరసిజలోచనుం డవుడు ♦ సర్గము చేయుట మాని నిద్దురం
బొరయుతలంపునన్ సకల♦మున్ విడనాడును సర్వభూతముల్
వరుసఁ దెలంగు నయ్యజుని ♦ భాసుర కుక్షిని లోకమందు ని
ర్భరగతి నూఱువర్షములు ♦ భానునిరశ్ములు వర్వ నెల్లెడన్. 47

క. శతవత్సరములు, జలద, వ్రతతులు వర్షింపకుంటఁ ♦ బ్రళయంబున మృ
త్యుత నొందక మిగిలిన భూ, తతతులు నశియించు మునివ♦తంసములారా. 48

చ. ఉరుతరతీవ్రరశ్మి యయి ♦ యుద్ధతి వెల్గుచు సూర్యుఁ డెంత సా

గరజల మొల్లఁ బీల్చును నిశామభయంకరదీధి రశ్మి లీ
ధరణిగతాంబుసారమును దా మొగిఁ బీల్చి నభంబు నొందు, భా
స్కరుఁడును వారిధృత్తినడు ఖ్యాతిని బొందఁగఁ గారణం బిదే. 49

తే. ద్వాదశాత్ముఁ డవృష్టిచేతన తపింపఁ
డామహాత్ముఁ డవృష్టిచే నవనిఁ దడుపఁ
డట్ల వృష్టిదుఁ డను పేరునందఁ డతఁడు
వారిచే వెల్గుచుండు నంబరమునందు. 50

క. కావున సలిలంబుల నప్పావనతనుఁ డట్టి పీల్చి భాసిల్లుఁజుమీ
వేవెలుఁగు రశ్ము లిటు పారావారజలంబుఁ బీల్చి రయమున నంతన్. 51

చ. జల మనుభుక్తిచేఁ బ్రబలి సంతతతీక్ష్ణత నొంది యొదుగా
వెలయుచు నాల్గుదిక్కులను వింతగ మండఁగఁ జేయుచున్ జగం
బుల దహియించు దావశిఖిభూధరసంగతశుష్కవృక్షసం
క్తుల దహియించుమాడ్కి మదిఁ దోఁచన నవ్విధమెంతొ ఘోర మౌ. 52

వ. మఱియును. 53

తే. ఉగ్రతరరశ్ము లయ్యవియూర్ధ్వతలము, నావరించుచుఁ గ్రిందికి నల్గె చొచ్చి
ప్రళయకాలాగ్నివిధమున భస్మభూతములుగ నొనరించుముజ్జగంబులను దవిలి.

చ. ఖరకరతీవ్రరశ్ము లిటు కాల్చుచు భూతల మావరింప సా
గరములు నిమ్నగల్ పృథివి క్రన్నన స్నేహవిహీనతం గనఁ
గరము ప్రవృద్ధిఁ గాంచి శిఖికంజహితుల్ చెలరేఁగి యాత్మభో
క్కరము నిగిడ్చి సర్వమును గాల్చి పరాగమయంబుఁ జేసినన్. 55

తే. అవ్వి ధిరువుర తేజస్సు లొప్పె నేక, రీతి నివ్విధి లయకాలమాత్రముగఁ
దనరు స్థావరజంగమాత్మకము నైన సృష్టి నిశ్శేష మై యొప్పెఁ జిత్రభంగి. 56

వ. మునీంద్రా, యప్పుడు లోకంబు నిర్వృతమై, నిస్తృణమై, కూర్మపృష్ఠసా
మ్యంబు నొందె నిట్లు [illegible] బట్లు చూడ నొప్పుచుండ భూతలసాగరగత
సత్వంబు లన్నియు భస్మీభూతమ్ము లగుటయుఁ బావకుం డంతకు మున్న సాగ
రాదిజలంబులం బీల్చి వెలుంగుచుండుఁ గావున భూతలంబును దహించె. ఇట్లు
సంవర్తకాగ్ని భూతంబులం గాల్చి రసాతలంబుం బ్రవేశించి దాని దహియించి
వాయులోకంబును జొచ్చి నిశ్శేషంబుఁ గావించి యంతరిక్షంబునకు వ్యా
పించి యచ్చట భూతంబులం గాల్చె నంత నాసంవర్తకాగ్నిజ్వాల లనేక
సహస్రార్బుదయోజనంబులు వ్యాపించి గంధర్వపిశాచమహోరగరాక్షసాదులం

గాల్చి యిట్లు భూలోక భువర్లోక స్వర్లోక మహర్లోకంబులం గాల్చిన నాగో
కంబు లతోఁగూడసామ్యంబునం బ్రకాశించె నప్పుడు. 57

క. కరికులనికరాకృతి భీ,కరవిద్యుద్భాస్వలను ద♦గంగ దివికి ని
ర్భరనిస్వనముల ధారా,ధరములు చని యందుఁ బర్వి ♦ తనరుచు నుండున్. 58

తే. కొన్ని నీలోత్పలాభముల్ ♦ కొన్ని కుముద, సన్నిభంబులు వైదూర్య♦సన్నిభములు
కొన్ని హరినీలనిభములు ♦ కొన్ని శంఖ, కుందసంకాశములునయి ♦ కొన్ని వెలయు.

సీ. జలధరంబులుకొన్ని ♦ జాత్యంజననిభంబు లొకకొన్ని ధూమ్రవ♦ర్ణోజ్జ్వలములు
పీతవర్ణంబు లై ♦ వెలసెడు నొకకొన్ని రాసభాకారవ♦ర్ణములు కొన్ని
లాక్షారసాకార ♦ లక్షణంబులు కొన్ని వివిధవర్ణంబు లై ♦ వెలసి కొన్ని
భూతలంబున బాసి ♦ పాడవుగా సంవర్తకాఖ్యఘనంబు ల♦త్యద్భుతముగ

తే. సంబరంబున వ్యాపించి ♦ యతివికార, రూపముల నొందుచును ఘన♦రూక్షనిస్వ
నంబులను జేయుచుఁ వడి♦నభమునెల్ల, శబ్దమయముగఁ జేయునా♦సమయమందు.

చ. జలరుహమిత్త్రకాంతులె యొ♦సంగెడు వారిదరూపతఁ జగం
బుల నిటు లేఁచునయ్యనలు ♦ పొంక మడంపఁగ వృష్టి నిచ్చు నా
జలములపోఁకుఁ జ్వలను ♦ శక్తి యడంగును నీర మెల్ల భూ
తలమును ముంచు నీవిధము ♦ ధాతృననుజ్ఞను గల్గెఁ మునీ. 61

వ. జలావృతసత్త్వం డై యనలుండు జలంబులం బ్రవేశించు. ఇట్లు జగం బెల్ల జలమయంబుగాఁ గన్పట్టుచుండు. ఇబ్భంగి నేకార్ణవం బయి స్థావరజంగమాత్మక ప్రపంచంబు నశింప నక్కాలంబు నేకార్ణవం బని పెద్దలు చెప్పుదురు. దావపావకుండు గాల్చుచుండు నది మొద లేకార్ణవం బగువఱకుఁ గాలంబు వేయి సంవత్సరంబు లగు. 62

చ. అనిలధరాంబరాంబువులు ♦ హవ్యవహుండును నేకరూపతం
గన బహుళాంధకారమును ♦ గన్గొన సాధ్యము గానియట్లు నిం
డిన నటఁ బార్థివాకృతులు ♦ నీరభవంబులు దివ్యముల్ జలా
ఖ్యను వెలుఁగొందె; నేక మగు♦నర్ణవ మయ్యె మునీంద్ర, యంతయున్. 63

తే. భస్మరూపంబు నొంది ప్ర♦భావిశేష, కలన వెలుఁగొందుచుండును ♦ గాన నద్ది
యాఖ్యఁగాంచె సంభస్సని ♦ యఖిలహాని, సమ్మతం బిద్దియై తగు ♦ సాధువర్య.

తే. అరయ నానాత్వశీఘ్రంబు♦లందు నొప్పు
"నర" యనెడుధాతు వక్కాల♦మందు శీఘ్ర
తను వెలంగనికారణ♦మున జలంబు

లవని నరము లనంబడు ♦ నం చెఱుఁగుము. 65

చ. సరసిజయోని కాదివస ♦ సమ్మితకాలము రాత్రి పోల్చు నా
తరుణము నీరరాశి యయి ♦ తద్దయుఁ జూడఁగ నొప్పు నోమునీ
శ్వర, యపు డెల్లకార్యములఁ ♦ బాసి ప్రజాపతి యోగనిద్రతోఁ
గరము ప్రమోద మందుచుఁ ద ♦ గంగ సుఖించుచు నుండు నంతటన్. 66

తే. వేయియుగములు వ్యాపార ♦ విరహితమునఁ
గడపి పరమేష్ఠి వేయి యా ♦ కన్ను లన్ని
శిరము లన్నియె పాదముల్ ♦ చెలఁగ వేయు
బాహువులు పోల్పు మీఱఁగాఁ ♦ బ్రబలు నపుడు. 67

వ. మఱియు నమ్మహాపురుషుండు వేదమయుండును, సకలప్రజానాయకుండును, నాదిత్యవర్ణుండును, సకలభువనరక్షకుండును, నపూర్వుండు, నేకంబును, హిరణ్యగర్భుండును నని చెప్పంబడు. చతుర్యుగసహస్రాంతంబున సర్వప్రపంచంబు సలిలమయం బగుటయు శయనేచ్ఛచే సృష్టి యొనరింప దలంపక శయనించు. సప్తమహర్షులు తపోలబ్ధనేత్రులయి సకలలోకంబులను గాంతురు. మఱియు నారాత్రికాలంబున హిరణ్యగర్భునిం జూతురు. ఆపరమేశ్వరుండు లీలమెయి లోకంబులం బుట్టించి కల్పాంతంబున సంహరించి యాత్మధ్యానపరాయణుం డై యుండు. సకలంబు నాకర్షించి స్వాత్మలీనంబుఁ గావించి యామహాంధకారంబు నందు శయనించి యుండు మెండియు. 68

ఉ. యామిని యీగతిఁ గడువ ♦ నంతఁ బ్రబుద్ధుఁడు నై విరాట్టు లీ
లామయుఁ డై సృజించుచు ని ♦ లాస్థలి ముందటియట్లు నిల్పఁగాఁ
దా మది నిల్పు సృష్టి యిది ♦ తాని విలాసము మాని యుండుఁబో
యోమునివర్య, కాల మది ♦ యొప్పు లయాహ్వయమంచు నెన్నదీ. 69

చ. వినుమిఁక మీఁదివార్త మది ♦ వేడుకఁ బుట్టఁగఁ జేయు నిట్లు మే
దిని యనలప్రదగ్ధ యయి ♦ తీవ్రగతిఁ లయ మొంద దేవమా
నినికర మెల్ల దివ్యము వి ♦ నిర్మలకాంతియుతంబు నై చెలం
గినపద మందుఁ బొల్చిరి స్వ ♦ కీర్తి చెలంగుచునుండ నంతటన్. 70

ఆ. నరకభూవరాశి ♦ నిరతంబుఁ బడియున్న, వార లెల్ల ధూత ♦ పాపు లగుచు
దేవదేవునందు ♦ స్థితి గాంచి యంతట, సృష్టిచేయ బ్రహ్మ ♦ యెంచుటయును. 71

క. జననం బందుదు రమరులు, మనువులు మౌనివరు లెల్ల ♦ మనుజులు నరయన్
మునినాథ, నాల్గువిధముల, జనియించినవారి కెల్ల ♦ జాతు ధ్రువం బా. 72

క. జననము మృత్యువు ప్రాణుల,కు నైజ మగుఁ దీవ్రరుచికి ♦ క్షోణి నుదయమ
ట్లనువుగ నస్తమయంబును, గనఁబడు నటు చిత్ర మేమి ♦ కల దిచ్చోటన్. 73

వ. ఆభూతసంప్లవంబు గలుగుటవలన భవంబు సంసారం బనంబడు. సకలభూతంబులు సృష్టియందు జననంబును, బ్రళయంబున లయంబును బొందుచుండు. ప్రతికల్పంబున నిట్లె యగుచుండు. పగటియందు సృష్టియు రాత్రియందు లయంబును బొంది, బ్రహ్మయందు భూతంబు లెల్ల లీనంబు లగుచుండుఁ గావున. 74

చ. అతఁడె సమస్తభూతముల ♦ నాది సృజించిన తండ్రి యాతఁడే
ప్రతిఘనకల్పమందు సచ♦రంబుఁ జరంబు సృజించు చుండు న
ప్రతిమనిజప్రభావుఁడు ని♦రంజనుఁ డొక్కఁడె వ్యక్త మౌచు శా
శ్వతుఁ డయి వ్యక్తముం గనక ♦ భాసిలు చుండు ననంతరూపుఁ డై. 75

సీ. తొలుదొల్త నమ్మహా♦త్మునిచే జలంబులు సృజియింపఁగాఁ బడి ♦ క్షితితలమున
లీనంబు లై యుండి ♦ మానితగతి నుద్భవిల్లి భూమిని మ్రింగి ♦ వెలయుచుండు
నట్లు శుభాశుభ ♦ మైనకర్మవశంబునఁ మనుష్యులు పుట్టి ♦ నాశమంది
యాతని యుదరంబు ♦ నందె వర్తిలుచుంద్రు దేహాంతరంబు లం♦ది రవిగతిని

తే. వైకిఁ గ్రిందికిఁ దిరుగుచు ♦ వెలయు చుందు
రితరదేవతలుఁ సిద్ధు ♦ లెల్లమనువు
లమరపురియందు నివసించు ♦ నట్టి సురలు
నతనియానతిఁ దలఁ దాల్తు ♦ రన్వహంబు. 76

క. అతఁ డాత్మఁ భావించిన, స్థితిఁ గనుచుండు రలదేవ♦దేవుం డగున
చ్యుతుఁ డూరకున్న మృతు లయి, గతి యేది యడంగువారు ♦ ఘనమునివర్యా.

వ. ఇంక నాభూతసంప్లవం బగుకాలంబు తెలియం గఱింగించెద. గతాగతమన్వంతరంబులవిధంబు ముందె తెలిపియున్నాఁడఁ గదా, పదునలువురు మనువులు వర్తిల్లుకాలంబు బ్రహ్మ కొక్కయహ స్సనంబడు. వేయిమహాయుగంబు లాయహాన్సున వర్తిల్లు. కాలవిభాగంబు తెలియంగు వినుండు. నిమేషమాత్రతుల్యకాలంబు క్షణం బనంబడు. అవ్వి పంచదశసంఖ్య లైనఁ గాష్ఠ యనంబడు. అవ్వి పదునేనైన లవకాలం బనంబడు. ముప్పదిలవ లొక్కకల యనంబడు. అవ్వి ముప్పదైన నొక్కముహూర్తం బగు. ముప్పదిముహూర్తంబు లొక్కయహోరాత్రం బగు. చంద్రాదిత్యులగతికాలవిధం బెట్టు లనినఁ బంచదశనిమేషకాలంబులు కాష్ఠ యనుసంజ్ఞ నొందు. అవ్వి ముప్పదియైనఁ గల యనం దనరు. ముప్పది

కల యొక్కముహూర్తంబు. మాగధు లిక్కాలప్రమాణంబును జలప్రస్థంబున నెఱుంగుదురు. హేమమాషంబుల వివరంబులు నాలు గొనరించి యావివరంబు లంగుళప్రమాణంబుగా నలవరించి యాప్రస్థంబును జలంబుల నుంచవలయు. ఆప్రస్థంబు నీట మునుంగునంతకాలంబు నాళిక యనం బడు. ద్వినాళిక లైన నొక్కముహూర్తంబు. అహోరాత్రంబులయం దీముహూర్తంబులు తుల్యలక్షణంబు లై యుండు. కల లాఱునూఱు లైన నొక్కమానుషాహ స్సని యెఱుంగ వలయు. సంవత్సరం బను నది పావనమానంబున వ్యవహరింపఁబడు మానుషం బని యెఱుంగఁ దగు. ఇది దివ్యాహోరాత్రంబు. మానర్త్వయనముఖకాలంబు లహోరాత్రసంఖ్యచే బ్రహ్మాహోరాత్రంబు నిర్ణయింపఁ దగు నని సూతుండు చెప్పిన విని మహర్షులు విస్మయంబునం బొదలి సంఖ్యాజ్ఞానంబు నెఱుంగఁ గోరి యిట్లనిరి. 78

బ్రహ్మాహఃపరిమాణము.

చ. సరసిజసూతి లోకదిన♦సంగతకాలము మర్త్యమానవ
త్సరపరిమాణరూపమున ♦ సంగ్రహరీతి వచింపుమా కృపా
కర, పవమాన, యంచు ముని♦కాంతులు వేఁడినఁ జెప్ప నాతఁ డ
వ్వరుస వచించెదన్ వినుఁడు ♦ వారక సంతతతృప్తి నిచ్చెడున్. 79

తే. అనుచు సూతుండు మునులకు ♦ ననియె నిట్లు
మౌను లడిగిన దయఁ బవ♦మానుఁ డనియె
మానుషం బయి చెలువారు ♦ మానమునను
బ్రహ్మ దినమానమును దెల్పు♦వాఁడ నిపుడు. 80

వ. నన్నూటముప్పదిరెండుకోట్ల సంవత్సరంబులును, నూటయెనుబదితొమ్మిది వేలును, మఱియు నశీతిసహస్రంబులు నైన నొక్కదినమానంబు బ్రహ్మలోకంబునం దగు. అవ్వే ళది యాభూతసంప్లవం బనం దగియుండు. సూర్యప్రతప్తతీవ్రరశ్మిప్రదగ్ధంబు లై లోకంబులు చెడ నాల్గువిధంబులుగ నలరు మానవులు మహాభూతంబులయం దడఁగి యుండురు మఱియు, 81

చ. సలిలము లందు లీన మగు ♦ స్థావరజంగమసృష్టి యంతయున్;
జలరుహసూతి యంతట సు♦శాంతత నూల్కొని యుండు; లోకముల్
జ్వలనమరీచిరాశిఁ బడి ♦ చయ్యన మండి నశించు నంతటన్

వెలయఁ దమస్సులోకపతి ♦ విశ్వము నంతటఁ దాన వెల్గెడున్. 82
తే. అప్పు డేకార్ణవం బయి ♦ యలరు నదియె
వ్యక్తమున కాదియౌ జగ♦న్నాయకుండు
మరల సృష్టిని జేయంగ ♦ మదిఁ దలంచు
నప్పు డదియె యహస్సని ♦ యెఱుఁగఁదగును. 83
క. భూతప్రాదుర్భావము, భూతాళివినాశనంబుఁ ♦ బొదలుట వలనన్
ఖ్యాతిం గనియెం గాలము, భూతాంతక మనఁగ సుజన♦పూజ్యం బగుచున్. 84
సీ. మూఁడులోకంబుల♦మొనయు నక్షత్రంబులు చరములు ధ్రువములు♦చచ్చుఁగాన
నాభూతసంప్లవా♦హ్వయ్య మనఁ దగియుండుఁ గాలంబు వినుఁ డింకఁ♦గాలనియతి
వర్తమానాతీత ♦ భావికాలికు లగు ప్రజలు పరార్థమై ♦ పరఁగునట్టి
కాలంబునందుం ద్రు ♦ కమలగర్భుఁడు పరార్థద్వయకాలంబు♦దనుక బ్రదుకు
తే. నతనియాయుఃప్రమాణంబు ♦ నబ్దమాన
పతుదినములఁ బోలుపారుఁ ♦ బరుఁ డతండు
బ్రదుకు ద్విపరార్థకాలంబు ♦ బ్రహ్మ యడఁగ
సకలభూతంబులు నశించు ♦ జగములు చెడు. 85
చ. అనిలుఁడు తీవ్ర వేగతి ని♦జాద్భుతశక్తి చెలంగ వీవఁ జ
య్యనఁ గరదీపికావితతి ♦ యాఱినమాడ్కి నిజాయురంతమం
దునఁ బరమేష్ఠి మృత్యువును ♦ నూనముగాఁ గను నంత సృష్టి యె
ల్లను జెడు నీశుఁ డొక్కఁడె వి♦లాసముఁ బాయక వెల్గు స్వేచ్ఛఁగా. 86
వ. ఇద్ది బ్రహ్మాయుఃప్రమాణంబును దదాయుఃపరిమాణంబు నని యెఱుంగఁ దగు. గుణసామ్యంబు ప్రళయహేతువు. గుణవ్యత్యయంబు సృష్టిహేతువు. మునీంద్రులారా, మీ ప్రశ్నంబునకుఁ దగిన ట్లుత్తరం బిచ్చితి. ఇంక నేమి వినఁగోరెదరో యెఱింగింపుఁడు. ఎవ్వరేని యీకాలప్రకథనంబును మనంబున ధరింతురో యెవరు శ్రద్ధమై శ్రవణపుటపేయంబుఁ గావింతురో వారు సకలసిద్ధులం గాంతు రని మఱియు నిట్లనియె. 87

భూరాదిలోకప్రశంస.

చ. మరుదధినాయకుండు బహు♦మానము మీఱఁగ మౌనిపుంగవో
త్కరమును గాంచి యిట్లనియెఁ ♦ గాలము తీఱిన భూతలంబుపై
నరు లపు డుండఁ జాలక వి♦నాశన మియ్యది సృష్టి కంచు ని
ర్జరవరు లుండుచోటికి వె♦సం జన నెంతురు సూక్ష్మరూపులై. 88

క. హతశేషు లైనసుర లిటు, గతి యేది సమస్తదేవ ♦ కాంతులతోఁడ౯
బ్రతిలేనిమహర్లోకము, గతి యని యోజించి చాల ♦ కాలం బచటన్. 89

క. నివసింతు రల్ల మనువులు, దివిజులుఁ బితరులును మునులు ♦ దేవాధిపులు౯
బ్రవిమల మాలోకంబున, వివిధాకారముల నుంద్రు ♦ వేడుకతోడన్. 90

ఉ. అచ్చట విప్రభూభుజులు ♦ నర్యజనుల్ సుగుణాలయుల్ తగ౯
ముచ్చట మీఱ నుందురు ప్ర♦మోదము లేకయె యుండ రెవ్వ రా
నచ్చరితుల్ తపోబలము ♦ శాంతము భూషలు గాఁగ నొప్పుచుం
ద్రచ్చట గర్వయుక్తమతు ♦ లర్హులు గారు వసింప నంతయున్. 91

చ. స్మృతులు వచించినట్టి ఫల♦సిద్ధిదధర్మము వీడ కాశ్రమో
చితనియమంబులం దవిలి ♦ సిద్ధసురావళిఁ గూడి యుందు రో
క్షితిసురులార, యంతమును ♦ జెందమి యమ్మను వంతదాఁక ని
ర్జితభవతాపు లై యనినఁ ♦ జెచ్చెలి మానులు పల్కి రివ్విధిన్. 92

క. అనిలేశ, మహర్లోకం, బని యెది వివక్షింపఁబడియె ♦ నం దేల సురల్
మనుజాదులు నివసించిరి, జనలోకాదుల వసింపఁ ♦ జనరొకో చెపుమా. 93

చ. అన విని గంధవాహుఁడు య♦థార్థము వారికిఁ జెప్పువేడుక౯
మునివరులార, లోకముల ♦ మూలము మీకు వచింతు నంచు ని
ట్లనియెఁ జతుర్దశస్థలము ♦ లర్హము లంచు మహర్షు లెంచిరో
చను నవి లోకనామముల ♦ నర్వమనుష్యనివాసయోగ్యతన్. 94

తే. అవి కృతాకృతసంజ్ఞల ♦ నలరు నందు
సత్యలోకాంతభూరాది ♦ సప్తలోక
ములు కృతాఖ్యంబు లగు నేడు ♦ చెలఁగు నకృత
ము లనుసంజ్ఞను దద్భంగిఁ ♦ దెలియ వలతు. 95

తే. స్థానిసంయుక్తి నలరెడు ♦ స్థానములు కృ
తాఖ్యములు; భూమి దివ్యంబు ♦ నంతరిక్ష
మును మహర్లోక మను నాలు♦గును జెలంగు
చుండు నావర్ణకాఖ్యల ♦ నొప్పు మెఱయ. 96

చ. అతిశయముగ౯ ధ్రువంబు నను ♦ నవ్వి తగం గలుగు౯ దలంప నీ
క్షితిముఖసత్పదంబులకుఁ ♦ జెందఁగ నేర న వంచుఁ బండిత
ప్రతతి వచించె; స్థానములు ♦ భాసిలు నెవ్వి నిమిత్తత౯ లయో
ద్ధతిఁ గను నంత దాఁకఁ దగుఁ ♦ దత్పదముల్ లయ మింత లేకయే. 97

తే. జనతపస్సత్యనామక ♦ స్థానములు చె
లంగు నేకాంతికాహ్వయములఁ మహాప్ర
ళయమునఁ జెడకుండు నయ్యవి ♦ లక్షణముల
వీని కెఱిఁగించితిని మీఁద ♦ వినుఁడు మీరు. 98

సీ. వ్యక్తలోకంబుల ♦ వరుస నెఱింగింతు భూలోకమాది యై ♦ పొలుచు భువము
నవల స్వర్లోకంబు ♦ నవల మహర్లోక మంతట జనలోక ♦ మవలఁ దపము
దానికి నవల సత్యం బనులోకమ్ము నలరారు నద్దాని ♦ కవలఁ జూడ
నాగి నిరాలోక మై ♦ యొప్పు నిర్విధి నేడులోకంబు లలరారుఁ ♦ బ్రాకటముగ
తే. వ్యాహృతుల నాది భూశబ్ద ♦ మదియె తనరు
చుండు భూలోక మన భువ ♦ మొప్పుచుండు
వ్యాహృతులలో ద్వితీయ మై ♦ యందువలన
నంతరిక్షంబు జనియించె ♦ నవ్వలఁ దగ. 99

వ. వ్యాహృతివలన స్వర్గలోకంబు జనియించె నిట్లు వ్యాహృతిత్రితయంబువలన బ్రహ్మదేవుండు లోకంబుల నిర్మించె. మఱియు భూలోకంబు పార్థివంబు. స్వర్గంబు దివం బనునామాంతరంబునం దగు నని పురాణంబు లుద్ఘోషించు. భూశబ్ద వ్యాహృతికధిపతి యగ్ని యగు. భువం బనుదాని కధిపతి వాయు వగు. స్వర్వ్యాహృతికి సూర్యుండు. వెండియు మహాఖ్యవ్యాహృతివలన మహర్లోకంబు జనియించె. వినివృత్తాధికారు లగుదేవత లామహర్లోకంబున క్షయంబు నొందుదురు. 100

మ. జనలోకం బది పంచమం బయి తగుఁ ♦ స్వాయంభువుం డాది యా
జను లచ్చోట జనించి రందునఁగదా ♦ సంభావితం బయ్యెఁ దా
జనలోకం బని తత్ప్రభాఖ్యలు పుర♦స్తాత్కీర్తితంబుల్ గదా
మునిచూడామణులార, యాజన జగ♦మ్ముఁ విస్తరింతుం దగన్. 101

తే. కల్పమున లోకతతు లెల్ల ♦ కల్పితంబు
లయ్యె నప్పుడ తపము వి♦ఖ్యాత మయ్యె
నందుఁ దగిరి వనత్కుమా♦రాదు లూర్ధ్వ
రేతసులు గానఁ దపమని ♦ ఖ్యాతిఁ గాంచె. 102

తే. మఱి తపోభావితాత్ము లా ♦ మాను లందు
నుండు రటుగానఁ దప మని ♦ యొందెఁ గీర్తి
సత్య మనునది బ్రహ్మవా♦చకము భాస్వ

రంబు నత్యాఖ్య మైనలోకంబు నదియె. 103

క. అది నత్తామాత్రం బగు, నది న _ప్తమలోక మనఁగ • నలరుచు నుండుఁ
గుదియించుఁ బాప నంతతి, నది యనమానప్రభావ • మై విలసిల్లున్. 104

వ. గంధర్వాప్సరోయక్షరాక్షసగుహ్యకపిశాచనాగాదులు స్వర్లోకమున నివసింతు రు. రుద్రమరుదశ్విప్రముఖు లనికేతను లై యంతరిక్షంబున నివసింతురు. ఆది త్యులు, ఋభు, విశ్వేదేవసాధ్యపితృప్రముఖులు భువర్లోకంబునందె నివసించు వారు. వీరె తారాగ్రహస్థానంబున నివసించువా రని యెఱుంగవలయు. చా క్షుషమన్వంతరంబుదనుక నుండు శుక్రాదులు మహర్లోకంబునందుఁ గల్పాం తమువఱకు నివసింతురు. భూలోకంబుల మొదలు స _ప్తలోకంబుల సప్తాదిత్యులు దహింతురు. మరీచి, కశ్యప, దక్ష, ఆంగిరో, భృగు, పుల _స్త్య, పులహ, క్రతు ప్రభృతులు ప్రజాధిపతులు, మహర్లోకంబునంద నివసించి యుందురు. మహ ర్లోకంబునం దూర్ధ్వరేతసులు, నిరహంకారులు, మమకారశూన్యులు నివసిం పఁదగియుందురు. ఋభుసనత్కుమారాదు లగుతపోధనులు సర్వమన్వంతరం బులయందును బునరావృత్తిహేతువు లయి యోగతపస్సత్త్వంబు లలర సప్త మలోకంబున నివసింతురు. స _ప్తమం బగుసత్యలోకంబును బొందినవారు మరల రా రని యెఱుంగవలయు. 105

చ. శతధృతిలోక మప్రతిమ • స _త్త్వయుతం బగు దాని సాటి లే
దతిశయ మింక లే దనుట • యద్భుతమే; పృథివీతలంబు పై
ద్యుతినిధిమండలంబువఱ • కుండెడుభాగమె యంతరిక్ష మా
మతివిభవంబుచే నలరు • మానులు దాని భువం బటం ద్రహా! 106

—— భూలోకాదుల నుండువారి సిద్ధులు. ——

చ. ధ్రువరవిమండలాంతరము • రూఢిగ స్వర్గ మటందు రద్దియే
దివ మను పేర నొప్పు; ధ్రువ•దివ్యపదంబును దాఁటి పోవఁగా
నువిమలభవ్యతేజమున • శోభిలు నాజరలోక మంతే దాఁ
క వఱలుభాగమే వరఁగు • గాథతపోలనమానసంయుతిన్. 107

వ. ఆభాగంబే మహర్లోకం బనం బరఁగు. స _ప్తలోకంబులతెఱంగుఁ దెలిపితి నింకఁ దల్లోకసిద్ధులం దెలుపువాఁడ నాలకింపుం డని సూతుండు. 108

ఉ. ఎలమిని భూమియందు వసియించెడుమానవు లన్నదమల్ రసా
త్తులు; భువమందు స్వర్గమునఁ • దోఁచునుకో _త్తము లెల్ల సోమపుల్
కలుషవిహీను లాఖ్యవులు • గాఁగ నెనంగుదు రందుమీఁదుగా

వెలసెదునిర్జరుల్ విమల♦వృత్తులు మానససిద్ధి వారి కా. 109

క. వినుఁడు మహర్లోకం బన, జనునాస్థానంబె యందు ♦ సత్యము ఘన మై
తనరు మఱి పంచలక్షణ, మునఁ దగుఁ దత్సిద్ధి యెపుడు ♦ మోదప్రద మై. 110

చ. మనమున నెద్దిగోరిన స♦మానుమశక్తి చెలంగ నప్పుడే
జననము నంది వారలకు ♦ సంతస మిచ్చుఁ దదీయసిద్ధి; వా
రనితరసాధ్యు లై దివిజు♦ లై క్రతుపంక్తిఁ బరప్పరంబుఁ దృ
ప్తిని గనుచుంద్రు తేజమున ♦ వెల్గుదు రుజ్జ్వలపావకాకృతిన్. 111

వ. భూతభవిష్యద్వర్తమానదేవగణంబులకు నీరీతిఁ దల్లోకంబున సిద్ధి మానసికం బై యుండు నని యెఱుంగవలయు. వారెల్ల వినివృత్తాధికారు లై తపోవిరాజితు లై యుందురు. మఱియు వా రన్యోన్యంబు తపశ్శక్తినహాయకరు లై యలరుచుందురు. భూరాది మహర్లోకంబువఱకుఁ గల భేదంబు లెఱింగించితి. ఈ విషయంబునఁ బూర్వము వాయుదేవుండు మునులకుం దెలిపిన విశేషంబు మీ కెఱింగించెద. మరీచి కశ్యప, దక్ష, వసి, ష్ఠాంగిరో, భృగు, పులస్త్య, పులహ, క్రతుముఖమహర్షులు బ్రహ్మమానసపుత్త్రులు. వీరెల్లఁ బరమేష్ఠి యనుమతంబునఁ బ్రజాసర్గం బొనరించి జనలోకంబున వసియింతురు. మఱియుఁ గల్పదాహంబున భూరాదిచతుర్లోకంబులు సంవర్తకాగ్నిశిఖావ్యావృతంబు లగుడు యామాదిదేవగణంబులు మహర్లోకంబునుండి జనలోకంబు నాశ్రయించు. 112

మ. జనలోకంబున నుండు జీవులు సుమా♦త్మభ్రాజితాంగుల్ తపో
ఘనులుఁ శాంతులు నాదు రచ్చటికి నేఁ♦గం జాలువా రెల్ల మా
త్రిని జ్ఞానంబున నొక్కరీతిగనె వ♦ర్తింపంగ శక్తుల్ గదా
మునిశీతద్యుతులార, వారిచరితం♦బుల్ చెప్పఁ జిత్రంబు లౌ. 113

తే. రాత్రి గడువంగ నంతఁ బ♦రాత్పరుండు, సృష్టిచేయంగఁ దలఁప ముం♦దెట్లు గలిగి
రట్లె జనలోకమునయున్న♦యమరముఖ్యు, లలరుచుందురు క్షితిపై న♦హార్యభూతి.

క. సురలు సురలందు మానులు, గురుతర మునికులమునందుఁ ♦ గోరిక మీఱం
బరఁగుదురు వారిలో ముగ్గురు జన్మమునొందకుంద్రు ♦ కుంభిని యందున్. 115

ఉ. తక్కిన దేవవర్యులు ము♦నంబునఁ బుట్టుచు ధర్మపద్ధతుల్
చక్కఁగ భూమిపై నిలువఁ♦జాలిన చందమునన్ స్వశక్తి పెం
పెక్కఁగ నిల్పి వేసరక ♦ యాకరణిన్ దశవారముల్ జనిన్
మక్కువఁ గొంచి జ్ఞానము స♦మంచితరీతిని బొంది యుంతటన్. 116

చ. తను పతిచంచలంబు గన ♦ దారసుతాదులు నస్థిరుల్ గదా

యని మది నిశ్చయించి ధ్రువ • మైనపదంబును బొందఁ గోరి లో
కనిచయసంస్థితిఁ వదలి • జ్ఞానబలంబున ముక్తి గాంతు రి
మ్మునులును ధర్మవృద్ధి కయి • ముక్తిని గోరక యుంద్రు భూస్థలిన్. 117

వ. ధర్మరక్షణంబె తమకుం బ్రధానకార్యం బని భావించి సర్వస్థానంబుల నావరించి దేవర్షి మానుషత్వంబులం గాంచి వర్తింతురు. దేవగణంబులు దశవారంబులు జన్మించి వినివృత్తవృత్తులై వైరాజపదంబులం బొంది దశకల్పంబు లందుండి బ్రహ్మలోకంబునకుం జని యుండె యున్నవారినామాదులు వర్ణింప నశక్యంబులై యుండు. 118

ఉ. కాల మనాది యై తనరుఁ • గావున నిన్ని గతించెఁ గల్పముల్
గ్రాలెడు. నిప్పు డిన్నవది • కల్పము లిన్ని యిఁకం దెలంగఁగాఁ
జాలు నటంచు మీయెదుట • సత్యముగా వివరించి చెప్పఁగాఁ
జాల మునీంద్రులార, యిది • సత్య మటంచుఁ దలంపుఁడీ తగన్. 119

తే. తెలిసినంత వచించితి • దివ్యచరిత
మింక విన నేమి గోరెద • రెలమిఁ జెప్పుఁ
డన్న సంశయచిత్తులై • యమ్మునీంద్రు
లమలవిజ్ఞాననిధిసూతు • నభినుతించి. 120

చ. నిరుపమయోగనిష్ఠఁ దగి • నిర్మలచిత్తమునన్ వెలుంగు నూ
త, రహితతాప, యాగురుప•దంబున దేవవరుల్ మునీంద్రు లే
కరణి వసించిరో విహిత•కాములు గాఁ దగు వారి కార్యయం
బరయఁగ నెద్దియో చెపుమ • యావిధమంతయు మాకుఁ దృప్తిగన్. 121

ఆ. ఎంతకాలముండి • రెట్టి బలంబునఁ, గ్రాలి రనిన మాని•కాంతులఁ గని
సూతుఁ డిట్లు లనియె • నోతత్త్వవిదులార, వినుఁడు వారిచరిత • వీను లలర.

చ. సరసిజనాభి లోకమున • సర్వవిభుం బరిశుద్ధచిత్తు న
తురు విధిఁ గూడి యెంతయును • సంతస మొందుచు సౌఖ్యరీతిగా
జరపిరి కల్పముల్ పదియు•జాతరుజల్ పరితాపవర్జితుల్
వరదులు నాచు నూత్నతర•వస్త్రములం దనరారి యెంతయున్. 123

మ. ఘనతేజోయుతులై నవారలకు సం•కల్పంబునం గోరికల్
తనరుం భూతము దోఁచకుండు సుఖసం•తానంబు చేకూరు నిం
తని వర్ణింతు మునీంద్రులార, స్తుతిక•ర్హం బై సస్థానం బదే
యని చెప్పం దగియుండుఁ జూండి; యొకనాఁ • డందున్న మానుల్ తమిన్. 124

వ. ఒక్కచోఁ గూడియుండ సనత్కుమారాదులు దీర్ఘంబుగ నాలోచించి. 125

తే. ప్రణవరూపంబు భవ్యంబు ♦ బ్రహ్మవసతి, యై వెలుంగుచు సనమాన ♦ మగుచుఁ దనరు
ముక్తిపదమును వేగమె ♦ పొందఁ దగును, శాశ్వతం బద్దియే యోగ ♦ సాధనంబు.

క. అని తలఁచి ధ్యానయోగం, బున నచ్చటి కేఁగి శాంత ♦ బుద్ధులు నగుచున్
ఘనతేజోయుతు లగుచు న, పునరావృత్తికమటన్న ♦ పూన్కి వసింపన్. 127

తే. దుర్లభానంద మచ్చటఁ ♦ దోఁచె భావ, నామయంబయి దానియం ♦ దా మహాత్ము
లలరుచుండిరి యాస్థాన ♦ మందునుండి, పొందిరమృతత్వమును మహా ♦ పురుషులార.

సీ. అమృతత్వమును బొంది ♦ రమ్మహాను లెచ్చట నదియె శాశ్వతమైన ♦ యట్టిలోక
మంచు నందురు ప్రణ♦హాకారు లై శుద్ధ బుద్ధు లై యద్వంద్వ ♦ బద్ధు లగుచు
భావత్రయరహితు ♦ లై పరదానైకదక్షు లై యాధిప ♦ త్యంబు దక్క
నన్నింటఁ బరమేష్ఠి ♦ కనురూపు లై ప్రభావవిజయవైరాగ్య ♦ వసతిభూతి

ఆ. ముఖములందు సమత ♦ మునుకొని చెప్పంగ
నలవి గానియట్టు ♦ లలరు చుండ్రు
మరల రారు వారు ♦ మాటలు పెక్కేల
యవ్యయపదమందు ♦ నలరుచుంట. 129

వ. బ్రహ్మప్రళయంబు రాఁగ నవ్యక్తతత్త్వంబున నంతర్భూతు లై తన్మయు లై యుందు వా రని యెఱుంగవలయు. అమృతంబు, శుక్రంబు, నిత్య, మ్మతీయం, బవ్యయంబు నగు సనాతన బ్రహ్మతత్త్వంబును దేవతలు, ఋషులు నుపాసింతురు. కరణీయంబులు వారి కందు లే వని యెఱుంగుదురు కదా. ఈలోకంబునఁ జిరకాలముండి కర్మంబుల భగవదర్పణంబు చేసి కర్మఫలాపేక్షులుగాక శరీరంబుల వదలి యమృతత్వంబు నొందిన వారిచరిత్ర మిట్టిద. రాగంబును వదలి, క్రోధంబును జయించి, మోహంబును వీడి, యథార్థవాదు లై, శాంతమూర్తు లై, ప్రణిహితాత్ము లై భూతదయగలిగి నిస్సంగు లై యింద్రియంబులకు లోఁబడక పరిశుద్ధు లగువారు బ్రహ్మసాయుజ్యంబు నొందువారలు. 130
మఱియు.

సంఖ్యాస్థాన నిర్ణయము.

ఆ. కోర్కి యింతలేక ♦ కోరి తపంబుల, వలనఁ బాపజాల ♦ ముల దహించి
వెలయువారు సౌఖ్య ♦ వృత్తిని గనునట్టి, పదవి నొంది మరలు ♦ వారు గారు. 131

క. ఇరుదెఱఁగుల నమృతం బనఁ, బరఁగెడులోకంబు వెలయు ♦ బ్రహ్మాహ్వయ మై
చేరరాని దద్ది చొచ్చిన, మరలుట లే దందు నున్న ♦ మాన్యుల కెపుడున్. 132

వ. అని పలుకుటయు సూతుంగాంచి శాంశపాయనిప్రభృతులు మహాత్మా, పరం బనుసంఖ్యకును బరార్థసంఖ్యకును లక్షణంబుల నెఱింగింపుము. విన వేడుక యయ్యె నని యడుగుటయు నక్కథకుండు. 133

చ. వినఁ దగు నిద్ది ప్రశ్న మిది ◆ వేడుక నిచ్చ నెఱుంగఁ జెప్పెదఁ
వినుఁడు పదింటిచే శతముఁ ◆ జెందిన సంఖ్యసహస్రమౌను దా
నిని దశసంఖ్యచేతన గు◆ణించిన నా నయుతంబు వేయిసం
ఖ్యను దగ నూటఁ జెంప నియు◆తాహ్వయ మద్దియె లక్ష నాఁ దగుఁ. 134

ఆ. అదిపదింటఁ జెంప ◆ నగుఁ బ్రయుతాఖ్యంబు, దాని నట్లచేయఁ ◆ దనరుఁ గోటి
కోటిదశకమైనఁ ◆ గొమరారు నర్బుద, మబ్జ కోటిశతక ◆ మబ్జ మగును. 135

సీ. వేయికోటులు ఖర్వ◆విఖ్యాతినిం గాంచుఁ గోటిసహస్రముల్ ◆ గోరి దశగు
ణమును గావింప హి◆తముగ నిఖర్వమౌ శతకోటిసాహస్ర◆సంఖ్య శంకు
వగు; వేయికోట్లు స◆హస్రసంఖ్య గుణింపఁ బద్మనామక మనఁ◆బరఁగు; నయుత
కోటులుపదిచేత ◆ గుణియింపఁ దత్సంఖ్య; యలరుసముద్రాహ్వ◆యమునమఱియు
తే. నియుతకోటిసహస్రముల్ ◆నెగడునంత్య, మనఁగఁ; గోటిసహస్రమ్ము◆లక్లప్రయుత
గుణితములు నైనమధ్యాఖ్య◆కోవిదప్రకీర్తితం బగునద్దుగ ◆ మూర్తులార. 136

వ. కోటికోటిసహస్రంబులు పరార్థ మని చెప్పఁ బడు. ద్విగుణితపరార్థసంఖ్య పర మనునామంబునఁ దనరు. పరసంఖ్యశతగుణితం బైనఁ బరిభ్రమం బనందగు. అది సహస్రగుణితం బైనఁ బరిపద్మకం బని చెప్ప నొప్పు. ఇట్లయుతనియుతప్రయుతార్బుదన్యర్బుదఖర్బుదఖర్వనిఖర్వశంకుపద్మసము, ద్రాంత్య మధ్యపరార్థం బు లనుపదునెనిమిదిస్థానంబులును సంఖ్యావిదులచే నియమింపంబడియె. శతాది స్థానంబులును బైవానితోఁ గలిసియుండు. కల్పసంఖ్యాప్రవర్తనంబునఁ బరార్థసంఖ్య బ్రహ్మకొఱకుఁ జెప్పంబడు. గతకాలం బెంత యగు నంత నింక బ్రహ్మయుర్దాయంబున జరగఁదగియుండు. కావున మీకుఁ బరపరార్థసంఖ్య లధికంబు లని యెఱింగించువాఁడ నెందు కనిన. 137

సీ. తపమువీర్యాయువ్య ◆ ధర్మవిద్యాశక్తి విభవధృతిజ్ఞాన ◆ వృత్తు లెల్ల
బ్రహ్మయుగాదె యెనంగుఁ ◆ బరతరంబుగ నంతకన్న నింకొక్కని◆యందు నుండ
వట్లుగావునఁ గాదె ◆ యాతండు పరుఁ డన నలరారు సంఖ్యచే ◆ నతఁడె పరుఁడు
తలఁపఁ దదర్థమే ◆ తనరుఁ బరార్థాఖ్య సంఖ్యయమగు బ్రహ్మ◆సత్త్వముఖ్య
తే. సుగుణజాలం బసంఖ్యేయ ◆ మగుఁ దదీయ
మహిమ లెల్లను జెప్ప నే◆మూఢ్కి శక్తి

యలరు మాబోంట్ల కొకమాట ♦ ననువదింతు
భక్తి యలరంగ వినుఁడు శ్రీవత్స లెనఁగు. 138

వ. వస్తుసముదాయం బొక్కచోటనుండ నారాశిని గణింప నశక్యం బిద్ది యసంఖ్యేయం బనం బడుం గదా. సికతాదులసంఖ్య యసాధ్యంబుగాదే. కావున సంఖ్య యనునది కాంత్రికం బని యెఱుంగుఁడు. ఈశ్వరునియందలి సుగుణంబుల వర్ణింప దివ్యదృష్టి గలవారలకుంగూడ నసాధ్యంబు. భగవంతుం డెల్ల పదార్థంబుల లెక్కింప నష్టుం డగు నని సూతుండు పలుకుటయు. 139

కమలవిలసితవృత్తము.

అన విని ముని లవు ♦ డతిశయభక్తిన్, గనుఁగొని మహితునిఁ ♦ గథకుని హర్షం
బునఁ గనుఁగొనలును ♦ మునుకొని కీలా, లనిచయము పడి నిలుపయిఁ జెలంగన్.

చ. తడఁబడుమాట లొప్పఁగ సదాగతి యవ్వల నేమి చెప్పెనో
వడి నెఱిఁగింపుమా యనిన ♦ వాయువు మౌనులు ప్రశ్నచేయఁగాఁ
గడు ననురాగ మొప్పఁగ సకల్మషగాఢత వచించె నిట్టు ల
వ్వడువునఁ జెప్పువాఁడ ముని ♦ బ్రహ్మమునీంద్రులు సంతసంబునన్. 141

తే. బ్రహ్మలోకం బదెంతదూరమున నలరు, యోజనంబులఁగొలువంగ ♦ నొప్పు నెంత
పరిమితిని; యోజనం బన ♦ నరయ నెంత, క్రోశపరిమితి యన నెంత ♦ రూఢిచెపుము.

క. విన వేడుకయ్యె ననఁగా, విని వాయువు భక్తి పెనయ ♦ వృద్ధి యలరఁగో
మునులం గని పలికెఁ గ్రమం,బున వచియింతున్ వినుండు ♦ పుణ్యద మిదియా.

— బ్రహ్మలోకవర్ణనము. —

సీ. అవ్యక్తముననుండి ♦ యలరె వ్యక్తం బది దశభాగములుగాఁగఁ ♦ దనరు స్థూల
మనఁబడు నద్ది భూతాదనాఁగ నీత్రితం బగుఁ జూండి మతియు ద♦శాధికంబు
పరిమాణమునఁ జెప్పఁ ♦ బడినఁ జిత్రం బగుఁ బరమాణు వను నది ♦ భావమునను
గ్రహియింపఁదగు సుసూక్ష్మం బగుదానిని బాహ్యదృష్టిఁ గనంగ ♦ వలనుపడదు

ఆ. భానురుచులు నీటఁ ♦ బర్వఁ దదంతర
మందు సూక్ష్మ మగుచు ♦ నమరు నద్ది
రజ మనంగఁబడును ♦ రాజిల్లునది పర
మాణు వనఁగ నదియె ♦ యల్ప మనఁగ. 144

క. పరమాణువు లెనిమిది యొక, పరి గూడిన నెంతొ యంత ♦ పరిమితిని గవీ
శ్వరులు త్రసరేణు వందురు, పరికీర్తిత మయ్యె నదియె ♦ పద్మరజమనన్. 145

ఆ. అవ్వి యెనిమిదైన ♦ నారథరేణున, మాఖ్య నవ్వె యెనిమి ♦ దలరె నేని

జగతిఁ బిలువఁ బడును ♦ నరసులచేత వా, లాగ్రమనుచు నోమ♦హర్షులార. 146

వ. అవ్వి యెనిమిది లిక్షాఖ్యంబునం దగు. లిక్షాష్టకంబు యూక యనం బడు. యూకాష్టకంబు యవసమాఖ్యం దనరు. యవాష్టకం బంగుళం బనం దగు. ద్వాదశాంగుళమితి, వితస్తి యనఁ గీర్తితం బయ్యె. అవి యిరువదియొకటియైన రత్ని యనం జను. అంగుళంబు లిరువదినాలుగైన హస్తం బగు. నలువదిరెండం గుళంబులు కిష్కు వను నామంబున నలరారు. తొంబదియాఱంగుళంబులు ధనువ్వను వినుతిం గాంచు. ధనుస్సంఖ్యయే గవ్యూతి సంఖ్యయం దుపయుక్తం బని యెఱుంగవలయు. 147

సీ. చాపదండములు రెం♦డేపారు నాళినా ముప్పదిచాపంబు ♦ లొప్పు నల్వ
మనఁ జాపదండంబు ♦ లొనరఁగ రెండువే లైన గవ్యూతినా♦మాంకిత మగు
యోజనం బన నొప్పు♦చుండు నష్టసహస్రచాపదండంబులు ♦ సంఖ్య లిట్లు
వెలయు నింక వచింపఁ ♦ గల యవియెల్లను యోజన మితి యని♦యొగి నెఱుంగుఁ

ఆ. డవ్వి వేయియైన ♦ నగు శక్రకోశాంత, రాహ్వయముగ నిట్టు ♦ లనువదించు
వారు సంఖ్యనెఱుఁగు ♦ పండితు లీరీతి, బ్రహ్మలోకమితిని ♦ రహివదింతు. 148

ఆ. ఒనర శతసహస్ర♦యోజనదూరంబు, నందు నలరుచుండు ♦ నర్కుఁ డవని
తలమునుండి; చంద్రుఁ ♦ డలరు నాపై నంత, దూరతలమునందుఁ ♦ దోఁచు పదవి.

సీ. చంద్రుని పైన న♦క్షత్రమండలమంత దూరమౌవదమునఁ ♦ దోఁచుచుండు
నింకఁ బైఁ జెప్పెడు ♦ నెల్లగ్రహంబుల మండలాంతరములు ♦ రెండువేల
శతములదూర మౌ ♦ సరణిని మఱియోజనపరిమాణంబున ♦ నాశరహిత
పదము లయ్యవి యని ♦ పల్కుదు రార్యులు తారాకృతులుగాఁగఁ ♦ దనరుఖేచ

ఆ. రాళియందుఁ గ్రింద ♦ నలరారుసౌమ్యుండు, వానిపైని శుక్రుఁ ♦ డౌను వాని
పైన భూమి తనయుఁ♦డౌ నంతకుం బైన, దేవగురుఁడు చాల ♦ దీప్తి నలరు. 150

క. సురగురునకుఁ బైన దివా, కరతనయుఁడు నమితలేక ♦ గాడ్పులు వతనిపై
నరయంగ, లక్షయోజన, పరిమితదూరమున మౌని ♦ పంక్తి వెలుంగున్. 151

క. మునివ ప్తకమ్మునకుఁ బై, ననయము ననమానమహిమ ♦ హరిస్వాంగముతోఁ
గనఁబడు ధ్రువుండు వానికిఁ, దనరుఁ దపోవిభవలబ్ధ♦తారాకృతియున్. 152

క. అతనికి మునులకు నంతర, మితి యోజననియుత మగ్గును ♦ మించు నట నతం
డతిశయశక్తిని నెల్లర, కతఁడే యాధారభూతుఁ ♦ డనఁ దగి యుండున్. 153

తే. భూమినుండి దివంబునఁ ♦ బొలుచుఖచర, ములకు నంతరభాగమ్ము ♦ దెలిపినాఁడ
నింక లోకత్రయంబును♦సుందరముగ, వెలయునని నిమ్మనంబులఁ ♦ దెలియవలయు.

వ. వర్ణాశ్రమధర్మంబు లిందుఁ బ్రవర్తిల్లు. ఊర్ధ్వలోకంబులు సకలదేవతాగణ
ములకు నాశ్రయంబులై వర్తిల్లు. త్రైలోక్యవృత్తాంత మిదియ. ఇంక ధ్రువో
పరిగతు లగువారి తెఱం గెఱింగించెద. 155

ఆ. ధ్రువునికంటెఁ బైని ♦ దోఁచు మహర్లోక, మందె కల్పవసతు ♦ లైనవార
లొగి వసింత్రు కోటి ♦ యోజనదూరంబు, నందుఁ జెలఁగు నద్ది ♦ యనదృశంబు.

సీ. ఒనర మహర్లోక ♦ మునకుఁ బై రెండుకోటులయోజనంబుల ♦ నలరుచుండు
జనలోకమందు ద ♦ క్షప్రభృతులు బ్రహ్మమానసపుత్త్రులు ♦ మానసీయు
లుందురు వారెల్ల ♦ నుగ్రతపస్సుల లోకసంగక్షణ ♦ లోలు రగుచుఁ
గూడియుందురు నాల్గు ♦ క్లోట్లయోజనముల, దూరతలమ్మునఁ ♦ దోఁచు నవల

తే. నదియె కాదె తపోలోక ♦ మనఁగ నొప్పు
నందు వైరాజనామకు ♦ లైనయట్టి
యమరులుందురు కల్పదా ♦ హంబు వారి
కంటఁ బడకుండు ఘనతపః ♦ కలితు లగుట. 157

— నరకముల ప్రకంప. —

క. అలరుఁ దపస్స్యములకుఁ, గలదూర మ్మాఱుకోట్లు ♦ గా నందుఁ దపం
బుల వెలుఁగుచుండ్రు; మృతి వా, రల కివ్విధిఁ గల్గు నది వి ♦ రాజితపదమా. 158

వ. అపునర్మారకం బనుపేర బ్రహ్మలోకంబు వెలుంగుఁగదా. ఎవ్వరు బ్రహ్మ
నుపాసింతు రట్టివారల కప్పదస్థితి గలుగు. కోటియేఁబదిలక్షలయోజనంబులు
బ్రహ్మలోకంబు పై బ్రహ్మాండంబువఱకుఁ గల యంతరప్రమాణంబు పదునా
లుగుకోట్ల యేఁబదియాఱులక్షలు ధ్రువునిమండలంబునుండి పుణ్యాత్ములు సం
చరించు ప్రదేశంబులు చెలంగు చుండు. అధోగతు లగుభూతంబుల గతిస్థానం
బు లెఱింగించెద, ఘోరకర్మంబుల నొనరించి ప్రాణిహింసకు లనువారు రౌర
వంబు, శూకర, తాల, తప్తకుంభ, మహాజ్వాల, శబల, విమోహాన, కృమి,
కృమిభక్ష, లాలాభక్ష, విశంస, నాధశ్శిరస్సులును, మఱియుఁ బూయవహ,
రుధిరాంధువులును, విష్టాకీర్ణ, మూత్రాకీర్ణ, వైతరణి, కృ, ష్ణాసిపత్త్రి వనా
గ్నిజ్వాలములును, మహాఘోర, సదంశ, శ్వభోజన, తమః, కృష్ణమాత్ర,
లోహాభి, జాప్రతిష్ఠ, వీచీప్రభృతినరకంబులు తామసంబులు యమునివర్తన
ప్రాంతంబున నుండు. 159

తే. క్రూరకర్మంబులను జేసి ♦ కుంది జీవు, లీమహారౌరవాదుల ♦ నెల్లకాల
మఖలకష్టంబులనుబొంది ♦ యార్తి జెందు, చుండ్రు తద్విధమంతయు ♦ నొగివచింతుఁ

క. ధరణికిఁ గ్రిందుగ నీయీ, నరకంబులు ఘోరరీతి ♦ నానాజీవో

త్కారములు మొఱలిడుచుండఁగఁ, బరికింప భయంకరముగఁ ♦ బ్రవ్వుచునుండున్.

క. మనమునఁ బర్వెడు ఘనతర, ధనకాంక్షను నరుఁ డెవండ♦తథ్యము పలుకున్
జను నతఁడు రౌరవంబున, కు నతండేకూటసాక్షి ♦ కూయిడునందున్. 162

క. న్యాయపథంబునఁ బోవక, యే యధముఁడు పక్షపాత ♦ మొదవెంచి సభన్
గూయునొ యనృతము లాతఁడు, పాయక క్రూరగ్రహమునఁ ♦ బడి వెతఁజెందున్.

చ. ఋతు దివసంబులందుఁ దన♦యింతిని గూడక యుండు నాతఁడున్
మతిఁ గృపలేక గోవులను ♦ మ్రందఁగఁ జేసెడు నాతఁడున్ మను
ష్యతతి నలంకృతం బయిన ♦ యట్టి పురంబును గాల్చు నాతఁడున్
క్షితిసురుఁ జంపు నాతఁడును ♦ జేరుదు రొక్కట శూకరాఖ్యమున్. 164

ఆ. మార్గ మడ్డగించు ♦ మనుజుండు మద్యంబు
ద్రావు నతఁడు కర్బు♦గము హరించు
నధముఁడును వసింతు ♦ రాశూకరాహ్వయ
నరకమందె పాపు♦లరయ వీరె. 165

క. మనుజేంద్రుని వైశ్యునిఁ జం, పినయధములు తాళ మనఁగఁ ♦ బేరొందినఘో
ర నరకమునఁబడి పొరలుచు, వనటంగుందుదురు ఘోర♦పాతకు లగుటన్. 166

తే. బ్రాహ్మణునివధియించిన♦పాతకుండు, గురుసతీసంగమునుచేయు ♦ క్రూరకర్ముఁ
డల్లిరాజభటుండయి♦యతనిధనము, బడయునాతఁడు తప్తకుం♦భమున నుంద్రు.

చ. తురగములన్ హరించి తన♦తో సమభాగముఁ బొంద నప్పుఁ డా
నరుని ధనంబుఁ దీసికొని ♦ న్యాయము దప్పి స్వగేహమందు నిం
కొరుఁడు ధనంబు దాఁచుకొన ♦ నొయ్యన దాని హరించి మించు పా
పరతులు గాంత్రు జ్వాలమును ♦ వారికి నిష్కృతి యున్నె యెవ్వకున్. 168

చ. వనితల నమ్మి ద్రవ్యము స♦వారిగఁ గూర్చి భుజించు నాతఁడున్
దన కిడినట్టియన్నము ని♦తాంతము కుత్సితబుద్ధిఁ బొలవై
చునతఁడు జ్వాలనామమునఁ ♦ జూడ భయంకర మైనదుర్గతిం
గనుదురు తీవ్రబాధలను ♦ గాంతు రటం చిఁకఁ జెప్పనేఁటికిన్. 169

చ. తనసుతఁ గోడలిం గదుమ♦దంబునఁ గూడినపాపియున్ శ్రుతిన్
ధనమును గోరి చెప్పినయ♦శింగును వేదముఁ మాలవానికిన్
చనరుఁడు; దేశికున్ వచన♦సాయకవిద్ధునిఁ జేయునాతఁడున్
ఇని కబలంబుఁ జొత్తు రది ♦ చాల భయంకరమై కనంబడున్. 170

ఆ. నరుఁ డగమ్యగామి ♦ నరకంబు దానిన, కాంచు; నన్వవాయ♦గౌరవంబు
వదలి స్వేచ్ఛఁ దిరుగు♦వాఁడు విమోహన, నరకమందుఁ బడు న♦నారతంబు.
తే. ఎవఁడు దుర్వాంఛ మదిలోన ♦ నెలమిఁ బొందు
నాతఁడే కీటలోహంబు ♦ నాశ్రయించు
నదియె కృమి యనునరకంబు; ♦ త్రిదశభూసు
రాళిగురువులఁ బూజింప ♦ కతిమదమున. 172
క. తన కిచ్చ వచ్చినట్టుల, చనుచుండిన యతఁడు రత్న♦చయమును దూషిం
చునతఁడుఁ గృమిభక్షకనా, మనరకమున మానులార ♦ మ్రాన్పడియుండున్.
ఉ. ఆఁకలిఁ గొన్న బ్రాహ్మణుల ♦ నాత్మసఖాళిని వీడి యింటిలో
నేకతినుండు దాను భుజి♦యించునొ యొంటిగ వాఁడు పూతిగం
ధాకలితంబుగాఁ బొలుచు ♦ నట్టిమహానిరయంబు నొందు నిం
కేకరణిం దదీయగతి ♦ నెల్ల వచింతు మనంబు గుందెడున్. 174
క. అది లాలాభక్షాహ్వయ, ము దగఁ ఘోరంబు గాఁగఁ ♦ బొలుచుఁ; ఘోర
ప్రదరములఁ జేయు నాతఁడు, పొదలుకులాలుండు పాప♦భూతుఁడు మఱియున్.
ఆ. నిమ్న మపహరించు ♦ నిర్గతపుణ్యుండు, మఱి చికిత్సకుండు ♦ మానసీచు
మైనయుపవనంబు ♦ నగ్ని కాహుతిచేయు, జనుఁడుఁ జెందుదురు వి♦శసనంబు. 176
వ. అనవ్వరిగ్రహంబుచేయు మూఢుండును, మఱియు నయాజ్యయాజకుండును; జ్యోతిషికుండును వీ రధోముఖనరకంబునం బడి యుండురు. 177
ఆ. లవణగంధకములు ♦ లాక్షా,సురా,క్షీర,ములును రసము తిలలు ♦ మొదలుగాఁగఁ
బొలుచు నీచవస్తు♦వులనమ్మునాతండు, పూయవహము నెపుడు ♦ పొందియుండు.
తే. ఛాగసూకరపక్షిమా♦ర్జారకుక్కు, టముల మృగముల నెవ్వండు ♦ మమతమీఱఁ
దిరుగకుండెడురీతి బం♦ధించు నతఁడు, పూయవహనిరయంబుని ♦ పొందఁగలఁడు.
సీ. మహి నజావికుఁడును ♦ మాహిషికుండును జక్రధ్వజియు నాట♦కక్రమమున
జీవించుచున్నట్టి ♦ క్షితిసురుండును శకునావళిఁ జెప్పుచు♦న్నట్టిద్విజుఁడు
గ్రామయాజకుఁ డగా♦రంబులఁ గాల్చెడువాఁడు విషం బిడి ♦ ప్రాణహానిఁ
జేయు నాతఁడు సురఁ♦బాయక త్రావెడుపాపియుఁ గుండాశి♦పలలభక్షు
తే. కుండు మఱియును బశుఘాత♦కుండు సోమ
విక్రయంబును జేయుదు♦ర్వృత్తి నొప్పు
వాఁడు మహిషాదులం జంపు♦వాఁడు వీరు
ఘోరరుధిరాంధువునఁ బడు♦వారు సతము. 180

వ. పర్వకార, సూచీ, మిత్రఘాతకులును రుధిరాంధు వనునరకంబునందె పడి యుందురు. మఱియు. 181

ఆ. భోజనంబు సేయఁ • బూని పంక్తినిగూరు, చుండువాని దుర్జ•నుం డెవండు
వంచనంబు చేసి • వడ్డించు విద్విజ, మనునిరయమునఁ బడు•మనుజుఁ డతఁడు.

క. అనయం బనత్యమాడెడు, మనుజుఁడు ప్రాణోళకుఁడగు • మనుజాధముఁడుం
గనుదురు మూత్రాకీర్ణం, బనునరకముఁ బరమపాపు • లగుదురు వారల్. 183

క. పేరాశ మధువు నొకచోఁ, గూరిచి కాపాడి దానిఁ • గుడువక మదిలో
గోరెడు మక్షికసంతతి, దూరమ్ముగఁ దోలుచుం మ•ధు వెవండు గొనున్. 184

తే. ప్రాణివధమె కృత్యంబుగఁ • బ్రత్యహంబు, నంచరించు నీయిర్వురు•జనులు వైత
రణి వసింతురు ఘోరన•రక మగునది, దాని వర్ణింప నేరికిఁ • దరముగాదు. 185

వ. ఉన్మత్తులు, చిత్తభగ్నులును, శౌచాచారవివర్జితులును, సదా క్రోధనులును, బరదుఃఖప్రదులును, కృత్రిములు నగుమనుజాధములు కృష్ణాహ్వయనరకంబు నఁ బడి యుందురు. 186

క. వనమును గసిచే ఛేదిం, చినవాఁడును గొట్టిమంద • ఛేదించినవాఁ
డును బోలఁగ నసిపత్త్రం, బనువనమునఁ జాల బాధ • నందుదు రెలమిన్. 187

చ. మనుజుఁ డెవండు పాకగృహ•మధ్యమునం భుజియించుచుండఁగా
గనికర మింత లేక క్రుధఁ • గాల్చును దగ్గృహ మామనుష్యుఁ డొం
డును వడి జ్వాలమ్ముఁ మఱియుఁ • దుండ మయోముఖ మౌచుఁ గ్రోలుకా
కనిచయ మేచి యానరుని • గాత్రముఁ జీలుచు సంభ్రమంబునన్. 188

ఆ. శ్యామ శబలములను • నామంబులఁ గనంగ, భయము నింపు శునక•పంక్తివాని
మేనుఁ జీల్చుచుండు • మౌనులార, యతండు, పరమపాపుఁ డతని•బాధ మెందు.

వ. ఇష్టాపూర్తవ్రతంబులను జేయనివారు సందంశనామక నరకంబును బొందుదురు. పగలు నిద్రించుచు సంతోషించు వ్రతిబ్రహ్మచారులును, బుత్త్రినొద్దఁ బఠించువారును, బుత్త్రినిచే నాజ్ఞప్తు లగువారును శ్వభోజనం బనునరకంబును బొందుదురు. వర్ణాశ్రమవిరుద్ధంబులును, గోత్రధామర్షసహితంబులును నగు కర్మంబు లాచరించువారు తమఃకృష్ణసూత్రాదినరకంబులందు నివసింతురు. నరకంబు లన్నింటికిం బైనసూప్తాశ్మకంబును, ఘోరంబు నగు రౌరవం బను నరకం బుండు. తపన్సను నరకంబు శీకాత్మకం బై సుదారుణం బై యుండు. మునీంద్రులారా, క్రమంబుగ నరకస్థితిని వర్ణించెద. భూమిక్రింద నరకసప్తకంబు వెలుంగు. అధర్మంబు తదుద్దీపకం బయి యుండు. అంధతామిస్రాదులందు

నొప్పుచుండు. అందు రౌరవంబు మహారౌరవనామాంతరంబున నొప్పుచుఁ బ్రథమం బై యుండు. దానిక్రిందఁ దపం బనునది శీతాహ్వయంబున రెండవదిగ నుండు. కాలసూత్రంబు తృతీయంబు. మహాహి యనునామాంతరంబు దానికిం గలదు. అప్రతిష్ఠం బనునది చతుర్థంబు. వీచి పంచమంబు. లోహంబు షష్ఠంబు. అవిధేయంబు సప్తమంబు. ఘోరం బగుటవలన రౌరవం బనునామంబు గలిగె. దహనాకారంబున నది వెలుంగుచుండు. తపోనామకంబు శీతాత్మకప్రకృతి యయ్యు సుదారుణం బై యుండు. సర్పాకృతి గలిగి కాలసూత్రంబు పాపులఁ ఛేదించుచుండు. అప్రతిష్ఠం బనుదానిం బొందినవా రొకచోట నుండక తిరుగుచుందురు గాన నాపేరు దానికి సార్థకం బై యుండు. యంత్రపీడచేఁ బాపులను బాధించుఁ గావున వీచి యనుపేర నొక నరకం బుండు. దానికంటె భయంకరబాధల నలయించునది లోహనామక నరకంబు. భూతశరీరాకృతివెలయు నది యవిధేయం బనఁ బడు. వీనికెల్ల బీడించుట, బంధించుట, వధించుట, స్వభావగుణంబు లయి యుండు. వీనిస్థానంబులు నిరాలోకంబు లై యుండు. అధర్మనిమిత్తంబున దుఃఖోత్కర్షంబు వీనిం బొందిన వారికిం గలుగు. కూటాగారప్రమాణంబుల నివి యూర్ధ్వాధోభాగంబుల నుండు నని యెఱుంగవలయు. కర్మోపభోగంబుకొఱకుం దగుశరీరంబులు జీవులకుం గలుగుచుండు. నరకంబుల నుండువారలు దుఃఖంబుల బరితపించుచుందురు. నరకంబు లిన్ని యనియుఁ దద్బాధ లిట్టి వనియుఁ జెప్ప సాధ్యంబు గాక యుండు. 190

చ. గురుతరనారకాళిఁ బడి ♦ కుంది తపించుచుఁ జాలకాల మి
క్కరణి వసించి ఘోరతర♦కర్మము లెల్లను క్షీణ మొందఁగా
ధరణిఁ బశువ్రజంబునఁ బ♦తత్త్రిగణంబునఁ బుట్టు చుందు రా
నరులు; స్వకీయకర్మములె ♦ నైజశరీరగతాప్తిహేతువుల్. 191

ఆ. ఊర్ధ్వభాగమందు ♦ నొప్పుచుం ద్రమరులు, క్రింద నుండు నరక ♦ బృంద మిట్టు
లలరుచుండ హేతు ♦ వగు ధర్మము నధర్మ, మిట్లి జంతువితతి ♦ యొనఁగుచుండు.

సీ. కడునాపవర్తిక ♦ కర్మవశంబున నుపభోగమున కగు ♦ నుద్భవంబు
గలుగు; దేవతలుపై ♦ వెలయుచు నీచభాగంబులఁ దగునార♦కముల నెల్లఁ
గందు రధోవక్త్రి ♦ కలితు లై నారకంబులు దేవతాబృంద♦ముల, నధోము
ఖంబులఁ గనుచుండుఁ ♦ గడఁగి లోకాలోకమున నీ స్వభావంబు ♦ గనఁబడదొగ్గి
తే. ననుచు వాయువు చెప్పిన ♦ మునివరేణ్య

లామహాత్ముని నిరుపమ♦హర్ష మగ్న
మతిని గనుఁగొని పల్కె౯ రి ♦ మారుతేశ
నందియుంబును దీర్పవే ♦ నరగ మాకు. 193

— సృష్టియందు జీవులసంఖ్య. —

సీ. వరఁగ లోకాలోక♦వాసభూతంబులయందు సంసారంబు♦నందుఁ దిరుగు
నెన్ని భూతంబులో ♦ యెంచఁగింపుమాయన హానులఁగాంచి యా♦మారుతేశుఁ
డనియెఁ బ్రాణులసంఖ్య ♦ యనువదింప నశక్య మెవ్విధంబున నైన ♦ నట్టి దివ్య
చక్షుస్సుచే నైన ♦ జ్ఞానంబుచే నైనఁ గనుఁగొనంగ నశక్య ♦ మనఁ దగు నిక
తే. బాహ్యచక్షుస్సహాయంబుఁ♦బడసి కనఁగ, నానియుద్ధియమేయమై ♦ యలరుఁగాన
నిట్టి ప్రశ్నమునకుఁ దగ♦నట్టు లుత్తరంబు వచియింపనాను సా♦ధ్యంబు చెప్పుఁడ.
మ. మును పద్మోద్భవుఁడే గణించె నదియే ♦ మోదంబు నింపంగ నా
విను జోహానివరేణ్యులార యని యా♦వృత్తాంతముం జెప్పె దా
నిని మీకుఁ వినిపింతు భక్తి వినుఁడీ ♦ నెమ్మిఁ జగత్ప్రాణుఁ డా
ననపద్మంబునఁ బిన్నవోవ్వలయ వి♦న్నాణంబు మై నిట్లనున్. 195
తే. స్థావరసహస్రభాగంబు ♦ జ్ఞాతలమునఁ
బార్థివంబులు గాఁ గృముల్ ♦ ప్రబలుచుండు
నవియె సంసేకజాహ్వయం ♦ బందఁ జాలుఁ
దత్సహస్రాంశ మాదక♦తతి చెలంగు. 196
చ. సలిలనివాససత్త్వతతి ♦ సంఖ్యను వేయవపాల్ శకుంతముల్
వెలయును లౌకికంబులను ♦ విశ్రుతకీర్తిని గాంచు నవ్వియే
విలసిలు పక్షిజాలమున ♦ వేయవపాలు పశువ్రజంబు భూ
స్థలిని జతుష్పదంబు లనఁ ♦ దద్దయు నొప్పును లౌకికంబు లా. 197
తే. వానిలోన సహస్రమా ♦ భాగ మలరు, ద్విపదసృష్టియు నుండును ♦ వేయవదగు
భాగ మగుదురు ధార్మికుల్ ♦ వారిసంఖ్య, యందు వేయవపాలు నా♦కాలయమున.
క. నివసించు వారిలో వే,యవభాగము గాఁగ నలరు ♦ నట్టి మహాత్ముల్
దివమున నుండక ముక్తిప్రదపదవికిం బోవు వారు ♦ తత్త్వ మెఱుఁగుటన్. 199
క. ఎందఱు స్వర్గంబున కేఁ,గం దగ నర్హులుగ నుంద్రు ♦ తత్స్థలి నిరయం
బందఁగ నర్హులు నందఱె, యుందురు మఱి వారిచరిత ♦ యిష్టానఘుడ మై. 200
చ. పతితులు, ధర్మమార్గములఁ ♦ బాసి యథేష్టముగాఁ జరించుడు

ర్మతులును గౌరవంబునఁ ద♦మస్సుననుండి ఘనోష్ణశీతపీ
డితు లగుచుందు రీవిధిఁ గ♦డిందికి నోర్చి తపించుచుందు రో
క్షితిసురులార, యవ్విధము♦ కీర్తనచేయ నశక్యమై తగున్. 201
తే. నరకబాధల కోర్చుట ♦ యరిది; రౌర, వాఖ్య ముష్ణగుణం బగు ♦ నధికదీప్తి
దనరుహుతవహమయ మగు♦ దాని బాధ, తలఁచి నంతనె సంతత♦తాప మొదవు.
ఆ. అంధనామకంబు ♦ నధికశీతాత్మక, మగును దమమునట్టి ♦ దగును జూండి
స్వర్గ మొందఁజాలు ♦ జనులు ధార్మికు లయి, వెలయుచుండ్రు జ్ఞాన♦విషయపరత.
క. పరమేష్ఠియె యాసంఖ్యల, నరసిద్ధము రొనరించె దీని ♦ నంతయుఁ జెప్పం
దరమగునొక్కొ యమానుషి,యు రహిన్ బ్రాహ్మియగుసంఖ్య♦యోమునులారా.
తే. అనిన మునివర్యు లాతని ♦ కనిరి దేవ
జనతపస్సత్యలోకముల్ ♦ చనును భూత
భావ్యభవము లఖ్యాతినాఁ ♦ బల్కితీవు
వానియంతర మెంతయో ♦ వరుసఁ జెపుమ. 205
చ. అన విని యూర్ధ్వరేతసులు ♦ నర్హులు నైన మునీశులం గనుం
గొని పవమానుఁ డిట్లనియెఁ ♦ గోవిదులార, వచింతుఁ దత్త్వముల్
వినుఁ డిఁక, దర్కయోగమున ♦ వే కనుఁగొందురు వ్యక్తముల్ జగం
బున నొక కొంద ఱందఱును ♦ బోలఁగఁ గాంతు రనేకరీతులన్. 206
సీ. ఆమార్గముల వినుం ♦ డార్యులార, వచింతుఁ బ్రత్యక్షదర్శనుల్ ♦ పరమయోగ
మున దానిఁ గందురు ♦ మొనసి ప్రత్యాహారమునను ధ్యానతపంబు♦లను గనుదురు
మఱి కొంద ఱిట్టుల ♦ మార్గంబులో భిన్నములుగాని తత్త్వంబు♦ వెలయ నొక్క-
విధమున నింక వ్య♦పేతశోకులు శుద్ధబుద్ధులు సజ్జనుల్ ♦ భూతభావి
తే. ముఖ్యకాలవిదుల్ త్రయం♦బును గనని త
పంబు వలరార నొప్పుది♦వ్యహితచిత్తు
లును భవంబును గాంచక ♦ తనరు నట్టి
యాసనత్కుమారుండు లో♦ నైనమునులు. 207
వ. సర్వకాలంబు బ్రహ్మధ్యాననిరతులై యుందురు. మఱియు వాలఖిల్యాదిమ
హర్షులు సిద్ధాంతం బెట్లు చేసిరో యవ్విధంబును దేటపఱతు. నేను వారిసాన్ని
ధ్యంబున నుండుట కతంబున నెఱింగినవాఁడ. కృతార్థులు గానివారల కీశ్వరత
త్త్వం బెఱుంగ సాధ్యం బగునే యని చెప్పి వెండియు వాయుదేవుండు. 208
క. పరమాణురూపుఁ డీశ్వరుఁ, డరయ నచింత్యుండు సర్వ♦గాత్ముఁడు గాఁగం

బరఁగుట భావగ్రాహ్యం, దురుమతులకు నగు నటందు ♦ రో మునులారా. 209

సీ. జ్ఞానవైరాగ్యముల్ ♦ సత్యతపోధృతి క్షమలు పొందియు మహై♦శ్వర్య మాత్మ
సంబంధ మిట్లధి♦ష్ఠాతృత్వమవ్వల ద్రష్టృత్వ మను నివ్వి ♦ దశగుణమ్ము
లవ్యయంబులు శివు♦నందు వెలుంగును; దగ నాతఁడే విభుం ♦ డగుటఁ గాడె
యోగాధ్యుఁ డై బ్రహ్మ ♦ నొగిననుగ్రహమున నలరింపయత్నించు ♦ నతఁడె లోక
తే. విగ్రహుం డయి సృష్టిని ♦ వెలయఁ జేయఁ
దగిన సాహాయ్య మొనరించుఁ ♦ దత్త్వ మతఁడె
యక్షరుండు ధ్రువుండు సంవ్యాప్తిఁ దక్ష
మం బయి తనర్చుమూర్తితో ♦ మహిమఁ బొల్చు. 210

వ. అట్టి పరమేశ్వరుని స్థానంబు చిన్మాత్రంబు మాయామయంబు నయి యుండు. దేవదేవుండు మాయి యనంబడు. తదుపసంహారంబు దేవత లంత్యంబు నొం దువఱ కని యెఱుంగవలయు. విస్తృతంబుగా మీ రడిగిన లోకాంతరంబుల నెఱింగించెద. 211

— లోకముల కంతరదూరనిర్ణయము. —

తే. బ్రహ్మలోకంబునకు మీఁదఁ ♦ బరునిలోక
మొనరఁగా సార్ధకోటి యా ♦ యోజనముల
దూరమున నుండు నవ్వల ♦ నేరికైనఁ
బోవ శక్యంబు గా కుండుఁ ♦ బూజ్యులార. 212

వ. నిత్యంబులై పరస్పరగుణాశ్రయంబువలనఁ బరిగణింపరాక సూక్ష్మంబులై ప్రసవధర్మంబు గలిగి ప్రకృతిపుంజంబు లొప్పు. వీని కధీశ్వరుండు క్షేత్రజ్ఞుం డనియు, బ్రహ్మ మనియుఁ జెప్పం బడు. వానియం దతండు ప్రకృతిమంతుం డనియు, సూక్ష్మతనుం డనియు, నధిష్ఠాత యనియు, నవ్యయుం డనియు, ననుత్పాద్యుఁ డనియుఁ బరంధాముఁ డనియుఁ బరమాణు వనియు, నక్షయుండనియు, ననాహ్యుఁ డనియు, నమూర్తి యనియు; మూర్తిమంతుఁ డనియుఁ, బ్రాదుర్భావతిరోభావస్థిత్యనుగ్రహాద్యనేకవిధులచే వెలింగి యనమానుం డై వెలయు ననియుఁ జెప్పం బడు. మఱియు. 213

తే. అతని దైనప్రకాశంబె ♦ యఖిలలోక
ముల వెలుంగఁగఁ జేయును; ♦ లలితహేమ
మయముగా వెల్గు నండంబు ♦ మహిత మద్ది
ప్రథమ మావవర్గిక మనఁ♦బరఁగు చుండు. 214

ఆ. అతివిశాల మగుచు ♦ నంతట వెలయుచు, నీశువలనఁ గలిగి ♦ వృద్ధినొందు
దాని కీడులేదు ♦ తగ నద్దియే తన, సాటి తాన యగుచు ♦ జగతి నొప్పు. 215
క. లోకోత్పత్తికిఁ బ్రకృతియె, యాకర మం డ్రద్దివెలయు ♦ ననమాకృతి యై
శ్రీకరుఁ డావరమేశకృ, పాకలితయు నగుచు సృష్టి ♦ నంతయుఁ జేయున్. 216
తే. ప్రకృతి, నారాయణాత్మిక ♦ భవ్యరూప, యనదృశంబగుశక్తిచే ♦ నలరుచుండు
దేవదేవుండు సర్వసం♦భావితుండు, లోకపాలనకార్యవి♦లోలుఁ డతఁడు. 217
సీ. లోకసంస్థితిఁ గోరి ♦ లోకనాయకుఁడు సృజించె బ్రహ్మాదుల ♦ జిత్రశక్తు
లనువారు దేవదే♦వుని యాజ్ఞ మెలఁగుదు; రా బ్రహ్మలోక మ♦ట్లలరు దివ్య
మగుచు దానికిముందు ♦ నెగడు బ్రహ్మాండంబు క్రిందఁ బురంబొందు ♦ కీర్త్యమగుచు
నలరు నద్ది మనోమ♦యం బనామయమును జగదీశునకును సం♦స్థాన యోగ్య
తే. మును నగుచు నొప్పు శివనామ♦మునఁ జెలంగి
జన్మభీరువు లైనట్టి ♦ జనులకెల్ల
శరణ మై లక్షయోజన ♦ సమ్మితంబు.
గాఁగఁదగు విస్తృతిని బొల్చి ♦ కడుఁ జెలంగు. 218
చ. తనరుఁ బురాంతరాళమట ♦ ధాత్రికి నీడయి యుద్ది తీక్ష్ణసూ
ర్యుని ఘృణిమండలంబులను ♦ రూఢిగ మెచ్చనియట్లు యొప్పుచు౯
గనకరుచుల్ దగంగ మణి ♦ కల్పితచారుకవాటపంక్తిచే
తను మణిహారసంతతిని ♦ దత్త్వవిదుత్తములార, వెల్గెడున్. 219
సీ. ఆపురోత్తమమందు ♦ నలరారు బహురత్నచిత్రితకేతుసం♦సిద్ధి గల్గి
సర్వకామసమృద్ధ ♦ చారూపవనముల శోభిల్లుచు౯ రౌప్య♦చూర్ణలిప్త
కనకేష్టకానిర్మి♦తనవకుడ్యంబుల నలరి సంధ్యాభ్రకాం♦తుల నెనంగి
కైలాససమతను ♦ గాంచి భవిష్యసంసూచక శబ్దైక♦శోభిత మయి
తే. యలరు ప్రాసాదసంతతి ♦ యందుఁ బుణ్య
చరితు లావార లెల్ల వి♦హరణ మెపుడు
సల్పుచుందురు వారల♦చరిత మెంతొ
పుణ్యదం బయి పొలుపారుఁ ♦ బూజ్యులార. 220
మ. శ్రుతిఘోషంబుల దివ్యగాథలను సం♦శుభ్రోరుగీతంబుల౯
మతి రంజిల్లఁగఁ జేయువాద్యముల నే♦యం బొప్పఁగాఁ జేయుసం
స్తుతుల౯ వారలపుణ్యగేహములు సం♦తోషంబు నిచ్చు౯ సదా
హితకృత్యంబుల మోదచిత్తులయి యం♦దే యుంద్రు వా రున్నతిన్. 221

వ. మఱియు నాప్రాసాదంబులు సహస్రపాదంబు లై, శాతకుంభస్తంభాలంకృతం
బు లై, యనమానరత్నభూషితంబు లై, స్ఫటికసోపానమండితంబు లై, బాల
సూర్యసామకరత్నమయంబు లై యలరారుచుండు నని పల్కుటయు వారు
లత్యంతసంశయాకులచిత్తు లై యిట్లనిరి. 222

రుద్రలోకవాసు లగుపుణ్యాత్ముల ప్రశంస.

క. హరు ననుసరించి పరశం, కరునికృపాపాత్రు లగుచుఁ ♦ గడుమోదమునన్
బరఁగెడువా రెవరో తత్పురమున విన వేడుక య్యెఁ ♦ బుణ్యచరిత్రా. 223

చ. అన విని మోద మంది శ్వనగాధిపుఁ డిట్లను శర్వపాదప
ద్మనియతభక్తిచే నెవరి ♦ మానసముల్ తనరారు వారలే
యనితరసాధ్యసౌఖ్యనిల ♦ యం బగుశంకరలోకమందు సౌ
ఖ్యనిధులు దాంతు లుత్తము ల ♦ కల్మషచిత్తులు నై వసింత్రొగిన్. 224

వ. మఱియు నమ్మహాపురుషులచరిత్రంబు విచిత్రం బై యుండు వినుండు. 225

సీ. శ్రీమంతు లతిశౌర్య ♦ సిద్ధిమంతు లలోలుపులు మనోవాక్కాయ ♦ ముల విశుద్ధు
లప్పరమేశ్వరు ♦ నందె భావము నిల్పు నభ్యాసమున నొప్పు ♦ నట్టివారు
మఱి ప్రసన్నులు నిట్టి ♦ మాన్యు లెవ్వరొ వారె శివలోకమున నుంద్రు ♦ చెలఁగిసౌఖ్య
కలశవారిధు లయి ♦ కావున నిప్పుడు పేర్కొన్నవార లీ ♦ విధి నెనంగు

తే. వారలే యంచుఁ దలపోయ ♦ వలయు నితర
జనుల కది దుర్లభంబు, శా ♦ శ్వతము గాన
నందు నున్నట్టి పూజ్యులా ♦ హరునిహావ
సామ్యమును దివ్యమును బొందఁ ♦ జాలుదు రొగి. 226

సీ. వైశ్వానరాస్యు లై ♦ భాసిల్లి విశ్వరూపులుఁ గపర్దులు నీల ♦ గళులుఁ దీక్ష్ణ
దంష్ట్రిలు లోచన ♦ త్రియభావమానులు నర్ధచంద్రవిభూష ♦ ణాశిభవ్య
శిరసులు మఱి జటా ♦ పరిమండితులు దశభుజులు వీరులును బం ♦ కజపరాగ
భవ్యగంధులుఁ బీత ♦ వస్త్రిలుఁ దరుణార్కసంకాశులుఁ బినాక ♦ చాపబాణు

తే. లుత్తమశ్వేతవృషభవా ♦ హనులు సమృద్ధ
సంపదుత్తంసితులు మణి ♦ చారుకుండ
లోజ్జ్వలులు హారక్తికస్రజ ♦ లురుతరరుచి
రమ్యదేహులు మఱియు స ♦ ర్వజ్ఞులహహ. 227

వ. మఱియు నమ్మహాపుణ్యపురుషులు స్వశరీరంబుల బహువిధంబుల విభాగించి
జరామృత్యువులు లేక సకలభోగంబులం బొందుచు రుద్రలోకంబున స్వచ్ఛంద

గతు లై సిద్ధజనసేవితు లై యుందురు. ఏకాదశరుద్రుల గణసంఖ్య యనేక కోటిసమ్మితం బై యుండు. 228

ఉ. వీరలతోడఁ గూడి సుర బృందమహేశ్వరుఁ డాదిదేవుఁ డా
గౌరిమగండు భక్తజన కల్పితమూర్తి కృపాంబురాశి యై
భూరివిహారుఁ డై వెలయుఁ బూజ్యులు నై తగువారి వైభవం
బారసి చెప్పఁ జాలను య థార్థము సుండి యచింత్య మద్ది రా. 229

తే. మఱియు నొక్కటి చెప్పెద మానులార
వారు నానాత్వమును బొందు వార లిద్ది
సత్య మంచుఁ దలంపుఁడీ స్వాంతములను
మఱువఁ బోకుఁ డటంచని మగలఁ బలికె. 230

వ. ఇట్లు వాయుదేవుండు చెప్పిన విని పరమపవిత్రం బగు నీకథారసంబుఁ గ్రోలి మౌను లెల్ల సంతుష్టహృదయు లై మహాత్మా! యీశ్వరస్థానంబులు, దత్ప్రమాణంబును, దన్మాహాత్మ్యంబును, త్వావలన వింటిమి. ఈకథ సకలపాపంబుల నడంచి యోగసిద్ధిదం బై యలరు. శంకరుమాహాత్మ్యంబు దేవతలకుం గూడ దుర్విజ్ఞేయం బై యుండు. శివుండు స్వమాహాత్మ్యశ్రవణంబును జేయు భక్తుల ననుగ్రహించు. లక్షసహస్రపరిసేవిత మగుభగవద్విభూతి యప్రతిమాన మై చంద్రికవలె వ్యాపించి పరమేశ్వరునిగృహంబున వెలుంగుచుండు. మహాదేవున కెల్లభంగుల సము లని చెప్ప నొప్పు రుద్రులమాహాత్మ్యంబును వింటిమి. మాజన్మంబులు ఫలించె. మనోమోదం బలరారె. అయిన నొక్క ప్రశ్నంబు గల దద్దానికిం బ్రత్యుత్తరం బొసంగుమా యని ఋషు లడిగి రని సూతుండు శౌనకాదులకుం జెప్పి యవ్వలి కథ వచింప నుద్యుక్తుం డై యిట్లను న ట్లడిగిన వాయుదేవుండు మునీంద్రులార, నావలన మీ రెయ్యది విన వలతు రని యడుగుటయు మౌను లిట్లనిరి. 231

తే. భయదవిక్రమశక్తులఁ బరిధవిల్లు
నట్టి యాదిత్యులును వ్యాఘ్రు లనఁగఁ దనరు
భూతవైశ్వానరాఖ్యులు భూతసంప్ల
వంబునం దెట్టు లైరొకో వరుసఁ జెపుమ. 232

తే. హరుని దైనసద్భావంబు నమలతమము
నై సయాతనిప్రభవంబు నరసి మాకు
మానసనివృత్తి యగునట్లు మారుతేశ

చెప్పుమా యన్నఁ బవమానుఁ డొప్ప మెఱయ. 233

వ. మున్ను వచించిన బ్రహ్మమానసపుత్త్రు లగుసనకసనందనసనాతన, వోఢు, కపిల, పంచశిఖ, భాసురి, ప్రభృతులు గతించినఁ గల్పక్షయకరం బగుకాలం బాసన్నం బగుటయు ననేక రుద్రగణంబులు జగజ్జనని యగు మూలప్రకృతి నొందు. సకలభూతంబులు జ్ఞానయుక్తం బగు తేజస్సుతో నాప్రకృతియందుఁ బ్రవేశించు. మహామతు లగుమానులు భూతానుకంపచేఁ బరమాణురూపం బగుమహేశ్వరు నొందుదురు. వారలే జన్మమృత్యుజలాత్మకనదినిఁ దరించువా రని తెలియఁదగు. వారలే పరబ్రహ్మతత్త్వంబు నెఱింగినవారు. ఇట్లు మునిసత్తములచే నెఱుంగఁబడు మహారుద్రుండు సమస్తభూతగణంబులతో నలరు నీలోకంబును విష్ణుమాయావిలాసుం డై సృజించుచుఁ బ్రళయంబు నొందించుచుండు. 234

సీ. సామమయుండు భక్తామయధ్వంసకుం డద్వితీయుఁడు నిశ్చయముగ నతఁడె
యోతంబు ప్రోతంబు నోంకారమును యజుర్వేదమయుండును వివిధరూపుఁ
డంతకుం డుత్పత్తికాదియు నై వెల్గుఁ; బ్రాదుక్తమునివరుల్ వాఙ్మనశ్శ
రీరకర్మంబులఁ బారిశుద్ధ్యము గల్గి యన్యపదార్థంబునందు నించు

తే. కంత యాదృతి నొందని యాత్మలు దగ
నతని సద్వంద్వ నొందుదు రట్టివారె
సకలనియమంబులను వ్రతసమితిఁ జేయు
వారు భూతదయాపరుల్ వారె తలఁప. 235

చ. అనుపమయోగభక్తులు మహాత్తర మై తనరారు జ్ఞానముం
గనుఁగొనునట్టివారె కలికాలము భాసిలు రుద్రలోకముం
గనుదురు, కామచిత్తులకుఁ గాన నశక్యము గాదె యద్ది యో
మునివరులార, జ్ఞాన మిట ముఖ్యము గాఁగ నెఱుంగఁగాఁ దగున్. 236

చ. సతతము భక్తిశక్తిరత శంకరుగాథను దీని వింటిరో
శ్రుతిహిత మైనవంచనము, మానిఁ బఠింతురొ వారు విప్రులే
క్షితిపతి వైశ్యులేని శ్రుతిసిద్ధినిఁ బొందఁగ గాంచుశూద్రులే
సతులికపుణ్యమూర్తులయి శైవలోకముఁ గందు రున్నతిన్. 237

వ. సృష్టికృత్యంబున నివృత్తుం డయి భగవంతుండు స్వచ్ఛందప్రవృత్తి వెలుంగ నప్పటివృత్తాంతం బపరోక్షంబు, నదృష్టంబు, సనాభ్యాసయోగ్యంబు, సబోధ్యంబును నై యుండు. జ్ఞానులకుంగూడఁ దెలియ నసాధ్యం బది యెఱుంగవలయు. అగతాగతికం బగుట గ్రహింప నెట్లు శక్యం బగు. భావగ్రాహ్యనుమా

నంబునఁ జింతించి వచియించెద. సర్వకారణంబును, సదసదాత్మకంబును నగు.
బ్రహ్మంబు నిర్దేశింపరాకయుండు. దివ్యసప్తప్రకృతు లాకాలంబున నొండొంటి
యందుఁ బ్రవేశించియుండు. 238

సీ. లోకంబుల భరించి ♦ ప్రాకటశక్తిచే నలరుపృథ్వి జలంబు♦లందు మునుఁగు
సప్తలోకంబుల ♦ త్వాధరాదులఁ దగునంబువుల్ తేజస్సు♦నందుఁ గలియు
నవలఁ దేజస్తత్త్వ ♦ మ్మావవమానుని నుండలలీన మౌ; ♦ మారుతంబు
నాకాశతత్త్వంబు ♦ నందు లీనం బగు; నద్దియు భూతాది ♦ యనెడుతత్త్వ
ఆ. మందువిలయ మొందు ♦ నాతత్త్వమునుమహ,త్తునలయించు నద్ది♦యును గడంగి
యంత మొందుఁజెండి ♦ యవ్యక్తతత్త్వంబు, నందునద్దియసమ♦మగుచు వెలయు.

చ. పరశివుఁ డిచ్ఛయించినఁ బ్ర♦పంచము లీల సృజించుఁ ద్రుంచుఁ ద్రుం
చు రహిఁ గలీలచే నిటులు♦చూడ విచిత్రము గాఁగఁ దోఁచు శం
కరకృతసృష్టి; యిప్పగిదిఁ ♦ గార్యము లెల్లను దీర్చి యంతటం
దిరుగుఁ దనంతఁ దద్విధముఁ ♦ దెల్లముగా వచియింప శక్యమే. 240

వ. సృష్టియడంగునమయంబున క్షేత్రజ్ఞులు కరణంబులతోడ సంయోగంబు నొంది
యుందురు. అవ్యక్తంబు క్షేత్రం బని చెప్పంబడు. బ్రహ్మంబు క్షేత్రజ్ఞనా
మంబునం దనరు. క్షేత్రక్షేత్రజ్ఞులకు సాధర్మ్యవైధర్మ్యకృతం బగుసంయో
గం బనాది యని తెలియవలయు. విషయావిషయత్వంబు క్షేత్రక్షేత్రజ్ఞులం
దలరు. అవిషయంబు బ్రహ్మంబనియు, విషయంబు క్షేత్రం బనియుఁ దెలి
యఁ దగు. శరీరంబులు పెక్కు లగుట శరీరి బహుత్వంబు నొందు. ప్రతిశరీ
రంబును సుఖదుఃఖాత్మకం బై యుండుఁ గావునఁ బురుషనానాత్వంబు గణిం
పఁ బడు. ఇట్టి భేదంబు లన్నియుఁ గాలస్వభావకల్పితంబు లై యుండు.
ఇట్లు బ్రహ్మలోకనివాసు లందఱుఁ బరబ్రహ్మస్థానంబు నొంద నందుఁ బున
ర్జననంబున కర్హు లగువారలం గాంచి మరల సృజింపఁబూను. భోజ్యభోక్తృ
త్వభేదంబులు గలిగినజీవు లెల్ల బ్రహ్మలోకికు లనంబడుదురు. ప్రశాంతులును,
శుద్ధచిత్తులు, నిరంజనులు నగు మహాత్ములు ప్రకృతిబద్ధులు గాక పరబ్రహ్మ
యందుఁ జేరి మరల రాక యుండఁ గలరు. మునీంద్రులారా, యిద్ది ప్రాకృత
ప్రతిసర్గక్రమంబు పరమేష్ఠిప్రోక్తం బయ్యె. వర్ణాశ్రమాచారయుక్తం బగు నీ
ప్రతిసర్గంబు నెవండు విను నతండు విగతజ్వరుం డై భక్తియోగసిద్ధుం డై శివ
లోకంబు నొందు. భవభక్తుండును, జితేంద్రియుండును, మద్యపానవిరహితుం
డును నగు నరుండు దీనిని వినిన నాభూతసంప్లవంబుదనుక నప్రతిభూతులకు

ణుం డై గాణాపత్యంబు నొంది శివలోకంబున నుండు. మద్యపాని యగుమను
జుం డీదివ్యగాథను వినిన భూతలసుఖంబులం బొందు నని వాయుదేవుండు
మునుల కెఱింగించె నని సూతుండు శాంశపాయనిప్రభృతుల కెఱింగించి
మరల నిట్లనియె. 241

సృష్టి అయించు విధము.

తే. ఒగిఁ బరార్ధంబుగడువంగ ♦ జగములెల్ల, విలయ మొందుఁగ దామౌని ♦ వృషభులార
తద్విధంబును దెలిపెద ♦ ధాత యిట్లు, సర్గ మెల్లను నశియించు ♦ సమయమందు.

చ. తన దగుసృష్టి యంతయు ని ♦ తాంతము శ్రీపరమాత్మయందు బ్రుం
గిన ద్వ్యణుకాదిరూపమునఁ ♦ గీ్రిత మై తగుభూతజాల ము
ల్లను గనరామిచేఁ దన వి ♦ లాసము రూపఱు టాత్మఁ గాంచి య
మ్మనువులలోఁ గనిష్ఠుఁడను ♦ మ్రందె నటం చజుఁ డెంచె నాత్మలోఁ. 243

తే. అంత్యమై తగుకలియుగ ♦ మట్లడంగఁ
బ్రళయకాలంబు వచ్చె ని ♦ వ్వగిది నకట!
యనుచు నెదనెంచె నబ్జజుఁ ♦ డంతలోన
సర్వభూతభయంకర ♦ సమయ మలరె. 244

సీ. భూతతన్మాత్రలు ♦ పొలియు కాల మ్మిట్టు లరుదేరఁగా స్వభా ♦ వానుసార
మిది యని తోఁచె ని ♦ మ్మది నబ్జజున కంత త్ర్యాగతగంధాత్మ ♦ కగుణ మొసర
సంబువులం బొందె ♦ సదియు లయాది రా గంధగుణం బుస ♦ కంబులందుఁ
జేరినంతన పృథ్వి ♦ వారిరూపముఁ దాల్చె సప్పుడ సలిలంబు ♦ లార్భటించి
తే. వేగ ప్రవహించి యంతట ♦ విక్రమించి, యావరించుచు సర్వంబు ♦ నాత్మరూప
ముగ నొనర్చుచుఁ జరియించు ♦ నొగిఁ దదీయ, గుణము తేజస్సులంబడి ♦ యుందునుండె.

చ. సలిలము లగ్నితత్త్వమున ♦ శాంతి వహించిన నగ్ని యంతటఁ
వెలసి జలంబులం గొనియె ♦ విశ్వము తజ్జ్వలనాభిభూతమై
కలవిలపాటు నొందె, కుడి ♦ గాఢతరార్చుల గంధవాహుఁడుఁ
మెలమెల మ్రింగె సద్యుదయ ♦ మించిన రూపము బ్రింగఁగాఁ జెడె. 246

తే. రూపతన్మాత్ర మీరీతి ♦ నేపడంగ, నాకభావను పలరాగ ♦ కంత నడఁగె
సవల వాయువు చెలరేఁగి ♦ యఖిలదిశల, నావరించుచుఁ జెలువారె ♦ నార్యులార.

వ. ఊర్ధ్వాధోభాగంబుల వ్యాపించి వాయువు చీకాకు గావింప నంతఁ దదీయస్పర్శ
గుణంబు నాకాశంబు గ్రసియించు. స్పర్శగుణం బపహృతమై యగుటయు వా
యువు శాంతరూపం బై యుండె. మఱియు. 248

తే. అతను వరసమస్పర్శంబు నట్లగంధ,ము నయి యాకాశతత్త్వంబ మూర్తిమంత
మగుచు నంతట వ్యాపించి యనదృశమగు,చలరు నధికశబ్దలక్షణ మం జెఱుఁగుడి.

సీ. తచ్ఛబ్దగుణమును తగ హరించు మునీంద్రులార, భూతాదివికారరీతిఁ
బంచభూతంబు లీ వరుస భూతాదివిలీనతఁ గన నభిమానరూప
మైన యాభూతాది యంధకారాకృతి నలరు; నయ్యదియు మహత్తనఁబడు
తత్త్వంబున నడంగు దగ నద్ది బుద్ధిలక్షణ మౌచు వెలయు సంకల్పగుణము

తే. మఱియు వ్యవసాయమును బుద్ధి మనసు లింగ
మక్షరం బనుశబ్దంబు లామహత్తుఁ
దెలుపుఁ బర్యాయవాచకము లగు నివ్వి
దాని కంచు వచింతురు తత్త్వవిదులు. 250

వ. ఇవ్విధంబునఁ బ్రళయకాలంబునఁ దత్త్వంబు లీరీతి నొండొంటిం గలిసి మహత్తత్త్వంబున నడంగు. అదియు నాపరమాత్మయందు లీనం బగు. ప్రతిప్రళయంబున నీరీతి భూతవిలయం బగు. ధర్మాధర్మంబులుఁ, దపోజ్ఞానంబులు, శుభాశుభంబులును, సత్యాసత్యంబులు, నుచ్చనీచభావంబులును, సుఖదుఃఖంబులును, బ్రియాప్రియంబులు నను నివి గుణమాత్రాత్మకంబు లని యెఱుంగఁ దగు. ఇంద్రియాతీతు లగుజ్ఞానులు శుభాశుభాదికంబులఁ బ్రకృతియందుఁ బ్రతిష్ఠింతురు. జంతువులకు స్వకృతపుణ్యపాపవశంబుల నీఫలంబులు గలుగుచుండు. దేహంబులును దద్వశంబునని యథార్థంబులుగఁ గలుగుచుండు. ధర్మాధర్మంబు లను నీరెండును గుణమాత్రాత్మకంబులు. కారణంబులచే వృద్ధి నొందుచుండు. క్షేత్రజ్ఞాధిష్ఠితంబు లగుగుణంబులు నచేతనంబు లై లయించు. సర్గప్రతిసర్గాదులయందు జంతువులు పూర్వోక్తగుణ సంయోగవియోగంబుల నొందుచుండు మఱియు. 251

తే. వృత్తు లెల్లను మూఁడుగా వెలయుచుండు
సాత్త్వికియుఁ దామసియును రాజసియు నాఁగ
నివ్వి గుణమాత్రములు గాఁగ నెనఁగి పురుష
వశము లై యుండు నని యార్యవర్యు లరసి. 252

సీ. ఊర్ధ్వదేశాత్మత నొప్పు సత్త్వమ్మధోభాగాత్మకం బయి పరఁగుఁ దమము
తత్పరివర్తక మయి తగ మధ్యమం బయి; యావర్తకం బయి యలరు రజను
వెలయుచుఁ నుండు నీవిధి మూఁడు;భూతంబు లెల్ల లోఁబడియుండు నెఱుక గలుగు
మహనీయు లివ్వాని మర్మంబుల నెఱింగి వానికిఁ దాము లోఁబడక యుందు్రు

తే. సర్వకార్యంబు లనుమను♦వ్యతతిచేయ, యత్నమును జేయు నజ్ఞాన♦మందుఁగల్గు
ప్రత్యయంబున, నీగతి♦త్రయము పుణ్య, పాపమూలకమని యెన్నఁ♦బడును సుండి.
వ. ఇంకఁ దమస్సునకు లోఁబడియుండు వారిలక్షణంబు లెఱింగించెద. 254
తే. సత్యమెఱుఁగఁడు దానిచే ♦ సకలబంధములును బాధించు నజ్ఞాన♦మున మునుంగు
బంధమున సత్యవిరహిత♦పథ మటండ్రు, తమను గలవాని కీగుణ♦తతిచెలంగు. 255
ఆ. తీవ్రబంధవితతిఁ ♦ ద్రెంపనేరక చిక్కి, పడు మనుష్యుఁ డిట్టి ♦ పగిది మూఁడు
బంధములుఁ జెలంగుఁ ♦ బరఁగ నజ్ఞానహేతువులుగాఁగ వీనిఁ ♦ దొలఁగవలయు.
సీ. నిత్యంబునందున ♦ నిత్యతదుఃఖంబు నందు సౌఖ్యంబును ♦ బొందఁజేయు
శుచిహీనమందును ♦ శుచినిశ్చయజ్ఞాన మిట్లు మనోదోష♦బృందమెలయు
నివ్వానికి విరుద్ధ ♦ మెట్లట్ల జ్ఞానగుణావళిఁ దనరారు ♦ నందు రాగ
విద్వేషముఖగుణ♦వినివృత్తియా నది, యేజ్ఞానమని నూరు ♦ లెల్లఁ బల్కి
తే. రజ్ఞతకు మూలమౌఁ దమ♦స్సనెడు గుణము
కర్మయుగఫలమై తగఁ ♦ గ్రాలురజను
కర్మజము దేహహాదుఃఖ♦కాండయుతము
సకలరోగనిదానమౌ ♦ సాధులార. 257
చ. వినుఁ డికఁ మౌనులార, తృష ♦ వేయివిధంబులఁ బుట్టి శ్రోత్రజం
బును మతినేత్రదేహములఁ ♦ బుట్టుచునట్టిదియౌఁ బునర్భవం
బునకుఁ బ్రధానహేతు వయి ♦ పొల్చి నిరంకుశరీతి వెల్గు దా
నిని దుదముట్ట మాపుటకు ♦ నేర్పరు లుండుట కష్టమెంతయున్. 258
తే. దానిచే బాధితుం డగు ♦ మానవుండు, స్వీయకర్మఫలంబులఁ ♦ జిక్కి తైల
పీడకము పోలె సంసార♦విపులగేహమందుఁ జరియించు బాధల♦నందుచుండు. 259
ఉ. మానివరేణ్యులార, క్షితి ♦ మండలిపైఁ దగుప్రాణికోటి క
జ్ఞాన మనర్థమూల మగుఁ♦గాదె పరాక్రమయుక్తి నారిపుం
బూని వధించి జ్ఞానమును ♦ బొందఁగ యత్నముచేయు మేలు న
జ్ఞానముచేతఁ గాదె చెడు ♦ సర్వమహాఘము లొక్కసారిగన్. 260
ఆ. మోహగుణము జ్ఞాన♦మునఁ జెడు నద్దాన, బుద్ధి మెల్లమెల్లఁ ♦ బొందఁ సుండి
ఘనవిరాగపదవిఁ ♦ గడఁగి దాన విశుద్ధి, గలుగు దాన శాంతి ♦ యలరుచుండు. 261
వ. ఇంక ఘోరాపహారకం బగురాగంబు తెఱం గెఱింగించెద. విషయంబులయందు
భవశాత్మకునకు సక్తివ్యంగంబు లోఁబడు రాగంబు చెప్పఁబడియె. ఇష్టానిష్ట,
ప్రీత్యప్రీతి, హర్షవిషాద, దుఃఖలాభ, సుఖానుస్మరణంబులు లోనగు నవి వైక

యరాగధర్మంబులు. ఇవియె యుత్పత్తిహేతువు లగు. బ్రహ్మాదిస్థావరాంతమ్మగు నాధిభౌతికసంసారంబునందుఁ బ్రవృత్తియజ్ఞానపూర్వకం బై యుండుం గాన నట్టి యజ్ఞానంబును దుదముట్ట వదల వలయు. 262

సీ. మునినమిత హితవాక్య♦మున నెవ్వనికిఁ బ్రమాణత్వబుద్ధి దొలంగు ♦ నరుఁడతండు నిరయగతుం డగుఁ ♦ బరమమాశిష్టుల యాచార మార్గంబు♦నందెఁ జూడ నెవ్వాని కభిమత ♦ మెసఁగక యుండు వర్ణాశ్రమాచారంబు♦లందు శిష్ట హితశాస్త్రరీతిఁ బ్రవృత్తినొందక యెవ్వఁ డుండు దుర్గతివాన ♦ లొందు వాఁడు

తే. మఱియుఁ బశుపక్షిజాతుల ♦ మహిని బుట్టి దుఃఖములఁ బొంద నీకుర్గ♦తులె తలంపఁ గారణంబులు హీనకర్మ♦గతిని బొంద నివియె యని మదిలోన ♦ నెఱుఁగవలయు. 263

వ. యాత్మాస్థానంబునఁ ద్రివిధంబులును, తిర్యగ్యోనిజన్మంబుల నానావిధంబులు గను, బ్రతిఘాతంబు గలుగు. అనైశ్వర్యంబు ప్రతిఘాతాత్మకం బని యెఱుంగ వలయు. ఇట్లు తామసివృత్తి భూతాదులయందుఁ జతుర్విధంబుగ నుండు సత్త్వ గుణాలవాలం బగుచిత్తంబు స్వస్థం బై యుండు. తత్త్వదర్శనంబువలన సత్త్వంబు పాడుకొను. కావున జ్ఞానంబు నానాత్వంబుగఁ జూపట్టు. 264

ఆ. కాన బద్ధుఁ డైన ♦ మానవునకు బంధ, మొనయు ముక్తునకును ♦ దనరు మోక్ష మట్లె భవనివృత్తుఁ ♦ డైనవాఁడును గాంచు, శాశ్వతంబు ముక్తి ♦ సాధులార.

ఆ. సకలసంగములను ♦ జయ్యన విడనాడి, భవభయముల నెల్లఁ ♦ బాఱఁదోలి వెలయు నాత్మయందె ♦ విపులశరానంద, ములరు చుండ యోగి♦యైన నరుఁడు.

క. వినిపించితి జ్ఞానంబున, కును మోక్షంబునకుఁ దగిన ♦ గుణలక్షణముల్ మునివర్యులార, మోక్షఁ, బును ద్రివిధం బగుచు వెలయు ♦ బుధనుత మగుచున్.

వ. అది యెట్లు లంటి రేని. 268

మ. తొలుతన్ బుద్ధివిశేషశం జెలఁగు నుత్కృష్ట దజ్ఞశం బాయఁగా వలయున్ రాగవినాశనం బవల నాత్మపైఁ దృష్ణ వర్జించు టి ట్లలరం జేయఁగ మోక్షలాభ మగు నత్యంతంబుఁ గృభ్రింబు త త్ఫలలాభం బని యందు నార్యజనముల్ ♦ భావింప నట్లే యగున్. 269

తే. మఱియులింగతఁ గైవల్య ♦ మహితపదము, దాని నుండి నిరంజన♦త్వంబుగనుట దాననె విశుద్ధుఁ డగు మఱి♦దానికంటె, నున్నతం బగువద మన ♦ నెన్న లేదు. 270

తే. దోషజాలంబు లివి యని ♦ తోఁచుటవల

నను గలుగునట్టి వైరాగ్య మనువదింతు
బంచలక్షణ మయి దివ్య మెంచ మాను
ష మగువిషయంబునంద దోషంబు గనుచు. 271

క. అతిమోదము నొందకయే, మతిమంతుఁడు తపమునందు మఱి స్త్రీ విషా
దతతులయందు సమానత, నతిశయముగ నొందువాఁడె యగు జ్ఞాని యిలన్.

తే. ఇట్లు వైరాగ్య మొందిన యెనఁగునిర్మ, మత్వ మంతట నశివంబు మఱియనిత్య
మానుసంసార మిదియని యాత్మఁ దలఁచి, చిత్తశుద్ధ్యర్థకృత్యంబుఁ జేయవలయు.

సీ. చిత్తశుద్ధియు సత్త్వ సేవనంబున నగుఁ గావున సది సరిగా నొనర్చి
పరిపక్వ చిత్తుఁడై పరఁగు సజ్జనుఁడె దోషంబులఁ గముఁగొనఁ జాలియుండు
నవ్వలి దైనప్రయాణకాలంబున నైమిత్తికాఖ్య దోషామయములఁ
బ్రకుపిత మై శరీరమునందు సూక్ష్మ ముద్దామ వాయుసమీరితమయి యలరి

తే. దోషముల నడ్డగించుచుఁ దోఁచినగతిఁ
బ్రాణపదముల భేదించి ప్రబలమర్మ
ములను ఛేదించి యేఁచు నవ్వలని శైత్య
మునఁ బ్రకుపితము నయి లేచి పోవ నెంచు. 274

వ. ఆవాయువే సర్వభూతంబుల ప్రాణస్థానంబులయందు నిలిచియుండు. మఱియు నాశరీరంబున నుండి సంపాదింపఁ దగినజ్ఞానంబును బొంది పురాకృతకర్మసంతతుల నావృతుండై జీవుం డందు నిలువ నిష్టపడకయుండు. అట్టి సమయంబునం దష్టాంగప్రాణవృత్తి క్రమక్రమంబున నిరుత్సాహం బై యుండ జీవుం డాశరీరంబును వదల నుద్దేశించి నిరుచ్ఛ్వాసుం డగు. అదియ ప్రాణోత్క్రమణ సమయంబు అప్పుడు శరీరి మృతుం డయ్యె నని యందురు. స్వప్నకాలంబున జీవుండు స్వేచ్ఛగా శరీరంబు వదలి పోవుచుండుఁ గదా. మరల శరీరంబు నొందుచుండుట నాసమయంబును మృతి యని తలంపరు. స్వప్నమరణంబులయందు జీవుని యవస్థ సమానం బై యుండు. తృష్ణాక్షయము మోక్షలక్షణంబులయందు మూఁడవదిగా మున్ను నిరూపింపంబడియె. దానిలక్షణం బెఱింగించెద. శబ్దస్పర్శరూపరసగంధంబులను పంచలక్షణంబులయందు దోషదృష్టి గలిగి వానియంద ప్రద్వేషుండు, ననభిష్వంగుండును నై ప్రీతిభావంబుల విడనాడవలయు. ఇవి యన్నియు వైరాగ్యకారణంబులు. ప్రకృతిలయంబున కవియె ముఖ్యంబు లని యెఱుంగవలయు. ఎనిమిది ప్రకృతు లని యథాక్రమంబున మున్న తెలిపియుంటిని గదా. అవ్యక్తాదులు భూతాంతంబులు ప్రకృతిభవంబు

లని చెప్పంబడు. శాస్త్రావిరుద్ధంబుగ వర్ణాశ్రమాచారయుక్తుం డై శిష్టుండు
కాలంబును గడపుచుండు. ఈవర్ణాశ్రమధర్మంబు దేవస్థానంబు లొందుటకుఁ
గారణం బగు. బ్రహ్మాదిపిశాచాంతంబు లెనిమిది దేవస్థానంబులు. అణిమా
ద్యైశ్వర్యంబు లష్టలక్షణంబు లని చెప్ప నొప్పియుండు. అప్రతీఘాతం బగుశ
బ్దాదిలక్షణంబున నిమిత్తం బెప్పుడు చూడఁబడు నవ్వీప్రాకృతాణిమాద్య
ష్టలక్షణంబులు గుణమాత్రాత్మకంబు లగుచు క్షేత్రజ్ఞులయందు సంబంధించి
యుండు. 275

తే. చెలఁగి వర్షర్తువున మేఘ•ములను దృష్టిఁ, గాంచినట్టులు సిద్ధులు • కాంత్రు దివ్య
దృష్టి సఖలంబు, మూర్ఖులు • తెలివి లేమిఁ, జూడఁజాలరు సిద్ధమ్ము • సుజనులార.

సీ. జ్ఞానహీనులుగాఁగ • క్షమయందుఁ జెలఁగెడుమానవుల్ కోరిన•మాడ్కి నన్న
పానముల్ గొనుచును • బాముల నొందుచు యోనిభేదంబుల • నొగి జనించు
చును దిర్యగూర్ధ్వలో•కనిచయమునుజొచ్చి మఱి యధోలోకమ్ము • మనుశఁజేరి
మఱిమఱి పుట్టుచు • మరణంబు నొందుచుఁ గరణంబు ప్రాణలిం•గములు జీవ

తే. మనెడు నేకార్థమును దెల్పు • నట్టి నాల్గు
శబ్దముల నావృతులు నయి • సకలదుఃఖ
సౌఖ్యముల నొందు చుందు రీ • సరణి జ్ఞాన
మెంతకాలము లభియింప • దంతదనుక. 277

క. ఈవిధముఁ దమమనంబుల, భావించి పరంబుఁ గాంచు • పద్ధతిఁ దెలియం
గావలయును శుచితం గనఁ, గావలయును దాన ముక్తి•కరబదరమె యగా. 278

వ. తత్త్వంబుల తత్త్వంబును బరీక్షింప నివి మిథ్యాభూతంబు లనియుఁ బర
తత్త్వంబె స్థిర మనియుఁ దెలియ నగు. సంరక్షింపఁబడు దేహము క్రమంబున
నశించు. అవ్యక్తజ్ఞాని దగు కరణజాతంబునుగూడ లయించు వెండియు. 279

తే. పరమవిజ్ఞానమును బొందఁ • బ్రాణమయశ
రీరము నశింప నన్యశ•రీర మొందఁ
డామహాత్ముఁడు దగ్ధబీ•జాంకురస్థ
మైన యంకురమును బోలి • యవనియందు. 280

వ. జ్ఞాని సర్వసంసారావిజ్ఞశారీరమానసుం డై ప్రకృతిస్థుం డై స్వజ్ఞానబలంబునఁ
జతుర్దశభువనంబులం గూడ నెఱుంగక ముక్తుఁ డగు. ప్రకృతి సత్యమనియు, వి
కారం బనృత మనియుఁ జెప్పఁబడు. అసద్భావం బనృతం బనం బడు. స
ద్భావము సత్య మని చెప్పఁబడు. పరతత్త్వ మ్మనామరూపం బైనను క్షేత్రజ్ఞ

నామరూపము గలదిగ నెంచఁబడు. క్షేత్రము నెఱుఁగుట క్షేత్రజ్ఞుం డనం బరఁగు. క్షేత్రమును బొందుటవలనం గూడ క్షేత్రజ్ఞుం డనంబడు నని కొంద ఱందురు. క్షేత్రమ్మును స్మరించుఁ గావున క్షేత్రజ్ఞుం డనం బడు నని తజ్జ్ఞు లందురు. క్షేత్రం బప్రత్యయంబుగఁ జూడంబడు. క్షేత్రజ్ఞుండు ప్రత్యయవంతుఁడు. ప్రత్యయం బన జ్ఞానంబు నశించుట, సాధకతమం బగుట, క్షతమునుండి కాపాడుట, భోజ్యత్వవిషయాదులు కలిగియుండుట, మొద లగుకారణంబుల వలన క్షేత్రం బనంబడు నని విజ్ఞు లందురు. మహదాదు లై పరమాణ్వంతం బగు సృష్టియంతయు విలక్షణంబును, వైరూప్యంబు నై యుండు. పరమాత్మ యక్షరుం డై యుండు. ఒకప్పుడు క్షరుండు నగు. కావున నవికారస్వభావుం డనియుఁ జెప్పంబడు. మఱియు సంసారమునుండియు, నరకంబుల నుండియుఁ బురుషులను రక్షించుటం బట్టియు దుఃఖంబుల నెడఁబాపుటం బట్టియు క్షేత్రమని చెప్పఁబడు నని కొందఱి మతము. సుఖదుఃఖాదులు భోజ్యంబు లని చెప్పఁబడు. విషయం బచేతనం బగుటవలనఁ దత్సదృశధర్ముండు గాక విభు వై సనాతనుఁ డై పరమాత్మ వెలయు. క్షీణింపక, చలింపక, వికారప్రసృతం బై యుండుట నక్షరం బని పెద్ద లక్షరశబ్దార్థంబును బ్రతిపాదింతురు. శరీరంబు పురం బనంబడు. దానియందు విహరించుఁ గావునఁ బురుషుఁ డని చెప్ప నొప్పు. పురంబున నభిలాష గలిగియుండుటం బురుషుం డని కొంద ఱందురు.

సీ. కలఁడు లేఁ డని చెప్ప • వలను వడకయుండు నిట్టివాఁ డని చెప్ప • నెవరు నేర
రట్టిమహాత్ముఁడు • హతపాపుఁ డతిశుద్ధుఁ డంతయుఁ దెలిసిన•యట్టిమేటి
జ్ఞానవర్జితుఁడును • జ్ఞాత నిరంజనాభాసుండు ముక్తుండు • బద్ధుఁ డఖిల
కారణుండు, స్థిరుండు • గతుఁడు నిర్హేతుకుఁ డౌట నిర్దేశింప • ననువుపడని

తే. యట్టియప్పరమాత్మ యం • దఖిలదోష
ములును గుణములు గన రావు • వెలయు నతఁడు
శుద్ధుఁ డౌట నదృశ్యుఁ డై • బద్ధుఁ డగుట
దృశ్యుఁ డై సముద్భృష్టి యై • దేవుఁ డలరు. 282

క. అతఁ డాత్మప్రత్యయకారిత నలరుచు నుచ్చనీచ•రీతులు లేకే
సతతము వెలయుఁ జిరంతను, నతనిం దెలియంగ సాధ్య•మగునె తలఁపన్. 283

తే. అతఁ డహేతుకుఁ డౌటచే • నంతరంగ, మునను దెలియంగ రాదేక • నను మతిఁ దెలి
యంగ వగునే మహాత్ములౌ•నట్టివారు, జ్ఞాత, శాంతాత్మకుం డని • సంస్తుతింత్రు.

వ. దృశ్యాదృశ్యంబులయం దెవ్వాడు దర్శనాత్మకుం డని నిర్దేశింపఁ బడు నవ్వాడు

దుర్ధరుం డని వచింపఁ దగు. విజ్ఞాత యగునప్పరమాత్మ పృథగ్వ్యవహారంబున నదృశ్యుండె యగు నని తెలియఁ దగు. కారణాత్ముఁ డగునయ్యాదిదేవుండు స్వాత్మచేఁ దన్నుఁ దా నియమించుకొనుచుండు. కరణం బనిచెప్పఁబడు ప్రకృతియందుఁ దాని నిండియుండు. మఱియుఁ బ్రకృతిఁ దనయందె యారోపింపఁ జేయు మఱియు. 285

చ. కలఁ డని గాని లేఁ డనుచుఁ ♦ గాని యిహం బని గాని మోక్ష మై
వెలయు నటంచుఁ గాని చది♦వేల పితామహు లైనఁ జెప్పఁగా
వలఁతులె; యేకతత్త్వ మయి ♦ భాసిలుచుండుఁ బృథక్త్వ మొందు న
య్యలఘుఁ డటంచుఁ జెప్పఁ దగు ♦ నట్టి విధం బలరార దెంతయున్. 286

తే. అతఁడె పురుషుండు క్షేత్రజ్ఞుఁ ♦ డనఁగ నతఁడె
తనరు నాత్మ, నిరాత్మ, చే♦తనుఁ డచేత
నుండు, కర్త, యకర్త, భో♦జ్యుండు, భోక్త
యనుచుఁ జెప్పెదు వాఁ డెవ్వఁ ♦ డనఘులార. 287

సీ. ఎవనిఁ బొందినవార ♦ లిటరాక యుందురో యట్టిక్షేత్రజ్ఞుఁ డ♦త్యమలగూఢుఁ
డాతఁ డనాఖ్యానుఁ ♦ డొట నవాచ్యుండు; వాదకారణముల ♦ వలన నాతఁ
డగ్రాహ్యుఁ డై యొప్పు ♦ నప్రతర్క్యుం డగుఁ జింత్యుఁడు గామిని ♦ జేతసునను
దెలియంగఁ బొందంగ ♦ వలను పడకయుండు వాక్కుచే వర్ణింప♦వశముగాక

తే. యలరు క్షేత్రజ్ఞు నిర్గుణు ♦ నమలు, శుద్ధు,
శాంతు, క్షీణు, నిరంజను ♦ నన్నిరుద్ధు
విగతసుఖదుఃఖరూపుని ♦ వేదవేద్యుఁ
బరమపూరుషు నాతని♦వశమె పొగడ. 288

వ. అమ్మహాత్మునియందు వాచ్యావాచ్యంబులు లేవు. వ్యక్తావ్యక్తంబు లగుసంసారవిస్తారంబు లాతనియం దారోపితమాత్రంబు లై యుండు. వ్యక్తభావంబున సృజియించు. లయింపఁజేయు. క్షేత్రజ్ఞాధిష్ఠితకార్యం బంతయు సర్గకాలంబునఁ బ్రవర్తిల్లుచుండు. ప్రకృతి పురుషులయందు సాధర్మ్యవైధర్మ్యకృతం బగుసంయోగంబు ప్రసిద్ధం బని తెలియవలయు. అనాది యగునాసంయోగంబు మహాపురుషజం బని నిశ్చయింపఁబడియె. ఎంతకాలంబు సర్గప్రతిసర్గంబులు ప్రవర్తిల్లు నంతకాలంబు జగంబు వెలయును. దానికిం బూర్వంబు బుద్ధిపూర్వ [illegible]గుకృత్యం బాతనియందుఁ గలిగియుండు. అదియెపురుషార్థంబు. ఈసర్గప్రతిసర్గకార్యం బంతయు నీశ్వరవిలాసంబు గావున ననాది యై యనంతం

బై, యభిమానపూర్వకం బై జగంబునఁ బ్రవర్తిల్లుచుండు. ఇది ప్రాకృతం బై, హేతులక్షణం బగుక్ష్మతీయసర్గంబు, విస్తరంబుగా వచింపఁ బడియె. ఈసర్గంబు నవిస్తరంబుగ నానుపూర్వికంబుగా నాచే నెఱింగింపఁ బడియెఁ గదా. ఇఁక నేమి విన నిచ్ఛయించితి రని సూతుం డడిగిన మహర్షు లిట్లనిరి. 289

బ్రహ్మాండావర్త ప్రశంస.

సీ. ప్రజలయు మునులయు రక్షఃపిశాచోరగములయు గంధర్వకాండమ్ములయుఁ
పితృదేవదానవ విహగయక్షాదులయు విశేషకర్మమ్ము లొప్పు మీఱు
ధర్మనిశ్చయము లాతతచిత్రగాథలు నుత్తమ జన్మమ్ము లోగి సమగ్ర
ముగ మీరు చెప్పంగ సాగనగు మీవాక్యములను వింటిమా మోదమునఁ బొదలితి
తే. మమృతసమ మౌచు మీబోధ యలరె మీమ
హత్త్వ మెన్నంగఁ దరమె మాకనుచు మరల
సృష్టివర్తనమును విన నెనఁగు కాంక్షఁ
బలికి రివ్విధి భూసుర ప్రవరు లెలమి. 290

సీ. గుణసామ్యమయి తమోగుంభితమై యున్నయక్కాలమునఁ బరమాత్మ తనదు
ప్రకృతిని దనయందె పరిణమింపఁగఁ జేసి నిర్వికారుం డయి నిశ్చలాత్ముఁ
డగుచు మహానంద మనుభవించుచు నుండ నెల్లభూతమ్ము లాయీశునందు
సంప్రలీనము లయి సన్నివృత్తాంకురములు నయి యుండంగ వెలసె నెట్లు
తే. సర్గ మీగాథ మాకెల్ల సంశయములు
పోవు నట్లుగఁ జెప్పుమా పుణ్యమూర్తి
యనిన ముద మంది యాసూతుఁ డమ్మహర్షు
లద్భుతానంద మొంద ని ట్లనియెఁ గడఁక. 291

చ. మునివరులార, సృష్టివిధి ముందు వచించితిఁ గాదె మీకు నిం
కను వచియించెదన్ వినఁగఁ గాంక్షిత మేని యథార్థసృష్టియున్
వెనుకటి రీతిగాఁ గలుగు వింత రొకించుక యైన లేదు దా
ని ననుమితిం గనుంగొనఁగ నేరరు జ్ఞానులు నైనఁ గావునన్. 292

తే. దానిఁ దర్కంబునను యుక్తి దనరఁ జెప్ప
వాఁడ వాక్కులు దానిఁ జెప్పంగ లేక
మరలుఁ బొందఁగ లేక యే మనసు నిలుచుఁ
గానఁ దర్కంబె యుక్తమై క్రాలుచుండు. 293

వ. అవ్యక్తంబువలె నది పరోక్షం బగుటవలన గహనంబును, దురాసదంబును

నయి యుండు. వికారప్రతిసంసృష్టం బగుగుణంబు సామ్యస్థితినొంది యుండు.
ప్రధానతత్త్వంబు సాధర్మ్యంబు నొందియె యత్తఱినుండు. ప్రాణిధర్మా
ధర్మంబు లవ్యక్తంబు నందు లీనంబు లగు. ధర్మంబు సత్త్వమాత్రాత్మంబు.
గుణంబు సత్త్వంబునఁ బ్రతిష్ఠితం బై యుండు. ధర్మంబు తమోమాత్రాత్మకం
బై నతఱిఁ దమస్సనంబె గుణంబు వర్తిల్లు. ఈరెండు నవిభాగంబున గుణ
సామ్యసమయంబున నుండఁ గలవని యెఱుంగవలయు. ప్రధానతత్త్వకార్యం
బంతయు బుద్ధిపూర్వంబుగఁ బ్రవర్తిల్లు. క్షేత్రజ్ఞు లబుద్ధిపూర్వంబుగ నాగుణం
బుల నాశ్రయించువారు. ఇట్టు లభిమానంబున నాగుణంబుల క్షేత్రజ్ఞులు మరల
నాశ్రయించుటచేత సృష్టికార్యంబు ప్రవర్తిల్లు. క్షేత్రక్షేత్రజ్ఞుల కృత్యంబులు
భోజ్యభోక్తృత్వసంబంధంబులు వోలె వెలసి యుండు. కావున నత్తఱిం బగు
నవ్యక్తంబు గుణాత్మకం బై సామ్యస్థితినొందు. క్షేత్రజ్ఞాధిష్ఠితం బగుకృత్యం
బాతఱి వైషమ్యంబుగఁ బరిణమించు. అందువలన క్షేత్రక్షేత్రజ్ఞులు వ్యక్త
భావంబు నొందువారు. అంత క్షేత్రజ్ఞాధిష్ఠితం బగుసత్త్వంబు వికారంబును
బుట్టించు. ఆవికారంబె మహత్తత్త్వమాదిగఁ గలిగి పరమాణుపర్యంతంబు
చతుర్వింశత్సంఖ్యాకగుణాత్మకంబుగ నెగడు నని యెఱుంగవలయు. ప్రధానుని
యనుగ్రహపాత్రుం డై క్షేత్రజ్ఞుండు వెలయుచుండు. ఈపరస్పరసంయోగంబు
బనాది యై సూక్ష్మ మై తనరు. వా రిరువురు ననాదిసంయోగంబు గలిగిన
వారని నమ్మవలయు. జలమత్స్యంబులవలె వారిసంయోగంబు ప్రవర్తిల్లు.
వారు రజస్సత్త్వతమోగుణంబులచేత నావృతు లని తెలియఁబడక యుండు
వారు. క్షేత్రజ్ఞుండు ప్రవృత్తికాలంబున రజోగుణోద్రిక్తుఁ డై మహత్తత్త్వాది
విశేషాంతసృష్టి నొనరించు. మనుష్యుఁ డింద్రియంబులం బొంది గుణధర్మం
బులం బ్రవర్తిల్లుచుండు. మఱియు సత్యాభిధ్యాయి యగుపరమేశ్వరునియందు
రజస్సత్త్వతమోరూపంబు లగుధర్మంబుల వ్యక్తంబు లయి పరస్పరసహకారు
లై యాదిమధ్యావసానంబులయందు వ్యక్తంబు లయి యుండు. పూర్వోక్తాభి
మాను లగుదేవతాదులు సంసిద్ధకార్యకరణులై సృష్ట్యాది నుద్భవిల్లుదురు. అవ్య
క్తతత్త్వంబునుండి మొదట సర్వసత్త్వగుణప్రధాన ప్రాణు లుదయింతురు.
పూర్వసృష్టియం దెవరెవ్వరెట్టికార్యంబు లొనరించిరో వారాయాకార్యం
బులఁ బూర్ణంబుగ సాధించు నుత్సాహంబునఁ బుట్టుచుందురు. ధర్మంబులు
పరస్పరంబు గుణమాత్రాత్మకంబులై యగు నని తెలియవలయు. పరమేశ్వ
రానుగ్రహంబు వలన సమస్తప్రాణు లాయాకృత్యంబుల నొనరించుశక్తి గలిగి

యభిమానపురస్సరంబుగ నాచారమను లొనర్పఁబూనుచుందురు. ఈశ్వరుండు క్రియారహితుండును సాక్షిమాత్రుండు నై యుండు. అతని మనంబున కెయ్యది రుచించు నాగుణం బాతని నాశ్రయించి యుండు. ఏయేగుణంబు లెవరెవరిని ప్రాక్తనసృష్టిని బొందియుండుఁ దదనంతరసృష్టియం దాగుణంబులు వారిం బొంది యట్టికృత్యంబుల నొనరింపఁ బ్రోత్సాహపఱచుచుండు. హింస్రాహింస్రంబులు, మృదుక్రూరంబులు, ధర్మాధర్మంబులు, సత్యానృతంబులు తత్తదనుకూలమనస్కులం బొందియుండు. ఇది పునస్సృష్టిప్రకారంబు. ఇంక బ్రహ్మసముద్భవంబును వివరింతు నని సూతుం డిట్లనియె. 294

బ్రహ్మయుత్పత్తి.

క. కరణమ్ము సదసదాత్మక, మురుతర మవ్యక్త మేక ♦ మొప్పును దత్త్వం
బరయ నది ప్రకృతిఁ గూడిన, సరగున జన్మించె నీశ♦సంజ్ఞం డిచటన్. 295

ఆ. అతఁడె బ్రహ్మయనఁగ ♦ నలరి లోకంబులఁ, బుట్టఁజేసె నగునఁ ♦ బుట్టి రఖిల
జనులు త్రిగుణయుక్తు♦లును సభిన్నానధ,నులును వారివలన ♦ నలరె సృష్టి. 296

సీ. భూతంబులకుఁ బెక్కు ♦ భూతభేదంబులు జనియించె సృష్టి యీ♦చందమునను
జగమున నలరారె ♦ సకలవిధంబులఁ బూర్వము చెప్పిన ♦ పోల్కి మీరు
తెలిసికొనుం డన ♦ నలఘుతపస్సాంద్రు లానైమిషేయు ల♦మ్మనఘువాక్య
జాలంబునకుఁ బొంగి♦సంతృప్తహృదయులై సత్రిసమాప్తిగా♦సమయమందు

తే. సూతుఁ బూజించి యంతట ♦ శుద్ధచిత్తు
లవగతవ్యాకులాత్ములు ♦ నయిరి మఱియు
సకల సజ్జనసంతత ♦ సంయుతముగు
పదముఁ బొందఁగఁ జాలిరి ♦ భక్తు లపుట. 297

చ. మునివరులార, వారివలె ♦ మోదము నొందుచు మీర లర్హరీ
తిని గ్రతువుల్ సొనర్చి పరి♦తృప్తిని బొంది విశుద్ధచిత్తతం
దనరి శరీరముల్ విడిచి ♦ తత్త్వపదంబును బొందుఁడీ యటం
చనుమతి నిచ్చి వాయు వను ♦ నంతట నమ్మును లాదరంబునన్. 298

వ. సూతువాక్యంబులవలన సంప్రమోదంబు నొంది శాశ్వతపదంబు నొందిరి. మునీంద్రులారా, మీరు దీర్ఘసత్త్రయాగంబు లొనర్చి యాయురంతంబున వారు పొందినసత్పదంబును బొందఁ జాలుదు రని వాయుదేవుండు మఱియు నిట్లనియె. ప్రక్రియాపాదంబు ప్రథమంబు. అనుషంగపాదంబు ద్వితీయంబు. ఉపోద్ఘాతపాదంబు తృతీయంబు. ఉపసంహారపాదంబు తురీయంబు. ఈనాల్గుపాదం

బులు గలిగి. లోకసమ్మతం బై యీ మహాపురాణంబు చెలంగు. సృష్టిస్థితి లయంబు లీశ్వరకారితంబు లని యెఱింగి యీ పవిత్రపురాణంబును బఠించిన మోహాలతావృతుండు గాక నరుండు గడతేఱఁ జాలు మఱియు. 299

చ. ఇది చతురాననోదిత మ♦భీష్టఫలప్రదముం బురాతనం
బిది వినినం బఠించినను ♦ నెవ్వరికే వినిపించినన్ ముదం
బొదవఁగఁ జెప్పినన్ శతమ♦ఖోత్తమలోకముఁ బొంది యందు న
మ్మద మలరార నుండు నతి♦మానుషసౌఖ్యము లొందు న్విత్తయున్. 300

తే. శ్రద్ధ దీనిఁ బఠించిన ♦ శాశ్వతాత్ముఁ బ్రహ్మలోకంబు నొంది శా♦శ్వతములైన
సౌఖ్యములఁ జెందుఁ బరమేష్ఠి♦చారుకీర్తి, తుల్యయశమునఁ నలరారు♦దొసఁగు లేక.

సీ. ధన్యమాయుష్యప్ర♦దంబును శ్రుతిసమ్మితంబు ద్వైపాయనో♦క్తంబు నగుచు
మన్వంతరంబుల ♦ మహనీయచరితంబులను మహాకీర్తుల ♦ ముని సుర పితృ
చరితంబులను దెల్పు ♦ సత్పురాణము దీనిఁ బఠియింప సర్వపా♦పములుదొలఁగుఁ
బ్రతిపర్వముల శ్రద్ధఁ ♦ బఠియింప వినిపింప ధూతపాపుం డయి ♦ తోయజాస

ఆ. నత్వ మొందఁ జాలు ♦ సత్త్వంబు మెఱయంగ, శ్రాద్ధ దినమునందు ♦ సాధువిప్ర
వరుల యెదుట నొక్క ♦ పాదమైనఁ బఠింప, నక్షయ మగుఫలము ♦ నందఁ జాలు.

ఇది పూర్వకాలంబున మహర్షు లాయాపుణ్యకాలంబులఁ బఠించుచుండిన కారణంబునఁ బురాతనపురాణం బని చెప్పఁబడియె. దీని తత్త్వంబు నెఱింగినఁ బాతకంబుల విడిచి పుణ్యరాశిం బొందు. ఎవండు మూఁడుసంవత్సరంబులు విడువక దీనిం బఠించు నాతని మనస్సు ధర్మాధీనం బగు. మఱియు నెన్నిరోమకూపంబు లాతని దేహంబున నుండు నన్నిసంవత్సరంబులు కోటిగుణితంబులుగ స్వర్గంబున నాతఁ డుండు. వెండియు దేవతుల్యుం డగు. సర్వపాపహరంబును, బవిత్రంబు నగునీపురాణంబును బ్రహ్మ నాకుం జెప్పె. నావలన శుక్రుండు గ్రహియించె నని సూతుండు మునులకుం జెప్పి మఱియు నిట్లనె. శుక్రునివలన బృహస్పతి గ్రహియించె. సూర్యుఁడు బృహస్పతివలనఁ బొందె. మృత్యువు సూర్యునివలనను, మృత్యువునుండి యింద్రుండును బొందిరి. అతండు సారస్వతున కుపదేశించె. అతండు త్రిధామ్మునకుఁ దెలిపె. త్రిధాముండు శరద్వతునకు, నతండు త్రివిష్టునకు, నతండు తిరిక్షునకు, నతం డంతరిక్షునకు, నతండు త్రయ్యారుణునకు, నతండు ధనంజయునకు, నాపుణ్యాత్ముండు కృతంజయునకు, నాధన్యుండు ఋణంజయునకు, నామహాత్ముఁడు భరద్వాజునకు, నామహాని గౌతమునకు, నా బ్రహ్మర్షి నిర్యంతరునకు, నాకీర్తిధన్యుండు వాజశ్రవునకు, నా

తండు సోమశుష్మునకు, నామహనీయుండు తృణబిందువునకు నుపదేశించిరి. అతనివలన దక్షుండు వడసె. శక్తి, పరాశర, జాతూకర్ణ్యులు, ద్వైపాయనుండును, నొకరివలన నొకరు తెలిసికొనిరి. వ్యాసునివలన నేను గ్రహించితి ఈగురుపరంపరకు నమస్కరింపవలయు. ఈమహాపురాణమ్మును నియమంబున గ్రహింపవలయు. 303

సీ. అతుదికిఁ బావన, ◆ శబ్దమొక్కండైన గురుని చెంగటఁ బుచ్చ ◆ కరుగఁ దలఁచు
నతనికి శ్రద్ధలే◆నట్టివాని కవండితున, కపుత్రున, కహంతునకు దీనిఁ
జెప్పరా దనుచును ◆ జెప్పి రార్యులు దేని కన్యక్తమే యోని ◆ యగును గాల
మగుగతి, వక్త్రంబె◆యగువహ్ని, చంద్రసూర్యులు నేత్రములు శ్రోత్ర◆ములుదిశలవు
తే. వాయు వగు నాసికము శ్రుతుల్ ◆ వాక్కు లంగ
మంతరిక్షమ్ము పాదంబు ◆ లవని, రోమ
కూపములు తారకలు నిట్టి ◆ రూప మెసఁగు
నట్టితత్త్వంబుఁ గొనియాడ ◆ నగు ఘనతము. 304

వ. మఱియు దేవదేవుం డై సకలజగదుత్పత్తికారణుం డై యజ్ఞాత్మకుం డై సత్యలోకప్రతిష్ఠితుం డై, శ్రేష్ఠులలో శ్రేష్ఠుం డై యీశులలో నీశ్వరుం డై వరదుం డై యలరారు నాపరబ్రహ్మస్వరూపునకు నమస్కారం బని సూతుండు వచియించి యథేచ్ఛ నరిగె. 305

క. పరిపాలితభక్తౌఘా, కరుణాకర, దేవదేవ ◆ కాంచనచేలా
స్మరజనకా, భవహరణా, కరిరాడ్వరదా, మహాత్మ ◆ కంజాక్ష, హరీ. 306

గద్య. ఇది శ్రీమత్త్రిపురసుందరీకరుణావాప్తగీర్వాణాంధ్రకవితాప్రభవ, కాశ్యపాన్వయప్రభవ, శ్రీజనమంచివంశాంబురాశికుముదినీమిత్త్ర, సుబ్రహ్మణ్యమనీషిపుత్త్ర, తాండవకృష్ణాపరాభిధేయ శేషాద్రినామధేయ వినిర్మితం బైన శ్రీమదాంధ్రబ్రహ్మాండమహాపురాణంబునందు నుత్తరభాగంబున నుపసంహారపాదంబున సర్వంబు నేకాశ్వాసము.

శ్రీమదాంధ్రబ్రహ్మాండపురాణము సంపూర్ణము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1922